

వేదాంగాలు
నిఘంటువు
లలితకళా పదకోశం



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2990100051690


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

లలితకళా పదకోశం

సంపాదకులు :

చీమకుర్తి శేషగిరిరావు

తిరుమల రామచంద్ర

వఝ్ఝ శ్రీనివాసశర్మ

ప్రచురణ

తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు.

భూమిక

తెలుగు భాషా సాహిత్య కళాసంస్కృతుల సర్వతోముఖ వికసనానికి, వికసనానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చేసిన చట్టం ప్రకారం 1985 డిసెంబరు 2వ తేదీన రూపుదాల్చిన విశిష్ట విద్యాసంస్థ తెలుగు విశ్వవిద్యాలయం. బోధన, పరిశోధన, ప్రచురణ లతోపాటు, విస్తరణ సేవ, రాష్ట్రేతరాంధ్రులకూ, విదేశాంధ్రులకూ సహాయ సహకారాల కల్పనవంటి బహుముఖీన కార్యక్రమాలను కూడా ఈ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది. పూర్వంవున్న అకాడమీలు, తెలుగు భాషా సమితి, అంతర్జాతీయ తెలుగు కేంద్రం విలీనం కావడంతో విశ్వవిద్యాలయం వివిధ పీఠాల, కేంద్రాల, విభాగాల సమాహారంగా వ్యవహరిస్తున్నది.

తెలుగు జాతి వైభవోన్నతులకు అద్దంపట్టే గ్రంథాల ప్రచురణ విశ్వవిద్యాలయ ప్రధాన అంశాల్లో ఒకటి. విశ్వవిద్యాలయంలో విలీనం అయిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవిశ్రాంత కృషిద్వారా దేశసాహిత్య రంగంలో విశిష్టస్థానం సంతరించుకుంది. 1957 ఆగష్టు 7వ తేదీన, ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటైన ఈ అకాడమి దేశం మొత్తం మీద ప్రప్రథమ రాష్ట్రస్థాయి అకాడమీ కావడం విశేషం. ఈ అకాడమీ ప్రామాణిక మైన నిఘంటువులు, పదకోశాలు, కావ్యాలు, ప్రబంధాలు, వ్యాసాలు, విమర్శలు, కల్పనా సాహిత్యం, పరిశోధనాత్మక గ్రంథాలు, జీవిత చరిత్రలు, అనువాదాలు మొదలైనవి 163 గ్రంథాలు ప్రచురించింది.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు, బ్రౌణ్య నిఘంటువు, సంస్కృతాంధ్ర పదార్ణవము, తెలుగు నిఘంటువు మొదలైన నిఘంటువులు పండితులనుంచీ సాహిత్య వేత్తలనుంచీ, సామాన్య పాఠకులనుంచీ విశేష ప్రశంసలందుకున్నాయి.

తెలుగు విశ్వవిద్యాలయం ఈ ప్రచురణ సత్సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఇప్పటివరకు 1,4 గ్రంథాలను వెలువరించింది

ప్రస్తుతగ్రంథం విలక్షణమైన నిఘంటువు. 'లలితకళా పదకోశం' నిర్మాణం కావడం భారతీయ భాషల్లో ఇదే ప్రప్రథమం. పూర్వంవున్న ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ ఈ నిఘంటు నిర్మాణ ప్రతిపాదనకు నాంది పలికింది. లలితకళా రంగంలో విస్తృతానుభవానికి తోడు బహుభాషా పాండిత్యంవున్న శ్రీ చీమకుర్తి శేషగిరిరావు, డా॥ తిరుమల రామచంద్ర, శ్రీ వజ్ఝ శ్రీనివాసశర్మ సంపాదక బాధ్యత వహించారు. వీరు అనేక గ్రంథాల సహాయంతోనూ, ఎందరో పండితుల సహకారంతోనూ చిత్రశిల్ప కళా పారిభాషిక పదాలను సేకరించారు. ఆంగ్లపదాలకు తెలుగు సమానార్థకాలు నిర్ణయించడంలో ఇదివరకు తెలుగులో వెలువడిన లలితకళా గ్రంథాల్లోని కొన్ని పదాలను సంపాదకులు స్వీకరించారు. అవసరమైనప్పుడు పాతపదాలతో పాటు కొత్త పదాలకు రూపకల్పనచేసి పదకోశంలో చేర్చారు. ఉదాహరణకు : 'డిస్టెంపర్' అనే పదానికి కలలం, జిగురురంగు అనే సమానార్థకాలూ, 'ల్తైపు' అనే పదానికి అర్ఘిక, ల్తైపు అనే సమానార్థకాలు ఇచ్చారు.

ఈ పదకోశ నిర్మాణంలో విశేష కృషిచేసిన సంపాదకులకు తెలుగు విశ్వవిద్యాయం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఉత్తమ గ్రంథాలను అందించాలనే తెలుగు విశ్వవిద్యాలయ సంకల్పానికి ఈ బృహద్గ్రంథం మరొక నిదర్శనం. 'లలితకళా పదకోశం' అన్ని వర్గాల పాఠకుల ఆదరాభిమానాలు పొందగలదని విశ్వసిస్తున్నాను.

సి. నారాయణరెడ్డి
ఉపాధ్యక్షులు
తెలుగు విశ్వవిద్యాలయం

హైదరాబాదు.
తేది 17-2-1991.

A

Aaron's rod . *ఆరాణ దండం.*

చుట్టగా చుట్టుకొన్న సర్పం, లతలు, ఆకులతో కూడిన వర్తులాకారపు ప్రలక్షణం, ఇది పాశ్చాత్య శిల్పాల్లో కనబడుతుంది

abaculus : *అస్తరిక.*

చిత్రపట్టము (*tessera*) నకు ఇది పర్యాయనామం. కాని ప్రస్తుతం ఇది వాడుకలో లేదు

abacus *పలక.*

abbreviation : *సంకేతం, సంక్షిప్తనామం.*

ABC art · *ఆరంభ కళ.*

(చూ · *minimal art*)

abozzo . *మూలం.*

1 చిత్రలేఖనంలో వాటిక మీద రచించే తొలిరేఖా చిత్రం

2 శాటిక మీద పూసే తొలి రంగుపూత

3 శిల్పంలో ముందుగా మలచే స్థూలాకృతి 'అబొజ్జో' అన్నది ఇటాలియన్ భాషా పదం, దీనికి పాండులేఖ్యం (స్కెచ్చి) అని అర్థం

abrasion *రాపిడి; ఘర్షణం.*

abrasive : *ఘర్షణి.*

abraum : *శోణిక.*

ఒక శోణమృత్తికా వర్ణం, మహాగనీ చాయను కల్పింపడానికి ఉపయోగించేది.

absorbancy : *గ్రసన శీలత.*

ఒక ద్రవపదార్థమును లేదా వర్ణమిశ్రితమగు ఒక ద్రవపదార్థమును పీల్చుకొనగలుగు స్వభావము.

absorbed : *గ్రసితం.*

'పీల్చుకొనబడినది' అని దీని అర్థము.

absorbent cloth : *పీల్పు గుడ్డ; ఉత్పాయి వస్త్రం.*

abstract art : *వివిక్త కళ; సారాంశ కళ; నైరూప్య కళ.*

ప్రకృతిలోని సహజ ఆకృతులను చిత్రరచనావసరాలకు అనుగుణంగా మార్చిగాని, పూర్తిగా విసర్జించిగాని-ఆ ఆకృతులలో నిండి ఉన్న సౌందర్య సారాన్ని నిర్దిష్ట రీతులలో, రేఖలలో, రంగులలో సృష్టించే కళ. ఒక్కొక్కప్పుడు కొన్ని సహజ ఆకృతులు ఉన్నా అవి శైలీకృతాలై, ఆ ఆకృతులు అనేక రకాలుగా విభజన చెంది, తిరిగి విభిన్న క్రమాలలో అమర్చబడి మళ్ళీ మళ్ళీ అవే రూపాలు వేరు వేరు స్థానాలను ఆక్రమించి గుర్తించటానికి వీలులేని విధంగా ఉంటాయి.

ఈ విధంగా ఆకృతులను పాక్షికంగా ఛిన్నాభిన్నం గావించే పద్ధతి పాక్షిక సారాంశ కళ (*semi-abstract art*). నిజాకృతులు పూర్తిగా కన్పించని కళనే ప్రాతికాల్పనికేతర కళ (*non - representational art*) అని అంటారు దీన్నే వాసిలీ కాన్‌డిన్‌స్కీ (1866 – 1944) వస్తు రహిత కళ (*non-objective art*) అని వ్యవహరించాడు ఇతడు 1910లో రచించిన ఒక పిటి రంగుల చిత్రాన్ని తొలి వివిక్త చిత్రంగా విమర్శకులు భావిస్తారు. వాస్తు, సంగీత కళలు రెండు కూడా ప్రాథమికంగా ప్రకృతిని అనుకరించని కళలు. ఈ కళలు అనుభవించే స్వేచ్ఛను చిత్రకళకు అందించటానికే వివిక్త కళ ఆవిర్భవిం

చింవని చెప్పవచ్చు. సంగీతం అనుభవించే స్వేచ్ఛను కాన్ స్కీ, వాస్తుకళ అనుభవించే స్వేచ్ఛను మాన్డ్రియన్ చిత్రకళలోకి తీసుకొని రావడానికి తొలుతగా ప్రయత్నించినవారు ఈ వివిక్తకళ మౌలికంగా క్రొత్తరాతియుగంనాటి శిల్పాలనుంచి చరిత్రలో ప్రత్యక్ష మౌతునే ఉన్నది కాని పాబ్లో పికాసో, జార్జి బ్రాక్ ల స్థూలతావాదము (*Cubism*) తోనే వ్యక్తమైన సౌందర్య మీమాంసా సూత్రంగా ఇది 20వ శతాబ్దంలో అభివృద్ధి చెందింది. ఈ కళ ఆవిర్భవించిన తొలిదశలో ప్రముఖతను ఆర్జించిన పద్ధతులు హాలండ్ లోని నవకల్పనా వాదం (*neo-plasticism*), రష్యాలోని పారమ్యవాదం (*suprematism*).

abstract expressionism . *వివిక్త విభావనా వాదం.*

ప్రాతికాల్పనిక కళ, విభావనా వాదం- అన్నవి రెండూ సమ్మిశ్రితమైన పద్ధతికి చెందిన ఈ కళ, న్యూయార్కు నగరంలో, 1940వ సంవత్సరంలో ఆవిర్భవించి 1950 నాటికి న్యూయార్కు కళా సంప్రదాయానికి సంపూర్ణ ప్రతీకగా నిలిచింది. ఈ ఉద్యమంలో శైలీభేదాలు చాలా సంభవించాయి. సాధారణంగా ఈ చిత్రాలన్నీ పెద్దవిగాను, తీక్ష్ణమైన భావోద్వేగం చూపేవిగాను ఉంటాయి చిత్రరచనలో ఒక రంగుతో ఇంకొక రంగు కలిసేటప్పుడు యాదృచ్ఛికంగా ఏర్పడే రూపాలు కూడ వీటికి అందాన్ని చేకూరుస్తాయి.

ఈ పద్ధతికి ముఖ్యనాయకుడు జాక్సన్ పొల్లాక్ (1912-1956) రంగులను పలచగా కలిపి చిత్రంపై పోసి, చుక్కలు చుక్కలుగా నాలుగుపక్కల చిలకరించి పలచని అల్లికలాగా చిత్రాన్ని పొల్లాక్ తయారు చేసేవాడు ఇందుకోసం యనామెల్ రంగులను కూడ వాడేవాడు. ఈ పద్ధతి ముఖ్యంగా వాసిలి కాన్ డెన్ స్కీ (1866-1944) మొదలైనవారి నవవిభావనా వాదపు (*new-expressionist*) చిత్రాల నుంచే ఆవిర్భవించింది ఇది న్యూయార్కులో బలపడడానికి దోహదం చేసిన ప్రముఖ కళాకారులు చాగల్, డూ చాంప్, ఎర్నెస్ట్, మీరో. వీరు ద్వితీయ ప్రపంచ యుద్ధ కాలంలో యూరపు నుంచి కాందిశీకులుగా వచ్చి న్యూయార్కులో స్థిరపడ్డారు. వివిక్త విభావనా వాదంలో పేరొందిన కళాకారులు: విల్లెమ్ ది కూనింగ్, అదాల్ఫ్ గోట్లియబ్, ఫ్రాంజ్ క్లైయిన్, ఫిలిప్ గస్టన్, రాబర్ట్ మదర్ వెల్.

abstract surrealism : *వివిక్త అధివాస్తవికతా వాదం*

acdemic : *పరిషదీయ*

academic art . *పరిషదీయ కళ.*

పరంపరాగత ప్రమాణాలకు బద్ధమైన కళ. అధికార యుక్తంగా పరిషత్తు నిర్ణయించే పద్ధతులకు ఇవి అనుగుణమైనవి ఛాందస పద్ధతిని అనుసరించే కళకుగాని, పరిషత్తు సాధికారంగా నిర్ణయించే సంప్రదాయాన్ని పాటించే కళకుగాని ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారు. ఈ శతాబ్దిలో ఈ పదాన్ని వాటబడ్డ పద్ధతులను అనుసరించే కళకు నిందాత్మకంగా ఉపయోగిస్తున్నారు ఈ పద్ధతి అనుభావనా వాదము (*impressionism*) నుండి, దాని తరవాత వచ్చిన విభిన్నవాదాలకు వ్యతిరిక్తమైనది. ఆధునికతావాదులు (*modernists*) ప్రాతికాల్పనిక కళను నిందిస్తారని భావించకూడదు.

వారు పునరావృతాలై, మేధా సంపత్తి విహీనాలై, గణనీయాలు కాని రచనలను మాత్రమే పరిషదీయ రచనలని వ్యవహరిస్తారు.

academician · *పరిషత్ సభ్యుడు; అకాడమీయుడు*

పరిషదీయ పద్ధతుల్ని అనుసరించి కళా రచన చేసేవాడు

academicism : *పరిషదీయత*

పరిషదీయ ప్రమాణానుసారంగా కళారచన చేయడం. పరిషదీయ పద్ధతులనుంచి విడివడి రచన సాగినప్పటికీ అక్కడక్కడ ఈ ఛాయలు కన్పించే రచనలను కూడ ఈ పదంతో వ్యవహరిస్తారు

academy : *పరిషత్తు; అకాడమీ.*

జాతీయ కళలను ప్రోత్సహించడం, కళా కారులకు శిక్షణ ఇవ్వడం, వారి పురోభివృద్ధికి కృషి చేయడం, అందుకై వారి రచనల ప్రదర్శనలను ఏర్పాటు చేయడం, పరిణతులైన కళా కారులకు గౌరవసూచకంగా సభ్యత్వాలను ప్రకటించడం-అనే ఉద్దేశాలతో ఏర్పడ్డ కళాకారుల సంస్థ కళకు సంబంధించిన ఈ పరిషత్తులు 16వ శతాబ్ది నాటికి ఇటలీలో, 17వ శతాబ్దినాటికి ఫ్రాన్సులో, 18వ శతాబ్దినాటికి ఇంగ్లండులో, 19వ శతాబ్దిలో అమెరికాలో ఏర్పడ్డాయి ఈపరిషత్తులు సాంప్రదాయిక పద్ధతులకు మాత్రమే స్థానమిచ్చి, వాటికి భిన్నంగా ఆలోచించే కళాకారులను, వారి రచనలను తిరస్కరించాయి. ప్రతిభావంతాలైన సమకాలీన రచనలలోని నవ్యత్వాన్ని తిరస్కరించి, పాత పద్ధతులకు మాత్రమే స్థానమిచ్చేవి కాబట్టి క్రమంగా ఈ పరిషత్తుల ప్రమాణాలు కూడ మారుతూ వచ్చాయి. అవి తిరస్కరించిన రచనలలోని నవ్యతా, విభిన్నతలు ఒక తరం తరవాత కొత్త ప్రమాణాలుగా అంగీకరించబడేవి.

ఈ విధంగా నవ్యతను విభిన్నత్వాన్ని అంగీకరించలేని ఈ పరిషత్తులు కొత్త రీతులలో పురోగమించే కళాకారులకు ప్రయోజనకరాలుగా ఉండగలిగేవి కావు అటువంటి కళాకారుల చిత్రాలకు ఈ పరిషత్తుల ప్రదర్శనలలో స్థానం లభించేది కాదు. ఈ 20వ శతాబ్దంలో సమకాలీన కళకు, నవ్యకళకు స్థానమిచ్చే అనేక ప్రదర్శనశాలలు ఏర్పడ్డ తరవాత ఈ పరిషత్తుల ప్రాముఖ్యం చాలవరకు తగ్గింది. ఇవి ఇప్పుడు పూర్వ సంప్రదాయాలను పాటించే రచనలకు మాత్రం స్థానాలుగా ఉన్నాయి. ఈ కాలంలో ముఖ్యమైన అకాడమీలు: అకాడమీ డే బో ఆర్ట్స్, పారిస్, రాయల్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్, లండన్, నేషనల్ అకాడమీ ఆఫ్ డిజైన్, న్యూయార్క్.

academy blue : *పరిషన్నీలం; అకాడమీ నీలం.*

ఒక రకమైన హరితనీలం; కొద్దిగా ఆకు పచ్చ ఛాయతో కూడిన ఒక కలగలుపు రంగు. ఆకుపచ్చతో, సముద్రనీలం కలిపి ఈరంగును తయారు చేయవచ్చును.

academy board : *పరిషదాస్తరం; అకాడమీ అట్ట.*


నూనెరంగులతో రచించే చిన్న చిత్రములకు, పాండులేఖ్యాలకు పనికి వస్తూ తక్కువ ధరకు లభించే అట్ట దీనిమీద, గరుకుగా ఉండడానికి, ఏదైనా రంగుపు ముందుగా పూసి వాడేవారు ఇప్పుడు దీని స్థానంలో శాటి కాస్తరం (కేన్వాసు అట్ట), శాటికలాగా చిత్రించడానికి అనువుగా తయారుచేసిన పెక్కు రకాల అట్టలు వచ్చాయి

academy figure : అభ్యాస మూర్తి.

అభ్యాసం కోసంగాని, శిక్షణ-ఇవ్వడానికి గాని జీవప్రమాణార్థం (*Half life-size*) లో చిత్రించిన రేఖాచిత్రం లేదా వర్ణ చిత్రం. ఇది అభ్యాసం కోసమేగాని కల్పనా చాతుర్య ప్రదర్శనానికి కాదు. అందువల్ల ఏదైనా చిత్రం చైతన్యవంతంగా కనిపించకున్నప్పుడు, నిందాత్మకంగా, ఈ పదాన్ని ఉపయోగిస్తారు.

acanthus : అకాంతసం.

కొంతవరకు శైలీకృతమై, స్తంభమకుటాలపైచెక్కిన అలంకారం ఇది ముఖ్యంగా గ్రీకు వాస్తు కళలోని కొరింతియన్ వైఖరిలోను, రోమన్-గ్రీకు మిశ్ర వైఖరిలోను, 12వ శతాబ్ది చెక్కడాలలోను కన్పిస్తుంది. మధ్యధరా ప్రాంతంలో అత్యధికంగా కన్పించే ఆకాంతస్ అనే మొక్కను శైలీకృతంగా స్తంభమకుటాలపై రచించడంవల్ల ఈ పేరు వచ్చినా, గోక్షుర, సింహపర్ణి, అజామోద పత్రాలు కూడా అకాంతసంతో పాటుగా ఆ శిల్పాలలో గోచరిస్తాయి.



స్తంభమకుటమున అకాంతస శిల్పం

accelerated test : పరిత్వరిత శోధన.

చిత్రకారులు ఉపయోగించే రంగులను, ఇతర పదార్థాలను పరీక్షచేసి, కాలక్రమాన ఈ పదార్థాలలో కలిగే మార్పులను-ప్రయోగశాలలో-కొన్ని ప్రక్రియలద్వారా-శీఘ్రగతిని తెలుసుకొనే విధానం. చిత్రాలలో కాలక్రమాన కలిగే రంగుమాపును, పగుళ్లను, ఇతరవిధాలైన లోపాలను ఈ ప్రక్రియ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ ప్రక్రియలు, చిత్రాలలో కాలానుగతంగా కలిగేమార్పులను యధారీతిగ తెలుపకపోయినప్పటికీ, వివిధ పదార్థాలలోని తులనాత్మక నిరోధక శక్తిని, సాధక ద్రవ్యాల మేళనాల నిష్పత్తులను విస్పష్టంగా తెలియజేస్తాయి

పైపూత (*coating*)కై ఉపయోగించే అనేక పదార్థాలలో ఏ పదార్థం ఎంత వరకు కాంతి రాసాయనిక భిదురత (*photo-chemical embrittlement*)ను నిరోధిస్తుందో తెలుసుకొనే ప్రక్రియను, ఈ పరిత్వరిత శోధనకు ఒక ఉదాహరణంగా పేర్కొవచ్చు. పలచని లోహపు రేకులపై పైపూతగ పూసే ఒక పదార్థాన్ని పటలవర్తిని (*film applicator*) సాయంతో పూసి, శాస్త్రీయ పద్ధతులలో దానిని నిర్ణీత సమయం వరకు (కొన్ని గంటల కాలం) అతి నీలలోహిత కాంతి (*ultraviolet light*) ప్రసరణకు గురిచేస్తారు తరవాత ఈ లోహపు రేకును ప్రామాణికమైన ఒక [illegible]పై వంచి దానిన్ని సూచన ప్రాయాలుగా ఏర్పడ్డ పగుళ్ళను పరీక్షిస్తారు [illegible] ఫలితాలు [illegible] [illegible] [illegible] నీలలోహిత కాంతి కిరణాలకు లోహపు రేకులు [illegible]. ఈ విధంగా కొద్ది రోజుల వ్యవధిలో జరిగే మార్పులను కొన్ని సంవత్సరాలలో సూక్ష్మ

రశ్మి పడడం వలన కలిగే మార్పులుగా నిర్ణయించవచ్చు.

accelerator : *పరిత్వారకము*

ప్రతిచర్య (*Reaction*) ను త్వరితం చేసే పదార్థం; శిల్పంలో పారిస్ సుధాపిష్టము (*plaster of paris*) ను గట్టిపరచడానికి ఉపయోగించే పటిక; పోర్ట్‌లాండ్ సిమెంటుకు దృఢత నివ్వడానికి మిశ్రం చేసే పదార్థం; పాలిస్టర్ యక్షధూపాలలో గట్టిపరచడానికై వాడే దృఢకారి బాగా పని చేయడానికి, గట్టిపడేకాలాన్ని తగిన విధంగా అదుపులో ఉంచడానికి వాడే రాసాయనిక ద్రవ్యానికి కూడ ఈ పదం వాడబడుతుంది. నూనెరంగు త్వరగా ఆరడానికి ఉపయోగించే శోషణిని కూడ కొన్నిసార్లు పరిత్వరకంగా భావిస్తారు.

accidental . *ఆనుషంగిక; యాదృచ్ఛిక.*

accroides *తృణజం (ఒక యక్షధూపం).*

acetate : *అసితేతం.*

acetylene : *అసితలీనం*

రంగేదీ లేక వాయురూపంలో ఉండే ఒక విధమైన హైడ్రోకార్బనం దీపానికై దీన్ని వాడినప్పుడు, సాధారణమైన దీపవాయువుకన్న 15 రెట్లు ఎక్కువ వెలుతురును ఇది ఇస్తుంది

acetylene black : *అసితలీన అసితం.*

కర్బనంతో తయారయ్యే వివిధాలైన నలుపురంగుల్లో ఒకటి. ఇది బెంజోల్ నలుపు మాదిరిగా ఉంటుంది.

achromatic colours. *ప్రసారక వర్ణాలు; ఛాయారహిత వర్ణాలు.*

తెలుపు, నలుపు, ధూసరవర్ణాలకు జాతి నామం ఛాయాభిన్నవర్ణాల (*chromatic colours*) కన్న ఇవి వేరైనవి (చూ : *chroma*)

acid bath : *అమ్ల పాత్ర.*

సూచీ చిత్రణలో క్షయంకరిని ఉంచుకొనే పాత్ర. దంశనం (*etching*) చేయవలసి ఉన్న ఫలకాన్ని ఈ పాత్రలో మునిగేట్లుగా ఉంచుతారు సూచీ చిత్రణ ప్రక్రియలో లోహ ఫలకాలను వాడేటప్పుడు, క్షయంకరిని ఉంచే అమ్లపాత్ర, అమ్ల నిరోధక పదార్థంతో-అంటే పింగాణి, గాజు వంటి దానితో-తయారై ఉండాలి. ఒక్కొకప్పుడు లోహఫలకం పైనే కడయంచులలో గోడలక్కతో చుట్టును కట్టను కట్టి, అమ్ల పాత్రను వాడవలసిన ఆవశ్యకత లేకుండా కూడా చేసుకోవచ్చు.

acid impurities · *అమ్ల కాలుష్యాలు.*

acid proof . *అమ్ల ప్రతిరోధి.*

acid resist : *అమ్ల నిరోధి.*

ఒక ఉపరితలంపై క్షయంకరి (*mordant*) ద్వారా కలిగే కోతను ఆపడానికై ఈ నిరోధిని విశేషంగా వాడుతారు.


acrolith : *మిశ్రవిగ్రహం; అగ్రప్రస్థరి*

ఒక శిల్పంలోని మొండెమును మాత్రం కొయ్యతోగాని, వేరేపదార్థాలతో గాని తయారు చేసి, శిరాన్ని తక్కిన అవయవాలను చలువ రాతితో మలచి దుస్తులను తొడిగిగాని, లోహపు రేకులతో దుస్తులను తయారు చేసిగాని అలంకరించే పద్ధతి ఇది ముఖ్యంగా ప్రాచీన గ్రీకు సంప్రదానియాకి చెందినది. కొన్నిసార్లు ఈ శిల్పాలకు బంగారుపూతను పూయడం కూడ ఉండేది.

acrylic acid : అక్రిలీయామ్లం.

acrylic brush : అక్రిలీయ కూర్చిక; అక్రిలీయ కుంచె.

నైలాన్‌తో తయారయ్యే ఒక విధమైన కుంచె వేరే వేరే ఆకారాలలో ఇది లభ్యమవుతుంది.అక్రిలీయ వర్ణాలను, పాలిమర్ వర్ణాలను వాడడానికి ఇది ప్రత్యేకంగా తయారు చేయబడింది. ఈ రంగులు త్వరితంగా ఆరి గట్టిపడతాయి. అందువల్ల వీటిని వాడే కుంచెలను వెంటవెంటనే నీటిలో ముంచాలి జంతు రోమాలలోను, పీచుతోనూ తయారయ్యే కుంచెలను ఎక్కువ కాలం నీటిలో ఉంచితే వాటి గట్టితనం తగ్గుతుంది కాని నైలాన్ కుంచెలు అట్లా ఉండవు; ఇవి ఎక్కువ రంగులను తమలో ఇముడ్చుకోగలిగి పనిచేయడానికి సులభంగా ఉంటాయి తడిగా ఉన్నపుడు వీటిని చల్లని నీటితో కడిగి శుభ్రం చేయవచ్చు ఆరి గట్టిపడినట్లయితే వేడినీటిలో ఉంచినప్పుడు శుభ్రమవుతాయి. తక్కిన కుంచెలను కూడ, పాలిమర్ అక్రిలీయ రంగులకై వాడవచ్చు.



అక్రిలీయ కుంచె

acrylic canvas : అక్రిలీయ శాటిక.

పాలిమర్ రంగుల వాడకానికై పాలిమర్ మౌలికంతో తయారు చేసిన శాటిక. తైలవర్ణాలకన్న ఎక్కువ మన్నికగల ఒదుగుతనాన్ని ఈ పూత రంగులు కలిగి యుండడంవల్ల, ఈ అక్రిలీయ శాటికపై చిత్రించిన, 'తక్కువపై ఎక్కువ' అనే నియమానికి విరుద్ధంగా, సాగుతుంది అంతేకాదు; 'అక్రిలీయ పరితలానికిని తైలవర్ణానికిని మధ్య అధిసక్తత చిరకాలం నిలిచిఉండడం కూడ సందేహాస్పదం

acryclic colours : అక్రిలీయ వర్ణాలు.

పాలీమెథిల్ మెథాక్రెయిలేట్ ద్రావణాన్ని ఖనిజ శిధువులతో కలిపి తయారు చేసిన మేలి రంగులు వీటిని పాలిమర్ రంగులకు భిన్నంగా అక్రిలీయ వర్ణాలు, ప్లాస్టిక్ వర్ణాలు అని వ్యవహరిస్తారు. అక్రిలీయ వర్ణాలు వివర్ణత చెందవు; త్వరితంగా ఆరుతాయి; ఖనిజ శిధువుతోగాని, కర్పూర తైలంతోగాని వీటిని తుడిచి వేయవచ్చు. అందువల్ల శిథిలములైన చిత్రాలను పునరుద్ధరించడానికి ఈ రంగులు పనికివస్తాయి.

acrylic resin · అక్రిలీయ యక్షధూపం

కృతక యక్షధూపాన్ని,దేనినైనా పైపేపన వ్యవహరిస్తారు వీటిలో పాలీమెథిల్ మెథాక్రెయిలేట్ చాలాముఖ్యమైనది ఒక రూపాన ఇది కర్పూరతైలంలో కరుగుతుంది. ఇది ఒక గురుతర ద్రావణంగా అక్రిలాయిడ్ యఫ్-10లూ, సైట్-44 అనే పేర్లతో లభిస్తుంది. ఇంకొక రకం-పైన పేర్కొన్న ఏద్రావణంలోను కరగనిది-తుల్‌వాల్ తో చేరి-అక్రిలాయిడ్ బి-72 అనే పేరుతో లభిస్తుంది పాలీమెథిల్ మెథాక్రెయిలేట్‌గాని, అక్రిలిక్ ద్రావణాలుగాని చిత్రాలపై పూసే వార్నిషుల తయారు చేయడానికి, అక్రిలీయ వర్ణాల నిర్మాణానికి ఉపయోగపడతాయి. పాలీమెథిల్ మెథాక్రెయిలేట్ ఘనరూపంలో ప్లెక్సిగ్లాస్, లూసైట్ అనే పేర్లతో అద్దపు పలకల రూపంలో లభిస్తుంది దీన్ని ఆధునిక

శిల్పంలోను ఇతర నిర్మాణాలలోను వాడుతున్నారు దీన్ని వేడిచేసి కావలసిన రూపాలలో మలచుకోవచ్చు.

acrylic varnish : అక్రిలీయ వార్నిషు.

(చూ . *picture varnish*)

actinic అక్టినికము.

(చూ : *ultraviolet light*)

action painting . చలచ్చిత్రణ.

వివిక్త విభావనా వాదానికి ఒక తీరైన రూపం. న్యూయార్క్ సంప్రదాయంతో ఇది ముడిపడి ఉన్నది. కొన్ని సందర్భాలలో వివిక్త విభావనా వాదానికే పర్యాయ పదంగా దీన్ని వాడుతున్నారు. పూతరంగును తీవ్ర, ద్రుత, ఉద్వేగయుత తూలికాహతులతో గాని,



చలచ్చిత్రణ (జాక్సన్ పొల్లాక్ రచించిన "నెంబరు-12" చిత్రము 1949, సంవిధాన ఫలకముపై అమర్చిన కాగితముపైన చేసిన తైలచిత్రణ ఇది మ్యూజియం ఆఫ్ మోడరన్ ఆర్ట్, న్యూయార్కు.)

నేరుగా ఉపరితలంపై పడేటట్లు చెదరగొట్టి గాని, విసరిగాని ఈ చిత్రణ కొనసాగిస్తారు కళాకారుని భావతీవ్రతను, చిత్రణలోని గతి శీలతను చిత్రంలో చక్కగ ద్యోతకమయేట్లు చేయడమే దీని ధ్యేయము. ఈ రకమైన చిత్రణలో అత్యంత ప్రసిద్ధిని ఆర్జించిన వాడు జాక్సన్ పొల్లాక్ (1912-1956). చలచ్చిత్రణనే ఫ్రెంచి భాషలో టాచిజమ్ అని వ్యవహరిస్తారు.

actor : శైలూషుడు; నటుడు.

additive సంకలిత; అనుబద్ధ.

(చూ : *poppy seed oil*)

additive colour : అనుబద్ధ వర్ణం.

(చూ . *colour*)

additive system : కలిపివేత పద్ధతి; సంకలన పద్ధతి.

adeaux crayons : ఖటికద్వయీ చిత్రం.

రెండు రంగులలో, సీమ సున్నంతో రూపించిన చిత్రం. సాధారణంగా ఈ రెండు రంగులూ నల్లసీమసున్నం, ఎర్ర సీమసున్నం అవుతాయి. కొన్ని సందర్భాలలో నల్లసీమ సున్నానికి బదులుగా బొగ్గును వాడటం కూడా జరుగుతుంది.

adhesion : అధిసక్తత.

adhesion of oil paint . తైలప్రలేపపు అధిసక్తత.

భూమిక నుంచి ప్రలేపం ఏనాడున్నా విడిపడకుండా ఉండటానికై ముందుగా వర్ణ ఫలకంపై చిక్కబడి ఉండని, తాజా రంగులను వాడడం చాలా ఆవశ్యకం భూమిక సైతము, ఇందుకు అనువుగా, ఆ తాజా రంగులను

గ్రహించి గట్టిగా ఉంచుకోవటానికిగాను తగినంత కరుకుదనాన్ని కలిగి ఉండాలి.


adhesive : *అధిసక్తం.*

adhesive thinner · *అధిసక్త విరళిక.*

adjunct products. *అనుబద్ధ ఉత్పన్నాలు.*

adjustable curve ruler : *ఆనమనీయ వక్రరేఖిణి.*

వంచటానికి వీలుగాఉండి, ఏ వక్రరేఖాకృతిలో అయినా పట్టి ఉంచడానికి వీలయ్యే ఒక కొలబద్ద. ఇందులో ఒకరకం, బద్దవడిన సన్నని లోహపు రేకుతో చేయబడి, నమనీయమైన ఒక లోహరజ్జువుకు సంధానితమై ఉంటుంది. ఈ లోహరజ్జువు వల్ల ఈ కొలబద్దను-ఏ ఆకృతిలో కావలసివస్తే ఆ రీతిలో — ఉంచే వీలు కలుగుతుంది. ఇంకొక రకపుది సీసంతో చేసే



ఆనమనీయ వక్రరేఖిణి

సన్నని కమ్మీ; దీనిని నమనీయంగా కల్పకపు (ప్లాస్టిక్స్) కంచుకంలో ఉంచుతారు. దీని వెలుపలి భాగం చాలానున్నగా ఉండటంవల్ల దాన్ని అనుసరించి రేఖను గీయడం చాలా సులభం. ఈ రెండు విధాలైన కొలబద్దలూ, వివిధ ప్రమాణాలలో, లభిస్తాయి. వీటిలో గరిష్ఠపు దాని పరిమితి 75 సెం. మీ. ప్రెంచి వక్రరేఖిణితో పాటుగా గాని, లేదా దానికి ప్రత్యామ్నాయంగా గాని, సాధారణ రేఖారచనలో కొలబద్దగ ఈ వక్రరేఖిణిని ఉపయోగిస్తారు.

adjustable triangle . *ఆనమనీయ త్రిభుజము.*

రేఖాకారుడు *(Draftsman)* ఉపయోగించే త్రిభుజాకార పరికరము ఈ త్రిభుజంలో ఒక భుజం కదల్చటానికి వీలుగా ఉండి ఏ కోణానికైనా వంచి ఉంచాలన్నా సాధ్యమవుతుంది వేరే వేరే ఆకృతులు గల త్రిభుజాలను దీనితో సులభంగా నిర్మించవచ్చు (చూ : *drafting machine*).

adsorption : *అధిచూషణము.*

ఒక పదార్థాన్ని పొరగా పరచినప్పుడు, అందులోని అణువులు వేరే ఇంకొక పదార్థపు పొరతో, 'అతికి ఉన్నట్లుగా' సక్తతను ప్రదర్శించడం శిలా ముద్రణ ప్రక్రియలో చిత్ర రచనకు ఉపయోగించటానికై సుద్దతో గీచిన గీతలు, చెరిపినా చెరగవు. ఇవి చెరగవలెనంటే ఉపరితలాన్ని గట్టిగా అరగదీయాలి. ఇట్లా చెరగకుండా ఉండటానికి కారణమైన ప్రక్రియ అధిచూషణం దీనివల్లనే, ముద్రణకు ఉపయోగించే సిరాలు వాటికి అంటుకొని, ముద్రణ సాధ్యమవుతుంది

advancing and returning . *ఆగత ప్రత్యాగత.*

advancing and retreating colours · *ఆగామి తిరోగామి వర్ణాలు.*


చిత్ర రచనలో కవోష్ణ వర్ణాలు ప్రేక్షకుడికి దగ్గర కావడం, శీతల వర్ణాలు దూరం కావడం ఆ వర్ణాల లక్షణాలు. ప్రకృతిలో కూడా దగ్గరగా ఉండే దృశ్యం కంటే దూరంగా ఉన్న దృశ్యంలో శీతల వర్ణాలను ఎక్కువగా చూడవచ్చు అందువల్ల ఈ ఆగామి తిరోగామి వర్ణ సిద్ధాంతము వాయు

గత దృష్టి ప్రక్రమగతితో ముడిపడి ఉన్నది. ప్రకృతి దృశ్యాలను చిత్రించేటపుడు జ్యామితీయ దృక్క్రమంతో పాటుగా ఈ పద్ధతిని ఉపయోగిస్తారు గత శతాబ్దిగా ఈ పద్ధతిని కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే వాడుతున్నారు. దీన్ని గుడ్డిగా అనుకరిస్తే దూరంగా కనబడే సూర్యాస్తమయాదులను నీలవర్ణంతో చిత్రించవలసివస్తుంది దీనివల్ల ఎటువంటి రసభంగము కలుగుతుందో చెప్పాల్సిన పని లేదు. అందువల్ల ఆగామి తిరోగామి వర్ణ సిద్ధాంతాన్ని తిరుగులేని శాస్త్రీయ సిద్ధాంతమని చెప్పటానికి అవకాశం లేదు.

advancing color : *ఆగామి వర్ణము.*

adze or adz : *చేజావిస; కురారిక.*

కొయ్యలో శిల్పాన్ని చెక్కటానికి ముందుగా స్థూలమైన ఆకృతిని చెక్కటానికి ఉపయోగించే సాధనం దీనికి రెండు చివరలా చెక్కటానికి పనికివచ్చేట్లుగా వాదరలు ఉంటాయి.



చెజావిసలు

ae or aet : వ. లేదా వయ (చిత్రములోని వ్యక్తి యొక్క వయసును తెలియజేసే సంజ్ఞ)

ఎటేటిస్ *(Aetatis)* అనే లాటిన్ పదానికి *Ae, Aet* అనేవి సంక్షిప్త రూపాలు రూప చిత్రంలో ఒక ప్రక్కనగాని, వెనుక వైపున, గాని చిత్రంలోని వ్యక్తి యొక్క వయస్సును తెలియ చేసేందుకు ఈ సంజ్ఞకు పక్కన అంకెను వ్రాసేవారు ఐరోపా చిత్రకళలో 19వ శతాబ్ది మధ్యకాలం వరకు చిత్రకారులు ఈ సంప్రదాయం పాటిస్తూవచ్చారు.

Aegean art : *ఈజియన్ కళ.*

క్రీ.పూ. 26–12 శతాబ్దాల మధ్య-గ్రీసు దేశంలోను, ఇతర గ్రీకు ద్వీపాలలోను-వర్ధిల్లిన కళ.

aerial perspective : *వాయుగత దృష్టి ప్రక్రమత; వాయుగత దృక్క్రమత; వాయుగత దృష్టిక్రమము.*

ప్రకృతి దృశ్యాలను చిత్రించటంలో కొన్ని ప్రదేశాలు ఇతర ప్రదేశాలకన్న చాలాదూరంగా ఉన్నవనే భ్రాంతిని కల్పించటం. దూరంగా ఉండే వస్తువు—ఆ సమయంలో గాలిలో ఉండే చెమ్మదనాన్ని అనుసరించి-ప్రకృతిలోని దట్టమైన గాలిపొరల వల్ల ఎక్కువ తక్కువ రీతులలో నీలిరంగుగా కనపడుతుంది. అందువల్ల దూరంగా ఉండే దృశ్యం వర్ణాలలోను రేఖలలోను అస్పష్టతను చూపుతుండగా, దగ్గర దృశ్యం స్పష్టంగా తేజోవంతంగా చిత్రంలో ఉట్టిపడుతుంది. చీనాదేశపు చిత్రకళలో మంచును మబ్బును సృష్టించి చిత్రంలోని మధ్యస్థ ప్రదేశాలలో ఇటువంటి భ్రాంతిని కల్పించేవారు. స్పష్టతకు, వర్ణాల మిశ్రమానికి సంబంధించినంతవరకు సంప్రదాయ పద్ధతిలో ఏర్పడిన అన్ని ప్రకృతి దృశ్యాలకు వాయుగత దృక్క్రమత వర్తిస్తుంది రేఖారూపమైన దృక్క్రమతను అనుసరించే వర్ణదృక్క్రమత కూడా ఉంటుంది. (చూ : *perspective*)

aerugo . ధాతుమలం; కిట్టం.

రాగి, కంచు మొదలైన లోహాలపై ఆకు పచ్చ వర్ణంగా చేరే మైలతుత్తం

aesthetic : సౌందర్యతత్త్వ సంబంధి; సౌందర్య విషయిక; రసాత్మక.

aesthetic content : సౌందర్యసత్త.

aesthetic experience . రసానుభూతి.

aestheticism . సౌందర్య భావనావాదము.

'కళ' అనేది స్వయంభూతమైన సత్తా కలిగింది అనీ, దానికి ఇతరమైన ధ్యేయమేదీ ఉండదనీ తెలిపే ఒక అతిమాత్రపు కళావాదము. ఇదే చివరకు 'కళ కొరకే కళ' అనే వాదానికి దారి తీసింది.

aesthetic movement ; సౌందర్యోద్యమం.

aesthetic value : రస ప్రతిపత్తి.

aesthetics : సౌందర్య మీమాంస.

'ఈస్తటిక్స్' అనేది గ్రీకుభాషా పదము. ఇంద్రియ వేద్యత అని దీని అర్థము 18వ శతాబ్ది మధ్య భాగంలో గాట్లిబ్ బౌమ్‌గార్టెన్ (1714-62) అనే పండితుడు, ఇంద్రియ వేద్యమయ్యే సౌందర్యాన్ని విశదీకరించే సిద్ధాంతవాదానికి ఈ పేరు ఉపయోగించాడు 1859 నాటికి ఇది రూఢతను ఆర్జించింది పాశ్చాత్యులు లలిత కళలుగా ఆనాటికి గుర్తించిన సాహిత్యము, సంగీతము, చిత్రలేఖనము, శిల్పము, వాస్తువిద్య, నాట్యము అనునవి ఆ సౌందర్యాన్ని స్ఫోరకం చేసేవిగా గుర్తించబడి, ఆ సౌందర్యాన్ని వివేచించే శాస్త్రానికి ఈ పేరు వచ్చింది. ఇది భారతీయుల 'రస' విచారానికి కొంతవరకు సన్నిహితం

aes ustum , తామ్రమలము.

రాగి కంచులపై కాలక్రమాన పట్టే కిట్టముకు ప్రాచీననామం

african blackwood or grenadilla : ఆఫ్రికేయ కృష్ణదారువు; గ్రెనడిల్లా.

చేవకలిగి నల్లగా ఉండే ఒక విధపు కొయ్య ఇది వృక్షశాస్త్రరీత్యా దల్‌బెర్జియా మెలనోక్సిలన్ జాతికి చెందినది దీనినే మొజాంబిక్ ఎబొనీ అని కూడా అంటారు దారుశిల్పాలను చెక్కడానికి ఇది అనువుగా ఉంటుంది. శబ్దప్రసారానికి అనువైన శక్తి దీనికి ఉన్నందువల్ల దీన్ని క్లారినెట్ వంటి వాయువాద్యాల తయారీకి కూడ ఉపయోగిస్తారు.

after : అనుగతము

ఒక కళాకారుడు ఇంకొక కళాకారుని రచనను అనుసరించి తయారుచేసిన చిత్రాన్ని సూచించే పదం సాధారణంగా ఈ పదము ఒక చిత్రానికి తీసిన నకలుకు వర్తిస్తుంది, కాని కొన్ని సందర్భాలలో, పూర్తిగ నకలు కాకపోయినా, ఒక చిత్రాన్ని కొన్ని పద్ధతులలో అనుసరించినపుడు కూడా ఈ పదాన్ని వాడుతున్నారు ఉదాహరణ: మిల్లెట్ చేసిన రచనను దృష్టిలో ఉంచుకొని వాంగో రచించిన 'కోత పనివాండ్రు' అనే చిత్రము.

after-yellowing : అనుగత వివర్ణత.

(చూ : *yellowing*)

agalma : ప్రతిమూర్తి.

'అగల్మ' అనే పదాన్ని గ్రీకులు మొట్టమొదట్లో ఎటువంటి శిల్పాన్ని సూచించడానికైనా వాడుతూ వచ్చారు. తరువాత కాలంలో పూజించటానికి ఉద్దేశించిన దేవతామూర్తికే ఈ

పదాన్ని వాడారు కొన్ని సందర్భాలలో చిత్రాలకు కూడ ఈ పదం ప్రయుక్తం కావడం ఉంది

agalmatolite : దేవశిల.

మృదువుగా ఉండి పసుపు, ఆకుపచ్చ, బూడిద రంగులలో ఉండే శిల దీన్నే 'అలయిక' (*pagodite*) అని కూడా అంటారు. దీనిని దేవళములకు, విగ్రహాలకు చైనీయులు ఉపయోగించే వారు.

agate : *రక్తోపలం; వర్ణశిల*

(చూ *burnisher*)

agglutinant : *సంలగ్నకం.*

జిగురు, సర్విసులవలె అతికించటానికి ఉపయోగించే పదార్థాలలో దేనికైనా ఈ పదము వర్తిస్తుంది ముఖ్యంగా నీటిరంగులను, రంగు కణికెలను, చిత్రాలకు వాడే సిరాలను తయారు చేయడంలో ఇటువంటి సంలగ్నకాలు పనికి వస్తాయి.


aggregate : *సమాహారము.*

కాంక్రీటును తయారు చేయడంలో సిమెంటులో కలిపే అప్రవర్తక పదార్థం. ఇసుక, బరకగాఉండే పాలరాతిపొడి, సన్న కంకర దీనికి ఉపయోగపడతాయి ఒక్కొక్కసారి ఈమూడింటిని ఒకేసారి సిమెంటులో కలపటంకూడా ఉంది. సుధాపిష్టము, సుధామృత్తిక, గచ్చులను ఉపయోగించి చేసే రచనలకు గరుకు తాంతవములను కల్పించటానికి వాడే ఇటువంటి అప్రవర్తక ద్రవ్యాలకు కూడా ఈ పేరే ఉపయోగిస్తారు.

aigretta *తురాయి.*

air-brush : *వాయు కూర్చిక; గాలికుంచె; తుషార కూర్చిక.*

ఇది ఒకరకమైన కలం మాదిరిగా ఉంటుంది. ఒక ఔన్సువరకు పలచని రంగు పట్టే గిన్నె ఒకటి దీనిపైన అమరి ఉంటుంది. ఆ గిన్నె నుంచి ఒక వక్రనాళిక - కర్బన వాయువుగాని, ఒత్తిడితో నింపిన గాలిగాని ఉండే-సిలెండరుకు కలపబడి ఉంటుంది ఒక రంగుతో ఇంకొక రంగును, ఛాయలను మేళవించటానికి ఈ పరికరాన్ని ఉపయోగిస్తారు. కుంచెతో జరిగిన అటువంటి మేళవింపుకున్నూ, గాలి కుంచెతో జరిగే మేళవింపుకున్నూ మధ్యగల భేదాన్ని చూచినంతనే గ్రహించవచ్చు ఈ సాధనాన్ని ఎక్కువగా వాణిజ్య కళలోనే వాడుతున్నారు.



గాలికుంచె

air-craft curve : *విహంగ వక్రరేఖ.*

(చూ : *french curve*)

air eraser : వాయు మార్జని.

ఇది కూడా గాలికుంచె లాగానే చేస్తుంది. కాని దీనిలో రంగులకు బ గాజుపొడి వంటి పదార్థాన్ని వాడతా చిత్రంపై దీన్ని ఉపయోగించి సిరా రంగులను తుడిచి వేయవచ్చు.

a jour or ajoure : *ఛిద్రాలంకరణ.*

అలంకారాలుగా ఉపయోగించే వస్తువుల పై వెలుతురు పారేటట్లుగా రంధ్రాలతో లతాదులను సృష్టించే పద్ధతి. వెండిపళ్ళేలపైనా, ఇతర విధాల లోహపు చెక్కడపు పనులపైనను ఇటు వంటి అలంకరణలను చేస్తారు మన దేశంలో తోలుబొమ్మల ఆభరణాదులను ఈ విధం గానే సృష్టిస్తారు ఆభరణాలను ఆ విధంగా రూపొందించి, మిగత భాగాలపై రంగులను పూసి, వెలుతురుకు ఎదురుగా నిలపటం వల్ల, ఆ ప్రదేశాలు బంగారు వర్ణాలను ఇతర వర్ణాలను కలిగి ఆభరణాలుగ కన్పిస్తాయి

alabama cream : *అలబామా నవనీతం.*


అమెరికా దేశంలో లభించే చంద్రశిలలలో ఒక తరగతిది. శిల్పానికి ఇది బాగుగా పనికి వస్తుంది.

alabaster : *మృదుశిల.*

స్వల్పంగా పారదర్శకత కలిగి, తెల్లగా ఉండే శిల. ఉలితో తేలికగా మలచటానికి వీలైన మృదుత్వం దీనికి ఉంది. ఎండ, వానల దెబ్బకు చెడిపోకుండా దీనితో చెక్కిన శిల్పాలను భద్రపరచాలి.

alabastron . *అండిక.*

ప్రాచీన గ్రీసుదేశంలో వాడుకలో ఉండిన ఒక మట్టిపాత్ర కోసుదేలి, గుండ్రని దిగువ అడుగును కలిగిఉండేది ఈ పాత్ర. తైలాన్ని దీనిలో ఆ కాలంలో నిలువచేసి ఉంచుకొనే వాళ్ళు. క్రీడారంగంలో పేరొందినవాళ్ళు తమ శరీరాలను మర్దించుకోవటానికి వాడే తైలాన్ని దీనిలో నింపుకొని, తమతో తీసుకొని పోయే వాళ్ళు.



అండిక

a la Grecque : *యావనీ వత్*

గ్రీకుల శైలిని పోలినది అని దీని అర్థం. ప్రాచీన గ్రీకు శైలిని-అందులోనూ ముఖ్యంగా దాని విస్పష్ట లక్షణావలిని-అనుకరించి, లేదా దానివల్ల ప్రభావితమై సాగిన కళాఖండ రచనను తెలియజేయటానికి ఈ పదము పూర్వ కాలంలో విస్తృతంగా ప్రయుక్త మైంది.

Albany slip : *అల్బనీ సరకము.*

న్యూయార్క్ రాష్ట్రపు ఆల్బనీ ప్రాంతంలో లభించే ఒక సరక మృత్తిక. దీనివల్ల సలుపు లేక ఆకుపసిమి ద్యుతికమును సాధించవచ్చు. ఈ సరకాన్ని, ఇటువంటివే అయిన స్థానికము లైన కొన్ని మృత్తికలను, శిలామూర్తిపనుల తయారీలో అమెరికాలోని పనివాళ్ళు బాలుత వినియోగించారు

Alberene stone : *ఆల్ బెరీన్ శిల.*

అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలో లభించే ఒక విధపు స్నేహశిలకు వ్యాపారనామము దీనిలో వివిధ వర్ణాంతరాలున్నాయి. మధ్యమ ధూసరము మొదలుగా కారుసలుపు వరకు ఇందులో విభేదాలు కనపడతాయి.

Albertina : *అల్‌బెర్టినా.*

వియెన్నా నగరంలోని ఒక సుప్రసిద్ధ సంగ్రహాలయం పేరు వ్యక్తులు సముపార్జించిన అటువంటి వాటిలో, రాసిలోను, వాసిలోను ఇది మిన్న. ఆర్చ్‌డ్యూక్ ఆల్‌బెర్ట్ (1738–1822)న్నూ, అతని భార్యయున్నూ, కుమార్తెయున్నూ తమ జీవితాలను ఈ సంగ్రహణకై అర్పించారు.

alcohol : *మద్యసారము.*

alcohol colours : *మద్యసార వర్ణాలు.*

ఒక విధపు ఉజ్జ్వల ద్రవవర్ణాలు. మద్యసారంతో తయారు కాగల అనిలీన రంజక ద్రవ్యాల (*Dyes*)ను, నీరు కలిసిన ఒక వాహకంతో చేర్చి వీటిని తయారు చేస్తారు. వాయుకూర్చికతో పూత పనిని నిర్వహించటానికి పనికి వచ్చేట్లు వీటిని రూపొందిచటం జరుగుతుంది. ప్రత్యుత్పన్నం కావలసిన పనికే దీనిని తరచుగా వాడతారు. దేశపట రచనలో ఈ వర్ణాలు బాగా ఉపకరిస్తాయి; నీటి రంగులను గ్రహించలేని అన్నిచోట్లా వీటిని వాడవచ్చు. అయితే కాంతిప్రసరణకు ఈ రంగులు ఎక్కువగా తట్టుకోలేవు కాబట్టి చిరస్థాయిగా మనవలసిన కళాఖండాల రచనలకు ఇవి పనికిరావు

Alexander mosaic . *అలెగ్జాండర్ చిత్రాస్తరము*

రోమక కళావిదులు రూపొందించిన ఒక రమణీయ చిత్రాస్తరము పాంపీ నగరపు అవశేషములలో లభ్యమైన ఈ కళాఖండము ప్రస్తుతము నేపిల్స్ నగరమున భద్రపరుపబడి యున్నది. పారసీక ప్రభువగు డరయస్‌పై గ్రీకు విజేతయగు, అలెగ్జాండరు విడురొందిన దృశ్యము (క్రీ. పూ. 333) ఇందు చిత్రితము. క్రీ. పూ. 300న గ్రీసునందు ఒక కళాకారుడు రూపొందించిన ఒక చిత్రలేఖనమును అనుసరించి, ఈ చిత్రాస్తరము రూపొందింపబడి యుండునని పండితుల అభిప్రాయము.

Alexandrian art : *అలెగ్జాండ్రియ కళ.*

(చూ : *Hellenistic art*)

Alexandrian school : *అలెగ్జాండ్రియ సంప్రదాయం.*

ఈజిప్టును తోలమీ రాజవంశం పాలించే కాలంలో ఆ దేశంలో అలెగ్జాండ్రియా నగరంలో వర్ధిల్లిన ఒక కళాసంప్రదాయం. హెల్లెనీయ కళలోని శిల్పంలో ఇది ఒక కోవకు చెందినదనీ, శిశువులకున్నూ, స్త్రీలకున్నూ శిల్పంలో మూర్తి కల్పన చేయడంలో ఆకోవకు చెందిన శిల్పులు ఎక్కువ శ్రద్ధ వహించారనీ కొందరు భావిస్తారు అయితే హెల్లెనీయ కళతో దీనికిగల సామ్యాలు చాలా తక్కువ అని చెప్పవచ్చు.

alicatado : *చిత్రకోణిక.*

బహు భుజముల చిన్న చిన్న మెరుగు పెంకుల తునియలను తగిన రీతిలో సంధించి తయారు చేసిన చిత్రాస్తరపు (మొజాయిక్) పని. అరబ్బులూ స్పెయిన్‌వాసులూ తమ వస్తువులందు ఈ పనితనాన్ని ఎక్కువగ అభిమానించారు.

alignment : *పదిరిక.*

alizarin . *మాంజిష్ఠ.*

alizarin brown : *మాంజిష్ఠ కపిశము.*

అస్పష్టమైన ఎరుపువాకతో పారదర్శకంగా ఉండే ఒక కపిశ వర్ణద్రవ్యం. మాంజిష్ఠ

ఘనారుణమును, రూపొందించే ప్రక్రియలోనే కొద్ది మార్పుచేసి దీనిని తయారు చేస్తారు. దాదాపు దాని వర్ణద్రవ్య ధర్మాలనే ఇది కూడా కలిగి ఉంటుంది మాంజిష్ఠ ఘనారుణాన్ని తయారు చేయడంలో కలిగే లోపంవల్ల కూడ ఇది ఒక్కొక్కసారి ఉత్పన్నం కావచ్చు.

alizarin carmine . *మాంజిష్ఠ రక్తరేణువు.* (*alizarine crimson* కు ఒక పర్యాయ నామం)

alizarin crimson : *మాంజిష్ఠ ఘనారుణం*

ఒక కాంతిమంత, పారదర్శక, రంజక వర్ణద్రవ్యం. ఇది ఎర్రగా ఉండి ఘనరక్తపు రాశిస్థాయిని, నీలివాక అధస్థాయిని కలిగి ఉంటుంది సంయోజిత వర్ణద్రవ్యమైన అలిజారిన్ (మాంజిష్ఠం) నుంచి దీన్ని తయారు చేస్తారు. కొలిమిలో తయారయ్యే ఖనిజ వర్ణద్రవ్యములంతగా సుస్పష్ట చిర స్థాయిత దీనికి లేకపోయినా, కళాఖండ పరిరక్షణకు — సాధారణ పరిస్థితులలో — సాగించే సందర్భంలో చిరస్థాయి సారణి చిత్రణలకు ఈ మాంజిష్ఠ ఘనారుణం దాగా ఉపకరిస్తూనే ఉన్నది. పారదర్శకంగా వాడినప్పుడు ఇది పద్మరాగపు ఎరుపును ప్రదర్శిస్తుంది. తెలుపుతో కలిపి వాడినప్పుడు కాంతివంతమైన పాటలచ్ఛాయ గల శ్వేత రక్తిపు వర్ణాన్ని దోతకం చేస్తుంది. రాశిస్థాయి రీతిలో దీన్ని తైలంలో వాడటానికి సావధానతగల కళాకారులు పూనుకోరు; అట్లా దీన్ని వాడినపుడు ఇది పలచిరిగా చిత్రతలంలో నెరియలు తేలుతుంది. అందువల్ల లోలుత సాంద్రతరములైన వర్ణద్రవ్యాలను దిగువన ఉపాధిగ వాడిన తరువాతనే, దీన్ని పైన వాడటం బాగుంటుంది.

ఈ శతాబ్దపు ఇరవైలలో ఈ ఘనారుణం మేలి తరగతిగా తయారుకావడం మొదలైంది, ఈ వర్ణాలు ప్రాతవాటికన్నా ఉజ్జ్వలతరాలు కళాకారులు వాడటానికి సముచితాలని నిర్ణయించబడిన వర్ణద్రవ్యాలలో దేనితోనైనా దీన్ని కలిపి వాడవచ్చు తెల్లసీసంతో కలిపితే ఎటువంటి రసాయనిక ప్రతిచర్య కూడా ఇందులో కనపడదు ఇనుము కలిసిన వర్ణద్రవ్యాలతో కలిపినపుడు కూడా ఇది గోధుమ రంగుగా మారదు

జర్మన్ దేశీయులైన ఇద్దరు రసాయనికులు-సి గ్రేబి, సి లీబెర్మాన్ అనేవారు- 1868 లో ఈ మాంజిష్ఠ ఘనారుణాన్ని ఆవిష్కరించారు ప్రకృతిలో సహజంగా లభించే రంగు పదార్థాలను రసాయనికంగా ప్రయోగశాలలో తయారు చేయటానికి జరిగిన కృషి, మొదట మాంజిష్ఠం విషయంలో మాత్రమే సఫలత చెందినది తరువాత ఆ వెనువెంటనే దాని నుంచి మాంజిష్ఠ ఘనారుణాన్ని రూపొందించటం జరిగింది తత్ఫలితంగా సహజసిద్ధమైన మాంజిష్ఠ రంజక ద్రవ్యాల వాడుక అంతరించింది సహజమైన దాని కన్నా ఈ సంయోజితరూపం నాణ్యతలో మిన్న.

alizarin violet . *మాంజిష్ఠ నీలలోహితం*

[illegible] ఒక నీలలోహిత వర్ణద్రవ్యం సంయోజితమైన పర్పూరిన్ అనే రసాయనిక ప్రక్రియ ద్వారా తయారు చేస్తారు వర్ణద్రవ్య ధర్మాలలో మాంజిష్ఠ ఘనారుణానికి ఇది సరిపోతుంది అయితే కళాకారులు సాగించే చిరస్థాయి చిత్రణకు ఇది తగినది కాదు దీనితో సాగిన రచన, కాంతి

పాతానికి ఎక్కువ కాలం గురి అయినపుడు నలుపు వాకగానో, కొన్ని సంవత్సరాలలో కారునలుపుగానో మారిపోతుంది

alizaiin yellow : *మాంజిష్ఠ పీతం.*

కాంతిహీనమై, గోధుమరంగువాకగా ఉండి పారదర్శకమైన పసుపువర్ణపు ద్రవ్యం చాలా వరకు మాంజిష్ఠ ఘనారుణ ప్రక్రియను అనుసరించే దీనిని తయారు చేస్తారు. దాదాపుగా ఆ వర్ణద్రవ్యపు ధర్మాలనే ఇదికూడా కలిగి ఉన్నా, విశ్వాసయోగ్యమైన చిరస్థాయిత ఇందులో కనపడదు

alkaline glaze : *క్షార ద్యుతికం.*

ఒక మార్దవ ద్యుతికం దీనికి ప్రసవ ణంగా ఒక క్షారద్రవ్యాన్ని-బోరాక్స్, సోడా భస్మాల వంటి దానిని, సీసం మాత్రం కాకుండా-వాడుతారు దీన్ని వాడిన పింగాణి పాత్రలను, కొద్ది ఉష్ణోగ్రతలో కాలుస్తారు. అటువంటి కాల్పువల్ల రమణీయమైన ఫలితాలను-ఈజిప్షన్ నీలిమ, ప్రష్యియన్ నీలిమవంటి వాటిని-పొందవచ్చు. క్షారాలు నీటిలో కరిగేవి కావటం వల్లనూ, ద్యుతికంతో మేళవించినప్పుడు అట్టకట్టేవి కావడం వల్లనూ వీటి వాడకం సహజంగా కొన్ని అవధులకు లోబడి మాత్రమే జరగవలసి ఉన్నది.

alkanet · *అలక్తకము*

ప్రకృతి సిద్ధమైన ఒక రాగద్రవ్యము. ఒక యూరపీయ ఉద్భిజ్జము (అల్‌కన్నా టింక్‌టోరియా) నుంచి దీన్ని తయారు చేస్తారు ప్రాచ్యదేశాలలో లభించే ఇంకొక ఉద్భిజ్జం (లాసోనియా ఆల్బా) నుంచి కూడా దీన్ని తయారు చేయవచ్చు. ఇది శీఘ్రంగానే రంగు మాసిపోతుంది. కాబట్టి దీన్ని ఈ కాలంలో గుడ్డల అద్దకానికిగానీ, రంజక వర్ణాల తయారీకిగానీ ఉపయోగించటం లేదు.

alkyd resins *ఆల్కిడ యక్షధూపాలు.*

సంయోజిత యక్షధూపాల ఒక బృందం. వీటికి చాలా మేలిరకపు పటల నిర్మాణధర్మాలు ఉన్నాయి. 1930 మొదలుగా పారిశ్రామిక గృహ చిత్రణలోను, యనామెల్ అలంకరణలోను, వార్నిషుల తయారీలోను వీటిని వాడకం చేస్తున్నారు కళాకారుల ద్రవ్యాలలో సైతం వీటి వాడుక కొంత ఉంటుంటారు. కాని దాని వివరాలు ప్రచురితం కాలేదు వీటిలో కొన్ని మేలి రకాలున్నాయి. వీటి వర్ణధారణయు, నమనీయతయు హెచ్చు స్థాయికి చెందినవి. అందువల్ల తైలచిత్రణ మాధ్యమాలలో సాధక ద్రవ్యాలుగా వీటికి తగిన రాణింపు కలిగింది పూతరంగుల వాహకాలుగ ఇవి అంతగా సరిపడదగినవి కావు. వీనిని పట్టించిన ఉపరితలం అతిశీఘ్రంగా ఆరిపోవటం జరుగుతుంది చెక్కులు గట్టే అవగుణం ఇందులో ఉండటం అందుకు ముఖ్య హేతువు ఇప్పుడు సాధారణంగా ఉపయోగంలో ఉన్నది తైలవివర్తితమైన ఆల్కిడ యక్షధూపం దాని తయారీలో శోషక తైలం కూడా చేరి ఉంటుంది కుసుమగింజలు, సోయాచిక్కుళ్లు లేదా పొగాకు విత్తనాల నుంచి తయారు చేసిన నూనెలను వాడి తయారు చేసిన రకాలు, అవిసె నూనెతో తయారు చేసిన రకాలకన్న, ఎక్కువ వర్ణధారణ కలవి అయితే అవిసె నూనెతో తయారైన వాటిలో వాతావరణపు దెబ్బలను తట్టుకొనే శక్తి అధికంగా ఉంటుంది

alla prima : *సద్యఃపుష్ట చిత్రణ.*

ఒక విధమైన తైలచిత్రణ. మొదటి

పూతతోనే పరిపూర్ణ ఘటనలను సాధించటం ఇందులో జరుగుతుంది. దీనినే అపరోక్ష చిత్రణ (*direct painting*) అని కూడా అంటారు. మౌలము (*abozzo*) కు ఇది విపర్యయం మౌలంలో శాటికపై పొరపైన పొరగా పూతను సాగించి తద్వారా మాత్రమే పరిపూర్ణ ఘటనలను సాధించటం జరుగుతుంది దీన్నే ఫ్రెంచి భాషలో ప్రీమియర్ కూప్ అంటారు.

alligatoring or alligator cracks : *మకరఛిదురత.*

ఒక విధమైన నెరియపగులు. కొన్ని చిత్రాలపై కాలక్రమేణా రూపొందే ఒక విధపు దోషం ఇందువల్ల అడ్డదిడ్డపు పగుళ్ళచారలు ఏర్పడి, అవి చూడటానికి మొసలి చర్మాన్ని తలపింపచేస్తాయి.

all-over glaze *కలగలయు ద్యుతికం; సర్వా ద్యుతికం.*

alloy : *మిశ్రలోహం.*

రెండు లేదా అంతకన్న ఎక్కువ సంఖ్యలో ఉండే వేరువేరు లోహాలను కరగించి కలిపినందువల్లనో, కలిపి కరగించినందువల్లనో రూపొందే సమ్మిశ్ర ధాతువు ఈ పద్ధతిలో రాగితో తుత్తునాగాన్ని మేళవించగా ఇత్తడీ, రాగితో తగరాన్ని కలపగా కంచున్నూ రూపొందుతున్నాయి ఉక్కును సైతం మిశ్రలోహంగా పరిగణించాల్సిందే. అందులో ఇనుముతో పాటుగా కర్బనం కూడా చేరి ఉంటుంది కర్బనం లోహం కాకపోయినా, ఈ సందర్భంలో ఉక్కును మిశ్రలోహంగా పరిగణించడమే సముచితం. ఒక మిశ్రలోహంలో చేరి ఉండే మౌలిక లోహాలలో దేనితో పోల్చి చూసినా కఠినత్వం లోనూ ద్రావ్యతలోనూ మిశ్రలోహం మిన్నగా ఉంటుంది కాని ఉద్వర్తనీయత మాత్రం తక్కువగా ఉంటుంది. జనక లోహాలకన్నా మిశ్రలోహము, క్షారణను ఎక్కువగా నిరోధించ గలిగేదేకాక, దాని ద్రవీభవన బిందువు సైతం-జనక లోహాలతో దేనితో పోల్చినా-తక్కువగా ఉంటుంది. తనలో చేరిన ఏ లోహపు వర్ణాన్ని పోలి ఉండక, మిశ్రలోహము వేరే ఇంకొక వర్ణంతో ఉంటుంది

all-purpose ground : *సర్వార్థ భూమిక.*

చూ (*multipurpose ground*)

altar *వేది, పూజా వేదిక.*

altarpiece *వేదికాలంకరణ.*

క్రైస్తవపూజావేదికను అలంకరించటానికి గాను ఉపయోగించే సామగ్రిలో దేనికైనా ఈ పదం వర్తిస్తుంది అవి 1 సంస్కృత యవనిక 2. ఒక చిత్రం 3 మలచిన లేదా చిత్రిత మైన ఫలక సంపుటి 4 వేదికను ఆనుకొని, వెనుకగా - చిత్రాలు శిల్పచిత్రాలు విన్యాసాలు, లేదా బొమ్మల శిల్ప సంపుటాలు కలిగి ఉండే రీతిగా - నిర్మితమయ్యే కట్టడం పునరుజ్జీవన యుగంలో ఈ వేదికాలంకరణను ముప్పలకి (చూ *triptych*) ద్వారా సాధించేవారు ఆ ముప్పలకం బాగాలు మడత బందుల వల్ల సంధించబడేవి, ఒక్కొక్కప్పుడు ఒక విధపు శిలా ఫలకంమీద ఉబ్బెత్తురీతిలో శిల్పాలను చెక్కి ఇందుకై వాడేవారు వెనిస్ లోని సెయింట్ మార్క్ చర్చిలోని వేదికాలంకరణలో బంగారు నగిషీపని కూడా కనపడుతున్నది ఈ వేదికాలంకరణలో ఎత్తుననే గాక సుసంపన్నత విషయంలోను అలంకరణ

లోను మిన్న అయినవి స్పెయిన్‌లోను, లాటిన్ అమెరికాలోను కనపడతాయి.

(చూ *predella* కూడ)

alternative · ప్రత్యామ్నాయం.

alto-rilievo : అధికోల్బణము.

(చూ : **relief**)

alumina hydrate : అల్యూమినా ఉదజం; అల్యూమినా హైడ్రేట్.

దీని రసాయనిక నామం అల్యూమినియం హైడ్రాక్సైడ్ ఇది తెల్లగా, తేలికగా, ధూళి లాగా ఉండే పొడి. ఒక జడ వర్ణద్రవ్యంగా దీనికి వాడుక ఉంది రంజక వర్ణద్రవ్యాలకు భూమికను దీనితో చాలా చక్కగా ఏర్పరచటానికి వీలవుతుంది తైలంలో దీన్ని కలిపినపుడు, ఇది రంగు లేనిదిగా మారడంవల్ల భూమికగా ఇది బాగా పనికివస్తుంది. తైలవర్ణాలకు అపేక్షణీయరీతిలో సుస్థిర తూలికాచర్యను ఇటువంటి భూమిక సమకూర్చకలగటమేకాక, వర్ణ ద్రవ్య విక్షేపణకు దృఢతను కల్పిస్తుంది.

aluminium leaf : అల్యూమినియా ఆకు (పత్రం).

వెండి పనితనపు భ్రాంతిని కల్పించటానికై వాడే ఒక సన్నని అల్యూమినియం రేకు. దీన్ని వాడటం వల్ల రంజన (*gilding*) కై వెండిని వాడినట్లే కొంత వరకు భ్రాంతిని కలిగించటానికి వీలున్నప్పటికీ, అచ్చపు రజతపత్రానికి లేదా పల్లేడియా పత్రానికి ఏవిధంగానూ ఇది సరి అయిన ప్రత్యామ్నాయం కాలేదు. ముఖ్యంగా వాణిజ్య కళలలో నామఫలకాలను వ్రాయటానికీ, ఆఖ్యా సమ్ముద్రణకు, పుస్తకాల అట్టలపై రేఖాకృతి రచనలకు ఇది ఉపయోగపడుతున్నది.

amaranth : అమరంధం.

1. కాంతివంతమై అతి నీలలోహిత వర్ణంతో ఉండే చేవగల కర్ర. ఇది గయానాలో లభిస్తుంది. దీని ఉపరితలం నునుపుగా ఉంటుంది. దారుశిల్పాలను చెక్కటానికి దీన్ని ఉపయోగించటం కద్దు.
2. ఈ కర్రనుంచి తయారు చేసే అతి నీలలోహితవర్ణం. 'అమరాంథ్' అనే పేరుగల గ్రీకు పౌరాణిక వృక్షాన్ని బట్టి దీనికి ఈ పేరు వచ్చింది. ఆ పౌరాణిక గాథను బట్టి ఆ రంగు మాసిపోని రంగు. అయితే ఈ అమరంధము మాత్రం మన్నిక లేనిది.

amarna art ; అమర్నా కళ.

ప్రాచీన ఈజిప్టులో 18వ రాజవంశపు కాలంలో అఖినేతన్ పరిపాలించే టప్పుడు-వర్ధిల్లిన విశిష్ట కళారీతి. అదివరకు సాంప్రదాయికంగా దేశంలో పాటిస్తున్న బహుదేవతారాధనకు అఖినేతన్ స్వస్తి చెప్పి, 'ఏకైక దేవుడు సూర్యుడే' అనే మతానికి వ్యాప్తి కల్పించాడు. ఇందు కనుగుణంగా చిత్రలేఖనంలో పెద్ద మార్పు సంఘటిల్లి, పౌరాణికమునై ఊహా కల్పనా మాత్రాలైన రూపాలు అంతరించి, వాస్తవికతకు రాణింపు వచ్చింది ఇదే అమర్నా కళలోని విశిష్ట లక్షణం. అయినా, శిల్పంలో-అందునా మూర్తి శిల్పంలో - ఎటువంటి మార్పును-ఈ కళ తీసుకొని రాలేకపోయింది.

amasette : ప్రలేపని.

వర్ణఫలకంపై రంగులను కలపటానికై ఉపయోగించే కత్తి. దీన్ని కొమ్ముతో తయారు

చేసేవారు ప్రస్తుతంలో దీన్ని స్టెయిన్‌లెస్ స్టీలుతో తయారు చేస్తున్నారు

amateur . *ఔత్సాహికుడు*

వృత్తిగా కాకుండ, కేవలం వినోదానికీ, ఆత్మ సంతృప్తికీ కళాకృషిని సాగించేవాడు కళలను వృత్తిగా గ్రహించిన వారిపట్ల ప్రాచీన కాలంలోను, మధ్యయుగాలలోను, చాలా దేశాలలో నిరసన ఉండేది అయినా దీనితో పాటుగా ఈ కళలు విజ్ఞతను ఆశించే ప్రతిపౌరుడికీన్నీ అభ్యసనీయములే అనే భావన కూడా కొంత ప్రాబల్యాన్ని ఆర్జించింది తత్ఫలితంగా జీవికకై గాక, కేవలము అభిరుచిని అనుసరించి ప్రభువులూ, ఎందరో సామాన్య ధనికులూ వీటిని అభ్యసించి కృషి చేయగా, కళను వృత్తిగా గ్రహించిన వారినుంచి వీరిని వేరుపరచి తెలపటానికి యీ పదం వాడుకలోకి వచ్చింది

amber : *తృణమణి; అంబరి.*

భూమిలోపలి శిలాస్థుల నుంచి లభించే ఒక విధపు యక్షధూపం యక్షధూపాలన్నిటిలో ఇది కఠినతమం ద్రావణీయత కూడా చాలా తక్కువ ఉష్ణోగ్రత హైస్థాయిలో ఉన్నప్పుడు మాత్రమే, తైలాలతోగాని, ఇతర యక్షధూపాలతోగాని కలిసి ఇది ద్రవంగా రూపొందగలదు అయినా వార్నిష్ యక్షధూపములందన్నింటిలో ప్రశస్తతమంగా ప్రాచీనకాలం నుంచీ ఇది పేరొందింది మధ్యయుగాల రచయితలు పూతరంగుల ప్రసక్తిలో దీన్ని విరివిగా పేర్కొన్నారు అతికష్టం మీద కరిగే ఈ తృణమణిని, వారు పూతరంగుగా పలుతావుల పేర్కొనటం చూడగా వారు అచ్చపు తృణమణికి బదులుగ ఏ ఇతర యక్షధూపమునో (బహుశః సందారకమును) వాడి, దానినే తృణమణిగా భ్రమపడి ఉండవచ్చని పలువురి అభిప్రాయం

American vermilion · *అమెరికా సిందూరిక.*

ఎర్ర సీసం మొదలైన వాటిని ఆశ్రయంగా గ్రహించి తయారుచేసే ఒక విధపు రంజక వర్ణద్రవ్యం, తక్కిన వర్ణద్రవ్యాలకన్న ఇది భారతరం కళాకారుల పూతరంగులలో చిరకాలపు మన్నికపు పనికి ఇది పనికిరాదు ఈ అమెరికా సిందూరికకే అనుకారిణీ సిందూరిక (*imitation vermilion*), సిందూరికావలి (*vermilionette*) అనే పర్యాయ నామాలున్నాయి

Amiens, school of. *అమీన్స్ సంప్రదాయం.*

ఫ్రాన్సు దేశంలో రూపుగొన్న ఒక కళా సంప్రదాయం. ఫ్లెమిష్ కళతో దీనికి సాన్నిహిత్యం ఎక్కువ ఈ సంప్రదాయానికి సంబంధించి అత్యంత ప్రజ్ఞానిధిగా పేరొందిన వాడు సైమన్ మార్మియన్

ammonia *నవాసారము; అమ్మోనియా.*

వర్ణరహితమైన ఒక విధపు క్షారవాయువు నత్రజని, ఉదజముల సంయోగంవల్ల ఇది రూపొందుతుంది ఈ వాయువును నీటిలో కలిపినపుడు వచ్చే నవాసారజలాన్ని (అమ్మోనియా నీటిని) శోధకం (*cleaner*) గాను, దుగ్ధకి (*emulsifier*) గాను, వివిధ సముపచయము (*concentration*) లలో వాడుతారు ఏదైనా చిరస్థాయి వర్ణపు తయారీకి ఒక క్షారద్రవ్యము కావలసినప్పుడు, అందుకు సర్వసాధారణంగా నవాసారాన్నే అభిమానించడం జరుగుతున్నది నవాసారము అతిబాష్పశీలమై, క్షారవంతమగు ఉపోత్పన్నమును దేన్నీ కల్గించకపోవడం ఇందుకు గల ముఖ్య కారణం.

amphora : *యవన కలశం.*

ప్రాచీన గ్రీసుదేశంలో వాడుకలో ఉంచిన కూజావంటి పింగాణిపాత్ర. దీనికి రెండువైపుల పట్టుకోవటానికి అనువుగా పిడులు ఉండేవి. ద్రాక్ష సారాయి, నూనె మొదలైన వాటిని వీనిలో నిలువ ఉంచేవారు. వీనిలో కొన్నిటి అడుగుభాగం కుదురుగా ఉండేది. కొన్నిటి అడుగుభాగము కొనదేలి ఉండేది; అటువంటి వాటిని కొయ్య కుదురులలో నిలపబెట్టేవారు. ఇవిగాక వేరొక రకపు యవన కలశం కూడా ఉండేది. దాని గొంతు నిడివిదేరి గరాటావలె ఉండేది.

A N A :

ఒక సంకేతం. నేషనల్ అకాడమీ ఆఫ్ డిజైన్ లోని సహాసభ్యులు తమ పేరుల చివర ఈ సంకేతాన్ని ఉపయోగించుకొనే ప్రతిపత్తి కలిగి ఉన్నారు.

anaglyph : *ఉబ్బెత్తు శిల్పం; గండరింపు.*

సమతలపు ఫలకంపై ఉబ్బెత్తుగా వేసిన శిల్పం లేదా అలంకరణ, దీనికి విరుద్ధమైనది నితశిల్పము (చూ. *diaglyph*)

analyse : విశ్లేషించు

analysis : విశ్లేషణం

analytical cubism : వైశ్లేషిక స్థూలతావాదం.

(చూ. *cubism*)

anamorphosis : *గుప్త చిత్రం; మర్మ చిత్రం; విలక్షణ చిత్రం.*

ఒక నిర్ణీత కోణం నుంచియైనా, నిర్ణీత దూరం నుంచియైనా, ప్రత్యేకపు అద్దంతోగాని, కటకం (లెన్సు)లో గాని, చూసినప్పుడు మాత్రమే గుర్తింపదగినదయ్యే చిత్రం. ఇట్టి రచన కేవలం పాండిత్యప్రకర్ష మాత్రమే గాని, కళోత్కృష్టత కల విధానం కాదు. ఇది 18వ శతాబ్దిలో జనాదరణను పొందింది. సరి అయిన దృష్టివక్రము గతిలో రచితమైన చిత్రపు ఉపరితలంపై చతురస్రాలు గీచి, ప్రతి చతురస్రంలోని రూపాన్ని వర్తులంగా ఉండేతలంపై పెద్దగాని, ప్రత్యేకమైన కటకంలో చూసి అదే విధంగా రచించిగాని ఈ చిత్రాన్ని తయారు చేస్తారు. చిత్రంలోని రేఖలను అనుసరించి, చిన్న చిన్న రంధ్రాలను పొడిచి, పైనుంచి వెలుతురును ప్రసరింపజేసి, చిత్రాన్ని ఏటవాలుగా పట్టుకొని, దాని క్రింద ప్రసరించే వెలుతురును బట్టికూడా ఆ చిత్రాన్ని తయారు చేసేవారు. నేర్పరులైన చిత్రకారుల చేతిలో ఈ ప్రక్రియవల్ల లభించే ఒక చక్కని దృశ్య చిత్రాన్నిగాని, స్తబ్ధచేతన దృశ్యాన్ని గాని ప్రత్యేకమైన దృక్కోణం నుంచి చూస్తే ఇంకొక తీరుగా ఉండే చిత్రం కనిపిస్తుంది.

anastatic printing : *విలోమ ముద్రణ; నాగదంశన ముద్రణ.*

అచ్చొత్తటానికి ఉపయోగించే లోహ ఫలకంపై అచ్చయ్యే భాగాన్ని తప్ప మిగిలిన ప్రదేశాలను రసాయనిక ప్రక్రియద్వారా క్షీణింపజేసే పద్ధతి. దీనిలో ఉత్తమమైన పద్ధతిని నాగరేఖనము (*zinc etching*) అంటారు. అచ్చువేయవలసిన ఆకృతులను తగరపు పలకపై తారు వార్నిషు (*asphalt varnish*)తో తయారుచేస్తారు. దానిని ఆరనివ్వకుండ, నత్రికామ్లపు పాత్రలో వేస్తే, ఆ ఆమ్లం వార్నిషు లేని భాగాలను కొరికి వేస్తుంది. విలియం బ్లేక్ తన గ్రంథాలను, చిత్రాలను ఈ పద్ధతిలోనే తయారు చేశాడు.

anatomy : *శారీరము; శరీర వ్యవచ్ఛేద విజ్ఞానం.*

మానవ శరీరం, కళాకారులకు సైతము, ఒక పఠనీయ విషయంగా చాల కాలం నుంచీ గ్రహించబడుతూ వచ్చింది. పునరుజ్జీవన కాలపు ప్రముఖ కళాకారులు – లెయొనార్డో, పొల్లయ్యూలో మొదలైనవారు—ఈ విజ్ఞాన శాఖలో పరిశీలనలను సాగించి, కొన్నింటిలో వైద్యశాస్త్ర పండితులకు కూడా మార్గదర్శకులైనారు. శిల్పానికి సంబంధించిన కొన్ని అకాడమీలు, శస్త్రచికిత్సా విదులను కొందరిని ప్రత్యేకంగా ఇందుకై నియమించి, శిల్పులకు ఆ విజ్ఞాన విషయాలను బోధింప జేసిన సందర్భాలు కూడా ఉన్నాయి అయితే ఈ విజ్ఞాన శాఖను కూలంకషంగా తెలుసుకోవాల్సిన అవసరం లేదనీ, మానవుని బాహ్య రూప వైఖరియే కళాకారుని ధ్యేయ వస్తువు కావడం వల్ల, లోపలి ఎముకలు మొదలైన వాటి అమరికను గ్రహించవలసిన అవసరమంతగా ఉండదని వాదించిన వారు కూడా మొదటి నుంచీ ఉంటూ వచ్చారు ఇది ఎట్లున్నా 19వ శతాబ్దిలో, కళాశిక్షణలో శారీరానికి ప్రతిపత్తి కొనసాగుతునే ఉండింది. కాని కాలక్రమాన కళాకారుల దృష్టిలో దాని ప్రతిపత్తి సన్నగిలి, చేతనాచేతనాల రూపవిజ్ఞానం (*morphology*) మాత్రమే బోధించబడుతున్నది.

శారీర విజ్ఞానం, కళాకారులకు, కొన్ని సందర్భాలలో ఉపకరిస్తున్నా ఛాందసంగా దాని నంటిపెట్టుకోవడం వల్ల కొన్ని నష్టాలు కూడా కలిగే అవకాశం లేకపోలేదని నేటి కాలపు విజ్ఞుల అభిప్రాయం.

ancien . *వరిష్ఠుడు; బడిపెద్ద.*

కళాబోధన చేసే తరగతులలో క్రమ శిక్షణను అమలు పరచే విద్యార్థి. ఇతడు సాధారణపు పాఠశాలలోని 'మానిటర్' వంటి వాడు

ancient : *ప్రాచీన.*

మధ్య యుగానికి పూర్వం; సాధారణంగా క్రీస్తుశకపు అయిదవ శతాబ్దికి పూర్వకాలం

ancona : *వేదికా శిల్పం.*

(చూ **altarpiece**)

androsphinx : *పురుష సింహాక; నరసింహాక.*

(చూ *sphinx*)

angel . *దేవదూత.*

క్రైస్తవ కళలో కనిపించే అలౌకిక మూర్తి అస్సీరియన్ కళలో తొలుత కనిపించిన, రెక్కలుగల వార్తాహర దేవమూర్తియే కాలక్రమాన క్రైస్తవ కళలో దేవదూతగ పరిణమించినట్లు చెప్పవచ్చు క్రీస్తు నాలుగవ శతాబ్దికి పూర్వపు క్రైస్తవ కళాఖండాలలోని దేవదూతలకు రెక్కలుండేవి కావు. యువకుల వలెనో, వయసు మీరిన మానవుల వలెనో వారు అందు తీర్చబడేవారు 4వ శతాబ్దిలో రెక్కలు గల దేవదూతలను రూపొందించడం పరిపాటి అయింది. ఈ మూర్తికి పొడుగుపాటి ప్రేలాడే శిరోజాలున్నా ఉండేవి. 5వ శతాబ్ది నుండి, ఈ దేవదూతల మూర్తులకు తెల్లని వస్త్రాలూ, ప్రభా చక్రాలూ చేరాయి

Anglo-saxon art : *ఆంగ్లో-శాగ్జన్ కళ.*

క్రీ. శ. 5వ శతాబ్ది మొదలుగా 11వ శతాబ్ది వరకు ఇంగ్లండులో వర్ధిల్లిన కళా విశే

వం ఆనాటి క్రైస్తవాలయాలలో అత్యధికములు కొయ్యతో నిర్మించబడినవి 8వ శతాబ్ది నాటికి రాతిలో వాటిని నిర్మించడం మొదలైంది కాని వాటిలో అనేకం శిథిలమైనాయి వాటిని గురించిన కొన్ని వివరాలు నాటి సాహిత్యం వల్ల మాత్రమే కొంత వరకు తెలుసుకోవడానికి వీలవుతున్నది

శిల్ప వస్తువులలో కన్నా ఆంగ్లో - శాక్సన్ కళా రమ్యతకు నిదర్శనాలు ఎక్కువగా గ్రంథచిత్రణలలో కానవస్తున్నవి ఇవి తమ కాలపు యూరపీయ కళపై కూడా ప్రభావాన్ని నెరవ గలిగినవి

angular *కోణీయ*

angular liner . *కోణీయ రేఖిక*

(చూ *liners and stripers*)

angular perspective . *కోణీయ దృక్క్రమత.*

సమకోణీయ ఘనరూపాన్ని చిత్రించేటప్పుడు అందులోని మూడాయతనాలలో ఒక దానికి సంబంధించిన రేఖావళిని మాత్రం చిత్ర ఫలకపు అక్షరేఖకు సమానాంతరంగా అమర్చి, తక్కిన రెండు ఆయతనాలను ప్రవర్తించటానికై అవలంబించే రేఖికా దృక్క్రమత. ఈ రెండాయతనాల ముఖాలూ ఇందు ప్రదర్శితములైనా, దీనిలో ఏది చిత్రతలానికి సమానాంతరంగా ఉండదు అందువల్ల ఇట్లామావబడే ఈ రెండు ముఖతలాలూ చిత్రతలం నుంచి విభిన్న కోణసీమలకు వయనిస్తూ క్రమంగా తిరోగమిస్తాయి ఈ రెండు కోణాలూ సమానాలు కావచ్చు, లేదా వేర్వేరుగా ఉండవచ్చు చక్రవాళ రేఖతో సంబంధించి నంతవరకు - చిత్రిత వస్తువు అమరి ఉండే రీతిని బట్టి, చిత్రతలానికిన్నీ, చిత్రిత వస్తువుకున్నూ మధ్య ఏర్పడి ఉండే కోణాన్ని బట్టి చిత్రంలోని పై రెండుముఖతలాలు చిత్ర తలంతో చేసే కోణాలు సమములుగా ఉండటం, లేదా విభిన్నములుగ ఉండటం అనేవి ఏర్పడతాయి ఈ రెండు ముఖతలాల నిర్దేశక రేఖలూ, చక్రవాళ రేఖ వద్ద సంశ్లేషిస్తాయి ఈ రెండు రేఖలకున్నూ తిరోధానక బిందువులు వేర్వేరుగా ఉంటాయి ఈ విధంగా కోణీయ దృక్క్రమతలో ఒక వస్తువును చిత్రించినప్పుడు రెండు తిరోధానక బిందువులు ఏర్పడడం వల్ల, దీన్నే బిందుద్వయ దృక్క్రమతలో ప్రదర్శించి నట్లు కూడా చెప్పవచ్చు

aniline purple . *అనిలీన ధూమ్రం*

'మావ్' వర్ణానికి పాతకాలపు పేరు

animal black *అస్థి కజ్జలం*

ఎముకలను కాల్చి తయారు చేసే ఎముక నలుపు (బోన్ బ్లాక్)కు పర్యాయనామం

animal glue . *పసిబంక*

animal style *జంతుశైలి.*

మానవ నాగరికతా పరిణామంలో ఒక నిర్దిష్ట కాలంలో, యూరపులోనూ, ఉత్తర ఆసియాలోనూ సంచారజాతులలో వ్యాప్తి నంది, వారి అభిమానానికి పాత్రమైన ఒక కళాశైలి. వివిధ జంతు రూపాలను, పలు మాధ్యమాలలో రూపొందించడం ఇందులోని విశిష్టత.

క్రీ పూ 1000 మొదలుగా క్రీ పూ 5వ శతాబ్ది వరకు వివిధ ప్రాంతాలలో ఇది వాడుకలో ఉన్నట్లు నిదర్శనాలున్నాయి కాకసస్ పర్వత ప్రాంతాలలో ఇది మొదట రూపు గొని, వివిధ సంచారక జాతుల వల్ల పలు

పాలింటాలకు వయసించినట్లు కనపడుతుంది ఇటువంటి సంచార జాతులలో సితియనులు ఈ విషయాలలో ఎక్కువగా పాల్గొన్నారు ఈ జంతు రూపాలన్నీ, సాధారణంగా, అడవి జాతులే కావటం చూడగా, ఆదిమ నాగరిక జాతులు, తాము వేటాడే జంతువులు సమృద్ధిగా తమకు లభించటానికిగాను వాటి రూపాలను సాధనాలుగా గ్రహించి సాగించిన తాంత్రికారాధనయే ఇటువంటి జంతుశైలికి దారి తీసి ఉంటుందని భావించటానికి అవకాశం ఉంది

ఇటువంటి జంతుశైలులు గల కళా ఖండాలన్నీ, సాధారణంగా శవ పేటికలలో లభిస్తున్నాయి వీటి రూపకల్పనకు ఎముక, కొమ్ము, అడవిపంది దంతం, అంతటంతటి కొయ్య, లోహము వాడబడినాయి. ఇటువంటిది ప్రతిదీ ఒక సాధారణపు వాడుక వస్తువుకు పిడిగానో, లేదా వేరొక ఉపాంగంగానో ఉండటం వల్ల ఆ వస్తువులు మృతుడు-తన జీవితకాలంలో-వాడుకొన్నవై, అతనితో పూడ్చిపెట్టబడి ఉండవచ్చునని, పండితులు భావిస్తున్నారు

ankh · *అంఖం.*

ఇది ఒక సంకేత రూపం లాటిన్ సిలువ ఆకారంలో అడ్డంగా ఉండే కర్ర పైన చక్రం వంటి ఆకృతి ఒకటి ఇందులో అమరి ఉంటుంది. దీన్ని జీవితానికి సంకేతంగా, ఈజిప్టు కళలో తరచుగాను, అస్సీరియన్ కళలో అక్కడక్కడ వాడారు

annatto : *అన్నాతం.*

ప్రకృతి సిద్ధమైన ఒక రంగు పదార్థం అన్నాత వృక్షపు పండును, మధ్యసారాన్ని ద్రాక్షణీయ తైలాన్ని ఉపయోగించి దీన్ని తయారు చేస్తారు చిరస్థాయిగా మనేటటువంటి రంగుగా దీనికి పరిగణన లేదు వెన్నకు, జున్నుకు నిరపాయకరమైన రంగును వేయటానికి మాత్రమే దీన్ని వాడుతున్నారు ఈ రంగు పదార్థానికే ఆర్లియన్, తెర్రా ఒరెల్లానా అను పర్యాయ నామాలు కూడా వాడుకలోకి వచ్చాయి.

anneal : *స్థిరతాపనం చేయు.*

annealing · *స్థిర తాపనము.*

ఒక ద్రవ్యపు పెళుసుదనాన్ని తగ్గించటానికై సాగించే తాప ప్రక్రియ అట్లా కాలిన తరవాత దానిని చల్లార్చటంతో సులభంగా వంచటానికి, మెరిపెట్టటానికి, సంస్కరించటానికి అవకాశం ఏర్పడుతుంది. కొన్ని ద్రవ్యాల విషయంలో తగిన ఫలితాలను సాధించటానికి ఈ స్థిర తాపనాన్ని అనేక పర్యాయాలు సాగించవలసి ఉంటుంది

anodizing *ధనీకరణ*


ఇది ఒక విద్యుదీకరణ ప్రక్రియ ఒక లోహంపై రసాయనికంగా గాని, అలంకారంగా గాని, విద్యుదీకరణ ద్వారా జరిగే పైపూత ఈ పద్ధతిలో అల్యూమినియం వస్తువులపై అల్యూమినియం ఆక్సైడును విద్యుదీకరణ ద్వారా సమానంగా పూస్తే ఆ లోహం సురక్షితంగా ఉండటమే గాక, రంగులను పైపూత ద్రవ్యాలను వేయటానికి అనువుగా ఉంటుంది

Ansate Cross *అంచిత క్రూశం.*

(చూ *ankh*)

anthemion . *పత్రపుష్పాలంకరణ.*

రమ్యత ఉట్టిపడేటట్లు రచించిన ఆకుల పుష్పాలు గల అలంకృతులు. వీటిని పురాత



పత్రపుష్పాలంకరణ
ప్రాచీన గ్రీకుల కలశములపై కననగు
పట్టబంధపు అలంకృతులు.

గ్రీకు శిల్పాలలో, కంచుపోత శిల్పాలకు, పింగాణి పాత్రలపై రచించిన వర్ణాలంకృతులకు వాడేవారు. ఈ రకమైన అలంకరణ మూడు, నాలుగు తీరులుగ ఉన్నది వీటిని వేరువేరుగా గాని, రెండు మూడింటిని కలిపి గాని అలంకరణ చేయటం కూడా ఉంది. దీనికే తేనెపట్టు అలంకరణ (*honey suckle*) అనే పేరు కూడా కలదు

(చూ : *palmette*)

antic work . *అపరూప కృతి; విరూప కృతి*

విలక్షణ గాను, విపరీత రూపంతోను కొన్ని మానవాకృతులను గాని, జంత్వాకారాలను గాని, లతాపుష్పాదులనుగాని కొన్ని యెడల ఆలంకారికంగా రచించే పద్ధతి కొన్ని సందర్భాలలో ఇది హాస్యజనకంగా ఉంటుంది

antimony : *సౌవీరం*

antimony orange; antimony vermilion: *సౌవీర కాషాయ వర్ణం, సౌవీర సిందూర వర్ణం.*

ఆన్‌టిమనీ ట్రయి సల్ఫయిడ్‌తో తయారయే కాషాయ, సిందూర వర్ణాల వివిధ ఛాయలు. ఇవి అంతగా ప్రాచుర్యంలో ఉన్నవి కావు వీటిని 1847లో స్కాట్లండులో, ముర్డాక్ అనే అతడు కనిపెట్టి దీని తయారీ హక్కులను సంపాదించుకొన్నాడు ఇవి పొడిగా ఉన్నప్పుడు తేజోహీనాలై వెలవెల పోయేవైనా, నూనెరంగులుగా వాడినపుడు ప్రకాశవంతాలుగా ఉంటాయి సీసంతో తయారయే వర్ణ ద్రవ్యాలతో కలిసినపుడు ఇవి నల్లగా ఉంటాయి. అందుచేత 1920లో, కాడ్మియం వర్ణాలు వచ్చినప్పటి నుంచి వీటి ఉపయోగం మూలనపడింది.

antimony sulphide : *సౌవీర గంధకి.*

స్టిబనైటు అనే ఒక నల్లని యాంటిమనీ ట్రయి సల్ఫయిడ్‌ను పొడి చేస్తే తయారయ్యే వర్ణ ద్రవ్యం దీనిని రాసాయనిక పద్ధతిలో కూడా తయారు చేయవచ్చు దీనికి వర్ణంగా ఎటువంటి ఉపయోగం లేకపోయినా, కుహనా వర్ణము (*camouflage paint*) గా వాడుతారు దీన్ని అధోరక్త (*infra red*) పటలంతో ఫోటో తీసినప్పుడు, దీనికి ఆకుపచ్చ రంగుగానే కాంతి పరావర్తనపు విలువ కలుగుతుంది

antimony white . *సౌవీర శ్వేతం*

యాంటిమనీ ఆక్సయిడ్‌ను 70% బేరియమ్

సల్ఫేటుతో సహా ప్రక్షేపించినప్పుడు తయారయ్యే తెలుపురంగు. దీనికి టిటానియమ్ తెలుపుకుండే గుణాలన్నీ ఉన్నా, మార్పు చెందే గుణం ఎక్కువగా ఉంది, గంధక ధూమము తగిలినప్పుడు కొంచెం పసుపు రంగుగా మారడం వల్ల చిత్రకారులు దీనిని వాడరు. 1920లో బ్రిటన్‌లో, ఈ రంగు టిమొనాక్స్ (*Timonox*) అనే పేరుతో ప్రవేశ పెట్టబడినా, అమెరికాలో దానిని ఎవరూ వాడలేదు.

antimony yellow : *సౌవీర పీతం.*

(చూ : *Naple's yellow*)

Antipodeans : *వ్యతికాంతులు.*

ఆస్ట్రేలియా దేశపు ఒక కళాకార బృందం గ్రహించిన నామవిశేషం. వీరు 1959లో తమ చిత్రాల ప్రదర్శనను జరుపుతూ, ఒక వివరణ పత్రాన్ని ప్రచురించారు. వివిక్త కళావాదాన్ని వీరు నిశితంగా ఖండించి, ప్రాతికాల్పనిక కళను సమర్థించారు. ఈ బృందంలో తక్కిన వారితో పాటుగా చార్లెస్ బ్లాక్ మన్, ఆర్థర్ బాయిడ్, డేవిడ్ బాయిడ్, జాన్ బ్రాక్, రాబర్ట్ డిక్కర్‌సన్, జాన్ పెర్సివల్, క్లిఫ్టన్ పూఘ్ సభ్యులుగా ఉండేవారు.

antiquarianism : *ప్రాక్కాలీనతా వాదం.*

గతకాలపు, అందునా ప్రాచీన కాలపు, కళాకృతుల పట్ల అత్యంత శ్రద్ధా భక్తులు కలిగి ఉండటం. ప్రాచీనమైనంతటనే, శైలి గాని కళాఖండం గాని స్తుతిపాత్రమని భావించే వైఖరి ఈ వాదావలంబకులందు కనపడుతుంది. సాధారణంగా న్యూనతా స్ఫోరకంగా ఈ పదం వాడుక కెక్కింది.

antique : *ప్రాక్కాలికం.*

1. ప్రాచీన కళకు సంబంధించినది.

2. గతించిన కాలంలో రచించిన ఒక కళా ఖండం; ఆ కాలమున కళాత్మకంగా రూపొందించిన వస్తువు.

antoxidant : *ప్రత్యాక్సీకరి.*

తైలవర్ణ చిత్రణలో వాడిన రంగులు పెచ్చులు పెచ్చులుగా ఊడిపోకుండటానికి అటువంటి రంగులలో వాడే ద్రవ్యం

(చూ: *retardant*)

Antwerp blue : *ఆంట్‌వర్ప్ నీలం.*

తక్కువ ప్రకాశం కలిగిన ఒక విధపు ప్రష్యన్‌నీల వర్ణము. దీనిలో నిలకడ రంగు 75% ఉంటుంది. దీనినే హార్‌లేమ్ (*haarlem*) నీలం అనీ, ఖనిజ నీలం అనీ అంటారు. ఖనిజ నీలమనే పేరును ఇతర విధాలైన నీలాలకు కొన్నింటికి కూడా వాడతారు. చిరస్థాయిగ ఉండటాని కుద్దేశించిన చిత్రాలలో దీనిని వాడరు.

Antwerp red : *అంట్‌ వర్ప్ ఎరుపు*

ఇటుక రంగుకు దగ్గరగా ఉండే. వర్ణానికి మరొక పేరు.

Antwerp school : *అంట్‌వర్ప్ సంప్రదాయం.*

16వ శతాబ్ది ప్రారంభంలో ఆంట్‌వర్ప్ నగరంలోని ఫ్లెమిష్ చిత్రకారుల శైలీ విధానం. క్వెంటిన్ మాసిస్, అతడి అనుయాయులు ఈ సంప్రదాయంలో అగ్రేసరులు. వీరు ఇటలీలోని పునరుజ్జీవన కళారీతులను పెక్కింటిని తమ సంప్రదాయంలోకి తీసుకొన్నా, తమ ఫ్లెమిష్ విశిష్టతను విడనాడలేదు.

anvil : *దాగలి.*

లోహపు పనివారు వాడే ఇనుప దిమ్మె. సాధారణంగా ఈ దిమ్మెకు పైభాగంలో ఉక్కు తొడుగు ఉంటుంది దీనిపైన ఏ లోహాన్నయినా సమ్మెటతో గాని, సుత్తెతో గాని కొట్టి కావలసిన ఆకారాన్ని మలుస్తారు. ఎర్రగా కాలి సులభంగా వంగేట్లు తయారైన లోహాన్ని కూడా దీనిపై పెట్టి సుత్తెతో కొట్టి కావలసిన ఆకారాన్ని తీసుకొని వస్తారు.

apotheosis : *దైవత్వారోపణ.*

సామాన్య మానవుడుగ జన్మించినను, మహత్తర శక్తులను ఆర్జించిన ఒక జీవి, మరణానంతరమున దేవలోకమును చేరి దైవత్వమును ఆర్జించునని పూర్వపు గ్రీకులు విశ్వసించిరి హోమర్ మొదలగు మహాకవులును తదితరులగు కొందరు మహాపురుషులును అట్టి ఘనతను ఆర్జించిరని వారి అభిప్రాయము ఇటుల నూత్నముగ దేవలోకమును చేరవచ్చు వానికి, దివ్యప్రభామండితమగు దేవలోకపు వారలు ఎదురువచ్చి స్వాగతం పలికి కొని పోవుదురని వారు నమ్మిరి. ఈ నమ్మిక యూరపున చాలా కాలము మన్ననను ఆర్జించి, బరోక్ (చూ) చిత్రణలో దృశ్య రూపమును పొందినది "జేమ్సు ప్రభువునకు దైవత్వారోపణ" అను పేరున రూబెన్స్ లిఖించిన చిత్రం ఇట్టిదియే అతనికి సమకాలీనులగు ఇతర యూరపీయ చిత్రకారులును ఇట్టి వానిని కొన్నింటిని రూపొందించిరి.

applied art : *వినియుక్త కళ.*

నిత్యావసరాలకు పనికి వచ్చే పాత్రాదుల పైనా, ఇతర వస్తువులపైనా చేసే అలంకరణలోను, అటువంటి ఆకారాదులను సృష్టించడంలోను ఉన్న కళ ఈ అలంకరణాదులు ఆ వస్తువు యొక్క ప్రయోజనానికి భంగం కల్గించేవిగా ఉండరాదు. ఉదాహరణ: అనేక నిత్యావసర వస్తువులపై అలంకరణలు; కథల్లోని, గ్రంథాల్లోని దృశ్యాల చిత్రణ, అలంకారంతో నిండిన అక్షరాలు మొదలైనవి. వాణిజ్యకళను గూడ వినియుక్త కళలో ఒక భాగంగా ఎంచవచ్చు. కేవలం సౌందర్యభావనే ప్రధానంగా లలిత కళలకున్నూ, ఇతర కళలకున్నూ గల భేదాన్ని తెలియ చేయటానికే ఈ మాటను వాడుతున్నా, ప్రస్తుత కాలంలో ఏది వినియుక్త కళకు చెందిందో, ఏది లలిత కళకు చెందిందో తెలుసుకోవటం అంతగ సులభంగా లేదు.

applique : **అనుయోజనం.**

అలంకరణ యుక్తముగ ఒక ఉపరి తలం మీద అదే పదార్థంగాని, వేరేవేరే పదార్థాలు గాని అతికి తయారు చేసే విధానం దుస్తులను తయారు చేయడంలో దీనిని సాధారణంగా వాడతారు. ఒక రంగు గుడ్డపై, వేరువేరు రంగుల గుడ్డలను అనేక కోణాలలో కత్తిరించి కుట్టడం ఈ విధానంలో తరచుగా కన పడుతుంది లోహ పాత్రల పైనా, కాగితాల పైనా సాగే ఈ అనుయోజనాన్ని పత్రఖండ రచన (*decoupage*) అంటారు.

apprentice : **అంతేవాసి.**

aqua fortis . *స్థిర జలం.*

నత్రికామ్లానికి లాటిన్ పర్యాయ పదం అక్వా ఫోర్టిస్ ముద్రణార్థము లోహ ఫలకాలపై ఆకారాలను మలచటానికి ఉపయోగించే రసాయనమిది.

aquarelle *తరళ చిత్రణ.*

నీటి రంగులను పారదర్శకంగా ఉపయోగించి చిత్ర రచన చేసే పద్ధతి. అట్లా చిత్రిం

చిన చిత్రానికి కూడా ఈ పేరును ఉపయోగించటం ఉంది.

Aquatec : అక్వాటెక్.

ఒక అమెరికన్ కంపెనీ తయారు చేసే అక్రిలీయ పాలిమర్ వర్ణాలకు, తదనుబద్ధములకు వాడుకలో ఉన్న వ్యాపార నామం.

aquatint : జలచ్ఛవి.

లోహ ఫలకాలపై చిత్రాలను ముద్రణకు తయారు చేయటంలో, ఒక వర్ణం యొక్క ముదురు, లేతఛాయలను సృష్టించటానికి వీలయ్యే పద్ధతి. ఇటువంటి ఫలకాలను ముద్రించటం వల్ల వచ్చే రూపాలు, నీటి వర్ణాలలో చిత్రించిన చిత్రాలవలె ఉండుట వల్ల వీటికి ఈ పేరు వచ్చింది. ఇట్లా తయారు చేయటానికి ముందుగా ఈ ఫలకాలపై గుగ్గిలపు పొడిని నేర్పుగా చల్లుతారు. ఆ పొడి లోహ ఫలకానికి బాగుగా అతుకుటకై కొంచెం వేడి చేస్తారు తరవాత ఈ ఫలకాన్ని క్షయకరి అయిన రసాయనంలో వేసినప్పుడు గుగ్గిలపు పొడి ఉన్న భాగం అట్లానే ఉండి, తక్కిన భాగం కోర్ధుకుడు పడుతుంది. అట్లా తయారైన ఫలకాన్ని ముద్రణకు ఉపయోగించినప్పుడు, ఫలకంలో ఉన్న బింపువుల యొక్క సాంద్రతా భేదాల వల్ల చక్కని ఛాయా భేదాలు కనపడతాయి. మధ్య మధ్యలో క్షయకరి రసాయనం నుంచి ఫలకాన్ని తీసి శుభ్రపరచి మళ్ళీ మళ్ళీ రసాయనంలో ఉంచడం వల్ల ఎన్నో ఛాయలను, ఛాయాంతరాలను సృష్టించవచ్చు. ఫలకంలో క్షయం చేయనవసరంలేని భాగాలకు, ముందుగానే క్షయకరి నిరోధక ద్రవ్యాన్ని ఒక దాసిని పూస్తారు. దీనివల్ల ఆ ఫలకాన్ని ముద్రించినప్పుడు ఆ భాగం తెల్లగా ఉంటుంది.

ఈ గుగ్గిలపు పొడి అతికే పద్ధతిని 1769లో జీన్ బాప్టిస్టే రే ప్రిన్స్ కనిపెట్టాడు. ఇదిగాక కావలసిన భాగాలను ఇసుకతో గరుకుగా చేసే పద్ధతి, గంధకంతో ఫలకాన్ని క్షయీకరించే పద్ధతీ అమలులో ఉన్నాయి

ఈ పద్ధతులన్నీ సాధారణంగా వివిధ వర్ణాలతో ముద్రాంకములను తయారు చేయడంలో వాడుటకు మిక్కిలి అనువుగ ఉంటాయి. తెలుపు-నలుపు ముద్రాంకములను ఈ పద్ధతిలో తయారు చేయటానికి ముందుగా ఫలకపు ఉపరిభాగాన్ని సమానంగా గరుకుగా తయారుచేస్తారు అంతట అధిలేఖనం వల్లగానీ సూచీప్రక్రియ వల్లగానీ కావలసిన లను గీస్తారు; లేదా అటువంటి గీతలను సూచీచిత్రణప్రక్రియ ద్వారా ఏర్పరుస్తారు గోయా తయారు చేసిన ముద్రాంకములలో అధిక భాగం ఇటువంటివే జలచ్ఛవి ముద్రణ పద్ధతులు ఇప్పటి కాలంలో గ్రాఫిక కళాకారుల మన్ననలు ఆర్జించినవి ముఖ్యంగా వర్ణ ముద్రాంకముల తయారీకి దీన్ని వారు ఎక్కువగా వాడుతున్నారు.

aqueous : *జలీయము; నీటి(ని కలిపిన)*


aqueous paint : *వారి లేపం, జలస ప్రలేపం.*

నీటిలో కలపదగిన వర్ణ పదార్థాలు. ఇటువంటివి నూనెలో కలిపే వర్ణాలకంటే భిన్నములు (చూ: *water colour, gouache; tempera; casein colour, designer's colours; polymer colours, scenic colours*)

arabesque : *వర్ణలతా ఫణితి.*

ఆకులు, పువ్వులు, పండ్లు, జంతువులు

మొదలైన వాటి రూప చిత్రాలను, అలంకార యుక్తములైన రేఖలతో, ఒక దానితో వేరొకటి పెనవేసికొని ఉండేటట్లు రచించే అలం



వర్ణలతా ఫణితి


కరణ విశేషం. ఇటువంటి రచనలలో ఎక్కువగా క్రమబద్ధమైన వక్రరేఖ లుంటాయి కొన్నిటిలో కోణరేఖలు కూడా ఉండవచ్చు. ప్రాచీన గ్రీకులు దీనిని విరివిగ వాడారు బహుశః ఈ శైలి వారికి ప్రాచ్య దేశాల ద్వారానే లభించి ఉండవచ్చు యూరపులోని పునరుజ్జీవన యుగంలో దీనిని రేఖా చిత్రాలకు, చిత్ర రచనకు, అల్పోల్బణ చిత్రాలకు, లోహశిల్పాలకు అలంకారాలుగా వాడారు పేరులోని సామ్యాన్ని బట్టి దీనిని అరబ్ శైలి అని భ్రమించ కూడదు అరబ్ శైలిని ఆంగ్లంలో సాధారణంగా మోరెస్క్ (*moresque*) అనే పేరుతో వ్యవహరిస్తారు

arcade · *తోరణాళి; వృత్తాచ్ఛాదనం.*

వరుసగా స్తంభాలపై అమరి ఉండే తోరణాల (ఆర్చీల) వరుస ఇటువంటి వరుసయే ఒక గోడ యొక్క ఉపరితలంపై వరుసగా, ఆ తలాన్ని ఆశ్రయించి ఉన్నప్పుడు దానిని కుడ్య తోరణాళి (*wall arcade or blind arcade*) అంటారు.

arch : *ఆర్చి; కమాను; తోరణం.*

వాస్తు విద్యలో - ప్రాచీన యుగము మొదలుగ - ఒక క్రమ పరిణతిని ఆర్జించి, భవన నిర్మాణమున ఒక ప్రముఖాంగముగ రూపొందినది ఆర్చి ఉన్నతములగు రెండు గోడల పైభాగములను గాని, లేక రెండు ద్వారశాఖల పైభాగములను గాని కలుపుటకు తొలుతటి వాస్తువిదులు పతంగములు (*lintels*) అని వ్యవహృతములగు అడ్డు దూలములనే వాడెడువారు కాని ఇట్టి అడ్డు దూలములు - రాతివి గానిండు, కొయ్యవి గానిండు - కావలసినంతగ పొడవు కలవి లభింపని సమయమున ఇబ్బంది కలిగెడిది. ఇట్టి దానిని అధిగమించుటకై రెండు చిన్న దూలములను ఏటవాలుగ గోడల పైభాగమున నిలువ బెట్టి వాని అగ్రములను కలుపుటతో తొలుతటి త్రిభుజి ఆర్చి రూపొందినది తరువాత ఈ చిన్న దూలములను వక్రరేఖాకృతిలో మలచుటతో దీటవును రమణీయతయు అందు తావు కల్పించుకొనినవి. తొలుత కొయ్యపని యందును, గుహా శిల్పమున ద్వార నిర్మాణమునను ఆదరణ పొందిన వలయాకారపు ఆర్చి నిర్మాణము-రాతి కట్టుబడిలో-రోమనుల కాలము మొదలుగ పలు మార్పులను పొందినది ఇటుల తొలుత అడ్డు దూలముతో మొదలై క్రమముగ త్రిభుజి, ముందంజ (*corbelled*) పేర్పు, అర్ధ చంద్రిక, గుర్రపులాడం, కోటిసంధి, వలయ సంధి, సమభుజి, కోరకం, వక్ర కోరకం, చతుష్కేంద్రకం, త్రికేంద్రకం - అను రూపములను పరిణామ గతిలో అది ఆర్జించినది.



1. పతంగము 2-12 వివిధ రీతుల ఆర్చీలు 2 త్రిభుజి, 3 మాందంజ పేర్పు,
4 అర్ధ చంద్రిక, 5 గుర్రపు లాడం, 6. కోటిసంధి, 7 వలయసంధి,
8. సమభుజి, 9 కోరకం, 10. వక్రకోరకం, 11. త్రికేంద్రకం 12 చతుష్కేంద్రం,

archaic : *ప్రాక్తన.*

ఏదైనా ఒక ప్రాంతపు కళేతిహాసపు చర్చలో కళ ఎక్కువగ పరిణతిని సాధించని యుగానికి జోడించే విశేషణం అయినా, ఇది అచ్చంగా ఆదిమ మానవ కళకు చెందిందిగానే గాక కొంత క్రమబద్ధత కలిగి ఉంటుంది ఏ నాగరికతకు చెందిన కళా చరిత్రలోనైనా, పరిణత శైలీ, కొన్ని దృఢ సంప్రదాయాలూ ఏర్పడటానికిముందుగా ఇటువంటి కళారూపాలు సృజించటం జరుగుతుందని తెలుస్తున్నది

Archaic period : *ప్రాక్తన యుగం.*

హెల్లెనీయ కళా సంప్రదాయంలోని నాలుగో దశ ఇద్ది హెల్లెనీయ కళ క్రీ పూ 600 - 500లో వర్ధిల్లింది ఇది ప్రాచ్యప్రభావ యుగానికి, ప్రామాణిక యుగానికీ మధ్య కాలంలో సంభవించింది. పాత్రలపై చిత్రరచన యీ యుగంలోనే ప్రామాణిక స్థాయికి చేరింది ఈ చిత్రాలు రేఖలతో రచింపబడి, రంగులు మందరీతి (*flat*)గా నింపబడి యున్నను, ఇవి నిత్య జీవితంలోని దృశ్యాలనే గాక, పౌరాణిక దృశ్యాలను కూడ తెలియజేస్తూ చైతన్యవంతములై, సహజతతో నిండి ఉండేవి ఆ కాలపు కుడ్య చిత్రాలు ఏవీ మనకు లభించక పోయినా, కుడ్య చిత్రాలు సైతము ఆ కాలంలో ఇట్లానే రచితములై ఉండవచ్చునని పండితులు భావిస్తున్నారు హెల్లెనీయ శైలిలోని పెద్ద శిల్పాన్ని బహుశః కళా చరిత్రలోనే స్వచ్ఛంద శిల్పంగా భావించవచ్చు స్వచ్ఛంద శిల్పము *(free standing)* అంటే సర్వాంగములు కలిగి, అధిష్ఠానం వంటి ఆధారము ఏది లేకుండా నిలిచిన శిల్పం ఇటువంటివి భవనాల అలంకరణకై నిర్మించ బడినవి కావు. తొలి దశలోని శిల్పాలు కొయ్యబారి చైతన్య రహితాలుగ ఉండి, ఈజిప్టు దేశపు కళా ప్రభావాన్ని ప్రదర్శించేవి కాలక్రమంగా ఈ సంప్రదాయపు శిల్పంలో జీవకళా, లావణ్యమూ కుదురుకొన్నవి. శైలి పరిణతిని చెందిన కాలపు ఇటువంటి శిల్పాలలో మిక్కిలి కుశలతతో మలచబడిన శరీర నిర్మాణ రీతి ప్రదర్శితం. ఈ శిల్పాలపై ఉన్న దుస్తులు కూడా శరీరం యొక్క వంపు సొంపులను చక్కగా చూపుతున్నవి చైతన్య స్ఫోరకమైన చిరునవ్వు, ఈ శిల్పాలలో కనపడే ఒక విశిష్ట లక్షణం దీనినే ప్రాక్తన స్మితం (*Archaic smile*) అని చిత్ర కళేతిహాస వేత్తలు వ్యవహరిస్తారు ఈ శిల్పాలపై సాధారణంగా సహజ వర్ణాలను పూసేవారు. అందువల్ల వాటిలోని సహజత, ఆ కాలంలో ఎక్కువగా ద్యోతకమై ఉండవచ్చు ఆ యుగంలోనే ఇటువంటి పెద్ద శిల్పాలతో పాటుగా పెద్ద భవనాల నిర్మాణం కూడా హెల్లెన్స్ (గ్రీసు) దేశంలో సాగింది

archaism *ప్రాక్తనాభిరుచి.*

(చూ : *archaic*)

archaistic : *ప్రాగాభాసిక.*

గతకాలపు కళను అనుకరించటానికి ప్రయత్నించే కళావిధానానికి సంబంధించినది. అయినా గ్రీకు శిల్పంలో మాత్రం ఈ పదము, ప్రత్యేకంగా హెల్లెనీయ కళలోని ఒక నిర్దిష్ట కాలపు కళకు మాత్రమే ఉపయోగిస్తారు ఆ కాలంలో హెల్లెనీయ సంప్రదాయం ప్రచారంలో ఉన్న అన్ని దేశాలలోను ఈ ప్రాగాభాసిక శైలిని అనుకరించటం జరిగింది అవి అనుకరణలే అయినా ఆనాటికి శిల్ప పరిణతిలో స్థానం పొందిన మెరుగులు సైతం అందులో చేరడం వల్ల కొంత మార్పు కూడ

అందులో ద్యోతకమైంది. ప్రాగాభాసిక గ్రీకు కళకు - అనుకరణ శిల్పం కావడం వల్ల- అచ్చపు మూల శిల్పానికి ఉండ దగిన స్థానం లభించదు. ఇటువంటి శిల్పాలలో నిపుణత లోపించడం స్పష్టంగా కనపడుతుంది. అందు వల్ల వీటిని సులభంగా గుర్తించ వీలవు తున్నది.

(చూ. *Archaic period, Hellenistic period*)

Archiepiscopal cross or Archbishop's Cross : *పీఠాధిప కూ్రశం.*

కొన్ని క్రైస్తవ చిత్ర శిల్పాలలో కనపడే ఒక ప్రతీక విశేషము.

(చూ: *Patriarchal cross*)

archil : *శిలా వల్కజం.*

పాతపడిపోయి, ఇప్పుడు వాడుకలో లేని ఒక సహజరంగ ద్రవ్యం; కెంపెరుపు వర్ణం కలది. శిలా వల్కమనే మొక్క నుంచి దీన్ని తయారు చేసేవాళ్ళు


architect : *వాస్తువేత్త; స్థపతి.*

architectonic : *వాస్తు సాంకేతిక.*

1. వాస్తు శిల్పానికి-అందులోనూ ముఖ్యంగా దాని ప్రాతిపదిక నిర్మాణ సూత్రాలకు- సంబంధించిన
2. చిత్రంలోగాని శిల్పంలోగాని రూప నిర్మాణంలోని ఏకతను ద్యోతకం చేస్తూ వివిధ భాగాల అంతస్సంబంధాన్ని తెలియజేసే విమర్శనాత్మక విశేషణంగా ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారు. అంతే గాక, వాస్తు నిర్మాణాలవలె మిక్కిలి పెద్ద విగా ఉండే ఇతర కళాఖండాలకు కూడా ఈ పదం విశేషణంగా ఉపయుక్తమవు తుంది.

architect's rendering brush · *వాస్తు శిల్ప తూలిక (కుంచె).*

ఒక విధపు కుంచె నీటి వర్ణాలకు ఉపయోగించే కుంచె మాదిరిగా గుండ్రంగా సూదిమొన గలిగి వేరువేరు ప్రమాణాలలో ఉంది. వాస్తు శిల్పులు ఉపయోగించే కుంచె ఇది. చాలమంది చిత్రకారులు కూడ విశాలమైన ఉపరితలాలపై నీటిరంగులను వేయటానికి, రేఖా రచనకూ దీన్ని ఉపయోగిస్తారు ఆర్కిటిక్ ప్రాంతంలో నివసించే శేబెల్ అనే జంతువు యొక్క రోమా



వాస్తుశిల్ప తూలిక

లతో ఈ కుంచెను కొందరు తయారు చేస్తారు. అయినా సాధారణంగా ఎద్దు చెంట్రుకలనే-వాడ కయ్యే ఖర్చు తక్కువ కావటం వల్ల - ఈ కుంచెల తయారీకి వాడడం కూడ కద్దు ఈ రెండవ తెగవి, కొన్ని సందర్భాలలో, మొదటి వానికన్న ఎక్కువ చక్కగ పనిచేయగలుగు తున్నాయి

architectural sculpture *వాస్తుస్థాపత్యం*

భవన నిర్మాణంలో భాగంగా గాని, భవనానికి శోభను చేకూర్చేట్లు గాని శిల్పాన్ని మలచటానికి వాడే కళారీతి కేవలం ప్రదర్శనార్థమై రూపొందించే శిల్పం ఈ కళారీతికి చెందనేరదు. ఈ విభేదం కేన్వాస్ (వాటికా) చిత్రములకూ, కుడ్య చిత్రములకూ మధ్య ఉండే భేదం వంటిది. (చూ : *Atlantes, Caryatid, Telamon*)

architrave : *ఉత్తీరం.*

రెండు నిలువు స్తంభాలు ఆధారంగా అమరి ఉండే అడ్డు దూలము. ప్రామాణీక వాస్తువులో దీనికి ప్రముఖసానం ఉన్నది.


area of colour : *రంగుతావు.*

arenato : *నికతా లేపనం; ఇసుకపూత.*

కుడ్యచిత్ర రచనలో భూమికగా పూసే పూతలలో మూడోపూత. 'అరెనాటో' అనే పదం ఇటాలియన్ భాషకు చెందినది ఆంగ్లంలో దీన్ని శాండ్ కోట్ (*sand coat*) అనికూడా అంటారు.

armature : *శిల్పకంకాళం; మూలపంజరం.*

శిల్ప నిర్మాణంలోపల ఆధారంగా ఉండటానికి గాను దీన్ని నిర్మిస్తారు. దీనిపై తెల్ల ఇంకమట్టిని గాని, పారిస్ పలాస్త్రీని గాని, మలచటానికి వీలయ్యే ఇతర ద్రవ్యాలను గాని ఉపయోగించి శిల్పాన్ని తయారు చేయటం జరుగుతుంది.



శిల్పసంకాళం కంకాళపు అంతర్భాగమున అమర్చిన చిలుక కొయ్యపై మట్టిముద్దనో, సుధా మృత్తికనో నిలిపి, దానిని శిల్ప, రూపరచనలో వినియోగించుచు.

(చూ : *bust peg, butterfly*)

Armenian blue : *ఆర్మీనియన్ నీలం.*

సముద్ర నీలానికి పురాతన కాలంలో ప్రయుక్తమైన పర్యాయనామం. దీన్ని వైదూర్యం నుంచి తయారు చేసేవాళ్ళు.

armlet : *అంగదం; దండపట్టీ.*

Armory show, the . *అర్మరీ ప్రదర్శనం.*

1913లో ఫిబ్రవరి 17 మొదలుగా మార్చి 15వరకు సాగిన ఒక కళాప్రదర్శనం. న్యూయార్కు నగరంలో రెజిమెంట్ ఆర్మరీ లోని ఒక భవనంలో ఈ ప్రదర్శనం జరగటం వల్ల ఇటువంటి పేరు దానికి వచ్చింది. ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినది అసోసియేషన్ ఆఫ్ అమెరికన్ పెయింటర్స్ అండ్ స్కల్ప్టర్స్. ఇందులో 1600 రచనలు ప్రదర్శితాలైనాయి. ఇది అచ్చంగా రెండు ప్రదర్శనలసంయు రూపం అని చెప్పవచ్చు. అమెరికన్ కళాకారులకు సంబంధించినంత వరకు తీవ్రవాద కళకు ప్రాతినిధ్యం లభించగా, విదేశాల విషయంలో పారిస్‌లోని ఎకోల్ డి పారిస్‌కు ముడివడ్డ ఉద్యమాలకు అందులో ప్రాతినిధ్యం లభించింది.

arm palette : *ముంజేతి ఫలకం.*

ముంజేత ఉంచుకొని, సులభంగా మోయటానికి వీలయ్యేటుగా పంపుగా, కత్తిరించి తయారు చేసిన వర్ణఫలకం. కొంతమంది చిత్రకారులు దీని సమతూకానికిన్నీ, సౌలభ్యా

నికిన్నీ ఎక్కువ మక్కువపడి దీన్ని అభిమానించినా, మరి కొందరు అటువంటి భావ



ముంజేతి ఫలకం

నను అర్థరహిత ఛాందసమని తిరస్కరించారు. ఇది 19వ శతాబ్దిలో ఎక్కువ ప్రచారంలో ఉండేది ప్రస్తుతం చాలమంది కళాకారులు వర్ణఫలకాన్ని సాధారణంగా తమ ప్రక్కనే ఒక ఎత్తయిన స్థానంలో ఉంచుతారు.

Arretine ware : *అరెటియం సామగ్రి.*

రోమనుల కాలపు (ర క్రీ. పూ 30- ర. క్రీ.శ 40) ఒక విధపు మట్టి సామగ్రి. ఇటలీలోని అర్రెటియం నగరంలో ఈ సామగ్రి మొదట తయారు కావడంవల్ల ఈ పేరు వచ్చింది దీనికి ఎర్రపట్టిని వాడేవాళ్ళు. సాంప్రదాయికమై, అచ్చున దీసినట్లుగా ఉండే అలంకరణతో ఇది కూడి ఉండేది. 18వ శతాబ్దంలో ఈ ప్రాచీన సామగ్రికి చెందిన కొన్ని అవశేషాలు లభ్యాలై సమకాలీన కళాకారుల ప్రశంసలను ఆర్జించగలిగినవి.

(చూ : *terra sigillata*)

arriccio : *కపిశచ్ఛాదనం.*

కుడ్యచిత్రానికై భూమికను తయారుచేయటానికి పూసే పూతలలో రెండవది. ఇది ఎర్రని ధాతు మృత్తికతో తయారవుతుంది. 'అర్రిసియో' అనేవి ఇటాలియన్ పదం. ఆంగ్లంలో దీన్ని బ్రౌన్ కోట్ (*brown coat*) అంటారు

arris : *కోణాంచలం.*

వాడిగా ముందుకు చొచ్చుకొని ఉండే అంచు. సమంగానో, వక్రంగానో ఉండే రెండు ఉపరితలాలు సంధించేటప్పు డేర్పడే కోణం ముఖ్యంగా సంధానంలోని అంచు, లేదా లంబపర్శ్వక

arsenic yellow : *మణిశిల పసిమి.*

రాజపీతము (*king's yellow*) నకు పర్యాయ నామం

art : *కళ.*

artefact, artifact : *కౌశలికం.*

జనుల నిత్యోపయోగార్థం అందంగా ఆకర్షణీయంగా తయారు చేసిన గృహపరికరము లేదా అట్టిదే ఆగు వస్తువు

art for art's sake : *కళార్థమే కళ; కళ కోసం కళ.*

కళయొక్క స్వేచ్ఛను తెలియజేసే ప్రామాణిక సూక్తి. 1870వ సంవత్సరం మొదలుగా ఇది వాడుకలోకి వచ్చింది ఏదైన ఒక ఐతిహాసిక సంఘటనను వర్ణించటం, నైతిక మూల్యాల సముద్ధరణ కోసం కృషి చేయడం, పేరేదైనా సంస్కరణను ఉద్దేశించటం - అనే వాటిలో ఎటువంటిదానితోగాని కళకు సంబంధం ఉండరాదనీ, సౌందర్య భావనే కళ యొక్క ముఖ్యోద్దేశమనీ దీని తాత్పర్యం.

art gallery : *కళాశ్రేణిక; చిత్రశాల.*

artificiality : *కృత్రిమత.*

artificial ultramarine : *కృత్రిమ అతిసాగరిక.*

19వ శతాబ్దిలో వాడుకలోకి వచ్చిన ఒక పదవిశేషం సహజసిద్ధంగా వైదూర్యంనుంచి తయారయ్యే దాని నుంచి, విభిన్నమని తెలియ జేయటానికై సాధారణపు వాడుకలో ఉన్న అతిసాగరిక నీలిమకు ఉపయోగించిన పేరిది.

artisan : *కారుకుడు.*

ప్రజలు నిత్యం ఉపయోగించే వస్తువులను ఆకర్షణీయంగాను అందంగాను తయారుచేసే పనివాడు

artist . *కళాకారుడు, కళావేత్త; కళావిదుడు*

ప్రస్తుతం ఈ పదాన్ని శిల్పికి, చిత్రకారుడికీ వాడుతున్నారు

artiste : *కళా జీవనుడు; కళాజీవి.*

ఆంగ్లభాషకు సంబంధించినంతవరకు ఈ పదాన్ని ప్రదర్శక కళలను సాధన చేసే కళాకారులకు మాత్రమే - అంటే నృత్య, నాటక, సంగీతాది కళాకారులకు మాత్రమే - వాడుక చేస్తున్నారు.

artistic convention . *కళాధర్మి.*

art mobilier : *జంగమ కళ.*

ఒక చోట నుంచి వేరొక చోటికి సులభంగా తరలించటానికి వీలైన చిన్న కళాఖండాలకు సాధారణంగా ఉపయోగించే పదం మహత్తర కళాఖండాల నుంచి వీటిని వేరుపరచి చెప్పటానికిగాను వ్యత్యస్తతా సూచకంగా ఈ పదాన్ని వాడుతున్నారు. చిన్న చిన్న రాతి పలకల మీది అధిలేఖనాలు, అస్థి తక్షనములు, గుహలలో శిలాశ్రయాలలో - ఇంకా తక్కిన పురా చారిత్రక స్థలాలలో - లభించే నానావిధ వస్తువులూ, సంచార జాతులు నిర్మించిన కళాఖండాలూ ఇందుకు లక్ష్యాలుగ పేర్కొన దగినవి

art nouveau : *నవ్యకళ*

19వ శతాబ్ది అంతంలో చిత్రలేఖనం, శిల్పం, అద్దకపు చిత్రణ, అలంకారిక చిత్ర రచనలలో ఉద్భవించిన ఒక నూతన శైలి. 1880లో ఇంగ్లండులో రూపుగొన్న ఈ శైలి ప్రగతి సాధక (*avant garde*) కళగా 1895 నుంచి 1905 వరకు రాణించింది. భావస్ఫోరకాలైన రేఖలు నీటిధారలలాగా జారుతూ వ్యతిరిక్త వక్రగతుల (*reverse curves*)లో ఒక దానితో వేరొకటి పెనవేసుకొన్న రూపములు కుదురుకొని ఉండటం ఇందులో ముఖ్యలక్షణం. ఈ శైలికి చెందిన అలంకారిక చిత్రాలలో లతా పుష్ప రూపాలు తరచుగా ఉండేవి ఈ విధంగా సహజ రీతిలో లతా పుష్పాలు తొట్ట తొలుతగ ఈ శైలిలోనే ప్రత్యక్షాలైనవి ఈ శైలికి సమకాలీనంగా ఇంకొక శైలి కూడా ఆ యుగపు అంతంలో ఆదరించబడింది అందులో ఋజురేఖలు, దీర్ఘచతురస్ర సంలక్షణాలూ(*motifs*) ఎక్కువగా చోటు చేసుకొన్నాయి 19వ శతాబ్దపు ఉత్తరార్ధంలో వర్ధిల్లిన ఆంగ్ల సంస్కృతి లోని కొన్ని ప్రముఖ మూల స్రోతస్సుల నుంచి - ముఖ్యంగా కళా కౌశలోద్యమం (*arts and crafts movement*) నుంచి - ఈ శైలి అవతరించింది కెల్టిక్ కళ, రొకోకో, ప్రాచ్య దేశాల లిపి చిత్రణ (*calligraphy*), జాపనీయ వాస్తువు - ఈ శైలి ఆవిర్భావానికి కొంత తోడ్పడినవి. ఈ కళా శైలి ఇంగ్లండు నుంచి ఉత్తర యూరపీయ దేశాలకూ, అమెరికాకూ త్వరగా ప్రాకింది ఈ శైలి యొక్క

ప్రభావం ఈ నాటికీ ఈ దేశాల భవన నిర్మాణాలలో కాంచవచ్చు ప్రఖ్యాత వాస్తువేత్త, ఫ్రాంక్ లాయిడ్ రైట్ నిర్మించిన గిగెన్ హెమ్ మ్యూజియంలోను, ఈరో సారినెన్ అనే సుప్రసిద్ధ వాస్తువిదుడు నిర్మించిన ట్రాన్స్ వరల్డ్ ఏర్‌లైన్స్ వారి కెన్నెడి ఎయిర్‌పోర్ట్ భవనంలోను ఈ శైలీ ప్రభావం కానవస్తున్నది ఈ శైలికి లక్ష్యాలుగా ఎంటోనీ గాడీ, విక్టర్ హోర్టీలు రూపొందించిన భవనాలు, ఆబ్రే బియర్డ్స్లీ యొక్క రేఖా చిత్రాలూ, లూయీ కంఫర్ట్ టిఫ్ఫానీ యొక్క గాజు సామగ్రీ, హెన్రీ వాన్ డి వెల్డీ లూయీ, సల్లివాన్‌లు సాగించిన వాస్తు ఖండాలంకరణా, గృహాంతర్భాగాలంకరణలు, చార్లెస్ రెన్నీ మేకిన్‌టోష్ రూపొందించిన కుర్చీలు మొదలైన ఉపకరణ సామగ్రీ, ఆల్ఫోన్సో మూచా వెలయించిన కుడ్య పత్రాలూ (*posters*) పేర్కొనదగినవి ఈ శైలినే ఫ్రాన్స్ దేశంలో యాటింగ్ శైలి అనీ, జర్మనీలో జుగెన్డ్ స్టిల్ అనీ, ఆస్ట్రియాలో సెసెషన్ అనీ, ఇటలీలో స్టయిల్ లిబర్టీ అనీ వ్యవహరిస్తున్నారు

కొందరు కళాచరిత్రకారులు ఈ నవ్య కళకూ, తరవాత వచ్చిన అనేక విప్లవాత్మక కళారీతులకూ జనక జన్య సంబంధాన్ని ఆపాదిస్తున్నారు. వారి అభిప్రాయంలో ఈ శైలిలోని వక్ర రేఖా గతి స్థూలతావాదులకూ, ఋజు రేఖాగతి నవకల్పనా వాదులకూ, మార్గదర్శులైనాయి విభావనా వాదులపైన కూడా ఈ శైలీ ప్రభావం చాలావరకు పడిందని చెప్పవచ్చు ఈ శైలివల్ల ప్రభావితులైన వారిలో ప్రముఖులు: గాగిన్, వాంగో, టోలూస్ ల్యాత్రెక్, రోడిన్, ఎడ్వర్డ్ మంచ్, గస్టావ్ క్లింట్.

art requester : ప్రాక్ భిత్తి కళ.

ప్రాగైతిహాసిక గుహావాసుల భిత్తి చిత్రణకు వాడే ఫ్రెంచి పదం

arts and crafts : కళా కౌశలములు.

1 సాధారణంగా ప్రజలు వాడుకలో ఉంటూ, అలంకరణయుక్తంగా ఉండే వస్తువులను చేతితో నిర్మించే కళా ప్రక్రియకు ఆధునిక యుగంలో ఈ పదం వాడుక చేస్తున్నారు ఇటువంటి కళాకౌశలాలలో గృహపరికర నిర్మాణము, లోహపు పని, కొయ్యపని, నేతపని, అల్లిక పని, మట్టిముద్ద వస్తువుల పని, చెక్కడపు పని, అద్దకపు చిత్రణ, చిత్రణ మొదలైనవి ఉన్నాయి. పాఠశాలలలోను, శిక్షణ శిబిరాలలోను, కొన్ని సంస్థలలోను ఇటువంటి కళా కౌశాలాలు, వృత్తి విద్యలుగా నేర్పబడుతున్నాయి అక్కడ కొంతమంది ఔత్సాహికులు కూడా ఒక వినోద కార్యక్రమంగా గాని, సృజనాత్మక కార్యక్రమంగా గాని దీన్ని అభ్యసిస్తున్నారు రోగ చికిత్సకు కూడ ఈ కళా కౌశలముల శిక్షణ వినియోగపడుతుంది.

2 19వ శతాబ్ది మూడవ పాదంలో ఇంగ్లండున వెలసిన ఒక కళోద్యమం. ఈ ఉద్యమ స్థాపకుడు విలియం మారిస్. దీనికి ఎక్కువ ఉత్తేజాన్ని కలిగించినవారు: జాన్ రస్కిన్, ఆగస్టస్ పూజిన్ పారిశ్రామిక విప్లవం వల్ల, కళకు కలిగిన వికృతికి ప్రతిచర్యగా ఈ ఉద్యమం ఆవిర్భవించింది ఈ ఉద్యమం చేతిపనుల పునరుద్ధరణకు కారణమైంది ఈ ఉద్యమంవల్ల రూపొందిన నవ్యశైలులు, విక్టోరియా యుగంనుంచి వచ్చిన సంప్రదాయాలను మార్చి నవ్యకళకు మార్గం చూపినవి

(చూ: *art nouveau*)

art student : కళా విద్యార్థి.

art studio : కళా నిలయిక

art trend : కళావైఖరి.

Arundel prints అరండేల్ ముద్రాంకాలు.

ఇంగ్లండులో 1849లో స్థాపితమైన అరండేల్ సొసైటీ అనేది తన సమాజ సభ్యుల కొరకై తయారు చేయించి, పంచి పెట్టిన ప్రాచీన కళాపండిత రచనల ప్రత్యుత్పన్నములు ఇవి ఈ సమాజం 1897 లో అంతరించింది ఆ తరువాత ఆరండేల్ క్లబ్ అనేది రూపొంది, అంతగా ప్రాచుర్యం పొందని కళావేత్తల రచనలకు కొన్నింటికి ప్రత్యుత్పన్నములను వెలుపరించింది.

asbestos board. రాతినార ఫలకం.

రంగుపూతకు, అలంకరణకు ఆలంబనాలుగ కళాకారులవల్ల కొన్ని సందర్భాలలో వాడబడే, పారిశ్రామిక కుడ్యాస్తరికలలో దేనికైనా ఈ పేరు వర్తిస్తుంది రాతినారను, పోర్టులాండ్ సిమెంట్‌ను ఉపయోగించి తయారు చేసే ఈ ఫలకం అగ్నినిరోధకమే అయినా బరువూ, పెళుసుదనము దీనికి ఎక్కువ ఈ ఫలకాలలో సర్వసామాన్యంగా వాడుకలోఉండే దానికి ఫ్లాట్ ట్రాన్‌సైట్ (*flat transite*) అనే వ్యాపారనామం ఉంది దానిలో రాతినారకు సిమెంటుతో ఉన్న నిష్పత్తి 80:20గా ఉంటుంది

Ash-can school. భస్మపాత్ర సంప్రదాయం.
(చూ. *Eight, the*)

ash glaze మెరుగు బూడిద.

పింగాణి వస్తువుల తయారీలో మెరుగు తేవటానికి ఉపయోగించే, వృక్షసంబంధమైన, బూడిద. చీనాలోని హాన్ రాజవంశపు కాలం మొదలుగా ఇది ఆ దేశంలో వాడుకలో ఉంది నిరుపయోగ పదార్థాలైన ఎండాకులు, కాయపై తొక్కలు, రంపపుపొట్టు, పొయిలోని బూడిద వంటి వాటిని ఈ మెరుగు బూడిదను తయారు చేయటంలో వాడవచ్చు

askos : తైలిక.

ప్రాచీన గ్రీసుదేశంలో తైలాలను ఉంచుకోవటానికి వాడిన ఒక పింగాణి పాత్ర ఈ పాత్ర అప్పుడు వాడుకలో ఉన్న మేకతోలు సంచిని పోలి ఉండేది

asphalt : శిలాజిత్తు; గనితారు

కొన్ని దేశాలలో భూమిలో జంపే త్రవ్వకాలలోను, పాడుపడ్డ గుంటలలోను సహజసిద్ధములుగ లభించే-నల్లని లేదా నలుపువాక గోధుమ రంగుగా ఉండే - యక్షధూపాలలో దేనికైనా ఈ పేరు వర్తిస్తుంది ఇవి అన్నీ ఆమ్ల నిరోధకాలలో ఉన్నతస్థాయికి చెందినవి అందువల్ల సూచీ చిత్రణ (*etching*) లో నిరోధకాలుగ వాడుకలో ఉన్నాయి ప్రాచీన ఈజిప్టువాసులు శవాలను చెడిపోకుండా కలకాలం భద్రపరచటానికి దీన్ని వాడారు అయినా ఈ యక్షధూపపు పైపూతలో కాలక్రమంగా పైపొరపగుళ్ళు ఏర్పడతాయి; కాబట్టి కళాకారులు వాడే రంగులకై దీన్నిఉపయోగించరు గిల్సనైట్ అనే వ్యాపార నామంతో ప్రసిద్ధిని ఆర్జించిన యుయిన్‌టైట్ అనే ఈ రకపు యక్షధూపం, యు స్టే. లోని ఊటా రాష్ట్రంలో లభిస్తున్నది ఆమ్ల నిరోధక మిశ్రణాలకు దృఢత పెరిగింపటానికి దీన్ని వాటితో కలుపుతారు

asphaltum : తారురంగు; డాంబరు రంగు.

ఆస్ఫాల్ట్ అనే ఖనిజ శిలను అవిసెనూనెలో కరిగించటంవల్ల తయారై, పారదర్శకంగా

ఉండే ముదురుగోధుమ రంగు. ఇది సరిఅయిన వర్ణద్రవ్యం కాదు; కొద్దిపాటి వేడికిగూడా నూనెలలో కరిగిపోతుంది 19వ శతాబ్దిలో ఇది వాడుకలో ఉండేది; కాని దాని దుష్ఫలితాలు తెలియవచ్చిన తరవాత దానికి బదులుగా పారదర్శకపు గోధుమ రంగుగల అంబరు వాడుకలోకి వచ్చింది 'మమ్మీ' అనేపేరున వాడుకలో ఉన్న వేరొక తారురంగు (ముదురు గోధుమ రంగు) ఇటులనే ఉపయోగాన్ని కోల్పోయింది

asphalt varnish resistant : *తారువార్నీషు నిరోధకం.*

auspicious features . *శుభ లక్షణాలు; మంచి లక్షణాలు.*

assemblage : *సమ్మేళన ప్రక్రియ*

వివిధ వస్తువులను – అందునా ముఖ్యంగా నిర్మిత వస్తువులను – సమైక్య రీతిలో మూడు ఆయతనముల కళాఖండాలుగ రూపొందించే ప్రక్రియ. ఇటువంటిసమ్మేళనము తనకు తానుగ విడిగ నిలబడునదిగా గానీ, శిల్పరూపంగా గానీ, ఫలకంపై చిత్రణగా గానీ ఉండవచ్చు. ఇందులో పదార్థాలను, స్థాపత్యాన్ని గూడా ఉపయోగించవచ్చు ఈ ప్రక్రియలో తొలుతటి చిత్రము: పికాసో రచించిన 'సారాయి పాత్ర' (1914)

assembly : *సమాహారం (శిల్పం)*

associate *సహ సభ్యుడు.*

Assyrian art : *అస్సీరియన్ కళ.*

క్రీ పూ 1500 మొదలుగ క్రీ పూ 612 వరకు మెసపొటేమియా (నేటి ఇరాక్)లో వర్ధిల్లిన ఒక విశిష్ట కళ. టైగ్రిస్ నదీ తీరపు మోసల నగరం దీని తొలుతటి కేంద్రం దీనిని పోషించిన అస్సీరియన్ ప్రభువులు, ఆ ప్రాంతాన్ని వేబిలోనియనుల నుండి వశపరచుకొని ఆ ప్రాచీనుల కళా సంస్కృతులనే కొనసాగింపటం వల్ల దీన్ని వేబిలోనియన్ కళలోని ఒక శాఖగానే పరిగణించవచ్చు అయినా ఆ కళలకు, స్వీయ ప్రతిభను జోడించి దానికి కొంగ్రొత్త రూపాన్ని అస్సీరియనులు సంతరించారు. ఉబ్బెత్తు శిల్పము, చిత్రలేఖనము ఎక్కువగా ఆ కాలంలో రాణించాయి అందులోను జంతువులను రూపీకరింపటంలో అస్సీరియన్ కళాకారుల పనితనం అసామాన్యం రాజుల ప్రీతి కోసం రచించిన ఆ కళాఖండాలలో యుద్ధం, వేట వంటివాటి దృశ్యాలు ఎక్కువగా కనపడతాయి మూర్తులన్నీ పార్శ్వభంగిమలలో ఇందులో రూపితములు.

astragal : *గుల్ఫిక.*

చిన్నదిగాను, సరళంగాను, ఉబ్బెత్తుగాను, గుండ్రంగాను ఉండే అచ్చు దిమ్మెన ఆకారం.

asymmetry *అసమ్మితి, అసౌష్ఠవం*

ఒక కళాఖండంలో స్పష్టమైన సమ్మితత్వము లేకపోవటం జీవంతమైన, వి రూపంలోను కుడి ఎడమల మధ్య అచ్చపు సామ్యాన్ని ఏనాడూ ఉంపనేరదనే సూత్రాన్ని ఆధార పరచుకొని, మానవరూప చిత్రణలలోను, శిల్పాలలోను సహజత్వం కోసం ఇటువంటి అసౌష్ఠవాన్ని కల్పించటం అవసరమవుతుంది సౌందర్య మీమాంసను బట్టి కూడా, సౌష్ఠవ నిర్మాణం చైతన్య రహితమై, సహజతకు దూరంగా ఉంటుంది ఇటువంటి అసౌష్ఠవ కల్పనలో సైతం, అస్వాభావికత విపరీతంగా కనపడ కూడదు. అందుచే గాను తుల్యతా సూత్రాలు పాటించవలెను.

ataurique . పత్ర శిల్పం.

'అటారిఖ్' అనేది అరబ్బీ పదం, 'పరఖ్' అంటే ఆకు, ఆకుకు సంబంధించింది అని 'అటారిఖ్' అనే పదపు అర్థం. సుధా పిష్ట మునో, సుధా మృత్తికనో వాడి కుడ్య ముఖ తలంలో పత్ర పుష్ప ప్రలక్షణాలు రూపొందించటం జరిగేది స్పెయిన్‌ను పాలించిన మూరుల కాలంలో భవనాల గోడలపై ఇటువంటి అలంకృతి నెలకొన్నది.

atelier శిల్పశాల

1. కళాకారుడు లేదా చేతిపనివాడు పని చేసే స్థలం ఇది అచ్చంగా నిలయిక (స్టుడియో) కాదు, ఇది ఒక విధమైన కర్మాగారం ఇక్కడ కళాకారుడు ఒకడే తనపనిముట్లతో తనకృషి సాగిస్తాడు నిలయికలో ఎందరో చిత్రకారులకు ఒక కళావేత్త శిక్షణ నివ్వటమూ, వాళ్ళు అతడి పర్యవేక్షణలో పనిచేయటం జరుగుతుంది.

2. ఈ పదం ఫ్రాన్స్ దేశంలో ఇంకొక అర్థంలో వ్యవహారంలో ఉంది అటెలియర్ లైబ్రే అనే దానికి సంక్షిప్తరూపంగా దీన్ని అక్కడ వాడతారు. అటెలియర్ లైబ్రేలో, చిత్రరచనకు ఆధారభూతులైన మోడల్‌లు కొన్ని నిర్ణీత సమయాలలో నగ్నంగా నిలిచి ఉంటారు అక్కడ శిక్షణనిచ్చేవాళ్ళు ఉండరు, శిక్షణ కూడా ఉండదు ఇటువంటి శిల్పశాలలో అతి ప్రసిద్ధమయిన దానిని 1825 ప్రాంతంలో పారిస్‌లో సుశీ అనే మోడల్ మహిళ ప్రారంభించింది ఆ శిల్పశాలలో డెలాక్రాయి, కోర్బే, మానే, సిజానే మొదలైన ప్రఖ్యాత కళాకారులు పనిచేసిరి 1860లో పారిస్‌లో సంస్థాపితమైన అటెలియర్ జూలియన్ అనే సంస్థ ఈ శిల్పశాలా భావనను నూతన పద్ధతిలో ముందుకు తీసుకొనిపోయి, అక్కడ శిక్షణకు కూడా తగిన ఏర్పాటులు చేసింది. మేటిస్సె, లెగె అక్కడ శిక్షణ పొందారు.

altantes స్తంభ పురుషులు.

అట్లాస్ అనే గ్రీకు పదానికి బహువచన రూపం అట్లాంటెస్ మానవాకృతిగా చెక్కిన స్తంభాన్ని గ్రీకులు అట్లాస్ అని వ్యవహరించే వాళ్ళు అట్లాస్ అనే ఒక మహాబలుడు - హిందువుల పురాణాలలోని శేషుడిలాగా - భూమిని మోస్తూ ఉంటాడు. ఈ రకపు స్తంభాన్నే రోమన్‌లు తెలామన్ అని వ్యవహరించే వారు దీని స్త్రీ రూపము స్తంభకన్య (కెర్యాటిడ్).

atmosphere వాతావరణం

చిత్రరేఖన దర్శనంలో ద్రష్టకు కలిగే స్పందన, లేదా చిత్తవృత్తి వాయుగత వ్యుత్క్రమం ద్వారా, ఒక సంవిధానంలో సృష్టించిన మూడాయతనముల భావనకు కూడా ఈ పదం వాడతారు

atmospherie వాతావరణ గత

atmospheric perspectivic వాతావరణ వ్యుత్క్రమత.

అనుభావనావాదులు-అందులోను ముఖ్యంగా పిస్సారో, మోనే, సిస్లీ అనేవారు-'వాతావరణ వ్యుత్క్రమత' అనే దానికి ఒక ప్రత్యేకార్థాన్ని నిర్దేశించి తదనుగుణంగానే తమ చిత్రాలలో దానిని ప్రదర్శింపచేశారు టర్నర్ అనే ఆంగ్ల చిత్రకారుడి రచనలు ఈ విషయంలో వారికి మార్గదర్శకాలయినాయి. పురోభూమి నుంచి తిరోగమించే కొద్దీ, వెలుగు చీకటుల మధ్య వ్యత్యస్తతల బలిమిని మెల్ల మెల్లగా తగ్గించుకొని పోవటం మాత్రమే ఈ వాతావరణ వ్యుత్క్రమత కాదని, స్థానికవర్ణాలు కాంతివల్ల

పొందే పరివర్తనల విస్తృతిని పెంపొందించి తద్వారా తిరోగితిని వ్యంజింప జేయటమే అది అని ఏరు భావించారు ప్రఖ్యాత చిత్రకారుడు సిజానే ఈ విషయంలో వారితో విభేదించాడు వారి చిత్రణ చాయా చిత్రణరీతికి చెందిందని ఆయన ఆక్షేపించి, అందులో ఒక దృశ్యపు తాత్కాలిక గోచరత మాత్రమే ప్రస్ఫుటం కాగలదని విమర్శించి, తాను అపేక్షించేది దృశ్యపు చిరస్థాయి గోచరత అని ఆయన స్పష్టంచేశాడు (చూ *aerial perspectiva*)

atomiser అణుకారకం.

మంచు తుంపరలాగా సన్నగా రంగులను చల్లటానికి ఉపయోగించే సాధనం. దీనిలో ఒక గాజుపాత్ర, లోహనాళిక, ఒక రబ్బరు గోళం ఉంటాయి నీటివర్ణపు చిత్రాలు రచించేటప్పుడు రంగులలోని తడి ఆరిపోకుండా ఉండటానికై నీటిని చల్లటానికి కూడా ఈ సాధనాన్ని ఉపయోగిస్తారు దీని ఉపయోగాలలో మరికొన్ని పొడి రంగులను (సుద్ద రంగులను) గాని, బొగ్గుపుగాని వాడి రూపొందించిన రేఖాచిత్రాలు చెదిరిపోకుండా పైపూత వేయటం; చిత్రపు ఉపరితలం ఎక్కువగా వర్ణ ద్రవ్యాన్ని పీల్చుకోకుండా చేయటానికై రసాయనాలను చల్లటం ప్రస్తుతం పెక్కు నూతన సాధనాలు వాడుకలోకి రావడం వల్ల అణుకారకపు ఉపయోగం తగ్గిపోయింది

atramentum : అట్రామెంటం.

వర్ణకంతో తయారుచేసే వివిధములైన నల్లరంగులకు, సిరాలకు సమష్టిగా రోమనులు వాడిన పదం చిత్రాలకు మెరుగు తేవటానికి ఉపయోగించిన ద్రవ్యానికి కూడా రోమనులు ఈ పదాన్నే వాడుక చేశారు.

a trois crayons : త్రిఖటికా చిత్రం.

మూడు పొడి రంగులతో (సుద్ద రంగులతో) తయారు చేసిన చిత్రం ఈ మూడూ సాధారణంగా ఎరుపు, నలుపు, తెలుపులై ఉంటాయి.

attributes : లాంఛనాలు.

లౌకిక, ధార్మిక మూర్తి కళలలో సాధారణంగా ఉపయోగించే ఒక పారిభాషిక పదం. ఒక ప్రసిద్ధ మూర్తికి సాధారణంగా అనుబద్ధమై ఉండే ఆయుధ, వస్త్ర, పరికరాదులకు ఈ పేరు వాడతారు. ఒక మూర్తి రచనలో కన్పట్టే ఆయా లాంఛనాలను బట్టి ఆ మూర్తిని గుర్తించటం వీలుపడుతుంది. పాశ్చాత్య ధార్మిక మూర్తులలో జోవ్ నిగ్రహపు చేతిలో కనపడే కులిశం, సెయింట్ పీటర్ చేతిలోని తాళపుచెవి, సెయింట్ కేథరీన్ యొక్క చక్రం మొదలైనవి ఇటు వంటివే. (హిందూ విగ్రహాలలో సుదర్శనం, శంఖం, త్రిశూలం మొదలైనవి కూడా ఈ కోవకు చెందినవే)

attribution : ఆపాదనం.

కళా చరిత్రలోను, కళా విమర్శనంలోను ఉపయుక్తమయ్యే ఒక పారిభాషిక పదం. ఒక రచన యొక్క కర్తృత్వము తెలియరానప్పుడు, కొన్ని బలవత్తర సాక్ష్యాల సాయంతో, ఆ రచన ఒక నిర్దిష్ట కళాకారునిదని నిర్ణయించడాన్ని ఈ పదం తెలియజేస్తుంది

Augsburg Renaissance : ఆగ్స్‌బర్గ్ పునరుజ్జీవనం.

16వ శతాబ్ది ప్రారంభంలో జర్మనీలోని ఆగ్స్‌బర్గ్ నగరంలో చిత్ర, శిల్పకళలలో వచ్చిన మార్పు. హాన్స్‌బర్గ్ బర్క్‌మీర్

(జ్యేష్ఠ) అనేక కళాకారుల నాయకత్వంలో పలుపలు కళాకారులు ఇటలీలోని పునరుజ్జీవన పద్ధతులను జర్మనీకి ఈ ఉద్యమము ద్వారా తీసుకొని వచ్చిరి ఇటలీలోని వెనిస్ నగర కళాకారుల ప్రభావం ఈ ఉద్యమంపై ఉంది.

au premier coup :

(చూ : *alla prima*)

aureole : *ప్రభామండలం; పరివేషం.*

దేవతా, మహాపురుష చిత్రాల వెనక భాగంలో చిత్రితమయ్యే కాంతిమండలం ఇది ముఖ్యంగా మధ్యయుగ, పునరుజ్జీవన యుగ కళా సంప్రదాయాలలో కానవస్తుంది బాహ్యంగా ఆకారంలో ఉండే కాంతి చక్రం, మధ్యయుగపు క్రీస్తు, మేరీల చిత్రాలలో కనబడుతుంది. ఇటాలియన్ భాషలో బాదంకాయను మండోర్లా అంటారు ఆయువల్ల ఇటువంటి ప్రభామండలాన్ని సైతం వారు మండోర్లా *(Mandorla)* అని వ్యవహరించారు

aureolin : *ఆరియోలిన్*

కోబాల్ట్ పసుపుకు పర్యాయ నామం

aurum musivum *ఆరం మూసీవం,*

నాగస్వర్ణం

తగరంతో తయారై, భిత్తి చిత్రాలలో ఉపయోగించే బంగారు వర్ణం

authorities *ప్రామాణికులు;*

ప్రమాణ రచనలు.

auto lithography : *స్వీయశిలా ముద్రణ;*

ఆద్యశిలా ముద్రణ.

చేతితో కళాత్మకంగా ప్రతులు తీసే పద్ధతి. ఇది వ్యాపార పద్ధతిలో, వేలాది ప్రతులను తయారు చేయటానికి ఉపయోగించే శిలా ముద్రణ కన్న భిన్నమైనది కొందరు కళాకారులు క్షయీకరణ పద్ధతినికూడ ఉపయోగించక, నేరుగా రంగులను, కావలసిన ఆకారాలలో శిలాఫలకాలపై వేసి ముద్రిస్తారు ఈ పద్ధతిలో కూర్పుకో విన్యాసానికి రేఖా లావణ్యాలకు చోటుంటుంది

automatism : *స్వచ్ఛంద వాదం.*

మనస్సును కేంద్రీకరించక యథాలాపంగా చిత్రరచన చేయటం అధివాస్తవిక కళలోను, చలచ్చిత్రణ (*actionpa inting*) లోను ఇది కానవస్తుంది.

automatistes, les *స్వతశ్చారణులు.*

కెనడా దేశపు ఒక అతివాద అధివాస్తవిక బృందము పెట్టుకొన్న పేరు వీరి నాయకుడు పాల్-ఎమిలీ బోర్డో ఇందు జీన్ పాల్ రియోపెల్లే, ఆల్బర్ట్ డూమోచెల్, ఫెర్నాండ్ లేదక్, జీన్-పాల్ మౌసే మొదలైనవారు సభ్యులుగా ఉండిరి. 1948లో వీరు తమ వాదాన్ని తెలిపే వివరణ పత్రాన్ని ఒకదానిని ప్రచురించారు అందులో కళను, కెనడా దేశపు తక్కిన జీవిత రీతులను నిశితంగా వారు విమర్శించారు 1951 దాక ఈ బృందం పనిచేసింది

automne, salons d' : *ప్రౌఢ ప్రదర్శన.*

ఫ్రాన్సు దేశంలో ఒక కళావాద బృందం వారు సంవత్సరానికొకసారి ఇచ్చే ప్రదర్శనకు పేరు. ఇటువంటి సాంవత్సరిక ప్రదర్శనలలో మొట్టమొదటిది 1903 అక్టోబరులో జరిగింది. దీనిని వన్యవాద (ఫావీ) కళాకార బృందమును, సాలన్ డి లా నేషనల్ కు చెందిన కొందరు కళాకారులును కలిసి ఏర్పాటు చేశారు. మొదటి ప్రదర్శన, గగూ

యెన్ స్మారక ప్రదర్శనగా నిర్వహించబడి నది, తద్వారా ఆ ప్రముఖ కళాకారుని రచనా వైశిష్ట్యాన్ని యువతరం గుర్తించ గలిగింది, తరవాత 1905లో జరిగిన ప్రద ర్శనము సిజానే రచనలకు ఉద్దిష్టమైనది

avant garde పురోగామి, ప్రగతిసాధకుడు

ప్రస్తుతము వాడుకలో ఉన్న కళకూ, అభిరుచులకూ భిన్నంగా సృష్టించే నూతన కళాశైలికీ, అటువంటి కళకు కారకులైన కళా కారులకూ ఉపయోగించే పదం అవాంట్ గార్డే అనేది ఫ్రెంచి పదం ఈ పదము అతి వాద కళాశైలులకు, అతివాద కళాకారులకు సైతం వర్తిస్తుంది.

Avignon school . అవిగ్నాన సంప్రదాయం

క్రైస్తవ మతంలోని ఒకశాఖకు పీఠాధిపతి అయిన పోపు, కొన్ని రాజకీయ కారణాలవల్ల పీఠ కేంద్రమైన రోము నగరాన్ని వదలి, ఫ్రాన్సులోని అవిగ్నాన్ నగరంలో తలదాచు కొన్న కాలం (క్రీ శ. 1309-1377)లో, ఆ పీఠపు పోషణంలో కొంపరు కళాకారులు పని చేశారు వారి కళపై ఇటలీ కళాకారుల శైలి చాల ప్రభావం నెరపింది. అంతట పోపు ఆ నగరాన్ని వదలి స్వస్థలానికి పోయిన తరు వాత, అవిగ్నాన్ కేంద్రంగా ఒక కళా సంప్ర దాయం పెంపొందింది ఇందులో ఇటలీ కళతో పాటుగ, ఉత్తర ఫ్లెమిష్ సంప్రదాయాలు కూడా చేరాయి ఈ సంప్రదాయానికి చెందిన రచనలలో అత్యుత్తమమైన పీటా అనే దానిని లౌవ్రే మ్యూజియంలో నేడు కూడా చూడ వచ్చు.

avodire : ఔదీరం.

ఆఫ్రికాలోని ఒకరకపు వృక్షంనుంచి లభించే కఠిన దారువు. ఇది తెలుపు మీరిన పసిమిరంగుతో నునుమెత్తని తాంతవము కలిగి ఉంటుంది. ఒకటి లేదా రెండంగుళాల మందం గల పలకచెక్కలుగా ఇది లభిస్తుంది ఆలంకారిక సృష్టికి దీన్ని విరివిగా ఉప యోగిస్తారు.

axis అక్షరేఖ.

1 ఆలేఖన రచనలో స్థల నిర్దేశానికి సాయపడే రేఖా విశేషం.

2. ఒక ఆంగ్ల త్రైమాసిక పత్రిక పేరు వివిక్త కళను సమర్థించటం దీని ధ్యేయం. దీని ప్రారంభ సంచిక 1935 లో వెలువడింది. దాని సంపాదకుడు మేఫానీ ఈవాన్స్, ఆతని సహాయకుడు జాన్ పైపర్. ఈ పత్రిక క్రమంగా 8 సంచికలను మాత్రమే వెలువరించ గలిగింది దాని ప్రోత్సాహ ఫలితంగా తొలు తటి వివిక్త కళా ప్రదర్శనను 1936లో నికొలెట్టి గ్రే నిర్వహించెను వివిక్త కళలోని సమకాలీనపు పోకడలను ఆంగ్లేయులకు పరి చితమైనవిగా చేయడంలో ఈ పత్రిక ఎక్కువ కృషి చేసింది

axonometric : అక్ష మాత్రిక.

ayous అయనం.

ఆఫ్రికాలోని ఒకరకపు వృక్షమునుంచి లభించే దారు విశేషం తెలుపువాక పసిమి రంగు కల ఈ కొయ్యలో చారరీతి నిర్దిష్టంగ కన్పిస్తుంది ఇది చాల తేలికగా ఉంటుంది; అయితే గట్టితనంలో మిన్న. దీనిపై పని చేయటం చాలా సుకరం దీనికే ఒబిచీ. సాంబా అనే పర్యాయ నామాలున్నాయి.

Ayr stone : అయిర్ శిల.

కఠినంగా, నునుపుగా ఉండే సానరాయి;

దీనిని శిల్పులు తమ పనిముట్లకు పదును పెట్టుకోవటానికీ, పాలరాతికీ మెరుగు పెట్టటానికీ వాడుతారు. స్కాట్లండ్‌లోని అయిర్ నదీప్రాంతంలో ఇటువంటి శిల ఎక్కువగా లభించడంవల్ల అయిర్ శిల అనే వ్యవహారం దానికి ఏర్పడింది.

azo colours . *అజో వర్ణాలు*

కాంతివంతంగా ఉండి శాశ్వతత్వంగల కృత్రిమ వర్ణాలు ముద్రణకు అనువైన సిరాను తయారు చేయటం, పరిశ్రమలకు ఉపయోగపడే రంగుల తయారీ మొదలైన వాటిలో వీటిని ఉపయోగిస్తారు

azure blue : *ఆకాశ నీలిమ.*

azure cobalt : *అంబరావర్తికం;*

అంబరావర్తి నీలిమ.

ఆవర్తి నీలిమలలో ఒక ప్రత్యేకపు తరగతికి చెందిన రంగు. సాధారణపు ఆవర్తి నీలిమల కన్న ఒక ఛాయ తక్కువగా ఇది ఉంటుంది.

azurite : *నీల ధాతువు.*

స్వచ్ఛమై, గాఢ నీలవర్ణంతో స్ఫటికాలుగా తీరి ఉండే ఒక ఖనిజ విశేషం. దీని రాసాయనిక నామం కాపర్ కార్బొనేట్ రోమనుల కాలం నుంచీ కూడా చూర్ణ రూపంలో, ఇది పూత రంగులలో కలుపబడి వాడుకలో ఉంది. తరవాత కూడా కలల వర్ణములందును, నీటి రంగులలోను చిరస్థాయి నీలిమగా ఇది నిలవ గలిగింది కాని ఆధునిక కాలంలో చౌకగా లభించే నీలవర్ణాలను ఎన్నింటినో కనుక్కోవటం వల్లనూ, అవి ఆదరణను ఆర్జించటం వల్లనూ నీలధాతువు వాడుక తగ్గిపోయింది. తైల వర్ణంగా ఇది పనికిరాదు.

azzurro oltremarino . *సాగరోత్తర నీలిమ.*

వైదూర్య నీలిమకే ఇటాలియన్ భాషలో అజ్జుర్రో ఓల్ట్రే మారినో అనే పేరు ఉంది దీని అర్థము 'సముద్రపు ఆవలనుంచి లభించే నీలిమ' అని. (చూ: *lapis lazuli*)

Babylonian art : బేబిలోనియన్ కళ

మెసపొటేమియా (నేటి ఇరాక్)లో ప్రాచీన కాలంలో నెలకొన్న ఒక కళారూపం. మొదట్లో ఆ ప్రాంతంలో నాగరికత నెలకొల్పి పోషించిన సుమేరియన్ ప్రభువుల పాలనను అంతమొందించి, బేబిలోనియనులు క్రీ పూ 2300లో దేశాన్ని వశపరచుకొన్నారు అయినప్పటికీ పూర్వ సంస్కృతిని వారు స్వీయం చేసుకొని, తమ ప్రతిభతో దానికి కొత్త రూపాన్ని సంతరించారు కళాకారులకూ, చేతి పనివారలకూ భేదము ఆనాడు ఉండేది కాదు వారంతా 'ఈ' అనే దేవత అనుగ్రహం పొందిన వారు అనే మన్నన వారికి ఉండేది వాస్తు, శిల్ప, చిత్రలేఖనాలు ఆనాడు వర్ధిల్లాయి. మట్టి ఇటుకలను – అందులోను ఎక్కువగా పచ్చి ఇటుకలను - నిర్మాణాలకై విరివిగ వాడటం జరిగింది; శిల్పము ఉల్బణరీతితో ఎక్కువగా సాగింది. 'ఉర్' నగర శిథిలాలలో లభించిన ఒక చిత్ర పట్టిక ఆనాటి చిత్ర కళా విదగ్ధతకు ఒక నిదర్శనం

(చూ : *Assyrian art*)

back ground : పశ్చాత్ భూమి; పృష్ఠ భూమి.

చిత్రంలో వెనకగా కనుపించే దృశ్యం. రేఖా దృగ్గతిలో ఇది ఒక భాగం.

background paper : పశ్చాత్ పత్రం.

(చూ : *sign paper*)


back - painting · పశ్చాచ్చిత్రణం

గాజు ఫలకపు వెనక భాగంలో రంగులతో చిత్రించటం ఈ పద్ధతి యూరపులో 17, 18 శతాబ్దాలలో బహుళ ప్రచారాన్ని పొందింది ఈ పద్ధతిలో మొదట ఒక కాగితంపై చిత్రాన్ని ముద్రిస్తారు, తరవాత ఆ కాగితాన్ని నీటితో నానవేట్టి ఎండనిస్తారు ఎండిన కాగితాన్ని, చిత్రం అద్దంపై ఆనేట్లుగా తిరగవేసి, దానిపై కర్పూర తైలాన్ని పూస్తారు కాగితం పూర్తిగా అద్దంపై అంటుకొన్న తర్వాత నీటితో గుడ్డను తడిపి కాగితంపైరుద్దుతారు. అప్పుడు ఆకాగితం పొరలు పొరలుగా ఊడి చిత్రపు ఆకారం మాత్రం అద్దంపై మిగులుతుంది. ఆ ఆకారంపై నీటి రంగులు పూసి, పైన వార్నిషు పూస్తారు. ఈ పద్ధతిని ఫొటోగ్రాపులకు రంగులు వేయటంలో కూడా 19వ శతాబ్దిలో అవలంబించారు

backrest : ఆనుడు కర్ర.

badger blender : బేడ్జరు తూలిక.

బేడ్జరు అనే ఒక రకపు జంతు రోమాలతో నిర్మితమైన కుంచె దీన్ని విసనకర్ర



బేడ్జర్ తూలిక

ఆకారంలో తయారు చేస్తారు రంగులను మృదువుగ కలపటానికి ఇది అనువుగా ఉంటుంది.

badigeon : మక్కుడు.

శిల్పాలలో లోపాలను సరిదిద్దించటానికి ఉపయోగించే ముద్దగా ఉండే పదార్థం దీన్ని సాధారణంగా సున్నపురాయి, ప్లాస్టరులతో తయారు చేస్తారు

bag wall · పొదువు గోడ.

ఆవంలోని సెగ బయటకు వృథాగా పోకుండా ఉండటానికి నిరోధకంగా నిర్మించే గోడ

baked enamel : యనామెల్ కాల్పుపూత.

ఎక్కువగా అరుగుదలకు అవకాశం ఉండే వరికరాలపై పారిశ్రామిక రీతిలో పొందు పరిచే ఒక విధపు పూత సంయోజిత పద్ధతిలో తయారయ్యే ఒక యక్షధూపాన్ని ఇందులో వాడుక చేస్తూ, కావలసిన పదార్థాన్ని అందులో చేర్చటం జరుగు తుంది ఈ పూతపని జరిగిన తరవాత ఆ వస్తువును ఒక పొయ్యిలో 250° ఫా నుంచి 350° ఫా. వరకు వేడి చేస్తారు గాలిలో అరిన పూతకన్న, ఈ కాల్పుపూత చాలా మేలైనది పింగాణి పైపూత కన్న ఇది వేరైనది

balance . తూకం

(చూ : *Equilibrium*)

baldachin or balda quin . వితానం

సింహాసనాలకూ, యజ్ఞవేదికలకూ, పీఠాధి పతుల పీఠాలకూ పైన గొడుగులాగా అమరి ఉండే విశేషాలంకరణం. ఊరేగింపు సమయా లలో సైతం ఇటువంటిది కుర్చీలపైన అమర్చు కొనిపోవటం జరిగేది

ball clay : ముద్దమట్టి.

ఒక విధపు పింగాణి మృత్తిక. దీనిలో సన్నని కణాలు ఉండటం వల్ల అతిమృదువుగా మలిచేందుకు ఉపయోగపడుతుంది అందుచేత మెత్తగా ఉండటానికై వేరేవిధాల మృత్తికలతో గూడా దీన్ని కలుపుతారు.

ballet : నృత్యనాటిక.

balsa : బాల్సా.

తేలికదనానికి పేరొందిన కొయ్యజాతులలో ఇది ఒకటి; దక్షిణ అమెరికాలోని ఒక రకపు వృక్షం నుంచి లభిస్తుంది మృదువుగాను, సూక్ష్మ రంధ్ర యుతంగాను ఉండే ఈ కొయ్యను మలచటం చాలా సులభం బరువు తక్కువ అయినప్పటికి దీనిలో మన్నిక ఎక్కువగా ఉంటుంది

balsam . బాల్సమ్ తైలం.

కొన్ని వృక్ష జాతుల నుంచి తయారు చేసే కర్పూర తైలం వంటి, నూనె పదార్థం ఇది వార్నిషును తయారు చేయటంలోనూ, యూర పీయ తైల చిత్రణంలోనూవిరివిగా ఉపయుక్తం మైంది

bamboo brush . వెదురు కుంచె.

ప్రాచ్య దేశాలలో వాడే కుంచెలకు సాధా రణమైన పేరు ఎండిన రెల్లు ముక్కడు జంతువుల రోమాలను బిగించి ఈ కుంచెలను తయారు చేసేవారు వీటికి వెదురుతో ఏటు వంటి సంబంధం లేకపోయినా ఆ పేరు వచ్చింది. ఇదిగాక అచ్చపు వెదురు కుంచె కూడా ఒకటి ఉంది వెదురును ఒక వైపు సన్నగా చెక్కి చివరి భాగాన్ని మెత్తగా నలగ గొట్టి ఈ వెదురు కుంచెను తయారు చేసే వారు; కాని ఆ కుంచె ఎక్కువగా వాడకంలో లేదు.

bamboo pen · వెదురు కలం.

జపానులో వాడే ఒక రకపు కలం; వెదురు బద్ద చివరను సన్నగా పాళీలాగా చెక్కి దీన్ని తయారు చేసేవారు దీన్ని అక్షర విన్యాస నానికీ, రేఖా రచనకూ జపానీయులు వాడే వారు.

banana oil . *అరటి నూనె; కదళీతైలం*

అమిల్ అసిటేట్ ఆనే రసాయన ద్రవ్యానికి జనవ్యవహారంలో ఉన్న పేరు. లాక్షా ద్రవ్యాలను కరగించటానికి ఇది ఉపయోగపడుతుంది. దీని వాసన ఘాటుగా, అరటి వాసనను పోలి ఉంటుంది.

banderole · *చిత్రపట్టిక.*

మలచినటువంటి లేదా చిత్రించినటువంటి ఒక అలంకరణ విశేషం. ఇవి రిబ్బనులాగా పొడుగ్గా, పీలగా ఉంటుంది. ఒక్కొక్కప్పుడు దీనిపై ఒక వ్రాత కూడా ఉండటం చూస్తాం.

banding wheel : *తిరుగుడు బల్ల; తిరుగుడు చక్రం*

గుండ్రంగా తిప్పటానికి అనువుగా ఉండే బల్ల వంటి సాధనం. దీన్ని పింగాణి సామాను పై అలంకరణ చేసేటప్పుడు ఉపయోగిస్తారు. పింగాణి సామాను బల్లపై ఉంచి, రంగులో ముంచిన కుంచెను చేతిలో నిశ్చలంగా పట్టుకొని బల్లను గుండ్రంగా తిప్పుతారు. దీనివల్ల రేఖ గుండ్రంగా [illegible]గా ఏర్పడుతుంది.

banker *పనివాడి బల్ల*

ఎత్తుగా, దృఢంగా, పెద్దదిగా ఉండి, పని చేసుకోటానికి ఉపయోగించే బల్ల. కొన్నిటి పై భాగము తిరగటానికి అనువుగా అమర్చబడి ఉంటుంది. దీనిమీద పాత్రల్లోను, రాతిలోను, శిల్పాల చెక్కడంలో సౌలభ్యం ఎక్కువ.

barbarian art in Europe : *యూరపీయ బర్బర కళ*

యూరపులో, పాషాణ యుగం ఆరంభమైనప్పటి నుంచి దాదాపు క్రీ పూ ఆరవ శతాబ్ది వరకు క్రమగతిలో వర్ధిల్లిన కళకు, ఈ పదాన్ని ఉపయోగిస్తున్నారు. మధ్య యూరపు సంబంధించినంత వరకు ఈ శిలాయుగం సమాప్తమై క్రీ పూ 3000లో మొదలు కాగా, పశ్చిమ యూరపులో క్రీ పూ 2000 దరిదాపులలో [illegible] చారిత్రకుల అభిప్రాయం. [illegible] ఆ కాలపువారికి [illegible] లోహాల ఉపయోగించి వారు [illegible] శిల్పాలు, అలంకార సామగ్రులను మట్టి పాత్రలను నిర్మించారు; గోడలపై మట్టి రంగులతో చిక్కని చిత్రాలను రూపొందించారు. ఈ కళలో మానవ విగ్రహాలకన్నా సంఖ్యాధికతలో జంతు రూపాలు ఎక్కువగా కనపడతాయి. ఆ యుగపు ఉత్తర భాగంలో బ్రాంజి కూడ శిల్పాదులకై ఉపయోగంలోకి వచ్చింది.

barberini faun : *మత్త కిన్నరమూర్తి.*

గాఢ నిద్రావస్థలో పవళిస్తున్నట్లు [illegible] బార్బెరిని [illegible] కిన్నరమూర్తి. ఈ మూర్తి ఇప్పుడు మ్యూనిచ్ నగరంలోని గ్లిప్టోతెక్ మ్యూజియంలో ఉంది. [illegible] ఉద్వేగాన్ని ప్రకటించే దీని శైలి హెలెనిస్టిక కాలానికి సన్నిహితం.

barbizon school : *బార్బిజాన్ వర్గం.*

1830, 1880ల మధ్యకాలంలో ఫ్రాన్సులోని బార్బిజాన్ గ్రామంలో నివసించి, ఆ పరిసరాలలో ప్రకృతి దృశ్యాల చిత్రణను సాగించిన చిత్రకారుల బృందం. నాటి ప్రకృతి నుంచి నేరుగా ప్రకృతి దృశ్యాలను గ్రహించి చిత్రించటం వీళ్ళతోనే మొదలయింది. ఆ కాలం వరకు తక్కిన కళాకారులు స్టూడియోలలోనే, తమ ఊహపై ఆధారపడి

ప్రకృతివృక్ష చిత్రకారులు ప్రకృతిని సూటిగా చిత్రించడంలోనూ, అసహజంగా ప్రతిసృష్టి చేయడంలోనూ ఈ వర్గం అనుభూతివాదులకు మార్గదర్శకమైంది. ఈ వర్గానికి నాయకత్వం వహించినవారు తియోదోర్ రూసో (1812–67); చార్లెస్ ఫ్రాంకాయిస్ డాబినీ (1817–78), కేమిల్లీ కోరో (1796–1875) వీరిలో కడపటివాని ప్రకృతి దృశ్యాలలో, సహజత తక్కువ; వెలుగు మెరవణి ఎక్కువ కావటంవల్ల అవి పైవాటికి విభిన్నంగా ఉంటాయి

bardiglio : *చారల పాలరాయి.*

లేత నీలంగా, లేదా ముదురు బూడిద రంగగా ఉండి నల్లని చారలు అక్కడక్కడ ఉండే పాలరాయి ఇది ఇటలీ దేశంలో లభిస్తుంది

baren : *మర్దనిక.*

కొయ్యదిమ్మెపై నున్న లేఖనపు ముద్రను కాగితముపైకి గ్రహించుటలో వాడబడు ఒక పరికరము నున్నగా, బల్లపరపుగా వర్తులముగనో లేదా అండవృత్తాకారముగనో ఉండు చెక్క ఇది దిమ్మెపై సిరా పూసి, కాగితమును దానిపైన పరచి, దానిపై భాగము మర్దనికతో బాగుగ తట్టగా, కాగితముపై సరియైన ముద్ర లభిస్తుంది తొలుత జపానున ఈ పరికరము వాడుకలోకి వచ్చింది. అపుడు దానిని, బంకపూసిన గట్టి అట్టతో జపానీయులు తయారు చేసేవారు. ఇపుడు కొయ్యతోను, నైలానుతోను తయారైనవి వాడుకలో ఉన్నవి.

barium yellow : *బేరియం పసిమి.*

కాంతినిరోధకమై, వెలతెలపోతూ, పండిన అరటిపండు తొక్కలాగా ఉండే పసిమిరంగు గల వర్ణద్రవ్యం దీని రాసాయనిక నామం బేరియం క్రోమేట్ స్ట్రాన్షియమ్ పసిమి కన్నా, బేరియం పసిమిలో ద్రావణీయత చాలా తక్కువ అందు వల్ల, రంగులో ఈ రెండూ ఒకే తీరుగ ఉన్నా, కళాకారులు వర్ణంగా స్ట్రాన్షియమ్ పసిమికే ఎక్కువ మన్నన ఉంది. దీనికే బ్రిటనులో 'నిమ్మపండుపసిమి' (*lemon yellow*) అనే వ్యవహారం ఉంది

Baroque : *బరోక్ శైలి.*

17వ శతాబ్దంలో యూరపులో అంతటా కళలలోను, వాస్తురీతులలోను వర్ధిల్లిన శైలి కొన్ని ప్రాంతాలలో ఈ శైలి 1750 వరకు ప్రచారంలో ఉండినది ఇది నాటకీయ రమ్యత కలిగిన శక్తివంతమైన శైలి సహజత, అలంకార యుక్తత, వివిధ కళల ప్రభావం ఇందులో మేళవించడంవల్ల ఇది ఒక గొప్ప శైలిగా భాసించింది.

దీని పరిశుద్ధ రూపము గియాన్ లొరెన్జో, బెర్నిని (1598–1680) ఫ్రాన్సిస్కో బోరోమిని (1599–1667)ల రచనలలో కనపడుతుంది వారి రచనలు శిల్ప, వాస్తుకళల మేళవింపుతో కంటికి ఇంపుగా ఉంటాయి ఈ శైలి ఇటలీలోని భిత్తిచిత్రాలలో – అందులోనూ ముఖ్యంగా భవనాలలోని లోకప్పు అలంకరణలో – భవన నిర్మాణ రీతిలో చేరి, రమ్యతను చేకూర్చింది పెట్రో దా కోర్టోనా (1596–1669), గైనాన్ని లాన్‌ఫ్రాన్కో (1582–1647), గార్సినో (1591–1666) ఈ శైలిలో ప్రసిద్ధులు

చిత్రకారులు కరవాగ్గియో (1573–1610)వ ఈ శైలికి ప్రారంభకుడని చెప్ప

వచ్చు. సాంప్రదాయిక ధార్మిక విషయాల చిత్రణలో సైతం అతడు ప్రదర్శించిన వాస్తవికత, వెలుగు నీడలను చూపటంలోని నాటకీయ రమ్యత, తదనంతరకాలపు రూబెన్స్, రెంబ్రాంట్, వెర్మియర్‌లను ఎక్కువగా ప్రభావితులను చేసినవి.వీరిలో రూబెన్స్ చిత్రాలు, క్రైస్తవ మత గాథలకున్ను గ్రీకు పౌరాణిక కథలకున్ను చెందినవి రెంబ్రాంట్, వెర్మియర్, ఫ్రాన్జ్ హాల్స్‌ల చిత్రాలు సమకాలీన జీవితానికి చెందినవి బరోక్ శైలిలో పేరొందిన ఇతర ప్రముఖులు: వాన్ డిక్, వెలాస్క్వెజ్.

baryta water : *బెరైటా జలం*

బేరియం హైడ్రాక్సైడ్ తృప్త ద్రావణము. సున్నపు నీటికి బదులుగా, దీన్ని ప్లాస్టరుపై చల్లుతారు ఇట్లా చల్లటంవల్ల ప్లాస్టరు సంతప్తమై రంగులు వేయటం సులభమవుతుంది.

barytes : *ముగ్గురాయి.*

basalt : *బసాల్టుశిల, అగ్గిరాయి.*

ఇది లావాద్రవంవల్ల ఏర్పడ్డ కఠిన శిల ప్రాచీన ఈజిప్టువాసులు భవనాల నిర్మాణానికి, శిల్పాలను చెక్కటానికి దీనిని ఉపయోగించారు ఇది నలుపు, ముదురు ఆకుపచ్చ, ముదురు గోధుమ రంగుల్లో లభిస్తుంది. ఇది దృఢంగాను, నునుపుగాను ఉండటాన్ని బట్టి పాత్రల నిర్మాణానికి కూడా దీన్ని వాడారు

Basalt ware or Basaltes ware . *—బసాల్ట్ సామగ్రి.*

1768 లో జోసయా వెడ్జివుడ్ అనే అతడు తయారుచేసిన నలుపురంగు పింగాణి సామగ్రి. ఇది సహజమైన బసాల్ట్ శిలతో చేసిన దాని వలె కన్పిస్తుంది దీనిపై నవ్యప్రామాణిక (నియోక్లాసికల్)సంప్రదాయ రీతిలో రూపాలు, తెలుపులో గాని వేరే వర్ణంలో గాని, కనపడతాయి.

base ¹ (column) : *స్తంభవేదిక.*

base ² : *ఉపాధి, ఆధారం.*

1 ఎటువంటి రాసాయనిక చర్యకు లోను గాని, వర్ణరహితమైన పొడి దీనిలో ఏ వర్ణం కలిసినా, ఆ వర్ణం నిలిచి, మార్పుపొందక ఉంటుంది పారదర్శకతను వర్ణాలలో కల్పించటానికి అల్యూమినా హైడ్రేటును, కాంత్యభేద్యత (*opacity*) ను వర్ణాలలో కలిగించటానికి బ్లాంక్ ఫిక్సె అనే పదార్థాన్ని ఉపాధులుగా వాడుతారు.

2. శిల్పంలో కూడా ఈ పదము శిల్పాన్ని నిలపటానికి ఉపయోగించే పీఠానికి వాడుతారు ఇది కేవలము ఆధారంగా ఉండటమే గాక, అనేకాలంకారాలతో, చక్కని ఆకారంలో ఉండి శిల్పసౌందర్యాన్ని ఇనుమడింపచేస్తుంది

bas-relief : *అల్పోల్బణ*

(చూ *Relief*)

bassetaille : *బాసెటెల్లి.*

లోహంపై ఎనామెల్‌ను వేయటానికి ఉపయోగించే ప్రక్రియ. ఈ ప్రక్రియను సాధారణంగా ఆభరణాల తయారీలో ఉపయోగిస్తారు ముందుగా లోహాన్ని అల్పోల్బణంతో చెక్కి, రంగు ఎనామెల్‌ను నింపుతారు. ఒక్కొక్క రంగు పూర్తిగా ఆరి గట్టిపడిన తరవాత ఇంకొక రంగును నింపాల్సి ఉంటుంది. లేకపోతే ఒక రంగుతో ఇంకొక రంగు కలిసిపోతుంది ఈ రంగులు రెండు మూడు పొరలు పట్టిన తరవాత వీటిని వేడి చేస్తారు

basic : *ప్రాతిపదిక.*

basin slant · వాలు పళ్లెం.

basso-rilievo . అలో్ప్పల్బణ (చూ Relief)

bat · మృత్ఫలకం.

పింగాణి వస్తువులను తయారు చేయటంలో ఉపయోగించే ఫలకం తెల్ల సుద్దమట్టితోగాని ప్లాస్టరుతో గాని దీన్ని తయారుచేస్తారు తెల్ల సుద్దమట్టితో చేసినప్పుడు దీన్ని ఆవంలో కాల్చటం మంచిది. ప్లాస్టరుతో చేసినఫల కను, పింగాణీ సామగ్రిలలో అనవసరంగా ఉండే చెమ్మను పీలుస్తుంది

Batesville marble · బేట్స్విల్లీ చలువరాయి.

యు స్టేట్స్ లోని ఆర్కాన్సస్ రాష్ట్రంలో లభించే ఒక విధపు సున్నపురాయి అది ధూసరవర్ణంగా తో లేదా మీగడ రంగుగా తో ఉంటుంది

batik . బతికా అద్దకం.

వస్త్రాలపై జరిపే ఒక తీరు అద్దకపు పని. ఇండోనేసియాలోని పాలవేశి, జావా, మదుర దీవులలో ఇది చాలాకాలంనుంచీ వాడుకలో ఉండి అక్కడనుండి, తక్కిన దేశాలకుకూడా వ్యాపించింది అద్దకము పడవలసిన అవసరం లేని వస్త్రభాగాలపై మైనపు పూతను ముందుగా పట్టించి, ఆ తరువాత వస్త్రాన్ని మొత్తంగా రంగులో ముంచటం దీనిలోని విశిష్ట లక్షణం ఇట్లా మైనాన్ని పట్టించటం - మొదట్లో - కొన్ని వెదురు కలాల సాయంతో సాగేది కాని 17వ శతాబ్దం మొదలుగ 'జంతింగ్' అనబడే రాగి పాత్రను ఒకదానిని దినికోసం వాడుతున్నారు. ఈ పాత్రకు ఉండే నాళికల ద్వారా కరగిన మైనాన్ని గుడ్డపైకి కావలసిన రీతిలో ప్రస రింపజేస్తారు మొదట ఇటువంటి అద్దకానికి ఒకే ఒక రంగు ఉపయోగించేవారు కాని 18వ శతాబ్ది నుంచి బహువర్ణాలను వాడటం మామూలు అయింది.

battle-piece . యుద్ధ చిత్రం.

ప్రాచీన ఈజిప్టులోను, పశ్చిమ ఆసియా లోను చిత్రరచనలో, అంతగా ఎక్కువగా కాకపోయినా, కొంతవరకైన యుద్ధదృశ్యాలను చిత్రించటం ఉండేది. ఆయా రాజులను గురించిన చారిత్రక విషయ కథనానికి గాను చిత్రణనుఉపయోగిస్తూ అప్పటి కళాకారులు-సామంతులు కప్పములివ్వటం, బందీలను హాజరు పరచటం, వేటాడటం మొదలైన చిత్రాలను కొన్ని సమయాలలో చిత్రించారు కాని వాటికి వారు ప్రముఖ స్థానాన్ని కల్పించినవారు కారు. కాని అస్సీరియన్ల కాలంలో, పశ్చిమాసియాలో ఈ యుద్ధచిత్ర రచనకు అనితర ప్రాముఖ్యం వచ్చింది ఇందుకోసం తూలికా వర్ణాలనేకాక, రంగుల విళ్లలనుసైతం ఆనాటి కళాకారులు వినియోగించారు. తరవాత గ్రీకులూ, రోమనులూ కూడా తమతమ విజయగాథల చిత్రణకై ఇటువంటి రచనలు చేపట్టారు.

Bauhaus : బహౌస్ పాఠశాల

జర్మనీదేశంలో 1919-33 మధ్య ప్రవర్తిల్లిన పారిశ్రామిక కళాసంప్రదాయపు పాఠశాల దీన్ని వాస్తు శాస్త్రజ్ఞుడు వాల్టర్ గ్రోపియస్ 1919లో ప్రవర్తింపజేశాడు అతడు స్టాట్ లిచెస్ బహౌస్ (ప్రభుత్వ నిర్మాణ భవనం). అనే పేరుతో వివిధ కళలను, హస్తకళలను సంఘటితం చేశాడు దీని ప్రారంభోద్దేశ ప్రకటనలో "మేము కళాకారులకున్నూ, చేతిపని

వారికిన్నీ మధ్యగల తారతమ్యపు గోడలను తొలగిస్తాం భవిష్యత్తులో వాస్తు, శిల్ప, చిత్రకళల సమన్వయానికి త్రికరణశుద్ధిగా కృషిచేస్తాం స్ఫటిక స్వచ్ఛమైన ఈ నిర్మాణ భవనం భవిష్యత్తులో నూతన విశ్వాసానికి చిహ్నం అవుతుంది దీనిని కోట్లాది పనివారి చేతులతో రూపొందిస్తాం'' అని ఉంది.

జర్మనీ అప్పట్లో యుద్ధరంగంలో పొందిన పరాజయమే ఇటువంటి చైతన్యానికి చరిత్రాత్మక సాంఘికకారణం. విభావనావాదుల వ్యక్తిత్వ ధోరణులకు భిన్నంగా వీరు సుసంఘటిత ధోరణులనూ హేతుబద్ధాలూ, సునిశితాలు అయిన నిర్మాణ పద్ధతులను చేపట్టారు కళలలో ఇమిడి ఉన్న ఏకత్వాన్ని పునరుద్ధరించి ఆధునిక వాస్తుకళను, పారిశ్రామిక నాగరికతావశ్యకతలకు అనుగుణంగా తీర్చి దిద్దడం ఈ సంప్రదాయపు ప్రత్యేకోద్దేశం ఈ సంప్రదాయం వారి అభిప్రాయాల ప్రకారం నిర్మాణ, అలంకార కళలు వేరేవేరేగా ఉండరాదు ఈ సంప్రదాయపు పాఠశాల లలిత కళలు అభివృద్ధి చెందటానికి కారణమై, ఆధునాతన పద్ధతులకున్నూ, అభిప్రాయాలకున్నూ ఆలవాలమైంది ఇక్కడ సంస్కృతికి, కళలకు సంబంధించిన పరిశ్రమ ఎక్కువగా సాగింది.

ఇక్కడ సాగిన విద్యకు గ్రోపియస్‌తో పాటుగా ఫెనిన్‌జర్ (1919-33), పాల్ క్లీ (1920-29), ఓస్‌కార్ ష్లెమ్మర్ (1921-29), కాన్‌డిన్‌స్కీ (1922-32), లాస్‌జ్లో మొహోలీనేగీ (1923-28) మహోపాధ్యాయులుగా పని చేశారు. గుడ్డలపై చిత్రణ, అద్దంపై చిత్రణ, సూత్రపారాలను క్లీ బోధించాడు. ఈ సూత్రాలను, తాను రచించిన పెడగాగికల్ స్కెచ్‌బుక్ అనే గ్రంథంలో పొందుపరచి 1925లో ఆయన ప్రకటించాడు. కాన్‌డిన్‌స్కీ సామాన్య సూత్రాలను బోధించినా, వివిక్త కళారూపాల రచనలో, నిర్మాణ చిత్రణలో ఎక్కువ శ్రద్ధ చూపించాడు బహౌస్‌లో వీటి ప్రభావము ప్రబలంగా ఉన్నప్పటికీ, వీరి అభిప్రాయాలకంటే ఫెనిన్జర్, నాగీల అభిప్రాయాలే ఎక్కువ ఆదరణ పొందాయి. వీరిద్దరూ బహౌస్ సిద్ధాంతాలకు అనుగుణంగా లోహాలతోను, ప్లాస్టిక్‌తోను రూపాలను నిర్మించడంలోను, నాటక, నృత్య ఛాయా చిత్రణ, లిపి లేఖనాదుల్లోను తీవ్ర పరిణామాలకు కారణభూతులైనారు బహౌస్ పాఠశాల సాగినంత కాలం ఫెనిన్జర్, నిర్మాణాత్మక సౌందర్య సూత్రాలను ఆచరణలో పెట్టాడు

1929లో అభివృద్ధి నిరోధకుల ఒత్తిడి వలన బహౌస్ పాఠశాల డెస్సావ్‌కు మారింది. 1933 లో వాట్లర్ దాన్ని మూసివేసాడు. గ్రోపియస్ 1928లో బహౌస్‌ను వదలి పెట్టాడు. ఫెనింజర్ 1937లో అమెరికాలో స్థిర పడ్డాడు అక్కడ వారిద్దరి ప్రభావము సాటి కళాకారులపైన ప్రసరించింది. నాగీ, పై ఇద్దరనీ అమెరికాలో కలుసుకొని బహౌస్ పునరుద్ధరణ యత్నంగా చికాగోలో నవ బహౌస్‌ను స్థాపించాడు. ఈ కళకు సంబంధించిన సింహావలోకన ప్రదర్శనలు 1938న న్యూయార్కులోను, 1950న మ్యూనిచ్‌లోను జరిగాయి.

bayeux tapestry : *బేయో చిత్రాంబకం*

ఆంగ్లోసాగ్జన్ కళా వైభవానికి మేలి లక్ష్యంగా లెక్కకెక్కిన ఒక కళాఖండం. ఇది నిజానికి బుటేదారీ పనితనపు వస్త్రమే


అయినా, చిత్రాంశకంగా పరిగణితమవుతున్నది. ఇది క్రీ. శ. 1066, 1077 మధ్య కాలంలో కేంటర్‌బరీలో వినిర్మితం. దీని పొడవు 230 అడుగులు; వెడల్పు 19అం లు. దీనిలో 79 దృశ్యాలు రూపించటం జరిగింది. నార్మనులు ఇంగ్లండును జయించిన గాధకు సంబంధించినవి ఈ దృశ్యాలు; దీనిలోనే లాటిన్ భాషలో ఒక వివరణ ఉంది.

bead and reel : *పూస కదురు చెక్కడు.*

పూసలూ, మధ్యన కదురు గొట్టాలున్నూ అమరినట్లు సాగించిన చెక్కడు పని లేదా అలంకరణం.

bead molding : *పూస చెక్కడు.*

వర్తులంగానూ దీర్ఘవర్తులంగానూ – దారాన




పూస చెక్కడు (ఎగువన),
పూసకదురు చెక్కడు (దిగువన)

గుచ్చిన పూసలవలె – మలచిన అలంకరణ విశేషం.

beak molding : *వంక చెక్కడు.*

గద్దముక్కు ఆకారంలో వంపుగా ఉండి, పక్కనుంచి చూసినప్పుడు కొనదేలిన విధంగా ఉండే చెక్కడం. సాధారణంగా స్తంభాల పైనా, గోడల చూరులపైనా ఇటువంటి వాటిని చెక్కుతారు.



వంక చెక్కడు

beam-of-light : *కాంతి పుంజం.*

beauty : *సౌందర్యం; అందం.*

Beaux-Arts, Eecole des : *బోఆర్ట్స్; ఎకోల డె.*

పారిస్‌లోని ఒక సుప్రసిద్ధ కళాబోధన శాల.

beeswax : *తేనెమైనం; మధూచ్ఛిష్టం.*

Belgian black : *బెల్జియన్ చంద్రశిల.*

బెల్జియంలో లభించే సాంద్రము, కఠినమూ అయిన ఒక విధపు నల్లని చలవరాయి. తక్కిన నల్లచలవ రాళ్ల కన్నా మలచటానికి ఎక్కువగా ఇది పనికివస్తుంది.

Bengal cutch : *వంగ కాచిక.*

(చూ : *cutch*)

Benin art : *బెనీయ కళారీతి.*

యూరపీయుల దృష్టిని విస్తృతముగా ఆకర్షించిన ప్రప్రథమపు ఒక ఆఫ్రికన్ కళారీతి ప్రస్తుతపు నైగీరియా దేశమందలి ఒక ప్రాచీన నగరమగు 'బెనిన్'లోని ఆరాధన మందిరములను రాజమందిరములను అ

యించి, ఆ కళారీతి కాంస్యమునను, దంతమునను, కొయ్యలోను వర్ధిల్లినది. ఆ ఆరాధన మందిరములలో నరబలియు, పశుబలియు విరివిగ జరిగెడివి వానిని ఆపుటకై 1897లో బ్రిటిష్ ప్రభుత్వము ఒక సైన్యమును పంపగా, అది అచటి ప్రజల తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొని, ఆ పట్టణమును వశపరచుకొనినది. ఆ సమయమున బ్రిటిష్ సైనికులు అచటి కళా సంపదను దోచుకొని యూరపు నందలి వివిధ దేశములలో విక్రయించిరి. ఇప్పుడు అందలి విశేషభాగము బెర్లిన్ మ్యూజియమున కలదు. తక్కినది వైయక్తిక కళాఖండ భాండారములలో చెదరి యున్నది ఇప్పటి నైగీరియా ప్రభుత్వము అందు ఉత్తమములగు వానిని కొన్నింటిని కొనుగోలు చేసి స్వదేశమునకు చేర్చినది

బేనియ కళాఖండము లో కొన్ని అత్యుత్తమ స్థాయికి చెందినవి కలవు. కంచు పోతలో మధూచ్ఛిష్ట విధానముతో నిగ్రోలకు 15వ శతాబ్దికి పూర్వమే పరిచితి కలదనియు దంతమున జిలుగు పనితనములో అచటి శిల్పులు కుశలురనియు అవి తెల్పుచున్నవి

bent gouge, bent chisel : *వంకర ఉలి.*

కొయ్యను చెక్కే ఒక విధమైన ఉలి దీని చివర చెంచాలాగా వంపుగా ఉండడంవల్ల సాధారణపు ఉలికన్నా లోతుగా చెక్కగలదు.

bentonite : *బూడిద మట్టి.*

అగ్నిపర్వతాల బూడిద నుంచి ఏర్పడే అతిమృదువైన మట్టి పింగాణిమట్టి యొక్క మెత్తదనాన్ని పెంచటానికి దీన్ని వాడుతారు. సుద్దమట్టి కన్నా ఇది నాలుగురెట్లు మృదువైంది. వర్ణద్రవ్యాల తయారీకికూడా దీన్ని వాడవచ్చు.

benzol black : *బెంజోల్ నల్లరంగు.*

కర్బనపు నలుపు వర్ణాలలో నీలివర్ణం కలిసిన అతిగాఢమైన నలుపు రంగు.

Berlin blue *బెర్లిన్ నీలం.*

ప్రషియన్ నీలానికి ఇంకో పేరు

bianco sangiovanni : సెన్నినీ తెలుపు

కాల్షియమ్ హైడ్రాక్సైడును కాల్షియమ్ కార్బొనేట్‌తో కలిపినప్పుడు ఏర్పడే తెలుపు రంగు దీన్ని ఇప్పుడు కూడా భిత్తిచిత్రాలకు వాడుతున్నారు సున్నపు గళ్లను చిన్నముక్కలుగా చేసి, మబ్బుపడని చోట, గాలిమాత్రం తగిలేట్టు కొన్నినెలలు ఉంచితే, ఇది తయారవుతుంది ఈ రంగును ప్రవర్తిల్ల జేసినవాడు సెన్నినో సెన్నిని అనే ఇటలీ వాసి.

Bible paper : *బైబిల్ కాగితం.*

ఇండియా కాగితానికే మరొక పేరు.

Biblia pauperum : *వివరిత బైబిల్;*

బిబ్లియా పాపరమ్.

మధ్యయుగమునందు క్రైస్తవ మత ప్రతీకల వివరణకై రూపొందింపబడిన, తొట్టతొలుత ప్రామాణిక గ్రంథము. క్రీస్తుయొక్క జీవితమునందలి ముఖ్యవిశేషములు ఓల్డ్ టెస్టమెంట్‌లోనే ముందుగ సూచితములైనవనుట ఇందు చిత్రసహితముగ విశదీకరింపబడినది. దక్షిణ జర్మనీలో 13వ శతాబ్ది ఉత్తరార్ధమున రూపొందింపబడిన ఈ గ్రంథము కొయ్య దిమ్మల (బ్లాక్) పద్ధతిలో ముద్రితము. ఇందు 40 ఖండములు కలవు. ఒక్కొక్క ఖండమున దానికి ఇరువైపుల రెండు చిన్న చిత్రములును, అందులకు సంబంధించి ఓల్డ్ టెస్టె

మెంట్‌లో కనసగు భవిష్యత్ కథనములను తెలియజేసే నాలుగు ఉల్లేఖనములును కన నగును. తరువాతి కాలమున ఉత్తరమధ్య యుగమున ఇందలి చిత్రముల అనుకరణ విరివిగ శిల్పము లందును, చిత్రాంకకము లందును, విలిప్త కాచములందును, సారణిక చిత్రములందును కొనసాగినది

bibelot : *చిత్ర మండనం.*

bice : *బైస్.*

జర్మనీలోని బ్రెమన్‌లో తయారై వచ్చే నీలం, ఆకుపచ్చ రంగులకు బ్రెమెన్ నీలం, బ్రెమెన్ ఆకుపచ్చ అను పేర్లు ఉండేవి వాటినే కాలక్రమమేణా నీలంబైస్, ఆకుపచ్చ బైస్ అని వ్యవహరించటం పరిపాటి అయింది ఆకుపచ్చ బైస్‌ను ఇప్పటికిన్నీ నీటివర్ణంగా వాడుతున్నారు

Biedermeier : *బీదర్‌మీర్.*

1820న మొదలై ఆ శతాబ్దపు ఏభైలలో కూడా కొనసాగిన జర్మన్ కళారీతికిన్నీ, గృహోపకరణ రూపకల్పనారీతికిన్నీ వ్యంగ్య రీతిలో వాడుకకు వచ్చిన ఒక నామం ఫ్రెంచి సామ్రాజ్యపు కళాశైలిని ఊహాశూన్యంగా అనుకరించి, ఉద్దేశపూర్వకంగా క్లుప్తీకరించ టంవల్ల ఆ కళారీతులు హాస్య పాత్రాలైనవి. ఈ రీతులలో గ్రామీణుల జీవితాన్ని తెలిపే దృశ్యాలు ముఖ్యంగా కానవస్తాయి దూసెల్ డార్ఫ్ పారశాల ఈ కళారీతులకు కేంద్రంగా ప్రవర్తిల్లింది.

billowy : *ఊర్మిమయ.*

billowing : *తరంగిత.*

binder : *బంధకం; సంలగ్నకం*

వర్ణద్రవ్యంలో ఉండే జిగురుగల పదార్థం దీనివల్ల వర్ణద్రవ్య కణాలు ఒకదానితో ఇంకొ కటి చక్కగా కలిసి, చిత్రంలో గట్టిగా అతు క్కొంటాయి పొడిరంగులలోను (సుద్ద రంగు లలోను), సిరాలలోను, పింగాణీ సామానులు మెరుపు పెట్టటంలోను వాడే బంకకూ ఈ పేరు ఉపయోగిస్తారు

Biomorphic form : *జీవవికృతి.*

జంతు వృక్ష ఆకారాలను సూచించే వివిక్త కళారూపం. ప్రఖ్యాత శిల్పి, చిత్రకారుడూ అయిన హాన్స్ ఆర్ప్ (1887–1966) ఇటు వంటి రూపాలను చాలా సృష్టించాడు

birch : *భూర్జదారువు.*

వృక్ష ప్రపంచంలో బెతూలా కుటుంబానికి చెందిన చెట్లలో దేనినుంచి అయినా లభించే కఠిన దారువుకు ఉపయోగించే సామాన్య నామం. ఇది గట్టిగా ఉండి, మన్నిక కలిగి చౌకగ లభిస్తుంది. దీని నుంచి తయారయ్యే పొర చెక్కలు *(plywood boards)* చిత్ర రచనకు ఫలకాలుగా ఉపయోగపడతాయి.

birds eye : *కన్నుసుడి.*

కొయ్యలోనూ, రాతిలోనూ ప్రకృతి సహ జంగా వచ్చే సుడులవంటి గీతలు.

bird's-eye view : *విహంగ దృష్టిగతి; విహంగ సమీక్ష.*

చిత్రించాలనుకున్న దానినంతటినీ, ఆకా శం ఎగువ నుంచి సమగ్రంగ చూసినప్పుడు కనపడే రీతిలో చిత్రించిన దృశ్యం ఇటు వంటి చిత్రాలలో భూమ్యాకాశాలను కలిపే రేఖ చిత్రపు పైభాగంలో గాని, చిత్రాన్ని దాటి

గాని - ఉంటుంది ఇటువంటి చిత్రరచనను విశాల దృశ్యాలు, చారిత్రక చిత్రాలు, యుద్ధ చిత్రాలు విసరంగా చూపేటప్పుడు ఉప యోగిస్తారు

biscuit : *ముడి పింగాణి.*

కాల్చి ఇంకా మెరుగుపెట్టని పింగాణి పాత్ర దీన్నే బిస్కి అని కూడా అంటారు.

biscuit mold : *పింగాణి మూస.*

పింగాణి పాత్రలు తయారు చేయటంలో వాడే మూస దీన్ని తక్కువ వేడిగల ఆవంలో కాల్చి, అంతగా మెరుగు పెట్టకుండా ఉన్నందు వల్ల మళ్ళీ మళ్ళీ వాడటానికి ఉపయోగపడుతుంది.

bishop's half length : *బిషప్ అర నిలువు.*

(చూ canvas Sizes, portrait)

bishop's length : *బిషప్ నిండు నిలువు*

(చూ canvas sizes, portrait)

bishop's whole length : *బిషప్ నిలువు.*

(చూ : canvas sizes, portrait)

bismuth white : *బిస్మత్ తెలుపు.*

19వ శతాబ్ది మొదటి దశాబ్దాలలో, తెల్ల సీసానికి బదులుగా విరివిగా వాడుకలో ఉన్నటువంటి ఒక విధపు తెలుపురంగు. తెల్లసీసమంతగా ఇది విషమయం కానందు వల్ల ఆనాడు దీనికి వ్యాప్తి లభించింది కాని నాగశ్వేతపు ఉత్పత్తి కాలక్రమంలో విరివిగా సాధ్యమైనందువల్ల బిస్మత్ తెలుపు వాడుక అంతరించి, నాగశ్వేతము ఆ స్థానాన్ని ఆక్ర మించింది

bisque : *ముడిబొమ్మ.*

1 (చూ · biscuit)

2 ఈ పదాన్ని మెరుగుపెట్టని పింగాణి బొమ్మకు వాడతారు. ఇటువంటి బొమ్మలు చాలా నాజూకుగా ఉంటాయి.

bisque fire : *తొలి ఆవం.*

పింగాణి వస్తువులను మొట్ట మొదటిసారిగా కాల్చటం. తరవాత మెరుగురావటానికోసం వాటిని ఎక్కువ ఉష్ణంలో కాలుస్తారు

bistre : *తారు గోధుమరంగు.*

ఘూర్జజాతికి చెందిన బీచి కర్రను కాల్చగా వచ్చిన తారువంటి నల్లటి మసి నుంచి తయా రయ్యే గోధుమ రంగు దీనిని 14-19 శతా బ్దాల మధ్య నీటి వర్ణ చిత్రాలలో తరచుగా ఉపయోగించారు ఈ రంగు నీడలో ఉన్న ప్పుడు చాలమన్నిక కలిగి ఉంటుంది, కాని సూర్యరశ్మి తగిలితే త్వరగా వెలిసిపోతుంది. ఏకవర్ణ చిత్రాలలో సెపియాలాగా దీన్నికూడా తరచుగా వాడుకచేసేవారు. దీనివల్ల చక్కని ఛాయాంతరాలను సృష్టించవచ్చు సెపియాతో పోల్చి చూసినప్పుడు ఇందులో ఎక్కువ శీతలత్వం, తక్కువ ఎరుపుదనం కనిపిస్తాయి. సెపియాకూ దీనికీ మధ్యగల భేదము ముడి అంబరు, కాల్చిన అంబరులకు మధ్య ఉండే భేదం వంటిది.

biting : *దంశనం.*

ఆమ్లంలో లోహఫలకాన్ని ఉంచినప్పుడు ఆమ్లం ఆ లోహఫలకాన్ని తినివేయటం ఇటు వంటి ఆమ్లాన్ని తయారుచేయటం, దానిశక్తి, దాని ఉష్ణోగ్రత, దాన్ని లోహఫలకంపై ఉప యోగించే నేర్పు - అనే వాటిపై ఫలకంలో రూపొందే చిత్రం తాలూకు రేఖల ఆకారం, మార్దవం ఆధారపడి ఉంటాయి. ఈ ఆమ్లం

అంతర్వాహినిగా లోహాన్ని తినివేయగలదు అందువల్ల ఫలకంలో రేఖలు సరిగా ఉన్నా, లోపల గుల్ల ఏర్పడే అవకాశం ఉంది. ఇటువంటి క్రియను ఆపటానికి నత్రికామ్లంలో ఫెర్రిక్ ఆమ్లాన్ని కలపటం ఉంది ఆమ్లం ఈ విధంగా కొరికివేయటాన్ని అదుపులో పెట్టటానికి ఆమ్ల స్వభావాన్ని మార్చటం, లోహఫలకాన్ని అవసరమైనంత కాలంవరకే ఆమ్లంలో ఉంచటం ఆవశ్యకం ఫలకాన్ని అప్పుడప్పుడు ఎత్తిచూస్తూ, రేఖ కావలసిన రీతిలో ఉన్న చోట ఆమ్ల ప్రయోగాన్ని ఆపి, లేకపోతే మళ్ళీ కావలసినంత వరకు ఆమ్ల ప్రయోగాన్ని జరుపుతూ ఉండాలి.

bitumen : *శైల నిర్యాసం.*

తారు, డాంబరు వర్గానికి సామాన్య నామం దీనినుంచి ఆస్ఫాల్టమ్ అనేదాన్ని తైల పర్ణానికిగాను ప్రత్యేకంగా తయారు చేస్తారు

Bizen ware : *బిజెన్ సామగ్రి.*

నిత్యం వాడుకునే జపాన్ పింగాణి సామగ్రి; బిజెన్ రాష్ట్రంలోని ఇంబే అనేచోట 14వ శతాబ్ది నుంచీ తయారవుతున్నది ఇది బూడిద రంగుగా గాని ముదురు గోదుమ రంగుగాని ఉంటుంది. ఒక్కొక్కప్పుడు దీనిలో ఎరుపు వాకగాగాని తేయాకు పచ్చగాగాని చారలు ఏర్పడుతాయి బట్టీలో కాల్చేటప్పుడు ఆకస్మికంగా వచ్చే మార్పులవల్ల ఇటువంటి చారలు ఏర్పడతాయి

black-and-gold marble : *కృష్ణ స్వర్ణ చంద్రశిల.*

ఇది ఇటలీదేశపు చంద్రకాంత శిల. దీనిలో అత్యుత్తమమైంది కారు నలుపుగా ఉండి, దానిపై ఒక క్రమరీతిలో బంగారువాక గీతలు ఉంటాయి తక్కువ నాణ్యతగల శిల ముదురు బూడిద రంగుగా గానీ, ముదురు గోధుమ రంగుగా గానీ ఉండి దానిలో బంగారు చారలు గజిబిజిగా ఉంటాయి. ఈ శిలలలో ఉత్తమమైనదానిని పోర్టోశిల లేదా పోర్టార్ శిల అని కూడా అంటారు స్పెజియా సింధుశాఖలోని పామేరియా ద్వీపంలోను, పోర్టో వెనీరలోను ఈ రాయి తవ్వకం ద్వారా లభిస్తుంది.

black chalk : *నల్ల సుద్ద.*

నల్లగానో, లేదా ధూసరపు నలుపుగానో భూమినుంచి లభించే ఒక విధపు సుద్ద దీనిలో కర్బనం లేదా నూనెరాయి చేరి ఉంటాయి ఇటికలను తయారు చేయటానికి, కొన్ని సందర్భాలలో దీన్ని అరుదుగా వినియోగిస్తారు

black-figured pottey *అసిత మూర్తిక కౌశలం; నల్లబొమ్మల మట్టి సామగ్రి*

ప్రాచీన గ్రీకుల కాలపు మట్టి సామగ్రి. దీనిపై నల్లని రేఖలతో అలంకరణ చిత్రాలను రచించేవారు క్రీ పూ 6వ శతాబ్దిలో ఏతెన్సు



అసిత మూర్తిక కౌశలం
(క్రీ పూ 550)

ప్రాంతంలో ఈ మట్టి సామగ్రి ప్రచారంలో ఉండేది. దీనికంటె ఎక్కువ నేర్పుతో తయారు

చేసిన ఎర్రబొమ్మల మట్టి సామగ్రి దీని స్థానాన్ని తరవాత ఆక్రమించింది.

black iron oxide : *నల్లభస్మం*

సహజ సిద్ధంగా భూమిలో లభించే ఒక వర్ణద్రవ్యం ఇది నల్లని రంగుగల ఇనుప భస్మం. అయస్కాంత ధర్మం దీనిలో వ్యక్తమవుతుంది అంతశ్ఛాయగా గోధుమవాక రంగును ప్రదర్శించే ఈ వర్ణద్రవ్యం వసారహితమై, సులభంగా చెమ్మగిల్లుతుంది. అయినా గరుకుదనం దీనిలో యెక్కువగా ఉండటంవల్ల చిత్రకారులకు ఇది పనికిరాదు

black japan : *నల్ల జాపాన్.*

(చూ : *japan*)

black letter-hand, black letter type

(చూ *Gothic*)

black oil : *కృష్ణ తైలం.*

పట్టినంత తెల్లసీసాన్ని (*white lead*) కలిపి మరగ గాచిన అవిసె నూనె

black oxide of cobalt . *కోబాల్ట్ భస్మం.*

ఇది నల్లని ఇనుపతుప్పును పోలి ఉంటుంది. దీన్ని రంగుగా ఉపయోగించటం లేదు దీన్ని కోబాల్టు నలుపు అనికూడా అంటారు పింగాణీ సామానులను మెరుగు పెట్టటంలో నీలిరంగును తేవడానికి దీన్ని ఉపయోగిస్తారు.

black oxide of manganese : *మాంగనీజ్ నల్ల భస్మం.*

సహజసిద్ధంగా లభించేఒక వర్ణద్రవ్య విశేషం. దీని రాసాయనిక నామం మాంగనీజ్ డయాక్సైడ్. శోషకములను శోషకతైలాలను తయారు చేయటానికి ముడి వస్తువుగా దీన్ని ఉపయోగిస్తారు ప్రాచీనులు దీనిని ఒక వర్ణద్రవ్యంగానే వాడి ఉండటం యథార్థమే అయినా ఈ కాలంలో పూతరంగులలో దీని చూర్ణాన్ని వాడటంలేదు రాసాయనిక రీతిలో కృత్రిమంగా తయారుచేసిన మాంగనీజు నలుపు (*manganese black*) అనేది దీనికి బదులుగా వాడుకలోకి వచ్చింది.

black pigments : *నల్లని వర్ణద్రవ్యాలు.*

ఈ దిగువ పేర్కొన్న నల్లని వర్ణద్రవ్యాలు తైలప్రలేపాలలో వాడదగినవిగా ప్రామాణికంగా పరిగణనను పొందాయి; ఆ విధంగానే గాక సాంకేతిక చిత్రణలోను అక్లిన్న చిత్రణా ప్రక్రియలలోను కూడా వాడదగినవిగ కూడా వాటికి పరిగణన లభించింది. అవి: దీపపు మసి, దంతపు మసి, మార్స్ నలుపు

black watercolour · *సూమీ రంగు.*

చిత్ర రచనకు ఉపయోగించే జపాన్‌దేశపు నలుపు సిరా రంగు దీన్ని చిత్ర రచనకు ఉపయోగిస్తారు. సూమీ అనేది దీని జపానీయ నామం

bladder : *వర్ణ భస్త్రి, రంగుల తిత్తి.*

తైల వర్ణాలను కలిపి నిలవచేసి ఉంచే సంచి దీన్ని తోలుతో తయారు చేసేవారు ముద్దగా కలిపిన రంగును ఆ సంచిలో వేసి, మూతిని గట్టిగా బిగిస్తారు క్రింది భాగంలో సన్నని బెజ్జంవేసి, సంచిని గట్టిగా వత్తినపుడు కావలసినంతగా రంగు ఇవతలకు వచ్చేది రంగు అవసరం లేనప్పుడు ఆ బెజ్జానికి సరిపడే బిరడాను పెట్టేవారు ఇది క్రీ.శ.1650 ప్రాంతం నుంచి, ఉపయోగంలోకి వచ్చింది. అంతకు పూర్వం, ఎప్పుడు కావాలంటే అప్పుడు మాత్రమే రంగులను నూరుకొని ఉపయోగించేవారు. 18వ శతాబ్దిలో బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలలోను 19వ శతాబ్దిలో

అమెరికాలోను రంగుల వ్యాపారస్తులు, ఇటువంటి సంచీలను తయారుచేసి, రంగులు, నింపి అమ్మటం ప్రారంభించారు ఈ సంచులలో రంగును కొన్ని నెలలకు మించి నిల్వ ఉంచడం సాధ్యమయ్యేది కాదు 1835లో సిరంజి (పిచికారి) వంటి సాధనం వాడుకలోకి రావటం వల్ల ఈ సంచులు మూలబడ్డాయి కాని 1880లో వత్తుడు గొట్టాలు *(collapsible tubes)* వాడుకలోకి రావటంతో ఆ సంచులతో పాటు సిరంజి కూడా వాడుక లోంచి అంతరించింది.

bladder green : *భస్త్రి హరితం.*

పసరురంగు (*sap green*)కు 19వ శతాబ్దిలో వ్యవహార నామం

blade : *వాదర.*

blanc d' argent · *బ్లాంక్ డి ఆర్జెంట్*

రజత శ్వేతానికి ఫ్రెంచి నామం కళాకారులు వాడే మేలిరకపు తెల్లసీసపు రంగు.

blanc fixe : *వివర్ణోపాధి; శ్వేతోపాధి; స్థిరశ్వేతం.*

బేరియం సల్ఫేటు పైన రసాయనిక చర్య వల్ల రూపొందింప జేసిన ఒక కాంత్యభేద వర్ణద్రవ్యం ఇది ఇతర వర్ణద్రవ్యాల కలయిక వల్ల మార్పు చెందదు. అందువల్ల రంజక(చూ) వర్ణాలలో దీన్ని ఉపాధిగా వాడతారు పారదర్శకం గాని నీటి వర్ణాలలో దీన్ని కలుపుతారు. 1935లో ఫ్రాన్స్ దేశంలో యఫ్. కుల్మాన్ అనే వ్యక్తి దీన్ని కనిపెట్టాడు ముగ్గురాయికన్నా, ఇది చాలా మృదువుగా ఉంటుంది. ఎనామెల్ తెలుపు, శాశ్వతపు తెలుపు అనికూడా దీనికి పేర్లున్నాయి

blanket : *ఉన్ని బొంత.*

ఎచ్చింగ్ ఫలకాన్ని ముద్రించేటప్పుడు యంత్రపు రోలరుకూ, ముద్రించే కాగితానికీ మధ్య ఉంచే ఉన్నితో చేసిన బొంత. దీని వల్ల కాగితానికిన్నీ ఫలకానికిన్నీ మధ్య కలిగే వత్తిడి సమానంగా ఉంటుంది. కాగితపు అంచులు చిరిగి పోకుండా ఇది తోడ్పడుతుంది.

Blaue Reiter, der: *'నీలాశ్వీక' ఉద్యమం.*

జర్మనీ దేశంలో జన్మించిన ఒక విధపు సౌరాంశ ప్రకటనా వాదోద్యమం (వివిక్త విభావనా వాదోద్యమం). కాండిన్స్కీ రచించిన 'నీలాశ్వికుడు' అనే చిత్రం వల్ల ఈ ఉద్యమానికి ఈ పేరు వచ్చింది. ఈ శతాబ్ది ఆరంభంలో కళోద్యమాలకు, పుట్టిల్లుగా ఉన్న మ్యూనిచ్‌లో 1911న ఈ ఉద్యమం, పై చిత్రంతో ప్రారంభమైంది ఫ్రాంజ్ మార్క్, పాల్ క్లీ, అగస్ట్ మేకే ఈ ఉద్యమంలో సుప్రసిదులు ఆ కాలపు పురోగామి ఉద్యమం ఇదే అని చెప్పవచ్చు. బ్రూకీ ఉద్యమంతో కలిసి, ఇది నవ్యకళపై చాల ప్రభావాన్ని నెరిపింది ఈ ఉద్యమ కర్తల చిత్రాల ప్రథమ ప్రదర్శన 1911, డిసెంబరు 18న 43 చిత్రాలతో ప్రారంభమైనది. దీనిలో రూసో, డెలానే, ఎప్స్టీన్, కప్లోర్, మేకే, గ్లోచీ, స్కోనబెర్గ్, డేవిడ్, బర్లజుక్, సియిస్లే, మ్యూన్టర్, కాన్డిన్స్కీ, మార్క్, కాంపెండ్ నాక్ల చిత్రాలు ఉండినవి మూడు నెలల తరవాత వీరి రెండో ప్రదర్శనంలో రేఖా చిత్రాలు, ఎచ్చింగ్స్ మాత్రమే ప్రదర్శిత మైనాయి దీనిలో బ్రూకే వర్గం కూడా పాల్గొన్నది. చాలా మంది ప్రథమ శ్రేణి ఫ్రెంచి కళా

కారులు కూడ పాల్గొన్నారు. ప్రథమ ప్రపంచ యుద్ధంతో ఈ ఉద్యమం అంత మైనది మేకే 1914లోను, ఫ్రాంజ్ మార్క్ 1916లోను చనిపోయారు. క్లీ, కాన్ డిన్ స్కీ బహౌస్ పాఠశాలలో మహోపాధ్యా యులుగ చేరారు 1949లో ఈ ఉద్యమపు పునరాలోకన ప్రదర్శనం మ్యూనిచ్‌లో జరి గింది.

Blaue vier : *నీల చతుష్టయం.*

ప్రత్యేక వ్యక్తిత్వాలను ప్రస్ఫుటం చేసిన నల్గురు ప్రసిద్ధ చిత్రకారులకు సమష్టినామం ఇంగ్లీషులో వీళ్ళను బ్లూ ఫోర్ అంటారు. వీరు: కాండిన్ స్కీ, క్లీ, ఫెనిన్‌జెర్, జాలెన్‌స్కీ. 1922లో జర్మనీ, అమెరికాలలోను మరియు 1924లో మెక్సికోలోను తమ చిత్ర ప్రదర్శన లను వారు నిర్వహించారు.

bleaching : *వివర్ణీకరణం.*

bleach : *వివర్ణం చేయటం.*

bleaching powder : *చాకలి చవుడు.*

bleed : *వర్ణ ప్రసారం.*

1. తైలవర్ణాలలో ఒక ముదురు రంగు ఇంకొక లేత రంగుపైకి పాకటం. ఇటువంటి దోషాలున్న కొన్ని కృత్రిమ రంగులను చిత్ర రచనలో ఉపయోగించరు. ఇట్లా పాకే రంగు ప్రక్కన తెలుపు రంగు వేస్తే, కొంతకాలానికి తెలుపు రంగుకు ప్రాకెడు రంగు ఛాయలు ఏర్పడతాయి. కాలక్రమంలో ఈ మార్పు ఇంకా ఎక్కువవుతుంది.

2. చేతి ముద్రణలో, చిత్రానికి చుట్టూ తెల్లగా కాళీ ఉంచక, అంచుల వరకు ముద్రించటం.

blender : *గుండ్రని కుంచె; స్థూల తూలిక.*

మొనతో ఉండకుండా, పరుచుకొని ఉండే కుంచె చిత్రాలలో రంగులను ఒకదానిపై ఇంకొకటి కలవటానికి ఇది బాగా పనికివస్తుంది. దీన్ని చెమ్మలేకుండా పొడిగానే వాడతారు. వ్యజన తూలిక (*fan brush*)లు కూడా ఈ తరగతివే బేడ్జర్ అని వ్యవహరించ బడుతూ నేల బొరియలలో వసించే ఒక జంతు విశేషపు వెండ్రుకలతో స్థూల తూలికను తయారు చేస్తారు.

blending : *మేళనం.*

చిత్రంలో రెండు వర్ణాలను క్రమంగ మేళ వించటం. తైలవర్ణాలు పొడి రంగులూ ఈ విధంగా మేళవించటానికి సాధ్యమవుతుంది. జిగురురంగులను, గహనవర్ణాలను(*gouache*) మీగడ వర్ణాలను ఈ విధంగా మేళవించే వీలు లేదు క్షాళన వర్ణాల నీటి రంగులలో, ఒక దానిలోకి వేరొక దానిని పాకించటం ఇటు వంటిదే. తైలవర్ణాలలోను, పొడిరంగులలోను, కుంచె నడక, గీతలు, స్పష్టంగా కనపడినను ఆ వర్ణాలు అంచులలో క్రమంగా కలిసి పోతాయి కళా విద్యార్థులకు, కుంచె నడిపే రీతి స్పష్టంగా కనపడేందుకు శిక్షణ ఇస్తారు. అతిమాత్ర స్థాయిలో ఈ వర్ణ మేళనం జరిగి నట్లైతే రూపాలు దుర్బలంగా, వర్ణాలు తేజో విహీనంగా తయారు కావచ్చు. అయినా తైల వర్ణ చిత్రరచన ప్రారంభమైనప్పటి నుంచి, మేళనానికి ప్రాముఖ్యం ఉన్నది. తడిచక్కగా ఆర నటువంటి రెండు వర్ణాలపై కుంచెను రుద్ది మేళనాన్ని సాధించవచ్చు. స్థూలతూలిక దీనికి బాగా పనికివస్తుంది పొడి రంగు లను వ్రేలితో మేళనం చేయటమే సులభం. కొంచెము గట్టిగా చుట్టిన కాగితపు చుట్టను

కూడా ఇందుకు వాడవచ్చు కాంత్యభేద్యపు సీటీ వర్ణాల విషయంలో కుంచెను అడ్డంగాను, నిలువుగాను నడపి క్రమరీతిలో మేళనాన్ని సాధించవచ్చు. ముద్రణలో ఇటువంటి మేళనం లభించటానికి, ఒక అద్దంపై కావలసిన రంగులను ప్రక్క ప్రక్కన వేసి, ఒక దానితో ఇంకొకటి కొంచెంగా రుద్ది ముద్రించవచ్చు.

blind printing : *నతోన్నత ముద్రణ.*

అచ్చుసిరాలను వాడక, కేవలము ఫలకాన్నే ముద్రణ యంత్రపై ఉంచి అచ్చొత్తటం దీని వల్ల రూపాలు కాగితంపై ఉబ్బెత్తుగా వస్తాయి. ఈ ప్రక్రియ తొలుత జపానులో ప్రచారంలోకి వచ్చింది. ఆధునిక కళాకారులు తెలుపు-పై-తెలుపు (*white-on-white*) ఆకారాలు రావటానికి ఈ ప్రక్రియను వాడుతున్నారు. సిరా పోయని ఫలకంపై, పలచని కాగితాన్ని తడిపి వేసి దానిపై ముద్రించ వలసిన కాగితాన్ని ఉంచి, ఎచ్చింగు యంత్రంలో నడపితే ఇటువంటి చిత్రాల్లు తయారవుతాయి.

blister : *స్ఫోటం; బొబ్బ*

తైలవర్ణ చిత్రంలో కొన్ని సమయాలలో ఏర్పడే బొబ్బ. ఇది రెండు వర్ణపు పొరల మధ్యగానీ, శాటికకు రంగుపొరకు మధ్యగానీ ఏర్పడవచ్చు. వాతావరణంలోని వేడివల్ల చెమ్మ వల్ల ఇది ఏర్పడుతుంది. శాటిక వెనక భాగం నుంచి నీరు చొరబడటం వల్ల గూడా ఇటువంటి బొబ్బ రావచ్చు. ఇటువంటి బొబ్బలు చిటికినపుడు అక్కడి రంగు పూర్తిగా రాలిపోతుంది ఇటువంటి బొబ్బలున్న చిత్రాన్ని చక్కపరచటానికి, బొబ్బలను జాగ్రత్తగా ఒత్తి అణచివేయాలి.


blister glaze : *బొబ్బమెరుగు; స్ఫోటద్యుతి.*

పింగాణి పాత్రకు అలంకరణార్థం కల్పించే ఒక విధమైన మెరుగు, ఆధునిక పింగాణి సామగ్రులలో కూడా దీనిని అవలంభిస్తున్నారు. సాధారణపు మెరుగుకు ఉపయోగించే ద్రవ్యాలతోపాటు, వేడి తగిలినంతనే వాయురూపం పొంది బరకగా ఉండే ద్రవ్యాలను వాడినపుడు ఇటువంటి బొబ్బమెరుగు వస్తుంది కాల్షియమ్ లేదా మెగ్నీషియం కార్బొనేట్లు, కాల్షియమ్ సల్ఫేటు, మెంగనీజ్ డయాక్సైడులు ఇందుకు వాడవచ్చు. యాదృచ్ఛికంగా కలిగే బొబ్బలను ఉమ్మిబొబ్బ (*spit-out*)లు అంటారు.

block : *దారుకం; దిమ్మె; బ్లాకు.*

block book : *దారుక పుస్తకం.*

దారు తక్షప్రక్రియ (చెక్కపై రూపాలను



దారుకపుస్తకం

అక్షరాలు చెక్కే పద్ధతి) సాయంద్వారా ముద్రించిన పుస్తకం ఇటువంటి పుస్తకాలకు ఒక్కొక్క పుటకు ఒక్కొక్క బ్లాకు (ముద్ర) వని యుక్తమవుతుంది. అచ్చు యంత్రాలు తయారు కావడానికి పూర్వం, చేతివ్రాత పద్ధతిలోనే గాక, ఈ పద్ధతిలో కూడా పుస్తకాలను, కావలసినన్ని ప్రతులలో, తయారు చేసేవారు 15వ శతాబ్దిలో యూరపులో ఉత్తరప్రాంతంలో ఈ పద్ధతిలో ప్రార్థన గ్రంథాలు తయారు చేసేవారు.

block-out : *మరుగు పరచు (వు).*

block-out stencil method : *విధాన పద్ధతి; సంవృత తైజన విధానం.*

సిల్కు తెరలపై ముద్రణ జరిపే ప్రక్రియలో, ముద్రించ నవసరంలేని భాగాలకు, నీటితో కలిపిన వజ్రాన్ని (ఒక విధపు జిగురును) పూయటం. అందువల్ల తక్కిన ప్రాంతంలో మాత్రమే రంగు చక్కగా పడుతుంది. ఇటువంటి సులభ ప్రక్రియ వల్ల జిలుగులతో ఉన్న రూపాలను ముద్రించటం సాధ్యపడదు; నీటి రంగులను వాడటం కూడా ఈ పద్ధతిలో సాధ్యం కాదు. వజ్రానికి బదులుగా లక్కను వాడటం ఉంది దీన్నే వజ్ర లేప ఛాదన పద్ధతి (*glue-cutout method*) అనీ అంటారు.

block print : *దారుక ముద్రణ.*

1. చెక్క మీద ముద్రణకు అనువుగా రూపాలను చెక్కి ముద్రించటం

(చూ : *block book*)

2. ఈ రీతిలో అద్దకం వేసిన గుడ్డ.

block scraper : *చెక్కుడు రంపం.*

ప్లాస్టరు శిల్పాలలో అవసరంలేని ప్లాస్టరును చెక్కి వేయటానికి ఉపయోగించే సాధనం. దీని ఒకవైపు రంపంలాగా ఉంటుంది

blond painting : *శ్యావ చిత్రణం.*

లేత వర్ణాలతో చిత్రించటం బోటిసెల్లి రచించిన చిత్రాలు ఇటువంటివే వీనికి వ్యతిరేకాలైన వాటికి లక్ష్యాలుగా రెంబ్రాంట్ రచించిన చిత్రాలను ఉదాహరించవచ్చు.

bloom : *మసక.*

చిత్రాలపై మంచులాగా, లేదా బూజులాగా, ఉపరితలం మీద కలిగే తెలుపు రంగు ఇది తుడిచినా పోదు. వార్నీషులో స్వతస్సిద్ధంగా ఉండే లోపం వల్లగాని, ఆ వార్నిషులో చేరు కొన్న చెమ్మవల్లగాని ఇది ఏర్పడుతుంది.

blot drawing : *లాంచనాలేఖనం; మచ్చల చిత్రం.*

అలెగ్జాండర్ కోజన్స్ అనే అతను 1786 లో వెలయించిన ఒక విధపు చిత్రకళా ప్రక్రియ ఒక కాగితంపై కాకతాళీయంగా ఏర్పడే ఒక మచ్చ, లేదా రంగు బుడగను ఆధారంగా గ్రహించి ఊహాజన్యమైన ప్రకృతి దృశ్యాన్ని చిత్రించడం ఇందులో జరుగుతుంది లియోనార్డో డా వించి దీన్ని తొలుత భావించి ఉన్నాడని అతని రచనల వల్ల తెలుస్తున్నది ఇరవయ్యో శతాబ్దిలో అధివాస్తవికతావాదులు కూడా, అంతశ్చేతన జన్యమైన ఊహా కల్పనను రేకెత్తించటానికి ఈ ప్రక్రియను ఉపయోగించారు

blown oil : *ఇగురు నూనె.*

మూత లేని పాత్రలో, చిక్కనై, తెల్లగా, తేనెలాగా కన్పించే వరకూ మరగ కాచిన అవిసెనూనె. ఈ విధంగా కాచేటప్పుడు గాలిని దీనిలో ప్రవేశపెడతారు. ఈ నూనెను వాడిన చిత్రంలో రంగు త్వరగా మారిపోతుంది.

blue ashes *నీల భసితం.*

ప్రెమెన్ నీలిమకు గల చాలా పర్యాయ నామాలలో ఇది ఒకటి.

blue black : *గజదంత కృష్ణవర్ణం.*

ఏనుగుదంతం వల్ల ఈ రంగును తయారు చేస్తారు.

blue four : *నీల చతుష్టయం*

నలుగురు ప్రముఖ చిత్రకారులు - క్లీ, కాండిన్ స్కీ, ఫీనిన్‌జెర్, జాలెన్‌స్కీలు - తమ చిత్రాలతో, యూరపు అమెరికాలలో సమిష్టిగ ప్రదర్శనలను జరిపినప్పుడు తమ నలుగురికీ ఉమ్మడిగ వాడుకొన్న పదబంధం.

blue frit : *నీల కాచిక.*

ఈజిప్టు నీలిమకు పర్యాయ నామం.

blue lake : *నీల రంజకం*

ప్రసియా నీలిమను జడమిశ్రితం చేయగా లభించే ఒక వర్ణద్రవ్యం

blue malachite *నీలి మైలతుత్తం.*

అంబర నీలిమకు పర్యాయ నామం; పేరుతో మైలతుత్తము అనే పదం కలిసి ఉన్నా, దినికి దానితో సంబంధం లేదు.

blue pigments : *నీల వర్ణద్రవ్యాలు.*

వాటి అంతశ్ఛవులను అనుసరించి - లోహితపు వాక మొదలుగా ఆకుపసిమి వాక వరకు - ఈ దిగువ పేర్కొన్న నీల వర్ణద్రవ్యాలను తైల వర్ణాలకు తగ్గట్లు ప్రామాణికంగా నిర్ణయించటం జరిగినది. (సారణిక, అక్లిన్న ప్రక్రియలలో కూడా వీటిని వాడవచ్చు). అవి: అతి సాగరిక నీలిమ, మధుధాతు నీలిమ, గగన నీలిమ, మాంగనీజు నీలిమ, తాలస్థానిక నీలిమ.

blue print : *తుది విన్యాసం.*

Blue rose : *బ్లూ రోజ్.*

1905 విప్లవానికి ముందు రష్యాలో ఉన్న ఒక చిత్రకారుల సంఘం పతితమవుతున్న ఆనాటి సంఘ వ్యవస్థ నుంచి మనసును మరల్చుకొని ఊరట పొందటానికై తమ చిత్రాలలో విచిత్రపు ఊహాలను, చిహ్నాలను ఆ చిత్రకారులు చొప్పించారు.

blunger : *మిశ్రకం.*

మృత్సరకములను, ద్యుతికములను తయారు చేయటానికై వాడే ఒక యంత్రం. ఈ రకపు యంత్రాలలో మెల్లని మిశ్రకం అనేది శ్రేష్ఠతరం దీని తెడ్డు మెల్లగా చలిస్తుంది. కాబట్టి ముద్దలను ఏకరీతిలో విశీర్ణం చేయగలుగుతుంది. ద్రుత మిశ్రకపు తెడ్డులు అతి శీఘ్రముగ చలించటం వల్ల, మట్టి ముద్దలను దానిలో వాడినప్పుడు, అవి చిన్నచిన్న ముక్కలుగా విరిగి అవతల వచ్చి పడుతాయి. కాబట్టి అటువంటి ద్రుత మిశ్రకాల కన్నా మెల్లని మిశ్రకాలకే ఎక్కువ మన్నన ఉన్నది.

board : *ఆస్తరము; అట్ట; బోర్డు.*

కొన్ని పొరలను అతికిగాని ఒకే పొరతో గాని దీన్ని తయారు చేయవచ్చు. వీనిలో కొన్ని అట్టలపై కాగితాన్ని అతికిస్తారు. చిత్రాలను రచించటానికి ఇది ఉపయోగపడుతుంది

bodied linseed oil : *సాంద్రా ప్రితసీ తైలం.*

ఎండలో ఉంచి చిక్కబరచిన అవిసె నూనె.

body : *సంఘాతం.*

తైలాలలోను, వార్నిషులలోను శీనతను తెలియజేసే సామాన్య పదం. పై పూతకు

వాడబడే ఒక ద్రవ్యపు నిబిడతకు లేదా శీన తకు, ఆ ద్రవ్యపు భారం లేదా విశిష్ట గురుత్వంతో ఒక విధపు పర్యాప్త సంబంధం ఉంటుంది. ఎక్కువ శీనత కలిగిన ఒక వార్నిషు, లేదా తైలము, అసాధారణ రీతిలో చాలా తగ్గు స్థాయిలోని విశిష్ట గురుత్వంకలిగి ఉన్నప్పుడు ఆ తైలాన్ని లేదా వార్నిషును అలీక సంఘాతం (*false body*) కలదాని నిగా పేర్కొంటారు.

body colour : *సంఘాత వర్ణం.*

చిక్కగా కాంత్యభేద్యంగా ఉండే వర్ణాల రచనకు సామాన్య నామం. పారదర్శక వర్ణానికి ఇది విభిన్నం. ఉదా: పొడి రంగులు, తైల వర్ణాలు, గహన వర్ణాలు, జిగురు వర్ణాలతో తయారు చేసిన చిత్రాలు, నీటి రంగులతో తయారు చేసిన చిత్రాల కంటే భిన్నంగా ఉంటాయి. ఈ రకమైన కాంత్యభేది వర్ణాల రచనను స్తోమ స్థాయి (*mass-tone*) అని కూడా వ్యవహరిస్తారు.

body stain : *విలిప్త వర్ణం.*

పింగాణి పాత్రను తయారు చేయటానికి వినియోగించే మట్టిలో కలిపే రంగు పింగాణి పాత్రలలో మెరుగుపై వేసే రంగు కన్నా ఇది భిన్నం. రంగు సిమెంట్లకు కూడా ఈ పదాన్ని వాడతారు.

Bohemian school : *బొహీమియా సంప్రదాయం.*

క్రీ శ 14వ శతాబ్ది ఉత్తరార్ధంలో బొహీమియాలో వర్ధిల్లిన ఒక కళాసంప్రదాయం. జర్మనీలోని బొహీమియాకు, వారసత్వరీత్యా పాలకుడై, తరవాత చక్రవర్తి పదవిని ఆర్జించిన చార్లెస్, ప్రేగ్ నగరంలో తన నివాసాన్ని ఏర్పరచుకొని, కళలను పోషించి ఎన్నో ప్రాంతాలనుంచి, కళాకారులను అక్కడకు ఆకర్షించాడు. అటువంటి వివిధ ప్రాంతీయుల కృషి వల్ల రూపొందిందే బొహీమియా కళ ఇది ఒక ప్రత్యేక సంప్రదాయం అనటం అపార్థజనకం ఇందు వివిధ కళాశైలులు స్థానం కల్పించుకొన్నవి. అయినా ఈ మిశ్రమ శైలియే 'బొహీమియా సంప్రదాయం' అని రూఢత చెందింది.

ఈ సంప్రదాయపు కళాఖండాలు, తరవాతి కాలపు అరాజక పరిస్థితులలో చాలా వరకు అంతరించాయి కొన్ని ఫలక చిత్రాలున్నా, సద్యఃస్కషులును మాత్రమే మిగిలి ఉన్నాయి. కాని వాటిలో చాలామంచి రచయితల పేరులు తెలియరావు పేర్కొనదగిన వానిలో ఇటాలియన్ శైలీ, ఫ్రెంచి ప్రభావమూ గణనీయంగా కనపడుతున్నాయి ఆ సంప్రదాయం మనిన కాలంలో తక్కిన చిత్రకళా ప్రక్రియలతో పాటుగా గ్రంథ చిత్రణం కూడా బాగా రాణించింది 15వ శతాబ్దికి, ఈ సంప్రదాయము నామావశిష్టమైంది

boiled oil . *క్వాథిత తైలం; ఉడుకునూనె*

త్వరితంగా ఆరిపోవటానికి ఉపయోగించే ద్రవపదార్థాన్ని కలిపి కాచిన అవిసెనూనె దీన్ని గృహోపకరణాలపైనా, తలుపులపైనా వేయవచ్చు. కాని చిత్రకారులకు ఇది పనికిరాదు. దీనిలో కలిపిన రంగులు తేజోవంతాలుగా ఉండవు.

boite : *చిత్రకోశం.*

చిత్రకారుడు తన చిత్రాల నమూనాలను భద్రపరచే ఆల్బము వంటిది.

bold face (printing type) : *స్పష్టముఖి (ముద్రార్థక)*

bole : *జేగురు మట్టి.*

Bolognese school : *బోలోనా సంప్రదాయం*

మధ్య యుగాలలో ప్రసిద్ధ విశ్వ విద్యాలయానికి నెలవుగా రాణించిన ఫ్రాన్సు నందలి బోలోనా నగరాన్ని కేంద్రంగా గ్రహించి వర్ధిల్లిన ఒక కళా సంప్రదాయం దీనిలోని వాస్తువికసనం, అక్కడ ఈ నాటికీ నిలిచి ఉన్న చర్చీలలో కనపడుతున్నది ఆ చర్చీల లోని ఉల్బణ శిల్పాలు ఆ సంప్రదాయపు శిల్పాల పరిణతికి లక్ష్యాలు కొన్ని సద్యస్కములను అక్కడక్కడ కనపడుతున్నాయి విశ్వ విద్యాలయాన్ని ఆశ్రయించి గ్రంథ చిత్రణ కూడా విరివిగా ఆ కాలంలో సాగింది. 16వ శతాబ్ది నుంచి ఈ సంప్రదాయంపై ఇటలీ కళాకారుల ప్రభావము ఎక్కువగా కన పడుతుంది అయినా ఆ శతాబ్దపు అంతానికి ఈ సంప్రదాయం ఒక విశిష్టతను, ప్రత్యేకతను ఆర్జించి, గైడో రెనీ వంటి సుప్రసిద్ధ కళా కారుల చేత పోషితమైంది. 19వ శతాబ్దికి ఈ సంప్రదాయం తన పటిమను కోల్పోయి లుప్తత చెందింది. 20వ శతాబ్దిలో ఈ సంప్రదాయాన్ని పునరుద్ధరించే ప్రయత్నం కొంత జరిగింది

Bologna chalk : *బొలోనా ఖటిక.*

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నుంచి తయారయ్యే ఒక విధపు సీమసున్నం

bolting cloth : *జల్లెడ గుడ్డ.*

రంగు పొడులను జల్లించటానికి వీలుగా తయారు చేసిన పట్టు గుడ్డ దీనిని కౌశేయ ముద్రణ (*silk-screen printing*) లో కూడా వాడతారు దీని తయారీలో పడుగు పేకలు కలిసే చోట దారం ముడిపడి ఉండ డంవల్ల దృఢంగా ఉండటమే గాక, ముద్రించే టప్పుడు రంగును, స్పాంజివలె పీల్చుకొంటుంది.

bond paper : *బాండు కాగితం.*

ఒక విధమైన కాగితం; శాశ్వతంగా ఉండవలసిన దస్తావేజులకూ, లెటర్ హెడ్డులకూ దీనిని వాడతారు. దీనిలో చాలా రకాలున్నాయి అత్యుత్తమమైన బాండు కాగితం చాలా కాలము తరవాత కూడ రంగు మారదు; విరిగిపోదు; సిరాలను పీల్చుకోదు కలంతోను, పెన్సిలు తోను రేఖాచిత్రాలను రచించటానికి చిత్ర కారులు దీన్ని ఉపయోగిస్తారు దీని ఉపరితలం చాలా నునుపుగా ఉంటుంది

bone ash : *అస్థి భస్మం.*

ఎముకలను కాలిస్తే వచ్చే మసి. దీన్ని సీమ పింగాణి (*bone china*) మట్టిలో కలుపుతారు. కసాయి దుకాణాల వద్ద లభించే ఎముకలను కాల్చటంవల్ల వచ్చే కాల్షియం పాస్ఫేట్ అనే రసాయనిక పదార్థాన్నే అస్థి భస్మం అంటారు.

bone black : *ఎముక మసి; అస్థిమషి.*

ఎముకలను బాగా మాడ్చి తయారుచేసే ఒక పారిశ్రామిక వర్ణద్రవ్యం. కర్బనానికి ఇది ఒక అస్వచ్ఛ రూపం పూత రంగులకు గాని, సుధాపిష్టంలోగాని సాధారణపు ఎముక మసిని ఉపయోగించరు అయితే దంతపు మసి (*ivory black*) అనే పేరుతో ఎముక మసిని శుద్ధిచేసి తయారుచేసే ఒక మసి చిత్ర కారులవాడుకకు బాగా పనికి వస్తుంది.

bone brown : *అస్థి కపిశం; ఎముక గోధుమవన్నె.*

ఎముక మసి వలెనే తయారై నలుపు వాక

గోధుమరంగు కలిగిన ఒక కర్బన వర్ణ ద్రవ్యం ఎముక మసిలో జరిగినంతగా కర్బ నీకరణము దీనిలో జరగదు; కాబట్టి చిర స్థాయి చిత్రాల రచనకై, ఎముక మసికన్నా ఇది తగనిది

bone carving : *అస్థి తక్షణం; ఎముక చెక్కడు.*

ఏనుగు దంతాన్ని వాడుక చేసినట్లే తక్కిన జంతువుల ఎముకలను కూడా ఉపయోగించే వీలున్నది అయితే వీటి వల్ల రూపొందించేవి ఏనుగు దంతపు వాటివలె శోభను, ఒదుగు తనాన్ని కలిగి ఉండవు. అయితే ఏనుగు దంతమంత గట్టిగా తక్కిన జంతువుల ఎము కలు ఉండవు కాబట్టి వాటి ఉపరితలం మీదనే గాక, ఇంకా లోతుకు కూడా సుల భంగా చెక్కటానికి వీలవుతుంది.

bone china : *సీమ పింగాణీ.*

గట్టిగా తెల్లగా ఉండి, ఎముకల పొడి ఎక్కువగా కలిపి తయారు చేసిన పారదర్శ కపు పింగాణి సామాను. దీనిని మొదట జోసియా స్పోడ్ అనే ఆంగ్లేయుడు 1800లో తయారు చేశాడు. ఈనాడు కూడా ఇటువంటి సామగ్రి ఎక్కువగా ఇంగ్లండు, ఐర్లండు లలో తయారగుచున్నది.

bone folder : *దంత వ్యావర్తని.*

దంతంతో గానీ ప్లాస్టిక్‌తో గానీ తయారు చేసిన పలుచటి బద్ద. దీని అంచులు మొన దేలక, గుండుదేరి నునుపుగా ఉంటాయి. కాగి తంపై చేతితో దిమ్మెల సాయంతో అద్దకం చేసేటప్పుడు ఇది పనికివస్తుంది.

bone white : *అస్థి చూర్ణం.*

ఎముకలను కాలిస్తే తయారయ్యే తెల్లటి పొడి. ఇది ఎటువంటి రసాయన చర్యకూ లోనుగాదు భిత్తిచిత్రాలకు దీన్ని తొలి పూతగా పూసేవారు దీన్ని గురించి 15వ శతాబ్దిలో సెన్నినో సెన్నిని ఇట్లా పేర్కొ న్నాడు "కోళ్ళ రెక్కల వద్ద ఉండే ఎము కలు, కాళ్లలోని ఎముకలు దీనికి చాల బాగా పనికి వస్తాయి. కోడి ఎంత ముదిరితే దాని ఎముకలు అంత శ్రేష్ఠంగా దీనికి ఉపకరి స్తాయి మాంసాహారులు తినగా మిగిలిన ఇటు వంటి ఎముకలను, ఉన్న తీరుగానే, నిప్పులో వేసి కాలిస్తే ఈ చూర్ణం తయారవుతుంది."

book of hours : *హోరా గ్రంథం.*

మధ్యయుగాలలో సంకలితమైన ప్రార్థన గ్రంథం ఇందులో ప్రతిదినం ఏ సమయంలో ఏ ప్రార్థన చేయాల్సింది సూచించ బడింది. ఇటువంటి గ్రంథాలు క్రైస్తవ మఠాలలోను, ధనవంతుల యిండ్లలోను ఉండేవి వీటిలో ఆయా కాలాలను అనుగుణంగా చక్కటి చిత్రా లుండేవి ప్రస్తుతకాలంలో లభించే అటువంటి గ్రంథాలలో చాలా చక్కని లఘు చిత్రాలు ఉన్నాయి

Book of the Dead . *ప్రేత గ్రంథం, అపర కాండ.*

ఈజిప్టు దేశంలో అపర కర్మలకు సంబం ధించిన సారస్వతం 18, 19 రాజవంశాల కాలంలో, ఈ గ్రంథాలు చాలా అందంగా రచించబడ్డాయి వీటిలో శీర్షికలు ఎరుపు రంగు లోను అక్కడక్కడ పలు వర్ణాల చిత్రాలూ కనపడతాయి. ఆఖ్యాయికా చిత్రణలోనూ, దీప్తి చిత్రణలోనూ వీటిని తొలి గ్రంథాలని చెప్పవచ్చు.

bordering wax : *అంచు మైనం.*

(చూ: *walling wax*)

boss : *గండరింపు.*

కొయ్య, రాయి, లోహాలు ఉపయోగించి తయారుచేసే శిల్పాలలో పైకుబికి బిళ్లవలె ఉండే అలంకరణ విశేషం దీనిలో లతా గుల్మాదులు చెక్కుతారు. వాస్తు శిల్పాలలో పైకప్పు లోపల భాగాలకూ, ఇటువంటి అలంకరణలను గండరించేవారు దీన్ని ఎక్కువ లోతుగా చెక్కరు; అతికించిన బిళ్ల లాగా ఇది కనపడుతుంది

bottega : *పటుక శాల.*

అనుభవజ్ఞుడైన కళాచార్యుడు నడిపే ఒక శిక్షణ కేంద్రం అక్కడ విద్యార్థులు గురువుతో కలిసి పనిచేసేవారు కాని ఆ కేంద్రంలో రూపొందే చిత్రాలన్నింటిపైనా గురువు యొక్క సంతకమే ఉండేది పునర్జీవన యుగంలో ఫ్లారెన్స్ నగరంలో దాదాపు 30 పటుక శాలలు వర్ధిల్లాయి ఇటువంటి వాటిని నడిపిన వారిలో లియొనార్డో డా వించి, రూబెన్స్ ముఖ్యులు బొట్టెగా అనేది ఇటాలియన్ భాషా పదం

bottle *సీసా, కూపిక.*

boulle-work or boulle : *బౌలే సామగ్రి.*

అందంగా లతాదులు చెక్కిన కుర్చీలు, బల్లలు మొదలైన సామగ్రి ఇటువంటి చెక్కడాలలో ఇత్తడి, తాబేటిడిప్ప మొదలైన వాటిని పక్కగా పొదిగేవారు ఆంద్రే చార్లెస్ బౌలే అనే ఫ్రెంచి వడ్రంగి పేర ఈ సామగ్రి ప్రసిద్ధి చెందింది.

boxwood : *బాక్సు దారువు.*

ఒక రకపు చేవగల గట్టికర్ర. ఇది మంచి గంధపు రంగులో నునుపుగా ఉంటుంది దీనిపై చెక్కడపు పని చాల కష్టం. ఈ కర్రతో అద్దకపు దిమ్మెలు, ఎక్కువ మనపలసిన జారుడు కొలబద్ద (*slide rule*) లు, సంగీత పరికరాలు తయారు చేసేవారు.

bracket : *కుండలిక.*

brand : *అంకనం.*

brass : 1. *ఇత్తడి.*

రెండు వంతుల రాగి, ఒక వంతు తగరం ఉండే ఒక మిశ్రలోహం; దీనిలో కొన్ని ఇతర లోహాలను కూడా కలపవచ్చు. ఇది బంగారు చాయతో మెరుస్తూ రాగికన్నా గట్టిగా ఉంటుంది; దీన్ని సులభంగా మలచవచ్చు; తీగగా కొట్టవచ్చు; అయినా ఇందు కలిసిన లోహాల నిష్పత్తులను బట్టి దీని గుణాలు మారుతుంటాయి

2. పిత్తలిక

అలంకరణ యుక్తంగా లతాదులు చెక్కిన ఇత్తడి పళ్ళెం యూరపీయ పునరుజ్జీవన యుగంలో చనిపోయినవాళ్ళ జ్ఞాపకార్థం వీటిని తయారు చేసేవారు. మరణించిన వ్యక్తియొక్క శైలీకృత రూపాన్ని దీనిపై చెక్కేవారు. ఇటువంటి వాటిని యూరపులోని చర్చీలలో ఈ కాలంలో కూడా చూడవచ్చు.

brass sand : *ఇత్తడి ఇసుక.*

(చూ *foundry sand*)

bravura : *తూలికా పాటవం.*

చిత్ర రచనలో కుంచెతో రమ్యంగా విన్యాసాన్ని చూపించే నేర్పు.


brayer [1] : *సంవర్తని.*

ముద్రించే అచ్చులపై సిరా పూయటానికి ఉపయోగించే రోలరు దీనికి సామాన్యంగా రబ్బరును తొడుగుతారు. వజ్రం (ఒక విధమగు లేపం)తో చేసిన తొడుగులు కూడా వాడుకలో ఉన్నాయి. వివిక్త (సారాంశ *abstract*)

చిత్రాలలో పెద్దవైన వాటిలో ఎక్కువ భాగానికి రంగును పూయటానికి కూడా ఈ పరికరాన్ని వినియోగిస్తారు. ఒక ఛాయలో ఇంకొక ఛాయను క్రమరీతిలో మేళవించటం దీనివల్ల సాధ్యం.

brayer 2 : హస్తావర్తిని.

ఉల్బణ దారుకాలకు సిరాను పట్టించటానికి



హస్తావర్తిని

వాడే సాధనం; దీనిని చేతితో నడుపుతారు.

Brazilian art : బ్రెజిల్ కళ.

దక్షిణ అమెరికాలోని బ్రెజిల్-పోర్చుగీజు పాలన నుంచి - విముక్తిని పొంది స్వతంత్రతను ఆర్జించినది (1822) మొదలుగా ఆ దేశంలో వర్ధిల్లిన కళావిశేషము. అదివరకే 1816లో కొందరు ప్రసిద్ధ ఫ్రెంచి కళాకారులు అక్కడ చేరి, ఒక లలిత కళా అకాడమిని స్థాపించి పని చేయటంవల్ల అది వరలో అక్కడ నెలకొన్న బరోక్కీ, రొకోకో శైలులు లుప్తములై నవ్య సాంప్రదాయిక కళ నెలవును ఆర్జించింది. ఆ తరవాత ఈ ఫ్రెంచి కళా శైలీప్రభావమే 100 ఏండ్ల కాలం దేశంలో ఆధిపత్యం నెరపింది. తుట్టతుదకు ఈ శతాబ్దపు ఇరవైలలో బ్రెజిల్ కళ స్వీయమైన ఒక ప్రతిపత్తిని ఆర్జించింది. తక్కిన కళారంగములన్నింటి కంటే వాస్తువులో ఈ దేశం ఎంతో ప్రతిష్ఠను ఆర్జించింది సుప్రసిద్ధ వాస్తువిదుడు లే కోర్బుజియెర్ ఇచ్చిన సలహాలతో నూత్న మార్గాలను అనుసరించి వాస్తు నిర్మాణరీతి దేశపు ముఖ్యనగరాన రియో డీ జనిరోలో మొదలైంది. ఇదే దేశానికి క్రొత్త ముఖ్య నగరమైన బ్రసీలియాను నిర్మించటంలో పరాకాష్ఠను అందుకొన్నది.

brazing : సంశ్లేషణ.

ఒక విధమైన సంధాన (వెల్డింగు) ప్రక్రియ అతకవలసిన లోహం కరిగే వేడికి తక్కువైన వేడివల్లనే కరుగ గలిగి, త్రుప్పు పట్టి పీలుపడని లోహాన్ని వాడి, లోహపు ముక్కలను అతకటం దీనిలో జరుగుతుంది సాధారణంగా ఇటువంటి అతుకుకై, 60 శాతము రాగి, 40 శాతము తగరం కలిపి తయారు చేసిన మిశ్రలోహ దండాన్ని వాడతారు దీన్ని అతకవలసినచోట పెట్టగానే, ఇత్తడి కరిగి, అతుకుదగ్గర బాగా ప్రసరించి, వ్యాపిస్తుంది.

bridge : అలంబనం.

లేఖన ఫలకము (*drawing board*) పైనగాని, శిలాలేఖనానికి ఉపయోగించే శిలపైన గాని చిత్రరచనను సాగించేటప్పుడున్నూ, శాటిక లేదా కాగితంపై చిత్రలేఖనం చేసేటప్పుడున్నూ చిత్రిత భాగంపై చేయి తగలకుండా వేరుగా ఉంచటానికి చేతి క్రింద ఆధారంగా దిండు వలె ఉంచుకొనే సాధనం. ఇది దీని సాయంతో, చేయి నిర్దుష్టంగా, వణక

కుండా తన పనిని సాగించే వీలుంది ఋషులు ఉపయోగించే యోగదండాన్ని ఇది పోలి ఉంటుందని చెప్పవచ్చు

Brazil wax : బ్రజిల్ మైనం.

(చూ *carnauba wax*)

Brazilwood lake : బ్రజిలీయ రంజకం.

బ్రజిలీయ దారువు అనబడే ఒకవిధపు కొయ్య నుంచి తయారు చేసే ఒక రంజక వర్ణద్రవ్యం. నెత్తుటి ఎరుపు రంగు గలిగి సహజసిద్ధమైన ఈ రంగు పదార్థము, మధ్య అమెరికా నుంచి 16వ శతాబ్దిలో యూరపువు తీసికొని రాబ డింది చిరస్థాయిత దీనికి చాల తక్కువ, అయినా చౌకగా లభించేది కాబట్టి తక్కిన ఎరుపు రంగులకన్నా దీన్ని ఎక్కువగా కొందరు అభిమానిస్తున్నారు

bright : బ్రైట్ కుంచె

తైల వర్ణాలతో వాడే ఒక విధమైన కుంచె దీన్ని మొదటి సారిగా తయారు చేసిన బ్రైట్ అనే ఆంగ్లేయుడి పేర దీనికి ఈ పేరు వచ్చింది ఇది ఎఱ్ఱని సేబిల్ రోమా లతో తయారై పలచగా, బద్దవాలుగా ఉం టుంది కుంచెలోని వెంట్రుకల భాగపు పొడవు, వెడల్పుకు 1½ రెట్లు ఉంటుంది నవనీత వర్ణా లను ఉపయోగించేటప్పుడు ఈ కుంచెను సాధా రణంగా వాడతారు

brilliance : ఉజ్జ్వలత.

brilliant scarlet : ఉజ్జ్వల సిందూరం.

అయొడిన్ ఎరుపుకు ఇంకో పేరు.

Bristol board : బ్రిస్టలీ అట్ట, పొరల అట్ట.

ఒక్కొక్కటి 0 006 అంగుళం మందంగల పొరలు, ఒకటినుంచి నాలుగువరకు చేరి ఉండే ఒక విధపు అట్ట ఇది చాల గట్టితనం కలది ఇది రకరకాల నమూనాల నునుపుదనములలో దొరుకుతుంది. ఎటువంటి నీటిరంగులతోనైనా, దీనిపై చిత్రణ సాగించవచ్చు ఈ అట్టను రెండు వైపులా వాడటానికీ వీలవుతుంది రేఖా చిత్రాలకూ, అక్షరాలను చక్కగా వ్రాయటానికీ బాగా పనికి వస్తుంది.

Bristol glaze : బ్రిస్టల్ ద్యుతి; బ్రిస్టల్ మెరుపు జిగురు.

కాగితాలను అంటించడంలోను, పారదర్శక, గహన, తదితర నీటి వర్ణాలలోను, పింగాణి పనిలోనూ వాడే ఒక విధపు మెరుపు జిగురు

British gum : సీమ జిగురు.

Bristol gum : బ్రిస్టల్ జిగురు.

కాగితాలను అంటించడంలోనూ గహన, పార దర్శక, తదితర నీటి వర్ణాలలోనూ వాడే ఒక విధపు జిగురు.

Britannia : బ్రిటానియా.

ప్రాచీన రోమన్ చక్రవర్తులలో ఒకడైన క్లాడియస్ పరిపాలన కాలం (క్రీ శ 41-54) లో ఆతడు, దక్షిణ బ్రిటన్‌పై రోమన్ ఆధి పత్యాన్ని సూచించటానికి వెలువరించిన ఒక నాణెంపై కనపడే స్త్రీ మూర్తి తరవాతి కాలంలో ఇంగ్లండును పాలించిన చార్లెస్ II, బ్రెడా శాంతి సంధికి గురుతుగా వెలువరించిన ఒక పతకంపై ఇటువంటి స్త్రీమూర్తినే,

ఇంగ్లండు దేశానికి ప్రతీకగా ముద్రింప జేశాడు. ఆ పతకాన్ని రూపొందించి అచ్చు గుద్దించిన కళాకారుడు జాన్ రోటెయర్స్ అనే డచ్చిదేశీయుడు.

britannia metal : *బ్రిటానియా లోహము.*

ఇంగ్లండులో 18వ శతాబ్దంలో తయారైన శ్రేష్ఠమైన ఒక మిశ్ర లోహం. ఈ లోహంలో అత్యుత్తమ స్థాయికి చెందిన దానిలో 94 శాతం తగరము, 5 శాతము యాంటిమొనీ, ఒక శాతం రాగి చేరి ఉంటాయి. రాగిని కలపడం వల్ల ఈ మిశ్ర లోహానికి కొంత పసుపు చాయ వస్తుంది. తగరం ఎక్కువ భాగం ఉండడం వల్ల అధిక మూర్ధ్యము దీనికి లభిస్తుంది. విద్యుత్ రంజక విధానం ద్వారా దీనికి వెండిపూతను పెట్టవచ్చు

British pigment standard : *బ్రిటిష్ వర్ణ ప్రామాణిక స్థాయి.*

బ్రిటన్ దేశపు ప్రామాణిక సంస్థ వారిచే *B S* 2876 నెంబరుగా 1857లో ప్రచురితమైన బ్రిటిష్ స్టాండర్డ్ & స్పెసిఫికేషన్ ఫర్ ఆర్టిస్ట్స్ యూజ్ (కళాకారుల ఉపయోగానికై బ్రిటిష్ ప్రభుత్వము నిర్ణయించిన ప్రామాణిక వర్ణ స్థాయీ నిర్దేశనం) అనే కరపత్రానికి సంక్షిప్త నామం చాల రంగులకు గల వివిధ నామాలను పరామర్శించి ప్రతి ఒక వాసికి, ఒక నిర్దిష్ట నామాన్ని స్థిరపరచటం దీనిద్వారా జరిగింది. అమెరికా దేశంలో కొన్ని వర్ణాలకు సాధికారంగా స్థిరపరచిన ప్రామాణిక నామాలకు విభిన్నమైనవి ఈ కరపత్రంలో ఇవ్వడం జరిగింది ఉదా అమెరికా వారి లెక్కలో అల్ట్రామారిన్, కోబాల్ట్ యెల్లో, మాంగనీజ్ వయొలెట్ అని పేర్కొనబడినవే బ్రిటిష్ వారి నిర్దేశనంలో క్రమంగా ఫ్రెంచి అల్ట్రామారిన్ ఆరియోలిన్, మినరల్ వయొలెట్ అని పేర్కొనబడటం జరిగింది కళాకారులు ఉపయోగించే వర్ణాలను మాత్రమే అమెరికన్ ప్రామాణిక సంస్థ పేర్కొనగా, బ్రిటిష్ సంస్థ అన్నివిధాల రంగులకు ప్రామాణిక నామాలను స్థిరపర్చింది.

broad manner; fine manner :

విశాలరీతి; లలితరీతి.

లోహఫలకాలపై రూపాలు చెక్కటంలో రేఖలు మందంగా, పెద్దవిగా చెక్కే పద్ధతిని విశాలరీతి అనీ, రేఖలు నిశితంగా, సన్నంగా, అడ్డంగా, నిలువుగా గీసే పద్ధతిని లలితరీతి అనీ వ్యవహరిస్తారు. మొదటి రీతిలో తీసిన ముద్రణం కుంచెతోగాని వెడల్పు మొనగల సాధనంతోగాని చేసి లిఖించిన రేఖా చిత్రం లాగా ఉంటుంది రెండో రీతిలో తీసినది సన్నని పాళీతో రచించిన చిత్రంలాగా కనపడుతుంది.

broken color : *త్రుటిత వర్ణం.*

1. చిత్రంలో నేర్పుగా ఒక వర్ణం మధ్య ఇంకొక వర్ణాన్ని వేసి, రెండూ కలసి మరొక వర్ణం ఏర్పడినట్లు కంటికి కన్పింప జేయటం. వర్ణఫలకంపై రెండు రంగులనూ కలిపి, వేరొక రంగును తయారు చేయటం కన్నా ఇది విభిన్నం.

2. ఒక పరిపూరక (*complementary*) వర్ణాన్ని కలపడం వల్ల దేని యొక్క కాంతి తగ్గిపోతుందో అటువంటి వర్ణం. ఇట్లా కాంతిని కోల్పోయినవి మట్టి రంగుగా ఉంటాయి.

bronze : *కంచు, కాంస్యము; బ్రాంజి.*

రాగి, తగరాల మిశ్రమ లోహం దీనిలో కొన్ని సందర్భాలలో కొద్ది మొత్తాలలో తుత్తు

నాగం, భాస్వరం కూడా చేరి ఉంటాయి. ఇత్తడి కన్న గట్టిగాను, మన్నిక ఎక్కువ కలదిగాను, వంచటానికి వీలుగాను ఇది ఉంటుంది. లోహశిల్పాల పోతకు ఇదిపూర్వకాలం నుంచి ఎక్కువగ వాడుకలో ఉన్నది. ఈ మిశ్రలోహంలో తెలుపువాక మొదలుగా తామ్ర వర్ణం వరకు రకరకాల వన్నెలు గలవి ఉన్నాయి. అమెరికాలో ప్రామాణిక స్థాయికి చెందినదిగా పరిగణితమైన కంచులో, 90 శాతం రాగి, 7 శాతం తగరం, 3 శాతం తుత్తునాగం చేరి ఉన్నాయి.

bronze blue : *కాంస్య నీలం.*

ప్రష్యన్ నీలానికి ఇంకొక పేరు.

bronze disease : *కాంస్య రుగ్మత.*

కంచుకు పట్టే ఒక విధపు తుప్పు. దీని వల్ల కాలక్రమంగా లోహం శక్తిహీనమవుతుంది. కంచుకు సాధారణంగా పట్టే ఆకు పచ్చని చిలుము కన్న ఇది విభిన్నం

bronze leaf : *కాంస్య పత్రం.*

bronze powder : *కాంస్య చూర్ణం*

కంచు, ఇత్తడి మొదలైన పచ్చని మిశ్రలోహాల చూర్ణం దీన్ని వార్నీషులో కలిపి బంగారురంగుగా వాడుతారు. బంగారపు సొంతి వన్నెను దీనితో సృష్టించవచ్చు. కాని కొద్ది కాలంలోనే అది వన్నె మాసి మెరుగుపోగొట్టు కొంటుంది.

bronze sculpture : *కాంస్య శిల్పం.*

తగరాన్ని, రాగిని కలపగా తయారయ్యే మిశ్రలోహం బ్రాంజి (కాంస్యం). దీని కుండే ద్రఢిమా, ఆకర్షణతా పలువిధాలైన పనితనానికి, విగ్రహ రచనకు దీన్ని ఉపయోగించేటట్లు స్తున్నాయి. పునరుజ్జీవన యుగపు కాంస్య విగ్రహాలూ, ఆధునికయుగపు కాంస్య విగ్రహాలూ మట్టివంటి దానితో నిర్మితమైన ప్రతిమానాలను అనుసరించి పోతపోయబడినవిగా ఉన్నవి. ప్రాచీన గ్రీకు విగ్రహాలు కొయ్య మలాపుకు వాటిని అనుసరించి పోత పోయబడినవిగా కనపడతాయి. కాంబోడియాలో మధ్యయుగాలలో పోత పోయబడిన విగ్రహాలు, ఏదియో మలచబడిన ఒక ప్రతిమానం నుంచే పోత పోయబడి ఉంటాయని పండితుల అభిప్రాయం.

విగ్రహాన్ని ఒక మొత్తంగా, పోత పోయటానికి బదులుగా, వివిధాంగాలను వేరేవేరేగా పోతపోసి వాటిని తగిన రీతిలో సంధించడంలో ఎక్కువ సౌలభ్యం కళాకారునికి ఉంటుంది. ఇటువంటి విగ్రహాలు బోలుగా ఉండటంవల్ల, బరువు తక్కువగా ఉండి, ఎక్కడికైనా తీసుకొని పోవటానికి వీలుగా ఉంటాయి. మొట్టమొదట్లో ఇటువంటి కాంస్య విగ్రహాలను ఘనరూపమున (బోలుగా గాకుండ) పోత పోయటమే జరుగుతూ ఉండేది. అయితే దీనిలో ఒక ప్రమాదం ఉంది. ఘనరాశిగా ఉండే లోహం, పోత పోసిన తరవాత చల్లబడుటలో విషమరీతిలో అక్కడక్కడ క్రుంగుదలలను పొంది, తద్వారా రూప వికృతిని చెందవచ్చు. బోలు విగ్రహాల (సుషిర విగ్రహాల) పోతలో ఈ ప్రమాదము చాలా తక్కువ. ఇటువంటి బోలు విగ్రహాల పోతకు రెండు పద్ధతులు - మధూచ్ఛిష్ట విధానం (*lost wax process*), సికతా నిష్యందం (*sand casting*) అమలులో ఉన్నాయి.

(చూ : *lost wax process, sand casting*).

bronzing : *కాంస్యీకరణ.*

ప్లాస్టరు విగ్రహాలు, కంచు విగ్రహాల వలె కన్పించటానికిగాను రంగువేయటం. కిలుము రంగు (*vert antique*) అనే దానిని తరచుగా దీని కోసం వాడతారు.

bronzing liquid : *కాంస్యీకరణ ద్రవం.*

లోహ వర్ణాలను తయారు చేయటానికి అల్యూమినియం, కంచు చూర్ణాలలో వాడే చమురు దీన్ని ఎప్పటికప్పుడు కలుపు కోవటం శ్రేష్ఠం.

brown coat : *పీకంగి పటలం;*

గోధుమ పూత; ముదురు పూత.

భిత్తి చిత్రాలను రచించటానికి సిద్ధపరచే ఉపరితలంపై పూసే రెండవ పూత దీనిలో ఒక పాలు సున్నం, రెండున్నర పాళ్లు ఇసుక గాని, పాలరాతి పొడిగాని ఉంటాయి. తొలి పూత పూర్తిగా ఆరి గట్టిపడ్డ తరవాత, దీనిని చల్లి ఈ పూత పూయాలి. కొన్ని సందర్భా లలో దీన్ని రెండుసార్లు కూడా వేస్తారు. అప్పుడు మొదటిసారి పలచగా పూసి, రెండో సారి చిక్కగా, మందంగా పూస్తారు దీని ఇటా లియన్ భాషా నామం అర్రిసియో (*arriccio*)

brown pigments : *కపిల వర్ణద్రవ్యాలు;*

గోధుమరంగు వర్ణద్రవ్యాలు.

ప్రామాణిక వర్ణ పట్టిక (పెయింట్ స్టాండర్డ్) లో అంగీకరించబడిన గోధుమ రంగులు: ముడి అంబర్, కాల్చిన సియెన్నా, పారదర్శక కపిల వర్ణం.

Brucke, die : *సేతువు*

1905లో డ్రెస్డెన్ నగరంలో స్థాపిత మైన విభావనావాద కళాకారుల సమాఖ్య. దీనిని స్థాపించినవారు : ఎరిక్ హెకెల్, ఎర్నెస్ట్ లడ్విగ్ కిర్చ్‌నర్, కారల్ ష్మిట్, రాట్లఫ్ ప్లీట్జ్ బెయిల్. తరవాత ఆ సమాఖ్యలో యూక్సెల్ గేలెన్, ఎమిల్ నోల్డీ, మేక్స్ పెక్‌స్టీన్, ఆటోముల్లరు చేరారు వీరి రచన లపై వాంగో, గాగిన్, మంచ్‌ల ప్రభావమే గాక వన్యవాద (ఫావిజమ్)పు ప్రభావంకూడా గాఢంగా ప్రసరించింది. ఆదిమ మానవ కళా ప్రభావం కూడా దీనిపై పడింది 1913లో దాను విడిపోవటానికి ముందుగా ఈ సమాఖ్య, జర్మనీలో నవ్యకళ పట్ల అభిరుచిని, గ్రాఫిక కళలలో అభిమానాన్ని వృద్ధి పరిచింది. వీరి ప్రతికల్పనా రూపాలకున్నూ, తరవాత వచ్చిన నీలాశ్విక వర్గపు చిత్రాలకున్నూ మధ్య వైరు ధ్యం ఉంది.

1905లో ఈ సమాఖ్య తాను రూపొంది న్నప్పటి నుంచి, ప్రదర్శనలను అనేక ప్రాంతా లలో నిర్వహించింది 1908లో పారిస్ నగ రంలో ఖ్యాతి నార్జించిన కీస్ వాన్ డాన్‌జన్ ఈ సమాఖ్యకు తన సానుభూతిని ప్రకటిం చాడు బెర్లినర్ స్ట్రాస్‌లో కిర్చ్‌నర్ స్టూడియో ఉండేది అది ప్రస్తుతం ఒక అంగడి. దానిలో గోడలపై కిర్చ్‌నర్ అనేక చిత్రాలను రచించి స్టూడియోగా మార్చాడు. అక్కడనే తరచుగా ఈసమాఖ్య సమావేశమవుతూ ఉండేది అక్కడి వారు తయారు చేసిన దారుశిల్పాలు, పాత చెక్క పెట్టెలను విడగొట్టి చేసిన కుర్చీలు ఉం డేవి అక్కడనే ఒక మోడలును పెట్టుకొని వాళ్ళందరు కళాసాధన చేస్తూ ఉండేవారు. తరవాత ఈ సమాఖ్య బెర్లినుకు తరలి పోయింది. ఇట్లా తరలి పోవటానికి పూర్వమే 1910లో ముల్లరు ఈ సమాఖ్యలో చేరాడు. అప్పటికే సమాఖ్యా సభ్యులతో భేదాభిప్రా

చాలు కలిగాయి 1907లో కోర్త్, 1909లో బ్రెయిల్ విడిపోయారు పెక్‌స్టీన్ 1912లో సమాఖ్య నుంచి బహిష్కృతుడైనాడు

ఈ సమాఖ్య ఆనాటి జర్మన్ ప్రజల మనసులలోని అశాంతికి చిహ్నమని చెప్పవచ్చు దీని లోనికళాకారులంతా, ధార్మిక, లైంగిక, రాజకీయ, నైతిక సమస్యలలో ఏదైనా ఒక దానిలో చిక్కుకొన్నవారే. నాటకీయమైన ప్రకృతి దృశ్యాలు, నగ్న చిత్రాలు, మర్మ భావనలు, పల్లె సీమల వీధులు, సర్కసులు, పానశాలలు -వీరి రచనా వస్తువులు కాంతిసంతమలైన తీవ్ర రేఖలపై, ఆకారాలపై నీగ్రో కళ, ఆదిమ దారు శిల్పాల, శిల్పాల ప్రభావము ఉంది తొలిదశలో ఈ సమాఖ్యలోని సభ్యులు ఒకే ప్రదేశంలో తమ రచనలు సాగించడంవల్ల వీరి శైలి ఒకే తీరున ఉండేవి కాని వీరిలో విభేదం పొడచూపి సమాఖ్య బెర్లిన్ నగరానికి తరలి వెళ్ళిన తరవాత వ్యక్తిగత శైలులు ఆరంభమైనాయి మొదటి ప్రపంచ యుద్ధం ఆరంభం కావడంతో వీరిలో ఎవరి దారి వారిదైంది.

Bruges school· *బ్రుగెస్ కళాసంప్రదాయం*

15వ శతాబ్దిలో బెల్జియంలోని బ్రుగెస్ నగరంలో ఫ్లెమిష్ కళాకారులు ప్రవర్తింప జేసిన ఒక సంప్రదాయం. వీరిలో ప్రథమ గణ్యులు: జాన్ వాన్ ఐక్, హ్యూబర్ట్ వాన్ ఐక్ వీరినే సమగ్ర పెమిష్ సంప్రదాయ స్థాపకులని అనవచ్చు. బ్రుగెస్ సంప్రదాయంవారు తమ చిత్రాలలో మూర్తులతో పాటు, ఆ మూర్తుల పరిసరాలకున్నూ ప్రాధాన్యమిచ్చారు తరవాతి కాలపు చిత్రకారుడైన పెట్రస్ క్రిస్టస్, పై జాన్, హ్యూబర్ట్‌ల సుసంపన్న శైలిని కొనసాగించాడు. కాని, హాన్స్ మెమ్లింగ్, ఘీరార్ద్ డేవిడ్ అనే చిత్రకారుల రచనలే మధ్యతరగతి వాళ్ళను బాగా ఆకర్షించాయి

Brunswick blue : *బ్రన్స్‌విక్ నీలిమ.*


ఒక రకపు ప్రషియన్ నీలిమ. అయితే ప్రషియన్ నీలిమలో కన్నా ఎక్కువగ ముగ్గురాతిని, కొన్ని సందర్భాలలో అతిసాగరిక నీలిమను కూడా కొంత కలుపుతారు. అందువల్లనే ఉన్నతస్థాయికి చెందిన పరిశ్రమలలో పైపూతలకుగాని, చిత్రకారుల రంగులలోగాని దీనికి వాడుక కనపడదు

Brunswick green : *బ్రన్స్‌విక్ హరితం.*

క్రోమ్ హరితంలో ఒక రకానికి చెందినది బ్రన్స్‌విక్ నీలిమను, జడ మిశ్రితమైన క్రోమ్ పసిమిని ఉపయోగించి దీన్ని తయారుచేస్తారు దీనికి ''ప్రషియన్ హరితం'' అనే పేరు కూడా ఉంది

brush : *కుంచె, తూలిక.*

రంగు పూయటానికి ఉపయోగించే సాధనం జంతు రోమాలను కావలసిన రీతిలో దీనికై గుచ్చియెత్తి, రేకు గొట్టంలో బిగించి, ఆ గొట్టానికి కొయ్య పిడి ఏర్పరుస్తారు, ఎర్ర



కుంచె, (తూలిక).

సేబిల్ రోమాల కుంచెలు చాల ఖరీదైనవి. మెత్తని రోమాల కుంచెలను, నీటి వర్ణాలకు, అప్పుడప్పుడు తైలవర్ణాలకు కూడా వాడుతారు బిరుసైన రోమాల కుంచెలు తైలవర్ణాలకే పనికి వస్తాయి ఆక్రిలీయ, పాలిమర్ వర్ణాలతో వాడటానికి, ఇప్పుడు నైలాన్ కుంచెలు కూడా తయారవుతున్నాయి. కుంచెలలో ఎన్నో రకాలున్నాయి. ఇంచుమించు అన్ని రకాల కుంచెలు, చేతితోనే తయారవుతున్నాయి. కుశలురైన పనివారు మేలి రకపు రోమాలతో ఉత్తమమైన కుంచెలను తయారు చేయగలరు.

brush, acrylic : అక్రిలీయ కుంచె; అక్రిలీయ తూలిక.


నీటితో కలిసే అక్రిలీయ, పాలిమర్ వర్ణాలతో వాడటానికి నైలాన్ నారతో తయారయ్యే కుంచె; పై రంగులు త్వరితంగా ఆరిపోయేవి కాబట్టి కుంచెలను ఒకసారి వాడి, రంగుతోనే విడిగా ఉంచవలసినప్పుడు, నీటితో ముంచి ఉంచాలి జంతు రోమాలతో తయారైన కుంచెలు ఎక్కువ కాలముంచితే దెబ్బతింటాయి. కాని నైలాన్ కుంచెలు చెడిపోవు. ఈ కుంచెలు ఎక్కువ రంగును కూడ గ్రహించగలవు. తడిగా ఉన్నప్పుడు చల్లటి నీటిలోను, ఎండినప్పుడు వేడి నీటిలోను నానబెట్టి ఈ కుంచెలను శుద్ధి పరచవచ్చు.

brush, bristle: వరాహ తూలిక.

మగపంది శరీరంపై ఉండే బిరుసైన రోమాలతో తయారయ్యే కుంచె. దీన్ని తైల వర్ణాలతో వాడుతారు. ఈకుంచె గుండ్రంగాను, బద్దవాటు గాను, కోలగాను, పొడుగు గాను పొట్టిగాను ఉండవచ్చు. ఇది 0 నుంచి 12 నెంబరు సైజు వరకు ఉంటుంది. మళ్ళీ వీటిలో ఒక్కొక్క దానిలో, రోమపు పొడవును బట్టి, వేరే వేరర కాలు తయారవుతాయి. ఉత్తమమైన తైలవర్ణపు కుంచెల రోమాలు లోపలి వైపుకు వంగి ఉంటాయి దీనివల్ల కుంచెను నొక్కి పూసినప్పుడు రోమాలు అటూ ఇటూ చెదరిపోక, సమానంగా, కలిసి ఉంటాయి. 1860 కు పూర్వం గుండ్రని కుంచెలనే వాడేవారు, కాని ఇప్పుడు బద్దవాటు కుంచెలనే ఎక్కువగ వాడుతున్నారు.

brush cleaner or brush washer : తూలికా శోధని.

కుంచెలను కడగటానికి కర్పూర తైలం వంటి ద్రవాలను పోసే పాత్ర. నీటి రంగులను వాడే కుంచెలను కడగటానికి ఉపయో



తూలికా శోధని

గించే పాత్ర, గాజుతో చేయబడి, కూజాలాగా ఉంటుంది. కుంచె చివర పాత్రతో మునిగేటట్లు, కుంచె పీడి కూజా పై అంచును తగులుకొని ఉండేటట్లు ఏర్పాటు ఉంటుంది. ఇందువల్ల కుంచెలు, అడుగు తగలకుండా, నీటితో వ్రేలాడ గలుగుతాయి తైల వర్ణాలను వాడే కుంచెలను కడగటానికి ఉపయోగించే పాత్ర రెండు పొరలు కలిగి తొట్టిలాగా ఉంటుంది. పై పొర అడుగుభాగము జల్లెడలాగా ఉంటుంది. కుంచెను దానిపై రుద్దినప్పుడు దాని పట్టుకొన్న రంగంతా కర్పూర తైలంలో కరిగి పోతుంది.

brush drawing : *తూలికా లేఖనం.*

తూలిక చిత్రలేఖనానికే గాక, ఆలేఖానికి కూడా పనికి వస్తుంది. ఇటువంటి ఆలేఖానికి తూలికను ఎక్కువగా ఉపయోగించిన వాళ్ళు చీనీయ కళాకారులు. చీనీయుల లిపియే ఇటు వంటి ఆలేఖనంగా పరిగణించ దగినది. చీనీ యులే గాదు; అతి ప్రాచీన పురా చారిత్రక కళ అయిన మెగ్దలీనియన్ కళలోకూడా ఆలేఖ నానికి తూలిక వాడబడినట్లు వాళ్ళ రచనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రాచీన గ్రీసు లోను, రోమనులోను మధ్యయుగాలలోను తూలికను ఈ విధంగానే పనిగొన్న నిదర్శనాలున్నాయి

ఆధునిక యుగంలో తూలికను ఆలేఖనా లకై వాడిన ప్రముఖ చిత్రకారులు : గెరికాల్ట్, డెలక్రాయ్, డామియెర్, డేగాస్.

brush, hair : *రోమ తూలిక.*

సున్నితంగా ఉండే జంతువుల మృదువైన రోమాలతో తయారైన కుంచె. ఇటువంటి కుంచెలలో అత్యుత్తమమైనవి ఎర్రసేబిల్ అనబడే జంతువు యొక్క రోమాలతోను, తగ్గు రకపువి ఎద్దు రోమాలతోను తయారవుతాయి. ఉడుత వెంట్రుకలతోకూడ కుంచెలను తయారు చేస్తారు వీటినే ఒంటె రోమపు తూలికలంటారు బేడ్జర్, ఫిట్చ్ అనే జంతువుల రోమాలను కూడా కుంచెలకు ఉపయోగిస్తారు

(చూ : *Camel hair*)

brush, quill : *ఈకకుంచె.*

రేకు గొట్టంలో గాక, పక్షి ఈకకు కట్టి తయారు చేసిన కుంచె. దీన్ని సాధారణంగా కొయ్యపిడి లేకుండానే వాడతారు. 19వ శతాబ్ది నాటికి వీటి వాడుక అంతరించింది.

brush, red sable : *ఎర్రసేబిల్ కుంచె.*

సైబీరియాలోని కొలిన్స్కీ అనే జంతువు రోమాలతో తయారు చేసే కుంచె ఈ జంతువునే ఎర్రసేబిల్ అని కూడా వ్యవహరిస్తారు. స్నిగ్ధమైన తైలవర్ణాలకున్నూ, నీటి రంగుల కున్నూ, దీనిని వాడతారు ఈ రోమాల ఆకారము, మార్దవము, కుంచెలను సూది మొన తేలేటట్లు చేస్తాయి. సరియైన గుండ్రని కుంచె, గొట్టంలో బిగించిన చోట కొంత సన్నంగాను మధ్యన పొట్టవలె ఉబ్బి లావుగాను, చివరన సూదిమొన లాగాను ఉంటుంది.

brush stroke : *తూలికా పరిమర్శ్య; కుంచె విసురు; తూలికా ప్రహారము; తూలికాహతి*

bubinga : *బుబింగం*

పశ్చిమ ఆఫ్రికాలోని ఒక రకపు వృక్షం నుంచి లభించే దారువిశేషం ఇది గట్టితనా నికి, మన్నికకు పేరు పొందింది. కూర్పు చెక్క (*veneer*)గా దీన్ని విశేషంగా వాడ తారు

bucchero ware : *బుచెరో సామగ్రి.*

ఎట్రుస్కన్ తెగవారు తయారు చేసిన నల్ల పింగాణి పాత్రలు. నలుపు మెరుగును పాత్ర లకు పెట్టటాన్ని గ్రీకుల నుంచి తాము నేర్చు కోవటానికి పూర్వం, ఎట్రుస్కన్‌లు ఇటువంటి సామగ్రిని తయారు చేసేవారు ఇనుపఖనిజము ఎక్కువగ కలిగిన పింగాణిమట్టితో ఈ పాత్రలను నిర్మించి, తక్కువ వేడిలో కాల్చేవారు.

buckeye : *హరిణాక్షికం.*

అత్యధిక సంఖ్యలో అమ్ముడు పోవటానికి గాను వైవిధ్యం అనేది ఏ మాత్రం లేకుండా తయారైన ప్రకృతి దృశ్య తైలచిత్రాల ఒక వర్గానికి హేళన పూర్వకంగా పెట్టిన పేరు. వీటిని కారు చౌకగా బజారులో అమ్మేవారు.

ఇటువంటి చిత్రాలు 19వ శతాబ్ది ఉత్తరార్ధంలో విరివిగా వచ్చినా, ఈ కాలంలోసైతము తయారవుతూనే ఉన్నాయని చెప్పవచ్చు.

buckling ముడత.

1. చట్రానికి బిగించిన కాటిక వదులుగా ఉండడంవల్ల వచ్చే ముడత, ఏదైనా కాగితాన్ని అట్టపై అతికించిన తరవాత కాగితం మీద వచ్చే ముడత.

2 భూమికకు, ఉపాధికి మధ్య వచ్చిన ఏటువల్ల చిత్రంలో అలలాగా ఉబ్బెత్తుగ కనపడే భాగం.

bucranium : వృషభ శిరం.

అతి ప్రాచీనమైన సుమేరియన్, క్రీటు నాగరికతలలో చిత్రితమైన కుండలపై కనపడే ఆలంకారిక ప్రలక్షణం దేవతాబలులకై నిర్దేశించిన పశువుల తలలను సూచించటానికి ఇది మొదట్లో ప్రయుక్తమై ఉంటుందని పండితుల ఊహ

buhl . బౌలీ

(చూ : *boulle - work*)

building board : నిర్మాణాస్తరం

(చూ : *wall board*)

bull hide : ఆర్షభ చర్మం; ఎద్దు చర్మం.

bull point : అక్షసూచి

(చూ : *point*)

buon fresco . అచ్ఛ సద్యస్కం; అచ్ఛ భిత్తిచిత్రం.

ఇటువంటి చిత్రాన్ని రూపొందించటానికి గోడపై భూమికగా పూసిన పూత. తడిగా ఉండగానే దీనిపై రంగులను వేయాలి ఇదే నిజమైన భిత్తిచిత్రం ఆరిపోయిన భూమికపై చిత్రిస్తే నిజమైన భిత్తిచిత్రం కాదు.

Burgundy, school of . బర్గండీ సంప్రదాయం.

ఫ్రాన్సులో 14వ శతాబ్ది అంతాన, 15వ శతాబ్ది పూర్వార్ధాన వర్ధిల్లిన ఒక కళా సంప్రదాయం అప్పటి దేశపాలకుడైన చార్లెస్VI యుక్తవయస్కుడు కానందువల్ల అతనికి పోషకుడుగా ఉన్న ఫిలిప్పు (బర్గండీ జమీందారు) యొక్క ఆదరణలో ఈ సంప్రదాయం రూపొందింది ఆ ఫిలిప్పు యొక్క భార్య ఫ్లాండర్సుకు చెందింది కావటం వలన, ఆ జమీందారుని ఆస్థానంలో ఫ్లెమిష్ కళాకార ప్రముఖులు పలువురు చేరి ఆ సంప్రదాయానికి రూపు ఇచ్చారు కొన్ని ఫలక చిత్రాలను, కొన్ని అలతి చిత్రాలను వారు రచించారు. వీటిలో ఫ్రాన్సు దేశపు లక్షణాలకన్నా ఫ్లాండర్స్ లోనివే ఎక్కువగా కనపడతాయి. అప్పటి వరకు ఫ్రాన్సులో వ్యాప్తిలో ఉన్న ఇటలీయ శైలికి తగిన మార్పులను ఈ ఫ్లెమిష్ చిత్రకారులు సమకూర్చారు తరవాతి కాలంలో ఈ సంప్రదాయమే అంతర్జాతీయ గాతిక్ శైలికి దారితీసి ఉంటుందని పండితుల అభిప్రాయం.

Burgundy turpentine : బర్గండీ కర్పూర తైలం.

యూరపీయ దేవదారు వృక్షం నుంచి లభించే ఒక విధపు వాల్సం (తైలయక్ష ధూపం) ఫ్రెంచి కర్పూరతైలానికిన్నీ, యక్ష ధూప పరిశ్రమకున్నూ కూడా ఈ దేవదారు వృక్షమే ఆలంబనం సులభంగా బజారులో లభ్యమయ్యే వెనిస్ కర్పూర తైలం కన్న బర్గండీ కర్పూర తైలము మేలైంది కాదు

Burgundy violet : బర్గండీ రాజనీలం.


మాంగనీజ్ రాజనీలానికి ఒక పర్యాయ నామం.

burl కొయ్య ముడి

చెట్లలో బోదెలలోను, కొమ్మలలోను సహజంగా ఏర్పడే ముడి దీన్ని కోస్తే లోపల చక్కటి గీతలు గల చాయలు వస్తాయి

burnisher : తేజకము; రోచకము; మెరుగు పనిముట్టు

ఇది, నునుపై గుండ్రంగా ఉండే మొన కలిగిన పనిముట్టు మెరుగు పెట్టటానికీ, నునుపు చేయటానికీ దీన్ని వాడతారు ఇది అనేక పరిమాణాలలోను, ఆకారాలలోను లభిస్తుంది. దీన్ని సాధారణంగా ఒకవిధపు కెంపుజాతి రాయి (*Agate*)తో తయారు చేసి కొయ్యపిడిలో బిగించేవారు ఇది చాల ఖరీదైనది అందువల్ల ప్రసిద్ధ కళాకారుడు, రచయిత అయిన సెన్ని నో సెన్నిని, కాకిరాతి (హెమటైట్)ని గాని, పక్క దంతాన్ని గాని ఇందుకై ఉపయోగించ వలసిందిగా సలహా ఇచ్చాడు.



తెజకములు

burnt carmine . తప్త జతుసం.

జతుసమును జాగ్రత్తగా దహించి, లేదా మాడ్చి తయారు చేసే ఒక వర్ణద్రవ్యం. ఇది కపిశచ్ఛాయ గల నీలలోహితంగానో లేదా నీలలోహిత ఛాయ గల కపిశంగానో కనపడుతుంది.

burnt gypsum . జిప్సం పొడి

నీటిని పూర్తిగ తొలగించివేసిన జిప్సం (ఒక విధపు సున్నపు రాయి) కీనీ సిమెంటు మొదలైన ప్లాస్టర్లు తయారు చేయటానికి ఇది పనికి వస్తుంది ఇటువంటి ప్లాస్టర్లు చాల మన్నిక కలిగి గట్టిగా ఉంటాయి

burnt ochre. తప్త రక్తోపలం.

పసుపువాక కాకి రాతిలో మేలైన రకాన్ని ఏరి భస్మీకరించటం వల్ల లభించే ఎర్రని వర్ణద్రవ్యం.

burnt-oil varnish : తప్త తైలిక

(చూ : *litho varnish*)

burnt sienna : తప్త స్వీన్నం.

ఇటుక రంగుకు దగ్గరగా ఉండే వర్ణం. ఒక విధపు మట్టిని కాల్చినప్పుడు తయారయ్యే రంగు. ఇది మిక్కిలి ఉపయోగకరమైన కాంతి వంతమైన రంగు. ఇటలీ లోని సీనా నగర పరిసరాలలో స్వచ్ఛమైన ఇటువంటి మట్టి లభిస్తుంది. అందువల్లనే దీనికి పాశ్చాత్య భాషల్లో సీనా అనే పేరు వచ్చింది.

burnt umber : తప్త తృణమణి, కాల్చిన అంబరు.

burin . పోగర.


(చూ· *graver*)

burr : గొగ్గు; సంవరము.

లోహ ఫలకం పై రేఖలు చెక్కేటప్పుడు ఆ రేఖలలో వచ్చే హెచ్చు తగ్గుల చీలిక. ఒక్కొక్కప్పుడు ఈ గొగ్గులను ఉన్నట్లే వదలివేస్తారు రేఖ సూటిగా ఉండవలెనంటే అటువంటి గొగ్గులను పదునుబద్దతో తొలగించి చక్క జేస్తారు.

bushhammer : చెక్కుడు సుత్తి.

రెండు వైపుల మొనలుదేలిన పెక్కుగుబ్బలు కలిగి, ఇటుక ఆకారంలో ఉండే బరువైన



చెక్కుడు సుత్తి

సుత్తి. దీన్ని రాతి చెక్కడపు పనిలో ఉపయోగిస్తారు ఇది చాలా సైజులలో లభిస్తుంది.

bust : ఊర్ధ్వాకం; వక్షస్థం

శిరస్సు, భుజాలు, ఉరస్థలం వరకు మాత్రమే ఉండే శిల్పం లేదా చిత్రం. దీనిని సాధారణంగా స్తంభంవంటి ఎత్తైన పీఠంపై ఉంచుతారు.

bust peg : శిల్పాధారం.

చదరంగా ఉండే ఒక కొయ్యపలక. దీని మధ్యన ఒక నిటారైన కొయ్యను బిగిస్తారు. ఈ కొయ్యపైనే మట్టితో చేసే శిల్పాలను మలుస్తారు

butterfly : తొక్కుడి పలక; చిత్రాంగం.

శిలువ ఆకారంగా ఉండే ఒక కొయ్య పరికరం మట్టితో శిల్పాలను తయారు చేయటంలో, ఆ మట్టి జారి పడిపోకుండా ఇది ఆధారంగా ఉంటుంది. శిల్పాలను తయారు చేసే ఓప్పుకు అనుపును బట్టి చాలా చోట్ల దీన్ని తగిలించవచ్చు

buttery paints : నవనీత వర్ణాలు.

butt join : అంచతుకు.

ఒక ముక్క, రెండవ ముక్కపై ఎక్కకుండా, అంచులను అతికి ఒకటిగా చేయటం. పెద్ద చిత్రాలను తయారు చేసేటప్పుడు, ఆ చిత్రాల కొన్ని భాగాలను విడివిడిగా ముందు తయారు చేసి, తరవాత వాటిని ఈ పద్ధతిలో అతుకుతారు

Byzantine · బైజాంటీయ

రోమన్ సామ్రాజ్య పతనానంతరం ప్రాచ్య భాగంలో రూపొందిన క్రైస్తవ సామ్రాజ్యంలో వర్ధిల్లిన కళను ఉపయోగించే విశేషణం. కాన్‌స్టాంటినోపిల్ నగరము రాజధానిగా ఆ సామ్రాజ్యం మనినంత కాలం క్రీ. శ. 330 మొదలుగా ఆ కళ వర్ధిల్లింది ఈ కాన్‌స్టాంటినోపిల్ ఉన్న స్థానంలోనే ప్రాచీన కాలంలో బైజాంటియం అనే గ్రీకు నగరం ఉండేది. అందువల్లనే ఈ కళకు బైజాంటీయ కళ అనే పేరు వచ్చింది క్రీ. శ. 1450 ప్రాంతంలో తురుష్కులు, కాన్‌స్టాంటినోపిల్‌ను వశపరచుకోవటంతో ఆ కళ అంతరించింది. ఆ కాన్‌స్టాంటినోపిల్ నగరము ఈ కాలంలో ఇస్తాన్‌బుల్ అని వ్యవహృతమవుతున్నది.

బైజాంటీయ కళ అచ్చంగా మతపరమైనది. ఆ కాలంలో చర్చీలను చిత్రాస్తరాలతో, భిత్తి చిత్రాలతో, రాతి చెక్కడాలతో సమగ్రంగా అలంకరించారు ఇటలీలో రావెన్నా నగరపు దేవాలయాలలోను ఇటువంటి కళ కనపడుతుంది. ఈ రావెన్నా నగరము ఒకప్పుడు రోమన్ రాజధానిగా ఉండి, క్రీ.శ. 584 నుండి 752 వరకు ప్రాచ్య క్రైస్తవ సామ్రాజ్యానికి సామంత రాజ్యంగా ఉండనది.

క్రీ. శ. 726 నుంచి 824 వరకు చెలరేగిన విగ్రహారాధనా వ్యతిరేకోద్యమపు కాలంలో జ్యామితీయరూపాలు, వృక్ష లతా గుల్మాది రూపాలు ఈ కళలో అభివృద్ధి చేందాయి. తరవాత వచ్చిన విగ్రహాలు క్రైస్తవాగమాలను అనుసరించి ఉన్నాయి. శిల్పము అల్పోల్బణ రూపాలకే పరిమితమైనా దంత, లోహ, ఆభాసికల పనితనంలో, గ్రంథచిత్రణంలో, ఈ కళ గొప్ప స్థాయిని అందుకొన్నది. ఆనాటి వాస్తుకళ హెల్లెనీయ, రోమన్, ప్రాచ్య శైలుల సమ్మేళనమై అలంకారపూర్ణంగా ఉండినది.

C

cabinet picture : *సముద్గ చిత్రం*

సౌరణి (*easel*)పై శాబికను ఉంచి రచించే చిన్న చిత్రం ఇది సాధారణంగా 75 సెం మీ వెడల్పుకు మించి ఉండదు ఇండ్లలో చిన్న చిన్న గదులలో వ్రేలాడ దీయటానికి, దగ్గర నుంచి చూడటానికి ఈ చిత్రాలు అనువుగా ఉంటాయి.

cabinet work : *సముద్గ రచన.*

కొయ్యను, అందుతోపాటుగా గాజు పలకలను కూడా కొన్ని సందర్భాలలో వాడి, సొరుగులు గల పెట్టెను తయారు చేసే పని

cable : *ప్రరజ్జువు*

cabochon : *గోళాలంకృతి.*

కొయ్యలో గాని, రాతిలో గాని అర్ధ గోళాకారంగా, ఉబ్బెత్తుగా ఉండే లతాదుల గండరింపు

cachet *సంకేత ముద్ర*

సంతకాలకు బదులుగా వాడే ఒక విధమైన ముద్ర దీనిలోని అక్షరాలు అందంగా, జంతువుల, ఆకుల, పూల రూపంలో అలంకృతాలై ఉంటాయి

Cadmium green : *కాడ్మియం హరితం.*

శాశ్వత హరితానికి ఒక పర్యాయ పదం. కాడ్మియం అనేది ఒక లోహం.

cadmium red : *కాడ్మియం ఎరుపు.*

ఈ ఎరుపులో అనేక విధాలున్నాయి. కాడ్మియమ్ సల్ఫైడ్, కాడ్మియమ్ సెలనైడు అనేవి వివిధ నిష్పత్తులలో కలియటం వల్ల ఈ ఎరుపు రంగులు తయారవుతున్నాయి (తక్కిన వివరాలకు చూ: *cadmium yellow*)

cadmium yellow : *కాడ్మియం పసుపు.*

ఈ పసుపు రంగులు కాడ్మియం సల్ఫైడ్ నుంచి తయారవుతాయి ఈ పసుపు రంగులు గానీ, కాడ్మియం ఎరుపు రంగులుగానీ, మన్నిక గలిగి, సాంద్రమై, తేజోవంతంగా, కాంత్యభేద్యాలై ఉంటాయి. కళాకారుడు ఉపయోగించే వర్ణాలలో ఇవి చాలా ముఖ్యమైనవి.

Caen stone : *కేనీయ శిల.*

మీగడ చాయ గల ఒక విధపు సున్నపు రాయి, మృదువుగా,లేతరంగు గలిగి ఉంటుంది. ఇది ఫ్రాన్స్ దేశమున నార్మండీలో 'కేయన్' అనే చోట లభిస్తుంది. ఆధునిక ఆంగ్లశిల్పులు దీన్ని శిల్పంలో వాడుతున్నారు. గృహాంతరపు అలంకరణకు ఇదిబాగా పనికివస్తుంది. ఇది మలచటానికి చాలా అనువైనది. దీనిలోని చార కూర్పు చాలా రమ్యంగా ఉంటుంది.

caeruleum : *సెరూలియం.*

ఆకాశ నీలిమ వర్ణానికి లాటిన్ భాషా పదం ఈజిప్టు నీలిమకు ఇది పర్యాయ నామం. (చూ: *cerulean blue*)

calcimine or kalsomine : *ఆలేప సుధ.*

తెల్ల మట్టి, సుద్ద, సరేస్సులను, నీటిలో కలిపి తయారు చేసే లేపం ఇది ఇంటి కప్పులకు గాని, గోడలకుగాని వేయటానికి ఉపయోగిస్తుంది. ఇది చాల తెల్లగా ఉంటుంది. దీన్ని నీటితో చెరిపివేయ వచ్చు.

calcination . *భస్మీకరణం.*

calcine : *భస్మీకరించు.*

బట్టీలో వేసి ఎక్కువ ఉష్ణోగ్రతతో కాల్చటం ఇట్లా కాల్చడం వల్ల ఒక పదార్థాన్ని మెత్తటి పొడిగా చేయవచ్చు. మట్టి రంగుల ఛాయలను మార్చటానికీ, ఖనిజాలలోని నీటిని తీసివేయటానికి భస్మీకరణం పనికి వస్తుంది

calcined magnesite . *భస్మీకృత మాగ్నసైటం.*

ఆక్సీ క్లోరైడ్ సిమెంట్‌ను తయారు చేయటానికి పనికి వచ్చే వివిధ పదార్థాలలో ఇది ఒకటి మెగ్నీషియమ్ కార్బొనేట్‌ను-దానిలోని 90% మెగ్నీషియమ్ ఆక్సయిడుగా మారేంత వరకు-వహించడం వల్ల ఇది రూపొందుతుంది

Caledonian brown . *కెలెడోనియా కపిలం*

సహజ సిద్ధంగా భూమిలో లభించే ఒక మట్టి రంగు. తప్త స్యేన్నాన్ని, ఇది కొంత వరకు పోలి ఉంటుంది. అయితే పూతరంగుగా అంతగా గణనీయం కాదు.

Caledonian white : *కెలెడోనియా తెలుపు.*

పూతపనికి పనికివచ్చేదిగా 19 వ శతాబ్దిలో వాడుకలో ఉండిన ఒక వర్ణ ద్రవ్యం. లెడ్ క్లోరో - సల్ఫయిట్ అనేది దీని రాసాయనికనామం. అయితే దీన్ని ఇపుడు చాలా అరుదుగా ఉపయోగిస్తారు.


calendering : *స్నిగ్ధీకరణం.*

రెండు రోలర్లమధ్య ఏదైనా ఒక కాగితాన్ని గానీ, గుడ్డను గానీ ఉంచి, ఒత్తిడి కలిగించి నునుపుదనము తేవటం ఆ ఒత్తిడిని ఎక్కువ చేసినప్పుడు అటువంటి వస్తువుకు మెరుగు కూడ వస్తుంది.

calf-skin glue: *మేలి జిగురు; మేలి సరేషను.*

calipers: *సందంశ మాపకం.*

పట్టుకారు లాగా ఉండే ఒక విధమైన కొలత పరికరం శిల్పులు వాడే ఇటువంటి పరికరాన్ని కొయ్యతో చేసి, చివర లోహపు పట్టుకారును బిగించేవారు. ఇప్పుడీ సాధనం



సందంశ మాపకం

అల్యూమినియంలో తయారవు తున్నది. శిల్పాల కొలతలు తీసుకోవటానికీ, శిల్పాల నకళ్లను తీసుకోవటానికి ఇది బాగా పనికి వస్తుంది. వివిధ ప్రమాణాలలో ఇవి తయారవుతున్నవి.

calligraphy: *లిపి చిత్రణ; అక్షర విన్యాసం.*

కళాత్మకమైన చేతివ్రాత. అలంకరణ సాధించడంలో లిపిలోని సహజత కొంత తగ్గి పోవచ్చు. వీటిలో మూడు ముఖ్య శాఖలు-గోతిక్, రోమన్, ఇటాలిక్-ఉన్నాయి ఇవి 12 - 15 శతాబ్దాల మధ్య రూపుగొన్నవి. ఈ చిత్రణ నిమిత్తం ప్రత్యేకమైన లేఖినిని వాడతారు. దీన్ని రమ్యలేఖని (*lettering pen*) అంటారు అయినా మధ్యయుగాల లోని వ్రాతప్రతులలో ఇటువంటి చిత్రణకై

ఈకలను, సూదిగా చెక్కిన పుల్లలను వాడే వారు.

calm : కేమిక.

came అనే దానికి పర్యాయ రూపం.
(చూ : *came*)

Calvary cross: *కల్వారీ సిలువ.*

మూడు మెట్లు గల దిమ్మెపై కట్టిన లాటిన్ సిలువ (చూ: *cross*). ఈ మూడు మెట్లు క్రైస్తవ మత మూల లక్షణాలైన శ్రద్ధ, ఆశ, వదాన్యత అనే వాటికి చిహ్నాలు.

camaieu: *వర్ణైక చిత్రం*

ఒకే రంగు యొక్క వివిధములైన ఛాయలతో రచించిన చిత్రం. దీన్ని బూడిద రంగు ఛాయలలో రచించినప్పుడు ధూసర వర్ణైకం (*grisaille*) అనీ, పసుపు రంగు ఛాయలలో రచించినప్పుడు పీత వర్ణైక (*cirage*) మనీ అంటారు. ఈ రీతిలో గోడలపై చిత్రించే రంగవల్లులూ, ఇతర అలంకరణలూ ఉల్బణ శిల్పం మాదిరిగా కనపడతాయి.

Cambodia, art of : *కాంపూచియా కళ.*

క్రీ. శ. 1వ శతాబ్దిలో భారతీయ సాహసికులు కొందరు, ఆగ్నేయాసియాలోని కాంపూచియాలో దిగి అక్కడ ఒక రాజ్యం నెలకొల్పారు. వారు అక్కడ క్రమంగా హీనయాన బౌద్ధమతాన్ని, హిందూమతాన్ని ప్రవేశపెట్టగా, ఆ మత సంప్రదాయాలను ఆశ్రయించిన కళాసంపత్తి ఆ దేశంలో విశేషంగా రూపు దాల్చింది. అయినా హిందూ మతందే పైచేయి. అందు వల్లనే ఇప్పుడు కానవచ్చే ఆనాటి విగ్రహాలలో శివ, హరిహర విగ్రహాలు ఎక్కువ. వీనికి సమకాలీన పల్లవ శిల్పాలతో సాన్నిహిత్యం ఎక్కువ. ఇక కాంపూచియాలోని బౌద్ధశిల్పాలలో గుప్తశైలి కానవస్తుంది. ఇక్కడి ఆలయ వాస్తువు చాలవరకు జావాలోని ఆలయ శిల్పాన్ని అనుసరించి, క్రమక్రమంగా ఆలయ నిర్మాణము సుమేరువును అనుకరించాలి అనే అభిప్రాయం బలపడింది. ఆ దేశంలో ఈ నాటికీ కన్పించే అంకార వాట్ మొదలైన ఆలయాలు ఈ కోవకు చెందినవే.

Camden town group : *కామ్‌డెన్ నగర బృందం*

1911లో లండన్‌లో ఏర్పడ్డ ఒక సు[illegible] సిద్ధ కళాకార బృందం. గగూయెన్, వా[illegible] గోల శైలిచే ప్రభావితులైన సిక్కె[illegible] హెరాల్డ్ గిల్‌మన్ మొదలైన వారు తమ క[illegible] సూత్రాలు, అప్పటి న్యూ ఇంగ్లిష్ ఆర్ట్ [illegible] వారు ఆమోదించిన కాంతి ఘటనలకు పోనందువల్ల తామే స్వయంగా ఒక ప్రత్యే[illegible] కళాకార బృందంగా ఏర్పడి, దానికి కామ్[illegible] టౌన్ గ్రూప్ (కామ్‌డెన్ నగర బృం[illegible] అని పేరు పెట్టుకున్నారు. అందున పైవా[illegible] గాక లూసియెన్ పిస్సారో, ఆగస్టస్ జా[illegible] హెన్రీ లాంబ్, కళా విమర్శకుడైన ఫ్రా[illegible] రట్టర్, రాబర్ట్ బెవాన్, వాల్టర్ బేర[illegible] చార్లెస్ జిన్నర్, విన్‌డామ్, జేమ్స్ ఇన్నెస్, జె బి మేన్సన్ సభ్యులుగా ఉ[illegible] స్పెన్సర్ గోర్ ఈ బృందానికి అధ్య[illegible] ఈ బృందము నాలుగు కళా ప్రదర్శ[illegible] నిర్వహించిన తరవాత 1913లో [illegible] బృందంలో లీనమైంది.

came or calm : *కేమ్; గాడిబద్ద;* [illegible]

రంగుగాజు పలకలను కిటికీలకూ, [illegible]లకూ అమర్చటానికి ఉపయోగించే చట్రం. ఈ చట్రపు బద్దల అంచులలో

లుంటాయి ఈ గాకులంలో గాజు పలకల అంచులను దూర్చి బిగిస్తారు. చిత్రాలను ఇటువంటి చట్రాలలో బిగించినప్పుడు ఈ బద్దలు కూడ చిత్రాలలో భాగాలుగా కనపడతాయి.

camel hair : *క్రమేలక రోమాలు.*

తూలికకై ఉపయోగించే మృదువైన రోమాలు. దీని పేరులో ఒంటె (*camel*) పదం ఉన్నా, వాస్తవానికి ఉడుతతోకలో ఉండే వెంట్రుకలనే దీనికి వాడతారు. ఉడుత రోమాలు తారుచౌక గాబట్టి వాటితో చేసిన తూలికలను పిల్లలు సైతం విశేషంగా వాడుతున్నారు.

camera lucida : *రూప ప్రసారిణి*

ఒక వస్తువు రూపాన్ని, ఒక ఉపరి తలంపై ప్రసరింప జేయటానికి ఉపయోగించే సాధనం అట్లా ప్రసారితమయ్యే రూపపు బాహ్య రేఖను అనుసరించి గీతలను గీయవచ్చు మూలవస్తువు యొక్క రూపాన్ని ఈ సాధనపు సాయంతో మనకు కావలసిన ప్రమాణానికి ప్రసరింపజేయవచ్చు. దీన్ని వ్యాపార కళలో ఎక్కువగా వాడతారు ఇది వివిధ ప్రమాణాలలో లభిస్తుంది. దీన్ని 1674లో రిచర్డు హూక్ కనిపెట్టాడు.

camera obscura : *ప్రసార పేటిక.*

ఒక చిత్రం, లేదా దృశ్యం యొక్క ప్రతికృతిని తయారు చేయటానికి పనికివచ్చే సాధనం స్వేచ్ఛగా ఒక చిత్రపు ప్రతికృతిని రచించటంకన్నా ఈ పద్ధతి ఎక్కువ సులభం ఒక పెద్దపెట్టెకు ఒక వైపున ఉన్న రంధ్రానికి జమిలి కుంభాకార కటకాలను బిగిస్తారు ఈ కటకం ద్వారా వస్తువు నుంచి కాంతి ప్రసారితమైనప్పుడు, వస్తువు యొక్క ప్రతిబింబము, దగ్గరఉన్న పలచని కాగితంపైన గానీ, స్వల్ప ప్రసారకమైన గాజు ఫలకంపై గానీ ఏర్పడుతుంది. దాన్ని అనుసరించి రేఖలను గీయవచ్చు. పూర్వము ఒక గదినే పూర్తిగా ఇటువంటి పెట్టెలాగా వాడేవారు దీన్ని ఆధునిక కెమేరాలకు నాంది అని చెప్పవచ్చు. ఈ ప్రసార పేటిక ప్రస్తుతం వాడుకలో లేదు

camp : *శిబిరం; నివేశనం; విడిది; మజిలీ.*

camouflage paint : *షహనా వర్ణం.*

camphorwood : *కర్పూరదారువు*

సువాసనాయుతమగు ఒక కఠిన దారు విశేషం. తైవాన్, బోర్నియోలలో మాత్రమే కానవచ్చే ఒకవిధపు కర్పూరవృక్షము వల్ల ఇది లభిస్తున్నది. 10 సెం మీ మందం ఉండే పలకల రూపంలో ఈ చెక్క ఆ దేశాల నుంచి ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నది.

Camunian art : *కెమోనికా కళ.*

ఇటలీ దేశంలో ఆల్ప్స్ పర్వతాలలో, బ్రెస్కియా నగరానికి ఉత్తరాన, కెమోనికా లోయలో శిలలపై కనపడే ప్రాచీన అధిరేఖనాలు. నవ్యశిలా యుగపు ఉత్తరార్ధం మొదలుగా వివిధ కాలాలకు చెందిన అధిరేఖనాలు ఇక్కడ కనపడతాయి. క్రీ.పూ 16లో రోమనులు ఆ ప్రాంతాన్ని జయించే వరకు ఆ కళ అక్కడ రాజించినట్లు నిదర్శనా లున్నాయి. ఈ శతాబ్దపు ఏభైలలో ఇజ్రాయెల్ దేశపు మానవ విజ్ఞానవేత్త యెమ్మాన్యుయెల్ అనాతి అనే అతడు ఈ లోయలోని అధిరేఖనాల అవశేషాలన్నిటిని పరిశోధించి, సమాచారాన్ని సేకరించాడు.

Canada, National Gallery of : *కెనడా జాతీయ కళా శ్రేణిక.*

ప్రసిద్ధ కళావస్తు సేకరణకై 1880లో కెనడాలో నెలకొన్న శ్రేణిక. అత్యుత్తమ స్థాయికి చెందిన కళాఖండాలను మాత్రమే ఇది సేకరిస్తుంది. తమ వనరుల హద్దు లో ఈ నియమాన్ని, ఈ శ్రేణికను నిర్వహించే ధర్మకర్తృ సంఘం పాటించడం వల్ల ప్రపంచపు చిన్న శ్రేణికలన్నిటిలో గణనీయమైన ఖ్యాతిని ఈ శ్రేణిక ఆర్జించింది.

Canada, Royal Canadian Academy. *కెనడా రాయల్ అకాడెమీ.*

కెనడాదేశపు కళాకార పరిషత్తు 1880లో ఇది వ్యవస్థితం సుప్రసిద్ధులైన చిత్రకారులు, శిల్పులు, వాస్తువిదులు, ముద్రాంక నిర్మాతలు, ఆలంకారిక కళావిదులు ఇందులో సభ్యత్వం పొందటానికి అర్హులు తమ తమ రచనలలో ప్రసిద్ధిని, పరిగణనను ఆర్జించిన వారిని ఈ కళాకారులు కెనడా జాతీయ శ్రేణికలో భద్రపరుస్తారు.

Canadian art: *కెనడా కళ.*

మొదట్లో ఫ్రెంచివారి వలసగాను, తర్వాత బ్రిటిష్‌వారి వలసగాను ఉండి, తరవాత ఆధినివేశ ప్రతిపత్తిని ఆర్జించిన కెనడాలో 17వ శతాబ్ది ఉత్తరార్ధం మొదలుగా కళ క్రమాభివృద్ధిని సాధించింది ఆయా కాలాలలో, ఫ్రాసు, ఆంగ్ల కళా శైలులు ఈ దేశపు కళపై తమ ప్రభావాన్ని ప్రసరింప చేశాయి.

canalete or canaletta: *జరస్కాంతం.*

వెస్ట్ ఇండీస్ దీవులలో పెరిగే 'కార్డియా జరస్కాంత' వృక్షం నుంచి లభించే ఒక కఠిన సాంద్ర దారు విశేషం దీనిలో లోహపు మెరుపు కలిగిన నల్లని చారలు కనపడతాయి. ఈ కొయ్యలోని చేవకర్రకు నీలలోహిత ఛాయ కల ఊదా రంగు ఉంటుంది. 2.5 సెం మీ మందం గల చెక్కల రూపంలో ఇది లభిస్తుంది.

candelilla wax. *కండీలిలా మైనం*

గోధుమ రంగు గలిగి, ఉప్పొజ్జ జన్యమైన ఒక రకపు మైనం. మెక్సికోలోను, యు స్టే. లోని టెక్సాస్‌లోను లభించే ఒక విధపు అడవి మొక్కలనుంచి దీన్ని తయారు చేస్తారు కర్నాబా మైనం తరవాత కాఠిన్యంలో దీనికే పేరున్నది. దీని ద్రవీభవన విస్తృతి 67°- 71° సెం గ్రే.

canopy: *వితానం; చాందినీ*

వాస్తువులో ఒక శాల, లేదా గూటిపై అమరి ఉండే చిన్న పై కప్పు; దీనిపై వివిధాలంకరణలు కూర్చడం జరుగుతుంది.

cantharus: *యవన పాత్ర.*

1 రెండు పక్కలా చక్కగా అలంకృతములైన పిడులు, కింద కాళ్ళు ఉండే గ్రీకు పింగాణి పానపాత్ర

2 చర్చిలలో పవిత్ర జలాన్ని ఉంచుకొనే పాత్ర

canvas. *కాటికం; కేన్వాసు, శణవస్త్రం.*

తైల చిత్రణకు ఉపయోగించే లావైన, గట్టి, ముతక గుడ్డ. దీనిపై తైలవర్ణాన్ని పట్టించటానికి అనువుగా తెల్ల భూమికను తయారు చేస్తారు. ఇటువంటి గుడ్డను వేరే వేరే పన్నాలతో తయారు చేసే ప్రసిద్ధ

సంస్థలున్నాయి. సాధారణంగా కాటికను చట్టంపై బిగించి, తర్వాత చిత్రాన్ని వేస్తారు. ఒక్కొక్కప్పుడు, కాటికను పరచి, చిత్రాన్ని దానిపై రచించిన తరవాత గోడపైగానీ, చెక్కపైగానీ దాన్ని అతకడం కూడా ఉంది. ఈ ప్రక్రియను అనులగ్నం (*Marouflage*) అంటారు 'కాటిక', అనే పదాన్ని పట్టంలో బిగించిన తైల చిత్రణకు సంసిద్ధంగా బజారులో లభ్యపడే దానికి, అటువంటి తైల చిత్రానికి కూడ వాడతారు. కాటికను స్వయంగా కూడా తయారు చేసుకోవచ్చు. ముతక పట్టా గుడ్డను తీసుకొని, దానిపై ఒక వంతు జింకాక్సైడు, రెండు వంతుల సుద్ద పొడి, ½ వంతు అవిసె నూనె, తగినంత నీరు కలిపి రెండు పూతలు పూయాలి.

canvas board: *కాటికా స్తరిక; కేన్వాస్ బోర్డు.*


తైల చిత్రణకై సిద్ధం చేసిన కాటికను అతికించిన గట్టి అట్ట, లేదా పలక మోసుకొని పోవటానికి ఇది అనువుగా ఉండటం వల్ల ఆరుబయట చిత్రణకు కూడా పనికి వస్తుంది. ఇది చౌకగా లభించటం చేత, విద్యార్థులకు కూడా ఉపయోగకరమైంది.

canvas carrier: *కాటికా వాహనం.*

రెండు కాటికా చిత్రాలను ముఖాముఖి పెట్టి బంధించి తీసుకొని పోవటానికి ఉపయోగించే సాధనం. ఈ సాధనంలో కాటికలను పట్టుకొని ఉండటానికి రెండు లోహపు చిడుతలు (క్లిప్పులు) ఉంటాయి. ఒక పిడి కూడా ఉంటుంది. తడి ఆరక పోయినా, చిత్రాలను చెరిగిపోకుండా మోసుకొని పోవటానికి ఈ సాధనం పనికి వస్తుంది.

canvas pin or canvas tack : *కాటికాకీలం.*

అరఅంగుళం మందం గల గుండ్రని లోహపు లేదా కొయ్య బిళ్ళకు రెండు వైపుల మొనదేలిన, మేకు అమర్చిన సాధనం ఒక కాటికకు



కాటికా కీలం

నాలుగు మూలలా ఇటువంటి కాటికా కీలాలను గుచ్చి వాటిపై ఇంకొక కాటికను తిరగేసి ఉంచ నొక్కితే, రెండింటినీ ఒకటిగా తీసుకొనిపోవచ్చు. ఇందు వల్ల తడిగా ఉండే రెండు కాటికలను చెడిపోకుండా తీసుకొని పోవచ్చు.

canvas sizes, French : *కాటికా పరిమాణాలు (ఫ్రెంచి)*

చట్టంలో బిగించి అమ్మే కాటికలు, ఫ్రాన్స్ దేశంలో మూడు పరిమాణాలలో లభిస్తున్నవి 1. ప్రకృతి దృశ్యం (*paysage*); 2. మూర్తి చిత్రం (*portrait*), 3. సాగర దృశ్యం (*marine*) అందులో 19 ప్రామాణిక పరిమాణాల కొలతలు, సెంటిమీటర్లలో ఈ దిగువ రీతిగా ఉన్నాయి.

పరిమాణ సంఖ్య	మూర్తి చిత్రం	ప్రకృతి దృశ్యం	సాగర దృశ్యం
1	22×16	23×14	22×12
2	24×19	24×16	24×14
3	27×22	27×19	27×16
4	33×24	33×22	33×19
5	35×27	35×24	35×22
6	41×33	41×27	41×24
8	46×38	46×33	46×27

10	55×46	55×33	55×33
12	61×50	61×46	61×38
15	65×54	65×50	65×46
20	73×60	73×54	73×50
25	81×65	81×60	81×54
30	92×73	92×65	92×60
40	100×81	100×73	100×65
50	116×89	116×81	116×73
60	130×97	130×89	130×81
80	146×114	146×97	146×89
100	162×130	162×114	162×97
120	195×130	195×114	195×97

పైవాటి పేర్లను బట్టే, వాటి ఉపయోగం వ్యక్తమవుతున్నది. కాని ప్రస్తుతం వాటిని కళాకారులు ఆ పేర్లకు అనుగుణంగా మాత్రమే వాడటంలేదు అయినా కొలతల పరిమితులవల్ల చిత్రాలు తయారు చేయడం సులభమవుతున్నది.

canvas sizes, landscape : *ప్రకృతి దృశ్య శాటికా పరిమాణాలు.*

ప్రకృతి దృశ్యంను చిత్రించటానికి ఉద్దేశించినవి. అమెరికాలలో మూడు పరిమాణాల శాటికలున్నాయి. వాటికొలతలు అంగుళాలలో, 30×50; 36×54, 40×60

nvas sizes, portrait · *మూర్తి చిత్రణ శాటికా పరిమాణాలు.*

అమెరికా, ఇంగ్లండులలో మూర్తి చిత్రణకు వాడే శాటికలలో ఈ క్రింది పరిమాణాలున్నాయి. (కొలతలు, అంగుళాలలో)·

బిషప్ నిలువు	70×106
పూర్తి నిలువు	58×94
చిన్న నిలువు	52×88
బిషప్ అర నిలువు	44×56
అర నిలువు	40×50
చిన్న అర నిలువు	84×44
కిట్ కేట్	28×36
ముప్పాతిక నిలువు	25×30

పూర్తి నిలువుశాటికలు పూర్ణ మూర్తి చిత్రాలకు వాడతారు కిట్ కేట్ పరిమాణపు చిత్రాలు చిన్న గదులలో వ్రేలాడ దీయటానికి అనువుగా ఉంటాయి కిట్-కేట్ అనే పేరు గల క్లబ్బులోని సభ్యులు క్రిస్టఫర్ కేట్ తాలూకు భోజనశాలలో సమావేశమయ్యే వాళ్ళు వీళ్ళందరిని సర్ జ్యాఫీ నెల్లర్ అనే చిత్రకారుడు ఒకే చిత్రంలో చిత్రించాడు ఆ చిత్రపు పరిమాణానికి కిట్-కేట్ అనే పేరు వచ్చింది.

canvas tack : *శాటికా బంధం.*

(చూ· *canvas pin*)

capital : *స్తంభమకుటం; స్తంభశీర్షం.*

caposcuola : *ప్రవర్తకుడు.*

తత్వశాస్త్రంలోగాని, కళలోగాని నూతన సంప్రదాయాన్ని నెలకొల్పే ఆచార్యుడు.

Cappagh brown : *కపాహ కపిశం.*

ఐర్లండులో సహజ సిద్ధంగా లభించే ఒక విధపు కపిశ వర్ణం గల మట్టిరంగు తృణమణిని ఇది పోలిఉండటం యథార్థమే అయినా, రంగుగాగాని, వర్ణద్రవ్యంగా గాని, గుణ విశేషాలలో దానికన్న తగ్గు స్థాయిలో ఉన్నది.

capriccio : *విలక్షణాలంకృతి.*

శిల్పాలలోగాని, చిత్రాలలోగాని వికృతం నుంచి కూడా అద్భుతాన్ని కలిగించే అలంకరణం.

caput mortuum : *వీప్పి రంగు.*

ఇండియన్ ఎరుపు కన్నా, ఎక్కువ నీల

వాకగానూ గాఢతరంగానూ ఉంది, చిరస్థాయి ఎరుపు రంగుగల ఇనుప భస్మానికి పూర్వం వాడుకలో ఉన్న పేరు. దీన్ని ఎవరూ ఇప్పుడు వాడరు.

Caravaggisti : *కరవజ్జీయులు.*

సుప్రసిద్ధ ఇటాలియన్ చిత్రకారుడు కరవజ్జియో (1573-1610) యొక్క సాంకేతిక పద్ధతుల వల్ల ప్రభావితులైన యువ కళాకారుల ఒక బృందం. 17వ శతాబ్దిలో తొలి దశకంలో వీరు ఇటలీని దర్శించి కరవజ్జియో రచనలను పరిశీలించి, ఆతని సాంకేతిక పద్ధతుల వల్ల - అందునా ముఖ్యంగా నాటకీయ వాస్తవికతను వెల్లడించే వెలుగు చీకటుల అమరిక వల్ల - ముగ్ధులై దాన్ని రచనలలోకి తీసుకొని రావటానికి యత్నించారు. వీరిలో ప్రముఖుడు ఓరేజియో జెన్‌టిలెస్చి.

carbon bisulfide : *కార్బన్ బై సల్ఫైడ్.*

బాష్పశీలమైన ఒక ద్రావణం. ఘాటైన, అసహ్యమైన వాసనను ఇది వెలువరిస్తుంటుంది. ఇది విషపదార్థం కూడాను. కొయ్యతో తయారైన కళాఖండాలను పరిరక్షించటానికి దీన్ని వాడతారు. కొయ్యకు పట్టే లద్దె పురుగులను ఇది నశింప జేస్తుంది.

carbon black : *శుద్ధమషీ; పక్కా మసి.*

లోహానికి తగిలిన పొగ ఇటువంటి మసిగా తయారవుతుంది. బెంజోల్‌ను కాల్చి బెంజోల్ నలుపును, అసితలీన్‌ను కాల్చి అసితలీన్ నలుపును తీయవచ్చు చమురు వల్ల వచ్చే పొగ నుంచి తీసే మసిని దీపపు మసి అంటారు.

carbonisation : *కర్బనీకరణం.*

carbon paper : *మసి కాగితం; మషీ పత్రం.*

carbon pencil : *బొగ్గు పెన్సిల్.*

సాధారణపు పెన్సిల్‌లాగా దీన్ని గ్రాఫైటుతో తయారు చేయక, దీపపు మసి వంటి దానితో తయారు చేస్తారు ఇది వేరేవేరే ఛాయలలో లభిస్తుంది. ఈ ఛాయలు కారు నలుపు మొదలు బూడిద నలుపు వరకు ఉంటాయి. స్కెచ్చిని రచించటంలో ఈ పెన్సిల్ బాగా పనికి వస్తుంది.

carbon pigments : *కర్బన వర్ణద్రవ్యాలు.*

స్వచ్ఛమైన, లేదా మలినమైన కర్బనం నుంచి తయారయ్యే నల్లని వర్ణద్రవ్యాలు. దంతపు నలుపు, ఎముక నలుపు, పక్కా మసి, బొగ్గు, దీపపు మసి, ద్రాక్ష బొగ్గు ఇటువంటివే. గ్రాఫైటు కూడ ఒక రకపు బొగ్గే అయినా ఈ వర్గానికి చెందదు.

carborundum : *కార్బరండం.*

సిలికాన్ కార్బైడ్‌తో తయారయ్యే సాన రాయి, లేదా మెరుగు కాగితం. తొలుత దీనిని కృత్రిమ రీతిలో తయారు చేసిన ఒక వ్యాపార సంస్థ వల్ల దీనికి ఈ పేరు వచ్చింది.

cardboard : *అట్ట; ఆస్తరిక.*

అట్టలు, లేదా ఆస్తరికలు. చిత్రాలకు తగిన ఆధారాలుగా 19వ శతాబ్ది నుండి మొదలిడి కళాకారులు వీనినిఉపయోగిస్తున్నారు. ఎట్టీఆనే కళాకారుడు, తన రమణీయ నగ్న చిత్రాలకు అట్టనే ఉపోద్ఘాతంగా వాడాడు. అట్టులే బోనార్డ్, వుయిలార్డ్, టౌలౌజ్ - లాట్రెక్ మొదలైన వాళ్ళు కూడా తమ రచనలకు అట్టనే వాడారు. ఈ ఇరవయ్యో శతాబ్దిలోని కళాకారులు అట్టకు జిగురును ముందుగ పట్టించటం జరుగుతున్నది.

carelessness . శ్రద్ధాహీనత.

cargo carrier . భారవాహ రథం, సరకు బండి

caricature . హాస్య చిత్రం

ఒక వ్యక్తిలోగాని, ప్రజా సమూహంలో



డావించీ రచించిన హాస్య చిత్రం



బెర్నినీ రచించిన ఒక హాస్యచిత్రం



హోగార్త్ లిఖించిన ఒక హాస్య చిత్రం

గాని, సంఘంలోగాని, సంస్థలోగాని ఉన్న లోపాలను, వ్యసనాలను అవహేళన చేయటానికి వ్యంగ్యాత్మకంగా, అతిశయోక్తులతో రూపొందించిన చిత్రం ఇందులో అన్ని రసాలను చూపించవచ్చు. మత, రాజకీయ, సాంఘిక, దోషాల విమర్శనల కిది చక్కటి ఆయుధం ఇది ఒక పరంపరా చిత్రంగా గాని, ఏకమాత్ర చిత్రంగా గాని ఉండవచ్చు. మొదటి నుంచి కళాకారులు ఇటువంటి చిత్రణను ఒక ఉబుసుపోక పనిగా చేపట్టారు అటువంటి వారిలో గణనీయులు: లియొనార్డో డావించి (1452-1519), జియాన్ లారెంజో బెర్నిని (1598-1680) విలియం హోగార్త్ (1697-1764) ఫ్రాన్సిస్కో గోయా (1746-1828), థామస్ రౌలాండ్‌సన్ (1756-1834), జేమ్స్ గిల్‌రే (1757 - 1815). చార్లెస్ ఫిలిపాన్ (1800-1862), థామస్ నాస్ట్ (1840-1902), మాక్స్ బీర్‌బోమ్ (1872-1956), డేవిడ్ లో (1891-1963).

carmine . జతువ వర్ణం.

చాల కాలం మనగలిగే ఎరుపు రంగు, మెక్సికోలోని కొక్కినీల్ అనే క్రిమినుంచి ఈ రంగు లభిస్తుంది. కళాకారుల పట్టాలో 16-

19 శతాబ్ది వరకు ఈ వర్ణం ప్రముఖ స్థానం వహించింది దీన్ని తయారు చేసే విధానాన్ని మొదట స్పెయిన్‌లో 1760 ప్రాంతంలో కనుగొన్నారు ఈ వర్ణంలో మేలిరకపు దానిని వెనిస్, యాంట్‌వెర్ప్, ఫ్రాన్స్‌లలో 17వ శతాబ్దిలో తయారు చేశారు. 18వ శతాబ్దికి చెందిన ఒక ఇంగ్లీషు రచయిత, ఈ రంగులో మేలిరకం తమ దేశంలో లభించకపోవడంతో తన దేశపు స్త్రీలనే నిందిస్తూ "ఉన్న మంచి రంగునంతటినీ తమ ముఖాలకే వాళ్ళు పూసు కొంటున్నారు" అని వ్రాశాడు 19వ శతాబ్ది చివరలో మంజిష్ఠపు ఎరుపు (మేడర్‌లేక్), అలి జారిన్ శోణవర్ణం వాడుకలోకి వచ్చిన తర వాత దీని వాడుక తగ్గింది ఈ వర్ణాలకే ఈ దిగువ పేర్లున్నాయి వియెన్నా లేక్, మ్యూనిచ్ లేక్, నకారటు కార్మైయిన్. జతుస వర్ణాన్ని చక్కగ అగ్నితప్తం చేయడం వ తప్త జతుస వర్ణం (బరన్ట్ కార్మైన్) అనే ముదురు గోదుమచాయ గల రంగు వస్తుంది

carmine red : *లాక్షికా శోణం.*

ఒక విధమైన లక్క ఎరుపు

carnation : *శరీర పాటలి*

యూరప్‌వాసుల సహజ శరీరచ్ఛాయను అనుసరించే రంగు ప్రస్తుతం ఈ పదం వాడుకలో లేదు

carnauba wax : *కర్నాబ సిక్థం; కర్నాబ మైనం.*

వనస్పతి సిక్థము లన్నిటిలో కఠినతమంగా ఇది పేరు పొందింది బ్రజిల్‌లోని ఒక వృక్ష జాతినుంచి ఇది లభిస్తున్నది దాని ద్రవీభవన బిందువు 83°, 86°C మధ్య ఉంటుంది ఈ సిక్థంలో పలురకాలున్నాయి. మీగడ వన్నె, పసుపుపాక తెలుపు మొదలుగా, ముదురు గోధుమ వరకు రంగులున్నాయి దీనికే బ్రజిల్ సిక్థం, లేదా బ్రజిల్ మైనం అని కూడా పర్యాయ నామాలున్నాయి

Carolingian art . *కరోలింజియన్ కళ*

క్రీ శ. 8వ శతాబ్ది మధ్యకాలం మొదలు 10వ శతాబ్ది వరకు వర్ధిల్లిన ఫ్రాంకు జాతీయుల కళ రోమన్ నాగరికతను పునరుద్ధరించాలని కలలు కంటూ షార్లమేన్ ప్రభువు సాగించిన కృషికి ఫలితంగా ఈ కళ వర్ధిల్లింది ఆ కాలంలో గ్రంథాలలోని చిత్రణ ఈ రీతిలో విస్తరించింది రోమన్, బైజాన్టైన్ కళలను ఇది పునరుజ్జీవింప జేసింది గ్రంథాల అట్టలపై బంగారును, వెండిని, విలువగల రాళ్ళను పొదిగి అలంకరణ చేసేవారు.

capenter's pencil : *వడ్రంగి పెన్సిలు.*

బద్దవాటుగ ఉండి కొయ్యపై గీయటానికి ఉపయోగించే పెన్సిల్.

carpet : *తివాచీ; అఘనిక.*

carpet area : *అఘన మానం.*

carpet weaver *తివాచి పనివాడు; అఘనికాకారుడు*

Carrara marble . *కర్రారా చలువరాయి.*

ప్రపంచ విఖ్యాతమైన చలువ రాయి ఇది ఇటలీలోని కర్రారా జిల్లాలో లభిస్తుంది దీని చాయ పలు మంచుతెలుపు నుంచి బంగారు చాయ వరకు ఉంటాయి దీనిలో అత్యుత్తమ మైంది, కొంచెం పారదర్శకంగా ఉండి, చక్కెరలాగా తీయగా ఉంటుంది. ప్రాచీన యుగంలోనే గాక,

మధ్య యుగ, పునరుజ్జీవన యుగాలలోను ఇది విరివిగా వాడబడింది. మైకేలేంజెలో చెక్కిన శిల్పాలన్నీ ఈ రాతిలో మలచినవే.

cartography : దేశపట రచన.

cartoon¹ : విపుల చిత్రం.


గట్టి కాగితంపై, పూర్తి పరిమాణంలో గీసిన విపులమైన చిత్రం. ఇది పరిపూర్ణ చిత్రాన్ని తయారు చేయటానికి ప్రాతిపదికగా ఉపయోగిస్తుంది. కార్టూన్ అనే పదం, కార్టనీ అనే ఇటాలియన్ పదం నుంచి ఉత్పన్నం. కార్టనీ అంటే ఆ భాషలో, చిత్రాలను గీసే కాగితం అని అర్థం. ఇటువంటి విపులచిత్రాన్ని భిత్తి చిత్రాలుగ మార్చటానికి వీలుండదు. విపుల చిత్రమున్న కాగితంలోని రేఖలను అనుసరించి భిత్తిపై చిల్లులను పొడిచిగానీ, గళ్ళు గీచి గానీ గోడపై చిత్రించేవారు. ఇటువంటి విపుల చిత్రాల సాయంతో భిత్తి చిత్రకళాకారుడేగాక, తన సహాయకులు కూడా దాని ఆధారంతో భిత్తి చిత్రణను సాగించటానికి వీలుండేది. ఈపద్ధతిగాజుపలకలనుఅతికి తయరు చేసే చిత్రణకు, గుడ్డపై చిత్రాలను నేయటానికి, చిత్రాస్తరాలకు కూడా ఉపయోగపడుతుంది. చిత్రాన్ని ఊహించిన చిత్రకారుడూ, దాన్ని తయారు చేసే పనివాళ్ళు వేరుగా ఉన్నప్పుడు ఈ పద్ధతి చాలా అవసరం. వాటికన్ భవనాలలో సిస్టైన్ చేపల్ లో ఉన్న నేతచిత్రాలకు ఆధారాలైన రేఫెల్ చిత్రాలు జగత్ ప్రసిద్ధాలు. వీటిలో కొన్ని లండనులోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో ఉన్నాయి.

cartoon² : వ్యంగ్య చిత్రం.

వ్యంగాత్మకమైన చిత్రం లేదా చిత్రాల వరస ఇందులో రచనా విధానానికి గాక రచనా వస్తువుకే ప్రాధాన్యం ఎక్కువ. ఇటువంటి చిత్రాలను సాధారణంగా రేఖలలోనే రచిస్తారు. వీటి ప్రయోజనం సాధారణంగా వినోదోల్లాససాధనే. అయినప్పటికీ రాజకీయ, సాంఘిక విషయాలతో ఘాటైన విమర్శలకును వీటిని బాగా ఉపయోగించవచ్చు.

cartouche¹ : అలంకార ముద్రిక.

విచిత్రంగా చెక్కిన ఆభరణ విశేషం. దీని మధ్య అండాకారంగాగానీ,వర్తులంగాగానీ ఒక రేఖ ఉంటుంది. దాని చుట్టూ లతాద్యలంకరణ ఉంటుంది.మధ్యనఉన్న ఖాళీభాగాన్ని అక్షరాలను చెక్కటానికి వినియోగిస్తారు. ఇటువంటి అలంకరణ రీతులు చిత్రాలలోనూ, దారుశిల్పాలలోను, సామాన్య శిల్పాలలోనూ ఉండవచ్చు.



అలంకార ముద్రికలు

ఇవి 16, 17వ శతాబ్దాలలో చాలా ప్రచారంలో ఉండేవి. పుస్తకాల అట్టలపై కూడా ఇటు

వంటి అలంకృతులను చిత్రించేవారు. ఈజిప్టు కళలో ఇటువంటి ముద్రికలు ఎన్నో తీరులలో కనపడతాయి. ఈ ముద్రికలపై ఉండే ఖాళీ జాగాలలో చక్రవర్తుల, దేవతల పేర్లు చెక్కే వారు

cartouche [2] **:** *అవర్తిక.*

సాలంకృతమై అంచు మడిచిపెట్టుండే ఫలక విశేషం. ఒక శాసనమో, లేదా రాజ ముద్రికో దీనిపై అమరి ఉంటుంది.

cartridge paper : *గరుకు కాగితం.*

గరుకుగా ఉండి, చౌకగా లభిస్తూ, చిత్రాలకు ఉపయోగపడే కాగితం. ఆంగ్లంలో కార్ట్రిడ్జి (తుపాకి తోటా) కాగితం అనటానికి ఒక కారణమున్నది. అటువంటి తోటాలను, ఇతర ప్రేలుడు వస్తువులను తయారు చేయటంలో కూడా ఈ కాగితాన్ని ఉపయోగించే వారు. అందువల్ల ఆ పేరు వచ్చింది.

carver : *తక్షకం.*

చివర కోణం కలిగిన ఒక విధపు పొట్టి కత్తి. దీని పిడికి తాడును ఒకదాన్ని చుట్టుతారు కొయ్యపై చెక్కుడు పనిలో దీన్ని ఉపయోగిస్తారు.

carving : *చెక్కుడుపని; తక్షణ కర్మ.*

శిల్పాల చెక్కుడు పని, ఈ పనికి కత్తులు, ఉలులు, పోగరలు, గొడ్డళ్లు, సుత్తులు సాధనాలు ఒక చేతితో ఉలిని పట్టుకొని రెండవ చేతిలోని సుత్తెతో కొడతారు. చెక్కటం, మలచడం. అనేవి శిల్పంలో రెండు ముఖ్య పద్ధతులు. ఈ కాలంలో లోహశిల్పాలలో అతకడం కూడా ప్రధానమైన పద్ధతిగా తయారైంది. చెక్కిన శిల్పాన్ని 'చెక్కడం' అని అనవచ్చు గాని 'శిల్పం' అనే పదమే కళాత్మకమైన చెక్కడానికి సరియైన పదం.

caryatid : *స్తంభకన్య.*

వాస్తుశిల్పంలో ప్రస్తరాన్ని మోయటానికి గాను ఏర్పడి ఉండే స్తంభాన్ని రూపొందించే స్త్రీ విగ్రహము. చూడటానికి బరువంతటిని ఇదే మోస్తున్నట్లు ఉంటుంది ఇటువంటివి అందంగా చక్కని పొడవైన దుస్తులలో ఉంటాయి. ప్రాచీన గ్రీసుదేశంలోని లాకోనియా రాష్ట్రంలోని 'కరియా' నగర కన్యల పేరును బట్టి గ్రీకు భాషలో ఇటువంటి స్తంభా



స్తంభకన్య

నికి కర్యాటెడ్ అనేపేరు వచ్చింది. ఈ కన్యలు 'ఆర్టెమిస్' విగ్రహం ముందు మత సంబంధ నృత్యాలు చేసేవారు. ఈ విధంగానే స్తంభం మీద మగ విగ్రహాన్ని చెక్కినప్పుడు దాన్ని గ్రీకులు 'అట్లాంటెస్' అని, రోమనులు 'తెలమాన్' అని వ్యవహరించారు. దీన్ని స్తంభపురుషుడు అనవచ్చు. భారతీయ శిల్పంలో కూడా ఇటు వంటివి ఉన్నాయి.

casein : *దధి చూర్ణం*

పాలలోని మాంసకృత్తులతో తయారయ్యే పదార్థం; ఇది జిగురుగాను, దధిచూర్ణ వర్ణాలలో వాహకంగాను ఉపయోగిస్తుంది. పెరుగును ఎండబెట్టి పొడి చేసినప్పుడు ఇది తయారవుతుంది. నీటిలో ఇది కరగాలంటే, ఆ నీటిలో అమ్మోనియా వంటి ఆల్కలీలు (క్షార పదార్థాలు) ఉండాలి. అందువల్ల దీన్ని ఉపయోగిస్తే, వర్ణాలు ఆరిన పిమ్మట, నీటి వల్ల చెరిగిపోవు. 19వ శతాబ్దిలో, ఇది మొదట్లో వ్యాపార స్థాయిలో ఉత్పత్తి అయింది. పురాతన కాలంలోనూ, దీన్ని రంగులలో ఉపయోగించి ఉండవచ్చు. 11వ శతాబ్దికి చెందిన లిఖిత గ్రంథాలలో ఇది ఉదాహృతం. దీన్ని సర్వీస్‌వలె వేడి చేసి, వాడే అవసరం లేదు.

casein colours : *దధిచూర్ణ వర్ణాలు.*

దధిచూర్ణం కలిపి తయారు చేసి, కళాకారులు ఉపయోగించే వర్ణాలు. కాలం గడచిన కొద్దీ ఇవి పెళుసుగ తయారవుతాయి. కాబట్టి వీనితో గుడ్డపై చిత్రించటం కూడదు. మందంగా ఈ రంగులను పూస్తే బీటలు వారుతాయి కాబట్టి పలచగనే పూయాలి. తైలవర్ణ చిత్రాలకు తొలిపూతగను, మెరుగుగాను వాడవచ్చు. 1940కు పూర్వం అమెరికాలో ఈ రంగులు విరివిగా వాడుకలో ఉండేవి. ఇటువంటి రంగులలో చాలా వాటిని ట్యూబులలో ఉత్పత్తి చేసి అమ్మేవారు.

casket : *కరండకం.*

cassel earth : *కాజలీ మట్టి.*

సహజ సిద్ధంగా లభించే గోధుమ వన్నె మట్టిరంగు. ఇందులో కర్బన పదార్థం చేరి ఉంటుంది. వాన్‌డైక్, కసీశాన్ని, ఇది చాలా వరకు పోలి ఉంటుంది. ఈ కాజలీ మట్టికే కోలోన్ మట్టి అనికూడా వ్యవహారం ఉన్నది.

cassel green : *కాజలీ హరితం.*

మాంగనీజు హరితానికి పర్యాయనామం.

cassone painting : *పేటికా చిత్రణ.*

ఇటలీ దేశవాసులు తమ గృహాలలో పెద్ద పెట్టెలపై, 15వ శతాబ్దంలో రమ్యత కొరకై చేసిన చిత్రణ. దీనిలో అలంకారాలు, ప్రకృతిలోని పవిత్రాలు, చెక్కడాలు కూడా ఉంటాయి. ఈ పేటికలను చక్కని నైపుణ్యంతో చేసేవారు. బొట్టిసెల్లి, పావ్‌లో, ఉచ్చెల్లో వంటి ప్రముఖులు ఇటువంటి చిత్రాలు రచించారు.

cast : *పోత.*

మూసనుంచి అచ్చుతీసే పద్ధతితో శిల్పానికి నకళ్లు తీసే పని.

casting [1] : *పోతపని.*

casting [2] : *నిషిక్తం.*

(పోతపోసిన విగ్రహం అనే అర్థంలో)

cast materials : *నిషిక్త ద్రవ్యాలు.*

casting plaster : *నిష్యంద సుధావిష్టం; పోత సుద్ద.*

ఒకరకమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్. మూసలో పోసి అచ్చులు తీయటానికీ తరవాత అవసరాన్ని బట్టి చెక్కి సరిచేయటానికీ అనువుగా ఉంటుంది. తెల్లగా, మృదువుగా ఉండి, సూక్ష్మ వివరాలను రూపంలో మలచటానికి ఇది పనికి వస్తుంది.

castor oil : *ఆముదం.*

ఎప్పటికీ ఆరని ఏకైక తైల విశేషం. కాని ఆల్కహాలులో పూర్తిగా కరగిపోతుంది. లాక్షా

వర్ణాలతో కలపటం వల్ల వాటి మెరుపుదనం పోయి, అవి ఆరటానికి కొంత వ్యవధి కలుగుతుంది

cast shadow : క్షిప్త ఛాయ.

చిత్రంలోని ఒక రూపపు నీడ ఇంకొక వస్తువుపై పడినట్లుండటం సహజ చిత్రణ దీనిని గమనించడం ముఖ్యం ఇట్టి, రూపాలను వాటినుంచి కలిగే ఛాయలను చిత్రించటంలో దృష్టిప్రక్రమ గతిని పాటించాలి. రూపము యొక్క సాంద్రత, స్థానం, ప్రమాణం, ఉన్నతి, చిత్రంలో చూపే వెలుతురు - అనే వాటిని బట్టి ఈ ఛాయ ఉండాలి ఇటువంటి నీడలను చూపే చోట్ల అనుభూతివాదులు అనేక పద్ధతులను వాడారు. 1920 నుంచి ఇటువంటి ఛాయలను చిత్రించటం తగ్గిపోయింది.

catenary curve : శృంఖల రేఖ.

రెండు చివరలు కొంచెం దూరంగా ఒకే ఎత్తున కట్టి వ్రేలాడదీసిన త్రాడువంటి వంపు ఇటువంటి వంపులు అలంకరణ చిత్రణలో సామాన్యంగా కనపడతాయి

caulking (tracing) : అనులేఖనం

కొంచెం పారదర్శకమైన కాగితాన్ని చిత్రంపై ఉంచి రేఖలను అనుసరించి గీయటం

cauteria . సిక్థక సామగ్రి.

మైనపు రంగులు వేయటానికి రోమనులు ఉపయోగించిన పరికరాలు ఈ పరికరాలలో రాగి, లేదా వెండి వర్ణ ఫలకం, దాని క్రింద ఉంచే నిప్పుల కుంపటి, చిత్రం వేయటానికి ఉపయోగించే రంగుచాకు మొదలగునవి ఉంటాయి.

alier, projection : ప్లుత ప్రక్షేపం.

(చూ : *oblique projection*)

cavetto : పుటరీతి.

కొంచెం లోతుకు చొచ్చుకొని ఉన్నట్లు వక్రరేఖగా తీరి ఉండే శిల్ప రీతి.

cavityless casting :

(చూ *lost pattern casting*)

cavo - relief : సుషిరోల్బణ రీతి

గుల్లగా ఉండే ఉల్బణ చిత్రణరీతి.

cavo-rilievo : గుహోల్బణం

(చూ : *relief*)

cedar, oil of . దేవదారు తైలం.

సిరా వర్ణాలలో కలిపే బంధకముల నుంచి చెడు వాసన రాకుండా ఉండటానికి కలిపే వాసన నూనె

ceiling : లోకప్పు; అంతశ్ఛాదనం.

celadon : వర్ణశ్యామం.

ఇనుము చేరిఉండే ఒక రకపు మార్తవ ద్యుతికం, ఎర్రని ఇనుప భస్మం (ఫెర్రిక్ ఆక్సైడు)ను ఆక్సీహరణాగ్నికి గురిచేసి నల్లటి ఇనుపభస్మా(ఫెర్రోసో-ఫెర్రిక్)న్ని, తయారు చేయటంలో ఇది సిద్ధిస్తుంది. ఇట్లా ఆక్సీహరణం వల్ల లభించే ద్యుతికపు రంగు ఆలివ్ ఆకుపసిమిగనో, ధూసరపు ఆకుపసిమిగనో, లేదా ధూసరంగానో ఉంటుంది వర్ణశ్యామ ద్యుతికపుమార్తవ సామగ్రి, చీనాదేశాన్ని పాలించిన సుంగ్ రాజవంశ కాలంలో ఆదరణ పొందింది, వపుష్టతను ఆర్జించింది. వర్ణశిలను ఇది పోలి ఉండటం వల్లనే చీనీయులు దీన్ని ఎక్కువగా అభిమానించారు. పాశ్చాత్య దేశాలలోనూ దీనికి అత్యధికాదరణ లభించింది.

celadons : ఆకుపచ్చవాక రంగులు.

celestial blue : *అంతరిక్ష నీలిమ.*

ఒక చౌకరకపు ప్రష్యన్ నీలిమ; దీనిలో 95% దాకా ముగ్గురాయి చేరి ఉంటుంది. చిరస్థాయి చిత్రణలకు ఇది ఉపయోగించదు

celite : సెలైట్.

తయారీ పూతరంగులలో జడ వర్ణద్రవ్యాలుగాను, పూరకాలుగాను, మంద్రకారులుగాను వాడకంలో ఉండే అగ్నిశిలా మృత్తికలలో చాలా తరగతులవాటికి వాడుకలో ఉన్న వ్యాపార నామం.

cell : *శీలికం; కోశిని.*

celluloid : సెల్యులాయిడ్; *కోశపటలం.*

ఒక విధమైన కల్పకానికి వ్యాపారనామం. సంయోజిత రీతిలో 1870లో తయారైన తొట్టతొలుతటి కల్పకమిది. దీనిని రూపొందించటంలో సెల్యులోజ్ నైట్రేట్ అనే రసాయనిక పదార్థం ప్రాతిపదికగా వినియుక్తం; కాని దానికి కల్పకతను సిద్ధింప చేయటానికి కర్పూరం వినియోగ మయ్యేది. ఈనాడు సంయోజిత యక్షధూపాలు అనేకములు, రసాయన శాస్త్ర వికసనం వల్ల తయారు కాగల్గుతున్నా, సెల్యులోజ్ నైట్రేటు ప్రాతిపదికగా కర్పూరంతో కలిపి తయారు చేసే కల్పకములకు వాడుక ఎక్కువగనే ఉన్నది. అయితే ఈ సెల్యులోజ్ (కోశికా) కల్పకములు లలిత కళలలో ఉపయోగించేందుకు, తగినంత చిరస్థాయిత ఉన్నవి కావు.

cellulose : *కోశిక;* సెల్యులోజ్.

cellulose acetate : *కోశికా అసితేతం.*

కోశిక నుంచి లభించే ఒక ఉత్పన్నం. ఛాయాచిత్రక పటలాలను, కల్పకములను, జవళీ తంతులములను, లాక్షా ద్రవ్యాలను తయారు చేయటానికి దీనిని ఉపయోగిస్తారు. పటలం (ఫిల్ము)ను తయారు చేయటానికి సెల్యులోజ్ నైట్రేటుతో తయారయ్యే ఫిల్ముకు సులభంగా నిప్పంటుకొంటుంది. కాని కోశికా అసితేతంతో తయారు చేస్తే అంతగా నిప్పంటుకోదు యితే కోశికా ఉత్పన్నాలలో ఏదీ తగినంత ధృతి ఉన్నది కాదు, కాబట్టి అవి చిరస్థాయి చిత్రణకుగాని, రచనకుగాని పనికి రావు.

cellulose cement · సెల్యులోజ్ సిమెంట్, *కోశికా సిమెంట్.*

అగ్నిదారుక (*pyroxylin*) లేదా కోశపటలికా ద్రవ్యాన్ని లాక్షాద్రావణంలో కలిపితే తయారైన జిగటగా ఉండే ఒక ద్రవ విశేషం. అధిసక్తకంగానూ, మరమ్మతు పనులలోనూ, వాడటానికి పనికివచ్చే ఈ ద్రవం నాళికలలో అమ్మకానికి లభిస్తున్నది. ఈ రకపు వాటిలో డూకో సిమెంటు అనబడేది ప్రశస్తం.

celullose nitrate or nitrocellulose : సెల్యులోజ్ *నత్రితం లేక నత్రిత* సెల్యులోజ్.

కోశపటలికా తంతులములను నత్రితీకరించటం వల్ల తయారయ్యే ఒక పారిశ్రామికపు ముడి పదార్థం లాక్షాద్రవ్యాల తయారీలో ఇది ముఖ్య సాధనద్రవ్యం ఎన్నో తీరుల కల్పకాలను పటలాలను తయారు చేయటానికినీ ఇవి ఉపయోగపడుతున్నవి; వీనితో తయారయ్యే లాక్షాద్రవ్యాలుగాని, కల్పకాలుగాని చిరస్థాయి చిత్రాల రచనకు ఉపకరించవు.

celotex : సెలోటెక్స్.

చక్కెరచెరకు పిప్పినుంచి తయారయ్యే

ఒక రకపు ఆస్తరానికి వాడుకలో ఉన్న వ్యాపార నామం. ఈ ఆస్తరపు నిర్మాణరీతి సడలుగా ఉంటుంది; తాంతవత చాల ముతకగా ఉంటుంది. దీన్ని కొందరు చిత్రకారులు వాడటం నిజమే అయినా, చిత్రపు ఆలంబనంగా ఇది అంతగా గణనీయం కాదు.

Celtic art : *కెల్టిక్ కళ.*

యూరపులోని ప్రాచీన జాతులలో ఒకటి అయిన కెల్టిక్ జాతి వల్ల ప్రవర్తిల్లిన కళా విశేషం. మొదట క్రీ పూ 5వ శ లో దక్షిణ జర్మనీలోను, తూర్పు ఫ్రాన్సులోనూ వసించే కెల్టిక్ తెగల నాయకుల ఆదరణలో రూపు గొన్న ఈ కళ కాలక్రమంగా కెల్టిక్ జాతి వారితో పాటుగా యూరపులో అత్యధిక భాగంలో వ్యాపించి ఎన్నో రీతుల వికసించింది. ఇటలీ నుంచి ప్రాచీన గ్రీకు కళా శైలులతో పాటుగా ప్రాచ్య కళా రీతులను కూడా వీరు గ్రహించి, వాటికి తమ ప్రతిభతో కొత్త కొత్త రూపాలను కల్పించారు. వీరి శిల్ప రచన బంగారంలో, కాంస్యంలో ఎక్కువగా కనపడుతున్నది. క్రీ పూ. 8వ శతాబ్దిలో ఇది బ్రిటనుకు వ్యాపించింది. ఆధిరేఖనంలో జంతు రూపాలు ఈ కళలో ఎక్కువగా కనపడతాయి.

Celtic cross : *కెల్టు సిలువ.*

గుండ్రని చట్రం ఉండే లాటిన్ సిలువ. దీనిని ఆయోనా సిలువ అని కూడా అంటారు

cement : *సిమెంటు; ఆబంధకం.*

1. రెండు పదార్థాలను సంధించటానికీ, లేదా మరమ్మతు చేయటానికీ ఉపయోగించే ఏదైనా ఒక పదార్థం. ఉదా: రబ్బరు సిమెంటు, పెంకు సిమెంటు, సెల్యులోజ్ సిమెంటు.

2. కట్టుబడిపనిలో వాడే ఒక పదార్థం. సున్నం, ఇసుక, అల్యూమినా నే మట్టి ఈ సిమెంటు తయారీలో వినియుక్తాలు అవుతున్నాయి.

cement fondu : *అల్యూమినీ సిమెంటు.*

దీనిని శిల్పాల పోతలో వాడతారు. ఇది నాలుగు గంటలలో గట్టిపడుతుంది. దీనిని ఇసుకతో కలిపినప్పుడు కాంక్రీటులాగా తయారవుతుంది. ఇంకా వేరు రీతుల పదార్థాలను కలిపి దీన్ని మార్చవచ్చు. గాజు పీచుతో ఈ సిమెంటును కలిపి తేలికగా ఉండే పోతలను తయారు చేయవచ్చు.

central visual ray : *కేంద్ర దృగ్రేఖ; కేంద్ర వీక్షణ కిరణం.*

వీక్షణ శంకువులోని కేంద్రంపై సూటిగా పడే దృష్టి రేఖ. ఈ రేఖ, చిత్ర తలానికి 90° కోణం ఉంటుంది. (చూ. *perspective*)

centrifugal casting : *కేంద్రాపసారకపు పోత; కేంద్రాపసార నిష్యందం.*

ఒక విధమైన పోత పద్ధతి; మధూచ్ఛిష్ట విధానంలో ఒక రీతి. ఇందులో అచ్చును తీయటానికై మూసను గుండ్రంగా తిరిగేట్లు అమరుస్తారు అప్పుడు మూసలో ఒత్తిడి మార్పు చెందడం వల్ల పోతపోసే లోహంలో సందులు ఏవీ ఏర్పడవు ఆటువంటి అచ్చు పలచగా ఉండి మూసలోని వివరాలు అన్నీ దానిలోకి చక్కగా వస్తాయి. ఇటువంటి పద్ధతిని, సాధారణంగా చిన్న చిన్న విగ్రహాలను పోత పోయటానికి, బంగారు, వెండి, ప్లాటినంవంటి విలు

వైన లోహాలలో పోత పోసేటప్పుడూ ఉపయోగిస్తారు. కంచు, ఇత్తడి, అల్యూమినియంలు వాడి కూడా ఇట్లా పోతపోయవచ్చు.

cera colla . మధూచ్ఛిష్ట ద్రవం

కరగిన తేనె మైనమూ, నీళ్లలో కరగించిన సర్బీసూ కలిసిన ద్రవం. ప్రస్తుతం దీన్ని, శుద్ధపరచిన తేనె మైనంలో, అమ్మోనియా వ కొన్ని బిగురులను, దధిచూర్ణాన్ని కలిపి తయారు చేస్తున్నారు దీనిని నీటి రంగులలో బంధకంగా వాడతారు

ceramic colours . *పింగాణీ రంగులు; మార్దవ వర్ణాలు.*

కాల్చిన మట్టి విగ్రహాలపైనా, పింగాణీ పాత్రల పైనా చిత్రించటానికి వాడే లోహ భస్మాలు. చాలా పింగాణి రంగులు చూడటానికి పేలవంగా ఉండి, కాల్చిన తరవాతనే తేజస్సు పొందుతాయి

ceramics . *మార్దవ కళ, పింగాణీ కళ*

పింగాణీ మట్టితో చేసి, బట్టీలో కాల్చి, వస్తువులను తయారు చేసే కళావిశేషం. ఈ విధంగా పాత్రలను, శిల్పాలను తయారు చేయవచ్చు. వీటిపై అలంకరణలను ఉబ్బెత్తుగా, అదే పింగాణిమట్టితో గాని, వేరే రంగులు వేసిగాని తీర్చవచ్చు. ఈ అలంకరణ కళ చాల పురాతనం. చీనాలోను, ప్రాచీన గ్రీసులోను ఈ కళ ఉన్నత స్థాయిని అందుకొన్నది.

ceresin : *దివ్య శ్వేతం; మాయమైనం.*

స్వచ్ఛమైన ఒక తెలుపు రంగు; దీనిలోని కొన్ని రకాలలో పసుపువాక కూడా కొద్దిగా కనపడుతుంది. ఇది ఒక విధమైన ఖనిజ సిక్థం ఓజోకెరైటు అనే ఖనిజ ద్రవ్యాన్ని శుద్ధి చేస్తే ఇది లభిస్తుంది. చూడటానికి ఇది మట్టిమైనం (*paraffin*) లాగా కనపడుతుందిగాని, దాని ద్రవీభవన బిందువు కన్నా ఎక్కువ స్థాయిలో 60°–80° సెంటిగ్రేడ్ల మధ్య ఇది కరుగుతుంది అందువల్ల తేనె మైనానికి ప్రత్యామ్నాయంగా దీనిని శిల్పాలలో వాడుతున్నారు

cerography , సిక్థ లేఖనం.

1 కొవ్వు లేదా మైనం పూసిన పలకంపై కలకణాలను వ్రాతలను చిత్రించే పద్ధతి

2. వేడి కొవ్వు లేదా వేడిమైనం రంగులతో చిత్రించే పద్ధతి.

3. ముద్రణకోసం కొవ్వు లేదా మైనంతో తయారైన రూపాలను విద్యున్ముద్రా (*electrotype*) ఫలకంపైకి మార్చటం.

certificate : *ధ్రువ పత్రం; సర్టిఫికేట్టు.*

cerulean blue *గగన నీలం; ముదురు ఆకాశ నీలం.*

కోబాల్ట్ స్టానేట్ అనే రసాయనిక సంకేతంగల వర్ణద్రవ్యం. దీనిలో ఆకుపచ్చ ఛాయ అంతర్భాగంగా ఉంటుంది. ఈ వర్ణం చాల మన్నిక గలది కోబాల్టును, తగరపు ఆక్సైడును కలిపి భర్జించటం వల్ల ఈ వర్ణం లభిస్తుంది. ఈ పద్ధతిని జర్మని దేశపు హాఫ్నర్ 1805లో కనిపెట్టాడు 1870 లో సెరూలియమ్ అనే పేరుతో ఇంగ్లండులో ఈ వర్ణద్రవ్యం ప్రచారం పొందింది.

cestrum : *శిస్త్రం.*

కొవ్వు (మైనం)తో చిత్రాలు రచించేటప్పుడు వాడే ముఖ్యమైన పనిముట్టు ఇది రెండు వైపులా పదును గల కత్తిలాగా

ఉంటుంది ప్రస్తుతం వాడుకలో ఉన్న ఫలక ఛురిక (*palette knife*)ను ఇది పోలి ఉంటుంది

Ceylonese art : *శ్రీలంక కళ.*

శ్రీలంకలోని కళ బౌద్ధ ధర్మానికి - అందునా థేరవాదపు పెంపుదలకై - వినియుక్తం. దీనిపై శైలీ విషయికంగా భారతదేశ ప్రభావం ఎక్కువగా అక్కడక్కడ ఉన్నా, శ్రీలంకలో ఒక సంప్రదాయంగా, నిరంతరాయంగా ఇది సాగిందని చెప్పవచ్చు క్రీ పూ 247లో అశోకుడి కుమారుడు బౌద్ధమత ప్రచారానికై శ్రీలంకలో, బోధి వృక్షశాఖతో కూడ, అడుగు పెట్టాడని సాంప్రదాయిక కథనం తెలుపుతుంది తదాదిగా బౌద్ధస్తూపాలు, విహారాలు మొదలైనవాటిని ఆశ్రయించి వాస్తు, శిల్ప, చిత్రలేఖనాలేగాక తదితర కళలు కూడా వర్ధిల్లాయి. వీటిలో మొదట చెప్పినవాటిలో, ఆంధ్రదేశపు అమరావతిలోని శిల్ప శైలీ, తరవాతి కాలపు వాటిలో, దక్షిణ భారతపు పల్లవశైలీ, బౌద్ధమత లక్షణాలతో కనపడుతున్నాయి సింహగిరి, పోలన్నారువ, పుష్టియనంగన మొదలైన చోట్ల శిల్పాలు-అందునా పరినిర్వాణబుద్ధ శిల్పాలు-అతి రమణీయమైనవి ఆ ప్రదేశాలలో కొన్నింటి చిత్రలేఖనాల అవశేషాలు కూడా కానవస్తున్నాయి సిగిరియాలోని చిత్తరువులు, అజంతా చిత్తరువుల లాగా, కళావిదుల మన్ననలు పొందాయి 13వ శతాబ్ది ప్రారంభంగా కాంస్య విగ్రహ నిర్మాణంలో శ్రీలంకలోని రాజులూ, కళాకారులూ ఉత్సుకత ప్రవర్శించారు ఆ కాలంలో రూపొందిన ఒక తారాదేవి విగ్రహం ప్రపంచపు ఉదాత్త లోహ శిల్పాలలో ఒకటిగా పేరు పొందింది, ప్రస్తుతం అది బ్రిటిష్ మ్యూజియంలో ఉన్నది.

chalk : *సీమసున్నం; ఖటిని; సుద్ద.*

దీని రాసాయనిక నామం కాల్షియమ్ కార్బొనేట్. ఇది ముద్ద రూపంలో ఉన్నప్పుడు 'వైటింగ్' అంటారు. కృత్రిమంగా తయారయ్యే కాల్షియమ్ కార్బొనేట్‌ను, 'అవక్షిప్త సీమసున్నం' (*preciepietated chalk*) అని అంటారు పొడి రంగులకు కూడ ఈ పేరునే వాడతారు

chalkiness : *సుద్దపాటు*

chalking : *పొడి రాల్చు.*

రంగులోని బంధకంయొక్క లోపంవల్ల, రంగు పొడిపొడిగా కావటం చేత చెరిపితే చిత్రం చెడిపోతుంది చిత్రకారుల వర్ణాలలో కంటే, ఎండలకు ఎండి వానలకు తడిసే గోడలకు పూసే రంగులలోనే ఇటువంటి పొడిరాల్చు ఎక్కువగా కనపడుతుంది.

chalk manner : *సుద్ద పద్ధతి.*

(చూ *crayon manner*)

chalk roll : *బిందు కరణి; ఖటిన్యావర్తని.*

ముద్రించటానికి ఉపయోగించే ఫలకాలపై చుక్కలు, ముక్కలుగా ఉండేట్లు చేసే సాధనం ఇది ఒక విధమైన రౌలెట్టి అనే సాధనం

chamois : *గోపీ చందనం.*

ఇంగ్లీషులో దీనిని "యెల్లో ఓకర్" (*yellow ochre*) అని కూడా వ్యవహరిస్తారు

champleve : *నతాలంకృతి.*

ఆభాసికను చేయటానికి ఉపయోగించే సాంకేతిక పద్ధతి; అటువంటి పద్ధతిలో తయారు

చేసిన ఆభాసికా వస్తువు. లోహంపై గుంట లుగా వచ్చేటట్లుచేసి, ఆ గుంటలలో పింగాణీని నింపి, బట్టీలో కాలుస్తారు ఇది సీమితాలంకృతి (*Cloisonne*) పద్ధతికి భిన్నం. దీనిలో రంగుల చుట్టూ అంచు కట్టిఉండదు. రోమనుల కాలం నుంచీ ఈ పద్ధతి వాడుకలో ఉన్నది. మధ్యయుగాలలో గృహోపకరణాల పైనా, చర్చిలలోను ఇది వాడుకలో ఉండేది.

charcoal : *బొగ్గు కణిక*

సన్నని పుల్లలను కాలిస్తే వచ్చే, బలపం వలె ఉండే బొగ్గు సాధారణంగా పేము, ద్రాక్ష తీగలను దీని కోసం కాలుస్తారు కావలసిన మందములలో, తగినంత మెత్తగా ఉండేట్లు దీనిని తయారు చేసుకోవచ్చు దీనితో చిత్రాలను రచించటానికి బొగ్గుకాగితం (*charcoal paper*) చాలా ఉపయుక్తం శాటికపై మొదట గీసే స్కెచ్చిలకు కూడా దీన్ని ఉపయోగించవచ్చు. పొడి రంగుల చిత్రాలలో నల్లరంగుగా దీనిని వాడతారు దీనితో గీసిన చిత్రాలను వేలితో చెరిపి, చక్కటి ఛాయలను సృష్టించవచ్చు. ఇటువంటి చిత్రాలు చెరిగిపోకుండా ఉండటానికి వాటిపై బంధకాన్ని చల్లాలి.

charcoal black; charcoal gray .

బొగ్గు నలుపు; బొగ్గు బూడిద రంగు

బొగ్గును మెత్తగా పొడి చేసి తయారు చేసే వర్ణ ద్రవ్యాలు. వీటిని కళాకారులు చిత్రాలలో వాడరు.

charcoal paper : *బొగ్గుకాగితం.*

మెత్తదనం కలిగి, ఉపరితలం గరుకుగా ఉండే కాగితం దీనిపై బొగ్గు కణికతో చిత్రాన్ని వేస్తారు. ఇతర పదార్థాలను కూడా సులభంగా దీనిపై వాడవచ్చు. ఈ కాగితం తెలుపులోను, తక్కిన రంగులలోను లభిస్తుంది ఇందులో మేలిరకపు వాని తయారీలో గుడ్డ ముక్కలను వాడతారు. అటువంటి కాగితంలో నీటిగుర్తు (*water mark*) వేస్తారు.

charm : *కమనీయత.*

chart : *రేఖాపటం.*

chasing : *అనుధావనం.*

1. లోహంపై సుత్తెమొనతో కొటి చిన్ని చిన్ని సొట్టలు చేసి, అలంకరణ రూపాన్ని తయారు చేయడం లోహపు రేకును వెనక వైపు నుంచి కొట్టి, ముందు వైపున ఉబ్బెత్తు రూపాలను తెచ్చే రీతికి ఇది భిన్నం అటువంటి దానిని తిరోఘట్టన (*repousse*) ప్రక్రియ అని అంటారు.

2. శిల్పంలో పోతలో వచ్చిన లోపాలను, అంచులను సరిచేయటం.

chassis : *అడుగు చట్టం.*

1 చిత్ర రచనకై శాటికను బిగించే చట్టం.

2 ప్లాస్టరు శిల్పపు నకలును తయారు చేయటానికి లోపలి వైపున ఉంచే చట్టం.

chatter mark : *చాకుగీత.*

పింగాణీ పాత్రలు పచ్చిగా ఉన్నప్పుడు చాకువంటి సాధనంతో నిలువుగా గీసే గీత. ఈ గీత, పాత్రను నునుపు చేసేటప్పుడు పొరపాటున కూడా సంభవించవచ్చు. లేదా, ఉద్దేశపూర్వకంగా అలంకరణార్థం పెట్టవచ్చు.

checking : *పలక పగుళు.*

1. చిత్రంపై నులిపలకలుగా కనిపించే పగుళ్లు.

2 కర్రలో పగుళ్లు ఇవి కర్ర యెండే టప్పుడు ఏర్పడతాయి.

chef d'oeuvre : *ఉత్తమ రచన.*

ఉత్తమమైన కళారచన. ఆంగ్లంలో దీని పర్యాయపదం. 'మాస్టర్ పీస్'

chemical (n) : *రసాయన ద్రవ్యం.*

chemical(adj) : *రసాయనిక.*

chemigraphy : *రసాయనిక లేఖన ప్రక్రియ*

రాసాయనిక ప్రక్రియ ద్వారా లోహఫలకం పై రూపాన్ని చెక్కటం.

chemist *రసాయనికుడు.*

cherry gum . *చెర్రీ నిర్యాసం.*

వృక్షసంబంధమైన ఒక విధపు జిగురు. నానబెట్టినప్పుడు ఇది ఉబ్బుతుంది నానిన తరవాత దీన్ని రంగులలో బంధకంగా వాడవచ్చు.

cherrywood : *అష్టిగర్భిక.*

కృష్ణాష్టిగర్భ వృక్షపు దారువిశేషం; దీని లోని చార కూర్పు చాలా దట్టంగా ఉంటుంది. దృఢతకు ఇది పేరు గాంచింది మిలమిలలాడే కపిలం లేదా ఎరుపువాక రంగులో ఉండే ఈ కొయ్యలో మిసిమితనం కావలసినంతగా కల్పించవచ్చు. చక్కటి సతోన్నత శిల్పాలకు ఇది పనికి వస్తుంది సమున్నత రచనకు ఇది బాగా ఉపకరిస్తుంది.

cherub : *దివ్యార్భకుడు.*

chest : *మందసం.*

chestnut brown : *శ్యావ కపిలం.*

అంబయకు సమానార్థకం; కాని దీనికి అంతగా వాడుక లేదు.

chiaroscuro : *స్పష్టాస్పష్ట చిత్రణ; వెలుగు నీడల చిత్రణ.*

రేఖా చిత్రణంలోను, రంగుల చిత్రణం లోను, రూపాలపైనా వాటి పరిసరాలపైనా పడే వెలుగు నీడలు చిత్రించటం. దీని వల్ల, చిత్రములందు లోతు, వాతావరణముల భ్రమను కలిగించవచ్చు. ఇటువంటి చిత్రణ యూరపీయ పునరుజ్జీవన యుగంతో మొదలైంది. దీనిలో లియొనార్డో డా వించి, రెంబ్రాంట్ ప్రసిద్ధులు (చూ *tenebrism*).

chiaroscuro woodcut : *వెలుగు నీడల చెక్కుముద్ర; స్పష్టాస్పష్ట దారుముద్ర.*

చెక్క పలకలపై చెక్కి, ముద్రణ చేయడంలో, వెలుగు నీడలు చూపటానికి వేర్వేరు పలకలను ఉపయోగించటం, ముద్రించడం, వేర్వేరు రంగులు ముద్రించటానికి వేర్వేరు పలకలను తయారుచేసినట్లే, వేర్వేరు ఛాయలు ముద్రించటానికి వేర్వేరు పలకలను ఉపయోగించాలి.

ఇటువంటి ముద్రణలో తరచుగ వాడుక చేసేవి : బూడిదరంగు, ముదురు గోధుమ, ఆకుపచ్చ, సెపియా. లోహ ఫలకాలతో ముద్రణ అభివృద్ధి చెందినప్పటినుంచి ఈ పద్ధతి వెనుకపడింది.

Chicago school : *చికాగో సంప్రదాయం.*

వాస్తులో లోహానికి కల్పించదగిన ప్రతిపత్తిపై తగిన ప్రయోగాలను నిర్వహించిన, చికాగోలోని ఒక కళాకారబృందం. వాస్తులో పెద్దనిర్మాణాలను, ఇనుపకడ్డీలు వినియోగించి, కట్టుటను ప్రారంభించి, రూపొందించిన సంప్రదాయం. ఈ సంప్రదాయం 1871లో మొదట

ఆచరణలోనికి తీసుకొని రావడం జరిగింది. దానిని అనుసరించి, చాలా అంతస్తుల భవనాన్ని, ఇనుప కడ్డీల అస్థిభారంతో, మొదట నిర్మించిన వాస్తువిదుడు విలియం లే బారన్ జెన్నీ (1832-1907). సుల్లివాన్ ఈ రకమైన భవనాలకు రమణీయతను కూర్చే పద్ధతులు కనిపెట్టాడు.

chic anglais : *చిక్ ఆంగ్లే.*

18వ శతాబ్దంలో ఆంగ్లేయ చిత్రకారులు వాడిన ఉజ్జ్వల వర్ణాల రమ్యతను వర్ణించు ఫ్రెంచి పదం.

children's art : *బాల కళ.*

సరిఅయిన సాధన సంపత్తి, ఆవకాశమూ లభించే పక్షంలో శిశువులుకూడా తమభావాలను రంగులలో, రేఖలలో, కల్పక పదార్థాల ముద్దలతో నిర్మితాలయ్యే ఆకృతులలో వెలువరించ గలుగుతారని పండితుల అభిప్రాయం. ఎన్నో పరిశోధనల వల్ల ఈ అభిప్రాయం సరి అయినదే అనీ, ఎక్కువ ప్రగతిని సాధించిన వర్గాలకేగాక ఆదిమ స్థాయిలో ఉన్న వర్గాలకు సైతం ఇది వర్తిస్తుందనీ రుజువైంది. రెండేండ్ల బిడ్డకు సైతం ఒక పెన్సిలు ఇస్తే, ఏదో ఒక గీతనూ - సాధారణంగా ఒక అపక్రమ వృత్తాన్ని - ఆ బిడ్డ గీస్తుంది రెండు పెన్సిళ్లు ఇస్తే, ఒక్క తడవనే రెండు అపక్రమ వృత్తాలను గీయటంకూడా కద్దు మూడు నాలుగేండ్ల వయసు వచ్చిన బిడ్డలు సున్నలకు బదులుగ గుర్తించటానికి వీలయ్యే తలలు మొదలైన శరీర భాగాలను గీస్తారు. ఇట్లా ఒక పద్ధతిని అనుసరించి బిడ్డలలో కళాకుశలత క్రమక్రమంగా అభివృద్ధి కావటం అనుభవవేద్యం.

chill : *అస్పష్టత.*

(. bloom)

China clay : *చీనా పింగాణీమట్టి.*

దీని రాసాయనిక నామం అల్యూమినియం సిలికేటు. దీనితో చీనాదేశంలో పింగాణీ పాత్రలు తయారు చేయటం వల్ల, దీనికి ఈ పేరు వచ్చింది కయోలిన్ అనేది తెల్లని శుద్ధమైన చీనా మట్టి చీనా పింగాణీ మట్టినే ఆంగ్లంలో పైప్ క్లే (*pipe clay*) అని అంటారు

chinese ink : *చీనా సిరా.*

china painting : *పింగాణీ చిత్రణ.*

పింగాణీ పాత్రలపై రంగులతో అలంకరణ చేయడం. ఇది ముఖ్యంగా స్త్రీల పని. గడచిన రెండు శతాబ్దాలుగా, ఇది చాలా ప్రచారంలో ఉంది. దీనికి కావలసిన సాధనాలు తెల్లని పింగాణీ పాత్రలు స్త్రీలు వీటిపై చిత్రించి, కాల్చటానికి వాటిని బట్టీలకు పంపుతారు,

Chinese art : *చీనీయ కళ.*

చీనీయ చిత్రకళ ప్రాగైతిహాసిక కాలం నుంచి, క్రమాభివృద్ధిని పొందినట్లు తెలుస్తున్నది హన్ రాజవంశకాలపు (క్రీ పూ. 206-క్రీ.శ. 286) పూర్వ భాగంలో కుడ్య చిత్ర రచన విరివిగా నీటిరంగులలోనేగాక, తైల వర్ణాలలో కూడా సాగినట్లు నిదర్శనాలున్నవి. యువాన్ - టీ (క్రీ పూ. 48-34) పరిపాలన కాలంలో జీవించి ఉన్న మాల్యన్ షూ అనే అతడు చరిత్రకు తెలియవచ్చిన ప్రప్రథమ చీనీయ చిత్రకారుడు. ఆ చిత్రకళ చిన్ రాజవంశ కాలంలో (క్రీ.శ. 265-420) ఒక స్థిరతను ఆర్జించి పెక్కురచనా రీతులలో

సాగింది. ఆ కాలంలో బౌద్ధ మతం కూడా దానిపై ప్రభావం నెరిపింది. కళా విషయిక మూలసూత్రాల ప్రచారం కూడా విస్తృతంగా సాగింది. అప్పటి నుంచీ నూనె రంగులకు బదులుగా సిరా, రెల్లుకలానికి బదులుగా కుంచె వాడుకలోకి వచ్చి, ఆ కళకు ఒక విశిష్టతను సమకూర్చాయి సుంగ్ రాజవంశీయుడైన హుయత్ సుంగ్ చిత్రకారుడుగాను, గొప్ప చిత్రకళా పోషకుడుగాను పేరు పొందాడు

Chinese blue : *చీనీయ నీలం.*

ప్రష్యన్ నీలంలో ఒక ఛాయ

Chinese insect wax : *చీనీ మైనం; చీనీ కీటక సిక్థం*

79°_83° సెం గ్రేడ్ మధ్య కరిగే ఒక విధమైన మైనం ఇది చీనాదేశంలో కొన్ని క్రిముల వల్ల ఉత్పత్తి అవుతుంది కళలలోనే గాక, ఇతరత్రానూ ప్రయోజనం గలదిగా, ఇది తరతరాలుగా వాడుకలో ఉన్నది తేనె మైనానికి బదులుగా దీనిని వాడవచ్చు. ఈ మైనాన్ని ఉత్పత్తి చేసే క్రిములు చీనాలోని యూనాన్ రాష్ట్రంలో చెట్లపై గుంపులుగా చేరుతాయి. అక్కడ నుంచి వాటిని షెక్వాన్ రాష్ట్రానికి తీసుకొని వెళ్ళి అక్కడ వేరే విధమైన చెట్లపై వదులుతారు. అక్కడనే ఆ మైనాన్ని తీస్తారు.

Chinese red : *చీనీ యెరుపు.*

క్రోమ్ యెరుపుకు ఇంకో పేరు

(చూ *chrome yellow*)

Chinese vermilion : *చీనీ సిందూరం.*

చీనాలో తయారయ్యే 'చూ షా' అనే సిందూరానికి మొదట్లో ఈ పేరు ఉండేది. ఈ కాలంలో ఆ తీరునే అమెరికా, ఇంగ్లాండులలో తయారయ్యే అటువంటి సిందూరానికి ఆ పేరే వాడుకలో ఉంది.

Chinese white : *చీనీ తెలుపు.*

తుత్తునాగం నుంచి తయారయ్యే తెలుపు రంగు. దీనిని 1834లో ప్రఖ్యాతి పొందిన 'విండ్‌సర్ అండ్ న్యూటన్' అనే రంగుల సంస్థవారు తయారు చేశారు. దీనిని పారదర్శకంగా కూడా వాడవచ్చు

Chinese yellow : *చీనీ పసిమి*

రాజపీతానికే ఇంకో పేరు,

Chinoiseric : *చీనీ రీతి.*

చైనీయ శైలులచే ప్రభావితమైన అలంకార కళ గృహోపకరణాలపైనా, గృహాభ్యంతరాలలోనూ, వాస్తు శిల్పాలలోనూ, పట చిత్రాలలోనూ, కుడ్య పత్రాల (*wall papers*) మీదా, ఇటువంటి కళారీతి వ్యాపించింది. 18వ శతాబ్దిలో దీని ప్రభావం ఎక్కువగా కనబడింది.


chipboard : *చౌక అట్ట.*

ఇది చిత్తు కాగితాలతో తయారై చౌకగా లభిస్తుంది చిత్రాల వెనక అతికించటానికి ఇది పనికిరాదు

chi - rho : *కీరో.*

క్రిస్తస్ అనే గ్రీకు పదంలో వచ్చే మొదటి రెండు గ్రీకు అక్షరాలతో ఏర్పడే క్రైస్తవ చిహ్నం. ఆ రెండు అక్షరాలను, ఒక దానిపై వేరొకటి వ్రాస్తే ఆ చిహ్నం ఏర్పడుతుంది


మొదటి క్రైస్తవ చక్రవర్తి అయిన కాన్స్టన్ టయిన్ యొక్క పతాకం మీద ఈ చిహ్నం ఉండేది.



కిరో

chisel: *ఉలి; టంకము; రాతి ఉలి.*

దీనిలో అనేక పరిమాణాలు, ఆకారాలూ ఉన్నాయి. కొయ్య శిల్పాలను, రాతి శిల్పాలను, ముద్రణకు ఉపయోగించే చెక్క పలకలను తయారుచేయటానికి, ఈ పనిముట్టు ఉపయోగ పడుతుంది శిఖావతులు (పాయింట్లు) అను పరికరములు కూడ ఉలుల కోవకు ఒకరీతిగ చెందినవే.



ఉలులు, శిఖావతులు;

1. శిఖావతులు, 2. పెద్దశిఖావతి, 3. బద్ద ఉలి, 4. పంటి ఉలి, 5 చలిమిరి ఉలి, 6, నాటుఉలి, 7. తిక్కడి ఉలి; 8 చుక్క బరమా.

chisel brush: *ఉలికుంచె; టంకతూలిక.*

ఉలిమొన ఆకారంలో రోమాలను అమర్చిన కుంచె.

chi shih: *చీనీ మట్టి.*

చీనా దేశపు ఒక విశమైన మట్టి వర్ణం. ఇది ఇటుక ఎరుపులో ఉంటుంది. సర్వీసులో కలిపి దీన్ని వాడవచ్చు.

chopped strand mat: *శకలిత తంతుకటం.*

అనియత రీతిలో అక్కడక్కడ కుదురు కొన్న గాజు తంతులముల వల్ల రూపొందిన కటరీతి. ఈ తంతులములలో ప్రతిఒకటీ రమారమి 5 సెం మీ. పొడవుంటుంది. దానిలో అనేకములైన అంశుకములు (*filaments*) ఇమిడి ఉంటాయి ఈ అంశుకములను అన్నింటిని కలపటానికి ఒక విధపు సైజు ఉపయుక్తం. ఈ సైజు, పాలియెస్తరు యక్షధూపంలో బాగా కరుగుతుంది. అందువల్ల దీని మూలకంగా ఆ యక్షధూపం బాగా గట్టిదేలుతుంది. ఇటువంటి సమ్మిశ్రిత ద్రవ్యాన్ని ఫలకంగా తీర్చినప్పుడు, శిల్పానికి ఉపయుక్తమై, చిరకాలం మనగల పోత పదార్థం దానివల్ల లభిస్తుంది.

Christogram: *క్రైస్తవ ముద్ర*

జీసస్ క్రీస్తుకు సంకేతంగా వాడబడే ముద్ర. కి, రో అను గ్రీకు అక్షరాల అమరిక, ఇటువంటి ముద్రలలో ముఖ్యమైంది.

(చూ: *chi - rho*)

chroma : *స్ఫుటత.*

ఒక రంగును వివిధ సాంద్రతలలో ఉపయోగించేటప్పుడు కనపడే ఛాయల మార్పు. వర్ణప్రస్తారాన్ని గురించి మన్ సెల్ ప్రతిపాదించిన పద్ధతిలోని త్రివిధ ప్రతిఫలనాలలో ఇది ఒకటి. నలుపు, తెలుపు, బూడిద రంగులు ఈ పద్ధతికి చెందినవి కావు

chromatic colours : *ఛాయా భిన్న వర్ణాలు; స్ఫుటవర్ణాలు.*

నలుపు, తెలుపు, బూడిద తప్ప మిగిలిన వర్ణాలు. ఈ మూడు వర్ణాలను ఛాయారహిత వర్ణాలని అంటారు

chromaticity : *వర్ణతత్త్వం.*

ఒక వస్తువులో ఉండే రంగుయొక్క లక్షణం. సాంకేతికంగా వర్ణంయొక్క సాంద్రత, పారిశుద్ధ్యం. మేక్స్‌వెల్ త్రిభుజము, లేదా వర్ణ త్రిభుజం అనే పేరులు సైతం కలిగిన వర్ణతత్త్వచక్రం, ఆ యా వర్ణాలలోని ప్రాథమికమైన మిశ్రమం పాళ్లను తెలియజేస్తుంది.

chrome green : *క్రోమ్ హరితం.*

క్రోమ్ పసుపు, ప్రష్యన్ నీలాల మిశ్రవర్ణం. ఇండ్లలోను పరిశ్రమలలోను దీన్ని తరచుగా వాడతారు ఇది కళాకారుల వర్ణాలలో పనికిరాదు దీన్ని పలుచాయలలో తయారు చేయవచ్చు. దీనికే రాజ హరితం, జిన్నోబర్ హరితం తైల హరితం అనేవి పర్యాయ నామాలు. దీని ఛాయాంతరాలలో పత్రి హరితం, కంది హరితం, శైవల హరితం, మూర్త హరితం- అనేవి కొన్ని ప్రష్యన్ హరితంకూడా ఇటువంటిదే.

chrome orange : *క్రోమ్ నారింజరంగు.* (చూ:*chrome yellow*)

chrome yellow, chrome orange, chrome red. *క్రోమ్ పసుపు, క్రోమ్ నారింజ; క్రోమ్ ఎరుపు.*

ఈ మూడూ కూడా లెడ్ (సీసపు) క్రోమేటు నుంచి తయారవుతాయి. తయారు చేసే పద్ధతుల వల్ల, పేలవంగా ఉండే పసుపు రంగుమొదలు కాంతిమంతమైన ఎరుపు రంగు వరకు తయారు చేయవచ్చు. 1818లో వ్యాపారసరళిలో ఇవి తయారు చేసారు; అప్పటి నుంచి ఇండ్లలోను పరిశ్రమలలోను విరివిగ వాడబడుతున్నాయి. వాటిలో కాంత్యుజ్జ్వలత, వర్ణద్రవ్యత మెండుగా ఉన్నప్పటికీ, ఎక్కువ కాలం మనజాలవు వాతావరణంలోని గంధకం వల్ల ఇవి గోధుమ వర్ణంగా మారిపోతాయి; ఇతర వర్ణ ద్రవ్యాల సంపర్కానికి లొంగిపోతాయి సూర్యరశ్మి తగలడంవల్ల ఆకుపచ్చగా మారవచ్చు ఈరంగులలో తుత్తునాగ సంబంధములైన విషపదార్థాలు ఉన్నాయి. కాడ్మియమ్ ఎరుపు, పసుపు వర్ణాలు వీటికన్న అనువైనవి టర్నరు, వాంగో తాము రచించిన చిత్రాలలో ఈ క్రోము వర్ణాలను వాడడంవల్ల ఆ చిత్రాలు వర్ణతను కోల్పోయినాయి

క్రోమ్ ఎరుపునే, చీనా ఎరుపు, డర్బీ ఎరుపు అనీ, క్రోమ్ పసుపునే లిప్‌జిగ్ పసుపు, పారిస్ పసుపు అనీ వ్యవహరిస్తారు విక్టోరియా ఎరుపు, క్రోమ్ ఎరుపుకు వ్యాపార నామం. వియన్నా ఎరుపు, ప్రష్యన్ ఎరుపు అనేవి దీని వేర్వేరు రూపాలు.

chromium oxide : క్రోమియం భస్మం.

chromium oxide green : క్రోమియమ్ భస్మ హరితం.

సాంద్రత గలిగి, కాంతృభేద్యమై, పేల వంగా ఉండే ఆకుపచ్చ రంగు ఎక్కువ ఉష్ణోగ్రతకు ఇది తట్టుకోగలదు; బట్టీలో ఇది తయారవుతుంది; చాల మన్నికగలది, ఇతర వర్ణాలతో కలపటానికి అంతగా పనికిరాదు. ఎక్కువ మంది కళాకారులు దీన్ని వాడరు 1797లో ఫ్రాన్స్ దేశంలో వాక్వెలిన్ అనే వ్యక్తి మొదటిసారిగా దీన్ని తయారు చేసాడు దీన్ని ఎక్కువగా పింగాణి పాత్రలపై వాడ తారు. దీనిలో ప్లెస్సీ హరితం, డింగ్లెల్ హరి తం, ఆర్నాల్డన్ హరితం, ష్నిట్జర్ హరి తం అనే రకాలున్నాయి ప్లాటినమ్, స్టెయిన్ లెస్ స్టీలు పాత్రల మెరుపుకు క్రోమియమ్ భస్మం ఉపయోగిస్తుంది.

chromo : చౌకబారు చిత్రం.

chromolithograph : వర్ణ శిలాలేఖనం.

రాతి ఫలకపు సాయంతో ముద్రించిన వర్ణ చిత్రం; ప్రత్యేకంగా పాత పద్ధతుల్లో చేతితో చేసిన వర్ణ ముద్రణం

(చూ *oleograph*)

chryselephantine : దంత సౌవర్ణికం

దంతంతో నిర్మితమై, అక్కడక్కడ బంగారుతో అలంకృతమైన మూర్తిశిల్పం. ఇటువంటి విగ్రహపు శరీరంలో, జుట్టు, దుస్తులు బంగారంతో తయారు చేసేవారు ఇటువంటి విగ్రహాలు మధ్యధరా ప్రాంతం లోనూ, తూర్పు దేశాలలోనూ ప్రాచీనకాలంలో ఎక్కువగా ఆదరించబడేవి. క్రీ. పూ. 5 వ శతాబ్దిలో గ్రీకులు తమ దేవాలయాలలోని విగ్రహాలను కూడ ఈ విధంగానే రూపొందిం చారు ఫిడియాస్ అనే ప్రసిద్ధ శిల్పి తయారు చేసిన ఒలింపియన్ జ్యూస్, ఎథీనా పార్తెనాస్ విగ్రహాలు ఇటువంటివే ఈ విగ్రహాలలో ప్రతి ఒక్కటీ 40 అడుగుల ఎత్తు ఉండేవి.

chrysocolla : స్వర్ణ నిర్యాసం.

సహజ సిద్ధమైన ఒక హరిత వర్ణద్రవ్యం. రాసాయనికంగా దీన్ని కాపర్ సిలికేటుగా పరిగణిస్తారు. మెలకుత్తంలాగా ఇది కూడా ప్రాచీన నాగరికతలలో హరితవర్ణం కోసం వాడబడింది తరవాతి కాలంలో కొన్ని స్థలములలో– అందునా ముఖ్యంగా క్రీటు దీవిలో – దీనికి బదులుగా ఈజిప్షన్ నీలిమ వాడుకలోకి వచ్చింది

chrysography : స్వర్ణలేఖనం.

బంగారు, వెండి రంగుల సిరాలతో వ్రాసిన అక్షరాలు. గ్రీకులు, రోమనులు ధూమ్ర (*purple*) వర్ణంపైన, బంగారు, వెండి సిరాల లిఖితాలను వ్రాసేవారు 6, 7 శతా బ్దాలనాటి, హియెరోన్లి-సాల్జిన్ ప్రార్థనాంతకు చెందిన సాల్జిన్ వాటికన్ పుస్తకాలలో కూడా ఇటువంటి లేఖనాలు చాలా ఉన్నాయి. 10వ శతాబ్దం వరకు ప్రచారంలో ఉన్న ఈ కళ తరవాతి కాలంలో క్షీణించినా, యూరో పీయ పునరుజ్జీవన యుగంలో దీనిని కొంత వరకు పునరుద్ధరించడం జరిగింది

cinnabar : రససిందూరం, రక్తపారదం.

ఇది ఎర్రని వర్ణద్రవ్యం సహజ సిద్ధంగా లభించే పాదరసపు యౌగికం; రాసా యనికంగా దీని సంకేతం మెర్క్యూరిక్ సల్

పైడ్ సంయోజితరీతిలో సిందూరం రూపొంది, అది సహజ రససిందూరం కన్నా మేలైనదని రుజువు కావడంతో, రససిందూరపు వాడుక తగ్గింది

cinquecento : *సింక్వేసెంటో; షోడశి*

'16వ శతాబ్దికి సంబంధించిన' అని చెప్పటానికి ఇటాలియన్ భాషారూపం. ఆ శతాబ్దపు ఇటాలియన్ కళను కూడా దీన్ని వాడుతారు

cinquefoil : *పంచపత్రిక.*

(చూ: *foil*)

cipher : *బీజాక్షరి.*

cirage : *పీత వర్ణైకం*

(చూ : *camaieu*)

circle cutter : వృత్తఛేదకం.

(చూ : *compass cutter*)

circle template : *ప్రతివృత్తరేఖిక, వృత్తధారుకం*

cire perdu : *మధూచ్ఛిష్ట విధానం*

మధూచ్ఛిష్ట విధానానికి ఫ్రెంచి భాషాపదం.

cissing : *రంగు చీలిక, రంగు వెలితి.*

చిత్రంమీద వార్నిషు సరిగా వ్యాకపోవటం వల్ల ఏర్పడే పుల్లలు, గీతలు దీనికే ఆంగ్లంలో క్రాల్ (*crawl*), క్రీప్ (*creep*) అను పేర్లున్నాయి

citron yellow : *దబ్బపండు పసిమి.*

వెలవెలబోయే పసిమి రంగును వాడుకలో ఉన్న పేరు, ఈ రంగు నెలపడమీద ఆకు పసిమివాకగా మారిపోవటం యథార్థమే అయినా, ఆకుపసిమివాక పసుపుగా లెక్కించటానికి వీలైనంతగా ఆ మార్పు ఉండదు. స్ట్రాన్షియమ్ పసిమిని, తుత్తునాగ పసిమిని ఈ ఛాయకు ఉదాహరణలుగ పేర్కొనవచ్చు.

clam : *బట్టీ మూత.*

పింగాణి బట్టీ గూడును మూయటానికి తెల్ల మట్టి, బూడిద కలిసి మెత్తటం. విద్యుత్తుతోను, నూనెతోను పనిచేసే బట్టీలకు ఇది అవసరం లేదు.

clarity : *స్వచ్ఛత.*

Classic acrycolor : *క్లాసిక్ యాక్రికలరు.*

ఒక అమెరికన్ వ్యాపారసంస్థ, తాను తయారు చేసిన (నీటితో కలిపే) పాలిమర్ వర్ణాలకు పెట్టిన వ్యాపార నామం.

classical : *ప్రామాణిక.*

1. గ్రీకుల, రోమనుల కళకు సంబంధించిన,

2. అత్యుత్తమమూ, శుద్ధమూ అయిన కళాసృష్టి జరిగిన యుగంనాటి కళా సంప్రదాయ శైలులకు చెందిన.

classical abstraction : *ప్రామాణిక సారాంశత; ప్రామాణిక వివిక్తత.*

(చూ : *geometric abstraction*)

classical period : *ప్రామాణిక యుగం.*

ప్రాచీన గ్రీకుకళలో, అత్యుత్తమకళాసృష్టి జరిగిన యుగం ఇది క్రీ పూ 500 మొదలు క్రీ పూ 323 వరకు వ్యాపించింది ఇది ప్రాక్తన కళాకాలానికి, హెలెనీయ కళాకాలానికి మధ్య అని చెప్పవచ్చు ఈ కళలో మానవ విగ్రహాలు అతి భంగిమలో ఉంటాయి. దీనివల్ల అవి లయబద్ధములై, ప్రశాంతంగా కన్పిస్తాయి అనేక రూపాల సమూహాలను లయబద్ధములుగ ఉండేట్లు సృష్టించవచ్చు

ఇందువల్ల అవకాశం కలిగింది. ఈ మూర్తులు ఆదర్శరూపాలు కలిగి, సహజత్వానికి కొంత అతీతంగా కన్పించినా, ముఖాలలో మనోభావాలను తేటతెల్లంగా ప్రదర్శిస్తాయి. ఉల్బణ శిల్పాలు కథావస్తువులను చిత్రిస్తూ, రచనా వైశిష్ట్యంతోను, చక్కగా అమర్చిన రూపాలతోను అలరారాయి. వాస్తు కళలో ఈ యుగం సాధించిన ప్రగతికి పార్థెనాన్ దేవళం ఒక చక్కని ఉదాహరణం.

classicism : *ప్రామాణికతా వాదం.*

గ్రీకుల రోమనుల కళకు సంబంధించిన ప్రామాణిక శైలుల అభివ్యక్తీకరణం. గ్రీకు, రోమను ప్రామాణిక కళాశైలుల ననుసరించిన పాశ్చాత్యకళా సంప్రదాయం.

19వ శతాబ్దపు పరిషదీయ వాదంపై కూడా ఈ ప్రామాణికతావాదపు ప్రభావం ఉంది.

Claude Lorrain glass . *క్లాడీ లోరియన్ దర్పణం*

దృశ్యాలు చిన్నవిగాను, కాంతి తక్కువగా ఉన్నట్లుగానూ కన్పింపజేసే కుంభాకారపు అద్దం. క్లాడీ లోరియన్ అనే కళాకారుడు (1600-1682) దీన్ని మొదట కనిపెట్టాడు. ఇది 19వ శతాబ్దివరకు వాడుకలో ఉండినది

clay : *బంక మట్టి*

ఇది, రాయి శిథిలం కావడంవల్లతయారవుతుంది. దీనిలో అల్యూమినియం సంబంధ ఖనిజాలు ఉంటాయి రంగులలో, రాసాయనిక చర్య లేని ద్రవ్యంగా ఇది ఉపయోగపడుతుంది. తేమగలిగిన ఈ మట్టిని, పింగాణీ పాత్రలను చేయటానికి వాడతారు. పింగాణీలో శిల్పాలను, పాత్రలను చేసేవారు- కాల్చటానికి అనువైన మట్టినే వాడతారు కయోలిన్ కలిసిన మట్టి-ఇతర విధాల మట్టికన్నా-ఎక్కువ ఉష్ణోగ్రతవల్ల గట్టిపడుతుంది. శిల్పాలలో వాడే మట్టి తేమను ఎక్కువ కాలం నిలుపుకోగలిగి, మృదువుగా ఉండాలి

clay body [1]: *పింగాణీ మూలం.*

పింగాణీ పాత్రలు తయారు చేయటానికి పనికి వచ్చే మట్టి ఈ మట్టిలో చాలా రకాలున్నాయి మృదులత, నునుపుదనం, రంగు, క్రుంగుదల, వేడికి తట్టుకోవటం- అనే గుణాలలోని వైవిధ్యంవల్ల ఈ రకాలు ఏర్పడ్డాయి. పాత్రను తయారుచేయటంలో అనుసరించే విధానాన్ని—మట్టిని ముద్దలుగా విసరడం, వేళ్లతో మలచటం, మూసతీయటం, బిళ్లరూపంలో చేసి వేరే రూపంపై ఒత్తటం అనే పద్ధతులను -బట్టి, ఒక్కొక్క పద్ధతికి ఒక్కొక్క విధమైన మట్టి అవశ్యకం. వివిధములైన కాల్పు పద్ధతులను బట్టి కూడా, పాత్రలకు ఉపయోగించే మట్టిరకం మారుతుంటుంది

clay body [2] : *పింగాణీ ముడిసరుకు.*

అలంకారాలూ, మెరుగులూ తీర్చి ఉంచటానికి ముందుగా కాల్చిఉంచిన పింగాణీసరకు.

cleaner : *శోధకం.*

cleavage : *పొరసందు.*

చిత్రంలో ఒక వర్ణానికి, దానిపై ఉన్న ఇంకొక వర్ణానికి మధ్య యేర్పడే ఖాళీ. రంగులలో కొన్ని జిగురు పదార్థాల శక్తి తగ్గటంవల్ల ఇది సంభవిస్తుంది. వాడిన పదార్థాలు సరిఅయినవి కాకపోవటంవల్లనూ, ఉపయోగించే పద్ధతి సరిఅయినది కాకపోవడంవల్లనూ కూడా ఈ పొరసందు

ఏర్పడుతుంది ఈ లోపంవల్ల చిత్రంలో బొబ్బలు ముడుతలు, పొడిరాల్పు సంభవించవచ్చు.

client : *అధ్యాయిత్తుడు.*

cloison : *అంచు మడత.*

ఆభాసికా వర్ణాలు పూయటానికి అనువుగా లోహ పాత్రలపై నిర్మించే అంచు.

cloisonne : *సీమితాలంకృతి.*

ఆభాసికా వర్ణాలు వేయటానికి అనువుగా, పాత్రలపై అంచులు కట్టి అలంకరించటం. ఈ అంచు కట్టటానికి సన్నని తీగెను ఉపయోగిస్తారు. తీగతో గట్టిన గళ్ళమధ్య ఆభాసికా వర్ణాన్ని నింపుతారు. తరవాత బట్టీలో కాల్చి మెరుగు పెడతారు. పశ్చిమ యూరపు మధ్యయుగంలోను, బైజాంటైన్ కాలంలోను, ఇది బాగా వర్ధిల్లింది. ఇది, సన్నగా ఉన్న గీతల మధ్య రంగులను నింపే నతాలంకృతికన్నా భిన్నమైనది.

coach varnish *కోచి వార్నిషు.*

ఉత్తమ శ్రేణికి చెంది చక్కని మెరుపుగల వార్నిషు గుర్రపు బగ్గీలకు, కార్లకు దీనిని వాడతారు. 1920లో లక్క పూతలు (*laquer finishes*) వచ్చినప్పటి నుంచీ దీని ఉపయోగం అంతరించింది.

coal-tar colours ; *బొగ్గుతారు రంగులు.*

ఇవి తారునుంచి తయారయ్యే వర్ణాలు తారునుంచి బెంజీన్, తోల్వీన్, జైలీన్, నఫ్తాలీన్, యాంత్రసీన్ - అనే అయిదు రాసాయనిక పదార్థాలు తయారవుతాయి ఈ అయిదింటి నుంచి, రాసాయనిక చర్యవల్ల ఇంకా ఎన్నో పదార్థాలు తయారవుతాయి. ఈ విధంగా తయారైన వివిధ పదార్థాలనుంచి భిన్న భిన్న మిశ్రమాల ద్వారా రంగులను తయారు చేస్తారు. వీటిలో కొన్ని సూర్యరశ్మి వల్ల వెలిసి పోయేవి ఉంటాయి, కొన్ని నూనెలలో కరగవు; అయినా చాల రంగులు కళాకారులు ఉపయోగించటానికి పనికివస్తాయి.

coated paper : *పూత కాగితం.*

సర్వీసు కానీ, దధిచూర్ణం కానీ కలిపిన బంకమట్టి పూసిన కాగితం. ఇటువంటి కాగితాలలో కొన్ని మెరుగు గలిగినవిగాను, కొన్ని గరుకుగాను ఉంటాయి. మెరుగు గలిగిన కాగితాన్ని యనామెల్ కాగితం అంటారు.

coating . *పై పూత.*

cobalt : *అవర్ణి, మధుధాతువు; కోబాల్ట్.*

cobalt black : *కోబాల్టు నలుపు.*

cobalt blue : *కోబాల్టు నీలిమ; మధుధాతు నీలిమ.*

కాంతిమంతమూ, స్వచ్ఛమూ అయి రంగు మారని నీల వర్ణద్రవ్యం కోబాల్టు, అల్యూమినియం, భస్మాలను భాస్వరామ్లంతో కలిపి కొలిమిలో కాల్చినప్పుడు ఈ వర్ణద్రవ్యం తయారవుతుంది ఇది సాగర నీలానికి దగ్గరగా ఉన్నా, దానికన్నా ఎక్కువ పచ్చ ఛాయతో ఉంటుంది. దీని 1802న ఫ్రాన్స్ దేశంలో బేరన్ ఎల్. జె. తీనార్డ్ కనిపెట్టాడు. మొదట్లో దీనికి ఒలింపియా నీలం, వియెన్నా నీలం, వియెన్నా సాగర నీలం అనే పేర్లు ఉండేవి. కోబాల్టు నీలిమలోనే లేతఛాయ గలదాన్ని అజూరీ కోబాల్టు అని అంటారు

cobalt green : *మధుధాతు హరితం; కోబాల్ట్ హరితం.*

కోబాల్ట్‌ను జింక్ ఆక్సైడులతో కలిపి

పడగాల్చటంవల్ల కొలిమిలో చివరకు మిగిలేది ఈ వర్ణద్రవ్యం. అందువల్లనే, దీనికి రాసాయనికంగా కోబాల్ట్ జింకేట్ అనే పేరుంది. మొదట్లో స్వీడెన్‌లో 1780 లో ఇది తయారైంది 1835 మొదలుగా కళాకారుల వాడుకలోకి వచ్చింది.

cobalt ultramarine : *మధుధాతు అతిసాగరికః కోబాల్టు అతిసాగరిక*

అతిసాగరిక నీలిమలోని ఒక ఛాయాంతరంగా గణించటానికి వీలైన కోబాల్టు నీలిమను అనుకరించే రంగుకు, దాని నిర్మాతలు కల్పించిన పేరు.

cobalt violet : *మధుధాతు శోణనీలిమ; కోబాల్ట్ శోణనీలిమ.*

స్వచ్ఛమై, అర్ధ కాంతిభేద్యత కలిగిన ఒక చిరస్థాయి వర్ణద్రవ్యం కోబాల్ట్ ఫాస్ఫేట్, కోబాల్ట్ ఆర్సెనైట్ - అనే రెండు విధాల రసాయనిక రూపాలు ఇందులో ఉన్నాయి; తత్ఫలితంగా ఈ వర్ణద్రవ్యం రెండు రంగులలో - నీలివాక శోణనీలిమ, ఎరుపువాక శోణనీలిమలలో - లభిస్తున్నది. 1860 లో మొదటిసారిగా వాడుకలోకి వచ్చిన ఈ వర్ణద్రవ్యం తదాదిగా 1950 వరకు ఏకైక కాంతిమంత శోణనీలిమగ, చిత్రకారుల మన్నన పొందగలిగింది. అయితే అచ్చపు కోబాల్టు శోణనీలిమలో, విషద్రవ్యమైన ఆర్సెనైటు ఏకొంచెమైనా ఉండే అవకాశం ఉన్నందువల్ల, ఆ తరవాత దాని వాడుక తగ్గి దాని స్థానంలో మాంగనీజ్ శోణనీలిమ చాలవరకు ప్రవేశించింది.

cobalt yellow : *మధుధాతు పీతం; కోబాల్ట్ పసిమి.*

ఒక చిరస్థాయి వర్ణద్రవ్యం దీని రాసాయనిక సంకేతం కోబాల్ట్ పొటాసియమ్ నైట్రేట్. ఉజ్జ్వలమైన బంగారు పసిమి పారదర్శకతను ఇందులో చూడవచ్చు. ద్యుతిక మూలకూ ఛాయపనికీ ఇటువంటి పారదర్శకత బాగా ఉపకరిస్తుంది 1848 లో దాన్ని మొదటిసారి కనుక్కోవడం జరిగింది; 1852 లో అది వర్ణద్రవ్యంగా వాడుకలోకి వచ్చింది కోబాల్ట్ పసిమికే 'ఆరియోలిన్' అనే ఇంకొక పేరుంది.

cochineal : *తితిభం; కోశనీలం*

(చూ *scarlet lake*)

ఒక క్రిమివల్ల లభించే సహజసిద్ధమైన రంగు పదార్థం మెక్సికోలో ఇది దొరకుతుంది అక్కడ నుంచి మొదట 1560 లో ఇది యూరపుకు చేరింది అప్పటినుంచీ ఒక వ్యాపార వస్తువుగా ఇది అతిప్రసిద్ధి పొందింది కాని 19వ శతాబ్దిలో, సంయోజీకరణలో, రంగు పదార్థాల తయారీ సాధ్యమైన తరవాత, దీని వాడుక చాలవరకు తగ్గిపోయింది. అయినా, చిరస్థాయిత కన్నా తక్కువ ఖరీదునే చూసుకొనే చిత్రకారులు కొందరు ఈ నాటికీ దీన్ని వాడుతూనే ఉన్నారు

coleanaglyphic sculpture : *సుషిరోన్నత శిల్పం.*

cogging : *అనుసరణిక.*

(చూ : *caulking*)

coil method : *రజ్జు పద్ధతి.*

మట్టి త్రాళ్లను ఒకదానిపై వేరొకదానిని

అచ్చొత్తి తద్వారా మృత్పాత్రను రూపొందించు పద్ధతి. పురాచారిత్రక యుగమున మృత్పాత్రల నిర్మాణము ఈ తీరుగనే సాగినది. మృత్పాత్రల నిర్మాణమున కృషిచేయ దలచు వానికి తొలి పాఠమున ఇట్టి కృషి ఉపకరించును; క్లిష్ట వలికరాల సాయంలేకుండానే కుంభకార విద్యతో దీని వలన తొలిపరిచయాన్ని సాధించవచ్చు

cold chisel : *చలిమిరి ఉలి, గట్టి ఉలి.*

గట్టి ఉక్కుతో చేసిన పొడుగైన ఉలి లోహాన్ని వేడిచేయకుండానే దీనిని ఉపయోగించి, సమ్మెటతోకొట్టి చెక్కవచ్చు, సరకవచ్చు. దీన్ని రాతిచెక్కుడు పనిలో కూడా వాడతారు.

cold cut : *శీతల ముద్ర.*

(చూ *varnish*)

cold pressed oil : *ముడి నూనె.*

వేడి చేయకుండా, గింజల నుంచి పిండిన నూనె. 1930వరకు అన్ని ప్రశస్తమైన రంగులలోను ఇటువంటి నూనెలే కలిపేవారు. ఇప్పుడు, రంగులకు వాడే నూనెలను, ఆవిరి ఒత్తిడివల్ల తయారు చేస్తున్నారు.

cold-pressed paper : *శీతలపత్రం.*

(*water-colour paper*)

cold rubber : *చల్లని రబ్బరు.*

collage : *సమాకలన ప్రక్రియ; కొల్లాజ్.*

ఒక ఫలకంపైనగాని, పాటికపైనగాని కొంచెం ఉబ్బెత్తుగా ఉండేట్లు కాగితాలు, గుడ్డలు, ఇతర వస్తువులు అతికించి చేసే చిత్రరచన. చిత్రాలను పూర్తిగా ఇటువంటి వస్తువులతోనే తయారు చేయవచ్చు; లేదా రంగుల చిత్రాన్ని తయారు చేస్తూ అక్కడక్కడ వీటిని అతికవచ్చు. ఈ విధంగా వేర్వేరు పదార్థాలతో మూడు ఆయతనాలలో శిల్పాన్ని తయారుచేసే ప్రక్రియను సమాహార ప్రక్రియ(*Assemblage*) అంటారు సమాకలన (కొల్లాజ్) చిత్రాలు 19వ శతాబ్దిలోని బద్ధ పత్ర ప్రక్రియ (*papiers colles*) నుంచి రూపుగొన్నవని చెప్పవచ్చు. ఈ పద్ధతిలో లతాదుల రూపాలకై రంగు కాగితాలను కత్తిరించి అతికించేవారు 1912-13లో దీన్ని పికాసో, బ్రాక్ చిత్రకళలో ఉపయోగించారు. వార్తా పత్రికల ముక్కలను, టిక్కెట్లను, కాగితపు మడతలను, కర్ర, గాజు ముక్కలను, తీగెలను, ఇసుకను కూడా వీరు ఉపయోగించారు. నూతన పథములలో చిత్రరచన చేయటానికి వీలుపడటంవల్ల వీరు ఈ పద్ధతులు అవలంబించారు. డాడావాదులు దీన్ని చేపట్టిన తరవాతనే 'కొల్లాజ్' అనే పేరు దీనికి వచ్చింది. మేక్స్ ఎర్నెస్ట్, హాన్స్ ఆర్ప్ రచించిన ఫటగాగా చిత్రాలు(1919)ఈ కోవలోని ప్రసిద్ధమైన తొలి రచనలు కుర్ట్ ష్విట్టర్స్ ఇటువంటి రచనలకు సుప్రసిద్ధుడు.

దీనిలో సరిగాని జిగురులు, మన్నికలేని వస్తువులు వాడకూడదు. ప్రస్తుతం పాలిమర్ జిగురులనే వీటిలో ఎక్కువగా వాడుతున్నారు

(చూ *collagraph, frottage, montage*)

collagraph, intaglio print : *రేఖోల్బణ ముద్రణ.*

సమాహరణ ప్రక్రియలో లాగానే ఉబ్బెత్తుగా తయారుచేసిన దిమ్మెనుంచి తీసే

ముద్రణ. ఉబ్బెత్తు ముద్రణలోలాగానే ఉబ్బెత్తుగా రాయటానికి అనేక వస్తువులను ఫలకాలపై అతికించవచ్చు. సిరాలు సరిగా అంటని వస్తువులైతే వాటిపై ప్లాస్టిక్‌పూత వేస్తారు. ఇటువంటి దిమ్మెలపై ముద్రణసిరాలను వేసి, తుడిచివేస్తే, పల్లంగా ఉన్న చోట్లలో, మాత్రం సిరా నిలిచిపోతుంది. తరవాత సూచీ చిత్రణ (ఎచ్చింగు)లో ముద్రణ జరిపే విధంగానే, ఒత్తిడి ఆధారంగా ముద్రిస్తారు దీనిలో చాలా పద్ధతులు ఉపయోగించి చిత్ర విచిత్రంగా ప్రతులు తీయవచ్చు సూచీరేఖన ఫలకాలను, ఫోటోపద్ధతిలో తయారైన స్క్రీన్ బ్లాకులనుకూడా, ఫలకంపై అతికించవచ్చు. ఇటువంటి దిమ్మెలు ఎక్కువ ఉబ్బెత్తుగా లేనిపక్షంలో చక్కటి ప్రతులు లభిస్తాయి ముద్రించే కాగితాన్ని తడిపి, దిమ్మెపై జతపరచి ఆమొత్తాన్ని సూచీచిత్రణ యంత్రంలో నడపాలి.

collapsible tube : సంకోచ్య నాళిక; ఒత్తుడుగొట్టం.

cologne earth : కోలోన్ మృత్తిక

కాసెల్ మృత్తికకు పర్యాయనామం.

colophony : కోలోఫోనీ.

యక్షధూపాలకు పర్యాయనామంగా ఫ్రాన్స్, జర్మనీలలో ఈనాడుకూడా వాడుకలో ఉన్నపేరు ఇది గ్రీకుభాషాపదమనీ, ఆ భాషలో ఈ పదానికి 'ధ్వని నిర్యాసం' అనే అర్థం ఉందనీ, ఫిడేల్‌వాద్యపు కమానులకు వాడే యక్షధూపాలకు ఈ పేరు మొదట వర్తించిందనీ కొందరంటారు. కాని గ్రీసులో అంతర్భాగమైన అయోనియాలోని కోలోఫన్ ప్రాంతంలో లభించేది కాబట్టే దీనికి ఈపేరు వచ్చిందని భావించటం సబబుగా ఉంటుంది.

colorimetre : వర్ణమాపకం.

వర్ణాల గుణాలను పరీక్షించటానికి ఉపయోగించే ప్రయోగశాలా పరికరం. ఈ పరికరంలో ఒక దీపం, మూడు వర్ణశోధనులు, కాంతి విద్యుత్ ఘటాలు లేదా కాంతి నాళికలు, మానవనేత్రేంద్రియంలాగా పనిచేసే వైద్యుతిక వివర్తములూ ఉంటాయి.

colorimetry : వర్ణమాపన.

వర్ణం కొలవటానికి ఉపయోగించే శాస్త్రం.

colossal : బృహదాకారం.

సహజప్రమాణానికి రెట్టింపుకంటే పెద్దదిగా ఉండే శిల్పమూర్తి.

(చూ : *Heroic*)

colour : వర్ణము; *రంగు*; వన్నె.

1. కాంతి తరంగాలలోని ప్రసరణ సంబంధమైన వైవిధ్యం వల్ల, నేత్రేంద్రియంలో కలిగే ఉత్తేజన ఫలితంగా, చూపరుల మనసుల్లో కలిగే సంవేదన ఈ కాంతితరంగాలు పట్టకం (*prism*) నుంచి ప్రసారితమైనప్పుడు, విశ్లేషించబడి ఇంద్రధనుస్సులోని వర్ణాలే ఇక్కడా రూపొందుతాయి ఒక ఉపరితలంపై కాంతితరంగం పడ్డప్పుడు, ఆ ఉపరితలపు స్వభావాన్నిబట్టి, ఆ కాంతితరంగపు ప్రతిఫలన రీతి మారుతుంది ఆ ఉపరితలంపై ఉన్న రంగు, కాంతికిరణాలలోని అదే రంగును బయటికి వదలి మిగిలిన వర్ణాన్ని స్వీకరిస్తుంది. ఉదాహరణకు, ఎరుపు రంగు గల వస్తువు, ఎరుపురంగు కిరణాలను మాత్రమే ప్రసరింపజేసి, మిగిలిన వాటిని స్వీకరిస్తుంది. నలుపు రంగు, అన్ని వర్ణాల కాంతిని జీర్ణించుకొని

ఏ రంగును కూడా పరావర్తింపజేయదు. తెలుపురంగు, ఏ కిరణాన్నీ జీర్ణించుకోక, అన్నింటిని విసర్జిస్తుంది. అన్ని వర్ణద్రవ్యాలు, వర్ణాలు, తమ వర్ణాన్నేగాక తెలుపును కూడా ప్రసరింపజేస్తాయి.

వర్ణద్రవ్యాలను, రంగులను ఒకదానితో ఇంకొక దానిని కలిపి, వేరు వర్ణాన్ని తయారు చేయటాన్ని తీసివేత పద్ధతి (*subtractive-system*) అంటారు. దీనికి కారణం, ఒక వర్ణంలో ఇంకొక వర్ణాన్ని కలిపినప్పుడు, రెండింటిలోను ఒక వర్ణభాగం నశిస్తుంది. సిద్ధాంతరీత్యా వర్ణమాల (*spectrum*) లోని ఏ రంగునైనా ప్రాథమిక వర్ణా (*primaries*) లయిన ఎరుపు, పసుపు, నీలాల కలయిక వల్ల సృజించవచ్చు. కాని నిజానికి, కాంతిగల అనేక వర్ణాలు వేరువేరు వర్ణద్రవ్యాల ద్వారానే లభిస్తాయి ద్వితీయశ్రేణి వర్ణాలు, రెండు ప్రాథమిక వర్ణాల మిశ్రమంవల్ల ఏర్పడతాయి ఉదాహరణకు ఆకుపచ్చ = నీలం + పసుపు; రాజనీలం = నీలం + ఎరుపు; నారింజ = ఎరుపు + పసుపు.

తృతీయశ్రేణి వర్ణాలు మూడు ప్రాథమిక వర్ణాల మిశ్రమం వల్ల ఏర్పడతాయి. ప్రతి వర్ణానికిన్నీ ఒక పరిపూరక వర్ణం ఉంటుంది. ఇటువంటి పరిపూరక వర్ణం, వర్ణచక్రంలో దానికి సంబంధించిన వర్ణానికి ఎదురుగా ఉంటుంది. అవి ఎరుపు-పచ్చ; నీలం-నారింజ; పసుపు-రాజనీలం. ఒక వర్ణం, తన పరిపూరక వర్ణం జీర్ణించుకోలేని కాంతికిరణాలను జీర్ణించుకోగలదు. ఒక ఎర్రని పదార్థం, ఆకుపచ్చ పదార్థం ప్రసరింపజేసే కాంతి కిరణాలను జీర్ణించుకోగలదు పరిపూరక వర్ణాలను ఒక దానిపక్కన వేరొకదాన్ని ఉంచినప్పుడు వాటి తేజస్సు ఇనుమడిస్తుంది.

వర్ణాలవలె, వర్ణద్రవ్యాలవలెగా కుండ రంగుదీపాలు, ఒక రంగుకో ఇంకొక రంగును కలుపుకొని, కలిపివేత పద్ధతిన, పనిచేస్తాయి. రంగు దీపాల వర్ణ ప్రసరణలో ప్రాథమిక వర్ణాలు: ఎరుపు, ఆకుపచ్చ, నీలం. ఈ మూడు రంగుల కాంతికిరణాలను ఒకే చోటులో ప్రసరింపజేసినపుడు తెల్లటి కాంతి వస్తుంది ఇది చిత్రకారులకన్నా, ఛాయా చిత్రకారులకు చాలా ముఖ్యం.

2. కళాకారులు ఉపయోగించుకోవటానికి తయారుజేసిన రంగు. ఇదిసాధారణంగా నాళికలలోను, పింగాణీ సీసాలలోను, అచ్చుల రూపంలోనూ లభిస్తుంది. ఇటువంటివి బహు ఛాయా బేధాలలో లభిస్తాయి కళాకారులు ఉపయోగించే రంగులలో ముఖ్యమైనవి: పారదర్శకమైన నీటి రంగులు, కాంత్యభేద్యమైన నీటి రంగులు, తైల వర్ణాలు, గహన వర్ణాలు, దధిచూర్ణ వర్ణాలు; పాలిమర్ వర్ణాలు, ఆలంకారిక వర్ణాలు, పోస్టరు రంగులు.

colourant : వర్ణకరి.


colour characteristic : వర్ణ విలక్షణత.

colour chart : వర్ణ పట్టిక.

వర్ణ సిద్ధాంతాన్ని వివరించటానికీ, వర్ణాల పేర్లను లక్ష్యాలతో తెలియజేయటానికీ, వివిధ వర్ణాల నమూనాలను ప్రక్క ప్రక్కన అమర్చి ఉంచిన పట్టిక.

colour circle : వర్ణ వృత్తం.

వర్ణమాలలోని వివిధ వర్ణచ్ఛాయలను, ప్రకృతిలో వేద్యమయ్యే రీతిలోనే, అమర్చిన చక్రం ఇందులో ఆరుపసిమి, ఎరుపు, పసుపురంగులున్న అర్ధవృత్తంలో ఉష్ణవర్ణాలు ఉంటాయి రాజనీలం ఉన్న అర్ధవృత్తంలో శీతల వర్ణాలు, ఉంటాయి ఆకు పసిమి, పరిపూరక వర్ణాలు, ఒకదానికి ఇంకొకటి ఎదురుగా ఉంటాయి (చూ: చిత్రం)



వర్ణవృత్తం

colour comparison : వర్ణ తులనం

రంగుల వైవిధ్యాన్ని పోల్చి పరిశీలించటం ఇందుకు మూడు విధానాలు అమలులో ఉన్నాయి: 1 కంటితో చూసి అనుభవంతో పోల్చడం 2. వర్ణచ్ఛాయా మాపకాన్ని (*spectro Photo metre*) ఉపయోగించటం. 3 వర్ణ మాపకాన్ని (*colorimetre*) ను ఉపయోగించడం.

అనుభవజ్ఞుడు రంగులను చూడగానే, చాలా నిశితంగా వాటిలోని భేదాలను పోల్చగలడు. కాని స్పష్టమైన సాంకేతిక పరీక్ష, పరిశోధన శాలలోనే జరగాలి ప్రస్తుతం వైద్యుతిక (*Electronic*) పరికరాలను దీనికోసం వాడుతున్నారు

coloured cement : రంగు సిమెంటు.

తెల్లని పోర్ట్‌లాండు సిమెంటులో, నీటితో చెరిగిపోని వర్ణద్రవ్యాలను కలిపి తయారుచేసే పదార్థం దీని ఆరుబయట ఉండే భిత్తి చిత్రాలలో వాడవచ్చు. ఈ రంగులు చాల మన్నిక కలవి

coloured chalk : గైరికం; కావిరాయి.

colour effect : వర్ణఘటన; వర్ణానువృత్తం.

ఒక వర్ణంలోని భౌతిక ధర్మాలూ (స్పష్టత, కాంతిభేద్యత, మూల్యం) వర్ణతత్త్వమూ చేసి ద్రష్టను కలిగించే సమష్టి భావం సాధారణంగా ఒక చిత్రంలో, ఒక ప్రత్యేక వర్ణాన్ని వాడటంలో గల ఔచిత్యాన్ని ఈ పదం సూచిస్తుంది.

colour extender : వర్ణ విస్తారకం.

colour filter : వర్ణ శోధని.

colour maker : వర్ణకారి

coloured pencil : రంగు పెన్సిల్.

గ్రాఫైట్‌తోగాక, వర్ణద్రవ్యాలతో తయారు చేసిన పెన్సిలు. బంకమట్టికి సంబంధించిన బంధకంతో, వర్ణద్రవ్యాన్ని కలిపి గ్రాఫైటు పెన్సిల్ లాగానే దీన్ని తయారు చేస్తారు. దీనిలో చాలా రకాలు లభిస్తాయి కాని ఇవి కళాకారులు వాడదగినంత ఉత్తమమైనవి కావు నీటిలో కరిగే రంగులతో తయారు చేసిన

పెన్సిళ్లు కూడ లభిస్తాయి. ఈ పెన్సిళ్ళతో ముందుగా కాగితంపై చిత్రాన్ని గీసి, తర వాత కుంచెతో నీటిని పైనపూసి తడిపితే, అది నీటివర్ణపు చిత్రాన్ని పోలిఉంటుంది. కాని ఈ పెన్సిళ్ళు అంతగా ఉపయోగమైనవి కావు.

coloured print : *వర్ణిత ముద్రణ.*

ఒకే దారుకంతో వివిధ వర్ణాలను ముద్రించే ప్రక్రియ. ఈ ప్రక్రియలో, దారుకంలో ఏ ప్రాంతంలో ఏ రంగు ఉండవలెనో నిర్ణయించి, అక్కడ రంగును చేతితోగాని, రోలరుతోగాని నింపాలి వేరువేరు రంగులకు వేరువేరు దారు కాలను ఉపయోగించే రంగు అదకాల ప్రక్రియకు ఇది విభిన్నం బహువర్ణిత ముద్రణలకు శిలాలేఖనాలు (లితోగ్రఫి), చెక్క ముద్రలు (*wood cuts*) ఉత్తమమైనవి పట్టుతెర పద్ధతిని రంగు అద్దకాల ప్రక్రియలో మాత్రమే వాడతారు. వర్ణోల్బణ (*Intaglio*) ను, ఏక వర్ణచిత్రాలకే సర్వసాధారణంగా వాడతారు.

(చూ : *colour prints*)

coloured sculpture : *వర్ణయుత శిల్పం.*

(చూ : *polychrome*)

colouring power or staining power : *వర్ణశక్తి*

ఒక వర్ణద్రవ్యంలో ఉండే రంజకశక్తి

colourist : *వర్ణవేత్త; రంగారి.*

వర్ణాలను చాకచక్యంతో అమర్చగల కళాకారుడు; చిత్రరచనలో వర్ణాల అమరికకు ప్రాధాన్యమిచ్చే కళాకారుడు.

colour lithography : *వర్ణశిలాలేఖనం.*

రాతిపలకలనుంచి బహువర్ణ చిత్రాలను ముద్రించటం ఒక్కొక్క ప్రాథమిక వర్ణానికి ఒక్కొక్కపలకను వాడతారు ఈ రంగుల పలకలను ఒక తొలిపలక (*key-stone*) ఆధారంగా తయారుచేస్తారు. తొలుతగా చిత్రాన్ని నలుపు తెలుపులలో పూర్తిగా తొలిపలకపైన చిత్రిస్తారు. తరవాత రంగులను విభజించి, ఆ విభజన ఆధారంగా వేరువేరు రంగుపలకలనుతయారు చేస్తారు ఇట్లా చేయటానికి పారదర్శకమైన కాగితాన్ని తొలి పలకపై పెట్టి, ఆ యా రంగులు వేసవలసిన ఒక్కొక్క ప్రదేశాన్ని విడివిడిగా చిత్రిస్తారు. ఆ కాగితపు వెనుక భాగాన ఎర్రటి సుద్దపొడిని పులిమి రంగుపలకల పై వేరువేరుగా గీస్తారు. ఒక్కొక్క రంగు పలకపైనా శిలాఖటిక (*Litho-crayon*) తో, ఆకారాన్ని దిద్దితే, అది, అచ్చుసిరాపూసి ముద్రించటానికి తగిఉంటుంది. రంగులు తమ తమ స్థానాలను మీరకుండా ఉంచటానికి పలకాల చివర ప్లస్ (+) గుర్తులు పెడతారు ముద్రించే అన్ని వర్ణాలు, ఒకదానిపై ఇంకొకటి ఆ ప్లస్ గుర్తుపై పడేటట్లుగా జాగ్రత్త వహిస్తే, వర్ణాలు తమతమ స్థానాలలో సరిగా అమరుతాయి ఈ విధమైన మొదటి చిత్రాన్ని ఎడ్వార్డ్ మానె 1874 లో రచించాడు దానిలో అతడు ఏడు రంగులను ఉపయోగించాడు. తూలోసో లాత్రే ఈ ప్రక్రియలో సుప్రసిద్ధుడు ఈనాటికిన్ని ఇది బహుళ ప్రచారంలో ఉన్న కళ.

colour notation : *వర్ణవర్గీకరణ.*

సంఖ్యల ద్వారా వర్ణాలను వర్గీకరించి

గుర్తించే పద్ధతి. ఇది సాంకేతిక, విజ్ఞాన శాస్త్రాలలో చాల ఉపయుక్తం నిత్యోపయోగంలో సైతం, వర్ణాలలోని ఛాయాభేదాలను గుర్తించటం చాలా ఉపయోగకరం ఈ వర్ణ వర్గీకరణలో రెండు ముఖ్యమైన పద్ధతులున్నాయి.

1. మన్‌సెల్ పద్ధతి; 2 ఓస్ట్వాల్డు పద్ధతి. ఇవిగాక కొన్ని ఇతర పద్ధతులు కూడా ఉన్నాయి. 1. ప్లోచర్ వర్ణపద్ధతి 2. అట్లాస్ డి లో కలర్ అనే గ్రంథంలో అనుసరించబడిన పద్ధతి (1947), 3. మీర్జ్-పాల్ వర్ణ నిఘంటువులోని పద్ధతి (1951).

colour oxides : *వర్ణభస్మములు.*

పింగాణీ పనిలో వాడే వర్ణ మిశ్రమాలు; వీటిని లోహ భస్మాలతో తయారు చేస్తారు. (చూ: *ceramic colours*).

colour prints : *రంగు అద్దకాలు; వర్ణ ముద్రాంకాలు.*

(చూ : *coloured print*)

ముద్రణలో ఒక్కొక్క రంగుకు ఒక్కొక్క ఫలకంచొప్పున ముద్రించే చిత్రాలు వీటి ముద్రణకు శిలా ఫలకాలు (*litho-stones*), లోహ ఫలకాలు (*metal plates*), పట్టుతెర (*silk-screen*) ఉపయోగిస్తారు. చిత్రంలో రావలసిన రంగులను అన్నిటినీ, ప్రాతిపదిక వర్ణాలుగా విభజించి, వీటిని తయారు చేస్తారు. ఈ ప్రాతిపదిక వర్ణాలు ఒక దానిపై ఇంకొకటి పడటం వల్ల ఇతర వర్ణాలు వస్తాయి. ఇటువంటి ముద్రణను ఫలకం నుంచి కూడా చేయవచ్చు. ఒకే ఫలకంతో వివిధ వర్ణాలను ముద్రించవలెనంటే, ఫలకంలో ఏ రంగు ఉండాలో నిర్ణయించి, అక్కడ రంగునుచేతో గాని, రోలరుతో గాని నింపాలి. దీనినే వర్ణిత ముద్రణ (*coloured print*) అంటారు.

colour properties : *వర్ణ ధర్మాలు.*

వర్ణద్రవ్యంలోని రంజక విలక్షణతను విలువ కట్టటం లేదా అభివర్ణించటానికి ఈ పదం వస్తరించింది వర్ణ ద్రవ్య లక్షణాలు-అంటే భౌతిక, రాసాయనిక, నిర్మాణ లక్షణాలు. తెలియజేయటానికి దీనికి సామ్యంలేదు.

colour relationship : *వర్ణ సమన్వయం.*

colour run : *రంగువేత.*

colour scheme : *అంగివర్ణ రీతి.*

చిత్రాలలోగాని, నిర్మాణంలో గానీ వాడిన కొన్ని వర్ణాలకు మాత్రమే ప్రాముఖ్యమిచ్చి సాధించిన వర్ణ సమ్మేళనం. ఇది ఒక క్రమ పద్ధతిలో జరగాలి. ఉదాహరణకు సూర్యాస్తమయాన్ని చిత్రించే దృశ్యాలలో ఎరుపు, పసుపు ప్రముఖంగా సమ్మేళనమై కనపడతాయి. రాత్రిని చిత్రించే సందర్భంలో ధూసర నీలవర్ణాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి.

colour sketch: *రంగుస్కెచ్చి, వర్ణ లేఖ్యం.*

సుద్దరంగులతో, నీటిరంగులతో చిత్రించిన లేఖ్యం (స్కెచ్చి) సాధారణంగా ఇటువంటిది సంపూర్ణ చిత్రాన్ని రచించటానికి ప్రాథమిక చర్యగా పనికి వస్తుంది. ప్రకృతి దృశ్యాలను చిత్రించేటప్పుడు సూర్యరశ్మి చలనాన్ని బట్టి దృశ్యరూపం మారుతుంటుంది అటువంటి దృశ్యాలను చిత్రించటానికి ప్రతిరోజూ ఒకే సమయంలోపనిచేయాల్సి ఉంటుంది. అప్పుడు వ్యవధి స్వల్పంగా ఉంటుంది. అందువల్ల

అటువంటి వ్యవధిలో లేఖ్యాన్ని మాత్రమే తయారు చేయటానికి వీలవుతుంది. కొందరు చిత్రకారులు పెన్సిల్ లేఖ్యాన్ని గీసి, దృశ్య వివరాలు అక్కడ మాటలతో వ్రాసి, మొదట చూసిన దృశ్యపు మనశ్చిత్రాన్ని ఆధారం చేసుకొని చిత్రిస్తారు

colour solid : *వర్ణ ఘనరాశి.*

(చూ *Ostwald system*)

colour stability : *వర్ణ స్థిరత.*

చిత్రించిన వర్ణంలో ఏవిధమైన మార్పూ రాకుండా ఉండే లక్షణం

colour stencil printing : *వర్ణ తైజస ముద్రణ*

colour theory: *వర్ణ సిద్ధాంతం.*

colour triangle : *వర్ణ త్రిభుజం*

చూ *chromaticity*

colour wheel : *వర్ణ చక్రం.*

ఒక ఆధారంపై అమర్చి, వేగంగా తిప్పటానికి వీలుపడే చక్రం. దీనిపై వివిధ వర్ణాలను అవసరాన్ని బట్టి అమర్చి, వేగంగా తిప్పటం వల్ల, మనకు కావలసిన వర్ణాల సమ్మేళనాన్ని ఊహించటానికి వీలవుతుంది. సప్త వర్ణాలను వేసిన చక్రాన్ని వేగంగా తిప్పితే తెల్లగా కన్పిస్తుంది.

colour value : *రంగు విలువ.*

column (printed page) :*పుటాంశం*; కాలం.

column : *స్తంభం*

comb : *కంకతం; దువ్వెన.*

combed decoration : *కంకతికాలంకృతి.*

మెత్తటి మన్నుతో శిల్పాన్ని మలిచేటప్పుడు ఉపయోగించే అలంకరణ పద్ధతి. దువ్వెన పండ్లలాగా ఉండే సాధనంతో మెత్తటి మట్టిపై గీసి ఈ అలంకరణ సాధించవచ్చు.

commercial art : *వాణిజ్య కళ.*

commercial artist : *వాణిజ్యకళాకారుడు*

వాణిజ్యప్రకటనలకై చిత్రాలను, పరిశ్రమలలో తయారయ్యే వస్తువులపై అలంకృతులను రచించే కళాకారుడు. అటువంటి కళాకారుడి కృషి ఆవస్తువులను తయారు చేయించుకొనేవారి ఆమోదానికి లోబడి ఉంటుంది. అస్పృష్ట లలిత కళలలో కృషి చేసే కళాకారుడు తన ఇష్టం వచ్చినట్లు చిత్రించటానికి స్వేచ్ఛ కలిగి ఉంటాడు వాణిజ్య కళారంగంలో స్వేచ్ఛ లేదు. ప్రస్తుతం ఈ రెండు కళల మధ్య భేదం సన్నగిల్లింది.

commission : *నియామకం.*

Commission Internationale de l'Eclairage

ఉద్దీపన సంబంధి అంతర్జాతీయ సంఘం.

ఇది 1931లో స్థాపితమైంది కాంతి ఛాయామాపన విజ్ఞానం ద్వారా వర్ణ సంపాదనను గురించి గణితశాస్త్రరీత్యా వర్ణాన్ని నిర్దేశించే పద్ధతిని ఆ సంఘం వాడుకలోకి తెచ్చింది ఆపద్ధతినే ఇప్పుడుకూడా కళాకారులు అనుసరిస్తున్నారు

compass ; *వృత్తలేఖిని*

వృత్తాలను, వృత్తఖండాలను గీయడానికి ఉపయోగించే సాధనం. సాధారణమైన వృత్తలేఖినికి రెండు కాళ్లుంటాయి. అందులో ఒకకాలి చివర మొనదేలి ఉంటుంది. రెండవ దాని

చిపర పెన్సిల్, కలం వంటి సాధనాన్ని బిగించే వీలుంటుంది. వృత్త లేఖినులలో చాలా రకాలున్నాయి. కాగితాలను గుండ్రంగా కత్తిరించటానికి పనికివచ్చే వృత్త లేఖినులుకూడా ఉన్నాయి.

compass cutter : *వృత్తచ్ఛేదిని.*

కాగితాలను, కాగితపు అట్టలను గుండ్రంగా కత్తిరించటానికి ఉపయోగపడే సాధనం వృత్త లేఖినిలో, పెన్సిలును అమర్చే సాధనం లో పదునైన పనిముట్టును అమర్చి దీన్ని తయారు చేస్తారు.

complementary colour : *పరిపూరక వర్ణం.*

విపర్యయములైన వర్ణాల జంటలో ఒక వర్ణం. ఉదాహరణ: ఎరుపు-పచ్చ;-పసుపు రాజనీలం, నీలం-నారింజవర్ణం ఒక ప్రాథమిక వర్ణంయొక్క పరిపూరక వర్ణం, మిగిలిన రెండు ప్రాథమిక వర్ణాల కలయిక వల్ల ఏర్పడుతుంది. ఉదా: నీలం, పసుపు కలపటంవల్ల పచ్చరంగు వస్తుంది. ఇది ఎరుపుకు పరిపూరక వర్ణం ద్వితీయ శ్రేణికి చెందిన పరిపూరక వర్ణాలుకూడా ఇదే విధంగా తయారవుతాయి.

complete palette : *పూర్ణ వర్ణఫలకం.*

composite order : *సమ్మిశ్రిత పద్ధతి.*

composite pigment : *సమ్మిశ్రిత వర్ణ ద్రవ్యం*

ఒకటి కంటే ఎక్కువ ప్రాతిపదిక ద్రవ్యాలు కలిసిన వర్ణద్రవ్యం. కాడ్మియం-బేరియం పసుపురంగు ఇటువంటిదే.

composite white : *సమ్మిశ్రిత శ్వేత వర్ణం.*

40% టిటానియా తెలుపు, 60% తుత్తునాగపు తెలుపుల సమ్మిశ్రిత వర్ణం. ఈరెండు తెలుపులలో ఏ ఒకదాన్ని వాడడంకంటే, వాటి సమ్మిశ్రిత శ్వేతవర్ణాన్ని వాడటం శ్రేష్ఠం. దీనికే ఈ దిగువ తెలిపిన ప్రసిద్ధ వ్యాపార నామాలున్నాయి: పెర్మాల్బా, సుపెర్బావైట్, మిక్స్‌డ్‌వైట్, పర్మనెంట్ వైట్, అల్బావైటు

composition : *సంరచన; సంవిధానం.*

'కాంపోజిషన్' అనే పాశ్చాత్య భాషా పదం యూరపులో ప్రాచీన కాలంలో సాహిత్యంలోనే వాడుకలో ఉండేది. వాగర్థాల రమణీయ సంయోజనానికేవారు 'కాంపోజిషన్' అనే పేరు వాడారు. 17 వ శతాబ్దపు ఆరంభపు ప్రాంతాలలో ఈ పదం కళాసిద్ధాంత చర్చలోకి కూడా వచ్చి చేరింది అప్పటిలో చిత్రలేఖనంలో ముఖ్యాంగాలుగా అయిదింటిని-యోజన (*invention*), తాళమానం (*proportion*), వర్ణం (*colour*), చేతన (*motion*), అమరిక (*disposition*) అనే వాటిని-విమర్శకులు గుర్తించారు ఈ అమరికయే కాలక్రమాన సంరచన (*composition*)గా మార్పు పొందింది.

ప్రాచీన గ్రీకుల కాలం నుంచి కూడా ఇటువంటి అమరికను గురించిన కొన్ని సిద్ధాంతాలు, కళాప్రపంచంలో, వ్యాప్తిలో ఉన్నాయి. తాళమానమూ సమరసత (*harmony*), వివిధాంగాల మధ్యనేగాక, వాటికి మొత్తం చిత్రంతో ఉండే సంబంధంలో ద్యోతకం కావాలని, ఆ ప్రాచీనుల అభి

ప్రాయం కళలో సమరసతనుగల స్థానాన్ని, పాశ్చాత్యులకు సంబంధించినంతవరకు, చక్కగా తన గ్రంథంలో వివరించినవాడు రోజెర్ డిపైల్స్ (1708) ఆధునిక కాలంలో 'సంరచన'కు గల ప్రాముఖ్యాన్ని తాను రచించిన 'థియరీ ఆఫ్ బ్యూటీ' అనే గ్రంథంలో హెచ్ ఆస్‌బార్న్ చక్కగా వివరించాడు.

composition board : *సంరచన ఫలకం.*

composition leaf : *సంరచన పత్రం.*

చూ *Dutch metal*

concave relief : *నత శిల్పం.*

పైవైపు ఉబ్బెత్తుగా ఉండక, లోపలికి గుంటగా చొచ్చుకొనిపోయిన శిల్పరీతి.

(చూ *.relief*)

concentrated : *సముపచితం.*

concentrated preservative : *సముపచిత గోపకం.*

concentration : *సముపచయనం.*

concept : *భావన.*

nceptual colour : *సంభావిత వర్ణం.*

యథార్థంగా ఒక వస్తువులో కన్పించే వర్ణాన్ని, ఆ వస్తు చిత్రంలో చిత్రించక, దానికి బదులుగా ఊహతో చిత్రించిన ఇంకొక వర్ణం ఏదైనా సిద్ధాంతరీత్యాగాని, గుప్తార్థాన్ని సూచించటానికిగాని ఇటువంటి వర్ణాన్ని వాడవచ్చు.

concours : *వరిష్ఠ ప్రదర్శనం.*

లలితకళాశాలా విద్యార్థుల చిత్రాలలో ఉత్తమమైనవాటిని ఎన్నుకొని, ఏర్పాటుచేసే ప్రదర్శనం ఇది విద్యా సంవత్సరాంతంలోగాని, పరీక్షార్థమై రచించిన చిత్రాలతోగాని ఏర్పాటు చేయవచ్చు.

concrete painting : *అవివిక్త చిత్రణ.*

ఆధునిక చిత్రణలో వాడుకలో ఉన్న ఒక పారిభాషిక పదం. ఏ మూర్తికీ ఏతీరుగానూ సంబంధించి ఉండకుండా. చిత్రరచనా ప్రాథమికాంశములైన దీర్ఘ చతురస్రం, చతురస్రం వంటి వాటిని గ్రహించి, సాగించే సంరచనకు చెందిన శైలులకు సామాన్య నామంగా ఈ పదం వాడుకలో ఉంది.

cone of vision : *వీక్షణ శంకువు; దృక్ శంకువు.*

చిత్రాన్ని చూస్తున్న ప్రేక్షకుడి దృష్టి క్షేత్రం, కన్ను కేంద్రంగా ఊహించే అనేక దృగ్రేఖలు కలది కంటినుంచి దూరం ఎక్కువైనకొద్దీ, ఆరేఖలమధ్య దూరంకూడా ఎక్కువవుతుంది. నిజానికి కాంతి రేఖలు చిత్రంనుంచి బయలుదేరి, రానురాను వాటి మధ్యదూరం తగ్గగా, అవి కంటిలో కేంద్రీకృతములవుతాయి.

configuration : *రూపరేఖా విశేషం.*

confluent colour : *సంగమ వర్ణ; కలయిక రంగు*

ఒకదానిప్రక్కగా ఇంకొకవర్ణం వేసినప్పుడు,ఆ రెండూ కలిసేచోట ఏర్పడే వర్ణం.

connoisseur, connoisseurship : *సహృదయుడు (రసికుడు); సహృదయత (రసికత).*

పాశ్చాత్య దేశాలలో ఈ పదాల వాడుక

పునరుజ్జీవన కాలంలో ఇటలీలో మొదలై, కాల క్రమాన 17వ శతాబ్దిలో ఫ్రాన్సుకు, అక్కడ నుంచి 18వ శతాబ్దిలో ఇంగ్లండు మొదలైన చోట్లకు వ్యాపించింది. 'కన్నాయిసూర్' అనే పాశ్చాత్య పదానికి మూలమైన లాటిన్ పదానికి, 'అభిజ్ఞత' అనీ అర్థం నాగరిక పౌరుడికి కళాభిజ్ఞత ఒక ముఖ్యలక్షణమనీ, అది కలవాడు 'సహృదయుడు' అనీ కొందరు రచయితలుకూడా 18వ శతాబ్దంలో వ్రాసారు నేడు దీనికి విపులార్థం లభించింది కేవలం ఔత్సాహకుడిలాగాగాక, ఒక కళాఖండంలోని సౌందర్యస్ఫోరకత యొక్క లోతుపాతులను చక్కగా గుర్తించ గలిగే విచక్షణశక్తిని పెంపొందించుకొన్నవాడే సహృదయుడనిపించుకోగలడనే అభిప్రాయం నేడు రూఢతను పొందింది.

కళాభిజ్ఞత అనేది ప్రాచీన కాలంనుంచీ కూడా, ఏదో ఒక తీరున, కనపడుతున్నది. కాని దీని ప్రమాణాలు మాత్రం క్రమక్రమంగా ఆయా నాగరితల లక్షణాలను అనుసరించి మారుతూవచ్చాయి.

conservation : *పరిరక్షణ; సంధారణ.*

కళాఖండాలను భద్రంగా రక్షించే కార్యకలాపం. ఈపనిని నిర్వహించే వ్యక్తిని పరిరక్షకుడు (*conservator*) అంటారు ఇది వరలో ఈ కార్యకలాపాన్ని పునరుద్ధరణ (*restoration*) అనీ వ్యవహరించేవారు. ఇప్పుడు ఆ పదాన్ని ఒక కళాఖండంలో పాడైన భాగాన్ని బాగుచేయటానికి మాత్రమే వాడుతున్నారు. ఈ కాలంలో పరిరక్షణ కోసం చాలా సాంకేతిక వైజ్ఞానిక పద్ధతులు కనిపెట్టటం జరిగింది.

conservator · *పరిరక్షకుడు, సంధారకుడు.*

consistency : *ధృతి.*

constant white : *స్థిర శ్వేతం.*

గహన వర్ణాలలో వాడే 'బ్లాక్‌ఫిక్స్' అనే తెలుపు వర్ణద్రవ్యం.

construction : *నిర్మాణం.*

శిల్పంలో కొన్నిభాగాలను చేర్చి ఒకటిగా అతకటం. సమాహరణం (*Assemblage*). కూడా ఒక విధమైన నిర్మాణమే.

construction paper : *అతుకుడు కాగితం; నిర్మాణపత్రం.*

వివిధ రూపాలలో కత్తిరించి వాడటానికి అనువుగాఉండి, చౌకగా లభించే కాగితం ఇది పలుఛాయలలో లభిస్తుంది ఎక్కువ మన్నిక కలది కాదు.

constructivism : *నిర్మాణ కళావాదం.*

రష్యాలో ప్రారంభమైన వస్తురహిత (*Non objectve*) కళ. ఆధునిక కళపై దీని ప్రభావం అత్యధికంగా పడింది. వ్లాడిమిర్ టాట్లిన్ (1885-1953 1913 ప్రాంతంలో రచించిన ఒక చిత్రం ఈ వాదానికి నాంది పలికింది. ఇది స్థూలతావాదానికి దగ్గరగా ఉండి, టాట్లిన్‌వాదం అని మొదట్లో వ్యవహృతమైంది. 1921 వరకు ఈ వాదపు సిద్ధాంతాలు ధ్రువపడలేదు. నిత్యజీవితంలో ఉపయోగపడే లోహాలు, గాజువంటి పదార్థాలను, ఈ వాదావలంబకులు ఈ కళలో వాడారు. దీనికి కొంతకాలం ఉత్పాదన కళ (*production art*) అనే పేరుకూడ ఉండేది కళాకా

రులైన ఇంజనీర్లను తయారుచేసి, పరిశ్రమల లోని నమూనాలలో విప్లవాత్మకమైన మార్పు లను తీసికొనిరావటం దీని ధ్యేయం. కళవల్ల ప్రస్తుత సమాజానికి ప్రయోజనం లేదని టాట్లిన్ భావించినా, ఆ వాదావలంబకులలో ఇతరులు యాంటోయిని పెవ్స్నర్ (*Antoine pevsner*), నావమ్ గేబో (*Naum Gabo*) -కళకు ఇంకా సమాజంలో స్థానముందని నమారు పారమ్యవాదం (*suprematism*) తో ఈ నిర్మాణ కళావాదానికి సంబంధం గాఢమైంది. ఈ రెండు వాదాలలోను సమాన విశ్వాసంగల కళాకారులు చాలమంది ఉండే వారు 1917లో జరిగిన రష్యా విప్లవం తర వాత, 1922 వరకు విప్లవ ప్రభుత్వం వీళ్ళను ప్రోత్సహించి, ప్రజలలో కళా ప్రచారం చేయటానికి అవకాశం కల్పించి, అనేక కళా పాఠశాలలను స్థాపించింది 1922లో రష్యా ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని నిషేధించటంవల్ల ఈ కళాకారులలో చాలమంది ఫ్రాన్స్ దేశా నికి తరలి పోయారు.

contained shadow : *నిహితచ్ఛాయ.*

చిత్రంలో ఒక రూపంపై ఉండే నీడ ఆ రూపంపైనే నిలిచి ఉన్నట్లుగా చూపేరీతి. (చూ: *cast shadow*)

container : *సంచయిని; సంపుటి; ద్రోణి, గిన్నె.*

Conte crayons : *కాంటీ ఖటికలు.*

సుప్రసిద్ధమైన ఫ్రెంచిదేశపు సుద్దరంగు లకు పర్యాయనామం ఇవి నాలుగు పలకలుగా ఉండే కణికల రూపంలోనూ, పెన్సిళ్లుగానూ లభిస్తాయి ఇందులో వర్ణద్రవ్యాలు, బంధ కమూ చిత్రరచనకు ఎంతో అనువైనవి. వీటిలో జిడ్డు పదార్థాలు ఉండవు. అందువల్ల శిలాచిత్రణలో ఇవి చాలా ఉపయోగకరం. వీటిని పాస్టెల్ వర్ణాలలో కూడా వాడవచ్చు. ఇవి ఇటుక యెరుపురంగు, సెపియా, తెలుపు లలోను, నలుపులలోనూ, మూడుఛాయలలోనూ లభిస్తాయి గ్రాఫైట్ పెన్సిల్‌ను సృష్టించిన నికొలస్ జాక్విన్ కాంటీ పేరిట ఈ ఖటికలకు ఈ పేరు వచ్చింది.

content : *సాహిత్యం; అంతస్సారం; సత్వం.*

ఒక శిల్పంలోని, లేదా చిత్రంలోని రూప లావణ్యం, కళాకారుని చాతుర్యాలుగాక మేధకు, రసవివేచనకు, ఆధ్యాత్మిక భావనకు, వర్ణనారీతికి సంబంధించిన విలువల సమష్టి స్వరూపం రూపం, సౌహిత్యం అనే రెండింటి ఆధారంతో ఒక కళాఖండం రూపొం దుతుందని చెప్పవచ్చు.

contour : *పరిధిరేఖ.*

ఒక వస్తువు లేదా రూపం ఆకృతిని తెలిపే స్థూలరేఖ ఈ రేఖకు లోపలే రూపం అంతా ఇమిడి ఉంటుంది.

contour drawing : *పరిధి లేఖనం.*

'రేఖాచిత్రణకు సహజమార్గం' అనే అర్థ మిచ్చే పేరుగల తన గ్రంథంలో కిమోన్ నికోలైడ్స్, ప్రచారానికి తెచ్చిన ఆలేఖ్యపద్ధతి ఈ పద్ధతి విద్యార్థులకు చాల ఉపకరిస్తుంది. అభ్యాసకుడు కాగితంమీద పెన్సిలును ఆనించి, చిత్రించవలసిన వస్తువుపై దృష్టిని కేంద్రీక

రించి, కాగితపు వైపుకు చూడకుండా, పెన్సిల్ మొనను పైకెత్తకుండా, నిదానంగా



పరిధి లేఖనం

రూపపు బాహ్యస్వరూపాన్ని స్థూలంగా ఇందులో రేఖారూపంలో గీస్తాడు. ఇందులో చిత్రితమయ్యే వస్తువుయొక్క బాహ్యపరిధిని మాత్రమే చిత్రకారుడు పరిశీలిస్తాడు బాహ్య రేఖను గీసినప్పుడు రెండు ఆయతనములు మాత్రమే ప్రదర్శితమవుతాయనీ, పరిధిలేఖనంలో మూడాయతనాలు ప్రవర్శితాలవుతాయనీ నికోలైడ్స్ భావించాడు

contrapposto : *అతిభంగ భంగిమ.*

ఒకే కాలిమీద భారమంతా మోపినట్లుగా ఉండే మానవ శిల్ప భంగిమలు. శిల్పము యొక్క మొండెము S - ఆకారంలో ఇందులో వంగి ఉంటుంది. పాశ్చాత్య శిల్పాలలో తొలిసారిగా ప్రామాణిక యుగంలో గ్రీసులో ఇది కానవచ్చింది పునరుజ్జీవన కాలంలో మళ్ళీ ప్రచారానికి వచ్చింది. ఇటువంటిది భారతీయ శిల్పాలలో ప్రాచీనకాలంనుంచికూడా కనబడుతూనే ఉంది.

contraction : *సంకోచనం.*

Contrary : *విరుద్ధ; వ్యతిరేక.*

converge : *సముపగమించు.*

conversation piece : *సంవాద చిత్రం.*

1. ఒక కుటుంబానికి చెందిన వాళ్ళంతా, ఒకేచోట ఉండి, ఏదో ప్రసంగిస్తున్నట్లు చిత్రించిన చిత్రం.

2. వైవిధ్యం కలిగి, ద్రష్టలలో చర్చను రేకెత్తించగల చిత్రం.

convex : *ఉత్తల; కుంభాకార.*

convolute : *సంవలయిత.*

cool colours : *శీతల వర్ణాలు.*

నీలపు ఛాయ కలిగిన వర్ణాలు. ఈ తరగతిలో ఆకుపచ్చ, రాజనీలాలు కూడ చేరతాయి నీలపు ఛాయగల ధూసర వర్ణాలను శీతల ధూసరములు [*cool grays*] అంటారు. శీతల వర్ణాలు అన్నీకూడా వర్ణవృత్తంలో ఆకుపచ్చ-రాజనీలాలకు చెందిన అర్ధవృత్తంలో అమరిఉంటాయి.

cool grays : *శీతల ధూసరములు.*

coordinate : *ప్రతిఫలనం.*

మన్ సెల్ తన వర్ణప్రస్తర పద్ధతిలో ఆయా రంగుల విషయమై, దృగింద్రియమున వేద్యములయ్యే ప్రతిఫలనములను మూడు రీతులుగా విభజించాడు.

[చూ · *Munsell*]

copaiba balsam : *కొపైబా బాల్సం.*

జిగటగా, ద్రవరూపంలో లభ్యమయ్యే ఒక తైల యక్షధూపం. పశ్చిమార్ధగోళపు ఉష్ణమండలాలలో పెరిగే కొపైబా వృక్షాల నుంచి ఇది లభిస్తుంది. ఈ తైల యక్షధూపంలో రెండు రకాలు- 1. మార్కైబో బాల్సమ్, 2. పరాబాల్సమ్ అనేవి ఉన్నాయి. ఇందులో మొదటిది వెనిజ్యూలా దేశంలో లభిస్తుంది. రెండవ దానిలో అత్యంత బాష్ప

శిలక ద్రవ్యాలూ, అత్యల్పంగా ఘన ద్రవ్యాలూ చేరి ఉంటాయి; ఇది బ్రజిల్ దేశంలో లభిస్తుంది కొపైబా బాల్సం, మెల్లగా ఆరే స్వభావం కలది, ద్రఢిమ చాల తక్కువ. అందువల్ల పూతరంగుల వాహకాలలోగానీ, మాధ్యమాలలోగాని దీన్ని ఇప్పుడు చేర్చటంలేదు. తైల చిత్రణలు భద్రపరచటానికీ, పాత చిత్రణలకు తిరిగి నవ్యత కల్గించటానికీ, దీన్ని వాడటం ఉంది.

copal : కోపలం.

వృక్షసంబంధములయిన యక్షధూపాలకు- అవి భూగర్భ గతములే అయినా, లేదా సన్నిహిత కాలానికి చెందినవి అయినా- అన్నిటికీ సమిష్టిగా వ్యవహృతమయ్యే పదం. భూగర్భంలో లభించే నిర్యాసాలు, ఎక్కువ ఉష్ణోగ్రతవల్ల మాత్రమే కరుగుతాయి అటువంటి వాటిని నూనెలలో కలిపి ఉడికించినప్పుడు మన్నికగల వార్నీషు తయారవుతుంది. 19వ శతాబ్దిలో చిత్రకారులు దీని వార్నీషులను వర్ణబంధకముఁగా, పై పూత మెరుగులుగాను వాడేవారు. ప్రస్తుతం సంయోజితోత్పత్తులు వీటి స్థానాన్ని ఆక్రమించాయి.

copper blue : తామ్రనీలం

బ్రెమెన్ నీలిమయొక్క పర్యాయనామాలలో ఇది ఒకటి.

co-precipitate : సహప్రక్షేపించు.

Coptic art : కాప్ట్ కళ.

ఈజిప్టులో వర్ధిల్లిన ప్రాచీన క్రైస్తవ కళ. ముఖ్యంగా క్రీ. శ. 4 వ శతాబ్దినుంచి 7 వ శతాబ్ది వరకు ఈ కళ ప్రవర్తిల్లింది ఆ కాలంలో కొంతవరకు రోమన్ సామ్రాజ్యంలోనూ, తరవాత బైజాంటెయిన్ సామ్రాజ్యంలోనూ అంతర్గతమై ఈజిప్టు ఉండేది. కాప్ట్ కళకు మూలం క్రైస్తవ శకారంభపు ఈజిప్టు కళే అయినా, బైజాంటైన్ కళాప్రభావం తరవాత దాన్ని మార్చివేసింది. అందువల్లనే బైజాంటెన్‌యికళ వలెనే ఇదికూడా మంద్రగతిలో, శైలీకృతరీతిలో నడచింది. కోప్టులు చిత్రాంశకాలను సైతం కొన్నింటిని రచించారు. అందులో ఉద్భిజ్జ, పక్షి రూపాలు, అలంకార రీతిలో పొందుపరచేందుకు ఉన్నిని, నారపట్టును వాడటం జరిగింది ఇవేకాక రాతిలోను, ఏనుగు దంతాలతోను మలచిన శిల్పాలుకూడా ఉన్నాయి

copy : నకలు; ప్రతికృతి.

1. ఒక కళాఖండాన్ని అనుసరించి తయారు చేసిన ప్రతికృతి ఇది మౌలిక కళాఖండపు శైలిలోనే ఉండాలి. కాని అదే పరిమాణంలోను, అవే వర్ణద్రవ్యాలతోను చిత్రించవలసిన పనిలేదు. మౌలిక కళాఖండంకన్న ప్రతికృతి చిన్నదిగా ఉండవచ్చు. మౌలికఖండం తైలవర్ణంలో ఉన్నా ప్రతికృతి నీటివర్ణంలో ఉంచవచ్చు. లేదా దీనికి విపర్యయంగా కూడ ఉండవచ్చు.

2 ఒక మూలచిత్రపు ముద్రిత ప్రతి.

3. ముద్రణకు ముందు తయారుచేసిన వ్రాతప్రతి, లేదా టైపు ప్రతి; దీనిలో కావలసినచోట చిత్రాలను, ఛాయాచిత్రాలను చేర్చి ఉండవచ్చు.

4. అనేక చిత్రాలకు నమూనాగా ఉపయోగపడే మూలచిత్రానికి కూడా అప్పుడప్పుడు వాడబడే పదం.

copying press : కాపీ ప్రెస్సు; నకళ్ళ యంత్రం; ప్రతికృతి యంత్రం.

ఒక ప్రత్యేకపు సిరాతో వ్రాసిన పత్రం నుంచి నకళ్ళను తయారుచేసే యంత్రం. దీన్ని ఇనుముతో పోతపోస్తారు. బరువుగా ఉంటుంది. పూర్వం టైపురైటరులు వాడుకలో లేనప్పుడు, ఆఫీసులలో దీన్ని వాడేవాళ్ళు లేఖలను, వ్యవహార పత్రాలను దీనిలో ఉంచి, యంత్రాన్ని ఒత్తితే నకళ్ళు తయారయ్యేవి ప్రస్తుతం కళాకారులు-కాగితాలను ముడుతలు లేకుండా అట్టలమీద అతికించటానికీ, ముడతలు పడ్డ కాగితాన్ని చదును చేయటానికీ- ఈ యంత్రాన్ని వాడుతున్నారు. గ్రాఫిక కళలలో చిత్రుపతులు (*poorfs*) తీయటానికి దీన్ని వాడవచ్చు. ఈ యంత్రం చాలా పరిమాణాలలో తయారవుతున్నది. అన్నింటికన్న పెద్దది 20''×24'' పరిమాణంలో ఉంటుంది ఈ యంత్రానికి ఒరుపైన రెండు లోహపు పలకలుంటాయి. క్రింది పలక స్థిరంగా ఉండగా, పై పలక మాత్రం మరచట్టుగల కడ్డీ ద్వారా పైకీ, కిందికీ త్రిప్పటానికి వీలుగా ఉంటుంది. కడ్డీని తిప్పటం ద్వారా పై పలక, క్రింది పలకకు దగ్గరగా వచ్చి ఒత్తిడి కలిగిస్తుంది.

coquille board : కొకిల్లీ అస్తరిక; కొకిల్లీ అట్ట.

కథా చిత్రాలు రచించటానికి ఉపయోగించే అట్ట. దీనిపై ఉబ్బెత్తుగా చుక్కలుగాని, నిలువు గీతలుగాని ఉంటాయి. దీనిపై పెన్సిల్ లేదా సుద్ద కణికతో గీసినప్పుడు, అర్ధకాంతి స్థాయి (*half tone*) దిమ్మెపై ఉండే చుక్కల జవనిక (*screen*) లాగా కన్పిస్తుంది.

coral : ప్రవాళం; పగడం.

corbel : కోడెకట్టు.

cordate : హృదయాకార.

core : బెండు; అంతర్భాగం.

బోలు (సుషిర) విగ్రహాలు పోతపోయటంలో మూసలోపల అమర్చే గట్టిభాగం. ఇది గాక మూసలో ఇంకొక భాగం పైన ఉంటుంది. పై భాగంలో అచ్చు తీయాల్సిన రూపం ఉంటుంది ఈ రెండు భాగాలమధ్య ఉండే దూరాన్నిబట్టి, విగ్రహం మందం ఉంటుంది.

Corinthian order : కోరింతియన్ పద్ధతి.

cork black : బెండు నలుపు.

బెండు కొయ్యను తగలబెట్టి తయారుచేసే ఒక రకపు ద్రాక్షమసి అయిన స్పానీయ నలుపుకు ఇంకొక పేరు.

cornice : కపిశీర్షం; కపోతం; మనూరకం.

coroplast : పుత్తళికారుడు; నకాషీ.

ప్రాచీన గ్రీసు దేశంలో, మట్టితో చిన్న చిన్న శిల్పాలను తయారుచేసేవారు. అటువంటి పనిని చేసే వ్యక్తిని 'కోరోప్లాస్ట్' అని గ్రీకులు వ్యవహరించేవారు.

corporation piece : సంఘ సంబంధి చిత్రం.

ఒక సంఘపు, లేదా ఆ సంఘంలోని సభ్యుడి మూర్తి చిత్రం (*portrait*). ఇటు

వంటి ఏసంఘమైనా కోరినప్పుడు మాత్రమే కళాకారుడు దానిని తయారు చేస్తాడు, అతడు తనంతట తానుగా దానిని తయారుచేయడు.

correction : *విశోధనం.*

correction white : *తుడుపుడు తెలుపు; అపమర్శకశ్వేతం.*

త్వరితంగా ఆరిపోయే లక్షణంగల, కాంతిభేదమైన తెలుపురంగు. దీనిపూత నల్లని గీతలను కూడా మరుగు పరచగలదు. అయినా ఇది మన్నికగల రంగు కాదు.

Cosmati : *చిత్ర శిల్పం.*

రోమ్‌నగరంలో క్రీ.శ.12వ శ. మొదలుగా 14వ శ.వరకు ప్రవర్తిల్లిన ఒక విధపు శిల్పకృషి; చర్చిలు, ప్రాసాదములు వంటి ఉదాత్త భవనాలకు గాజు, చలువరాతి పలకలను తగినరంగులలో అమర్చి శోభనుచేకూర్చటం దీనివల్ల ఆ కాలంలో సాధ్యమైంది. ఈ కృషిలో మొదట పాల్గొన్న రెండు కుటుంబాల పేర్లు-కాస్మాన్, కాస్మాటస్ అనేవి-ఈ శిల్పకృషికి 'కాస్మటి' అన్న పేరు రావడానికి కారణమైనవి తమ రచనపై రచయిత సంతకం చేసేపద్ధతిని వీళ్ళే మొదటిసారి ప్రవేశ పెట్టారు. 13వ శతాబ్దికి రోములో సాగిన ఆలంకారిక శిల్పకృషికి ముఖ్యంగా గాజును లేదా రంగు రాళ్లను పొదిగిన చలువరాతి చిత్రాస్తర కృషికి-ఈ పేరు సాధారణంగా వాడుతున్నారు.

corrosion : *క్షారణం.*

వాతావరణం వల్ల లోహం క్రమంగా క్షీణించటం; తుప్పుపట్టటం, ఇనుముపై పట్టే త్రుప్పు, రాగి, కంచు మొదలైన వాటిపై వచ్చే పచ్చని చిలుము ఇటువంటివే.

cosmogram : *జగద్వర్ణన యంత్రం.*

విశ్వనిర్మాణానికి సంకేతమైన యంత్రం.

cotton gauze : *కార్పాస వికశిక.*

counter part : *అనురూపిక.*

cover : *ఛాదనం, పైకప్పు*

covering power : *ప్రావరణ శక్తి.*

ఒక నిర్దిష్టాయతనం కలిగిన పూతరంగు గాని, వార్నిషుగాని ఒక పూతలో బాగా కప్పివేయగలిగే పరితల వైశాల్యం. పారిశ్రామికపు రంగుపూతలలో ఈ శక్తిని ఒక గేలనుకు ఇన్ని చదరపు అడుగులు అని లెక్కించటం జరుగుతున్నది. ఈ ప్రసరణశక్తినే ఆచ్ఛాదకశక్తి (*Hiding power*)గా పొరపడటం కూడా ఉంది.

crack : *నెరియ; పగులు.*

చిత్రంలోని రంగు పొరలలోగాని, ఉపాధిలోగాని ఏర్పడే చీలిక ఇటువంటి చీలిక చిత్రపు ఉపరితలంలో లంబంగా తీరి ఉంటుంది పొరసంధ (*cleavage*) అనేది దీనికన్న భిన్నం

cracking : *నెరియపోక; స్ఫుటనం.*

crackle : *అల్లిక పగులు.*

1. కాలక్రమాన తైలవర్ణ చిత్రాలలో ఏర్పడే చిన్న చదరాల వంటి పగుళ్లు, రంగులు పెళుసు కావటంవల్ల ఇవి ఏర్పడతాయి

2 పింగాణీ పాత్రలలో మెరుగుపై వచ్చే సన్నని చదరాలవంటి పగుళ్లు పింగాణీ పాత్రలపై ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి వాటిని వచ్చేట్లు చేస్తారు.

crader : *డోలని.*

(చూ : *rocker*)

cradle : *డోలిక.*

శాటికను చట్రంపై బిగించినపుడు, చట్రం వంకరలు తిరగకుండా దృఢంగా ఉండటానికి వెనుకభాగంలో అమర్చే కొయ్యపట్టి.

craft : *కౌశలం*

1. కళారచనలో చూపే సాంకేతిక పరిజ్ఞానం, నేర్పు. ఇది, ఆ రచనలో ప్రదర్శితమయ్యే సౌందర్యభావనకన్నా భిన్నమైనది.

2. లలిత కళలకంటే ఇది భిన్నం ఇందు చేతిపనితనమూ, సౌందర్య భావనా మేళనం చెందుతాయి. చేతిలో అందమైన వస్తువులు తయారు చేయటం ఈ కోవను చెందినదే

craquelure : 'crackle' *అనే ఇంగ్లీషు పదానికి ఫ్రెంచి పర్యాయ పదం.*

(చూ : *crackle*)

crawl-cissing, creep : *రంగుచీలికలు రంగువెలితి.*

crawling fissure : *పారాడే నెరియ.*

crayon : *ఖటిక; కణిక.*

కణికలాగా తయారుచేసిన రంగు. ఇది సుద్దతో కలిసి ఉంటుంది. ఈ పదాన్నే బొగ్గు కణికెలకు, చాకురు కణికలకు. రాతి కణికలకు కూడా ఉపయోగిస్తారు. కణిక గుండ్రంగా గాని, నాలుగుపలకలుగా గాని ఉంటుంది. వీటిలో కొన్నిటికి కాగితాలు చుడతారు ఇంకా కొన్నిటిని చెక్కలలో బిగిస్తారు.

crayon manner : *ఖటికా రీతి.*

సూచీ చిత్రణ (ఎచ్చింగు), రేఖా శిల్పము (ఎన్‌గ్రేవింగ్)లలో అవలంబించే ఒక సాంకేతిక రీతి లోహ ఫలకంపై చిత్రాన్ని గీయటంలో, ఖటికతో చిత్రించినట్లుగా చుక్కలు చుక్కలుగా వచ్చేట్లు చేయుటానికి ఒక విధమైన గంటాన్ని వాడతారు ఆ గంటానికి ఒకే ముల్లుగాక చాల ముల్లుంటాయి గీరలు వచ్చేట్లు చేయటానికి ఇంకా కొన్ని పరికరాలు వాడుకలో ఉన్నాయి ఇటువంటి ఫలకాలపై అచ్చుసిరాలను ఉపయోగించి ముద్రించవచ్చు ఖటికా చిత్రంలాగా ముద్రించే పద్ధతి 18 వ శతాబ్దికో బహుళ ప్రచారంలో ఉండేది. ఎర్రని సుద్దను కూడా సిరాగా వాడి ముద్రించవచ్చు.

crayon sauce : *సుద్ద బిళ్ళ*

బిళ్ళ ఆకారంలో తయారుచేసిన సుద్ద రంగు ప్రస్తుతం ఇది వాడుకలో లేదు.

crazing : *జాలీరా దోషం, జర్జరత.*

పింగాణీ పాత్రపై మెరుగులో వచ్చే సన్నని చతురస్రాకారపు పగుళ్ళు ఇది వాంఛనీయాలు కావు కాల్చిన తరవాత చల్లార్చటంలో పైభాగం లోపలి భాగం సమానంగా కుంచింపకొనక పోవటంవల్ల ఈ పగులు సంభవిస్తుంది.

cream colour : *మీగడరంగు*

creative : *సర్జనాత్మక; సర్జనశీల.*

creep – crawl, cissing : *రంగు చీలిక; రంగు వెలితి.*

Cremnitz white : *క్రెమింజ్ శ్వేతం.*

తెల్ల సీసంలో చాల ఉత్తమ తరగతికి చెందిన ద్రవ్యవిశేషం. తుషారశ్వేతాన్ని తయారుచేసే పద్ధతి గాకుండా ఇంకో పద్ధతిలో దీన్ని మొదట 19 వ శతాబ్దిలో తయారు చేయటం జరిగింది. ఛాయాంతరాలను తెలియ జేయటానికి క్రెమింశ్వేతాన్ని, దాని ప్రక్కన తుషార శ్వేతాన్ని కళాకారులు వాడుతారు.

creeping fissure : *దోగాడే నెరియ.*

crenellation : *కొమ్మంచురీతి: శృంగాలంకరణం.*

కొనలు దేరిన కోటకొమ్ములలాగా ఉండే అలంకరణరీతి; ఈ తీరు అలంకరణను, మట్టి పాత్రల పైనా, వస్త్రాల అంచులపైనా పురాతనకాలం నుంచీ వాడుతున్నారు.

creta laevis : *క్రేటా లేవిస్.*

అనేక రంగులలో లభించే సుద్దరంగుల పెన్సిళ్లకు బ్రిటిష్ వ్యాపార నామం. 19వ శతాబ్ది అంతంలోను, 20వ శతాబ్ది ఆరంభం లోను ఈ రంగులు వాడుకలో ఉండినవి.

creve' : *ఛిద్రదోషం, కోత.*

సూచీ చిత్రణలో, లోహ ఫలకాన్ని ఆమ్లం తో క్షీణింపజేయటంలో కలిగే దోషం. ఇది ఫలకంపై జరిగే అతిదంశనం(*over biting*) వల్ల కలుగుతుంది ఇటువంటి దోషం వల్ల రెండు రేఖలు కలిసిపోవచ్చు లేదా రేఖలు కావలసిన దానికన్నా ఎక్కువ లోతుకు కోసుకొని పోవచ్చు. ఇటువంటి దోషాలను తొలగించటానికి, ఆ ప్రదేశాన్ని గోకివేసి తిరిగి రసాయన చర్య వల్ల రేఖలను పునరుద్ధరించవచ్చు.

cribble (cribbled) : *జాలసీ ప్రక్రియ.*

చిన్న చుక్కలచేతగాని, రంధ్రాలచేతగాని నింపటం; లోహంపైనా, కొయ్యపైనా ఇటువంటి అలంకరణను చేస్తారు.

crimson : *శోణిమ; ఘనారుణం.*

ప్రస్తుతం,ఒక ముదురు ఎరుపురంగు ఛాయకు ఈ పేరుంది. పూర్వం ఒక క్రిమి నుంచి తయారైన ఎరుపు రంగుకు ఇటువంటి పేరే ఉండేది.

crimson lake : *రక్తరంజకం.*

పారదర్శకమూ, గాఢమూ అయిన రంగు. దీనిలో కొంచెం నీలవర్ణచ్ఛాయ ఉంటుంది. క్రిమి సంబంధమైన కార్మెన్ అనే పదార్థం నుంచి దీన్ని తయారు చేస్తారు. ఫ్లారెన్ టెయిన్ లేక్ అని కూడా దీనికి వ్యవహారం ఉంది. ఇది చాల పురాతన కాలంనుంచి కూడా ఉపయోగంలోఉంది. ఈజిప్టువాసులు, గ్రీకులు, రోమనులు కూడా దీన్ని వాడారు. 'కార్మైన్' అనే ఇంకొక వర్ణం 16వ శతాబ్దం నుంచి దీని స్థానాన్ని కొంత ఆక్రమించి నప్పటికీ, 19వ శతాబ్దిలో మంజిష్ఠ, అలిజారిన్ వర్ణాలు వచ్చేవరకు ఇది ఉపయోగంలో ఉండినది.

risp : *విస్ఫుట.*

croquis ; *పాండు లేఖ్యాం.*

శిల్పం, చిత్రం, వాస్తు శిల్పాలను తయారు చేయటానికి ముందుగా రచించే చిత్తు

నమూనా దీని రచనకు పెన్సిలు, కలం, రంగుసుద్దలు వాడవచ్చు తయారుచేయవలసిన కళారూపాన్ని క్లుప్తంగా చూపిస్తూ, చిత్రప్రగా ఇది ఉపయోగ పడుతుంది. కాబట్టి దీన్ని కళాకారులు సంక్షిప్త లేఖనం (*stenography*) అని కూడా అంటారు. ఈపదాన్ని ఎక్కువగా కళాపరిషత్తులలోను, కళాబోధనశాలల్లోనూ, ఉపాధ్యాయుల సహాయం లేకుండా రచించే స్కెచ్చిలకునూ వాడుతున్నారు.

criosphinx : *మేషసింహిక.*

crockets : *గ్రంథికలు.*

వాస్తు విషయికమైన పారిభాషిక పదం. స్తంభమకుటాలు మొదలైన వాటిపై జరిగే రమ్యమైన గుబ్బల అమరింపుకు ఇది వర్తిస్తుంది 13వ శతాబ్దంలో ఇది విరివిగ వ్యాప్తిలో ఉండేది.

cross : *సిలువ; క్రూశం.*

రెండు గాని, అంతకు మించిగాని కర్రలను అడ్డంగాను, నిలువుగాను అమర్చి తయారుచేసిన రూపం అలంకృతులలోని ఇటువంటి రూపాలు ప్రాగైతిహాసిక యుగంనుంచి కూడా కనబడుతూనేఉన్నాయి ఇంచు మించుగా ఇవి అన్నీ పవిత్రతకు చిహ్నాలు. అస్సీరియన్, ఈజిప్షియన్ కళలలో 'అంఖ్' అనే పేర ఇటువంటి రూపం తరచుగా కనపడుతుంది. క్రీస్తును సిలువకెక్కించిన దృశ్యానికి ప్రతీకంగా లాటిన్ సిలువను చూపుతారు. కాని మొదట ఈ దృశ్యాలలో వాడినది 'టౌ' సిలువే. గ్రీకు అక్షరమైన 'టౌ' ను ఇది పోలి ఉంటుంది. వివిధ క్రైస్తవ సంప్రదాయాలకు చెందిన చర్చిలలో, ఆయా సంప్రదాయాల అభిరుచులననుసరించి, విభిన్న రూపాల సిలువలు వాడుకలో ఉన్నాయి. మధ్య యుగంలోని యోధుల కుటుంబాలు తమ ఖేటకాల (డాలుల) పై వీరచిహ్నాలతో పాటుగా సిలువను కూడా ప్రదర్శిస్తూ ఉండే వాళ్ళు ఈ విధంగా సిలువ అనేక రూపాలు పొందింది. తమపూర్వులు మతయుద్ధాలలో పాల్గొన్నారని తెలియజేయటానికి కొన్ని యోధ కుటుంబాలు ఇటువంటి సిలువలను ప్రవర్శించేవి.

cross hatching ; *జాలికావర్తన: పత్రవర్తన,*

cross line ; *అడ్డుగీత.*

cross – section : *పరిచ్ఛేదం.*

ఒక రూపపు, లేదా నిర్మాణపు అంతర్భాగాన్ని - అంటే ఆ రూపాన్ని నిలువుగానీ, అడ్డంగా గానీ కోసినప్పుడు కనపడే ముఖభాగాన్ని - చూపటానికి గీసే రేఖా చిత్రం. ఉదాహరణకు అడ్డంగా కోసినప్పుడు నారింజ పండులో కోతభాగం వృత్తాకారంలో ఉండి, కోతపడ్డ తొనలు, అందులో కేంద్రం నుంచి వ్యాపించే వృత్తభాగాలలాగా ఉంటాయి. వాటిలో తొనల భాగాలలో పాటుగ విత్తనాలను కూడా చూడవచ్చు.

cross-section paper : *పరిచ్ఛేద పత్రం.*

బట్టలను ముడిపదార్థాలుగా వాడి తయారు చేసే కాగితం. దీన్ని లెడ్జరు కాగితం అని కూడా వ్యవహరిస్తారు. ఈ కాగితంపై గళ్ళు గీసి ఉంటాయి ఇవి చదరపు అంగుళానికి 16 నుంచి 100 వరకు ఉంటాయి. ఒక్కొక్క చదరపు అంగుళం చుట్టూ మందమైన గీత ఉంటుంది. చార్టులు, గ్రాపులు గీయటానికి ఈ

కాగితం ఉపకరిస్తుంది చిన్న చిన్న గళ్ళు ఉండి, చదరపు అంగుళం చుట్టూ మందపు గీతలేని బాండు కాగితాన్ని 'క్వాడ్రిల్' అని వ్యవహారిస్తారు.

crowquill : *కాకియీక పాళీ.*

ఉక్కుతో తయారుచేసే సన్నటి పాళీ. దీంతో చాలా సన్నటి గీతలు గీయవచ్చు. 19 వ శతాబ్దిలో ఇటువంటివి వాడుకలోకి వచ్చాయి. అంతకు పూర్వం కాకిరెక్కల ఈకెలను దీనికోసం ఉపయోగించే వాళ్ళు.

crucible : మూస.

శిల్పాలను పోతపోయటానికి ముందుగా, లోహాన్ని కరగించటానికి ఉపయోగించే పింగాణీ పాత్ర.

cruciform : శిలువాకారం; సిలువ ఆకారం.

సిలువ ఆకృతిని అనుకరించే నిర్మాణం. గోతిక్ చర్చిల నిర్మాణం ఈ ఆకారంలో ఉండేది

crushed relief–relievo stiacciato; relievo schiacciato . నిడుద్దోల్బణ

(చూ . relief)

crystal ; స్ఫటికం.

crystalline glaze : స్ఫటిక స్నిగ్ధం; స్ఫటిక ద్యుతి.

స్ఫటిక రూపంగా తీర్చిన మెరుగు. జింకు సిలికేట్‌తో ఇటువంటి మెరుగును చక్కగా తీసుకొని రావచ్చు. ఇది చాలా నేర్పుతో చేయవలసిన పని.

cubism : స్థూలతావాదం; స్థౌల్యవాదం; క్యూబిజం.

1907–1914 మధ్యకాలంలో ప్రవర్తిల్లిన విప్లవాత్మక కళోద్యమం. దీనికి ప్రవర్తకులు: జార్జ్ బ్రాక్ (1882–1963), పాబ్లో పికాసో (1881–1974) ఈ ఉద్యమం మూడు ఘట్టాలలో ప్రవర్తిల్లింది మొదటిదైన ఆంశిక స్థూలతావాదం [*facet cubism*] లో రూపములను నిర్దిష్ట, జ్యామితీయ అంశాలుగా విభజించి అమరుస్తారు. ఇందులో సిజానే రచనల ప్రభావం కనపడుతుంది. రెండోది వైశ్లేషిక స్థూలతావాదం [*analytical cubism*] : ఇందులో ఒక రూపాన్ని, దాని అర్థాన్ని అనుసరించి, విశ్లేషించి, విభజించి, ఆయా వివిధ వైఖరులను ఏక సమయంలోనే చిత్రించి, వేద్యం చేయటం జరుగుతుంది. మూడోది సంయోజిత స్థూలతావాదం [*synthetic cubism*] దీనిలో కళాకారుడు, సంపూర్ణ స్వేచ్ఛతో, సాంప్రదాయిక రూపరచనను వదలిపెట్టి, వాస్తవిక, ఊహా రూపాలను మేళవించి చిత్రిస్తాడు. సిజానే, సురాత్ రచనలూ, ఆఫ్రికా శిల్పాల పరిచయం ఆ కాలంలో ఫ్రాన్సులో ప్రబలి ఉండటంవల్ల ఈ స్థూలతా వాదానికి అక్కడ మాన్యత లభించింది సమాహరణ పద్ధతి మొదలైన అతి కించే ప్రక్రియలు స్థూలతావాదంతోనే ఆరంభమైనాయి. మొదట ఈ వాదానికి వ్యతిరేకత ఎదురైనా, ఒక నూతన శకానికి ఇది ప్రవర్తకం కాగలిగింది. తరవాతి దశాబ్దాలలోని కళాకారులకు స్థూలతావాదం ఉత్తేజం కలిగించి, వినూత్న మార్గాలను అవలంబించటానికి ఇది అవకాశం కల్పించింది. పికాసో,

బ్రాక్‌ల సంయుక్త కృషివల్లనే ఈ వాదం సమర్థతను, ఉత్పాదన శక్తిని, నూతనత్వాన్ని సంతరించుకొన్నది తరవాతి కాలంలో ఈ వాదాన్ని అవలంబించిన ప్రముఖ కళాకారులు: జాన్‌గ్రిస్ (1887-1927), ఫెర్నాండ్ లెజే (1881-1955).

Cupid : *మన్మథుడు.*

*cupid*ను రోమనులు ప్రేమదేవతగా సంభావించారు వాళ్ళు ఇతణ్ణి సుందర బాలకుడివలె చిత్రించేవారు; లేదా విగ్రహంగా మలిచేవారు. ఈబాలుడికి రెక్కలు, చేతిలో బాణాలు ఉంటాయి

cupola : *హర్మ్య శిఖరి.*

curio : *అపురూప వస్తువు.*

currier and Ives prints : *కరియర్-ఐవ్స్ ముద్రాంకాలు.*

నతేనియల్ కర్రియర్, జేమ్స్ యం ఐవ్స్ అనేవాళ్ళు 19వ శతాబ్దిలో న్యూయార్కులో ప్రచురించిన, ఒక రీతి ముద్రాంకాలు. ఇవి ప్రజల మన్ననలను అత్యధికంగా సముపార్జించాయి.

cure : *పదును చేయు.*

కాంక్రీట్ గట్టిపడేటప్పుడు, వేగంగా అది గట్టిపడి పోకుండా, దానిపై చల్లటి ఆచ్ఛాదన ఏర్పాటు చేసే కృషి విశేషం. ఇందువల్ల కాంక్రీటులో అంతటా, ఏకరీతిగా పాటవం ఏర్పడుతుంది.

cursive : *గొలుసుకట్టు.*

1. గొలుసులాగా కలిపిరాసిన వ్రాత లేదా ముద్రణ. ముద్రణలో, అందులోని అక్షరాలు నిజంగా కలిసి ఉండవు కాని కలిసి ఉన్నట్లు కన్పిస్తాయి.

2 గొలుసు కట్టులాగా వక్రరేఖలతో చిత్రించిన అలంకారం.

curve : *వక్రిక.*

(చూ · *French curve*)

curved line : *వక్రరేఖ.*

curvillinear : *వక్రరేఖాబద్ధం.*

cusp : *కలాగ్రం; కోణసంధిక.*

గోతిక్ మొదలైన వాస్తు విధానాలలో కొన్నిటిలో జరిగే అలంకరణ కృషిలో, రెండు వక్రరేఖాకృతులు పరస్పరం ఖండించుకోవటం వల్ల రూపొందే బిందువిశేషం; వాస్తు నిర్మాణాలలో గవాక్షాదులపై ఆర్చీవలె శలాకలను అమరించేటప్పుడు సన్నిహిత వక్రశలాకల దళాగ్రములు పరస్పరం ఉత్తరించు కొనేటప్పుడు ఇటువంటిది ఏర్పడుతుంది.

cut : *కట్టు.*

1. ఒక ద్రావణంలో యక్షధూపాన్ని కరిగించటానికి, వార్నిషు పనివాళ్ళు ఉపయోగించే పదం. అట్లా కరిగించగా తయారయ్యే పదార్థానికికూడా ఈ పేరును వాడతారు.

2. ముద్రణాలయంలో, చిత్రాన్ని ముద్రించటానికి ఉపయోగించే అచ్చు.

cutch : *చేవరంగు; కాచవర్ణం.*

కొన్నిరకాలైన తుమ్మ జాతి చెట్లలో, చేవకొయ్య నుంచి లభించే ఒకానొక రంగు పదార్థం. గోధుమ, నలుపు, బదరీ వర్ణాల ఛాయాంతరాలను ప్రస్ఫుటంగా తెలియజేయటానికి

ఉపకరిస్తూ దాదాపుగా చిరస్థాయి వర్ణాలుగా చెప్పదగిన వనస్పతి వర్ణపదార్థాలలో ఇది ఒకటి.

cut-card work : *ఆరోప ప్రక్రియ.*

లోహంతో తయారయ్యే వస్తువుపై, అదే లోహపు రేకును కత్తిరించిన అలంకరణను అతకటం. ఇటువంటివి ముఖ్యంగా వెండితో తయారవుతాయి 18వ శతాబ్దిలో ఈ ప్రక్రియ ప్రచారంలో ఉండేది.

cutting test : *ఛేదక శోధనం.*

cuttlefish ink : *చేప సిరా.*

రోమనుల కాలంలో చేపలనుంచి తయారు చేస్తూ వచ్చిన ఒక విధమైన సిరా; ఇది కపిల వర్ణంలో ఉండేది.

cyan : *మరకత నీలం.*

ఆకుపచ్చ ఛాయగల ముదురు నీలవర్ణం. వర్ణచ్ఛాయా చిత్రణ (*colour photography*) లో ఈ పదానికి ఎక్కువ వ్యాప్తి ఉంది. దీని పరిపూరక వర్ణం కొంచెం ఎరుపు వాక కలిసిన పసుపు

cyanine blue : *శ్యామీ నీలం.*

ప్రష్యన్ నీలిమ, మధుధాతు నీలిమల నుంచి తయారయ్యే ఒకానొక సమ్మిశ్రిత వర్ణద్రవ్యం సంయోజిత రీతిలో తయారయ్యే ఒక రంగు పదార్థానికి కూడా ఈ పేరును వాడుతున్నారు.

Cycladic art : *సైక్లడీయ కళ.*

ఈజియన్ సముద్రంలో ఉన్న సైక్లేడ్స్ ద్వీపాలలోని, నాగరికతకు సంబంధించిన కళ. ఈ కళ క్రీ పూ. 2600 నుంచి క్రీ పూ. 1600 వరకూ వర్ధిల్లింది. ఈ కళా విభవం, ఆ ప్రాంతంలో దొరకిన అలంకృత వస్తువులు, మట్టి పాత్రలు, పాలరాతి విగ్రహాలలో కనపడుతుంది. ఈ శిల్పాలలో తరచుగా స్త్రీల విగ్రహాలూ, వాద్యగాంధ్ర విగ్రహాలూ కనపడతాయి. జీవప్రమాణంలో ఉండే నగ్న స్త్రీల శిల్పాలు అందులో అత్యంత రమణీయాలు. సైక్లేడ్స్ ద్వీపవాసులు సముద్రయానంలో ఆరితేరినవాళ్ళు కావడం వల్ల వారి కళ, మధ్యధరా సముద్ర ప్రాంతం వరకూ, ఈజియన్ సముద్రంలోని తక్కిన ద్వీపాలకూ- అందులోనూ ముఖ్యంగా క్రీటు దీవికి- విస్తరించింది.

cyma (Ogee) : *అవగ్రహకం.*

Cyprian green earth : *సిపి9క హరిత మృత్తిక.*

సహజ సిద్ధంగా భూమిలో లభిస్తూ, పసుపువాక రంగులో ఉండే హరిత మృత్తిక; ఇది అత్యుత్తమ స్థాయికి చెందింది. సైప్రస్ దీవిలో దీన్ని గనుల నుంచి తవ్వి తీస్తున్నారు.

cyprus umber : *సిప్రీయ అంబరిక.*

అంబరికలలో అత్యుత్తమ తరగతికి చెందింది. సైప్రస్ దీవిలోని కొన్ని గనుల నుంచి దీన్ని తవ్వి తీస్తున్నారు దీనికే తుర్కీ అంబరిక, తుర్కీ కపిశం అనే పేర్లుకూడా ఉన్నాయి.

Dabber : *స్ఫాలని.*

1. చేతితో సాగించే ముద్రణలో ఉపగించే సాధనం. మెత్తని తోలుతో దీన్ని బంతిలాగా చేసి, పట్టుకోఏటానికి ఒక పిడిని అమరుస్తారు ముద్రించటానికి ఉపయోగించే ఫలకంపై, సిరాను అద్దటానికిదీనిని ఉపయోగిస్తారు. తైల వర్ణాలను చిత్రాలపై మృదువుగా మేళవించటానికి దూదితో తయారుచేసిన దిండులాగా దీన్ని తయారు చేస్తారు.

2. ఉడుత వెంట్రుకలతో బొద్దుగా తయారుచేసిన నీటిరంగుల కుంచె.

dabbing : *స్ఫాలనం.*

dada : *డాడా (వాదము); విచిత్ర కళ.*

మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో జ్యూరిక్‌లో బయలుదేరిన కళోద్యమం. ఫ్రెంచి భాషా నిఘంటువునుంచి, యాదృచ్ఛికంగా. ఈ పదాన్ని గ్రహించి 1916లో దీనికి 'డాడా' అనే నామకరణం చేశారు. 'డాడా' అనే పదానికి, ఫ్రెంచిభాషలో 'వినోదాశ్వం' అని అర్థం. ఇది యూరోపు, అమెరికాలలో బాగా వ్యాపించగలిగింది ఈ ఉద్యమ ప్రవర్తకులు· కళాకారుడు హాన్స్ ఆర్ప్;రచయితలు ట్రిస్థాన్ జారా,హ్యూగోబాల్, రిచర్డు హ్యూల్‌సన్‌బెక్. 'కళాకారుడు ఏపని చేసినా అది కళే' అని ఈ వాదపు నినాదం ఈ నినాదం వివాదాస్పదమైనది. దీనివల్లనే అనేక విచిత్ర పద్ధతులు- చిత్రం వచ్చినట్లు కలంతో గీయటం వంటివి- చిత్రాలుగా తయారైనాయి. యాదృచ్ఛికంగా లభించే వేళ్ళు, మొదళ్ళు, ఇతర వస్తువులను, సాంప్రదాయికంగా అంగీకరించని పద్ధతులను ఈ వాదం స్వీకరించింది. సంప్రదాయ శైలులను ఈ వాదం విసర్జించడంవల్ల దీన్ని, కొందరు విమర్శకులు, కళావ్యతిరేక వాదంగా భావించారు.

ఈ కళావాదానికి ప్రచారం కల్పించి, సాధన సాగించడంలో మార్సెల్ డూషాంప్ (1887-1968), మాక్స్ ఎర్న్‌స్ట్ (1891-) హాన్స్ ఆర్ప్ (1887-1966), ఫ్రాన్సిస్ పికాబియా (1878-1953), మేన్ రే (1890-), కుర్ట్ ష్విట్టర్స్ (1887-1948) సుప్రసిద్ధులు. మార్సేల్ డూషాంప్ రచించిన 'ది ఫౌన్‌టెన్' అనే చిత్రం ఈ కళారీతికి చక్కటి ఉదాహరణ. దీనిలో ఆ కళాకారుడు ఒక పింగాణీ మూత్రపాత్రను చూపాడు. అత్యల్పమైన వస్తువులను వాటి పరిసరాల నుంచి తప్పించి, వాటికి గొప్పదనం ఆపాదించవచ్చునని ఇతని భావం. ఇతనిదే మరొక చిత్రం; డా వించి రచించిన సుప్రసిద్ధ చిత్రము మోనాలీసాకు అది ఛాయా చిత్రం. దానికి మీసాలుంచి, ఆ కళాకారుడు ప్రదర్శించటంలో తనకు సంప్రదాయం పట్లగల వైర భావాన్ని వ్యక్తీకరించాడు.

dado : *ప్రకాండం.*

వాస్తు విషయిక పారిభాషిక పదం. స్తంభంలో మట్టానికీ, కపోతానికీ మధ్య ఉండే భాగం; లేదా ఒక గదిలో దిగువ భాగంలో గోడలకు అమర్చిన చెక్కకూర్పు

dagger striper : *ఛురికా తూలిక.*

అలంకారిక చిత్రణకై రూపొందించిన ఒక మృదు తూలిక. బొటనవ్రేలికి, వేరొక వ్రేలికీ మధ్య ఇమడగల చిన్న పిడీ, పొడుగాటి వెంట్రుకలూ ఇందులో అమరి ఉంటాయి.

వెంట్రుకలు పీకి దగ్గర దట్టంగా ఉండి, పోనుపోను చివరకు వచ్చేసరికి సన్నగ కొన దేలుతాయి సృజన శీలురైన కళాకారులు అక్కడక్కడ దీన్ని వాడటం ఉంది.

damaged : క్షీణిత; శిల.

damascene : అధ్యారోపక ప్రక్రియ; డమాసీన్ పద్ధతి.

లోహపు చెక్కడుపనిలో, ఒక లోహంపై, దానికన్నా ఎక్కువ విలువగలిగిన వేరొక లోహాన్ని పొదగటం బంగారం, వెండి, తెల్లబంగారం (ఎలక్ట్రం), రాగివంటి విలువ గల లోహాలతో తయారుచేసిన సన్నని తీగ లనుగాని, రేకులనుగాని తొలుతటి చెక్కడు పని చేయవలసిన శిల్పంలో, అదివరకే చేసిన గాడులలో, సుత్తెతో కొట్టి ఒతుకడంవల్ల ఈ అలంకరణ జరిగేది ఇటువంటి పనితనం కలిగిన కత్తులు కొన్ని, మైసీనీ (గ్రీసు) ప్రాంతపు త్రవ్వకాలలో లభించాయి. మధ్య యుగంలో మధ్యప్రాచ్యంలోని డమాస్కస్ నగరంలో ఈ పద్ధతిని, స్వర్ణకారులు విపులంగా వ్యాప్తికి తెచ్చినందువల్ల దీనికి యూరపీయ భాషలలో డమాసీన్ అనే పేరు వచ్చింది ఇప్పటికీ మధ్య ప్రాచ్యంలో దీనికి ఎక్కువ ఆదరణ ఉంది

2 నీటి గీతలలాగా, అలలలాగా, అలంకృతి కనిపించే అలంకారాలుగల వస్త్రాలు, లోహపాత్రలు.

dammar : డంబారు, తారు.

వెలతెలబోయే గడ్డిరంగును స్ఫురింపజేసే రీతిలో ఉండే ఒక విధపు యక్షధూపం. మలేసియా, ఇండోనేసియాలలో పెరిగేఒకరకపు చెట్లనుంచి దీన్ని సేకరిస్తారు ఆ దేశాలలో నుంచి దీన్ని ఎగుమతి చేయటానికి ఉపయోగించే రేవుల పేరులనుబట్టి దీనిలో ఎన్నో రకాలు ఏర్పడ్డాయి అందులో సింగపూరు డంబారు అనబడేది ప్రశస్తమంగా పేరు గన్నది; కళాకారుల సాధనద్రవ్యాలలో ఉపయోగించటానికి అనువైనది ఈ డంబారే. ఇది స్వచ్ఛమైన కర్పూర ద్రావకంలో కరుగుతుంది. కాని పెట్రోలియపు ద్రావణాలలో కరగదు.

dancer : నర్తకుడు; నర్తకి.

dancer girl గణిక, నర్తకి

dance of death : మృత్యు నాట్యం.

పాశ్చాత్య లలిత కళారంగంలో సాహిత్య, సంగీత, చిత్రలేఖనాలలో అధికాదరణను ఆర్జించిన ఒక విధమైన రచనా ప్రక్రియ. దీనిని గురించి రాస్తూ ప్రసిద్ధ విమర్శకుడు జేమ్స్ యం క్లార్క్ ఈ విధంగా ఆ రచనను గూర్చి తెలియజేశాడు. ' సజీవులూ, మృతులూ పాల్గొనే ఒక నాట్యాన్ని, లేదా మెరవణి (ఊరేగింపు)ని నిరూపించేదే మృత్యు నాట్యం అందులో సజీవులంతాను ఏదో ఒక నిర్దిష్టక్రమంలో - పీఠాధిపతి, ఆచార్యుడు, రాజు, సర్దారులు అనే రీతిలో - వరుసదీరి ఉంటారు. మృతులను కూడా ఎందరినో అక్కడ రూపించవచ్చు లేదా మృత్యువునే ప్రతీకరూపంలో అందులో జోడించవచ్చు.'' ఈ రచనలో వ్యంగ్య రూపంగా ఏదో ఒక నైతిక భావన గర్భితమై ఉండటం స్పష్టమే ఏదో ఒక రచనలో ఒక కంకాళం, మృత్యుదేవతా మాత్రమే రూపితమై ఉండేటప్పుడు దాన్ని మృత్యు నాట్య

మని అనరు. ఇటువంటి రచనను ఉపయుక్తమైన మాధ్యమం సాహిత్యం కావచ్చును; సంగీతం కానవచ్చును; దృశ్యకళలైన శిల్ప, చిత్రలేఖనాలుకావచ్చు.

మధ్య యుగాలలో ఇటువంటి ప్రక్రియ రూపొందింది. మృత్యువు అనివార్యమనీ, దాని దృష్టిలో ధనికుడు, పేద మొదలైన వ్యత్యాసాలు ఏవీ ఉండవనీ తెలియజేయటమే ఈ ప్రక్రియకు ధ్యేయవిషయం ఇటువంటి చిత్రరచన మొట్టమొదట పారిస్‌లో హోలీ ఇన్నోసెంట్స్ చర్చిలో 1424-5 న జరిగింది ఇటువంటి దానిని విస్తృత రూపంగా దారుతక్షణంగాగాక సాహిత్యంలోనూ వెలయించిన ఫ్రెంచి ధీమంతుడు గ్యోయట్ మార్చంట్ దీనిని అనుసరించి ఎన్నో రచనలు అనేక మాధ్యమాలలో జర్మనీ, స్విట్జర్లాండ్, ఇటలీ, స్పెయిన్, ఫ్రాన్సులలో రూపొందాయి.

ఇటువంటి మృత్యునాట్య రచనలలో అత్యంత ప్రసిద్ధి నార్జించింది హోల్స్ హోల్బీన్ (కనిష్ఠ) రచించింది 40 వరసల దారుతక్షణములలో అతడు దాన్ని రూపొందించాడు దాన్ని అతడు పూర్తిచేసిన తేదీ నిర్దిష్టంగా తెలియకపోయినా, దాన్ని అనుసరించిన ఆలేఖనాలు 1527 నాటికే విస్తృతంగా వెలువడడంవల్ల అంతకు కొద్దికాలానికి పూర్వమే అది రచితమై ఉంటుంది.

dandelion : *సింహపర్ణి.*

Danube school : *డాన్యూబ్ సంప్రదాయం.*

క్రీ శ. 16 వ శతాబ్దిలో, డాన్యూబ్ నదీ లోయలోని నగరాలలో నివసించిన చిత్రకారుల రచనలకు సమష్టి నామం వీళ్ళు తరచుగా ప్రకృతి దృశ్యాలను చిత్రించారు ఇటువంటి దృశ్యాలలో చిత్రకారులు తమ ఊహాశక్తికీ, కాల్పనికతకు స్థానమిచ్చారు.

dark colour : *ముదురు రంగు.*

Davy's gray : *డేవీ ధూసరం.*

ఒక ధూసర వర్ణద్రవ్యం చక్కగా పలక రాతిని పొడిచేయడంవల్ల దీన్ని రూపొందిస్తారు. ఇది ఈ కాలంలో వాడుకలో లేదు.

dead colouring : *స్థూల రంజనం.*

చిత్ర రచనలో వివరాలను సూచించక శాటికను, లేదా ఫలకాన్ని వర్ణాలతో మొదట కప్పడం చిత్రంలోని వివరాల నన్నింటినీ, ఆ తరువాతనే దీనిపై చిత్రిస్తారు ప్రస్తుతం యునైటెడ్ స్టేట్సులో 'డెడ్ కలరింగ్' అనే పదం లుప్తమై, అందుకు బదులుగా 'ఫస్ట్ కోటింగ్' (తొలిపూత) అనేది వాడుకలోకి వచ్చింది

dealer : *విక్రేత; వస్తు విక్రేత*

death mask : *మృతోపముఖం.*

మృతుని ముఖం నుంచి తీసిన ప్లాస్టరు అచ్చు పునరుజ్జీవన యుగం తరువాత ఇటువంటి పద్ధతి యూరపులో ఎక్కువగా ప్రచారంలోకి వచ్చింది. మృతుని ముఖంపై చమురు రాచి, ప్లాస్టరు అచ్చు తీస్తారు. ప్రాచీన ఈజిప్టువాసులు పలచని బంగారు రేకుతో ఇటువంటి ఉపముఖాన్ని తయారు చేసేవారు.

decadence or decadent period : *క్షీణ యుగం.*

కళోద్యమ చరిత్రలోగాని, కళాశైలీ చరిత్రలోగాని, సర్జనాత్మక శక్తి నశించిన కాలం.

ఇటువంటి కాలంలోఉన్న కళాకారులను తక్కువ ప్రతిభ కలవారుగానే పరిగణించటం పరిపాటియే అయినను, ఈ కాలమును, పూర్వ సంప్రదాయాల రీతులూ మారి, కొత్త సంప్రదాయాలు ఉద్భవించటానికి పూర్వభాగమైన సంధికాలమని, ఎంచవచ్చు ప్రతి కళా చరిత్రలోనూ ఇటువంటిది కనపడుతుంది

decadent art : *క్షీణ కళ.*

19 వ శతాబ్ది చివర రెండు దశాబ్దాలలో ఇంగ్లండులో ప్రచారంలో ఉన్న సౌందర్యోద్యమానికి(*Aesthetic movement*) కి నిందాత్మకమైన పేరు ఈ ఉద్యమంలో కళాకారులతోబాటుగా రచయితలుకూడా పాల్గొన్నారు. ఈ ఉద్యమవాదులు రూపానికీ, సౌందర్యానికీ మాత్రమే ప్రాధాన్యమిచ్చి, విషయానికీ నైతిక మూల్యాలకూ సర్జనాత్మక ప్రక్రియలలో స్థానం లేదన్నారు; వికృత, ఉన్మత్త, తాంత్రిక విషయాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆబ్రే బియర్డ్స్‌లే యొక్క రేఖా చిత్రాలు ఇందుకు సరిఅయిన లక్ష్యాలు.

decadent period : *క్షీణ యుగం.*

(చూ : *decadence*)

decal, decalcomania : *మార్పిడి కాగితం.*

ఇంకొక వస్తువుపైకి మార్చటానికి అనవుగా రూపాన్ని చిత్రించిన కాగితం. ఇట్లా చిత్రించిన కాగితంలో, మార్చవలసినచోట, బోర్లవైచి, అతికించేస్తే, చిత్రించిన రంగులు దానిపై అతుక్కొంటాయి. తరవాత కాగితాన్ని తీసివేయాలి. పారిశ్రామిక ఉత్పత్తులలో ఇటువంటి వాటిని ఉపయోగిస్తారు. వీటిని బదిలీలు (*transfers*) అంటారు. అధివాస్తవిక వాదంలో రంగులను చిత్రకారుడు ఒక కాగితంపై పూసి, తడి ఆరకమునుపు, ఇంకొక కాగితాన్ని దానిపై ఉంచి, అక్కడక్కడ ఒత్తుతాడు. అట్లా ఒత్తటంవల్ల రెండో కాగితంపై గుహలు, వేళ్ళు, చెట్లు, పువ్వులవంటి ఆకారాలు వస్తాయి. మేక్స్ ఎర్నెస్ట్, తైల వర్ణాలతో, ఈ ప్రక్రియలో చాలా అభివృద్ధి సాధించాడు. ఇతడు ఈ విధంగా తయారైన రూపాలపై మళ్ళీ కావలసినట్లు కుంచెతో చిత్రించేవాడు ప్రస్తుతం దీన్ని భ్రాంతికళ (*psychedelic art*) లో వాడుతున్నారు.

decor : *అలంకార సామగ్రి.*

decorated mount : *అలంకృతోపాధి.*

అలతి చిత్రాలు అతికించటానికి ఉపయోగించే, అలంకారయుతమైన అట్ట.

decorated style · *అలంకృతశైలి.*

మధ్యయుగంలోని వాస్తుశైలులలో ఒకటి. ఆయాశైలులలో కిటికీల తీరులను అనుసరించి ఈ వింగడింపు ఎ. టి. రిక్‌మన్ అనే పండితుడు సాగించాడు.

decoration : *సమలంకరణ, అలంకరణ.*

decorative : *అలంకారిక.*

decorative art : *అలంకార కళ.*

వినియుక్త కళలో ఒక విభాగం. వస్తువులను అలంకరించటానికి ఇది పనికివస్తుంది. ఇది ప్రయోజనాత్మకం కాబట్టి లలితకళలకు విభిన్నం.

decorative work : *అలంకారిక కృషి.*

decorum : *సురీతి.*

సౌందర్య భావనలో ముఖ్యాంగం. ఉదాత్తత ఇందులో ముఖ్యలక్షణం.

decoupage : *విధాన కళ; పత్రఖండ రచన.*

కత్తిరించిన కాగితాలతో చేసిన రూపాలను ఒక తలంపై పూర్తిగా అతికించే కళ.

deep : *గాఢ; గంభీర; ఘన.*

deep colour : *ఘన వర్ణం; గాఢవర్ణం.*

కాంతిని ఎక్కువగా గ్రహించే వర్ణం. తెలుపు స్వల్పంగా మాత్రమే కలిపి రచించిన వర్ణచిత్రాన్ని ఘనస్థాయీ (*deep toned*) చిత్రమని వ్యవహరిస్తారు.

deep relief : *అత్యుల్బణ.*

(చూ : *relief*)

deep-toned : *ఘనస్థాయిక.*

(చూ : *deep- colour*)

deesis or deisis : *దైవ చిత్రం.*

మేరీకన్య, బాప్టిస్టు జాన్‌లతో కలసిఉన్న క్రీస్తు చిత్రం. ఇటువంటి చిత్రంలో సాధారణంగా క్రీస్తు సింహాసనస్థుడై ఉంటాడు. ఈ రూపాలను ఒకే చిత్రంలో చిత్రించవచ్చు; లేదా వేర్వేరుగా గీసి, పక్కపక్కన కలపవచ్చు.

defect : *దోషం.*

Defining line : *నిర్దేశక రేఖ.*

deflection : *విపథనం.*

deflocculate : *విఘనీకరించు.*

ఒక మిశ్రమంలో కనపడే ముద్దలను, గడ్డలను విద్రవింపజేయటం. ఇందువల్ల ఆ మిశ్రమంలో నున్నదనమే గాక, సౌజాత్య ప్రసరణమో, ద్రవోద్బంధనమో సంఘటిల్లుతుంది. మార్దవ ప్రక్రియలో మృత్తికకు, సోడియం సిలికేట్, సోడా యాష్ వంటి విద్యుదంశ్యము (*elecrolyte*)లను కలిపి సరకాన్ని రూపొందించటం ఇటువంటి విధానానికి ఒక లక్ష్యం

degame : *శల్లదారువు.*

క్యూబా దేశంలో ఒక విధపు చెట్టునుంచి లభించే కొయ్య. దీనిలో పసుపువాక నుంచి, మీగడ తెలుపు వరకు రంగుమార్పులు కనపడతాయి. శిల్పాలను మలచటానికి ఈ కొయ్యను కొందరు వాడతారు. 10 అంగుళాల వ్యాసంతో 12నుంచి 14 అడుగుల వరకు పొడవులుండే కమ్మీల రూపంలో ఈ కొయ్య అమ్మకానికి లభిస్తుంది.

degraded colour : *అపకృష్ట వర్ణం.*

కాంతిని తగ్గించటం కోసం, వేరు వర్ణంతో కలపబడిన ఒక వర్ణం.

degree : *పరిస్థాయి.*

del : *డెల్*

ఈ పదం పాశ్చాత్య శిల్ప పరిభాషలోని ఒక సంకేతాన్ని తెలియజేస్తుంది.

'డిలినియేవిట్' అనే లాటిన్ భాషా పదానికి ఇది సంక్షిప్త రూపం. 'చిత్రించెను' అని దీని అర్థం. *Del , Exc , Imp, Inc, Inv; pinx., sculp* అనే సంక్షిప్త పదాలు అన్నీ ఒకే పద్ధతికి చెందినవి. ఒక శిల్పం లేదా చిత్రంలో చివరదాన్ని రచించినశిల్పి, లేదా రచనకు బాధ్యత వహించిన సంస్థ యొక్క పేరుతో కలిపి పై సంకేతాలను వ్రాసేవారు. ముఖ్యంగా ఇటువంటి సంకేతా

లను రేఖాశిల్పాలపై వాడేవారు ఈ సంకే తాలవల్ల తొలి చిత్రాన్ని ఎవరు చిత్రించారు, లోహఫలకాన్ని ఎవరు చేశారు, ముద్రణ ఎవరు చేశారు, అనేవి తెలియ వస్తాయి. *del* అనే పదం, మొదట చిత్రాన్ని చిత్రించిన వ్యక్తి పేరుకు చివర చేర్చబడుతుంది. ఈ చిత్రానికి నకలు తయారు చేసిన వ్యక్తి పేరుకు చివర *pin* అనే సంకేతం చేరు తుంది *Inv*అనే సంకేతం చిత్రాన్ని రూపొం దించిన వ్యక్తి పేరుకు చివర ఉంటుంది. *Inc and sculp* అనే పదాలు ఫలకాన్ని తయారు చేసిన వ్యక్తి పేరుకు చివర ఉం టాయి ఉదాహరణకు *Brown del ,smith sculp* ,అని ఉన్నప్పుడు 'బ్రౌను చిత్రించిన ఫలకాన్ని స్మిత్ చెక్కాడు.'' అని అర్థం. ముద్రాపకుడి పేరు కనిపించకపోతే ఫలకాన్ని చెక్కిందీ, ముద్రించిందీ ఒక్కరే అని తెలుసు కోవాలి *Lith* ,లేదా *Lith*..,అని ఉంటే శిలా లేఖనాన్ని(*Lithograph*) రూపొందిం చిన వ్యక్తి అని అర్థం.

delft or delft ware : *దలఫ్ట్ సామగ్రి.*

యనామెల్ పూతపూసి, కోబాల్ట్ నీలపు రంగుతో అలంకరించిన మృణ్మయ పాత్ర. నెదర్‌లాండ్సు దేశంలోని ఒక జిల్లా అయిన దలఫ్ (*delft*)లో17వ శతాబ్దిలో మొదట ఇటువంటి సామగ్రి తయారైంది తదాదిగా ఆ ప్రాంతపు పేరుతో ఇది వ్యవహృత మవు తున్నది.

demi relief-(Half-relief, mezzo rilievo) *మధ్యమోల్బణ*

(చూ *relief*)

Dendition : *సింహపర్ణి.*

dentils : *దంతిల పంక్తి.*

దీర్ఘచతురస్రంగా, ఇటుకలలాగా వరస దీరి ఉండే ఆకృతులు. ప్రాచీన గ్రీకులు పాటించిన డోరిక, అయోనిక, కొరింథియా, సంయుక్త సంప్రదాయాలలో కపిశీర్షంలో ఇటువంటి అలంకరణలు కనవడతాయి.

depth : *గభీరత.*

Derby red : *డెర్బీ ఎరుపు*

క్రోమ్ శోణిమకు ఇది పర్యాయ నామం.

(చూ *chrome yellow*)

derogatory : *న్యూనతాస్ఫోరక.*

desco da parto : *చిత్ర శరావం.*

పురిటిమంచంపై ఉన్న తల్లికి, బహుమ తులను పెట్టిఇచ్చే పళ్లెరం ('డెస్కోడా పార్టో' అనేది ఇటాలియన్ భాషా పదం) ఇటువంటి పళ్లెంపై, మేరీకన్య క్రీస్తును ఎత్తుకొని ఉన్న చిత్రం సాధారణంగా ఉండేది; లేదా సంద ర్భోచితమైన ఇంకొక చిత్రమైనా ఉండేది.

desegno : *సూత్రపాతం; విన్యాస; ఆలేఖ్యం.*

'డిసెగ్నో' అనేది ఇటాలియన్ భాషా పదం. ఈ పదానికి సూత్రపాతం, ఆలేఖ్యం అనే రెండు నైఘంటికార్థాలు ఉన్నా, ఈ పదం దృశ్యకళలన్నింటిలోని ముఖ్యాంగములకు కూడా వర్తిస్తుంది.

desensitized : *గ్రహణాక్షమిత.*

(చూ : *rolling up*)

design[1] . *రూపరీతి (నేతపని మొ).*

designi (printing² : ప్రకాశ్రితం (అచ్చుపని)

design ³: సూత్రపాతం; ఎత్తుగడ; రేఖా కృతి; రేఖాంకనం.

ఒక కళాఖండంలోని మౌలిక భాగాలు యేర్చి అమర్చేతీరు. అటువంటి మౌలిక భాగాల అమరికలో కళాకారుడి భావన ప్రకటితమవుతుంది అటువంటి మౌలిక భాగాలు :- కళాఖండం ఉండవలసిన తీరు, పరిమాణం, రేఖల కోణాల అకృతులు, ఒక రూపానికి, ఇంకొక రూపానికి కల్పించ వలసిన సంబంధం, సంవిధాన చాతుర్యం, నిర్దుష్టత, లయబద్ధత అనేవి వర్ణాల అమరిక, కళాకారుని రచనా విధానం. కళాఖండంలోని విషయం లేదా వస్తువు ఈ లెక్కలోకి రావు. వాస్తు, చిత్రలేఖన, శిల్పాలనే మూడు లలిత కళలను సూత్రపాత కళాత్రయం (*the three arts of design*) అని వ్యవహ రిస్తారు.

designer : రీతికారకుడు.

designer's colours : సూత్రపాతి వర్ణాలు.

మండనిర్యాసం (*dextrin*) బంధ కంగా ఉండే, ప్రకాశమైన గహనవర్ణాలు. ఆఖ్యాయికా చిత్ర రచనకు దీన్ని వాడడం ఉంది. ఇటువంటి చిత్రాలను సాధారణంగా, ముద్రణార్థమే తయారుచేయడంచేత, ఆ ఆఖ్యాయికలను ముద్రించిన తరవాత చిత్రా లను భద్రపరచి ఉంచటం జరగదు. కాబట్టి ఇటువంటి చిత్రాలలో వాడే రంగులకు కాంతియే ప్రధానం గాని మన్నిక ప్రధానం కాదు. అందువల్ల మన్నికలేని రంగులను కూడా వాడతారు

desk : వ్రాతబల్ల.

dessus de porte : ద్వారోపరి చిత్రం.

ద్వారబంధంపై అడ్డంగా తీరి ఉండి వ్రేలాడే చిత్రం. ఈ విధంగా ద్వారాల పైభాగంలో చిత్రాలను వేలాడదీయడం పాశ్చాత్య దేశాలలో 18 వ శతాబ్దంలో ప్రచా రంలో ఉండేది

de stijl : ది స్టిజల్ (చూ : *neoplasticism*)

develop : వివృతీకరించు.

development : వివృతీకరణ; సంవర్ధనత;

device : ప్రయుక్తి; పన్నకం; పరికల్పన.

device (v) : పరికల్పించు.

Devonshire clay: డెవన్‌షైర్ మృత్తిక.

ఆంగ్లందేశంలోని ఒక విధపు చీన మృత్తిక.

dextrin : మండ నిర్యాసం; గోధుమ బంక.

diablerie : సైతానిక.

పరమేశ్వరుని విరోధి అయిన సైతానుకు సంబంధించినదానిని కళలో ప్రతీకరూపంలో వెల్లడించటానికి సంబంధించింది.

diaglyph : నత శిల్పం

ఉపరితలం నుంచి పైకి రాక, లోతుగా ఉండే శిల్పం దీనికి వ్యతిరేకం ఉల్బణ శిల్పం (*anaglyph*)- కాగితంపై ఉబ్బె

త్తుగా రూపాలను అచ్చువేసే అంతఃపాతి (*intaglio*) ని కూడా సతగ్ల్పం అని అంటారు.

diamond black : *వజ్రాసితం; వజ్రపు నలుపు.*

కర్బనపు నలుపుకు ఇంకొక పేరు. శుద్ధమైన కర్బనపు నలుపు, వజ్రపు నలుపు ఒకే మూలపదార్థానికి సంబంధించినవి.

diaper : *ముహుర లంకరణ.*

చదరంగాఉండే తలంపై మళ్ళీ మళ్ళీ వచ్చేట్లు తయారుచేసిన అలంకరణ సాధారణంగా ఇటువంటిది జ్యామితీయ రూపాలలోనే ఉంటుంది. గోడలను అలంకరించటానికి దీన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు.

diatomaceous earth : *అగ్నిశిలామృత్తిక.*

వృక్ష ప్రపంచపు శిథిలాలు అతి సూక్ష్మరీతిలో కలిగి ఉండే అకర్బన మృత్తిక లేదా ఇసుక ఇది తేలికగా ఉండి, నీటిని లేస్సగా పీల్చుకొనే స్వభావం కలిగి ఉంటుంది. దీనికే కీసెల్‌గర్ (*keiselgurh*) అనే ఇంకొక పేరు కూడా ఉంది.

dichroism : *ద్విర్వర్ణత.*

ఒక పదార్థం రెండు వేరు వేరు పరిస్థితులలో, వేరేవేరే చాయలలో కనిపించడం. కోబాల్టు పసుపు, అలిజారిన్ శోణిమ ఇటువంటివే. కొన్ని తైలవర్ణాలు నిలువుగా పూసినప్పుడు ఒక చాయను, అడ్డంగా పూసినప్పుడు వేరొక చాయను కనిపింపజేస్తాయి.

didactic realism : *ఉపదేశక వాస్తవికత.*

diffraction : *విదళనం.*

దగ్గర దగ్గరగా సమానాంతర రీతిలో పయనించే కాంతికిరణాలు, పారదర్శకంగా ఉన్న ఫలకంపై పడి, వర్ణవిశ్లేషణం చెంది, వర్ణవృత్తంలోని రంగులను అన్నిటిని చూపుతాయి. ఈ లక్షణాన్నే 'విదళనం' అంటారు. ఇటువంటి వర్ణాలను 'విదళన వర్ణాలు' అని వ్యవహరిస్తారు.

diffused : *పరివ్యాపిత*

diffraction colour : *విదళన వర్ణం.*

వర్ణద్రవ్యాల వల్లగాక, కాంతికిరణాల విదళనంవల్ల కనబడే రంగు. వర్ణమాల (*spectrum*) లోని ఏడు రంగులు మాత్రమే ఇట్లా ఏర్పడగలవు. ఈ విధంగా ఏర్పడ్డ వర్ణాలు ఒకచోట స్థిరంగా ఉండక, కాంతి కిరణాల కదలికనుబట్టి మారుతుంటాయి ఈ గుణాన్ని 'చలద్వర్ణత' (*iridi-scence*) అంటారు నీటిపై వేసిన నూనెలోను, సబ్బు బుడగలలోను ఈ వర్ణ విదళనం కానవస్తుంది. రెండు విభిన్న వక్రీభవన గుణకాలు గల మాధ్యమాల నడుమ ఉండే పలచని పొర ఇటువంటి కాంతివిదళనానికి కారణం. ఇటువంటి కాంతివిదళనం పట్టకం వల్లను, దగ్గరగా గీసిన సమానాంతర రేఖలు ఉపరితలంలోగల గాజు, ప్లాస్టికుల వల్లనూ కూడా జరుగుతుంది. ఈ వర్ణాలు అతిసాంద్రత గలిగి, వర్ణద్రవ్యాలనుంచి తయారయ్యే వర్ణాలకన్నా భిన్నంగా ఉంటాయి.

(చూ : *colour*)

diluent . విలయని; తరళకారి.

ఒక పూతరంగును, తగినంతగా పలచన చేయటానికి కలిపే ద్రవవిశేషం.

dilute : తనూకృత; కృశీకృత.

dilution : తనూకరణ; కృశీకరణ.

dimetric projection : ద్విమాత్రికా ప్రక్షేపణ.

యాంత్రికాలేఖనంలో వినియుక్తమయ్యే ఒక విధమైన ప్రక్షేపణ ఇందులో రెండు అక్షాలు లేదా ఆయతనాలు, వాటి యధార్థపు పొడవుల నుంచి, కుదింపు ఒకే తీరుగా పొందడంవల్ల వాటిని గీయటంలో ఒకే విధపు నియతి (*scale*) అనుసరించబడుతుంది ఇక మూడవ అక్షంలో కుదింపు విభిన్నంగా ఉండటంవల్ల దాన్ని గీయటంలోని నియతి కూడా వేరుగానే, ఉంటుంది. ఒక దీర్ఘాగ్రపు ఘనరూపాన్ని, ఈ పద్ధతిలో రూపించే ఒప్పుడు, అక్షాల సంధింపువల్ల ఏర్పడే మూడు కోణాలలో, రెండు మాత్రం సమానాలుగ ఉంటాయి.

diminishing glass : న్యూనీకర కాచం

ఎదురుగా ఉండే వస్తువును చిన్నదిగా ఉన్నట్లు చూపే గాజు.

diorama : త్రైరూప్యం.

1. ఒక దృశ్యం మూడు ఆయతనాలలో తెలిసేటు తయారుచేసిన ప్రతిరూపం దీనిని మూలదృశ్యం ప్రమాణంలోగాని, దాని కొలతలకు తగిన నిష్పత్తిలో అల్పప్రమాణంలోగాని చూపవచ్చు. ఇటువంటి ప్రతిరూపాలలో భూమికను రంగులతో చిత్రించి, వాయుగత, రేఖాగత దృష్టి ప్రక్రియగతులలో దృశ్యాన్ని వేష్యం చేయవచ్చు. దీన్ని ఒక పీఠంపై ఉంచవచ్చు; ముందుభాగంలో పారదర్శకమైన అద్దాన్ని పెట్టవచ్చు లోపల దీపాన్ని ఉంచి, కొంచెం చీకటిగా ఉన్న ప్రదేశాలలో దీనిని పెట్టి చూడవచ్చు; జీవశాస్త్ర ప్రదర్శనశాలలలో వన్యజంతువులను చిత్రాలద్వారా, సహజరీతిలో ప్రదర్శించటానికి ఈ పద్ధతి పనికివస్తుంది.

2. 18, 19వ శతాబ్దాలలో వినోద ప్రదర్శనకోసం ఇటువంటి చిత్రాలను వాడారు. చిత్రాన్ని అద్దంపై పారదర్శకంగా చిత్రించి, వెనుక దీపం ఉంచి ప్రదర్శించేవారు

diploma అధికరణిక; డిప్లొమా.

dipper : మజ్జని

తైల వర్ణాలను దే చిత్రకారుని వర్ణఫలకానికి అంట బిగించి ఉండే ఒక చిన్నగిన్నె. దీనిలో మాధ్యమవర్ణమో లేదా విలయనియో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మాధ్యమానికి, విలయనికి వేర్వేరుగా పాత్రలు బిగించి ఉండటం కూడా చూస్తాం.

diptych : మడత ఫలక.

మడతబందు ద్వారా కలిపిన రెండు ఫలకాలపై రచించిన చిత్రం, లేదా ఉల్బణ శిల్పం.

direct : ఋజు.

direct carving : ఋజు శిల్పం.

తిన్నగా అన్ని వివరాలతో శిల్పాన్ని నేరుగా చెక్కటం. ముందుగా తడిమట్టితో రూపాన్ని మలచి, దాని అచ్చుతీసి, పోత పోయటంకన్నా ఇది భిన్నం. చాలమంది కళాకారులు శిల్పాన్ని చెక్కటానికి ముందు, మట్టితోనో, మైనంతోనో దాని నమూనాను

తయారుచేయడం ఉంది వేరొకరు తయారు చేసిన నమూనాను అనుసరించిగాకుండా. తాను సూత్రపాతం చేసిన రూపాన్ని అనుసరించి కళాకారుడు తానే చెక్కటానికి కూడా ఇదే పేరు వ్యహరిస్తారు.

direct metal sculpture. *ఋజులోహ శిల్పం.*

మూసలో పోతపోసి తయారుచేసే వద్ధతికి బదులుగా, లోహపు ముద్దను కావలసిన రూపంలో మలచిగానీ, కొన్ని లోహపు ముక్కలను అతికిగానీ తయారుచేసిన ప్రతిమ. దీన్ని సాధించటానికి కావలసిన ప్రక్రియలు: అతకడం, సుత్తెతో కొట్టడం.

direct painting : *అపరోక్ష చిత్రణ.*

(చూ : *alla prima*)

disciplıne · *అనుశాసనం; క్రమశిక్షణ.*

disinfctant : *నిస్సంసర్గకం.*

disc : *అట్టానం*

Disperse : *పరిస్పృతించు విస్పృణించు.*

Dispcrsion : *పరిసరణం; పరిసారం; విస్పృణం.*

(చూ : *paint*)

display faces: (printing) *కన్యాపుఖాలు; (అచ్చుపని).*

disposable pallette : *త్యాజ్య ఫలకం.*

చమురు దిగకుండా ఉండే కాగితాల దొంతరతో తయారై, దీర్ఘచతురస్రాకారంగా ఉండే వర్ణఫలకం. బొటనవ్రేలిని దూర్చి పట్టుకోవటానికి వీలుగా ఒక రంధ్రం దీనికి ఉంటుంది. ఇది వివిధ ప్రమాణాలలో లభిస్తుంది. ఒకసారి చిత్రం వేయటానికి రంగులను ఈ ఫలకంపై వాడిన తరవాత, ఆ చిత్రపు పని కాగానే, ఆ కాగితాన్ని పారవేయవచ్చు అట్లే ఒక కాగితం తరవాత, వేరొక కాగితాన్ని వాడుకోవచ్చు. ప్రతిసారి వర్ణఫలకాన్ని శుభ్రపరచుకొనే పని, దీనివల్ల తప్పుతుంది ఒకదానితో ఇంకొకటి కలసి రంగులు మడ్డిగాకుండా శుభ్రంగా ఉంచటం ఇందువల్ల వీలవుతుంది.

disposition : *అమరిక.*

distemper : *కలలం; జిగురు రంగు.*

దధిమార్గం లేదా వజ్రం, బంధకంగా కలిపి తయారు చేసిన నీటిరంగు. రంగస్థలంపై దృశ్యాలను చిత్రించటానికీ, గోడలకు రంగులు వేయటానికీ, దీన్ని వాడతారు. కళాకారులు తమ రంగులలో వీటిని వాడరు. విశాల ప్రదేశాలకు రంగులు వేయటానికి ఈ రంగులు పనికివస్తాయి.

distil : *అభిషవించు.*

distillation : *అభిషవనం; అభిధవనం.*

ద్రవ పదార్థాల తయారీకీ, చక్కబరచటానికీ, సంస్కరించటానికీ వినియుక్తమయ్యే ఒక ప్రక్రియ. తొలుతటి పదార్థాన్ని ఒక ఆస్రోతం (*still*)లో ఉంచి, బాగా వేడి చేస్తారు. పదార్థమంతా ఆవిరి అయ్యేవరకు ఇట్లా వేడిచేయటం జరుగుతుంది. ఆ ఆవిరిని, ఆస్రోతపు సంఘనిక (*condenser*)ద్వారా పోనిచ్చి చల్లబరచి, ద్రవరూపాన్ని కల్పించినప్పుడు దోషరహితమైన ద్రవం సిద్ధిస్తుంది. మద్య సారం, కర్పూర ద్రావకం మొదలైన

వాటి తయారీలో ఈ ప్రక్రియ వాడుకలో ఉంది. తైలవర్ణాల, వార్నిషుల తయారీలో కర్పూర ద్రావకాదులకు ఉపయోగం ఉంది.

distinctness : *విస్పష్టత.*

distortion : *వికృతీకరణం; వకీభకరణం; వికిృయ.*

ఒక రూపాన్ని సాధారణంగా చిత్రించే రూపంలో గాక, వేరే విధంగా చూపటం. దృష్టి ప్రక్రమతను, అవయవ ప్రమాణాలను పాటించకుండా చిత్రించటం వల్ల ఇటువంటి ఆభాసత కలుగుతుంది. రూపాలను అమర్చే తీరులో అసహజమైన వైరుధ్యాన్ని చూపటం వల్లనూ, కొన్ని అవయవాలను, రూపాలను, ప్రమాణాల నతిక్రమించి చిత్రించటం వల్లనూ ఇటువంటిది సంభవిస్తుంది. కళాకారుడు తన భావాలకు అనుగుణంగా ఇటువంటి ప్రక్రియను అనుసరించి, చూపరిలో కూడా ఇటువంటిభావాన్ని కలిగించటానికి ఇందులో అవకాశం ఉంది. కొన్ని దృశ్యాలు, రూపాలు సహజంగా కాక, ఇట్లా వికృతి చెందినప్పుడు చిత్రరచనకు అనుకూలంగా ఉండి, వాటి రూపాల అమరిక చక్కగా కుదురటానికి అవకాశం ఉంది. రీతి సంప్రదాయపు కళ (*manherist art*) లో, మానవాకారాన్ని వికృతీకరించి, అవయవ ప్రమాణాలను కావలసినట్లుగా మార్చి, చిత్రంలో ఇమడ్చటం వల్ల దాని సౌందర్యాన్ని ఇనుమడింపజేసి ప్రేక్షకులలో భావావేశాన్ని కలిగించవచ్చు. చీనా దేశపు కొన్ని చిత్రాలలో ప్రేక్షకుడు చూచే ఒక రూపాన్నిగాక, అవతలివైపున ఉండే రూపాన్నికూడా చూపటం ఇటువంటిదే. దీన్ని సంసూచక వికృతీకరణ (*informative distortion*) అనవచ్చు.

ఇటువంటి చిత్రీకరణను, కొందరు ప్రసిద్ధ కళాకారులు,కావాలనే తమ చిత్రాలలో సాధించినట్లు చరిత్రవల్ల తెలుసుకోవచ్చు. గోతిక్ శిల్పంలో ఇది ఎక్కువగా కనపడుతుంది. ఎల్ గ్రెకో రచించిన రీతిసంప్రదాయపు చిత్రాలలో స్థూలతావాద, అధివాస్తవికవాద, విభావనావాద చిత్రాలలోను తరచుగా ఈ వికృతీకరణ కనపడుతుంది. ఉదా: పికాసో, డాలీ, మోడీగ్లియానీల చిత్రాలు. 15, 16వశతాబ్దాలలోని సుప్రసిద్ధశిల్పులు మైకేలేంజలో,డోనాటెల్లో. రూపొందించిన కొన్నిశిల్పాలలోనూ, హెలెనీయ గ్రీకు శిల్పాలలో కొన్నిటిలోనూ, ప్రాచీన భారతీయ కళాఖండాలలో కొన్నిటిలోనూ ఈ వికృతీకరణ కనపడుతుంది.

diverge : *వ్యాపగమించు.*

dividers : *విభాజిని.*

రేఖలను, తగిన ప్రమాణాలలో, విభజించటానికి ఉపకరించే సాధనం. ఇది వృత్తలేఖిని (*compass*) లాగానే రెండు పాదాలు కలిగి ఉంటుంది; కాని దీని రెండు పాదాలకూ మొనలుంటాయి.

divisionism : *వినంయోగవాదం.*

యథార్థంగా రంగులను, ఒకదానితో వేరొక దాన్ని కలపకుండానే, చూడటానికి మాత్రం ఒక రంగులో ఇంకొక రంగు కలిపినట్లే కనిపించేట్లుగా చేయటం. వేర్వేరు రంగుల బిందువులను ఒకదాని దగ్గరే ఇంకొకటి

కలియకుండా చిత్రించటం వల్ల ఇటువంటి దాన్ని సాధించవచ్చు దీన్ని బిందువాదం (*pointillism*) అంటారు.

doctor or doctor blade : *అసిపత్రం.*

తడి రంగులను తుడిచివేయటానికి ఉపయోగించే తిన్నని వాదర గల సాధనం. దీనిని లోహంతోగాని, రబ్బరుతోగాని, ప్లాస్టిక్‌తోగాని తయారు చేస్తారు.

dogtooth : *శ్వాదంతం.*

ఒక భూషణ విశేషం ఒక చతుష్కోణ శంకువు (పిరమిడు) లాగా ఉండే దీనిలో, ఏటవాలు ముఖాలు లోపలికి వంపుదీరి ఉంటాయి ఇటువంటి అలంకృతిని ఇంగ్లండులో 13వ శతాబ్దిలోని వాస్తువిదులు, అభిమానించి ముఖశాలల అమరింపులో ప్రవేశ పెట్టారు ద్రష్టలకు నాలుగు ఆకులమధ్య ఉన్న పూవులాగా ఇది కనపడుతుంది.

dolomite; dolomitic lime stone : *దోలమితి; దోలమితిక సుధాశిల.*

ఒక విధమైన సున్నపురాయి; 45% వరకు మెగ్నీజియమ్ కార్బనేటును, కాల్షియమ్ కార్బనేటును కలిగి ఉన్న సున్నపురాయి మాత్రమే దోలమితి అని వ్యవహృతం. అట్లాకాక, కొద్దిగా—అంటే 10% మాత్రమే—మెగ్నీజియమ్ కార్బనేటు ఉన్న సున్నపు రాయిని దోలమితిక సుధాశిల అని వ్యవహరిస్తారు. చలువరాళ్లు అని పిలువబడే శిలలలో ఎన్నో రకాలు ఈ దోలమితియొక్క రూపవికృతులే,

dominant : *ప్రముఖం; విశిష్టం.*

dominant colour : *విశిష్ట వర్ణం.*

ఒక వర్ణ చిత్రంలో, తక్కిన వాటికన్నా ప్రస్ఫుటంగా కన్పించే ఒక రంగు.

donar : *దాతృమూర్తి.*

జీసస్, మేరీమాత మొదలైన పవిత్రమూర్తుల చిత్రాలతో పాటుగా, ఆ చిత్రాల రచనకై కళాకారుడికి పారితోషికమిచ్చి, ప్రోత్సహించిన వ్యక్తిని కూడా చూపటానికి అనుసంధించే మూర్తి చిత్రం,

door-keeper : *ప్రతీహారి; ద్వారపాలకులు.*

dossal : *వేదిపటం.*

చర్చిలలోని పవిత్ర వేదికకు వెనక వ్రేలాడ దీసే, చిత్రరంజితమైన వస్త్రం.

dotted line : *బిందురేఖ.*

dotted manner; dotted print : *వర్తన రీతి; వర్తనముద్రణం.*

ఛాయాంతరాలను సృష్టించటానికి ఉపయోగించే వర్తనపురీతి (చుక్కలు పెట్టేరీతి). ఇందుకుగాను. రేఖాశిల్ప ఫలకంపై మొనగల పరికరంతో చుక్కలు పొడుస్తారు. ముద్రణ ఉల్బణ రీతిలో జరుగుతుంది. చుక్కలున్న చోటు ముద్రణలో తెల్లగా అచ్చవుతుంది.

double convex lens : *ఉభయతః కుంభాకార కటకం.*

double-end tool : *రెండుమొనల పరికరం.*

(చూ *modelling tools*)

double image : జమిలి రూపం.

రేఖా, వర్ణ చిత్రాలలో, రెండు విభిన్న రూపాలను ప్రదర్శించగలిగే ఏకైకాకృతి. ఉదాహరణ : ఒక మేఘం, మానవాకృతిని పోలి ఉన్నట్లు చిత్రించటం. పావెల్ చెలిచ్యూ (1898-1957) ఇటువంటి ఆకృతిరచనలో సుప్రసిద్ధుడు

drafting : రేఖారచన; రేఖనం.

(చూ . *mechanical drawing*)

drafting paper : రేఖాపత్రం.

ఉత్తమశ్రేణికి చెందిన కాగితం; నీటి తడికి ఇది తట్టుకోగలదు; ఇండియన్ సిరాతోను, పెన్సిల్‌తోను చిత్రించటానికి మిక్కిలి అనువైనది.

draftsman or draughtsman : రేఖాకర్త; సూత్రగ్రాహి.

1. ఆలేఖన ప్రవీణుడు ఇటువంటి ప్రావీణ్యం, చిత్రరచనా ప్రాశస్త్యపు ముఖ్యాంగాలలో ఒకటి.

2 వాస్తు రూపాలను, యంత్ర రూపాలను గీయటంలో నిపుణుడు

drafts manship : రేఖాకర్మ.

dragging : కర్షణం.

(చూ : *wiping*)

dragging stroke or scruffing : కుంచి కాకర్షణం

గరుకుగా ఉన్న శాటికపై తైలవర్ణాన్ని కుంచెలతో, తేలికగా వేగంగా ఒకసారి వేయడం. ఇట్లా వేయటంవల్ల రంగు, శాటికపై ఉండే బొడిపెలపై మాత్రమే అంటి, లోతుగా ఉండే భాగాలకు అంటదు దీనివల్ల రంగు, శాటికపై సమానంగా అంటక చిన్న చిన్న మచ్చలుగా కన్పిస్తుంది. ఇది ఒక ప్రక్రియ. దీనిలోని నేర్పు, కొన్నిచోట్ల ఉపయోగకరం

dragon's blood : ఫలరుధిరం; హింతాళ నిర్యాసం.

పుష్యరాగపు ఎరుపు కలిగి, పారదర్శకంగా ఉండే ఒక రంగు పదార్థం ఆసియాలోని ఒక విధపు తాళజాతి వృక్షాల ఫలాల నుంచి వచ్చే, యక్షధూపాన్ని పోలిన, రస నిష్యందమే, ఈ పేరుతో వ్యవహృతం. ఇది అచ్చంగా ఒక వర్ణద్రవ్యమని చెప్పటానికి అవకాశం లేదు. కాని మధ్యయుగాలలో గ్రంథ చిత్రణలో ఇది ఎక్కువగా వాడబడింది. రోమనుల కాలంలో కూడా ఆసియా నుంచి రోముకు ఈ ఫలరుధిరపు ఎగుమతి విరివిగా జరిగింది.

draperie mouillee : ఆర్ద్ర వస్త్రిత.

ప్రతిమా శిల్పంలో దుస్తులు శరీరాన్ని అంటుకొన్నట్లుగా ఉండి, అవయవాల ఆకారాన్ని చూపటం.

drapery : పరిచ్ఛదం.

draughtsman : రేఖాకర్త; సూత్రగ్రాహి.

drawer : సొరుగు.

drawiug (1) : ఆలేఖనం.

ఒకే ఆయతనం గల ఉపరితలంపై ఆకృతులను, రూపాలను గీయటం. రంగులను, వర్తనమును, పలచటి రంగునీటిని వాడి ఆలే

ఖనంలో వెలుగునీడలు చూపవచ్చు ఆలేఖనం సంపూర్ణ కళా ప్రక్రియే అయినా, శిల్పాలను రూపొందించటానికీ, వర్ణచిత్ర రచనకూ ప్రాతిపదికగా కూడా ఉపయోగిస్తుంది.

ఆలేఖనంలో అనేక సాంకేతిక పద్ధతు లున్నాయి సన్నని మొనతో రేఖా లావణ్యాన్ని సాధించవచ్చు, లేదా పెన్సిల్ మొనను బద్దవాటుగా చేసి రేఖావర్తనాన్ని సాధించవచ్చు పెన్సిల్, కుంచె, రంగు సుద్ద, కణికె, కలం, ఇంకా తదితర పరికరాలను ఇందుకు వాడవచ్చు.

ఆలేఖనాలను, వాటి ప్రయోజనాలను బట్టి, రెండు విధాలుగా విభజించవచ్చు 1. స్వయం పరిపూర్ణాలైన ఆలేఖనాలు. 2. వర్ణ చిత్రాలకు ఉపయోగించటానికిగాను గీసేవి. ఇవి గాక మరొకటి స్కెచ్చి, ఇది అభ్యాసం కోసం గాని, అసంపూర్ణ చిత్రంగా ఉండి, ఒక పరిపూర్ణ చిత్రానికి ఆధారంగా గానీ గీయవచ్చు. ఊహించిగానీ. ఎదురుగాఉన్న రూపాన్ని చూసిగాని దీన్ని గీయవచ్చు. ఇటువంటి వాటిని 'అనుశీలనము లు (*studies*) అంటారు. వ్యంగ్య చిత్రాలుకూడా ఒక విధపు ఆలేఖనములే; అయినా సాధారణపు ఆలేఖనాలకన్నా వ్యంగ్య చిత్రం ఎక్కువ వివరాలు తెలియజేస్తుంది.

ముద్రణ పద్ధతులు వచ్చిన తరవాత ఆలేఖనపు ప్రచారం, ఉపయోగం పెరిగినవి.

drawing (2) **:** *ఆకృష్టి.*

బట్టీనుంచి పింగాణీ పాత్రలను బయటకు తీయటం.

drawing board : *ఆలేఖన ఫలకం; ఆలేఖనా స్తరిక.*

చిత్రాన్ని లిఖించటానికి అనువుగా ఉండటానికై కాగితాన్ని ఉంచే దీర్ఘచతురస్రాకారపు చెక్క పలక. దీన్ని సాధారణంగా 3/4 అంగుళము మందంగల మెత్తటి చెక్కపలకతో తయారుచేస్తారు దీని ఉపరితలం, నునుపుగా, ఎత్తుపల్లాలు లేకుండా ఉండాలి. దీని వెనక భాగంలో కొయ్యబద్దలు బిగిస్తారు. దీని నాలుగు కోణాలలో ఒక్కొక్కటి 90° ఉండాలి.

darwing curve : *ఆలేఖావక్రిక*

(చూ . *french curve*)

drawing from antique, drawing from cast : *ప్రాక్తన శిల్పాలేఖనం: నిష్పందాలేఖనం.*

పురాతన శిల్పాలనుంచిగానీ, వాటి ప్లాస్టరు పోతలనుంచిగానీ ఆలిఖించటం. ఇది శిక్షణలో భాగంగా, సజీవ వ్యక్తులను ఎదురుగా ఉంచుకొని చిత్రించటానికి ముందు తరగతులలో, కళాపాఠశాలలలో, ఉపయోగంలో ఉండేది. ప్రస్తుతం ఇటువంటి అభ్యాసం క్షీణించింది.

drawiug from the flat : *చిత్రాలేఖనం.*

వర్ణ చిత్రాలను చూసి, అందులోని రూపాలను రేకతో గీసే అభ్యాసపద్ధతి.

drawing from nature : *ప్రకృతిలేఖనం.*

ప్రకృతి దృశ్యాలను నేరుగా ఆలేఖనం చేయటం. ఆరుబయట, చిత్రించవలసిన దృశ్యానికి ఎదురుగా నిలిచి, కొన్ని వివరాలను చిత్రించుకొని, తరవాతదానిని, కళాకారుడు,

తన చిత్రశాలలో పూర్తి చేసుకోవచ్చు. ఇది స్థబ్ధజీవన చిత్రణకన్నా వేరైనది. స్థబ్ధజీవన చిత్రణంలో, చిత్రించే వస్తువులు ఎదురుగా ఉన్నా, వాటి అమరిక, కళాకారుడి ఇచ్ఛ అనుసరించి ఉంటుందేగాని సహజమైందికాదు. ప్రకృతినుంచి నేరుగా ఆలిఖించడం, ఒక వ్యక్తిని ముందుంచుకొని ఆలిఖించటం, శిల్పాన్ని చూసి ఆలిఖించడం అనేవి ఎక్కువగా అభ్యాసకాలంలో ఉపయోగ కరాలు.

drawing pen : *ఆలేఖిని.*

drawing table : *ఆలేఖనపు బల్ల.*

ఆలేఖనానికి అనువైన బల్ల. కావలసినట్లు ఏటవాలుగా త్రిప్పుకోవటానికి వీలైన పైభాగాన్ని, ఇది కలిగిఉంటుంది. కొన్నింటిలో, ఎత్తును పెంచుకోవటానికి, తగ్గించుకోవటానికి ఏర్పాట్లు ఉంటాయి. ఇది అనేక పరిమాణాలలో లభిస్తుంది. మడచి తీసుకొని పోవటానికి వీలైనవి కూడ వీటిలో ఉన్నాయి.

draw-out : *ఆకృష్టం.*

పరీక్షార్థమై కాగితంపై వేసిన రెండు పారదర్శక వర్ణరేఖల నమూనా. ఈ రేఖలు రెండూ, పక్క పక్కన ఉండటంవల్ల పోల్చి చూసుకొనే వీలుంటుంది. రంగులు వేసే కత్తిని శుభ్రపరచి, దానితో కావలసిన తైల వర్ణాన్ని తీసుకొని, తెల్లటి కాగితంపై ఉంచి గీస్తే, ఆ రంగు దానిపై పలచగా పడుతుంది. ఆ స్థితిలో రంగులయొక్క గుణాలను చాయలను సులభంగా పరీక్షించవచ్చు.

dress : *ఉపస్కరించు.*

శిల్పం చెక్కిన రాతిని ఉలి, సుత్తెవంటి సాధనాలతో నునుపు చేయటం.

drier : *శోషకం.*

నూనె రంగులు త్వరగా ఆరిపోవటానికి సహకరించే యౌగికం. తుత్తునాగం, ఇనుము, కోబాల్టు, మాంగనీజు వంటి కొన్ని లోహాలను అవిసెనూనలో కలిపి, అత్యధిక ఉష్ణోగ్రతలో కరగిస్తే ఇది తయారవుతుంది. దీనిని స్వల్పంగా తైలవర్ణంలో కలిపిన, ఆ వర్ణాన్ని చిత్రంపై వేసినప్పుడు, అది త్వరితంగా ఎండి గట్టిపడుతుంది. ప్రస్తుతం శోషకాన్ని నఫ్తాలీనునుంచి తయారు చేస్తున్నారు. కోబాల్టుతో తయారుచేసిన శోషకం అత్యుత్తమం. దీనినే కళాకారులు ఉపయోగించే తైలవర్ణాలలో వాడుతున్నారు. కొన్ని వర్ణద్రవ్యాలకు సహజంగా త్వరితంగా ఆరిపోయే గుణమూ, మరికొన్నిటికి ఆలస్యంగా ఆరిపోయే గుణమూ ఉన్నాయి.

drill : *వేధని.*

drollery : *నర్మచిత్రం.*

హాస్యజనకమైన చిత్రం. జంతువులు, మనుష్యులలాగా దుస్తులు ధరించి, మనుష్యులవలె ప్రవర్తించడం ఇందులో కనపడుతుంది.

drop black : *ఘుటికా కాలిమ.*

ద్రాక్షాసితం (*vine black*)లో ఒక స్థాయీభేదంగా పరిగణించాల్సిన ఒక పారిశ్రామికోత్పన్నం. కణికలుగా లేదా ఘుటికలుగానో ఇది బజారులో లభిస్తుంది. దీనికే ఫ్రాంక్‌ఫర్ట్ కాలిమ, జర్మన్ కాలిమ అనే పర్యాయనామాలు కూడా ఉన్నాయి. 19 వ శతాబ్దిలో చాలా రీతుల ఘుటికా వర్ణద్రవ్యాలు అమ్మకానికి లభించేవి.

drop : *వర్ణితం.*

ఫోటో-ఎన్‌గ్రేవింగు పద్ధతిలో చుక్కలతో వర్ణనముండే కొన్ని భాగాలను కాంత్యభేదక ద్రవంతో కప్పటం ఇట్లా ఫిలింపైనా చేయవచ్చు. లేదా దానినుంచి తీసిన లోహ ఫలకంపై చుక్కలను, వాడిఅయిన సాధనంతో గోకివేయవచ్చు. ఇట్లా చేసినవాటిని హైలైటు హాఫ్‌టోను అని కూడా అంటారు.

dropper : *బిందు సారిణి*

drop pigment : *వర్ణ ఘుటిక.*

గోలీలలాగా, లేదా శంకువులలాగా తయారు చేసిన వర్ణద్రవ్యాలు ఇవి మెత్తగాఉండి, సులభంగా రంగును తయారు చేయటానికి అనువుగా ఉంటాయి వీటినే నలుపంకల బిళ్లల మాదిరిగా, కడ్డీలలాగా కూడా తయారుచేసే వారు, ప్రస్తుతం ఇవి తయారు కావటం లేదు.

dry : *శుష్క.*

dry (v) ; *శుష్కించు; శోషించు.*

dryad : *వృక్షకి, వృక్షదేవత*

dry-brush painting : *నిరార్ద్ర కుంచికా చిత్రణ.*

కుంచెకు అంటిన రంగును చాలా భాగం తుడిచివేసి, కుంచెను ఉపయోగించటం ఇట్లా చేసినప్పుడు పొడలుగా వస్తుంది. కుంచెను బద్దవాటుగా వాల్చి, వేగంగా కదిల్చినా ఈ విధంగానే వస్తుంది.

dry colour : *పొడి రంగు*

పొడి రూపంలో ఉండే రంగు; పరిశ్రమలలో వీటిని వాడతారు.

dryfoot : *అడుగు తుడుపు.*

మెరుగు పెట్టటానికి ముందు పింగాణి పాత్రల అడుగు భాగంలో మెరుగు ద్రవ్యాన్ని తుడిచివేయటం. దీని వల్ల కాల్చిన తర్వాత, ఆ భాగానికి మెరుగుపట్టదు.

drying oil : *శోషక తైలం.*

అచ్చంగా స్వచ్ఛరూపంలోగానీ, లేదా శోషకం (*dryer*)గా వినియుక్తమయ్యే ఒక లోహలవణంతో కలిపిగానీ, సన్ననిపొరగా పట్టించినప్పుడు, గట్టిగా తోలుపొరలాగా ఘనీభవించే స్వభావంగల, ఏవనస్పతి తైలమైనా ఈ పేరుతో వ్యవహృతం. ఈ ధర్మంవల్ల ఇటువంటి తైలాలకు పూతరంగుల లోను, వార్నిషులలోను వాడుక ఉంది. ఇటువంటి శోషకతైలాలలో అవిసెనూనె,అకరోటు నూనె, గంజావిత్తుల నూనె,కుసుమ నూనె అనేవి కళాకారుని వర్ణాలలో వాడుకలో ఉన్నాయి ఇంత ఎక్కువగా కాకపోయినా జనప గింజలనూనె, లంబగోనూనె, పొగాకుగింజల నూనె, పెరిల్లా నూనె కూడా కొంతవరకు వర్ణాలలో వాడబడుతున్నాయి.

(చూ: *sun-refined oil*)

drying time : *శోషణ వ్యవధి.*

dry mounting: *అలేపణ, సమారోపం.*

తెల్లని అట్టపై చిత్రాలను, ఫోటోగ్రాఫులను అతికించే విధానాలలో ఒకటి. దీనికి జిగురు, పిండి వంటివాటిని వాడక, ఒక రకమైన పలచని రబ్బరువంటి పొరను (డ్రయి మౌంటింగు టిస్స్యూను) రెండింటి మధ్య ఉంచి, ఒత్తిడి కలిగిస్తారు. దానిపై ఇస్త్రీ పెట్టెవంటి వేడి ఒత్తుడు యంత్రాన్ని ఉపయో

గించి ఒత్తుతారు. దీని వల్ల చిత్రం అట్టకు చక్కగా అంటుకొని ఉంటుంది. ఇటువంటి సమారోపణ, కొన్ని సమయాలలో చిత్రాన్ని తిరిగితీసివేయటానికి అనువైన రీతిలోనూ, కొన్ని సమయాలలో తీసివేయటానికి వీలుగాని పద్ధతిలోను జరుగుతుంది.

dry mounting press: *అలేప సమారోపకం*

dry mouning tissue ; *అట్టతుక పొర.*

పలుచని రబ్బరుపొర లాగా ఉండే జిగురు పదార్థం చిత్రాలను అట్టలపై అతికించటానికి ఉపయోగపడుతుంది.

dry painting : *అలేఖికా చిత్రణ.*

(చూ *linear*)

dry point : *సూచీ ప్రక్రియ.*

అంతఃపాతి (*intaglio*) పద్ధతిన ముద్రించటానికి లోహఫలకంపై సూదిమొనగల సాధనంతో గీయటం. ఇట్లా ముద్రించిన చిత్రాలకూ ఈ పేరునే వాడటంఉంది. దీనిలో మొట్టమొదటి ముద్రణ చక్కగా ఉంటుంది తరవాత ముద్రించిన చిత్రాలలో రానురాను సూదిమొన గీతలు పూడిపోతాయి అందువల్ల ఈ ప్రక్రియలో 20నుంచి 30 వరకు మాత్రమే ప్రతులను తీయటం సాధ్యమౌతుంది. ఇట్లా ముద్రించిన వాటిలో ప్రతిదానిపైనా, అది ఎన్నో ముద్రణ అయిందీ ఉంటుంది.

dry quality: *అరసికత.*

Duco : *డూకో.*

ఇండ్లలోను, పరిశ్రమలలోను వాడబడే వర్ణాలలో ప్రశస్తమైన కొన్నిటి వ్యాపార నామం మోటారుకారులకు డూకోలక్క వర్ణాలు వాడతారు కొందరు కళాకారులు వీటిని వాడడం కూడా ఉంది; కాని కళాకారుల వర్ణాలాగా ఇవి మన్నికకలవి కావు.

ductile : *సువర్ణేయం*

dull (colour) *క్లాన్త (వర్ణం), జడమైన.*

dunt : *చలిపగులు*

పింగాణి పాత్రను బట్టీలో కాల్చిన తరువాత, దానిని విపరీతపు తొందరతో చల్లబరచటం వల్ల కలిగే పగులు.

Dunville stone : *డన్విల్లీ శిల.*

మంచి రవకుదిరిక కలిగి, పనితనానికి సులభంగా పనికివచ్చే ఒక సికతాశిల. అది దొరికే ప్రదేశాన్నిబట్టి, దానికి ఆ పేరు వచ్చింది. లేత గోపీరంగు నుంచి, మీగడ రంగు వరకు గల వర్ణ విస్తృతిలో ఈ శిల లభిస్తుంది. గని నుంచి బయటకు తీసినప్పుడు, ఇది కొంత మృదువుగా ఉంటుంది. కాని గాలిపలన చెమ్మదనం ఇగిరిపోయి క్రమంగా గట్టిదేలుతుంది.

duplicate : *పునీకృతి.*

Dusseldorf school : *డ్యూసెల్డాఫ్ సంప్రదాయం.*

1767లో, జర్మనీలోని డ్యూసెల్డాఫ్ నగరంలో సంస్థాపితమైన కళాపరిషత్తు. 1830-40 మధ్య ఈ పరిషత్తులోని కళాకారులు చిత్రించిన చిత్రాలు విశేషఖ్యాతి నార్జించాయి. నాజరీన్ కళాకారుల సంప్రదాయాన్ని అనుసరించిన కాల్పనిక వాదపు ప్రకృతి దృశ్యాలతో కూడిన ప్రజాజీవన చిత్రణ, వీరి ప్రత్యే

కత. ఈ కళాకారులు పొందిన శిక్షణకూడా క్లిష్టతరం వీరి చిత్రాల ప్రభావం అమెరికా వరకూ పాకింది.

dust box : *ధూళిపేటిక.*

ముద్రణకు ఉపయోగించే లోహ ఫల కంపై, మెత్తటి యక్షధూపపు పొడిని చల్ల టానికి అనువుగా, ఆ ఫలకాన్ని పెట్టి ఉంచే చెక్కపెట్టె ఈ పేటికలలో అనేక రకా లున్నాయి వీటిలో మిక్కిలి సులభమైంది గాలి చొరని పొరచెక్క (*plywood*) పెట్టె. సుమారు 3 అడుగుల ఎత్తును, సమంగా 18 20 అంగుళాలు పొడుగు, వెడల్పులు ఈ పెట్టికుంటాయి పెట్టె అడుగుభాగానికి దగ్గ రగా ఒకపక్కన రెండు అంగుళాల సందున్నూ, దానికి ఒక మడతబందు తలు పున్నూ అమరిఉంటాయి. ఈ పెట్టెలో 4 బొన్నులను మించకుండా, యక్షధూపపు పొడినివేసి, పెట్టెను వేగంగా అటు ఇటు కదిపి, కుదిపి, కింద పెడతారు. రెండు నిమిషాల తరవాత లోహఫలకాన్ని ఒక పొర చెక్కపై ఉంచి, పైన పర్చిన సందు ద్వారా ప్రవేశపెడతారు. అప్పటికీ పెట్టెలో నాలుగు మూలలకూ చేరక, ఎగురుతున్న యక్షధూపపు రేణువులు ఫలకపు పైభాగంపై అంటుకోంటాయి ఫలకంపై గరుకుతనం కావలసిన ఆవశ్యకతను బట్టి, రసాయన ప్రక్రియలో క్షీణింపజేయ వలసిన తీరును బట్టీ, ఈ ఫలకాన్ని పెట్టెలో ఉంచవలసిన వ్యవధిని నిర్ణయిస్తారు.

dusting brush : *బద్ద కుంచె.*

పొడుగుపాటి, గరుకు రోమాలతో బద్ద వాటుగా తయారుచేసిన కుంచె. పెన్సిల్ గీతలను రబ్బరుతో చెరిపినప్పుడు, ఆలేఖన పత్రంపై పడే తునకలను, తుడిచివేయటానికి పనికివచ్చే సాధనం.

Dutch Caravaggism : *డచ్చి కారవాగ్గి వాదం.*

డచ్చి చిత్రకళలో 17 వ శతాబ్ది పూర్వా ర్ధంలో వర్ధిల్లిన ఉద్యమం. ఇటాలియన్ చిత్రకారుడు కారవాగ్గియో రచించిన చిత్రాలు ఈ ఉద్యమానికి ఆదర్శాలైనాయి.

Dutch metal : *డచ్చిలోహం.*

తగరం తక్కువపాలుగా కలిగిన ఇత్తడి. దీనిని పలచని రేకులుగా తయారుచేసి, బంగారు రేకుకు మారుగా అలంకరణలో వాడతారు. దీనిని లోహపత్రం (*metal-leaf*), సంవిధాన పత్రం (*composition-leaf*), (కాంస్యపత్రం) (*bronze leaf*) అని కూడా వ్యవహరిస్తారు. ఇది త్వరగా నల్లబడకుండా వుండటానికి, దీనిపై వార్నిషు వంటి మెరుగుపూత పూయవలసి ఉంటుంది. దీనిని సాధారణంగా గృహోపకరణాలపైనా, చిత్రాల చట్టాలపైనా వాడతారు. కాని చిత్రరచనలో వాడటానికి పనికిరాదు.

dutch mordant : *డచ్చి క్షాదకం.*

లోహఫలకాలపై సూచీ చిత్రణం (ఎచ్చింగు)లో ఉపయోగించే, పొటాషియం క్లోరేట్, హైడ్రో క్లోరిక్ ద్రావకాల సమ్మిశ్ర ద్రావణం. ఈ ద్రావణంతో, లోహ ఫలకాలపై ఎంతో సన్నటి రేఖలు సృష్టించవచ్చు. దీన్ని తామ్ర ఫలకాలపై ఉపయోగిస్తారు.

స్మిల్లీ ద్రావణం (*smillie's bath*) అనేది కూడా ఇటువంటి దేకాని దీనికంటే అధికశక్తి కలది.

dutch pink : *డచ్చిపాటలి.*

బంగారు పసిమి రంగున, పారదర్శకంగా ఉండే, ఒక పసుపుపచ్చని రంజక వర్ణద్రవ్యం. ఒక విధపు రేగుచెట్లనుంచి లభించే దోరవండ్లను ఎండబెట్టి, వాటినుంచి ఈవర్ణద్రవ్యాన్ని తయారుచేస్తారు. దీని రంగు మన్నిక తక్కువే అయినప్పటికి, కళాకారుల వర్ణద్రవ్యంగా, 16 వ శతాబ్ది మొదలుగా అలంకారిక చిత్రణలో, ఇది విరివిగ వాడుక కెక్కింది. 20 శతాబ్ది తొలికాలంలో కూడా కొంతవరకు దీన్ని కొందరు అభిమానించారు.

dutch-process white lead : *డచ్చి తయారీ తెల్లసీసం.*

తెల్లసీసానికిని వేరొక పేరు. సీసలోహాన్ని సిరక (*vinegar*) చేతగానీ, లేదా అసెటిక్ ఆమ్లం చేతగానీ సంక్షారణ (*corrode*) చేయటం వల్ల ఈ తెల్లసీసం లభిస్తుంది. ఈ ప్రక్రియ, ప్రాచీన గ్రీకుల కాలానికే వ్యాప్తిలో ఉండేది.

dutch white : *డచ్చి శ్వేతం.*

ప్రామాణీకరణ పొందకుండానే, వ్యాప్తితో ఉన్న ఒక పదవిశేషం ఒక విధపు మృత్తికకూ, స్వచ్ఛమైన తెల్లసీసానికీ, ఒక ప్రత్యేక విధపు చౌకబారు తెల్లసీసానికి ఈ పేరును ఇష్టంవచ్చినట్లు వాడుతున్నారు.

dyer : *రంగిరేజు; రంగుల పనివాడు.*

dyes; dyestuffs : *రంగద్రవ్యాలు; అద్దకం రంగులు.*

ద్రా పదార్థాలలో పూర్తిగా కరిగే స్వభావం కల రంగులు. వస్త్రాలపై అద్దకానికీ కొన్ని వర్ణపదార్థాల (*pigments*) తయారీకి పీన్ని. వాడతారు. సహజ రంగుద్రవ్యాలు, వృక్షాల నుంచి జంతువులనుంచి ఉత్పత్తి అవుతాయి. సంయోజితరంగ ద్రవ్యాలు, బొగ్గుతారు మొదలైన వాటినుంచి తయారవుతున్నాయి. ఈ కృత్రిమ రంగు ద్రవ్యాలే, ఈ కాలంలో, సహజ రంగద్రవ్యాల స్థానాన్ని ఆక్రమించాయి. రంగు ద్రవ్యాలు, వర్ణ పదార్థాలకన్నా వేరైనవి. వర్ణ పదార్థాలు నీటిలో కరగక, ఒక ఉపరితలంలో వ్యాపించి, ఆ తలానికి రంగు నిస్తున్నాయి.

dynamic symmetry : *చైతన్య సమ్మితి.*

ప్రాచీన కాలపు కళలో వాడుకలో ఉన్నట్లు సంభావితమైన పద్ధతి ప్రాచీన ఈజిప్టు వాసులూ, గ్రీకులూ తమ కళాఖండాల రచనలలో ఇటువంటి ప్రమాణాన్ని పాటించినట్లు జేహేమ్బిడ్జి (1867-1924) అనే అతడు తాను రచించిన 'డైనమిక్ సిమిట్రీ' గ్రంథలో సిద్ధాంతీకరించాడు. సిద్ధాంతాన్ని బట్టి, ఒక చిత్రంలో సమ్మితి, ఆ చిత్రంలోని కేంద్రానికిన్నీ, నాలుగు ప్రక్కల ఉండే భాగాలకూ గల పరస్పర సంబంధాన్నిబట్టి ఉంటుంది. చిత్రంలోని ఒక భాగంలో రేఖలు ఇంకొక భాగంలోని రేఖలతో సమానంగా లేక పోయినా, కేంద్రానికి నాలుగు ప్రక్కల నిర్దుష్టంగా వర్ణ భాగాలుంటే చాలు. ఈ సిద్ధాంతానికి ఇతడు ప్రకృతిలోని కొన్ని సహజాకృతులను ఆధారంగా గ్రహించాడు.

dynamism : *ద్రుతత్వం, చైతన్యం.*

E

early Christian art : పూర్వ్య క్రైస్తవ కళ.

క్రీ.శ. 300 మొదలుగా 750 వరకు, క్రైస్తవ దేశాలలో- అందునా ముఖ్యంగా ఇటలీ, పశ్చిమ మధ్యధరాసముద్ర ప్రాంతాలలో- వర్ధిల్లిన క్రైస్తవ కళ. ఈ యుగానికి తరువాతది మధ్యయుగపు కళ

earth colours : మృత్తికా వర్ణాలు; మృద్వర్ణాలు, మట్టి రంగులు.

భూమిలో సహజంగా లభించే వేర్వేరు రంగుల మట్టితోను, రాళ్ళతోను తయారుచేసే రంగులు. వీటిని వర్ణద్రవ్యాలలోనే చేర్చి, ఖనిజవర్ణద్రవ్యాలనే (*mineral pigments*) ఒక వర్గంగా కొందరు పేర్కొంటారు

earthenware : కౌలాలక సామగ్రి.

2000° ఫా. ఉష్ణోగ్రతకు తగిన స్థాయిలో కాల్చిన, కాంత్యభేద్యమైన పింగాణీ సామగ్రి. ఇది ముదురు పింగాణీ (*porcelain*) కన్న వేరైనది. ఆ ముదురు పింగాణీ, 2000° ఫా. పైబడ్డ ఉష్ణోగ్రతవల్ల తయారవుతుంది.

earthenware clay : కుండమట్టి.

easel : సారణి.

చిత్రకారుడు చిత్రఫలకాన్ని, లేదా గాటికను పెట్టుకొని చిత్రరచన సాగించటానికి ఉపకరించే, నిచ్చెనవంటి సాధనం. చిత్రశాల (స్టూడియో)లో వాడే సారణికి నాలుగు గట్టి కొయ్యబద్దీలతో ఏర్పరచిన చట్టం ఉంటుంది. ఈ చట్టం చతురస్ర రూపంలో ఉంటుంది. దీనిక్రింది భాగం నేలపై స్థిరంగా ఉండటానికి, అడ్డంగా కమ్మీలను బిగిస్తారు. దీని మధ్యభాగంలో ఫలకాన్ని వాల్చటానికి అడ్డంగా ఒక చెక్కను బిగిస్తారు. దీనిమీద ఫలకముంచి చిత్రించటానికి వీలుగా ఉంటుంది. అడ్డంగా ఉండే చెక్కను క్రిందికీ, మీదికీ, జరపటానికి అనువుగా గాడిఉంటుంది. చట్టాన్ని కావలసిన స్థానంలో బిగించుకోటానికి దీనివల్ల వీలుంటుంది.

దీనిని వహనీయ సారణి (*portable-easel*) అంటారు. ఇంకొక రకపు సారణి కావలసిన చోటికి తీసుకొని పోటానికి అనువుగా ఉంటుంది. దీనికి ముందు రెండు నిలువు కమ్మీలు, వెనక మడతబందుతో బిగించిన ఇంకొక కమ్మీ ఉంటాయి. ముందు భాగంలోని రెండు కమ్మలకూ, కొయ్యమేకులు దూర్చటానికి అనువుగా రంధ్రాలుంటాయి. ఈ రంధ్రాలలో కొయ్యమేకులు బిగించి, వాటిపై ఫలకాన్ని వాల్చి చిత్రించవచ్చు. దీనిని మడచి తీసుకొనిపోవచ్చును

easel painting : సారణిక చిత్రణ.

సారణిపై ఉంచి సాగించే, సర్జనాత్మకమైన తైల, జలవర్ణ చిత్రం. భిత్తి చిత్రాలు, అలంకరణ చిత్రాలు, గ్రంథచిత్రాలు, వాణిజ్య చిత్రాలకన్న ఇది వేరైనది.

ebauche : తైలోపాధి.

తైలవర్ణాలతో చిత్రించేటప్పుడు చేసే ప్రాథమిక చిత్రణ. ముందుగా తైలవర్ణాలతో గీసే రూపరేఖ (*sketch*) కూడా ఇటువంటిదే.

ebony : కుదారం.

మృదువైన రవపుదిరిక కలిగి నలుపుగా, సాంద్రంగా ఉండే వివిధ రీతుల కఠిన దారు

వులలో ప్రతియొకటీ, ఈ పేరు వ్యవహృతం. ఈ రకపు కొయ్యకు మన్నిక చాలా ఎక్కువ; కాని దాని అతిదృఢత, శిల్పక్రియకు కొంతవరకు కష్టదాయకంగా ఉంటుంది. ఇటువంటి వాటిలో, ఆఫ్రికా దేశపు గేబూన్ కుదారం, ఇండియా శ్రీలంకలలో లభించే కుదారం ఎంతో ప్రశస్తమైనవి. ఇవి వాటి ముదురు నలుపున పేరొందాయి. తక్కిన రకాలలో నలుపుదనం తక్కువ; తక్కిన రంగుల చారలు అక్కడక్కడ ఉంటాయి; అయినా కొన్ని అలంకరణ ప్రక్రియలలో వాటికి కూడా కొంత వాడుక ఉంది.

echoppe : *బద్ద సూది.*

చివరన అండరేఖాకారంగా ఉండే మొనగల సూది. సూచీచిత్రణలో రేఖలను కొంచెం మందంగా చేయటానికి ఇది ఉపకరిస్తుంది మొదట సూది మొనతో గీసిన గీతపై, దీంతో మళ్ళీ గీస్తే, గీత కొంచెం వెడల్పుగాను, నునుపుగానూ తయారవుతుంది రేఖలో కొంత భాగం ఎక్కువ మందమెక్కి, తక్కింది కొనదేలునట్లు చేయటానికూడా ఇది ఉపకరిస్తుంది

eclecticism : *సంవరణ వాదం.*

వేర్వేరు కళాకారుల చిత్రాలనుంచి, వేర్వేరు తీరుల సంప్రదాయాలనుంచి స్వీకరించిన పద్ధతులను కలిపి చిత్రించటం. సిద్ధాంతరీత్యా చాలామంది కళాకారుల విభిన్న శైలీ సంప్రదాయాలనుంచి, మంచిని స్వీకరించి, కళాకారుడు తన చిత్రాన్ని, వాటి నన్నింటిని మించేట్లు తయారు చేయటానికి ఈ వాదం ఉపకరిస్తుంది. ఇటువంటి ప్రయత్నాలు అన్ని కళాయుగాలలోను జరిగాయి. ఇట్లా రచింపబడ్డ చిత్రాలలో కొన్ని మంచివి ఉన్నా, చాలావరకు వ్యర్థప్రయత్నాలే. ఎట్రుస్కన్, హెలెనీయ, రోమన్, బైజాంటైన్, రోమనస్క్, రీతి సంప్రదాయాల కళారూపాలలో కూడా ఈ వాదపు బలిమి కానవస్తుంది

ecorche : *నిశ్చర్మకము*

చర్మం ఒలిచిన మానవ, జంతు శరీరాల ఆలేఖనం, లేదా మూర్తిశిల్పం, కళా శిక్షణంలో అవయవ నిర్మాణాన్ని తెలుసుకోవటానికి ఇది ఉపయోగిస్తుంది

ectype : *ప్రతిరచన.*

ఒక చిత్రంనుంచి తయారుచేసిన నకలు

edition : *సంప్రదానం; ప్రచురణ.*

editor : *సంప్రదాత ; సంపాదకుడు.*

effect : *ఘటన; నిష్పన్నం; పరిణామం, అనువృత్తం.*

efflorescence : *లవణపాండువు.*

దీపపు మసితో చేసే నలుపురంగు, దంతం నుంచి తయారయ్యే తెల్లని బూజు ఇది ఉప్పువల్ల కలుగుతుంది.

egg and dart : *అండ శిలీముఖం.*

అండాకారమూ, దానిని ఆనుకొని బాణపు ములికీ రూపమును వరసగా అమర్చిన అధికోల్బణరీతి అలంకరణం. గ్రీకు వాస్తు శిల్పాలలో తరచుగా ఇది కన్పిస్తుంది.

egg and oil tempera . *గుడ్డు. నూనె కలలు; అండతైల కలలం.*

egg tempera : *అండ నిర్యాసిక; అండ కలలం*

కోడిగుడ్డుసొనను బంధకంగా ఉపయోగించిన కలల (టెంపెరా) వర్ణం.

egg, use in painting : *గ్రుడ్డు (అండం), చిత్రణలోని ఉపయోగం*

గ్రుడ్డుసొన, లేదా అండనిర్యాసం (*egg-yolk*), సాంప్రదాయికంగా కలల వర్ణ మాధ్యమంగా వాడుకలో ఉన్నది నీటిలో వర్ణ ద్రవ్యాలతో సహా, అండనిర్యాసాన్ని కలిపి, ఎండా, గాలీ దానికి తగిలేట్లు చేసినప్పుడు అది గట్టిగా, చర్మరీతిలో పొరదేలి అతుక్కొని ఉంటుంది. ఈ లక్షణం దీనిలో ఉండడంవల్లనే, శతాబ్దాల తరబడిగా, పూత రంగు పొరలన్నిటా చాలా మన్నిక కలదిగా పేరొందింది. అండకలల వర్ణంలో గ్రుడ్డుసొనను మాత్రమే వాడి గ్రుడ్డు తెలుపును పారవేస్తారు, కాని అండతైల కలల (*egg-and oil tempera*) చిత్రణలో మొత్తం గ్రుడ్డు అంతటినీ వాడతారు

egg yolk *అండనిర్యాసం; గ్రుడ్డు సొన*

(చూ : *egg, use in painting*)

Eyptian blue . *ఈజిప్టు నీలిమ*

అనేకమైన కాపర్ సిలికేట్ల మిశ్రమం అయిన ఒక వర్ణద్రవ్యం ప్రాచీన ఈజిప్టులో ఇది మొదట వాడుకలో ఉండింది ఆ ప్రాచీ దేశంలో కుడ్య చిత్రణలలో నీలిమలను, హరితాలను రూపొందించటానికి ఈ వర్ణ ద్రవ్యాన్ని ఉపవర్ణంగా వాడటం జరిగింది ఆ కాలపు తక్కిన నాగరిక దేశాలకుకూడా, ఈజిప్ట్ నుంచే ఇది ఎగుమతి అవుతుండేది. తరవాత ఈ ప్రక్రియా రహస్యాన్ని ఈజిప్టు వాసుల నుంచి గ్రహించి ఇటలీవారు పాంపీ నీలిమ అనే పేరుతో దీన్ని తయారుచేయటం ప్రారంభించారు ప్రస్తుతం రాసాయనిక సంయోజనం ద్వారా ఈ వర్ణద్రవ్యాన్ని పోలినవి తయారవుతూ ఉండటంవల్ల, ఈజిప్టు నీలిమ వాడుక చాలావరకు అంతరించింది

Egyptian brown . *ఈజిప్ట్ కపిళం*

(చూ : *mummy*)

Egyptian art . *ఈజిప్టు కళ.*

పురాతనకాలంలో క్రీ పూ. 3000 నుంచి క్రీ.పూ 332లో అలెగ్జాండరు దండయాత్ర వరకు) ఈజిప్టులో వర్ధిల్లిన కళ. శ్మశానాలలో స్మారక విగ్రహాలతో, స్మృత్యలంకరణలతో, మొదట ఈ కళ ఆరంభమైంది ఫారోలని వ్యవహృతులయ్యే ఆ దేశపు రాజుల సమాధులపైనా, తర్వాత ఇతర సమాధులపైనా మొదట ఈ విధమైన అలంకరణ ఉండేది. (ఈ సమాధులనే పిరమిడ్లు అంటారు) ప్రతి సమాధిలోనూ మృతిచెందిన వ్యక్తియొక్క శిల్ప మూర్తి, చిత్రం, అతను జీవితకాలంలో ఉపయోగించిన సామగ్రి ఉండేవి ఆచిత్రాలను వివిధ వాడుకలకైన నీటిరంగులతో రూపొందించారు వీటిలో నిత్యజీవితాలన్నీ మరణానికన్నీ సంబంధించిన దృశ్యాలు ప్రాధాన్యం వహించేవి వేలకొద్ది సంవత్సరాలుగా తరతరాలని వాతావరణంలో ఉన్నా, పవిత్రతతో కుడిచినా, ఇవి చెరిగిపోక ఆ ఈజిప్టు దేశపు ప్రాచీన చిత్రకారులు ఈ చిత్రాలకై వాడిన వర్ణద్రవ్యాలు మనకు తెలిసేవే అయినా, వియే పద్ధతులను ఎట్లా వాడియుండిరో

తెలుసుకోవటం ఇప్పటికీ సాధ్యం కాలేదు పాలను, మొక్కల రసాన్ని, జిగురును వాళ్ళు బంధకాలుగా వాడినట్లు అర్థమయినా, వాటిని ఏ రీతిగా వాడిందీ తెలియరావటంలేదు. సమాధులపై మలచిన ఉల్బణ శిల్పాలపై కూడా, రంగులను ఆ కాలాన చిత్రించేవారు.

ఈజిప్టుదేశపు ప్రాచీన శిల్పంలో అత్యధిక ప్రశస్తి నార్జించినవి అక్కడి పృథుల మూర్తిశిల్పాలు. సహజత కల్పించటానికై వాటిపై కూడా రంగులు వేసేవారు ఆ కళాకారులు బంగారంతోను దంతంతోను వస్తువులు తయారుచేయటంలోను, మెరుగుపెట్టిన మట్టిపాత్రలను తయరుచేయటంలోను సిద్ధహస్తులు.

Egyptian paste : *ఈజిప్టు పిష్టిక.*

ప్రాచీన ఈజిప్టులో తయారై స్వయం ద్యుతికమైన ఒకవిధపు మార్దవ సామగ్రి. ముదిరాగి ఖనిజపు పొడి, సోడాభస్మం లేదా సోడియం లవణాలూ, కొన్ని విధాలైన మృత్తికలూ ఇందులో బహుశః చేరి ఉంటాయి. ఈపిష్టికతో పరుపురు బిళ్లలను, కొన్ని మూర్తులను ఈజిప్టువాసులు, మొదటి రాజసంశపు కాలం (క్రీ పూ 3200-2980) నాటికే రచింపనేర్చారని తెలుస్తున్నది.

Egyptian taste : *ఈజిప్తీయ కళాభిరుచి.*

19వ శతాబ్దంలో, పశ్చిమ యూరపులో ప్రాచీన ఈజిప్టులోని కళారీతులను అభిమానించి, అనుకరించి ప్రోత్సాహాన్ని రేకెత్తించే ఒక ఉద్యమం సాగినది. కొందరు తమ భవనములలో కొన్ని గదులను, ప్రాచీన ఈజిప్టువాసుల రీతిలోనే అలంకరించటం, భూషణాలలో కూడా ఆ ప్రాచీన రీతులను అనుకరించటం కొంతకాలం సాగింది.

Eight, the : *అష్టకం.*

20 శతాబ్ది ప్రారంభంలో, ఒక సంఘంగా ఏర్పడ్డ, ఎనిమిది మంది అమెరికన్ ఆఖ్యాయికా చిత్రకారుల సాంకేతిక నామం ఈ సంఘాన్ని హేళన పూర్వకంగా భస్మపాత్ర సంప్రదాయం (*Ashcan school*) అని కూడా వ్యవహరించేవారు. సామాన్యమైన నగర దృశ్యాలను, నిత్యజీవనాన్ని వీరు చిత్రించి, కాల్పనిక భావాలకు స్థానమివ్వక పోవటం వల్లనే యీ హేళన పూర్వకమైన పేరు వచ్చింది వీరికి. వీరి చిత్రాలు, ఛాందసులైన కళాకారులకు అనుదాత్తంగా కనపడ్డాయి.

elaborately : *సువరిష్కృత రీతిలో.*

elaborate palette : *విపుల వర్ణ ఫలకం.*

elasticity : *స్థితిస్థాపక శక్తి.*

electrolysis : *విద్యుద్విశ్లేషణ.*

electronic circuit : *వైద్యుతిక వివర్తనం.*

electroplating : *విద్యుత్ రోపణ; విద్యుద్రంజనం; విద్యుల్లేపనం.*

ఒక ఉపరితలానికి, లేదా ఒక వస్తువుకు లోహపు పై పొరను వేయటానికి పనికి వచ్చే ఒక విద్యుద్రాసాయనిక ప్రక్రియ. ఈ ప్రక్రియలో, ఒక లవణద్రావణంలో కుదురుకొనజేసిన ఒక విద్యుత్ప్రవాహం, లోహాన్ని వేరుపరచి, దాన్ని ఇంకొక లోహంపైనో లేదా అదివరకే యాంత్రికంగా ఒక లోహం

వల్లనో లేదా గ్రాఫైట్‌తోనో పూతవడి యున్న లోహేతరంపైనో నిక్షిప్తం చేయటం జరుగుతుందని సంక్షిప్తంగా చెప్పవచ్చు. లోహశిల్పంలో సాధారణంగా తగ్గులోహాలతో-అంటే ఇత్తడి, రాగి మొదలైన వానితో-నిర్మితమైన శిల్పాలపై బంగారునో, వెండినో పూయటానికి ఈ ప్రక్రియను వాడుతున్నారు. 19వ శతాబ్దిలో ఈ ప్రక్రియను కనుక్కొన్నారు మొదట గ్రాఫైట్‌నో, ఇంకో వేరొక అల్పలోహాన్నో లక్క, కొయ్య శిల్పాలకు యాంత్రికంగా పూసి దానిపై బంగారు, వెండి పూతలను ఈ ప్రక్రియతో పూయటం జరుగుతున్నది.

electrum : *తెల్లబంగారము (వెండి, బంగారం కలిసిన మిశ్రలోహం)*

elementarism : *ప్రాథమికతా వాదం*

నవ్య కల్పనవాదం (*Neo-plasticism*) లో వచ్చిన ఒక విధపు మార్పు వల్ల ఈవాదం రూపొందింది. వాన్ డోస్‌బర్గ్, దీన్ని 1920లలో ప్రారంభించాడు నవ్య కల్పన వాదంలోని సమకోణతను అంటిపెట్టుకొని కూడా, అందులోని క్షితిజ-లంబరేఖల సంబంధాన్ని అంతగా పాటించని రీతిలో దీన్ని ఆతడు రూపొందించాడు.

elements of architecture : *వాస్త్వాంగాలు*

elephant's ear : *గజ కర్ణిక.*

తూర్పు మధ్యధరా సముద్రంలో లభించే మెత్తటి, వెడల్పయిన స్పాంజి మృణ్మయ పాత్రలు నునుపు చేయటానికి దీన్ని వాడతారు.

Eleusinian marble : *యలూసినీయ చంద్రశిల.*

గ్రీసు దేశంలో అట్టికా ప్రాంతంలో లభించే ఒక విధమైన రమణీయ చంద్రశిల. ఇది నలుపు రంగుల్లో ఉంటుంది. భవనాల పట్టబంధం (*frieze*) లోను, ఆంతరలంకరణలోను, ఇది చక్కగా పనికి వస్తుందని ప్రాచీన గ్రీకులు భావించేవారు.

elevation : *ఉన్నతిరేఖ.*

వాస్తు శిల్పపు ఆలేఖనాలలో ఒక నిర్మాణపు రూపాన్ని ఒక వైపునుంచి చూపటం. దీన్ని ఒక ప్రమాణనియతి (*scale*) ని అనుసరించి, ఒక మీటరుకు ఇన్ని మిల్లీమీటర్లు అనే పద్దతిలో చూపుతారు దీనిలో దృష్టి ప్రక్రమగతిని చూపక రెండాయతనాలనే చూపుతారు.

ellipse guide : *అండకలేఖిని; అండవృత్తదర్శిని.*

అండాకారాన్ని లిఖించటానికి అనువుగా ఒక ఫలకంపై అండాకారపు రంధ్రాలను చేసి ఉంచిన ఒక పరికరం. దీన్ని వాడి అండాకృతులను, వక్రరేఖలను కావలసిన ప్రమాణాలలో నిర్దిష్టంగా గీయవచ్చు. కొన్ని ఫలకాలపై అన్ని ప్రమాణాలు 45° వక్రతలోను, కొన్నింటిలో 15° నుంచి 60° వరకు వక్రతలో మార్పులుగల ప్రమాణాలలోను అండాకారాలు ఉంటాయి.

Elsner green : *ఎల్స్నరు హరితం.*

బ్రెమెన్ నీలిమతో పీతరంజకాన్ని మేళవిస్తే లభించే ఒక సంగ్రథిత (*composite*) వర్ణద్రవ్యం

emblems and emblem literature : *లాంఛనాలు; లాంఛన సారస్వతం*

చిత్రాల వల్ల మానసిక భావాలను వెల్లడిస్తూ ప్రాచీన ఈజిప్టు వాసులు రూపొందించిన చిత్ర లిపికి ఒక విధమైన అనుకరణమే తరవాత మధ్యయుగాలు మొదలుగా 18వ శతాబ్ది వరకు లాంఛనాలు వెలయించి, వాటి వివరణకై గ్రంథాలు రూపొందించటంలో తానవస్తున్నది. ఇటువంటి లాంఛనాల రూపికరణలో పౌరాణిక, ధార్మిక సారస్వతం ఎంతో తోడ్పడింది ప్రాచ్య, పాశ్చాత్య ప్రాంతాలలో అన్నింటా ఇటువంటి సారస్వతం విరివిగా ఉంది

embossing : *ఉత్సేద ప్రక్రియ*

ఒక తలంపై ఉబ్బెత్తుగా రూపాలను సృష్టించే ప్రక్రియ. ఒకే రూపాన్ని హెచ్చు, తగ్గులలో తెలిపే, రెండు అచ్చుల మధ్య చర్మం, లోహం, కాగితం, వస్త్రం మొదలైన వాటిని ఉంచి, యంత్రంలో నొక్కటం వల్ల ఈ ఉత్సేదరూపం తయారవుతుంది. ఈ రెండు ముద్రలలో ఉబ్బెత్తుగా ఉండే దానిని అడుగుభాగంలో, లోతుగా ఉండే దానిని పై భాగంలో ఉంచాలి నాణెములపై ఉబ్బెత్తు ముద్రణ ఇంకో విధంగా ఉంటుంది

embrittlement : పెళుసుదనం; *ఛిదురత; పెట్లిపోవటం.*

కాలక్రమంగా చిత్రంలోని వర్ణాలలోనూ, కాటికలలోనూ కోమలత్వం అంతరించటం వర్ణాలన్నిటిలోను, తైలవర్ణాలును, పాలిమర్ వర్ణాలును, చిత్రాలంబనాలలో కాటికలో నారకలిసినవీ త్వరగా పెళుసుదనం పొందవు.

embu : *ఛరుమావు*

(చూ *sinking in*)

emerald green : *గరుడపచ్చ రంగు; గారుత్మత వర్ణం, మరకత హరితం.*

ఇది ఆకుపచ్చ వర్ణాలలో చాలా తేజోవంతం, 19 వ శతాబ్దంలో ఇది ఎక్కువ వాడుకలో ఉండేది, కాని ప్రస్తుతం దీని వాడుక తగ్గింది ఇది విషపూరితం ఇతర వర్ణద్రవ్యాలతో కలిసినప్పుడు రాసాయనిక ప్రక్రియకు లోనవుతుంది ఇట్లా కలవడం వల్ల కొన్నిచోట్ల మృదువుగాను, మరికొన్ని చోట్ల గోధుమ రంగుగాను, ఇంకా కొన్నిచోట్ల పేలవంగాను తయారవుతుంది. 1816 లో దీనిని యఫ్. డబ్ల్యు, రస్, విల్ హెల్మ్ సాట్లర్ అనేవారు తొలిసారిగా వ్యాపార సరళిలో తయారుచేశారు. క్రిమినాశకంగా వాడే గరుడపచ్చ రంగును పారిస్ హరితం (*paris green*) అంటారు. గరుడపచ్చ రంగు యొక్క రాసాయనిక నామం కాపర్ అసెటో ఆర్సెనైట్.

emeraude green : *యమెరాడ్ హరితం.*

విరిద (విరిడియన్) మనే వర్ణద్రవ్యాన్నే సంవర్ణశుద్ధి ఏమియులేకుండా, ఔచిత్య రహితంగా, అపార్థజనకంగా, ఈ పర్యాయ పదంతో వ్యవహరిస్తున్నారు.

empathy : *తాదాత్మ్యం.*

చూపరి, భావోద్రేకంతో ఒక కళాసృష్టిలో లీనం కావటం.

Empire style : *సామ్రాజ్య శైలి.*

ఫ్రెంచి విప్లవం తరవాత పారిస్ నగరంలో రూపొంది, కాలక్రమాన యూరపులోని

పలు ప్రాంతాలలో ఆదరణను పొందిన ఒక కళాశైలి. గృహోపకరణ సామగ్రికి, గృహాంతరలంకరణకు ఈ శైలి వినియుక్తం పెర్సియెర్, ఫియొరే-ఫ్రాంకాయిస్-లియొనార్డ్ ఫాంటెయినీ అనే ఇద్దరు వాస్తువిదులు ఈ శైలికి తొలితటి రూపాన్ని కలిగించారు

emulsification : *ఉద్ద్రవీకరణ; దుగ్ధకరణ,*

emulsion : *దుగ్ధకం*

యక్షధూప సంబంధమో లేదా తైల సంబంధమో అయిన ద్రవ్యంతో విడదీయరాని విధంగా మేళనం చేయబడే పలుచని ద్రవ పదార్థం నీటితో నూనె కలియదనడం నిజమే అయినా, అండశ్వేతం (ఆల్బ్యుమెన్) వంటి దుగ్ధక కారకాన్ని ఆ మిశ్రమంలో కలిపినప్పుడు, నూనెతో నీరు చక్కగా కలిసిపోతుంది.

emulsion ground : *దుగ్ధక ఉపాధి.*

అవిసెనూనె, వైటింగు, తుత్తునాగభస్మం, సర్వీసు వంటి బంధకాలలో ఒకదానిని కలిపి పూతపూసి తయారుచేసిన ఉపాధి ఈ పూత కొంతకాలం మెత్తగా ఉన్నా, కాలం గడిచిన కొద్దీ పెళుసుగా తయారవుతుంది: తేమను సులభంగా పీల్చుకొంటుంది.

enamel : *యనామెల్; అఖానిక.*

1 మృణ్మయ, లోహపాత్రలపై అలంకరణకు ఉపయోగించే మెరుగు. బట్టీలో కాల్చడంవల్ల పాత్రలపై దృఢంగా పట్టుకొని, ఇది తళతళలాడుతుంది. ఇట్లా అలంకృతమైన పాత్రలనుకూడ యనామెల్ అనే అంటారు. ఇది కాంత్యభేద్యంగా ఉండడం వల్లనూ, లోహపాత్రలపై ఉపయోగింపటానికి తగినట్లుండటం వల్లనూ, తక్కిన పింగాణి మెరుగుకన్నా ఇది మెరుగైంది నగలపై కూడా అలంకృతికి మిక్కిలి నేర్పుతో దీన్ని వాడతారు. దీన్నే లోహఫలకాలపై, ఎక్కువ ప్రదేశంపై పూసినప్పుడు దాన్ని పింగాణి యనామెల్ (*porcelain enamel*) అంటారు మేలైన యనామెల్‌ను 1500° వరకు కాలుస్తారు

2. నునుపుగా, మెరుగుతో ఉండి, ఆరిన తరవాత గట్టిగా ఉండే పూత ద్రవ్యం. యనామెల్ పూసినట్లే దీనిపూత ఉండటంవల్ల దీనికి ఈ పేరు వచ్చింది. దీనిలో ఒక రకపుది గాలికి ఆరి గట్టిపడుతుంది ఇంకొక రకాన్ని 260° నుంచి 450° వరకు బట్టీలో కాల్చాలి.

2 గాజుఫలకపై జరిపే చిత్రలేఖనాలకు, మెరుగుగా వాడబడే స్వల్ప పారదర్శకమైన పదార్థం ఇది గాజుపొడిని లోహభస్మాలతో రంజితం చేయడంవల్ల తయారవుతుంది 16వ శతాబ్దంలో మొదట ఈపద్ధతి వాడుకలోకి వచ్చింది. అందువల్ల వేర్వేరు అద్దకపు ముక్కలతో చిత్రం రచించే పద్ధతిలో పెద్ద మార్పు వచ్చి, ఒకే అద్దంపై వేర్వేరు రంగులను చూపటం సాధ్యమైంది.

enameling : *మణికాచీకరణ.*

enamel paper : *యనామెల్ కాగితం; అఖానికా పత్రం*

మెరుగుపూత పెట్టిన నున్నని కాగితం

enamel white . *యనామెల్ తెలుపు; అఖానికా శ్వేతం*

encaustic or encaustic painting : దాహచిత్రణ, ఘర్మచిత్రణ.

తేనెమైనంతో కలిపిన రంగులతో చిత్రించడం ఇది చాలా చాలా పురాతన పద్ధతి. ప్రాచీన గ్రీసుదేశంలో బహుళ ప్రచారంలో ఉండేది. తేనెమైనంలో రంగులనూ, కొంచెం జిగురు పదార్థాలనూ కలవగా ఇందులోని వర్ణపదార్థాలు తయారయ్యేవి రంగు చాకులతోను కుంచెలతోను వేడిగా ఉన్న రంగులను చిత్రాన్ని రచించటానికి వాడేవారు అన్ని రంగులను, కావలసిన రీతిలో, వేసిన తరవాత, చిత్రాన్ని చదరంగా ఉన్న ప్రదేశంలో బల్లపరుపుగా పెట్టి, కొంచెం ఎత్తు నుంచి వేడి తగిలేట్లు చేసేవారు ఈ వేడి సమానంగా అన్ని చోట్లకూ తగిలి, రంగులు కొద్దిగా కరగి సమానంగా వ్యాపించేవి ఎక్కువ వేడి తగిలి, రంగులు ఒకదానిలో ఇంకొకటి కలవకుండా జాగ్రత్త పడేవారు. మైనపు పొర చల్లబడేసరికి, రంగులలోని జిగురు రంగులను గట్టిపరచేవి ఈ వర్ణాలు మిక్కిలి మన్నిక కలవై, మెత్తని గుడ్డతో తుడిస్తే మెరుగువచ్చి, అందంగా కన్పిస్తాయి

రంగులను వేసేటప్పుడు, వేడిచేసే సాధనాన్ని చిత్రానికి దగ్గరగా ఉంచితే, రంగులు వెంటనే గట్టిపడక, చిత్రంపై అటూ ఇటూ తేలికగా కదపటానికీ, ఒక రంగుతో ఇంకొక రంగును కలపటానికీ అనువుగా ఉంటాయి. అట్లా చేయకపోతే రంగపూత సరిగా కలియదు.

ఇప్పుడు, ఈ రంగులను ఉంచి చిత్రించే వర్ణ ఫలకాలు, అందుకు సంబంధించిన వేడి చేసే సాధనాలతో సహా లభిస్తాయి. ఒక రేకు పెట్టెలో కొన్ని బల్బులను వెలిగించి, దానిపై వర్ణఫలకాన్ని ఉంచిగానీ, విద్యుత్ సహాయంతో పనిచేసే కుంపటికి కొంచెం ఎత్తుగా స్టాండుపై వర్ణ ఫలకం ఉంచిగాని పని చేయవచ్చు. 200° ఫా దీనికి అనువైన ఉష్ణోగ్రత.

పూర్వకాలంలో గ్రీకు కళాకారులు రాగి, లేదా వెండి ఫలకాలను యెర్రటి నిప్పులున్న డబ్బాపై పెట్టేవారు. చిత్రంపై ఉన్న రంగులపై వేడి చేయటానికి ఒకరకమైన కుంపటిని వాడేవారు. ఇత్తడి చాకులతో రంగును పులిమేవారు. వారు వాడిన మైనం శుద్ధం చేసిన తెల్లటి తేనెమైనమని తెలియవస్తున్నది.

ఈ విధానం చాలా శ్రమకరమైంది కావటం వల్ల రోమనుల కాలంలో దీన్ని వదిలేయడం జరిగింది. దీని స్థానాన్ని క్రమంగా నీటి రంగులును కొద్దిగా తైలవర్ణాలును పునరుజ్జీవన కాలం వరకూ ఆక్రమించి ఉండేవి 17 వ శతాబ్దివరకు, ముద్దగా వాడదగిన తైలవర్ణాలు అవతరించలేదు ఇవి అవతరించిన తరవాత చిత్రవిధానం బాగా మారిపోయింది. కాని దాహచిత్రణ పద్ధతిని, కొంతవరకు, 20 వ శతాబ్దిలో పునరుద్ధరించటం జరిగింది. దీనిని పోలిన పాలిమర్ వర్ణాలు వచ్చినా, కొందరు కళాకారులు ఈ పద్ధతినే శ్రేష్ఠతరంగా భావిస్తారు.

engaged : ఆరూఢం

ఏదైనా ఒక నిర్మాణంపై ఆధారపడి ఉన్న శిల్పం ఇటువంటి శిల్పాలలో చేతులకూ, నడుముకూను మధ్య ఎడముండదు.

engaged column. నిబద్ధ స్తంభం.

English art : *ఆంగ్లేయ కళ.*

ఆంగ్లజాతి మూలాంశంలో భాగ స్వామ్యం వహించిన కెల్టిక్, రోమన్, తదితర జాతుల కళారీతులన్నీ, ఈ ఆంగ్లేయ కళను యథారీతి తోడ్పడ్డాయని చెప్పవచ్చు ఆంగ్ల దేశంలో నార్మనుల రాకతో వాస్తుకు కొంత పరిణతిని సాధించింది 13 నుంచి 15వ శతాబ్ది వరకు, గోతిక కళకు ఆ దేశంలో, ఫ్రాన్సు ద్వారా, స్థానం లభించింది 16, 17 వ శతాబ్దాల్లో వాస్తువులో జర్మనీ, ఫ్లాండర్సుల ప్రభావం కొంత రాణించింది ఇనిగో జోన్స్ (1573-1652) ఇటాలియన్ వాస్తుకు ఇంగ్లండులో ఆదరణ కలిగించాడు సర్ జోషువా రెయినాల్డ్స్, థామస్ గెయిన్స్ బరోల కాలం నుంచి ఆంగ్ల చిత్రకళ ఒక విశిష్టతను ఆర్జించుకొని ముందుకు పయనించగలిగింది 20 వ శతాబ్దిలో నవ్యవాస్తుకూ, ఆధునిక చిత్రకళా, శిల్పాలకూ ఆంగ్ల కళాకారులు ఎంతెంతో దోహదం చేశారు

English green : *ఆంగ్ల హరితం.*

మరకత హరితానికి పర్యాయ నామం.

English pink . *ఆంగ్ల పాటలి.*

డచ్చిపాటలికి పర్యాయనామం.

English re : *ఆంగ్ల శోణిమ.*

నేడు ఈ క్షత్ శోణిమ (లైట్ రెడ్) అని వ్యవహృతమయ్యే పదానికి, అమెరికాలో మొదట్లో 1942 వరకు వాడుకలో ఉన్న పదం ఆ తరువాత దానిని తొలగించి, వర్ణ ప్రమాణ సంస్థ నిర్ణయానుసారం, 'లైట్ రెడ్' అనే పేరు వాడుకలోకి వచ్చింది.

English vermilion : *ఆంగ్ల సిందూరిక.*

ఇంగ్లాండులో తయారయ్యే ఒక విధమైన సిందూర వర్ణం

English white : *సీమతెలుపు; ఆంగ్ల శ్వేతం*

వైటింగు అనే ఖనిజద్రవ్యానికి ఇంకో పేరు.

engobe : *సికతా సరకం.*

కులాల సామగ్రిపైన అలంకరణ చిత్రాల రచనకు పనికివచ్చే ఒక విధమైన సరకం. దీనిలో రంగుమార్గాలతో పాటుగా, మృత్తిక, ఇసుక, ఒకవిధమైన కాకిరాయి చేరి ఉంటాయి

engraved : *అధిరేఖిత; రేఖాశిల్పిత.*

engraving : *రేఖాశిల్పం; అధిరేఖనం; సంరేఖనం.*

లోహఫలకాలపైనా, కొయ్య పలకలపైనా రూపాలను గోటితో గీసినట్లు చెక్కటం. అలంకరణలుగా ఉపయోగించటానికిగానీ, ముద్రణకుగానీ ఈవిధంగా చేస్తారు అట్లా ముద్రితమైన చిత్రానికి కూడా ఈ పేరును వాడతారు బంగారు, వెండి ఆభరణాలు తయారుచేయటంలో కూడా ఈ ప్రక్రియ పనికివస్తుంది.

19 వ శతాబ్దివరకు, ముద్రణకు ఉపయోగించే అన్ని విధాల ప్లాకులు తయారుచేసే పద్ధతిని ఎన్‌గ్రేవింగ్ అనే పేరుతోనే పిలిచేవారు ప్రస్తుతం రేఖలను గోటితో గీసినట్లు నిర్వహించే పద్ధతికి మాత్రమే వాడుతున్నారు ఈ పద్ధతిలో తయారుచేసి తీసిన తొలి ముద్రిత చిత్రానికి కూడా ఇదే పేరు ఇటు

వంటి ఫలకంలో గీతలు ఎంత లోతుగా ఉంటాయో, ముద్రణలో అవి అంత నల్లగా వస్తాయి వీటిని తయారుచేసేటప్పుడు తరచుగా చిత్రప్రతులు ముద్రించి, చూసుకొని కావలసిన మార్పులు చేస్తూ ఉంటారు

enlarging : *విపులీకరణ*

చిత్రాన్ని, తొలుతటి ప్రమాణం కన్నా, పెద్దదిగా చేయడం చిత్రాన్ని చతురస్రంగా భాగించి, గళ్ళు గీచి, ఈ విపులీకరణ నిపుణతతో చేయవచ్చు లేదా రూప విస్తరిని (ఫొంటోగ్రాఫ్)ని, చలత్ప్రక్షేపకి (*slide-projeetor*) ని వాడి వాని సాయంతో కూడా చేయవచ్చు.

enlargement : *వర్ధమానం; వైపుల్యం*

entablature : *ప్రస్తరం.*

ప్రామాణిక వాస్తువులో స్తంభపు మకుటంపై అమరి ఉండే భాగం.

entrelac : *అంతర్వ్యావర్తనం*

ఒకదానితో ఇంకొకటి పెనవేసుకొన్నట్లుగా చిత్రించిన రేఖలు, ఎంబ్రేళులు నవ్య కళ (*art noveau*)లో తరచు ఇవి కనపడతాయి

environment art . *పరిసర కళ.*

సమ్మేళనప్రక్రియ (*assemblage*)కు సన్నిహితమైన ఒకానొక కళారూపం ఇటువంటి రూపంలో వివిధాంగాలు చాల పెద్దవియై ఒక చోట చేర్చబడియుండటంవల్ల ప్రేక్షకుడు దాన్ని చూడటంతోపాటు, దానిలో ఒక భాగం కూడా అవుతాడు. ఇటువంటి రచనలలో ఉపయోగపడే వస్తువులు ప్రకృతిలో సహజంగా లభించేవిగా, చేతితో మలచేవిగా ఉంటాయి 1952 లో న్యూయార్కులోని ఒక యువ కళాకారుల సంఘం, 1955 లో జపానులోని 'గుటాయ్' సంఘం, ఈ కళకు నూతన చైతన్యాన్ని తీసుకొని వచ్చాయి. ఈ మధ్యలో, ఇది ప్రాచుర్యం చెంది, ఎన్నో విధాల అభివృద్ధి చెందింది 'ఫలసిద్ధి' (*happening*) అనే కళాచర్య కూడా ఇందులోని భాగమే ఈ కళారచనలో పేరొందిన వారు: వాల్టెర్ గాడ్నెక్, అల్లాన్ కాప్రో, జేమ్స్డైన్, క్లేస్ ఓల్డెన్బర్గ్, సాల్వడార్ డాలీ

equestrian figure : *అశ్వారోహకమూర్తి.*

epigone or epigon . *అనుకర్త.*

1. ఒక గొప్ప కళాకారుణ్ణి అనుకరించి చిత్రించే కళాకారుడు. వీళ్ళ ఇటువంటి రచనలకు విలువ తక్కువ.

2. ఒక గొప్ప సంప్రదాయాన్ని అనుకరించే తక్కువ రకపు సంప్రదాయంలో రచనలు చేసే వ్యక్తి.

epigraphy : *లిపివిద్య.*

మట్టి పెళ్ళలపైనా, రాతిపైన, లోహ ఫలకాలపైన చెక్కిన పూర్వకాలపు వ్రాతల పరిజ్ఞానం. ఈ పరిజ్ఞానంపైనే పురాతత్వజ్ఞుల చరిత్ర జ్ఞానం ఆధారపడి ఉన్నది.

equilibrium : *సమతూకం; సమతోలత్వం; తుల్యత.*

ఒకానొక కళారచనలో వివిధాంగాలను, అంటే రూపవర్ణాదులను కుదిరికగా అమర్చటం ఇటువంటి సమతూకంలేని రచన, ఒక భాగంలో ఎక్కువ లావణ్యం కలిగి, ఇంకొక

భాగంలో వేఱువంగా ఉంచి, కనుల కింపుగా ఉండదు అందువల్ల ఒక ఏకారూపంలో అన్ని భాగాలూ చక్కటి కుదరిక గలిగి, కన్నుల కింపుగా ఉండేట్లు రచించటం ముఖ్యం.

esquisse : *రూపిక.*

శిల్పానికి, చిత్రానికిగాను ముందుగా తయారుచేసుకొనే తొలి రూపరేఖ ఇటువంటిది సంవిధాన పరిపుష్టతకు, వివిధాంగాల ప్రమాణ నిర్ణయానికీ ఉపకరిస్తుంది చిత్రాలలో రంగులనూ, దృష్టి ప్రక్రమ గతినీ ముందుగా నిర్ణయించుకోవటానికి కూడా ఇది తోడ్పడుతుంది శిల్పంలో దీనిని సాధారణంగా చిన్నదిగా, మైనంతోనూ, మట్టితోనో తయారుచేస్తారు.

essential oil or essence : *సార తైలం, ఆమోదకం, ఆమోద తైలం.*

సువాసన కలిగిన ఒక ద్రవ్యవిశేషం ఆకులు, తీగెలు, పువ్వులు మొదలైన వనస్పతి ద్రవ్య విశేషాలనుంచిగానీ, కొన్ని జంతుజ ద్రవ్య విశేషాలనుంచిగానీ, అభిషవించియో, వేరు విధంగానో తీసే ద్రవమిది. దీనికి సారతైలం అని వ్యవహృతి ఉన్నా, ఆవిసెనూనె, పెట్రోలియమ్ నూనెలలాగా ఇది వాస్తవిక తైలం కాదు ఈ సార తైలపు కోవకుచెందిన లవంగతైలం మొదలైనవానిని తైలవర్ణాల తయారీలో వాడుకచేస్తున్నారు. ఈ కోవకు చెందిన మరికొన్ని తైలాలు నీటి రంగులు మొదలైనవాటిలో సుగంధకారులుగా వాడుకలో ఉన్నాయి.

ester : *యస్తరం.*

ester gum : *యస్తరుగోందు.*

ఒక విధమైన యక్షధూపం సాధారణ యక్షధూపాన్ని గట్టిపరచి, విసర్జీకరించి సాయనిక, యాంత్రిక ప్రక్రియలవల్ల అందులోని ఆమ్లాన్ని తటస్థీకరిస్తే, ఇది రూపొందుతున్నది ఇట్లా దీని గుణ విశేషాలను మెరుగుపరచటంవల్ల, మేలిరకపు పారిశ్రామికోత్పన్నాలలో వాడటానికి అనువైనదిగా ఇది పేరు పొందింది. కాని కళాకారుల పూత రంగులలోగాని, వార్నిషులలోగాని వాడటానికి ఇది తగినది కాదు.

etched : *సూచీ లిఖితం; దంశితం.*

etching : *సూచీ చిత్రణ; దంశన ప్రక్రియ*

ఒక పరితలాన్ని ఒక క్షయకారివల్ల పాక్షికంగా దంశనం చేయించి, ఒక రేఖాకృతిని రూపొందించే ప్రక్రియ ఆ రేఖాకృతి, ఒక గాజుఫలకంపై అలంకృతిగా వాసించవచ్చు, ఒక లోహఫలకంపై అంతఃపాతి ముద్రణకు, లేదా ఉల్బణ ముద్రణకు అనువైన ముద్రాతలాన్ని రూపొందించవచ్చు. పైవాటిలో రెండవ పనికై అది వ్యవహరించవస్తుంలో, నాగదంశన ముద్రణలోను, కాంత్యధిరేఖనం (రేఖలోను, అర్ధస్థాయిలోను)లోను, కాంతిచిత్రణలోను, లోహఫలకాల ముద్రతలాలను తయారుచేయడంలోను వినియుక్తమవుతున్నది. ఇది రాసాయనిక ప్రక్రియ. ఒకవిధపు అంతఃపాతి ప్రక్రియే అని దీనిని భావించవచ్చు. ఈ సూచీ చిత్రణ గ్రాఫిక్ కళా సాంకేతికములన్నిటా అత్యంత ప్రముఖమనీ, సాంప్రదాయికంగా సంభావితం, ఇటువంటి ప్రక్రియకోసం నిర్దిష్టరీతిలో తయారయ్యే ఒక గట్టి ఉక్కుసూదిని వాడతారు. సూదిని వాడటానికి ముందుగా, లోహఫలక

ముసకు (సాధారణంగా రాగిఫలకానికి) బాగా మిసిమి కల్పించి, ఆమ్ల నిరోధకపు పలచని పైపూతను పట్టించి, దాన్ని నలుపుగా చేస్తారు. అట్లా నల్లపరచటానికికోసం ఒక్కొక్కప్పుడు పొగ పట్టించటం కూడా ఉంది. యథార్థానికి ఈ ప్రక్రియలో అధిలేఖనంగా వర్ణించేది క్షయకరి. దంశనసూచిచేత గీయబడే రేఖలు, పూత దిగువ ఉండే భాగాలను మాత్రమే వెలికి తెస్తాయి. ఇట్లా సూచిని వాడేటప్పుడు పూతకింద ఉండే లోహంలో లోతుగా ఆ సూచి దిగక, దాని ఉపరితలాన్ని మాత్రమే తాకాలి. ఇట్లా ఫలకంపై రేఖాకృతిని రచించిన తరవాత, ఫలకపు అంచులను వెనక భాగాన తారు-వార్నిషు నిరోధకంతో పరిరక్షించి, ఆ తర్వాత ఫలకాన్ని క్షయకరి ఉండే తొట్టిలో ముంచి దంశింపజేస్తారు. ఒక నిర్ణీత వ్యవధి వరకు ఉంచి, ఆ ఫలకాన్ని బయటకుతీసి ఆర్పి, పరిశీలిస్తారు. ముద్రణంలో స్పష్టత ఎక్కువగా ఉండవలసిన అవసరం లేని రేఖలపై అప్పుడు నిలుపుదల వార్నిషును పట్టిస్తారు (ముద్రాతలం మీద రేఖ ఎంత లోతుగా పడితే, ముద్రణలో రేఖ అంత విస్పష్టంగా కనపడుతుందని ఇక్కడ గమనించాలి.) అప్పుడిక ఫలకాన్ని మళ్ళీ క్షయకరిలో ముంచి ఒక నిర్ణీత వ్యవధి వరకు ఉంచుతారు. అప్పుడు క్షయకరివల్ల రేఖలు కొంత ఎక్కువగా దంశితములవుతాయి. ఈ కార్యక్రమాన్నే- నిలుపుదల వార్నిషును దంశన పూర్తి అయినచోట పట్టించి, ఎక్కువ దంశనం కావలసినదానికై ఫలకాన్ని క్షయకరిలో ముంచటం అనే దానినే- మాటిమాటికీ నిర్వర్తించి, ఆయాచోట్ల కావలసిన లోతులను రేఖలు పొందజేయటం జరుగుతుంది చివరకు రేఖలు అనుకొన్నట్లు ఏర్పడ్డాయని సూచీ చిత్రకుడికి సంతృప్తి కలిగినప్పుడు, ఫలకాన్ని బాగా కడిగి, మిసిమి కల్గించి, స్పాంజితో దానిపై సిరా పట్టించి, తుడవటం జరుగుతుంది. (చూ *wiping*)

యోధుల కవచాలపై ఆమ్లాల సాయంతో రేఖా కృతులు నిర్మించే మధ్య యుగపు పద్ధతి నుంచి, క్రమవశాన లోహ ఫలకాలపై సూచీచిత్రణను సాగించటం రూపు గొన్నది. ఇట్లా కవచాలపై సూచీ చిత్రణను సాగించే ఒక పనివాడు, డేనియల్ హాప్ఫెర్ (1493-1536) అనే అతడు, మొట్టమొదట ఒక ఇనుప ఫలకంమీద సూచీచిత్రణ సాగించి, అందుపై సిరా పూసి. రుజువుప్ర తీయగలిగాడని తెలుస్తున్నది. అయితే అది ఇప్పుడు లభ్యం కావటం లేదు. ఇప్పటికి లభ్యమైన వాటిలో కాలరీత్యా, మొట్టమొదటిది స్విట్జర్లండువాసి అయిన ఉర్స్‌గ్రాఫ్ అనే వ్యక్తి రచించింది దానిపై 1513న అది రచితమయినట్లుంది. నెదర్లాండ్స్, ఇటలీలలో ఈ ప్రక్రియకై మొదటి నుంచీకూడా రాగి ఫలకాలే వాడినా, తక్కిన దేశాలలో 17వ శతాబ్ది వరకు ఇనుప ఫలకాలను వాడటం జరిగింది. అయితే ఇనుప ఫలకాలపై చక్కటి పనితనపు ఆకృతులను సాధించటం కష్టతరమైనందువల్ల, కాలక్రమాన ఆ దేశాలలోనూ ఇందుకై రాగినే వాడుకలోకి తేవడం జరిగింది. ఇనుప ఫలకాలను ఈ ప్రక్రియలో వాడటంవల్లనే, ఆల్బర్ట్ డ్యూరరు తగిన ఫలితాలు సాధించలేకపోయాడు. రెంబ్రాంట్, వాన్ డైక్, గోయా మొదలైన ప్రముఖ కళాకారులు ఈ ప్రక్రియను ఉపయోగించి, తమ చిత్రాల రుజువులను తయారు చేశారు

19వ శతాబ్దిలో జేమ్స్ మెక్‌నీల్ విస్లర్, జోసెఫ్ పెన్నెల్ మొదలైనవారు, సూచీ చిత్రణవల్ల ఎన్నో నవ్యఘటనలను సాధించ గలిగారు 20వ శతాబ్దిలో ఆప్రక్రియతో పని చేసిన చిత్రకారులలో పికాసో, రేనాల్ట్, చాగల్‌లు ప్రముఖులు.

etching ground : *దంశన భూమిక; సూచీభూమిక.*

సూచీచిత్రణ (*etching*), జలచ్ఛవి చిత్రణ (*aquatint*) లలో, లోహ ఫలకాలపై రసాయనిక క్రియ జరగకుండా ఉండటానికి పూసేపూత. ఈభూమికపై సూదివంటి సాధనంతో గీయడంవల్ల, గీత పడినచోట పూత తొలగిపోతుంది అట్లా తొలగిపోవటంవల్ల క్షయకరియొక్క రాసాయనిక క్రియ, గీత వద్ద ప్రాంతాలలోనే సాధ్యమవుతుంది సరియైన పూతపూసి, ఫలకాన్ని క్షయకరిలో-ఉంచినప్పుడు పూత తొలగిపోదు. పూత తగిన చిక్కదనంతో ఉండి, మెత్తగా, ఎక్కువ జిగురు పదార్థం కలిగి ఉండాలి. అటువంటి పూత, చేతులతో తాకగానే తొలగిపోకూడదు. దీనిలో తేనెమైనం, యక్షధూపం వేర్వేరు ప్రమాణాలలో కలపవచ్చు. ఏ పరిస్థితిలోనైనా, తేనెమైనం, యక్షధూపానికి రెట్టింపు ప్రమాణానికి కొంచెం తగ్గి ఉండాలి. దీన్ని స్వయంగా తయారు చేసుకోవచ్చు; లేదా బజారులో కొనవచ్చు. ఫలకాన్ని వేడి చేసి దానిపై ఈ పూతను రుద్దవచ్చు. ఈ పూత పారదర్శకం; కాబట్టి పూతపూసిన తరవాత దీపపుమసి దానిపై పడేటట్లుచేస్తే, గీతలు స్పష్టంగా కనిపిస్తాయి.

etching needle : *దంశన సూచి.*

etching press : *సూచీ ముద్రణయంత్రం; సూచీముద్రణి.*

కాగితంపై ఉబ్బెత్తుగా ముద్రణలు చేయటానికి ఉపయోగించే చేతి యంత్రం. ఈ యంత్రంలో పైన ఒక పెద్ద బరు, దిగువన,పై దానిలో సగం ప్రమాణం గల ఒక రోలరు ఉంటాయి. వీటి మధ్య ఒక లోహ ఫలకం ఉంటుంది. ఈ ఫలకాన్ని కదలించటానికి పళ్లుగల చక్రాలుంటాయి. ముద్రించవలసిన ఫలకంపై ముద్రణ సిరాపూసి, తుడిచివేసిన తరవాత, దానిపై కాగితం ఉంచి, ఈ ఫలకాన్ని రెండు రోలర్ల మధ్య ఒత్తిడితో నడపటంవల్ల చిత్రం అచ్చవుతుంది. లోహ ఫలకంపై ఛాయాంతరాలను సృష్టించటానికి కూడ ఈ యంత్రాన్ని వాడవచ్చు.

అట్లా సిరాపూసిన ఫలకాన్ని, చెమ్మగిలిన కాగితాల చత్వారాలతోపాటుగా ఒక సూచీ ముద్రణ యంత్రం ద్వారా ముద్రించటం, లేదా లాగటం జరిపి రుజువులు తీయడం జరుగుతుంది. ఫలకంలోని ఆకృతికి, రుజువులోని ఆకృతి వ్యత్యస్తరూపంలో ఉంటుంది. సూచీచిత్రకులల్లో చాలామంది ఒక్కొక్క ఫలకం నుంచి ఒక నియమిత సంఖ్యలో మాత్రమే రుజువులను-దాదాపుగా 20 నుంచి 50 వరకు-తీస్తారు. కళాఖండ సంగ్రాహకులు సర్వసాధారణంగా వరుసక్రమంలో వెనక వాటికన్న మొదట తీసినవాటికే ఎక్కువ విలువనిస్తారు రుజువులనుతీయటంలో క్రమంగా ఫలకం అరుగుదలను పొందుతుంది. కాబట్టి మొదటతీసిన వాటిలో స్ఫుటత బాగా ఉంటుంది. అంతఃపాతి రుజువులు అత్యధిక సంఖ్యలో కావలసివచ్చే సందర్భంలో-అంటే

పుస్తకాలలో లక్షణచిత్రాల వంటి వాటి విషయంలో ఫలకానికి ఉక్కుముసుగు కల్పిస్తాను. ఇందువల్ల ఆ ఫలకం ముద్రణకు అనుకూలించే కాలవ్యవధి ఎక్కువవుతుంది సూచీ చిత్రణ ప్రక్రియకు లభించే సాధనాలను, అవలంబించే విధానాలలోను, ఆ ప్రక్రియలోని ప్రతిఘట్టంలోను-చాల విస్తృతమైన మార్పులు కనపడుతున్నాయి కొన్ని సందర్భాలలో రాగి ఫలకానికి బదులుగా-దానికన్న చాల చౌక ధరకు లభించే తుత్తునాగ ఫలకం వాడుతున్నారు అయితే రాగిలో ఉన్నంతగా గ్రహణశీలత తుత్తునాగంలో లేదు. ఈ విధంగా సూచీ చిత్రణలో అనేకవిధాలైన రీతులునూ, అందుకు తగినట్లు ఆయా సాధన సంపత్తులునూ బాగా రూపొందుతున్నందు వల్లనూ, సూచీ ప్రక్రియ (*Drypoint*), జలచ్ఛవి మొదలైన వాటితో జతపరచి, చాలా ఫలదాయకమైన రీతిలో దీనిని ఉపయోగించే వసతి ఉండటంవల్లనూ, సూచీచిత్రణ వల్ల వలుతీయల ఘటనలను సాధించటానికి అవకాశాలు బాగాఉన్నాయి. అంతే గాదు, స్వీయ కళా విభావనకు చక్కగా అనువైన సౌకర్యాన్ని ప్రతి కళాకారుడికీ ఇది కల్పించగలుగుతున్నది.

ethyl alcohol : *యతిల్ మద్యసారం.*

పారిశ్రామిక రంగంలో విరివిగా వాడుక ఆర్జించిన, ఒక బాష్పశీల ద్రావణం కాని కళాకారులకు ఇది అంతగా పనికి రావటం లేదు

ethyl silicate : *యతిల్ సైకతీయము.*

ద్రవరూపంలో ఉండే ఒక విధమైన సైకతీయము. అక్లిన్న చిత్రణలో వాహకంగా ఇది వాడుకలో ఉంది గ్రసనశీలమైన ఉపరితలంపై యతిల్ సైకతీయ వర్ణాలతో సాగించిన అక్లిన్న చిత్రణ, సవ్యస్కంతో సైతం మన్నికలో పోటీపడి, నిలవగలిగి, రంగుల ఉజ్జ్వలతలో సద్యస్కాన్ని తలదన్నేట్లుగా ఉంటుంది.

Etruscan art : *ఎట్రుస్కన్ కళ.*

మధ్య ఇటలీలో పశ్చిమభాగంలో ఉన్న టస్కనీ రాష్ట్ర ప్రాంతంలో, పురాతన కాలంలో వర్ధిల్లిన కళ. ఆ కాలంలో ఈ ప్రాంతాన్ని ఎట్రూరియా అని పిలిచేవారు. క్రీ.పూ. 6వ శతాబ్దిలో రోమునగరం సైతం వారి అధీనంలో ఉండేది కాని క్రీ పూ 3వ శతాబ్ది అంతానికి వారు రోమనులకు లొంగిపోయారు వారు మధ్య ప్రాచ్యంనుంచిగాని, ఆసియా మైనరునుంచిగాని ఆ ప్రాంతానికి తరలిపోయి ఉండవచ్చు క్రీ.పూ. 7వ శతాబ్దినాటికి వారు ఎట్రూరియాలో స్థిరపడ్డారు. వారి కళ క్రీ.పూ 700-600 మధ్య ఉచ్ఛస్థితిని చేరుకొన్నది వారి కళపై మైసీనియన్, హెలెనీయ, ఈజిప్షన్ కళల ప్రభావం ఉంది ఎట్రుస్కన్ కళ, రోమనుల కళపై ప్రభావం నెరిపింది

ఎట్రుస్కనుల పురాతన రాజధాని అయిన టార్క్వినీ దగ్గర వారి శ్మశానవాటికలలో రాతి సమాధులపై ఉన్న చిత్రాలలో వారి దైనందిన జీవితపు దృశ్యాలు అత్యంత రమ్యంగా కనపడతాయి ఈ చిత్రాలను వారు తెల్లసున్న భూమికపై భిత్తిచిత్ర పద్ధతిలోను, కలల పద్ధతిలోను రచించారు మట్టితో కాల్చిచేసిన శిల్పాలను జీవప్రమాణాలలోను, అంతకు మించిన ప్రమాణాలలోనూ రూపొందించారు. ఈజిప్టులోని కళలలోవలె మృతుల

రూపచిత్రాలు ఇక్కడ స్పష్టంగా ఉన్నట్లుగా కాక, జీవవైతన్యాన్ని ఒలికిస్తున్నాయి క్రీ పూ 6వ శతాబ్దిలోని వీరి కళామూర్తులలో, హెలెనీయ శిల్పాలలో లాగా చిరునవ్వునుకూడా చూడవచ్చు. మట్టి పాత్రలను, రంగులతో నిర్మించిన కూజాలను, దంతపు సామానులను, బంగారు వస్తువులను, కంచు విగ్రహాలనును వారు తయారు చేశారు

క్రీ.పూ. 3వ శతాబ్దిలో కంచులో శీర్ష శిల్పాలను వారు చక్కగా తయారు చేశారు రోమనుల గ్రంథాల వల్ల ఎట్రుస్కనులు చక్కటి వాస్తుశాస్త్రజ్ఞులు, నగర నిర్మాణ నిపుణులు అని తెలుస్తున్నది. కాని ఆ నిర్మాణాలు ఏవీ ప్రస్తుతం కానరావు.

etude : *అనుశీలనం.*

study అనే ఆంగ్ల పదానికి ఫ్రెంచి పర్యాయనామం

euchrome : యూక్రోం

తప్త తృణమణికి పర్యాయనామం, ఇది ఈ కాలంలో వాడుకనుంచి అంతరించింది.

evangeliar or gospel book : సువార్తా గ్రంథం

క్రైస్తవ మత గ్రంథాలలోని నాలుగు సువార్తలనూ, సంకలనం చేసి మధ్య యుగాలలో రూపొందించిన ఒక గ్రంథం. దీన్ని అందంగా తయారుచేసి, చిత్రాలను చిత్రించేవారు. వీటిలో 8వ శతాబ్దికి చెందిన 'కెల్స్' గ్రంథం సుప్రశస్తం

even-sided : *సమవర్ణిక.*

రెండు వైపులా ఒకేతీరుగా అమరిక ఉపరితలం కలిగియుండే సంలేఖన పత్రం, లేదా సంలేఖనా సూచిక ఇటువంటి దానిపై ఒక ఆలేఖనాన్ని గాని, చిత్రాన్నిగాని, అచ్చు పనినిగాని రెండు వైపులా రచించే వీలుంది

excellent : *ఉత్కృష్టం*

exhibition *ప్రదర్శనం.*

exhudation . *నిర్యాణం.*

expansion : *వ్యాకోచనం.*

exploded view *వివీర్ణరీతి.*

వాణిజ్య చిత్రాలలోనూ, యంత్రాలేఖనాలలోనూ భాగాలను విడివిడిగా ఆలిఖించి చూపటం వీటిలో ప్రతి ఒక్కటీ, సరిఅయిన పద్ధతిలోనే ఉంచి, దగ్గరకు చేర్చినప్పుడు పూర్ణరూపం తయారయినట్లుంటుంది.

expressionism : *విభావనావాదం; భావప్రకటన వాదం; ఎక్స్‌ప్రెషనిజం.*

సంప్రదాయబద్ధమైన సహజత, ప్రమాణాలు వంటి నియమాలు పాటించకుండా, కళాకారుడి భావోద్రేకానికి మాత్రమే ప్రాధాన్యమిచ్చే వాదం. ఈ పరిస్థితులలో రూపరేఖా వికృతులు చిత్రంలో కలగ భావనావాదంలో వచ్చు. (*impre ssionism*) అను కళాకారులు సహజతనే కొత్త రామణీయకంతో రూపొందించేవారు వన్యవాదులు (*fauvists*) న్నూ, వాంగోయున్నూ ఇటువంటిభావాల కన్నా, భావోద్రేకానికే అధిక ప్రాధాన్యమిచ్చి, విభావనావాదానికి మార్గదర్శకులైనారు. జర్మనీలో ఈ వాదం, శక్తివంతమైన ఉద్యమంగా, ఇరవయ్యో శతాబ్దపు తొలిపాదంలో రూపొంది, బ్రూక్, బౌరీటర్ వంటి కళా

కావలవ్వారానూ, కొన్ని కళాకారుల సంఘాల ద్వారానూ ప్రాచుర్యానికి వచ్చింది.

ఇతర ఆధునిక కళావాదాల లాగానే, విభావనా వాదం కూడా ఆఫ్రికేయ శిల్పాలవల్ల ప్రభావితమైనది అపభావనావాదం, వస్తువాదం, ఆగామివాదం, అధివాస్తవికతావాదం వంటి పేర్లన్నీ, ఈ వాదాలనూ అనుసరించిన కళాకారులుగానీ, వాటి ప్రవర్తకులుగానీ ఉపయోగించినవే; ఇవి స్పష్టంగా కొన్ని సంఘాలకూ ఉద్యమాలకూ చెందినవి కాని విభావనా వాదం కళాజగత్తులో ఒక మనోధర్మ పరిణామం. ఇది నార్డిక్ (ఉత్తర యూరోపీయ) కళలలో ఒక ప్రధానాంగంగా సామాజిక, మత సంక్షోభాల వేళల్లో అక్కడక్కడ తలయెత్తే స్వభావం కలది. భావ ప్రకటన అనేది కళలో చాల పురాతన ఉద్దేశమే అయినా, విభావనా వాదమనే దానిని తొలిసారిగా, జర్మనీ దేశపు సౌందర్య తత్వజ్ఞుడు హెర్ వార్త్ వాల్డెన్, 1910-21 మధ్య సంభవించిన మార్పులనుబట్టి గుర్తించాడు.

విభావనావాదానికి సంబంధించి రెండు విరుద్ధ భావనలున్నాయి మొదటిది కల్పనాత్మకమైన రూపనిర్మాణమూ, దాని స్వతంత్రత; రెండోది మానసిక శక్తి, దాని ప్రభావం ఇది కొంతవరకు సంప్రదాయవాద, కాల్పనిక వాదాల మధ్యఉండే వైరుధ్యం వంటిది. విభావనావాదాన్ని ఆధునిక కాల్పనిక వాదమని కూడా మనం భావించవచ్చు. ఇది పురాతన కాల్పనిక వాదంలాగాకాక, దుఃఖాన్నే అధికంగా చిత్రిస్తుంది. తొలి విభావనావాదులలో ఎడ్వర్డ్ ముంచ్ (1863-1944), మాక్స్ బెక్‌మాన్ (1884-1950), జేమ్స్ ఎన్‌సార్ (1860-1949), ఓస్కార్ కొకొస్కా (1886-) ఎమిల్ నోల్డ్ (1867-1956) జార్జి రువో (1871-1958) గణనీయులు

expressionist *విభావుకుడు*

extender : *వ్యాపకం; విస్తారకం*

ఒక వస్తువు, లేదా ద్రవ్యం యొక్క పరిమాణాన్ని పెంపటానికి ఉపయోగించే పదార్థం ఇటువంటి పదార్థం వర్ణంయొక్క గుణాన్ని తగ్గించి, పరిమాణాన్ని మాత్రమే హెచ్చించినప్పుడు దానిని పూరకం (*filler*) అంటారు. వ్యాపకం అనేది వర్ణాన్ని కావలసిన పరిమితిలో వేయటానికి ఉపకరిస్తుంది. ముద్రణకు వాడే సిరాలలో ఉపయోగించే వ్యాపకం, ఆ సిరాను ముద్రణకు ఎక్కువ అనువుగా తయారుచేసి, వాటి పారదర్శకతను పెంచుతుంది కౌశేయ ముద్రణలో వాడే పారదర్శకపు ఉపాధిని కూడా 'వ్యాపకం' అనే అంటారు

extension *పొడిగింపు, ఆయామం.*

extra gilders . *అంతరంజకం.*

extra-large : *అతిమాత్రపు*

ex-voto : *మొక్కుబడి, అర్పణ.*

మొక్కుబడి తీర్చుకోటానికి దేవాలయంలో సమర్పించే వస్తువు, మతసంబంధమైన చిత్రం, ఇతర కళాత్మక వస్తువు. ఈ విధంగా సమర్పించడం క్రైస్తవమత సంప్రదాయం భారతదేశంలోకూడా ఇటువంటి సంప్రదాయం ఉంది.

F

for fec ' ఫేసిట్ (fecit) అనే పదానికి హ్రస్వ రూపం.

(చూ *fecit*)

fabric : *పొందిక.*

పింగాణి పనిలో కుశలత, వాడిన వస్తువుల గుణాలు, సాంకేతిక పద్ధతి, శైలి, వీటి అన్నింటిని పరిగణనలోనికి తీసుకొనటాన్ని వ్యక్తీకరించే సమాహార పదం.

facade : *ముఖయామం.*

facet cubism : *ఆంశిక స్థూలతావాదం.*

(చూ: *Cubism*)

fading ; *వర్ణక్షయం.*

fading of colours : *వర్ణమ్లానత ; రంగు మాపు.*

రాసాయనికంగా అస్థిరములైన వర్ణ ద్రవ్యాలూ, రంగులూ క్రమేణా కాంతి కోల్పోవటం.

faience : *మాయపింగాణి.*

పారదర్శకంగాని మెరుగు గల పింగాణి వట్టి సామగ్రి.

faint lines : *దుర్బలరేఖలు.*

false : *అలీకం.*

fake, fakery : *కుహన, కుహనత.*

(చూ: *falsification, forgery*)

false body : *అలీక సంఘాతం.*

(చూ: *body*)

falsification : *ఛద్మకరణం.*

కళారంగంలో, ఒక కళాఖండపు కర్తృత్వాన్ని అన్యథాకరించటానికై, చేసే యత్నానికి ఇది ఒక సామాన్య పదం. కూటకరణం (*forgery*) కూడా ఇటువంటిదే అయినా, కొంత విభేదం ఈ రెంటి మధ్యా ఉంది. ఒకరు చేసిన చిత్రానికి నకలు తయారు చేసి అసలు చిత్రంగా చూపటాన్ని 'ఛద్మకరణం' అంటారు. ఒకరు చేసిన చిత్రాన్ని వేరొకరు తమదిగా చూపటాన్ని కూటకరణం అంటారు. (చూ: *forgery*)

fan brush : *వ్యజనతూలిక ; వీవనకుంచె.*

రోమాలు పలచగా పేర్చి, విసనకర్రలాగా తయారుచేసిన కుంచె. ఇది ఎర్రసేబిలు, లేదా పందివెంట్రుకలతో, తయారవుతుంది. ఛాయలు రంగులు ఫలకంపై, ఒకదానితో ఇంకొకటి మృదువుగా కలపటానికి ఈ కుంచె బాగా పనికి వస్తుంది

fanciful : *ప్రకాల్పనిక.*

fancy picture : *ప్రకల్పిత చిత్రం.*

18వ శతాబ్ది అంతంలో వాడుకలోకి వచ్చిన ఒక పారిభాషిక పద విశేషం. అచ్చంగా మూర్తి చిత్రంగాగాక, అచ్చంగా సామాన్య జీవన చిత్రంగాగాక మధ్యస్థ రీతిలో ఉండేది. గ్రామాలలో పుట్టి పెరిగిన రైతులు, క్రొత్తగా ఒక నగరానికి వచ్చి, చిత్రాగారంలో ప్రవేశించినప్పుడు వాళ్ళు వ్యవహరించే తీరును సంభావించి రచించే చిత్రాన్ని ఇందుకు ఉదాహరణంగా భావించవచ్చు.

fast colours : *మన్నిక రంగులు.*

గుడ్డలపై అద్దకానికి ఉపయోగించే, వెలిసి పోని రంగులు. గుడ్డ మన్నికగా ఉన్నంత కాలం రంగులుకూడా కాంతిని కోల్పోకుండ ఇందులో నిలిచి ఉంటాయి. కళాకారులు వాడే వర్ణాలలో, చిత్రాలను చాల కాలం ఎండలో ఉంచినప్పుడు రంగులు వెలవెల పోకుండా ఉన్నప్పుడే వాటిని మన్నిక రంగులు అంటారు. వీటిలోనే వెలుగు మన్నిక (*light fast*,) ఎండమన్నిక (*sunfast*) అని రెండు రకాలు ఉన్నవి.

fat : *జిగి.*

చక్కగా మలచటానికి వీలయ్యే మట్టికి, పింగాణి పరిశ్రమలో, ఉపయుక్తమయ్యే విశేషణం. జిగి గల బిళ్లమట్టి, బూడిదమట్టి వంటి వాటిని జిగితక్కువ మృత్తికలతో కలిపి, వాని జిగిని మెరుగుపరచవచ్చు.

fat over lean : *తక్కువ పై ఎక్కువ.*

తక్కువ చమురు కలిపి వర్ణాన్ని పూసిన భూమికపై ఎక్కువ చమురు కలిపిన వర్ణాన్ని వాడటం. తైలవర్ణాలను ఉపయోగించటంలో ఇది సరియైన పద్ధతి. ఎక్కువ చమురు కల భూమికపై తక్కువ చమురు కలిపిన వర్ణాన్ని (ఎక్కువపై తక్కువ) వాడిన, చిత్రంలో కాలక్రమాన పగుళ్లు వచ్చే అవకాశం ఎక్కువ.

fatty acid : *వసామ్లం.*

faultless : *అవిచ్ఛిద్రం; నిర్దుష్టం.*

fauves,les : *వన్యవాది వర్గం.*

20 వ శతాబ్దం ప్రథమ దశాబ్దంలో ప్రభవించి, విప్లవాత్మక భావాలు కల్గిన కళాకారుల సంఘం పరిభావనవాదులు (*post-impressionists*) అయిన వాంగో, గాగిన్, సిజానేల ప్రభావం ఈ వన్యవాదపు ప్రారంభ రచనలపై ఉన్నప్పటికీ, అనుభావనవాదుల సిద్ధాంతాలను మాత్రం వాళ్ళు కాదన్నారు. వాళ్ళు, రూపాలను, రంగులను ప్రయోగించిన విశృంఖల పద్ధతిని బట్టి మొదటిసారిగా ఒక కళా విమర్శకుడు, వారికి వన్యవాదులు అని పేరుపెట్టాడు. వారి చిత్రాలు ప్రకృతి సహజంగా గాక, మిరుమిట్లు గొలుపుతూ గాంభీర్యంతో ఉండేవి. ఈ రీతిగా అంతర్గత భావాలను చిత్రించవచ్చని వారు భావించారు. సిజానికి వారికొక సంఘం లేకపోయినా, వారి వ్యక్తిగత సాన్నిహిత్యం, తేజోయుతాలైన వర్ణరచనలను బట్టి వారికి ఆ గుర్తింపు కలిగింది. హెన్రీ మాటిస్సే, యాండ్రే డెరైన్, మారిస్ డి వ్లామింక్, ఆల్బర్ట్ మార్కే, రావుల్ డూఫే, జార్జిరౌవా ఈ వర్గంలో సుప్రసిద్ధులు.

fauvism : *వన్యవాదం.*

fawn brown : *అవబభ్రువర్ణం.*

మృదు కపిళం (వెల్వెట్ బ్రౌన్) కు పర్యాయ నామం.

fecit : *రచితం.*

'అతడు రూపొందించాడు' అని దీని అర్థం. శిల్పాలపైనా,చిత్రాలపైనా కళాకారుడి సంతకంపై ఈ పదం ఉండేది. దీనినే సంక్షిప్తంగా *fec* లేదా *f* అనికూడా వ్రాసేవారు.

federal style : *సమాఖ్యాశైలి.*

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో, నవ్య ప్రామాణికతా వాదపు ఒక ప్రత్యేక

శైలికి పరి్ంచే నామవిశేషం. క్రీ శ. 1780 నుంచి 1820 వరకు ఇది వ్యాప్తిలో ఉండినది.

feldspar : *కేదారశిల*

felt tip pens and markers : *నారమైన కలాలు; మడతమైన కలాలు; తంతు లేఖినులు.*

నైలాన్‌తో గాని, నారతో గాని తయారు చేసిన మొనగల కలాలు. రేఖలను కావలసినట్లు సన్నంగా గాని, మందంగా గాని గీయటానికి పనికివస్తాయి వీటినే ఊట కుంచెలు (*fountain brushes*) అని కూడా అంటారు. ఇవి చాలా రంగులలో తయారవుతాయి. కాని ఈ రంగులకు వెలిసిపోయే గుణం ఉంది కర్బనపు సిరా వాడటానికి తయారుచేసినవి కూడా వీటిలో ఉన్నాయి.

fence : వేష్టనం.

సిరా స్రావ సుషిరకం(*waste mold*)గానీ, భాగ సుషిరకం గానీ తయారు చేయటంలో, ఖండాలను విడివిడిగా ఉంచటానికి ఉపయోగించే రేకుముక్క.

ferric chloride . *అయనిక నీరేయం.*

సూచీ చిత్రణ (ఎచ్చింగు)లో క్షయకరిగా, వాడే ఒక ఇనుప లవణం ఒక్కొక్కప్పుడు దీన్ని, వేరొక క్షయకరితో కలిపి వాడటం కూడా ఉంది.

festoon : *ప్రాలంబిక.*

వక్రగతులలో అందంగా తయారు చేసిన రూపం దీనికే ఆంగ్లంలో స్వాగ్ (*swag*) అనే పేరు కూడా ఉంది.

fettle : *నివర్తించు.*

మూర్తవంలోను, శిల్పంలోను సామగ్రిని అంటిఉండే అనావశ్యక సామగ్రిని తొలగించి వేసే పద్ధతి. దీనికోసం ఒక విధమైన చాకును ఉపయోగిస్తారు.

fiber glass : *తంతుక కాచం.*

సన్నటి దారాలుగా తీసిన ఒకవిధమైన గాజు ఇది కాలిస్తే తగలబడదు; తేలికగా ఉన్నప్పటికీ, వస్తుతః ఎక్కువ గట్టితనాన్ని కలిగిఉంటుంది శిల్పంలో, పాలిమర్, పాలియస్టరు యక్షధూపాలకు దృఢతను కల్గించటానికి వాటితో ఈ తంతుక కాచాన్ని కలుపుతారు

fibers : *పీచులు; నారలు; తంతుకాలు.*

figure : *అభికృతి.*

1. చిత్రలేఖనంలోనూ, శిల్పంలోనూ రూపొందించే మానవాకారం.

2 అలంకరణలో మళ్ళీ మళ్ళీ వచ్చేట్లు చిత్రించే రూపం.

figurine : *లఘుమూర్తి.*

పది అంగుళాల ప్రమాణానికి మించని శిల్పం

filbert brush : *బాదాం కుంచె.*

పంది వెంట్రుకలతో తయారుచేసే ఒక విధమైన కుంచె. ఇది బల్లగా, బాదంకాయ ఆకృతిలో ఉంటుంది.

filigree : *జలీనగిషీ.*

లోహపు రేకుపైగానీ, విడిగా గాని, సన్నటి తీగతో అలంకరణ చేసే పని. ఈ తీగను

బంగారు, వెండి, తదితర లోహాలలో దేనితో నైనా తయారుచేస్తారు ఈ తీగను జడలాగా అల్లిగాని, మెలికలు చుట్టిగాని, పేనిగాని, అనేకాకృతులలో తయారుచేసి, పూసలు మొదలైనవి గుచ్చి అతికిస్తారు, ఇది చాలా పురాతన కాలం నుంచి అమలులో ఉన్న ప్రక్రియ.

filler : పూరకం.

రసాయన చర్య చెందని ద్రవ్యం. దీన్ని రంగులో కలుపుతారు.

(చూ - *extender*)

filler rod : పూరక శలాక.

ద్రవీభవన బిందువు అత్యున్నత స్థాయిలో ఉండే లోహాలను అనుసంధించటానికై వాడబడే ఒక కడ్డీ. కాంస్యం, ఇత్తడి, లేదా ఏదైనా ఇంకొక మిశ్రలోహంతో దీన్ని తయారుచేస్తారు. అసితలీన్ వర్తికపైనుంచి ఆ శలాకను కొంత కరిగించి తరవాత అనుసంధాన క్రియకు వాడతారు.

fillet : శిల్పపట్టం.

లతాద్యలంకరణలను రూపొందించే ఓప్పుడు. ఆ అలంకరణలను వేరేవేరేగా తెలియచేయటానికి ఉపయోగించే రూప ప్రక్రియ.

film : పటలం.

వర్ణ చిత్రరచనలో రంగుపూత.

film applicator : పటల వర్తిని.

film-former : పటలకారి.

1. ఒక పూతరంగులోగాని, వార్నిషులోగాని, వేరే ఇంకేదైనా పూత పదార్థంలోగాని ద్రవరూపపు సంఘటకం (*ingredient*) గాఉండి, దాన్ని ఒకఉపరితలానికి పట్టించగానే, ఆ తలాన్ని అంటిపెట్టుకొని ఉండే పటలాన్ని ఒకదానిని రూపొందించే స్వభావం గల పదార్థం.

2. ఒక వాహకం లేక మాధ్యమంలోని బాష్పశీలక విరళక ద్రవ్యంకాని అనుత్పత ద్రవ్యం

film integrity : పటల సమగ్రత.

చిత్రంపై పూసిన రంగు, లేదా వార్నిషు పూతలో తేడాలు, వెలితి, రంధ్రాలు లేకపోవటం.

film-stencil method : పటల తైజస విధానం.

కౌశేయ ముద్రణ విధానాలలో ఒకటి. దీనికై రంగు గల లాక్షాద్రవం పూసిన కాగితాన్ని ఉపయోగిస్తారు. పూత పూసిన వైపున, కావలసిన ఆకారాన్ని గీసి, అచ్చు కత్తితో కోస్తారు ఇట్లా కోసేటప్పుడు అడుగునఉండే కాగితం తెగకూడదు. అట్లాకోసిన భాగాన్ని మాత్రం తీసివేసి, మిగిలినభాగాన్ని కాగితంతో సహా, పట్టుతెర (కౌశేయపు) అడుగు భాగంలో అంటుజిగురుతో అతుకుతారు పైనున్న కాగితాన్ని అప్పుడిక, నేర్పుగా తీసివేయాలి. ఇట్లా తయారుచేసిన కాశేయంపై రంగులను రుద్దిముద్రించవచ్చు. నూ ఫిలిం, ప్రోఫిలిం అనే వ్యాపారనామాలతో లాక్షాద్రవం పూసిన కాగితాలు చుట్టలుగాను, "30×40" అంగుళముల టావులుగాను లభిస్తాయి. ఈ పద్ధతి వాణిజ్య కళలో ఎక్కువగా పనికివస్తుంది.

final coating : *తుది పూత.*

fin de siecle : *శతాబ్దాంతం.*

19వ శతాబ్దపు చివరి రెండు దశాబ్దాల కళా సంప్రదాయాలను సమష్టిగా సూచించే పదం.

fineart : *లలిత కళ.*

సౌందర్య ప్రకటనే ముఖ్య లక్ష్యంగా ఎంచే కళావిశేషం. చూచి, ఆనందించటం మాత్రమే దీనిలోని ఏకైక ధ్యేయం వినియుక్త కళ (*Applied art*)లాగా ఒక నిర్దిష్ట ప్రయోజనాన్ని సాధించటానికి ఉపకరించేది కాదు ఇది. వర్ణచిత్రరచన, రేఖాచిత్రరచన, శిల్పం, వాస్తు శిల్పం, చేతితో చేసే కళాత్మక ముద్రణ లలిత కళలుగా లెక్కకు వస్తాయి.

finger painting : *అంగుళీచిత్రణ.*

చేతిమునివ్రేళ్లతో, చిత్రంలో రంగులు వేయటం. 1930 నుంచి బాలల కళ అభివృద్ధి చెందటంచేత, ఈ చిత్రణకు ఉపయోగించే రంగులను-చర్మాన్ని పాడుచేశేవి గాకుండాను, కడిగినప్పుడు సులభంగా పోయేవానిగాను. తయారుచేస్తున్నారు. తైలవర్ణాలను, నీటి వర్ణాలను వరిణత కళాకారులు కూడా ఈ పద్ధతిలో వాడతారు చీనాలో చిత్రణను పూర్తిగ వ్రేళ్లతోను, కొన్ని సందర్భాలలో కొంతవరకు వ్రేళ్లను, కొంతవరకు కుంచెలను వాడి సాగించటం పూర్వకాలం నుంచికూడా ఆచారంగా ఉన్నది.

finial : *ముకుటం.*

వాస్తు శిల్పాలలోను, పింగాణీ, కొయ్య, లోహం మొదలైన వాటితోను తయారయిన గృహోపకరణాలలో, పైన శిఖరం వలె నేర్పుగా తీర్చిదిద్దిన భాగం. ఇటువంటి రూపం ప్రయోజనకరమైనదిగా గానీ, కేవలాలంకరణంగా గానీ ఉండవచ్చు. మొగలు, పూలగుత్తులు, జ్వాలలు, కుంభాలు మొదలైన అనేక రూపాలలో ముకుటాన్ని చెక్కుతారు.

finish : *తీరుగడ; ముగింపు; సంసాధన.*

1. ఒక కళాఖండపు ఉపరితలం కన్పించే రీతి. ఈ ఉపరితలాన్ని గరుకుగా గాని, నునువుగా గాని, మెరుగు పెట్టిగాని, పడుగు పేకల వలెగాని, పెక్కురకాలుగా తయారు చేయవచ్చు.

2. కళా విమర్శలో, రేఖా రూప, వివరణలలో శ్రద్ధాసక్తులను ప్రదర్శించేరచనకు వాడేపదం. యాదృచ్ఛికంగాఏర్పడే రూపాలు గజిబిజిగా ఉండే కుంచెనడక వంటి ప్రక్రియతో తయారయ్యే చిత్రాలకు ఈ పదాన్ని వాడరు.

finishing trowel : *తీరుగడ తాపీ.*

కాంక్రీటును, ప్లాసరును చదునుగా చేయటానికి ఉపయోగించే తాపీ చెక్కవంటి సాధనం.

fireclay : *అగ్ని మృత్తిక.*

విపరీతపు వేడిని భరించగల ఒక విధపు మృత్తిక. ఇటువంటిది సాధారణంగా కుండలకు, ద్యుతికములకు యనామెలులకు ఉపయోగించే మట్టికరిగే సమయాలలోని తాప క్రమంలో స్థిరంగా ఉండి, అంతకు చాలా ఎక్కువైన తాపక్రమాలలో మాత్రమే కరగుతుంది.

fire marble : *రక్తరాజాశ్మం.*

చూ: (*shell marble*)

fire red : *అగ్నిశోణం.*

పారిశ్రామిక రంగంలోను, అచ్చువనుల లోను వాడుకలో ఉండే ఒక వర్ణ ద్రవ్యం. అగ్నిమాపక యంత్రాలకు సాధారణంగా ఈ రంగును వాడతారు. దీని మన్నిక చాల తక్కువ; అందువల్ల కళాకారుల వాడుకకు తగదు.

firing : *బట్టీ కాల్పు.*

బట్టీలో వేసి పింగాణీ సామానులను కాల్చటం.

first coating : *తొలిపూత.*

fish glue : *చేప జిగురు.*

చేప ఎముకలు, చర్మంతో తయారు చేసే జిగురు ఇది ద్రవరూపంలో లభిస్తుంది. ఇతర సరేసుల కన్నా దీని శక్తి తక్కువ.

fish tailtool : *చేపతోక ఉలి.*

చేపతోక ఆకారంలో ఉండి, కొయ్యను మలచటానికి ఉపయోగించే ఉలి.

fissure : *నెరియ.*

చిత్రతలంలో కనిపించే లోతైన పగులు.

fit : *ఉపయుక్తి (మార్తవ ప్రక్రియ).*

మార్తవ ప్రక్రియలోని ఒక పారిభాషిక పదం ఉపయోగించిన మృత్తికాద్రవ్యంతో ద్యుతికమునకు ఉండే యాంత్రిక సమన్వయతను ఇది తెలియజేస్తుంది. మృత్తికా ద్రవ్యమూ, ద్యుతికమూ ఒకే రీతి వ్యాకోచక గుణకాలను కలిగి ఉన్నప్పుడు, జర్జరత (*crazing*) వంటి ద్యుతిక లోపాలు సంభవించవు.

fitch : *పిచ్చిక.*

1. ధృవ ప్రదేశంలో ఉండే ఒక విధమైన మార్జాలపు వెంట్రుక. దీనిని తూలికల తయారీలో వాడతారు. అటువంటి తూలికను కూడా ఈ పేరే వాడతారు.

2 ఒంటె వెంట్రుకలతో గాని, వరాహ రోమాలతోగాని తయారయ్యే తక్షణ తూలిక (చిజెల్ బ్రష్) కు కూడా, ఈ పేరు వాడతారు.

fixative : *నిరూఢకి; స్థిరకారి.*

రంగు సుద్దలతోను, బొగ్గు కణికలతోను, చిత్రించిన చిత్రాలు చెరిగిపోకుండటానికై, చిత్రంపైన పిచికారీ చేసే ద్రవరూపమైన బంధకం ఈ నిరూఢకులను ఎక్కువగా వాడినప్పుడు చిత్రం పసుపురంగుగా మారుతుంది. నిరూఢకుల పిచికారీవల్ల రంగులలో స్వల్ప భేదం వస్తుంది.

fixed oil : *సిరతైలం.*

ఒక ప్రలేపక మాధ్యమంలోగానీ, వార్నిషులోగానీ చేరిఉండే సంఘటకములలో ఉత్పృత ద్రావణులు గాకుండాఉండే ఉత్పృతసంఘటకం లేదా పటలకారి తైలం. కాని 'సిరతైలం' అనే పదం నేడు వాడుకనుంచి తొలగిపోయింది.

flake white : *మంచుతెలుపు, తుషార శ్వేతం.*

నాణ్యమైన సీసపుతెలుపు(*lead white*). ఇతర సీస వర్ణద్రవ్యాలలాగానే దీన్ని వాడటంలో కూడా జాగ్రత్త వహించాలి.

Flamboyant style : *ఉత్తర గోతిక శైలి*

(చూ : *gothic style*)

flame black : మంటమసి; జ్వాలా కాలిమ.

తుక్కుగా దేలిన బొగ్గుతారును ఖనిజ తైలాలతో కలిపి, మంటబెట్టి అందులోంచి సేకరించే ఒక తక్కువరకపు కార్బనిక వర్ణద్రవ్యం దీపమసికే అస్వచ్ఛరూపంగా దీనిని భావించవచ్చు.

flammingo : ఫ్లామింగో.

ఇటలీలో, అందునా ముఖ్యంగా రోము నగరంలో, వలస ఏర్పరచుకొని, 17వ శతాబ్దంలో పనిచేసిన ఫ్లెమిష్ కళాకారులకు సమష్టిగా వాడిన నామవిశేషం.

flashing : కాచఖండ ప్రక్రియ.

గాజు తయారీలో ఇంకా గట్టిపడని గాజుకు రంగు వేయటానికై, రంగు గాజుద్రవం ఉన్న తొట్టిలో దాన్ని ముంచటం, లేదా పారదర్శకంగా ఉండే మందపు గాజుపలకపై, సన్నని రంగుగాజు పలకనుంచి, వేడిచేసి, రెండున్నూ కలిసిపోయ్యేట్లు చేయడం. ఈ విధానం, కనీసం 12 వ శతాబ్దినుంచిఅయినా అమలులో ఉన్నది. కాంచఖండ ప్రక్రియ (*stained (glass painting*) లో చిత్రాలను తయారు చేయటానికి మందమైన గాజుపలకలు కావలసి ఉంటాయి. కాని మందమైన గాజు ముక్కలు సాధారణంగా కాంత్యభేద్యాలుగా ఉంటాయి, కాబట్టి కాచఖండ ప్రక్రియవల్ల మందపు గాజుముక్కలను, రంగులువేసి పారదర్శకాలుగా చేయవచ్చు.

flat : మందద్యుతి.

మెరుపులేని చిత్రోపరితాగాన్ని వర్ణించే పదం.

flat colour : మంద ద్యుతి వర్ణం.

ఛాయా వైవిధ్యం లేకుండా, సమానంగా వేసిన వర్ణం.

flat sketching pencil : బద్ద పెన్సిలు; మంద్రలేఖిని.

మొలికి బద్దవాటుగా ఉండే పెన్సిలు. ఇది రూపరేఖ (స్కెచ్చి) లను గీసేటప్పుడు ఛాయాభేదాలను రూపొందించటానికి, ఉపయోగపడుతుంది.

flatware : నపాటి సామగ్రి.

కొంతవరకు నదును దేలి ఉండే పాత్రలు లేదా అధిశయములు (*receptacles*). మార్తవ, కాచ సామగ్రిలో కూడా ఆ రూప విశేషత ఉన్న వాటికిన్నీ, ఈ పేరు వాడటానికి వీలున్నా, సాధారణంగా లోహ నిర్మితమైన వాటికే ఈ పేరు ఎక్కువగా వాడుకలో ఉంది.

flawless : దోషరహిత.

flax ; మస్సృణం; అవిసె.

సమోష్ణ, శీతల మండలాలలో పెరిగే ఒక వృక్ష విశేషం. కళాకారులు ఉపయోగించే ఛాటికను మస్సృణతంతుకాల నుంచే తయారు చేస్తారు. దీని గింజలనుంచే అవిసె నూనెలను తయారు చేస్తారు.

Flemish white : ఫ్లెమిష్ తెలుపు.

19వ శతాబ్దంలో ఆంగ్లదేశంలో తెల్ల సీసానికి వాడినపదం. ఇప్పుడిది వాడుకలో లేదు.

flesh colour : ***పిశితవర్ణం.***

యూరపీయుల మూర్తి చిత్రాలలో, వారి తెల్లని శరీరచ్ఛాయను చిత్రించటానికి ఉపయోగించే వర్ణం. సామాన్యంగా దీనిని తెలుపు, స్వర్ణ గైరికం (*yellow ochre*) లలో కొంచెంగా నలుపు, ఆకుపచ్చవంటి వర్ణాలను కలిపి తయారు చేస్తారు. రంగు సుద్దలలోనూ తైలవర్ణాలలోనూ, ఇట్టి పిశితవర్ణం తయారై లభిస్తుంది.

flesh ochre : ***శారీర గైరికం.***

శరీరచ్ఛాయను పోలేట్లుగా మిశ్రమం చేసిన మట్టి పసుపు రంగు.

flexibility : ***ఒదుగుబాటు; నామ్యత.***

flexibiity : ***ఒదుగుతనం; నమనీయత.***

flexible : ***నమ్యమైన; ఒదుగైన***

flint : ***అరణి, చెకుముకిరాయి.***

ఇది ఒక విధపు పలుగురాయి (క్వార్ట్జ్ -స్ఫటిక శిల). మార్దవ ద్యుతికాల కొరకూ, కొన్ని మృద్వస్తు విశేషాల కోసమూ, సిలికాను దీనినుంచి సేకరిస్తారు మార్దవ సాంకేతికంలో అరణి, సిలికా, స్ఫటికశిల ఏ-అనే వాటిని, పర్యాయపదులుగా ఉపయోగించటం కూడా ఉంది.

float : ***పొరతాపీ.***

floating signature : ***విడి సంతకం.***

చిత్రంపై వార్నిషును పూసిన తర్వాత చిత్రకారుడు చేసిన సంతకం. ఇది చిత్రంలో భాగంగా ఉండదు. వార్నిషును తుడిచివేస్తే, ఈ సంతకం చెరిగిపోతుంది. సాధారణంగా ~~ఇటువంటి సంతకాలు యథార్థపు చిత్రకారుడివి~~ అయిఉండవు

flocking : ***ఛాదనం.***

పిష్టకాన్ని లేదా వేరే విధమైన అధిసక్తకాన్ని పట్టించిన ఒక ఉపరితలంపై, చూర్ణిత పదార్థాన్ని అంటజేసి కప్పిపుచ్చటం. పిష్ట పత్రా (*pastel paper*)లలో ఒక రకమైనవి ఈవిధంగానే తయారవుతున్నది.

flock prints : ***ముఖమల్ ముద్రాంకాలు.***

ముఖమల్ పైన సాగే పనితనాన్ని అనుకరించే ముద్రాంకాలు. చక్కగా మలచిన కొయ్యదిమ్మపై గోదుమ వన్నె జిగురునో, పిష్టాన్నో పూసి, దానిని ఒక కాగితంపై అద్ది, అంతట ఆ కాగితంపై చిన్న చిన్న గుడ్డ ముక్కలను వెదజల్లగా, అవి అందులోని జిగురుకు లేదా పిష్టానికి గట్టిగ అంటుకోవటం వల్ల ఇటువంటి ముద్రాంకం ఏర్పడుతుంది.

flong ; ***మృదు పత్రం.***

పత్రాస్తర (*papier mache*) ప్రక్రియ కోసం పలచని కాగితాలను జిగురుతో, పొరల్పు పొరలుగా అతికి తయారు చేసిన పదార్థం.

flooring : ***పరుపుడు***

Florentine brown : ***ఫ్లారెంటీ కపిశం.***

వాన్ డైక్ శోణవర్ణానికే ఇంకో పేరు.

Florentine lake : ***ఫ్లారెంటీ రంజకం.***

కుసుంభ రంజకాని (క్రింజన్ లేక్)కి పర్యాయ నామం.

fioriated : ***చిత్రకుసుమిత.***

సహజ రీతిలోగానీ, శైలీకృత రీతిలోగాని రూపొందించిన పుష్పాలంకరణ కలది.

-flowing : ప్రసృత.

fluidity : ద్రవత.

fluorescence : కాంతిసారణ.

1. కొన్ని పదార్థాలు, ఎలెక్ట్రో మేగ్నటిక్ రేడియేషన్ కాంతిలోగాని, అల్ట్రా వయొలెట్ కాంతిలో గాని ఉంచబడ్డప్పుడు, ఆ పదార్థాలు కాంతివంతములై వెలిగే లక్షణం.

2. కొన్ని రసాయనిక వర్ణాలు రెండు ఛాయలు కలిగి ఉండటం. ఉదాహరణ. ఫ్లోరోసిన్ (యురేనైన్). దీని ద్రవరూపం పసుపు రంగు కలిగి, ఆకు పచ్చని మెరుపుతో ఉంటుంది. 2 రోడమైన్. ఇది ఒక నీలలోహిత వర్ణమైనా, పసుపు మెరుపు కలిగి ఉంటుంది.

fluorescent paint or day light fluorescent colour : కాంతిసారక వర్ణం.

ఒక విధపు రాసాయనిక వర్ణం. మిక్కిలి కాంతివంతమై, మెరుపు కలిగి ఉంటుంది. అతి నీల లోహిత (అల్ట్రావయొలెట్) కిరణాలను ప్రసరింపజేసి, రాత్రిపూట కాంతిమంతంగా కనిపించేట్లుగా చేయవచ్చు. కాంతిమంతమైన ఎరుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ వర్ణాలలో ఈ రంగులు లభిస్తాయి. ఇవి లలిత కళలలో ప్రయోజనం కలవి కావు.

fluting : సీతారేఖనం

వాస్తు శిల్పంలో కొన్ని భాగాలలో లోతైన చారలను చెక్కటం. ఇట్లా చెక్కినప్పుడు చారలలో ఒకదానికీ, ఇంకొక దానికీ మధ్య కర్రను నిలిపిన రీతిలో ఆకృతి ఏర్పడుతుంది. స్తంభాలు మొదలైనవాటి అలంకరణకు ఇది చక్కగా ఉపకరిస్తుంది.

flux : ప్రస్రవణం

మరొక ద్రవ్యంతో కలిపినప్పుడు, ఆ ద్రవపు ద్రవీభవన బిందువును కిందికి దిగజార్చే ద్రవ్యవిశేషం. పింగాణి తయారీలో ఇటువంటివాన్ని వాడుకచేస్తారు.

flux or fluxing ingredient; పస్రవణకం లేక ప్రస్రవక సంఘటకం.

ఒక వస్తువుతోగాని, యౌగికంతోగాని కలిపినప్పుడు ఆ వస్తువుయొక్క లేదా యౌగికపు ద్రవీభవనబిందువును దిగువకు దెచ్చి దాని విలయాన్ని, లేదా కాచీకరణను త్వరితం చేయగలిగే ద్రవ్యం

foamed plastics : ఫేనిక కల్పకాలు.

ఒక కల్పకాన్ని తయారు చేసేటప్పుడే దానిలో అక్కడక్కడ గాలితోగాని లేదా ఇంకొక వాయుద్రవ్యంతోగాని నిండిన శీకాలును లేదా బుడగలను చేరిఉండేట్లు జాగ్రత్త తీసుకోవటం వల్ల ఫేనిత కల్పకాలు రూపొందుతాయి ఇటువంటివి బరువు తక్కువగా ఉండి, జల నిరోధకాలై, నీటిపై తేలగలిగి చాలా మన్నిక కలవై ఉంటాయి.

foliage (foliate) sculpture : తరుచ్ఛద శిల్పం; పత్త్రపుంజం.

శిల్పంలో, ఉద్భిజ్జ ప్రలక్షణములు ఎన్నో రకాలుగా వినియుక్తాలవుతున్నాయి. మూర్తి దృశ్యాలకు అనుషంగికాలుగానో, ప్రతీక విశేషాలుగానో, అలంకారిక రూప విశేషాలుగానో ఆ ప్రలక్షణాలవాడుక అందులోకనపడుతుంది.

అటువంటి చిట్టచివరి రీతికి చెందినదాన్నే తరుచ్ఛద శిల్పం అని వ్యవహరిస్తారు.

foliated : పత్త్రిత

1. పత్త్రాలంకృతులతో సాగిన సంలేఖనం కలది.

2. పొరలు పొరలుగా, అభ్రకపు బిళ్లల మాదిరిగా విడదీయటానికి వీలయ్యేది.

folium : పర్ణకం.

వివిధ వనస్పతి రంగద్రవ్యాల నుంచి తయారై, మల్బరీ రంగు కలిగి ఉండే ఒక వర్ణద్రవ్యానికి మధ్యయుగాలలో వాడుకలో ఉన్న పేరు.

flok art : జానపద కళ.

శాస్త్రీయమైన శిక్షణ ఏమీ లేకుండా, ఏదో పారంపర్యంగా వచ్చే ఒక సంప్రదాయాన్ని అనుసరించి చేసిన కళాసృష్టి చిత్రాలలో, శిల్పాలలో, చేతిపనులలో, అలంకరణలలో ఇది కనపడుతుంది ఇటువంటి కళా సంప్రదాయం, ప్రతి దేశంలో ఏదో ఒక తీరున కానవస్తున్నది.

follower : అనుయాయి.

font (fount) : ఉదీరం.

Fontainebleau school : ఫాన్‌టెన్‌ బ్లూ కళాకార సమితి.

16వ శతాబ్ది మధ్యభాగంలో, ఫ్రాంసు దేశంలోని ఫౌంటెన్ బ్లూలో వర్ధిల్లినకళాకారుల వర్గం. 1530లో ఇల్‌రాస్సో అనే కళాకారుడు దీన్ని ప్రారంభించాడు. ఈ సమితి సభ్యుల పద్ధతులు రీతిమార్గ కళకు చెందినవి.

forceful : ప్రబల; శక్తిమంత.

fore-edge painting : పురస్తటచిత్రణ

ఒక పుస్తకాన్ని మూసినప్పుడు దాని పుటల నిలువువాటు కొనల కలయికతో ఏర్పడి, కనపడే తలంపై సాగించే నీటిరంగు చిత్రణ 18, 19 శతాబ్దాలలో ఇటువంటి చిత్రణకు ఆదరణ ఎక్కువగా ఉండేది. ఈనాడది అంతగా ఆదృతంకాదు. కాని పాతపుస్తకాలను సేకరించేవారు ఇటువంటి చిత్రణను ఒక గణనీయ ప్రత్యేకతగా భావిస్తారు.

foreground : పురోభూమి.

చిత్రంలో ప్రేక్షకుడికి, సమీపంగా ఉన్నట్లు చూపే ప్రదేశం. దృష్టి ప్రక్రమగతిలోని మూడు భాగాలలో ఇది ఒకటి.

foreshortening : క్షయవృద్ధి.

ప్రేక్షకుడికి దగ్గరగా ఉండే అవయవభాగాలు పెద్దవిగాను, దూరంగా ఉండేవి చిన్నవిగానూ ఉండేట్లుగా ప్రమాణాత్మకంగా చిత్రించే పద్ధతి. ఉదాహరణ చిత్రంలోని రూపం తనచేతిని ప్రేక్షకుడి వైపుగా చాపి ఉన్నట్లు చూపినప్పుడు, చేతివేళ్లు మిగిలిన భాగంకంటె పెద్దవిగా కనిపిస్తాయి

forest marble or landscape marble : అరణ్యదృశ్య రాజాశ్మం; లేదా భూదృశ్య రాజాశ్మం.

పాండురవర్ణంతో ఉండే ఒక విధమైన చలువరాయి. నునుపు చేసినప్పుడు దాని ఉపరితలంలో నలుపు చిన్నెలు అక్కడక్కడ రమ్యంగా కనపడతాయి. అందువల్ల ఒక భూదృశ్య చిత్రం అక్కడ ఉన్నట్లు వ్యంజితమయ్యే అవకాశం ఉంది.

forgery : కూటకరణం

ఇతరులను మోసగించే ఉద్దేశంతో తయారు చేసిన చిత్రం. సాధారణంగా ఇటువంటి వాటిని గతకాలంలోని ప్రఖ్యాత కళాకారుల శైలిలో చిత్రించి, ఆ కళాకారుడే స్వయంగా రచించిన చిత్రంగా చలామణీ చేయటం జరుగుతుంది. అటువంటి కూటచిత్రానికి గత కాలంలో ఆనాడు వాడిన వర్ణ ద్రవ్యాదులనే వాడటం కూడా ఉన్నది. ఇటువంటి వాటిని కనిపెట్టటానికి ప్రస్తుతం, అనేక శాస్త్రీయ విధానాలున్నాయి.

form : రూపం; ఆకృతి

1 చిత్రణలో కళాకారుడు ఉపయోగించే విశిష్ట విధానం చిత్రాన్ని ఊహించే రీతి, దానిని అమర్చే విధానం, వర్ణ ద్రవ్యాదులను వాడే పద్ధతి, రచనా విన్యాసం–మొదలైన వాటివల్ల దీని నిర్ణయం ఏర్పడుతుంది.

2 ఒక కళారచనలోని రూప సమూహం సూక్ష్మమైన పొందిక.

formal : ఔపచారిక.

formalism : నైయమిక వాదం.

కళాసూత్రాలను మూఢవిశ్వాసంతో అనుసరించటం లోనే ఆసక్తికల పద్ధతి. కాని సోవియట్ దేశంలో, పరంపరీయ పద్ధతులను అతిక్రమించి, రచించిన కళాఖండాలను ఈ వాదానికి చెందినవిగా పరిగణిస్తారు.

Formica : ఫార్మికా.

దళ రూపంగా పొరలు పొరలుగా అమర్చబడ్డ ఫెనాలిక యక్షధూపపు చత్వరాలకు వాడుకలో ఉన్న వ్యాపార నామం.

fossil resins : శిలీభూత యక్షధూపాలు.

foul biting : కుదంశనం; దుర్దంశనం; విషమ దంశనం.

సూచీ చిత్రణలో ఫలకంలోని లోపంవల్ల కలిగే మచ్చలు, గీతలు. క్షయకరీ నిరోధకమైన పూతలోని లోపంవల్ల ఇటువంటిది కలగవచ్చు.

found object : ప్రాప్త వస్తువు.

కళాఖండరూపంలో కళాకారుడు శ్రద్ధతో అమర్చటానికి అనువుగా, ప్రకృతిలో సహజ సిద్ధంగా అతడికి ప్రాప్తించే ఎండిన చెట్ల కొమ్మలు, చిత్ర విచిత్ర రూపాలలో ఉన్న శిలలు మొదలైనవి. సాధారణంగా కళాకారుడు ఈ ప్రాప్త వస్తువులో ఏమార్పుకూడా చేయడు. 20వ శతాబ్దంలో అవతరించిన ఒక కళారీతి ఇది. దాదావాదులూ, అధివాస్తవికతావాదులూ దీనికి ప్రాముఖ్యాన్నిచ్చారు. ఇది గాక, యంత్రాదులలోని కొన్నిభాగాలను మాత్రమే తీసుకొని అమర్చి ప్రదర్శించినప్పుడు దాన్ని సిద్ధవస్తువు (*Readymade*) అంటారు.

foundry sand : పోత ఇసుక; కొలిమి ఇసుక.

పోత పోయటంలో ఉపయోగించే ఒక ప్రత్యేకమైన ఇసుక. దీనిలో సిలికా, అల్యూమినా, బట్టీలకు వాడే మట్టి కలిసి ఉంటాయి. దీన్నే ఫ్రెంచి ఇసుక (*French sand*), ఇత్తడి ఇసుక (*Brass sand*) అని కూడా వ్యవహరిస్తారు.

fountain brush : *ఊటకుంచె.*

వర్ణద్రవ్యాలనుగాని, చిత్రలేఖనపు సిరాలను గాని పై భాగాన నిలవఉంచగల కుంచె

(చూ : *felt-tip pen*)

foxing : *పసిమి మచ్చ.*

తేమ తగలటం వల్ల కాగితంపై పట్టే మచ్చలు. ఇవి గోధుమ రంగుగా గాని, పసుపు రంగుగా గాని ఉంటాయి చాకలి చవుడు (బ్లీచింగ్ పౌడరు)ను నేర్పుతో ఉపయోగించి ఇటువంటి మచ్చలను తీసివేయవచ్చు.

fractional rendering *ఆంశిక చిత్రణ.*

ఒక చిత్రంలో వివిధాకారాలను ఏకంగా గాక, విడివిడిగా చిత్రించడం దీనివల్ల ప్రతి ఆకారాన్ని విపులంగా రూపొందించటం జరుగుతుంది. ఇటువంటివి ముఖ్యంగా తొలి నాగరకతనాటి కళలో, ఈజిప్టుదేశపు ప్రాచీన చిత్రకళలో కనపడతాయి. అధునాతన కళాకారులు కొందరు ఈ పద్ధతిని అనుసరిస్తున్నారు.

fractur or fraktur : *అలంకరణ లిపి.*

అలంకారయుక్తమైన జర్మన్ - గోతిక్ అక్షర విన్యాసం. ఈ రాతపని చుట్టూ పక్షులు, పువ్వులవంటి రూపాలను నేర్పుతో చిత్రించేవారు. శుభలేఖలు మొదలైనవాటి అలంకరణ ఈ తీరుగా జరిగేది. దీన్ని జానపద కళగా భావించ వచ్చు.

frame : *చట్రం; చట్టం; అవరణిక.*

Frank fort black : *ఫ్రాంకుఫర్టు నల్ల రంగు.*

ఘుటికా కాలిమకు పర్యాయనామం.

free form shapes : *స్వేచ్ఛారూపాలు.*

క్రమబద్ధంకాక, జ్యామితీయ రూపాలలో దేన్నీ పోలిఉండక, వక్రరేఖలలో ఉండి, పక్షుల, జంతువుల ఆకృతులనుగాని, శరీరం లోపల ఉండే కోశాదులను గాని కొద్దిగా పోలిఉండే రూపాలు. ఇటువంటి రూపాలను, ప్రస్తుతకాలంలో భవనాలలోపలి అలంకరణకు ఎక్కువగా వాడుతున్నారు. హాన్స్ఆర్ప్ (1887-1966) రచనలు, ఇటువంటి రూపాలకు చక్కటి ఉదాహరణలు చీనీయుల 'తైల బిందు' (*oil-spot*) ప్రక్రియలో దీన్ని చూడవచ్చు.

freehand drawing : *స్వేచ్ఛందాలేఖనం*

సాంకేతిక పరికరాల సాయం లేకుండా, రచించిన ఆలేఖనం (రేఖా చిత్రం).

free stone : *మెత్తశిలాయి.*

సున్నపురాయి, ఇసుకరాయి వంటి శిల. చెక్కేటప్పుడు ఇటువంటిది పగిలిపోదు.

French blue : *ఫ్రెంచి నీలిమ.*

అతిసాగరిక నీలిమకు ఇంకో పేరు. మొదట్లో ఈ వర్ణద్రవ్యాన్ని, తక్కినవాళ్ళు ఫ్రాన్సునుంచి దిగుమతి చేసుకోవటంవల్ల, 19వ శతాబ్ది పూర్వార్ధంలో దీనికి ఈ పేరు వచ్చింది.

French chalk : *పరాసీ సీమసున్నం; ఫ్రెంచిచాక్.*

గిరిజామలానికి పర్యాయనామం.

French curve : *పరాసీ వక్రిక.*

ప్లాస్టిక్‌వంటి పారదర్శకపు పదార్థంతో తయారుచేసిన అట్ట. దీన్ని ఆధారంగా

చేసుకొని, హారవృత్తాలనగాని వక్రరేఖలను గాని చిత్రించవచ్చు ఇట్టి అచ్చులు అనేక ఆకారాలలో పరిణామాలలో లభిస్తాయి.

French polish : ఫ్రెంచి మెరుగు; ఫ్రెంచి పాలిష్

నాజూకైన గృహోపకరణ సామగ్రికి, నూనె కలిపిన మేలి లక్కతో కల్పించే సాంప్రదాయికపు పరిష్కృతి.

French-process zinc oxide : ఫ్రెంచి ప్రక్రియా నాగభస్మం.

పూర్తిగా కరిగిన నాగలోహపు ఆవిరిని మండించి, అందులోంచి వచ్చే పొగలను సేకరించగా లభించే నాగభస్మం. దీన్నే నాగ శ్వేతం (*zinc white*) అని కూడా అంటారు.

French purple : ఫ్రెంచి ధూమ్రం.

ఆర్చిల్ అనే పేరుగల సహజ రంగ ద్రవ్యంనుంచి తయారు చేసే ఒక రంజక ద్రవ్యం.

Fre sand : ఫ్రెంచి ఇసుక.

(చూ: *foundry sand*)

French ultramarine : ఫ్రెంచి అతిసాగరిక.

French veronese green : ఫ్రెంచి వెరోనీ హరితం.

విరిడియన్ అనే వర్ణద్రవ్యానికే, మరొక పేరు. ప్రస్తుతం ఈ పదం వాడుకలో లేదు.

Fronch white : ఫ్రెంచి శ్వేతం

నాగశ్వేతానికే ఇంకో పేరు. ఇది ప్రామాణికత పొందిన పేరుగాకపోయినా, వాడుకలోనే ఉన్నది

fresco : సద్యస్కం; ఆర్ద్ర భిత్తి చిత్రం; మంద చిత్రం.

'ఫ్రెస్కో' అనే ఇటాలియన్ పదానికి 'తాజాదనం' అని అర్థం. తడిగా ఉన్న సున్నపు గిలాబాపై, సున్నం వల్ల మార్పు చెందని నీటివర్ణాలతో రచించిన చిత్రమిది. ఇది తడిగా ఉన్నప్పుడు సున్నపు గిలాబా లోకి రంగులన్నీ చక్కగా ఇంకి, చాల మన్నిక కలిగి ఉంటాయి. ఇవి రాసాయనికాలైన మార్పులకు లోను కావు కాబట్టి, నిరంతరం తేజోవంతంగా ఉంటాయి. ఇవి ఆరుబయట పనికిరావు. అపరిశుభ్రమైన గాలి, గాలిలోని దుమ్ము వల్ల ఇవి చెడిపోతాయి. గోడలపై చిత్రణకు ఈ మందచిత్రణ అత్యుత్తమం. దీనిపై అనావశ్యకమైన మెరుగు ఉండదు. రంగులు తాజాగా, ఉజ్జ్వలంగా ఉంటాయి. దీనిలో పెద్ద ప్రమాణంలో చిత్రాలను, చిత్రించటానికి వీలుంటుంది.

ఈ చిత్రణకు, గోడను మొదట చక్కని నేర్పుతో క్రమబద్ధంగా తయారు చేయాలి. దీని కోసం చాలా పొరలను, గార సున్నంతో పట్టించాలి. ఇందులో తొలిపొర చాల గరుకగా ఉంటుంది. దీన్ని గరుకుపూత (*scratch coat*) అంటారు. దానిపైన ముదురుపూత (*brown coat*); ఆటుతర్వాత దానిపైన ఇసుక పూత (*sand coat*) పట్టించి, చివరకు చిత్రణకు అనువైన వర్ణోపాధి (*intonaco*)కై పూతపూస్తారు. సాధారణంగా, చిత్రించ వలసిన చిత్రాలను ఇసుక పూతపైనే గాఢములైన నీటి వర్ణాలతో రేఖా రూపంగా చిత్రిస్తారు. చిత్రకారుడు ఈ చిత్రణను సాయంకాలం వరకు గానీ, గోడ తడి ఆరి

రంగులు పీల్చుకోలేని స్థితి వరకుగాని కొనసాగించి, అప్పుడిక అపివేస్తాడు. చిత్రణ చేయక, ఆరిపోయిన భాగాన్ని తీసి వేసి, మళ్ళీ చిత్రించటానికి ముందు మాత్రమే అక్కడ పూత వేయాలి ఇటువంటి దానివల్ల వచ్చే అతుకులు కన్పించకుండా ఉండటానికి, చిత్రంలో రేఖలు చూపే ప్రాంతాలలోనే ఈ అతుకులు వచ్చేట్లు జాగ్రత్త పడతారు.

తడిపూతపై చిత్రణ సాగించే పద్ధతి మధ్యధరా సముద్రపు నాగరికతలలో ఎక్కువగా వ్యాప్తి చెందింది క్రీస్తు పూర్వము 200 నుంచి క్రీ.శ. 600 వరకు చిత్రించిన అజంతా చిత్రాలలో, పైన పేర్కొనిన అతుకులు లేకపోవటానికి కారణం విమర్శకులు గ్రహించ లేకున్నారు.

యూరపీయ పునరుజ్జీవన యుగపు కళాకారులు, ఈ కళను, అత్యున్నత స్థాయికి తీసుకొనిపోయారు 17వ శతాబ్దినుంచి ఈ ప్రక్రియ క్షీణించిందని చెప్పవచ్చు. కాని ఆధునిక కాలంలో మెక్సికోలో దీన్ని పునరుద్ధరించారు ప్రస్తుతం భవనాల లోపల ఈ రకమైన చిత్రాలను తైల వర్ణాలు, పాలిమర్ వర్ణాలు, దధిమార్గ వర్ణాలతో రచిస్తున్నారు.

గోడలపై సాగించే చిత్రణకు చెందినవే అన్నీ చిత్రాలు(*murals*) ఆయినా వీటికిపై దానితో ప్రక్రియాభేదం ఉంది (చూ: *mural*)

freshness : నవత.

fret : వ్యామిశ్రకం.

జల్లెడ లాగా, వివిధ ఆకారాల రంధ్రాలతో చేసిన అలంకరణ.

fretsaw : సన్నరంపం.

fret work : వ్యామిశ్రకళ.

ఒక కొయ్యలో ప్రత్యేకమైన అంచుతో తీర్చిన, పారిశ్రామిక రూపరచన.

frieze¹ : భాగ్విజకం.

(చూ *vitruvian scroll*)

frieze² : గళవం

(*architecute*)

frilling or sagging : సడలుదల

చిత్రానికి నిలువురీతిలో రంగుపూత జరిగే ఒప్పుడు దానికి పట్టించిన బొమ్మకు వార్నిషులోగాని, పలచని రంగుపూతలో గాని అడ్డుగా కనబడే వంకరణ, అలలవంటి గీరలు. చిత్రంలో దీనిని లోపంగా పరిగణిస్తారు

frisket : అనులేఖ్యం.

ఉలిపిరి కాగితంలో కొన్ని రూపాలను చిత్రించి, కొన్ని భాగాలను కత్తిరించివేసి, మిగతా భాగమును రబ్బరు సిమెంటుతో, మరొక కాగితంపై అతికిస్తారు ఈ విధంగా కత్తిరింపగా మిగిలిన ఉలిపిరి కాగితాన్నే అనులేఖ్యమంటారు ఇట్లా చేయటంవల్ల, రంగు పూసినప్పుడు, ఉలిపిరి కాగితమున్న ప్రాంతంలో రంగు అంటదు. తరువాత ఉలిపిరి కాగితాన్ని లాగివేస్తారు గాలి కుంచెతో పని చేసేటప్పుడు వాణిజ్య కళాకారులు ఈ ప్రక్రియను ఎక్కువగా వినియోగిస్తారు. రబ్బరు సిమెంటు పూసిన అనులేఖ్యం బజారులో సిద్ధంగా లభిస్తుంది.

frit : అద్రావం.

ఒక విధమైన మార్దవ ద్యుతికం; ప్రస్రవకమును సైకతం (సిలికా)తోను, వర్ణ

సంఘటకాల తోనూ కలిపి ద్రవింపచేసి, ముద్ద గట్టిన తరవాత చూర్ణీకరిస్తే ఇది లభిస్తుంది.

frontal depiction : *అభిముఖ చిత్రణ.*

రూపాన్ని ముఖాముఖిగా ఉన్నట్లు చిత్రించటం. ఈజిప్టు దేశపు ప్రాచీన కళలో ఇటువంటి రూపాలు అధికంగా కానవస్తాయి. ఇటువంటి చిత్రాలు మధ్య సూత్రానికి రెండు వైపులా సమరీతిలో ఉంటాయి.

frosted glass : *మసకగాజు*

frottage : *సంఘట్టన ప్రక్రియ.*

గోనముక్కలు, ఈకలు, గుడ్డ, కొయ్య వంటి వాటిని కాగితం అడుగున ఉంచి, పై భాగాన్ని రంగుసుద్దతో రుద్దితే వాటి ఆకారముద్రలు ఆకాగితంపై పడతాయి. సంప్రదాయ పూర్వకమైన ఈ ప్రక్రియను అధివాస్తవికవాదులు ఉపయోగించారు. సమాహరణ (*collage*) చిత్రాలలో ప్రప్రథమంగా వారు దీన్ని వాడారు.

frottis : *లేపచ్ఛాయ.*

పారదర్శకంగా ఉండే పలచగా వేసిన రంగు; లేదా తైలవర్ణాన్ని వాటికపై వేసి తుడిచి వేసినప్పుడు మిగిలే రంగు.

fugitive colours : *చల వర్ణాలు.*

ఎండ తగులటం వల్ల వెలిసిపోయే రంగులు.

full length : *పూర్ణాకృతి.*

నిండు రూపాన్ని చిత్రించిన మూర్తి చిత్రం; నిలువెత్తు రూప చిత్రం.

full mold casting :
(చూ : *lost pattern casting*)

full-strength : *నిండు పటిమ.*

fumigation . *అధివాసనం; ధూమ వ్యాపనం.*

గాలి చొరని పెట్టెలో ఒక కళాఖండాన్ని ఉంచి, కొన్ని రాసాయనిక ద్రవ్యాల ప్రభావానికి దానిని లోను చేయటం. ఈ విధంగా చేయటంవల్ల బూజువంటి లోపాలు తొలగిపోతాయి పరిరక్షణ పద్ధతులలో ఇది ఒకటి. ఈ పద్ధతిలో, థైమాల్ అనే రాసాయనిక ద్రవ్యం ఎక్కువ వాడుకలో ఉన్నది.

functionalism : *వ్యవహారణ వాదం.*

ఒక వస్తువులో కన్పించే వ్యవహరణ కుశలతకు సంబంధించిగానీ, లేదా దానితో అభిన్నంగాని సౌందర్య భావన దాంట్లో కుదురుకొంటుంది అనే ఒక సిద్ధాంతం. ఈ సిద్ధాంతం అత్యంత ప్రాచీన కాలంలోనే ప్రభవించింది.

fundamental colours : *ప్రధాన వర్ణాలు.*

వర్ణమాలలోని ప్రాతిపదిక వర్ణచ్ఛాయలకు. ఎరుపు, నారంగ, పసిమి, ఆకుపసిమి, నీలం, రాజనీలం, పీటికి- కొన్ని సమూహాలలో ఉపయోగించే సమాహారనామం.

furnace : *కొలిమి; ఉధ్మానం.*

furnace products : *భట్టీ ఉత్పన్నాలు; ఉధ్మాన ఉత్పన్నాలు.*

ఒక విధమైన అకార్బనిక వర్ణద్రవ్యాలు. కొలిమిలో వివిధ తావక్రమాల వద్ద మసక ఎరుపుమంట మొదలుగా తీవ్రపు వేడి గల మంట వరకు వివిధ ఘట్టాలలో- సాగించిన కాల్పులవల్ల ఇవి లభ్యమవుతాయి. వీటి మన్నిక చాలా ఎక్కువ.

furniture : *సంస్తారిక; గృహోపకరణాళి.*

furring : *జంటకూర్పు.*

గోడలపై ఉండే చిత్రాలపైన, బయటి వాతావరణపు ప్రభావం ఎక్కువగా పడకుండా ఉండటానికి అవతలి గోడకూ, చిత్రం ఉండే గోడకూ మధ్య ఖాళీ స్థలాన్ని ఉంచటం.

fusion · *విలీనీకరణం.*

రెండు వస్తువులను, విపరీతంగా వేడిచేసి ద్రవీకరించటం ఈ పద్ధతిలో రెండు లోహాలను సంధించటానికి ఈ పదం ముఖ్యంగా వినియుక్తమవుతుంది.

fusitic : *విరసిక.*

అమెరికా ఖండంలో పెరిగే ఒక విధమైన చెట్టునుంచి లభించే పచ్చటి సహజ ద్రవ్యం; దీని మన్నిక చాలా తక్కువ.

futurism : *అనాగతవాదం; భవిష్యవాదం.*

ఇటలీలో 1909 సం॥లో మారినెట్టి అనే కవి ప్రచురించిన ఒక వాదవివరణ పత్రాన్ని *(manifesto)* మూల స్రోతస్సుగా స్వీకరించి బయలుదేరిన ఒక కళావాదం. ఆ తరవాత సంవత్సరంలో ప్రముఖ చిత్రకారులు- కార్లో కర్రా (1881-), ఉంబర్టో బోచియోని (1882-1916), లుయిగీ రొస్సోలో (1885-1947), జియకామోబల్లా, జీనోసెవెరినీ (జ. 1883) అనేవాళ్ళు- ఈ వివరణ పత్రాన్నే సమర్థిస్తూ, ఇంకొక వివరణ పత్రాన్ని తమ సంతకాలతో ప్రకటించారు. కళకు చెందిన సాంప్రదాయిక భావనలతో దాదాపుగా అన్నింటికీ ఈ అనాగతవాదులు స్వస్తి చెప్పారు. ఆనాడు ఉచ్ఛస్థితిలో ఉన్న స్థూలతావాదాన్ని సైతం, చేతన రహిత వాదమన్నీ, ఈ భావన పాతపడిపోయిందనీ వారు నిరసించారు అయినా అనాగతవాదపు చిత్రాలకూ, స్థూలతావాద చిత్రాలకూ కూడా వర్తించే కొన్ని సామాన్య లక్షణాలున్నాయనటం యథార్థం కాలమునూ, దేశమునూ రెండింటిని ఒకే ఒకే సమయంలో సూచిస్తూ, అతి తీవ్రమైన గతిశీలతతో వ్యక్తమయ్యే చిత్రం రూపొందించే లక్ష్యం గ్రహించినది అనాగత వాదం. యాంత్రికత, వేగం అనేవి ఇందులోని పరమోద్దేశాలు. 'శక్తిరేఖలను' ప్రాతిపదికలుగా, వస్తువుల రూపాలను చిత్రించాలనటం వీరి వాదం. చలనంలో ఉన్న జంతువులు, తమకు సహజంగా ఉండే కాళ్ళకన్న, ఎక్కువ కాళ్ళు గలిగి ఉన్నట్లు వీళ్ళు చిత్రించేవారు వీళ్ళ చిత్రాల రంగులు అతి కాంతివంతములై, కొట్టవచ్చినట్లుండేవి. ప్రథమ ప్రపంచ యుద్ధం అంతమయ్యేనాటికి ఈ వాదం నామావశిష్టమైనా, 20 వ శతాబ్దిలోని కళావికసనగతికి ఇది కూడా కొంత రకు తోడ్పడ్డదనటం సమంజసం. దాడావాదం అధివాస్తవికతావాదం, అమూర్తతావాదం స్థూలతావాదం ఈ వాదపు ప్రభావానికి కొంతవరకు లోనైనాయి.

G

Gadroon : *అంచు నగిషీ*

లోహపు పాత్రలపై అంచులను అందంగా లోపలికి మడవటం, వెండి పాత్రల తయారీలో ఇవి అధికంగా కనపడుతుంది

Gahn s blue . *గానీయ నీలిమ.*

కోబాల్టు నీలిమ వాడుకలోకి రాక పూర్వం, వ్యాప్తిలో ఉన్న ఒక విధపు వర్ణం జర్మనీలో 1777 లో మొదట దీన్ని తయారు చేశారు ఇది కోబాల్టు నీలిమ కన్నా నాణ్యతలో తక్కువ

gaine : *చతుష్కోణి.*

శిల్పంలో శిరస్సునూ, భుజములనూ విస్తరంగా మలచి, కింది భాగాన్ని అస్పష్టంగా చతుష్కోణ రీతిలో వదలివేయడం ఇటువంటిది ఈజిప్టు, గ్రీసు దేశాల ప్రాచీన శిల్పాలలో కనపడుతుంది.

gallery . *శ్రేణిక; గేలరీ.*

gallery tone : *శ్రేణికా స్థాయి.*

తైలవర్ణ చిత్రాలపై పూసిన వార్నిషు కాలక్రమాన పచ్చబడిపోవటం వల్లనూ, దుమ్ము, మడ్డి అతుక్కొని పోవటంవల్లనూ, చిత్రపు వర్ణస్థాయిలో కలిగే తగ్గుదలను సంభావనా పూర్వకంగా పేర్కొనటంలో వాడే పదం. ఇటువంటి తగ్గుదలను, 19 వ శతాబ్ది చివరలోను, 20 వ శతాబ్దంలోనూ శ్లాఘించేవారు. కొందరు చిత్రకారులు, కావాలని తమ చిత్రాల వర్ణాలలో ఇటువంటి తరుగుదలను కల్పించేవారు.

gall stone : *పిత్తశిల.*

ప్రస్తుతం వాడుకలో లేని ఒక పచ్చని రంజక వర్ణద్రవ్యం ఎద్దుతాలూకు పిత్తకోశం నుంచి దీన్ని తయారు చేసేవారు.

gallipot : *కుంభిక.*

ఒక చిన్న పింగాణీ గిన్నె ప్రయోగ కాలంలో సూనెలను, మాధ్యమాలను, ఇందులో ఉంచుతారు

galvanised metal : *గాల్వానిత లోహం.*

విద్యుత్ సహాయంతో తుత్తునాగపు పైపూత పట్టించిన లోహం ఈ పూతవల్ల తుప్పు పట్టటం జరగదు

gamboge *కాంభోజ స్వర్ణం*

కాంతివంతమూ, పారదర్శకమూ అయిన బంగారువన్నె పసుపురంగు గార్సినియా అనే పేరు గలిగి, ఆగ్నేసియాలో పెరిగే, ఒక విధపు చెట్ల జిగురు నుంచి ఇది తయారవుతుంది కాంపూచియా, థాయ్‌లాండు దేశాలలో ఇది ఎక్కువగా లభిస్తుంది. మధ్యయుగాలనుంచి ఈ రంగు వాడుకలో ఉన్నది. కాని ఇటీవల, కోబాల్టు పసుపు దీని స్థానం ఆక్రమించింది తైలవర్ణంగా ఉన్నప్పుడు ఇది పేలవంగా ఉంటుంది నీటిరంగుగా ఉన్నప్పుడు, ఎండ తగిలితే, త్వర త్వరగా తేజస్సు కోల్పోతుంది. వార్నిషులకు చాయ రావడంకోసం ప్రస్తుతం ఇది వాడుకలో ఉన్నది ఇది సారాయీలలో కరుగుతుంది

gammadion : *మూల స్వస్తిక.*

గ్రీకు అక్షరాలలోని 'గమ్మా' అనే అక్షరాన్ని నాలుగువైపులనుంచీ చిత్రిస్తే కలిగే



మూలస్వస్తిక

ఎడమవైపుది స్వస్తిక కుడివైపుది గ్రీకుసిలువ

ఆకారం దీనినుంచి స్వస్తికనూ, గ్రీకు శిలువనూ రూపొందించవచ్చు

ganosis : మైనపుపట్టు

చలువరాతి శిల్పాలపై, మసకరీతిలో మైనపుపూతను అమరించటానికి ప్రాచీన గ్రీకులు అవలంబించిన ఒక విధానం

gargoyle : *సోమసూత్రం.*

ఒక భవనపు కపోతపాళినుంచో, మిద్దె పిట్టగోడనుంచో, నీరు బయటకు పోవటానికి వింతరీతిలో-మానవ ముఖరూపంలోనో, జంతు ముఖరూపంలోనో-రూపొందించిన ఒకతూము.

garnet : *వజ్రోపలిక.*

వజ్రంలాగా మిల మిల మెరిసే తక్కువ రకమైన రాతి పలుకు.

garnet paper : *వజ్రపత్రం.*

ఇది ఒక విధమైన గరుకు కాగితం. ఇది ఇంచుమించుగ మెరుగు కాగితం (ఇసుక కాగితం) లాగానే ఉంటుంది కాగితంపై వజ్రోపలికలను అంటజేయటం వల్ల ఇది రూపొందుతుంది; ఇది లేతగులాబి వన్నెలో ఉంటుంది

garzone *కళాంతేవాసి.*

కళాకారుడి దగ్గర శిక్షణ పొందుచున్న వాడు. 'గార్‌జోని' అనునది ఇటాలియన్ భాషాపదము.

gas black : *వాయుకాళిమ,*

కర్బన కాళిమకు ఇంకొక పేరు.

gate[1] : *అరరం.*

(చూ; *sprue*)

gate [2]: *కుల్యా.*

లోహ శిల్పాలను పోతపోసేటప్పుడు, కరగిన లోహం ప్రవహించేందుకు, మూలవాహిక నుంచి నిర్మించే సన్నటి కాలువ.

gaude yellow : *మెఱుపు పసిమి;*

హరిద్రకానికి మారుపేరు.

ganze : *విరళిక.*

gelatin : *జలాతిని, జంతులేపం, వజ్రలేపం; వజ్రిక*

జంతువుల మాంసాదులను ఉడికించి చేసిన మేలురకపు బంక.

gel-coat . *కరువుపూత*

పాలిమర్ యక్షధూపాలను ఉపయోగించి పోత పోయటంలో, డొల్లస్యకు పైన మొదట్లో పట్టించే యక్షధూపపు పూత.

Gellert green . *గెల్లే హరితం.*

ఒక రకమైన కోబాల్ట్ హరితం

gel medium : *పకుల మాధ్యమం*

జలాతినీ పొరను స్ఫురింపజేసే రీతిలో పట్టించటానికి అనువుగా తయారయ్యే ఒక పూతరంగు

general effectiveness *ఔత్సర్గికసార్థకత.*

genre painting : *నిత్యజీవన చిత్రణ*

దైనందిన జీవన విధానాల చిత్రణ.

Seometric : *జ్యామితీయ*

geometric abstraction : *జ్యామితీయ వివిక్తత; జ్యామితీయ సారాంశత; జ్యామితీయ నైరూప్యం*

జ్యామితీయ రూపాలతో కూడిన వివిక్త రూప చిత్రణ ఇది సరళ రేఖలు, వృత్తాలు, చతురశ్రాలు దీర్ఘ చతురశ్రాలతో కూడి ఉంటుంది దీన్నే శాస్త్రీయ వివిక్తత (సారాంశత) అంటారు వీటికన్నీ వివిక్తతా వాదానికీ మధ్య స్పష్టమైన భేదం ఉంది. పారమ్యవాద ప్రతిపాదకుడైన మాలెవిక్, నవ కల్పన వాద ప్రతిపాదకుడైన మాండ్రియన్, దీనికి మార్గదర్శకులు

geometric period : జ్యామితీయ యుగం.

హెల్లెనీయ కళలోని ద్వితీయ ఘట్టం (క్రీ పూ 900 - 700). ప్రస్తుతం ఈ కళా కాలానికి చెంది లభించే వాటిలో,



హెల్లెనీయ పాత్రి (జ్యామితీయ యుగం)

పర్ణ వృత్తాలు, సమానాంతర రేఖలు, సర్పిలాలు, తదితర జ్యామితీయ రూపాలు కలిగిన పాత్రలు ఉన్నాయి. ఈ ఘట్టపు చివరిదశలో ఇట్లాంటి అలంకారాలలో మనుష్య జంతు రూపాలకు స్థానం లభించింది.

Georgian style : జార్జియ శైలి.

ఆంగ్లదేశాన్ని వరసగా పాలించిన హానోవర్ వంశీయులలో మొదటి ముగ్గురి కాలంలో (1714-1820) వివిధ కళారంగాలలో వాస్తువు, అలంకరణ, గృహోపకరణ సామగ్రి, వెండి పనితనం-వీటిలో వర్ధిల్లిన ఆంగ్లదేశీయ కళాశైలికి, సర్వ సాధారణంగా ఉపయోగించే పదవిశేషం.

Georgian white : జార్జియా పాలరాయి.

అమెరికాలో లభించే మేలిరకపు పాలరాయి. శిల్పానికి ఇది చాలా చక్కగా ఉపకరిస్తుంది.

German black : జర్మన్ కాలిమ.

బిందు కాలిమకు పర్యాయనామం.

gesso : తెల్లలప్పం; శ్యానకం.

పూతపనికోసం ఉపయోగించటానికి తయారుచేసిన సీమసున్నం, సర్వీసుల మిశ్రమం కొయ్యపైన, పొరచెక్కపైన అలంకరణను రచించటానికి, దీన్ని ఉపాధిగా వాడవచ్చు. పూతకు ఉండవలసిన గట్టితనాన్ని బట్టి, సర్వీసు కలపవలసిన పరిమితి నిర్ణయించబడుతుంది. పూత పూసినతరవాత మెరుగు కాగితంతో దుద్దితే ఆ ఫలకం దంతపు దావిలాగా కనపడుతుంది. బిగురు వర్ణాలను వేయటానికి, ఈ పూత ఎంతో అనువుగా ఉంటుంది. అయినా ఇది పెళుసుగా ఉండటం వల్ల, శాటికపై పూతకు అనువుగా ఉండదు.

మధ్యయుగం నాటినుంచి ఇవి యూరపులో, వాడుకలో ఉన్నది. ప్రస్తుతం, కుందేలు చర్మంనుంచి తయారైన సర్వీసును దీని తయారీకి వాడుతున్నారు. అమెరికాలో తెల్ల లప్పానికి బదులుగా పాలిమర్ వర్ణాలనే వాడుతున్నారు

gesso duro *గట్టి లప్పం*


సర్వీసు ద్రావణంతో గట్టిపరచిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఇది మన్నిక కలది; అచ్చులో పోసి లతలు మొదలైనవి చిత్రించేటప్పుడు ఉపయోగపడుతుంది

giallolino (giallorino) అద్దుపసిమి.

సీసంనుంచి తయారయ్యే ఒక విధమైన కాంతి నిరోధక వర్ణానికి ప్రాచీననామం

gilder's cushion : *నగిషీవాని దిండు.*

లోహపు నగిషీ పనిచేసేటప్పుడు, లోహపత్రాన్ని ఉంచుకోవటానికి ఉపయోగించే



నగిషీవాని దిండు (ఎగువ సాధారణ రూపం, నడిమీది కుంచె, దిగువన దిండును తెరచినప్పటి రీతి)

దిండు ఈ దిండుపై లోహపత్రాన్ని ఉంచి, చదునుచేసి కావలసిన పరిమాణాలలో కోస్తారు 6x12 అంగుళాల ప్రమాణంగల కొయ్యపలక పై దూదినుంచి, దానిపై మెత్తని చర్మాన్ని కుట్టి, ఈ దిండును తయారు చేస్తారు వెనక భాగంలో పట్టుకోవటానికి అనువుగా, తోలుతో రెండు ఉంగరాలను కుడతారు ఒక ఉంగరం, బొటనవేలిని దూర్చి పట్టుకోవటానికి; రెండోది నగిషీ పనిచేసే అతడు కత్తిని ఉంచుకోవటానికి ఉపయోగపడుతాయి

gilder's knife : *నగిషీవాని కత్తి.*

లోహపత్రాన్ని కావలసిన పరిమాణం, ఆకారాలలో కత్తిరించటానికి ఉపయోగించే కత్తి ఇది బత్తాయిచాకు ప్రమాణంలో ఉంటుంది. స్వల్పంగా వంగే గుణం కల ఈ కత్తికి, ఆవశ్యకమైన పదును మాత్రమే ఉంటుంది పదును ఎక్కువగా ఉంటే, దిండును కూడా అది కోసివేసే ప్రమాదం ఉంది

gilder's tip : *నగిషీ కుంచె*

ఉడుత వెంట్రుకలతో తయారుచేసిన కుంచెవంటి సాధనం చాలా పలుచని లోహ పత్రాలను దీని సాయంతో పట్టుకొని, కావలసినచోట అతికించవచ్చు

gilder's wax : *నగిషీ మైనం*

వేడిచేసిన లోహపత్రాన్ని నగిషీ పనిలో అంటించే విధానంలో, పత్రానికి మెరుగు తేవటానికి ఉపయోగించే ద్రవ్యం. దీన్ని తామ్ర కిట్టం (కిలం), పటిక, తేనెమైనాలను కలిపి తయారు చేస్తారు. దీన్ని లోహపత్రంపై పూసి, వేడిచేస్తే మెరుగు వస్తుంది.

gilding : *లోహారంజనం; లోహలేపనం.*

లోహం పులిమినట్లు కన్పించటానికి చిత్రాలపైనా శిల్పాలపైనా, పలచని లోహపుపొరను అతికే కళ ఇందుకు, లోహపు పొడులను బంధకంతో కలిపి వాడవచ్చునుగాని, అటువంటి ప్రక్రియ వల్ల ఫలితం సంతృప్తికరంగా ఉండక, చౌకబారుగా ఉంటుంది. బంగారు, వెండి, పల్లేడియం లోహాల పత్రాలను, దీని కోసం శిల్పంలో, చిత్రలేఖనంలో వాడతారు. దచ్చిలోహం, అల్యూమినియం పత్రాలు చౌకగా దొరకటం వల్ల, బంగారు, వెండి పత్రాలకు బదులుగా వాటిని వాడటం ఉంది. లోహపత్రాలను వాడటం, లోహపు పొడులను వాడటంకన్నా శ్రేష్ఠతరం.

giorn : *దినకృషి.*

భిత్తిచిత్రణ పద్ధతిలో ఒకరోజున చిత్రించిన భాగం

Giotteschi : *గియొత్తీయులు.*

గియట్టో డి బోన్‌డోన్ (1267?-1337) అనే సుప్రసిద్ధ ఇటాలియన్ కళాకారుడి శైలి వల్ల ప్రభావితులైన చిత్రకారులు.

gisant : *శవ శిల్పం.*

శయనించినట్లు రూపొందించిన శిల్పం. ఇటువంటి దాన్ని సాధారణంగా మృతుల సమాధులపై చెక్కేవారు. గోథిక కళలో మృతుల రూపాలను, ఒక వైపున జీవచైతన్యంతో ఉన్నట్లూ ఇంకొక వైపున క్రిములతో నాశనమవుతున్న శవ రూపంలో ఉన్నట్లూ చెక్కేవారు. మొదట్లో ఇటువంటి సమాధి శిల్పాలను, మృతుల గౌరవార్థం చెక్కేవారని భావించవచ్చు.

glair : *గుడ్డు జిగురు.*

కోడి గుడ్డులోని తెల్లటిజిగురులో కొంచెంగా నీరు కలిపి ఒక రాత్రి అంతా నిలవ ఉంచి, లోహ పత్రాన్ని అతకటానికి ఉపయోగించే ఒక రకపు జిగురు. ప్రస్తుతం దీనికి బదులుగా చర్మంతో తయారుచేసిన సర్విసునే వాడుతున్నారు.

glass-etching : *కాచసూచీచిత్రణం; కాచదంశనం.*

glassine paper : *గాజుకాగితం; కాచపత్రం.*

పలచగా ఉండి, సంపూర్ణంగాగానీ, పాక్షికంగా గానీ, పారదర్శకంగా ఉండే నునుపైన కాగితం దీనికి మైనపు పూతపూసి, తైల వర్ణ చిత్రాలకు రక్షణకుగాను, అతకవచ్చును; అవసరం లేనప్పుడు సులభంగా తీసి వేయవచ్చు.

glass-lining : *గాజుతట్టు.*

glass maker : *కాచకుడు; గాజుపనివాడు.*

glass painting : *కాచచిత్రణం.*

1. పింగాణిపనిలో ఉపయోగించే రంగులను గాజుముక్కలపై వేసి, బట్టీలో కాల్చి, అతికి చిత్రాలను తయారుచేసే పద్ధతి

2 తైలవర్ణాలు, గహన వర్ణాలు, నీటివర్ణాలతో పారదర్శకంగా ఉండే అద్దంపై చిత్రించటం.

glass prints : *కాచ ముద్రాంకాలు.*

ఒక విధపు ముద్రాంకాలు. ఒక ఆకృతిని, ఒక కాచఫలకంపై ఆలిఖించి, దాని దిగు

వన ఒక గ్రహణశీలిత కాంతిలేఖన పత్రా (*senstized photographic paper*) న్ని ఉంచి, ఆ పత్రాన్ని సూర్యతప్తం చేయటం ద్వారా ఇటువంటి ముద్రాంకాన్ని తయారు చేస్తారు.

glaze : తారళ్యం; మెఱుగు ;ద్యుతికం.

1 తైలవర్ణ చిత్రంలో రంగులు, ఆరిన తరవాత పలచగా వేసిన తైల వర్ణపు పూత ఈ పూతవల్ల రంగులు పారదర్శకాలుగాను, కాంతిమంతములుగానూ కన్పిస్తాయి.

2. పింగాణి సామగ్రిని కాల్చినప్పుడు మెఱుగు రావడానికోసం పూసే పూత; ఆ విధంగా వచ్చిన మెరుగు

glaze of art colour : తైలవర్ణ ద్యుతి

glazier : ద్యుతికారుడు.

glazing : ద్యుతి కల్పన.

gloss : స్నైగనిగ్యం; నిగనిగ; పరిశోభ

చిత్రాలపై ఉండే అద్దంవంటి మెరుగు. 19 వ శతాబ్దిలో ఇటువంటి మెరుగుకు ఎక్కువ ప్రాధాన్యాన్ని ఇచ్చేవారు. ప్రస్తుతం కళాకారులు, ఇటువంటి మెరుగును తేవటానికి అంతగా ఇష్టం చూపరు.

glossy : నిగనిగని.

glow : పరిదీప్తి.

glowing : పరిదీప్త.

glue (1) : జిగురు; సరేస్సు.

రెండు వస్తువులను అతకటానికి పనికివచ్చే బంక పదార్థం. దీన్ని నీటిలో కలిపివాడతారు.

glue (2) : వజ్రలేపం; వజ్రిక

జంతువుల తోలూకు చర్మాలతోను. ఎముకలతోను తయారయ్యే ఒక జిగురు పదార్థం. ఇటువంటి వాటిలో కుందేలు చర్మాలతో తయారుచేసేది అతి ప్రశస్తం. ఇది చిన్న చిన్న ముక్కలుగాను బిళ్ళలుగాను లభిస్తుంది వేడిచేయటంవల్ల దీని గుణాన్ని తీవ్రంగా మార్చవచ్చు.

glue cut-out method : వజ్రికా ఛాదన పద్ధతి

(చూ : *block-out stencil method*)

glycerin : గ్లిసరిన్

స్వచ్ఛమూ, విషరహితమూ ఛారవంతమూ అయిన ఒక విధపు ద్రవపదార్థం. నీటిలో, ఆల్కహాలులో ఇది చక్కగా మేళవిస్తుంది.

glyphic art : పరికల్పన కళ.

నిడుపుగా, గాడి మాదిరిగా రూపాలుండే శిల్పకళ ఇది అమెరికాలోని ప్రాచీనవాసులైన 'మాయా' ప్రజల నాగరికతలో కన్పించే శైలీకృతమైన కళ.

glyptic art . రత్న శిల్పం.

1. విలువగల రాళ్ళపై చెక్కిన రూపం, అలంకరణం

2. మట్టిలో మలచిందిగాక, రాతిలో మలచిన శిల్పం.

Gmelin s blue : మేలిన్ నీలిమ.

అతిసాగరిక నీలిమకు ఇంకొక పేరు.

goffer or gauffer : రేకంచు.

1. పుస్తకాల అట్టలపై, పలచని లోహపు రేకు అతకటానికి అనువుగా, ఉబ్బెత్తుగా గాని, లోతుగా గాని చేసే పనితనం.

2 పైపనికై వాడే సాధనం

golden glow : స్వర్ణదీప్తి.

golden mean or golden section

రమ్యతా నిష్పత్తి

చిత్రాలు, శిల్పాలు, వాస్తు నిర్మాణాలలో ప్రమాణాల నిష్పత్తిని నిర్ణయించే నియమం. ఇది ఆకారంలోని భాగాల ప్రమాణ నిష్పత్తిని నిర్దేశిస్తుంది. ఈ నియమం ప్రకారం పాదం నుంచి మోకాలువరకు ఉండే కొలత, కాలి ప్రమాణంలో సగం ఉండాలి. అట్లానే కాలి ప్రమాణం, మొత్తం దేహ ప్రమాణంలో సగం ఉండాలి. ఇటువంటి ప్రమాణాలను వాస్తుశాస్త్రంలో కూడా నిర్ణయించారు. యూక్లిడీయ సిద్ధాంతాన్ని అనుసరించి, క్రీ.పూ. 1 వ శతాబ్దిలో, విట్రూవియస్ అనే అతడు తన సిద్ధాంత గ్రంథం 'డి ఆర్కిటెక్చురా'లో, ఈ నిష్పత్తి నియమాన్ని సూచించాడు. యూరపీయ పునరుజ్జీవన కాలంలో లూకా పాసియోలి అనే అతడు 'పవిత్ర ప్రమాణము' (డివినా ప్రపోర్షనే) అనే గ్రంథాన్ని, ఈ విషయాన్ని తెలుపుతూ, రచించగా, లియోనార్డో డా వించి దీనికి కావలసిన చిత్రాలు రచించాడు. ఈ సిద్ధాంతాన్ని పేరుతో పేర్కొనకుండా, స్థూలతా వాదులు కొందరు 'సెక్షన్ డి'ఆర్' అనే పేరుతో ప్రవర్తింపచేసి, ఒక పత్రిక నడిపి, ఒక ప్రదర్శన నిర్వహించారు.



రమ్యతా నిష్పత్తి గోభూమి ప్రకృతి దృశ్యం, (17వ, శతాబ్ది, అజ్ఞాత ఇటలీయ చిత్రకార రచన, శాటికపై తైల చిత్రణ, క్షితిజరేఖ, చెట్టుయొక్క బోదెతో కలియుచోట కేంద్రమునకు ఏడమభాగమున చిత్రపు కాంతి బిందువు రూపొందగా, ఆ బిందువు-కుడి యెడమల దూరమున, ఎగువ దిగువల కొలతన-ఎనిమిదెంట అయిదు భాగముల దూరాన కుదురు కొన్నది)

gold leaf : స్వర్ణపత్రం; బంగారు వరకు

లోహరంజన ప్రక్రియ కోసం రేకుగా కొట్టబడిన బంగారం. బంగారం అతిమెత్తని

లోహంకావటంవల్ల, కాంతికి ఎదురుగా ఉంచి నప్పుడు వెలుతురు చొరబడేంతగా పలచని రేకుగా కొట్టవచ్చు. అప్పటికీ అది మెరుగును కోల్పోదు.

స్వర్ణపత్రం, మూడు అంగుళాల చదరం గల, 25రేకులుండే పుస్తకపు రూపంలో లభిస్తుంది ఇది రిబ్బనులాగా పొడుగు పీలిక లుగా లభిస్తుంది. స్వచ్ఛమైన స్వర్ణపత్రం 23½ వన్నె (కేరట్లు) కలిగి, 1/300,000 అంగుళపు మందంలో లభిస్తుంది ఇటువంటివి సుమారు 2,000 పత్రాలు 2 1/2 తులం తూకం ఉంటాయి. 18 1/2 వన్నె, లేదా 16 వన్నె గల స్వర్ణపత్రాలు కూడా లభిస్తాయి గాని, అవి అంత పలచగా ఉండవు స్వర్ణ పత్రాలను చిత్రాలలోను, శిల్పాలలోను, ఇతర మైన అలంకరణలలోను ఉపయోగిస్తారు. జిగురు రంగు చిత్రాలలో ఇది ప్రముఖ పాత్ర వహించింది.

gold paint : *బంగారు రంగు*

బంగారు వర్ణంగా కన్పించటానికి ఉప యోగించే కంచుపొడి ఇదే విధంగా వెండి రంగుకై, అల్యూమినియం పొడిని వాడతారు. ఈ రెండూ తగినంత మన్నిక కలవికావు; కాబట్టి చిత్రాలలో వాడటానికి అనువైనవికావు

gold powder : *స్వర్ణ చూర్ణం, బంగారు పొడి.*

పొడిగా చేసిన బంగారం, పురాతన కాలపు గ్రంథాలలోని చిత్రాలలో, ఈ పొడిని బంధ కంతో కలిపి వాడేవారు. ఇది స్వర్ణ పత్రం కన్నా విలువైనది. కాబట్టి లభించటం కష్టం. ప్రస్తుతం, విలువైన పింగాణీపాత్రల అలంకర ణలో మాత్రమే వాడుతున్నారు స్వర్ణ పత్రాలకు తేనెను నీటిని కలిపి, గాజు రోలులో వేసి, దంచి పొడిచేయవచ్చు ప్రస్తుతం వైద్యుతిక విశ్లేషణ (ఎలక్ట్రొలిటిక్) పద్ధతిలో దీన్ని తయారుచేస్తున్నారు.

goldsmith : *స్వర్ణకారుడు; బంగారుపని వాడు*

gold tessare : *సువర్ణ చిత్రపట్టం.*

Gothic art : *గోతిక కళ*

12వ శతాబ్ది మధ్యకాలం నుంచి, 15వ శతాబ్ది మధ్యకాలంవరకు యూరపులో ప్రవ ర్తిల్లిన కళ. ఈ కళలో, తొలి గోతిక కళ 1137 న, ఫ్రాన్సులోని ఆలయ నిర్మాణా లలో ఆవిర్భవించి, క్రీ శ 1200 నాటికి, ఇతరదేశాలకు వ్యాపించింది 13-14 శతాబ్దుల మధ్య ప్రబలిన ఈ కళాశైలిని 'ఉన్నత గోతిక' అని వ్యవహరిస్తారు తరవాత ఈ కళ ఉత్తర గోతికశైలిగా కొంతకాలం ప్రవర్తి ల్లింది. 1400-1420 ప్రాంతంలో ఈ గోతికకళా స్థానాన్ని, పునరుజ్జీవన శైలి ఆక్రమించింది

ఈ కళ వ్యాప్తిలోఉన్న కాలంలో, పెద్దవైన శిల్పాల సృష్టిన్ని పునరుద్ధరించటం జరిగింది ఆ యుగపు చిత్రకళలో గ్రంథచిత్రణ కళ కూడా అత్యున్నత స్థాయికి చేరింది. భిత్తి చిత్రణ, జియొట్టో అనే కళాకారుడి కృషిలో, పరిణతి చెందింది. చిత్రాలలో వెలుగునీడలను చిత్రించ టానికి ప్రాధాన్యం ఈ కాలంలోనే వచ్చింది కాచఖండ చిత్రణకూడా, ఈ కాలంలో అభి వృద్ధి చెందింది.

గోతిక కళ లిపిచిత్రణలో కొత్త పుంత లను తొక్కింది 15వ శతాబ్దంలో గోతిక లిపిచిత్రణ స్థానంలో, రోమక, ఇటాలిక అక్షర పద్ధతులను మానవతావాద సిద్ధాంతులు ప్రవేశ పెట్టారు తరవాత కాలపు ముద్రణ పద్ధతులలో ఇవి ఉపయోగ పడ్డాయి ప్రస్తుతం గోతిక అక్షరాలను వివాహ శుభలేఖలు మొద లైన వాటిలోను, ఇతర అలంకరణలలోను వా డుతున్నారు. నేటి ఆంగ్ల లిపి ముద్రాక్షరాలలో వెడింగు టెక్స్ట్, ఎంగ్రేవర్స్ ఓల్డ్ ఇంగ్లీషు, క్లాయిస్టరు బ్లాక్ అనే అక్షరపు అచ్చుల (టైపు) లలో మాత్రమే గోతిక స్వరూపాలు మిగిలి ఉన్నాయి. సాన్స్ సెరిఫ్ టైపులు అని వ్యవ హరించే వాటిలో - ఫూచరా, వోగ్, ఫ్రాన్ క్లిన్ గోతిక్-అనేవి కూడా గోతిక అక్షరాలే అని అంటారు. కాని యథార్థంగా ఇవి గోతిక లిపిచిత్రణను పోలి ఉండవు.

gouache : *గహనవర్ణ ప్రక్రియ.*

కాంతి భేద్యములైన నీటిరంగులను కాగి తంపై చి తించే పద్ధతి, ఈ విధంగా రూపొం దించిన చిత్రం ఈవిధంగా వాడిన వర్ణాల కాంతి, పారదర్శకవర్ణాల కాంతి కన్నా భిన్నంగా ఉంటుంది. అంతగా తేజోవంతాలు గాని గహనవర్ణాలలో, కొంచెం మోతాదులో సీమసున్నాన్ని కలుపుతారు దీనివల్ల వర్ణాల కాంతి మెరుగెక్కుతుంది. తక్కిన కాంతి భేద్య వర్ణాలను-సూత్రపాత వర్ణాలు, నీటితో కలిసే వర్ణాలు, చీనాతెలుపుఅనే వాటిని-కూడా ఇటువంటి చిత్రాలలో వాడవచ్చు. నీటి వర్ణాలు, సుద్ద రంగులు (*pastels*), కరక్కాయ సిరా (*Indian ink*) లను, తరచుగా గహన వర్ణాలతో పాటు వాడుతున్నారు.

పూర్వకాలం గ్రంథ చిత్రాల రచనలోను, అలతి చిత్రాలు చిత్రించటానికి ఈ గహన వర్ణ ప్రక్రియను ఉపయోగించారు. 16, 17 శతాబ్దాల తరవాత ఇటువంటి చిత్రాలలో మేలి తావు(*High light*)లను సూచించటానికి మాత్రమే, గహనవర్ణాలను వాడటం జరిగింది ప్రస్తుతపు చిత్రకారులు, పారదర్శక వర్ణా లతో రచించే చిత్రాలలో, అక్కడక్కడ గహన వర్ణాలను వాడటమూ, గహనవర్ణ చిత్రా లలో పారదర్శక వర్ణాలను వాడటమూ ఉంది.

gouge[1] : *అర్ధచంద్రాకృతి; నఖాకృతి.*

gouge[2]: వంపు ఉలి.

కొయ్య చెక్కడులో ఉపయోగించే వంపు కలిగిన ఉలి ఆంగ్లాక్షరాలైన V, U ఆకా రాలలో వివిధ ప్రమాణాలలో ఇవి ఉంటాయి.

grace : *లావణ్యం.*

gradation 1 : *అనుక్రమం,*

1. వెలుగునుంచి చీకటి వరకు కలిగే మార్పును, క్రమగతిలో సూచించే ఛాయాం తర రీతి.

2 ప్రక్క-ప్రక్కగా ఉన్న రెండువర్ణాలను ఒకదానిలో ఇంకొక దాన్ని క్రమంగా మేళ వింప జేయుటం

gradation 2 : స్థాయి భేదం.

graffito : ఘుణలేఖనం, త్వరిత్వాలేఖనం.

పురాతత్త్వశాస్త్ర పరిభాషలో, గోడలపైనా, శిలలపైనా అనిచ్ఛాపూర్వకంగా వ్రాసిన అక్షరాలు. ప్రస్తుత కాలంలో, గోడల పైనా, తక్కినచోట్లా వ్యంగ్యంగాను, అస భ్యంగానూ రాసిన వాటికన్నీ, ఈ పదాన్ని

వాడుతున్నారు. ఈపదాన్ని ఆంగ్లంలో దాని బహువచన రూపమైన గ్రాఫితీ అనే రీతిగానే ఉపయోగిస్తారు స్గ్రాఫిటో అనే అలంకరణకు కూడా గ్రాఫిటో అనేపదాన్నే వాడుతున్నారు (చూ: *sgraffito*) గ్రాఫిటో అంటే 'గీయటం' అని అర్థం.

grain : రవ, పలుకు; కణరేఖ.

graining : కణరేఖాకరణం.

1. ప్రత్యేకపు తూలికలు, దువ్వెనలు, స్పాంజీముక్కలతో రంగులనుపూసి కర్రకోతలో సహజంగాకనపడే రేఖలవలె రూపొందించడం.

2. శిలాలేఖన ముద్రణకు అనువుగా శిలాఫలకాన్ని తయారు చేయటం.

3 ముతకగా ఉండే లోహపుపొడులను తయారుచేయటం

grainy : పలుకు వాటం

grand manner : మహారీతి.

ప్రముఖ కళాపరిషత్తుల (అకాడమీల) చే సమర్థితమైన, చిత్రణ శైలులలోని ఒకఉదాత్త శైలి దీనిని గురించి, రెయినాల్డ్స్ అనే ఒక ప్రముఖ ఆంగ్ల రచయిత, కళా విషయాలువివరిస్తూ తాను వెలువరించిన ప్రసంగాలలో మూడోదానిలోను, నాలుగోదానిలోను చర్చించాడు.

granite : నల్లరాయి.

స్ఫాటికం, కణాత్మకం, స్తరరహితం అయిన ఆగ్నేయ శిల; ఇందులో పలుగురాయి, కేదారశిల, అతి సన్నిహితరీతిలో మేళవించి ఉంటాయి.

grape black : గోస్తనీ కాలిమ

ద్రాక్షా కాలిమకు పర్యాయ నామం.

graphic arts : గ్రాఫిక కళలు

లలిత కళలో చిత్రాలకు ప్రతులను వివిధగా తీసే పద్ధతులు. వీటిలో ఉదజాచ్ఛాయా (*Aquatint*), ఖటికారీతి (*Crayon manner*) సూచీ ప్రక్రియ (*Drypoint*); సూచీ చిత్రణ (*Etching*), రేఖాశిల్పం (*Engraving*), శిలా లేఖనం (*Lithography*); అర్ధచ్ఛాయ (*Mezzotint*); ఏకార్థిక (*Monotype*); కౌశేయ లేఖనం (*Serigraphy*), మృదుతల సూచీ చిత్రణ (*Soft ground Etching*); బిందులేఖనం (*Stipple engraving*); దారుతక్ష ప్రక్రియ (*Woodcut*), సిక్థఫలకాల ప్రక్రియ, దారురేఖాశిల్పం (*Wood engraving*) ప్రముఖాలు

graphite paper : నల్లసీసపు కాగితం

ఒకవైపు నల్లసీసం పూసిన పలచని కాగితం. పూసిన భాగాన్ని తెల్లటి కాగితంపై ఉంచి, పైవైపు గీస్తే ఏర్పడే రేఖలను పెన్సిలు గీతలను చెరిపినట్లు సులభంగా చెరిపివేయవచ్చు

grater : అఘట్టకం.


(చూ: *rasp*)

graticulation : జాలీకరణ

(చూ : *squaring*)

graver or burin : పోగర.

లోహంపై గీతలను చెక్కటానికి అనువుగా



పోగరలు (పైనఉన్నవి వివిధ రీతుల పోగరలు, దిగువన పోగరలకు అమర్చే పలురీతుల ఉక్కుపాళీలు · A చదరపువి, B చదునైనవి, C గుండ్రనివి, D గీరేవి, E అండాకారపువి,

తయారుచేసిన ఉక్కుసాధనం ఇది. భిన్న ఆకారాలలోను ప్రమాణాలలోను ఈ సాధనాలు లభిస్తాయి.

gravure : *అభిలేఖనం.*

అంతఃపాతి ముద్రణ ప్రక్రియలకు వర్తించే జాతినామం.

gray : *ధూసరం.*

grease crayon or grease pencil : *వసా ఖటిక లేదా క్రొవ్వు పెన్సిలు.*

పింగాణీ, గాజులపై రాయటానికి పనికి వచ్చే రంగుకణిక. వీటిలోనలుపురంగు దానిని సాధారణంగా కళాకారులు కాగితంపై వాడతారు. దీని కన్నా స్వల్పంగా భిన్నమైన శిలా లేఖన ఖటికను, కళాకారులు ఎక్కువగా అభిమానిస్తారు.

greasy : *వసామయ.*

Grecian purple : *యావనీ ధూమ్రం; త్రైరీయ ధూమ్రానికి పర్యాయనామం*

Greco-roman : *గ్రేకో రోమక*

యూరపీయ కళా చరిత్రలో, హెలెనీయ కళను రోమనులు అనుకరించిన కాలాన్ని (క్రీ పూ రెండో శతాబ్ది ఉత్తరార్ధం; 1వ శతాబ్ది)నికి వర్తించే విశేషణం గ్రీకుల అనేక కళాఖండాలకు, రోమనులు ప్రతిరూపాలను ఎన్నిటినో తయారుచేశారు ఈ ప్రతిరూపాలలోనే ఉత్తమమైన హెలెనీయ శిల్పాలను మనం చూడగలుగుతున్నాం. ఈజిప్టులోని ఫయూమ్ దగ్గర లభించిన శవపేటికపై చెక్కిన రూపచిత్రాలు, గ్రెకోరోమక సంప్రదాయానికి చెందినవే

Greek art : *యవనకళ, గ్రీకుకళ*

(చూ: *Hellenic art*)

Greek cross : *గ్రీకు సిలువ*

+ ఆకారంలో, నాలుగువైపులా సమానంగా ఉండే సిలువ క్రైస్తవ సంస్కృతికి పూర్వం వంటి ప్రతీకాలు ఉండేవి (చూ: *gammadion*).

Greek pottery *గ్రీకు కౌలాలకము; గ్రీకుపింగాణీ.*

ప్రాచీన గ్రీకుల కళలో ప్రాముఖ్యం వహించిన ఒక కళాసృష్టి వారు కూజాలను వివిధ ఆకృతులలోను, ప్రమాణాలలోను నిర్మించే వారు మనుష్య చిత్రాలును, అలంకరణలును, ఆకూజాలపై ఉండేవి హెలెనీయ చిత్రకళా స్వరూపం ఈ కూజాలద్వారానే మనకు విశదమవుచున్నది. చిత్రితములైన ఇటువంటి కూజాలలో ఉత్కృష్టములైనవి పలెన్స

నగరానికి చెందినవి. గ్రీకు కళలోని తదనంతర పరిణామాలు, వీటినుంచే ఉద్భవించాయని పండితుల అభిప్రాయం. ఈ కళకు ఇంకొక స్థావరంగా పేరుపొందినది కొరిన్త్.

green : *హరితము; ఆకుపచ్చ.*

green earth : *హరిత మృత్తిక.*

ఇనప సిలికేట్ కలిసిన మట్టి; ఇది స్వల్ప ఛాయాభేదాలతో లభిస్తుంది. ఇది మన్నికగల వర్ణం ఇస్తుంది. దీనిలో అత్యుత్తమమైనది. మధ్య యూరపు, సైప్రసులలో లభిస్తుంది. ఆ ఉత్తమ మృత్తికలకు క్రమంగా టైరోలీన్, వెరోనా అనే పేర్లున్నాయి; అవి కొంచెం నీలివాకగా ఉంటాయి ఈ మృత్తికలలోనే బొహీమియన్ అనబడేవి స్వచ్ఛమైన ఆకుపచ్చగాను, సైప్రియన్ అనేది కొంచెం పసుపువాకగానూ ఉంటాయి ఈ మృత్తికను నీటితో కలిపి వాడే పద్ధతి, బైజాంటియన్, తొలి ఇటాలియన్ భిత్తిచిత్రాలలో ప్రాముఖ్యం పొందింది. ఇది తైలవర్ణాలకు అంతగా పనికిరాదు

green pigments : *హరిత వర్ణద్రవ్యాలు.*

'పెయింట్ స్టాన్‌డర్డ్' అనే పేరుతోఉన్న ప్రామాణిక ప్రమరణను అనుసరించి, ఈ దిగువ పేర్కొన్న ఆకుపచ్చ వర్ణాలు, నూనెలతో కలిపి చిత్రలేఖనంలో వాడటానికి అర్హమైనవి: విరిడియం, తేలోసియానిన్ హరితం, క్రోమియం భస్మహరితం, కోబాల్టు హరితం

(చూ : *pigment*)

green rouge : *హరిత రాగిక.*

green smalt : *హరిత కాచిక.*

కోబాల్టు హరితానికి ప్రాచీననామం.

green verditer : *హరిత తామ్రిక*

బ్రెమెన్ హరితానికి వ్యాపార నామం.

greenware : *ఆమ సామగ్రి*

తయారుచేసి, ఆరబెట్టి, ఇంకా కాల్చని మట్టి సామగ్రి

grenadilla : *గ్రెనడిల్లా;*

(ఆఫ్రికేయ కృష్ణదారువు).

grid : *తంత్రీ జాలిక*

griffin : *గరుడ సింహం.*

grime : *కాలుష్యం.*

grind : *నూరటం.*

griotte : *ధూమ చంద్రిక*

ధూమ్రపు రంగువాక కలిగిన చలువరాయి. దీనిపై తెల్లటి మచ్చలుంటాయి, పిరనీస్ పర్వతాలలో ఇది లభిస్తుంది మేలి చలువశిలల్లో ఇది యొకటి

grisaille : *ధూసరిక.*

1. నలుపు, బూడిదరంగు ఛాయలతో చిత్రించిన ఏకవర్ణ చిత్రం ఇటువంటి దాన్ని ఎక్కువగా, ఉల్బణ రీతిలాగా కన్పించేట్లు చేస్తారు ప్రాచీన గ్రీకు యుగంలో ఇట్టివి విశేషంగా కనపడతాయి చిత్రాన్ని రంగులతో తయారుచేయటానికి ముందుగా ఇటువంటి దాన్ని చిత్రించటం ఉండేది

2. గాజుపొడి, ఇనుము లేదా రాగి భస్మాన్ని ద్రాక్షసారాయంతో కలిపితే ఏర్పడ్డ మిశ్రమం; ఆ మిశ్రమంలో కొన్ని బంధకాలను కూడా కలపవచ్చు. కాచఖండ చిత్రణంలో, ఒకే రంగు అద్దపు ముక్కలో

వేర్వేరు రంగులను తీసుకొని రావటానికిన్నీ, ఈ మిశ్రమం వాడతారు ఈ మిశ్రమం కనుక్కోవటానికి పూర్వం వేరే వేరే అద్దపు ముక్కలను వాడేవారు ఈ మిశ్రమం సాయంతో సలుపు గోధుమవర్ణం, ఆకుపచ్చ రంగులను ఒకే ఫలకంలో తీసుకొనిరావటం సాధ్యపడుతుంది. గాజుపలక చిత్రంలో జుట్టు, దుస్తులు, కన్నులు మొదలైనవాటిని స్పష్టంగా చూపటానికి ఈ మిశ్రమపు వాడుక తోడుపడుతుంది. వర్ణాల తేజస్సును పెంచటం, తగ్గించటం, మూడాయతనాలను చూపటం కూడా దీనివల్ల సాధ్యమవుతుంది.

3 అలంకరణ పూర్వకంగా ఉండే పింగాణీ మెరుగు. పారదర్శకస్థితి నుంచి కాంత్యభేద్యక స్థితివరకు ఛాయాక్రమాన్ని గాజుపై దీని వలన పొందవచ్చును

groove : *గాడి.*

grotesque 1: *విలక్షణమైన.*

grotesque 2: *విలక్షణ శైలి.*

ఒక అలంకరణశైలి, రేఖాశిల్పంలోను, శిల్పంలోను, ఆభరణాలలోను, మానవ, జంతు రూపాలను వృక్షలతా పత్రాదులతో శైలీకృతంగా రూపీకరించటం దీని లక్షణం. ఇట్లా రూపొందించిన కళాఖండాన్ని లేదా దానిలో ఒక రూపాన్ని కూడ ఈ పేరుతో వ్యవహరిస్తారు. ఇటలీదేశంలో ప్రాచీన కాలంలో సైతం ఇటువంటి కళాకృషి ఉండేదని తెలుస్తున్నది. తరవాత కాలంలో అది లుప్తం కాగా, రేఫెల్ (1483–1520) ఇటువంటి ఆకృతులను పునరుద్ధరించాడని సంభావితం, ఈ నాటికీ అది కొనసాగుతున్నది.

ground : *భూమి; భూమిక.*

1. వర్ణాలను పూయటానికి ఉపయోగపడే తలం; చిత్రణకు అనువుగ ప్రారంభంలో పూసే పూత. కాటికపై తైలభూమికను తయారుచేయటానికి, తెల్లటి వర్ణద్రవ్యాన్ని నూనెతో కలిపి వాడతారు కొయ్యపలకపై భూమికను తయారుచేయటానికి దీన్నిగాని, తెల్లలప్పం (*gesso*) గానీ పూయవచ్చు. పాలిమర్ రంగులు వేయటానికి ప్రత్యేకపు పాలిమర్ భూమికను తయారుచేయాలి.

2. ఉల్బణ శిల్పంలో, ఉబ్బెత్తు రూపాలకు ఆధారమైన తలం

group : *వర్గం; బృందం*

కళాకారుల సమూహం ఇటువంటి వర్గాలు ఒకే శైలికి చెందిన కళాకారులతో ఏర్పడ్డవి కాకపోవచ్చు కొన్ని ఆర్థిక, సాంఘిక, రాజకీయ కారణాలవల్ల, భిన్న సంప్రదాయాలకూ, భిన్న శైలులకూ, భిన్న సౌందర్య సిద్ధాంతాలకూ చెందిన కళాకారులు కూడా ఒకవర్గంగా సంఘటితం కావచ్చు.

grout : మెత్తసున్నం

మొజాయిక్ చిత్రణలో రంగుముక్కలను అతకటానికి ఉపయోగపడే తడిసున్నం లేదా సిమెంటు అలంకరణకు ఉపయోగించే రాళ్ళను, రంగుపలకలను అతకటానికి కూడా దీన్ని వాడుకచేస్తారు.

guide, printmaker's : ముద్రాపక సంజ్ఞ


(చూ. *register mark*)

guild : *నిగమం; వృత్తికార సంఘం*

guilded : *సువర్ణితం;*

guilloche : *నాగబంధాలంకృతి.*

ఒక విధమైన అలంకరణ రూపం



నాగబంధాలంకృతి

ఇందులో రేఖలు పెనవేసుకొని ఉంటాయి.

gum, arabic : *తుమ్మజిగురు.*

అకేషియా (తుమ్మ) జాతికి చెందిన ఒక చెట్టునుంచి లభించే జిగురు. ఇది ఆఫ్రికా, ఆసియా, ఆస్ట్రేలియా ఖండాలలో లభిస్తుంది ఇందులో అత్యుత్తమమైనది ఉత్తర ఆఫ్రికాలో దొరుకుతుంది వేడినీటిలో ఇది త్వరగా కరుగుతుంది దీన్ని జిగురు వర్ణాలలోను, నీటిరంగులలోను బంధకంగా వాడతారు పింగాణిపై మెరుగు బాగా అతకటానికి దీన్ని ఉపయోగిస్తారు. ఔషధాలలోను, తీపి పదార్థాలలోను, కొన్ని పారిశ్రామిక ఉత్పత్తులలోను కూడా దీన్ని ఉపయోగిస్తారు. ఈ జిగురును నీటిలో కరగబెట్టి, బాగా మరగిస్తే దీని స్వభావం మారుతుంది, అప్పుడు నల్లగా మారి, ఘాటైన వాసన వస్తుంది. ఈ జిగురు ముద్దలుగాను, పొడిగాను బజారులో లభిస్తుంది అకేషియా అనేది దీని ఔషధీయ నామం.

gum eraser *తుడుపు రబ్బరు.*

మెత్తగా ఉండే రబ్బరు ముక్క. కాగితంపై పడే మరకలను, పెన్సిల్ గీతలను, కాగితం చిరగకుండా, ఇది తుడిచివేయగలదు.

gum karaya · *కరాయా జిగురు.*

నీటిలో వేసినప్పుడు ఉబ్బే, వృక్ష సంబంధపు జిగురు త్రగాకాంత జిగురుకు బదులుగా దీన్ని వాడవచ్చు (చూ *gum tragacanth*) త్రగాకాంత జిగురుకన్నా దీనివెల తక్కువ చలవ కాగితపు (*marble paper*) తయారీలో దీన్ని అధికంగా వాడతారు.

gumming up : *అతికింపు.*

శిలాలేఖనంలో, రంగు సిరాను నిరోధించవలసిన చోట్ల తుమ్మజిగురు కలిసిన నీటిని పూయటం ముద్రణకు ఫలకాన్ని తయారు చేసేటప్పుడు ఇది తుది ప్రక్రియ. ఈ పూత పూసిన తరవాత ఫలకాన్ని ఆరబెట్టాలి.

gum spirit *నిర్యాస శీధువు.*

gum tempera *జిగురురంగు; నిర్యాస కలలం*

అవిసె నూనెనుగాని, మేలినూనె (*stand oil*)ను గాని, లేదా తారు వార్నిషతో కలిపిన మేలినూనెను గాని, జిగురు కలిపిన నీటితో బాగా కలిపి, దానిలో కళాకారులు వర్ణాలను వేసి నూరినప్పుడు తయారయ్యేది. దీనిలో స్వల్పంగా గ్లిసరీనును కూడా కలుపుతారు. ఇట్లా తయారుచేసిన వర్ణంతో చిత్రించే పద్ధతిని కూడా ఈ పేరుతోనే వ్యవహరిస్తారు. ఈ వర్ణాలు కాంతిమంతాలుగా ఉండి చిత్రకారులు పనిచేయటానికి సులువుగా ఉంటాయి. నీరు తగలగానే చెడిపోక, ఇవి మన్నికకలిగి ఉంటాయి.

gum thus : *తూసిబంక.*

(: *rosin*)

gum tragacanth · *త్రగాకాంత జిగురు.*

ఆసియామైనరులో ఉండే 'ఆస్ట్రిగాలస్' వృక్షజాతి చెట్లనుంచి లభించే జిగురు. ఇది బూడిద లేతపసుపు రంగులలో ఉండి చిన్న చిన్న ముక్కలలోను పొడి రూపంలోను లభిస్తుంది. నీటిలో నానబెట్టినప్పుడు ఇది మెత్తని పారదర్శకపు ముద్దగా తయారవుతుంది దీన్ని సుద్దకణికెలు (*pastels*) తయారుచేయడంలో బంధకంగా వాడతారు. ఔషధ యోగాలలోను, పారిశ్రామికోత్పత్తులలోను, పింగాణికి మెరుగును అతకటానికీ కూడా దీన్ని వాడతారు.

gypsnm : *ముగ్గు సున్నం.*

ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే ఒకఖనిజ విశేషం దీని రాసాయనిక నామం హైడ్రస్ కాల్షియం సల్ఫేట్. కళారంగంలో దీనికి ఎన్నోవిధాలుగా వినియోగం ఉంది.

H

Haarlem blue : *హార్లెం నీలిమ.*

Haarlem school : *హార్లెమ్ సంప్రదాయం.*

15 వ శతాబ్దపు ఉత్తరార్థంలో, హాలండు దేశంలోని, హార్లెమ్ నగరంలో చిత్రకారులు ప్రవర్తిల్ల జేసిన సంప్రదాయం వీరు అప్పటిలో ప్రచారంలోఉన్న ఫ్లెమిష్ సంప్రదాయానికి భిన్నమైన శైలిని అవలంబించిన తొట్టతొలుతటి చిత్రకారులు వీరిలో ప్రముఖుడు జీక్ట్ జెన్ టాట్ సింట్ జాన్ తక్కినవారిలో చాలామంది పేర్లు తెలియవు. దాదాపు 1600 నాటికి హార్లెమ్ నగరం, డచ్చికళకు ప్రధానకేంద్రమై, ప్రామాణిక కళకు వరవడి దిద్దగలిగింది.

habit : *అలవాటు, వ్యావహృతి.*

hachure : *బిందులేఖనం.*

బిందువులతో ఒక విషయాన్ని సూచించే ఒక విధపు వర్తన ప్రక్రియ; ముఖ్యంగా దేశపటరచనలో భూతలరీతిని తెలియజేయటంలో ఇది వినియుక్తమవుతున్నది.

Hague school : *హేగ్ సంప్రదాయం.*

క్రీ శ. 1860 నుంచి 1900 వరకు హేగ్ నగరంలో కళాకృషిని సాగించిన డచ్చి కళాకార బృందం. తమకు ఎంతో బాగా తెలిసి ఉండే తమ పరిసరాలను వాస్తవికరీతిలో చిత్రించటం వీరి లక్ష్యం.

half length : *అరనిలువు.*

(చూ : *canvas sizes, portrait*)

half-lifesize : *జీవప్రమాణార్ధం.*

half-relief : *అర్ధోల్బణం*

(చూ : *relief*)

halftone : అర్ధస్థాయి.

1. ఒక వర్ణం యొక్క అతిగాఢ, అతి శ్లక్ష్ణ ఛాయలకు మధ్యగా ఉండే ఛాయ.

2. ముద్రణలో బిందువులుగా విభజించి ఉంచిన ముద్రణ ప్రదేశం అర్ధస్థాయి యొక్క సాంద్రతను అనుసరించి, చుక్కలను దూరంగానో, దగ్గరగానో అమరుస్తారు. చుక్కల ప్రమాణంలో కూడా భేద ముంటుంది. చుక్కల మధ్య దూరం ఎక్కువగా ఉంటే రంగు లేతగాను, దగ్గరగా ఉంటే ముదురుగానూ కన్పిస్తుంది. అంతఃపాతి, తలలేఖా, ఉల్బణ ముద్రణ ప్రక్రియలు మూడిటికీ అనువైన అర్ధస్థాయికములను తయారు చేయవచ్చు

hallmark : ప్రమాణముద్ర

బంగారు, వెండి వస్తువుల విశుద్ధతను తెలియజేయుటానికి సాధారణంగా వాటి వెనుక భాగంలో వేసే ముద్ర. లండనులోని బంగారు పనివారి కేంద్రస్థానమైన 'గోల్డ్‌స్మిత్స్‌హాలు' ను బట్టి ఆంగ్లంలో హాల్‌మార్క్ అనే పేరు వచ్చింది.

handle : పిడి.


hand-mounting iron : హస్త సమారోపకం.

అలేప సమారోపణం కోసం ఉపయోగించే వేడి ఇస్త్రీపెట్టె దీన్ని అలేప సమారోపకం లేనప్పుడు వాడతారు.

[illegible] (printing : చేయమరిక (అచ్చుపని).

hand vise : చేపట్టు.

ఒక విధమైన పటుకారువంటి పరికరం;



చేపట్టు

సాన చక్రానికి, ఒక వస్తువును అంటిపెట్టి ఉంచటానికై దీన్ని వాడతారు.

Hansa yellow: హంస పీతం.

ఒక విధమైన సంయోజిత పీత వర్ణ ద్రవ్యం 20వ శతాబ్దిలో జర్మనీలో మొదటిసారిగా దీన్ని తయారుచేశారు.

happening : ఫలసిద్ధి

'పరిసర కళా' ప్రక్రియావిశేషాలలో ఒకటి. దీన్ని యూరపులో 'మెనిఫెస్టేషన్' లేదా 'రియలైజేషన్' అంటారు. హేపినింగ్ అనే పదాన్ని 1950లో తొలిసారిగా అల్లాన్ కాప్రోల్ ఉపయోగించాడు ఇవి చిన నాటికల వంటివి. వీటిలో నటన క్రమబద్ధంకాక సూచనాత్మకంగా ఉంటుంది. ప్రేక్షకులు రంగస్థలానికి ఎదురుగా కూర్చొని ఉన్నను. ప్రేక్షకుల మధ్యకు నటకులు వచ్చి అక్కడ నటించటం కూడా సంభవిస్తుంది.

hard-edge painting : విశిష్ట చిత్రణ.

చిత్రరూపాలను, రంగులు, రేఖల సహాయంతో-స్పష్టంగా తొలుతనిర్దేశించి చిత్రాలను చిత్రించే ప్రక్రియ. ఇటువంటిది ప్రాతినిధ్యకళలోకన్నా జ్యామితీయ వివిక్త కళలో సుసాధ్యం.

hardener : దృఢకరి; స్తంభకం.

hard paste; hard-paste porcelain : *కఠినవిష్టం; గట్టిపింగాణి.*

బాగుగా కాల్చిన మేలిరకపు పింగాణి.


Hatchett's brown : *హాచెట్ గోధుమ రంగు.*

వాన్ డైక్ శోణిమలోని గోధుమ ఛాయలకు వాడే పేరు.

hatching : *రేఖా వర్తనం.*

జాగ్రత్తగా గీసిన సమాంతర రేఖా సహాయంతో వర్తనం (*shading*) సాగించటం. ఒక ప్రక్కనుంచి వచ్చే సమానాంతర రేఖలను, ఇంకొక ప్రక్కనుంచి వచ్చే సమానాంతర రేఖలు ఖండించేట్లు గీస్తే, వ్యత్యస్త రేఖావర్తనం (*cross hatching*) అంటారు. సమానాంతర రేఖల మధ్య దూరాన్ని, వాటిమందాన్ని మార్చడం వల్ల వివిధ ఛాయాంతరాలను, వెలుగు నీడలను సృష్టించవచ్చు. ఈ పద్ధతిని సూచీ చిత్రణ రేఖా శిల్పాలలో కూడా సౌలభ్యంతో ఉపయోగించవచ్చు. గుడ్డలపై రూపాలను నేయటంలో ఈ విధానం ఉపయోగిస్తారు. నీటి వర్ణాలైన జిగురు రంగులతో చిత్రించేటప్పుడు, రంగులను ఒకదానితో ఇంకొక దాన్ని మేళవించటానికి ఈ రేఖా వర్తనాన్ని ఉపయోగించవచ్చు.

hawk or mortarboard : *పిడి పలక.*



పిడి పలక

భిత్తి చిత్రాలపై మెత్తటానికి వాడే సున్నాన్ని ఉంచుకొనే పరికరం నలుచదరపు రేకుతో ఇది తయారై, మధ్యన పిడితో ఉంటుంది.

heavy *గురు; బరువైన; భారవత్; దండిగా.*

heavy-bodied oil : *అతిసాంద్ర తైలం.*

heavy paper : *దళసరి కాగితం.*

heel : *మడమ.*

చిత్రతలంపై చిత్రిస్తూ, కుంచెను కొద్దిగా నొక్కినప్పుడు కుంచె రోమాలు వంగే ప్రాంతం శ్రేష్ఠమైన కుంచెలకు సులభంగా వంగే శక్తి, మళ్ళీ యథాస్థితికి చేరే శక్తి కూడా ఉంటాయి సాధారణంగా ఇటువంటి మడమ రోమాల నిడివిలో, కుదురునుంచి నాల్గవ వంతు దూరంలో, ఉంటుది

heighten : *చక్కదిద్దు.*

చిత్రాన్ని పూర్తిచేసే సమయంలో, తెలుపు ఎక్కువగా కలిసిన వర్ణంతో, కొన్ని భాగాలను ముందుకు వచ్చేట్లు దిద్దటం.

Helladic : *హెల్లడిక్.*

గ్రీసుదేశం లోని కాంస్యయుగానికి వర్తించే విశేషణం హెల్లడిక్ నాగరికతను పూర్వ (క్రీ పూ 2600-2000), మధ్య (2000-1580), ఉత్తర (1580-1100) కాలాలుగా విభజిస్తారు

Hellenic art : *హెల్లెనీయ కళ.*

క్రీ పూ 1100 నుంచి 100 వరకు, గ్రీసు దేశంలోనూ, గ్రీకుల ప్రభావానికి లోనైన పరిసర ప్రాంతాలలోనూ వర్ధిల్లిన కళ. శైలిని ఆధారంగా చేసుకొని, హెల్లెనియ కళను ఆరు

భాగాలుగా విభజించారు. అవి :- పూర్వ జ్యామితీయ యుగం (క్రీ పూ 1100-900); జ్యామితీయ యుగం (క్రీ పూ 900-700); ప్రాచ్యప్రభావ యుగం (క్రీ పూ 700-600); ప్రాక్తన యుగం (క్రీ పూ. 600-500); ప్రామాణిక యుగం (క్రీ పూ 500-323), హెల్లెనిక యుగం (క్రీ పూ 323-100) రోమనులు రాజకీయంగా బలవంతులైన తరవాత వారు హెల్లెనీయ కళను స్వీయం చేసుకొన్నారు.

Hellenistic period : *హెల్లెనిక యుగం*

హెలెనీయ కళలోని చివరి ఘట్టం [క్రీ పూ 323-100] ఈ యుగం అలెగ్జాండరు మరణంతో ఆరంభమయింది అలెగ్జాండరు దండయాత్రలవల్ల, హెల్లెనీయ కళ, చాలామారదేశాలకు వ్యాపించింది ఆయాదేశాలలో అది పెక్కుమార్పులు పొందింది ఆ మార్పుల వల్ల గ్రీకుల ఆదర్శ సౌందర్య సిద్ధాంతం రూపపరివర్తన చెందటంవల్ల ప్రకృతి సహజ రూపాలను ఆశ్రయించేదిగా పరిణమించింది సహజరీతిలో ముఖ చిత్రాలను, మానవుల వివిధ దశల సహజ హావభావాలను, చిత్రించటం ఈ హెల్లెనిక యుగంలో అభివృద్ధి చెందింది అంతకు పూర్వం దేవతా విగ్రహాలను చెక్కిన గ్రీకు శిల్పులు, ఈ యుగంలో సమకాలిక చక్రవర్తుల, రాజుల, మూర్తి శిల్పాలను గిందరించారు ఈ శిల్పాలలో, వస్త్రాల మడతల వివిధ విన్యాసాలను ఆ శిల్పులు చిత్రించారు రూప సంవిధానంలో వాస్తు విషయికములనూ, ప్రకృతి దృశ్యాలనూ కూడా వారు జతపరచేవారు. రాతిలోను లోహంలోను లఘుమూర్తుల రూపొందింపటను వారు తొలుతగా ప్రవేశ పెట్టారు.

hematite . *కాకిరాయి.*

hemp : *జనుము; శణం*

తాళ్లకు, డాటిసామగ్రికి,శాటికా నిర్మాణానికి ఉపయోగపడే నార.

hempseed oil · *జనపనూనె.*

'కన్నాబిస్ సటైవా' అనే వృక్షశాస్త్ర పారిభాషిక నామంగల జాతికి చెందిన జనుపమొక్క యొక్క గింజలనుంచి తీసిన నూనె దీన్ని భారతదేశంలో, ప్రాచీన కాలంలో, అవిసెనూనెకు బదులుగా వాడేవారు ఇది తైలవర్ణాలలో అవిసెనూనె అంతగా ఉపయుక్తమైంది కాదు

herm or herma : *శీర్ష బింబం*

శిరసు మాత్రం వివరంగా మలచి, కింది భాగమంతా నలుచలకల నిలువు దిమ్మెలాగా మలచిన శిల్పం. ఈ దిమ్మె కిందికి పోయిన కొద్దీ, క్రమంగా లావు తగ్గుతుంది. హెర్మిన్ అనే గ్రీకు దేవత పేర ఇటువంటి విగ్రహానికి గ్రీకు భాషలో హెర్మా అనే పేరు వచ్చింది. ఇటువంటి దేవతా శిల్పాలను ఏథెన్స్ నగరపు రాజమార్గాల వక్కన ప్రతిష్ఠించేవారు

Hermitage *హెర్మిటేజ్.*

లెనిన్‌గ్రాడ్ నగరంలో ఉన్న ఒక సార్వజనికమైన మ్యూజియమూ, కళాశ్రేణికా ఈ పేరుతో వ్యవహృతాలు సోవియెట్ యూనియనులో అటువంటి సంస్థలలోకెల్లా ఇది విశాలతమం. ప్రపంచపు అతి ప్రముఖ కళాశ్రేణికలలో ఒకటిగా ఇది పేరుపొందింది.

2. ఆశ్రమం; పర్ణశాల.

heroic : *నవతాలక.*

మూర్తి శిల్పంలో ఒక పారిభాషిక పదం జీవ ప్రమాణంకన్నా, ఒక అడుగో, రెండు అడుగులో ఎత్తు ఉండి బృహదాకారప్రదానిగా లెక్కించటానికి అవకాశంలేని మధ్యస్థమూర్తి విశేషణంగా దీన్ని వాడతారు.

heroism : *వీరత.*

hide glue . *చర్మసక్తకం.*

hiding power : *ఆచ్ఛాదన శక్తి, నిగూహన శక్తి*

ఒక వర్ణపు పైపూత యొక్క కాంత్యభేద్యతా శక్తి, అడుగునఉన్న దాన్ని కనబడనీయకుండా చేసే పై రంగు పూతలోని కాంత్య భేద్యతాశక్తి

hieracosphinx : *గరుడ సింహాక.*

hieratic : *పునీత.*

మూర్తి శిల్పంలో ఒక పారిభాషిక పదం. ప్రాచీన ఈజిప్టులోనూ, తరవాత కాలంలో బైజాంటెయిన్ సామ్రాజ్యంలోను, దివ్యమూర్తులకు మలచిన శైలికి విశేషణంగా దీన్ని వాడతారు ఈ శైలి కొన్ని నిబద్ధ సంప్రదాయాలకు కట్టుపడి నడిచింది.

hieroglyph : *చిత్రలిపి.*

ప్రాచీన ఈజిప్టులో వాడుకలోఉన్న ఒక లిపి విశేషం చిత్రలేఖనం మానవ సంఘంలో, మొదట్లో సంఘటనలను, వాస్తవ్యాలను రూపించటానికే వినియుక్తమైంది. అటువంటి రూపాలే క్రమపరిణామం పొందగా, ఈ లిపి రూపొందింది; ఇందులో చిత్రప్రవృత్తిక (*principle of vebus*) కొంత ప్రముఖ పాత్ర నిర్వహించింది.

highlight : *మేలితావు.*

చిత్రంలో, తక్కిన వాటికన్నా, ఎక్కువ కాంతివిలువ గలిగిన స్థానం

high quality : *మేలిలక్షణం.*

high relief, deep relief, alto- relievo : *అధికోల్బణం; ఉల్బణ చిత్రం; జర్ బులంద్.*

Hindu iconography : *హైందవ ప్రతిలక్ష్యం.*

(చూ : *iconography*)

Hispano-Moresque ware : *స్పానీయ మూరిష్ సామగ్రి*

స్పెయినులో, మధ్యయుగాలలో, ముస్లిమ్ కళాకారులచే నిర్మితమైన శోభాయుత ఉపకరణ సామగ్రి.


hobby : *వ్యాసంగం.*

Hogarth's line : *హోగర్త్ రేఖ*

ప్రఖ్యాత ఆంగ్ల చిత్రకారుడు హోగార్త్ సిద్ధాంతీకరించిన సౌందర్య రేఖ. స్వరచితమైన 'యనాలిసిస్ ఆఫ్ బ్యూటీ' (1753) అనే గ్రంథంలో ఏటవాలుగా ఉండి, ఆంగ్ల లిపిలోని '*S*' అక్షరాన్ని పోలిన వక్రరేఖే లయబద్ధమైన రూపనిర్మాణానికి ఆధారమని ఆయన సిద్ధాంతీకరించాడు.

hold-down : *తిరుగుడు పట్టకారు.*

పనిబల్లమీద ఒక వస్తువును గట్టిగా ఆనించి



తిరుగుడు పట్టకారు

ఉంచటానికే గాక, పని సాగేటప్పుడు ఆ వస్తువును అటూ ఇటూ తిప్పటానికి కూడా పనికి వచ్చే ఒక పరికరం.

hollow : *సుషిర; బోలు*

hollow relief, sunk relief, concave relief, cavo relievo · *నత శిల్పం.*

hollow ware : *బోలు సామగ్రి.*

లోహం, పింగాణి మొదలైన వాటితో చేసి వృత్తాకారంగా లోపల బోలుగా ఉండే సామగ్రి.

holly green : *నిత్య హరితం.*

హరిత మృత్తికకు పర్యాయ నామం.

hone : *శాణక్రియ.*

వాడి అంచుకల పరికరాలను, సానరాయి వంటి వాటిపై రుద్ది, పదును పెట్టటం.

honeysuckle : *తేనె పట్టు.*

honeysuckle ornament: *మధులతాభూషణం* (చూ *anthemion*)

Hooker's green : *హుకర్ హరితం.*

ఒక సంయోజిత వర్ణ ద్రవ్యం. ప్రషియన్ నీలిమ మొదలైన వాటినుంచి దీన్ని తయారు చేస్తారు.

Horace vernet green : *హోరేస్ వెర్నెట్ హరితం.*

వెర్నెట్ హరితానికి పర్యాయనామం, బ్రెమెన్ హరితంలో, ఇది ఒక ప్రత్యేకపు కోవకు చెందింది.

horizon line : *చక్రవాళ రేఖ; క్షితిజ రేఖ.*

భూమ్యాకాశాలు కలిసినట్లుగా దృష్టికి కన్పించే ఊహారేఖ ప్రకృతి-దృశ్య చిత్రణలో ఇటువంటి రేఖను చిత్రకారుడు చూపవచ్చు; లేదా ఆ రేఖను ఊహించటానికనువుగా కొన్ని వస్తువులు, చెట్లు, కొండలు అడ్డంగా ఉన్నట్లు చిత్రించవచ్చు ప్రకృతిలో ఇటువంటి భూమ్యాకాశ సంగమరేఖ చూపరి కంటె ఎత్తుగనే కన్పిస్తుంది చిత్రాలలో భూమిపై నిలిచి చిత్రించినట్లుగా, చిత్రకారుడు ఊహిస్తే, అటువంటి స్థానంలోనే ఈ రేఖ చిత్రంలో ఉంటుంది కాని దృశ్యాన్ని పైనుంచి చూసినట్లు ఊహిస్తే, ఈ రేఖ పై భాగానికి పోతుంది, లేదా ఒక్కొక్కప్పుడు చిత్రాన్ని దాటి కూడా పోవచ్చు క్రిందనుంచి చూసినట్లు ఊహిస్తే ఈ రేఖ చిత్రంలో మధ్యభాగంలోకాక, క్రింది భాగంలో, ఒక్కొక్కసారి చిత్రం క్రింది భాగాన్ని దాటి కూడా ఉండటం సంభవిస్తుంది.

hors concours : *పోటీ వెలి; అనర్హత.*

కళా ప్రదర్శన పోటీలకో పాల్గొనటానికి అర్హత లేకపోవటం ఒక కళాకారుడు ఒక ప్రదర్శనలో పాల్గొని ఆ సంస్థ నుంచి బహుమతిని అదివరకే అందుకొని ఉండటం వల్ల గాని, బహుమతి నిర్ణేతలలో ఒకడుగా ఉండటం వల్లగాని ఇటువంటిది జరగవచ్చు దీన్ని సంక్షిప్తరూపంలో ఆంగ్లంలో *HC* అనికూడా వాడతారు ఈ నిషేధం, ప్రదర్శనను నిర్వహించే సంస్థయొక్క నియమావళిపై ఆధారపడి ఉంటుంది.

hose : *వస్త్రనాళిక.*

hot table *వేడిబల్ల.*

చిత్రాల పరిరక్షణకు ఉపయోగించే బల్ల. ఇది విద్యుత్ సహాయంతో వేడెక్కుతుంది. దీనిపై, పరిరక్షింపవలసిన కాటికను పరుస్తారు కావలసిన విధంగా ఉష్ణాన్ని, దీనిలో క్రమబద్ధం చేసుకోవచ్చు. దీన్ని మ్యూజియం సాంకేతిక నిపుణులు 1950లో కనిపెట్టారు

humidity : *తేమనం; తేమ.*

Hudson Rrver school : *హడ్సన్ నదీ వర్గం.*

అమెరికాదేశపు ప్రకృతి సౌందర్యంవల్ల ప్రభావితులైన 19 వ శతాబ్దపు అమెరికన్ చిత్రకారులవర్గం పేరిలో చాలామంది హడ్సన్ నదీలోయ, కేట్స్‌కిల్ పర్వతాల దృశ్యాలను చిత్రించారు వీరిలో తొలి చిత్రకారులు: థామస్ కోల్ (1801-1848), అషర్ బి డురాండ్ (1796-1886), థామస్ డౌటీ (1793-1856). తర్వాతివారు: ఫ్రెడెరిక్ ఎడ్విన్ చర్చ్ (1826-1900), జాన్ కెన్‌సెట్ [1818-1872], ఆల్బర్ట్ బీర్‌స్టాట్ [1830-1902]

hue : *వన్నె*

ఒక వస్తువు తాలూకు యథార్థ వర్ణం ఇది కంటికి ఒకే వర్ణంలాగా కన్పించినా, అది నిజానికి రెండు, అంతకు మించిన వర్ణాంతరాల సమ్మేళనమే. ఉదాహరణకు నీలవర్ణం, ఆకుపచ్చవాకగా గాని, నీలలోహితపు వాకగా గాని ఉంటుంది. ఆకుపచ్చరంగు నీలివాకను గాని పసుపువాకను గాని కలిగి ఉంటుంది; నీలలోహితవర్ణం నీలివాకను గానీ, ఎరుపు వాకనుగానీ కలిగి ఉంటుంది నారింజవర్ణం ఎరుపువాకనుగాని పసుపువాకనుగాని కలిగి ఉంటుంది. బూడిదరంగు కవోష్ణ వర్ణంగా ఎరుపువాక కలిగిగాని, శీతల వర్ణంగా నీలివాక కలిగిగానీ ఉంటుంది బూడిద వర్ణాలను, గోధుమ వర్ణాలను తటస్థ వర్ణాలుగా లెక్కించవచ్చు. ఈ తటస్థ వర్ణాలు కూడా కవోష్ణ వర్ణాల కంటే కొంచెం అధికంగా, శీతలవర్ణాల వైపుకే మొగ్గి ఉంటాయి. రంగులలో వాడే తైలాలు, వార్నిషులు, ఇతర పారదర్శక ద్రవ పదార్థాలు, వన్నె విషయంలో లేత పసుపువాకనుంచి ముదురు గోధుమ వాక వరకు మారవచ్చు. కళాకారుల వర్ణాలకు సాధారణంగా, దాని రాసాయనిక సంవిధానాన్ని బట్టి గాక, ప్రకృతిలోని వన్నెలతో వాటికుండే సాదృశ్యాలనబట్టి మాత్రమే పేర్లు నిర్ణయిస్తా

Hungary blue : *హంగరీ నీలిమ.*

కోబాల్ట్ నీలిమకే, అరుదుగా వాడే పర్యాయనామం.

hydraulic . *జలసంబంధిక.*

నీటివల్ల ద్యోతకమయ్యే చలనం లేదా క్రియకు విశేషణంగా ఇది వాడబడుతుంది. నీటిలో ఉంచినప్పుడు కాంక్రీటు మిశ్రమం గట్టి పడటం ఇందుకు ఒక ఉదాహరణం

hydria : *యవన కలశం.*

పురాతన గ్రీకులనాటి జలపాత్ర. ఇది గుండ్రంగా ఉంటుంది దీనికి రెండుపక్కల అద్దుపిడులుంటాయి. నీటిని పోసుకోవటానికి కంఠం దగ్గర మాత్రం ఒక నిలువు పిడి ఉంటుంది.

hydromel : *జలమధువు.*

నీరును తేనెను సమపాళ్లలో కలిగిన మిశ్రమం నీటివర్ణాలు మృదువుగా ఉండటానికి దీన్ని వాడేవారు.

hydrophile : *జలాసక్తం.*

నీటిని ఆకర్షించుకొనగల, లేదా నీటిపై ఆసక్తిగల పదార్థం సాధారణమైన నీటి-రంగు కాగితం ఇటువంటిదే శిలాలేఖనానికి వాడే రాతిలో, ముద్రణ తగలని భాగం కూడా ఇటువంటిదే.

hydrophobe : *జలత్రస్తం.*

నీటిని నిరోధించే పదార్థం లేదా ఉపరితలం. శిలాలేఖనంలో శిలపై ఆలేఖనానికి ఉపయోగించే శాటిక జలత్రస్తంగా ఉండాలి.

I

Icon : *విగ్రహం; ప్రతిమ: మూర్తి.*

1 హిందూ, బౌద్ధ, జైన మతాలలో శాస్త్రయుక్తంగా రూపొందించిన దేవతా రూపం పవిత్రత దీనిలోని ప్రధానగుణం.

2. క్రైస్తవ మతంలో తూర్పుదేశపు సంప్రదాయానికి చెందిన చర్చిలలోని క్రీస్తు, మేరీల రూపశిల్పాలు; బైజాంటియ పద్ధతిలో రూపొందించిన క్రీస్తు మేరీల మొజాయిక్ చిత్రాలు, అల్పోల్బణ శిల్పాలు

iconography [1] : *ప్రతిమా లక్షణం*

1. మత సంబంధమైన శిల్పాల నిర్మాణంలో ఆ యా మూర్తుల, వాటి వాహనాల, ఆయుధాదుల లక్షణాలను నిర్వచించే శాస్త్రం.

2 అటువంటి చిహ్నాలు మొదలైన వాటికి ఆపాదించే అర్థవిశేషాలు, పవిత్రత.

iconography2 . *ప్రతిమా స్తోమం.*


పవిత్ర విగ్రహాల సమూహం



ప్రతిమ. క్రీస్తు శీర్షం, దారువుపై కలల ప్రక్రియ, రచయిత: ఎమ్మన్యుయేల్ జానీస్ (1639-1669)



అవతరణ వార్త రచయిత జాన్‌వాన్ ఐక్ (1385-1441). సాంప్రదాయిక ప్రతీకాల మూలమున, క్రీస్తు అవతరణ, మేరీమాతకు గర్భవతిగ ఉన్న పుడే ద్యోతకమగుట ప్రతిమాస్తోమమునకు ఇది యొక లక్ష్యము



పై అవతరణ వార్తలోని ఒక ప్రత్యేక భాగము. ఇందు ప్రతీకమూలచే క్రీస్తు మహిమ ప్రకటితము.

ideoplastic : భావ కల్పిత.

అచ్చంగా స్వతః పరిశీలనవల్లగానీ, స్మృతి పథంనుంచి సంగ్రహించటంవల్లగానీ రూపొందించక, రూపకారుడు తనకు తెలిసిన సమాచారాన్ని ఆధారంగా గ్రహించి, మానసికంగా కల్పించి, తదనుసారంగా రూపొందించిన ప్రతికల్పనకు వాడబడే విశేషణం.

idiom : నుడికారం, తీరు.


ఒక వ్యక్తికి లేదా ఒక ప్రత్యేక యుగానికి చెందిన కళాసృష్టిలో విశిష్టంగా కనపడే శైలి లేదా సాంకేతిక రీతి.

illumination : పత్రరంజనం; పత్ర దీపనం

గ్రంధాలలోని పుటలను సందర్భానుసారంగా చిత్రాలతోను, లిపి చిత్రాలతోను భూషింపజేయటం ఇటువంటి ప్రక్రియలు మొదట ఈజిప్టులోని పపైరసు కాగితాలలో కనపడతాయి. ఈ అలంకరణ గ్రీకు, రోమన్

సంస్కృతులలోను ప్రచారం పొందినా, క్రీ.శ. 3-6 శతాబ్దాల మధ్యకాలానికి చెందిన అటువంటి అలంకరణలు కలిగిన గ్రంథాలు మాత్రమే స్వల్పంగా లభించాయి. బైజాంటెయిన్ క్రైస్తవ గ్రంథాలలో అలంకిచిత్రాలు, ఇతర అలంకరణములు విరివిగా లభిస్తున్నవి. క్రీ.శ. 14 వ శతాబ్దినాటి కొన్ని కొరాన్ ప్రతులలో ఇటువంటి అలంకరణలు విరివిగా కనపడుతున్నాయి. యూరపులో మధ్యయుగంలో క్రైస్తవ సన్యాసులు ఇటువంటి చిత్రాలను అద్భుతంగా రూపొందించారు. పునరుజ్జీవనయుగంలో చరిత్రాత్మక విషయాలను ఈ రీతిగా గ్రంథాలలో చిత్రించటం విరివిగా జరిగింది.

మధ్యయుగంలోని తొలిగ్రంథాలలో ఇటువంటి చిత్రణకు ఎరుపురంగును వాడారు. దీనిలో తొలి అక్షరాలను లతాదులతో అలంకరించారు. తరవాత కాల ఈ [illegible] అక్షరాలలో చిత్రాలకు కూడా స్థానం లభించింది. ఈ చిత్రాల నన్నింటిని నీటిరంగులతోనే తయారుచేసేవారు. పి?లో వలవగా పారదర్శకవర్ణాలను, కాంతిభేద్యక వర్ణాలను, బంగారాన్ని, వెండినీ కూడా వాడారు. బంగారాన్ని వాడిన పద్ధతినే స్వర్ణలేఖనం (*chrysography*) అంటారు. ఈ పత్రరంజన పద్ధతులు, 17 వ శతాబ్దంలో ముద్రణపద్ధతి అమలులోకి వచ్చిన తరవాత, క్రమంగా క్షీణించాయి. అయినా తొలికాలపు ముద్రణ పద్ధతులుకూడా, పత్రరంజన పద్ధతులనే అవలంబించాయి.



పత్రరంజనం లింబర్ సోదరులు 15వ శ(తొలి పాదమున రచించిన ఒక గ్రంథము నందలి.

illusion : భ్రాంతి.

illusionary : భ్రాంతి మూలక.

illusionism : భ్రాంతి వాదం

సహజంగా ఉండేట్లు భ్రమింప జేయటానికి చిత్రాలలో ఉపయోగించే దృష్టి ప్రక్రమ గతి మొదలైన పద్ధతులకు సమష్టిగా పేరు. ఇటువంటి భ్రాంతివాదం, రోమనుల భిత్తి చిత్రాలకు, అర్వాచీన చిత్రాలకు ప్రధాన సూత్రమని చెప్పవచ్చు. పాంపే నగరంలోని భిత్తి చిత్రాలలో సహజతను, ఉల్బణతను సూచించటానికి వెలుగునీడల పద్ధతులను ఉపయోగించారు. దృష్టిప్రక్రమ గతిసూత్రాలు ఆనాటికి ఏర్పడక పోవటంవల్ల, వారు దూరంలో ఉన్న వస్తువులను చిన్నవిగాను, దగ్గర ఉన్న వాటిని పెద్దవిగాను చూపే ప్రక్రియలకు వాయుగత దృష్టి ప్రక్రమ గతినే వాడారు. పునరుజ్జీవన యుగం నాటికి శాస్త్రీయమైన దృష్టి ప్రక్రమ పద్ధతులు అభివృద్ధి చెంది ఉపయోగానికి వచ్చాయి. ఈ భ్రాంతి వాదాన్నే ఇటాలియన్ భాషలో 'ట్రాంపే లోయిల్' (కంటిని మోసగించటం) అనేవారు.

stration : వ్యాఖ్యా చిత్రం; లక్ష్య చిత్రం.

ఒక గ్రంథంలోని వర్ణనాదులను వివరించటానికి ఉపయోగించే చిత్రం ఒక్కొక్కసారి వేరుగా తయారైన చిత్రాలను కూడా, సందర్భానికి సరిపోతే, గ్రంథంలో ఆయా వర్ణనాదుల పక్కన, ముద్రించటం ఉంది. ఒక గ్రంథంలోని విషయంతో ఏ విధంగాను, కుదరని చిత్రాన్ని కూడా కేవలాలంకరణకై చేర్చటం ఉంది.

illustration board : వ్యాఖ్యాఫలకం; వ్యాఖ్యాస్తరిక.

చిత్రాన్ని గీయటానికి ఉపయోగించే కాగితాన్ని ఒక పక్కగాని, రెండు పక్కలలో గాని అతికించిన అట్ట. ఒక పక్కన కాగితాన్ని అతికించిన దానికన్నా, రెండు పక్కల అతికించినది ఎక్కువ దృఢంగా ఉంటుంది. సులభంగా వంగదు ఈ అట్టలను, వ్యాఖ్యా చిత్రాలకు, రేఖాకల్పనలకు, ముద్రణకు ఉపయోగించే ఇతర విధాల రేఖారచనలకు వాడతారు ఈ అట్టలు, శాశ్వతంగా మనివుండవలసిన కళాఖండ రచనలకు పనికిరావు.

ilmenite : అయశ్శిల.

నల్లటి మెరుపు గలిగి, టిటేనియం ధాతువుతో మిశ్రమమైన ఇనుపరాయి; దీనినుంచే టిటేనియమ్ శ్వేతవర్ణ ద్రవ్యాలను తయారు చేస్తారు

image : ప్రతిరూపం; ప్రతిచ్ఛందం.

imagiers : 'ఇమేజియర్స్'; ప్రతిచ్ఛందకులు; ధార్మిక శిల్పులు.

క్రైస్తవ మతాధికారుల సూచనలను అనుసరించి, గోతిక చర్చిలలో శిల్పానికి అలంకరణలను చెక్కిన శిల్పులకు ఆ కాలంలో వాడుకలో ఉన్న వృత్తినామం.


imagination : భావగతి ఊహ.

imagines a vestir : వస్త్ర పాంచాలికలు.

ఇటలీదేశపు చర్చిలలో ప్రదర్శితములయ్యే క్రైస్తవ యోగుల ఒకరీతి ప్రతిమలు. వీటి శిరస్సు, చేతులను చివరలను, పాదాలను మాత్రం విశదంగా చెక్కి రంగులు వేసేవారు. తక్కిన శరీర భాగాలను మాత్రం మొరటుగా చెక్కి, ఆ మొరటుతనం కనబడకుండా దుస్తులతో, రత్నఖచిత ఆభరణాలతో, ఆభాగాలను అలంకరించేవారు.

imbrication : అధ్యాలంకరణ.

పెంకులు ఒకదానిపై వేరొకటి కొంతవరకు



అధ్యాలంకరణ

అమరిఉండే, ఒక అలంకరణ; ఆదే రకపు ఇంకొక అలంకరణను కొంతవరకు కప్పినట్లు సాగిన అలంకరణ.

imitation : *అనుకరణ.*

imitation vermilion : *అనుకారిణీ సిందూరిక.*

immediately preceding : *అవ్యవహిత పూర్వపు.*

imp. *ముద్రా.*

'ఇంప్' అనేది లాటిన్ భాషలో సి'ఇమ్ ప్రెసిస్ట్' (ముద్రించాడు) అనేపదానికి సంక్షిప్త రూపం రేఖాశిల్పాలలో ముద్రాపకుడి పేరు తరవాత దీన్ని వ్రాసి ఉంచడం ఆచారం. ముద్రాపకుడు, ఫలకాన్ని తయారు చేసిన వ్యక్తి, వేరువేరుగా ఉన్నప్పుడు మాత్రమే ఇట్లా రాసేవారు

impasto : *ఘన లేపనం*

ఒత్తుగా, దళసరిగా ఉండే పొరలతీరుగా పట్టించిన, లేదా తూలికా ప్రయోగాలచే పూసిన పూతరంగు. మంద్రమైన స్నిగ్ధంగా ఉండే పైపూతగల తలానికి ఇది విభిన్నంగా ఉంటుంది.

Imperial green : *రాజహరితం.*

ఒక విధమైన తక్కువ రకపు మరకత హరితం.

implement (n) : *పరికరం.*

impression : *అంకనం; అనుభావన; అనుముద్రణం (అచ్చుపని.)*

impressionism : *అనుభావన వాదం; అనుభూతి వాదం.*

ఆధునిక కళకు సంబంధించి మొట్టమొదటి మహోద్యమం సంప్రదాయానుగితంగా ఎంతో కాలంనుంచి సాగి వస్తున్న పద్ధతులనుంచి— అంటే నిరంతరానుస్యూతమైన తూలికా హతుల సాంకేతిక రీతులనుంచీ, స్పష్టంగా నిర్దిష్టంగా వస్తువులను తగిన బాహ్యరేఖలతో సూచించే పద్ధతి నుంచీ, ఆయా వస్తువులకు ప్రకృతి సిద్ధంగా అనుగుణమైన కొన్ని రంగులు ఉంటాయనే భావనల నుంచీ— ఒక్క పెట్టున విడిపడి సరికొత్త మార్గాన్ని అవలంబించిన వారే ఈ అనుభావనావాదులు. సాంప్రదాయిక పద్ధతులను ఉల్లంఘించిన వీళ్ళు, కాంతిని, తదంతర్గత వివిధ భాగాల లోకి భగ్నం చేసి. వివిధ పరితలాలపై అది సాగించే క్షణభంగుర విలసనాలను ద్యోతకం చేయటానికి పూనుకొన్నారు. ఇటువంటి ఘటనా విలసనాలను సాధించటానికి విచ్ఛిన్న తూలికాహతుల పరంపరలను వీళ్ళు ఉపయోగించారు. వీటిని చూసే ద్రష్టకు, ఈ విచ్ఛిన్నత కనపడక అందులో నిరంతరత మాత్రమే కనపడు తుంది (చూ *optical mixture*) వస్తువులు ఎట్లా రూపించాలి అనే విషయంలో, సాంప్రదాయిక భావనలను అనుభావనాదులు మన్నించకపోయినా ప్రకృతిని, వాస్తవ రీతిలో అది కుదురుకొన్న తీరులో పరిశీలించి, దాన్ని శాటికపైకి తీసుకొనిరాపటానికి యత్నించారన్నది మాత్రం యథార్థం 'కీ' (కీలకము)లో ఉండే కాంతిమంత వర్ణపు, కుదిరిక అనుభావనావాదపు రచనలో కన్పించే విశిష్ట లక్షణం.

1874లో పారిస్ నగరంలో అనుభావనా వాద రచనల మొట్ట మొదటి ప్రదర్శన జరిగింది, అనంతరం 1876-1886 మధ్య కాలంలో ఇంకా ఏడు ప్రదర్శనలు ఏర్పాటుయినాయి, అయితే ఆ అనుభావనావాద వర్గం విడిపడిపోయి, అందులోని ప్రతి ఒకడూ తన ప్రతిభను అనుసరించి స్వీయ కళావికసన గతిని అవలంబించిన తరవాత మాత్రమే, ఆ అనుభావనావాదులకు సుస్థిర పరిగణన లభించింది ఈ ఉద్యమానికి నాయకత్వం వహించినవాడు క్లాడీ మోనే (1840-1926). ఒక రోజులోనే వేర్వేరు కాలాలలో ఆయా వస్తువులు కనపడే తీరులను ప్రదర్శిస్తూ, గడ్డివాములు మొదలైన వాటిని ఆ చిత్రకారుడు రూపించిన తీరు తెన్నులు- కాంతివిలసనములను గురించి అనుభావనావాదులు వహించే- శ్రద్ధానిరతిని వ్యక్తం చేయగలుగుతున్నాయి. ఈ వాదావలంబకులకు అందరికీ ఆమోదయోగ్యమైన సిద్ధాంత సరళి ఏదీ లేకపోవటం వాస్తవమే అయినా కెమిల్లీ పిస్సారో (1831-1903), ఆల్‌ఫ్రెడ్ సిసిలీ (1839-1899) అనేవాళ్ళు, కళావ్యవసాయంలోనే గాక, వ్యక్తిగతంగానూ మోనేకు అతిసన్నిహితులు. అనుభావనావాద కల్పనను ఆమోదించిన ఇతర ప్రముఖ చిత్రకారులు: 1. అగస్ట్ రెనాయిర్ (1841-1919); 2 ఎడ్గార్ డెగాస్ (1834-1917 ,3 పాల్ సిజానే పైవాళ్ళలో చివరి చిత్రకారుడివల్ల తరవాత తరాల కళాకారులు ఎంతగానో ప్రభావితులైనారు. ఆ ఉద్యమంతో ముడిపడి పనిచేసిన ఆనాటి యువకళాకారులలో గగూయెన్, వాంగో మొదలైనవారున్నారు, కాని యథార్థంగా వీరు, అనుభావనావాదపు ఉత్తర రూపమైన పరిభావనావాదంలో మాత్రమే పనిచేశారు. (చూ: *pointillism* కూడ).

అనుభావనావాదానికి, 20వ శతాబ్దంలో, ఒక విస్తృతార్థం కూడా లభించింది. 'విచ్ఛిన్నమైన తూలికా కృతి' అనే లక్షణాన్ని తెలియజేయటానికి లేదా గతకాలపు చిత్రాలలో కాంతి విషయంలో సాగిన విశ్లేషణాత్మక నిరతిని తెలియజేయటానికి కూడా ఈ పదాన్ని వాడటం పరిపాటి అయింది. ఈ దృష్టితో ప్రాచీన రోమక అక్లిన్న చిత్రాలకే కాక, తరవాత వాళ్లైన హాల్స్, వెలాస్క్వెజ్, టర్నర్, కాన్‌స్టబుల్ మొదలైన వాళ్ళ రచనల సమీక్షలలో సైతం దీన్ని వాడుతున్నారు. అయితే మోనేతోపాటుగా అతడి బృందము అనుసరించిన అనుభావనావాదం, పైవిధమైన చారిత్రక ప్రభావాలతో ఏ విధంగా లోను కాలేదనటం గమనించ వలసిన విషయం.

imprimatura : *సరళపటలం;అభిముద్ర.*

తైలవర్ణ చిత్రణలో ముందుగా రచించిన రంగు చిత్రంపై పూసే పలచని పారదర్శకపు రంగుపూత ఆంగ్లేయులు దీన్నే 'వైల్' (ముసుగు) అంటారు.

imprint : *అనుముద్రణ*

imprint (v) : *అనుముద్రించు*

improve : *మెరుగుపరచు*

impulsive : *వేగశీలమైన*

impurity : *మాలిన్యం*

inc : *ఛేద.*

'Incidit' (ఛేదించాడు) అనే లాటిన్ పదానికి *'inc'* అనేది సంక్షిప్తరూపం. సాధారణంగా ఒకే రేఖాశిల్పపు అచ్చులో, దిగువ భాగాలలో శిల్పకారుని పేరుతరవాత ఈ సంజ్ఞ ఉంటుంది.

incise : *గంటువెట్టు, కర్తనించు; నికృత్తించు.*

incised relief, intaglio rilievato : *సుషిరోల్బణం, అంతస్థోల్బణం.*

(చూ : *relief*)

incision *కర్తనం; గంటు.*

incunabula : *శైశవికం*

'incunabula' అనేది లాటిన్ భాషా పదం దీనికి ఊయల, జన్మస్థానం, ప్రారంభం అనే అర్థాలు ఉన్నాయి ఒక కొత్తశైలి రూపొందినప్పుడు, దానికి చెందిన తొలి చిత్రాలకు, ఈ పదాన్ని వాడతారు 1501 కి ముందు ముద్రించిన గ్రంథాలకు ఎక్కువగా ఈ పదం వాడుకలో ఉన్నది.

India ink : *ఇండియా సిరా.*

చిత్రలేఖనంలో వాడే నల్లని సిరాకు అమెరికాలో వాడుకలో ఉన్న పదం.

Indian blue . *భారత నీలిమ.*

నీలిమందుకు ప్రాచీన నామం

Indian ink : *కరక్కాయ సిరా.*

Indian lake : *భారత రంజకం.*

లక్కరంగు నుంచి తయారయ్యే ఒక విధమైన ఎర్రటి రంజక వర్ణం.

Indian madder : *భారతీయ మంజిష్ఠ.*

సహజంగా లభించే ఒక రంగుపదార్థం. ఇది నారింజ-ఎరుపు రంగులో ఉంటుంది.

Indian purple . *భారత ధూమ్రం.*

నీలి, ఎరుపు వర్ణద్రవ్యాలు వివిధ పరిమాణాలలో కలవడంవల్ల రూపొందే రంగులకు సాధారణంగా వాడుకలో ఉన్న ఒక పేరు.

Indian red : *కావిరాయి ఎరుపు; ఇండియన్ ఎరుపు;*

పరిశుద్ధమైన ఎర్రగా ఉండే ఇనుప భస్మం. సాధారణంగా ఉక్కు పరిశ్రమలో వ్యర్థ పదార్థంగా ఇది ఉత్పత్తి అవుతుంది కళాకారుల వర్ణాలలో ఇది ప్రముఖం ఇది సాంద్రతను, కాంత్యభేద్యతను కలిగిన మన్నికఅయిన రంగు. దీని రంగు కొంచెం నీటిచారా కలిగిన ఇటుక ఎరుపు మొదట్లో ఇది ఒక మట్టి రంగుగా లభించేది.

Indian yellow : *హరితాళకం; హరిదళం*

భారతదేశంలో పూర్వం తయారవుతూ ఉన్న ఒక పసిమిరంగు దీన్ని మామిడి ఆకులను మాత్రమే మేసిన ఆవుల మూత్రం నుంచి తయారు చేసేవారట. ఇటువంటి ఆహారం పశువుల ఆరోగ్యానికి భంగకరమని 1908 నుంచి దీని ఉత్పత్తి నిషేధించారు. ప్రస్తుతం దీన్ని కృత్రిమంగా తయారు చేస్తున్నారు.

India paper : *ఇండియా కాగితం.*

చాలా పలచగా ఉండి గట్టిగానూ, కాంత్యభేద్యంగాను ఉండి, ముద్రణకు ఉపయోగించే కాగితం. దీన్నే బైబిల్ కాగితం అనికూడా అంటారు.

India rubber . *ఇండియా రబ్బరు.*

పెన్సిలు రేఖలను తుడుచుకోవటానికి ఉపయోగించే రబ్బరు

indigo : *నీలిమందు.*

నీలిమొక్క (ఇండిగో ఫెరా) నుంచి తయారుచేసే ముదురు నీలవు వర్ణద్రవ్యం. ప్రస్తుతం దీన్ని తారు నుంచి కృత్రిమంగా తయారుచేస్తున్నారు. రోమనుల కాలంనుంచి కూడా, అనేక యూరపీయ దేశాలకు దీన్ని భారతీయులు ఎగుమతి చేసేవారు.

industrial art : *పారిశ్రామిక కళ.*

ఆంగ్లభాషలో 'ఇండస్ట్రియల్ ఆర్ట్' (పారిశ్రామిక కళ) అనే దానికి ఒక ప్రత్యేకత ఉంది. పరిశ్రమలలో తయారుచేసే వస్తువులకు చెందిన అన్ని తీరుల రూపకల్పనలు- సీసా బిరడాలు మొదలుగా విమానాల వరకు అన్నీ- దీని పరిధిలో చేరతాయి.

inert . *అప్రవర్తక; జడ*

inert pigment *జడ వర్ణద్రవ్యం.*

inflammable : *జ్వలన శీలం.*

informative distortion : *సంసూచక వికృతీకరణ.*

(చూ : *distortion*)

infra red : *అధశ్శోణం.*

ingredient *అంశద్రవ్యం; సాధన ద్రవ్యం; సంఘటకం.*

inherent vice : *అంతర్గత దోషం.*

వాతావరణ ప్రభావాల వల్లగాక, చిత్రరచనలో వాడిన పదార్థాలలోని లోపాలవల్లనే చిత్రంలో కలిగే దోషం

inherently : *నైసర్గికంగా.*

initial : *ఆద్యక్షరి.*

ink . *సిరా.*

చిత్రరచనలో వాడే ద్రవ, సాంద్రతర, ఘనరూపాలు కల రంగు పదార్థం. దీన్ని కుంచెతోగాని, కలంతోగాని ఉపయోగించవచ్చు. ఇది ఊటకలంలో ఉపయోగించే రాతసిరా కన్నా వేరైనది. ఆలేఖనపు సిరా, లేదా ఇండియా సిరా అనేది, కలంతో చిత్రించే ఆలేఖనాలకూ, క్షాళనాలేపనాలకూ ఉత్తమం. నీటివల్ల ఇది చెరగదు చీనాసిరా కూడా ఇటువంటిదే. ఇది కణికల రూపంలోను, ద్రవరూపంలోను తయారవుతుంది. నలుపుగాక తక్కిన వర్ణాలలో లభించే సిరాలు అంతగా మన్నిక గలవి కావు. ముద్రణ సిరాలు నీటి వర్ణాలకన్నా. తైలవర్ణాలకు ఎక్కువ దగ్గరగా ఉంటాయి.

inlay : *ఖచనం; పొదగటం*

చెక్కుడు పనిలో కొంచెం లోతుగా చెక్క, కొయ్య, లోహం, రంగు, పెంకు, రాయి, గవ్వవంటి వాటిని అతికి రూపాలను సృష్టించటం; అట్లా రూపొందించిన కళా విశేషం

inner garment : *అంతరీయం; లోపలి దుస్తు*

inpainting : *అభిచిత్రణ; అంతశ్చిత్రణ.*

చిత్రాల పరిరక్షణలో, చెడిపోయిన భాగాలను శ్రద్ధగా దిద్ది బాగుచేయటం.

inscribe : *అభిలిఖించు*

inscription : *అభిలేఖనం*

in situ : యథాస్థానం.

1. ఒక కళాఖండాన్ని నిర్మించి వేరొక చోటినుంచి తేవటానికి బదులుగా, దాన్ని స్థాపించవలసిన స్థలంలో రూపొందించి స్థాపించటం

2. ఒక పురావస్తువును అది ఉన్న స్థానంలోనే ఉంచి, ఏవైనా మరమ్మత్తులు కావలసి ఉంటే చేయటం

3. ఒక పురాచిత్రమును యథాస్థానంలోనే పరిశీలించటం

insoluble . అద్రావ్యం.

insulating board : సంలగ్న ఫలకం.

చిత్రలేఖనంలో ఆధారంగా ఉపకరించే ఒక విధపు ఫలకం; ఇది చాలా బలహీనంగా ఉంటుంది. కాబట్టి కలకాలం మని ఉండాల్సిన చిత్రాలకు ఇది అంతగా పనికిరాదు

insulator : సంలగ్నిక.

intaglio అంతఃపాతి.

1. శిల్పంలో కొంచెం లోతుగా చెక్కిన అక్షరాలు, లతలు మొదలైనవి

2 చేత్తో తీసే మూడు ప్రధాన ముద్రణ విధానాలలో ఒకటి. లోహఫలకాలపై రేఖా శిల్పం ఇందులోనిదే అంతఃపాతి పద్ధతిలో లోహఫలకంపై ముద్రణసిరాను పూసి తుడిచి వేయాలి దీనివల్ల లోతుగా ఉన్న భాగాలలో మాత్రం సిరా నిలిచి ఉండి, చిత్రం ముద్రితమవుతుంది

intaglio methods: అంతరేఖా పద్ధతులు

intaglio print; collagraph : రేఖోల్బణ ముద్రణ.

intarsia చెక్కపొదిగింపు

ఒక చెక్కలో గాడిచెక్కి, వేరేవేరే ఛాయలుగల చెక్కలను పొదిగించి చేసే అలంకరణ విధానం పునరుజ్జీవన యుగంలో, ఇటలీ దేశంలో, ఈకళా ప్రక్రియ ఉచ్ఛస్థితిలో ఉండేది

intense blue : సాంద్ర నీలిమ.

నీలిమలో రంజకమైన ఒక గట్టిఛాయ రకం

intensity : సాంద్రత

interior decoration అంతరలంకరణ.

interlace : అంతర్వల్లిక, జటా వల్లిక.

ఒకవిధమైన అల్లికలీరు ఇందులో కొన్ని రేఖలుగానీ, బద్దెలుగానీ ఒకదానితో ఇంకొకటి పెనవేసుకొని జడరీతిగా రూపొందుతాయి. ఇందులో ఈ పెనవేసుకొనేవి, ఒక దానితో ఇంకొకటి పైకి, కిందకి విపర్యయ రీతిలో సాగుతాయి.

intermediate colour : మధ్యస్థ వర్ణం.

ప్రాథమిక, ద్వితీయశ్రేణుల వర్ణాలకు మధ్యన, వర్ణమాలా పటంలో కనపడే వర్ణాలు.

intermediate varnish : నడిమి వార్నిషు.

రెండు రంగుల పూతలకు మధ్యగా ఉపయోగించే వార్నిషు జిగురు వర్ణాలపై తైల వర్ణాలను ఉపయోగించేటప్పుడు ఈ వార్నిషును వాడతారు. దానివల్ల జిగురు వర్ణాలు, తైలవర్ణాలను అధికంగా పీల్చుకోకుండా ఉంటాయి.

International institute for the conservation of historic works చారిత్రిక.

కళావిషయిక వస్తు పరిరక్షక అంతర్జాతీయ సంస్థ

ప్రదర్శనశాలా నిపుణులతోను, పరిరక్షణ వేత్తలతోను కూడిన అంతర్జాతీయ సంఘం. పరిరక్షణకు అవసరాలైన శాస్త్రీయ పద్ధతులను రూపొందించటం, వాటిని ప్రచారంలోకి తేవటం ఈ సంఘం ఉద్దేశాలు.

intimism : *పరిచితవస్తు వాదం.*

ప్రతిభాసనావాదంలో ఒక విభాగం. ఈ వాదానికి అనుగుణంగా చిత్రితాలయ్యే వాటిలో తరచుగా ఇండ్లలోని సామాన్యదృశ్యాలు, ముంగిలి దృశ్యాలు కనపడతాయి నబిస్ అనే కళాకార వర్గం ఈ రీతి చిత్రాలను రచించింది ఈ వర్గంలో ముఖ్యులు: ఎడ్వార్డ్ విలార్డ్ (1868 - 1940); పియర్రే బోన్నార్ట్ (1867 - 1947)

intonaco *తీర్పుపూత.*

భిత్తి చిత్రణలో తుదిపూత; దీనిలో అయిదు భాగాలు సున్నం, ఏడుభాగాల ఇసుక లేదా చలువరాతిపొడి కలసి ఉంటాయి.

intrinsic . *అంతర్గతరూపం; అంతర్గతాకృతి.*

introduction : *ఆనయనం; ప్రవేశనం.*

ఒక కొత్తరంగును, లేదా పద్ధతిని ప్రవేశ పెట్టటానికి వాడే పదం

inv or invent . *కల్పిత.*

'*Invenit*' అనే లాటిన్ పదానికి సంక్షిప్త రూపాలు *inv* లేదా *invent* ఆ పదానికి 'రూపొందించాడు లేదా కల్పించాడు' అని అర్థం ముద్రాంకపు కింది భాగంలో మూల చిత్రాన్ని చిత్రించిన కళాకారుడి పేరు పక్కన ఈ పదాన్ని రాయటం ఉంది.

invented : *పరికల్పిత.*

invention : *పరికల్పన.*

invest : *పరిధానం*

లోహపు పోతలో మూసకు రెండువైపులా పూసే పూతవని.

investment : *ఆలిప్తం.*

లోహపు పోతలో ఉపయోగించే మూస. మధూచ్ఛిష్ట విధానంలో లోహాన్ని పోతపోసే టప్పుడు, ఇసుక కలిసిన మట్టితోగాని, పారిస్ సుద్దతోగాని బంకమట్టి, వజ్రం వంటి వాటిని కలిపి దీన్ని నిర్మించి వాడతారు.

iridescence : *శబలత; చలద్వర్ణత.*

కాంతికిరణాల విదళనం వల్ల ఏర్పడే రంగులదృశ్యం ఇది నిజానికి వర్ణద్రవ్యంవల్ల ఏర్పడదు ఈవిధంగా ఏర్పడేవి ఇంద్రధనుస్సులోని కాంతివంతమైన వర్ణాలవంటివి. ఎండలో నీటిపై చమురు పడినప్పుడు కూడా ఇటువంటి శబలత ఏర్పడుతుంది.

iris green : *కనీనికా హరితం.*

సౌర హరితానికి పర్యాయనామం.

iron blue : *ఆయస నీలిమ.*

ప్రష్యన్ నీలిమకు పర్యాయనామం.

iron brown : *ఆయస కపిశం.*

ప్రష్యన్ కపిశానికి పర్యాయనామం.

iron pigments . అయస వర్ణ ద్రవ్యాలు.

ఇనుము కలిగిఉండే వర్ణ ద్రవ్యాలకు సాధారణ నామం

irons : అయశ్శకలాలు

శిల్పాల పోతలో మూసలోనూ, పోత పోసిన విగ్రహపు లోపలి భాగాలలోను ఉపయోగించే ఇనప ముక్కలు. వీటికి సాధారణంగా గోనెచుట్టి పైన ప్లాస్టరు పూస్తారు.

irregular : అపక్రమ.

irregular curve : అపక్రమ వక్రిక.

(చూ . *french curve*)

irregularity : అవ్యవస్థ, అపక్రమత.

isabella : లేత గోధుమరంగు.

ఇది కాంతిహీనపు రంగు. సాధారణంగా తేజోరహితమైన వర్ణరచనలను నింపెంచే సందర్భంలో ఈ రంగు వాడికున్నట్లు వాడతారు ప్రత్యేకంగా ఇది ఒక వర్ణద్రవ్యపు పేరు మాత్రం కాదు

isocephaly : సమశీర్ష రీతి

ఉల్బణ, పట్టిపంధ శిల్పాలలో సిద్ధపృత కోసం రూపాల సహజ ప్రమాణాల్ని మార్చే రీతి ఇటువంటిది పార్థినాన్ ఆలయంలో కనపడుతుంది.

isolating . పృథక్కరించు; విడివరచు.

isolating varnish : విడివార్నిషు.

కర్పూరతైలంమొదలైన కొన్ని తైలాల, లోనూ ఖనిజతైలాలలోనూ కరగని వార్నిషు. ఒక వర్ణంపై ఇంకోవర్ణాన్ని పూడవలసిన వ్పుడు, వాటిమధ్య ఈ వార్నిషుపూసిన యెడల ఆ వర్ణాలమధ్య రాసాయనిక క్రియ జరగకుండా ఇది నిరోధిస్తుంది.

isomeric colours . సమవిషమ వర్ణాలు

చూడటానికి ఒకే వర్ణంగా కనిపించినా, యథార్థానికి వేర్వేరు రాసాయనిక భౌతిక ధర్మాలు గల వర్ణాలు.

isometric : సమమాపక.

isometric projection . సమమాపక ప్రక్షేపణ.

యాంత్రిక ఆలేఖనంలో రూపాల యథార్థపు కొలతలను ఉపయోగించే పద్ధతి దగ్గరగాఉండే భాగాలు పెద్దవిగాను, దూరంగా ఉండేవి చిన్నవిగా కనిపింపజేసే అవసరం ఇందులో ఉండదు 120° కోణంలో నుంచి దృష్టి సారించినట్లు ఇందులో పొడవు వెడల్పు, ఎత్తులు రచితమవుతాయి ఇటువంటి రూపాలు పెద్దవైనకొద్దీ రూపవిభక్షతకూడా అధికమవుతుంది కాని వస్తువుయొక్క నిజప్రమాణాలను తెలుసుకోవటంలో కళాకారులకూ, చేతిపనివాళ్ళకూ, శాస్త్రవేత్తలకూ ఈ ప్రక్రియ చాలా ఉపయోగిస్తుంది

Italian blue : ఇటాలీయ నీలిమ

ఋతుప సెలిమసు పర్యాయనామం.

Italianizers : ఇటాలీయకారులు.

Italian pink ఇటాలీయ పాటలం.

డచ్చి పాటలానికి పర్యాయనామం

italic [1] : వళపల; దక్షిణక

italic [2] : ఇటాలిక

లిపి చిత్రణంలో ఒక విధమైన ఖత్తు. ఇది రోమన్ యాంటిక్ అక్షరాలను పోలి ఉంటుంది. గోతిక్ ఖత్తుకు ప్రత్యామ్నాయంగా 16 వ శతాబ్దంలో ఇది రూపొందింది.

ప్రస్తుతం చాలా ముద్రాక్షరాలలో రోమన్ అక్షరాలతోపాటుగా ఇటాలిక అక్షరాలుకూడా ఉంటాయి. ఒక పదం, లేదా వాక్యం యొక్క ప్రత్యేకతను తెలియజేయటానికి ఈ ఇత్తును వాడుతున్నారు.

ivory black · *దంత కర్బనం.*

మొదట్లో దంతాన్ని కాల్చి చేసే ఒక కర్బన వర్ణద్రవ్యానికే ఈ పేరు ఉండేది. ప్రస్తుతం మేలిరకపు అస్థిభస్మ సంబంధి అయినదానికి కూడా ఈ పేరు వాడుతున్నారు.

J

jacaranta brown . *జకరాంత కపిశం.*

తృణమణికి అరుదుగా వాడే నామం

jacket : *కంచుకం.*

Jacobean style : *జాకోబీయ శైలి*

క్రీ శ 1603 మొదలుగా 1625 వరకు ఆంగ్లదేశంలో రూపొందింపబడిన కళారచనల విశిష్టతను తెలియజేయటానికి నిర్దిష్టరీతిలో కళా చారిత్రకులు ప్రయోగించే ఒక పారిభాషిక పదం అయితే ఏపులార్థంలో, ఆ తరవాత కొంతకాలపు వాస్తు ఆలంకారిక, గృహోపకరణ కళలకున్నూ దీన్ని వాడటం జరుగుతున్నది ఆ కాలంలో దీనిలో చాలావరకు ఫ్లెమిష్ అధిలేఖాలనుంచి సేకరించిన అతి మాత్రపు అలంకరణకూడా చోటుచేసుకొన్నది మొరటుగా ఉండే ఈ అంతర్వల్లిక అలంకరణలోను ప్రస్ఫుటత వహించింది.

jade : *వర్ణశిల*

అతి కఠినమైన పచ్చరాయి. తెలుపు నుంచి ముదురు ఆకుపచ్చరంగు వరకు విస్తరించిన వర్ణశ్రేణిలో ఈ తరగతి శిలలు లభిస్తాయి వీటిని చెక్కటం అతికష్టం. కాని ప్రాచ్యదేశాలలో జిలుగు పనికి దీన్ని వాడతారు.

jamb : *ద్వారశాఖ.*

japan : *జాపాను.*

1. రంగులలో మెరుగు రావడానికి కలిపే స్వచ్ఛమైన వార్నిష దీన్ని కలపటంవల్ల తైలవర్ణాలు త్వరితంగా ఆరిపోతాయి ఇటువంటి రంగులను ఉపకరణాలపై వాడవచ్చు ఇటువంటి తైలవర్ణానికి పెళుసుదనం ఉండడంవల్ల అటువంటిదాన్ని చిత్రాలలో వాడటం మంచిది కాదు

2 తారు కలిసిన ఒక విధపు చౌక జారు నలుపు రంగు లోహపాత్రలపై పూర్వం దీన్ని ఉపయోగించేవారు.

3 నూనె కలియని వార్నిషతో కలిపిన ఒక పిగపు రంగు. ఇది త్వరితంగా ఆరిపోతుంది. ఈ రంగుపూతకు మెరుగు ఉండదు అయినా అలంకరణ చిత్రాలకై దీన్ని వాడతారు దానిపై భద్రతకోసం వార్నిష పూత పూయాలి.

4. పేర్పలక (*sign board*) లను రాయటంలో ఉపయోగించే రంగు చిత్రాలకు ఇది పనికిరాదు

Japan wax : *జాపాన్ మైనం*

ఇండియా, చీనా దేశాలలో మాయలక్క తయారీలో ఉపోత్పన్నంగానూ, సుమాక్ జాతి ఒకవిధపు చెట్టునుంచి సహజసిద్ధం గానూ లభించే మైనం. ఆధిక సాంద్రత గుణం కలిగి, మృదువుగా పసిమిగా ఇది ఉంటుంది దీని ద్రవీభవన విస్తృతి 50-55° సెం గ్రే.

Japonism or Japanism : *జాపానీయత.*

పాశ్చాత్యదేశాల కళలపై పడిన జాపనీయ కళా ప్రభావం. 1854లో కమోడోర్ పెర్రి, జపాను దేశపు కళలను పాశ్చాత్యదేశాలకు పరిచయం చేశాడు. ఆ కళల ప్రభావం పాశ్చాత్య దేశముల కళలపై 20 వ శతాబ్ది ప్రారంభం వరకూ ఉంటినది అలంకారిక కళలలో చీనా ప్రభావం పోయి జపాను ప్రభావం ప్రబలింది. లలితకళలలో అప్రభావానావాదం ప్రభావానా వాదం కూడా ఈ జాపనీయత నుంచి చాలా స్వీకరించాయి.

jasper ware : *సారశిలా సామగ్రి.*

1774 లో జోసయా వెడ్జ్‌వుడ్ తయారు చేసిన ఒకవిధపు పింగాణి సామగ్రి వాటిపై ఉన్న ఉబ్బెత్తు రూపాలవల్ల అవి బహుళ ప్రచారాన్ని పొందగలిగాయి నవ్య ప్రామాణిక శైలిలో రంగు భూమికపై తెల్లగా ఉబ్బెత్తు అలంకరణలు ఉండేవి ఆ సామగ్రిని స్వచ్ఛమైన తెలుపు రంగులో తయారుచేసేవారు క్రీశ 1వ శతాబ్దికి చెందిన రోమనుల కాలపు ఒక పాత్రను అనుకరిస్తూ వెడ్జ్‌వుడ్ తయారు చేసిన ఒక పాత్ర ప్రపంచ విఖ్యాతిని గాంచి నది.

jaune brillant : *జానీ దీప్తికం.*

వివిధ వర్ణద్రవ్యాలకు వాడే ఒక సామాన్య నామవిశేషణం నేపిల్స్ పీతవర్ణం, కాడ్మియమ్ పసిమి ఈ కోవలోవే

jet : *శిలాసితం.*

చిత్రరచనలో వాడే అతిగాఢపు నలుపు వర్ణం ఒక నల్లని శిల (*jet*) లాగా దీని రంగు ఉండటంవల్ల, దీనికి ఆంగ్లంలో జెట్ అనే పేరు వచ్చింది

jewel point : *వజ్రముఖి*

అమూల్య శిలలలో ఏ ఒకదానైనా చెందిన ఒక ముక్కను కొసలో బిగించిన పనిముట్టు. సూచీ ప్రక్రియలో దీనికి వాడుక ఉంది గాజును కోయటంలో కూడా ఇది బాగా ఉపకరిస్తుంది

jomon ware . *జోమోన్ సామగ్రి.*

క్రీ పూ 700 నాటి జపాను దేశపు పింగాణి సామాను

journeyman : *కుశలుడు*

సుశిక్షితుడైన చేతిపనివాడు ఒక కళా ప్రవీణుకి, లేదా హస్తకళా ప్రవీణుకి చేదోడుగ పనిచేయటానికి అర్హత అతనికి ఉంటుంది

Judas hair : *ఎర్రజుట్టు, రక్తకేశం*

తేజోవంతమైన రంగు ఎర్రగాని, పేలవం ఎరుపురంగులలో గాని చిత్రించిన జుట్టు.

jugendstil : *నవ్యకళ.*

'నవ్యకళ'కు పర్యాయపదంగా ఫ్రెంచి భాషలో కనిపించే *'art nouveau'* అనే దానికి జర్మన్ భాషాపదమే *jugendstil jugend* అంటే యువత అని జర్మన్ భాషలో అర్థం.

jute canvas *శణ శాటిక.*

నారతో నేసిన ముతక శాటిక. దీని గరుకుతనాన్ని బట్టి దీన్ని కళాకారులు అభిమానిస్తారు; కాని కాలక్రమాన శాటిక పెళుసెక్కి, బలహీనమై, నలుపెక్కుతుంది. కాబట్టి మన్నిక నాశించే చిత్రణలకు ఇది పనికి రాదు.

juxtaposition : *సైకట్యం.*

(చూ : *optical mixture*)

K

kalsomine : *సుధాలేపం.*

kantharos : (చూ : *cantharus*)

kaolin¹ : *కయోలిని.*

చీనామృత్తికలలో - తెలుపుదనంలో, స్వచ్ఛతలో-అత్యుచ్చ స్థాయికి చెందిన ఒక రకపు మట్టి.

kaolin² . *నాగం.*

Kassler yellow : *కాస్లర్ పసిమి.*

ఓర్పర్ పసిమికి పర్యాయ నామం.

kauri . *కౌరీ*

ఆస్ట్రేలియాలో ఒక రకపు చెట్టునుంచి తయారయ్యే ఒక యక్షధూపం

Keene cement or Keenes cement : *కీనీ సిమెంటు.*

మన్నిక టలిగి కఠినమైన గచ్చు. రిచర్డ్ డబ్ల్యు. కీన్ అనే అతడు ఇంగ్లండులో 19 వ శతాబ్దిలో దీన్ని తయారుచేశాడు. శిల్పాల పునరుద్ధరణలోను భిత్తిచిత్ర భూమిక తయారీలోను, శిల్పరచనలోను ఇది ఉపయోగపడుతుంది.

kernel black : *అష్టి కాలిమ.*

ద్రాక్ష కాలిమలోనే ఒక రకానికి చెందింది; పీచి వృక్షపు కాయల కురుడీలను కాల్చి దీన్ని తయారుచేస్తారు.

kettle : *కటాహం.*

key¹ : *ప్రతిపత్తి.*

key² : *కీలకం.*

1. చిత్రాలలోని వర్ణ సమ్మేళనపు విలువలకు స్థాయీ విశిష్టతకు గల విస్తృతిని తెలిపే పారిభాషిక పదం. తేజోవంతంగానో, వివర్ణంగానో ఉండే మృదు వర్ణాలలో రచితమైన చిత్రం హెచ్చు కీలకం కలది, మందంగానో, దర్పరహితంగానో ఉండే వర్ణాలలో లిఖితమైన చిత్రం తక్కువ కీలకం కలది.

2 శాణికను బిగించే చట్రం కదల కుండాగట్టిగా ఉంచటానికై మూలల్లో బిగించే కొయ్యమేకు.


3. శిల్పాలను పోతపోసే మూసలను రెండు, మూడు విడి భాగాలుగా తయారు చేసినప్పుడు, వాటిని తిరిగి కలపటానికి అనువుగా ఉండే గసిక లేదా బుడిపె వంటిది

key block, key plate; keystone *కీలక ఫలకం, మూల ఫలకం, కీలక శిల*

చేతో రంగు ముద్రణలను తీయటానికి ముందుగా, వివిధ వర్ణాలను వేరుచేయటానికి అనువుగా తయారుచేసే ఫలకం.

kick wheel *తొక్కుడుసారె, తావుసారె*

కిందవైపు అమర్చిన ఒక పాదఫలకాన్ని తొక్కటం వల్ల తిరిగే కుమ్మరి సారె



తొక్కుడు సారె

kidney . *వృక్కకం*

పింగాణి పాత్ర తయారీలో నునుపు చేయటానికి ఉపయోగించే ఒక రబ్బరు పరికరం ఇది చూడటానికి వృక్క (*kidney*-మూత్ర పిండం) లాగా ఉంటుంది కాబట్టి దీనికి ఆ పేరు వచ్చింది.

kieselguhr : *అగ్నిశిలా మృత్తిక.*

killed plaster : *పూతసుద్ద*

ప్లాస్టరు శిల్పాలను పోతపోసిన తరవాత వాటిలో లోపాలను సరిచేయటానికీ, నునుపు చేయటానికీ ఉపయోగించే సుద్ద దీన్ని చిక్కగా కలిపి, గట్టిపడటానికి కొంచెం ముందుగా శిల్పంపై మెత్తుతారు.

kiln : *బట్టీ, ఆవము.*

పింగాణీ సామానులను కాల్చటానికి ఉపయోగించే కొలిమి. దీనిలో చాలా రకాల ఇంధనాలను వాడతారు

kiln-dried wood . *నెగడు కొయ్య*

బట్టీలో వేసి పదును చేసిన కొయ్య. చెక్కడానికి వాడే కర్ర పూర్తిగా ఆరి ఉండాలి ఆట్లా ఆరకపోతే చెక్కిన తరవాత శిల్పంలో ముడతలు ఏర్పడడం, కొన్ని భాగాలు సంకోచించుకొని పోవడం జరుగుతాయి సహజంగా కంప ఎండటానికి చాలాకాలం పడుతుంది కాబట్టి శిల్పులు కర్రను ఇట్లా తయారు చేసుకోవటం జరుగుతున్నది కాని, సహజంగా ఆరిన కర్ర అంత శ్రేష్ఠమైంది ఇది కాదు

kinetic art : *గతిశీలక కళ.*

1 శిల్పంలో కొన్ని భాగాలను కదిలేట్లు చేసిన కళావిశేషం.

2. చిత్రాన్ని చూసేటప్పుడు చూపరి తన కంటిని కదపినప్పుడు చిత్రాలలోని ఆకారాలు కదులుతున్నట్లు కనిపించే విధంగా చిత్రించటం

king's blue : *షాహీ నీలిమ.*

కాబికా వర్ణద్రవ్యానికి పూర్వం వాడుకలో ఉన్న పేరు. ఇది ఇప్పుడు కోబాల్ట్ నీలిమగా

పర్యాయనామంగా వాడుకలో ఉన్నది.

king's yellow : *రాజపీతం.*

kit cat : *కిట్ కేట్.*

(చూ : *canvas sizes, portrait*)

kitsch : *అధమం.*

తక్కువ స్థాయి అభిరుచులకు అనుగుణంగా, యాంత్రికంగా అత్యధిక సంఖ్యలో తయారుచేసిన చౌకబారు కళాసృష్టి.

knife-file : *ఛురికా మార్జని; కత్తిరాయి.*

గసికలాగా రూపురేఖ ఉండే ఒక విధమైన సన్నని ఆకురాయి.

knop : *పర్వకం.*

అందంగా, అలంకరణ యుక్తంగా, లోహం, గాజువంటి పదార్థాలతో తయారు చేసిన పిడి

krater or crater : *ఘటగ్రీవం; యవన కంసం.*

ప్రాచీన గ్రీసుదేశంలో వాడుకలో ఉన్న పెద్ద పింగాణీ కూజా. దీని ముఖం వెడల్పు, గొంతు సన్నంగా ఉండేవి దీనిలో ద్రాక్షాసవం ఉంచి నీరు కలిపేవారు. అనేకాకారాలలో ఇది తయారయ్యేది

kylix or cylix : *గోళిక.*

ప్రాచీన గ్రీసుదేశంలో వాడుకలో ఉన్న మృణ్మయ పానపాత్ర. శరావం (బూరెల మూకుడు) లాగా ఉన్న దీనికి రెండుపక్కలా పిడులు ఉండేవి నేలపై చక్కగా నిలవటానికి అనువుగా దీనికి దిగువన కుదురు దేది ఈ కుదురు గుండ్రంగా దిమ్మెలాగా గాని, కాడమాదిరిగా ఉండి దిగువన మట్టు కలిగి గాని ఉండేది.

L

laboratory : *ప్రయోగశాల, పరిశోధన శాల, లేబరేటరీ*

lac లక్క, లాక్ష

థాయిలాండులో, కొన్ని రకాల తుమ్మ (అకేషియా) జాతి చెట్లలో ఒక రకమైన క్రిముల వల్ల రూపొందే [illegible] ధూపవిశేషం, లక్క క్రిములు, ఆ చెట్లపై నివసిస్తూ తమ శరీరానికి రక్షణగా లక్కను ఉత్పత్తి చేసుకొంటాయి. శుద్ధిచేయని లక్క, ఈ క్రిముల కళేబరాలతోను, చిన్న చిన్న పుల్లముక్కలతోను కలిసి ఉంటుంది పరిశుద్ధం చేసిన తరవాత ఇది యక్షధూపంగా మారుతుంది. దీన్ని కరగించి కణికలుగా తయారుచేస్తారు. అత్యంత పరిశుద్ధమైన లక్క సన్నటి పొరల రేకులుగా ఉంటుంది. దీన్ని వివర్ణం (*bleach*) చేసి, తెల్లలక్కను తయారు చేయవచ్చు. దీన్ని ఆల్కహాలులో కలిపి, వార్నిషు తయారు చేస్తారు. లక్కను పరి

శుద్ధి చేసేటప్పుడు ఉత్పత్తిఅయ్యే నెత్తురు వంటి రంగు పురాతన కాలంనుంచి కూడా చాల నాణ్యమైన వర్ణంగా పరిగణన పొందింది యూరపీయులు లక్కకు పర్యాయపదంగా వాడే 'లాక్' అనే పదమూ, కొన్ని విధాలైన వర్ణాలకు వాడే 'లేక్' అనే పదమూ సంస్కృతపదమైన 'లాక్ష'కు సన్నిహిత పదాలే. 'లాక్ష'కు ఉత్పత్తి స్థానమైన 'లాక్ష తరువు' యొక్క నామానికి వ్యుత్పత్త్యర్థం 'నూరువేల క్రిములకు ఆశ్రయమైంది' అని కొందరి అభిప్రాయం.

lac dye : *అలక్తకరసం; లక్తకరసం; క్రిమిరాగం.*

lacquer : *చీనాలక్క.*

1. కొన్ని వృక్షాలనుంచి సహజంగా ఉత్పత్తి అయ్యే జిగురు. ఇది దూరప్రాచ్యంలో అధికంగా లభిస్తుంది.

2 పారిశ్రామికోత్పత్తులకు ఉపయోగించే ఒక విధపు లేపన ద్రవ్యం ఇది వర్ణయుక్తమై పారదర్శకంగా ఉంటుంది ఇది సెల్యులోజ్ ఉత్పన్నం ఇది త్వరగా ఆరిపోతుంది ఈపూత గట్టిగా మెరుస్తూ, చెమ్మను తుప్పును చేరనీయదు దీన్ని పిచికారీ సాయంతో కూడా పూయవచ్చు మోటారు కార్లకు, ఇతర యంత్రాలకు ఈ పూతను అధికంగా వాడుతున్నారు. ఇటువంటి వాటిలో డూకో (*duco*) అనే వ్యాపార నామం కలవి ప్రసిద్ధమైనవి. ఆక్రిలీయ వర్ణాలు, రాసాయనిక లాక్షా ర్ణాలు వచ్చిన తరవాత, మాయ లక్కను కాదని, వాటి మన్నికను గుర్తించి, వాటినే వాడుతున్నారు. అతినీలలోహిత కిరణాల తాకిడివల్ల చీనాలక్క పూతలు 10, 15 సంవత్సరాలలో వివర్ణత పొందుతాయి.

lacquer, oriental : *తౌలి లక్క.*

కొన్ని రకాల వృక్షాల నుంచి లభించే లేపన ద్రవ్యం ఇది చీనా, జపాను దేశాలలో క్రీస్తు శకం ఆరో శతాబ్ది నాటికే ప్రచారంలో ఉండినది. గృహోపకరణాలపైనా, పాత్రలపైనా పూతలకై ఈ నాటికీ దీన్ని, ఆ దేశాలలో వాడుతున్నారు. ఈ ద్రవ్యాన్ని ఒక దానిపై చాలా పూతలుగా పూసి, తగినంత మందంగా తయారుచేసి, చెక్కడుపనిని చేయటం కూడా ఉంది

lacquers : *లాక్షా ద్రవ్యాలు.*

lacuna : *లుప్తం.*

ఒక చిత్రంలో, లేదా చిత్రయుక్తమైన ఒక రాత గ్రంథంలో నష్టమైన భాగం

lagynos : *ఏకగ్రీవం.*

కడుపు పెద్దగా ఉండి, సన్నని పొడుగాటి మెడగలిగి, పట్టుకోవటానికి పెద్ద పిడి ఉన్న ఒక విధమైన కూజా ఇటువంటి దాన్ని ప్రాచీన గ్రీకులు వాడేవారు

laid paper : *నిండుగుర్తు కాగితం*

విస్తీర్ణపు అంతటినీ ఆక్రమించిన ఒక విధమైన నీటిగుర్తుకల కాగితం కాగితపు తయారీలో అడుగుభాగంలో అడ్డంగాను, నిలువుగానూ ఉన్న తీగెలవల్ల ఈ నీటిగుర్తు ఏర్పడుతుంది.

laitance : *కుడ్యావస*

పోర్టులాండ్ సిమెంటుతో నిర్మితమైన గోడపైకి, ఒక్కొక్కప్పుడు, ఉబికివచ్చే వసాసదృశ పదార్థం. గోడపై పైపూత పూయటానికి, లేదా రంగు వేయటానికి, ముందుగా దీనిని చెక్కివేయాలి.

lake *రంజకం*

రాసాయనిక చర్యకు గురికాని వర్ణ ద్రవ్యంలో, రాసాయనిక చర్యను పొందే ఇంకొక వర్ణ ద్రవ్యాన్ని కలిపి, సృష్టించే వర్ణ ద్రవ్యం ఇట్లా తయారైన దానిలో మొదటిది ప్రాతిపదికగా ఉంటుంది పారదర్శక వర్ణాలన్నిటికీ ప్రాతిపదికగా ఉపయోగించే అల్యూమినియం హైడ్రేటు-వర్ణోపాధి అనే దాన్ని - కాంత్యభేద్య వర్ణాల తయారీకి ఉపయోగిస్తారు. మట్టిసుద్ద వంటి వాటిని ఉపయోగించటం కూడా ఉంది ఇట్లా తయారుచేసిన వర్ణాల మన్నిక, ప్రాతిపదిక ద్రవ్యాలపై కాక, రాసాయనిక చర్య పొందని వర్ణ ద్రవ్యంపై ఆధారపడి ఉంటుంది

ఈ రంజక వర్ణద్రవ్యాలు అతి ప్రాచీన కాలంనుంచి కూడా వాడుకలో ఉన్నాయి ఇటలీ దేశపు అద్దకం పనివారు, అద్దకంపని ముగించిన తరవాత మిగిలిపోయిన రంగుమడ్డిని చిత్రకారులకు అమ్మేవారు ఈవిధంగా చేయటంలో దాని పరిమాణం ఎక్కువ చేయటానికిగాను కొంత సుద్ద కూడా కలిపేవారు గ్రీసు దేశంలోను ఈజిప్టులోనూ ప్రాచీన కాలంలోనే ఈ రంజక వర్ణాలు తయారవుతూ ఉండేవి. నేటికీ రోమను కాలపు తయారీ పద్ధతులు లభిస్తున్నాయి

lamb : *అవిశాబకం, గొర్రెపిల్ల*

క్రైస్తవ ప్రతిమాలక్షణంలో గొర్రెపిల్ల యొక్క ప్రతీకకు, రెండు విధాలైన ప్రాముఖ్యం ఉంది: 1 క్రీస్తును పరిత్రాతగా అది తెలియజేస్తుంది 2. గొర్రెలకు (భక్తులకు) కాపుదల సమకూర్చే మేటి కాపరిగా క్రీస్తును అది తెలియజేస్తుంది.

lamination : *పత్రబంధనం.*

ఒక వస్తువుయొక్క మందం, శక్తి, అధికం కావటానికిగాను పొరమీద పొర చేర్చటం పొరచెక్క దీనికి సరియైన ఉదాహరణం ఇదిగాక ఆధునిక కాలంలో ఫార్మికా, మికార్టా వంటి వ్యాపారనామాలు కలవి వాడుకలోకి వచ్చాయి. వీటిని ఫెనోలిక యక్షధూపంతో తయారు చేస్తారు. ఈ పద్ధతిలో గాజుతలుపులు కూడా తయారవుతున్నాయి.

lamp black : *దీపమసి.*

వత్తి ద్వారా నూనెను కాల్చి, దాని పొగ నుంచి తీసిన అతిమెత్తని మసి. ఇది చాలా తేలికగా ఉంటుంది. దీన్ని అన్నివిధాలైన చిత్రాల రచనకూ వాడవచ్చు అతి ప్రాచీన కాలంనుంచి కూడా ఇది వాడుకలో ఉన్నది.
(చూ *carbon black*)

land plaster · *భూపిష్టం*
'జిప్సమ్'కు పాత పేరు
(చూ : *gypsum*)

landscape · *భూదృశ్యం, ప్రాదేశికం.*

landscape marble : *భూదృశ్య రాజాశ్మం.*

landscape painting : *ప్రాదేశిక చిత్రణ; భూదృశ్య చిత్రణ*

ప్రకృతి దృశ్యాలను రేఖలలోగాని రంగులలోగాని రూపొందించిన చిత్రణ ఇటువంటి చిత్రాలలో మానవరూపాలను, మానవనిర్మితమైన వస్తువులను కూడా చూపవచ్చుగాని,

వాటికి ప్రాధాన్యం ఉండకూడదు 17 వ శతాబ్దంలో ఇటువంటివి తరచుగా ఉండినట్లు కనపడదు ఆ కాలంలోని ప్రకృతి దృశ్య చిత్రాలు, మానవ చిత్రాలకు అనుబంధాలుగానో భూమికలుగనో మాత్రమే కనపడుతున్నాయి. 17 వ శతాబ్దంలో మొదటిసారిగా డచ్చి చిత్రకారులు ప్రాదేశిక చిత్రాలను చిత్రించటం ప్రారంభించారు 18, 19 శతాబ్దాలలో ఇంగ్లండులో ఇటువంటి చిత్రణ ఉచ్ఛస్థాయిని అందుకొన్నది.

lantern : *కాంతిజాలిక*

వాస్తుశాస్త్రంలో ఒక పారిభాషిక పదం. ఒక నిర్మాణపు ఛాదనంపైనగానీ, గుంబాజు పైనగానీ తీర్చబడి, చిన్న చిన్న వాతాయనాలుండే వలభి.

lapidary . *మణికారుక; రత్నశిల్పిక.*

lapis lazuli : *ఇంద్రనీల మణి.*

అమూల్యశిలలలో తక్కువ స్థాయికి చెందింది దీన్ని ఆభరణాలలో వాడతారు. అతిసాగరిక నీలిమను తయారు చేయటానికి దీన్ని ఉపయోగిస్తారు ఈ ఇంద్రనీలాలలో అత్యుత్తమమైనవి ఆఫ్ఘనిస్తానులో లభిస్తాయి.

latch : *గడియ, పరిఘ*

Latin cross *లాటిన్ సిలువ.*

నిలువు కడ్డీలో, నడుముకు పైగా, అడ్డు కడ్డీ అమరిఉన్న శిలువ. ఇటువంటిదానిపైనే క్రీస్తును ఎక్కించినట్లు క్రైస్తవ భావన. రోమనులు, నేరంచేసినవారిని హింసించటానికి ఎన్నోరకాలైన సిలువలను ఉపయోగించేవారు.


lavender (colour) : *లవేంద్ర (వర్ణం).*

lawn : *చాలని*

మార్దవ ద్యుతికాలను జల్లించటానికై వాడే జల్లెడవంటి ఒక పరికరం.

lay figure : *కీలుబొమ్మ; మాణవకం.*

చిత్రాన్ని రచించేటప్పుడు నమూనాగా ఉపకరించే కొయ్యబొమ్మ. దీని అవయవాలు అన్నీ అటూ-ఇటూ కదల్చటానికి వీలుగా ఉంటాయి. ఇటువంటి బొమ్మలు, అడుగు మొదలుకొని ఆరడుగుల ప్రమాణం వరకు



కీలుబొమ్మ

లభిస్తాయి దీనికి లక్క-ద్రావణంలో ముంచిన దుస్తులు తొడిగి, ఆ దుస్తుల మడతలను కావలసినట్లుగా అమరుస్తారు ఆరిన తరవాత ఆ దుస్తుల మడతలు చెదరకుండా ఎంతకాలమైనా అట్లానే ఉంటాయి చిత్రపు నమూనాగా కూర్చుండేవానికి దీనివలన శ్రమ తగ్గుతుంది

layer : పూత, పొర.

lead : సీసం.

lead pencil : సీసపు పెన్సిల్.

చిత్రరచనకు ఉపయోగించే పెన్సిల్. మొదట అచ్చపు సీసాన్నే రేఖారచనకు ఉపయోగించేవారు 1795లో గ్రాఫైట్ యౌగికమైన పెన్సిలు వాడుకలోకి వచ్చిన తరవాత, సీసపు వాడుక అంతరించింది. అయినా గ్రాఫైట్ యౌగికపు పెన్సిలుకే సీసపు పెన్సిలు అనే పేరు- అపార్థజనకమే అయినా- వాడుతున్నారు చిత్రరచనకు ఉపయోగించే ఈ పెన్సిళ్లు 17 శ్రేణులలో లభిస్తాయి.

ఇవి అతికఠినాలై అస్పష్టరేఖలను గీసే శ్రేణినుంచి, చాలా మెత్తగా స్ఫుటమైన నలుపు గీతలను గీసే శ్రేణివరకు ఉన్నాయి కఠినంగా ఉండే వాటికి *H, HH, HHH* వగైరాలున్నూ, మెత్తనివానికి*B. BB BBB* వగైరాలున్నూ, మధ్యస్థపు వాటికి *HB* అనీ గుర్తులుంటాయి

lead sculpture : సీసక శిల్పం.

సీసముతో రూపొందింపబడిన శిల్పం సీసము సీలివాక బూడిద-ంగు కలిగి మెఱుపు దల ఉండే ఒక లోహం ఇది ఘన వర్ధనీయం (*melleable*), సువ్రసేయం (*ductile*); ఒక కత్తితో పైన గీస్తే గీత పడేంత మెతకదనం కలది ఏ రూపానికైనా ఒనగ జేయటానికి వీలుపడటం దీని గుణవిశేషం ఈ గుణమే, శిల్పికి తన కృషిలో ఒక గొప్ప అవరోధంగా పరిణమించటం కూడా సంభవమే. సీసంతో చేసే విగ్రహం కాంతి మాసి, అస్వస్థితం కాకుండా చేయటానికి శిల్పి ఎంతో శ్రద్ధ వహించాలి నేరుగా సీసం ముద్దపై సమ్మెట ప్రయోగించి, దాన్ని కావలసిన రూపానికి తీర్చవచ్చు. లేదా బ్రాంజితో సీసాన్ని కలిపి కరిగించి కావలసిన రూపానికి పోతపోయవచ్చు ఇంకొక పద్ధతి కూడా ఉంది; అందులో స్థూల రూపాన్ని పోతకల్ల తయారుచేసి, ఆయా తావులలో సమ్మెటతో చరచి, కావలసిన రూపాన్ని సవిపరంగా తీర్చిదిద్దవచ్చు

lead white . సీసపు తెలుపు; సీసశ్వేతం.

leaf . రేకు; దళం.

మెరుగుపని కలిగిన చిత్రంలో ఉపయోగించేందుకు తయారుచేసిన చాలా పలుచని లోహపురేకు. దీన్ని బంగారు, వెండి, అల్యూమినియం, డచ్ లోహాలనుంచి తయారు చేస్తారు

leaf green : పత్రహరితం.

క్రోమ్ ఆకుపసిమిలో మధ్యస్థ ఛాయాభేదాలకు ఉపయోగించే వర్ణం.

lean : తక్కువ; అల్పతైలక.

నూనెను అల్పంగా వినియోగించి తయారు చేసిన వర్ణానికి విశేషణం ఇటువంటిది గట్టిగా ఉంటుంది.

lean over fat : తక్కువపై ఎక్కువ.

(చూ : *fat over lean*)

leather-hard : అజిన కర్కశ.

మార్దవంలో ఒక పారిభాషిక పదం. ఆరి, ఆరకుండాఉన్న స్థితిలో ఉన్న మృత్తికా స్థితిని ఇది తెలియజేస్తుంది.

leather worker : చర్మకారుడు; చర్మపు పనివాడు.

leathery : చర్మసగుణ.

lecithin : అండమజ్జ.

గ్రుడ్డు సొనలోను, కొన్ని వనస్పతి ద్రవ్యాలలోనూ, కొవ్వులాగా కనపడే ఒక పదార్థం. దుగ్ధకములకు స్థిరత కల్పించటానికి ఇది ఎంతో తోడ్పడుతుంది.

ledger paper : లెడ్జరు కాగితం.

గట్టిగా ఉండి మన్నిక గల కాగితం; రేఖా రచనలకు ఉపయోగిస్తుంది

leek green : పలాండు హరితం; ఉల్లాకు పసిమి.

కొంతవరకు పసుపువాకగా కనపడే మధ్యస్థపు హరితాన్ని తెలియజేసే ఒక వన్నెకు పేరు, ఆ ఛాయ కలిగిన క్రోమ్ హరితానికి కూడా ఈ పేరే వాడుతున్నారు.

legitimate construction : సమంజస నిర్మాణం; శాస్త్రబద్ధ రచన.

రేఖీయ దృష్టి ప్రక్రమ గతి నియమాలను నిర్దిష్టంగా అనుసరించిన నిర్మాణం సహజంగా కన్పించేట్లుగాక, జ్యామితీయ సిద్ధాంతానుసారంగా రూపాల ప్రమాణాలను, ఆకారాలను, దూరతా సామీప్యాలను బట్టి చిత్రించటం ఇది శాస్త్రానుసారంగా దృష్టి ప్రక్రమ గతిని సూచించటానికే ఉద్దిష్టమైనా, ఫలితం నిర్దుష్టమే అయినా అసహజంగా ఉంటుంది. పునరుజ్జీవన యుగానికీ బరోకి శైలి యుగానికీ మధ్యకాలపువాడైన రెంబ్రాంట్ రచించిన చిత్రాలలో ఇటువంటి దానిని చూడవచ్చు.

ఈ నిర్మాణరీతిని ఫిలిప్పో బ్రూనెల్లెస్కి (1377-1446), తన రచనలలోను ఫిలిప్పో బట్టిస్టా అల్బెర్టి తాను రచించిన 'డెల్లా పిట్టూరా' అనే గ్రంథంలోనూ వివరించారు

Leipzig yellow . లీప్‌జిగ్ పీతవర్ణం.

క్రోమ్ పీతవర్ణానికి పర్యాయనామం

Leithner blue : లెత్నర్ నీలిమ.

కోబాల్ట్ నీలిమలో ఒక పాతకాలపు రకానికి పేరు.

lemon yellow: నిమ్మపండు రంగు, జంబీర పీతం.

బేరియమ్ పసుపుకు పర్యాయనామం.

lens : కటకి

let-down pigments : ఊనతేజో వర్ణ ద్రవ్యాలు


తేజస్సును కొంచెంగా తగ్గించిన వర్ణ ద్రవ్యాలు

lettered proof, proof after letter : లిఖితపు రుజువు.

lettering · అక్షరరీతి.

lettering brush or show card brush : అక్షరతూలిక

అక్షరాలు రాయటానికి చక్కగా పనికి వచ్చే తూలిక. ఇది పొడుగ్గా బద్దవాటుగా




అక్షరతూలిక

ఉంటుంది అటూఇటూ చెదరక, బద్దవాటుగా గీతలు గీయటానికి ఉపయోగపడుతుంది

lettering pen · *చిత్రాక్షరి; రమ్యాలేఖిని*

అక్షరాలను వివిధ రీతులలో రాయటానికి ఉపయోగించే సాధనం వివిధ ఆకారాల పాళీలను, సందర్భాన్ని అనుసరించి, దీనికి



చిత్రాక్షరి-వేర్వేరు రూపాల పాళీలను అమర్చిన తీరుతెన్నులు

అప్పుడప్పుడు జతపరుస్తారు. ఆ పాళీలలో బద్దవాటువి, సన్నటివి, గుండ్రటివి మొదలైనవి ఉంటాయి లిపి చిత్రణలో ఇవి చక్కగా ఉపకరిస్తాయి ఈ సాధనంలో సిరా నింపటానికి వీలు ఉంటుంది

(చూ : *calligraphy*)

lettering quill : *ఈక కుంచె.*

అద్దపు పలకలపై చిత్రించటానికీ, అక్షరాలు రాయటానికీ ఉపయోగించే పొడవైన కుంచె. దీన్ని ఒంటె రోమాలు కూర్చి తయారుచేస్తారు

letter press : *ఉల్బణాక్షరి (ప 9కి 9య.)*

levelling : *సమానీకరణం; చదును పని; సమస్థలీకరణం*

ద్రవరూపంలో ఉన్న రంగులు, కుంచెతో పూసినప్పుడు కుంచెగీతలు కనబడకుండా సమానంగా పాకి అరిపోవటం కొన్ని చోట్ల ఇటువంటి చదునుతనం వాంఛనీయమే అయినా, చిత్రాలలో కుంచెగీతలు కనిపించటమే చిత్రకారుడు కోరుకుంటాడు.


levigation : *జలప్రశోధన.*

1 నీటి సహాయంతో ఒక పదార్థాన్ని నలిగేట్లుచేసి, మెత్తగా చేసి, వడపోతద్వారా మొరమునుంచి, మెత్తటి పదార్థాన్ని వేరు చేయటం.

2. ఒక ఉపరితలాన్ని నునుపుగా చేయటానికై నీటిని, గరుకు పదార్థాన్ని ఉపయోగించటం ఇటువంటిది శిలాలేఖనంలో ఉపయుక్తం.

levigator : *పేషణి; తిరగలి.*

శిలాలేఖన ఫలకాన్ని నునుపు చేయటానికి ఉపయోగించే లోహపు తిరగలి. ఇది మామూలు తిరగలిలాగా ఉండదు. బరువైన గుండ్రని ఇనుప ఫలకం ఒక్కటి మాత్రమే



షేవణి

ఇందులో ఉంటుంది దీనికి కొన్ని గుంటలు (కక్కు) ఉండి, అరగదీయటానికి ఉపయోగించే పదార్థాలనూ నీరునూ, అరగదీసే

ఫలకానికి చేర్చేట్టుచేసే ఏర్పాటు ఉంటుంది. మామూలు తిరగలికి ఉన్నట్లుగా, దీన్ని తిప్పటానికి ఒకపక్కన పిడి వుంటుంది

Leyden blue *లెయ్‌డెన్ నీలిమ.*

కోబాల్ట్ నీలిమకు మొదట్లో ఉన్న పేరు

liberal arts : *ఉదాత్త కళలు*

కళలలో ఒక వర్గం ఈ పేరుతో వ్యవహృతం. ప్రాచీనులు కళలను వర్గీకరించటంలో వాటిని అనుదాత్తాలూ ఉదాత్తాలూ అనే రెండు వర్గాలుగా విభజించారు. వారి దృష్టిలో అనుదాత్తులు, దాసజాతులకు, అన్యదేశీయులకు సంబంధించినవి. ఉదాత్తులు, స్వతంత్ర జాతికి చెందినవి. కాలక్రమాన 'ఉదాత్త కళలు' అనే దానికి విపులార్థం ఏర్పడి, విద్యావంతుడుగా పరిగణితుడయ్యే మానవుడు కుశలతను ఆర్జించవలసిన కళల మొత్తానికి అది వర్తితమవుతున్నది

library paste . *పొత్తపు జిగురు.*

ఉపయోగానికి సిద్ధంగా చేసిన తెల్లటి పదార్థం. దీన్ని ఉపయోగించినచోట మరకలు పడవు. సీసాలలో ఇది తయారీగా లభిస్తుంది

life drawing : *సజీవాలేఖనం.*

ఎదురుగా వ్యక్తిని నిలబెట్టి రేఖాచిత్రాన్ని గీసే పద్ధతి. శిక్షణకాలంలో విద్యార్థులు ఎక్కువగా అభ్యసించే ప్రక్రియ ఇది.

lifeless *జీవరహిత.*

life mask or life cast : *జీవోపముఖం.*

సజీవవ్యక్తి ముఖం ఆధారంగా రూపొందించిన అచ్చు. ఈ ప్రక్రియ మధ్యయుగాలతో మొదలై, పునరుజ్జీవన యుగం వరకు ప్రవర్తిల్లింది. 15వ శతాబ్దిలో సెన్నినో సెన్నిని ఈ ప్రక్రియను వర్ణిస్తూ, అచ్చుతీయవలసిన వ్యక్తికి జిడ్డు నూనెను (గ్రీజు) ఎట్లా పూయాలో, గాలి ఆడటానికి అతిడి నాసికా రంధ్రాలకు గొట్టాలను ఎట్లా అమర్చాలో, ప్లాస్టరును ఎట్లా పూయాలో వివరంగా తెలిపాడు. పూర్తిగా శరీరం అంతటికీ అచ్చు తీయటానికి చెక్కలను అమర్చాల్సిన పద్ధతిని కూడా ఆయన వివరించాడు. ప్రస్తుతం, ఇటువంటి అచ్చులు తీసే ప్రక్రియ విరివిగా వాడుకలో లేదు; కాని అక్కడక్కడ ప్లాస్టిక పదార్థాలను ఉపయోగించి అచ్చులు తీయటం వింటున్నాం.

life-size : *జీవప్రమాణం.*

శిల్పమూర్తులను మానవ సహజ ప్రమాణాలలో మలచినప్పుడు అటువంటి వాటికి వాడే విశేషణం

lifting : *ఉన్నమనం.*

చిత్రరచనల్లో కుంచెను ఈడ్చినట్లుగా రంగులను కనిపింపజేసే ప్రక్రియ. చిత్రం పైఉన్న రంగుతడి ఆరకముందు ఒక పలచని గుడ్డనుగాని, కాగితాన్నిగాని దానిపై పరిచి ఎత్తివేయటంవల్ల దీన్ని సాధించవచ్చు.

light : *రోచిస్సు; కాంతి.*

చిత్రాలలో అధమ, మధ్యమ ఛాయలను అధిగమించి వెలుగును చూపే ప్రాంతం

light colour · *తేలిక రంగు*

lightfast : *వెలుగు మన్నిక (రంగు)*

lightfastness : *కాంతి స్థిరత.*

వెలుగు తగలటంవల్ల వర్ణాలు మాసిపోకుండా ఉండగలగటం.

light green : *లేతాకుపచ్చ*

light red : *లేత యెరుపు; శ్వేతరక్త.*

99 శాతం లోహభస్మంగల రంగు ఇది ఉక్కు తయారీలో లభిస్తుంది తెలుపు వర్ణంతో కలిసినప్పుడు ఇది గులాబి రంగుగా మారదు దీన్నే ఇటుక రంగు అనవచ్చు.

light source : *కాంతిప్రభవం.*

light weight : *తేలికపాటి.*

lignum vitae : *జీవ దారువు*

విపణి వీధిలో కొనటానికి లభించే కొయ్యలన్నిటిలో, ఒరుపులో, గట్టితనంలో, సాంద్రతలో అత్యుత్తమంగా పేరొందిన ఒకవిధపు కొయ్య. యూరప్‌లో దీనికి 'గాయిక' అనే పేరుకూడా ఉంది. శిల్పానికి ఇది బాగా ఉపకరిస్తుందని శిల్పులలో చాలామంది అభిప్రాయం

lilac *ఊదారంగు.*

lime blue *చూర్ణ నీలిమ.*

ప్రెమెన్ నీలిమలో ఒక రకపు దానికి పేరు. ప్రెమెన్ నీలిమను తయారు చేయటంలో పప్పును వాడగా, చూర్ణ నీలిమను తయారు చేయటంలో దానికి బదులుగా సున్నపు నీటిని వాడతారు

lime proof : *క్షారక్షమ, ఖురిప్రతిరోధి; చూర్ణప్రతిరోధి*

limeproof pigments : *క్షారక్షమ వర్ణద్రవ్యాలు*

క్షారయుక్తమైన పదార్థాలపై (సున్నం వంటి వాటిపై) వాడినప్పుడు మార్పు చెందని వర్ణద్రవ్యాలు ఇవి రంగుసిమెంటు వంటి లోను, భిత్తిచిత్రణలోను ఉపయోగపడతాయి

lime putty : *గారసున్నం.*

నీటిలో తడిపి నిలవ చేసిన సున్నం దీనికి, ఇటుకపొడినో, పాలరాతిపొడినో కలిపి, భిత్తిచిత్ర భూమికగా ఉపయోగిస్తారు ఇందుకోసం సున్నాన్ని శుభ్రపరచి, కనీసం ఆరునెలలపాటు తడిగా ఉంచాలి ఇట్లా ఎంత కాలం ఉంచితే, అంత బాగా దీని గుణం అభివృద్ధి చెందుతుంది పునరుజ్జీవన యుగపు చిత్రకారులు, సున్నాన్ని నేలమాళిగపీపాలలో పోసి నిలవ ఉంచేవారు ఇటువంటివి కొన్ని తరాలవరకు కూడా నిలవ ఉండేవి

limestone : *సున్నపురాయి, చూర్ణశిల.*

ముఖ్యంగా సున్నపు కర్బనితం కలిగి ఉండే శిలావిక్షిప్తం

limewash painting : *చూర్ణ ధావన చిత్రణ.*

lime water : *సున్నపు నీరు.*

వర్ణాలను పూయటానికి ముందుగా ప్లాస్టరును తడపటానికి ఉపయోగించే సున్నపు నీరు

limited edition : *పరిమిత సంప్రదానం.*

ఒక కళాఖండానికి పరిమిత ప్రతుల సంఖ్య. ఆ సంఖ్య దాటిన వెనక ఆ కళాఖండానికి సంబంధించిన అచ్చునగాని, మూసనుగాని ధ్వంసం చేస్తారు ఇటువంటివి నూరి చిత్రణంలో మొదటిగా కొన్ని ప్రతులు తీసిన తరవాత, అచ్చుఫలకం నాణ్యతను కోల్పోవటం వల్ల, కళాకారులు ఈ పద్ధతిని అవలంబించారు

limner : *కళావినోది.*

1. 17-18 శతాబ్దాల మధ్యకాలంలో అలతిచిత్రాలను రచించిన వ్యక్తికి వ్యవహరించిన పేరు; నీటి రంగుల చిత్రకారుణ్ణి కూడా ఈ పేరుతోనే ఆ కాలంలో వ్యవహరించేవారు

2. అమెరికాలో 19వ శతాబ్దంలో గురుశుశ్రూష లేకుండానే విద్యనభ్యసించిన చిత్రకారుడు. ముఖ్యంగా రూపచిత్రాలను చిత్రించిన వ్యక్తికే అది ఆ కాలంలో వర్తిస్తూ ఉండేది

3 మధ్యయుగాలలో గ్రంథాలలో చిత్రరచన చేసినవాడు.

Limoges enamel . *లిమోగే యనామెలు. లిమోగే అఘాని౯.*


పింగాణీ పాత్రలపై సహజంగా కన్పించే చిత్రాలను రూపొందించటానికి ఉపయుక్తమయ్యే నాణెమైన ఎనామెలు ఈ పద్ధతిలో ఒక రంగుకు మధ్య ఎత్తుగా అంచు కట్టనవసిన పనిలేదు

line : *రేఖ, గీత.*

line and halftone . *రేఖాయుత అర్ధ స్థాయి*

linear : *రేఖాగత*

శిల్ప, వాస్తు చిత్ర కళలలో రేఖకు ప్రాముఖ్యం కల్పించిన సందర్భంలో ప్రయుక్తమయ్యే విశేషణం. (వర్ణానికి ప్రాముఖ్యం కలది వర్ణాగతం)






పైవానిలో ఎగువది రేఖాగతము దిగువది వర్ణాగతము

linear elements . *రేఖావయవాలు.*

linea style ; *రేఖాబద్ధ శైలి*

linear perspective : *రేఖికా దృష్టిప్రక్రమత.*

జ్యామితీయ పరమైన దృష్టి ప్రక్రమత చక్రవాళ రేఖపై తిరోభవత్ బిందువుల దగ్గర సంగమించే సమాంతరరేఖల సమలంబిక జాలాన్ని పటలంపై, సంభావించుకోవటం లేదా నిర్మించుకోవటంపై ఈ దృష్టిప్రక్రమత ఆధారపడి ఉంది. దీనిలో రూపాలు దృశ్యం నుంచి అదృశ్యదశకు క్రమబద్ధ రీతిలో క్షీణించిపోతాయి. ఈ పద్ధతిలో ఒక వస్తువు



రేఖికా దృష్టి ప్రక్రమత (HL) చక్రవాళరేఖ, (VP) తిరోభవత్ బిందువులు, (A) సమనాంతర రీతిలో లేదా ఏక బిందు ప్రక్రమతలో నిర్దిష్టమగు దీర్ఘాపఘన పదార్థము, (B) కోణీయరీతిలో లేదా ద్విబిందుక ప్రక్రమతలో చూపబడిన ఘన పదార్థము, (C) తిర్యక్ ప్రక్రమతలో లేదా త్రిబిందు ప్రక్రమంలోని ఘనపదార్థం ఇది విహంగ దృష్టి, దీనిని తలక్రిందులుగ చేసిన కీటక దృష్టి లభించును

ను సమానాంతర దృష్టి ప్రక్రమత, కోణీయ దృష్టి ప్రక్రమత, తిర్యక్ దృష్టి ప్రక్రమత అనే మూడు విధాలుగా చూపవచ్చు 18 వ శతాబ్ది నుంచి కళావేత్తలు యాంత్రికంగా ఈ ప్రక్రమతను వాడటాన్ని నిరసిస్తున్నారు.

linear work . రేఖీయ కృషి

linecut · రేఖాఖండనం

line draling . రేఖా చిత్రం.

రూపాన్ని పూర్తిగా రేఖలలో చిత్రించటం. ఛాయాస్థాయీ సహాయం లేకుండా రేఖాచిత్రం నుంచే బ్లాకులను తయారు చేయటం దీని వలన వీలవుతుంది.

line engraving ; రేఖాధిరేఖనం

ముద్రణాలకు తీయటానికి పోగరతో సాగించే అధిరేఖనం.

linen : *నారగుడ్డ; శాణపటం; నారపట్టు; వల్కలం.*


కళాకారులు శాటికను తయారుచేయటానికి ఉపయోగించే వస్త్రవిశేషం. దీన్ని నారతో తయారుచేస్తారు శాటికకోసం పలువిధాలైన వస్త్రాలను వాడుతున్నా, నారగుడ్డ అన్నిటిలో శ్రేష్ఠం. ఇది ఎక్కువగా బెల్జియం, ఐర్లాండులలో తయారవుతుంది. పడుగు పేకల దారాలు ఒకే తీరుగా వుండే శాటిక ఉత్తమమైంది

line of vision : *వీక్షణరేఖ*

(చూ : *central visual ray*)

linenfold . *వింజమడత.*

ముతకనారగుడ్డను మడిచినట్లుగా చిత్రించిన అలంకార విశేషం. ఇది గోతిక సంప్ర




పింజపచత

దాయంలో, కొయ్యచెక్కడములలో ప్రసిద్ధి పొందింది.

liner[1] *రేఖిక.*

liner [2] *గీతకుంచె.*

liners and stripers . *గీతకుంచెలు, చారకుంచెలు.*



గీతకుంచెలు, చారకుంచెలు ఎడమ నుండి కుడివైపునకు కత్తికుంచె, నిడివికుంచె, బాకుకుంచె, మూలకుంచె,

గీతలకూ, చారలకూ వాడే కుంచెలు. గుర్రపు బండ్లకు రంగు వేయటానికీ, బోర్డులపై రాయటానికీ, వీటిని మొదట్లో ఉపయోగించారు. కళాకారులు కూడా అవసరాన్ని బట్టి అక్కడక్కడ వీనిని ఉపయోగిస్తున్నారు. ఇవి అనేకాకారాలలో లభిస్తున్నవి.

lining . *బద్ధతుక.*

పురాతన చిత్రాల పరిరక్షణకై వాటి వెనక భాగంలో గుడ్డను అతికించే పద్ధతి

linocut or linoleum cut . *లినో చెక్కడు; లినోలియం చెక్కడు; సమీనికా తక్షణం.*

దారుతక్షణం (*wood-cut*) వల్ల ముద్రణలు తీసినట్లుగానే, లినోలియమును చెక్కి ముద్రాంకాలను తీయడం మందంగా ఉండే లినోలియం ముక్కను చెక్కపై అతికి, దానిపై కావలసిన ఆకారాలను చెక్కి ముద్రాంకాలను తీయవచ్చు. లినోలియం మెత్తనిది కావడంవల్ల చెక్కటం సులభం. దీనికి కావలసిన సాధనాలు తయారుగా లభిస్తాయి. దీనినుంచి ఎన్ని ముద్రాంకాలయినా తీయవచ్చు

linoleum . *సమీనిక; లినోలియం.*

linotype . *రేఖార్థికా.*

linseed oil అవిసెనూనె

తైలవర్ణాలలో ఉపయోగించే ప్రధానమైన తైలం పరిపక్వమైన అవిసె గింజల నుంచి ఈ నూనెను తీసి, పరిశుద్ధం చేసి వాడతారు

lintel : *పతంగం, అడ్డుదూలం.*

liquid drier . *ద్రవ శోషణి.*

రంగులు త్వరగా ఆరిపోవటానికి వాడే ద్రవ విశేషం.

literary . *కథాత్మక.*

ఒక కథను వర్ణించే చిత్రాలు, శిల్పాలు మొదలైన వాటికి ఉపయుక్తమయ్యే విశేషణం సాహిత్య విషయాలకు ప్రాధాన్యమిచ్చి కళా మూల్యానికి ప్రాధాన్యం ఇవ్వని రచనలకు సందాత్మకంగా ఈ విశేషణాన్ని కళావిమర్శకులు ఉపయోగిస్తారు అట్లాకాకుండా కథను గాని సన్నివేశాన్నిగాని వర్ణిస్తూ కళావిశిష్టతను కోల్పోని చిత్రాన్ని వర్ణనాత్మకమని అనటం సముచితం

lithochromy . *శిలాచిత్రణ.*

రాతిపై రంగులతో చిత్రించటం-

lithocrayon : *శిలాఖటిక*

(చూ , *lithographic crayon*)

lithographic crayon or lithocrayon : *శిలాలేఖిక; శిలాఖటిక.*

శిలాలేఖన ఫలకాలపై చిత్రించటానికి ఉపయోగించే, చమురు కలిసిన రంగు కణిక. దీనిలో మైనం, సబ్బు, దీపమసి కలుపుతారు ఈ కణికలపై కాగితాన్నిచుట్టి బజారులో విక్రయిస్తారు ఇవి గుండ్రంగా గాని, పలకలుగా గాని ఉంటాయి ఈ కణికలు

శ్రేణులలో, #00 (చాలా మెత్తనిది) నుంచి #6 (కఠినంగా ఉండేది) వరకు లభిస్తాయి. పెన్సిల్ ఆకారంలో ఉండే ఖటికలు అయిదు శ్రేణులలో లభిస్తాయి అచ్చు సిరాను, శిలాలేఖన ఫలకానికి పూసినప్పుడు, ఈ కణికతో గీసిన గీతలపైనే సిరా అంటుతుంది. శిలాఖటికలోని పదార్థాలనే కలిగిన ద్రవ ఖటిక (*tusche*) ను కలంతోనో, తూలికతోనో శిలాలేఖన ఫలకం మీద పూయటం కూడా ఉంది కాగితంమీద సాధారణ రేఖా చిత్రాలను రచించటానికి కూడా వీటిని వాడటం ఉంది

lithographic etch : *ముద్రానిరోధకం.*

శిలాముద్రణకై ఫలకాన్ని తయారుచేసే సందర్భంలో, రేఖలు గీయని చోట్లలో సిరా అంటకుండా ఉండటానికి అవలంబించే ప్రక్రియ; ఈ ప్రక్రియలో ఉపయోగించే ద్రావణం శిలాఖటికతో చిత్రాన్ని రచించిన తరవాత, ఫలకంపై తుమ్మజిగురు, నీరు, నత్రికామ్లాలు కలిసిన ద్రావణాన్ని కుంచెతో పూస్తారు గీతలులేని చోట్ల మాత్రమే ఈ ద్రావణాన్ని ఫలకం పీల్చుకొంటుంది. దాన్ని బాగా ఆరనిచ్చి, నీటితో తుడిచివేస్తే, ఉపరితలంలో ఉన్న జిగురు చెరిగిపోతుంది. అప్పుడు ఫలకం ముద్రణకు సిద్ధమవుతుంది.

lithographic ink : *శిలామషి.*

శిలాలేఖన ముద్రణలో ఉపయోగించే సిరా; ఇది అన్ని వర్ణాలలో లభిస్తుంది. ఇతర ముద్రణసిరాల కంటే గాఢంగా, కాంత్యభేద్యమై ఉంటుంది పారదర్శకం చేయటానికి దీన్ని పలచన చేయాల్సి ఉంటుంది. శిలావార్నిషును కలపటంద్వారా దీన్ని అట్లా పలచన చేసే వీలుంది.

lithographic points :*రాతియచ్చు సూదులు; శిలాలేఖన సూచికలు.*

శిలాలేఖన ముద్రణలో తెల్లటిగీతలు ఏర్పడటానికై, శిలాలేఖన ఫలకంపై గీయటానికి ఉపయోగించే సూదిమొనగలిగిన పనిముట్లు.

lithograph stone : శిలాలేఖన ఫలకం.

బరువుగా, మందంగా, చదరంగా ఉండి శిలాలేఖనకు పనికివచ్చే సున్నపురాయి. చిత్రించటానికి అనువుగా ఉండటానికి దీని ఉపరితలాన్ని గరుకుగా ఉండేట్లు చేస్తారు. దీనిపై ఒకసారి వేసి ముద్రించిన చిత్రాన్ని మార్చి, వేరొకదాన్ని వేసి ముద్రించవలసి ఉన్నప్పుడు, ఫలకపు ఉపరితలాన్ని మళ్ళీ గరుకుగా చేయాల్సి ఉంటుంది.

lithography . శిలాలేఖన ముద్రణ; శిలా ముద్రణ; రాతి అచ్చుపని.

శిలాలేఖన ముద్రణ ప్రక్రియకు సంబంధించిన అచ్చుపని. ఒక రాతి ఫలకంమీద ముద్రించవలసిన స్థానాలలో మాత్రమే అచ్చుసిరాను అంటి, తక్కిన భాగంలో అంటుకోనకుండా ఉండేట్లు కొన్ని రసాయన ద్రవ్యాల సాయంతో సాధించటంవల్ల ఇటువంటి అచ్చుపని సాధ్యమవుతున్నది. శిలాలేఖన ముద్రణను 1798లో, జర్మనీలో సోల్న్‌హాఫెన్‌కు చెందిన ఎలోయిస్ సెనెఫెల్‌డెర్ అనే అతడు కనిపెట్టాడు మొదట్లో అతడు, కొంచెం ముతకగా ఉన్న సున్నపురాతి ఫలకంపై జిడ్డుకలిగిన సుద్దకణికతో చిత్రించి, ఆ చిత్రాన్ని నీటితో తడిపి, దానిపైన అచ్చుసిరాను పూసినప్పుడు, ఆ అచ్చుసిరా జిడ్డు గలిగిన ప్రాంతంలో మాత్రమే అతుక్కొంటుందనీ, ఇట్లా ముద్రించటం సాధ్యమవుతుందనీ గ్రహించాడు. ఆ తరవాత దానిపై చాలా మార్పులు వచ్చి, ఆ ప్రక్రియ ఎంతిగానో అభివృద్ధి చెందింది. సాధారణ ముద్రణలోను, కళాకారుల ప్రక్రియలలోను ఇటువంటి అచ్చుపనికి చాలా ప్రాముఖ్యం లభించింది. రాతినేగాక అల్యూమినియమ్, తుత్తునాగ ఫలకాలను కూడా ఈ ప్రక్రియలో వాడవచ్చు. మొదట కాగితంపై శిలాఖటికతో చిత్రించి, దాన్ని రాతి ఫలకంపై దింపటాన్ని కూడ ఒకవిధమైన శిలాముద్రణలో అవలంబిస్తున్నారు; ఇదేగాక అఫ్-సెట్ పద్ధతిలో కూడ ఈ ప్రక్రియను ఉపయోగించవచ్చు; ఇటువంటిది ఫోటో-బ్లాకు పద్ధతిని పోలి ఉంటుంది. వర్ణముద్రణలోను, నలుపు-తెలుపు ముద్రణలోను ఈ ప్రక్రియ అత్యంతవైవిధ్యం కలది.

litho press : శిలాముద్రాయంత్రం; రాతి అచ్చుకం.

శిలాలేఖన ముద్రణ జరపటానికి ఉపయోగించే యంత్రం. ఇది అఫ్-సెట్ ముద్రణకన్న భిన్నమైనది



శిలాముద్రాయంత్రం

litho-stones : శిలాఫలకాలు.

litho varnish : శిలా వార్నిషు; రాతి వార్నిషు.

అచ్చు సిరాలలోను, శిలాముద్రణ సిరాల లోను కలిపే చిక్కటి ద్రవం. ఇది మూడు శ్రేణులలో లభిస్తుంది.

little masters : *అణు శిల్పులు.*

16 వ శతాబ్దిలో, చాలా చిన్న ఫలకాలపై స్పష్టములు, లలితములు అయిన అధిరేఖ ములను- బైబిలు గాథలు లేక సంప్రదాయిక గాథలు, నిత్యజీవన విషయాలు మొదలైన వాటిని వివరిస్తూ- వెలయించిన ప్రజ్ఞానిపుణులైన అధిరేఖకులు.

livering : *ఘనీభవనం*

గొట్టాలలో లభించే రంగులు గట్టిపడటం. అట్లా గట్టిపడినవి వాడటానికి పనికిరావు ఇటువంటి లోపం, వర్ణద్రవ్యాలు శుద్ధమైనవి కాకపోవటంవల్ల సంభవిస్తుంది

liver of sulphur : *గంధకసారం*

పొటాసియమ్ సల్ఫైడ్‌కు సర్వసాధారణంగా ఉపయుక్తమయ్యే నామం

loaded : *సాంద్రీకృత; మెండైన*

వర్ణచిత్ర రచనలో లేతరంగులను ఎక్కువగా మెత్తిన చోట్లను గూర్చి వర్ణించేటప్పుడు వాడే విశేషణం స్వల్పంగా రంగులను మెత్తిన తావులు, వీటి పక్కన ఉన్నప్పుడు అవి నీడలను సూచిస్తాయి కుంచెను పూర్తిగా వర్ణంలో ముంచి ప్రయోగించినప్పుడు ఇట్లా ఎక్కువగా మెత్తటం సాధ్యమవుతుంది.

local colour : *నిజవర్ణం; స్థానిక వర్ణం.*

ఒక వస్తువుయొక్క సహజవర్ణం ఇది పగటి వెలుతురులో చూచినప్పుడు కనిపిస్తుంది.

lointains : *ఉపక్షితిజం.*

ప్రాదేశిక చిత్రాలలో మిక్కిలి దూరం ఉన్నట్లు కన్పించే ప్రదేశం ఇది చక్రవా రేఖ (*horizon*) కు సమీపంలో ఉంటుం

Lombard bands : *లొంబార్డు పట్టబంధాల*

వాస్తుకళకు సంబంధించిన ఒక పా భాషిక పదం గోడయొక్క అతివిస్తృతి రూఢీకరించటానికి అక్కడక్కడ నిలువు అమర్చిఉండే స్తంభకుడ్యాల బద్దెలు ఈ పేరున వ్యవహృతములు వీటి అన్నింటి పై భాగంలో సంధిస్తూ ఒక తోరణావ నిర్మితమవుతుంది.

Lombard romanesque in the U. S A :

యు.స్టే లోని లొంబార్డ్ రోమనస్క్ శైలి

వాస్తువులో ఒక శైలీవిశేషం యు స్టే లో దీనిని చూడవచ్చు. గుండ్రని కమానుల కలిగిఉండే ఈ కట్టుబడి ఇటుకలలో సాగేది క్రీ శ. 1846 నుంచి 1870 వరకు ఈ శైలిని అక్కడ అవలంబించటం జరిగింది

London white : *లండన్ శ్వేతం.*

తెల్లసీసానికి పర్యాయనామం.

loose stroke : *విశ్లథ ప్రహారం.; సడలు విసురు*

lost pattern casting . *చ్యుతాధార విధానం*

పోతపోసే విధానాలలో అధునాతనం ఈ విధానంలో కావలసిన రూపాన్ని ముందుగా ప్లాస్టిక్‌తో తయారుచేసి, దాన్ని బట్టీ ఇసుక (*foundry sand*) పూతతో కప్పివేస్తారు తరవాత, కరగబెట్టిన లోహాన్ని లోపలి

నింపినప్పుడు, ప్లాస్టిక్ రూపం కరిగిపోయి లోహం గట్టిపడి, ఆ ప్లాస్టిక్ రూపపు ఆకారాన్ని గ్రహిస్తుంది.

lost-wax process : *మధూచ్ఛిష్ట విధానము*

లోహ శిల్పపు పోతలో ఒక విధానం మొదట ప్లాస్టరు (సుధాపిష్టం)లో శిల్పాన్ని ఇందులో రూపొందిస్తారు తరవాత దీని నుంచి ఒక మూసను తయారుచేస్తారు. దాని పైన మందంగా కరిగిన మైనాన్ని పూస్తారు. తరవాత దానికి బట్టి యిసుకను చుట్టూ మెత్తుతారు మూసలోపలి భాగాన్ని కూడా బట్టీ ఇసుకతో నింపుతారు. ఈ మొత్తానికి పై భాగంలో బురద మట్టినిగాని, ప్లాస్టరునుగాని పూతగాపూసి, చెమ్మలేకుండా ఉండేంత వరకు కాలుస్తారు ఇట్లా కాల్చటంవల్ల లోపల ఉన్న మైనం కరిగిపోతుంది అప్పుడు ఈ మూసను ఒకచోటఉంచి, చుట్టూ ఇసుక కప్పి, మూసకున్న రంధ్రాలద్వారా, కరగించిన లోహాన్ని పోస్తారు ఆ లోహం గట్టిపడగా రూపొందిన విగ్రహం సుషిరంగా (లోపలి భాగం గుల్లగా) ఉండి, బరువు తక్కువగా ఉంటుంది బాగా చల్లారాక తరవాత, లోపల వున్న ఇసుకను కూడా దులిపి వేస్తారు ఇట్లా పోతపోసిన విగ్రహాన్ని శుభ్రంచేసి మెరుగులు దిద్దాలి సాధారణంగా విగ్రహాలపోత ఈ విధంగానే జరుగుతుంది లోహ శిల్పముల పోత విషయంలో దాదాపుగా దీన్ని పోలిన పద్ధతులే గ్రీసు, ఈజిప్టు, భారతదేశాలలో ప్రాచీనకాలం నుంచి కూడా అమలులో వున్నవి.

lotus and palmette ; *పద్మ తాళకం.*

పూర్వకాలీన వాస్తువులో, పత్రపుష్పాలంకృతిని అనుకరిస్తూ వెలసిన ఒక అలంకృతి విశేషం ఇందులో పద్మమూ, తాళజాతి వృక్షమూ ఏకాంతరీతిలో అమరి వుంటాయి ఇందులోని పద్మాన్ని ప్రాచీన ఈజిప్టు నందలి వాస్తువునుంచీ, తాళకమును మెసపొటేమియా వాస్తువునుంచీ గ్రహించటం జరిగి వుంటుంది.

Louis xv style . *లూయీ xv శైలి.*

ఫ్రాన్సుదేశంలో కర్కరిత (రోకోకో) ఉచ్ఛస్థాయినందుకొన్న యుగానికి వాడబడే పారిభాషిక పదం ముఖ్యంగా లఘుకళల, అలంకారిక కళల ఉచ్ఛదశకు ఇది వర్తిస్తుంది

Louis XVI style . *లూయీ XVI శైలి.*

ఫ్రాన్సుదేశంలో కర్కరిత (రొకోకో) శైలి అమలున ఉన్నకాలపు తుదిఘట్టానికి- అంటే 1760 నుంచి ఫ్రెంచి విప్లవ కాలం వరకు — ఈ పదం ఉపయుక్తమైంది

loutrophoros . *శృంగిక.*

గ్రీసుదేశంలో ప్రాచీనకాలంలో వాడుకలో ఉండిన ఒక విధపు పాత్ర దీనికి రెండు వైపులా, పట్టుకోటానికి అనువుగా కొమ్ములుండేవి మెడ చాలా పొడుగ్గా వుండేది. వివాహసమయాలలో వధువు స్నానం చేయటానికి కావలసిన పవిత్ర జలాన్ని ఈ పాత్రతో తీసుకొనిపోయే ఆచారం, ఆ కాలంలో, గ్రీసుదేశంలో వుండేది అవివాహితలుగా మరణించిన స్త్రీల సమాధులపై దీని రూపాన్ని లిఖించటం ఒక ఆచారంగా అప్పుడు పాటించేవాళ్ళు

Louvain school : లొవెయిన్ సంఘం.

15 వ శతాబ్దికి చెందిన ఫ్లెమిష్ కళాకారుల సంఘం. 1425 లో అక్కడ విశ్వవిద్యాలయం స్థాపించిన తర్వాత లొవెయిన్ నగరం మాతృతావాద సంస్కృతికి కేంద్రమైనది. ఈ సంఘపు ఉపాసించిన శైలీకృతమైన వాస్తవికతావాదం.

Louvre : లౌవ్రే.

ఫ్రాన్సు దేశంలోని, పారిస్ నగరంలో ఉన్న జాతీయ మ్యూజియానికి, కళాశ్రేణికకూ సమష్టిగ ఈ పేరు వ్యవహృతం ఫ్రెంచి జాతి యొక్క చరిత్రకు సంస్కృతికీ ఒక సంగ్రహ రూపంగా ఇది భావితం

low colour : అపకృష్ట వర్ణం, తక్కువ రంగు

low key : తగ్గు కీలకం

(చూ. key)

low relief, bas-relief; basso relievo అల్పోచ్ఛ్రాయ

(చూ relief)

luci di sotto . (చూ *luminous*)

luminism : దీప్తి వాదం

వెలుగు నీడల విన్యాసానికి చిత్రంలో ప్రాముఖ్యం కల్పించటాన్ని సమర్థించే వాదం కాంతిపాత ఫలితాలను విశదం చేసే ప్రక్రియకు ప్రాధాన్యం ఇచ్చే చిత్రణలో ఏ సాంప్రదాయాన్ని అయినా ఈ వాదానికి చెందినదిగా చెప్పటం కూడా ఉంది అనుభూతివాదానికి బిందువాదానికీ చెందినవి ఈ కోవకు చెందినవే.

luminosity : దీప్తి.

luminous : దీప్త; కాంతిమంత.

లోపలనుంచి కాంతి వచ్చేట్టుగా చిత్రంలో కనిపించటానికి వాడబడే విశేషణం జిగురు రంగు చిత్రాలపై స్వచ్ఛమైన వార్నిషును పూయటంవల్ల ఇటువంటి దాన్ని సాధించవచ్చు దీనినే ఇటాలియనులు లూసీ డి సొట్టో (*luci di sotto*) అంటారు

luminous paint : దీప్త వర్ణం.

చీకటిలో ప్రకాశించే రంగు. ఈ రంగు సాధారణంగా భాస్వరి (*phosphor*) అనే వర్ణద్రవ్యంతో కలిసి ఉంటుంది (జింకు సల్ఫైడ్, కాల్షియమ్ సల్ఫైడ్ లలో ఇది లభ్యం). ఇటువంటి వర్ణాలకు, కాంతిని జీర్ణించుకొని, దాన్ని చీకటిలో వెలువరించే శక్తి ఉంటుంది ఇవి కాంతిసారక వర్ణాలకన్నా వేరైనవి కాంతిసారక వర్ణాలు, రాత్రుల్లో ప్రకాశించాలంటే, వాటిపై అతి నీలలోహిత కిరణాలు పడాలి దీప్త వర్ణాలను నాటక ప్రదర్శనల వంటి సందర్భాలలో ఉపయోగించవచ్చు. కాని వీటి కాంతి త్వరితంగా తగ్గిపోతుంది స్వల్ప వ్యవధిలో వీటిపై కాంతి ప్రసారం అయ్యే అవకాశముంటే ఇవి బాగా కనిపిస్తాయి ఈ వర్ణాలను చిత్రకారులు ఉపయోగించవచ్చు కాని వీటివల్ల రేడియోధార్మిక శక్తి (రేడియో యాక్టివిటీ) ప్రసారితం అయ్యే అవకాశం ఉంది.

lunette . ద్వారేందురేఖ.

కిటికీలు, ద్వారాలపై ఉండే అర్ధచంద్రాకారపు అలంకృతి విశేషం

lustre : *శోభ.*

చిత్రాలు, శిల్పాలు మొదలైన వాటి ఉపరి తలంలో కనిపించే పలుతీరుల మెరుగు.

lustreware : *మెరుగు పాత్రలు.*

లోహ వర్ణపు మెరుగుతో కన్పించే పింగాణి, మట్టి పాత్రలు.

lustry pottery : *శోభాకౌలాలకం.*

లోహజములైన శోభాయుత వర్ణద్రవ్యాలచే చిత్రితమయ్యే మట్టి సామగ్రి. ద్యుతికల్పితమలై ఆవంలో కాల్చబడి ఉండే పాత్రలకు రాగి భస్మాన్నో, వెండి భస్మాన్నో పట్టించి, తగ్గు వేడిలో మళ్ళీ కాల్చును సాగించటంవల్ల ఈ శోభను కల్పిస్తారు.

lute : *మాటువేయటు; నీరంధ్రీకరించు.*

ఒక పాత్రలోగాని, నాళికలో గాని బీట్లు పడినప్పుడు దాన్ని ఏదైనా పిష్టసదృశ పదార్థంతో మూసివేయటం, మార్దవములలో, కొన్ని భాగాలను సరకమును అధిసక్తంగా ఉపయోగించుటు, అతకటానికి కూడా ఇది వర్తిస్తుంది.

Lutschism : *వర్ణ విసరణ వాదం.*

వర్ణ విసరణ వాదానికి రష్యన్ భాషా నామం *Lutschism* (చూ: *rayonism*)

Lysippian proportions : *లిసిప్పియన్ తాలమానం.*

క్రీ. పూ. నాలుగో శతాబ్దిలో, అలెగ్జాండరు చక్రవర్తి ఆస్థానంలో ఉన్న లిసిప్పస్ అనే ప్రఖ్యాత శిల్పి ప్రతిపాదించిన ప్రామాణిక సిద్ధాంతం ఈ తాలమానాన్ని అనుసరించిన శిల్పంలో తక్కిన తాలమానాల శిల్పాల కన్నా, తల కొంచెం చిన్నదిగానూ, శరీరం సన్నదిగానూ ఉండేవి లిసిప్పస్ రచించిన శిల్పాలను, ఏదృక్కోణంనుంచి చూచినా అవి సహజంగా ఉండేవి

M

Macabre : *శోకమయం.*

'మకాబర్' (*macabre*) అనే ఫ్రెంచి పదానికి 'మృత్యుభయ సంజనకం' అనే అర్థం ఉంది అందువల్ల మొదట్లో మృత్యునాట్యం అనే దానికి దీనిని వర్తింపజేయడం జరిగింది. కాని ఆధునిక కాలంలో ఇది కళా విమర్శనలో విషాదాత్మకమై, మానవజీవిత పుబుద్బుత ప్రాయతను తెలియజేసే వాటికి విశేషణంగా వ్యవహృత మవుతున్నది.


macchia : *మచ్చియా.*

పాండులేఖ్యం (స్కెచ్చి) లేదా బాహ్యరేఖలకు సమానార్థకమైన ఇటాలియన్ భాషా పదం దీని మౌలికార్థం 'మచ్చ'. 19 వ శతాబ్దిలో ఫ్లారెన్స్ నగరపు కళాకారులు,

రంగులతో మచ్చలవంటి వానిని పొందుపరచి ప్రకృతి దృశ్యాలను చిత్రించేవారు. ఈ ప్రక్రియవల్ల వెలుగునీడల విన్యాసం కన్పించేది. ఇటువంటి ప్రక్రియ నవలంబించిన వారిని 'మచ్చియాళి' (*macchiaıoli*) అని వ్యవహరించారు. అనుభూతి వాదానికి సంబంధించిన రేఖా చిత్రాలకూ, వర్ణ చిత్రాలకూ ఈ పదం వాడటం అప్పుడప్పుడు కనపడుతుంది.

mace-head, matter, mattoir : *ముండ్ల గుదియ.*

మంద్రచ్ఛవి (*mezzolint*), ఖటికారీతి (*crayon manner*) ముద్రణలలో వాడే సాధనం దీనికి ఒక పిడి, దానితో కలసి ఇనుపముళ్ళు అమరిఉండే భాగమూ



ముండ్ల గుదియ.

ఉంటాయి. ఈ ముళ్ళ గుదియతో ముద్రణ ఫలకాలపై గీయటంవల ముద్రణలో చుక్కలేర్పడతాయి.

machining : *చిత్రీకపని.*

madder : *మంజిష్ఠ; చిరువేరు.*

madder lake : *మంజిష్ఠ రంజకం.*

మంజిష్ఠ (చిరువేరు) నుంచి తయారై పారదర్శకమై, పద్మరాగపు ఎరుపురంగు కలిగిన ఒక రంజక వర్ణద్రవ్యం.

madder brown : *మంజిష్ఠ కపిళం.*

maesta : *మంగళచిత్రం.*

మధ్యయుగంలోను, పునరుజ్జీవనయుగం



మంగళ చిత్రం

లోను, శిశువుగా ఉన్న క్రీస్తును మేరీమాత ఎత్తుకొన్న రూపాలను, ఇతర మంగళ ప్రతీకములను చిత్రించిన చిత్రం.

magenta : *మెజెంటారంగు, కుంకుమ రంగు.*

మన్నికలేని ఒక కృతకవర్ణం. ఉత్తర ఇటలీలో మెజెంటా యుద్ధం (1859) తర వాత కనుకొన్న ఒక విధమైన ఎరుపురంగు. ఇది కుసుమ వర్ణాన్ని పోలిఉంటుంది.

magic realism : *విచిత్ర వాస్తవికతా వాదం; జాలవాస్తవికతా వాదం.*

ఇరవయ్యో శతాబ్దంలోని ఒక కళా సంప్రదాయం. రూపాలను అతిసహజంగా చిత్రించి, వాటి పరస్పర సంబంధాన్ని విచిత్రంగా ప్రదర్శించటం ఇందులో జరుగుతుంది స్థల, కాల భావనలలో మార్పులు తీసుకొనిరావటం వల్ల దీన్ని సాధించేవారు ఉదాహరణ :



విచిత్ర వాస్తవికతావాదం-పవిత్రి మీనాఖ

మధ్యాహ్న సమయాన్ని సూచించే చిత్రంలో, కాంతితో వెలుగుతున్న వీథి దీపాన్ని చిత్రించటం.

magna : *మాగ్నా.*

కళాకారులకు ఉపయోగించే అక్రిలీయు వర్ణాలను, వాటికి సంబంధించిన పృథక్కారి వార్నిష్‌ను తయారుచేసే ఒక ఉత్పాదక సంస్థ వారు, వాడుకొనే వ్యాపారనామం.

magnifying glass : *భూతద్దం.*

magnesia white : *మెగ్నీషియా శ్వేతం.*


మెగ్నీషియం కార్బనేట్‌కు, మెగ్నీషియం ఆక్సైడ్‌కు, సహజసిద్ధంగా లభించే మెగ్నెషైట్‌కు వాడుకలో ఉన్న పేరు; ఇది ప్రామాణీకృతము మాత్రం కాలేదు

magnesium carbonate : *మెగ్నీషియమ్ కార్బనేటు.*

అత్యుత్తమమైన తెలుపుకు పేరొందిన ఒక వర్ణద్రవ్యం ఇది తేలికగా ఉండే చూర్ణంగాను, బరువుగా ఉండే చూర్ణంగాను లభిస్తుంది వీటిలో రెండోదాన్ని మాత్రమే కళాకారులు వాడతారు.

nahlstick · *చిత్రదండం.*

చిత్రాన్ని రచించేటప్పుడు చేతిని ఆనటానికి ఉపయోగించే కర్ర దీని పైభాగంలో చర్మంతో తయారుచేసిన బంతి అమర్చబడి



చిత్రదండం

ఉంటుంది దీనివల్ల కర్రను చిత్రంపై ఆన్చినప్పుడు కాటికకు దెబ్బతగలదు దీన్ని సులభంగా వెంటదీసికొని పోవటానికి అనువుగా, మొదట రెండు మూడు ఖండాలలో నిర్మించి, మడతబందులతో కలుపుతారు

mahogany : *మహాగని.*

దట్టపు రవపలుకు కలిగి, చాలా రకాలలో లభించే ఒక జాతి వృక్ష విశేషం; కారిన్యానికి పేరొందినా, చెక్కడువనికీ, చిత్రికకూ ఇది బాగా పనికివస్తుంది. దీని రంగు తేలిక గోధుమనుంచి, ముదురు లేదా ఎరుపు వాక గోధుమ వరకు ఉండవచ్చు.

mahogany lake : *మహాగనీ రంజకం.*

తప్తమైన సీసమృత్తికపై చాలా రంగ ద్రవ్యాలను ఉపయోగించి, రూపొందించే ఒక రంజక ద్రవ్యం; ఇది ఎరుపుగానో, గోధుమ రంగు గానో ఉంటుంది.

mahagony stain : *మహాగనీ విలేపనం*

అవిసెనూనెను, ఒక రంజక ద్రవ్యంతో చేరిన శాతకరులను- లేదా తప్త సీసమృత్తికతో చేరిన శాతకరులను- ఉపయోగించి రూపొందించిన దారువిలేపనం.

majolica or maiolica : *మజోలికా సామగ్రి.*

గోధుమ ఎరుపులో ఉండే మట్టి పాత్రలు. ఇవి బాగా మెరుగుకలిగి, జిలుగుపనితనంతో ఉంటాయి పునరుజ్జీవన యుగంలో, 15 వ శతాబ్దినుంచి 17 వ శ వరకు ఈ సామగ్రి ఇటలీలో ఎక్కువ వ్యాప్తిపొందింది. 19 వ శతాబ్దంలో ఇంగ్లండు, అమెరికా, ఫ్రాన్సు, జర్మనీలలో రూపొందించిన ఇటువంటి సామగ్రి, కళాఖండ సంగ్రాహకులను చాలా ఆకర్షించేది స్పెయిన్ దేశానికి చెందిన మజోర్కా దీవిలో మొదట తయారుకావడం వల్ల ఈ సామగ్రికి ఈ పేరు వచ్చింది.

major : *వరిష్ఠ*

malachite : *మైలతుత్థం*

సహజసిద్ధముగ లభించు ఒక రాసాయనిక ద్రవ్యం; దీన్ని రాగి కార్బనేటుగా రాసాయనికులు పరిగణిస్తారు. ప్రాచీన కాలంనుంచీ దీని పొడి ఒక ముఖ్య వర్ణద్రవ్యంగా వాడుకలో ఉంది; కాని 19 వ శతాబ్దిలో దీనికన్నా మన్నిక గలిగి, ఈ వర్ణమే కలిగిన ఎర్ర ద్రవ్యాలు కనుకొన్నతర్వాత దీని వాడుక నశించింది.


malachite green : *హరా.*

malleable : *ఘనవర్ధనీయం; ఉద్వర్తనీయం.*

చరచినా, సాగదీసినా విరగకుండా కావలసిన రూపాన్ని తీర్చిదిద్దటానికి వీలుగా ఒక లోహంలో కనిపించే గుణవిశేషం.

malleability · *ఉద్వర్తనీయత.*

mallet : *కొయ్యసుత్తి; గుదపం.*



కొయ్యసుత్తి

శిల్పులు కొయ్యచెక్కడంలో ఉపయోగించే సాధనం.

mandala or mandara · *మండలం.*

హిందూ, బౌద్ధ కళలలోని తాంత్రిక చిహ్నం.

manganese black · *మాంగనీజు నలుపు.*

కృత్రిమంగా తయారుచేసిన మాంగనీజు డయాక్సైడ్. తైలంలో సమర్థమైన శోషణిగా ఇది పేరొందింది.

manganese blue : *మాంగనీజు నీలిమ*

రాసాయనికంగా బేరియం మాంగనేటు అనబడేదానికి పర్యాయనామం. ఉజ్జ్వలతకు, స్పష్టతకు, పారదర్శకతకు ఇది పేరొందింది.

manganese green : *మాంగనీజురి హరితం.*

మన్నిక గల ఒక వర్ణద్రవ్యం బేరియమ్ మాంగనేట్‌లోనే ఆకుపసిమిరంగు గలది ఈ పేరుతో వ్యవహృతం, దీనికే కాసిల్ హరితం. రోజెన్‌షీల్ హరితం, బెరైటా హరితం- అనే మారుపేర్లున్నాయి.

manganese violet: *మాంగనీజ్ రాజనీలం.*

రాసాయనికంగా మాంగనీజు అమ్మోనియం ఫాస్ఫేటుగా పరిగణితమయ్యే దానికి ఇది వ్యవహారనామం; నీలివాక రాజనీలపు ఈ వర్ణద్రవ్యం మన్నికకు పేరొందింది.

manifestation : (చూ : *happening*)

manifesto . *సిద్ధాంత పత్రం; వివరణ పత్రం.*

కళకు సంబంధించిన నూతనోద్యమాలను ప్రకటించే పత్రం.

mannered : *రీతిబద్ధం.*

'మేనర్డ్' అనేది ఆంగ్ల కళాసాహిత్యంలో విమర్శకులు, పారిభాషిక రీతిలో కాకుండా, ఉపయోగించే ఒక పదవిశేషం. 19వ శతాబ్దిలో ఇది వాడుకలోకి వచ్చింది. ఒక ప్రత్యేక శైలికిగాని, కళాయుగానికిగాని చెందేది ఇది కాదు కాని ఏదో ఒక శైలిపై అతిమాత్రపు అభిమానంతో వర్తిస్తూ, ఆ శైలిలోని పైపై మెరుగులను మాత్రమే అంటిపెట్టుకొని పనిచేసే వ్యక్తిగత కృషికి విశేషణంగా దీనిని వాడతారు.

mannerism : *రీతివాదం.*

1525-1600 మధ్య ఇటలీలో వ్యాప్తి పొందిన కళోద్యమం. పునరుజ్జీవన యుగపు ఉచ్చదశలోని, క్రమబద్ధ లయగతులకు విరుద్ధంగా ఉద్భవించింది ఈ వాదాన్ని అనుసరించిన చిత్రాలు అత్యాశ్రయమురై సుదీర్ఘ రూపాలతోగాని, ఇతర విధమైన విపరీత రూపాలతోగాని, అతిమాత్రపు దృష్టి ప్రక్రమగతితోగాని వుండేవి. వర్ణాలు ముదురుగా, స్ఫుటంగా వుండేవి ఎల్ గ్రెకో, టిన్‌టొరెటొల చిత్రాలు ఈ రీతివాదానికి చెందినవి మైకేల్ ఏంజెలో చిత్రాలు కొన్ని ఈ శైలికి చెందినవని కొందరు అభిప్రాయపడుతున్నారు

mannerist art : *రీతిసంప్రదాయ కళ.*

maple die board ; *దారు ముద్రా ఫలకం.*

అయిదు పొరలతికిన ఒక విధపు పొరచెక్క. యంత్రకృషిలో ముద్రల వెనక వైపున దిండుగా ఇది ఉపయుక్తమవుతున్నది.

maquette : *అల్పవర్ణం.*

శిల్పకళలో, మట్టితోగాని మైనంతోగాని చేసిన చిన్న నమూనా శిల్పం. ఇటువంటి నమూనాలను శిల్పకారులు బహుమతులకై ప్రదర్శనలలో ఉంచటానికి, ఉపకారవేతనాలకై అధికారులకు చూపటానికి వినియోగిస్తారు.

marble : *చంద్రశిల; చలవరాయి; పాలరాయి; రాజాశ్మం.*

ప్రాచీన కాలంనుంచీ కూడా శిల్పరచన విషయమై ఆదరణ పొందిన ఒక శిలావిశేషం. రాసాయనికంగా ఇది కాల్షియమ్ కార్బనేటుగా పరిగణితమవుతున్నది. చక్కని

రవపలుకు కలిగి, సాంద్రతకు పేరొందిన రాయి ఇది సున్నటి, మేలి మిసిమిని ఇందు సాధించే అవకాశం ఉంది అయితే ఆమ్లాలు దీనిపై ప్రభావం నెరపగలవు కాబట్టి, వాయు గలామ్లాల వల్ల, ఈ రాతిశిల్పాలు కాల క్రమాన శిథిలత చెందగలవు; అందువల్ల ఇది మన్నిక గలది అని చెప్పటానికి వీలు లేదు

ఈ శిలలో వర్ణవిభేదాలు, తలరీతులలో విభేదాలను, అనుసరించి చాలా రకాలున్నాయి. గ్రీసు, ఇటలీ, ఫ్రాంసు, యునైటెడ్ స్టేట్స్, భారతదేశాలలో ఈ శిల వివిధ రీతులలో లభిస్తున్నది.

marble dust : *పాలరాతిపొడి; చంద్రశిలా చూర్ణం.*

వర్ణాలలో జడతను కల్పించటానికి వాడే సన్నని పొడి. పలుకులలాగా ఉండే ఈ పొడిని భిత్తిచిత్రాల భూమికా నిర్మాణానికి వాడతారు.

marbling : *చంద్రశిలీకరణం.*

1. కొయ్య మొదలైన వాటిపై చలవ రాయి చారల వంటి వాటిని సృష్టించే ప్రక్రియ

2. కాగితంపై రకరకాల అలంకరణలను రంగుల సాయంతో రూపొందించటం. ఇది పుస్తకాల అట్టలకూ, లోపలిభాగాలకూ అతికింపుపనికి పనికివస్తుంది. ఒక పళ్ళెంలో చిక్కని జిగురును ఉంచి, దానిపై పలవని రంగులను పోస్తారు దానిపై దువ్వెన వంటి పళ్ళున్న ఇనపసాధనంతో గీస్తారు. ఇట్లా గీసినదానిపై కాగితం పరచి, తీసివేసి ఆరబెడతారు. ఈ ప్రక్రియ 17, 18 వ శతాబ్దాలలో యూరపులో అధికాదరణ పొందింది

margin : *కడయంచు.*

marine : *సాగరికం; నౌసంబంధికం; సాగరదృశ్యం.*

1. సముద్ర దృశ్య చిత్రం.

2. ఫ్రాన్సులోని చిత్ర ప్రమాణాలలో ఒకటి.

Maroger medium *. మారోజెర్ మాధ్యమం.*

యునైటెడ్‌స్టేట్స్ నివాసిఅయిన జేక్వెస్ మారోజెర్ అనే అతడు 1940 లో ప్రవేశ పెట్టిన తైలవర్ణ మాధ్యమం. ఈ మాధ్యమాన్నే పునరుజ్జీవన యుగపు ప్రముఖ చిత్రకారులు వాడుకొన్నారనీ, ఆ పద్ధతి విస్మృతి చెందగా దాన్ని తిరిగి తాను కనుక్కొన్నాననీ మారోజెర్ వాదించాడు అతడు కొందరిని అనుయాయులుగా చేర్చుకోగలిగినా, కళావేత్తలు ఈ మాధ్యమాన్ని పునరుజ్జీవన యుగపు మాధ్యమమని కానీ, దీనికి మన్నిక కలదనీ గానీ విశ్వసించటంలేదు. తాను రచించిన 'ది సీక్రెట్ మీడియమ్స్ అండ్ టెక్నిక్స్ ఆఫ్ ది మాస్టర్సు' అనే గ్రంథంలో పూర్వ చిత్రకారులు వాడిన రహస్యపు మాధ్యమాలు ఇంకా కొన్నిటిని-సైతం మారోజెర్ పేర్కొన్నాడు. వాటిని గూడ కళావేత్తలు ప్రామాణికాలుగా స్వీకరించటం లేదు జె. పి ఎల్ మెరిమీ అనే అతడు రచించిన 'ఆర్ట్ ఆఫ్ ఆయిల్ పెయింటింగు' (తైలవర్ణ చిత్రకళ) 19 వ శతాబ్ది ప్రారంభంలో ప్రచురణ పొందింది. అందులో కనబడని సాంకేతిక ప్రక్రియా విశేషాలు ఏవీ మారోజెర్ రచించిన గ్రంథంలో కనబడవు.

maroon : కాలారుణ.

marouflage : లగ్నీకరణం.

చిత్రించిన శాటికను గోడపై అతికించే పద్ధతి. ఇట్లా అతికటానికి అనుయాయికంగా వాడే బంధకం, నూనెతో కలిసిన తెల్ల సీసం దీన్ని శాటికకు వెనుకభాగంలోను, గోడ పైనా, సమానంగా పూసి అంటించేవారు తెల్ల సీసానికి డామరు వార్నిషను కూడా కలప వచ్చు. నీటిలో కరిగే జిగురులు, ఇతర కృత్రిమ బంధకాలు కూడా ప్రస్తుతం వాడుకలో ఉన్నాయి.

marquetry : పొదివింపు; ఖచనం.

చెక్కిన కొయ్యఫలకంలో, వివిధ ఛాయలు గల చిన్న చిన్న కర్ర ముక్కలు, లోహపు రేకుముక్కలు, దంతపుముక్కలు మొదలైన వాటిని, అలంకృతికై పొదగడం. పునరుజ్జీవన యుగంలో ఈ ప్రక్రియ అత్యధికాదరణను ఆర్జించింది.

Mars black : కుజమసి.

Mars pigments : అంగారక వర్ణద్రవ్యాలు

ప్రత్యేక పద్ధతిలో బట్టీలో తయారుచేసిన లోహభస్మపు వర్ణాలు. మొదట్లో 'మార్స్ పిగ్మెంట్సు' అనేది ఒక వ్యాపారనామమే అయినా తరవాత బట్టీలో తయారైన లోహభస్మాలకు అన్నిటికీ ఇది సామాన్య నామంగా పరిణమించింది. ఈ అంగారక వర్ణద్రవ్యాలలో, పసుపు, ముదురు గోధుమ, ఎరుపు, నీలలోహితం; నలుపు ముఖ్యమైనవి.

Mars red : కుజశోణిమ.

mascaron : చిత్రోపముఖం; వింత పొయిదల.

వికృతరూపంలో రూపొందించిన ముఖకరాళం. దీన్ని ఒక అలంకరణంగా కొయ్య, లోహం, పింగాణి పనులలో వాడతారు

mask : పొయిదల; ముఖకరాళం; ఉపముఖం, ఛద్మముఖం.

mass : ముఖ్యాంశం; నిచయం.

చిత్రంలో తగినంత ప్రమాణంగాని, ప్రాముఖ్యంగాని కలిగి ఒకే విధంగా ఉన్న ప్రదేశం. ఒక భవనం లేదా ఆకాశానికి ఎదురుగా కనపడే చెట్ల గుబురు.

massicot : త్రపుగైరికం.

ఒక విధమైన సీసభస్మం; ఎరుపువన్నె కలది; 15 వ శ. మొదలుగా 18 వ శతాబ్ది వరకు వర్ణద్రవ్యంగా ఇది కళాకారుల వాడుకలో ఉండేది.

massier : మాసియరు

కళా శిక్షణాలయంలోని విద్యార్థిపెద్దకు సమానార్థమైన ఫ్రెంచిభాషా పదం

massiveness : పృథులత.

mass tone . బాహ్యస్థాయి, సోమస్థాయి.

ఒక వర్ణానికి గల బయటి ప్రతిఫలనం

mastaba : మస్తబా.

ప్రాచీన ఈజిప్టువాసులచే నిర్మితమై ఈనాడు కూడా కనిపించే సమాధివిశేషం శవాన్ని లోపల ఉంచి పైన ఇటుకలతో దీన్ని నిర్మించేవారు ఇది చాలా చిన్న కట్టడం 'మస్తబా' అంటే అరబ్బీ భాషలో, పొట్టి బెంచిబల్ల అని

అర్థం. తమ ఇంప్లముందు ఉండే అటువంటి బిల్లలను ఇది పోలి ఉండటంతో దీన్ని అరబ్బులు ఆ పేరుతో వ్యవహరించారు.

master : *ఆచార్యుడు; ప్రపూర్ణుడు; నిపుణుడు.*

ఒక కళాసంప్రదాయపు ప్రవర్తకుడు.

masterpiece : *ప్రకృష్ట రచన; ఉత్తమ రచన.*

ఒక కళాకారుడి అత్యుత్తమ కళాసృష్టి; ఒక ఉత్తమ కళాఖండం.

mat¹ : *కర్కశం; కటరీతి.*

1. మెరుపులేకుండా వెలవెల పోతూ మందంగా ఉండే ఉపరితలానికి విశేషం. ఇది అత్యల్పపు గరుకుతనంవల్ల కలుగుతుంది. ఇటువంటి గరుకుతనంవల్ల కాంతికిరణాలు చెదరి, అద్దంలాగా ఉండు మెరుపుదనాన్ని తగ్గిస్తాయి సాధారణంగా నీటి వర్ణాలు, ఆరిన తరవాత, ఇదేవిధంగా కనిపిస్తాయి. తైలవర్ణాలు మాత్రం సాధారణంగా మెరువు కలిగి, వార్నిష పూతవల్ల, ఇంకా అధికంగా మెరుస్తాయి.

2 మధ్య భాగం కత్తిరించి, చిత్రానికీ చట్టానికీ మధ్యన అంచుగా బిగించిన, అట్ట వంటి గట్టి పదార్థం.


mat² : *బృసి; ప్రతానసం.*

mat board : *కర్కశ ఫలకం.*

గట్టిగా ఉండి ఒకవైపున కాగితాన్ని అతికించిన అట్ట చిత్రానికి కర్కశత తయారుచేయటానికి దీన్ని వినియోగిస్తారు. దీని ఉపరితలం, మెరుపు గలిగిగానీ, మెరుపులేక గానీ, ఎత్తుపల్లాలుగాగానీ ఉండవచ్చు. ఇది అనేక వర్ణాలలో లభిస్తుంది. దీని మధ్య భాగంలో అంచులలో కొంచెం ఏటవాలుగా కత్తిరిస్తే సన్నని తెలుపుజీర వస్తుంది. ఈ ఫలకాన్ని సాధారణంగా కొయ్యగుజ్జుతో తయారుచేస్తారు.

mat cutter : *ఫలకచ్ఛేదిని.*

అట్టను, ఏటవాలుగా గాని నిటారుగాగాని



ఫలకచ్ఛేదిని

కత్తిరించటానికి ఉపయోగించే పనిముట్టు.

material : *ద్రవ్యం.*

mat finish : *గరుకు నగిషీ; కట పరిష్కృతి.*


mat glaze : *కర్కశ ద్యుతికం.*

మార్దవములలో కనిపించే ఒక కాంతి నిరోధక ద్యుతికం వెలవెలబోతూ, ప్రతిఫలన లేని ఉపరితలం ఇందులో కనపడుతుంది. బేరియం లేదా అల్యూమినా (మృత్తిక) ను వాడి దీన్ని సాధిస్తారు

matting wheel : *జటా చక్రం.*

(చూ : *roulette*)

mat knife : అట్టకత్తి.



అట్టకత్తి

కొయ్యపిడి కలిగి, అట్టనుకోయటానికి ఉపకరించే పరికరం.

matrix : మాతృక.

1. స్ఫటికం, లోహం, శిలాజం మొదలైన వాటిని ఆంతరంగా ఇముడ్చుకొన్న సహజ పదార్థం.

2. శిల్పాలను అచ్చుతీసే మూస.

maturation : పరిపాకం.

మార్దవంలో ఒక పారిభాషిక పదం. ఆవంలో సరిగా కాల్చి, ఒక సామగ్రిని గట్టి పరచటం దీని అర్థం.

mat varnish : గరుకు వార్నిష్.

నిస్తేజమై, స్నిగ్ధత తగ్గి ఉండేట్లు ఉపరితలాన్ని రూపొందించటానికి పనికి వచ్చే ఏ వార్నిషైనా, ఈ పేరుతో వ్యవహృతం.

mauve : నీలశోణిమ.

Maxwell triangle : మేక్స్‌వెల్ త్రిభుజం.

Mayan blue : మయ నీలిమ.

అమెరికాలోని ప్రాచీన వాసులైన మాయా జాతి వారి చిత్ర విశేషాలలో కనపడే ఒక వర్ణ ద్రవ్య విశేషం. ఆకుపసిమివాక గల నీలిమ ఇందులో కనపడుతుంది.

mechanical drawing : యాంత్రికా లేఖనం.

ఒక రూపాన్ని రేఖాబద్ధరీతిలో స్పష్టంగా తెలుసుకోవటానికి వాస్తువిదులు తయారు చేసే ఆలేఖనం నిర్మాణానికి సౌలభ్యాన్ని కలగజేయటానికి ఇది ఉద్దిష్టం. దీన్నే రేఖా రచన లేదా నిర్దిష్టాలేఖనం అని కూడా వ్యవహరిస్తారు. ఇటువంటి యాంత్రికాలేఖనానికి గాను కొన్ని యంత్ర సాధనాలను వాడతారు ఇన్ని సెం.మీటర్లు అంటే ఇన్ని మీటర్లు అనే నియతితో ఈ ఆలేఖనాలు తయారు చేస్తారు.

medieval art : మధ్యయుగ కళ.

యూరపులోని మధ్య యుగం (క్రీ.శ. 500- 14వ శతాబ్ది) నాటి కళ. దీని తరవాతిదే పునరుజ్జీవనయుగ కళ.

medium : మాధ్యమం.

1. కళాకారుడు, కావలసినట్లుగా ఉపయోగించటానికి అనువుగా, రంగుకు కలిపే ద్రవ పదార్థం దీన్ని కలపటం వల్ల రంగులోని జిగురుపదార్థపు బంధకశక్తి తగ్గిపోకూడదు. తైలవర్ణ మాధ్యమంలో విస్తృత చెందని డామరు వంటివి కలిసి ఉంటాయి సూర్యరశ్మితో శుద్ధి చేసిన అవిసె నూనెను దీనికి సరిపాలుగా కలుపుతారు. కర్పూర తైలాన్ని, కొద్దిగా కోబాల్టు శోషణిని కలపటం ఇంతకన్నా ప్రశస్తం.

2. కళాకారుడు ఉపయోగించే సాధనములు, వర్ణద్రవ్యాలు.

3. కళాకారుడు తన భావాలను ప్రకటించే కళావిధానం; ఉదా: శిల్పం, చిత్రలేఖనం, వర్ణ చిత్రణం, ముద్రణ పద్ధతి.

megilp or me guilp : మృదు మాధ్యమము.

ముద్దగా ఉండే వర్ణమాధ్యమం తెల్ల సీసం వలన అధికసంతృప్త ద్రావణత చెందిన అవిసె నూనెతో వార్నిషును కలిపి దీన్ని తయారు చేస్తారు దీన్ని 18, 19 శతాబ్దాలలో ఎక్కువగా వాడే వారు కాని 1826న రసాయన శాస్త్రజ్ఞులు దీన్ని వాడటం మంచిది కాదని సూచించారు చిత్రాలు పెళుసెక్కటం, పగుళ్లు చూపటం, వివర్ణత చెందటం దీనిలోని లోపాలు పునరుజ్జీవన యుగంలో కూడ దీన్ని చిత్రకారులు వాడినట్లు కొందరంటారు. కాని అది సత్యదూరం.

melting point : ద్రవీభవన బిందువు.

melting range : ద్రవీభవన విస్తృతి.

memento mori : మృత్యు ప్రతీక.

మృత్యువును సూచించటానికి చిత్రకళలో వాడే చిహ్నం. 'మెమెంటో మోరై' అంటే 'చస్తావు, గుర్తుంచుకో' అనిఅర్థం. ఇటువంటి మృత్యుప్రతీకలలో కపాలం ముఖ్యం పునరుజ్జీవన యుగంలో, చిన్నదైన రూపంలో కపాల ప్రతీకను నిర్మించుకొని వెంటతీసుకొని పోవటం తరచుగా జరిగేది. ఇటువంటి ప్రతీకను మంచి పనితనంతో తయారుచేసి, విలువైన రాళ్లు కూడా దానిలో పొదిగేవారు.



మృత్యు ప్రతీక.

merge : మేళవించు.

mesh : జాలిక; జాలరంధ్రం.

metal cast : పాకజం.

metal cut : లోహ రేఖనం.

దారు ఖండన రీతిలోనే, ఉబ్బెత్తు ముద్రణను సాగించటానికి అనువుగా, లోహ ఫలకంపై చేసిన అధిరేఖనం.

metal leaf : లోహ పత్రం.

(చూ *dutch metal*)

metal plate : లోహ ఫలకం.

metal point : లోహ కంటకం.

ఆలేఖనంలో ఉపయోగించే ఒక పరికరం ఒక చిన్న లోహదండాన్ని చివరన సన్నగా కొన దేల్చటంవల్ల ఇది రూపొందించబడేది. ప్రాచీన కాలంనుంచీ ఇటువంటిది- గంటం వంటిది- ఆలేఖనంలో వాడుకలో ఉన్నది మధ్యయుగంలోను, పునరుజ్జీవన యుగంలోను దీని వాడుక ఉంది.

metal roller . లోహవర్తిని.

metal work : లోహపు పని.

metamerism . వర్ణాభాసత.

రెండు విభిన్న వర్ణతలాలు ఒక విధమైన కాంతిలో, ఒకే వర్ణానికి చెందినట్లు కనిపించి, ఇంకొక విధమైన కాంతిలో విభిన్న వర్ణాలుగా కన్పించటం.

metaphysical painting : *అధిభౌతిక చిత్రణ.*

చిరికో అనే చిత్రలేఖకుడు, తన అనుయాయి అయిన కర్రాతో కలిసి 1915 నుంచి 1918 వరకు రచించిన కళా సామగ్రికీ, ఆ తరవాత మొరాండి అనే అతడు రచించిన వాటికీ ఈ పదం సాధారణంగా వ్యవహృతమవు తున్నది. స్వప్న జగత్తుకు, బాహిర మానసిక కల్పనకూ, ఇది దాదాపుగా సన్నిహితమై ఉంటుంది. అనాగత వాదానికి ప్రతిక్రియగా, కొంత వరకు, ఈ చిత్రణ రూపొందింది.

metier : *వైశేష్యం.*

ఒక కళాకారుడు ప్రత్యేకంగా అనుసరించే విధానం, లేదా నేర్పు చూపించే విధానం

mezze fresco : *అల్పార్ద్ర ప్రక్రియ; స్తోక సద్యస్కం.*

పూర్తిగా ఆరిపోని భూమికపై భిత్తి చిత్రణ

mezzo-rilievo : *మెజ్జో - రిలీవో.*

అర్ధోల్బణానికి ఇటాలియన్ భాషా నామం (చూ: *relief*)

mezzotint : *మధ్యచ్ఛవి; మంద్రచ్ఛవి.*

ఉల్బణ ముద్రణ ప్రక్రియలలో ఒకటి. రాగి ఫలకాన్ని గాని, ఉక్కు ఫలకాన్ని గాని తీసుకొని దానిపై నాగవాసం (రాకరు)తో గట్టిగా గీయాలి దీనివల్ల ఫలకంపై గొగ్గులు గొగ్గులు కల రేఖలు వస్తాయి. అప్పుడు అది అచ్చులో సమత్వం కల నల్లటి రూపం ఇస్తుంది తెల్లగా ఉండవలసిన ప్రదేశంలో లోహాన్ని కొంత లోతు వరకు తీసివేయాలి. ఈ మధ్యచ్ఛవి పద్ధతిలో రేఖలలోగాక ఛాయిలలో రూపాలు తయారవుతాయి కాబట్టి వర్ణముద్రణలకు ఇది మిక్కిలి అనువైంది మూర్తి చిత్రాలను వర్ణ చిత్రాలను ముద్రించటానికి ఈ పద్ధతిని 18, 19 శతాబ్దాలలో అధికంగా వాడారు కాంతిరేఖా శిల్పం (ఫోటోఎన్‌గ్రేవింగ్), కాంతి పరివర్తన (ఫోటోగ్రేవియర్) పద్ధతులు వచ్చిన తరవాత దీని ప్రాముఖ్యం నశించింది మధ్యచ్ఛవి ఫలకాల తయారీ చాలా శ్రమతో కూడినది

microcrystalline wax: *మట్టినూనె మైనం; పెట్రోలియం మైనం.*

పెట్రోలియాన్ని శుద్ధి చేయటంలో ఉత్పత్తి అయ్యే తెల్ల మైనం. రాసాయనికంగా ఇది జడం. కళారంగంలో తేనె మైనానికి ప్రత్యామ్నాయంగా దీన్ని ఈ కాలంలో అధికంగా వాడుతున్నారు. అనేక ఉష్ణ ప్రక్రమగతులలో కరిగేట్లుగా, ఎన్నో రకాలలో ఇది తయారవుతున్నది. ఇందులో మెత్తనిరకాలూ, గట్టి రకాలూ ఉన్నాయి గట్టి రకపు వాటిలో 20% ఖనిజ తైలం కలిపి వానిని మెత్తగా చేయవచ్చు.

middle distance : *మధ్య మండలం.*

చిత్ర రచనలో పురో భూమీ, పశ్చాత్ భూమీ కలిసే చోటు; రేఖాగత దృష్టి ప్రక్రమగతిలోని మూడుస్థానాలలో ఇది మధ్యది.

migration period art : *ఉత్క్రమ యుగకళ.*

కళా చరిత్రలో ఒక ప్రత్యేక యుగపు కళకు నామం. ట్యూటానిక్ జాతి ప్రజలు- విసిగాతులు, అస్త్రగాతులు, లొంబార్డులు,

వాండలులు, ఫ్రాంకులు-అవసన్న స్థితిలో ఉన్న-రోమక సామ్రాజ్యపు వివిధ ప్రాంతాలపై దండయాత్రలు జరిపి ఆక్రమించిన కాలంలో వారి ఆదరణ పొందిన కళకు ఇది వర్తిస్తుంది.

mild : *సౌమ్య.*

milk of lime : *సున్నపు తేట.*

Milori blue : *మిలోరి నీలిమ.*

ప్రష్యన్ నీలిమకు ఒక పర్యాయ నామం

mineral : *ధాతువు; లోహం; ఖనిజం.*

mineral blue : *ఖనిజ నీలిమ.*

ఆంట్‌వేర్ప్ నీలిమకూ, అజూరెట్ నీలిమకూ సాధారణంగా వాడుకలో ఉన్న పేరు. ఇది ప్రామాణీకరణాన్ని మాత్రం పొందలేదు.

mineral gray : *ఖనిజ ధూసరం.*

అతిసాగరిక భస్మానికి ప్రాచీన నామం

mineral green : *ఖనిజ హరితం.*

ప్రామాణీకరణం చెందని ఒక వర్ణ ద్రవ్య నామం మైలతుత్తానికీ, బ్రెమెన్ నీలిమలో ఆకు పసిమి రకపు దానికీ ఇది వర్తిస్తుంది.

mineral lake *ఖనిజ రంజకం.*

ప్రస్తుతం వాడుకలోలేని ఒక పసుపు పచ్చని వర్ణద్రవ్యం రాసాయనికంగా ఇది స్టానిక్ (తగరపు) క్రోమేట్‌గా వ్యవహృతం.

mineral oil *ఖనిజ తైలం.*

ముడి పెట్రోలియంను శుద్ధిచేయటంలో లభించే వేరువేరు స్థాయీభేదాల తైలాలకు సామాన్య వాచకంగా ఈ పేరు వర్తిస్తున్నది.

mineral painting : *ఖనిజ చిత్రణ.*

కుడ్య చిత్రణలో ఒక విధానం. పొటాసియం సిలికేటుతో కలిపి నూరిన వర్ణ ద్రవ్యాలతో ఇందులో చిత్రణ జరుగుతుంది. దీనికే ఏకీకృత వర్ణ చిత్రణ (*stereochromy*), జలకాచ చిత్రణ - అనే పేర్లుకూడా ఉన్నాయి. దీన్ని 1880లో అడాల్ఫ్ కీమ్ (మ్యూనిచ్ వాసి) ప్రమాణీకరించాడు. ఇది చాలా చిక్కులతో కూడిన ప్రక్రియ కావటం వల్ల దీన్ని ఎవరూ ఎక్కువగా అవలంబించలేదు.

mineral pigments : *ఖనిజ వర్ణ ద్రవ్యాలు*

(చూ: *earth colours*)

mineral spirit : *ఖనిజ సీధువు.*

ఒక విధపు రంగుపూతల విరళకరి; కర్పూరతైలానికి ప్రత్యామ్నాయంగా ఇది వాడుకలో ఉన్నది.

minerel violet : *ఖనిజ రాజనీలం.*

అతిసాగరిక రాజనీలిమకు పర్యాయ నామం.

mineral white : *ఖనిజ శ్వేతం.*

జిప్సానికి (ముగ్గు సున్నపు రంగుకు) పర్యాయనామం.

mineral yellow : *ఖనిజ పీతం.*

టర్నర్ పసిమికి పర్యాయనామం.

minette : *నేల పసిమి.*

పీత గైరికానికి ప్రాచీన నామం.

miniature : *అలతి చిత్రం; లఘు చిత్రం.*

సాధారణంగా దంతంపైగాని, ఒక రకపు సన్నని తోలుపై గాని, అటువంటివే

అయిన ఇతర పదార్థాలపైగాని చిత్రితమయ్యే అల్ప మూర్తిచిత్రం. 'మీనియేచరు' అనే



అలతి చిత్రం
దంతముతో నిర్మితమగు లోలకముపై ఈ చిత్రణ సాగినది;
చిత్రకారుడు : రిచర్డ్ కాస్వే (1742-1821)

పాశ్చాత్య పదం, మీనియేర్ (*miniare*) అనే లాటిన్ క్రియాపదంనుంచి ఉత్పన్నం. ఈ క్రియకు, 'ఎర్రని ఖనిజ వర్ణంతో చిత్రించటం' అని అర్థం మొదట్లో గ్రంథాలలోని చిత్రణకు ఈ ప్రక్రియను అవలంబించారు. భారతదేశంలో ప్రాచీన జైన లిఖిత గ్రంథాలలో కనపడే అలతి చిత్రాలను ఇటువంటి వాటిలో తొట్టతొలుతటి వానినిగా ఎంచవచ్చు. తరవాత పారశీకులు దీన్ని చాలా అభివృద్ధి పరచి, ఆహ్లాదకరమైన వర్ణాలతో అటువంటి వాటిని చిత్రించారు. భారతీయ లఘు చిత్రాలు జగత్ ప్రసిద్ధి గాంచాయి. వీటిని మొగలులు, రాజపుత్రులు ఎన్నో విధాల అభివృద్ధి చేశారు. భారతీయ లఘు చిత్రాలలో ప్రముఖ శైలులు: జైన, రాజపుత్ర, మొగల్, పహాడీ, దక్కన్ శైలులు. వీటిలో సామాజిక జీవనం, రాజ వైభవం, వేటల చిత్రణ, ఆఖ్యాయికా చిత్రణ, పౌరాణిక గాథా చిత్రణ ఉన్నాయి.

పాశ్చాత్య దేశాలలో చిన్న చిన్న ముఖ చిత్రాలను దంతం, అట్ట, కోడి పిల్లచర్మంపై చిత్రించేవారు. ఇవి సాధారణంగా కోలగానో గుండ్రం గానో, దీర్ఘ చతురస్రంగానో ఉండేవి. మొదట్లో వీటిని కూడా, భారత దేశంలో మాదిరిగానే, కాంత్యభేద్య జల వర్ణాలతో చిత్రించినా, 18వ శతాబ్దినుంచి పారదర్శకపు నీటి వర్ణాలతో చిత్రించటం జరిగింది. ప్రస్తుతం ఇటువంటి అలతి చిత్రాల రచన చాలా స్వల్పంగా ఉన్నది.

minimal art : *బీజకళ.*

1960-70ల మధ్య ప్రవర్తిల్లిన జ్యామితీయ కళోద్యమం. దీనినే ప్రాథమిక నిర్మాణ (*primary structure*) కళ అనీ, ఆరంభ కళ(*ABC art*) అనీ వ్యవహరిస్తారు. దీని ప్రధాన కేంద్రాలు న్యూయార్క్, లాస్ ఏంజెల్స్.

***minium* :** *రసగంధక వర్ణం.*

మొదట యూరపులో అలతి చిత్రాల రచనకై ఉపయుక్తమైన వర్ణద్రవ్యం ఈ 'మినియం' అనే లాటిన్ భాషా నామాన్ని బట్టియే పాశ్చాత్య భాషలలో అలతి చిత్రానికి 'మీనియేచరు' అనే పేరు వచ్చింది.

Minoan : *మినోవన్.*

క్రీటు దీవిలో ప్రాచీన కాలం (క్రీ.పూ. 3400-1000)న విలసిల్లి, అత్యుచ్చతను ఆర్జించిన ఒక కళారీతికి విశేషణం. అక్కడి వాస్తుకళ, కుంభకార కళ, భిత్తిచిత్రకళ చాల ప్రశస్తమైనవని పేరుపొందాయి. మినోవన్ రాజ్యానికి ముఖ్యనగరమైన నాసస్‌లోని తవ్వకాలవల్ల అక్కడి భిత్తిచిత్రాలను గుర్తించిన



మినోవన్ కళారీతి నాగదేవతా విగ్రహము (క్రీ పూ 16వ శతాబ్ది), దంతమునపొదిపిన సువర్ణమున రూపొందింపబడినది

విశేషాలు ఈనాడు అనేకము తెలియ వచ్చాయి అక్కడ రమారమి క్రీ పూ 15వ శతాబ్దిలో పరిపాలన నెరపిన 'మినోస్' అనే రాజు పేరును బట్టి ఆ కళకు మినోవన్ కళ అనే పేరు వచ్చింది. 1912లో పురాతత్వవేత్తలు అక్కడ తవ్వకాలు జరిపి అక్కడి శిథిలాలను కొంతవరకు పునరుద్ధరించగలిగారు. సమకాలికవు ఈజిప్టులోని భిత్తిచిత్రాల శైలినే అక్కడ అవలంబించినట్లు దీన్నిబట్టి స్పష్టమవుతున్నది అక్కడి రాజభవనాల శిథిలాలవల్ల ఆభవనాల ఔన్నత్య వైభవాలే గాక-భారతదేశపు సింధునాగరికతలో లాగానే-అక్కడి పట్టణ వాస్తువుతో సీటి పారుదల వసతులకు ఎక్కువ ప్రాముఖ్యం కల్పించబడినట్లు విదితమైంది.

minor arts · *ఉపకళలు*

వాస్తు, చిత్రలేఖన, శిల్ప ఆలేఖన, ముద్రణ కర్మలనే కళలు తప్ప తక్కిన కళారీతులకు వాడబడే సమష్టినామం పైన పేర్కొన్న వాస్తు, చిత్రలేఖనాదులను లలిత కళలు(*fine arts*)అంటారు ఏవి ఉపకళలు అనటం కొంతవరకు వివాదస్పదమే అయినా పై రీతి విభజన చాలావరకు ప్రయోజనకారిగా ఉన్నది

Miracle clay : *అద్భుత మృత్తిక; వింత మన్ను.*

స్వయంఘనీభూత మృత్తికకు వ్యాపార నామం

mirror finish : *ముకుర పరిష్కరణ.*

Mitti's green : *మిట్టీ హరితం.*

మరకత హరితాలలో, అంతగా స్పష్టంగా ఉండకపోయినా గాఢత కలిగిన, ఒకరకం రంగు.

Mittler's green . *మిట్లర్ హరితం.*

ఒకరకవు పాలాశిక వర్ణం; ఈ కాలంలో పాలాశికను తయారుచేసే పద్ధతిలో కాక పూర్వకాలమున ఇది వేరే పద్ధతిలో తయారయ్యేది. ఆ పద్ధతి ఇప్పుడు ఆదరణ కోల్పోయింది.

mixed technique : *సమ్మిశ్రిత ప్రక్రియ.*

నూనె, యక్షధూపం కలిసిన మాధ్యమంలో జిగురు రంగులను, ఇతర విధమైన రంగులను మిశ్రమంచేసి సాగించే చిత్రణ ప్రక్రియ. స్థిరతైలం కలసిన డామరునందు కోడిసొనతో కలిసిన నూనెను కలిపినప్పుడు మంచి ఫలితాలను సాధించ వీలవుతుంది. అటు

వంటి చిత్రపు మన్నికకూడా అధికం అవుతుంది. మేర్స్ డోర్నరు అనే అతడు రచించి, 1934లో ప్రచురించిన 'ది మెటీరియల్స్ ఆఫ్ ది ఆర్టిస్ట్, అండ్ దైర్ యూజ్ ఇన్ పెయింటింగ్' (కళాకారుడు వాడే పదార్థాలు, చిత్రలేఖనంలో వాటి ప్రయోజనం) అనే గ్రంథం ఆధారంగా ఈ ప్రక్రియ యు స్టేట్సులోను, బ్రిటన్‌లోను మొదట రూపుగొన్నది.

Mixed white : *మిశ్రిత శ్వేతం.*

కళాకారులు వాడే సమ్మిశ్రిత శ్వేతం అనే తైలవర్ణానికి ఇది వ్యాపార నామం.

mixing bowl : *మిశ్ర పాత్ర.*

శిల్పంలో పనికివచ్చే ఒక పాత్ర విశేషం. రబ్బరుతోగాని, సన్నటి ఇత్తడి రేకుతోగాని ఇది తయారవుతుంది. తడి సుధాపిష్టాన్ని బాగా కలిపి, నిలువ ఉంచుకోవటానికి ఇది పనికివస్తుంది ఆ సుధాపిష్టాన్ని వాడిన తరవాత, అందులో నిలువ ఉండి గట్టిపడి అతుక్కొని ఉండే సుధాపిష్టమును, పాత్రను ఒత్తటంవల్ల సులభంగా తీసే వీలుంది.

mobile : *చలన శిల్పం.*

శిల్పంలో ఒకవిధమైన ఏర్పాటు. కమ్మీలు, గట్టి తీగెలు మొదలైన వాటితో వేలాడే రీతిగా శిల్పంలో ఈ ఏర్పాటు జరుగుతుంది కొద్ది గాలికి సైతం అటుఇటూ అది కదులుతుంది అలెగ్జాండరు కాల్డరు (జ 1898) అనే ఒక అమెరికన్ శిల్పి, ఇటువంటి ఏర్పాటును మొట్టమొదట రూపొందించాడు వివిధ వర్ణాలలో, వక్రరేఖా రూపాలలో ఉండే ఇటువంటి ఏర్పాట్లు అతడు చేశాడు. అతణ్ణి అనుకరించిన ఇతరులు ఆ పద్ధతికి మెరుగులు దిద్ది ప్రకృతి సహజములైన వాటికే గాక వివిక్త కళారూపములకు కూడా అందులో స్థానం కలిగించారు.



చలన శిల్పం శిల్పి : అలెగ్జాండర్ కాల్డర్. శిల్పపు ఎత్తు 72'' వ్యాసము 63''అల్యూమినియపు రేకులను, ఉక్కును, ఉక్కుతీగలను కడ్డీలనువాడి రూపొందించినది ఈ శిల్పం దీని పేరు దానిమ్మ (1949).

నిశ్చలని (Stabile) అనే శిల్పప్రక్రియను కూడ కాల్డర్ రూపొందించాడు అది కొంత వరకు చలనశిల్పాన్నే పోలినా, దానిలో నమనీయత ఉండదు; చలనము ఉండదు

model : *ప్రతిమానము; నమూనా.*

ఒక చిత్రణలోని రూప నిర్మాణంలో చిత్రకారుడికి సహకరించటానికి సజీవ రూపవిశేషంగా ఎదుటనిలిచి ఉండేది.



నిశ్చలని శిల్పి అలెగ్జాండర్ కాల్డర్ ఇనుమున ఇది నిర్మితం కొలతలు 1191/4 × 145/4 × 98½ అం, దీనిపేరు · విదూషక మకుటం (1960)

modeling [1] **: రూపుదిద్దు, రూపీకరించు; రూపించు; మలచు.**

1 శిల్పంలో, ముద్దగాఉండే మట్టి వంటి పదార్థాన్ని ఒక రూపవిశేషంగా చాతుర్యంతో తీర్చటం; ముద్దపై ముద్దగా చేర్చి రూపాన్ని సంధానించటానికి అంటే సంకలన ప్రక్రియ (*additive process*) కు మాత్రమే ఈ పదాన్ని వాడటం ఎక్కువగా కనపడుతున్నది మలచటం (*carving*) అనేది దీనికన్నా విభిన్నం

2 రెండాయతనాలలో ఉండే చిత్రలేఖనం, ఆలేఖనంవంటి వాటిలో మూడాయతనాల ఆభాసతను రూపొందించటం.

modeling [2] **: సదృశీకరించు**

ఒక కళాకారుడు రూపరచన చేయటం కోసం నమూనాగా తగిన భంగిమతో సిద్ధమై ఉండటం.

modeling board : తీర్పు ఫలకం

తాను పనిచేసే బల్లపైగాని, తీర్పుమెట్టుపై గాని ఉంచుకొని, దానిపై మట్టి మొదలైన రూపీకరణ ద్రవ్యాలను ఉంచుకొనే పనిముట్టు

modeling clay : శిల్ప మృత్తిక, బొమ్మ మట్టి.

1 రూపీకరణకై శిల్పంలో వాడబడే ఒక కలగలుపు ముద్ద పదార్థం అది గట్టి పడదు, కాబట్టి శాశ్వతమైన కళాఖండ నిర్మాణానికి అది పనికిరాదు కాని పోతపని చేసేటప్పుడు అచ్చుల నిర్మాణానికి, విద్యార్థులకు విగ్రహనిర్మాణం నేర్పటానికి దీన్ని వాడవచ్చు. పని ముగిసిన తరవాత, దీన్ని ముద్దగా కలిపి, ఇతరమైన పనికి కూడా ఉపయోగించవచ్చు స్వచ్ఛమైన ఇటువంటి మట్టి ఇటలీలో మొదట తయారైంది అందులో కొవ్వు, గంధకం, మంచి రకపు బంకమట్టి చేరి ఉండేవి. దానికి చౌకబారు అనుకరణలు ఎన్నో ఉన్నాయి. అటువంటి నకిలీ మృత్తికలలో బంకమట్టితో పాటుగా, ఏదో ఒక జడద్రవ్యాన్ని, పెట్రోలియం గ్రీజులను, నూనెలను మిశ్రమం చేస్తున్నారు. చివరకు అందులో ఒక రంగు పదార్థం చేర్చి, బూడిదవాక ఆకుపసిమి రంగు దానికి కలిగేట్లు చేస్తారు ప్లాస్టిసైన్, ప్లాస్టిలినా అనే వ్యాపార నామాలతో బొమ్మ మట్టిని బజారులో అమ్ముతున్నారు ఈ బొమ్మ మట్టికే బొమ్మ మైనం, ముద్దమట్టి అనే పేర్లు కూడా ఉన్నాయి


2. శిల్పులు శిల్పాలను రూపొందించటానికి వాడే సహజ మృత్తిక; బంకమట్టి.

modeling paste : రూపపిష్టం.

వివిధ పాలిమర్ రంగులతో కలిపి అమ్మబడే ఒక విధమైన తెల్లటి పిండి పదార్థం. రూపీకరణలో దీన్ని వినియోగిస్తారు. పాలిమర్ చిత్రణలోను, శిల్పంలోనూ, సమవేత చిత్రణలలోను వివిధ పరిణామాలను తీసుకొని రావటానికి ఇది సహకరిస్తుంది

modeling stand : తీర్పు మెట్టు

శిల్పి, బొమ్మమట్టిని శిల్పంగా రూపొందించటానికి ఉంచుకొని పనిచేసే తిరుగుడు మెట్టు దీనికి మూడు లేదా నాలుగు కాళ్లుంటాయి దీనికే తిరుగుడు బల్ల (*turn table*) అనీ పేరుంది. కొయ్యతోనో లేదా ఉక్కు-




తీర్పు మెట్టు

తోనో దీన్ని నిర్మిస్తారు, దీని ఎత్తు 3 అడుగులు. దానిపై తిరుగుడుబల్ల చతురస్రమై, భుజపునిడి ' ? అంగుళాలతో ఉంటుంది. ఆ బల్లను కావలసినప్పుడు క్రమంగా అదనంగా 20 అంగుళాల ఎత్తు వరకూ పెంచవచ్చు ఇంకో విధమైన తీర్పుమెట్టున పైబల్ల గుండ్రంగా ఉంటుంది. ఈ తీర్పుమెట్లలో కొన్ని ఎక్కువ బరువుతో ఉండి, వాటి మధ్యన ఒక ఆధారదండంతో పాటుగా దిగువన గుండ్రని కుదురు కూడా ఉంటుంది.

modeling tools : తీర్పు పనిముట్లు; రూపీకరణ పరికరాలు.

బొమ్మమట్టిని, శిల్పంగా రూపొందించటానికి శిల్పి వాడే పరికరాలు ఇవి మూడు రకాలు: 1. కొయ్య పనిముట్టు:- దీన్ని సాధారణంగా గట్టి కర్రతో (బాక్సుకర్రతో) చేస్తారు. ఇందులో కొనదేలినవీ, బద్దదేలినవీ, చీలికకొనలు గలవీ, గుండ్రని కొనలు గలవీ, మొదలైన చాలా రకాల పరికరాలుంటాయి. 2 తీగంచు పనిముట్టు.- దీనికి ఒక కొనలో ఏదో ఒక విధమైన కొయ్య పనిముట్టున్నా, ఇంకో కొనలో ఉచ్చులాగా రూపొందించిన ఉక్కుతీగెయూ ఇత్తడి పిడితో అమరిఉంటాయి 3. రెండుచ్చుల పనిముట్టు: ఇందులో ఒక కొయ్యపిడికి రెండు వైపులా ఇనుప తీగె ఉచ్చులు అమరి ఉంటాయి శిల్పాన్ని రూపొందించేటప్పుడు అదనపు మట్టిని తీసివేయటానికి ఉద్దిష్టాలైన ఈ ఉచ్చులు, గుండ్రంగానే గాక, కొన్ని సందర్భాలలో కోణాలు తీరి ఉండటం కూడా ఉంది. బాక్సు కర్ర పరికరాలు సాధారణంగా 6 మొదలు 8 అంగుళాల వరకూ పొడవు కలిగి ఉంటాయి. తక్కిన రెండు విధాలవి కూడా సాధారణంగా ఆ పొడవులలోనే ఉన్నా, వాటిలో చిన్న ప్రమాణములవి సైతం లభిస్తాయి ఇటువంటి చిన్న పరికరాలు, శిల్పపు ముఖం మొదలైన చోట్ల చిన్న చిన్న లోపాలు సవరించటానికి తోడ్పడతాయి చిన్నవేకాక, సాధారణపు పొడవులను మించి దాదాపు 13 అం పొడవు

గలవికూడ, చివరి రెండు తీరుల పరికరాలలో, లభిస్తాయి. వీటి ఉచ్చులు ఇత్తడితో నిర్మితములు పిడులకు మేపిల్ చెక్కను వాడతారు. వీటిని 'వృత్తి' పరికరాలు అని కూడా వ్యవహరించటం ఉంది.



చిర్పు పనిముట్లు. (A) గట్టి కర్ర పనిముట్లు, (B) తీగకొన పనిముట్లు, (C) జమిలి కొనతీగ పనిముట్లు

modeling wax : *బొమ్మ మైనం.*

modello : *వర్ణిక.*

నిర్మాణం చేయదలచిన కళాఖండపు చిన్న నమూనా. ఒక్కొకప్పుడు ఇది రేఖామాత్రంగా ఉండవచ్చు. కొన్ని సందర్భాలలో చక్కగా తీర్చబడి కూడా ఉండవచ్చు, తలపెట్టిన కళాఖండపు ఇటువంటి వర్ణికను, సాధారణంగా ముందుగా తన ఉపాధ్యాయుడికో, తనను ఆ పనికై నియమించిన వారికో, చూపించి ఆమోదాన్ని పొందటానికై శిల్పి రూపొందిస్తాడు.

model stand : *వర్ణికా పీఠం.*

చిత్రకారుడి కర్మాగారంలోగాని, కళాధ్యయన శాలలోగాని, వర్ణికను ఉంచటానికి అమర్చి ఉంచే, అంతగా ఎత్తు ఉండని, పీఠవిశేషం సాధారణంగా బోర్ల వేసిన పెట్టె ఆకృతిలో దిగువన అధారాలతో ఇది నిర్మితం. అందువల్ల అవసరములేనప్పుడు, దీన్ని వెల్లకిలగా తిప్పి ఒక మూలన పెట్టి అందలి డొల్లభాగంలో అవసరములేని సామగ్రిని ఉంచుకొనేందుకు వీలుంటుంది. అందువల్ల కర్మాగారపు జాగాను పొదుపుగా వాడుకునే సౌకర్యం లభిస్తుంది.

modernist : *ఆధునికతావాది; నవ్యతావాది.*

modular design : *అంగిక రేఖాంకనం.*

వాస్తుశాస్త్రమున ఇది ఒక పారిభాషిక పదం. ఒక నిర్మాణంలో ఒక్కొక్క అంగానికి ఒక నిర్ణీత రీతిలో సాగించే రేఖాంకనమిది. ఇటువంటిది ఆనిర్మాణపు సమష్టి రూపసంపత్తికి అనువై అనురూపమైనదిగా ఉంటుంది. ఆధునిక వాస్తురీతిలో ప్రాముఖ్యానికి వచ్చిన పురాఘటిత నిర్మాణ పద్ధతి (*prefabrication of building*) వల్లఇటువంటి రేకాంకనానికి ఆవశ్యకత లభించింది.

moivc effect : *అభాన దృశ్యం.*

సమాంతర వక్రరేఖలు, క్రమ రేఖలు ఒక వర్గముపై ఇంకొక దానిని అనుసంధింపచేయటంవల్ల ఒక రూపదృశ్యం చిత్రించి అక్కడ అది లేకపోయినా ఉన్నట్లు భ్రమను కల్పించటం. దృక్కళ (అప్ ఆర్ట్) లో ఇటువంటిది కనపడుతుంది.

moist water colours : చెమ్మ రంగులు; సార్ద్ర వర్ణాలు.

moisture trap : చెమ్మ బోను; సంక్లేద వాగురం

Monastral blue : మోనాస్త్రర నీలిమ.

థాలోసియానైన్ నీలిమకు బ్రిటన్‌లో వాడుకలో ఉన్న వ్యాపారనామం.

Monastral green : మోనాస్త్రర హరితం.

థాలోసియానైన్ హరితానికి, బ్రిటన్‌లో వాడుకలోఉన్న, వ్యాపార నామం.

monochrome : ఏకవర్ణకం.

ఒకే ఒక రంగును, దాని వేర్వేరు ఛాయలలో, వాడి చిత్రించబడినది; తెలుపును దీనితో పక్కనే వాడినా అది రెండో రంగుగా లెక్కకురాదు.

monogram : సంక్షిప్తముద్ర.

monolith : ఏకాండ శిల్పం.

ఒకే ఒక రాతితో నిర్మితమైన శిల్పం; లేదా ఒకే ఒక దానిగా పోతపోసిన నిషిక్తం. (పోత విగ్రహం)

monotype : ఏకార్తిక.

అచ్చు తీయటంలో ఒక విశిష్ట పద్ధతి. మొదట చిత్రాన్ని ఒక గాజు పలకపై చిత్రించి, తరవాత, తడిగా ఉన్నపుడే, ఒక తెల్ల కాగితంపైకి మారుస్తారు ఇందుకోసం కాగితాన్ని చిత్రమున్న గాజు పలకపై బోరగిలవేసి, పైభాగంలో గట్టి కర్ర చంచా వంటి నున్నటి పరికరంతో రుద్దుతారు. చిత్రాన్ని రచించటానికి గాజు పలకకు బదులుగా లోహపలకాన్ని వాడవచ్చు. అటువంటి పరిస్థితిలో కాగితాన్ని, లోహపలకంపై ఉంచి, ఆ రెంటిని ఒక పెట్టున సూచీ చిత్రణా ముద్రణ యంత్రం ద్వారా పోనిచ్చినప్పుడు అచ్చు పడుతుంది. మొదటి చిత్రాన్ని చిత్రించటానికి త్వరగా ఆరిపోని ఏ రంగునైనా వాడవచ్చు. మూల చిత్రాన్ని మార్పిడి చేస్తే తరవాత కూడా ఫలకంపై కొంత రంగు మిగిలి ఉంటుంది. అప్పుడు ఆ రంగునో, ఇంకో రంగునో మళ్ళీ పూసి తిరిగి అచ్చులను తీయవచ్చు. ఇటువంటి సందర్భంలో తీయబడిన ఏ రెండు అచ్చులుకూడా ఒక తీరుగా ఉండవు. ఇందువల్ల బహుళ సంఖ్యలో ఒకే రకపు ప్రతులను తీయటానికి—సాధారణ ముద్రణలోలాగా – వీలుపడదు. ఏకరీతికి చెందిన అచ్చులు కాగితంపైన తయారయ్యేవి కాబట్టి, వీటిని సర్వ సాధారణంగా, గ్రాఫికులుగా లెక్కిస్తారు.

montage : ప్రకీర్ణకం.

ఫోటోగ్రాఫులు, అచ్చులు మొదలైన వాటినుంచి, వివిధ భాగాలు సేకరించి, తగిన రీతిలో కత్తిరించి అసంస్యూతంగా అమర్చగా రూపొందే చిత్రం.

montan wax : కాష్ఠిక సిక్థం; బొగ్గు మైనం

లిగ్నయిటు బొగ్గును శుద్ధిచేసి తీసే ఒక విధమైన మైనం. పారిశ్రామికపు పూత రంగులలో జలనిరోధకంగా, అధిసక్తకంగా చర్మ పరికరాల తుది పరిష్కరకై , మధూచ్ఛిష్టానికి ప్రత్యామ్నాయంగా ఇది ఉపకరిస్తుంది. ఇది కఠినంగాను, పెళుసుగాను ఉంటుంది. సాధారణపు కాష్ఠికం రమారమి

80° సెం.గ్రే దగ్గర ద్రవీభవనం చెందుతుంది

Monthier blue · *మాన్ థియర్ నీలిమ.*

ప్రష్యన్ నీలిమలో ఇది ఒక రకం.

Montpellier green . *మాన్ట్ పెల్లియర్ హరితం.*

తామ్రకిట్టానికి పర్యాయనామం

Montpellier yellow : *మాన్టుపెల్లియర్ పీతం*

టర్నర్ పసిమికి పర్యాయనామం

monument · *ఉదాత్త నిర్మాణం, సంస్మరణిక.*

వ్యక్తి, సంఘటన, శాసనంలో దేన్ని గురించి అయినా స్మృతి చిహ్నంగా కట్టబడిన ఒక నిర్మాణం; విపులార్థంలో ఈ పదం గతకాలపు విషయాలలో దేనికైనా ఒక స్మృతిగా నిలబడగలిగిన అవశేషాలలో ప్రతిదానికీ వర్తిస్తుంది.

monumental : *స్మరణీయ, సముదాత్త*

పెద్ద ఎత్తున ఉండేది అని దీని మూలార్థం కళా విమర్శనలో భావోన్నతి, మహద్రూప భావన, ఉదాత్తత, లేదా సరళత, వాస్తు సాంకేతిక లక్ష్యం, లేదా కలకాలం నిలవగలిగే విశిష్టత అనే వాటిని తెలియజేసే వర్ణనాత్మక విశేషణంగా ఇది ఉపయుక్తం ఆ కళాఖండపు ప్రమాణం చాలా పెద్దదిగా ఉండవచ్చు; కాని ఉండవలసిన ఆవశ్యకత లేదు. పావిస్ డి షావన్నేస్ (1824-1898) రచించిన కుడ్య చిత్రాలలోను, అగస్టు రోడిన్ నిర్మించిన బాల్జాక్ స్మారక చిహ్నం (1897) లోను ఇటువంటి విలక్షణతలు కనపడతాయి.

mop : *ఉష్ట్రికు.*

ఒంటెరోమంతో నిర్మితమైన పెద్ద తూలిక వర్ణ సమ్మేళనానికీ, తదితర కార్యాకలాపాలకూ నీటిరంగుల చిత్రాలలో దీన్ని ఉపయోగిస్తారు.

mordant . *క్షయకరి, క్షావకం*

1. సూచీచిత్రణానికి ముద్రణ ప్రక్రియలలో, ఫలకాన్ని మలంచటానికి ఉపయోగించే ఆమ్లం లేదా ఆమ్ల మిశ్రమం. నిరోధకంవల్ల రక్షితము కాని రేఖలను, బిందువులను, ప్రదేశములను ఈ ఆమ్లం కొరికివేస్తుంది నిరోధకాన్ని ఆమ్లం తినివేయటం వీలులేని రీతిలో ఆమ్లపు గాఢత కుదురుకొని ఉండాలి సాధారణంగా ఇటువంటి అమ్ల పనిలో వినియుక్తమయ్యే క్షయకరులు

1 నైట్రిక్ యాసిడ్ నత్రికామ్లం.

2 హైడ్రోక్లోరిక్ యాసిడ్.

(చూ. *dutch mordant, smillie's bath*)

మోర్డాంట్ అనే పదం ఫ్రెంచి భాషలోని, దీని మూలార్థం దంశనం (కొరికివేయటం) గాజుపై సూచీముద్రణ సాగించే విషయంలో క్షయకరిగా హైడ్రోఫ్లోరిక్ యాసిడ్ ను వాడతారు

2. అద్దకపనిలో, అద్దకం వేసే నూలుగుడ్డలోని, దారాలకు రంగులు గట్టిగా, మన్నికగా అంటుకొని ఉండేందుకు వర్ణ ద్రవ్యంతో మేళవించబడే రాసాయనిక ద్రవ్యం.

morelle salt : అష్టి లవణం.

కృత్రిమరీతిలో తయారయ్యే ఎర్రని ఇనుప భస్మం. శ్వేతరక్త వర్ణం, ప్రాచీన కాలంలో, ఈ పేరుతో వ్యవహృత మయ్యేది.

morinda : క్రముకపీతం.

ఆగ్నేయ ఆసియాలోని కొన్ని మల్బరీ జాతి చెట్లనుంచి సహజ సిద్ధంగా లభించే పసిమి రంగద్రవ్యం, తక్కిన సహజసిద్ధ రంగద్రవ్యాలతో పోల్చినప్పుడు ఇది చాలా మన్నికైనదిగా పేరుపొందింది.

morphology : రూపవిజ్ఞానం.

mortar . గానుగ సున్నం.

1. భిత్తిచిత్రానికై భూమికకోసం గిలాబా చేయటానికి ఉపయోగించే పదార్థం; పొడిసున్నం, ఇసుక, నీరులను కలిపి చక్కగా గానుగాడి మేళవింపజేసిన ద్రవ్య విశేషమిది.

2. గోడ కట్టుబడికి, రాళ్ళ వరుసుడు, మరమ్మతులకు వాడే సాధారణపు సున్నపు అడుసు.

3 (చూ . *mortar and pestle*)

mortar and pestle : రోలు, (కల్వం) రోకలి.

ఎండిన గట్టి ద్రవ్యాలను పొడి చేయటానికి వాడే పనిముట్లు వీటిలో రోలు, గుంటదేలి ఉంటుంది. అది రాతితోగాని, లోహంతోగాని, గట్టి గాజుతోగాని నిర్మితం కావచ్చు రోకలికూడా, రోలు చేయబడిన ద్రవ్యంతోనే చేయబడి పొట్టిగా దంతాకృతి గలిగి, చివరన గుండుదేలి ఉంటుంది. రోటిలో పొడు ద్రవ్యాలనువేసి రోకటితో పదే పదే దంచగా అవి చూర్ణంగా మారుతాయి. కొన్ని సందర్భాలలో మెత్తని వస్తువులను నూరటానికి సైతం ఈ పరికరాలను వాడతారు గాని, ఈ విషయంలో ఇంతకన్నా ఎక్కువగా ఉపకరించేది పొత్రం (*muller*)

mosaic · చిత్రాస్తరం; మొజాయిక్.

వివిధాకృతులను, చిత్రాలను-చిన్న చిన్న మెరుగు బిళ్ళలను క్రమరీతిలో సంధానించి-రూపొందించటం మెత్త సున్నం (*grout*) లో గాని మాస్టిక (*mastic*) మనే యక్షధూపంలో గాని చక్కగా కుదురుకొనే గాజురాళ్ళను బిగించి ఇటువంటి చిత్రాలను ఆకృతులను రూపొందించటం ఇందులో జరుగుతుంది ఇటువంటి చిత్రణ చాలా కాలం మనగలిగింది. ఈ ప్రక్రియ చాలా సనాతనం చదును నేలపైనేగాక గోడలు, విగహాలు, గృహోపకరణాలు మొదలైన వాటిలోను ఇటువంటి ప్రక్రియను అవలంబిస్తారు కుడ్యచిత్రాలలో ఇటువంటి ప్రక్రియకై కాంతిసంభేద్యమైన చిన్న చిన్న ఘనకాచములు ఉపయోగించేవాళ్ళు. పగల గొట్టబడిన భాగం పైకి, ఉండేట్లు వీటిని అమర్చటంవల్ల కాంతి ప్రతిఫలనం చెంది, ఆ ఉపరితలమంతా మెరమెర మెరసేది. చదునైన ముఖతలంగల గాజుముక్కలను కొద్దిగా కోణందిరి ఉండేట్లు అమర్చినా ఈ మెరుగు వచ్చేది.

గ్రీకు, రోమను నాగరికతల కాలంలోనే గాక, ఇతర ప్రాచీన నాగరికతలలో

కొన్నింటిలోనూ ఈ ప్రక్రియ ఆదరించబడింది. ఈ ప్రక్రియలో మొట్టమొదటివి సుమేరియన్ నగరాలలో కనిపించాయి వారు గాజు ముక్కలకు బదులుగా శంక్వాకారపు మట్టి ముద్దలను వాడి, వాటి శీర్ష భాగాలకు కావలసిన రంగులను ఉపయోగించారు. రంగుభాగాలు పైకి కనబడేట్లు అటువంటి వాటిని తడిగోడయొక్క ఉపరితలంలో గుచ్చగా, చిత్రం రూపొందేది. అతి ప్రాచీన కాలంలో క్రీటులోను, ఆసియామైనరులోను



చిత్రాస్తరం : బైజాంటినమ్ నగరమందలి దానికి ప్రతిరూపం [క్రీ శ, 536-547), జస్టినియన్ చక్రవర్తియు అతని ఆస్థానోద్యోగులునూ ఇందు కననగుదురు.

వాడుకలో ఉన్న ఒకవిధమైన ఇటువంటి ప్రక్రియ పారంపర్య రీతిలో క్రమపరిణామం చెంది గ్రీకులకు, తదనంతరపు కాలంలో రోమనులకు లభించింది క్రీ పూ 5 వ శతాబ్దిలో కనపడే ఇటువంటి వాసిలో రాతి ముక్కలను, ఆలిచిప్ప ముక్కలను వాడటం కనపడుతుంది అయితే ఇందులో మూర్తి చిత్రణ జరిగేదికాదు కాని క్రీ.పూ 4 వ శతాబ్ది నాటికి రంగు పలుకులను వాడటం ఈ ప్రక్రియలో ప్రాధాన్యం పొందింది. వీటి సాయంతో రూపొందించిన మూర్తి చిత్రాలు, పట్టిబంధాలు మేసిడోనియాలోని ఒలిన్తస్, పెల్లాలలో లభించాయి. గాజు రాళ్ళను, పొడుగు నిలువెత్తులు సమంగా ఉన్న చిన్నముక్కలుగా వాడటం క్రీ పూ. 1 వ శతాబ్దంలో మాత్రమే మొదలైంది

హెల్లెనీయ యుగానికి చెందిన ఇటువంటి చిత్రాస్తరములలో, నేడు లభ్యమయ్యే వాట న్నిటిలో-శ్రేష్ఠతమమైంది పాంపే నగరంలో (క్రీ పూ. 100) కనబడింది అది ఇప్పుడు నేపిల్స్ నగరపు జాతీయ మ్యూజియంలో ఉన్నది. అలెగ్జాండరు, దరయస్‌లమధ్య

జరిగిన సమరాన్ని చిత్రించే చిత్రమది రోమన్ యుగానికి చెందిన వాటిలో ప్రశస్తతమం, తివోలీనగరంలో హాడ్రియన్ విల్లాలో కనపడుతున్నది పూర్వం రచితమై, నేడుఅనుపలబ్ధమైన ఒక గ్రీకు చిత్రాన్ని అనుసరించి దాని ప్రతిరూపముగా అది అక్కడ రూపొందించబడిందని పండితుల అభిప్రాయం కిన్నరులకూ, వన్యమృగాలకూ మధ్య సాగిన ఒక పోరాటపు దృశ్యం అందులో చిత్రితం అయితే అప్పటివరకు ఇటువంటి చిత్రణను నేలపైనా అరుగులపైనా జరపటంమాత్రమే పరిపాటిగా ఉండేది క్రీ శ 1 వ శతాబ్దంలో కుడ్యచిత్రాలకై ఇటువంటి ప్రక్రియను వాడటం మొదలైంది

బైజాంటెయిన్ పాలకుల ఆదరణవల్ల వారి కాలంలో గాజుముక్కలను ఈ ప్రక్రియలో వాడటం విరివిగా కొనసాగింది. ఇస్తాన్ బుల్, రవెన్నా, వెనిస్, రోము నగరాలలోని చర్చిలలో అటువంటి చిత్రాస్తరములను ఈ నాడు కూడా చూడవచ్చు. ఆ యుగంలో తక్కిన కళాప్రక్రియలలో దేనికీ చిత్రాస్తరమునకు లభించినంత ఆదరణ లభించింది కాదు వాస్తవుకు దీనిని సరిపడేట్లు జత పరచటంలో ఆనాటి కళాకారులు తమ ప్రజ్ఞను చక్కగ ప్రదర్శించారు.

మధ్య యుగాలలో కుడ్యచిత్రణకై దీన్ని వాడేటప్పుడు, తడిగచ్చు పూతలో కావలసిన రీతిలో గాజు ముక్కలను గుచ్చటం మొదట్లో అనుసరించారు. కాని కాలక్రమాన ఇందులో అనేకమైన మార్పులు వచ్చాయి. ఇటలీలో ఆనాడు ఎక్కువగా ఆదరింపబడినది పరివర్తిత చిత్రిక (మొజాయిక్ ఎ రివల్తురా) విధానం ఒక సన్నటి వస్త్రంపై, తడిలేని ఇసుకలో చిత్రాస్తరమును తొలుత సంధించి, దానిపై ఒక కాగితాన్నిగాని, గుడ్డనుగాని, ఆ చిత్రాస్తర మందలి రాళ్ళు స్థానభ్రంశం చెందకుండా ఉండేట్లు గట్టిగా అతికిస్తారు. అంతట ఆ వస్త్రం మొత్తం ఎత్తి గోడపైని పరచిన గచ్చులో చక్కగా అమర్చి బిగిస్తారు ఆ తరవాత ఆ కాగితాన్ని లేదా గుడ్డను తొలగిస్తారు ఒక్కొక్కప్పుడు ఇంకొక పద్ధతిని అవలంబించటం కూడా జరిగింది ఇందులో ఒక కాగితంపై చిత్రాస్తరపు రాళ్ళను బోరగిల అమర్చి, దాన్ని గోడగచ్చులోకి ఒప్పి మార్చేవారు

పునరుజ్జీవన యుగంలో చిత్రాస్తర నిర్మాణంలో కుశలురైన పనివాళ్ళు విరివిగా ఉండేవాళ్ళు. కొన్ని కుటుంబాలలో సభ్యులంతా ఆ పనిలో నేర్పరులుగా పేరొందారు పేరొందిన చిత్రలేఖకులు రచించిన చిత్రాలను నమూనాలుగా గ్రహించి అటువంటి వాటి చిత్రాస్తరములను తయారుచేయడం విస్తృతంగా వ్యాప్తి పొందింది ఇందుకు ఉదాహరణంగా రోమునగరంలోని సెయింట్ మేరియా డెల్ పొపోలో ఆలయ ప్రాంగణంలో చిగీ చేపెల్‌లోని గుంబాజులో భాగానకనిపించే చిత్రాస్తరమును గ్రహించవచ్చు. దీనికి మూలమైన చిత్రాన్ని రచించినవాడు రేఫేలు ప్రసిద్ధ చిత్రకారుడగు టిటియన్ రచించిన చిత్రాలను ఆధారాలుగా గ్రహించిన చిత్రాస్తరములు అనేకములు 1535-1545 మధ్య కాలంలో వెనిస్ నగరంలో, సెయింట్ మార్కు చర్చిలో రూపొందించబడ్డాయి. కాని ప్రసిద్ధ చిత్రకారుల రచనలను అనుకరిస్తూ చిత్రాస్తరములను నిర్మించటం ఎక్కువగా సాగ

టంవల్ల ఆ ప్రక్రియలోని మౌలికత అంత రించి, క్రమంగా అది క్షీణించటం మొద లైంది గత నాలుగు శతాబ్దాలలో అది చాలావరకు లుప్తమైందిగానే ఉన్నా, ఈ 20 వ శతాబ్దపు మధ్యకాలంలో కొందరు అలంకరణకై ఈ ప్రక్రియను పునరుద్ధ రించటం జరిగింది మెక్సికోలోని యూని వర్సిటీ గ్రంథాలయంపై 1950లో ఈ ప్రక్రి యలో సాగిన అలంకరణ ఇందుకు ప్రముఖ లక్ష్యం ఈ అలంకరణకై మూలమును తయారుచేసినవాడు 'జువాన్ ఒ' గోర్మన్

mosaic gold : *ముచ్చు బంగారం.*

స్ఫుటమైన సువర్ణకాంతి కలిగి, మన్నిక గల ఒక వర్ణద్రవ్యం దీని రాసాయనిక నామం తగరపు బైసల్ఫయిడు స్వర్ణ చూర్ణా నికి. స్వర్ణపత్రానికి ప్రత్యామ్నాయంగా, 18 వ శతాబ్ది నుంచి ఇది వాడుకలో ఉన్నది. కాని 19 వ శతాబ్ది మధ్యకాలంలో దీనికి బదులుగా కాంస్య చూర్ణం (*bronze powder*) ఎక్కువగా వాడుకలోకి వచ్చింది. మొజాయిక్ గోల్డ్ (ముచ్చు బంగారం)కే ఆంగ్లంలో, ఆరం మస్సివమ్, కేట్స్ గోల్డ్, మాక్‌గోల్డు, పోర్ఫ్రోరినో, వర్పరినో అనే పర్యాయనామాలున్నాయి.

moss green : *శైవల హరితం.*

క్రోమ్ హరితంలో ఒక రకానికి చెందింది.

mother mould : *బహిస్సంపుటం*

సంయానానికి (డొల్లచ్చు లేదా సంస్థానం) పైన అమర్చే డిప్ప లోపలి డొల్లచ్చు రబ్బరు, జెలాటిన్ లేదా వాటి మాదిరిగానే అంతగా గట్టిగా ఉండక నమనీయమైన ఒక పదార్థంతో నిర్మితమయినప్పుడు మాత్రమే ఇటు వంటి బహిస్సంపుటానికి ఆవశ్యకత ఉంటుంది. ఈ బహిస్సంపుటం దృఢపదార్థంతోనిర్మితం

mother-of-pearl : *శుక్తి గర్భం.*

motif : *ప్రలక్షణం; లాంఛనం.*

లాక్షణికంగాగాని, దృశ్యరూపంగాగాని, ఒక కళాఖండంలోనే పదే పదే పునరావృత్త మయ్యే ఒక అంశం. రూపరచనలో ఇటు వంటిది జ్యామితీయ రూపంగానో, సహజ రీతినో, శైలీకృతరీతిలోనో పునరావృత్త మవుతుంది.

motion : *చేతన.*

moulage : *సిద్ధ నిషిక్తకం*

సహజ లభ్యం లేదా సిద్ధంగా లభించేది అయిన దానినుంచి ఒక నిషిక్తము (పోత విగ్రహం)ను, లేదా అంకనము (*impression*)ను రూపొందించటానికి అవలంబించే ప్రక్రియ. ఇందుకు వరాసీ సుద్దమట్టిని తర చుగా వాడతారు. ఒక విధపు తయారీ సుద్ద మట్టి కూడ, బజారులో దీనికోసం లభిస్తుంది కాని ఇటువంటి తయారీ సుద్దమట్టిని విలువ గల కళాఖండాలకును సజీవమానవుల అంకనములను గ్రహించవలసి నప్పుడును మాత్రమే వాడతారు

mould or mold (1): *సంయానం; డొల్లచ్చు; కరువు.*

1 తనలో ఉంచబడిన ద్రవరూపకం, లేదా పిష్టరూపకం అయిన పదార్థానికి

వ్యత్యస్త రీతిలో తన రూపాన్ని కల్పించే సుషిర ద్రోణి విశేషం, అట్లా ఉంచబడినదానినే గట్టిపడినప్పుడు, పోత వస్తువు, లేదా నిషిక్తం అని అంటారు

(చూ : *casting, lost wax process*)

mould or mold (2) . *బూజు*

చిత్రపు ఉపరితలంపై కాలపశాన కన వడే సజీవమాలిన్యం మొదట ఇది తెలుపు రంగుతో మసక మసకగా బయలుదేరి- దాని జాతిని అనుసరించి - నలుపు, బూడిదరంగు, పసిమి, ఆకుపసిమి రంగుల లో ఏదో ఒకటిగా పరిణమిస్తుంది

తైల చిత్రాల పైని బూజును తొలగించటానికి సమర్థమైన పరిరక్షణ పద్ధతులున్నాయి ధూమవ్యాపనం (*fumigation*), వివర్ణీకరణం (*bleaching*) మొదలైనవి ఆ పద్ధతుల లోనివి. కళాఖండాలను, చెమ్మ యెక్కువగా ఉండే చీకటి గదుల లో నిలవ ఉంచటం వల్ల బూజు పట్టటానికి అవకాశం ఎక్కువవుతుంది. చిత్రంపై కనిపించే ప్రతి తెల్ల మచ్చను బూజని భ్రమపడకూడదు- సూక్ష్మదర్శినితో పరిశీలించినప్పుడు మాత్రమే అది బూజయిందీ కానిదీ తెలుస్తుంది చిత్రానికి పూసిన వార్నీషు పారదర్శకతను కోల్పోయినప్పుడు ఏదైనా అన్యపదార్థం ధూళి రూపంగా అక్కడ చేరితేకూడా ఇటువంటి తెల్లమచ్చ చిత్రంలో ఏర్పడవచ్చు.

moulding (architecure). *భిత్తి శీర్షకం*

moulding : *పరిష్కరణం.*

గోడలకు, గృహోపకరణ సామగ్రికి, ఇతర నిర్మాణ విశేషాలకు ఎక్కువ రమ్యతను కల్పించటానికిన్నీ, చిత్రపటాలకు చట్రాలను ఏర్పరచేందుకునూ వాడబడే కర్రబద్ద.

mount : *సమారోపం*

బొమ్మ మొదలైన వాటిని బిగించే అట్ట ఫలకం

mountain green : *గిరి హరితం.*

మధ్యయుగంలోను, పునరుజ్జీవన కాలంలోను మైలతుత్తానికి వాడుకలో ఉండిన పేరు.

mounting · *సమారోపణం*

mouth blower : *ముఖధమని*

(చూ · *sprayer*)


movable type : *చాలనీయాక్షరిక; చలదక్షరిక*

moyen-age : *మధ్యయుగపు; మధ్యయుగ స్మారక.*

మధ్యయుగాలను స్మృతికి తెచ్చునది, లేదా మధ్య యుగాలకు సంబంధించింది.

muller . *పొత్రం*

రంగులను, చేత్తో పొడిపొడిగా చేయటానికి వాడే ఒక పనిముట్టు దాని అడుగు భాగం చదునుగా ఉంటుంది. ఒక చదునురాతి పై, లేదా మేజాబల్ల పైభాగంలో, రంగునుంచి పైన ఈ పాత్రాన్ని అటూ ఇటూ రుద్దితే పొడి తయారవుతుంది. క్రీ. పూ 18వ శతాబ్దంలోనే ఈజిప్టులో ఇటువంటి పనిముట్టు రంగులకై వాడబడినట్లు నిదర్శనాలున్నాయి.




పాత్రం

అప్పుడు క్రింది చదును రాయియు, పాత్రమును, ఈజిప్టు దేశపు పలుగురాతితోనో లేదా అటువంటిదే అయిన ఇంకొక కఠిన శిలతోనో తయారు చేసేవారు. ఆనాటి పాత్రం శంఖాకారంగా ఉండి, తెలుగుదేశపు సన్నికల్లు పాత్రాన్ని పోలిఉండేది దాన్ని రెండు చేతులతో పట్టుకొని రంగులను నూరేవారు. క్రీ శ 19వ శతాబ్దం నుంచీ ఈ పాత్రాన్ని గట్టి గాజుతో తయారు చేయడం పరిపాటి అయింది కింది చదును ఫలకానికి మాత్రం గాజుఫలకనో, చలువరాతి ఫలకనో వాడుతున్నారు

multi–layered : పలుపొరల

multiliner tool : బహురేఖిక.

చాలా రేఖలను ఒకే సమయాన గీయటానికి పనికివచ్చే పరికరం దీనికి ఒక కొయ్యపిడి చివరన బద్దదేలి, వెడల్పుగా ఉండి, చాలా చీలికలు కలిగిన ఇనుప భాగమూ ఉంటాయి.



బహురేఖిక

దీన్ని ఒక్కసారి పాండు ఫలకం (*Scratch board*) పై గీసినప్పుడు ఎన్నో రేఖలు ఒక్కసారిగా ఏర్పడతాయి. సూచీ చిత్రణలోనూ, శిలాఫలకంపై ఖటికా ప్రయోగంలోనూ సైతం ఈ పరికరాన్ని వాడవచ్చు. పండ్లపోగర (*multiple graver*) కు ఇది ఒక చిన్నరూపం.

(చూ: *Scratch board*)

multiple graver : పండ్లపోగర.

సమానాంతరాలతో ఉండే రెండు, లేదా అంతకన్న ఎక్కువ కొనలుగా చీలిన బద్దంచు పోగర ఒక్కఎత్తున పలుసమానాంతరరేఖలను దీనితో గీయడం సాధ్యమవుతుంది. రేఖాశిల్పంలోను, కొయ్యపై రేఖాశిల్పంలోను, ఇది బహురేఖికకు బదులుగా వాడబడుతుంది.

multiple tint tool : పండ్ల పోగరకు గ్రేటు బ్రిటనులో వాడుకలో ఉన్న వేరొక పేరు.

multi-purpose ground: బహుళార్థ భూమిక.

పెక్కు మాధ్యమాలు-తైలం, పాలిమర్, నీటిరంగు మొదలైనవి-వాడటానికి అనువుగా సిద్ధపరచబడిన శాటిక లేదా ఫలకం. ఈ మాధ్యమాలలో ప్రతి ఒకదానికి, అది చక్కగా పనిచేయటానికి, ఒక్కొక్క ప్రత్యేక విధపు భూమిక ఆవశ్యకం కావటంవల్ల ఏ బహుళార్థ భూమికకూడా ఇన్ని మాధ్యమాలలో ఏ ఒకదానికి సంపూర్ణంగా సంతృప్తి నీయలేదనటం సువేద్యం. అయితే సాంప్రదాయికంగా వచ్చే తెల్లలప్పపు పూత గల భూమిక మాత్రం కళాకారులువాడే అన్ని విధాల మాధ్యమాలకు చాలా వరకు పనికి వస్తుంది.

mummy . మమ్మీరంగు.

ప్రాచీన ఈజిప్టున శవాలను చాలాకాలం కుళ్ళిపోకుండా భద్రపరచటానికి రాసాయనికములతోపాటుగా వాడిన ఒక విధపు తారు రంగు ఈనాటి సాధారణపు తారురంగుకన్నా ఇది శ్రేష్ఠతరమని సంభావితం అందువల్ల 19 వ శతాబ్దిలో కూడా శవాలనుంచి తీసింది అనే అసహ్యం కూడా లేకుండా, కొందరు దీన్ని విస్తారంగా వాడారు

Mummy portraits . మమ్మీ మూర్తి చిత్రాలు.

రోమనుల పరిపాలన కాలంలో క్రీ శ. 2వ, 3వ శతాబ్దాలలో కొన్ని మమ్మీల (ప్రముఖుల శవముల) పేటికలపై రచితములై నేడు కూడా కనవడే మూర్తి చిత్రాలు. ఇందులో అత్యధిక సంఖ్యాకాలు ఫయూమ్ నగర ప్రాంతంలో ఉన్నాయి ఈజిప్టునందే ఉన్నా వీటిలో ఈజిప్టు జాతీయతా స్ఫూర్తి కనవడదు ఈ చిత్రాలు కొన్ని కలమున రచయితములు, కాని మైనంతో దాహచిత్రణ [illegible] రచితములైనవే ఎక్కువగా కనబడతాయి.

Munich lake : మ్యూనిచ్ రంజకం

జతుసవర్ణానికి పర్యాయనామం.

munjeet : మంజీతం

మంజిష్ఠకు అపభ్రంశ రూపం

Munsell system : మన్సెల్ పద్ధతి.

ఆల్బర్ట్ హెన్రీ మన్సెల్ అనే పండితుడు, 1915 లో రూపొందించిన వర్ణ వివరణ పద్ధతి వర్ణాలలో లక్షణాలుగా ఛాయ, విలువ, స్ఫుటత అనే మూడింటిని అతడు గుర్తించి ఈ మూడు లక్షణాలలో ఒక్కొక్క దానిని ఏ తీరుగా ఒక్కొక రంగు కలిగి ఉంటుందో ఆ తీరును నిర్ణయించి. ఆ ప్రకారం రంగులను ఆయన వింగడించగలిగాడు. ఇది చాల వరకు పండితలోకం చేత ఆమోదితమైంది. అయినా గడిచిన కొద్ది సంవత్సరాల క్రిందట కొన్ని వర్ణాల మధ్య అంతరాన్ని అతడు సరిగా సూచించక పొరపాట్లు చేసినట్లు బయటపడి అతడి పద్ధతిని చక్కజేస్తూ కొన్ని అభివృద్ధికరపు మార్పులు కలిగాయి ఈ చక్కజేయబడిన పద్ధతి ది మన్సెల్ బుక్ ఆఫ్ కలర్ (1929), ఎ ప్రాక్టికల్ డెస్క్రిప్షన్ ఆఫ్ ది మన్సెల్ సిస్టమ్ (1937) అనే గ్రంథాలలో క్లెలాండ్ అనే రచయిత వివరించాడు.

mural : అశ్లిన్నము; కుడ్యచిత్రము.

గోడపైనో, లోకప్పుననో నేరుగా గాని, చిత్రిత శాటికను ఆ గోడకో లోకప్పుకో అతికించడంవల్లగాని రూపొందించబడిన చిత్రం (చూ: సంధాన ప్రక్రియ) లేదా ఒక ఫలకాన్ని ముందే గోడలో బిగించి, ఆ ఫలకంపై చిత్రణను సాగించడం కూడా ఈ ప్రక్రియలో ఉంది. సారణిక చిత్రణతో దీనికి కొన్ని సాంకేతిక విషయములలో సామ్యం ఉన్నా, దీనికి వేరుగా కొన్ని లక్షణాలు కూడా అత్యావశ్యకం కావడంవల్ల ఈ కుడ్య చిత్రణకు చిత్రలేఖనంలో ఒక ప్రత్యేక స్థానం లభించింది కుడ్యచిత్రమంటే, అది యెక్కడ నుంచో తెచ్చిపెట్టుకొన్న అతుకులబొంత అలంకరణగా ఉండక, ఆ గోడ నెలకొన్న

వాస్తు నిర్మాణ వ్యవస్థతో అవి చక్కగా సరిపడి రాణించాలి. అప్పుడే ఆ ప్రక్రియ విజయమార్జించినట్లు భావించవచ్చు. సారణిక చిత్రణలను చూపరి, తన కనుచూపు మట్టానికి దగ్గర నుండి, చూడటానికి సాధారణంగా వీలుంటుంది కుడ్య చిత్రం అటువంటిదికాదు ఇందులో అంతయు గాని, అత్యధిక భాగంగాని కనుచూపు మట్టానికి ఎగువనే అమరి ఉండటమేగాక, దాని విస్తృతి కూడా అత్యధికం అందువల్ల దృష్టి ప్రక్రమ గతికి సంబంధించిన సమస్యలను పెక్కింటిని ఇటువంటి చిత్రణలో ఎదుర్కోవలసి ఉంటుంది కుడ్యచిత్రపు ఉపరితలం కర్కశమై, కాంతవతారహితమై ఉండడం మంచిది అప్పుడు దాన్ని ఏవైపునుంచి చూచినా కండ్లు మిరుమిట్లు గొలిపే ఇబ్బంది ఉండదు కుడ్య చిత్రం, అది నెలకొన్న భవనం మనినంత కాలం, మనవలసి ఉండేది కాబట్టి అందులకై తగిన మన్నికగల వర్ణాలను వాడాలి గృహాంతర్గతాలైన కుడ్యాలకు చేసే చిత్రణ, బయటనుండే గోడలకు చేసే చిత్రణ కన్న ప్రక్రియలో వేరు రీతిగ మొదటినుంచీ ఉన్నది సాంప్రదాయికంగా అటువంటి చిత్రణను సద్యస్క చిత్రణ అని వ్యవహరించడం ఉంది కాని అది కుడ్యచిత్రణలో ఒకఅంతర్భాగంగా పరిగణనీయం ప్రస్తుతం అటువంటి సద్యస్క చిత్రణకు అంతగా ఆదరణలేదు ఆధునిక కాలంలో అటువంటి సద్యస్క చిత్రణకు బదులుగా గృహాభ్యంతర కుడ్యాలకు, చాలా వరకు, తైలవర్ణాలను, వాడతారు, అప్పుడప్పుడు జిగురు రంగులను, దధిచూర్ణ వర్ణాలను, పాలిమర్ రంగులను, ఆరిన తలంపైవేసే రంగులనుకూడా వాడడం ఉంది

ఇంటిలోపలి గోడలపైఉన్న చిత్రాలలో కన్న బయటి గోడలపై ఉన్న చిత్రాలు వాన, ఎండా, గాలి మొదలైన వాటికి ఎక్కువగా తట్టుకోవలసి ఉంటుంది. అందువల్ల ఆ కుడ్య చిత్రాలకై ఎక్కువ మన్నికగల పదార్థాలను- రాతిబిళ్ళలను, గాజు బిళ్ళలను, పింగాణి బిళ్ళలను, మెరుగుగల పెంకులను, రంగు సిమెంటును, ఇనుముపై పొందుపరచిన యనామెల్ మందవర్ణములు పూయబడిన ఉల్బణ శిల్పాలను - వాడతారు. వీటిలో ఏదైనా రంగు మాసినప్పుడు దానిని మాత్రం తీసి ఇంకొక కొత్తదాన్ని దాని స్థానంలో అమర్చటానికి సౌకర్యం ఉండడం ఇందులో గమనించదగిన విషయం. లలిత కళల దృష్టిలో "శాశ్వతంగా మనగలుగుతూ'' బయటి గోడలకు వేయదగిన రంగు పదార్థం ఏదీ ఈ నాటికీ లభించలేదు ఇప్పటికి తెలియవచ్చిన రంగులలో ఏదీ నిరంతరాయంగా సాగే అతినీలలోహిత కిరణాల దాడికీ, గాలిలో కొట్టుకొనివచ్చే ధూళికణాల దెబ్బకూ, రాసాయనిక కల్మషకారుల చర్యకూ వాన-మంచువానల ఘాతలకూ, ఉష్ణోగ్రతల లోను. గాలి చెమ్మలోను వచ్చే మార్పులకూ తట్టుకొని నిలువబడిగలిగేది కనిపించదు

కొన్ని ప్రదేశాలలో - ముఖ్యంగా దక్షిణ యూరపులోని బెట్ట ప్రాంతాలలో-ఇంటి వెలువల గోడలకు సైతం భిత్తి చిత్రణ ప్రక్రియ ఉపయోగించిన, సందర్భాలున్నాయి; పంచ గోడలు, నడవల గోడలు ఈ విధపు భిత్తి చిత్రణలకు అక్కడ లోనైనాయి అక్కడి శీతోష్ణ పరిస్థితులవల్ల అని నిలదొక్కుకొని - చాలకాలంగా నిలిచి ఉన్న మాట నిజమే అయినా ఉష్ణత తక్కువై, వానలు బాగా

కురిసే తావులలో బయటి గోడలకు సంబంధించినంతవరకు భిత్తిచిత్రణ ప్రక్రియ అన్ని చోట్లా విఫలమైంది. ఏదో కొంత వరకు మరుగు గలిగిన గోడలను చిత్రించటానికి సిలికాన్ ఈస్టరు రంగులు ఎక్కువగా పనికి వచ్చే అవకాశం ఉంది

mural painting : కుడ్యచిత్రణ; అక్లిన్న చిత్రణ

murex purple : శుక్తి ధూమ్రం.

తైరీయ ధూమ్రానికి పర్యాయనామం.


muslin : సూక్ష్మవస్త్రం, దువ్వలువ

mutual solvent : బహుద్రావకం.

అనేక ద్రవపదార్థాలలో, ప్రతిదానిలోనూ కరిగిపోగల ఒక బాష్పశీల ద్రావకం

Mycenean : మైసీనియక

క్రీ పూ. 1600 - 1100 మధ్యకాలంలో, మైసినీ నగరంలోనూ, దాని సమీపస్థమైన ఇతర నగరాలలోనూ వర్ధిల్లిన కళారీతికి వాడబడే విశేషణం (ఈ మైసినీ పట్టణమూ తక్కినవీ గ్రీసుదేశపు ముఖ్య భూభాగంలో, అతిప్రాచీన కాలంలో ఉండేవి. గ్రీకులు గ్రీసున అడుగుపెట్టటానికి పూర్వమే అక్కడి నాగరికత ఉచ్చస్థాయిని అందుకొని



మైసీనియన్ కళ . హెల్లెనిక్ ఉత్తర యుగమునందలి ఒక గిన్నెపైన కననగు అష్టపాది (పలాంఛనము (క్రీ పూ 1400-1100)

అంతరించింది) మైసినీ వాసుల సమాధులు పృథుల పరిమాణానికి, ఈజిప్టు దేశపు సమాధుల వలెనే, పేరొందినవి. శవాలను వారు చివుకకుండ భద్రపరచటానికి జాగ్రత్తపడి, శవములపై బంగారు ఉపముఖాలను సంధించేవారు. ఆ సమాధులలో - మృతుడు బ్రతికి ఉన్న కాలంలో వాడిన - ఉపకరణములను, భోగవస్తువులను కూడ భద్రపరచేవారు ఆ సమాధులలో ఇప్పుడు ఉపలబ్ధమయ్యే నగలు, నగిషీపనిగల గిన్నెలు, ఆయుధాలు, బంగారు పనిగల కత్తులు మొదలైన వాటివల్ల మినోవన్ కళయు, ఈజిప్టు కళయు తమ ప్రభావాన్ని మైసీనియాకు విస్తరింపజేసినట్లు అర్థమవుతున్నది. అమూల్యరత్న శిల్పాలు దంత శిల్పాలు కూడా అక్కడ లభించాయి

myrtle green : మూర్తహరితం

క్రోమ్‌హరితంలో కనపడే పలువన్నెల రకాలలో ఒకటి.

N

N A. : నేషనల్ అకడమిషియన్‌కు పొడి అక్షరాల సంకేతం

నేషనల్ అకాడమీ ఆఫ్ డిజైన్ (జాతీయ సూత్రపాత పరిషత్తు) లోని సభ్యుడికి తన పేరు చివర ఈ రెండు పొడి అక్షరాల సంకేతాన్ని అనుసంధించుకొనే అర్హత ఉంటుంది

Nabis : ప్రవక్తృ వర్గం.

1892 లో వ్యవస్థితమైన, ఒక పరాసీయ కళాకార బృందం పాల్ సెరూసియెర్ (1863–1927)అనే ఆతడు వర్ణాన్ని, లయాన్విత రీతిని విభావనాత్మకంగా ఉపయోగిస్తూ గగూయెన్ ప్రవర్తిల్లజేసిన మార్గాన్ని పారిస్‌లోని అకాడమీ జూలియెన్‌లోని కొందరు సభ్యులు అవలంబించేట్లు చేసి అటువంటి వారిని ఈ బృందంగా వ్యవస్థీకరించాడు.

nacarat carmine . నారంగ ఐతునము

ఉత్తమ స్థాయికి చెందిన ఒక రకపు ఐతుస వర్ణానికి, పూర్వం వాడుకలో ఉన్న పేరు

Naples yellow : నేపిల్స్ పసిమి.

సీసపు ఆక్సైడులను, యాంటిమనీ ఆక్సైడులను పుటంపెట్టడంవల్ల లభించే పాండురపు పసిమిరంగు నూనెతో చక్కగ మేళవించగల స్వభావం దీనికి ఉండటంవల్ల, ఈ రంగు కళాకారులకు ఎక్కువ అభిమాన పాత్రం కాగలిగింది. బేబిలోనియన్ నాగరికతకాలంలోనే ఈరంగు, పెంకుల పైపూతకు, పరుపుడు బిళ్ళల పై పూతకు వాడబడినట్లు తెలుస్తున్నది క్రీ శ. 14 వ శతాబ్దం నాటికే, యూరపులో దీనికి ప్రాచుర్యం ఉన్నది ఇటాలియన్ చిత్రకారులలో ప్రముఖులైన సెన్నినో సిన్నినీ వంటి కొందరు, ఈ పసిమిరంగు, వెసూవియస్ పర్వతంలో సహజసిద్ధంగా లభిస్తుందని విశ్వసించారు. ఈ రంగును పొడిరూపంలో ఏదో కొద్ది ప్రమాణంలో, కొందరు తయారు చేస్తున్నారు కళాకారులు తమ చిత్రాలకై వాడటానికి మాత్రమే ఇది పనికి వస్తుంది. వేరేవిధంగా దీనివల్ల ఉపయోగం ఏదీ లేదు.

narrative : వర్ణనాత్మక

ఒక కథనో లేదా ఒక భావననో వివరించేది; వివరించే పద్ధతి

natch : నాచి

పింగాణిపోతలో, దిగువ డొల్లచ్చుతో, పై డొల్లచ్చు సరిగా కుదురుకొని అతకటానికి గాను ఒక అచ్చుకు ఉండే బుడిపె ఇది రెండో అచ్చులో ఉన్న రంధ్రంలో చక్కగా ఇమిడినప్పుడు రెండచ్చులూ సరిగా అతుక్కొన్నట్లు స్పష్టం

Natinal Academy of Design : జాతీయ సూత్రపాత పరిషత్తు.

యునైటెడ్ స్టేట్సులోని ప్రధాన కళాపరిషత్తు ఇది 1862 లో న్యూయార్కు నగరంలో వ్యవస్థితం దాని ప్రప్రథమాధ్యక్షుడు సామ్యూల్ ఫిన్‌లేబ్రీసే మోర్స్(1791–

1872) ఆధునిక కళోద్యమాలు 20 వ శతాబ్దిలో ప్రభవించేకాలందాకా ఈ పరిషత్తు, అమెరికన్ కళపై అత్యధిక ప్రభావం నెరపింది. ఆ తరవాత సైతం, సనాతన లేదా సాంప్రదాయిక కళామార్గాలను అనుసరించే చిత్రకారులకు, శిల్పులకు, వాస్తువిదులకు మార్గదర్శక కేంద్రంగా ఇది ఉపకరిస్తున్నది. ఈ పరిషత్తులోని సభ్యులు యన్. ఎ. అనే రోమన్‌లిపి సంకేతాక్షరాలను తమ పేరుకు చివర అనుసంధించుకోవటానికి అర్హులు.

Nativity : *అవతరణ.*

క్రీస్తుదేవుని జననాన్ని తెలియజేసే చిత్రాలకు ఇది సాధారణ నామం. ఇందులో సర్వసాధారణంగా మేరీమాత, బాలక్రీస్తు, ఒక ఎద్దు, ఒక గాడిద, ఒకరో ఇద్దరో గొల్లకాపర్లు ఉంటారు. కొన్నిటిలో వీటన్నింటిని ఆవరించి ఒక దేవప్రపంచనం ఉంటుంది. తరచు ఇటువంటి చిత్రాలలో 'మాగీ' అనివ్యవహృతులయ్యే ఋషిత్రయం సైతం చోటుచేసుకుంటారు. ఇటువంటి అవతరణ చిత్రాలలో తూర్పు పడమర యూరపుల మధ్య కొన్ని విభేదాలు కనబడతాయి.

natural : *ప్రాకృతిక, సహజ.*

natural dyestuffs *సహజ రంగద్రవ్యాలు*

జంతువులనుంచి, వృక్షాలనుంచి తయారు చేసిన రంగు పదార్థాలు, ఆధునిక రాసాయనిక ప్రక్రియలవల్ల బొగ్గుతారు నుండి ఉత్పన్నములగు రంగుపదార్థాలకన్న ఇవి వేరైనవి. (చూ. *synthetic organic pigments*). చిత్రలేఖనం కోసం రంగులను, గుడ్డల అద్దకం కోసం రంగులను తయారుచేయటానికి సహజ సిద్ధ వర్ణాలను వాడటం, అతి ప్రాచీన కాలం నుంచీ–ఆదిమ మానవుడు మొదలుగా – వ్యాప్తిలో ఉన్నది. ఇట్లా ప్రాచీన కాలంలో తయారైన ఇటువంటి రంగద్రవ్యాలే గాక, గ్రీసుకు, రోముకు, ప్రాచ్యదేశాలకు చెందిన పూర్వకాలపు కళాకారులు కూడ తమ ప్రజ్ఞలనుపయోగించి, వేరు వేరు తీరుల సహజ రంగ ద్రవ్యాలను వెలువరించారు. అయితే సర్జనాత్మకమైన కళారచనకు సంబంధించినంతవరకు, సహజ రంగద్రవ్యాల వాడుక ఈనాడు దాదాపుగా నామమాత్రావశిష్టమని చెప్పవచ్చు. అక్కడక్కడ కొందరు మాత్రం కొన్ని ప్రత్యేక లక్ష్యాల కోసమో, లేదా పొదుపు దృష్టితోనో ఈనాడు కూడా ఈ రంగులను వాడడం ఉంది. ఈ సహజరంగద్రవ్యాలు మన్నికలేనివి, కాంతిహీనాలున్నూ కావటం నిజమే అయినా చౌకబారు పనులకు – కాగితపు పెట్టెలపై అట్టల చిత్రణకు, ప్రకటనలపై బొమ్మలు వేయటం మొదలైన వాటికి బాగుగా సరికుదురగలవు.

సహజ రంగద్రవ్యాల నుంచి తయారయినవే రంజక వర్ణ ద్రవ్యాలు. ఆ రంజక వర్ణ ద్రవ్యాలు కూడా, 19 వ శతాబ్దంలో సంయోజిత వర్ణ ద్రవ్యాలు రూపొందటంతో, రంగంనుంచి చాల వరకు నిష్క్రమించాయి. ఆ తరవాత ఈ సంయోజిత వర్ణద్రవ్యాలను అధిగమించేవి కూడా వెలుగులోకి వచ్చాయి. సాంప్రదాయికంగా విపులవ్యాప్తిని ఆర్జించిన

కొన్ని సహజరంగ ద్రవ్యాల పట్టికను ఈ దిగువ పొందుపరచడం జరిగింది

అలక్నిత	(Alkanet)
అన్నాతం	(Annato)
శిలావల్కాజ	(Archil)
శలాకదారువు	(barwood)
బ్రజిల్ దారువు	(Brazilwood)
బక్తార నీలిక	(Buckthorn berries)
చిరువేరు	(Chay)
టిటిభ	(Cochineal)
కచ్చి	cutch)
ఫణిరుధిరం	(dragon's blood)
ప్లవని	(flavine)
తింతూర	(fustic)
కిమ్మిరి	(Kermes)
భారతీ మంజిష్ఠ	(Indian madder)
నీలిచెట్టు	(Indigo)
లిత్మసం	(Litmus)
కరినదారువు	(logwood)
లౌకవము	(lokao)
మంజిష్ఠ	(madder)
మరిండ	(morinda)
కృష్ణవట	(quercetron)
సూర్యకుసుమం	(safflower)
కాషాయిక	(saffron)
పసుపుకొమ్ము	(turmeric)
పృధునీలిక	(turnsole)
తైరీయ ధూమ్రం	(tyrian purple)
పీతలక	(Ventilago)
పీతవత్ర	(weld)
సునీలం	(woad)

Naturalism: ***సహజవాదం*** (చూ, *realism*)

naviform : *నౌరూప*

పడవ ఆకారంలో ఉండేది.

navy blue : *నావిక నీలిమ*

Nazarnes : *నాజరీనులు*


కళాకారులు, కళాసాహిత్య రచయితలు చేరిఉండే 'లూకాస్ బ్రూవర్'అనే ఒక వర్గానికి ప్రతిస్పర్ధులు హేళనాత్మకంగా పెట్టిన ఒక పేరు. పై వర్గమును 1809 లో వియెన్నా నగరంలో జోహాన్ ఫ్రెడరిక్ ఓవర్‌బెక్ (1789-1869) అనే అతడు స్థాపించాడు. జర్మన్ కళను ఉన్నతస్థాయికి తీసుకొని పోవటం దాని లక్ష్యం మధ్యయుగాలనాటి మతాసక్తిని పునరుద్ధరించి కళాభావనను మత భావనకు ఒక పనిముట్టుగా చేయాలని ఆవర్గ మాసించింది ధ్యేయవస్తువును వీర రసాత్మకంగానో కనీసం కాల్పనిక రీతిలోనో చిత్రించటం తప్పని సరిఅని వారి అభిప్రాయం. అప్పుడే అది ద్రష్టకు స్ఫూర్తిని కల్పించగలదని వాళ్ళు భావించారు ఆవర్గపు సభ్యులలో ప్రముఖులు పీటర్‌ఫాన్ కార్నెలియస్ (1783-1867); కార్ల్‌బేగాన్ (1794-1854) ఫ్రాంజ్‌షోర్ 1788-1813), జూలియస్‌ష్నార్ (1795-1872) ఈ వర్గం చాలా కొద్ది కాలమే పనిచేయగలిగినా ఇంగ్లండు ఫ్రాన్సులలోని కొందరిమీద తన ప్రభావాన్ని ప్రసరించ గలిగింది అట్లా ప్రభావితులైన వాళ్ళలో పురాతఫేలీయులు (*Pre-Raphelites*) న్నూ, ఇంగ్రెసూ ఉన్నారు డసెల్‌డార్ఫ్ పాఠశాలకు కులపతిగా ఉండిన విల్‌హెల్మ్ ఫాన్‌షాడో పై వర్గపు భావనలను తన విద్యార్థులకు బోధించి, వారు ఆ విధంగా రచనలు

చేసేట్లు చేయగలిగాడు.

neck : గొంతుక; గ్రీవం.

needle or point : సూది ; సూచి.

సూచీ ప్రక్రియలోను, సూచీ చిత్రణంలోను, పలకగాపై రేఖలను గీయటానికి ఉపయోగించే వాడిమొన గలిగిన పరికరం సూచీ ప్రక్రియలోని సూది లోహతలంపైనే గంటుపెట్టి సాగటం జరుగుతుంది సూచీచిత్రణంలో అట్లాగాక దంశన భూమికలోకి మాత్రమే సూది ప్రవేశించి రేఖలను గీస్తుంద సూచీ చిత్రణకు పనికివచ్చే సూది, చాలా రీతులలో స్వయంగా, తయారుచేసుకోవటానికి కూడా వీలయిందిగా ఉంటుంది దీనికోసం ఉపయో



దంశనపు సూది

గింపబడుతూ వాడుకలో ఉండేది, రెండువైపులా సన్నటి మొనలుండే ఉక్కుకడ్డీ దీని మధ్యభాగం మాత్రం బొందుగా పిడితేలి ఉండి, దీనిపైన గరుకుగీతలుంటాయి అందువల్ల ఆ పిడిని చేతోబిగించి జారిపడిపోకుండా పట్టుకోవటానికి సౌలభ్యం ఏర్పడుతుంది. మొత్తం కడ్డీ పొడవు దాదాపు నాలుగు అంగుళాలుంటుంది కొన్ని సూదులలో మధ్యభాగం జడలాగా పెనవేసుకున్నట్లుగా కూడా ఉంటుంది. సాధారణంగా నిత్యవ్యవహారంలో సూచీచిత్రణకో వాడే సూదిని, ఒకకర్ర పిడికో, లేదా జీలుగు బెండుకో - సన్నటి సూది కొన పైకి ఉండేట్లుగా - అమర్చి రూపొందించవచ్చు. ఇటువంటి పిడులకు కొన్నింటికి మరచుట్టు ఏర్పాటు ఉంటుంది.దానిలోకి కావలసిన రకపు సూదిని ఇమడ్చటానికీ పని ముగిసిన తరవాత దానిని సులభంగా తీసి ఇంకొకదాన్ని అమర్చటానికీ వీలుంటుంది వాడిమొన సూదిని వాడినప్పుడు, ఒక రకమైన రేఖలు ఏర్పడతాయి అట్లాగాక కొద్దిగా గుండుదేలిన మొనతోఉన్న-దానిని గ్రామోఫోను రికార్డుపై వాడే-సూదివంటిదాన్ని-వాడినప్పుడు ఇంకొకవిధమైన రేఖలు వస్తాయి ఈ రెండోరకందాన్నే చాలా సందర్భాలలో వాడతారు పనిచేసేటప్పుడు అకస్మాత్తుగా దీన్ని ఆపినా, భూమికకు ప్రమాదం ఉండదు నన్నని మొనఉండేదాన్ని వాడుతూ అకస్మాత్తుగా ఆపితే లోతైన గుంటపడే ప్రమాదముంది. పోగరతో ముందుగా గీసిన గీతలను కొద్దిగా వెడల్పు చేయటానికి లేదా కొనదేలేట్లు జేయటానికి బద్దసూది (*Echoppe*) అనే పరికరం పనికొస్తుంది. సూదిమొన మొద్దుబారిపోతే దాన్ని సానరాతిపై రుద్ది మళ్ళీ వాడి చేయవచ్చు ఎక్కువ వాడితనం ఉన్నప్పుడు ఆ మొనను గాజుపైనో, అట్టపైనో చాలాసార్లు గీసి వాడితనాన్ని తగ్గించవచ్చును. సూచీ ప్రక్రియలో రేఖలు గీయటానికి వజ్రముఖిని వాడటం కూడా ఉంది

needle-point pen . సూచ్యగ్రలేఖిని; సూదికొనకలం; (చూ *Stylograph*)

negative (adj) : వ్యస్త.

negative (noun) : వ్యస్తబింబం; వ్యస్తం.

negative mold : చూ *mould*

neoclassical art : నవ్య ప్రామాణిక కళ.

ప్రాచీన గ్రీసు, రోమన్ దేశాల కళలద్వారా ప్రభావితమైన కళా విశేషాన్ని ఈ పదంతో వ్యవహరిస్తారు.

Neo–classicism· నవ్య ప్రామాణిక వాదం.

18వ శతాబ్ది ఉత్తరార్ధంలోను, 19వ శతాబ్ది పూర్వభాగంలోను ఫ్రాన్సు దేశంలో వ్యాప్తిని పొందిన ఒక కళావాదం ఈ వాదానికి



నవ్యప్రామాణిక వాదం
మేడమీ డిసెర్‌వాన్ అనునామెయొక్క రూప చిత్రం, చిత్రకారుడు · జేక్విస్ లూయీ దేవిడ్ (1748-1825), శాటికపై తైలచిత్రణ

బలము చేకూర్చిన వాళ్ళలో ఒకడైన జేక్విస్ లూయీ డేవిడ్ (1748-1825) అనే చిత్రకారుడు గ్రీకుల రోమనుల వాటివైన ప్రామాణిక శైలీరీతులనేగాక, చిత్రాలకు వస్తువులను కూడ ఆ ప్రాచీనులు వాడినవే గ్రహించాడు ఆవాదాన్ని అనుసరించిన తక్కిన చిత్రకారులు జోసెఫ్ వీన్ (1716-1809), జె ఎ డి ఇన్‌గ్రెస్ (1780-1867) యాన్‌టన్ రేఫేల్ మెంగ్స్ (1728-1779), శిల్పంలో ఈ వాదాన్ని అనుసరించినవాడు యాన్‌టోనియో కనోవా (1757-1822)

neo-expressionist ; నవ్యవిభావనావాది.


ఏదో ఒక నిర్దిష్ట విధానానికి అనుగుణంగా ఉండే జ్యామితీయ వివిక్తతను కాదని ఉద్వేగ పూరితమైనవీ హఠాద్భావనా చోదితమైనవీ యాదృచ్ఛికమైనవీ అయిన మానసిక క్రియల వల్ల మాత్రమే నిశ్చితమయ్యే రూపాలు వ్యక్తమయ్యే వివిక్త కళారీతులకు అన్నింటికీ ప్రయుక్తమయ్యే వర్ణనాత్మక విశేషణం. వివిక్త విభావనా వాదాన్ని, నవ్యవిభావనా వాదంలోనిదిగా భావించవచ్చు కాండిన్‌స్కీ నుంచి ఈ నవ్యవిభావనా వాదం మొలకెత్తింది. దీని ప్రతికూల వాదానికి శ్రీకారం చుట్టినవాడు మాండ్రియన్

neo expressionism ; నవ్య విభావనా వాదం.

neoplastieism or De stijl : నవ్యకల్పక వాదము, నవకల్పనా వాదము.

వివిక్తత సరళత ముఖ్య సూత్రాలుగా చేసుకొని వాటినే అంటిపెట్టుకొన్న ఒక కళోద్యమం ఈ వాదావలంబకులు రూపాన్ని దీర్ఘచతురస్రానికి, వర్ణాన్ని ప్రాథమికములైన ఎరుపు, నీలిమ పసుపులకూ కుదించి తమ చిత్రాలను రచించారు ఈప్రక్రియ చేపట్టిన డచ్చికళాకారులు 'డిస్టిజిల్' అనే పేర ఒక ప్రఖ్యాత పత్రికను (మేగజీన్‌ను) 1917 నుంచి 1928 వరకు ప్రకటించారు 1920లో ఈ వాదాన్ని సమర్థిస్తూ వెలువరించిన ఒక వివరణ పత్రపు శీర్షిక 'నియోప్లాస్టిసిజమ్' దాన్నే ఈ వాదానికిన్ని పేరుగా పెట్టడం మంచిదనిపించి అందుకు దారిచూపినవాడు పీట్ మాన్‌డ్రియన్ (1872-1944) ఈ వర్గానికి చెందిన తదితర ప్రముఖ చిత్రకారులు థియోఫాన్ దోస్‌బర్గ్

1883-1931) జార్జి వాన్‌టెన్‌గెర్లూ (జ 1886) ఈ వాదాన్నే అవలంబించిన ప్రముఖ వాస్తువిదులు జె జె.పి. ఔడ్ (1890 1963), జెర్రిట్ థామస్ రీట్‌వెల్డ్ (జ 1888) ఈ కళలో కనీసపు లక్షణాలపై



నవ్యకల్పక వాదం
అండవృత్తాన వర్ణతలాలు (1914), కాటికపై చిత్రణ, చిత్రకారుడు పీట్ మాండ్రియన్

ఆవాదావలంబకులు చూపించిన శ్రద్ధాశక్తులు గ్రాఫిక్కులపైన, పారిశ్రామిక సూత్రపాతం పైనా, సినిమాపై వేగాక చిత్ర వాస్తు విద్యల పైన కూడా ఎంతో ప్రభావం చూపినవి

nepheline syenite · *మేఘ దూసరిక.*

ఒక శిలావిశేషం, మార్తవములలో ప్రసణంగా దీన్ని వాడతారు.

nero antico . *నీరో చంద్రశిల*

అక్కడక్కడ తెల్లమచ్చలు లేదా చారలుండే ఒక విధమైన నల్లటి చలువరాయి. ప్రాచీన గ్రీకు, రోమక శిల్పులు ఈ శిలను తమ శిల్పాలకై ఎక్కువగా ఉపయోగించారు.

nest saucers : *పుటక వర్గం.*

చిన్న పింగాణీ పళ్ళేల సమూహం; ఈ పళ్ళేలు నీటిరంగులను, సిరాలను కలుపుకోవటానికి ఒక దానిలో ఇంకొకదాన్ని కలపటానికి కళాకారులకు పనికివస్తాయి

Neue sachlichkeit or New Objectivity : *నవ్య స్వానుభవవాదం.*

విభావనా కళయొక్క ఒక ప్రత్యేక రీతి ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం ఆటో డిక్స్ (జ 1891), జార్జ్ గ్రోష్ (1893-1959) మొదలైన కొందరు ప్రముఖ కళాకారులు ఈ విధమైన కళను వ్యాప్తిలోనికి తెచ్చారు సాధారణ దృశ్య పరిశీలనా స్థాయిని అతిక్రమించి స్పష్టమూ నిర్దుష్టమూ అయిన సాంకేతికరీతిని ప్రతిరూపచిత్రణలో ప్రవేశపెట్టాలని ఈ వాదావలంబకులు పట్టుదల వహించారు తక్కిన రీతుల విభావనా కళలలో కనబడని సాంఘిక,రాజకీయవిషయవిమర్శ, వ్యంగ్యంగా దీనిలో ఉండటమేకాక కళాకారుని భావోద్వేగానికి కూడా దీనిలో అవకాశం ఉంది

neutral colour : *తటస్థ వర్ణం.*

కవోష్ణమూ, శీతలమూగాని వర్ణం అంటే అందులో ఎరుపుకుగాని నీలిమకుగాని ఆధిపత్యం ఉండదు. మధ్యస్థాయికి చెందిన దూసర వర్ణములూ, గోధుమ వర్ణాలూ సాధారణంగా తటస్థ వర్ణాలు అనిపించుకుంటాయి

(చిత్రం తర్వాత పేజీలో చూడుడు)



నవ్యస్వానుభవవాదం వీధి దృశ్యం ఒక చిత్ర సంకలనం నుండి తీసిన శిలాముద్రణ, చిత్రకారుడు జార్జ్ గ్రోస్ట్

neutral tint . తటస్థచ్ఛవి.

1 బూడిదరంగు వాక నీలలోహితపు ఛాయ ఉండే విధంగా తయారు చేసిన నీటి రంగు

2 ఇండియా సిరా, తలోసియానిన్ నీలిమ, అలిజారిన్ శోణిమలను కలిపి తయారు చేసిన ఒక సమ్మిశ్రిత వర్ణద్రవ్యం

newsprint : వార్తాపత్రం; న్యూస్ ప్రింట్; వార్తాంకం

వార్తాపత్రికలు ముద్రింపటానికి సాధారణంగా వాడే ఒక విధపు కాగితం ఇది చాలా తక్కువ ఖరీదుకు లభిస్తుంది కొయ్య గుజ్జునుంచి దీన్ని తయారు చేస్తారు ఆ పత్రం విడివిడిగా 24×36 అంగుళాల విస్తృతిలోను, బొత్తుల రూపంగా 18×24 అంగుళాల విస్తృతిలోను, చుట్టల రూపంగా 42 అంగుళాల వెడల్పుగానూ లభిస్తుంది బొగ్గు, మెత్తని సీసపు పెన్సిల్, శిలాఖటికలలో దేనితోనైనా దీనిపై చక్కగా వ్రాయవచ్చు అందువల్ల కళా విద్యాలయాలలో శిక్షణపొందే విద్యార్థులకు తోచినప్పుడల్లా గుర్తుగా పొందులేఖనాలు రచించుకోవటానికి, ప్రాథమిక ఆలేఖనాలు గీయటానికిన్నీ ఇది ఉపకరిస్తుంది కొద్దికాలంలోనే ఈ వార్తాపత్రం రంగు మాసి గోధుమరంగుగా పరిణమించుటయే గాక పెళుసెక్కుతుంది. కాబట్టి శాశ్వతంగా మనవలసిన రచనకు ఇది పనికిరాదు

Newyork school : *న్యూయార్క్ కళా కార వర్గం; న్యూయార్క్ సంప్రదాయం*

వివిక్త విభావనావాదాన్ని సృష్టించినదిగా ప్రపంచఖ్యాతిని ఆర్జించిన ఒక కళాకార బృందానికి పేరు. వారికి ముఖ్యకేంద్రం న్యూయార్క్ నగరం కావటంవల్ల దానికి ఆ పేరు వచ్చింది. ద్వితీయ ప్రపంచయుద్ధం ముగిసిన తరవాత, ఒక దశాబ్దంలోపున వీరు ఈవివిక్త విభావనా వాదాన్ని రూపొందించారు

nib : *పాళీ; ములికి.*

niche : *కుడ్యకోష్ఠం; విటంకం; గోడగూడు.*

niello : *కృష్ణగంధకం.*

ఒక నల్లని లోహయౌగికం: ఇందులో గంధకంతో పాటుగా వెండి, రాగి, సీసాల మిశ్రణం కూడా చేరి ఉంటుంది బంగారం, వెండి, రాగి మొదలైన లోహాలలో పొగర వనివల్ల రూపొందించిన ఆకృతులను అలంకరించటానికి దీన్ని వాడతారు

niello prints . *కృష్ణనీల ముద్రాంకాలు*

ఒక ప్రత్యేక పద్ధతిలో రూపొందించే ముద్రాంకాలు. ఆలంకారిక ప్రయోజనాలకై వినియుక్తమయ్యే లోహమిశ్రమాలతో సంయోజితమైన ఒక నల్లని పదార్థంచే అవృతాలైన అధిలేఖిత రేఖాంకనాలుగల ఫలకాల ముద్రణ వల్ల రూపితములయ్యే ముద్రాంకాలివి

nigged . *నిర్ఘర్షితం*

రాతిని శిల్పంగా మలచటంలో ఉలికి బదులుగా వాడిసుత్తిని (*pick*) ని ఉపయోగించి చక్కబరచినది

nimbus or halo : *దీప్తిమండలం; ప్రభావళి.*

ఒక దివ్యమూర్తియొక్క ప్రతిరూపంలో శిరస్సుచుట్టూ, ఆమూర్తి యొక్క తేజోవైభవాలను లేదా ఆ మూర్తిపట్ల ఉండే ఆదరణను సూచించటానికిగాను చిత్రించే కాంతిరాశి. క్రైస్తవ ఋషులు, పాత నిబంధనలో ప్రసక్తులైన పురాణ పురుషులు దేవదూతలు, ప్రాచీన గ్రీకులు, రోమనులూ అర్చించిన దేవతలు, బౌద్ధమతానికి చెందిన బుద్ధ, బోధిసత్వ మూర్తులు మొదలైనవారి ప్రతిరూపముల శీర్షాలచుట్టూ ఈ దీప్తి మండలాలు కనపడతాయి ఈ దీప్తి మండలాలు సాధారణంగా వృత్తరూపాలుగానే ఉంటాయి అయినా అక్కడక్కడ వట్కోణకాలు, అండాకృతికములూ కూడా కనపడుతుంటాయి. వీటినుంచి కిరణాలు వెలువడుతున్నట్లు కూడా కొన్నింటిలో కనపడుతుంది జీవించిఉన్న ఒక మానవుడి రూపాన్ని చిత్రించినప్పుడు, ఆ చిత్రపు శీర్షం చుట్టున్నూ చతురస్రపు మండలమును గౌరవ సూచకంగా లిఖించటం కూడా ఉంది క్రీశ. ఆరవ శతాబ్దికి తరవాత రూపొందించిన క్రీస్తు ప్రతిరూపాలన్నింటిలో ఇటువంటి మండలంలో ఒక సిలువ చిహ్నాన్ని కూడా చేర్చటం సాధారణంగా చూస్తాం

దీప్తి మండలానికే పరివేషం (*Aureole*) అనే పర్యాయనామం కూడా ఉంది కాని యథార్థానికి ఒక పుణ్య పురుషుని రూపచిత్రంలో మొత్తం మూర్తినంతటినీ చుట్టిఉండే కాంతి మండలాన్నే పరివేషం అనటం సముచితం

nitrate green · *నత్రిత హరితం*

క్రోమ్ హరితంలో ఒక రకానికి చెందింది, సాధారణంగా శీతలంగానో లేదా నీలివాకగానో ఉండే అర్థస్థాయిని ఇది కలిగి ఉంటుంది

nobility . *ఉదాత్తత.*

noir belge : *నల్ల బెల్జీ.*

బెల్జియన్ చంద్రశిలగా పిలువబడే చలవ రాయికి పర్యాయపదం.

noncreep or non-crawl : *క్లేదకం.*

రంగు చక్కగా, సమస్థాయిలో కాగితంపై పాకటానికి సహకరించే ద్రవ విశేషం. దీన్నే ఇంగ్లీషులో 'వెట్టింగ్ ఏజంట్ (*wetting agent*) అంటారు ఈ క్లేదకం బజారులో అమ్మకానికి దొరుకుతుంది

non-drying oil . *చెమ్మనూనె; క్లేదతైలం.*

ఒక విధమైన వనస్పతి తైలం చాలా కాలము గాలిదెబ్బకు లోనైనప్పటికి గట్టిపొర యేర్పడకుండా ఉండటం దీనిలోని విశిష్టత శోషణికలిపినప్పటికీ, ఈతైలం ఎండిపోదు ఇట్టి చెమ్మనూనెగా పనికివచ్చే వానిలో ఒకటి ఆముదం

nongreasy : *వసారహిత.*

non-objective : *విషయాతీత; విషయరహిత, వస్తురహిత*

ఒక వస్తువు, ఒక రూపం, ప్రకృతి సిద్ధమైన ఒక ద్రవ్యం - వీటిలో దేనికీ ప్రతిరూపంగా కాకుండా - ప్రాతినిధ్యరహితంగా సాగిన కళారచనకు విశేషణం *super-matism* (పారమ్యవాదమునకు) ఇంకోపేరే విషయాతీత వాదం (*nonobjectivism*) ఈ సూపర్‌మాటిజమ్ అనే పేరు మొదటి సారిగా ఉపయోగించిన వ్యక్తి అలెగ్జాండర్ రాడ్‌చెంకో.

non - representational · *ప్రతికల్పనేతర.*

nonvolatile : *అనుత్పత*

normal butanol : *సహజ ఉదకర్బని.*

ఒక బాష్పశీల కర్బనిక ద్రవపదార్థం. మాయిలక్క రంగులలో తరళకారిగానో లేదా విరళకారిగానో దీన్ని ఉపయోగిస్తారు.

note : *ఉద్దేశ పత్రం; ఉద్దేశిక.*

తెలుపు - నలుపులలోగాని, వర్ణంలోగాని, జీవితాన్ని లేదా ప్రకృతిని అనుసరించి - రూపొందించే ఒక విధమైన పాండులేఖనం. తరవాత శిల్పశాలలో, రచనను రూపొందించేటప్పుడు క్రమంగా ఆయాచోట్ల కావలసిన వివరాలను తెలుసుకోవటానికి, ఈ ఉద్దేశ పత్రం సహకరిస్తుంది. ఇటువంటి ఉద్దేశ పత్రంలో ఆ రచనకు సంబంధించిన అన్ని వివరాలు ఉండటమే కాక, ఆ రచనా కార్యక్రమంలో చేర్చవలసినదిగా హఠాత్తుగా స్ఫురించిన విషయాలు కూడా చేర్చటం జరుగుతుంది వాడవలసిన రంగులు, చూపించవలసిన రేఖాకృతులు, వెలుగు నీడల, గాలి కదలికల పరిణామాలు - మొదలైనవి కూడా ఇందులో నిర్దిష్టాలై ఉంటాయి. కాబట్టి, రచన చేస్తున్న సందర్భంలో ఆయా విషయాలు మరచిపోకుండా ఈ పత్రం చేస్తుంది

Nothingham white : నాటింగాం శ్వేతం.

19 వ శతాబ్దిలో ఒక వర్ణద్రవ్యంగా ఇంగ్లండులో వాడుకలో ఉన్న తెల్ల సీసానికి ఒకనాటి పర్యాయపదం.

nonvolatile : అబాష్పశీలం.

nouveau : నవ్యచ్ఛాత్రుడు.

కళా శిక్షణకై కొత్తగా చేరిన అకుశలుడైన విద్యార్థి *Nouveau* అనేది ఫ్రెంచి భాషా పదం

nouveau realism : నవ్యవాస్తవికతా వాదం.

జనాదృత (పాప్) కళకు పర్యాయరూపంగా 1950 ల తొలిఘట్టంలో పారిస్ లో ఫ్రెంచి వారి చేత ప్రవర్తితమైన ఒక వాదం

nude : దిగంబర; నగ్న

Nu film · (చూ. *fi'm-stencil method*)

Nurenburg violet : నూరెంబర్గ్ రాజనీలం.

మాంగనీజ్ రాజనీలానికి పర్యాయనామం

nylon brush : నైలాన్ తూలిక

(చూడు, తూలిక, అక్రిలీయ - *bruskh, acrylic*)

O

Oak tag . ఓక్ అట్ట

ఒక విధమైన గట్టి, మందపు అట్ట అరుగు తరుగులకు చక్కగా నిలిచి ఉండగలదు, తైజసములకూ తేలికపాటి సమారోపములకు దీన్ని వాడతారు అయినా అతిదీర్ఘ కాలం మనవలసిన కళాఖండాలకు ఇది పనికి రాదు

objective . విషయగత, వస్తుగత, విషయాశ్రయ.

object d' art : కళాభాజనం

వస్తువులోని సౌందర్యసంబంధగుణవిశేషాలను మించి అంతర్గతార్థ సంవర్తిని ప్రదర్శించగలిగే కళారచన. ఆబ్జెక్ట్ డి ఆర్ట్ అనేది ఫ్రెంచి భాషాపదం అమూల్యములూ, ఆలంకారికములూ అయిన కళావస్తువులను, అన్ని రకాల వాటిని ఈ పేరుతో తెలియజేయవచ్చు అయినా మ్యూజియములలో ఉండే వాటికి ఈ పదాన్ని అంతగా వాడరు. వ్యక్తులు సేకరించి, భద్రపరచి ఉంచే, పనితనపు పింగాణీ వస్తువులు, చక్కటి లోహ రచనలు, చిత్రమండనాలు, అపురూప వస్తువులవంటి చిన్నకళావస్తువులనే ఈ పేరుతో ఎక్కువగా వ్యవహరిస్తారు.

objective art : వస్తుకళ.

గుర్తించ దగిన వస్తువును దేనినైనా విషయంగా గ్రహించి రూపొందించిన కళావిశే

షం విషయాతీత కళ లేదా వివిక్తకళ ప్రాదుర్భావం చెందిన తరువాతనే ఈ "వస్తుకళ" అనేపేరు వ్యవహారంలోకి వచ్చింది. గుహాచిత్రాలు మొదలుగా నేటి విభావనావాదుల రచనలవరకున్నూ గల వివిధ సంప్రదాయాలకూ, వివిధ కాలాలకూ చెందిన ప్రాతినిధ్య కళకే ఈ "వస్తుకళ" అనే పేరు వినియోగిస్తున్నారు

object trouve :(చూ · *found object*)

oblique : **వామక; వాపల; కుటిల; తిర్యగ్గతిక**

ఎడమవైపుకు కొద్దిగా వాలిఉండే అక్షర ముద్రాశైలిని తెలిపే విశేషణం; పలవలి లేదా దక్షిణక (*Italic*) అనే దానికి ఇది వ్యతిరేకం.

obliquely **అసమకోణమున.**

oblique perspective : **వామకదృష్టి ప్రక్రమగతి; వామక దృగ్గతి; తిర్యక్ దృష్టి ప్రక్రమత.**

ఒక విధమైన రేఖాదృష్టి ప్రక్రమగతి దీర్ఘచతురస్రక ఘన వస్తువు-చిత్రతలానికి సమాంతరంగావాటిలో ఏదియూ ఉండనిరీతిలో- ఆ వస్తువు మూడు ముఖాలను ప్రదర్శించటానికి వీలయ్యేట్లు కుదిర్చినప్పుడు ఏర్పడే రేఖా దృష్టి ప్రక్రమగతి అప్పుడు అట్లా ప్రదర్శితములయ్యే మూడు ముఖభాగాలూ చిత్రతలం నుంచి, కోణీయ గతులలో క్రమంగా తిరోగమిస్తున్నట్లు కనపడతాయి (చక్రవాళ రేఖకో పోల్చిచూచినప్పుడు ఆ ఘనవస్తువు ఉండే ఉంకిని బట్టీ, ఆ వస్తువు చిత్రతలంతో తీర్చిఉండే కోణాన్ని బట్టీ ఆ గతుల కోణాలు సమానాలుగా ఉండడం లేదా వేరువేరుగా ఉండటం అనేది సంభవిస్తుంది) ఇటువంటి దృష్టి ప్రక్రమగతిలో ఆ మూడు ముఖతల భాగాల నిర్వాచక రేఖలున్నూ ప్రతిదానిలోని సమాంతర రేఖల బృందం, వరకూ ఒక్కొక్క తిరోహిత బిందువును ఏర్పరచుకోవటంవల్ల మొత్తంమీద మూడు తిరోహితబిందువులు ఏర్పడతాయి ఈ విధంగా ఇటువంటి బిందువులు మూడు ఉండటంవల్లనే దీన్ని త్రిబిందుక దృష్టి ప్రక్రమగతి అనికూడా అందురు. (చూ : *parallel perspective; angular perspective linear persqective* వాని దగ్గర చిత్రాలు)

oblique projection : **వామక ప్రక్షేపకం.**

యాంత్రికాలేఖనంలో వాడుకలో ఉండే ఒక విధమైన ప్రక్షేపకం వస్తువులోని అక్షాలలో రెండుమాత్రం చిత్రతలానికి సమాంతరంగా ఉన్నట్లు ఇందులో ప్రదర్శితాలవుతాయి ఇందువల్ల వస్తువు రూపభ్రంశం చెందకుండా ఉండేట్లు ఆలేఖనాన్ని ప్రదర్శించటానికి సౌలభ్యం ఉంటుంది అంటే దీర్ఘ చతురస్రక ఘనవస్తువే అయినా దానిముఖం నాలుగు సమకోణాల (90°)ను కలిగిఉన్నట్లుగానే ఇందులో చూపే వీలుంటుంది అయితే మూడో అక్షాన్ని ఇట్లా చూపటానికి వీలుండదు కాబట్టి దాన్ని కోరిన కోణంలో అమరి ఉండేట్లుగీసి, దానిలోని క్షయవృద్ధిని, కావలసినరీతిగా, అమర్చడం జరుగుతుంది

కాని ఈ మూడో అక్షాన్ని కోరుకున్న రీతిలో గాకుండా 45° లలో అమర్చి తక్కిన రెండు అక్షాలను గీచిన నియతి (*scale*)

లోనే గీసినప్పుడు అటువంటి దానిని ప్లుత ప్రక్షేపం (*cavalier projection*) అంటారు (చూ : *projection* అనేపదం వద్ద ఉన్న పటం).

obliterated : *వివర్ణ.*

observation : *పరిశీలన.*

obsolete : *అప్రచుర.*

obverse[1] : *పురస్తలం.*

1. రెండు తలాలు కలిగి-నాణెం, పతకం, రాజముద్ర, రెండు వైపుల చిత్రాలు కలిగిన ఫలకంవలె - ఉండే వస్తువులో ముఖ్యాంకనాన్ని కలిగి ఉండే తలం. దీనికి వెనక ఉండే తలాన్ని తిరస్తలం (*Reverse*) అని వ్యవహరిస్తారు

obverse2 : *విపర్యయ.*

భూమిభాగం కన్నా కొనభాగం ఎక్కువగా లావుదేలి ఉండే - బల్బు వంటి - దాని రూప విశేషణంగావాడే పదం

Oceanic art : *సాగరిక కళ.*

సాగరఖండంలో - అంటే న్యూగినీ, న్యూజీలాండ్‌లతో సహా ఉత్తరాన హవాయీ, సాండ్‌విచ్ ద్వీపాలకూ, తూర్పున ఈస్టర్ దీవులకూ వ్యాపించిన దక్షిణ పసిఫిక్ ద్వీప సముదాయంలో వర్తిల్లే కళావిశేషం.


ochre : *గైరికం, ధాతురాగం.*

మట్టిరంగులను - పచ్చగైరికం, ఎరుపు గైరికాలను - తయారు చేయటానికి ఉపయోగించే మృత్తికలకు సాధారణ నామం. పింగాణీ పనులలో అలివేణిమన్ను (**slip**) గాను, మెరుగు మన్ను (**glaze**) గాను, దీన్ని వాడవచ్చు. వర్ణద్రవ్య పరిభాషలో 'గైరికం' అనే దానిని పచ్చగైరికానికి పర్యాయపదంగా తరచు ఉపయోగిస్తారు

odalique : *రాజగణిక.*

ప్రాచ్య, ముస్లిం రాజ్యాలలో, ముఖ్యంగా టర్కీ-దేశంలో పాలకుడి భోగానికై, అంతఃపురంలో ఉండే క్రీతదాసి.

19 వ శతాబ్ది కళాకారులతో, చాలా మంది ఆలేఖ్య వస్తువుగా ఈ విషయాన్ని ఎక్కువగా అభిమానించారు ఈ రాజగణిక నగ్నావస్థలోనో లేదా, అర్ధనగ్నంగానో ఒరిగి పడు కొన్నట్లు చిత్రించటం జరిగేది. ఇటువంటి రాజగణికా చిత్రాలను ఎన్నింటినో ఇంగ్రెస్, మాటిస్సే రచించారు.



రాజగణిక చిత్రలేఖకుడు - జీన్‌ఆగస్టి డొమినిక్ ఇంగ్రెస్ (1780-1867)

odorant : *గంధిక.*

సువాసనాభరితమైన ఒక తైలవిశేషం. నీటి వర్ణాలను, ఇతర సమ్మిశ్రిత వర్ణాలను, రూపొందించేటప్పుడు వాటిలోని కొన్ని ద్రవ్యాలవల్ల కలిగే దుర్వాసనలు లేకుండా చేయటానికి దీన్ని వాడతారు. అటువంటి

రంగులను భారీ ఎత్తున తయారు చేసేటప్పుడు సువాసన ఏకరీతిగా ఉండేట్లు చేయటానికి కూడా దీన్ని వాడతారు పుష్పాలనుంచి తయారయ్యే మృదుమధుర వాసనగల నూనెకన్నా కూడా 'స్వచ్ఛములు సరళములు' అని సాంప్రదాయికంగా పేరొందిన సస్సాఫ్రాస్ (ఒక విధపు అమెరికన్ వృక్షపు బెరడు), దేవదారువు, నిమ్మవంటివే ఇటువంటి గంధికలుగా ఎక్కువ అర్హమైనవి

oenochoe or oinochoe : *సుగ్రీవకం*

మెడవద్ద పిడిఉండే ఒక విధమైన యవన మధుకలశం దాదాపుగా ఈ విధంగానే ఉండి, అడుగుభాగం మాత్రం అంతగా కొనదేలక కుదిమట్టంగా ఉండేవి స్థాలిక (*olpe*) పుటగ్రీవంలో ద్రాక్షసారాయాల సమ్మిశ్రణాన్ని తయారు చేయటానికి ఆయా సారాయాలను పోయటానికి పైరెండు పాత్రలూ ఉపయోగించేవారు

offscape; offskip : *ఉపక్షితిజం.*

ప్రకృతి దృశ్యంలో అతిదూరంలో కనపడే ప్రదేశం ఆవ్‌స్కేప్, ఆఫ్‌స్కిప్ అనే పదాలు ప్రస్తుతం అంతగా వాడుకలో లేవు (చూ : *lointains*)

offset *అధ్యాస్తం, అఫ్ సెట్.*

ఒక విధపు ముద్రణరీతి ఒక బ్లాక లేదా ఫలకం లేదా రాతిపైన సిరాపూసి ఎర్పరచిన అంకనాన్ని ఇంకొక ఉపరితలానికి మార్చి, ఆ ఉపరితలాన్నే ఆధారంగా గ్రహించి యథాతథమైన రుజుప్రతులను అందుకొంటి తీయటం ఈ ప్రక్రియలో జరుగుతుంది శిలాలేఖనపు పరివర్తనలో జరిగేదాన్ని ఇందుకు ఉదాహరణంగా పరిగణించవచ్చు. అందులో సిరాపూసిన రాతిపై, పెద్ద వ్యాసం గల రబ్బరు రోలరును తిప్పినపుడు అది అంకనాన్ని గ్రహించి, తరవాత కాగితంపైకి దానిని పరివర్తన చేస్తుంది. రాతిపై లేఖనాన్ని తిరస్తల రీతిలో (అంటే త్రిప్పివేయబడిన రీతిలో) వ్రాసే అసౌకర్యం ఈ పరివర్తన పద్ధతిలో ఉండదు. ఈ పద్ధతిలో శిలపై యథారీతిలో వ్రాసినది, పరివర్తనకై వాడే రోలరుమీద వ్యత్యస్తమై మళ్ళా కాగితంపై పరివర్తన చెందేటప్పుడు యథారీతిగా పరిణమిస్తుంది వాణిజ్య ప్రకటనలకు ఉపయుక్తమయ్యే శిలాలేఖనాలకై ఈ పరివర్తన ప్రక్రియను ఎక్కువగా వాడతారు ఈ ప్రక్రియకు తగిన సాధనాలను కలిగిన కళాకారుడు తాను తొలుత శిలపై లిఖించిన దానికి అచ్చంగా అన్ని విధాల సరిపడే రుజుప్రతులను పొందటం సాధ్యమవుతుంది.

ogee : *అవగ్రహాకం*

వాస్తుశిల్ప విషయకమైన ఒక పారిభాషిక పదం. దేవనాగరిలిపి తాలూకు అవగ్రహం లేదా రోమన్ లిపి సంబంధి '**S**' లాగా తీర్చిదిద్దే రూప విశేషం. దీనికే ఆంగ్లంలో సైమా (*cyma*) అనే పేరుకూడ ఉంది అయితే అవి సామాన్యంగా స్తంభ మకుటాలపై కనపడుతుంది

ogive . *కోణికం*

వాస్తుశాస్త్రంలోని ఒక పారిభాషిక పదం కమాను, ఖోడకం లేదా కిటికీ అనే వాటిలో దేనినైన పైకి కొనదేలినట్లు చేసినప్పుడు ఈ రూపం సిద్ధిస్తుంది

oil. (చూ ***boldied linseed oil, cold pressed oil, drying oil, non-drying oil***)

oil black ; **తైలమషి**

దీపమషికి పర్యాయనామం, అయినా దీనికి వాడుక అంతగా లేదు.

oil colours : ***తైలవర్ణాలు; నూనెరంగులు.***

అవిసెనూనెలోనో, లేదా వేరొక శోషక వనస్పతి తైలంలోనో, వర్ణద్రవ్యాలను కరిగించి, మెత్తని పిండిలాగ తయారుచేసి, కళాకారులు ఉపయోగించే రంగులు ఇందులో చేర్చే వర్ణద్రవ్యం, తైలంలోని శోషకశక్తిని తగ్గించే స్వభావాన్ని కలిగి ఉన్నప్పుడు, అటువంటి రంగులో అదనంగా ఒక శోషణిని చేర్చటంకూడా ఉంది అట్లా తయారయ్యే రంగులు అన్నిటిలో ఒకే తీరున నవనీత సుస్థిరతను చేకూర్చటానికోసం ఈ రంగులలో ఏదైనా ఒక స్థిరీకరణిని, కల్పనికను- అల్యూమినియం సీరేటు లాగా మైనంలాగా ఉండేదాన్నిగాని, అచ్చమైన మైనాన్ని గాని కలపటం జరుగుతుంది. ఏదైనా ఒక మాధ్యమాన్ని కూడా వాడి, ఆ రంగుల వాడకంలో కావలసిన అదుపుకోసం కూడా చిత్రకారుడు దీనిలో కృషి చేయవచ్చు ఏదిఏట్లా ఉన్నా దాదాపుగా సర్వసాధారణంగా ఇటువంటి రంగులలో కర్పూరతైలం వంటి శాతకరి (*thinner*) ని వాడటం మాత్రం జరుగుతుంది. కుంచెకుగాని, రంగుకత్తికిగాని ఈ రంగులను శాటికపై పట్టించటానికి తరచుగా వాడతారు అవిసెగింజలను వేయించకుండా గానుగలో ఆడించి తీసిన నూనెను ఈ తైలవర్ణాల తయారీలో పూర్వకాలంలో వాడేవాళ్ళు కాని ఇప్పుడటువంటి వాటిని వాడడం లేదు అయినా నేటి వర్ణద్రవ్య ప్రమాణాలను బట్టి తయారుచేసే ఆధునిక తైలాలు, పూర్వపు వాటికన్నా చాలా శ్రేష్ఠమైనవి కళాకారులు, ఇప్పటి రోజుల్లో కూడా, పొత్రాన్ని, చదునురాయిని ఉపయోగించి తమకు కావలసిన నూనె రంగులను తాము తయారుచేసుకోవచ్చునుగాని, నేటి ఆధునిక యంత్రాలవల్ల తయారయ్యేవి వాటికన్నా శ్రేష్ఠతరంగా ఉంటాయి ఈ కాలంలో బజారులలో, కళాకారులకోసం తైలవర్ణాలను సంకోచ్య నాళికలలో విక్రయిస్తున్నారు

అయిదు శతాబ్దాలనుంచి కూడా సారణీ చిత్రణ ప్రక్రియకో తైలవర్ణ చిత్రణమే ప్రామాణికంగా ప్రముఖంగా పరిగణన పొందింది. తైలవర్ణాలు ఈ విధంగా ఎక్కువ మన్ననను సముపార్జించటానికి ఆ సాంకేతిక రీతిలో ఉండే వైవిధ్యం, రంగు ఆరిపోయిన తరవాత కూడా ఎటువంటి రంగుమార్పు లేకపోవటం, వివిధ వర్ణాలను వివిధస్థాయీభేదాలలో చిత్రించటానికి ఇందులోగల సౌలభ్యం, ఒకే చిత్రంలో కాంత్యభేద్యతతో పాటుగా పారదర్శకితను, రేఖాగతములతో పాటుగా స్థాయీగత ప్రదేశాలను ప్రదర్శించటంలో ఇందులో ఉండే స్వేచ్ఛ, విస్తృతపు ఎత్తున చిత్రణ సాగటానికి అనువుగా శాటిక బరువు లేకుండా ఉండటం. కావలసిన ద్రవ్యాలు అన్ని చోట్లా లభించేవి కావటం-ముఖ్య కారణాలు నీటి వర్ణాలనువేసి ఆరనిస్తే అవి రంగు మార్పును పొందుతాయనేది ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం తైలవర్ణ చిత్రణలో కూడా నెరియవిచ్చటం, వివర్ణత ఏర్పడటం,

సల్లబడటం అనే దోషాలు ఉంటాయనటం నిజమే అయినా కాలంసిన ద్రవ్య విశేషాలను జాగ్రత్తగా సేకరించుకొని రంగుల కుశల తతో వాడే పక్షంలో ఈ దోషాలు లేకుండా చేయవచ్చు (చూ. *Oil painting, development of; process oil colours*)

oil green : తైలహరితం

క్రోమ్ హరితానికిన్ని, బెమెన్ నీలిమిలో ఆకుపచ్చని రకాలకున్నూ ఉపయోగించే ఒక అప్రామాణిక పదం.

oiling out : వితైలీకరణ.

వార్నిషును పైన వాడటంవల్ల చిత్రోపరి తలంలో వచ్చే మిలమిలలాడే తీరుకు బదులుగా అవిసెనూనెనే వాడి పైన బాగా రుద్దటం వల్ల చిత్రంలో రమణీయమైన మంద శోభను ప్రదర్శింపచేయటానికై జరిగే కృషి పైన ఇట్లా వాడిన నూనెను తుడిచివేసిన తరువాత, అదనంగా ఉన్నదని అనిపించే దాన్ని కూడా తొలగించి, మెత్తని పీల్చుగుడ్డ (ఉత్పాయి) తో ఉపరితలానికి మిసిమి (*polish*) తెస్తారు కాని ఈ కాలంవాళ్ళు వార్నిషు పట్టించటానికి బదులుగా ఈ వితైలీ కరణను అవలంబించటం సమంజసం కాదం టున్నారు ఇట్లా వితైలీకరణకు లోనైన చిత్రాలలో కాలక్రమేణ పసుపువాక గోదుమ రేఖలు, చిత్రంలో తక్కువ వర్ణతకల ప్రాం తాలలో, ఏర్పడటం జరుగుతున్నది రోజులు గడిచేకొద్ది తైలం వివర్ణత చెందటం వల్లనే ఇటువంటిది సంభవిస్తుంది

oil in water emulsion . జలస్థక తైల దుగ్ధకం.

oil length : తైల నిష్పత్తి.

ఒక నూనెవార్నిషులో యుక్తధూపంతో దానిలోని తైలానికి ఉండే నిష్పత్తి

oil of cloves : లవంగ తైలం

ఇది ఒక విధమైన ఆమోదతైలం, తైల వర్ణాల శోషణను త్వరితంగా కాకుండా, మెల్లగ జరిగేట్లు చేసే ప్రామాణిక రోధకం నీవి రంగులలో రంగులు విరిపోకుండా ఉండటానికి, వాటి దుర్వాసన పోయి సువా సన కలగటానికి దీన్ని వాడుతున్నారు ఆధునిక కాలపు సముపచిత గోపకము (*Concentrated preservative*) ల మాది రిగా సమర్థం కాకపోయినా, ఈ లవంగ తైలం సౌమ్యమైన నిస్సంసర్గికయే అని చెప్పవచ్చు, కొన్ని నీటి బంధకాల దుర్వా సనను మరగుపరచేందుకు ఇది ఉపయోగ పడుతున్నది

oil of lavender · లావేంద్ర తైలం.

సువాసనా తైలాలలో వాడుకలో ఉండే ఒక రకమైన ఆమోద తైలం. తైల చిత్ర ణలో రోధకంగా దీన్ని కొందరు ఉపయో గిస్తారు

oil of turpentine . కర్పూర తైలసారం

కర్పూర తైలానికి కర్పూర శీధువులకూ పూర్వపు పేరు, ఇది ఇప్పుడు అంతగా వాడుకలో లేదు

oil paint తైలవర్ణలేపం, నూనెపూత రంగు.

oil painting, development of · తైల చిత్రణ, వికాసం

తైలవర్ణ చిత్రణ అనేది, ఆకస్మికంగా ఒకనాడు రూపొందిన ఆవిష్కరణ కాదు; 15, 16 వ శతాబ్దాలలో, దాదాపు 100 సంవత్సరాలకు పైబడిన కాలంలో ఒక క్రమ రీతిలో అభివృద్ధి సాధించిన ప్రక్రియ ఇది. ఈ కృషిలో చాలామంది కళాకారులు పాల్గొన్నారు. నానాటికీ మారుతున్న కాలగతి వల్ల, శైలులవల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించటానికి అనువుగా ఒక ప్రక్రియను రూపొందించటానికి ఆ కళాకారులు క్రమంగా సాగించిన సమష్టి కృషికి ఫలితంగా తైలవర్ణ చిత్రణ అభివృద్ధి చెందింది. 14వ శతాబ్దిలో యూరపులో వాడుకలో ఉండిన సాంకేతిక చిత్రణకు, అప్పటిలో గుడ్డు - జిగురు రంగులు సరిపోయినవి. కాని ఆ తరువాత పరిస్థితులు మారిపోయినాయి. కొత్త భావాలు, కొత్త ఆశయాలు బయలుదేరటమేగాక, కళా రూపాలను పృథులతలో చిత్రించే ఆవశ్యకతకూడా కలిగింది. భక్తిసంబంధములైన ప్రలక్షణాలు ఆనాటి అవసరాలకు సరిపోవక పోవటం కూడా తటస్థించింది. చిత్రరచనను, వ్యాపారవృత్తులకై వినియోగించే కొందరు కళాకారులు అంతకు పూర్వంలోనే రెండువందల సంవత్సరాలుగా, తైలవర్ణాలను వాడుతుండేవారు. కాని సౌందర్య స్ఫోరకాలైన ఉత్తమ కళాఖండాల సృజనకు మాత్రం - తైలవర్ణాలు పనికిరావని ఆనాటి అభిప్రాయం. అయితే, స్థాయీ సమ్మిశ్రణతో, ప్రసృత, తరంగిత రూపాలను ధారాళంగా రూపించగలటానికి అనువుగా ఉండే కొత్త ద్రవ్యాలకై అన్వేషించే 15 వ శతాబ్ది కళాకారులను ఈ తైలవర్ణాలు ఆకర్షించాయి. తైలవర్ణాలలో అప్పటికి వాళ్ళు కొన్ని యక్షధూపాలను కలిపి వాడటానికి ప్రారంభించారు. జిగురు రంగులతోనే ఈ తైల పదార్థాలను మేళవించి చిత్రణను మొదట కొందరు సాగించారు. ఇటువంటి వాళ్ళు పియెర్రోడెల్లా ఫ్రాన్సిస్కా (ర. 1420-1493), ఫిలిప్పో లిప్పి (ర. 1406-1469), విట్టోరె కర్పాచ్చియో (ర 1470-1523) అచ్చపు కోడిగుడ్డు - జిగురు వర్ణాల వల్ల సాధించలేని ఫలితాలను వీళ్ళు ఈ నూనె కలిపిన వర్ణాలవల్ల సాధించగలిగారు. వేరుగా కొందరు - యాన్‌టొనెల్లో డా మెస్సినా (1430-1479), 15 వ శతాబ్ది ఫ్లెమిష్ చిత్రకళాకోవిదులైన జాన్ వాన్ ఐక్ (1385-1441) మొదలైనవాళ్ళు జిగురు వర్ణాలతో రచించిన చిత్రాలపై నూనెను వార్నిషుల మెరుపులను వాడారు. వీటిలో తైలవర్ణ చిత్రాల లక్షణాలు చాలవరకు ఉన్నాయని చెప్పటానికి వీలున్నా, అవి ఆధునిక పరిభాషలో, జిగురు వర్ణాల చిత్రాలుగా మాత్రమే పరిగణించ దగినవి. వాసరి అనే కళాకారుడు చెప్పిన ఒక గాధను బట్టి తైలవర్ణ చిత్రాలను వాన్ ఐక్ స్వీయ ప్రతిభతో ఇతరుల సహాయం లేకుండా కనుక్కొన్నాడని అంటున్నా, ఈ గాధలో ఏమాత్రం నిజంలేదని 1781లోనే రుజువైంది. తైలవర్ణాల వాడుకలో ముందుగా మొదటి అడుగు వేసినవాళ్ళు వెనిస్ నగరపు చిత్రకారులు. టిషియన్, టిన్‌టొ

రెట్టోల కాలానికి ఈ విధంగా తైలవర్ణాలు ముందుకు వచ్చినా, జిగురు వర్ణాల చిత్రణలో అనుసరించిన పద్ధతులే, తైలచిత్రణలో అవలంబించడం జరిగింది ఇక తైలవర్ణాలకు ఒక విశిష్ట ప్రక్రియను జతపరచిన ప్రథమ కళాచార్యుడు వెలాస్క్వెజ్ అతడు వాడిన తైలవర్ణాల రీతినే దాదాపుగా ఎటువంటి మార్పు లేకుండా ఈనాడు కూడా వ్యాప్తిలో ఉన్నది. ఈ తైలవర్ణ చిత్రణ ప్రక్రియకు సంపూర్ణ వికాసాన్ని జియొవాన్ని బెల్లినీ (1430-1516) తన సుదీర్ఘ జీవితకాలంలో సాధించగలిగాడు జిగురువర్ణాల చిత్రణనుంచి తైలవర్ణ చిత్రణకు మార్పు జరిగిన రీతిని కాలానుగతంగా, తేదీల వారీగా నిర్దిష్టంగా తెలియజేయటం అశక్యం ఆ కాలంలో అనేక ప్రక్రియలు అటు నీటి వర్ణాలలోను, ఇటు తైవర్ణాలలోను, సమ్మిశ్ర పద్ధతిలోను కొనసాగాయి కొందరు చిత్రకారులు పూర్వపు జిగురువర్ణాలే అనువైనవని తలచి, వాటిపైపే తిరిగిన నిదర్శనాలుకూడా లేక పోలేదు అటువంటి వాళ్ళలో ప్రముఖుడు సాంద్రోబొట్టిసెల్లి (ర 1445-1510) అతడు గ్రుడ్డు జిగురు రంగులను వాడటం వదిలి పెట్టలేదు తైలవర్ణాలను కొన్ని చిత్రాలకూ, జిగురు వర్ణాలను వేరుగా కొన్ని చిత్రాలకూ వాడిన ప్రముఖులు కూడా లేక పోలేదు

oil primed : తైలలిప్త.

oil-soluble dyes : *తైలద్రావ్య రంగ ద్రవ్యాలు.*

తైలంలో మాత్రమే కరుగుతూ, నీటిలో కరగని ఒక వర్గపు సంయోజిత కార్బనిక రంగ ద్రవ్యాలు. వార్నిషులు, మాసలక రంగులు, పెట్రోలియమ్ ఉత్పత్తులు మొదలైన వాటికి రంగు వేయడంలో ఈ ద్రవ్యాలను వాడుతారు.

oil stain : *తైల విలేపనం*

oilstone *మెఱుగురాయి; తైలశిల.*

ఒక విధపు సానరాయి; లోహపరికరాల వాదరలను పదును పెట్టటానికి ఉపయోగిస్తారు యు సే. లోని ఆర్కాన్సస్ రాష్ట్రంలో ఇటువంటి మేలిరకపురాళ్ళు లభిస్తాయి. వీటిపై కొద్దిగా యంత్రతైలాన్ని వేసి, తర్వాత వానిపై పరికరాలను పదును పెడతారు.

oil tempera · *తైలకలలం, నూనె జిగురు రంగు.*

సాధారణంగా వాడుకచేసే జలసక్తతైలదుగ్ధకానికి బదులుగా తైలసక్తజల దుగ్ధకాన్ని వాహకంగా వాడగా రూపొందే రంగు అటువంటి వాహకానికి శాతకరిగ, నీటికి బదులుగా కర్పూరద్రావకాన్ని వాడతారు. ఇందువల్ల దీన్ని నిజానికి జిగురురంగుగా భావించటానికి ఆధారం లేదు అయినా చాలమంది అట్లా భావిస్తున్నారు. దీన్ని ప్రయోగాత్మకంగా వాడేవాళ్ళు కొందరున్నారు కాని సాధారణంగా కళాకారుల రంగులలోకి ఇది లెక్కలోకి రాదు.

oil varnish *తైలవార్నిషు; నూనెవార్నిషు.*

అవిసెనూనెనగాని లేదా వేరే ఇంకొక శోషక తైలాన్నిగాని యక్షధూపాలతో, శోషకాలతో కలిపి పాకం చేయటంవల్ల రూపొందించే

వార్నిష్‌ను కొందరు ఈ పదంతో పిలుస్తారు ఇది సరళద్రావ్య వార్నిషు కన్నా వేరైనది

oily ingredient తైలాంశద్రవ్యం

జిగురు వర్ణంలో, నీటితో కలిపి దుర్గకంగా రూపొందించటానికి, పనికివచ్చే అంశద్రవ్యం అది నూనె, మైనము, యక్షధూపాలలో ఏదైనాకావచ్చు. శిలాలేఖన ప్రక్రియలో శిలాలేఖన ఖడికలోని, లేదా ఖడిద్రావకం లోని అంశద్రవ్యం, రాతి ఉపరితలంలో సిరాను గ్రహించగల జిగటతావులను రూపొందిస్తుంది ఈ అంశద్రవ్యం కలిగిన ఖడిక స్పృశించని ప్రదేశాలు, సిరాను రాతిపై పూసినప్పుడు, సిరాను గ్రహించలేవు కాబట్టి అవి ఖాళీగా ఉంటాయి.

old Duch process : పురాతన డచ్చి ప్రక్రియ

సీసలోహాన్ని అసెటిక్ ఆమ్లంతోగాని, శుక్తరసంతోగాని క్షయింపజేసి తెల్లసీసాన్ని తయారుచేసే ప్రక్రియ ప్రాచీన గ్రీకుల కాలంలోనే ఇది వాడుకలో ఉండేది మధ్య యుగాలలో యూరపులో దీనికి వ్యాప్తి కలిగించినవారు డచ్చివారయినందువల్ల దీనికి ఈ పేరు వచ్చింది.

old master . ప్రాచార్యుడు

పునరుజ్జీవన యుగపు - అందునా ముఖ్యంగా ఆ కాలంలో ఇటలీ, హాలండు, బెల్జియం దేశాలలో వసించిన - సుప్రసిద్ధ కళాచార్యులైన వారికి వ్యవహృతమైన విశిష్ట గౌరవవాచకం.

oleograph . తైలలేఖనం.

ఇది ఒక విధపు వర్ణశిలాలేఖన పద్ధతి ఒక వస్త్రముపైనో లేదా తాంతవతను నెలకొల్పిన ఒక అట్టపైనో తైలవర్ణపు సిరాను వాడి ఇందులో ముద్రణ నిర్వహిస్తారు తైలవర్ణంతో రూపొందించబడే చిత్రానికి ఇది అనుకరణగా ఉండి తక్కువ ఖర్చుతో జరపటానికి సౌకర్యం లభిస్తుంది 19 వ శతాబ్ది ఉత్తరార్థంలో ఈ తైలలేఖనం విస్తృత వ్యాప్తిలోకి వచ్చి ప్రజల ఆదరణను సముపార్జించింది.

oleoresins : తైల యక్షధూపం

olive green . ఆలివ్ హరితం.

మాదవు, కవోష్ణపు హరితాలలో దేనికైనా ఉపయుక్తమయ్యే వన్నె పేరు, ఇది వర్ణద్రవ్య నామం మాత్రం కాదు.

olpe : స్థాలిక

ప్రాచీన గ్రీకుల మృణ్మయపాత్ర విశేషం దీని మెడ పొడవు తక్కువగా ఉండి, క్రింద భాగము కుదిమట్టంగా ఉంటుంది మెడవద్దనే పిడి ఉంటుంది నీరు తీసుకొని పోవటానికి ఆ కాలంలో ఉపయోగిస్తూ వచ్చిన ఒక తోలు పాత్రకు కూడా ఈ పేరు వర్తించేది (చూ *vase shapes* దగ్గర ఇచ్చిన పటాలు, చూ *oenochoe*)

oltremontani : కొండల కావలివారు; తైలవర్ణ్యాద్యాపకులు.

పునరుజ్జీవన యుగంలో, వెనిస్ చిత్రకారులు, ఫ్లెమిష్ చిత్రకారులకు, వాడిన ఒక

విశేషణం ఈ ఇటాలియన్ పదానికి 'కొంత లకు ఆసలివైపున ఉన్నవారు' అని అర్థం

oneiric స్వాప్నిక.

చిత్రలేఖనంలో, కలవంటి భావనను కలిగించే ఒక లక్షణానికి వాడే విశేషణం అధివాస్తవిక వాదానుసారులైన చిత్రాలలో ఇటువంటి లక్షణం గల రూపాలు, లేదా దృశ్యాలు చాలా వాటిలో కనపడతాయి

one man's show వ్యష్టి ప్రదర్శన, అనన్యప్రదర్శన.

onyx marble : గోమేదక చంద్రశిల.

స్వచ్ఛంగా, తెల్లగా ఉండే ఒక విధపు చంద్రశిల. శిల్పాలకు ప్రాచీన కాలంలోనే గాకుండా ఇప్పుడు కూడా దీన్ని ఉపయోగిస్తున్నారు.

opacifier : కాంతిరోధకి.

మార్దవములలో ద్యుతికములను కాంతి నిరోధకాలుగా చేయటానికిగాను వాడే అనుబద్ధం వ్యాపారసరళిలో లభించే ఇటువంటి వాటిలో జిర్కోపాక్స్, ఓపాక్స్ చాలా ముఖ్యమైనవి

opacity; transparency : కాంత్యభేద్యత; పారదర్శకత.

కాంతిని ప్రసరింపజేయడంలో ఒక పదార్థానికి గల సామర్థ్యానికి సంబంధించినవి ఈ రెండు పదాలు కాంతిని తన నుంచి ప్రసరించనీయకుండా నిరోధించగలిగేది కాంత్యభేద్య వర్ణం, ఇది తన దిగువ ఉన్న దానిని మూసిపెట్టటానికి, లేదా మూసి ఉంచటానికి, సమర్థంగా ఉంటుంది. అర్థాభేద్య వర్ణం, కాంతిని కొద్దిగ మాత్రమే తన నుంచి పోనిస్తుంది అయితే తన దిగువ ఉన్న వర్ణరంగులను దానిలోని గురుతులను దాచివేయటానికి దానికి శక్తి ఉండదు. అయితే ఆ అర్థకాంత్యభేద్య వర్ణాన్ని దట్టంగా పట్టించినప్పుడు మాత్రం, మరుపు వాటిని మరుగుపరచే శక్తి దానికి లభిస్తుంది. ఇక, పారదర్శక వర్ణం, తన నుంచి కాంతిని ఏ రకమైన అడ్డంకిలేకుండా ధారాళంగా పోనిస్తుంది ఒక తైలవర్ణంలోని పారదర్శకపు మెరుపుతలాన్ని, ఇంకొక రంగుపై ఉంచినప్పుడు, ఆ రెండు ఛాయల స్వచ్ఛ మిశ్రమం, స్పష్టత అంతగా కోల్పోకుండా, ఉత్పన్నమవుతుంది అర్థపారదర్శకపు వర్ణం కాంతిని ఎక్కువగా తన నుంచి పోనిస్తుంది కాని దానిలో స్పష్టత ఉండదు. ఒక అర్థపారదర్శకపు మెరుగుతలాన్ని, ఇంకొక వర్ణంపైన ఉంచినప్పుడు, వెల వెల పోవటం, లేదా మబ్బు మసకగా ఉండడం కనపడుతుంది ఉపరితలం నుంచి కాంతి ప్రతిఫలించడంవల్ల ఇటువంటిది ఉత్పన్నమవుతుంది అర్థకాంత్యభేద్యత, అర్థ పారదర్శకత - అనే ఈ రెండింటిని, వ్యతిగత కాంతిమయత (*trans - lucency*) అనే సామాన్య పదంతో వ్యవహరించడం ఉంది ఒర్ణద్రవ్యాలను కాంత్యభేద్యాలు, అర్థకాంత్యభేద్యాలు, పారదర్శకాలు, అనే మూడు వర్గాలుగా వింగడిస్తారు

చిత్రణ ప్రక్రియలలో కాంత్యభేద్య, పారదర్శక వర్ణాలు రెండు విభిన్న మార్గాలను

అనుసరించి. వర్ణఫలితాలను సాధిస్తున్నాయి నీటి రంగులు ప్రక్రియలో, పారదర్శక వర్ణాలే ఉపయోగిస్తారు. తెలుపులను, పొందు వర్ణాలను, ఈ పద్ధతిలో రంగులు వేసే కాంతివంతపు తెల్లని కాగితమే రూపొందిస్తుంది వర్ణమార్గగహాసవర్ణాలూ, పిష్టవర్ణాలూ కాంత్యభేద్యపు కోవకు చెందినవి ఈ రంగులతో చిత్రించడంలో తెలుపులను, పొందు వర్ణాలను పొందటానికి తెలుపు వర్ణద్రవ్యం వాడతారు జిగురు వర్ణం, అర్ధకాంత్యభేద్యపురంగు, దీనిలో పైరెండింటి ఫలితాలూ సమ్మిశ్రణం పొందుతాయి, ఇది తైలవర్ణ చిత్రణ సర్వసమర్థం ఇది కాంత్యభేద్య, వ్యక్తిగత కాంతిమయ, పారదర్శక వర్ణాల ద్వారా కలిగే ఫలితాలను వేరే వేరేగా గాని, ఒకే చిత్రంతోగాని ప్రదర్శించ గలదు

opalescence : శిలధాతుచ్ఛవి.

శిలధాతు శిలలోని వర్ణాల గజిబిజిని మసక మసకగా వ్యక్తం చేసే శబలత

opaline paper : శబలపత్రం.

మిలమిలమెరిసే ఒక రకపు చర్మపత్రం

opaque black కాంతి నిరోధక కాలిమ.

గొప్ప ఆచ్ఛాదన శక్తి కలిగిన ఒక జల సవర్ణం ఛాయా చిత్రాలను ఆలేఖ్యాలను పరిస్పృశించటానికి పరిష్కరించటానికి ఇది చక్కగా పనికి వస్తుంది.

opaque projector · కాంత్యభేద్య ప్రక్షేపకం


ఒక రిక్తతలంపైన, ఒక చిన్న ఆలేఖనం చిత్రణ, అచ్చు, లేదా ఛాయాచిత్రం పెద్దదిగా పడేటట్లు చేయటానికి ఉపకరించే ఒక లాంతరు అట్లా ఆ రిక్తతలంపైబడే చిత్రాన్ని తక్షణమే అనులిఖించటానికి వీలవుతుంది ఒక చిన్న కళారచనను విపులీకరించటానికిన్నీ ఒక ఆలేఖనాన్ని ఒక కాటికపైకి, ఫలకంపైకి, గోడపైకి పరివర్తన చేయటానికిన్నీ కళాకారులు ఈ సాధనాన్ని వాడతారు వివరణ సహితమైన పత్రికలను మొదట గోడ వంటి ఉన్నత ప్రదేశంలో ఉంచి దాని ప్రతిబింబాన్ని ఒక రాతబల్లపైకి ప్రసరింప చేయటానికి కూడా ఇది ఉపయోగిస్తుంది వాణిజ్య కళాకారులలో వాడుకలో ఉండే ఇటువంటి సాధనంలో, అందులోనే రాతబల్లా గదిలో వెలుతురువల్ల లోపలి ప్రతిఫలనం దెబ్బతినకుండా నిరోధించే ఒక తెర లేదా అడ్డుగుడ్డ అమరి ఉంటాయి

opaque white · కాంతి నిరోధక శ్వేతం

గొప్ప ఆచ్ఛాదన శక్తి కలిగిన ఒక జల సవర్ణం ఛాయాచిత్రాలను, ఆలేఖ్యాలను పరిస్పృశించటానికి పరిష్కరించటానికీ ఇది పనికివస్తుంది

op art or optical illusion art దృక్క్రీడ లేక దృగాభాసకళ, ఆప్ ఆర్ట్.

అప్పట్లో కొత్తగా రూపుగొన్న ఒక కళా శైలికి, న్యూయార్క్‌లో 1963 పెట్టిన పేరు తీవ్రాంచలములైన వివిక్తరీతులు కంటిపాపపై పడి, దుర్నిరీక్షత లేదా సంచలనత అందులో ఉన్నదనే భ్రమను కలుగజేయటం ఈ శైలి లక్ష్యం నలుపూ, తెలుపూగాక తక్కిన రంగులను వాడినప్పుడు, ఒక రంగు పక్కనే దాని పరిపూరక వర్ణాన్ని వాడినప్పుడు ఈ



దృక్కళ. పరిశ్లేష (1964) చిత్రకారుడు బెంజమిన్ ఫ్రేజియెర్ కన్నింగ్‌హామ్ శ్యానక ఫలకముపై సంయోజిత పాలిమర్ వర్ణచిత్రణ

దుర్నిరీక్షత అతిశయిస్తుంది (చూ. *moire effect*) ఈ దృక్కళాశైలిలో పనిచేసిన వారిలో విక్టర్ డి వాసర్లి (జ 1908) యాకోవ్ జిప్‌స్టీన్ ఆగమ్ (జ 1928) ఉన్నారు. ఈ కళలోని ప్రలక్షణాలు గుడ్డల అద్దకంలోను ఇతర అలంకరణ కళావిధానాలలోను వాడుకలో ఉన్నాయి

opax : *ఓపాక్స్*.

ఒక విధమైన కాంతిరోధకికి వ్యాపార నామం

open *వివరించు*

మార్దవములలో, పింగాణీమట్టికి శర్కరకను కలపటం ద్వారా దాన్ని సరంధ్రంగా చేయటం.

opening . *ఉపక్రమము, ప్రాగ్దర్శనం.*

కళాఖండాల ప్రదర్శనాన్ని ప్రారంభించటానికి ముందుగా, సాధారణంగా ఒక రోజు ముందే, అందరికీ కాకుండా, కొందరు అంతరంగికులకు మాత్రమే, చూపబడే ప్రదర్శనం *preview* దీనికి ఆంగ్లంలో ఇతఃపూర్వం, వార్నిషింగ్‌డే అనే పేరు ఉండేది

ophite . *కర్బురశిల.*

చుక్కలు కలిగిన కొన్ని రకాల శిలలకు సామాన్య నామం. సర్పశిల ఈ కోవకు చెందిందే.

optical . *చాక్షుష*

optical illusion art : *దృగాభాసకళ.* (చూ : *op art*)

optical mixture . *దృష్టిమిశ్రమం; చాక్షుషమిశ్రమం.*

చిత్రలేఖనంలో ఒక విధమైన ప్రక్రియ ఇందులో చిన్న చిన్న గీతలను, లేదా బిందువులను వేరే వేరే వర్ణాలలో చాలా సన్నిహితంగా చిత్రతలం మీద ఉంచటం చేస్తారు ఇటువంటి దాన్ని, ఒకనిర్ణీత దూరానికి ఆవల నుంచి చూసినప్పుడు, ఆ చుక్కలూ, రేఖలూ కలవడక, ఒక విధపు మిశ్రమ వర్ణం, తేజోభరితమై ఆ ప్రాంతాన్ని అలముకొన్నట్లుగా కనిపిస్తుంది ఇందుకు ఉదాహరణం, నీలపు, ఎరుపు బిందువులను పక్క పక్కన గాఢ సన్నిహితాలుగా ఉంచి, దూరం నుంచి చూసినప్పుడు, ఆ చుక్కలున్న ప్రదేశం

నీలలో హితవర్ణంతో కనిపిస్తుంది అను భూతివాద బిందువాదాలనూ అవలంబించిన చిత్రకారులు ఈ ప్రక్రియను అమూలాగ్రంగా ఆశ్రయించారు

optics · *చాక్షుషం*

opulent *సమృద్ధ*

opus sectile . *అంతఃఖచన*

చంద్రశిలను లోపలపొదగటానికి రోమనులు ఈ పదాన్ని వాడారు ఏ రూపానికి చంద్రశిలను పొదగాలి ఉంటుందో ఆ రూపంలోని ఆయా భాగాలకు అనుగుణమైన ప్రమాణాలలో చంద్రశిలను ఖండించి వాడటం ఇందులో జరుగుతుంది.

orange · *నారంగ; నారింజరంగు; నారగి*

orange mineral *నారంగ ఖనిజం*

ఎర్రసీసానికి దాదాపుగా పోలి ఉండి కూడా దానికన్నా తక్కువ వర్ణగాఢత కలిగి ఉండే ఒక విధమైన సీసభస్మం

orange-peel effect *నారంగ త్వగ్రీతి*

ఒక రకమైన ఉపరితల తాంతవం కొన్ని పై పూతలలో ఆరబెట్టిన తరవాత కనపడే ఒక విపరిణామం దాని ఫలితంగా ఆ పైపొర నారింజపండు తొక్కలాగా ఎగుడు దిగుడుగా ఉంటుంది

orange pigments . *నారంగ వర్ణ ద్రవ్యాలు.*

ఈ కోవకు చెందిన వాటిలో కాడ్మియమ్ నారంగవర్ణం మాత్రమే తైలవర్ణాలలో వాడుకలో వర్ణక ప్రమాణ విషయమై అంగీకృతం.

orange vermilion *నారంగ సిందూరం*

సిందూరంలో పసుపువాక ఎక్కువగా ఉంటే వాడే పదం

orant *ప్రార్థనాశిల్పం*

ప్రాచీన గ్రీకు కళలో కనపడే ప్రార్థనా భంగిమలో ఉండే ఒక మూర్తి విశేషం క్రైస్తవ సాంప్రదాయిక కళలో, నిలుచొని చేతులను పైకెత్తి ప్రార్థిస్తున్న భంగిమలో ఉండే మూర్తి విశేషానికి ఈ పదాన్ని ఉపయోగించారు

orders of Architecture *వాస్తు సంప్రదాయాలు.*

పాశ్చాత్య వాస్తువులో, ఆయా నిర్మాణాలలో వాడే స్తంభాల రూపవైవిధ్యాన్ని బట్టి ఏర్పడు సంప్రదాయాలు ఆ స్తంభపు అంగాలైన కాండం వేదికలేగాక ప్రస్తరం, స్తంభమకుటం కూడా ఇందులో వైవిధ్య నిర్ణయం నిమిత్తం లెక్కలోకి తీసుకోవటం జరుగుతుంది ఈ సంప్రదాయాలలో ముఖ్యమైనవి డోరిక్, అయోనిక్ సంప్రదాయాలు వీటి రెండింటి నుంచి రూపుగొన్నది కొరింతియన్ సంప్రదాయం గ్రీకులు రూపొందిం

చిన ఈ మూడింటికీ టాస్కానో, కాంపోజిటో అనే రెండు వేరే సంప్రదాయాలు కలిపితే మొత్తం అయిదు సంప్రదాయాలైనవి

ore మిడిఖనిజం.

organic · కార్బానిక; సావయవ.

Organic architecture : సావయవ వాస్తు రీతి

ఆధునిక వాస్తువులో ప్రసిద్ధికి రాగలిగిన రెండు విభిన్న, పరస్పర వ్యతిరేక రీతులలో ఒకటి నిర్మాణానికీ, తత్పరిసర ప్రకృతి దృశ్యాలమూగల సంబంధానికి ఈ రీతి ఎక్కువ ప్రాముఖ్యాన్ని కల్పిస్తుంది అందు వల్ల నిర్మాణానికి చాల వరకు సహజసిద్ధ ద్రవ్యాలను కలప, గారసున్నముపని వంటి వాటిని వాడటం జరుగుతుంది ఇందులో

organic pigments · కార్బానిక వర్ణ ద్రవ్యాలు

మొదట్లో ఖనిజాలైన కర్బనేతర వర్ణ ద్రవ్యాలకన్నా వేరై, వృక్ష, జంతుకోటి నుంచి మాత్రమే సంపాదించటానికి వీలైన వర్ణ ద్రవ్యాలకు ఈ పేరు వినియుక్తమైంది కాని ఆ తరవాత అయా మూల ద్రవ్యాలలో కర్బనం కూడా చేరిఉన్న వర్ణ ద్రవ్యాలకు అన్నింటికీ ఈ పేరు వాడటం జరిగింది ఆధునిక యుగంలో బొగ్గు-తారు ఉత్పన్నాల నుంచి సంయోజక రీతిలో తయారు చేసిన వర్ణ ద్రవ్యాలకు థాలోసియానైన్ నీలం, అలిజోరిన్ శోణవర్ణం సంయోజిత వర్ణాల నుంచి తయారైన రంజక వర్ణాలు మొదలైన వాటికి ఈ పేరు వాడుతున్నారు

Orientalizing period : ప్రాచ్య ప్రభావ యుగం.

హెల్లెనియ కళాచరిత్రలో, జ్యామితీయ యుగానికీ, ప్రాక్తన యుగానికీ మధ్య వచ్చిన ఒక సంధియుగం (క్రీ.పూ 700-600). ఆ సంధియుగంలో సిరియా, ఈజిప్టు, ఫొనీషియా మొదలైన ప్రాచ్యదేశాల ప్రభావానికి గ్రీసుదేశం లోనైంది తత్ఫలితంగా గ్రీసు దేశపు కళాలక్ష్యాలలోనే గొప్ప మార్పువచ్చి ఆ కళయొక్క పరిధి విస్తరించ గలిగింది పానపాత్రాలంకరణ ఆ కాలంలో కళాకృషిలో అతి ప్రముఖస్థానాన్ని ఆర్జించ గలిగింది ప్రాచ్య కళా ప్రభావంవల్ల, అటువంటి అలంకరణ వర్ణనాత్మకంగా మార్పొందగా పూర్వపు జ్యామితీయ నిర్దుష్టాలంకృతి వెనుకంజ వేసింది అట్టి వర్ణనాత్మక చిత్రణలో మానవ జంతు రూపములకు అధిక ప్రాముఖ్యము చేకూరింది కొత్త కొత్త ప్రలక్షణాలు, యుద్ధ దృశ్యాలు, పోరాడే జంతువులు, రెక్కలుండే భూతాలు వంటివి, ఆ కళలో తావు కల్పించుకొన్నవి అయితే వీటన్నింటినీ మించి, ఆ ప్రాచ్య ప్రభావంవల్ల ఆ యుగంలో రూపొందిన నూత్న విషయం: శాశ్వతంగా మనవలసిన శిల్పాలకున్నూ, వాస్తు రచనలకున్నూ రాతిని ఉపయోగం లోకి తేవటం, ఇట్లా రాతిని ఉపయోగం లోకి తేవటం గ్రీకులు తలపెట్టడంవల్ల, హెల్లెనిక కళను గురించి మనకు ఈనాడు తెలియ వచ్చే వాటిలో ఎన్నో తెలియటానికి అవకాశం కలిగింది

orientation . ***కుదిరిక తీరు.***

orient yellow . ***ప్రాచ్యపీతం.***

ఒక రకపు గాఢపు కాడ్మియం పసిమి

original : ***మౌలికము.***

1 ఒక కళాకారుని స్వతంత్ర సృష్టి

2 ఒక మూలరూపంగా భావించబడే కళా రచన దీనినుంచే నకళ్లున్నూ, ప్రత్యుత్పన్నాలున్నూ తయారు చేయడం జరుగుతుంది

3 ఒక కళారచనలో ప్రదర్శితమయ్యే వస్తువు లేదా వ్యక్తి.

original print ***తొలి అచ్చుముద్ర***

తొలి ముద్రాంకనం; తొలి ముద్రాంకం; ఆద్య ముద్రాంకం.

పరిగణితములయ్యే గ్రాఫిక కళా ప్రక్రియలలో కళాకారుడిచేత తయారైన ముద్రాకనం ఫలకం, దిమ్మె, రాయి, జవని, పరికర్తన పత్రాలలో దేనినైనా వాడి, దానిపైన కళాకారుడు తన ఉత్తమ రచనా ప్రతిబింబాన్ని సృష్టించి, తానే స్వయంగా ముద్రించినప్పుడు ఈ తొలి ముద్రాంకనం రూపొందుతుంది శిలాలేఖనం లాగా, సాంకేతిక ప్రజ్ఞ, ఆవశ్యకమైన దానిలో, ఒక అచ్చుపనవృత్తి వ్యక్తిని కళాకారుడు తనకు సాయంగా ఉంచుకోవచ్చు అమెరికాలోని ప్రింట్‌కౌన్సిల్‌వల్ల ఒరిజినల్ ప్రింట్ అనే పదం గృహీతమైంది అట్లా గ్రహించడంలో, కళాకారుని పర్యవేక్షణలో గాని, కళాకారునిచేత స్వయంగాగాని రూపొందించబడక ఛాయాచిత్ర ప్రక్రియలవల్ల గాని, యాంత్రిక ప్రక్రియలవల్లగాని పుట్టుత్పన్నాలైన వాటికీ ఈ విధంగా తొలి ముద్రాంకానికీ కూడా మధ్య భేదం ఉన్న విషయం ఆ కౌన్సిల్‌వారు గుర్తించారు ఇరవయ్యో శతాబ్దపు ఆరంభంనుంచి కూడా తొలి ముద్రాంకనములపై కుడివైపు దిగువ మార్జినతో పెన్సిలుతో కళాకారుడు సంతకం చేయటం సంప్రదాయమైంది కొద్ది ప్రతులను మాత్రమే ఆ ప్రచురణలో వెలువరించేట్లుంటె ఆ తొలి ముద్రాంకన మార్జినులో ఆ ప్రతుల సంఖ్యను ఆ రుజుపత్రపు వరససంఖ్యను కళాకారుడు వ్రాసి పెడతాడు

ప్రింటు కౌన్సిల్‌వారు గ్రాఫిక కళలకై నిర్ణయించిన మౌలికతా ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి కళాకారుడున్నూ తన రెండో ప్రకాశనాన్ని *(edition)* ను విస్పష్టంగా గుర్తించే ఏర్పాట్లు చేయాలి దీనికోసం మొదటిదాని రంగును మార్చినా మార్చవచ్చు దీనికి తోడుగా ఈ ప్రకాశనంపై '2వ ప్ర' అనే గుర్తుసు ఉంచాలి ఈ రెండో ప్రకాశనం కోసం మొదటి ముద్రణలో ఉపరితలంలో ఏదైనా నిర్దిష్టమైన మార్పునుచేస్తే ఈ కొత్త ఉపరితలపు రుజుపత్రాలపైన '2వ స' (రెండవ పరిస్థితి) అని గుర్తు పెట్టాలి తన తొలి ప్రకాశనంతోనే తాను సంతృప్తిపడి, ఇక ముద్రాంకనములు వీటిని అదనంగా తయారు చేయటం తనకు ఇష్టం లేనప్పుడు తాను తొలి ముద్రాంకనంకోసం తయారు చేసిన ప్రతిబింబాన్ని తుడిచివేయాలి శిలాలేఖనపు రాతిని బాగా కడిగి తుడిస్తే ఇది

సాధ్యమవుతుంది లేదా ముద్రణపు ఉపరి తలాన్ని కొట్టివేయాలి ఈ కొట్టివేయటంకోసం ఆ ఉపరితలాన్ని కొన్నలలో గుండ్రంగా చెక్కి వేయటమో, ఆ ఉపరితలంపై వాడిమొన పరికరాలతో గీతలు గీయటమో చేయవచ్చు ఇందువల్ల ఆ ఉపరితలాన్ని వాడుకొని ఏవైనా ముద్రణపత్రాలను తీసినా అవి తొలుతటి ముద్రాంకనంలాగా ఉండబోవు.

ormolu : *నగిషీ లోహము*

1 అలంకరణవస్తువులకుచేయటానికిగాని, వస్తువులపై అలంకరణలను చేయటానికి వాడే పత్తరంజక కాంస్యం, లేదా ఇత్తడి గృహోప కరణాలపై అలంకరణలకు, ఆనుడులకు, ఇది ముఖ్యంగా వాడుక చేస్తారు 19వ శతాబ్దంలో ఫ్రాన్సుదేశంలో ఇటువంటి నగిషీ లోహపు అలంకరణ రాజాదరణను సైతం పొందింది ఈ నాటికిన్నీ ఫ్రాన్సులో ఇది ఎక్కువగా తయారవుతున్నది.

ornament : *నగ.*

Orphism · *గూఢవాదం.*

శోభావంతములు, వ్యత్యస్తతారమ్యములు అయిన రంగులుగల తలములు ఒక దానిపై వేరొకటి పొదిగేట్లు చిత్రణను సాగించే ఒక విధపు శైలికి ఆలంబనమయిన వాదం స్థూలతా వాదానికి ఇది సన్నిహితం; ఎక్కువ విచిత్రము, వర్ణంతో ఎక్కువగా ముడిపడినది ఈ పదాన్ని మొదటిసారిగా 1913 లో అపోలినైర్ అనే ఫ్రెంచి కవి ఉపయోగించాడు ఈ శైలికి బలం చేకూర్చినవాడు రాబర్ట్ డెలానే (1885-1941). అతడు ఈ వాదాన్ని యుగపత్ వాదము (*simultaneism*) అని అనటం సమంజసమని భావించాడు ఈ శైలినే అవలంబించి, తమ చిత్రాలతో ఒక ప్రదర్శనను 1913 లో నిర్వహించిన, శాన్టన్ మేక్డొనాల్ట్రైటు [1890-], మోర్గన్ రస్సెల్[1886-1953] అనే అమెరికనులు ఈ వాదాన్నే సమవర్ణవాదం (*synchromism*) అని వ్యవహరించారు. జెక్ కళాకారుడు ఫ్రాంక్ కప్ కా [1871-1957] కు కూడా ఈ శైలితో సన్నిహిత సంబంధం ఉంది.

orpiment . *హరితాళం; అరదళం.*

సహజంగా లభించే ఒక రాసాయనిక యౌగికం రాసాయనికంగా ఇది ఆర్సెనిక్ త్రయిసల్ఫైడ్ అని కూడా వ్యవహృతం. బంగారు, పసిమినుంచి నారంగవర్ణం వరకూ వివిధ వర్ణాలలో ఇది లభిస్తుంది ప్రాచీన కాలంనుంచి కూడా వాడుకలోఉన్న వర్ణద్రవ్యమిది.

ostracon : *కర్పరశకలం.*

ప్రాచీనకాలపు ఈజిప్టనులు సాధారణంగా 'పపైరసు' అనే తుంగ కాగితంపై వ్రాసేవారు అది లభ్యం కానప్పుడు సున్నపురాతి పలకపైన, కుండపెంకు బిళ్ళపైన, వ్రాయటమే కాక, ఆలేఖనాన్ని కూడా కొనసాగించే వారు ఇటువంటి పలకలకూ, బిళ్ళలకూ సామాన్యనామం ఆస్ట్రికాన్ (కర్పరశకలం.)

ostrum : *ఓస్ట్రం*

తైరీయ ధూమ్రవర్ణానికి లాటిన్ భాషా నామం.

Ostwald system : ఆస్ట్వాల్డ్ విధానం.

జర్మనీ దేశపు విజ్ఞాన శాస్త్రవేత్త విల్హెల్మ్ ఆస్ట్వాల్డ్ 1931 లో ప్రవేశపెట్టిన ఒక విధపు వర్ణ వివరణ పద్ధతి వర్ణంలో ఛాయాగతమైన మార్పులన్నింటినీ ఈ విధానం వివరించగలుగుతున్నది ఆస్ట్వాల్డ్ తన పద్ధతిలో, వర్ణాలను ఒక వర్ణ ఘనరాశి (*colour solid*) గా అమర్చి, దానిలో 24 పునాది ఛాయలను ఒక క్రమపద్ధతిలో ఏర్పరచాడు తెలుపును, నలుపును గూడ ఈ లెక్కలోనే చేర్చబడ్డాయి ఈ పద్ధతికి ముఖ్యంగా కళారంగంలో విస్తృతమైన ఆమోదం లభించింది కాని యునైటెడ్ స్టేట్స్‌లో మాత్రం మన్సెల్ విధానాన్ని ఇది త్రోసిరాజనలేక వెనకబడ్డది కాని, కొద్ది కాలం క్రిందట ఈ విధానంపై అభిరుచి యు స్టేలో మొదలై అభివృద్ధి పొందుతున్నది ఈ విధానపు సమగ్ర వివరణ, కార్ల్ ఈ పోప్, ఎగ్బర్ట్ జేకబ్సన్ రచించిన 'కలర్ హార్మొనీ మేన్యువల్' (1949) అనే ఆంగ్ల గ్రంధంలో లభిస్తుంది

Ottonian art · ఓటోనీయ కళ.

క్రీ శ 10వ శతాబ్ది ఆరంభ కాలంనుంచీ 11 వ శతాబ్దిలోని తొలినాళ్ళ వరకు జర్మనీ దేశంలో వికసనమందిన ఒక కళారీతి ఆ కాలంలో జర్మనీ దేశంలో శాక్సనీ రాష్ట్రాన్ని పాలించి 'మహనీయుడు' అని బిరుదుపొందిన ఓటో పేరుగల విజ్ఞ ప్రభువు పేరిట ఆ కాలపు కళకు ఈ పేరు వచ్చింది కరోలిన్జియన్, రోమన్, బైజాంటియం శైలులు చక్కగా మేళవించి ఒక విధమైన జర్మన్ శైలిగా రూపొందడం ఆకాలంలో జరిగింది ఆశైలి గాఢమైన భావవైశద్యానికి పేరొందింది అప్పుడు కొయ్యను, దంతాన్ని, బంగారాన్ని, వెండిని తీసుకొని శిల్పాన్ని ఆ ప్రాంతంలో, అందునా ముఖ్యంగా రీచ్‌నావ్ నగరంలో, అభివృద్ధిని సాధించింది వ్రాతగ్రంథాల ప్రతిదీపనం ఆ కాలంలో రీచ్‌నావ్ నగరంలోనే కాక హిల్డేషీమ్, రీజెన్స్‌బర్గ్ కోలోన్‌నగరాలలో ఉచ్చస్థాయిని అందుకోగలిగింది



ఓటోనీయ కళ, పదవ శతాబ్ది ఉత్తరార్థమున దంతమున శిల్పితం, మహిమోపేతుడగు క్రీస్తునకు, ఓటో I చక్రవర్తి, మేగ్డెబర్గ్ ఆలయపు నమూనాను సమర్పించుట ఇందు రూపితము

outdoor painting ఆరుబయట చిత్రణ.

outline drawing : బాహ్యాలేఖనం.

వస్తువును లేదా వ్యక్తికను దాని బాహ్యరేఖ వల్ల మాత్రమే సూచిస్తూ, జరిపిన ఆలేఖనం.

అటువంటి ఆలేఖనంలో రేఖలు అంతటా ఒకే విపులతను, బలిమిని కలిగి ఉంటాయి ఇందులో ఏ విధమైన వర్తన కూడా జరపడానికి అవకాశం లేదు ఆ వస్తువు లేదా పరికయొక్క అంతర్గత లక్షణాలుకూడా చూపబడవు (పరిధి లేఖనం ఇటువంటిది కాదు దానిలో కొన్ని అంతర్గత లక్షణాలు చేర్చవచ్చు) (చూ : *silhouette* ; చూ · *contour drawing* వగ్గర పటం)

oval . వృత్తాయతం

over-biting : *అతిదంశనం* (చూ *Creve*)

overglaze : *పై మెరుపు రంగు, అధిద్యుతి.*

పింగాణీపాత్ర పై తలం మీద పట్టించే రంగు ఇందులోని వర్ణకారి ద్రవ్యానికి తోడుగా, తూలికా కర్మను,నియంత్రించటానికి ద్రవరూపమై ప్రవాహిశీలమైన ఒక బంధకాన్ని కూడ చేరుస్తారు. ఇటువంటి పై మెరుపులను, అల్ప ఉష్ణోగ్రతలో వేడి చేస్తారు పింగాణిని ఎక్కువగా ఉష్ణోగ్రతలో కాల్చినప్పుడు, కొన్ని రంగులే పోతాయి కాబట్టి, అల్పోష్ణోగ్రతనే వాడవలసి ఉంది.

overmantel . *అంగారధానిక; నిప్పుగూడు*

అడ్డుకొంత ఎక్కువగా ఉండి, పొడవు దీగిన ఒక చిత్రం లేదా చెక్కడు పని దీనిని పొయిహద్ద ఉండే అలమారీని కప్పి ఉంచటాని కోసం వాడతారు, లేదా ఆ స్థానంలో ఉండే ఏదైనా ఒక అలంకరణ.

overpainting : *అధిచిత్రణ.*

ప్రాథమిక స్తరవు చిత్రణ లేదా అధశ్చిత్రణ (*under painting*) పూర్తియైన తరవాత ఇచ్చే తీర్పుపూత (*finishing coat*) జిగురుపర్ణాలు, తైలపర్ణాలు మాత్రమే గాక ఇంకా చాలా మాధ్యమాలలోసాగే చిత్రణలలో అన్నిటా, ఈ రీతిగానే రెండు ఘట్టాలలో రంగుపు పట్టించటం జరుగుతుంది రూపమూ, సూత్రపాతమూ తెలియజేయటానికి అధశ్చిత్రణ వినియుక్తం కావటం మంచిది. అప్పుడు సాంకేతిక వివరాలపట్ల ఎక్కువ శ్రద్ధ వహించటానికి కళాకారుడికి సౌకర్యం ఉంటుంది ఒక పూతతో మాత్రమే సాధించటానికి అవకాశంలేని తాంతవ పరిణామాన్ని, వర్ణరీతిని కావలసిన మేరకు సాధించటానికి, ఒకటికన్న ఎక్కువగా చేసిన ఇటువంటి పూతలవల్ల సాధ్యమవుతుంది కోరిన క్లిష్ట పరిణతిసాధించటానికికొన్ని తూలికాప్రహారాలూ కొద్ది సవరణలో అవశ్యకమైన సందర్భంలోను పూత మందంగా ఉండటం సరిఅని తోచినప్పుడూ అధిచిత్రణ చాలా ఉపయోగకరం పలుచని, పారదర్శక, వ్యతిగత కాంతిమయ అధిచిత్రణనే దాని స్వభావాన్ని అనుసరించి కాచీకరణం(*glaze*)మందీకరణం (*scumble*) అని అంటారు అధిచిత్రణలో నెరియలేర్పడి దగువన ఉన్న అధశ్చిత్రణం బయటికి కనబడితే అటువంటి అధిచిత్రణను కుంచె కాకర్షణం (*dragging stroke*)అని వ్యవహరిస్తారు


over pigmentation : *వర్ణాధిసక్తత*

వాడుకొనే వర్ణద్రవ్యాన్ని అనువైన రీతిలో ఉపయోగించటానికి సముచితమైన మృదు

లతా స్థిరతను సమకూర్చటానికి కావలసినంత తైలాన్ని సమకూర్చజాలని నాళికా వర్ణపు పరిస్థితిని తెలియజేసేపదం. తైలం ఎక్కువగా చేరుతుందని వర్ణనాళికా నిర్మాత వహించే అతిమాత్రపు జాగరూకతకు ఇది ఫలితం కావచ్చు ఎక్కువగా తైల భరితములైన రంగులను వాడెడి, కొందరు కళాకారులు కొన్ని మంచి నాళికా వర్ణాలను సైతం తైలపు నిష్పత్తికి మించిన వర్ణ ద్రవ్యాన్ని కలిగి ఉన్నాయని అనటం కూడా ఉంది తైలం గాలా తక్కువై తంగు రబ్బరువలె ఉండి, కరగకపోయే పరిస్థితి యేర్పడినప్పుడు దాన్ని ఘనీభవనం (*livering*) అంటారు.

ovolo . కుంభరీతి

కుంభాకారంలో ముందుకు పాదవృత్తాకారంలో పొడుచుకొని వచ్చిన చెక్కడం అందులో ఎగువన, దిగువన అడ్డుపట్టీలు ఉంటాయి కుంభాకార వక్రరేఖలో దిగువ భాగాన్ని దిగువపట్టీ వెనక్కు లోతుకుపోయి ఉంటుంది ఇట్లా కాకుండా ఆ వృత్తాకారం, గుహాకృతిలో లోపలకు ఉన్నప్పుడు దానిని పుటరీతి (*cavetts*) చెక్కడం అంటారు



కుంభరీతి స్తంభశీర్షం (ఎడమ,
పుటరీతి స్తంభశీర్షం (కుడి)

Oxford ochre : ఆక్స్‌ఫర్డ్ గైరికం

పీత గైరికంలో ఉచ్చస్థాయికి చెందింది, ఇది ఇంగ్లాండులో తయారవుతున్నది కళాకారుల వర్ణాలతో ఒకటిగా దీనికి అక్కడ మన్నన ఉన్నది

oxgall ఉక్షపిత్తం.

పశువుల పిత్తకోశాలనుంచి తీసే పిత్తరసం వల్ల తయారయ్యే ఒక చూర్ణం నీటి రంగుల చిత్రణలో క్లైదకంగా దీనికి వాడుక ఉండేది కాని ఆధునిక సంయోజిత ఉత్పన్నములు దీనికి ప్రత్యామ్నాయాలుగా ఇప్పుడు వాడుకలోకి వచ్చాయి.

ox hair · గోరోమం

గోజాతి జంతువుల చెవులనుంచి సేకరించే రోమా కళాకారులు తూలికలకు ఈ రోమాలు చక్కగా పనికివస్తాయి సేబిల్ జంతువు యొక్క రోమాలకన్నా ఇవి గట్టివి ప్రతిఘాత శక్తి కలవి అందువల్ల ఉత్తమమైన నీటిరంగు కుంచెలకు ఇవి అంతగా పనికిరావు ద్వితీయ శ్రేణికి చెందిన నీటిరంగు కుంచెలవు ఈ రోమాలతో పాటుగా సేబిల్ రోమాలను కలిపి వాడతారు అయితే గోరోమాలలోని గుణవిశేషాలను బట్టి, వాస్తుశిల్పి వాడే కర్మతూలిక (*Rendering brush*) వంటి పెద్ద కుంచెలకే దానిని వాడటం సముచితం అయినా కొందరు చిత్రకారులు, రెండవ శ్రేణికి చెందిన ఒంటి విసురు కుంచె (*single stroke brush*) ను ఎక్కువగా అభిమానిస్తారు దానిలో గోరోమాలతో పాటుగా సేబిల్ రోమాలు కూడా కలసి ఉంటాయి.

oxidation : *ఆక్సీకరణ.*

oxide : *ఆక్సైదం, భస్మం*

1 ఆక్సిజనితో ఒక మౌలికం కలిసినందువల్ల ఏర్పడే యౌగికం. ఇనుపతుప్పు, రాగి కిట్టం మొదలైనవి ఇటువంటివే

2 మార్త్రవములలో, వర్ణపదార్థాలు ఎటువంటివైనా, వాటిని అన్నిటిని సామాన్య రీతిలో ఆక్సైదములనే వ్యవహరిస్తారు

oxidizing fire . *ఆక్సైదాగ్ని; ఆక్సీకరణ తాపనం*

మార్త్రవములలో, వాడుకలో ఉన్న ఆవపు కాల్పు, ఆ కాల్పు సాగేటప్పుడు, ఆవపు వాతావరణంలో తగినంతగా (ఆక్సిజని ప్రాణ వాయువు), ఉండటానికి శ్రద్ధ తీసుకొంటారు అందువల్ల దీనికి ఈ పేరు వచ్చింది

oxyacetylene welding : *ఆక్సి ఆసితలీన; సంధాన క్రియ.*

ఆక్సిజనితో కలిసిన అసితలీనమే ఇంధనంగా ఉన్న ఒక దండదీపం (*torch*) దీనితో లోహశకలాలను అతకడం లోహశిల్పంలో ఈ ప్రక్రియ వ్యాప్తి చెందింది

oxychloride cement : *ఆక్సిక్లోరిద సిమెంట్.*

మేగ్నసైట్ శిలను, భస్మీకరించి, దానితో తయారు చేసిన రాతి వంటి ఘనపదార్థం గట్టిగా ఉండి ఎక్కువ మన్నిక కలది ఇది

oyster white · *శుక్తి శ్వేతం*

ఒక తటస్థపు ఛాయిలో ధూసరపువాకతో కనపడే తెలుపు వన్నెకు వాడుకలో ఉన్న పేరు

P

Paddle : *తాపు*

మార్త్రవంలో ఒక పని తీరు తడి మట్టిని ఒక సుషిర స్తూపంగా తీర్చటానికి గాను, ఈ పని ఉపయోగిస్తుంది గుండ్రంగా, స్తూపాకారంగా ఉండే కొయ్యదిమ్మె మట్టూ తడిమట్టి పలకను అంటిపెట్టినందువల్లనో, బల్ల పరపుగా ఉండే తాపుచెక్కతో ఆ మట్టిని చక్కగా కొట్టటంవల్లన ఈ పని జరుగుతుంది

padouk : *పాదేకము.*

అండమాను ద్వీపాలలోనూ, ఆఫ్రికా పశ్చిమ, తీరంలోనూ ఒక విధపు వృక్షజాతి నుంచి లభించే దారు విశేషం. గాఢపు ఎరుపు

రంగున ఉండే ఈ కొయ్య గట్టితనానికి పేరు పొందింది

pagoda stone : *సురవేశ్మిక*

ఒక విధపు చీనీయ చంద్రశిల, ఈ జాతిని నిలువుకోత, కోసినప్పుడు, అందులోని చారలు దాదాపుగా ఒక దేవాలయ (సురవేశ్మికా) రీతిలో కనబడతాయి

paint . *పూతరంగు; ప్రలేపం, వర్ణలేపం; రంజకలేపం, వర్ణకం విలేపం*

ఒక ద్రవంలో ఒక వర్ణం కలిపి వర్ణపదార్థాన్ని చక్కగా నూరి అందులో కణాలు చక్కగా విడివిడిగా ద్రవంలో వ్యాపించేట్లు చేయగా, గరిటజారుడు రీతిగానో, ముద్దరీతిగానో తయారై, పూతకు పనికివచ్చే ద్రవ్యం పూతపూసిన వస్తువుకు గట్టిగా అంటి పెట్టుకొని, ఆ వస్తువును, ఒక రంగును రక్షణను కల్పించటానికి ఇది పనికి వస్తుంది. ఇటువంటి పూతరంగు తయారీలో ద్రవంతో కలిపిన వర్ణపదార్థాన్ని గట్టిగా నూరటం ఆత్యావశ్యకం ఇందువల్ల వర్ణపదార్థకణాలువిడివిడిగా చెదరిద్రవంగా వ్యాపించటానికి అంటే ద్రవంలో అంతటా ఒకే తీరుగా వ్యాపించిఉండటానికి వీలుకలుగుతుంది అప్పుడు కరళ్ళుగాని, సుద్దలుగానీ అందులో ఉండవు ఈ పూతరంగుల తయారీలో ఒక విధమైన మిల్లులు (తిరగలి యంత్రములు) వాడుకలో ఉన్నాయి. ఈ మిల్లులు వర్ణాలను నూరటంలో వర్ణద్రవ్యపు మూలకణాలపరిమాణానికి ఎటువంటి భంగమూరాదు కణాలను ఆ మిల్లులు ధ్వంసం చేయవు తగిన ఒత్తిడిని కలిగించటం మాత్రమే ఆ మిల్లులలక్ష్యం వాడేకళాకారులుతైలవర్ణాలవంటి ముడివాటపు పూతరంగులు రోలరు మిల్లుల్లనే తయారవుతుంది దానికన్నా ఎక్కువ జారుడుగా ఉండే పూత రంగులను బాలు మిల్లుతో తయారుచేయవచ్చు అయినా ఈ పూత రంగులను ఏ కొద్ది ప్రమాణంలోనో తయారు చేయదలచినప్పుడు పొత్రాన్ని పలకరాతిని ఉపయోగించి, చేత్తో తయారు చేసుకోవచ్చు.

point box · *ప్రలేప పేటిక*

painter : *చిత్రకారుడు; చిత్రలేఖకుడు; రంగాజీవుడు, రంగాజీవి; చిత్రల్లుడు, చిత్రజనుడు*

painterly : *వర్ణ ప్రశస్త*

1 తూలికా భంగమున రాటుదేరిన పనితనాన్ని, తూలికపైనా వర్ణమాధ్యమంపైనా తగిన అదుపుదలను కలిగి ఉండటాన్ని సూచించే సాంకేతికోత్ప్రష్టతను, వర్ణాల పొందికను సంతరించడంలో రూపొందే మనోరంజకతను కలిగిన కళా రచనగూర్చి చెప్పేటప్పుడు వాడే విశేషణం అత్యుత్తమ స్థాయికి చెందిన సాంకేతిక, సౌందర్య భావనా ప్రమాణాలకు అనుగుణంగా చిత్రంలోని ప్రతి అంశాన్ని అంతస్సారంతోసహా రూపించే కళారచనకు కూడా విశ్లేషణంగా ఈ పదాన్ని వాడవచ్చు.

2 చిత్రలేఖనంలో, శిల్పంలో, వాస్తువులో రూపాన్ని నిరూపించటంలో సాధనంగా రేఖకన్నా స్థాయి రాశులకు ఎక్కువ

ప్రాముఖ్యాన్ని కల్పించటాన్ని తెలియజేసే పదవిశేషం తాను రచించిన 'కళాచరిత్రలో ముఖ్య సూత్రాలు' (*principles of art history*-1905) అనే అర్థమిచ్చే పేరుగల గ్రంథంలో ఈ పదాన్ని-అంటే దీనికి మూలమైన మేలేరిష్ అనే జర్మన్ భాషాపదాన్ని-హెన్రిఖ్ వూల్ఫ్లిన్ మొట్టమొదట ఉపయోగించాడు ఇటువంటి చిత్రం,ఆ రచయిత అభిప్రాయంలో రూపీకరణను తెలియజేసే రేఖాకారుడి పనితనం మీద కన్నను రంగుతావుల లేదా కాంతి వెలుగుల నైకట్యంపైనే ఎక్కువ ఆధారపడి ఉంటుంది ఇందులో బాహ్యరేఖారీతి స్పష్టంగా అంతగా లేకపోవడంవల్ల ద్రష్ట యొక్క దృష్టి చిత్రణయందు అంతటా విచ్చలవిడిగా చరించగలుగుతుంది అందుచేత చిత్రంలో ఒక విధమైన గతిశీలతాభ్రమ స్ఫురిస్తుంది. రెంబ్రాన్ట్ రచనలలో ఈ గుణవిశేషం సారభూతంగా కనపడుతున్నదని వూల్ఫ్లిన్ భావించాడు 15, 16వ శతాబ్దాలలో అభివృద్ధిని పొందిన తైలచిత్రణ ఈ విధమైన శైలికి చాలా అనుకూలంగా ఉండేది జిగురు రంగుల మాధ్యమంవల్ల సాధ్యంకాని పద్ధతిలో లేతఅంచుల రూపాలను తైల వర్ణాలలో రూపించ గలగటం ఇందుకు ముఖ్యకారణం

painter's etching : *చిత్రక సూచీక్రియ.*

తొలి అచ్చు ముద్రకు పర్యాయ నామం, కాని ఇది ఇప్పుడు వాడుకలోలేదు


paint film · *లేపపటలం; చిత్రపటలం.*

painting · *వర్ణచిత్రణ; చిత్రణ; రంగుపూత; చిత్రలేఖనం; సమాలంభనం.*

ఒక ఉపరితలానికి, లేదా భూమికకు పూత రంగును కుశలతతో పట్టించి, తద్వారా సౌందర్య స్ఫోరకమైన ఒక రచనను సృష్టించే ప్రక్రియ చిరస్థాయి సౌరణి చిత్రాలనుగానీ, కుడ్య చిత్రాలనుగానీ రచించటానికి ఆమోదితములైన ప్రముఖ సాంకేతిక ప్రక్రియలు ఈ రీతిగా ఉన్నాయి: 1 తైలవర్ణం; 2. జిగురు రంగు; 3. నీటిరంగు; 4 గహన పర్ణం; 5 పింఢి రంగు 6 పాలిమార్ రంగు 7. భిత్తి చిత్రణ 8 దాహ చిత్రణ. పైవాటి నుంచి తన అభిరుచిని అనుసరించి, తన చేతిలో ఉన్న పనికి తగి ఉండటం గమనించి, తాను పొందదలచిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని, చిత్రకారుడు తనకు తగిన ప్రక్రియను, సామగ్రిని, పనిచేసే పద్ధతులను నిర్ణయించుకొని చేపడతాడు.

painting knife . *పూతకత్తి.*

పలచగా ఉండి, అటూఇటూ వంచటానికి వీలుగా ఉండే పదనుక్కు బద్ద. దీని అగ్రం కొన్నింట గుండుదేరి ఉండటం ఉందిగాని తరచుగా అది పొడవుసాగి, చివరన త్రిభుజా



పూతకత్తులు

కారంగా ఉండి, గుండుగా కొనదేలి ఉంటుంది. రంగుతా పీ చిత్రణ అనే ప్రక్రి

యలో ఇది పనికి వస్తుంది సాధారణపు రంగు తాపీతో రంగు పదార్థాన్ని అవ్యంగా నిర్దిష్టరీతిలో కావలసిన అల్ప ప్రదేశంలో చేర్చటానికి వీలుండదు ఇటువంటి సందర్భంలో పూతకత్తి బాగా ఉపయోగిస్తుంది 19వ శతాబ్ది ఉత్తరార్ధంనుంచి ఇది వాడుకలో ఉన్నది.

painting medium : **ప్రలేప మాధ్యమం**

paint quality : **ప్రలేప లక్షణం**

ఒక తైల చిత్రంలో ఉపరితలపు చక్కదనాన్ని వర్ణించేటప్పుడు వాడే పదం. మాధ్యమాన్ని చక్కగా గుర్తెరిగి ఉపయోగించే కుశలతను ఈ పదం తెలియచేస్తుంది ఏ రకపు రంగుకైనా ఈ పదాన్ని వాడే వీలున్నా సాధారణంగా అది తైలచిత్రణకే వాడబడుతున్నది. ప్రలేప లక్షణం అనే ఈ పదం కళాకారుడి ప్రజ్ఞా పటిమకు సంబంధించినదేగాని, వర్ణ సామగ్రికి చెందింది కాదు.

paint remover **వర్ణ హారి**

గోడలపైనుంచి, గృహోపకరణ సామగ్రిపై నుంచి, లేదా ఇటువంటివే అయిన తదితర రకముల నుంచి,పాతబడిపోయి గట్టిపడిన రంగుపూతను తొలగించటానికై వాడే ఒక ద్రవ విశేషం, లేదా పిష్ట యౌగికం ఇది సాధారణంగా రంగులమ్మే దుకాణాలలో లభిస్తుంది అటువంటి పాత రంగుపూతలపై ఈ వర్ణహారిని మొదట పైపూతగా పట్టిస్తారు. తర్వాత ఆ పూతను కొంతకాలం ఆరనిస్తారు ఆ మధ్యకాలంలో వర్ణహారిలోని పదార్థాల చర్యవల్ల పాతపూత కరగిపోతుంది అప్పుడు పలచని బద్దరేకుతో ఆ పైపూతను గీచివేస్తారు చాలా వర్ణహారులలోని అంతర్గత ద్రవ్యాలు చర్మరోగాలు సంక్రమింపజేసేవి కావటంవల్ల వాటిని తగిన జాగ్రత్తతో వాడవలసి ఉంది ఆ అంతర్గత ద్రవ్యాలనుంచి విషభరిత వాయువులు వెలువడే అవకాశం కూడా ఉంది. కాబట్టి గాలి వెలుతురులు బాగా తగిలే అవకాశమున్న ఉపరితలాలకు-అంటే ముఖ్యంగా ఇంటి బయటి తలాలకు-మాత్రమే ఈ వర్ణహారులను ఉపయోగించవచ్చు వీటిని చిత్రకారులు, తమ చిత్రాల రంగుల తుడిచివేతకు ఏనాడూ ఉపయోగించరు

paint standard : **వర్ణక ప్రమాణం.**

కళాకారుల తైలవర్ణాలకు వాణిజ్యప్రమాణ నిర్ణయం (***commercial standard for artists oil paints* CS 98-62**) అనే దానికి ప్రజాసామాన్యంలో వాడుకలో ఉండే సంక్షిప్తనామం కళాకారులు వాడదగిన తైల వర్ణాలు ఉత్తమస్థాయిలో ఉండటానికి కావలసిన కనీసమైన గుణవిశిష్టతలను నిర్ణయిస్తూ, ప్రామాణికములగు నిర్దేశాలను ఇందులో పొందుపరచడం జరిగింది యు స్టేట్ ప్రభుత్వపు వాణిజ్యశాఖ ఈ ప్రమాణ నిర్ణయాన్ని చేసింది. రంగుల తయారీదారులూ, కళావ్యవస్థల ప్రతినిధులూ ప్రమాణ నిర్ణాయక జాతీయ మండలి (***National Bureau of Standards***) తమకు తామే ముందుకువచ్చి ఈ ప్రమాణాలను అంగీకరించి, అమలుకు తెచ్చారు కాలానుగుణంగా ఇది మార్పులు కూడా పొందింది తెలియవచ్చినంతవరకూ అటువంటివాటిలో చివరది 1962లో జరిగింది. దీనికి కాలానుగుణంగా మార్పులు చేయటానికి, ఒక స్థాయీసంఘం ప్రభుత్వ ప్రోత్సాహంతో

పనిచేస్తున్నది. ఈ ప్రమాణాలను అంగీకరించే వ్యక్తి ,తాను తయారుచేసే వర్ణనాళికలపై, తామనుసరించిన నిర్దేశపు సంఖ్యను, అందుకై తాను పూచీవహించిన విషయాన్ని తెలియ జేయాల్సి ఉంటుంది ఈ ప్రమాణ నిర్ణయం వల్ల వర్ణ ద్రవ్యాల నామ్నీకరణలో హేతుబద్ధమైన ఒక విధానం అమలులోకి వచ్చింది.

paint vehicle : *ప్రలేప వాహిక.*

palatial building ప్రాసాదం

pale : *పాండుర.*

palette : *వర్ణఫలకం; రంగు పలక; రంగు పత్రం; వర్ణపత్రం.*

1. అండరేఖాకృతిలోనో, లేదా బద్ద వాటుగానో నిడివిమీరి ఉండే ఒక ఫలకం దీనికి బొటనవేలు దూర్చి, పట్టుకొని ఉండటానికై, దీనికి ఒకవైపున అమరిక ఉంటుంది. ఈ ఫలకంపై చిత్రకారుడు తన రంగులు అమర్చి ఉంచుకొంటాడు ఈ పలకను తేలిక చెక్కతో, సాధారణంగా తయారుచేస్తారు; అల్యూమినియంతోనో, ప్లాస్టికుతోనో ఈ కాలంలో కొందరు తయారు చేస్తున్నారు కొయ్య పలకలలో సైతం నల్లకర్రతో చేసిన వాటిని కొందరు అభిమానిస్తారు కొందరు లక్కవార్నిషు వేసిన తెల్ల పలకలను, లేదా తటస్థవర్ణపు పలకలను వాడతారు ఒక్కొక్కప్పుడు ఇటువంటి పలకకు బదులుగా కొందరు చిత్రకారులు, పై భాగంలో గాజు లేదా చలువరాయి పరుపుడు కలిగిన మేజాలనే, తమ రంగులను అమర్చటానికి వాడుకొంటున్నారు. (చూ : *arm palette; disposable palette*)


2. వర్ణచిత్రణకు సంబంధించిన ప్రక్రియలో, లేదా పద్ధతిలో, లేదా మాధ్యమాలలో వాడదగిన, లేదా వాడటానికి లభ్యమయ్యే రంగులన్నిటికీ సమాహారనామం

3. ఒకానొక ప్రత్యేక చిత్రాన్ని రచించటానికై తాను వాడాలని నిర్ణయించుకొన్న రంగులన్నిటికీ కళాకారుడు వాడే సామూహిక నామం.

4. చూ *potter's palette*

palette cup : *ఫలక స్థాలి.*

ఒక చిన్న గుండ్రటి గిన్నె; దీన్ని సాధారణంగా అల్యూమినియంతో చేస్తారు. ఇటువంటిది ఒక గిన్నెగాని, రెండు గిన్నెలు గాని, ఎంచబడిన ఒక సన్నని లోహపు బద్దకు అతుకబడి ఉంటాయి. ఈ గిన్నెలతో అతుకబడిన బద్దను, వర్ణ ఫలకపు అంచుకు బిగించి ఉంచే ఏర్పాటు ఉంటుంది. వర్ణఫలకాన్ని వాడుకొనే చిత్రకారుడికి, పని చేసేటప్పుడు అవసరమైన ప్రతి సమయంలోనూ, తూలికను ముంచుకొని తీయటానికి అనువుగా కర్పూరతైలమును, లేదా వేరొక మాధ్యమమునూ ఈ గిన్నెలలో ఉంచుతారు




జమిలి ఫలకస్థాలి

ఇటువంటి ఫలక స్థాలికే బ్రిటనుదేశంలో డిప్పర్ (*dipper*), లేదా డిప్పర్‌కప్ (*dipper cup*) అనే పేరుంది

palette knife : *రంగుతాపీ; ఫలకచ్ఛురిక*

పదనుక్కుతో చేసి, బద్దదేలి, చివరన గుండుగా కొనదేరి ఉండే-తాపీ-వంటి-ఒక పరికరం గట్టి కొయ్యపిడిలో ఇది బిగించబడి ఉంటుంది. దీనిలో సూటిబద్ద రీతిలోను, చివర కొనసాగి ఉండే రీతిలోను రెండురకాలున్నాయి. వీటిలో ప్రతి రకంలోనూ ప్రమాణభేదాలు అనేకమున్నాయి. కళాకారులు సాధారణంగా వాడే వాటి బద్దలు 3 మొదలు 4 అంగుళాల నిడివిలో ఉంటాయి ఇందులో పిడులతో సూటిగా అమరేవి కొన్ని ఉంటాయి. అట్లాకాక కొన్ని, పిడిలో దూర్చే చోట, కోణంగా పైకిలేచి ఉంటాయి ఈ రెండో రకపు వాటిని వాడేటప్పుడు పిడిని పట్టుకొన్న పిడికిలి వేళ్ళకు రంగు తగలకుండా ఉంటుంది వర్ణఫలకంనుంచి రంగును అందుకోవటానికీ, ఎక్కువగా వర్ణ రంగును గీకివేయటానికీ, తైలంతోనో ఇతర వాహకాలతోనో రంగుల కలపటానికీ, శాటికపై రంగు పూతను సమపాళంగా నెరపటానికి ఈ రంగుతాపీ పనికి వస్తుంది అయితే పైన చెప్పిన పనుల్లో చివర దానికి రంగుకత్తి (*painting knife*) బాగా పనికి వస్తుంది. దీర్ఘకాలం ఒక రంగుతాపీని వాడినప్పుడు దానిబద్ద అంచులు అసాధారణంగా వాడిదేలే ప్రమాదం ఉంది. కాబట్టి అప్పుడు అటువంటిదాన్ని పారేయాలి



రంగు తాపీలు

palette-knife painting : *రంగుతాపీ చిత్రణ*

తూలికతోగాకుండా బద్దపాటు పరికరంతో తైలవర్ణాలను చిత్రరచనలోవాడే ప్రక్రియ ఈ ప్రక్రియకు ఎక్కువగా పనికివచ్చేది రంగుకత్తి; ప్రత్యేకంగా ఇటువంటి ప్రక్రియ కొరకై అది రూపొందించబడింది వర్ణ ఫలకంపైన రంగులను భారీయెత్తున కలపటానికి వాడదగిన రంగుతాపీ ఇటువంటి చిత్రణకు అంతగా పనికిరాదు ఈ విధంగా బద్దపాటు పరికరం సాయంతో రంగును పట్టించడం లేదా పరిచిన రంగును సరిచేయటం అనేవి 17వ శతాబ్దం నాటికే అమలులో ఉన్నట్లు తెలుస్తున్నది. కాని రంగుతాపీ చిత్రణ అనేది ఒక ప్రత్యేక ప్రక్రియగా పరిగణనం పొందటం 19వ శతాబ్ది మధ్యభాగంనుంచి-అంటే వాణిజ్య దృష్టితో రంగులను ప్రమాణీకరణనుచేసి, అటువంటి వాటిని నాళికల రూపాలలో విక్రయించడం మొదలైనప్పటి నుంచి-మాత్రమే మొదలైంది.

palette, limited or palette, restricted
చూ *restricted palette*

palimpsest : *పునర్మార్జితం.*

ఒకసారికన్నా ఎక్కువగా తిరిగి తిరిగి వ్రాయటానికి ఉపయోగించే చర్మ పత్రానికి ఈ పేరు మొదట వినియుక్తమైంది. ఒక చర్మపత్రంపైన వ్రాసిన వ్రాతను కడగటం, రుద్దివేయటం, విసర్జీకరించడం లేదా వీటి అన్నిటి, కొన్నిటి కలయికవల్ల తొలగించవచ్చు. అప్పుడు ఆ చర్మంపై తిరిగి దేన్నైనా


వ్రాయవచ్చు. చర్మపత్రాలు కాలక్రమాన, కావలసిన మొత్తాలలో లభించక వాటికి కరవు ఏర్పడినప్పుడు, ఇటువంటి పునర్మార్జిత పద్ధతి గ్రీకుల కాలంలోనే అమలులోకివచ్చి రోమన్ యుగంలోనూ, తరవాత మధ్య యుగాలలో కూడా ఆదరణ పొందింది. ఈ పద్ధతివల్ల పాతకాలపు కొన్ని విలువైన పత్రాలు లుప్తమవుతాయని భయమేర్పడి, పునరుజ్జీవన యుగంలో ఆ పద్ధతిని చట్టరీత్యా నిషేధించినా ఆ చట్టం బాగా అమలులోనికి వచ్చే వరకు చాటుమాటుగా ఈ పద్ధతి కొనసాగింది ముద్రణ వచ్చిన తరవాత చర్మపత్రాలకు సంబంధించిన ఈ ప్రక్రియ అంతమొందినా, 'పునర్మార్జితము' అనే పదానికి విస్తృతార్థం కలగజేసి-తిరిగి వాడిన శాటికకూ, ఫలకానికీ లేదా పత్రానికీ-కళారంగంలో ఇది వాడటం జరిగింది ఇందువల్ల ఒకసారి చిత్రం గీసిన శాటికపైన, ఆ చిత్రాన్ని మరుగుపరస్తూ వేరొక చిత్రాన్ని రచించినా లేదా ఒకవైపు చిత్రాన్ని రచించిన తరవాత, దానిని బోరగిల తిప్పి రెండో వైపున ఇంకొక చిత్రాన్ని రచించినా అటువంటి శాటికను 'పునర్మార్జితం అనటం పరిపాటి అయింది స్మారక చిహ్నంగా ఒక ఇత్తడి రేకుపై ఒక లేఖనాన్ని రచించి, ఆ తరవాతి కాలంలో ఆ రేకు తిప్పివైచి వేరొకరి స్మారకంగా అందు వేరొక లేఖనాన్ని వెలయించినప్పుడున్నూ అటువంటి ఇత్తడి ఫలకాన్ని 'పునర్మార్జితం' అంటారు

palladium leaf : *నక్షత్రక పత్రం.*

పత్రరంజన ప్రక్రియలో వెండిలాగా మెరుపు కలిగించటానికి వాడే, సన్నని లోహపత్రం ఇందుకు ఉపయోగించేది పల్లేడియం (నక్షత్రకం) అనే ఒక ప్రత్యేక లోహం. ఇది రసాయనిక శాస్త్రరీత్యా ప్లాటినమ్ వర్గానికి చెందింది. వెండికి గల మిలమిల మెరుపుకన్నా దీని మెరుపు తక్కువ అవటం నిజమే ఆదీగాక దీనిలో సీసపు రంగువాక కూడా కనపడుతుంది. అయినా, సాధారణపు ఉష్ణోగ్రతా పరిస్థితులలో వెండిలాగా ఇది రంగు మాసిపోదు కాబట్టి చిరస్థాయిగా ఉండాలని ఆశించే వాటి సందర్భంగా, వెండికి బదులుగా దీన్ని తరచుగ వాడుతున్నారు

palmette : *తాళవృంతాలంకృతి.*

ఒక సాంప్రదాయిక అలంకృతి విశేషం: తాటియాకును పోలి, దిగువన ఒక నిర్దిష్ట బిందువు నుంచి నాలుగు పక్కలకు దీనిలో రేకులు చిమ్మినట్లుంటాయి సాంప్రదాయిక వాస్తువులో ఇటువంటి అలంకృతికి ఎక్కువ



తాళవృంతాలంకృతి

ఆదరణ ఉండేది గ్రీకులు తమ శిల్పాలలో రూపించిన పత్రపుష్పాలంకృతులలో ఈ తాళవృంతాలంకృతి తరచుగా కనపడుతుంది

panel . ఫలకం.

చిత్రాల రచనకు అనువుగా ఒక భూమికను సంతరించుకొని చదునుగా, గట్టిగా ఉండి చిత్రణకు ఆధారంగా ఉండేది ఇది కొయ్య పలకగా ఉండవచ్చు; లేదా కుడ్యంతో మై ఉండవచ్చు తెల్లలప్పం పట్టించిన ఫలకాలను సాధారణంగా జిగురు వర్ణాల చిత్రణకు వినియోగిస్తారు అయినా వీటిపైన తైలచిత్రణ కూడా చేయవచ్చు ఈ విధంగా తైలచిత్రణను చేయదలచేటప్పుడు ఆ ఫలకం పైన మొదట తైలభూమికను ఏర్పరచేదరు ఫలకాల భూమికలో శాంతవతను నెలకొల్పటానికి వీలున్నా, శాటికను కాదని దీన్ని అభిమానించే పలువురు చిత్రకారులు ఫలకం నునుపుగా, గట్టిగా ఉండాలనే కోరుతారు. శాటిక కన్నా కొయ్యఫలకం గట్టితనంలో మిన్నకావటం వల్ల శాటిక కన్నా ఎక్కువ కాలం మని ఉండగలదని కొందరి అభిప్రాయం; కాని, మ్యూజియాలలోని కళాఖండాల పరిరక్షకులు - కాలగతిలో వచ్చే మార్పులవల్ల - శాటికారచన అయినా, ఫలకరచన అయినా ఒకే తీరుగా దెబ్బతింటాయని అంటారు

panel painting : ఫలక చిత్రణ

Pannetier's green పన్నేషియర్ హరితం

పాలాశికకు ప్రాచీననామం, దీన్ని మొదట కనుక్కొన్న వ్యక్తి పేరిట ఈ వ్యవహరణ ఏర్పడ్డది కాని ఇప్పుడు ఇది వాడుకలో లేదు

panorama సకలదృశ్యం; పరిదృశ్యం

1 ఒక విశాల భూతలాన్ని, దాంట్లో ఏదీ తప్పిపోకుండా చూసేటప్పటి దృశ్యం

2 18,19 శతాబ్దాలలో ప్రదర్శన చిత్రాలకై అవలంబించిన ఒక ప్రక్రియ విద్యాబోధనకేగాక వినోదానికి కూడా అది ఆ కాలంలో ఉపకరించి, ప్రజానీకపు మన్ననను ఆర్జించింది. ఇందులో నిరంతర రీతిలో ఒక ప్రదేశపు చిత్రణ, అతి విస్తృతంగా సాగేది ఒక్కొక్కప్పుడు ఇది ఒక ప్రయాణంతో ముడిపడ్డట్లు చిత్రితమయ్యేది దీన్ని అతిదీర్ఘమైన శాటికపై చిత్రించి, ఆ శాటికను చుట్టగా చుట్టిఉంచి, ప్రదర్శించవలసి వచ్చినపుడు ఆ శాటికను గది గోడలకు మూడి పరచి పరచేవారు. ఇటువంటి శాటికా ప్రదర్శనంలో, అందులోని విషయాలను వివరించే ఉపన్యాసకులూ, సందర్భోచితంగా పాటలు పాడేవారూ ఉండేవారు ఒక విధంగా ఇవి ఆ తరవాతి కాలపు చలనచిత్రాలకు మార్గదర్శకాలైనట్లు భావించవచ్చు


pantheon . దేవస్తోమం; సర్వదేవాలయం

గ్రీకుల ప్రాచీన వాస్తువులో దేవతల కందరికి అంకితమైన ఒక ఆలయం ఒక మతానికి చెందిన దేవతలందరినీ, లేదా కొందరిని ఒకే ఒకచోట రూపొందించటానికి కూడా ఈ పదం వాడతారు

pantograph . ప్రతిలేఖిని, రూపవివర్తిని

ఒక కళారచనకు ప్రతికృతిని తీర్చటానికీ, ఆ రచనను విపులీకరించటానికీ లేదా తగ్గించి చూపటానికీ పనికివచ్చే పరికరం కొయ్య లేదా అనువైన ఇంకొక ద్రవ్యంతో తయారైన నాలుగుబద్దలు, ఒక చతురంగా రూపొందేట్లు మడతబందులవల్ల సంధింపబడినప్పుడు

ఇది రూపొందుతుంది అట్లా చదరంగా



ప్రతిలేఖిని

రూపొందేటప్పుడు ఒక బద్దపై ఇంకొకబద్ద నిడివిసాగి పైన ఉండటం సంభవించి, ఆ చదరాన్ని కావలసిన ప్రమాణానికి సర్దుకొనే వీలు ఉంటుంది. ఇది చాలా ప్రమాణాలలో లభిస్తుంది

Papal cross : ***పోపు సిలువ.***

లాటిన్ సిలువలలో ఒకటి ఈ సిలువలోని అడ్డుకడ్డీకి పైన దానికి సమాంతరాలుగా అదనంగా రెండు అడ్డుకడ్డీలు ఉంటాయి అయితే ఇందులో పైన ఉండేది కిందిదాని కన్నా పొడుగు తగ్గి ఉండగా, ఈ రెంటిలో ఏదీ మొదటి అడ్డుకడ్డీని మించిన నిడివిలో ఉండదు పోపును ఊరేగించేటప్పుడు ఇటువంటి సిలువను ఆయన ముందుంచి తీసుకొని పోతారు

paper : ***తంతుపత్రం.***

వివిధములైన చెట్ల పీచులను కలద్రొక్కి–బిళ్ళగా, చదునుగా, సన్నగా తీర్చిదిద్దగా ఏర్పడే ఒక విధపు కాగితం. ఆలేఖనంలో, నీటిరంగుల చిత్రణ, లోపిష్టక చిత్రణలో, గ్రాఫిక కళా సాంకేతిక రీతులలో సమాహార భూమికగాను, ఆలంబనంగాను ఇది పనికి వస్తుంది.

paper dimensions : ***కాగితాల పరిమాణాలు.***

నీటివర్ణపు కాగితాలూ, ఆలేఖ్యపు కాగితాలూ అనేక ప్రామాణిక పరిమాణాలలో విభిన్న నామాలతో, లభిస్తున్నాయి. ఇటువంటి వాటిలో ఉత్తమమైనవి చేతిపనివల్ల తయారవుతూ ఉండటంవల్ల వాటి కొలతలలో కొన్ని హెచ్చుతగ్గులు తప్పక ఉంటాయి అందువల్ల ఈ దిగువ ఇచ్చిన పరిమాణాలను ఆందాజు కొలతలుగా మాత్రమే గ్రహించాలి ఈ కొలతలు అంగుళాలలో ఇవ్వడం జరిగింది. పేర్లు సాంప్రదాయిక రీతిని అనుసరించాయి. డెమీ 15 × 20; మీడియమ్ 17 × 22; రాయల్ 19 × 24; సూపర్‌రాయల్ 19 × 27; ఇంపీరియల్ 22 × 30: ఎలెఫెంట్ 23×28 డబల్ ఎలెఫెంట్ 27 × 40; యాంటిక్వేరియన్ 31 × 53 (చూ : *water colour paper*)

paper - stencil method : ***పత్ర - తైజస ప్రక్రియ.***

కాగితపు ముక్కల నుంచి, తైజస రేఖాంకనమును (*stencil design*) తయారు చేసి, అటువంటి దానిని ఉపయోగించి కొన సాగించే కౌశేయ యవనికా ప్రక్రియ మూల రేఖాంకనంపై ఒక ప్రత్యేకపు కోవకు చెందిన పారదర్శిక, తైజస వస్త్రం మొదట ఉంచి, రేఖాంకనంలో ముద్రణకు ఉద్దిష్టాలైన ప్రదేశాలను, ఆ పత్రంపై ఒక తైజసచ్ఛేదిని సాయంతో అనులేఖనం చేస్తూ ఛేదిస్తారు అప్పుడు కౌశేయ యవనికను తైజసం పైకి దించి, ఒక ప్రత్యేక పరికరం ద్వారా ఆ యవనికపై మందపు రంగుపూతను గట్టిగా

పూస్తారు. వీటివల్ల రేఖాంకనం కలిగిన తైజసం, యసనిక దిగువ భాగానికి గట్టిగా అంటుకొని నిలిచి ఉంటుంది. అప్పుడు ముద్రించవలసిన ప్రదేశాల రేఖాంకనాన్ని తైజసం నుంచి తొలగించగా, దానిలోనుంచి లోనికి రంగు చొరబారటానికి వీలేర్పడుతుంది. వేర్వేరు రంగులు కలసిన అచ్చు కావలసినప్పుడు ప్రతి రంగుకు ఒక్కొక్క తైజసాన్ని, ఛేదించవలసి ఉంటుంది.

పై ప్రక్రియలో ప్రత్యేకపు పారదర్శకపు తైజస పత్రానికి బదులుగా తెల్లటి సన్నని బాండు కాగితాన్ని కూడా వాడవచ్చు. అయితే సాధారణపు అనులేఖన పత్రాన్ని (*tracing paper*) వాడకూడదు. అవసరమైతే, తగినంతగా పారదర్శకంగా చేయటానికి తైజస పత్రంపైనా లేదా బాండు కాగితంపైనా కావలసినంతగా కర్పూరతైలాన్నో, కిరోసిను నూనెనో రుద్ది దాన్ని ఎక్కువ పారదర్శకంగా చేయవచ్చు.

ఈ ప్రక్రియలో నీటి రంగులు అంతగా ఉపయోగపడవు.

papier mache . *పత్రపిష్టం. కాగితపుగుజ్జు; పత్రాస్తర ప్రక్రియ*

రూపీకరణకు పనికివచ్చే ఒక పదార్థం, కాగితాన్ని చిన్న చిన్న ముక్కలుగా చింపి, తొక్కి ముద్దచేసి, ఒక బంధకంలో తగిన రీతిలో కలపగా ఇది తయారవుతుంది. ఆ బంధకం-గంజి, పిండి, లేదా గోధుమ బంక (*dextrin*) లలో ఏదైనా-కావచ్చు. అలంకారికములుగా ఉండి, సాధారణపు వాడుకలో ఉండే కొన్ని వస్తువుల తయారీకి దీన్ని ఉపయోగిస్తారు. దీనితో తయారైన అటువంటి వస్తువులకు, సాధారణంగా రంగులు వేయటమూ వార్నిషు పూయటమూ జరుగుతుంది. 'పేపియర్ మాచీ' అనేది ఫ్రెంచిభాషా పదం; దాని అర్థం నమిలిన కాగితం.

papiers colles . *ఖండపత్ర ప్రక్రియ.* (చూ *collage*)

papyrus . *పపైరం; నలపత్రం; తుంగకాగితం.*

క్రీ. పూ. 3000 మొదలుగా క్రీ. శ. 4వ శతాబ్ది వరకు ప్రాచీన ఈజిప్టులోనూ, దాన్ని అనుసరించిన కొన్ని తత్సమీప పాశ్చాత్య దేశాలలోనూ వ్రాతపనికై ఉపయుక్తమైన ఒక విధమైన కాగితం. తుంగవంటి ఒక నీటిమొక్క కాడం పైపొరలను తీసి, నిలువుగానూ, అడ్డంగానూ, వాటిని అమర్చి, ఒత్తి ఒక దళసరి కాగితంలాగా రూపొందించి, దానిపై ఆ ప్రాచీనులు వ్రాసేవారు. ప్రస్తుతం ఈ జాతి తుంగమొక్కలు సూడాన్ దేశంలో మాత్రమే ఉన్నాయి. క్రీ. శ. 4వ శతాబ్దంలో చర్మపత్రం (*parchment*) వాడుకకు రావడంతో పపైరపు వాడుక అంతరించింది.

paraffin : *మెరుగు మైనం.*

అర్ధపారదర్శకమైన ఒక విధపు తెల్ల మైనం. పెట్రోలియంను శుద్ధిచేసే సందర్భంలో లభించే ఉపోత్పన్నాలలో ఇది ఒకటి. ఇది ఎటువంటి రాసాయనికపు క్రియకూ సులభంగా లొంగదు. వనస్పతితైలాల,

జంతుతైలాల లక్షణాలకన్నా ఖనిజతైలాల లేదా పెట్రోలియము లక్షణాలే ఎక్కువగా ఇందులో కనపడుతాయి బజారులలో ఇది పలురకాలలో లభిస్తుంది. వాటి ద్రవీభవన బిందువులు- వాటి వాటి గుణ భేదాలను అనుసరించి-50° సెంటీగ్రేడ్ నుంచి 60° సెంటీగ్రేడ్ వరకు ఉంటాయి సాధారణపు మెరుగు మైనానికి లలిత కళలలో ఎటువంటి స్థానమూ లేదు. కాని శుద్ధిచేసిన రకాలు - మైక్రోక్రిస్టలైన్ వేక్స్, కెరెసిన్ వంటివి-మాత్రం మైనపు యౌగికాలలోను, అధిసక్తకములలోను, వాడుకలో ఉన్నాయి

parallel ***సమాంతర; సమానాంతర***

parallel perspective ***సమాంతర దృష్టిప్రక్రమగతి, సమాంతర దృష్టిప్రక్రమత; సమాంతర దృష్టిక్రమత, సమాంతర దృగ్గతి***

చిత్రతలానికి సమాంతరంగా, ఒక ముఖోపరితలం కుదురుకొని ఉండేట్టు ఉన్న ఒక దీర్ఘచతురస్ర ఘనరూపాన్ని పర్శించేటప్పటి రేఖాగత దృష్టిప్రక్రమ గతి ఆ విధంగా ఆ ఘనరూపం ఉన్నప్పుడు ఆ ఒక్క ముఖమూ సంపూర్ణంగా ద్రష్టకు కనపడుతుంది అటువంటి సందర్భంలో, ఆ వస్తువు యొక్క ఆయతనాలలో రెండిటిని నిరూపించే రేఖలు చిత్రతలానికి సమాంతరంగా ఉండి, ఆ కారణంవల్ల పరస్పరం సమాంతరంగానో, లంబంగానో అమరుతాయి. ఈ రేఖలు తిరోగతి, తిరోహిత బిందువులో పర్యవసించవు; కాని వస్తువులో కొంత వరకు దృశ్యమయ్యే ముఖం లేదా ముఖాంతమూ, దృశ్యాలు కాని ముఖాన్ని అనూ వెంబడిన నిరూపకరేఖలు తిరోగమన క్రమంలో, చక్రవాళ రేఖ దగ్గర ఒక తిరోహిత బిందువులో సంగమిస్తాయి ఇట్లా తిరోగమించే రేఖలు, చిత్రతలంతో ఒక నిర్దిష్ట కోణాన్ని చేస్తూ పోతాయి అటువంటి కోణం-చక్రవాళ రేఖతో అనుసంధించి చూచినపుడు- ఆ వస్తువు యొక్క ఉనికి ఉండే తీరుపై ఆధారపడి ఉంటుంది ఇటువంటి దృష్టిప్రక్రమ గతిలో తిరోహిత బిందువు ఒక్కటే ఉంటుంది. కాబట్టి దీన్ని ఏక బిందు దృష్టిప్రక్రమ గతి అని కూడా అంటారు.

parallel rule : ***సమాంతర రేఖిణి.***

యాంత్రికాలేఖనంలో, పెక్కు సమాంతర రేఖలను త్వరగా గీయటానికి ఉపకరించే ఒక పరికరం రెండు కొలబద్దలను, వాటి అంచులు- రెండు లోహపు బద్దల మధ్య- ఇమిడి ఉండేట్లు చేయటంవల్ల ఇది రూపొందుతుంది ఒకే కొలబద్దను, ఒక ఇనుప చట్టంలో దిగజారటానికనువుగా తీర్చటంవల్ల రూపొందే ఇంకో రకపు సమాంతర రేఖిణి కూడా ఉంది

para red : ***పారారుణం.***

ఉజ్జ్వలం, కాంతి నిరోధకం అయిన అష్టి గర్భ ఫలవర్ణపు ఎరుపురంగు కలిగి, నీలి వాక అధస్థాయి కలిగిన ఒక రంజకవర్ణం.

parcel-gilt : ***పాక్షిక రంజితం***

ఒకవైపు మాత్రమే రంజనం పొందిన వస్తువును-ముఖ్యంగా వెండి వస్తువును-వర్ణించే సందర్భంలో వాడే-ఒక విశేషణం.

parchment : చర్మపత్రము.

వ్రాతపనికి, చిత్రలేఖనానికి అనువుగా పదును చేసిన జంతువర్మం తరచుగా గొర్రె లేదా మేకచర్మమే ఇందుకు వినియుక్తం. ఆవుదూడ చర్మాన్ని వినియోగించి చేసే చర్మ పత్రానికి వాత్సకం (*vellum*) అనే ప్రత్యేకనామం ఉంది. అయితే ప్రస్తుతానికి వెల్లమ్ (వాత్సకం) అనే పదం-మంచి వలుకు గలిగిన—అజినపత్రానికి వాడుతున్నారు. క్రీ పూ రెండవ శతాబ్దిలో మొట్టమొదటి సారిగా రోములోనూ, పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలలోనూ చర్మపత్రం వాడుక లోకి వచ్చింది ఆసియా మైనరులో పెర్గమమ్ అనే రాజ్యానికి పాలకుడుగా ఉన్న యూమినెస్ II (క్రీ.పూ 197-158) దీనిని మొదట వ్రాతకై ప్రవేశపెట్టాడని ప్లినీ అనే పండితుడి వ్రాతవల్ల తెలుస్తున్నది ఆ రాజు తన నగరంలో ఒక గొప్ప గ్రంథ భాండాగారాన్ని నెలకొల్పాడు ఈజిప్టు దేశపు ప్రభువులైన తోలెమీ వంశీయులు అందుకు అసూయాగ్రస్తులై ఆ కాలంలో వ్రాతలకు ఉపయోగిస్తున్న పపైరసు (రెల్లు కాగితం) తమ దేశంనుంచి ఎగుమతి కాకుండా కట్టుదిట్టం చేశారు అటువంటి కాగితం ఆకాలంలో ఈజిప్టులో మాత్రమే లభ్యమై ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతుండేది ఈజిప్టు ప్రభువుల అటువంటి నిషేధాజ్ఞవల్ల తమ గ్రంథ భాండారంలో సాగే రచనా కృషి ఆగిపోకుండా ఉండటానికి యూమెనెస్ II చర్మపత్రాలను ప్రవేశపెట్టాడని ప్లినీ వ్రాశాగు. మధ్యయుగాలలో చర్మపత్రాలకు విరివిగా ఆదరణ, ప్రాశ్చాత్యలోకమందంతటా లభించింది. కాగితం వాడుకలోకి వచ్చిన తర్వాతనైతం రూపచిత్ర రచన మొదలైన కొన్నిటికి చర్మపత్రాన్నే 17 వ శతాబ్దివరకు కళాకారులు ఉపయోగించారు.

parchment paper : అజినాభ పత్రం.

చర్మపత్రాన్ని పోలిఉండేట్లు తయారు చేసిన పలు తెరగుల కాగితాలలో దేనికైనా ఈ పదం వర్తిస్తుంది.

parergon : ఉపరచన.

1 తన జీవనోపాధి అయిన ఒక వృత్తికి అనుబంధంగాగాని, దానితో సంబంధం లేకుండాగాని ఒకడు చేసే కళారచన

2 ఒక కళాఖండంలో ఒక అప్రధానాంగంగా గాని, దానితో ఏదో ఒక తీరుగా ముడిపడిగాని ఉండే రచన ఒక రూపచిత్రంలోని పశ్చాద్భూమి, లేదా అందులో రూపించిన ఒక గదియొక్క అమరిక ఇటువంటివే. వెర్మీర్ అనే ప్రముఖ చిత్రకారుడి చిత్రాలలో పురోభూమిలో చూపినటువంటి స్తబ్ధజీవన విశేషాలు కూడా ఈ కోవకు చెందినవే.

Parian ware : పారేయ సామగ్రి.

అచ్చపు తెలుపువర్ణం కలిగి, మిలమిల లాడే కాంతపంతో ఉండి- ఒక విధమైన చలువరాతితో నిర్మితమైనట్లు ఉండే ఉపరితలంతో కనపడే- ద్యుతిక రహితమైన రమ్యపు పింగాణి సామగ్రి

Paris black : పారిస్ కాలిమ.

దంతమసితో తక్కువ రకపుది.

Paris blue : పారిస్ నీలిమ

ప్రసియన్ నీలిమకు పర్యాయనామం.

Paris green : ***పారిస్ హరితం.***

ఒక విధపు మరకత హరితం క్రిమిహారిగా ఇది వాడుకలో ఉన్నది

Paris white : ***పారిస్ శ్వేతం***

ధవళకంలో అత్యుత్తమస్థాయికి చెందింది.

Paris yellow : ***పారిస్ పసిమి.***

క్రోమ్ పసుపుకు పర్యాయనామం

parmazo marble : ***తంతుక చంద్రశిల.***

ఇటలీ దేశంలో లభించే ఒక విధపు చలువరాయి తెల్లని, లేదా ధూసరపు భూమికపై నల్లని లేదా నీలపు నాడీరేఖలు దీనిలో కనబడతాయి.

parquetage : ***అతుకు కూర్పు***

సన్నని కొయ్యపలక ముక్కలను, ఒక కొయ్య ఫలకానికి వెనుక అతుకటం కొయ్య ఫలకంపై రచించిన చిత్రాన్ని పరిరక్షించటానికి, నెరియలను కనపడకుండా చేయటానికి, చెక్కలో వచ్చే వక్రతలను సరిదిద్దటానికి, ఫలకం త్వరగా శిథిలం గాకుండా కాపాడటానికి - ఈ అతుకుకూర్పు పూర్వం జరిగేది ఇప్పుడు ఇది అమలులో లేదు, ఇటువంటి అతుకుకూర్పే ఫలకానికి కొంత కీడు గలిగించగలదని ఆధునికుల అభిప్రాయం

parsley : ***అజామోద***

parting compound : ***వేర్పాటు మిశ్రమం; విశ్లేషక మిశ్రమం.***

పోతపనిలో మూసకు లోపల పూసే ఒక పదార్థం, ఇది ముద్ద పిండిగానో ద్రవరూపంగానో ఉంటుంది మూసలో పోసే పోత, మూసకు అంటుకోకుండా ఇది చేస్తుంది ఒక విధపు సబ్బును, లేదా ఒక తీరుసబ్బుతో తయారైన ఆసవాన్ని (*tincture*) ఇందుకు తరచుగా వాడతారు

parting tool : ***పాటని.***

దారుశిల్పంలో వాడే పోగరవంటి పరికరం దీని వాదర, చీలిక కలిగి, ఆంగ్లలిపిలోని 'V' ఆకారంతో ఉంటుంది.

passage way : ***అళిందం; ప్రదక్షిణ పథం.***

passe - partout : ***బద్దె కట్టుడు.***

ఒక చిత్రానికి చట్టాన్ని ఏర్పరచడంలో అవలంబించే ఒక పద్ధతి చిత్రానికి అనుడుగా వెనక వైపున కాగితాన్నో, చదరపో, అట్టనో సంధించిన తరవాత అది చిత్రం నుంచి ఎప్పటికీ విడిపోకుండా ఉండటానికి నాలుగు ప్రక్కలను, అంచులతో కలిసి కట్టుగా మడిచి పైన ఒక బద్దీని అతికించటం. కాగితాన్నో, గుడ్డనో, ప్లాస్టిక్ గుడ్డనో, తగిన రీతిలో ఇటువంటి బద్దీకై ఉపయోగించవచ్చు.

paste : ***జలపేషణి; పిండిజిగురు; పిండిముద్ద.***

1. అతికించడంలో పనికివచ్చే బంకవంటి వస్తు విశేషం. గోధుమపిండినో, మొక్కజొన్న పిండినో నీటితో ఉడికించి దీన్ని తయారుచేస్తారు కళాకారులు తమ చిత్రాలను ఆరోపకాలపై అతికించటానికి, పునరాస్తరణకై చిత్రాలను సంసిద్ధం చేయటానికి దీన్ని వాడతారు

2 మార్గవ ప్రక్రియలలో, కుంభకారుడి వాడుక నిమిత్తం తయారుచేసే మృత్తికకున్నూ ఈ పేరే ఉంది.

paste blue : **పేషణ్ నీలిమ.**

ప్రసియన్ నీలిమకు పర్యాయనామం

pastel : **పిష్టకం**

ఒక విధమైన వర్ణఖటిక; ఇందులో ఒక వర్ణద్రవ్యాన్ని తగినంత బంధకంతో- త్రగా కాంతంవంటి జిగురుతో-విడివడకుండా గట్టిగా ఒకటిగా ఉండేట్లు కలుపుతారు. ఆటువంటి ఖటికతో నిర్మితమయ్యే రచనకు కూడా ఈ పదం వర్తిస్తున్నది; ఆటువంటి ప్రక్రియకున్నూ ఈపదమే వాడటం ఉంది అందులో కలిపే సీమసున్నపు పాలునుబట్టి వివిధ రకాలు ఈ పిష్టకాలలో ఉన్నాయి గాఢతమమైన వర్ణస్థాయి కల్గినవాటిలో అచ్చంగా వర్ణద్రవ్యం మాత్రమే ఉంటుంది. చిత్రణ పద్ధతులలో కెల్లా స్వచ్ఛతకూ, సరళతకూ, పేరొందినది పిష్టకం స్వచ్ఛమైన వర్ణాన్ని ఎటువంటి ద్రవమాధ్యమంతో నిమిత్తం లేకుండా ఇందులో వాడటంవల్లనే దానికి అంతటి ప్రఖ్యాతి కల్గింది పిష్టకపత్రం (*pastel paper*) పైన నేరుగా పిష్టకంతో చిత్రరచన సాగటం ఇందులోని విశిష్టత పిష్టక రచనలను 'ఆలేఖ్యాలు' అని అనడం కన్నా 'చిత్రాలు'అని వ్యవహరించడమే ఎక్కువగా జరుగుతున్నది. ఇందులో పూతరంగును దేన్నీ వాడకపోయినా, వర్ణాలు రేఖలుగా ఉండక రాసులుగా ఉండటమే ఇందులకు ముఖ్యకారణం. ఇట్లా చిత్రాలను రచించటానికి మృదు పిష్టకాలనే వాడుతున్నారు. ఒకసారి రంగును పట్టించిన తరవాత దానిని ఒకసారి అయినా తాకకుండానే వర్ణాల కుదిరికను చిత్రకారుడు సాధించవచ్చు ఆ రంగులను ఒకదానితో ఒకటి మేళవింపజేయాలంటే స్థాణువు (*stump*) ను వాడటం ద్వారాకాని లేదా తన చేతివ్రేళ్ళతోనే కాని చిత్రకారుడు ఆ రంగులను రుద్దవచ్చు ఈ పిష్టక రచనా ప్రక్రియలో మృదు పిష్టకాలే ప్రాతిపదిక పరికరాలుగా లెక్కించబడుతున్నా, కొందరు కళాకారులు ఈ పిష్టకాలలో కఠినమై, సన్నటి మొనగల వాటిని వాడి, ఆలేఖనములాగా తమ రచనలు కనపడేట్లు చేయగలుగుతున్నారు. అల్పకాలపు మన్నిక కలవాటిలో చేరినవిగా లెక్కించదగినవి పిష్టక రచనలు ఉపరితలంలో వర్ణం పొడిరూపంలోనే ఇటువంటి రచనలో కుదురుకోనడం వల్ల దాని మన్నిక చాలా కొద్దికాలం మాత్రమే అయితే తగిన జాగ్రత్త వహించి, శ్రద్ధతో పరిరక్షించినప్పుడు ఈ రచనసైతం నిర్దిష్ట రీతిలో దీర్ఘకాలం మనగలదు ఇందుకోసం ఆ రచనకు వెనక చక్కటి అనుడునూ, చుట్టూ తగిన చట్టాన్నీ, పైన ఒక గాజు పలకనూ బిగించి, అట్లా బిగించటంలో గాజుపలక పిష్టక రచనకు తగలకుండా ఉండేట్లు శ్రద్ధ వహించాలి. అట్టి పిష్టక రచనపై, ఎక్కువ కాలం మనటానికి ఒక సన్నని పొరగా స్థిర కారిని (*Fixative*) శీకరించాలి (*spray*) ఆ శీకరించటం ఒత్తుగా జరిగితే అది వర్ణానువృత్తాన్ని, వర్ణ సమన్వయాన్నీ, పిష్టకపు సహజ లక్షణమైన మార్దవాన్ని పోగొట్టుతుంది

ప్రాచీన కాలంనుంచి మెత్తని సీమసున్నపు ఖటికలను, ఇతర విధాలైన రంగు పదా

ర్థాల ఎండిన గట్టి ముద్దలను, కళాకారులు చిత్రరచనకై వినియోగిస్తూనే ఉన్నారు. ప్రాగైతిహాసయుగపు గుహావాసుల కాలంలో సైతం ఈ పద్ధతి వ్యాప్తిలో ఉన్నట్లు చెప్పటానికి ఆధారాలున్నాయి కాని మనకు ఈనాడు సుపరిచితమైన రీతిలో పిష్టక రచన మాత్రం 18 వ శతాబ్దపు ఇరవైలలో వెనిసు నగరంలో వసించిన కెర్రియెరా (1675-1757) అనే చిత్రకారుడిచేత పారిస్ నగరంలో ప్రవేశపెట్టబడి ప్రజల మెప్పును పొందగలిగింది. 18 వ శతాబ్దిలో పిష్టక రచనా ధురంధరులుగా పేరొందిన వారిలో మారిస్ క్వెన్‌టిన్ డి లాతూర్ (1704-1768) జె. బి యస్. షార్‌డిన్ 1699-1779), జీన్ ఎటియెన్ని లియొతార్డ్ (1702-1789) ఉన్నారు. 19 వ శతాబ్దిలో ఎడ్‌గార్ (1834-1917) పిష్టక రచనలో సుప్రసిద్ధుడు.

pastel paper : ***పిష్టక పత్రం***

1 పిష్టక వర్ణాలను గ్రహించి నిలిపి ఉంచుకోవటానికై తంతుమయ నిర్మాణరీతి కలిగిన ఒక విధమైన కాగితం ఈ పిష్టక పత్రాలలో ధూసరవర్ణాలవి, నీలవర్ణపువి, లేదా వేరే విధమైన చిరస్థాయి వర్ణపువి ఉన్నాయి పిష్టక రచన యొక్క గుణాన్ని అతిశయింపజేయటానికి పత్రపువర్ణం తోడ్పడుతుంది. అయినా తెల్లని పిష్టకపత్రాన్ని కూడా కొందరు చిత్రకారులు వాడతారు.

2. పిష్టక చిత్రణకు తగిఉండటానికి ప్రత్యేక రీతిలో తయారుచేసే ఒక విధపు కాగితం ఇందులో ఒక రకపు దానిపై లావా స్పాంజి (***pumice***) పొడిపంటి ఘర్షణతో పైపూత వేయబడి ఉంటుంది నిర్దిష్టమూ, వాస్తవికమూ అయిన రచనకూ, అందులోని వర్ణమేళనానికీ ఈ రకపుది సముచితమని సాధారణంగా అభిప్రాయం ఉంది. ఈ పిష్టక పత్రంలో ఇంకొక రకపు దానిపై చాలా మృదువుగా పైపూత తీర్చబడి ఉంటుంది గట్టి పలకపై మల్లుగుడ్డను అతికించి పిష్టక రచనకు వాడటం కూడా ఉంది. రచన అతి విస్తృత రీతిలో, విస్తార భూమికపై జరపవలసివస్తే, ఈ మల్లుగుడ్డ పద్ధతి సాధారణంగా వినియుక్తం. మొత్తంమీద విశాలమూ స్వచ్ఛందమూ అయిన రచనకు తంతుమయమైన ఆలేఖనపత్రమూ, గరుకు వలుతు కలిగిన పిష్టక పత్రమూ తగినవి; చక్కగా రంగుల మేళవింపును సాధించవలసిన రచనకు నునుపలుకుగల పిష్టకపత్రం అనుకూలంగా ఉంటుంది.

pastels : ***పొడిరంగులు; సుద్దరంగులు; సుద్దకడ్డీలు.***

pastel shades : ***పిష్టకఛాయలు.***


హెచ్చు కీలకం కలిగిన, పాండుర లలిత వర్ణాలను తెలియజేయటానికి సాధారణంగా వాడే పదం. ఈ పేరు ఇట్లా ఉన్ననూ, సర్వసాధారణంగా పిష్టక చిత్రాలు పూర్ణస్థాయిగల గాఢవర్ణాలలో రచించవీలైనవే, తరచుగా వాటిని అట్లానే రచిస్తున్నారు.

pastiche or pasticcio : ***నంకీర్ణకం.***

వేర్వేరు కళాఖండాలనుంచి అరువు తెచ్చుకొన్న విభిన్న శైలులను మేళవించి రూపొందించిన కళారచన.

pastiglia *శ్యానక ప్రక్రియ*

నతోల్బణ, తక్షణ, లోహాలంకరణ శిల్పాలను పోలిన దాన్ని ఒక ఘనరూపపు ఉపరి తలంపై కృత్రిమ రీతిలో తేవటానికి ఉపయోగించే ప్రక్రియ. ఇందుకు ఆ ఉపరితలంపై



శ్యానక ప్రక్రియ

తెల్లలప్పాన్ని చాలా మందంగా పట్టించి, గట్టిగా ఆరనిస్తారు ఆ లప్పపు భాగాన్ని కావలసినరీతిలో మలచి, చెక్కి, రూపాలను సృష్టించి, వాటిపై రంగులను పూసిగానీ, పత్రరంజన ప్రక్రియవల్లగానీ శోభను సమకూర్చటం జరుగుతుంది ధనపేటికల పైతలాలకూ, చెక్కడాలకూ, ఇతర విధమైన దారు తలాలకూ శోభను, అలంకారాలను, సమకూర్చటానికై, మధ్యయుగంలోనూ పునరుజ్జీవన యుగంలోనూ కళాకారులు ఈ ప్రక్రియను సమర్థతతో ఉపయోగించారు శిల్పాలపైన ఆభూషణ సంపత్తిని, శీర్షం చుట్టూ ప్రభామండలాన్ని నిర్మించడంలో కూడా ఈ ప్రక్రియను కళాకారులు ఆ కాలంలో వినియోగించారు, తమ రచనలకు శోభను సమకూర్చటానికి రంగులను, పత్రరంజనాన్ని వాడారు. ఒక్కొప్పుడు మొత్తపు ఉల్బణ శిల్పాన్నే ఇట్లా తయారుచేసి రంగులు వేసేవారు. ఆధునిక కాలంలో చిత్రకారులు తమ రంగు చిత్రానికి ఉపాధిగా తెల్లలప్పాన్ని వాడి, మందపు కాంతవముఖను సాధిస్తున్నారు. అయితే ఈ శ్యానక ప్రక్రియ మొత్తం మీద గట్టి ఆధారాలపైనే జరపదగింది వంచి మడచి చుట్టవలసి ఉండే శాటికవంటి వాటిపై ఇది పనికిరాదు.

pastose : *నిబిడలిప్తం* (చూ : *impasto*)

pasty *ముద్దవాటపు; పిండివాటపు.*


pate or patte : *పేషణిక.*

మార్తవ ప్రక్రియలోని ఒక పారిభాషిక పదం మార్తవ సామగ్రి నిర్మాణానికి ఉపయోగించే జలపేషణికి, లేదా మృత్తికా మిశ్రమానికి ఈ పదాన్ని వాడతారు

patent : *లేఖ్యప్రకాశనం*

patera : *పత్రలం.*

వృత్తాకారంగానో, అండ వృత్తాకారంగానో ఉండే ఒక అలంకరణ విశేషం ఇందులో మధ్యనుంచి నాలుగు మూలలకు విరజిమ్మిన పత్రాల లేదా జ్యామితీయ రూపాల రీతులు కనబడతాయి గృహోపకరణాల అలంకృతికి, కుడ్యాలంకరణకు



పత్రలం

ఇటువంటివి వినియుక్తములు- రోమన్ల కాలంలో ఇండ్లలో లోతు తక్కువగా ఉండే ఒక పళ్లెం లేదా గిన్నె-పతేరా అనబడేది- వాడుకలో ఉండేది దాని పేరిటే దీనికి ఈ నామం వచ్చింది

pate sur pate : **పేషణిపై పేషణి.**

మార్దవ ప్రక్రియలో ఉపరితలంపై జరిపే ఒక రీతి అలంకరణ. నతోల్బణరీతిలో సాగే ఈ అలంకరణకై సరసము పొరలు పొరలుగా తూలికతో పట్టించటం జరుగుతుంది,

patina : **తామ్రమలం; చిలుం; కిలుం; మైలతుత్థం.**

రాగిమీదగాని ఇత్తడిమీదగాని పట్టే ఒక విధమైన పొరవంటి పదార్థం గాలి, నీరు విరివిగా తగలటంవల్ల ఇటువంటి పొర ఏర్పడుతుంది ఇది సాధారణంగా ఆకుపచ్చ వర్ణంలో ఉంటుంది. దీనికే ఆంగ్లభాషలో ఏరుగో (*Aerugo*), వెర్డిగ్రిస్ (*verdigris*) ఏస్ ఉస్టుం (*Aes ustum*) అనే పర్యాయ నామాలున్నాయి ప్రాక్తన కాంస్య శిల్పాలకు ఇటువంటి తామ్రమలం తగిన లలిత రీతిలో ఉన్నప్పుడు శోభను సమకూర్చి, సౌందర్య పటిమను ఎక్కువ చేసేది అందువల్ల అటువంటిది లేని సందర్భాలలో కూడా కొన్ని రాసాయనిక పద్ధతులవల్ల దీన్ని సృష్టించటమూ జరుగుతుంది. ఒక విధంగా ఈ తామ్రమలం ఆ శిల్పఖండపు రక్షణకు తోడ్పడుతున్నదనవచ్చు అది ఒకసారి ఏర్పడ్డ తరవాత, దాని దిగువనున్న లోహానికి ఆ తరవాత ఎటువంటి వికృతీ, మార్పు ఉండవు ఇది ఒక కవచంగా ఉపకరించి పరిరక్షిస్తుంది అయితే ఒక్కొక్కప్పుడు ఇటువంటిది శిల్పానికి నష్టకారిఅయి దాన్ని తినేసేదిగా కూడా మారడం ఉంది ముఖ్యంగా కాంస్య శిల్పాలలో ఇది అక్కడక్కడ కనిపిస్తుంది అటువంటి దానిని కాంస్యరోగం (*Bronze disease*) అని కూడా అంటారు తామ్రమలం స్వతస్సిద్ధంగా ఏర్పడ్డా లేదా కృత్రిమంగా కల్పించబడ్డా దాన్ని మలినీకరణం (*patination*) అంటారు. ఇదిగాక ఇంకొకటి కాంస్యీకరణము (*bronzing*) అనేది కూడా ఉంది సుధాపిష్టం (*plaster*)తో గాని కాంస్యం (బ్రాంజి)తో గాని, ఇంకొక దానితోగాని పోత పోసి దానిపైన అచ్చంపు కాంస్యంపై ఉండే రీతిగా తామ్రమలపు లలిత రేఖల వంటి వాటిని సృష్టించే విధానమిది

2 దీనికి కాలక్రమేణ వేరొక విస్తృతార్థమేర్పడి చిత్రలేఖనలలో, అచ్చుఫలకాలలో, శిల్పాలలో, గృహోపకరణ సామగ్రిలో, తదితరమైన కొయ్య వస్తువులలో కాలవశాన నిరంతరోపయోగ కారణంవల్ల వర్ణస్థాయిలోను తాంతపంలోనూ కనపడే తగ్గుదలకున్నూ ఇది వాడబడుతున్నది

patination : **మలినీకరణ**

patriarchal cross : **మతాచార్య క్రూశం**

ఒక విధపు లాటిన్ సిలువ. సాధారణపు లాటిన్ సిలువలోని అడ్డుకడ్డీకి ఎగువగా దానికన్నా చిన్నదిగా ఉండి, నిలువు కడ్డీపై కుదురుకొనే ఇంకొక అడ్డుకడ్డీ ఇందు ఉం

నుండి 'టౌ' క్రూశంపై గ్రీకు సిలువను సంధించిన రీతిగా ఇది కనపడుతుంది ఈ సిలువ ఆకృతిలోనే దిగువఉండే అడ్డుకడ్డీ, నిలువుకడ్డీని మధ్యబిందువుకు దిగువన ఉత్తరించినప్పుడు అటువంటి క్రూశాన్ని లొరైన్ క్రూశం అంటారు. ఫ్రాన్స్ దేశంలో లొరైన్ రాష్ట్రపు మాండలిక ప్రభువులు దీన్ని మొదట వాడటంవల్ల ఆ పేరు దీనికి కలిగింది

pattern : ***వ్యూహనం; రీతి.***

1. ఒక కళారచనలోని మొత్తపు అమరిక, తీరు, లేదా కుదిరిక తీరు.

2. ఒక విధమైన అలంకారిక లేఖాంకనం. సాధారణంగా ఇందులో ఒక రూపవేషమో, ప్రతీకమో, పునరావృత్తమవుతుంటుంది

3. ఒక నకలును తయారు చేయటానికి, లేదా రచించటానికి ఉపయోగించే తొలిరూపం డొల్లచ్చుకు ఆకారమిచ్చే రూపానికే- సాధారణంగా సుధాపిష్టంతో తయారు చేసిన దానికే- ఈ పదాన్ని వాడతారు ఇటువంటి వ్యూహనం నుంచే కొలిమి యిసుకను (*foundry sand*), లేదా జంతులేపాన్ని (*gelatin*) వాడి, కంచు పోత (*bronze casting*) కై డొల్లచ్చును తయారు చేస్తారు ఒకవేళ పోతలో రూపొందించవలసిన వస్తువు, అతిక్లిష్ట రూపం కలదై, వ్యూహనమును వెలికి దీసేటప్పుడు అది విరిగిపోయే ప్రమాదముంటే, ఆ వ్యూహనమును రెండుగానో, అంతకన్నా ఎక్కువగానో, ముక్కలుగా సౌలభ్యాన్ని అనుసరించి, చేసి, వాడవచ్చు

pavonazzetto or pavonazzo, ***ధమనికాశిల***

ప్రాచీన కాలపు రోమనులు, భవన నిర్మాణంలో ఉపయోగించిన ఒక విధపు చలువ రాయి. తెలుపు మొదలుగా, పసిమి వరకు ఈ రాతి రంగు మార్పుచెందేది దాని ఉపరి తలంలో ధూమ్ర వర్ణపు ధమనికలు కనవస్తాయి

Payne's gray : ***పెయినే ధూసరం.***

నీలిమ, ఎరుపు, నలుపు, ఏదైనా చిరస్థాయి అయిన తెలుపురంగు - అనే వర్ణద్రవ్యాలను మేళవించగా ఏర్పడే ఒక సంకీర్ణ వర్ణద్రవ్యం నీటి రంగుల చిత్రణలో దీనికి ఎక్కువ వాడుక ఉంది. కళాకారుని వర్ణఫలకంలో ఉండే రంగులలో, అప్పటికప్పుడు తయారు చేసుకొనే రంగులకు అంతగా ఆదరం లేకపోయినా, పెయినే ధూసరం మాత్రము, ఇందుకు అపవాదంగా అత్యంతాదరణను ఆర్జించి మన్నిక పొందుతున్నది

paysage . ***పేసేజ్.***

1 ప్రకృతి దృశ్యమునకు సమానార్థకమైన ఫ్రెంచి భాషా పదం

2. ప్రకృతి దృశ్య చిత్రణకు అనువైనవిగా ఒకప్పుడు సంభావితములైన ఫ్రెంచి కాటికల పరంపర (చూ : *convas sizes, french*అనే అరోపం దగ్గర ఇచ్చిన పట్టిక.)

peach black : ***పీచి నలుపు.***

బొగ్గు నలుపులో ఒక తరగతికి చెందింది. పీచి వృక్షాలను కాల్చినప్పుడు ఇది లభిస్తుంది.

peach bloom : పీచి కుసుంభం.

మాత్రవ ప్రక్రియలో కొన్నిట కనపడే ఒక విధపు చీనీయ ద్యుతికం. ఇది లేత గులాబీ వన్నెలో, పీచి పూవు రంగులో కనపడుతుంది దీనికే పీచి బ్లో అనీ ఆంగ్లంలో వ్యవహారం ఉంది.

peachblow :చూ. peach bloom

peacock blue . మయూర నీలిమ.

శోభాయుతమైన ఆకుపచ్చపాక నీలపు రంగుగల ఒక రంజక వర్ణద్రవ్యం కొన్ని సంయోజిత కార్బనిక రంగ ద్రవ్యాలలో దేనినుంచి అయినా దీన్ని తయారు చేయ వచ్చును.

pearl white : మౌక్తిక శ్వేతం.

బిస్మత్ శ్వేతానికీ, శుక్తిగర్భపు వ్యర్థభాగపు పొడికీ పూర్వం ఈ పదం వ్యవహారంలో ఉండేది. ఇప్పుడిది వాడుకలో లేదు

pediment : త్రిపరిధి, ద్వార శీర్షం.

ప్రాచీన వాస్తువులో ఒక పారిభాషిక పదం. గుర్రపు చోపరాలాగా నిర్మితమైన భవనంలో వాలుకప్పుల రెండిటి అంచులకూ కపోతపాళికీ మధ్య త్రిభుజరీతిలో అమరి ఉండే ప్రదేశం.

peepshow box : మయపేటిక.

లోతట్టులలో వివిధ దృశ్యాలు చిత్రీకరించబడి, ఒక నిర్దిష్టరీతితో ఆ లోనికి చూసేవానికి మూడాయతనాల చిత్రాలుగా వాటిలో భ్రాంతి కల్పించగలిగే పేటిక. ఈ పెట్టెకు ఒక తట్టున అమర్చబడి ఉండే చిన్న రంధ్రం, లేదా చిన్న అద్దం గుండా ద్రష్ట ఆ చిత్రాలను చూసినప్పుడు ఇటువంటి భ్రాంతి, అతడికి కలుగుతుంది లియోన్ బాప్టిస్టా ఆల్బెర్టి(1404-72) మొదట్లో ఇటువంటి పేటికను తయారుచేశాడని తెలుస్తున్నది.

pen : కలం, లేఖిని.

సిరాతోగాని, అటు వంటిదే అయిన ఇంకొక ద్రవపదార్థంతోగాని, వ్రాయటానికి. లేదా ఆలిఖించటానికి ఉపయోగపడే పరికరం. 19 వ శతాబ్ది వరకు పపైరసు మీదగాని, చర్మపత్రంపైగాని, కాగితం పీదగాని వ్రాయటానికి లేదా ఆలిఖిం చటానికి రెల్లు (కాకి వెదురు) కాడల కలాలను, లేదా, (ముఖ్యంగా పాశ్చాత్య దేశాలలో,) పక్షులకు చెందిన రెక్క యీకలను, లేదా తోక యీకలను కలాలుగా వాడేవారు. లోహపు కలం కూడా ప్రాచీనకాలం నుంచే వాడుకలో ఉన్నది అంతకు పూర్వపు విషయమెట్లున్నా రోమనుల కాలంలో ఇటువంటి లోహపు కలాలు వాడుకలో ఉన్నట్లు మాత్రం గట్టిగా తెలుస్తున్నది. అయితే లోహపు కలాల వాడుక, ఏ కొద్దిమందికో పరిమితమై ఉండేది. 19 వ శతాబ్దిలో ఇంగ్లాండులో ఉక్కుపాళీల ఉత్పత్తి భారీ ఎత్తున ఆరంభమైంది. అంతట ఈక కలాలూ, రెల్లుకలాలూ రంగంనుంచి నిష్క్రమించాయి; కాని ఈనాడు సైతం చీనీయ జపానీయ కళాకారులు తరచుగా వెదురు కలాలనే వాడుతున్నారు. లిపిచిత్రణకై అప్పుడప్పుడు బాతురెక్కల ఈకలను కలాలుగా వాడేవారున్నారు. ఆలేఖనానికి ఉపయోగించేచాలచిన్నని ఉక్కుపాళీకి ఈనాడు

వ్యవహారంలో ఉన్న కాకిఈక (*Crow quill*) అనేపేరు ఆ ప్రాచీనపు సంప్రదాయం వల్ల ఏర్పడిందే. కలాలన్నీ సాధారణంగా ఒకేరకపు నిర్మాణవిధానం కలవి అవి ఏవిధం కలమైనా— రెల్లు, ఈక, లోహాలలో దేనికి చెందినదైనా— ఒక గొట్టం చివర చక్కగా చివ్వి మొనదేల్చినప్పుడు అది రూపొందుతుంది ఆమొననే పాళీ అంటారు ఆ పాళీని మధ్యభాగం నుంచి దిగువున నిలువుగా రెండుగా చీలుస్తారు. అందువల్ల ఆకొనను, వ్రాయటానికి వాడటంలో కొంత సౌలభ్యం కలుగుతుంది ఈ కొనకుపై భాగంలో ఉండే డొల్లలోకి S – ఆకారంగల లోహపుముక్కను బిగించి, సిరాను నిలువచేసే వీలు ఏర్పరుస్తారు. ఈ విధంగా కలపు పిడితో పాళీ, చిరస్థాయిగా ముడిపడి ఉండేయేర్పాటే గాక, కలాన్ని పిడినుంచి ఊడతీసే వీలుకూడా కొన్నింటిలో ఉంటుంది అప్పుడు వేరు వేరు రకాల పాళీలను, ఒక దాన్ని తొలగించి ఇంకో దాన్ని, ఆవశ్యకతను అనుసరించి బిగించటం జరుగుతుంది ఇటువంటి ఆలేఖనపు కలాలు, దాదాపుగా సాధారణపు వ్రాతకలాలనే పోలి ఉంటాయి పైన ఇదివరలో చెప్పబడిన కలం గాక శైలీలిఖిని (*stylo graph*), మదత మొన కలం (*Felt tip pen*), రేఖా లేఖిని (*Ruling pen*) మొదలైన పలురకాల కలాలు ఉన్నాయి ఆలేఖనంలో ఒక్కొక్క ప్రత్యేక రీతికి, ఇందు ఒక్కొక్కటి తగి ఉంటుంది. వీటికి పాళీలు ఉండవు.

pen–and–wash drawing : *కలమ ధావన లేఖనం.* (చూ . **wash drawing**)

pencil · *పెన్సిల్, ఈషిక; చిత్రవర్తిక; సీసపుపుల్ల.*

19వ శతాబ్ది ఆరంభంలో సాధారణపు వ్రాతపనికి ఉపయోగించే సీసపు పుల్ల (*Lead pencil*) ను కనుక్కోవడం జరిగింది. అంతకు పూర్వం పెన్సిల్ అనే పాశ్చాత్య భాషాపదం, సన్నగా కొనదేల్చబడిన తూలిక (ఈషిక) కే ఉపయుక్తం ఇటువంటి ఈషికను, నీటి రంగులతో, చిత్రరచనను చేయటానికి ఉపయోగించేవారు. ఆ తూలికలోని కొనకై సాధారణంగా ఉడుత రోమాలు, లేదా సేబిల్ జంతువు యొక్క రోమాలను వాడేవారు చిత్రకారుడు సాగించేరేఖాకర్మకే ఈషికాకర్మ (*penciling*) అనేపేరు కూడా ఉండేది. ఈనాడు పెన్సిల్ లేదా ఈషిక అనే పేరు మసీభూతమైన కర్బద్రవ్యంతో తయారైన పుల్లకు ప్రయుక్తం దీన్ని ఒకపిడికి బిగిస్తారు. ఇటువంటి పెన్సిల్ కొనను అవసరమైనప్పుడు సన్నగా చేసి వాడుకోవచ్చును. సీసపు పెన్సిల్ ఈనాడు అత్యధికంగా వాడుకలో ఉన్నది. కాని వ్రాతకుగాని, ఆలేఖానికి గాని అనేక రీతుల పెన్సిళ్లు–రంగుపెన్సిళ్లు (*coloured pencils*), కర్బనపు పెన్సిళ్లు (*carbon pencils*) మంద్రాలేఖనపు పెన్సిళ్లు (*Flat sketching pencils*) బొగ్గుపెన్సి గ్రాఫైట్ పెన్సిళ్ళు మొదలైనవి, ఎక్కువ మెత్తదనం మందం కలవి–ఈనాడు వాడుకలో ఉన్నాయి. సీసపు పెన్సిళ్లవలెనే కొయ్యపలకల మధ్య బిగించిఉండే అన్ని విధాల సీమసున్నపు పెన్సిళ్ళు, రంగుఖటికలు, శిలాఖటికలు–పుల్లలలాగా సాధారణంగా తయారు చేయబడేవి వ్యాప్తిలో ఉన్నాయి.

pencil sketch . పెన్సిల్ స్కెచ్చి; పెన్సిల్ లేఖ్యం

pendant : *పతకం*

pentacle : *పంచకోణిక.*

అయిదు కోణాలతో మొనలుదేరిన నక్షత్రాకృతి. ఇందే పంచభుజాకృతి ఇమిడిఉంటుంది. దీనికి చాలా ప్రాచీన చరిత్రఉంది. ఒకవిధపు ఇంద్రజాలిక చిహ్నంగానూ, ఆపదలనుంచి రక్షించటానికోసం ఉపయోగించే ఒక తాయెత్తుగాను దీన్ని మొదట్లో భావించేవారు, మొదలుపెట్టిన దగ్గర నుంచి లేఖినిని ఆపకుండ, ఒకేవిసుమన దీన్ని రూపొందించటానికి వీలుండటమే దీనికి మహత్త్యం ఆపాదించి ఉండటానికి ముఖ్య కారణమై ఉంటుందని కొందరి అభిప్రాయం ఇటువంటిదే సాలమన్ ముద్ర (*Solomon's seal*)

Pentelic marble : *పంచేళికా చంద్రశిల*

గ్రీసుదేశంలో పంచేళికా పర్వతప్రాంతంలో పూర్వం లభిస్తూవచ్చిన ఒక విధపు చంద్రశిల తెలుపునుంచి ధూసరవర్ణం వరకూ ఇందులో రంగుభేదాలు ఉండేవి క్రీ పూ 6 వ శతాబ్దిలో వాస్తువులో, శిల్పంలో దీనికి గ్రీసు దేశంలో ఆదరణ అధికంగా ఉండేది ఏథెన్స్ నగరంలోని పార్థెనాన్ దేవళం ఈ చంద్రశిలతోనే నిర్మితం

pentimento : *పునరుదయం*

చిత్రకారుడు, ఒక తైలవర్ణ చిత్రాన్ని రచించి తుది రంగుపూతను పట్టించినప్పుడు, మరుగు పరచిన మొదటి ఆలేఖనం లేదా ఉపాధి వర్ణం వంటివి, కాలవశాన, మళ్ళాపైకి కనపడటం. ఒక తైలవర్ణ చిత్రం చాలాకాలం ఉన్నప్పుడు దాని ఉపరితలపు పారదర్శకత క్రమేణ అధికంకావటం వల్ల ఇటువంటి పునరుదయం సంభవం దీనికిలక్ష్యాలను పెక్కింటిని మ్యూజియాలలో చూడవచ్చును. 17 వ శతాబ్దికి చెందిన డచ్చి చిత్రకారులు-డి హూక్ మొదలైన వాళ్ళు రచించిన చిత్రఫలకాలలో ఇటువంటి పునరుదయం చాలాస్పష్టంగా కనబడుతుంది. ఆ చిత్రకారులు తమ చిత్రాలకు మొదట భూమికగా చలువరాళ్ళు పరచిన నేల వంటి దాన్ని ఏర్పరచి దానిపై చిత్రాలను రూపొందించారు. ఇప్పుడా చిత్రాలకొన్ని ఉపరితలములలో పారదర్శకత ఎక్కువకాగా, ఆడువారి దుస్తుల నుంచీ, గృహోపకరణాల నుంచీ నల్లని చలువరాళ్ళ రూపరేఖలు దృష్టిగతములవుతున్నాయి. ఆకాలపు డచ్చి చిత్రాలలో మాత్రమేకాదు, తరువాతి ఆధునిక చిత్రాలలోను అనుకోకుండా ఇటువంటి లోపం చోటు చేసుకోవటం ఉంది అపుడు అటువంటి వాటిని మరుగు పరచటానికి మొదటి చిత్రంలో కుంచెను వాడిన దిక్కుకు వ్యతిరేకంగా, కుంచెతో రంగు పట్టించడం జరుగుతున్నది. అయితే ఇందుకు సముచితమైన ఇంకొక మార్గం కూడా ఉంది తక్కిన ఉపరితలం కంటే నల్లగా కనబడే రేఖలను లేదా రంగులను కళాకారుడు ముందుగా కత్తితోగాని, ఐద్దరేపుతోగాని తొలగించి ఒత్తురంగును చక్కబరచి, దానిపై అధిచిత్రణను సాగించటం మంచిది

peperino : *మరీచికా శిల*

ఇటలీలో రోమ్‌నగర ప్రాంతంలో కనపడే ఒక విధమైన అగ్నిశిల దానిపై మిరియపు గింజలలె కనపడే మచ్చలున్నట్లఈ పేరుకలిగింది

ప్రాచీన కాలంనుంచీ వాస్తుప్రలో దీనికి ఆచరణ ఉంది.

perforating wheel . వేధక చక్రము.

పరిధి అంతటా రంపపు పళ్ల అంచు ఉండే చక్రాన్ని, ఒక చేతిపిడికి అనుకూలరీతిలో సంధించగా ఏర్పడే పరికరం ఒక కాగితంపై గీసిన ఆలేఖనపు రేఖలను అనుసరించి సన్నటి బెజ్జాలను ఏర్పరచటానికి ఇది పనికివస్తుంది. ఒక ఆలేఖనాన్ని ఒక తలం నుంచి వేరొక తలానికి మార్చటానికి ఆపతన (*pouncing*) ప్రక్రియలో ఇది సహకరిస్తుంది వేధక చక్రానికే అనులేఖన చక్రం (*tracing wheel*) అనే వ్యవహారం కూడా ఉంది. ఇటువంటి చక్రాలలో ఒకే సరళ రేఖలో నడిచేట్లు కొన్ని రకాలవి, వృత్త, వక్ర రేఖలలోకూడా స్వేచ్ఛగా తిరగటానికి అనువుగా మరికొన్ని ఉంటాయి సరళ రేఖలో నడకకై రూపొందించిన వాటిని కూడా తగిన కుశలతతో, వంకరేఖలను అనుసరించేట్లు చేసే వీలుంది.



వేధక చక్రం

Pergamene school : పెర్గమం సంప్రదాయం

క్రీ పూ మూడో శతాబ్దంలో గ్రీసుదేశంలో ప్రవర్తిల్లిన హెలెనీయ శిల్పకళా సంప్రదాయాలలో ఒకటి. ఆసియామైనరులో ప్రాచీన కాలంలో నెలకొన్న పెర్గమమ్ నగరం ఈ సంప్రదాయానికినెలవుకావట్టంవల్ల దీనికి ఈ పేరు వచ్చింది ఈ సంప్రదాయనికిచెందిన శిల్పాలు ఓజస్సు(*Vigour*) నకు, ఊర్జత (*power*)కు పేరుపొందాయి కండరాలను బిగించి నీటుగా దీర ఉన్నట్లుండే మానవమూర్తిని రూపు దీర్చటాన్ని సాధారణంగా ఈ సంప్రదాయంలో చూడవచ్చు. పెర్గమం సంప్రదాయపు సుప్రసిద్ధ కళాఖండాలలో ఒకటిగా పరిగణించదగింది పెర్గమం నగరంలోని 'జ్యూస్' దేవాలయపు వేదికాకుడ్యాలంకరణం.

perilla oil : పరాశ తైలం.

ఒక విధమైన శోషక తైలం ఆగ్నేయ ఆసియాలో పెరిగే ఒకవిధపు వృక్షపు విత్తనాల నుంచి దీన్ని తయారుచేస్తారు. దీనికి గల పటల నిర్మాణ దక్షత ఉచ్చస్థాయికి చెందింది; అందువల్ల ఇంటిపూతలకు పనికివచ్చేదిగా ఎక్కువ పేరు ప్రఖ్యాతులు ఆర్జించింది కాని కాలం గడచిన కొద్దీ దీనిలో కలసిన రంగు పసుపురంగుగా మారి చుక్కలుపడే గుణం ఉండటం వల్ల కళాకారులకు ఇది ఉపయోగ పడటంలేదు

perimetre : నాహము.

peristyle : పరిస్తంభిని.

ప్రాచీన పాశ్చాత్య వాస్తుశాస్త్రపు ఒక పారిభాషికపదం ఒక ఆలయాన్నిగాని ప్రాంగణాన్నిగాని పరివేష్టించి ఉండే ఆచ్ఛాదితమైన స్తంభావళిని, ఈ పేరుతో వ్యవహరించారు.

permanence : చిరస్థాయిత

permanent : చిరస్థాయి

permanent blue : *చిరస్థాయి నీలిమ.*

అతి సాగరిక నీలిమకు, 19వ శతాబ్ది పూర్వ కాలంలో వాడబడిన ఒక పర్యాయనామం. అప్పటినుంచీ, ఈ పేరు మరియెన్నో ఉత్పన్నాలకు - సంయోజిత కార్బనికవర్ణ ద్రవ్యాలతో సహా కొన్నిటికి-ఉపయుక్తమైంది. అందువల్ల ఒక వర్ణద్రవ్యపు పేరుగా ఇది నిర్దిష్టతను కోల్పోయింది ప్రస్తుతం ఈపేరుగలదానికి-తయారీదారు పేరుతో పాటుగా-అందులోని వర్ణద్రవ్యాల వివరాలు ప్రకటించినప్పుడు మాత్రమే నమ్మికగా దాన్ని వాడటానికి వీలు కలుగుతున్నది

permeability. *ప్రవేశ్యత.*

permeation : *ప్రవేశనం; ఛేదనం*

perpendicular . *లంబరేఖ.*

persian gulf oxide : *పారసీక సైంధవ భస్మం.*

సహజసిద్ధంగా లభించే ఒక విధమైన సిందూర భస్మం.

persian orange : *పారసీక నారంగం.*

ఒక కాంతినిరోధకపు రంజకం. ముగ్గు సున్నపు రాతితో కలిపిన వివిధ రంగ ద్రవ్యాలను అవక్షిప్తం చేసి దీన్ని సాధించవచ్చు

Persian red : *పారసీక శోణిమ.*


పారసీక సైంధవభస్మం మొదలైన కొన్ని శోణవర్ణాలకు ఉపయుక్తమవుతూ ప్రామాణికతను ఆర్జించని వర్ణనామం.

personification : *మూర్తీభవనము.*

భావనలకు, ఉద్దేశాలకు రూపాలను కల్పించి వ్యవహరించటం మానవుని మానసిక ప్రవృత్తిలో గాఢంగా నెలకొన్న విషయం ఆదిమకాలం నుంచి కూడా మానవులు ఆరాధించిన, లేదా గౌరవించిన వివిధ దేవతలు, తదితర రూపాలు మొదలైన వాటిలో ప్రతి ఒక్కదాన్ని పరిశీలించినప్పుడు, అది ఒక భావనకో, ఉద్దేశానికో మూర్తీభవనం కాదని చెప్పటం చాలా అసాధ్యం ప్రేమ, విధి, కోపం, మృత్యువు మొదలైనవి ప్రాచీనులు మూర్తీకరించి పూజించడం ఈవిషయానికి ఒక ఉదాహరణగా పేర్కొనవచ్చును ఇటువంటి మూర్తీభవనాన్ని ఆశ్రయించే శిల్ప, చిత్రకళాకారులు ఆయాకాలాలలో వర్ధిల్లాయి

perspective : *దృష్టిప్రక్రమ గతి, దృష్టి ప్రక్రమత, దృగ్గతి.*

రెండాయామతలాల ఉపరితలంపైన, మూడాయతనాల వస్తువులకు రూపీకరించటానికి అవలంబించే విధానం రూపించవలసిన మూడాయతనాల దృశ్యాన్ని ఒక దత్త బిందువు దగ్గర



దృష్టి ప్రక్రమగతి, (HL) చక్రవాక రేఖ, (VP) తిరోహిత బిందువు, (PP) చిత్రతలం, ( ) దృక్ కేంద్రకువు, (B) కేంద్రదిక వీక్షణ, కిరణం (C) స్థితి బిందువు

నిల్చి చూసినప్పుడు, దృష్టి పైకి ముందుకు పోయేకొద్దీ, తమకున్న ప్రాదేశిక సాన్ని

హిత్యాలకు భంగం కలగని రీతిగా, వెనకకూ లోనికీ పయనించటం ఇందులో కనబడుతుంది పాశ్చాత్య కళాప్రపంచంలో ప్రాతి కాల్పనికకళలో ఒక ప్రాతిపదికాంగంగా ఈ దృష్టిప్రక్రమగతి, స్థానాన్ని పొందింది ఒక చిత్రపు ప్రాశస్త్య నిర్ణయానికి తోడ్పడే ముఖ్యలక్షణాలలో ఇది ఒకటిగా పేరు పొందింది ఒక వ్యక్తిని, లేదా ప్రత్యేక వస్తువును మాత్రమే రూపించేటప్పుడు వాడే దృష్టి ప్రక్రమగతియే, క్షయవృద్ధి(*Fore-shortening*) అని రూఢతపొందింది అందువల్ల విస్తార దృశ్యాలను నిర్మాణాలను రూపీకరించే సందర్భానికి మాత్రమే దృష్టి ప్రక్రమగతి అనేది ఈ కాలంలో ప్రత్యేకింపబడింది

ఇటువంటి దృష్టి ప్రక్రమగతిలో చాలా పద్ధతులున్నాయి స్థూలంగా వీనిని జ్యామితీయములు, అనేకములు అనే రెండు కోవలకు చెందినవానినిగా భావించవచ్చు. ఒక కళాకారుడు, తన చిత్రంలో ఒక దృశ్యాన్ని రూపొందించేటప్పుడు, ఏ ఒక్క పద్ధతికి చెందిన దృష్టి ప్రక్రమగతికో కట్టుబడి ఉండక ఆయా సందర్భాలను అనుసరించి ఉచితమైన దృష్టిప్రక్రమ గతులను ఎన్నిటినో వాడు కొంటాడు ఎటువంటి వాటిని ఎట్లా వాడినా తన లక్ష్యమైన ప్రాదేశిక సువ్యవస్థను, గభీరతను సాధించవీలవుతుందో అటువంటి పద్ధతులకు చెందినవాటిని అన్నింటినీ అతడు ఉపయోగిస్తాడు.

జ్యామితీయ పద్ధతులలో కళాకారుడు ప్రధానంగా వాడేది రేఖాగతదృష్టిప్రక్రమగతి. దృశ్యమానాలైన వస్తువులు దూరం పెరిగేకొద్దీ చిన్నవి కావడం ఇందులో రూపించబడి అటువంటి వస్తువుల మధ్యఉండే దూరంసైతం చక్రవాళ రేఖవైపుకు పోయే కొద్దీ క్రమంగా తగ్గడం కనబడచేయటం ఇందులోని ప్రముఖ లక్షణం ఇట్లా చిత్రించడంలో ఆ వస్తువులు చిత్రములపై కొన్ని మార్గదర్శక రేఖల సాయంతో ప్రక్షేపితములై చివరకు ఆ చక్రవాళ రేఖపైన ఒక బిందువువైపుకు, లేదా బిందువుల వైపుకుపయనిస్తున్నట్లు కనపడేట్లు చేయటంజరుగుతుంది అటువంటి బిందువులను తిరోహిత బిందువులు' అని వ్యవహరిస్తారు.

భవనములను కోడ్డను, వివిధ రీతుల ప్రదేశాలను, దృష్టిప్రక్రమగతిలో చూపెట్టే విషయంలో సమాంతరమైన వాటి ఊర్ధ్వాధర (*vertical*) రేఖలను, ఊహారీతిలో పొడిగించినప్పుడు, ఏదో ఒక బిందువు దగ్గరో చాలా బిందువుల దగ్గరో సమాగమించడం వేద్యమయ్యేట్లు నిర్వహిస్తారు రూపించవలసిన వస్తువుయొక్క కుదిరికతీరు (*Orientation*) ను అనుసరించి, రూపీకరణంలో కలిగే తిరోహితబిందువు ఒకటిఉంటుందా, లేదా పెక్కు తిరోహిత బిందువులు ఉంటాయా అనేది నిర్ధారితమవుతుంది ఆ బిందువుల సంఖ్యను అనుసరించే ఒక చిత్రం సమాంతర దృష్టి ప్రక్రమగతి (ఒక బిందువు గల దృష్టిప్రక్రమ గతి)లో ఉన్నదీ, కోణీయ దృష్టిప్రక్రమగతి [రెండు బిందువులు గల దృష్టిప్రక్రమగతి] లో ఉన్నదీ, లేదా కుటిల దృష్టి ప్రక్రమగతి (మూడు బిందువులు గల దృష్టి ప్రక్రమగతి) లో ఉన్నదీ-అనే ప్రసక్తులు ఏర్పడతాయి. దృశ్యాన్ని రూపించడంలో ఎటువంటి క్లిష్టతనైనా దృష్టిప్రక్రమగతిలో సాధించటానికి ఒక సునిశ్చిత పద్ధతి ఉన్నదనటం

నిజమే అయినా, సర్జనశీలమైన చిత్రరచనలో, జ్యామితీయంగా నిర్దోషమని చెప్పదగినరీతిలో రేఖాగత దృష్టి ప్రక్రమగతికి అంటిపెట్టుకొని ఉండటం వాంఛనీయం ఏనాటికీ కాదు (జ్యామితీయంగా నిర్దోషమైన ఇటువంటిదాన్నే శాస్త్రీయ పరిభాషలో శాస్త్రబద్ధ రచన అని వ్యవహరిస్తారు) ఇటువంటి శాస్త్రీయ నిర్దోషతకు పై దొలగి ఏ కొద్దిగనో స్వతంత్రంగా వర్తించటం చైతన్యశీలమైన చిత్రరచనల్లో తప్పనిసరి అట్లా పై దొలగక, అచ్చంగా శాస్త్రబద్ధతకే పూనుకొంటే చిత్రంలో యాంత్రికం లేదా అసహజం అయిన ఫలితము కలగవచ్చు. అందువల్లనే 20 వ శతాబ్దిలోని ప్రాతికాల్పనిక రచనలలో శాస్త్రబద్ధరచనలోని బిగువు చాలావరకు సడలించబడింది. ఒక రచనలో తిరోగామి మండలత్రయము (*Three zones of Recession*)ల విషయంలో పాటించవలసిన నిష్పత్తులలో ఈ సడలింపు ముఖ్యంగా కనబడుతుంది రేఖాగత దృష్టి ప్రక్రమగతితో పాటుగా వాయుగత దృష్టి ప్రక్రమగతి కూడా ఎక్కువ వాడుకలో ఉన్నది దీనిలో-అనేక సంక్రమణములనదగు-పురోగామి తిరోగామి వర్ణాల పద్ధతివంటి వాటిని ప్రాదేశికంగా దృశ్యమయ్యే తిరోగతిని రూపించటానికి వినియోగించడం జరుగుతుంది

విట్రూవియస్ (1వ శతాబ్దికి చెందిన ప్రముఖ శిల్పశాస్త్ర రచయిత) తెల్పిన అభిప్రాయాన్ని బట్టి, దృష్టిప్రక్రమగతిని మొదటిసారి పేర్కొన్నవాడు ఏథెన్స్ నగరనివాసి అయిన అగతార్కస్ అనే చిత్రకారుడు క్రీ పూ. 5 వ శతాబ్ది నాటి తనరచనలో, ఈస్కిలస్ రచించిన ఒక దుఃఖాంత నాటకపు రంగభూమిని రూపొందించే సందర్భంలో ఇటువంటి దాన్ని అతడు ప్రస్తావించాడు. కాని దాన్ని ఆధారంగా గ్రహించి, తరవాతివారైన అనక్సగోరస్, డెమోక్రిటస్ అనేవాళ్ళు పురోగామి తిరోగామి వస్తువులు సమతలంపై కనపడే రీతిని గురించీ, దృక్శంకువును గురించీ, స్థితిబిందువు నుంచి చిత్రతలానికి ద్రష్టయొక్క కంటినుంచి పయనించే దృగ్రేఖల ప్రవాహాన్ని గురించీ వివరించారు రోమనుల కాలపు కుడ్యచిత్రణములు, అప్పటి చిత్రకారులకు ఈ సిద్ధాంతాలు తెలిసిఉన్నట్లు తెలియజేస్తాయి. ఆ చిత్రాలలో సమాంతర దృష్టి ప్రక్రమగతి సువ్యవస్థితమైంది. 15వ శతాబ్దికి చెందిన చిత్రకారులును, వాస్తువిదులును రేఖాగత దృష్టిప్రక్రమగతికి ఎక్కువ శాస్త్రీయతను సమకూర్చారు, లియోనీ బట్టిస్టా ఆల్బెర్టి (1404-1472), పియెరో డెల్లా ఫ్రాన్సెస్కా (ర. 1420-1492), పావలో ఉచ్చెల్లో (1396/7-1475), ఆల్బ్రెక్ట్ డ్యూరర్ (1471-1528) లియొనార్డో డావించి (1452-1519) మొదలైన ప్రముఖ కళాకారులు ఈ దృష్టి ప్రక్రమగతిని గూర్చి పెక్కు అనుశీలనలు జరిపారు

చూ : *projection, Sotte in su*

perv ding colour . అలముకొన్న రంగు

pervasive : అభివ్యాప్త

petard : అతివర్ణకం; అగ్నిక్రీడ

ఇతరుల దృష్టిని తటాలున ఆకర్షించటానికి అనువుగా పరవు గొలిపేట్టు విచ్చలవిడిగా రంగు పూసిన చిత్రం. (పెటార్డ్ అనేది ఫ్రెంచి

భాషా పదం—దీనికి బాణాసంచా కాల్చేడు అని అర్థం.) ఇరవయ్యో శతాబ్దంలో చిత్రకళా ప్రపంచంలో వచ్చిన సత్పరిణామాలవల్ల ఈ పదమే నేడు వాడుకనుంచి అంతరించింది.

petite nature : *మధ్య ప్రమాణకం*

అటు జీవప్రమాణంలో గాని, అందులో సగం ప్రమాణంలో గాని ఉండక వాటి రెంటి మధ్య ప్రమాణంలో ఉండే చిత్రం.

petrolatum : *శిలాతైలజం.*

పెట్రోలియం నుంచి తయారయ్యే ఒక విధపు ఘనరసం దీనికి 'వేస్‌లైన్' అనే వ్యాపారనామం ఉంది.

Pettenkofer process : *పెట్టెన్‌కోఫర్ ప్రక్రియ.*

ఒక చిత్రలేఖనంపైని వార్నిష్ కాలగతిలో తెల్లబడటం, లేదా మసకబారటం జరిగినప్పుడు దానికి మళ్ళ మిలమిలను, కలిగించటానికి అనుసరించే ఒక విధానం.

petuntze or petuntse : *చీనా నల్లరాయి.*

చీనాలో లభించే ఒక విధమైన నల్లరాయి. దీని పొడిని మృత్తికతో కలిపి పింగాణీని తయారు చేస్తారు.

pewter : *నాగమిశ్రం; త్రపునం.*

తగరాన్ని వేరేవేరే నిష్పత్తులతో ఇతర లోహాలతో కలవడంవల్ల తయారయ్యే ఒక మిశ్రలోహం. మేజాబల్లలు మొదలైన వాటి అలంకరణకు ఇది ఉపకరిస్తుంది.

phenol : *ఫెనాల్; అదూషిక.*

కార్బాలిక్ ఆమ్లం బూజుపట్టకుండా నిరోధించటానికీ, క్రిమిసంక్రమణ నివారణకూ దీన్ని వాడతారు.

phenolic resin : *అదూషికా యక్షధూపం*

ఉష్ణనమనీయ యక్షధూపాల ఒక వర్గం. ఈ వర్గపువాటిలో ప్రముఖమైనవి బేకలైట్, కటాలిన్ అనే వ్యాపార నామాలతో ఉన్నాయి.

phenomenon : *పరిదృశ్యం; దృగ్విషయం.*

phoenician art : *ఫినీషియా కళ.*

ప్రస్తుతం లెబనాన్ అని వ్యవహృతమవుతున్న ప్రదేశంలో ప్రాచీన కాలంలో క్రీ.పూ. 5000 మొదలు దాదాపు 2000వరకు వసించిన ఒక సెమిటిక్‌జాతిలో ఒక శాఖకు చెంది, అత్యంత మేధావులుగా గణనను ఆర్జించిన ఫినీషియులలో, ఆ కాలంలో ప్రవర్ధిల్లిన కళావిశేషం

phosphotungstic pigments : *ఫాస్ఫోటంగ్స్టిక వర్ణద్రవ్యాలు.*

ఉజ్జ్వలత కలిగి, శక్తిమంతములై రకరకాల వన్నెలలో లభించే కొన్ని వర్ణద్రవ్యాలు. సంయోజితరంగద్రవ్యాలనుంచి వీటిని తయారు చేస్తారు. కలకాలం మనవలసిన చిత్రాలకు ఇవి పనికిరావు.

photochemical : *కాంతిరాసాయనిక.*

photochemical embrittlement : *కాంతి రాసాయనిక భిదురత.*

పగటిపూట అతినీలలోహిత కాంతి తగి

లేట్లు ఎక్కువ కాలం ఉంచటంవల్ల ఒక చిత్రపు లేదా వార్నీష్ పటలపు నమనీయతయో స్థితిస్థాపకశక్తియో తగ్గిపోవడం.

photoelectric cell : *కాంతి విద్యుత్ ఘటం.*

photo-engraving : *కాంతిరేఖా శిల్పం; కాంత్యాధిరేఖనం*

వాణిజ్యరంగంలో ప్రకటనలకొరకై జరిపే ఒక విధపు ఉల్బణముద్రణ ప్రక్రియ ఇందు మొదటి ప్రతియొక్క కాంతిరేఖనపు వ్యత్యస్త బింబాన్ని (*Negative*) రేఖాఖండనం (*Line-cut*) వల్లగాని అర్ధస్థాయీ ప్రక్రియవల్లగాని ఒక లోహఫలకంపై ముద్రింపజేస్తారు. అట్లా ముద్రించటానికి ముందుగా ఒక బైక్రోమేట్‌తో పైపూత జరిపి, ఆ లోహఫలకానికి గ్రహణశీలతను కల్పిస్తారు. అంతట లోహఫలకాన్ని సంస్కరించి దానిపైన హింతాళ నిర్యాసపు పొడిని పైపొరగాపట్టిస్తారు ఈ పొడి కాంతి లేఖనపు బింబానికి మాత్రమే గట్టిగా అంటిపట్టు కొంటుంది. అంతట లోహఫలకాన్ని వేడి చేయగా, హింతాళ నిర్యాసపు పొడి ద్రవించి ఫలకంలోని రేఖాంకిత ప్రదేశాలపైన ఒక నిరోధక ద్రావకంగా పరిణమిస్తుంది అంతట లోహఫలకంపైసూచీనిత్రణ(చూ· *Etching*) జరుపబడుతుంది ఈ చిత్రణ అంతా అంతఃపాతి (*Intaglio*) ప్రక్రియను అనుసరించి జరుగుతుంది కాని రేఖాంకిత ప్రదేశాలు ఉబ్బెత్తుగా ఉండటంవల్ల, ఫలకానికి సిరాపూసి ముద్రించడం-ఉల్బణఫలకానికి జరిపినట్లే-జరుపుతారు. ఈ విషయంలో ఇది కాంతి ఘటిత ముద్రణ (*photo gravure*) కన్నా విభిన్నం. కాంతిఘటిత ముద్రణ, అంతా అంతఃపాతి ప్రక్రియను అనుసరించే జరుగుతుంది.

photo engravure :*కాంతిపరివర్తన ప్రక్రియ.*

photographic. *కాంతిలేఖక;ఛాయాచిత్రక.*

photographic stencil method: *కాంతిలేఖక తైజన ప్రకి్రియ.*

ఒక విధపు కౌశేయ యవనికా ప్రక్రియ. ఒక ప్రత్యేకమైనరీతిలో గ్రహణశీలం చేయబడ్డ కాంతిపటలం (*Photo film*) నుంచి దీనికి కావలసిన తైజసం తయారు చేయబడుతుంది. కౌశేయ యవనికా తైజసాలను తయారు చేయటంలో-వ్యాప్తిలోఉన్నతక్కినపద్ధతులకన్నా-ఇది చాలక్లిష్టతరమే అయినా, దీన్ని అచ్చమైన పునరుత్పాదక ప్రక్రియగా భావించవచ్చు. ఎందుకంటే ఈ ప్రక్రియలో యవనికపై రచన ఏదీ జరగదు. ఏ ఉపరితలంపైన అయినా, ఎటువంటి మాధ్యమాన్ని అయినా రూపొందించిన కళారచనను, కాంతిలేఖన (*Photographic*) ప్రక్రియారీతిని ఒక పటలం (*film*) పైకి మార్చి, దానినుంచి తైజసం పొందవచ్చు. ఇట్లా చేయటంలో, లలితములైన అర్ధస్థాయీ విశేషాలతో పాటుగా, తొలిప్రతిలోని అన్ని వివరాలును పునరుత్పాదనం చెందుతాయి, వాణిజ్య కృషిలో ఈ ప్రక్రియను ఎక్కువగా ఉపయోగిస్తారు.

photographic paper : *కాంతిలేఖక పత్రం.*

photographic realism : *ఛాయాచిత్రక వాస్తవికత.*

photography: కాంతిలేఖనం; ఛాయాచిత్ర లేఖనం

photo gravure : కాంతిఘటిత ముద్రణ; కాంతిచిత్రణ.

వాణిజ్యరంగంలో మన్నన ఆర్జించిన అంతః పాతిముద్రణ ప్రక్రియలలో అత్యంత ప్రాముఖ్యం ఆర్జించిన ప్రక్రియ. అర్ధస్థాయీ విశేషాలను, వర్ణచిత్రణ ప్రాశస్త్యమును ఉన్నదానిని ఉన్నట్లుగా పునరుత్పాదనం చేయగలిగే అతివిశిష్టప్రక్రియగా ఇది పేరొందింది. ముద్రణ తలము, ఈ ప్రక్రియలో బల్లపరుపుగా ఒక రాగిఫలకంవల్ల రూపుగొన్నది (ఫలకాధారం) కావచ్చు, లేదా చుట్టునూ రాగిరేకును గట్టిగా అమర్చిన స్థూణం (భ్రామకాధారం) కావచ్చు. గ్రహణశీలం చేయబడ్డ రాగిఫలకం మీదికి జల్లెడలాగా ఉండే యవనిక ద్వారా ముద్రణ పొందవలసిన దాని తొలిరూపాన్ని కాంతిలిఖితం (*photographed*) చేయడం ఇందులో మొదట జరుగుతుంది అప్పుడు కాంతిలేఖనపు బింబాన్ని సరిచేసి, చక్కనిరీతిలో ఉండే భాగాలుగా విభజిస్తారు పంకంలో ముద్రణగాకుండా ఉండవలసిన భాగాలను, కడఅంచు(*Margin*)లను, ఒక నిరోధక ద్రావకంచే మరుగుపరచటం అప్పుడు జరుగుతుంది ఈ పనిఅంతా ముగిసిన తరవాత, ఫలకంపై సూచీచిత్రణం (*Etching*) జరపగా, తత్ఫలితంగా ఫలకపు ఉపరితలంలో గుంటలు ఏర్పడతాయి. ఈ గుంటలనే సిరాగిన్నె (*inkcup*)లు అని వ్యవహరిస్తారు ఇవి అన్నీ ముఖతల పరిమాణంలో ఒకేతీరుగా ఉన్నా, లోతులుమాత్రం వేరువేరుగా ఉంటాయి అందువల్ల ఫలకానికి సిరా పూసినపుడు తక్కువ లోతుగల గుంటలోని సిరా, ముద్రణపడవలసిన కాగితంపై సరిగా అంటుకోక, ముద్రిత ప్రదేశాలు వెలవెల బోతున్నట్లుంటాయి, లోతు ఎక్కువగా ఉన్న గుంటలలోని సిరా ఎక్కువగా అంటుకొని స్థాయీభేదం-తన లోతును అనుసరించి - రూపొందిస్తుంది. కాంతిరేఖాశిల్పం కన్నా ఈ పద్ధతి విభిన్నం (చూ : *photoengraving*)

photo mural : కాంత్యుక్లిన్నం; కాంతి కుడ్యకం

మొదట ఒక కాంతిలేఖన ప్రతిని తీసి, దాన్ని గోడయొక్క పరిమాణానికి తగినరీతిగా విపులీకరింపజేసి, ఆవిపుల రూపాన్ని గోడకు గోడజిగురుతోనో వేరే విధమైన అధిసక్తకంతోనో గట్టిగా అతకగా రూపొందే చిత్ర విశేషం

phthalocyanine blue : తాలోసియానిక నీలిమ.

రాసాయనికంగా దీన్ని తామ్రపు తాలోసియానైన్ అని వ్యవహరిస్తారు గాఢమూ, సాంద్రమూ అయిన సియానైన్ నీల వర్ణ ద్రవ్యమిది; ఇందులో ఆకుపసిమివాక అధస్థాయి ఎక్కువగా ద్యోతకమవుతుంది. ఛవిపటిమ ఇందులో ఎక్కువగా ఉంది

phthalocyanine green : తాలోసియానిక హరితము.

తామ్రపు తాలోసియానైనును క్లోరిన్‌తో యోగింపజేసినప్పుడు రాసాయనికంగా ఇది

లభిస్తుంది, ఉజ్జ్వలత, శీతలత, పారదర్శకత కలిగిన మరకత హరితపు పర్ణవర్ణమిది

phyllomorphic : *పత్రరూపక.*

ఆకును పోలిఉండే అలంకృతికి వాడే విశేషణం ఆ అలంకృతి చిత్రలేఖన, ఆలేఖన, రేఖాశిల్ప తక్షక్రియలలో దేనికి చెందింది అయినా కావచ్చు.

physionotrace *బాహ్యరేఖిక, రూపానులేఖిని.*

ఉపవిష్టుని, రూపబాహ్యరేఖను ఆను లిఖించటానికి పనికివచ్చే ఒక పరికరం 18వ శతాబ్ది ఉత్తరార్ధంలోనూ 19వ శతాబ్ది పూర్వార్ధంలోనూ స్పష్టాస్పష్ట చిత్రణ *(Silhoutte)* కు ఎక్కువ ఆదరం ఉన్న కాలంలో ఈ పరికరం చాలా వాడుకలో ఉండేది.

picture frame *పటపు చట్రం: చిత్రావరణం*

ఒక సౌరణిక చిత్రణ, లేదా అచ్చు చిత్రం లేదా ఆలేఖనానికి చుట్టూ - సాధారణంగా కొయ్యతో నిర్మితమై, బిగించిన అంచుపట్టీ. ఇటువంటి కట్టుబడి వల్ల పటపు సౌందర్యం అతిశయించడమే గాక, గోడకు చిత్రం అనకుండా వేరుపరచటానికీ, ఒక అలంకార సామగ్రితో ముడిపెట్టటానికీ, పటానికి అండగ ఉండి దాన్ని పరిరక్షించడానికీ ఈ చట్రం పనికివచ్చును. అచ్చుచిత్రాలకు, నీటిరంగు చిత్రాలకు, పిష్టకములకు వెనకవైపున దిండును ఒకదానిని సంధించిన తరవాత పైన గాజు పలక నుంచి చట్రాన్ని బిగించాలి ప్రసారిక పైపరచిన సాధారణపు కాటికపై చిత్రాన్ని రచించినపుడు, తగుపాటి బలం గల చట్రం బిగించిన తరువాతనే గోడపై వేలాడదీయాలి. ప్రసారిక లేకపోతే కాటిక ముడతలు పడే ప్రమాదం ఉంది. 20వ శతాబ్ది మధ్యభాగంలో చట్రము లేకుండానే కాటికా చిత్రాలను గోడలకు వేలాడదీయడం అమలుకు వచ్చింది ఈ పద్ధతిలో ప్రసారిక చాలాదిట్టమైనదిగా ఉండాలి. 20వ శతాబ్ది రెండో పాదంవరకు పటాలలో పెక్కింటి చట్రాలను వర్ణరంజనం చేసే అలవాటు ఉండేది, కాని ఆ తరవాత రంగువేసిన ముడికొయ్య చట్రాలను వాడటం ఎక్కువగా వ్యాప్తిలోకి వచ్చింది.

picture frames, American stock sizes : *పటపు చట్రాలు, అమెరికాలోని ఆమోదిత పరిమాణాలు.*

చాలా శైలులలోనూ, వివిధమైన వెడల్పుల లోనూ అమెరికాలో, బజార్లలో లభించే చట్రాలు ఈ కింది పరిమాణాలలో ఉన్నాయి. వీనికొలతలు అంగుళాలలో ఇవ్వడం జరిగింది కొంత ఎక్కువ వెడల్పుగా ఉండి, అక్కడక్కడ చక్కగా అలంకరణలను సైతం పొంది చిత్రలేఖనాలకు అనువుగా ఉండేవి ఈ దిగువ ఇచ్చిన పరిమాణాలవి.

8 × 10	18×24
11 × 14	20×24
12 × 16	24×30
16 × 20	24×36

అచ్చు చిత్రాలకూ, ఆలేఖనాలకూ, పైన గాజుఫలకను జతపరచిన తరవాత, బిగించటానికి అనువుగా ఉండేవి ఈ దిగువ పరిమాణాలు కలవి:

5×7	11×14
8×10	12×16
8½×11	14×18
9×12	16×20

picture plane : చిత్రతలం.

దృష్టి ప్రక్రమగతిలో లెక్కకు వచ్చే చిత్రోపరి భూమి. ద్రష్టయొక్క కంటికీ చిత్రంలో రూపించబడే వస్తువుల వ్యక్తస్థితులకూ మధ్యఏర్పడి ఉండే దృగ్రేఖలు అన్నీ చొచ్చుకొని పోగలిగేఅంతటి పారదర్శకంగా ఈ తలం ఉంటుందని అర్థాపత్తిగా సంభావితం ఒక దృశ్యంపు ఎట్టయెదుట పట్టి ఉంచిన ఒక కాచఫలకమే అదిఅనే తలంపుతో వ్యవహరిస్తున్నాడా అనేట్లు కళాకారుడు శాటి కపై చిత్రాన్ని రూపొందిస్తాడు; చిత్రతలం నుంచి, ఆయా వస్తువులు ఉంటాయని భావితములయే దూరాలను, వస్తుపరిమాణంలో తెలియజేసే మార్పులవల్లనూ, ఇతర పద్ధతుల వల్లనూ, దృష్టిప్రక్రమగతి నియమాలకులోబడి, చిత్రకారుడు రూపిస్తాడు. కేంద్రవీక్షణకిరణము (*central visual ray*) నకు, చిత్రతలం లంబంగా తీరి ఉంటుందని సంభావితం ఈ కేంద్రవీక్షణ కిరణమే ద్రష్టకు సంబంధించినంత వరకు అత్యంత ఋజువృగ్రేఖ

picture putty : బొమ్మలప్పం.

చిత్రలేఖనాలలో ఏర్పడ్డ చిన్న రంధ్రాలను పూడ్చటానికి పరిరక్షకులు వాడే ఒక గచ్చు పదార్థం స్థిరతైలంతో సీమసున్నాన్నిగాని, వేరొక అప్రవర్తక (*inert*) పదార్థాన్నిగాని కలిపి, దానితో కోబాల్టు శోషణిస, కావల్సివస్తే చాయకలిగించే వర్ణద్రవ్యాన్ని మేళవింపగా ఈ బొమ్మలప్పం రూపొందుతుంది

picture varnish . బొమ్మ వార్నీషు; పటువు వార్నీషు.

ఒక చిత్రలేఖనాన్ని కాపాడి భద్రపరచటానికై దాన్ని బాగా ఆరనిచ్చిన తరవాత, తుది పూతగా దానిపై ఉపయోగించే వార్నీషు. ఇందువల్ల చిత్రం చాలాకాలం భద్రంగా మనగలగటమే గాక, చిత్రంలో అంతట ఏకరీతిలో, పై మెరుగు కలుగుతుంది. దధిచూర్ణ వర్ణాలతో చిత్రించిన రచనలకు కొన్ని సందర్భాలలో ఇటువంటి పూతవల్ల-తైలవర్ణచిత్రంలో కనపడే-వర్ణగభీరత లభిస్తుంది ప్రస్తుతం ఇటువంటి వార్నీషులలో డాంబరు, అక్రిలీయ వార్నిషు అనేవి ప్రశస్తములు. ఇందులో మొదటిది చిత్రానికి పై మెరుగును చక్కగా కల్పిస్తుంది. రెండో దానివల్ల మందంగా ఉండి ఆకర్షకంగా ఉండే శోభ కలుగుతుంది.

piece mould : ఆంశిక సంయానం, భాగసంయానం.

ఒక ఆకృతిని అనుసరించి నిషిక్తమును, ఏకాండంగా తయారుచేయటానికి అనువుండని సందర్భంలో అందుకోసం కొన్ని ఖండాలుగా మూర్తికను తయారుచేసినప్పుడు ఏర్పడే వాటిలోని ఒక ఖండం ఇటువంటి ఖండాలలో ప్రతిదానికీ రెండో అంతకన్న ఎక్కువగానో బొడుపులుఉంటాయి. ఆబొడుపులుఇమడటానికి అనువుగా, దానితో సంధింపవలసిన ఖండానికి, సరియైన తావులలో రంధ్రాలుంటాయి ఇట్టి ఏర్పాటువల్ల ఖండాలన్నీ సంధించబడగా, నిండైన మూర్తికం రూపొందుతుంది. లోని నిషిక్తాన్ని తీయటానికి ఆంశిక సంయాన పద్ధతిలో చేసిన దాల్లచ్చును పగలగొట్టవలసిన అవసరం ఉండదు.

pier : *అర్ధ స్తంభం.*

piercing : *ఛిద్రణం*

లోహపుపనిలో అవలంబించే ఒక అలంకరణ ప్రక్రియ ఇందులో లోహఫలకంపై కొన్ని ప్రదేశాలను ఛిద్రణం చేయడంవల్ల కొన్ని ఆకృతిరేఖలు ఏర్పడతాయి పట్టఫలక(*Tray*) మొదలైనవాటి పిడులపై ఇటువంటి అలంకరణ జరుగుతుంది సన్న రంపాన్ని ఇందులకై అందునాముఖ్యంగా వెండిఫలకపై ఛిద్రణము చేయటానికి వాడతారు.

pieta : *కరుణామూర్తి*

క్రీస్తుదేవుని శవమును ఒడిలోఉంచుకొన్న మేరీమాతను రూపొందించిన శిల్పం లేదా చిత్రలేఖనం ఆరాధనకళలో ఇది ఒక విశిష్టతను ఆర్జించింది.

pietra dura : *దృఢ ప్రస్తరం*

ఒక విధమైన చిత్రకపు పని ఇంద్రనీల, వర్ణశిల, చంద్రశిల మొదలైన రంగుల రాతి బిళ్లలు ఇందులో ఉపయుక్తములై చిత్రంలోని రంగులా అనేట్లుగా భ్రాంతిని కలగజేస్తాయి

pigment : *వర్ణద్రవ్యం.*

పూతరంగును, అచ్చుసిరాను, ఇంకా పెక్కు పారిశ్రామికోత్పత్తులను తయారుచేయటానికి ఉపకరిస్తూ మెత్తటి పొడిరూపంలో ఉండే రంజకద్రవ్యం ఇటువంటి ద్రవ్యాన్ని, తనకు వాహకంగా ఉండే ద్రవంలో కలిపేటప్పుడు అందులో అది కరిగిపోక, ఆ ద్రవ్యపు ఉపరితలంపై చక్కగావ్యాపించి, తన రంజకతను దానికి అందజేస్తుంది. ఇట్లాకాకుండా వాహకంగా ఉండే ద్రవంలో చక్కగా కలిసిపోయి, అవిభాజ్యంగా వర్ణతను కల్పించే వాటికి రంగద్రవ్యములు (*Dyes*) అనే పేరు ఉంది. వివర్ణం లేదా అవర్ణకమైన వర్ణోపాధిపై ఒక రంగద్రవ్యాన్ని అధిక్షిప్తంచేయగా రూపొందే వర్ణద్రవ్యాన్ని రంజకం (*Lake*) అంటారు ఇటువంటి దానిలో రంగద్రవ్యం అద్రావ్యం(*insoluble*)గా ఉంటుంది. అద్రావ్యంగా ఉండికూడా నేరుగా వర్ణద్రవ్యం వలెనే వాడబడే సంయోజిత కార్బనిక యౌగికాన్ని స్థాయీకారం (*Toner*) అంటారు. కళాకారులు ఉపయోగించటానికి అనువుగా స్థాయీకారులను రూపొందించాల్సివస్తే, వాటికి అప్రవర్తక వర్ణద్రవ్యాలను కలిపి, వాటి పటిమను తగ్గించాలి.

వర్ణద్రవ్యాల వింగడింపు వాటివాటి ఉత్పత్తిరీతులను బట్టి జరుగుతున్నది. రంగు మృత్తికలను సంస్కరించగా లభించేవాటిని మృద్వర్ణాలు (*Earth colours*) అంటారు. తమకు తాముగా ఎటువంటి రంజకలక్షణాన్ని కలిగిఉండని,కర్బనేతరములైనమూడిపదార్థాల నుంచి రాసాయనిక పద్ధతులద్వారా రూపొందించేవాటిని కృత్రిమ కర్బనేతరవర్ణద్రవ్యాలు అంటారు మృద్వర్ణాలను నేలనుంచి త్రవ్వి సంస్కరించటం ప్రపంచమంతటా అమలులో ఉన్నది; కాని అటువంటి వర్ణాలలో ప్రశస్తములైనవి, నిర్దిష్టములైన కొన్ని తావులందు మాత్రమే లభిస్తున్నాయి ఉదాహరణకు మేలిరకానికి చెందిన పచ్చగైరికం ఫ్రాన్సు దేశంలోనూ, ముడిగాఉన్న లేదా కాల్చిన సీన మృత్తిక, స్వచ్ఛమైనది ఇటలీదేశంలోనూ, నాణెపుతృణమణ(*Umber*) సైప్రస్‌దీవిలోనూ దొరకుతున్నాయి. అతిప్రాచీన కాలంలో కళా

రంగంలో వాడబడిన వర్ణద్రవ్యాలలో కొన్ని రాయి, పచ్చగైరికం వంటి మృద్వర్ణాలూ, శోణరంజకం (*Crimson luke*), దివమషి, తెల్లసీసము వంటి తయారీ వర్ణద్రవ్యాలూ ఉండేవి కళాకారులు వాడటానికి మాత్రమే అనువుగా ఉండే - చిరస్థాయి కర్బనేతర-కృత్రిమ వర్ణద్రవ్యాలు, కొద్దిమొత్తాలలోనే తయారవుతున్నాయి అయితే పారిశ్రామిక ప్రయోజనాలకు పనికివచ్చే వర్ణద్రవ్యాలు మాత్రం భారీఎత్తున తయారవుతున్నాయి

కళాకారులు వాడటానికి ఒక వర్ణద్రవ్యం సముచితమగునెడల, చదరపు అంగుళమున 325 జాలరంధ్రములు ఉన్న ఒక యవనిక ద్వారా అది చొచ్చుకొని పోగలిగి ఉండాలి. అంతేగాక దాని ఉజ్వలతా స్వచ్ఛతా ఛవీ పటిమా ప్రమాణాలు ఉన్నత స్థాయిలో ఉండాలి. దాని కోవకు ఉండదగిన రీతిలో సాధారణ వర్ణధర్మాలను, పారదర్శకతను లేదా కాంత్యభేద్యతను అది కలిగిఉండాలి అంతేగాక వర్ణద్రవ్యం ఎప్పుడునూ అప్రవర్తకమై ఉండటం తప్పనిసరి అందువల్ల దాన్ని ఇతర వర్ణద్రవ్యాలతోగాని ద్రవాలతోగాని కలిపినప్పుడు, ఎటువంటి దుష్పరిణామాలు కూడా సంభవించవు సాధారణ గృహాభ్యంతర పరిస్థితులతాకిడికి-అంటేపరోక్షరీతిలో వచ్చిపడే వెలుతురు, సాధారణ సాంద్రత కలిగిన కృత్రిమపు వెలుతురు, నియంత్రిత ఉష్ణోగ్రతాగతి, గాలిచెమ్మలోనిమార్పులు వంటివాటి దెబ్బకు-తట్టుకొని, కాంతితగ్గకుండా నలుపెక్క-కుండా ఉండేది కావాలి కళాకారులు వాడదగినవి అని నిర్దేశించబడిన అన్ని వర్ణద్రవ్యాలో పైన చెప్పబడిన పరిస్థితులలో, నిలదొక్కుకొని శాశ్వతంగా మని ఉండేవిగానే ఉన్నాయి అయితే అందులో కొన్నిమాత్రం నేరుగా సూర్యకాంతి వచ్చిపడే పరిస్థితులలో విపర్ణతను పొందవచ్చు ఇంటివెలుపలి కుడ్యచిత్రాలను రచించడంలో. చిత్రకారుడు తనవర్ణఫలకంలో ఎటువంటి పరిస్థితిలోనైనా నిలచి ఉండి చిరస్థాయిగా మనగలిగే వర్ణద్రవ్యాలకు-కోబాల్టు నీలిమ, మాంగనీజునీలిమ, ఇండియా ఎరుపు, తేలిక ఎరుపు, అంగారక శోణిమ, మరకతవర్ణం, క్రోమియమ్ భస్మహరితం, పచ్చగైరికం వంటి వాటికే - మాత్రమే తావు కల్పించాలి భిత్తిచిత్రణ సందర్భంలో ఈ వర్ణద్రవ్య సంఖ్య ఇంకా చాలా తక్కువగా ఉంటుంది. అటువంటి చిత్రణలో వాడే వర్ణద్రవ్యం సున్నపుదెబ్బకు తట్టుకొని వాయుమండలంలోని ఆమ్లదోషాలను నిరోధించటానికి సమర్థమై ఉండాలి ఇంటిపూతలు, అచ్చుసిరాలు మొదలైన వాటికై వాడబడే మిలమిలని రంగులు చిరస్థాయిగా ఉండేవి అని ప్రకటించబడటం నిజమే అయినా వాణిజ్య పరిభాషలో 'చిరస్థాయి' అనేమాటకు పరిమితార్థం మాత్రమే ఉంది. ఉద్దిష్టమయ్యే ఒక నియమితకాలం వరకు మనగలిగి ఉండేది అనడమే అందలి 'చిరస్థాయి' అనేదాని భావం ఆ నియమిత కాలంలోనే అది రంగుమాస్తే దాన్ని 'అకాల క్షీణత' (*Premature failure*) అంటారు.

pigment nomenclature : వర్ణద్రవ్య నామ్నీకరణం.

కళాకారులు వాడదగిన వర్ణద్రవ్యాల నామ్నీకరణం. పలుశబ్దాల కాలం చాలా అస్తవ్యస్త పరిస్థితిలో ఉండినది. 1942లో

యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం 'వర్ణక ప్రమాణం' (*Paint standard*) అమలులోకి తెచ్చిన తరవాత చిరస్థాయి వర్ణద్రవ్యాల పేర్లు ప్రామాణిక రూపాలను-యు స్టేట్ కు సంబంధించినంతవరకు- ఉర్జించినవి ఈ విధంగా గ్రేటుబ్రిటనులో 1957 వ సంవత్సరంలో ఆంగ్లదేశీయ వర్ణక ప్రమాణం (*British paint standard*) అమలులోకి వచ్చింది ఏవో కొద్ది అపవాదాలు అట్లా ఉంటే మొత్తంమీద, అమెరికా, బ్రిటన్, యూరప్‌లలోని ఉత్తమ కళాకార వర్ణద్రవ్యములు సాధికారంగా ఆమోదితములైన పేర్లకే అంటిపెట్టుకొని ఉన్నాయి అటువంటి ప్రామాణికనామాలుగాక వేరువిధమైన పేర్లు కలవానిని న్యూనప్రమాణ (*Substandard*) ద్రవ్యాలుగా పరిగణించవచ్చును

pigment properties . *వర్ణద్రవ్య లక్షణములు.*

ఒక వర్ణద్రవ్యపు విలువను మదింపు వేయటంలో ప్రసక్తమయ్యే ఒక విశేషం, ఆద్రవ్యపు వర్ణలక్షణాలు గాక తక్కిన అన్ని లక్షణాలూ-పైపూతల ప్రవర్తన, రాసాయనిక స్థైర్యం, పైపలుకులోని నాజూకుతనం మొదలైనవి - ఇటువంటి మదింపులో లెక్కకు వస్తాయి.

pilaster · *మధ్యస్తంభం; స్తంభమధ్యం; వర్గయోగం.*

ఒక గోడయొక్క ఉపరితలానికి ఆనుకొని, శోభలకి బాగా దిగిఉన్నట్లు, నిలువుగా ఒక స్తంభపు రూపాన్ని ఉల్బణరీతిలో పొందుపరచగా ఏర్పడే అలంకృతి విశేషం.

pine oil : *శరళ తైలం*

దేవదారువు కొయ్యముక్కలను భాష్పభిషవనం చేయగా లభించే వివిధోత్పన్నాలలో ఇది ఒకటి తైలచిత్రాలకు విలంబినిగా దీన్ని కొందరు వాడతారు.

pinesoot black : *శరళ కజ్జల కాలిమ*

దీపమషికి చీనీయులు వాడే పర్యాయనామం. ఒక విధపు దేవదారు కొయ్యను కాల్చి దీన్ని తయారు చేస్తారు.

pink colour : *లేతగులాబిరంగు; శ్వేత రక్తిమ.*

క్రోమియమ్ భస్మాన్ని, తుత్తునాగ భస్మాన్ని కొలిమిలో బాగా కాల్చగా వచ్చే ఎరుపువాక,పాండురపు వర్ణద్రవ్యం పింగాణి పనిలో రంగుకై ఇటువంటి లేతగులాబి రంగు పనికి వచ్చేదేఅయినా దానికి గల అల్పద్రవ సంతృప్తతయు విపరీతపు ఖరీదును చిత్రలేఖనాలలో పూతరంగుగా అది వినియోగం కావటానికి ఆటంకంగా పరిణమించినవి. 1836లోనే ఈరంగును జర్మనీలో తయారు చేయటం జరిగింది.

pink mauve *మృదు నీలశోణిమ.*

నీలిశోణిమలో ఎరుపువాక గలది.

pins : *శలాకలు*

లోహం పోతలో డొల్లచ్చునకూ అంత స్థమునకూ మధ్య సందును యథాస్థితిలో ఉంచటానికి తగిన పద్ధతిలో అడ్డుగా ఉంచే మేకులు. వీనిని సాధారణంగా ఇనుముతో తయారుచేస్తారు కాని కాంస్యపు (బ్రాంజి) పోతలో ఆ కాంస్యపు శలాకలనే వాడతారు అందువల్ల రూపొందే పోతలో, అన్య లోహపు సంసర్గంవల్ల మచ్చలు మొదలైనవి ఏర్పడే ప్రమాదం ఉండదు.

pinx : *చిత్రితము.*

లాటిన్ భాషలోని 'పిన్క్సిత్' అనే దాని సంక్షిప్తరూపమే(*pinx*) అనేపదం పిన్క్సిత్ అంటే 'అతడు రచించెను' అని అర్థం తాను రచించిన చిత్రలేఖనంపై ఒక మూలన కళాకారుడు సంతకం చేసిన తరువాత ఈపదాన్ని ఇదివరలో చేర్చేవారు. ప్రస్తుతకాలంలోకొన్ని చోట్ల కొంతమార్పుతో ఈ ఆచారం సాగుతున్నది. ఇప్పుడు చిత్రపు ఐద్దంచులో దిగువ భాగంలో ఈ పదాన్ని ఉంచుతున్నారు. అయితే ఇటువంటి సందర్భంలో ఆ సంక్షిప్త పదానికి 'రచయిత' అనటానికి బదులుగా ఈ చిత్రమునకై సూత్రపాత మొనర్చినవాడు అనే అర్థంలో వాడుతున్నారు.

pioneer : *వైతాళికుడు.*

pipe clay : *చీనా మట్టి*

ఆంగ్లంలో 'చీనా క్లే' అనే పేరేగాక, పైప్ క్లే అనే పేరుకూడా చీనామట్టికి ఉంది.

pitchers : *శకలికలు*

మార్దవ ప్రక్రియలో ఒక పారిభాషిక పదం. కర్కశికను తయారుచేయటంలో వాడే ద్యుతికరహిత భాండశకలాలు.

pitching chisel : *అంచుపని ఉలి*

పొట్టిగా, దొడ్డుగా ఉండి ఒకే ఒక ఉక్కుముక్కతో చేయబడిన, ఒకవిధమైన ఉలి. రాతికి సన్నటి కడఅంచును రూపొందించటానికి దీన్ని వాడతారు. (చూ : *Chisel* అనేపదము దగ్గర ఇచ్చిన చిత్రం)

placement : *సంస్థితి; ఉనికి*

plafond painting : *లోకప్పు చిత్రణ*

భవనపు కప్పున లోపలిభాగంలో రచించిన వర్ణచిత్రం. సాధారణంగా ఇది అలంకరణ భరితంగానో, లేదా ఐపుల రేఖా విన్యాసం కలదిగానో ఉంటుంది.

plan : *విన్యాసం*

planimeter : *వైశాల్య మాపని*

ఒక నియతిని అనుసరించి తయారుచేసిన దేశపటాలలో విన్యాసాలలో, లేఖికలలో, ఒక ప్రత్యేక ప్రదేశపు వైశాల్యాన్ని కచ్చితంగా కనుక్కొటానికి రేఖాకారుడు వాడే పరికరం. ఈ పరికరపు సూచికను, ఆ ప్రత్యేక ప్రదేశపు పరిధిరేఖపై క్రమంగా అనులిఖించినప్పుడు. అది ఆ ప్రదేశపు వైశాల్యాన్ని వెనువెంటనే తెలియజేస్తుంది. గణితశాస్త్ర పద్ధతులకు సులభంగా లొంగే క్రమబద్ధజ్యామితీయ రూపాలలో దేన్నిపోలకుండా ఉండే ప్రదేశపు వైశాల్యాన్ని ఇందువల్ల లెక్కగట్టవచ్చు.

planographic printing: తలలేఖనముద్రణ.

గ్రాఫిక కళలో ప్రముఖ ముద్రణ ప్రక్రియలుగా పేరుపొందిన మూడిటిలో ఒకటి. (తక్కినవి అంతఃపాతి ముద్రణ, ఉల్బణ ముద్రణ). శిలాలేఖనమునకు గ్రాఫిక కళలో ఒక ప్రత్యేక వర్గానికి చెందిన దానినిగా పరిగణనను కల్పించటానికే ఈ పదం రూపొందించబడింది. ఇక్కడ ముద్రణ, ఏ ఉబ్బెత్తు స్థలాలనో, లేదా రంధ్రితమగు స్థలాన్నో ఆశ్రయించి జరగక, ఒకే ఒక తలాన్ని అనుసరించి జరుగుతుంది అనటం ఇందలి ప్రధానలక్ష్యం. శిలాలేఖనంలో ముద్రణ పొందవలసినచోట్లూ, ముద్రణ పొందకుండా ఉండే తావులూ ఒకే ఒక ఉపరితలంలో భాగాలుగా ఉంటాయి అయితే అచ్చుసిరాను ఇందులో తొలుతటివి గ్రహించగా, తక్కినవి అట్లా గ్రహించకుండా ఉండిపోతాయి అందువల్ల కావలసిన భాగాలు మాత్రమే ముద్రితమవుతాయి.

plaquettes : భూషికలు

లోహంలో —ముఖ్యంగా బ్రాంజిలోగానీ, సీసంలోగానీ - ఉల్బణరీతిలో తయారుచేసే చిన్నవైన అలంకృతి సాధన విశేషాలు ఇటువంటివి సర్వసాధారణంగా మధూచ్ఛిష్ట విధానంలో పోతపోయబడుతాయి తయారైన ఒక భూషికకు లక్క అనుకృతిని తయారుచేసి దానినుంచి వేరొక భూషికను రూపొందించవచ్చు ఆ అనుకృతిలో ఒక చిన్న మార్పునుచేసి, తరవాత దాన్నిపోతకై వినియోగించినప్పుడు వేరొక క్రొత్తరకపు భూషిక తయారవుతుంది.

plasteline – చూ : modeling clay

plaster : సుధావిష్టం

కళారంగమున వాడబడు ఒకతెల్లని, మెత్తని చూర్ణం. దీన్ని తగుపమాత్రపు నీటితో కలిపితే బాగా ముద్దదేరి, బిగిసి, తరువాత కొంతకాలానికి గట్టిదేలి, రాయిలాగా అవుతుంది ఇందులో మూడురకాలవి సాధారణపు వాడుకలో ఉన్నాయి: 1. గానుగసున్నము; పత్తిచిత్రణకు, గోడలకు గచ్చువేయటానికి, అలంకారయుతమైన పనిని గోడపై సాగించటానికీ, చూర్ణలేపపు (*Stucco*) పనిని సాగించటానికి ఇది ఉపయోగపడుతుంది. 2 ముగ్గుసున్నం, దీనిని గోడగచ్చుకు కొందరువాడతారు 3 పరాసీ సుధావిష్టం

plaster casts : సుధావిష్ట నిషిక్తములు.

రాతిని మలచే శిల్పికీ మార్గదర్శకంగా ఉంచటానికి ఉన్న శిల్పాలకు ప్రతికృతులుగనో, మృత్ప్రతిమానములను అనుకరిస్తూనో, సహజస్థితిలో ఉండే ఒక వస్తువును పోలిఉండే రీతిలోనో సుధావిష్ట నిషిక్తములను తయారు చేయవచ్చు. మట్టితో చేసిన ఆకృతి విశేషమును తడిఆరని స్థితిలోగాని, ఆవంలో కాల్చిగాని ఉంచకపోతే అది శీఘ్రంగా ఛిన్నభిన్నమై పొడి అవుతుంది అందువల్ల ఆ ఆకృతిని ఎక్కువకాలం నిలిపి ఉంచే దృష్టితో అటువంటి దాన్ని సుధావిష్టంతో నిషిక్తంగా తయారు చేయడం పరిపాటి

plaster of Paris . పరాసీ సుధావిష్టము.

ముగ్గుసున్నంనుంచి తయారయ్యే మెత్తటి తెల్లని చూర్ణం ముగ్గుసున్నాన్ని బట్టీలో బాగా కాల్చి దానిలోని ద్రవపదార్థంలో ముప్పాతిక

భాగాన్ని ఆవిరిగా తొలగించగా, చివరకు ఈ సుధాపిష్టం మిగులుతుంది ముద్దపాకంగా దీన్ని నీటితో కలిపితే, ఆ ముద్ద అచిరకాలంలో ఆయతనంలో ఎటువంటి తగ్గుదలగానీ, కుంగుదలగానీ లేకుండా గిట్టిదేలి రాటుదేరుతుంది ఆయితే, కావలసిన దాని కన్నా ఎక్కువ వేగంతో ఇది గట్టిపడకుండా ఉండటానికి బంక నీటిని కలపవచ్చు. అటూకాక ఎక్కువ త్వరితంగాగట్టిపడడం ఆవశ్యకమైనప్పుడు కొంత పటికను కలిపి దానిని సాధించవచ్చును నిష్యంద సుధాపిష్టం(*Casting Plaster*) గా ఈ పరాసీ సుధాపిష్టం విరివిగా వాడుకలో ఉన్నది ఆ వాడుకలో, అనురచనకు, మలచటానికి, శిల్పంలోను, పింగాణీ పనిలోను, బొల్లచ్చుల తయారీకి, ప్రత్యేకరీతిలో కొన్ని నిర్దిష్టోద్దేశాల సాధనకై వాడే సిమెంటుల, సుధాపిష్టాల తయారీకి ఇది పనికి వస్తున్నది

plaster primer : సుధాపిష్ట ప్రాథమికం


పారిశ్రామిక రీతిలోతయారయ్యే ఒకవిధపు తెల్లటి పూతరంగు సుధాపిష్టం పట్టించవలసిన ఉపరితలానికి తొలిపూతగా దీన్ని వేస్తారు దీనికి వాహకంగా ఒక నూనెను, లేదా యక్ష ధూపంతో కలిసిన నూనెను వాడతారు. ఇది లోపలికి బాగా చొచ్చుకొనిపోయి, తరువాత బాగా అరి గట్టివానంగా తేలుతుంది. ఇంటి రంగుల తయారీలో పేరు ప్రసిద్ధులను ఆర్జించిన పారిశ్రామిక సంస్థ తయారుచేసే ఇటువంటి తైలవర్ణాలతో సాగే కుడ్యచిత్రణలో, మంచి ఉపాధిగా, లేదా ప్రాథమికంగా పనికి వస్తుంది ఈ సుధాపిష్ట ప్రాథమికములనే తరచుగా సరళరీతితో కుడ్య ప్రాథమికములు అనికూడా వ్యవహరిస్తారు.

plaster prints: సుధాపిష్ట ముద్రాంకములు.

అంతఃపాతి ముద్రణలో ఇరవయ్యో శతాబ్దంలో వచ్చిన ఒక పరిణత రూపం. రేఖాధిరేఖితమో, లేదా దంశితమో అయ్యే ఒక ఫలకంపై సాధారణరీతిలో సిరా పట్టించి, ఆ ఫలకపు అంచులలో ఒక చట్టాన్ని అమర్చి పరాసీయ సుధాపిష్టాన్ని ఫలకంపై చట్టపు ఎత్తుకు పోసి, ఒక సుధాపిష్ట ముద్రాంకమును అంతఃపాతి ఫలకానికై, సాధిస్తారు. అప్పుడు అటువంటి ముద్రాంకంలో ఫలకంలోని గీతలు ఉల్బణరీతిలో కనపడతాయి.

plaster tools . సుధాపిష్ట పరికరాలు.

సుధాపిష్టం గిట్టిపడి రాటుదేలిన తరువాత, దానిని కావలసిన రీతిలో కోయటానికి, మలచటానికి, రంధ్రాలువేయటానికి శిల్పులువాడేవలు రీతుల పరికరాలు వీటిని కాకదేలిన ఉక్కుతో తయారు చేస్తారు వీనిలో కొన్ని కొనదేలి



సుధాపిష్ట పరికరాలు

ఉంటాయి; కొన్ని చదునుకొన కలిగిఉంటాయి; కొన్నిటి మొన గుండుతేలుతుంది; కొన్నిటి కొన వంగి ఉంటుంది; కొన్నింటి కొనఅంచు బద్దదేలగా, కొన్నింటిలో వంగదేలి ఉంటుంది. కొన్నిటి అంచు అంపపు వాదరలాగా ఉంటుంది.

plastic : కల్పకం; ప్లాస్టికం.

1. సులువుగా కావలసిన రీతిగా రూపీక రించటానికి అనవైన ఒక ద్రవ్యం సాధారణపు లప్పం, బంకమట్టి, ఇటువంటి కల్పక ద్రవ్యాలకు లక్ష్యాలు

2. సంయోజితములయ్యే కార్బనికపాలిమరులలో దేనికైనా ఈపదం వర్తిస్తుంది కావలసిన రూపాన్ని, దాని సాయంతో కల్పించటానికి వీలవుతుంది. అట్లా సాధించబడిన రూపం చెక్కుచెదరక నిలిచి ఉండగలదు సంయోజిత యక్షధూపాలనుంచి పారిశ్రామిక కల్పకాలను, రూపీకరణవల్లనూ, పోతపనివల్లనూ తయారు చేస్తున్నారు కల్పకశిల్పం (*plastic sculpture*) లో, సాధారణపు శిల్పులు తమపనిముట్లసాయంతో సాధించలేని పనితనపురచనలను సాధించటానికివీలున్నది. ఇటువంటి కల్పక శిల్పాలను, అచ్చు తయారీ ప్రక్రియలకై, అవలంబించటంకూడా ఉంది.

చూ· *vinil resin, acrylic resin, polyester resin*

plastic art : కల్పక కళ

1. శిల్పం రీతిగా, మూడు ఆయతనాలకు వర్తించే కళావిశేషం. ఆలేఖనం, చిత్రణం వంటి రెండాయతనాల కళారీతులకన్నా ఇది వేరైనది అంతేకాదు, రెండాయతనాలలోనే మూడాయతనాలను స్ఫురింపజేసే వాస్తవిక చిత్రణవంటి వాటికికూడా ఇది విభిన్నం.

2. శిల్పం, వాస్తువిద్య, చిత్రలేఖనం, ఆలేఖనం, గ్రాఫిక కళలవంటి వన్నీయు చేరిఉన్న సర్జన శీలక దృశ్యకళలలో దేనినైనా, ఈ పేరుతో వ్యవహరించవచ్చు. కవిత, సంగీతము, నాటకరచన, సారస్వతసృష్టి వంటి కళలకు ఈ కల్పకకళ విభిన్నం. తరచుగా బహువచన రూపంతోనే ఈ పదం వాడబడుతున్నది.

plastic gesso : సుద్ద లప్పము.

గట్టిగాఉండే ఒకవిధపు తెల్లలప్పం రూపీకరణకూ వెలుతులను పూడ్చటానికి దీన్నిఉపయోగిస్తారు. అట్లా ఉపయోగించటానికి ముందుగా దీనికి తగినంత నీటిని కలుపుతారు. అయితే ఎక్కువ నీటిని కలిపితే ఇది గట్టిపడేటప్పుడు, కుంగుదల చూపే అవకాశం ఉంది. ఒట్టి ముద్దపాకంగా దాన్ని చేయటానికి అనువైనంత మాత్రమే నీటిని కలపాలి.

plasticine : సుధావిష్టక

plasticity : కల్పకత

రూపీకరించటానికి అనువై, రూపీకరించబడిన తరవాత, ఆ రూపాన్ని నిలిపి ఉంచుకోగలగటానికి, ఒక ఘనపదార్థం వ్యక్తమయ్యే లక్షణం. కుమ్మరి మట్టిని ఇందుకు లక్ష్యంగా గ్రహించవచ్చు దీనికి మంచి కల్పకత ఉంది ఆటువంటివే కళాకారులు వాడే తైలవర్ణాలు, వీటిని తూలికతో ఒక ప్రదేశంలో పట్టించిన తరవాతకూడ అవి కదలకుండా నిలిచి, ఇవతలికి ప్రవహించకుండా ఉంటాయి. ఈ విధంగా తైలవర్ణాలలో కన్పించే కల్పకత, తక్కిన కొన్ని వర్ణాలలో కన్పించే ద్రవతకును, సమస్థలీకరణ వైఖరికి అచ్చంగా వ్యతిరేకం. ఒక

నిర్దిష్ట బలమును (అని తూనిక, రంగు కత్తి, రూపీకరణ పరికరం—అనే వాటిలో దేనివల్ల కలిగేది అయినా) ప్రయోగించినప్పుడు రూపీకృతవస్తువు, రూపభ్రంశాన్ని నిరోధించటానికి గల శక్తిస్థాయిని అనుసరించి, ఒక ద్రవ్యపు కల్పకతను మదింపువేయటం జరుగుతుంది కొన్ని వస్తువులు తప్తములైనప్పుడు మాత్రమే కల్పకతను ప్రదర్శించగలుగుతున్నాయి, ఉటువంటి వాటిని మళ్ళీ చల్లబరచగా, అవి మొద్దుబారిపోతాయి ఇటువంటి వాటికి లక్ష్యాలుగా గాజును, ఉష్ణకల్పక (*Thermoplastic*) వర్గానికిచెందిన సంయోజిత యక్షధూప ఉత్పన్నములను పేర్కొవచ్చు. వీటిని చక్కగా వేడిచేసి, వేడిగా ఉన్నప్పుడే రూపాలుగా మలచినప్పుడు ఆ రూపాలను అవి స్థిరంగా ఉంచుకొంటాయి

plasticizer : *కల్పనికము*

ఒక పూతరంగుకు, మాయలక్కకు లేదా వార్నిషుకు, ఆవశ్యకమైన ఒక ప్రత్యేక లక్షణాన్ని సమకూర్చటానికి, లేదా అవాంఛనీయమైన ఒక లక్షణాన్ని తొలగించటానికి కలిపే ఒక ఘటకం సాధారణంగా, ఒక వర్ణపదార్థంలో లేదా వాహకంలో ఉండే పెళుసుదనాన్ని అణచివేసి దానికి నమ్యతను సమకూర్చటానికో లేదా తూలికాకర్మను మెరుగుపరచి, ఆయా వర్ణాల మధ్య సామరస్యాన్ని చక్కగా కూర్చటానికో ఇటువంటి కల్పనికను ఉపయోగిస్తారు తైలవర్ణాలకు సంబంధించినంతవరకు తేనెనైనాన్నే కల్పనికంగా వాడతారు. ఇక నీటి రంగులకు చక్కెరను; మేలిలక్కకును, మాయలక్కకును ఆముదపు నూనెను కల్పనికంగా వాడతారు.

plastic sculpture · *కల్పక శిల్పం*

plastic substance : *కల్పక ద్రవ్యం*

plate-finished paper : *నునుపు కాగితం*

మచ్చలేమీలేకుండా చక్కగా నునుపుదేలి, కొద్ది మందంగా ఉండే కాగితం లేదా సన్నఅట్ట ఇండియా సిరాతో ఆలేఖనాలను ఇటువంటి దానిపై రచిస్తారు

plate mark : *ఫలక ముద్ర*

కాంతిరేఖా శిల్పంలో కాక, తక్కిన అన్ని విధాల అంతఃపాతి ప్రక్రియల రుజువులలోను కాగితంపై అంచుచుట్టూ కనిపించే ఒక విధమైన ముద్ర సూచీముద్రాయంత్రంలో ఉండే ఉద్వేదక చర్యవల్ల ఇటువంటిది ఏర్పడుతుంది ఆ యంత్రంలో ఉంచే ఫలకపు చుట్టూ ఉండే అంచుమడతను అనుసరించి, ఈ ముద్ర కాగితంపై ఏర్పడుతుంది ముద్రాయంత్రంలో ఉంచిన కాగితాన్ని, ఫలకపు అంచులు కోసివేయకుండా ఉండటానికి ఆ అంచులను మడచివేయడం జరుగుతుంది మౌలికపు అంతఃపాతి అచ్చుప్రతికి, ఈ ఫలక ముద్ర ఒక విశిష్టలక్షణం అచ్చుకాగితం అంచున చట్రమును ఉంచినట్లు ఈ ముద్ర ఏర్పడుతుంది అయితే అంతఃపాతి అచ్చుప్రతులవలెనే, తయారుచేసే నకిలీ ప్రతులలో ఛాయాలేఖన ప్రతులలో కూడా ఇటువంటి ఫలక ముద్రలను కృత్రిమంగా ఏర్పాటు చేయటంకూడా కొన్నిచోట్ల జరుగుతున్నది.

ఒక సూచీచిత్రణంలో, లేదా రేఖాశిల్పంలో ఇటువంటి పలకముద్ర లేనప్పుడు, దాని అంచులు కోతపడి ఉంటాయి. ఆటువంటిదాన్ని కళాఖండ సంగ్రాహకులు ఆశించరు.

plate oil : *శిలావార్నిషు*

లితోవార్నిషుకు బ్రిటన్‌లో వ్యాప్తిలో ఉన్న నామం.

plein air : *ఆరుబయలు*

'ప్లీన్ ఏర్' అనేది ఫ్రెంచిభాషాపదం 'దాగా గాలి ఆడే ప్రదేశం' అని దీని అర్థం ఆరు బయట చిత్రణను సాగించి రూపొందించే చిత్రాలకు విశేషణంగా ఈ పదం మొదట్లో 19వ శతాబ్ది మధ్యన ప్రచారంలోకి వచ్చింది. అంతకు పూర్వం ప్రకృతిదృశ్య చిత్రణకూడా చిత్రాగారములలోనే జరిగేది. కాని, ఆరుబయటన ఇటువంటి చిత్రణ సాగడం మొదలైన తరవాత, గాలి, వెలుతురుల కదలికలను పరిశీలించటానికి కళాకారులకు చక్కని అవకాశం లభించింది. తత్ఫలితంగా, తమ చిత్రాలలో నూత్న పరిణామాలను తీసుకొని రావటానికి ఉపకరించే క్రొత్త సాంకేతిక ప్రక్రియలను పెక్కింటిని వారు రూపొందింపజేశారు ఈ కొత్త అలవాటు క్రమంగా వాస్తవిక భావన వైపుకు కళాకారులను తీసుకొనిపోయింది. అప్పటివరకు విశేష వ్యాప్తిలో ఉన్న కాల్పనిక వాదాన్ని, ఈ కొత్తభావన అవతలకు నెట్టి, తర్వాత కాలంలో సరికొత్త కళావాదాలు పొడమి ప్రబలటానికి తగిన ప్రోత్సాహం కల్పించింది ఆ 19వ శతాబ్ది మధ్యకాలంలోనే బయలుదేరిన బార్బిజాన్ సంప్రదాయం—అవ్వంగా ఆరుబయటనే చిత్రరచనను సాగించటాన్ని అభిమానించిన సంప్రదాయాలలో మొట్టమొదటిది అయితే ఆరు బయట చిత్రలేఖకులు (*pleinairistes*) అని వ్యవహరించబడే ఒక వర్గంవారు (అనుభూతి వాదావలంబకులలోని ఒక కోవకు చెందినవారు) ఈ విషయంలో ముఖ్యంగా పేర్కొనదగినవారు. వారిలో ప్రముఖులు: కేమిల్లీ పిస్సారో (1830–1903), క్లాడీ మోనే (1840–1926), ఆల్‌ఫ్రెడ్ సిస్లీ (1839–99), పియెరీ ఆగస్టీ రేనాయిర్ (1841–1919).

చూ *impressionism*.

pleinairistes . *ఆరుబయట చిత్ర లేఖకులు*

Plessy's green . *ప్లెస్సీ హరితం*

క్రోమియమ్ భస్మహరితంలో తయారైన మొదటి రకపు హరితము; ఒక ప్రత్యేక ప్రక్రియను అనుసరించి దీన్ని తయారు చేస్తారు.

plexiform : *జటిలము*

జడఅల్లిక, లేదా గుడ్డనేతలాగా ఉండేది.

plexiglas : చూ · **acrylic resin**

pliers . *శ్రావణం; చిమట*

plinth · *ఆధార వేదిక*

1 ఒక రూపశిల్పానికీ, దిగువ ఉండే పీఠానికీ మధ్య కొన్ని సందర్భాలలో ఉంచే రాతి దిమ్మె 2 వాస్తునిర్మాణంలో ఒక స్తంభానికి దిగువ ఆధారంగా ఉండే రాతి దిమ్మె.

plique-a-jour : *మణిపూరక ప్రక్రియ*

ఒకవిధమైన యెనామెల్ ప్రక్రియ సన్నని తీగెతో అల్లిన ఒక చట్రంలో లోహఖచనము (*Filgree*) న, వ్యత్యస్త రేఖనము (*Fret work*)న, ఖాళీలు ఉన్న ప్రదేశాలలో పారదర్శకపు, లేదా దాదాపు పారదర్శకంగా ఉండే యనామెల్ బిళ్ళలను మెలకువతో నింపి, ఒక ఆభూషణ వస్తువులాగానో లేదా రంగు గాజులముక్కలు తాపిన దానివలెనో అది కనిపించేట్లు చేయటం ఇందులో జరుగుతుంది.

plumb line *లింగసూత్రం; వడంబం; వడమానం*

plumbate ware : *సీస సామగ్రి*

మధ్య అమెరికాలో ప్రాచీనకాలంలో వ్యాప్తిలో ఉండిన ఒక జాతి ప్రజానీకం వాడిన పింగాణి సామగ్రి ఇటువంటి సామగ్రిలో పై మెరుపుకై ఇనుమూ, అల్యూమినమూ, చేరివుండే ఒక ద్రవవిశేషమును వాడి, తగ్గుపాటి వేడిలో కాల్చేవారు. సాంకేతిక రీతిలోగాని, ఆకృతివైఖరిలోగాని ఈసీస సామగ్రి, ఇటలీదేశంలో ప్రాచీన కాలంలో నివసించి ఉన్న ఎట్రస్కనుల బుచెరో సామగ్రిని పోలి ఉంటుంది.

plywood : *పొరచెక్క*

పొరపై పొరగాఅమర్చగా రూపొందిన ఒక విధపు చెక్క. ఈ పొరలలో ప్రతి దానిని దిగువదానికి ఒకవిధపు బంకతో అతుకుతారు. ఈ అతకట్నాన్ని పెద్ద ఒత్తిడిని ప్రయోగించి నిర్వహిస్తారు 5 పొరల మేపిల్, లేదా బర్చ్ (భూర్జం) ను, కళాకారులు చిత్రణకై వాడే ఫలకాలను తయారుచేయటానికి వాడుతారు. చిరస్థాయిగా ఉండవలసిన చిత్రానికి ఉపాధులుగా, చౌకజాతి చెట్లవలె, మెత్తని చెక్కలవి పనికిరావు

pochade : *ద్రుతచిత్రం.*

అతి త్వరితగతిలో, తైలాలను ఉపయోగించి, రూపొందించిన వర్ణ రేఖాచిత్రం. ఆరుబయటన, ప్రకృతి దృశ్యాన్ని రేఖామాత్రంగా చిన్న రీతితో గీసిన దానికి ఈ పదాన్ని తరచుగా వాడతారు దీన్ని సంప్రతింపు కోసం దగ్గరనుంచుకొని, ఆతరవాత దానిఆధారంతో ఒక పరిష్కృత చిత్రపటాన్ని చిత్రాగారంలో తయారు చేస్తారు.

pochade box : *ద్రుతచిత్ర పేటిక*

(చూ : *sketch box*)

pochoir . *కబలినీ ప్రక్రియ*

బహుసర్ణపు అచ్చుప్రతులను తయారు చేయటానికీ నలుపు-తెలుపు అచ్చుప్రతులకు పలుచాయలను కల్పించటానికీ, నకళ్ళకూ గ్రంధ చిత్రాలకూ రంగులు వేయటానికీ తైజసమును, తైజసతూలికను ఉపయోగించి సాగించే ప్రక్రియ తైజసము (*Stencil*) నకే, ఫ్రెంచి భాషలో *Pochoir* అనే పేరుంది. సాధారణపు తైజసపు పనికన్నా ఈ కబలినీ ప్రక్రియ చాలా పరిణతినందింది. ప్రత్యేకపు కర్మాగారాలలో, ప్రత్యేక కుశలత కలిగిన పనివాళ్ళచేత ఈ ప్రక్రియ నిర్వహించబడుతుంది.

podium : *జగతి*

ముందుకు సాగిఉండే ఉన్నత వేదిక, ముఖ్యంగా రోమనుల కాలంలోగానీ, పునరుజ్జీవన యుగంలోగానీ ఉన్నత భవనాలకు ఆధారంగా దిగువ ఏర్పర్చబడ్డ వేదికా విశేషం.

point *శిఖావళి* (సూదిమొనగల పరికరం)

1 రాతిని మలచటానికి ఉపయోగించే ఒక పరికరం పట్టోడాకృతిలో సాధారణంగా ఉండి గట్టి ఉక్కుతో చేయబడే ఈ పనిముట్టు సాధారణంగా 4 నుంచి 8 అంగుళాలవరకు పొడవు కలిగి, చివరన కొనదేలి ఉంటాయి.

2. సూచీ చిత్రణలోను సూచీ ప్రక్రియలోన వాడే సూదికికూడా ఈ పేరు వాడవచ్చు.

pointed . *సూదిమొన కలిగిన; కోసుగా ఉన్న*

pointillism, pointillisme, divisionism : *బిందువాదం*

ఫ్రాన్సు దేశంలో ప్రచలితమైన అనుభూతివాదంలో ఒక శాఖగా వ్యాప్తి పొందిన కళావాదం చాక్షుష ప్రకీర్ణ సూత్రాన్ని (*Principle of optical mixture*) లేదా భగ్న వర్ణతను చివరివరకు తీసుకొనిపోవడమే లక్ష్యంగా ఈ ప్రక్రియ ఉద్దేశించింది. రంగులను పూతకై ఉపయోగించక, పక్కపక్కన నెలకొన్న బిందువులుగానో, చిన్న రేఖలుగానో వుంచినప్పుడు ఒక మంచి పరిణామాన్ని సాధించటానికి వీలు పడుతుందని ఈ వాదావలంబకుల అభిప్రాయం అయితే ఇట్లా రచించిన చిత్రాలను, దూరంనుంచి చూసినప్పుడు మాత్రమే ఈ వివిధ వర్ణ బిందువులు, లేదా అల్పరేఖలు చక్కగా సమ్మిళితములై క్రొత్త వర్ణభాగములను, రూపురేఖలను, వ్యక్తం చేస్తాయి

ఈ విధానాన్ని మొదట రూపొందించి, విస్తార ప్రచారాన్ని కల్పించి సమర్థించినవాడు జార్జి స్యూరత్ (1859-1891) ఆ వాదానికి విపులవ్యాప్తిని కల్పించిన ఇంకొక ప్రముఖుడు పాల్ సిగ్నాక్ (1863-1935)

pointing : *నిర్దేశనం*

1. శిల్పంలోను, రాతిని మలచటంలోనూ, అమలులో ఉన్న ఒక ప్రక్రియ. ఒక తయారైన రచనకు నకలు తయారు చేయటానికి, మట్టితోగాని, సుధాపిష్టంతోగాని ఒక అనురూపానికి నకలును తయారు చేయటానికి ఈ ప్రక్రియ పనికివస్తుంది. అనురూపాన్ని పరివేష్టించి ఉండే వివిధ తలాలమీదనున్న, పలు బిందువులనుంచి, అనురూపపు ఆకృతిని తాకే పలులోతులను కచ్చితంగా ఇందులో మొదట కొలుస్తారు. శిల్పాన్ని మలచవలసిన రాతిమీద లేదా గ్రహించబడిన వేరొక మాధ్యమం మీద, పై బిందువులకు సరిపడేట్లు అందుండే బిందువులనుంచి, సరిఅయిన లోతులకు రంధ్రాలను తొలుస్తారు ఇక ఆ వేరే వేరే రంధ్రాలమధ్య ఉండే, భాగం కొట్టివేస్తారు. కొలతలను అన్నిటినీ ఒక పర్యాయం తీసుకోవటం మంచిదే అయినా, అట్లాకాక ఏకొన్ని ముఖ్యపు కొలతలనో ముందుగా తీసుకొని,

వాటి కనుగుణంగా రంధ్రాలను తొలిచి, మధ్య రాతిని కొట్టివేసి, కావలసిన నకలుకు స్థూల రూపాన్ని మొదట కల్పించి, తరవాత ఎక్కువ కొలతలతో ఆ రూపానికి నిర్దిష్టతను కలగజేయవచ్చు. ఇట్లా వివిధ ఘట్టాలలో పనిని సాగించేటప్పుడు, ముందు తీసుకొన్న వాటికన్నా, ఎక్కువ కొలతలను తరవాత తీసుకోవటం జరుగుతుంది ఘట్టాలు పెరిగే కొద్దీ రూప నిర్దిష్టతకూడా అతిశయిస్తుంది. ప్రాచీన గ్రీకులలో ఇటువంటి ప్రక్రియ వ్యాప్తిలో ఉన్నా, వారి పరికరాలు చాలా మొరటుగా ఉండేవి. 19 వ శతాబ్దిలో సంసాధనీయ నిర్దేశక యంత్రము (*Adjustable pointing machine*) ను మెరుగు పరచిన తరవాత, కొలతలను, నిక్కచ్చిగా ఒకచోట ఉన్నట్లు వేరొకచోట, నెలకొల్పటం సుసాధ్యమైంది

ఇప్పుడు ఈ ప్రక్రియను కళకు చెంది నదిగా భావించడంకన్నా, కౌశలంగా భావించడమే సముచితమని గాలామంది అభి ప్రాయం. ఆధునిక శిల్పకారులు ఈ ప్రక్రియ కన్నా ఋజుశిల్పాన్నే ఎక్కువగా అభిమానిస్తారు.

2 కట్టుబడి పనిలో, రాళ్ళమధ్యగాని, ఇటికలమధ్యగాని ఉండే జాగాలను గార సున్నంతోగాని సిమెంటుతోగాని పూరించం.

pointing trowel : *నింపు తాపీ.*

పూతపనివారూ, తాపీపనివారూ వాడే ఒక విధమైన పరికరం. ఇది బద్దగా కొనదేలి ఉంటుంది. కట్టుబడి పనిలో, రాళ్ళ మధ్యనూ, ఇటుకలమధ్యనూ సిమెంటును, గారసున్నాన్ని పూరించి, పట్టించటానికి ఇది పనికివస్తుంది అంతేగాక, కట్టుబడి జరిగిన తరవాత, అక్కడక్కడ చిన్న లోపాలు ఉన్నప్పుడు వాటిని సరిచేయటానికీ, కట్టుబడిలో పెద్ద తాపీలతో పని జరపటానికి వలనుపడని కోణాలు మొదలైన క్లిష్టపు తావుల్లో పనిచేయటానికికూడా దిన్ని ఉపయోగిస్తారు. భిత్తిచిత్రమునకై జరిపే పూత పనిలో, అదనంగా ఉన్న పూతను తీర్పు పూతనుంచి తొలగించి, అతుకులు లేకుండా సరిచేయటానికికూడా ఇది పనికి వస్తుంది.

point of station : *స్థితి బిందువు.*

దృష్టి ప్రక్రమగతిని వివరించేటప్పుడు వాడే ఒక పారిభాషిక పదం. ద్రష్టయొక్క కంటి స్థానంగా అంతరాళంలో సంభావితమయ్యే బిందువుకు ఈ పేరు వాడతారు దృష్టిప్రక్రమగతిని అనుసరించే దృశ్యంలో ద్రష్టకు ఒకే ఒక కన్ను ఉంటుందనీ, చిత్రతలంమీద రూపించబడిన, లేదా సంసూచితమయ్యే చక్రవాళ రేఖకు సమమట్టంగా ఆ కన్ను ఉంటుందనీ ఇందులో సంభావితం. అయితే విహంగ దృష్టిగతిలో చక్రవాళరేఖ చిత్రతలానికి ఎగువగా ఉంటుంది, అట్లాగే కీటకదృష్టిగతిలో ఆ రేఖ చిత్రతలానికి దిగువ ఉంటుంది.

point of the brush : *తూలికాగ్రం; కుంచెకొన.*

polish : *మినిమి.*

polishing rouge : *మిసిమి రాగిక.*

polychrome or polychromatic

బహువర్ణిక.

చాలా రంగులతో అలంకృతమైన-అని దీని అర్థం కొయ్యపనిపై లేదా రాతిపనిపై, రంగులను బంగారాన్ని ఉపయోగించి చేసే అలంకరణకు విశేషణంగా, కళారంగంలో ఈ పదాన్ని వాడతారు. ఈజిప్టు, గ్రీసుదేశాలకుచెందిన ప్రాచీనశిల్పాలలోనూ, పార్థెనాన్ వంటి ప్రాచీన భవనాలలోనూ ఇటువంటి బహువర్ణ శిల్పాలంకృతి కనబడుతున్నది.

Polyclitian school . *పాలిక్లీత సంప్రదాయం.*

గ్రీసులో ప్రాచీన కాలంలో వ్యాప్తిలో ఉన్న ఒక శిల్పసంప్రదాయం పాలిక్లీతస్ అనే అతడు ఆ సంప్రదాయపు ప్రవర్తకుడు అతడి జన్మస్థలం సిసియన్ నగరం క్రీ.పూ 450 నుంచి 420 వరకు అతడు శిల్పవృత్తిని కొనసాగించాడని తెలుస్తున్నది. శిల్ప రంగంలో ఖ్యాతిని ఆర్జించిన ప్రాచీన గ్రీకులలో ఫిడియస్ తరవాత లెక్కింపదగిన ఏకైక వ్యక్తి పాలిక్లీతస్. మానవరూపాన్ని శిల్పంలో రూపించేటప్పుడు ఆ మూర్తిలోని వివిధావయవాల నిష్పత్తిని (ఒక విధపు తాలమాన పద్ధతిని) అతడు నిర్ధారించాడు తాను సూచించిన ఈ పద్ధతికి లక్ష్యంగా ఒక దృఢగాత్రుని మూర్తిని శిలలో రూపించాడు. ఆ శిల్పం పేరు 'దోరీఫోరస్'. అతడు ప్రవర్తింపజేసిన పద్ధతికి లక్ష్యమై తక్కినవారికి ఇది మార్గదర్శకం కావటంవల్ల, ప్రామాణికం, (*canon*) అనే పేరుతో అది వ్యవహృతమైంది అయినా పాలిక్లీతస్ నిర్మించిన ఆ శిల్పమూర్తి మాత్రం నేడు లభించటంలేదు దాన్ని అనుకరిస్తూ, రోమను శిల్పులు తయారు చేసిన అపరిణత శిల్పాలు మాత్రం కొన్ని ఉన్నాయి.

polyester resin : *పాలీయస్తర యక్షధూపం.*

రాసాయనిక శాస్త్రంలో ఒక ప్రత్యేక వర్గంగా పేరుగొన్న గ్లిసెరిన్ థాలేట్ వర్గంలోని సంయోజిత యక్షధూపాల శ్రేణికి చెందినదిది. సంయోజితరీతిలో నూలుదారాన్ని (డాక్రను), రంగులను తయారుచేయటానికి ఈ యక్షధూపాన్ని వాడుతున్నారు. శిల్పంలో పోతపనికి డొల్లచ్చును తయారుచేయటానికి ఇది చాలా చక్కగా ఉపకరిస్తుంది. ఇది ఉష్ణనమనీయం (*Thermo setting*); కాని వేడిచేయటానికి పూర్వం, ఈ యక్షధూపాన్ని కొన్ని రాసాయనిక సంకలనీయాలతోను, ఒక ఉత్ప్రేరకంతోను, ఒక సంచోదకంతోను కలపాలి ఇందులో వాడబడే కల్పకపు పారదర్శకతను, కాంతిసారకతను తగ్గించటానికి జడవర్ణద్రవ్యాలు, లేదా లోహచూర్ణాలవంటి పూరకాలనుకూడా అందులో కలుపుతారు. ఇక లభించే ద్రవ్యానికి తగిన రంగు కలగటానికి, చిరస్థాయి వర్ణద్రవ్యాలను ఇందులో చేరుస్తారు తక్కిన విధాల సంయోజిత యక్షధూపాలవలెనేపాలీయస్తరయక్షధూపాన్ని కూడా పారిశ్రామిక రంగంలో వినియుక్తం కావటానికి ఒక ముడిద్రవ్యంగా ఉత్పత్తి

చేస్తున్నారు ఈ యక్షధూపాన్ని సొంతంగా తయారుచేసుకొని, దాన్ని ఉపయోగించి అచ్చుపోతను తీయటం సాధ్యమే అయినా, ఈ పనికి శిల్పి తానే పూనుకోక, తాను తయారుచేసిన తొలి అనురూపమునకు అనుగుణంగా అచ్చుపోతను తయారుచేసే బాధ్యతను, సాధారణంగా ఒక పారిశ్రామిక కర్మాగారానికి అప్పగిస్తాడు అటువంటి కర్మాగారంలో, ఇటువంటి యక్షధూపపు ద్రావణుల (ముఖ్యంగా మెతిల్ ఎతిల్ కీటోను) వల్లనూ తక్కిన ఘటకాలవల్లనూ కలిగే విషప్రభావం నుంచి తప్పించుకోవటానికి తగిన ఏర్పాటులు అమరి ఉంటాయి. పాలీయస్టర యక్షధూపాలను, అనాలోచితంగా కళాకారులు వాడటం వల్ల, కొన్ని దుర్ఘటనలు జరిగాయి. అయితే పనిచేసే స్థలంలో గాలి ధారాళంగా వీచటానికి తగిన వసతులు కట్టుదిట్టంగా కల్పించి, గాలి ముసుగులను తగిన రీతిలో తలకు తగిలించుకొని, శరీర రక్షణకు అనువుగా చేతులకు తొడుగులను, తగిన దుస్తులను ధరించి, కళాకారుడు ఈ యక్షధూపాన్ని ఉపయోగించే పక్షంలో ఎటువంటి ప్రమాదానికీ లోనుగాకుండా పనిచేయవచ్చు. ఆల్కిడ్ యక్షధూపాలూ, పాలీయస్టర యక్షధూపాలూ, ఒకే వర్గానికి చెందినవి. అయినా పాలీయస్టర యక్షధూపాలలాగాకాక, తైలమిశ్రితమైన ఆల్కిడ్ యక్షధూపాలు, కళాకారులకు ఏ అపాయం కలిగించని ద్రావణాలలో బాగా కరిగేవై, తగిన ద్రావ్యతతో పైపూతకు పనికి వస్తాయి.

polymer : పాలిమరు.

అభేదరూపపు అణువులు కొన్ని శృంఖలాబద్ధములై ఉండే నిర్మాణ రీతిగలిగిన ఒక సంయోజిత పదార్థం లేదా సహజసిద్ధమైన పదార్థము. ఒక పాలిమరు రూపంలో అణువులు కుదురుకొని ఏర్పడ్డ ద్రవ్యం, అదే అణువు ఏకరీతిలో (మోనోమరు రూపంలో) కుదురుకొన్నపుడు ఏర్పడే ద్రవ్యంకన్నా ఎక్కువ అణుభారం కలిగి ఉండటమేగాక, భౌతిక ధర్మాలలోను విభేదిస్తుంది. పాలిమరుకు లక్ష్యంగా పాలివినల్ యసిటేటును గ్రహించవచ్చు. ఏకాణురీతిలో ఉండే వినిల్ యసిటేట్‌ను పాలిమరీకరించడంవల్ల దీన్ని తయారుచేయవచ్చు. పాలిమరుకు ఇంకొక లక్ష్యం అవిసె నూనె; ఇందులో గ్లిసిరైడు త్రయం చేరి ఉన్నది. అంటే లినోలెనిక్ ఆమ్లపు గ్లిసిరైడ్ అణువులు మూడుమూడుగా, ఇందులో ముడిపడి ఉంటాయి పటలంగా రూపుగొనే ప్రతి ద్రవ్యమూ యధార్థంగా పాలిమరే అయిఉంటుంది.

polymer colours : పాలిమరు రంగులు.

నీటిలో బాగా కలిసే ఒక విధమైన రంగులు కళాకారులువాడేరంగుల కోవలోనివి ఇవి. నీటిలో కలిపేటప్పుడు ఈ రంగులకు వాహకంగా ఒక అక్రిలీయ పాలిమర్ యక్షధూపాన్నో లేదా అక్రిలీయ వినిల్‌కోపాలిమర్‌నో వాడతారు. దాంతోపాటుగా వర్ణద్రవ్యం నీటిలో విస్తరిస్తుంది. ఆసమయంలో యక్షధూపం, వేలకొద్ది అల్పగోళాల ఆకృతిలో

నీటిలో వ్యాపించి పాలలాగా తెల్లగాఉండి,
నురుగు దేలుతుంది. ఇటువంటి రంగును వాడి
నప్పుడు అది త్వరితంగా ఆరుతుంది అంతట
యక్షధూపరేణువులు పరస్పరం అతిసన్ని
హితములై, ఒక విధమైన నిరంతర
పటలాన్ని ఏర్పరుస్తాయి. దానివల్ల రంగు,
నీటితాకుడుకు ఆగేవిధంగా పరిణమిస్తుంది
అటువంటి రంగును తొలగించాలంటే,
అందుకై పటిష్ఠమైన ఒక ద్రావణాన్ని వాడి
అందుకు ఉపయోగించే తూలికలను నీటిలో
ముంచుతూ ఉండాలి. తైలవర్ణాలకన్నా పాలి
మరు వర్ణాలు ఎక్కువ పటిమ(*Toughness*)
కలవి; ఎక్కువ మన్నిక కలవి, అధికమైన
వర్ణోజ్జ్వలత (*Brilliance*) కలవి, ఎక్కువ
ఒదుగుతనం (*Flexibility*) కలవి, ఇవి
బహుళ ప్రయోజనాలు కలవి దాదాపుగా నీటి
రంగులవలె వ్యవహరించటం దగ్గరనుంచి ఒత్తు
రంగు పద్ధతిన సాగిన తైలవర్ణ చిత్రంవలె
కనపడేవరకు దీని వాడుకలో పరిణామాలు
తీసుకొని రావడానికి వీలుంది ఇట్లున్నా
మంద్రవర్ణానికి విపుల శైలికీన్నీ ఇవి ఎక్కు
వగా ఉపయోగించటానికి అర్హమైనవి. నియం
త్రణ లాలిత్యాన్ని, మేళనాన్ని కోరినచోట
ఇవి అంతగా పనికిరావు తైలలిప్తమైన శాటిక
మీదగాని, తైలవర్ణ చిత్రానికి అధశ్చిత్రణం
(*Under Painting*)గా గాని వీనిని వాడకూ
డదు. ఎందుకంటే తైలవర్ణాలకన్నా, ఎక్కువ
కాలంవరకూ తమలోని స్థితిస్థాపక శక్తిని
పాలిమరు రంగులు నిలుపుకోగలవు; అందు
వల్ల రెండూ ఒకదాన్ని అంటికొని ఇంకొకటి
దీర్ఘకాలం ఉండగలగటం సందేహాస్పదం.
ప్రత్యేకంగా అందుకోసం మొదట పూతవేయ
బడిన అక్రిలీయ శాటికపైన మాత్రమే పాలి
మరు రంగులతో సారణిక చిత్రణ జరపాలి.
దాదాపు పంద్రెండురకాల పాలిమరు రంగులు
ఇప్పుడు బజారులో లభిస్తున్నవి వాటిని వాడే
పద్ధతి, వాటి ప్రాతిపదిక యక్షధూపాలూ
ఒకే తీరుకు చెందినవే అయినా, ఇవి వేర్వేరు
ఫలితాలను కలగచేసేవి కావటంవల్ల తమ
తమ అభిరుచులను అనుసరించి కళా
కారులు తమకు కావలసివాటిని తీసుకొని
వాడతారు. ఆయా పాలిమరులను తయారు
చేసేవారు, అందుకై ఉపయోగించే కల్పకి,
ఆర్ద్రీకం (*Wetting agent*). సాంద్రకారి
(*Thickener*), పీజని కలిపేతీరు అనే వాటిని
అనుసరించి, ఆయా రకాల మధ్య విభిన్నత
ఏర్పడుతున్నది. అందువల్ల ఇష్టం వచ్చినట్లు
ఒక రకపు దానితో వేరొక రకాన్ని కలపటం
తగదు. ఆవిధంగా వివక్షత లేకుండా
కలిపినప్పుడు, కొన్ని సమయాలలో రంగు
ముద్దలుకట్టే ప్రమాదం ఉంది. అందువల్లనే
ప్రతి పాలిమరు రంగుతోపాటుగా వాటి కను
కూలించే అనుబద్ధ ఉత్పన్నాలు (*adjunct
products*) - అంటే పాలిమర్ లప్పం
(*polymer primer*), రూపకర పిష్టం
(*modelling paste*), పాలిమర్ మాధ్యమం,
నిరోధక మాధ్యమంవంటివి-కూడా తయారు
చేయబడి లభిస్తున్నాయి. వీటిలో నిరోధక
మాధ్యమం (*retarding medium*) అనేది,
పాలిమర్ రంగులను ఆరుబయట ఉపయో
గించినపుడు, ఆ పూత అతిత్వరిత గతిలో
ఆరిపోకుండా నిరోధించే శక్తి కలది.

పారిశ్రామిక వర్ణలేపనములలో పాలిమరు
వర్ణాలవల్ల లభించిన సత్ఫలితాలను గమనించిన
యు. స్టే. దేశపు కళాకారులు మొట్టమొదట

20వ శతాబ్ది మధ్యకాలంలో, ఆ కాలంలో ప్రచలితమవుతున్న కళోద్యమాలకు, కళా వైఖరుల (*Art trends*)కు అవి అనుగుణమని భావించారు ఆ కళోద్యమాలకూ, వైఖరులకూ కావలసినవి. అత్యంత వర్ణోజ్వలత, తాంతవతలలో అనేకమైన వాటికి పూతిరంగు అనువుగా ఉండటం-అందునా, ముఖ్యంగా వర్ణ ధర్మం చక్కగా ప్రదర్శితమయ్యే రీతిలో చిత్రణ జరిగి, అతిత్వరిత కాలంలో ముగియటం. పై లక్షణాలు, తైలవర్ణాలలోకంటే పాలిమరు రంగులలో ఎక్కువగా కనపడతాయి. తైలవర్ణాల వాడుకలో కనపడేటంత సౌలభ్యం ఇందులో లేకపోయినా, పై లక్షణాలు అన్నీ ఉండటంవల్ల ఈ ఒక్క లోపాన్ని అవి అధిగమించగలవని ఆ కళాకారుల భావన. పాలిమరు రంగులు ఎంతకాలం మనగలుగుతాయనేది ఇంకా నిశ్చితంగా రుజువుపడలేదు. దీర్ఘకాలపు మన్నికకోసం ఆ రంగులను ఏ విధంగా వాడాల్సి ఉంటుంది అనే విషయంపై తగిన పరిశోధన జరిపి వివరాలను సేకరించటంకూడా ఇప్పటివరకూ జరగలేదు; కాని ఆ రంగులలో ఏవైనా దోషాలున్నాయని ఎవరూ ఇప్పటికి అనలేదు అందువల్ల ప్రయోగాత్మక దృక్పథంతో పనిచేసే చిత్రకారుడికి ఈ పాలిమరు రంగులు ఎంతో అవకాశం ఇస్తున్నాయని మాత్రం చెప్పవచ్చు ఈ రంగులకై ప్రత్యేక రీతిలో ఉండే తూలి కలనుకూడా రూపొందించటం జరిగింది (చూ : *brush, acrylic*)

polymerisation : పాలిమరీకరణ.

polymer medium : పాలిమరు మాధ్యమం.

పాలపొంగులాగా, నురుగుదేలిఉండే తెల్లని ద్రవపదార్థం పాలిమరు రంగులతో పాటుగా ఇదికూడా కొనుగోలుకు లభిస్తుంది. దీనిని సాధారణంగా తరళకారిగా (అంటే ఒక ద్రావణాన్ని పలచన చేసేవానిగా) వాడతారు. పాలిమరు రంగుయొక్క వాహకాన్ని తయారు చేసే ద్రవ్యాన్ని ఉపయోగించే దీన్నికూడా తయారు చేస్తారు; దిండుగాఉండే మాధ్యమానికి ఉపయోగించే రీటిలోకూడా అక్రిలీయ పాలిమర్ ఉత్పన్నాలు కొన్ని లభిస్తున్నాయి సమవేత ప్రక్రియలలో అధిసక్తకములుగా సైతం పాలిమరు మాధ్యమాలను వాడుతున్నారు

polymer primer : పాలిమరు లప్పం.

టిటానియమ్ తెలుపును, తక్కిన తెలుపు లేదా జడసర్వద్రవ్యాలను, పాలిమర్ మాధ్యమంతో కలిపి నూరినప్పుడు రూపొందే తెల్లని పిష్టపదార్థం పాలిమర్ రంగులతో చిత్రణను సాగించేటప్పుడు భూమికను తయారు చేయటానికి దీన్ని వాడతారు దీన్ని సాధారణంగా ఒక విధమైన లప్పంగానే భావించటం జరుగుతున్నా, యథార్థానికి అచ్చపులప్పంతో సామ్యంగల ధర్మాలు ఏవీ దీనికి లేవు; అచ్చపు లప్పానికి బదులుగా దీన్ని ఎప్పుడూ వాడకూడదు.

polymer tempera : *పాలిమర్ జిగురు రంగు; పాలిమర్ టెంపెరా; పాలిమర్ కలలం*

కళాకారులకు పరిచితమైన అక్రిలిక్ పాలిమరు రంగులకు, వ్యాపార నామంగా ఇది వాడుకలో ఉన్నది. ఇట్లా వ్యవహృతమయ్యే రంగులను, ఈ శతాబ్దపు నలభైలలో, బాస్టన్ నగరవాసి అయిన ఆల్‌ఫ్రెడ్ హూకా రూపొందించి వ్యాప్తిలోకి తెచ్చారు. ఈ రంగుల లోని ప్రాతిపదిక ద్రవ్యం, పాలివినిల్ యసిటేటు. కాని తరవాత నలభైలలో అక్రిలీయ యక్షధూప పాలిమరులమీదా, అక్రిలీయ వినిల్ కోపాలిమరుల మీదా ఆధారపడి తయారైన మేలురకపు పూతరంగులు అధిక వ్యాప్తిలోకి రావటంవల్ల ఈ పాలిమరు జిగురు రంగులు రంగంనుండి నిష్క్రమించాయి.

Polyresian art *పాలినీసియన్ కళ.*

ఉత్తరాన హవాయినుంచి దక్షిణాన న్యూజిలాండుకు, తూర్పున ఈస్టర్ దీవికి వ్యాపించి, ఒక త్రిభుజపు ఆకారాన్ని పోలిన దీవుల ప్రదేశం పాలినీసియా అని వ్యవహృతం. అక్కడివారి కృషిఫలితమైన కళావిశేషమే పాలినీసియన్ కళ.

polyptych ; *మడత చిత్రాలు; బహుఫలకము, పల్ఫలక; ప్రతిమా పరిపాటి.*

మడత బందులచేత సంధితమై, మడతగా అమర్చబడ్డ వివిధ చిత్రాలు. ఇవి చిత్రలేఖనాలైనా, లేదా ఉల్బణ శిల్పాలైనా కావచ్చు. ఇందులో కనీసం మూడు చిత్రఫలకాలుంటాయి. ఇంకా ఫలకాలుండటం పరిపాటి.

చూ. *tryptych, predella,*

polyvinyl acetate : *బహువినీలికా అసితేతం.*

ఒక వినీలికా యక్షధూపం, ఘర్మకల్పక సంయోజిత యక్షధూపాలలోని విస్పష్ట సుశ్వేత వర్గంలో ఒకటి. పారిశ్రామిక రంగంలో పై పూతలకు దీన్ని వాడతారు.

polyvinyl chloride : *బహువినీలికా క్లోరిదం.*

వర్ణరహితమైన ఒక వినీలికా యక్షధూపం. పారిశ్రామిక రంగపు పూతరంగుల తయారీలో ముఖ్యాంగమిది.

Pompeian blue · *పాంపేయ నీలిమ.*

ఐగుప్త నీలిమకు పర్యాయ నామం, ఆ నీలిమకు నకిలీగా తయారయ్యే కొన్ని తక్కువ స్థాయి రంగులకుకూడా ఇది నిందాసూచకంగా వాడబడుతున్నది.

Pompeian painting . *పాంపేయ చిత్రాళి.*

ఇటలీదేశంలో, వెసూవియస్ పర్వత నికటభూమిలో, మరుగున పడిఉన్న ఒక ప్రాచీన నగరాన్ని వెలికి తీసినప్పుడు, బయట పడిన చిత్రాలు. ఆ నగరానికి సమీపంలో ఉన్న అగ్నిపర్వతం క్రీ శ. 79 లో స్ఫోటనం చెందటంవల్ల, ఆ నగరం, భూ

స్థాపితమైపోయింది గ్రీకులు అవలంబించిన రెండాయతనాల చిత్రరీతినుంచి-అంటే పశ్చాద్భూమి ఏమీలేకుండా చిత్రాన్ని రూపొందించే పద్ధతినుండి-ఈ నగర చిత్రకారులు విడిపడి, మూడాయతనాల భ్రాంతిని, వాతావరణపరిసరాలను చిత్రంలో తెలియజేయటానికి యత్నించారు. అయినా గ్రీకులచిత్రణలోనిసాంకేతికపద్ధతులను అర్థం చేసుకోవటానికి ఈ పాంపేయి చిత్రాలే బాగా ఉపకరిస్తున్నది రోమనులు చిత్రలేఖనంలోని సాంకేతికవిషయాలను ఎన్నిటినో యథాతథంగా గ్రీకులనుంచి గ్రహించారు గ్రీకులవని చెప్పదగిన చిత్రాలు ఏవీ నేడు లభించకపోయినా, అందులోని సాంకేతిక ప్రజ్ఞను, తెలుసుకొనేందుకు ఈ పాంపేయ చిత్రాలవంటివి సాయపడుతున్నాయి.

Pompeian red : *పాంపేయ శోణిమ.*

భారతీయహరుణిమలో ఒక రకపు; ఎర్రని రంజకానికీ ఈ పేరునే వాడతారు; ఇది ప్రామాణికతను ఆర్జించని వర్ణద్రవ్యం.

pompier : *దంభి; డంబ*

సహజత లేకుండా తెచ్చిపెట్టుకొన్న రమ్యతతో ఉండే లేదా డాంబికపు శైలిలో రచితమయిన చిత్రానికీ, అందరెరిగిన దాన్నే చెప్పిందే చెప్పినట్లుగా సాగే సాధారణ రచనకూ విశేషణంగా ఈ పదాన్ని వాడతారు.

Pompey's pillar : *పాంపే స్తంభం.*

అలెగ్జాండ్రియాలో ఉన్న ఒకశిల్ప స్తంభం. క్రీస్తు పూర్వం 1980 లో ఇది నిర్మితమైనటుల తెలుస్తున్నది. తర్వాత దీన్ని రోమనులు గుండ్రంగా చెక్కారట. దీనిపై డయోక్లిటియన్ అనే రోమను చక్రవర్తి పేరు ఉంది.

poncif : *ఆపతితం.*

ఆపతనంవల్ల రూపొందించబడిన ఆలేఖనం క్రమశః దీనికి విస్తృతార్థం కలిగి, చైతన్యరహితమై, జడంగా కనపడే ప్రతి రచనకూ వాడే పదంగా ఇది పరిణమించింది.

popping : *ఛిద్రదోషం*

గోడపై పూతగచ్చులో అక్కడక్కడ సన్నని రంధ్రాలు కనబడడం. ఇవి శంకువు ఆకారంలో ఉంటాయి. సున్నం సరిగాను వేయక, అందులో నిలిచిపోయిన గట్టి కణాలు గచ్చునుండి ఊడిపోవడంవల్ల ఈ దోషం ఏర్పడుతుంది. సాధారణంగా పూతవేసిన నాటినుంచి మూడునెలలు మొదలుగా ఒక సంవత్సరం లోపున ఇటువంటిది జరగవచ్చు.

poppy oil or poppyseed oil : *గసగస తైలము.*

గసగస విత్తులనుంచి తయారుచేసే నూనె. శోషక తైలాలలో ఇది మేలి తరగతికి చెందినదిగా చాలామందికి ఆమోదయోగ్యమైనది. అందువల్ల తైలవర్ణ చిత్రణలో మాధ్యమంగా దీన్ని వాడుతున్నారు. అవిసెనూనె కన్నా, అక్షోట తైలం (అక్రోట్ తైలం) కన్నా దీనిలో శ్యానత తక్కువ ఇది సులభంగా దుర్వాసనకు లోనుగాదు.

19 వ శతాబ్దపు చిత్రకారులు, ఈ నూనెతో రూపొందిన తైలవర్ణాలలో కనపడే నవనీత

సుస్థిరతకు, మృదులతకు పశులై, దీన్ని ఎక్కువగా అభిమానించారు ఇది ఎట్లున్నా, తక్కిన అన్ని లక్షణాలలో, అవిసెనూనకన్నా ఈ గసగసాలనూనె తక్కువ రకపు దానిగా లెక్కకు వస్తుంది. గసగసాల నూనెతో తయారైన తైలవర్ణాలతో రచించిన చిత్రాలలో వివర్ణత చెందటం, లేదా నల్లబడటం అనేవి, అవిసెనూనెతోటి రంగుల కన్నా ఎక్కువగా చోటు చేసుకుంటాయి అంతేగాదు; ఆ గసగసాల నూనెరంగుతో ఏర్పడే పటలంలో విరళత ఎక్కువ, పటిమ తక్కువ అందువలన గసగసాల నూనెరంగులను తగిన జాగ్రత్తతో వాడాలి అటువంటి జాగ్రత్త లేకపోతే చిత్రం నెరియలివ్వటం జరగివచ్చు సద్యఃస్పష్ట చిత్రణ (*alla prima*) కు ఈ తైలవర్ణం చాలా బాగా పనికివస్తుంది. క్లిష్టమైన పూతలు కలిగిన చిత్రణకు ఇది అంతగా పనికిరాదు. ఆధునిక యుగంలో, కళాకారులకు తగినవిగ సంభావితమై లెక్కకు వచ్చే వాటిలో ఈ తైల వర్ణాలను, చేర్చడంలేదు అయితే అవిసె నూనె వర్ణాల సుస్థిరతను అధికం చేయిటానికి సంకలయితగా మాత్రం గసగసాల నూనెను వాడుతున్నారు ఈ నూనెకు ఎటువంటి వాసన ఉండదు. అవిసెనూనె రంగులలోని ఘాటు వాసన, గసగసాల నూనెరంగులలో కనపడదు కాబట్టి దీన్ని గుర్తించడం చాలా సులభం

porcelain : మేలిపింగాణీ.

పింగాణిలో మేలిరకపుది. బంకమన్ను, ఒక విధపు కాకిరాయి, అగ్నిశిలలను కలిపి అత్యుచ్చపు ఉష్ణోగ్రతకు కాల్చినపుడు, ఇది రూపొందుతుంది అచ్చమైన మేలిపింగాణీ, మొట్టమొదట చీనాదేశంలో, టాంగ్‌రాజ వంశపు పరిపాలనాకాలంలో, తయారు చేయబడినది. దాన్ని వారు 'షింగ్‌యావ్' అని వ్యవహరించారు తెలుపు లేదా లేత బూడిదరంగుకు ఇది కలిగి, కాంతిగమ్యంగా ఉంటూ పైభాగమున చిన్న దెబ్బవేసినా, కంగుమని మ్రోగుతుంది యూరపులో ఇది 18 వ శతాబ్ది ఆరంభంలో తయారు చేయ బడినది ఇది ఎక్కువ మన్నిక గలిగి, దెబ్బలకు తట్టుకొని నిలవగలదు. కాబట్టి ఎక్కువ పనిభారంగల పరికరాలకు-అంటే ప్రయోగశాలలోని పరికరాలకొరకు, వైద్యుతిక పరిరక్షకాల కోసం, తలుపు పిడుల తయారీకీ-వాడుతున్నారు. ఈనాడు సాధారణపు మట్టిపాత్రలనుంచీ, రాతిపాత్రలనుంచీ వేరుగా ఉండి కాంతిగమ్యాలుగా ఉండే మృత్‌శిలా పాత్రలు అన్నీ మేలిపింగాణి కోవకు చెందినవిగానే లెక్కింపబడుచున్నవి.

ప్రాచ్యదేశాలలో రూపొందిన తొలిరోజుల మేలిపింగాణిలోని విశిష్ట గుణాలకు ఆ పింగాణి తయారీకై వాడబడిన కయోలిన్, పెటూంజీ అనేవి ముఖ్య కారణములు. ఇటువంటి పింగాణినే తయారుచేయటానికి కృషిచేసిన యూరపీయ కులాలురు, కొంతవరకు ఫలితం సాధించినా వారు నిర్మించిన మేలిపింగాణీ, చీనీయులదానికన్నా గట్టితనంలో తక్కువగా ఉన్నది ఇటువంటి మేలిపింగాణీని తయారు చేయటానికి బంకమట్టిని, గాజుపొడి మొదలైన వాటిని వాడారు దీని తయారీకి, తగ్గు స్థాయి ఉష్ణోగ్రతలను వారు వినియోగించారు. అటువంటిదాన్ని ఈ కాలంలో 'మృదుపిష్టము'

(soft paste) అనే పారిభాషిక నామంతో వ్యవహరిస్తున్నారు దానికే మాయ పింగాణీ, మెత్తని మెత్పింగాణీ అనే పర్యాయనామాలు కూడా ఉన్నాయి. స్వచ్ఛమైన రూపంలో ఈ కాలంలో తయారయ్యే మేలిపింగాణికి, కఠిన పిష్టమూ, గట్టి మేల్పింగాణి అనే పర్యాయ నామాలున్నాయి. మేలిపింగాణి తయారీలో ఎక్కువగా యూరపులో కృషి చేసి, అందులో ఉన్న రహస్య ప్రక్రియలను వెలయించినవాడు జోహాన్ ఫ్రీడ్రిక్ బోట్‌జర్ (1709)

porcelain enamel or vitreous enamel
గాజు యెనామెల్, పింగాణీ యెనామెల్, పింగాణీ ఆభాసిక

కాంతిభేద్యంగానో, గాజులాగా ఉండేట్లుగానో, ఒక లోహఫలకంపై పైపూత జరిపి, బాగా వేడిచేసి, ఫలకానికి దాన్ని గట్టిగా సంధించగా ఏర్పడే ఛాదక విశేషం సాధారణంగా ఇటువంటిదానికి ప్రాతిపదిక ఫలకాన్ని ఇనుముతోనో, ఉక్కుతోనో నిర్మిస్తారు. అయినా కొన్ని సమయాలలో దీనికి అల్యూమినియాన్ని గాని, రాగిని గాని తదితర లోహాన్ని గాని వాడవచ్చు పైపూతను ఫలకంతో చక్కగా సంధించటానికి వినియుక్తమయ్యే ఉష్ణోగ్రత 1500°F వరకు ఉంటుంది. పారిశ్రామిక ప్రక్రియలలో వాడుకలో ఉన్న ఈ విధపు యెనామెల్ పద్ధతిని, కళాకారులుకూడా స్వీకరించి, ముఖ్యంగా కుడ్యచిత్ర రచనలోను, ఆరుబయట తాకిడికి తట్టుకోవలసిన చిత్రాల రచనలోనూ వినియోగించారు గాజు యెనామెల్ పైన చిత్రణను చక్కగ యు. స్టే. లోని కళాకారులు సాగించటం నేర్చారు. అందుకై వారు, తెల్లని యెనామెల్ కలిగిన ఇనుప ఫలకాలను తీసుకొని వాటిపై పింగాణీ రంగులతో చిత్రణను సాగించారు వాటిని వాడటానికి ముందుగా ఈ రంగులను తగిన వాహకంతో చక్కగా నూరేవారు. చిత్రణ పూర్తి అయిన తరవాత ఫలకాన్ని, అందుకు అనువైన ఒక కార్ఖానాకిచ్చి, తగిన ఉష్ణోగ్రతకు దాన్ని గురిచేసేవారు న్యూయార్కు నగరంలోని భూగర్భ వ్యవస్థలో కొంత భాగాన్ని కుడ్యచిత్రాలతో అలంకరించడంలో ఈ గాజు యెనామెల్ ఫలకాలను వాడాలని 1937 లో–30 మంది సభ్యులు కలిగిన–ఒక కళాకారవర్గం పూనుకొన్నది. అప్పుడు వారు ఈ మాధ్యమాన్ని గూర్చి సమగ్ర పరిశీలన సాగించి, ఒక అవలంబనీయ పద్ధతిని రూపొందించి, ఆ పద్ధతితో సాధించిన చిత్రణముల ప్రదర్శనను ఒక దాన్ని 1938, ఫిబ్రవరిలో మ్యూజియమ్ ఆఫ్ మోడరన్ ఆర్టు న ఏర్పాటు చేశారు. కాని ఆ తరువాత కొన్ని సంఘటనలవల్ల, వారు తలపెట్టిన భూగర్భ మార్గాలంకరణ, కార్యరూపం పొందకనే, ఆగిపోయింది.

porch : *దేహళి.*

వాస్తు విషయికమైన పారిభాషిక పదం. ఒక భవనపు ద్వారపు చేరికకు ఆచ్ఛాదనంగా, ద్వారానికి ముందు నిర్మితమయ్యే ఒక కట్టడం.

porous : *సరంధ్ర.*

porphyry : ధూమ్రశిల.


శిలలలో గట్టితనానికి పేరొందినవాటిలో ఒకటి. చిత్రకారులు వర్ణాలను నూరటానికి ఉపయోగించే సన్నెకళ్ళు, పాత్రం, ఈ శిలతో తయారుచేస్తారు. ప్రాచీన కాలంలో ఈజిప్టులో ఈ రాయిని ఇటువంటి పరికరాలకై వాడడం మొదలైంది ముదురు ధూమ్రపువాకగా ఉండే ఎర్ర శిల ఇది. అగ్నిపర్వత సంబంధమయినది. దీనిపై నున్నగా మిసిమి కల్పించడం చక్కగా సాధ్యపడుతుంది. శిల్పికికూడా చక్కని మన్నికగల వస్తువుగా ఇది ఉపయోగపడుతున్నది,

portable : వహనీయం.

portable easel : *వహనీయ సారణి.*

portcrayon or porte-crayon : *కణికపిడి.*

సీమసున్నపు కణికను, ఖటికను, లేదా బొగ్గు ముక్కను పట్టుకొని పనిచేయటానికి వీలుకలిగించే పిడి. ఇది లోహంతో నిర్మితమై, సాధారణంగా రెండువైపులను, ఐద్దచీలి ఉం



కణిక పిడి

టుంది. ఈ చీలికలో ఖటికను ఉంచి, ఒక కడియంతో బిగిస్తారు. ఈ కడియం ఆపిడికే ఉండి, కావలసినప్పుడు చీలిక పైకి లాగటానికి వీలుగా ఉంటుంది,

portfolio : పత్రకోశం; దస్త్రం.

1. ఆలేఖ్యములను, లేదా ముద్రాంకములను నిలవ ఉంచటానికి లేదా తీసుకొని పోవటానికి ఉపయోగించే కోశవిశేషం. రెండు గట్టి అట్టలను మడతబందులచే ఒకవైపున జతపరచినప్పుడు ఇది రూపొందుతుంది. ఆ అతికిన అంచులుగాక, మిగిలిన వాటికి మధ్య రెండు నాడాలు ఉంటాయి. అట్టలను మడతబందులవద్ద మడచి, నాడాలతో బిగించి, దానిలో పుస్తకులను జాగ్రత్తగా ఉంచవచ్చు. తరచుగా వాడుకలో ఉండే ఇటువంటి పత్రకోశం పైన తోలుపనిలోని పలుకుతనంగల నల్ల కాగితం అంటించబడుతుంది.

2 ఒక కళాకారుడు తన రచనలలో ప్రదర్శనకోసంగానీ, అమ్మకంకోసంగానీ ప్రత్యేకించి ఇచ్చే రచనల పట్టిక. ఇంతే కాక, వాణిజ్య కళారంగంలో, ఒక కళాకారుడు తానిదివరలో రచించిన కళాఖండాలను ఒకచోట చేర్చి ఉంచగా ఏర్పడే సమాహారం. తన రచనల ప్రాశస్త్యాన్ని, ప్రత్యాశుల (క్లయింటుల) కు చూపించే నమూనాగా ఇది ఉపకరిస్తుంది. కొత్తగా నియామకం అర్థించటానికి కళాకారుడు దీన్ని ఉపయోగిస్తాడు.

portico : *ద్వారమంటపం.*

వాస్తువిషయకమైన ఒక పారిభాషిక పదం. ఒక భవనపు ద్వారం ముందరగాని పక్కన అనుకొనిగాని, స్తంభశ్రేణితో ఆచ్ఛాదన సహితంగా నిర్మితమయ్యే కట్టడం.

(చూ : *porch* కూడ)

portland cement : *పోర్టులాండ్ సిమెంటు.*

భవన నిర్మాణంలో విస్తృతోపయోగం కలిగిన ఒక ద్రవ్యం. ఆంగ్లదేశంలోని పోర్టులాండు రాతిని ఇది పోలి ఉండటంవల్ల దీనికి ఈ పేరు కలిగింది.

portrait : *ప్రతీమూర్తి; మూర్తిచిత్రం, విద్ధచిత్రం.*

సజీవుడు లేదా మృతుడైన ఒక వాస్తవిక వ్యక్తియొక్క ప్రతిరూపపు - ముఖ్యంగా ముఖపు ప్రతిరూపపు - చిత్రణ, శిల్పం, ఆలేఖనం, ఛాయాచిత్రం, లేదా తక్కిన విధముల ప్రతి కల్పన, లేదా ప్రతిబింబం. ఇటువంటి ప్రతిమూర్తుల రచనకై వినియుక్తమయ్యే కళాప్రక్రియను ప్రతిరూపణం (*portraiture*) అంటారు. కళాభ్యసన కాలంలో విద్యార్థులకిచ్చే శిక్షణల్లో, సాధారణంగా ఇది ఒక ప్రముఖ భాగం. చాలామంది కళాకారులు, ఈ ప్రక్రియలో సిద్ధహస్తతను ఆర్జించటానికై అభ్యాసు చర్యగా, తమ స్వీయ ప్రతికృతులను, లేదా తమ కుటుంబములకు చెందినవారి, లేదా మిత్రుల ప్రతిమూర్తులను రచించడం పరిపాటిగా ఉన్నది. ఈ ప్రతిమూర్తి మొత్తపు రూపానికంతటికీ లేదా శిరం మొదలు కటిపర్యంతంగాని, లేదా శీర్షమాత్రానికి చెందినదిగాని కావచ్చు. ఒక ఉపవిష్టుని ప్రతిమూర్తిని అభిముఖ భంగిమలో ఆలేఖించడమో, లేదా చిత్రించడమో జరపవచ్చు (చూ. *Frontal depiction*) అయితే సాధారణంగా సామిపార్శ్వ భంగిమలోను, అంతటంతట నిండు పార్శ్వ భంగిమలోను, అరుదుగా పశ్చాద్భంగిమలోను ఈ రచన సాగుతున్నది. స్పష్టాస్పష్ట రచన కూడా ఒక విధమైన ప్రతిరూప చిత్రణమే శిల్పంలో ఇటువంటి రచన ఉరస్కం, లేదా శీర్షబింబకం, లేదా (ఈజిప్టు దేశపు ప్రాచీన శిల్పంలో చక్రవర్తుల, దేవతల మూర్తుల బోలి) ఆసీనమూర్తి, లేదా అశ్వికమూర్తి, లేదా స్థానకమూర్తి, లేదా పాశ్చాత్యదేశాల లోని సమాధులందుంచే శయానక మూర్తిగా రూపొందుతుంది. కొన్ని ప్రతిమూర్తులను ఉల్బణ రీతిలోను, అంతఃపాతి రీతిలోను రూపొందించవచ్చు. నాణెంమీదను, పతకాలమీదను ఉరస్కములూ, నిండు మూర్తులూ, ఇత్తడిలో రూపొందించిన స్మారక రూపాలూ ఈ కోవలోనివే శిల్పంలో రచితములయ్యే ప్రతిమూర్తులు అనేకములు జీవప్రమాణంలోనో, లేదా అంతకుమించిన ప్రమాణంలోనో ఉంటాయి. ఇక చిత్రితములయ్యే ప్రతిమూర్తులు జీవ ప్రమాణంకన్నా మిన్నగా ఉండేవి మొదలుకొని చిన్నవి అయిన అలతిచిత్రాల వరకు వివిధ ప్రమాణాలలో ఉన్నాయి. వీటిలో అలతి చిత్రాలకు, 17, 18 శతాబ్దాలలో ఎంతగానో ప్రచారణ ఉండేది

ప్రతిరూపకులు (*Portraitists*) అవలంబించే సాంకేతిక విధానాలు అనేకం ఉన్నాయి ఒక ప్రతిరూపకుడు రచనావస్తువుపట్లను, కళాలక్ష్యంపట్లను (అంటే అతడు ఎక్కువ రూపించదలచినది వస్తుగత సౌందర్యమా, లేదా వస్తుతత్త్వమా అనే దానిపట్లను) వహించే వైఖరిపై ఈ సాంకేతిక విధానం చాలావరకు ఆధారపడి ఉంటుంది. ప్రతి

రూపణ ప్రక్రియయొక్క ఐతిహాసికగతిని పరిశీలించే అతడికి ప్రతిరూపకులలో ప్రతి ఒక్కరూ తమ పేరు ప్రతిష్ఠలు, రూపవిశేషాలు శాశ్వతంగా మానవుల స్మృతిపథంలో ఉండాలని, ఒకపోషకుని ఆశయపూర్తికై కృషి చేశారని స్పష్టమవుతున్నది మొదట్లో ప్రభువుల,సర్దారులరూపముల ప్రతిమూర్తులు,వాస్తవికతకు దూరములై, ఆదర్శాల ప్రతీకలుగా మాత్రమే ఉండేవి ప్రాచీన గ్రీకుల శిల్పంలో ఇది స్పష్టంగా కనపడుతుంది. వారి శిల్పాలు వారి సౌందర్య భావనకు ప్రతీకములు మాత్రమే, వివిధ వ్యక్తులలో కనబడే లక్షణ వైవిధ్యానికి అందులో చోటు ఉండేవి కాదు. ఇం ప్రాచీన ఈజిప్టులో సైతం శిల్పం, ప్రతిమూర్తి రచనలో, దాదాపుగా ఇటువంటి మార్గాన్నే అవలంబించింది వారు రచించిన రాజుల ప్రతిమూర్తులలో ఆయా రాజుల శారీరక లక్షణ వైవిధ్యం ఏమీ కనపడదు. ఉద్దిష్టుడగు రాజుయొక్క ఘనతను, మహానీ[illegible]తను ప్రస్ఫుటం చేయడమే అటువంటి [illegible] రచనలోని లక్ష్యం: ఇక వీటితో [illegible]ల్చినప్పుడు, ఎట్రుస్కన్ల, గణతంత్ర [illegible]జ్యకాలపు రోమనుల ప్రతిమూర్తి రచ[illegible] వాస్తవికత చాలా ఎక్కువగా కనపడు[illegible]ంది. ఉపవిష్టుని ముఖలక్షణాలు, రూప[illegible]ణాలు, సౌందర్య, కురూపతలు [illegible]దులో చక్కగా, రూపించబడ్డాయి. [illegible]లో అనేకములు మృతోపముఖముల [illegible] యంతో నిర్మితాలు. మధ్యయుగాలలో ఈ [illegible]తిరూపణ ప్రక్రియ నశించింది. ఆ యుగాల కళాకారులు, తమ రచనావస్తువులుగా మానవులను గ్రహించటానికి ఇష్టపడక, దేవతలను గ్రహించారు పునరుజ్జీవన యుగంలో ఈ ప్రక్రియ పునరుద్ధరణ చెంది, కళలో రచనా వస్తువుగా మానవుడు అగ్రస్థానం ఆక్రమించాడు మతరంగంలోకూడా ఈ ప్రక్రియ, ఆ కాలంలో కాలు నిలుపదొక్కుకో గలిగింది. పూజావేదికలవద్ద కనబడే దాతల ప్రతిమూర్తులును, ధ్యానసిష్ఠలో ఉన్నట్లు మలచిన కొంతమంది చారిత్రక పురుషుల ప్రతిమూర్తులును ఈ విషయాన్నే రుజువు చేస్తున్నవి. 17 వ, 18 వ శతాబ్దాలలో ఈ ప్రక్రియ ఒక వింత మార్గం అనుసరించింది. రచనావస్తువులుగా తాము గ్రహించిన వాస్తవిక వ్యక్తులను, పౌరాణిక మూర్తులవలె రూపొందించియో, లేదా వ్యంగ్యార్థ భావనకు దానిలో ఆస్కారము కల్పించియో వారికి లేని ఘనతను ఆపాదించే సంప్రదాయాన్ని కళాకారులు అనాడు చేపట్టారు. లగ్జెంబర్గ నగరంలో రాజభవనంలో రూబెన్స్, చిత్రాలలో రూపొందించిన మేరీ డి మెడిసీ అనే ఆమెయొక్క జీవితగాథ, వ్యంగ్య చిత్రణచే పరిపోషితం తనకు ఆదరణ కల్పించి, పరిపోషించిన మేడమ్ డి పోంపడోర్ అనే సంపన్న స్త్రీని, పౌరాణిక పరివేషంతో ఫ్రాంకోయిస్ బౌచర్ రూపీకరించాడు. పాలైన్ బోర్గిసె అనే ఆమెను ఆమె పోషణలో ఉన్న యాన్టోనియో కనోవా అనే శిల్పి, గ్రీకుల పౌరాణిక దేవి అయిన వీనస్ (హిందూ పురాణములలో రతీదేవి వంటిది)గా శిల్పంలో మలచాడు. ప్రసిద్ధ చిత్రకారుడైన వాన్‌డైక్, తాను ఉపవిష్టగా నిలుపుకొన్న ప్రతి స్త్రీకిని వాస్తవిక రీతిలోనే ప్రతిమూర్తిని కల్పిస్తూ, లేని మెరుగులను కొన్నిటిని కలిపి, శోభను

ఎక్కువ చేశాడు. చార్లెస్ I యొక్క ప్రతిరూపాలను రచించడంలో అతను అవలంబించిన పద్ధతి విశేషంగా గమనించదగ్గది ఆ రాజు అంతగా పొడగరి కాడు తాను పొట్టివాడుగా, ప్రతిమూర్తిలో కనపడటం అతడికి కోపం తెప్పించేది. అందువల్ల ఆ రాజును అశ్వారోహిగానో, లేదా, చక్రవాళరేఖ చాలా దిగువకు ఉన్న ప్రకృతి పరిసరాలలో అతడు ఉన్నట్లో ప్రతిమూర్తి రచనను రూబెన్స్ సాగించాడు.

కొన్ని ప్రతిమూర్తి చిత్రణలు దాదాపుగా నిత్యజీవన దృశ్య చిత్రాలలాగా కనపడతాయి ఫ్రాన్స్ హాల్ రచించిన 'యువజనులు', షార్డిన్ రచించిన 'నాగరక స్త్రీలు' ఈ కోవకు చెందినవే గోయా రచించినవి కూడా ఇటువంటివే. కాని అందులో కొన్ని హాస్య చిత్రాల మాదిరిగా కనపడతాయి కాల్పనిక వాదులలో కొందరూ, అనుభూతి వాదులలో లక్ష్యాధిక సంఖ్యాకులూ, విభావనా వాదులందరూ తాము సాగించిన ప్రతిమూర్తి రచనలలో, ఉపవిష్టుల రూపలక్షణాలను వెల్లడించడంకన్నా, వారి గుణ స్వభావ సంపత్తిని ప్రదర్శించడంలోనే ఎక్కువ శ్రద్ధ వహించారు డెలక్రాయిచే రచితమైన, చోపిన్ ప్రతిమూర్తి చిత్రణ, రోడిన్ రచితమై ఉదాత్తతకు పేరొందిన బాల్జక్ ప్రతిమూర్తిశిల్పం ఇందుకు ప్రముఖ లక్ష్యాలు.

2 ప్రతిమూర్తి రచనకు, మూర్తిచిత్రణకు సముచితములుగా ఒక కాలమున సంభావితములై, వివిధ ప్రమాణాలలో లిఖించిన శాటికా పరంపర చూ · *Canvas sizes, French; Canvas sizes, protrait*

portrait head : శీర్ష శిల్పం

portraiture : ప్రతిరూపణం.

Portugese colonial art : పోర్చుగీసు వలసరాజ్య కళ.

పోర్చుగీసుల వలసలలో – ఆఫ్రికా, ఆసియా, దక్షిణఅమెరికాలలో ఉన్నవాటిలో-పోర్చుగీసు సామ్రాజ్యం ఉచ్ఛస్థితిలో ఉన్న కాలంలో అంటే 16 వ, 18 వ శతాబ్దాలలో వర్ధిల్లిన కళావిశేషం ఆయా కాలాలలో పోర్చుగల్‌లో వెలసిన కళారీతులే ఈ వలసరాజ్యకళకు కూడా మూల స్రోతస్సులుగా ఉపకరించాయి. దక్షిణ అమెరికాలోని బ్రెజిలులో ఈ వలసరాజ్య కళ ఎక్కువ పరిణతిని సముపార్జించ గలిగింది. భారతదేశంలో గోవాలోని (ప్రాత నగరంలోని) చర్చీలలో ఈ కళావిశిష్టత కనపడుతున్నది. అయితే వీటిలో అక్కడక్కడ హిందూ, ముస్లిమ్ వాస్తుశిల్ప లక్షణాల ప్రభావం కూడా చూడవచ్చు.

positive (adj) : ప్రాస్త.

positive (n) · ప్రాస్తం

positive cast : ప్రాస్త నిషిక్తం.

poster : ప్రపత్త్రం, పోస్టరు.

ప్రపత్త్రములు ప్రాచీన కాలంలో ఏదో ఒక రూపంలో వాడుకలో ఉన్నవి అని చెప్పవచ్చును. అయితే పూర్వం అవి సార్వజనిక

విషయాలను గురించి ప్రభువు, లేదా ప్రభుత్వం వెలువరించే ప్రకటనలుగా మాత్రమే ఉండేవి అయితే ఒక కళా ప్రక్రియగా దాని చరిత్ర 19వ శతాబ్ది ఉత్తరార్థం నుంచి మాత్రమే మొదలైంది గ్రాఫిక ప్రక్రియలు - అందునా ముఖ్యంగా శిలాలేఖనం- బాగా అభివృద్ధి పొంది ఈ ప్రపత్తి కళా వికసనానికి దోహదకారులు అయినవి. ఇది ముఖ్యంగా సాధారణ ప్రజానీకపు కళే అయినా, దీనిలో రూపరేఖా రచనను కొన్ని సందర్భాలలో ప్రముఖ కళాకారులు సైతం కొనసాగించడం జరుగుతున్నది. రాజకీయ వాదులకు తగిన ప్రచార సాధనంగాను, వ్యాపారులకు లాభసాధకంగాను ఈకళ రాణిస్తున్నది.

poster colours : *ప్రపత్తి వర్ణాలు; భంగుర వర్ణాలు.*

చౌకగా లభించే కాంత్యభేద్యక వర్ణాలు. నీటిలో సులభంగా కరిగే ఒక బంధకాన్ని-బంక, వజ్రలేపం వంటి దానిని-ఉపయోగించి వీటిని తయారు చేస్తారు; వీటిని చిన్న జాడీలలో ఉంచి విక్రయిస్తారు అతి లలిత పరిణామాలూ, క్లిష్ట తూలికా భంగిమలూ అవసరంలేని పనులలో-అంటే ప్రకటన పత్రాలు గోడవ్రాతలు, పిల్లల చిత్రాలు మొదలైన వాటిలో-వీటిని ఉపయోగించవచ్చు. వీటికే ప్రదర్శకపత్ర వర్ణాలు (*Showcard colours*) అనే వేరొక పేరుకూడా ఉంది. చిరస్థాయిగా మనవలసిన చిత్రాలకు కావలసిన రంగులకు వర్తించే ప్రమాణాలతో నిమిత్తం ఏమీ లేకుండా ఈరంగులను తయారుచేయటం జరుగుతున్నది.

postiche : *కూటకం.*

కల్పితమై, కృత్రిమంగా కూర్చబడ్డచిత్రం

post-impressionism : *పరిభావనావాదం.*

post-impressionist painting : *పరిభావనావాద చిత్రణ.*

పందొమ్మిదో శతాబ్దపు ఎనభైలలో మధ్యకాలం మొదలుకొని 20వ శతాబ్దపు మొదటి సంవత్సరాల వరకు ఆధునిక కళారంగంలో ప్రసిద్ధి కెక్కిన కళాప్రముఖులకు సామాన్య



పరిభావనావాద చిత్రణ .- 'సెయింట్ రీమీలోని ఆసుపత్రియందలి కక్ష్యాంతరము' విన్సెంట్ వాన్ గో-గహనవర్ణాలను, నీటిరంగులను ఉపయోగించి రూపొందించిన చిత్రం (1889-1890)

రీతిలో వాడబడే పదం అనుభావనా వాదానికి ప్రతిక్రియగా ఇది మొదట్లో రూపొందింది. కాంతిపాతాన్ని ముఖ్యంగా గ్రహించి, వస్తువును ఆశ్రయించి, విశ్లేషణరీతిలో ప్రకృతిని రూపొం

రించటాన్నే అనుభావనావాదం ధ్యేయంగా అనుసరించగా, ఈ పరిభాషనావాదులు–పాల్ గగూయిన్ 1848–1903) విన్‌సెంట్ వాన్‌గో (1853–1890) – తాము గ్రహించగలిగిన రీతిలో తమకు గలిగిన భావోద్వేగాన్ని, లేదా ఆత్మీయతను ఆశ్రయించి, అందుకు తోడుగా వస్తువులోని లాంఛనపు లక్షణాలనుకూడా గ్రహించి చిత్రణను సాగించారు. అనుభావనావాదులతో కలసిమెలసి పనిచేసిన పాల్‌సిజానే (1839–1906), రూపాన్ని ప్రదేశాన్ని తగిన రీతిలో అదుపున ఉంచుకోవటానికి సరి కొత్త మార్గాలను కొన్నిటిని చేపట్టాడు. ప్రసిద్ధ కళాకారుడైన సూరాత్ (చూ : *po-intellism*) అనుభావనావాదులు చేపట్టిన కాంతి విభజనకు, కొన్ని మెరుగులు దిద్దటమే కాక, ఔపచారిక రీతిలో అతి నిశితంగా కొన్ని సంవిధానాలను రూపొందించాడు. కాని పరిభాషనావాద చిత్రణములపట్ల, సమకాలీనపు సాధారణ ప్రజానీకమూ, పత్రికాలోకమూ నిరసననే ప్రదర్శించి, దూయబట్టాయి

potboiler : *కుక్షింభర రచన*

ధనలాభాన్నే ముఖ్యంగా దృష్టిలో ఉంచుకొని– ఉదాత్తత అందున్నట్లు పైపై మెరుపులు మాత్రమే చూపుతూ–ఒక కళాకారుడు సాగించిన రచన. అంతకన్నా శ్రేష్టత పొందగల చక్కటి చిత్రాలను రచించటానికి కళాకారుడు సమర్థుడై ఉండికూడా, ఈ స్థాయికిదిగి జారినప్పుడు ఈ కుక్షింభరరచనలో గుణహీనత స్పష్టంగా ప్రకటితమవుతుంది

potent cross . *గట్టి సిలువ.*

నిలువు, అడ్డు కడీలు రెండూ చిన్నవిగానే ఉండి, అవి ఉత్తరించుకొనగా ఏర్పడిన నాలుగు కొమ్ములూ సమాన ప్రమాణంలో ఉండే సిలువ. దీనికే జెరుసెలమ్ సిలువ అనే పర్యాయనామం ఉంది.

potter : *కుంభకారుడు; కుమ్మరి; కులాలుడు.*

potter's clay : *కుమ్మరి మట్టి.*

మృణ్మయ పాత్రల నిర్మాణానికి తగిన ఒక విధమైన మట్టి. కల్పకత, చూషణత, మొదలైన గుణవిశేషాలు ఇందులో ఉండటంవల్ల ఇది అటువంటి నిర్మాణ కృషికి తగి ఉంది. దీనిని కొన్ని ఖనిజాలతోను, రసాయనికాలతోను కలిపి కావలసిన రీతిలో నిర్మాణాలు కుదురుకునేట్లు చేస్తారు. ఇటువంటి కుమ్మరి మట్టిలో ఎన్నో రకాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి : స్వచ్ఛమృత్తిక, కుండమట్టి, ముద్దమట్టి, బూడిదమట్టి, రవ్వమట్టి, రాతిమట్టి (చూ : *Clay body*)


potter's knife : *కుమ్మరిచాకు.*

బద్దగా పిడిదగ్గరనుంచి సన్నబడుతూ వచ్చే ఒక విధమైన పరికరం

potter's palette : *కుమ్మరి పలక.*

మృణ్మయ రూపాలను, సుధాపిష్ట రూపాలను తయారు చేసేటప్పుడు వాటిని నునుపు చేయటానికి, తీర్చటానికి, అలంకరించటానికీ పైన ఎక్కువగా ఉండే ద్రవ్య భాగాన్ని గీకి వేయటానికి ఉపయోగించే వివిధ రీతుల పరికరాలలో దేనికైనా ఈ పేరును వాడవచ్చు.

(చిత్రం తర్వాత పేజీలో)



పలురీతుల కుమ్మరిపలకలు

ఇటువంటి పలక అండరేఖాకృతిలోగాని, దీర్ఘచతురస్ర రూపంలోగాని, ఒకపక్క అణిగిఉండే పరావలయ (*Parabola*) రీతిలో గానీ ఉండవచ్చు దీని పొడవు వెడల్పులు 4×2 అంగుళాలుగా ఉంటాయి దీని అంచులు కత్తి వాదరలాగానో, లేదా అంపపు వాదర మాదిరిగానో అమరి ఉంటాయి.

potter's pink : కులాల శ్వేతారుణం.

స్వచ్ఛమైనదికూడా, సాంద్ర శ్వేతారుణత లేని ఒక వర్ణ ద్రవ్యం; మార్తవాలలో దీనికి వినియోగం ఉంది.

potter's wheel : కుమ్మరి సారె.

మట్టితో చేసే కుండలు మొదలైన వాటి నిర్మాణానికి వాడే ఒక విధపు చక్రం దీనిపై మట్టిని ఉంచి, దానిని తిప్పుతూ, అది తిరిగే కాలంలో కౌశలంతో, మట్టినికావలసిన రూపానికి కుమ్మరి తీర్చిదిద్దుతాడు ఇటువంటి సాధనాలలో ఎక్కువ సరళంగా ఉండేది తావుసారె (*kickwheel*) దీన్ని తిప్పటానికి కులాలుడు ఆ చక్రపు దిగువన అమర్చబడి ముందునకు సాగిఉండే ఒక పళ్ళెంవంటిదాన్నో, లేదా మరొక కర్రనో కాలితో తంతాడు ఇందువల్ల చక్రం సమాన వేగంతో తిరుగుతుంది. అయితే ప్రస్తుతం యంత్రశక్తితో ఇటువంటి వాటిని నడపే సౌకర్యాలు ఏర్పడ్డాయి. వీటి వేగాన్ని కావలసిన రీతిలో, కులాలుడు మార్చుకోవటానికికూడా ఇందులో ఏర్పాట్లు ఉంటాయి ప్రాచీన నాగరికతల కాలంనుంచి కూడా కుమ్మరిసారె వాడుకలో ఉన్నట్లు గట్టి నిదర్శనాలున్నాయి. ఈనాడుకూడా ఆ ప్రాచీన రూపంలోనే అది చాలాచోట్ల వాడుకలో ఉన్నది. అయితే భారీఎత్తున వ్యాపార దృష్టితో సాగే ఉత్పత్తిలో దానికి ఇప్పుడు స్థానం లేదు. కాని పెద్ద ప్రమాణంలో రాతి మట్టి జాడీలను నిర్మించటానికి మాత్రం పాత కాలపు సారెలే వాడుకలో ఉన్నాయి. ఇది ఎట్లున్నా, కళాకారుడు సాగించే మృత్పాత్రల నిర్మాణ కృషిలో సారెకు స్థానం ఇప్పటికీ ఉంది

pottery : కౌలాలకము.

1. మార్తిక సామగ్రి. తక్కువ ఉష్ణోగ్రతగల ఆవంలో కాల్చిన ముతకరకపు కుండలు మొదలైన మట్టిపాత్రలకే ఈ పదం తరచుగా వాడుకలో ఉంది. పింగాణి పాత్రలకు దీనిని వాడటం అరుదు

2 మార్తిక సామగ్రి నిర్మితమై, అమ్మబడే అంగడి

pounce : అపతనచూర్ణము; అపతనిక

1 బొగ్గు, సీమసున్నం, చీనామట్టి–అనే వాటిలో దేనినైనా మెత్తగా నూరినప్పుడు లభించే చూర్ణం. ఒక ఆలేఖనాన్ని ఒక ఉపరి

తలంనుంచి ఇంకొక ఉపరితలానికి పరివర్తన చేసే అపతన ప్రక్రియలో ఈ చూర్ణం వాడబడుతుంది. ఈ చూర్ణానికై చీనా మట్టినిగాని, సీమ సున్నాన్నిగాని వాడినప్పుడు ఆ చూర్ణంతో ఒక వర్ణద్రవ్యాన్ని కూడా కలుపుతారు. అందువల్ల పరివర్తిత రేఖలు చక్కగా గోచరిస్తాయి. ఒక్కొక్కప్పుడు, పైవిధపు చూర్ణానికి బదులుగా అంబరు చూర్ణాన్నే అవతన చూర్ణంగా వాడతారు.

2. ఒక విధపు యక్షధూప చూర్ణం. హరితాళాన్ని, అగ్నిశిలా చూర్ణాన్ని, నత్తగుల్ల పొడిని కలిపి చక్కగా నూరి దీన్ని తయారు చేస్తారు. చర్మపత్రంపైగాని, గరుకు కాగితంపైనగానీ ఒక అలేఖనాన్నో ఒక వ్రాత పనినో సిరాతో నిర్వహించవలసివచ్చినప్పుడు, ఆ పత్రంపై మొదట ఈచూర్ణాన్ని బాగా చల్లుతారు. ఆ విధంగానే ఒక వ్రాతను తుడిచివేయటానికి సిరాను పైన పూసినప్పుడు, ఆ సిరా పక్కలకు పాకిపోకుండా ఉండటానికి ఈ చూర్ణాన్ని చల్లటంకూడా ఉంది. అద్దుడు కాగితం వ్యాప్తిలోకి రాని కాలంలో వ్రాసిన సిరా త్వరగా ఆరటానికి ఈ చూర్ణాన్నే వాడేవారు. ఇటువంటి చూర్ణాన్ని నిలవ ఉంచిన పెట్టెను ఒకదాన్ని సాధారణంగా లేఖకుడు తనపక్కన ఉంచుకొనేవాడు. ఈ పెట్టెకు అమర్చిన మూతకు సన్నని రంధ్రాలుండేవి. అందువల్ల పెట్టెను ఎత్తి, చల్లినప్పుడు చూర్ణం రంధ్రాలద్వారా వచ్చి సిరా వ్రాతపై పడేది.

pouncing : *అపతనం.*

ఒక అలేఖనాన్ని లేదా సూత్రపాతాన్ని ఒక కాగితానికి, లేదా గోడకు, లేదా శాటికకు, లేదా ఏదైనా ఇంకొక ఉపరితలానికి మొదట పరివర్తన చేయటానికి ఉపకరించే ఒక ప్రక్రియా విశేషం; ఇందుకై మౌలికపు ఆలేఖనంలోని లేదా రేఖాచిత్రంలోని రేఖలపై అటూ ఇటూ క్రమపద్ధతిలో సూదితోపొడవటమోలేదా వేధకచక్రంఉపయోగించి పొడవటమో జరుపుతారు. అపతన చూర్ణాన్ని ఒక-వలగుడ్డతో రూపొందించిన ఒక చతురస్రపు-సంచిలో పోసి, మూత బిగించి, సూది రంధ్రాలను అనుసరించి, తట్టుతూ పోతారు. వలగుడ్డనుంచి పడే చూర్ణంలో కొంత భాగం సూది రంధ్రాలగుండా, దిగువ ఉండే ఉపరితలానికి దిగి, మౌలికంలోని పద్ధతిలోనే రేఖలను రూపొందిస్తుంది. ఒక్కొక్కప్పుడు-అందునా ముఖ్యంగా భిత్తి చిత్రంవంటి దాని విషయంలో-మౌలికపు రేఖాచిత్రణను చెక్కుచెదరకుండా కలకాలంఉంచవలసినఆవశ్యకత ఉన్నప్పుడు, ఈ అపతనాన్ని దానిపై జరపకుండా ఒకఅనులేఖనపత్రంపై అనులేఖనాన్ని తయారుచేసి, ఆ అనులేఖనంపైనే అపతన ప్రక్రియను సాగిస్తారు. ఇటాలియన్ భాషలో అవతన చూర్ణమూ, పైనపేర్కొన్న అనులేఖనమూ-రెండూ స్పాల్వెరోఅనేపదముచేత వ్యవహృతమవుతున్నాయి (చూ , *Spalvero*).

Poussinisme : *పౌసినీయవాదం.*

Pozzolana : *పోజ్జొలానా*

అగ్నిపర్వతం నుంచి వెలువడి చల్లబడిన ఒక మృత్తికా విశేషం. సుధామృత్తికను తయారుచేయడంలో దీన్ని సున్నంతో కలుపుతారు.

Pozzouli blue : *పోజ్జౌలీ నీలిమ*

ఐగుప్త నీలిమకు పర్యాయనామం

Pozzouli red . *పోజ్జౌలీ శోణిమ.*

ఇటలీదేశంలో పోజ్జౌలి నగరప్రాంతంలో సహజసిద్ధంగా లభించే ఎర్రని మట్టి వర్ణ ద్రవ్యం పునరుజ్జీవన కాలంనుంచీకూడా సద్యస్కారులకు దొరికేవాడుక కనపడుతున్నది. కాంతివంతమైన గులాబీవన్నెగల ఈ వర్ణ ద్రవ్యం సిమెంటులాగా త్వరలోనే గట్టి పడుతుంది

precieux : *అతివ్యాక్తీకరణ*

మొట్టిపు రచనలోని గుణపిశిష్టత దెబ్బ తినటంకూడా సహించి, రచనలోని అభివ్యక్తీకరణను అతిమాత్రంగా సాగించడం

precipitate (V) అవక్షేపించు

precipitate (N) : అవక్షిప్తం

precipitated chalk : *అవక్షిప్త ఖటిని.*

కృత్రిమంగా, రాసాయనిక రీతిలో తయారుచేసే స్వచ్ఛమైన కాల్షియమ్ కార్బొనేట్. తెల్లదనానికి పేరొందిన ఒక చూర్ణమిది. జడ వర్ణద్రవ్యంగా దీనికి పారిశ్రామిక రంగంలో వాడుక ఉంది.

precision drawing . *నిర్దిష్టాలేఖనం.*

(చూ *Machanical Drawing*)

predella : *పీఠిక*

పూజావేదిక ఉండే అరుగు; లేదా పూజా వేదిక వెనక సోపానాలతో అమరి, పైభాగంలో దీపయష్టికలను, పూవులను, వేదికా చిత్రాన్ని ఉంచటానికి అనువుగా ఉండే అరుగు; పై రెంటిలో దేనికైనా ముఖాలంకరణగా వాడే చిత్రణ, లేదా ఉల్బణ శిల్పం వేదికాలంకరణంలో దిగువ అంచు పొడుగునా, సన్నగా, అడ్డంగా అమరి ఉండే ఫలకం. ఇందులో చిట్ట చివరది పునరుజ్జీవన యుగంలో ఎక్కువ మన్నన ఆర్జించింది ఆ కాలంలో ముమ్మడత, లేదా పలు మడతలలో అమరిన వేదికాలంకరణలలో దిగువ అంచులోని ఇటువంటి ఫలకాలలో చిన్న చిన్న రమ్యచిత్రాలో, ఉల్బణ శిల్పాలో ఉండేవి. ఈ చిన్న చిత్రాలు లేదా శిల్పాలు, వేదికాలంకరణలో రూపితమైనదానికి సన్నిహితత్వం కలిగి ఉండేవి కాని ఆకాలపు ఇటువంటి అలంకరణలను విడదీసి, ఆయా భాగాలను చాలా మారుమూల ప్రాంతాలకు తరలించడం జరిగింది ప్రస్తుతం, ఆ పునరుజ్జీవన యుగపు వేదికాలంకరణలలో ఈ దిగువవి మాత్రమే చెక్కుచెదరక ఉన్నవి · 1. ఫ్రా ఏంజెలికో రూపొందించినది (కార్టోనా నగరం) 2 జెన్టైల్ దా ఫేబ్రియానో రచించింది (ఉఫిజీ గేలరీ)

prefabrication : పురాఘటన.

prehistoric art : ప్రాగైతిహాసిక కళ.

లిఖితాధారాలవల్ల లభ్యమయ్యే చరిత్రకు పూర్వకాలీనమైనకళారీతి. దానికిసంబంధించిన ప్రముఖ లక్ష్యాలు : స్పెయిన్ దేశంలోని అల్టమీరా దగ్గర గుహలలో కనపడే చిత్రాలు; దక్షిణ ఫ్రాన్సులో లస్కాదగ్గర కనపడే గుహాచిత్రాలు.

pre–historic period : ప్రాగైతిహాసిక యుగం

preliminary drawing : ఆరంభాలేఖనం.

preliminary sketch : హస్తలేఖ.

premature failure : అకాల క్షీణత.

preservation : అభిరక్షణం.

preservative : భద్రంకరి; గోపకం.

నీటి బంధకముల పాయంతో తయారయ్యే పూతరంగులకు-పూతలను కలకాలం, చెడకుండా ఉంచటానికై-కలపబడే ఎటువంటి ద్రవ్యానికైనా ఈ పేరు వర్తిస్తుంది. పూత రంగులో కిణ్వక్రియను నిరోధించటానికీ, బూజు పట్టకుండా అవటానికీ ఈ భద్రంకరి సాయపడుతుంది. ఒక క్రిమిహార భద్రంకరిని (ఫెనాల్ వంటి దానిని), లేదా బూజును ఆపే భద్రంకరిని (సోడియం ఆర్థోఫినైల్షినేట్‌ను) పూతరంగును తయారుచేసే సమయంలోనే వాహకానికి కలుపుతారు. అయినా భద్రంకరమైన ఇటువంటి రసాయనికములను చాలా కొద్ది ప్రమాణాలలో మాత్రమే కలపాలి. అప్పుడవి హానికరములుగాఉండవు బాష్పశీలములుగాని బూజు నిరోధకములు, చిరస్థాయి అయిన రక్షణను కల్పించగలవు, కాని బాష్పశీలములైన భద్రంకరులు, వస్తువు తడిస్థితిలో ఉన్నప్పుడు మాత్రమే పనిచేస్తాయి

preservator : అభిరక్షకం (కుడు)

pressure-sensitive tape : హత్తదుకు పట్టీ.

కల్పకంతోగాని, గుడ్డతోగాని, కాగితంతోగా తయారై - ఒక వైపున ఒక అధిసక్తకం పూసి ఉండే - బద్ధవంటి పట్టీ ఇటువంటి వాటిలో ఒకటి అయిన సెల్లోఫేన్ పట్టీకే స్కాచ్‌పట్టీ అనే వ్యాపార నామం ఉంది ఇదిపారదర్శకమైన కల్పకంతో తయారు చేయబడుతుంది. దానికి ఒక వైపున హత్తదుకు పట్టీ, రెండవ వైపున తళతళలాడే ఉపరితలమూ ఉంటాయి చిరస్థాయిగా అతికి ఉండవలసిన వాటికి ఈ పట్టీ పనికిరాదు. చిరస్థాయిగా అతికి ఉంచవలసిన వాటికి అసిటేట్ రకపు పట్టీగాని, దాని కన్నా మిన్నగా మాస్కింగుటేప్ అనబడేది కాని బాగా పనికి వస్తాయి.

చట్టం లేకుండా ఒకచోట తాత్కాలికంగా అతికి ఉంచవలసిన వాటికను, గుడ్డతో చేసిన హత్తదుకు పట్టీనే వాడటం సముచితం, ఈ హత్తదుకు పట్టీలు ఏ రకానివైనా, కళారంగంలో రచనలలో ఉపాంగాలుగా-చట్టములు, దిండులు మొదలైన వాటికి-శాశ్వతంగా జత పరచటానికి తగినవి కావు.

press view : పత్రికాలోకనం

ఒక కళాప్రదర్శనను, సాధారణ ద్రష్ట లను అనుమతించటానికి ముందుగా, పత్రికా ప్రతినిధులను, విమర్శకులను చూడటానికి చేసిన ముందేర్పాటు.

pricking : వేధనము.

1 అవతరణ ప్రక్రియలో రేఖాచిత్రమును, లేదా అనులేఖనమును సూదితో పొడవటం. వేధన చక్రం వాడటానికి మాత్రం ఈ పేరు వర్తించదు

2 ఒక పాత చిత్రపు వయసును నిర్ణయించటానికి జరిపే ఒక పరీక్ష. ఒక పాత చిత్రంలో కనపడే సాంద్రపు పూతను సూదితో పొడిచినప్పుడు, అది నిజంగా పాతదే అయితే, సూదిని చొరనీయక నిరోధిస్తుంది. అలాగాక, ఒక పాత చిత్రానికి అది ఒక కొత్త నకలే అయితే, సూది ఆ సాంద్రపు పూతలో, త్వరితంగా చొచ్చుకొని పోతుంది. అయితే ఈ ఒక్క శోధనద్వారానే ఒక చిత్రపు పాత, కొత్తలను నిర్ణయించటం సమంజసంకాదు. కూటకులు కొందరు తాము, పాత చిత్రాలలాగా రూపొందించిన కొత్త నకళ్ళను ఆ నకళ్ళకు తగిన రీతిలో వేడిచేసి పూతను గట్టిపరచటంకూడా ఉంది. అంతేకాదు, ఒక్కొక్కసారి వారే చిత్రంపై నెరియలు వచ్చేట్లు చేసి దాన్ని పాతదిగా చెప్పి మోసగించడంకూడా ఉంది. ఇది ఎట్లున్నా ఒక చిత్రంయొక్క పాతదనాన్ని నిర్ణయించటానికి ఒక పరీక్షగా వేధనం ఈనాటికీ విపుల వ్యాప్తిలో ఉంది.

primary : ప్రాథమిక.

primary colour : ప్రాథమిక వర్ణము.

ఛాయాభిన్న వర్ణాల కోవకు చెందిన మూడు వర్ణాలలో-ఎరుపు, పసుపు, నీలిమలలో-ప్రతిఒకదానికి ఈపేరు వర్తిస్తుంది. నలుపు, తెలుపుల సాయంతో చాలాతీరులుగా వీటిని కలిపి, సిద్ధాంతరీత్యా, తక్కిన అన్ని విధాల ఛవులను, స్థాయిలను, ఛాయలను పొందవచ్చు (ఈ ప్రాథమిక వర్ణాన్నే సంక్షిప్తంగా ప్రాథమికం అంటారు) అయితే, ఆచరణలో, ఈ విధంగా వివిధ వర్ణాంతరాలను పొందటానికి ద్వితీయ శ్రేణి వర్ణాలను, మధ్యస్థ వర్ణాలను-అంటే ఆకుపసిమి, నీలలోహితములవంటి వాటిని మాత్రమేగాక-ఎరుపు, పసుపు నీలిమలలో - విభిన్న ఛాయాంతరాల 'వర్ణద్రవ్యా'లను ఉపయోగించినప్పుడు మాత్రమే, కావలసిన ఛాయలను పొందవచ్చు. కళాకారుడు ఎప్పుడూ 'స్వచ్ఛ వర్ణం'పై మాత్రమే ఆధారపడడు, కాబట్టి ఇది అత్యవసరం ఒక ముఖ్యవర్ణంలో కొన్ని ఉపవర్ణాలను కలిపినప్పుడు ముఖ్య వర్ణపు తరంగ దైర్ఘ్యం లాగా ఉప వర్ణాల తరంగ దైర్ఘ్యాలు ఉండవు కాబట్టి, పరిణమించే వర్ణంలోనూ నూతనత్వం ఉంటుంది ఈ కారణంవల్లనే, మూడు ప్రాథమిక వర్ణాలను కలగలుపు చేసినప్పుడు, నలుపు ఏర్పడక నలుపువాటి స్థాయిలు మాత్రమే ఏర్పడతాయి ఎరుపు, నీలిమ, ఆకుపసిమి-అనేవి కాంతిపుంజపు ప్రాథమికములు. సంకలన విధానాన్ని అనుసరించి వాటిని కలిపిన (అంటే ఒక తెల్లని తెరమీద పై మూడు

విధాల పారదర్శకాలను, ఒకే ఒక స్థానంలో ప్రక్షేపించే పక్షంలో) అవి తెల్లని వెలుతురుగా పరిణమిస్తాయి. చూ : *Colour.*

primary structure : *ప్రాథమిక నిర్మాణం.*

(చూ : *minimal art*)

primer (i) : *మౌలికం; ప్రాథమికం.*

primer (ii) : *ఆద్యాలేపము.*

చిత్రణకు తొలిచర్యగా జిగురు పూతపై జరిపే ఒక తెల్లని పూత లేదా భూమిక. దీనివలన చిత్రితం కాబోతున్న దానికి తగినంత శోభావంతంగా తెల్లగా ఉండే ఒక ఆధారం ఏర్పడటమేకాక తాంతవతలో ఏకరీతి చూషణత, నిర్మాణస్థిరతకూడా కుదురుకొంటాయి ఇటువంటి ఆద్యలేపానికిగాను తైలంలో తెల్లసీసాన్ని కలిపిగాని, నాగశ్వేతం టెటానియం తెలుపులను నూనెలో కలిపిగాని, సాధారణంగా తైలచిత్రణలలో వాడతారు ఇటువంటి ఆద్యలేపాన్ని ఒక పూతగానో లేదా జమిలిపూతగానో ముందే పట్టించి ఉంచిన శాటికలు, బజారులో దొరుకుతాయి. ఒంటి పూత శాటిక కొంత మెతకగా ఉంటుంది, జమిలిపూత శాటిక కొంతగా కొయ్యబారి ఉంటుంది. పైన తెలిపిన మార్గాలలో ఏ విధంగా ఆద్యలేపం వేయబడిననప్పటికీ ఆద్యలేపంగా వేయబడే దాన్ని సర్వసాధారణంగా భూమిక అనే వ్యవహరిస్తారు లోహపు రేకుపై ఆద్యలేపం కావలసినపుడు, ఆరేకును ఘర్షణీ సాయంతో గరుకుగా చేసి, అటువంటి ఉపరితలంపై తైలంతో కలిపిన తెల్లసీసంతో రెండు పూతలు వేస్తారు గచ్చుగోడలకు రంగు వేయవలసి ఉన్నప్పుడు వాటిపై తొలి పూతగా గచ్చునే వేస్తారు అది ఆరినతరవాత దిండుతీరుగా పరిణమించి, తుదిరంగుపూతను గ్రహించటానికి అనువుగా ఉంటుంది.

priming (¹) : *అధిభూమిక.*

అధిభూమిక అనేది భూమికకన్నా భిన్నం కొందరు దీనికీ భూమికకూ మధ్య ఉన్న విభేదాన్ని గుర్తించలేక తబ్బిబ్బుపడటంకూడా ఉంది. కాని యధార్థానికి భూమికపైన వేయబడే ఒక ప్రత్యేకపు పూత పొరను మాత్రమే అధిభూమిక అంటారు. చిత్రపు రంగుపనిని సాగించటానికి ఎక్కువ అనువైన పరిస్థితి ఇందువల్ల కలుగుతుంది. భూమిక ఎక్కువ గ్రసనశీలం కలది అయితే అధిభూమిక ఆ గ్రసన శీలతను తగ్గించగలుగుతుంది ఒక్కొక్కప్పుడు ఒక ప్రత్యేకపు ఛవినికూడా అధిభూమిక కల్పించగలదు అప్పుడు భూమికపై వేయవగినదిగా ఇటాలియన్ కళాపండితుడు వాసరీ పేర్కొన్న తరళ పటలం ఇటువంటిదే అని. దాన్ని దీనికి పర్యాయ పదంగా వాడటం ఉంది

priming ( ) : *ధావళ్యీ కరణం.*

primitive : *ఆదిమం.*

1. స్వయంకృషిపై మాత్రమే ఆధారపడి, అతి సరళ రీతిలో ఒక కళాకారుడు రూపించిన రచన. అంటే తత్పూర్వపు రచనల నుంచిగాని, సమకాలీనపు రచనలనుంచిగాని అతడు ఏమీ గ్రహించక రూపొందించేది

అర్థం ఇటువంటి ఆదిమరీతి కళాకారుడుగా ఎక్కువ ప్రసిద్ధిని ఆర్జించినవాడు ఫ్రెంచి చిత్రకారుడగు హెన్రీ రూసో(1844-1910). అమెరికాలో ఈ కోవకుచెంది ప్రముఖతను ఆర్జించినవారు. ఎడ్వర్డ్ హిక్స్ (1780-1849); గ్రాండ్‌మా మోసెస్ (1860-1961)


(చిత్రం తర్వాత పేజీలో)

2 తరతరాలుగా, ఏవిధపు సాంఘిక ప్రగతిని సాధించక సంప్రదాయాగతమైన ఒకే విధపు రీతికి అంటిపెట్టుకొని ఉండే ప్రజలలో వ్యాప్తిలో ఉండే కళకు చెందింది. కొయ్య, రాయి, లోహం, లేదా మృత్తికలలో కనపడే ఆదిమ కళలో అత్యధిక భాగం మతపరంగానో, లేదా ఒక నిర్దిష్ట ఐహిక ప్రయోజనాత్మకంగానో ఉంటుంది ఇటువంటి కళారీతిలో ఆఫ్రికావాసులు రూపొందించిన ఉపముఖాలూ, మూర్తిశిల్పాలూ, ఇరవయ్యో శతాబ్దపు యూరపీయ కళాకారులలో కొందరిపై-డేరైన్ పికాసోవంటి వారిపై-గణనీయ ప్రభావాన్ని నెరపాయి సాగరఖండం (*Oceania*) లోని న్యూగినీ మొదలైన కొన్ని తావులలోనూ అలాస్కాలోనూ, యుస్టేట్లోని, ఆగ్నేయప్రాంతంలోనూ, నవాహో మొదలైన కొన్ని జాతుల ప్రజలలోనూ ఈ ఆదిమకళారీతికి చెందిన రమ్యరచనలు కొన్ని కనిపించాయి.

primitives, Italian : ఇటలీయ ఆదిమలు.

ఇటలీదేశంలో 13వ, 14వ శతాబ్దాలలో జిగురురంగులతో చిత్రరచనను సాగించిన చిత్రకారులకు, ఒకప్పుడు వ్యాప్తిలో ఉండి, నేడు పాతపడిపోయిన ఒక సామాన్య నామ విశేషం. పునరుజ్జీవన యుగపు కళాకారుల కన్నా, వారు భిన్నులని తెలపటమే ఈపదపు వాడుకలోని ముఖ్యోద్దేశం. బైజాంటియిన్ కళనుంచి ఈ ఆదిములు విడిపడి, కొత్త మార్గాలను తొక్కి, పునరుజ్జీవన యుగానికి వైతాళికులుగా వ్యవహరించారు వీరిలో పేరెన్నికగన్నవారు : సిమాబో [1240-1301], ఫ్లారెన్స్ వాసి అయిన జియోట్టో [1267 - 1337], సీనా నగరవాసులైన డూచ్చియో లారెంజెట్టి సోదరులు(చూ *Sienese school*). ఈ జిగురురంగులవాడకం లోనూ సాంకేతికప్రక్రియలోనూ మేలిమార్పులు వచ్చి, దాన్ని తగినఅదుపుతో, విభావనాశీలపు మాధ్యమంగా ఉపయోగించటానికి సౌకర్యం ఏర్పడ్డ కాలంలో దాన్ని ఉపయోగించిన చిత్రకారులను-పాన్‌లో ఉచ్చెల్లో [ర. 1396-1475], పియెర్రో డెల్లా ఫ్రాన్సెస్కా [ర 1420-1492], సాంద్రో బొట్టిసెల్లి [ర. 1445-1518] వంటి వారినికూడా ఆదిములుగానే, విక్టోరియాయుగపు కళాకారులు భావించారు.







ఆదిమ కళ :- దానికి ప్రముఖ లక్ష్యంగా పేర్కొదగిన ఈ చిత్రణ-'సింహ విశ్రాంతి'(C. 1907) అనబడేదానిని రచించినవాడు హెన్రీ రూసో శాటికపై జరిపిన తైల చిత్రణ ఇది. (అన్నింటి పైనదిది) క్రింద ఎడమవైపున నున్నది దారు నిర్మితమగు ఒక ఉపముఖం. ఆఫ్రికాలోని ఇతు-బా ప్రాంతాన దొరికినదిది క్రింద కుడివైపున ఉన్నది, పికాసో శాటికపై తైలముతో 1907న రచించిన 'అవిగ్నాన అందకత్తె' అనే చిత్రములోని ఒక భాగం, ఈ రచనలో పికాసోపై ఆఫ్రికన్ కళారీతి నెరపిన ప్రభావము కననగును.

primrose yellow : వసంత పీతం.

క్రోమ్ పసిమికి, పారిశ్రామిక రంగంలో వాడుకలో ఉండే పర్యాయనామం; కాని ఈ పదం అప్రామాణికం.

principle : మూలసూత్రం; సూత్రం.

principle of rebus : చిత్రపదప్రహేళిక.

కొన్ని చిత్రాలను రచించి వాటి పేరుల ఆద్యక్షరాల సంయోగంచే కొత్త పదాన్ని సాధించటం.

print : అచ్చు; ముద్రాంకం

ఒకేఒక ఫలకంనుంచో, దిమ్మెనుంచో రాతి నుంచో, జవనికనుంచో, పరిష్కరిన పత్రం నుంచోలేదా ఫిలింనెగెటివ్‌నుంచో, కాగితాలమీద తీసిన పలు ముద్రణలలో ప్రతిదానికీ ఈ పదం వర్తిస్తుంది. లలితకళా రంగానికి సంబంధించినంతవరకు, ముద్రాంకాలను మౌలికాంకములను రూపొందించే వివిధ ప్రక్రియలు 'గ్రాఫిక కళలు' అని వ్యవహృతాలు దాని నుంచి తీసే వేర్వేరు ముద్రాంకాలను 'రుజువులు' అంటున్నారు.

printing ink : అచ్చుసిరా.

అచ్చుపనిలో వాడే సిరాలలో దేనికైనా ఈ పదం వర్తిస్తుంది శోషణ ధర్మంగల ఒక తైలవాహకంలో తిరుగుడు మర (*Roller mill*) సాయంతో, వర్ణద్రవ్యాన్ని వికేషపణం చేయటంవల్ల అచ్చుసిరాలను తయారుచేస్తారు. అందువల్ల ఇవి, వ్రాతసిరాలను, ఆలేఖ్య సిరాలను పోలి ఉండక, కళాకారులు వాడే రంగులనే పోలి ఉంటాయి. ఏ ప్రక్రియకు చెందిన ముద్రణను సాగించవలసి ఉన్నదో ఆ ప్రక్రియకు అనుగుణంగా ఈసిరాలోని పదార్థాలు మార్పు పొందుతాయి. శిలాలేఖన ప్రక్రియలోనూ, రిలీఫ్ ముద్రాక్షర ప్రక్రియలోనూ నల్లటి అచ్చుసిరాలకై దీపమసిని వర్ణద్రవ్యంగా వాడతారు ఈ రెండు ప్రక్రియలకునూ రంగుసిరాలనూ పలచని పూతగా పట్టిస్తారు. అందువల్ల పారదర్శకత వాటినుంచి పరిణమిస్తుంది. ఈ చక్కని పరిణామంకొరకై ఇందుకు తగిన వర్ణద్రవ్యాలను ఏరుకోవటంలో స్పష్టతకు, ఉజ్జ్వలతకు ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇస్తారు. ఒక్కొక్కప్పుడు అల్యూమినియమ్ హైడ్రేటువంటి వ్యాపకాన్ని కలిపి దాని పారదర్శకతను అధికం చేయటం జరుగుతుంది భారవంతములు, లేదా కాంతిభేద్యకములైన వర్ణద్రవ్యాల సిరాలు, కొన్ని నిర్దిష్ట ప్రయోజనాల కోసం. అందునా ముఖ్యంగా నస్యరంగు కాగితంపైన ముద్రణకు వాడబడుతున్నాయి. ఇక అధిలేఖన ప్రక్రియలో గుంటలు గుంటలుగా ఉన్న ఒక ఫలకంపై గుంటలలో మాత్రమే నిలిచేట్లు సిరాపూయటం జరుగుతుంది. ఆ గుంటలలోతులు వివిధ రీతులలో ఉండటంవల్ల, వివిధ ఛాయాంతరాలను సాధించటానికి వీలు పడుతుంది దీపమసికి ప్రత్యామ్నాయంగా దంతపుమసిని, లేదా ఫ్రాంకుఫర్టు నలుపును ఉపయోగించటంకూడా ఉంది సూచీ చిత్రణలో నల్లసిరాకు, కాల్చిన అంబరును కలపటం వల్ల ఆ సిరాయొక్క స్థాయిని పెంపొందించటం జరుగుతున్నది. అచ్చుసిరాను వాహ

కంగా సాధారణంగా ఒక ప్రత్యేకరీతిలో తయారుచేసిన అదిసెనూనెను. (రాతివార్నీషు అనబడేదానిని) వాడతారు

printing medium : *ముద్రక మాధ్యమం.*

printing surface *ముద్రాతలం*

prism : *పట్టకం*

prismatic colour . *పట్టకవర్ణం*

విదళనవర్ణానికి ఇంకో పేరు.

private : *అంతరంగిక.*

problem picture : *నిగూఢ చిత్రం.*

భావం అంతుపట్టని ఒక చిత్రరచన. ఏదో అలౌకికపు, అసంబద్ధపు సంఘటనలో లేదా పరిస్థితిలో చిక్కుకొన్న వ్యక్తులను రూపించటం ఇందులో కనపడుతుంది.

process oil colours; process tempera colours : *సంస్కారిత తైలవర్ణాలు, సంస్కారిత నిర్యాస (కలల) వర్ణాలు*

వ్యాపార దృష్టిలో తయారైన కౌశేయ యవనికా వర్ణాలివి సరిఅయిన ధృతిని, ఒదుగుబాటును, శోషణ వ్యవధిని పూత రంగుకు-కౌశేయ యవనికపై ఉపయోగించటానికి తగినట్టు-ఇవ్వగలిగే సాధన ద్రవ్యాలను ఆరంగులకు చేర్చిన విషయం స్పష్టం చేసే ఉద్దేశంతోనే 'సంస్కారిత' అనే పదం ఉపయుక్తమయింది ఈ రంగులకు వాహకాలను గురించి తెలియరావటంలేదు. అందులో కొన్ని వర్ణాలను మాత్రం కళాకారుల చిరస్థాయి వర్ణాలపేరులే వాడుతున్నారు కౌశేయ లేఖకులే విస్తారంగా ఈ రంగలను వాడుతున్నారు ఒక ముద్రాంకకుల తయారీదారులు - తమ పని కలకాలం నిలిచిఉండాలని ఆశించినప్పుడు - ప్రామాణికమైన కళాకారుల రంగులను వాడుతున్నారు ఇవీ సంస్కారిత వర్ణాలలేనే స్వచ్ఛమైన పారదర్శక ప్రాతిపదికతో కలపటానికి వీలయ్యేవే.

product : *ఉత్పన్నం; ఉత్పత్తి.*

production art : *ఉత్పాదన కళ*

profile (1) : *పార్శ్వభంగిమ*

ఒక విధపు బాహ్యరేఖారీతి ఒకపక్కనుంచి చూసినప్పుడు కనపడే ముఖాకృతియొక్క పరిధిరేఖ (చూ : *profile perdu, silhouette*).

profile (2) : *కుమ్మరిరేకు*

మార్దవ సామగ్రి తయారీలో ఉపయోగించే ఒక పరికరం. కుమ్మరిసారెపై తిరిగే మృత్తికా పిండంనుంచి కావలసిన రూపాన్ని సాధించటానికి ఇదిసాయపడుతుంది. ఇది ఒక రేకుపలక దీని పనివాటపు అంచు. వ్యవస్థ రూపొందించే వస్తువుయొక్క బాహ్యపరిధిరీతిలో ఉంటుంది.

profilm : చూ *Film-stencil method*

profil perdu : *పరాఙ్ముఖ భంగిమ.*

ఇదీ ఒక విధమైన పార్శ్వభంగిమే అయితే ఇందు చూడవలసిన వ్యక్తిని ఆ

పక్కన ఉండి చూడక, కొంతవరకు వెనుక నుండి చూడటం జరుగుతుంది. ఇట్లా దాదాపుగా వెనకనుంచి చూడటంవల్ల చెంపకు, దవడకు సంబంధించిన పరిధిరేఖను రూపొందించే అవకాశం ఉంది. ఇటువంటి భంగిమను అనుభావనావాదులు ఎక్కువగా వినియోగించారు. పురోభాగం కనపడకుండా వుండేట్లు తిరిగి వుండే వస్తువును చూసే దృష్టికి ఈ పదం వాడుతున్నారు


porphyry . సితారుణ శిల

progressive proofs, successive proofs : అంచె రుజువులు, వరస రుజువులు

ఒక వర్ణ ముద్రాంకనాన్ని తయారుచేసేటప్పుడు, వివిధ ఘట్టాలలో తీసే రుజువుల కూటం దీన్ని తన కృషియొక్క సంలేఖనంగా వుండటానికి కళాకారుడు సంకలితం చేసి వుంచుకొంటాడు; లేదా తన కళాకుశలతను ప్రదర్శించుకొనే సామగ్రిగా వుంచుకొంటాడు. ఇందులో అంచెరుజువులలో, ఒక్కొక్క రంగును ముద్రించేటప్పుడు అప్పటి అంచెవరకు తయారైన ముద్రాంకనములు చేరివుంటాయి వరస రుజువులలో, ఆయారంగులలో ప్రతిఒకదానికి చెందిన ముద్రాంకనములు మాత్రమే వుంటాయి

projection : ప్రక్షేపణం

యాంత్రిక ఆలేఖనంలో వాడుకలో ఉన్న ఒక నిర్మాణరీతి, రేఖేతరము (అంటే తిరోహిత బిందువులు లేనటువంటిది) అయిన దృష్టి ప్రక్రమగతి విధానం అయినా రేఖాగత దృష్టి ప్రక్రమ గతినైనా, ప్రక్షేపణములను -ద్విరాయతన మయ్యేదానిలో- మూడాయతనాలను స్ఫురింపజేయటానికే వాడబడుతున్నవి. చిత్రంలో ఆభాసరీతిలో వస్తువు ఉనికిని సూచించటమే రేఖాగత దృష్టి ప్రక్రమ గతిలో ముఖ్యోద్దేశం; కాని ప్రక్షేపణ విధానాలలో-అందునా ముఖ్యంగా యాంత్రిక ఆలేఖనాలలో-ఆభాసరీతిలో గాకుండా, ఒకనిర్దిష్టతర రీతిలో ఆయతనాలను గురించీ, జ్యామితీయ సమాచారం గురించీ తెలియజేయడం జరుగుతుంది. ఇటువంటి ఫలితాన్ని సాధించటానికై, ఒక వస్తువుయొక్క ప్రక్షేపణను రూపించటంలో, వస్తురూపంలో భ్రంశత కొంత కలగవచ్చు ఇటువంటి ప్రక్షేపణములలో ముఖ్యంగా పేర్కొనదగినవి రెండు : 1. అక్షమాత్రికం 2 తిర్యగ్గతికం ఇందులో



ప్రక్షేపణ పైనున్నవి ఎడమనుండి కుడివైపునకు, అక్షమాత్రికా ప్రక్షేపణములు ఏకమాత్రికా, ద్విమాత్రికా, త్రిమాత్రికా. దిగువవి తిర్యగ్గతిక ప్రక్షేపణాలు. ఎడమనున్నది గురుతిర్యగ్గతిక, కుడిది సంక్షిప్త తిర్యగ్గతిక

మొదటిదానిలో ఏకమాత్రికా ప్రక్షేపణ, ద్విమాత్రికా ప్రక్షేపణ, త్రిమాత్రికా ప్రక్షేపణ అనేవి అక్షమాత్రికములుగ పరిగణితములు ఒక వస్తువు యొక్క ఉనికిని నిర్దేశించటానికి ఆవశ్యకమైన మూడు అక్షాలలో ఒకదానితో ఇంకొకటి

అమరిఉండే కోణాల విభేదాలవల్లనే-అంటే ముఖ్యంగా తదనుగుణరీతిలో సాగే క్షయవృద్ధి పరిమాణాన్ని అనుసరించియే-పై మూడురకాల ప్రక్షేపణలు, అక్షమాత్రికంలో ఏర్పడ్డాయి. ఇక తిర్యగ్గతిక ప్రక్షేపణలో, వస్తువుయొక్క రెండు లక్షాలు, పటతలానికి సమానాంతర రీతిలో ఉన్నప్పుడు కనపడేట్లు ఆ వస్తువు రూపితమవుతుంది ఉదాహరణకు ఈ ప్రక్షేపణల్ల ఒక ఘనాన్ని (అంటే పొడుగు, వెడల్పు, ఎత్తు సమానంగా ఉన్న వస్తువును) రూపించటం తీసుకొందాం ఈ రీతిలో అందులో ముఖాన్ని ఉన్నదాన్ని ఉన్నట్లు, అంటే నాలుగు సమకోణా [90 డిగ్రీ] లతో అమరినట్లు, చూపించే వీలుంది. అయితే మూడో అక్షం-గీసే కోణదిశపైనా తదనుగుణమైన క్షయవృద్ధి పరిమాణంపైనా ఆధారపడి-ఆ ప్రక్షేపణ సాధారణ గురుతిర్యగ్గతిక ప్రక్షేపణా లేదా సంక్షిప్తతిర్యగ్గతిక ప్రక్షేపణా అనేది నిశ్చిత మవుతుంది.

proletcult : *శ్రామిక సంస్కృతి.*

రష్యాదేశంలో 1906లో సంస్థాపితమై, శ్రామిక సంస్కృతి వ్యవస్థ అనే అర్థమిచ్చే పేరుతో వ్యవహృతమైన సంస్థ [ఆ పేరుకు ప్రోలెట్‌కల్ట్ అనేది సంక్షిప్త రూపం] 1917లో రష్యాలో విప్లవ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరవాత మాత్రమే అది ప్రాముఖ్యం పొందింది. పారిశ్రామిక కృషితో కలిసిమెలిసి పనిచేస్తూ పరిశ్రమకూ కళకూ మధ్య ఏకతను పెంపొందించే తలంపుతో శ్రామిక ప్రజకు సముచితమైన కళను, సంస్కృతిని పెంపొందించటం ఆ సంస్థ యొక్క ధ్యేయం కమ్యూనిస్ట్ పార్టీతో గాని ప్రభుత్వంతోగాని ముడివడిన ఒక భాగంగా ఉండకుండా స్వయంవ్యక్తిత్వంతో ఆ సంస్థ పెంపొందాలని దాని నాయకులు విశ్వసించారు 1922లో రష్యాదేశంలో నూత్న ఆర్థిక విధానాన్ని, లెనిన్ ప్రవేశపెట్టిన ఫలితంగా, అంతవరకు కళలను పోషించటం, తన బాధ్యత మాత్రమే అని విశ్వసించిన ప్రభుత్వం ఆ బాధ్యతను వదులుకొన్నది. అంతవరకు ఆదేశంలో కళారంగంలో మార్గదర్శులుగా వ్యవహరించిన నిర్మాణకళావాదులూ పారమ్యవాదులూ, ఈ శ్రామిక సంస్కృతి [ప్రోలెట్ కల్ట్]లో చేరి, ఆ సంస్థ ఇచ్చే ఆర్థిక సహాయంతో తమ మనుగడ సాగించారు అట్లా చేరటానికి ఇష్టపడనివాళ్ళు దేశం వదలి, పారిస్ మ్యూనిచ్, లేదా బెర్లిన్ నగరాలకు వెళ్ళి తలదాచుకొన్నారు. ఈ శ్రామిక సంస్కృతిని అనుసరించిన కళాకారులు - కళాకార ఇంజనీర్లుగా తయారైనారు 1932లో మళ్ళీ కమ్యూనిస్ట్ పార్టీ, సోవియెట్ కళపై పర్యవేక్షణాధికారం వహించింది

proof : *రుజువు, మచ్చుప్రతి; చిత్తుప్రతి, రుజువప్రతి.*

గ్రాఫిక కళలలో తీయబడిన ప్రతి ముద్రాంకనానికికూడా వర్తించేపదం అయితే వ్యాపారరీతిలో ముద్రణాలయాలు నిర్వహించేవారు తమ ముద్రణ ప్రక్రియలో ఒక నిర్ణీత ఘట్టంలో అచ్చు ప్రతి నిర్దుష్టంగా

ఏ స్తుందో రాదో అని పరిశీలించటానికి తీసే మచ్చు ప్రతి ఆ ప్రతి సరిగా లేకపోతే అందులకుగాను తగిన సవరణలను ముద్రణ ఫలకంలో చేయటం అందువల్ల వీలవుతుంది. గ్రాఫిక ప్రక్రియలలోకూడా ఇటువంటి మచ్చు రుజువులను తీస్తారు అందువల్ల ఆ రుజువులకు ఆధారమైన ముద్రాతలాన్ని చక్కగా శోధించి, తగిన సవరణలను చేయవచ్చు. ఫలకాన్ని సంపూర్తిగా తయారుచేయని స్థితిలోనైనా లేదా దానికి సిరా పట్టించే రీతిని కట్టుదిట్టం చేయక పూర్వమే అయినా, తీయబడు మచ్చుప్రతకే పరిస్థితి (*State*) లేదా ఘట్టము (*Stage*) అనే పేర్లున్నాయి [అంచెరుజువులు, వరస రుజువులు అనే పేరుతో వ్యవహరించబడుతూ తీయబడే రంగుముద్రాంకనముల రుజువులు-ఒక విధంగా చూసినపుడు-అక్కడక్కడ ఒక్కొక్క పరిస్థితిలో తీసిన నలుపు-తెలుపు రుజువుల పంక్తి అనే చెప్పవచ్చు] రేఖాశిల్పంలో, తుది పరిస్థితిలో తీసిన రుజువుపై కళాకారుడి సంతకం, శిల్పపు పేరు, ప్రచురణకర్తయొక్క సంకేతం మొదలైనవి ఉండవు కాబట్టి దాన్ని అలిఖితపు రుజువు (*Unlettered proof or a proof before letter*) అంటారు. దానికి పైవాటిని చేర్చినపుడు దాన్ని లిఖితపు రుజువు (*lettered proof, or proof after letter*) అంటారు ఈ విధంగా తన సంతకాన్ని, శిల్పపు పేరు ఫలకంలో చేర్చిన తరవాత, కళాకారుడు సరిఅయిన రుజువులను తీయటం ప్రారంభిస్తాడు అట్లా తీసే రుజువులలో ప్రతిదానికీ దిగువ ఎడమ మూల కడఅంచున ఒక భిన్నం కళాకారుడు వేస్తాడు ఈ భిన్నంలో లవము, తీయబడిన రుజువుయొక్క వరస సంఖ్యను తెలియజేస్తుంది. హారం, ఆముద్రణలో తీసే రుజువుల మొత్తపు సంఖ్యను తెలియజేస్తుంది. ఇందువల్ల 25 మొత్తపు రుజువులు తీసినపుడు ముద్రణలో మూడోరుజువు 3/25 అనే భిన్నమును దిగువ మూలన కలిగి ఉంటుంది ఈ విధంగా రుజువులకు సంఖ్యాక్రమం ఏర్పడడం అనేది ఆధునిక కాలంలో మాత్రమే వాడుకలోకి వచ్చింది దీనికొక కారణం ఉంది సూచీ చిత్రణలోగాని, సూచీ ప్రక్రియలోగాని వాడబడే రాగిఫలకం క్రమేణా శైథిల్యం చెందుతుంది కాబట్టి దానిపై మొదట తీసిన రుజువులు, తరవాత తీసిన వాటికన్నా ఎక్కువ మెరుగ్గా ఉంటాయి అందువల్ల తక్కువ లవసంఖ్య కలిగిఉన్న భిన్నాంకం ఉండే రుజువు, ఎక్కువ లవసంఖ్య కలిగిన భిన్నాంకమున్న రుజువుకన్నా నాణ్యతలో మిన్న అని స్పష్టమవుతుంది. అందువల్లనే సూచీ చిత్రణలోగాని, సూచీప్రక్రియలోగాని ఒక ఫలకంనుంచి తీసే రుజువుల సంఖ్య నియమితమై ఉంటుంది తక్కిన విధాల ముద్రాంకన ప్రక్రియలలో తీసే రుజువుల సంఖ్య ఒక సహేతుక ప్రమాణంలో ఉన్నంత వరకు, రుజువుల నాణ్యతలో హెచ్చుతగ్గులు అంతగా కనపడవు

proof after letter, proof before letter : (చూ proof)

proportion . తాలమానం, నిష్పత్తి.

ఒక రచనా సంవిధానంలో, వివిధాంగాలు పరస్పరంగాను, ఒక్కొక్క మొత్తపు రచన

తోను కలిగిఉండే గణితశాస్త్రీయ సంబంధం. (చూ॥ *Asymmetry, Dynamic symmetry*) గణితశాస్త్రీయంగా, జ్యామితీయంగా మానవశరీరపు వివిధావయవాల మధ్యవున్న సంబంధాలనూ ఆ ఒక్కొక్క అవయవం లేదా శరీరభాగం మొత్తపు శరీరంతో కలిగి ఉండే అనుపాతాన్ని ఈ పదం, ముఖ్యంగా తెలియజేస్తుంది. తలయొక్క నిడివిపొడవును కొలబద్దగా తీసుకొంటే మానవశరీరపు పొడవు ఆకొలబద్దతో 7 లేదా 7 1/2 కొలతలు ఉంటుంది చేతులను బారచాచినప్పుడు ఆ బార ఆ వ్యక్తియొక్క ఎత్తుకు దాదాపుగా సమానంగా ఉంటుంది ఒక మానవ శరీరపు ఆదర్శచిత్రాన్ని గీయటానికి సాధారణంగా తయారుచేసే సూత్రలేఖనంలో శరీరాన్ని సరిసంఖ్యగాఉండే భాగాలుగా విభజించటం పరిపాటి (ఉదాహరణకు అటువంటిది 8 తలనిడువుల పొడుగు ఉండేట్లు చేయటం) ఇటువంటి తాలమానాలలో, ప్రాచీన గ్రీకుల కాలంనుంచికూడా ప్రసిద్ధి చెందినది రమ్యతా నిష్పత్తి (*Golden mean*) అనేది ఇది పాశ్చాత్య ప్రపంచంలో ఎక్కువగా ఆదరణ పొందింది శరీరపు నిండు కొలతను తీసుకొని దాన్ని సగం మళ్ళీ అందులో సగం ఈ రీతిగా చిన్నచిన్న భాగాలు చేస్తూపోగా, అందులో ఒక్కొక్క కొలత ఒక్కొక్క శరీరభాగపు కొలతకు సరిపోతుందనటం దీని ముఖ్య ప్రాతిపదిక

మానవ శరీరాంగాలు, ఏఏ నిష్పత్తిని అనుసరించి పరస్పరం కుదురుకొన్నాయి? వి ఏ తీరున కుదురుకొన్నప్పుడు రమ్యత సిద్ధిస్తుంది అనే ఈ ప్రశ్నల విషయమై చర్చ కళేతిహాసంలో ప్రతి యుగంలోను సాగుతూనే ఉన్నది. దీన్ని గురించి మొట్టమొదటి గ్రంథాన్ని ఆర్కిటెక్చురా (వాస్తుశిల్పం) అనేపేరుతో లాటిన్ భాషలో విట్రూవియస్ [క్రీ.పూ 1 వ శతాబ్ది] అనే అతడు రచించాడు తర్వాత పునరుజ్జీవన యుగంలోనూ ఈ విషయమై అనుశీలన జరిగింది ఆ అనుశీలనను సాగించిన వారిలో ప్రముఖులు లియోనార్డో డా వించి [1452-1519], ఆల్బ్రెక్ట్ డ్యూరర్ [1471-1528].

propensity : ప్రవణత.

proportional calipers : నైష్పత్తిక మాపకము.

శిల్పులు, కొలతలను తీసుకోవటానికి వాడే ఒక విధమైన పనిముట్టు ఇది సంపంశ మాపకం కన్నా చాలా పెద్దది దీనికి రెండు వైపులా పట్టకారులు-అందొక వైపు పెద్ద పట్టుకారు, రెండవవైపు చిన్నపట్టుకారు-అమరి ఉంటాయి. ఈ రెంటిమధ్య ఒక మర బిగింపు ఉండి, దాన్ని ఒక క్రమంగా ముందుకు తీసుకుపోయే ఏర్పాటు ఉంటుంది అందువల్ల పెద్ద పట్టుకారు కోరలతో పట్టుకొగలిగే దూరానికి అనుగుణ నిష్పత్తిలో చిన్న పట్టుకారుద్వారా ఒక రేఖను ఏర్పరిచే వీలుంది. ఈ విధంగానే చిన్న దూరానికి, అనుగుణమైన పెద్ద దూరాన్ని కూడా రూపొందించవచ్చు. అందువల్ల ఒక రచనను పెద్దది చేయటానికి, లేదా చిన్నది చేయటానికి తగిన నిష్పత్తిలో కొలతలను ఈ పరికరంవల్ల పొందవచ్చు.

protective coating : పరిరక్షక ప్రలేపం.

protogeometric period : ఆదిమ జ్యామితీయ యుగం; పురాజ్యామితీయ యుగం.

హెల్లెనీయ కళలో తొలికాలపు యుగం (క్రీ పూ 1100-900). ఈ యుగంలో కళాభావన, కులాల సామగ్రిపై (కుండలు మొదలైన మృణ్మయసామగ్రిపై) జరిగే అలంకరణను ఆశ్రయించింది ఆ సామగ్రిపై జ్యామితీయ రేఖాచిత్రాలు ఆకాలంలో అలంకరణార్థమై రచింపబడేవి ఆ హెల్లెనీయ కళలో, ఈ యుగం తరవాత వచ్చింది జ్యామితీయ యుగం.

proto-porcelain : తొలి పింగాణి.

పింగాణి ప్రక్రియ చక్కటి పరిపుష్టతను ఆర్జించని కాలంలో చీనా దేశంలో తయారైన తక్కువరకపు పింగాణి

prototype : మూల రచన.

మొట్టమొదటి పరిపుష్ట రచనకు కళా రంగంలో వాడే నామం దీన్ని అనుకరించి గాని, లేదా దీనినుంచి ముద్రణాదులవల్లగాని సాధించే రూపాలకంటె ఇది వేరైనది ఒక మూలరూపంనుంచి ఏ విధంగానైనా తయారు చేసిన నకలును, లేదా ప్రతిరూపాన్ని ప్రతిరచన (*Ectype*) అని వ్యవహరిస్తారు

protractor : కోణమాపకం

Prussian blue . ప్రష్యన్ నీలిమ.

ఒక విధమైన ముదురు నీలపు వర్ణద్రవ్యం. దీని రాసాయనిక నామం ఫెర్రిక్ ఫెర్రో సయనైడ్ ఇది ముదురు నీలపు రంగుగా ఉన్నా దీనిలో ఆకుపసిమివాక, మెరమెరలాడే గట్టి ఛాయ నలుపుకూడా కనపడతాయి ఛపీపటిమ (*Tinting strength*) లో దీనికి సాటి వచ్చే వర్ణాలు చాలా కొద్దిగా మాత్రమే ఉన్నాయి 1704లో దీన్ని కనుక్కొన్నారు. చారిత్రక రీతిలో, మొట్టమొదటగా రూపొందించిన సంయోజిత వర్ణ ద్రవ్యమిదే అని నిశ్చితంగా చెప్పవచ్చు ఒక కాకతాళీయ సంఘటనవల్ల, దీనిని డీస్ బార్ అనే రంగుపని వాడు కనుక్కొన్నాడు (అతడు బెర్లిన్ నగరవాసి) ఎరుపురంగులో తనకు కావలసిన ఒక ఛాయను రూపొందించటానికి అతనికొక ద్రవ్యం కావలసిఉండగా, పొరపాటున వేరొక ద్రవ్యాన్ని అతడందులో కలిపాడు. తత్ఫలితంగా ఈ కొత్త వర్ణద్రవ్యం రూపొందింది (దాదాపుగా ఇటువంటి కాకతాళీయ సంఘటనలవల్లనే తరవాత కాలంతో అతి సాగరిక నీలిమను, తాలోసియానిన్ నీలిను కనుక్కోవడం జరిగింది) తాను తన అదృష్టవశాన కనుక్కొన్న ఈ పద్ధతిని, ఇతరులకు ఎవ్వరికీ తెలియనివ్వక డీస్ బార్ 1724 వరకు ఉంచి, తన లాభానికి మాత్రమే వాడుకొంటూ వచ్చాడు కాని 1720లో ఇంగ్లాండులో జాన్ వుడ్వర్డ్ అనే వ్యక్తి ఈ రంగు యొక్క నిర్మాణ రహస్యం ప్రచురించాడు. 1770 నుంచి కళాకారుల వర్ణంగా ఇది వాడుకలోకి వచ్చింది అప్పటినుంచి 165

సంవత్సరాలు కళారంగంలో ఇది రాణించ గలిగింది ఈ రంగు ఎంతగా శోభావంత మైనా తైలవర్ణంగాగాని, నీటివర్ణంగాగాని దీన్ని ఉపయోగించటంలో కొన్నిచోట్ల కొన్ని వైపరీత్యాలు సంభవించాయి అందువల్ల 1936 మొదలుగా దీనికి బదులుగా చిరస్థాయి చిత్రాల కోసం తాలోసియానైన్ నీలిమను వాడటం ఎక్కువైంది

ప్రష్యన్ నీలిమకు ఎన్నో పర్యాయ నామాలు వాడుకలో ఉన్నాయి ఉత్తమ స్థాయికిచెందిన ప్రష్యన్ నీలిమకు చీనీయనీలిమ, మిలోరి నీలిమ, స్టీల్ నీలిమ - అనే పేర్లు వ్యాప్తిలో ఉన్నాయి

Prussian brown : ప్రషియన్ కపిశం.

అవక్షిప్తమైన ఇనుప భస్మం, తైలవార్నిషల తయారీలో శోషకంగా వాడుకలో ఉన్నది.

Prussian green . ప్రష్యన్ హరితం.

psychedelic art . మనోదర్శిత కళ; భ్రాంతకళ

వర్ణ రూపాలచేతను వర్ణాల చేతను ఉత్తేజితమైన, మనస్సువల్ల స్ఫూర్తిని గ్రహించి రూపొందే ఆలంకారిక వివిక్త కళ యల్ యస్ డి వంటి చిత్తవిభ్రామకమైన మాదక ద్రవ్యాలను పుచ్చుకొన్న వాళ్ళు ఈ దృశ్యాలను దర్శించగలుగుతారని అంటారు 1966 లో ఈ నూత్న కళాశైలి యు స్టేట్స్ లో రూపొందించబడింది నృత్యకళాశైలిలో కనపడే వాటిని దాదాపుగా పోలిఉండి, సుడులు తిరుగుతూ, అక్కడక్కడ పైకి ఉబుకుతూ కరుకుటంచులతో తీరిఉండే వక్రరేఖల్లోమంద్ర వర్ణంలో రూపితములయ్యే ప్రదేశాలు, నీటిపై తైలపటలంలో కనపడే శబలతను స్మృతికి తెచ్చే రేఖాకృతులు, దీర్ఘచతురస్రములు శాఖాగ్రములు అయిన వివిధ రూపాలు కలగలుపుగా చేరిన రీతులు, కొన్ని సందర్భాలలో వర్ణాడంబరతను వెల్లిగక్కు ముద్దపూతలూ - ఈ మనోదర్శిత కళానమూనాలయిన చిత్రంలో కనపడతాయి ఇందులోని వర్ణాలు స్పష్టమైన మృదుతను కలిగి స్థాయీగుణంగా ఉచ్చతను ప్రదర్శిస్తూ, ఆకుపసిమి, నీలశోణాలను, తెలుపువాక ఆకుపసిమి రంగులనూ ఎక్కువగా కలిగి ఉంటాయి అయినా ఒక్కొక్కప్పుడు అత్యుజ్జ్వలములైన రంగులను సాంద్ర రీతిలో ఇందులో వాడటమూ జరుగుతుంటుంది.

psychiatric art : మనోవిక్షేప కళ

ఉన్మత్తతతో బాధపడుతూ, ఉన్మాదవైద్యశాలలో చేర్చవలసినవాళ్ళేగాక తక్కిన విధమైన మానసిక బలహీనులుకూడా మనోవిక్షేపానికి లోనైన వాళ్ళుగా పరిగణనీయులే. ఈ రెండు విధాల వారిలోనూ కొందరిలో అక్కడక్కడ కళాప్రతిభ ప్రకటితం కావటం అనుభవ వేద్యం అయితే ఇటువంటి వాళ్ళ రచనలు, సాధారణ కళాకారుల రచనలకన్నా ఒక విధమైన విలక్షణత కలిగి ఉంటాయని తగిన ప్రయోగాలవల్ల విస్పష్టమైంది. అంతేగాదు, కొన్నిచోట్ల ఇటువంటి రచనలు ఆయా రచయితల రోగనిదానానికికూడా సాయపడుతున్నాయి

psykter : *శీశీరకం.*

ప్రాచీన గ్రీకులలో వాడుకలో ఉన్న ఒక విధమైన కూజా. దీనిలో దిగువ భాగమూ పైభాగమూ సన్నగా ఉండి, పొట్ట మాత్రం చాలా లావుగా ఉంటుంది. లోనున్న ద్రవాలను చల్లగా ఉంచటానికి, ఇటువంటి ఆకృతి అభిలషితం. (చూ: *Vase shapes*

puddle : *లోహనళని.*

అనుసంధాన ప్రక్రియలో వాడుకలోఉన్న ఒక పారిభాషిక పదం నుసంధానపు దండ దీపికను ఉపయోగించినప్పుడు లోహం కరిగి, ఏర్పడే చిన్న మడుగుకు ఈ పదాన్ని వాడతారు

pulling *లాగివేత.*

అచ్చుపని వృత్తిలోను, గ్రాఫికకళలోను, ముద్రాంకనములను తీయడంలో వాడే ఒక పదం ఒక రుజువును అచ్చువేశారు లేదా తయారుచేశారు అనటం కన్నా, ఒక రుజువును లాగేశారు అనే సాధారణంగా అంటారు

pulling pliers : *లాగుడు గ్రావణం.*

Streching pliers అనే పదానికే ఆంగ్ల దేశంలో వాడుకలో ఉన్న రూపం.

pumice or pumice stone *లావా స్పాంజి*

ఒక తేలికపాటి లేత ధూసర పదార్థం. ఇది అగ్నిపర్వతంనుండి ఉత్పత్తి అవుతుంది. చిత్రలేఖనంలో భూమికను కొంత గరుకుగా చేయటానికి దీని పొడిని వాడతారు.

pumping : చూ : wipin .

punch : *చిత్రకరి; ఛిద్రకం.*

స్వర్ణరంజితమలైన లప్పవు ఫలకాలపైగాని. తోలు వస్తువులపైగాని ఏవో ఆకృతులను, లేదా ఆకృతి భాగాలను ముద్రించటానికి అలంకరణ ప్రక్రియలో వాడే పరికరం. సాధారణపు చిత్రకరి దాదాపు 3 అంగుళాల పొడవుగల ఇత్తడి లేదా ఉక్కుదండం, ఇది మూలంలో లావుగా ఉండి, క్రమంగా చివరకు కొంత లావు తగ్గుతుంది లావు తగ్గుగా ఉన్నవైపున ఉపరితలంలో ఒక రేఖాకృతి అమర్చి వుంటుంది. అలంకరించవలసిన ఉపరితలంపై గట్టిగా ఆకృతి అంటి వుండేట్లు చిత్రకరిని నిలిపివుంచి పైన చిన్న సుత్తెతో తట్టినప్పుడు ఆకృతి ముద్రితమవుతుంది.

punch'ong . *పున్ చోంగ్.*

మార్తవములను అలంకరించటంలో కొరియాదేశపు కళాకారులు అవలంభించే ఒక విధమైన ప్రక్రియ ఈ ప్రక్రియలో మొదట మార్తవసామగ్రిపై 'యెంగోబి' అనే ఒక విధమైన బంకనీటిని బాగా పట్టిస్తారు ఈ బంకనీటి రంగు మార్తవపు రంగుకు విలక్షణవర్ణం కలిగి వుంటుంది ఇటువంటి యెంగోబీ పూతపై ఛిద్రణ ప్రక్రియ (*sgraffito*) వల్లగాని, లేదా ఇంపఘస్మాన్నో, రాగిఛస్మాన్నో గాని పైపైన పట్టించడంవల్లగాని అలంకరణ సాగిస్తారు.

punic wax : పూనిక మైనం.

ప్రాచీనకాలపు దాహచిత్రణలో వాడబడిన, సుసంస్కారితమైన ఒక విధపు తేనెమైనానికి, ప్లినీ అనే ప్రాచీన రోమన్ రచయితా, తదితర రచయితలూ వాడినపేరు గ్రీకు రచయితలు కానీ, రోమక రచయితలుకానీ ఎవరూ ఈ మైన మెటువంటిదో వివరించలేదు దీనిలో చేర్చిన పదార్థాలేవి అనే విషయంలో పండితు లలో ఏకాభిప్రాయం లేదు ఈ పూనిక మైన మనేది ఈనాటి మేలిరకపు తెల్ల తేనెమైనం తప్ప వేరేదీకాదని ఆధునికుల అభిప్రాయం.

pure clay : స్వచ్ఛ మృత్తిక.

pure colour : స్వచ్ఛ వర్ణం.

ఒక వర్ణం, లేదా ఇతరమైన ఎటువంటి ఛాయలలో మిశ్రితంకాని చాయ. కాంతిపుంజం లేదా వర్ణమాలలోని వర్ణాలే స్వచ్ఛవర్ణాలు ఇక తక్కిన ఏపూతరంగగాని వర్ణద్రవ్యపు రంగుగాని ఏదో ఒకరికపు చాయతో మిశ్రణం కాకుండా ఉండనేలేదు చిత్రణంలో స్వచ్ఛ వర్ణమని పిలిచేదానికి నాళికనుంచి నేరుగా, వేరుగా దేనితోనూ కలవకుండా, తీయబడి, పలచన చేయటానికి మాత్రం అవసరమై నప్పుడు తెలుపు కలుపుతూ, చిక్కబరచవలసి నప్పుడు ఆ నాళికలోని రంగునే మరింతగా కలుపుతూ ఉపయోగించేది అని అర్థం వర్ణ స్వచ్ఛత అనేది స్వచ్ఛవర్ణంకన్న వేరైనది. వర్ణస్వచ్ఛత అనేది స్పష్టతను తెలుపుతూ వర్ణపు తరగతినిబట్టి మారుతుంటుంది. అధ స్థాయిలో మంజిష్ఠ వర్ణపు స్వచ్ఛత, అది పల చగా ఉన్నప్పుడు మాత్రమే కనపడుతూంది ఆస్థాయిలోనే జేగురురంగు(*Indian red*)లో స్పష్టత, చిక్కగా ఉన్నప్పుడు మాత్రమే తెలియవస్తుంది వర్ణద్రవ్య స్వచ్ఛత అనేది, ఆ వర్ణద్రవ్యంలో ఎటువంటి సంకరతకూడా లేదని, మలినాలు ఏమీ లేవనీ తెలియ జేస్తుంది.

Purism . స్వచ్ఛతావాదం.

ఒక కళోద్యమం చిత్రకారుడైన అమేదీ ఓజున్‌ఫాంట్ (జ 1886) న్నూ వాస్తు విదుడు లే కోర్బుజియెర్ (గార్లెస్ ఎడ్వర్డ్, జీనిరేట్, 1888-1962) న్నూ సంయుక్తంగా రచించి ప్రచురించిన 'స్థూలతావాదం తరవాత' అని అర్థమిచ్చే వివరణ పత్రంలో ఈ వాదం వివరింపబడింది స్థూలతావాదంలో అతి మాత్రంగా ఆలంకారికతా, ఊహాసౌధకల్పనా చోటుచేసుకున్నవనీ అందువల్ల ఆ పై మెరుగు లకు స్వస్తి చెప్పి, స్థూలతావాదపు మూల భావనలలో కొన్నిటిని మాత్రం నిలిపి ఉంచు కొని, సరళతకును, అచ్చపు వ్యవహార సరళి కిని అందులో చోటు కల్పించాలని స్వచ్ఛతా వాదుల సంకల్పం తమ ఈ ఆకాంక్షలకు సంకేతంగా యంత్రాన్ని కొన్ని సందర్భా లలో వారు వాడారు. స్తబ్దజీవన విషయాలను తరచుగా రచనావస్తువులుగా వారు గ్రహిం చారు, స్వచ్ఛవర్ణాలను వాడుతూ, జ్యామి తీయంగా సరళతను ప్రాపించిన రూపరేఖ లను నిశితములుగ రచించారు. శిల్పిగా ప్రసిద్ధి చెందిన కాన్‌స్టాన్‌టిన్ బ్రాన్‌కుసి (1876-1957) కూడా ఈ స్వచ్ఛతా వాదంతో సన్నిహిత సంబంధం పెట్టు కున్నాడు.

purity of colour : *వర్ణస్వచ్ఛత.*

purity of pigment : *వర్ణద్రవ్య స్వచ్ఛత.*

purple : *ధూమ్ర; కృష్ణలోహిత.*

purple of Cassius . *కేసియస్ ధూమ్రవర్ణం.*

బంగారాన్ని, తగరపు క్లోరైడులను అవక్షిప్తం చేయడంవల్ల లభించే ఒక వర్ణద్రవ్యం ఇది చాలా మన్నిక గలది మార్దవ ప్రక్రియలలోను, అద్దానికి రంగుపూత వేయటంలోను దీన్ని వాడతారు.

purple of the ancients : *ప్రాచీన ధూమ్రం.*

తైరీయ ధూమ్రానికి పర్యాయనామం.

purpurin . *మంజిష్ఠసారం.*

మంజిష్టపు వేరున గర్భితమై ఉండే ఒక వర్ణం సంయోజిత రీతిలోకూడా 1920 ప్రాంతంలో మంజిష్ఠసార రంజకాన్ని రూపొందించారు. కాని దీనికి మన్నిక ఎక్కువ.

putto : *డింభకుడు.*

బొద్దుగా, దిగంబరంగా ఉండే పసివాడు, ఇటువంటివాడి చిత్రం 15వ శతాబ్దిలోని, పాశ్చాత్య దేశాలలో–అందునా ముఖ్యంగా ఇటలీదేశంలో–కళాకారులచే తరచు చిత్రించబడేది దేవతాగణానికి చెందిన ఇటువంటి అర్భకుడు చిత్రించబడినప్పుడు, వానిని దివ్యార్భకుడు జ్ఞాన శిశువు (*chcrub*) అని వ్యవహరిస్తారు. పాశ్చాత్య చిత్రాలలో మన్మధుని మూర్తికూడా ఇటువంటిఅర్భమూర్తియే, దివ్యార్భకమూర్తిగా కొద్దిమార్పులతో చిత్రితమై కామదేవుడు (క్యూపిడ్) అని వ్యవహృతం.

putty : *గారసున్నం.*

Puzzolan cement : *పుజ్జోలాన్ సిమెంటు.*

పోర్టులాండ్ సిమెంటుతో పుజ్జోలానాను కలపటంవల్ల ఇది రూపొందుతుంది

pyramid . *పిరమిడు; రాజసమాధి.*

ప్రాచీన ఈజిప్టు దేశంలో రాజుల, రాణుల, సర్దారుల శవాలను భద్రపరుస్తూ నిర్మించిన అత్యున్నతపు సమాధులు పిరమిడులని వ్యవహృతాలు. పృధులమైన శిలలతోగాని, లేదా ఇటుకలతోగాని ఒక చదరపు భూమిపై క్రమంగా శంక్వాకృతిలో కొనదేలేట్లు పిరమిడు నిర్మాణం జరిగేది ఈ సమాధితో కొన్ని రహస్యాలైన మార్గాలద్వారా చేరటానికి వీలైన గదికూడా ఉంటుంది ఆ గది లోనే శవపేటిక భద్రపరచి ఉంటుంది. ఈ పిరమిడుయొక్క తొలిరూపం మస్తబా(చూ). మధ్య అమెరికాలోని కొన్ని ప్రాచీనపు కట్టడాలుకూడా ఈజిప్టులోని పిరమిడులను పోలిఉన్నవి కాని అవి సమాధులుకావు. వాటి శిఖరభాగాలలో ఆలయాలు ఉండేవి.

pyrometer . *పావకమాపని.*

సాధారణపు పాదరసపు ఉష్ణమాపకపు పరిధికి మించిన ఉష్ణతలను-అంటే కొలిమి, ఆవం, బట్టీవంటి వాటిలోని ఉష్ణతలను-కొలవడానికి ఉపయోగించే ఒక పరికరం ప్రామాణికమైన పావకమాపని, ఒక ఉష్ణ యుగళంలో ఉండే విద్యున్నిరోధాన్ని కొలిచే పద్ధతిలో, పనిచేస్తుంది చాక్షుష పావకమాపని, ఇంకో రకానికి చెందింది సరిఅయిన దూరంనుంచి సరిఅయిన కోణంలో, దీన్ని వేడి తగిలిన చోట ప్రసరింపజేసినప్పుడు, నిర్గతమైన కాంతియొక్క సాంద్రతను అది కొలవగలుగుతుంది. ఇక మూడో రకానికి చెందినది వికిరణ పావకమాపని. ఇదికూడా దాదాపుగా రెండోదానిలాగానే పనిచేస్తుంది. ఇదిగాకుండా విద్యుత్‌చే పనిచేయు ఒక బట్టీకి లేదా ఆవానికి సంబంధించినంతవరకు, లోపలనే ఇమిడిఉండి ఉష్ణోగ్రతలోని మార్పులను తెలియజేసే పావకమాపనులూ ఉన్నాయి. ఇవికూడా విద్యున్నిరోధపు మార్పులద్వారానే ఉష్ణతలోని హెచ్చుతగ్గులను కొలపగలుగుతున్నవి

pyrometric cone : *పావకమాపనీ శంకువు.*

బట్టీల, లేదా కొలుములలోని అత్యుచ్చ తాపక్రమాలను కొలవటానికి తగిన పావక మాపని లభ్యం కానప్పుడు వాడే ఒక విధపు మట్టి శంకువు. ఒక్కొక్క శంకువుకు ఒక్కొక్క తీరున వరస సంఖ్య గుర్తించడం జరుగుతుండి వాటిలో ప్రతిదాని ద్రవీభవణ బిందువు అదివరకే గుర్తించబడి ఉంటుంది. ఆ



పావకమాపనీ శంకువులు ఎడమనుండి కుడికి. నిప్పు రగుల్చకముందు రీతి, ప్రమాణస్థాయి తాపక్రమాన్ని నిప్పు అందుకొన్నపుడు, ప్రమాణ స్థాయిని మించినపుడు

స్థాయిని కొలిమిలోని ఉష్ణత అందుకోగానే శంకువు మెత్తబడి వంగుతుంది. కాబట్టి అంతకంతకు పెరిగిపోయే వరసలో ద్రవీభవన బిందువులున్న శంకువులు ఎన్నో ఒకేసారి అమర్చటంవల్ల వాటిలో ఒక్కొక్కటి వంగినప్పుడల్లా ఆ స్థాయిని ఉష్ణోగ్రత అందుకొన్నదని అర్థం

Q

Quadra . *చతురస్రకం*

1. ఒక ఉల్బణ శిల్పాన్ని చుట్టిఉండేది. ఇది చతురస్రపుకీతిలో ఒక చట్టంలాగా లేదా అంచులాగా ఉంటుంది.

2. శిల్పపట్టిక.

quadrille paper : *గళ్ళకాగితం.*

చిన్న చిన్న చతురస్రాలు పక్కపక్కల అంతటా కుదురికొని ఉన్నట్లు మసకగా కనపడుతూ ఉండే కాగితం.

quadrate : వేదికా ప్రాకారం.

ప్రాకారంలోని భుజాలు ఉత్తరించుకొనే చోట పైన ఒక చతురస్రాన్ని ఆధ్యారోపించటంవల్ల ఏర్పడే రూపం

quality · నాణ్యత.

quartz : పలుగురాయి.

quarry water : శిలాజలం.

కొన్ని రకాల సుద్ద పొరాలలోను, సికతా శిలలలోను వాటిని మొదట గనినుండి తీసినప్పుడు గర్భితమై ఉండే జలవిశేషం కాల క్రమేణా చెమ్మదనం అంతరించి ఇవి గట్టి పడతాయి

quarter round . పాదవృత్తిక.

కుంభాకార వస్తువులో ఒక ఖండం. దీని పార్శ్వభంగిమ పాదవృత్తంలాగా కనపడుతుంది.

quartz inversion · స్ఫటిక విపర్యయం

మార్దవములను ఆవంలో కాల్చినప్పుడు, మార్దవపు స్ఫటికాల నిర్మాణరీలో, ఉష్ణ ప్రభావంవల్ల అక్కడక్కడ కనిపించే మార్పు దానివల్ల కాల్పును ఎంతవరకు, ఏరేటున కొనసాగించాలి, ఎప్పుడు చల్లబరచాలి అనే విషయాలు తెలుసుకొనే వీలుంది

quattro cento : పదునైదవ శతాబ్ది

15వ శతాబ్దిలోని ఇటాలియన్ కళను తెలియజేయటానికి ఈ పదాన్ని సామాన్యంగా వాడతారు.

Queen's beasts . రాజ్ఞీ మృగాలు

ఆంగ్ల ప్రభుత్వపు రాజలాంఛనంలో రాజశస్త్ర ప్రతిరూప ధారిణి అయిన ఖేటకాన్ని [డాలును] మోస్తున్నట్లు అలంకారరీతిలో రూపొందించిన పది విధాల జంతురూపాలు.

queensware : భట్టినీ సామగ్రి.

మీగడఛాయలో ఉండే మృణ్మయ సామగ్రిని మొట్టమొదట్లో 1793లో జోసయ వెడ్జ్‌వుడ్ రూపొందించి, ఆనాటి బ్రిటిష్ రాజయిన జార్జి II యొక్క భార్యయు రాణియునైన షార్లొట్టికి అంకితము చేసి, క్వీన్స్ వేర్ [భట్టినీ సామగ్రి] అని దానికి పేరిడెను ప్రస్తుతకాలంలో అన్ని విధాల మీగడఛాయ మృణ్మయ సామగ్రికి ఈ పేరే వాడుకలో వుంది.

quenching : దాహోపశమనం.

మండుతున్న ఒకలోహాన్ని ఒక ద్రవంలో- అందునా ముఖ్యంగా నీటిలో-పడవేసే ప్రక్రియ ఇది తాపన (*annealing*) ప్రక్రియలోగాని, శామన (*tempering*) ప్రక్రియలోగాని ఒక భాగం కావచ్చు.

quercitron lake : త్వాక్‌పీత రంజకం.

పాతబడిపోయి నేడు వాడుకలో లేని, ఒక పసిమి రంజక వర్ణద్రవ్యం ఒక విధమైన ఓకుచెట్టుయొక్క బెరడునుంచి దీన్ని తయారు చేసేవారు

quinarcridone red పంచామ్లారుణం; పాటలిక.

ఉజ్జ్వలమై నీలివాకగానో, గులాబీఎరుపుగానో ఉండే ఒక సంయోజిత కార్బనిక వర్ణద్రవ్యం దీనికే 'అక్రారెడ్', 'తాలోరెడ్ రోజ్' అనే వ్యాపార నామాలున్నాయి

R

R-A · *రాయల్ అకడమీషియన్.*

గ్రేట్ బ్రిటన్‌లోని రాయల్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్‌లోని సభ్యుడు. ఆ సభ్యులకు R A అనే సంకేతాక్షరాలను తమ పేరుల చివర ఉంచుకొనే అర్హత ఉంటుంది.

rack · క్రొయ్యూకుదురు

radiant energy : *వికీర్ణక శక్తి.*

radiation : *వికిరణం.*

raffia : *రఫియానార; రంగుతుంగ*

మడగాస్కర్ దీవిలో సహజరీతిలో పెరిగి 'రఫియా' అనే పేరుతో పిలుపబడే ఒకవిధమైన తాలజాతివృక్షపుఆకులనుంచితయారుచేసేనార. దీనిలో ఎక్కువ గట్టితనం ఉంటుంది దీనికి రకరకాలైన రంగులువేసి, ఆటువంటి రంగు నారలను కొద్ది ప్రమాణపు కండెలలో బజారులో విక్రయిస్తారు ఒక్కొక్క కండె ఒక పౌను బరువు వుంటుంది చాపలను, బుట్టలను, ఇతర విధాలైన కొన్ని ఆల్లిక వస్తువులను తయారు చేయటానికి దీనిని తరచుగా వాడతారు.

railway architecture : రైల్వే వాస్తుకళ.

రైలుమార్గముల ఉద్దేశానికి భంగకరమైనది గాకుండా ప్రోత్సాహజనకంగా ఉండే రీతిలో దానికి సంబంధించిన నిర్మాణాలలో ప్రకటిత మయ్యే వాస్తుకళా విశేషం. ఇది బ్రిటనులో ఆరంభమై 1840లో పరాకాష్ఠను అందు కొన్నది. ఇంజనీరింగు (వాస్తు నిర్మాణ) విద్యలో ప్రాయోగానుశీలనమును ఇది ఈ విధంగా అనుగమించింది.

raku ware : *రాకూ సామగ్రి.*

16వ శతాబిలో జాపనీయ కులాలకులు కొత్తగా రూపొందించిన ఒక విధమైన మృణ్మయ సామగ్రి. ఇది వేడిదెబ్బకు తట్టుకొని నిలువ గలుగుతుంది అయితే రంగులో, ఆకారంలో క్రమబద్ధత ఉండదు జపాను దేశంలో సంప్రదాయ సిద్ధంగా ప్రతి ఇంటా జరిగే తేనీటిపండుగ సందర్భంలో ఇటువంటి సామగ్రిని తరచుగా వాడతారు.

ramiform · *శాఖాపసరకం.*

కొమ్మనుంచి చిరుకొమ్మలు, లేదా రెమ్మలు పక్కపక్కన అమరినట్లు ఉండే రేఖాకృతి.


rapid : తీవ్ర.

rapidograph : రేపిడోగ్రాఫ్.

శైలికాలేఖిని (*stylograph*)కి, పర్యాయ పదంగా సుప్రసిద్ధతను ఆర్జించిన ఒక వ్యాపార నామం. (చూ *stylograph*)

rasp : *కంటకి.*

ఆకురాయివలె ఉండియు, దానివలె చిన్న చిన్న గరుకులనగాక, వాటిపైన కొద్దిగా యెత్తుగా ఉండే ఇనుప ముండ్లున్న ఉపరితలం కలిగిన ఒక విధమైన పనిముట్టు



కంటకులు, A. సుధాపిష్ట కంటకి, B. పర్వ సాధక కంటకి, C. విచలిని, D కాష్ఠ కంటకి E కాష్ఠ యుగళ కంటకి.

శిల్పంలోను, మార్దవంలోనూ, ముడిరూపాన్ని తయారుచేయటానికి, ఎత్తులను గోకివేయటానికి ఇది వాడబడుతున్నది అంతేగాక రాయి, సుధాపిష్టం, మట్టి అనే వాటిలో దేనిపైనైనా గీరలు గీయటానికికూడా దీనిని వుపయోగిస్తారు రెండువైపుల కంటకాలతో రకరకాల పొడవులతో, పదును భేదాలతో వుండే అనేక విధాల కంటకాలు బజారులలో లభిస్తాయి సుధాపిష్టంపైన మాత్రమే చక్కగా పనిచేసే ఒక ప్రత్యేక కంటకికూడా వుంది దీనిని గ్రేటరు (ఆఘట్టకము) అంటారు దీనికికూడా రెండువైపులా కంటకాలు వుండే ఏర్పాటు వుంటుంది. ఒకవైపుననే కంటకాలుండేది కొయ్యను మలచేపనిలో బాగా వుపకరిస్తుంది. ఒకవైపున ఎక్కువ వాడిగల కంటకాలును, ఇంకొకవైపున అంతగా వాడిలేనివి అమరిన కంటకులూ వుంటాయి

aw glaze : *ముడిమెరుగు, అనుద్యుతి.*

ప్రస్రావికద్యుతిక ద్రవ్యాలు ఎటువంటివీ చేరని ఒక విధమైన మెరుగు.

raw sienna : *ముడి* స్వీన్నం.

గోధుమవాక పసిమిరంగుగల ఒకవిధమైన మట్టిరంగు ఇనుమూ, మాంగనీజూ చేరి భూమిలో లభించే ఒక తీరు మట్టినుంచి దీనిని తయారుచేస్తారు కళాకారుల రంగులలో ప్రాతిపదిక చిత్రస్థాయులలో ఇది ఒకటి. ముడి స్వీన్నం సామికాంత్యభేద్యకమయి తెలుపుతో కలసిన ఛవులలో పసుపు గైరికంకన్నా వర్ణంలో ఎక్కువ సున్నితమైంది కావటంవల్ల శరీరచ్ఛాయలను రూపొందించటంలో ఎక్కువగా పనికి వస్తున్నది. కుంచెపనికి చక్కగా అనుకూలించే తక్కువ ధృతి ఇందులో నెలకొనటంవల్ల దీన్ని తైల

వర్ణంగా వాడేటప్పుడు ఆ వర్ణపు తయారీలో ఒక స్థిరంకారిని వాడవలసిన ఆవశ్యకత ఉండదు ముడిస్విన్నం ఇటలీదేశంలోని టస్కనీ రాష్ట్రంలో, సీనా అనేచోట మొదట్లో దొరికింది అందువల్ల దీనికి ఇటాలియన్ భాషలో 'సీనా మృత్తిక' అని అర్థమిచ్చే పేరుంది తప్త స్విన్నంనుంచి ఇది వేరైనది అని స్పష్టం చేయటానికి ముడిస్విన్నం అని ఇది వ్యవహృతం తప్త స్విన్నమూ, ముడి స్విన్నమూకూడా ఇటలీయ మృత్తిక (*Italian earth*) అనే సాధారణ నామంతోనే పూర్వకాలంలో వ్యవహారంలో ఉండేవి.

raw umber · *అమ తృణమణి;*
ముడి అంబరు.

Rayonnism . *రాయవాదం, కిరణవాదం; రశ్మివాదం.*

రషియన్ చిత్రకారుడు మైకేలో లారియనోవ్ (1881-1964) ప్రవేశపెట్టిన ఒక చిత్రణ ప్రక్రియ; తత్సంబంధమైన సిద్ధాంతం. నటేలియా గోన్చరోవా (1881-1962) అనే ఇంకో చిత్రకారుడు కూడా ఈ వాదానికి, తన చిత్రాలద్వారా బలిమి చేకూర్చాడు ఈ వాదపు మూలసూత్రాలను తెలుపుతూ లారియనోవ్ 1913లో ప్రచురించిన వివరణ పత్రంలో, వర్ణవిసరణము అనేది వస్తువునుంచి నిర్గమించే కాంతికిరణాల తీరే అవటం స్పష్టం చేయడం జరిగింది ఈ విషయాన్నే తన చిత్రాలద్వారా అతడు విశదం చేస్తూ కాంతి పుంజాలు సమానాంతర రీతిలోనో, పరస్పరం ఉత్తరించుకొనే రీతిలోనో ఉన్నట్లు నిరూపించాడు ఈ రాయవాదమే రషియాలో లట్షిజమ్ అనీ వ్యవహృతం ఈ వాదం అనుభావనావాదపు ఆశయాలపైనే ఆధారపడి, సమకాలీనములైన స్థూలతావాద, అనాగతవాదోద్యమాలవల్ల ప్రభావితమైంది 1911, 1914ల మధ్య లారియనోవున్నూ గోన్చరోవాయున్నూ ప్రామాణిక రీతిలో అవలంబించిన పెక్కు శైలులలో ఇదికూడా ఒకటి. వారి తక్కిన రచనలు విషయేతర చిత్రణకు ఆద్యలక్ష్యాలుగా భావించదగునవని కొందరి అభిప్రాయం.

reaction : *ప్రత్యాయాతం, ప్రతిచర్య*

ready-made · *సిద్ధవస్తువు.*

కళాత్మకంగా ఉండాలి అనే దృష్టితో గాకుండా, సాధారణంగా భారీయెత్తున మానవుడుచే నిర్మితమై, ప్రదర్శితమయ్యేప్పుడు మాత్రం కళాత్మకత ఒలికేట్లు రూపొందింపజేసే వస్తువు, ఇది ప్రాప్తవస్తువుల కోవకు చెందినది ఇటువంటి సిద్ధవస్తువులలో మొట్టమొదటిది పింగాణి మూత్రపాత్ర; దానిని నిర్మించినవాడు, డాడా వాదాన్ని రూపొందించిన మార్సెల్ డూచాంప్ 1917లో మూత్రపాత్ర న్యూయార్క్ నగరంలో ప్రదర్శితం.

realism *వాస్తవికతావాదం*

1. ప్రకృతిలో సహజసిద్ధంగా కనపడే తీరులో మానవ మూర్తులను, వస్తువులను, దృశ్యాలను, ఏవిధమైన రూపభ్రంశంగాని, శైలీకరణగాని లేకుండా రూపించటం అనేది ఈ వాదపు లక్ష్యం. అయితే, కొన్ని సంద

ర్భాలలో వివిక్తవాద చిత్రణ గాకుండాఉండే ప్రాతికాల్పనిక, లేదా విషయగత చిత్రణకు ఈ పదం ఉపయోగిస్తున్నారు. అయితే పైన పేర్కొన్న వాటిలో రెండవదానిని వాస్తవికతా వాదానికి చెందిందని అనటం కన్నా వాస్తవికతకు చెందింది అనటం ఎక్కువ సమంజసం విచిత్ర వాస్తవికతావాదపు నేత్ర ప్రతారణపు (*trampe L' oeil*) చిత్రణలలో ఈ వాస్తవికావాదంలో ఇతరములుకూడా మేళనం చెందుతాయి 'సహజతావాదం' అనే పదాన్ని వాస్తవికతా వాదానికి పర్యాయ పదంగా కొన్ని సమయాలలో వాడతారు

2. క్రీ శ. 1850 మొదలు 1875 వరకు ఫ్రాన్సుదేశంలో ప్రచలితమైన ఒక కళావాదం ఈ వాదావలంబకుల చిత్రాల ప్రథమ ప్రదర్శనం 1855లో ఏర్పాటైంది దానిని ఏర్పాటు చేసినవాడు గస్టేవ్ కోర్బెట్(1819-1877) తాను రచించిన చిత్రాలను ఫ్రాన్సు దేశపు అకాడమీ ప్రదర్శించటానికి నిరాకరించి త్రిప్పిపంపగా, అందుకు కుపితుడై, తన చిత్రాల ప్రదర్శనను ఆయన ఆవిధంగాఏర్పాటు చేశాడు 19వ శతాబ్దపు వాస్తవికతావాదం-కాల్పనికవాదులూ నవ్య ప్రామాణికవాదులూ, చిత్రవస్తువును ఆదర్శీకరించటాన్ని నిరసించి-దైనందిన జీవనపు విస్పష్టచిత్రణ చేపట్టి, కొన్నియెడల ఆ వాస్తవిక చిత్రణను తెర మరుగులేని రీతిలో, కొనసాగించింది.

3 చూ సామ్యవాద వాస్తవికతావాదము. (*socialist realism*)

realization . చూ . happening

recent resins : *అర్వాచీన యక్షధూపాలు.*

recipe : *యోగవిధి*

reception : *సమాదరణ.*

recession : *అపక్రమణం; రావృతి.*

record : *సంలేఖనం.*

rectangle : *దీర్ఘ చతురస్రం; ఆయతాస్రం.*

rectillinear : *ఋజురేఖాబద్ధం; సరళరేఖాబద్ధం.*

red-figured pottery : *శోణమూర్తి కౌలాలం; ఎర్రబొమ్మల మట్టిసామగ్రి.*

నల్లని భూమికపై ఎర్రరంగులో రచితములైన చిత్రాలు కలిగి, ప్రాచీన గ్రీసుదేశంలో వాడుకలో ఉండిన మృణ్మయ సామగ్రి. ఏతెన్సు నగరంలో క్రీ పూ. 6 వ శతాబ్ది చివర పాదంలోనే వాటి తయారీ బాగుగా జరుగుతూఉండినట్లుతెలియవస్తున్నది అంతకు పూర్వం అటువంటి సామగ్రిపై నల్లటి రంగుతో చిత్రాలు[అసితమూర్తిక కౌలాలకం]-అంతగా పరిణతి చెందని శైలిలో-రచింపబడుతూ ఉండేవి. క్రీ పూ 5వ శతాబ్ది మధ్య కాలానికి వీటిని అవతల నెట్టి శోణమూర్తికమైన సామగ్రి ముందుకు రాగలిగింది ఆ అయిదవ శతాబ్ది చరమ భాగంలోనూ, నాలుగో శతాబ్దిలోనూ తెల్ల భూమికపై, ఎర్రటి రంగు

లకు తోడుగా ఇతర సాహాయ్యక వర్ణాలను కూడా క్రమక్రమంగా వాడటం కొంతవరకు అమలులోకి వచ్చింది.

red indigo : అరుణనీలిక.

శిలాపక్కజానికి పర్యాయనామం

red iron oxides : సిందూర భస్మాలు.

సహజంగా ప్రకృతిలో లభించే ఎర్రని మట్టిరంగులు. వాటిలో వివిధ పరిమాణ భేదాలతో ఇనుపభస్మం చేరిఉంటుంది. మొత్తం మీద ప్రపంచపు నాలుగు దిశలలో అక్కడక్కడ ఇవి లభిస్తున్నవి ఇవి అన్నీ దాదాపుగా ఒకే కోవకు చెందినవే అయినా ఇవి లభించే వేర్వేరు తావులను బట్టి వివిధ నామాలు వాటికి వచ్చాయి. ఉదా: పారశీక సింధుశాఖా సిందూరం, వెనిషియన్ సిందూరం, స్పానిష్ సిందూరం. ప్రాగైతిహాసిక యుగపు గుహాచిత్రాలను వెలయించిన కళాకారులు మొదలుగా 19 వ శతాబ్ది మధ్యకాలం వరకు వర్ణఫలకంలో ప్రాతిపదిక వర్ణాలుగా ఈ సిందూర భస్మాలు రాణించాయి. కాని కాలక్రమాన మెల్లగా వాటిని అవతలకు నెట్టి వేసి వాటిలాగానే ఉండే కృత్రిమ వర్ణాలు (ఇండియన్ ఎరుపు, తేలిక ఎరుపు, కుజ శోణిమ) - అంటే అచ్చపు ఇనుప భస్మాలు వాటి స్థానాన్ని ఆక్రమించాయి. ఇట్లా తయారైన అచ్చపు భస్మాలు—ఏకరూపత కల కాంతవతను, ఎక్కువగా భవీపటిమను కలిగి ఉన్నాయి. 1942లో, ప్రామాణిక వర్ణపట్టి నుంచి, ఈ మట్టి ఎరుపు రంగులు—అంటే సిందూర భస్మాలు-తీసివేయబడ్డాయి. ఈ వర్ణద్రవ్యానికి పాతలాటిన్ భాషలో సినోపియా అనేపేరు ఉండేది

red lead : సిందూరం; రక్తసీసం

సీసపు మోనాక్సైడ్, సీసపు పెరాక్సైడ్ చేరిఉంది. ఖారవంతమై, కాంత్యభేద్యతకలిగి నారింజ ఎరుపు రంగులో ఉండే ఒక వర్ణద్రవ్యం తూలికాకర్మకు సరిపడే గుణాలు చాలా తక్కువగా, ఉండి కాంతి తగలగానే నల్లనయ్యే గుణం అధికంగా దీనిలో ఉంతటంవల్ల దీన్ని కళాకారుల వద్దగా పరిగణించటంలేదు మానవ నిర్మితాలైన, లేదా కృత్రిమ రీతిలో రూపొందినవైన, వర్ణద్రవ్యాలలో చారిత్రరీత్యా మొట్టమొదటివాటి కోవకు చెందింది ఈ వర్ణద్రవ్యం ప్రాచీనులైన గ్రీకులు, రోమనులు ఈ వర్ణద్రవ్యాన్ని వాడారు, ప్లినీ అనే ప్రాచీన రోమన్ రచయిత దీన్ని 'సెకండేరియమ్ మినియమ్' అని పేర్కొన్నాడు. మినియమ్ అనే దాన్ని వాడటంవల్ల దీన్ని అతడూ, అతడి అనుయాయులూ రససిందూరం (పాదరసం, గంధకం చేరిన యౌగికం) అని భావించినట్లు స్పష్టమవుతున్నది. కాని మధ్యయుగాల నాటికి 'మినియమ్' అనేపేరు సిందూరానికే దూఢతను పొందింది గ్రంథాలలో చిత్రణకై ఇది ఆకాలంలో విరివిగా వాడబడింది. వారట్లా 'మినియేర్' అనే పేరున దీన్ని వాడటంవల్లనే, ఆ గ్రంథచిత్రణకు 'మినియేచర్స్' అనే పేరు వచ్చింది, ఈ కాలంలో ఇనుప నిర్మాణాలకు మొదటి పూతగా మాత్రమే సిందూరం పారిశ్రామిక రంగంలో వ్యాప్తిలో వున్నది. దీనికే పాశ్చాత్యలోకంలో వాడు

కలో ఉన్న వేరొక నామం. శనిసిందూరం (*Saturnine red*). ఆ పదం ఈ కాలాన వాడుకనుంచి లుప్తమైంది.

red ocher : అరుణ గైరికం.

ఎర్రని మట్టినుంచి తయారయ్యే ఒక మృద్వర్ణం

red pigments : *శోణ వర్ణ ద్రవ్యాలు; ఎర్ర వర్ణ ద్రవ్యాలు.*

శోణ వర్ణ ద్రవ్యాలలో, తైలవర్ణాలకు వాడటానికి పనికివచ్చేవైనట్లు ఆమోదితములై పూతరంగుల ప్రామాణిక పట్టికలో చేర్చబడి, తక్కిన సారణికా చిత్రణలకును సముచితాలుగ భావించబడే. ఇండియన్ ఎరుపు, కాడ్మియమ్ ఎరుపు రంగులు (తేలికవి, మాధ్యమపువి, కపిశపువి) శోణపాటలిక ఎరుపు, మాంజిష్ఠ శోణిమ. సాధారణంగా గోధుమ రంగుల కోవకు చెందినదిగా భావితమయ్యే తప్తస్విన్నాన్ని కూడా కొన్ని సందర్భాలలో శోణవర్ణద్రవ్యంగా పేర్కొనటం ఉంది.

red sable : (చూ : Brush, red sable.

reducing glass : *న్యూనక కాచం*

జమిలి పుటాకార కటకపు అమరికతో రూపొందే ఒక చిన్న చేతి కాచం. (భూతద్దానికి ఇది పరావర్తిత రూపం) ఉన్న రూపంకన్నా చాలా చిన్న ప్రమాణంలో ఒక రచనను వెలయించ దలచినప్పుడు, ఆ చిన్న ప్రమాణంలో తన రచన ఎట్లా ఉంటుందో అనే విషయం ముందుగనే కళాకారుడు తెలుసుకోవటానికి ఈ కాచం ఉపకరిస్తుంది

reduction fire : న్యూన తాపనం.

ప్రాణవాయువు బట్టీలోకి వచ్చే అవకాశాన్ని తక్కువజేసి, తద్వారా ఆ వాతావరణంలో ప్రాణవాయువు దాదాపుగా శూన్యమయ్యేట్లు జేసి, ఆ పరిస్థితిలో సాగించిన బట్టీకాలువు. ఇటువంటి తాపనంవల్ల మార్తవంలో తాను కోరుకున్న వర్ణపరిణామాలను-ఇనుప మెరుగు నుంచి ఆకుపచ్చరంగు వాకలను ధూమ్ర వర్ణాలను, రాగి మెరుగుల నుంచి రుధిక రక్త వర్ణాలను-పొందటానికి మార్తవకారుడికి అవకాశం లభిస్తుంది అయితే ఈ న్యూనతాపనంవల్ల ఒకేతీరు ఫలితాలు పొందటం సాధ్యపడదు, కాబట్టి వ్యాపారదృష్టితో, భారీ ఉత్పత్తిని సాగించే కులాలకులు, ఆక్సీకరణ తాపనాన్నే ఎక్కువగా అభిమానిస్తారు. ఇది ఎట్లున్నా, కళాదృష్టితో సాగే మట్టిపనిలో, న్యూనతాపనమే ఎక్కువ ప్రయోజనకారి.

red-yellow half : *రక్త-పీతార్ధం, ఎరుపు-పసిమి సగం.*

(చూ : warm colours)

reeding *నలాలంకృతి.*

ఒక ఉపరితలంమీద రమ్యత పెంపొందించటానికిగాను దగ్గర దగ్గరగా అమరిఉండే రీతిలో, సమాంతరంగా, లేదా దాదాపు సమాంతరంగా, తీర్చిన ఉత్తలపు సన్నటి కమ్మీపని కార్నీలు మొదలైనట్టి గృహోపకరణాల కాళ్ళను, పాత్ర సామగ్రి యొక్క కుదురునను, పై అంచులను అలంకరించటానికి ఈ పద్ధతి వాడుకలో ఉన్నది (చూ ; *gadroon*) సీతారేఖ లకన్నా ఇవి వేరైనది

అక్కడ ఉబ్బెత్తు భాగాలకూ, లోతుగా ఉండే భాగాలకూ సమాన ప్రాముఖ్యం ఉంటుంది.

refine : **తేరవే పరచు; అభినవీకరించు.**

reflect : **ప్రతిఫలించు.**

reflected colour : **ప్రతిఫలిత వర్ణం.**

ఒక వర్ణంతో ఉన్న ఉపరితలంనుంచి ప్రతిఫలితమై, ఆ వర్ణాన్నే లేతవాటంగా కలిగి ఉండే కాంతి; అటువంటిది ఒక వస్తువుపై పడ్డప్పుడు వస్తువుయొక్క వర్ణాన్ని మార్చివేస్తుంది. ఇందువల్లనే తమకై ఒక చిత్రాగారాన్ని నిర్ణయించుకొనే సమయంలో అటువంటి దాని నిర్మాణానికై విన్యాసం తయారుచేసేటప్పుడు సమీపస్థమైన చెట్లు, ఇటుక రాతి భవనాలు, ఇటువంటివే అయిన వర్ణరంజిత ప్రదేశాలనుంచి ప్రతిఫలితమయ్యే కాంతి, ఆ చిత్రాగారపు కిటికీలనుంచి పడకుండా చిత్రకారులు జాగ్రత్త వహిస్తారు

reflected light : **ప్రతిఫలిత కాంతి.**

ఒక ఉపరితలంనుంచి విపథనం పొందిన కాంతిభాగం. గ్రసితం లేదా ప్రసారితం అయ్యే కాంతికన్నా ఇదివేరైనది. వర్ణరంజితమైన ఉపరితలంనుంచి తెల్లటి కాంతి ప్రతిఫలితమైనప్పుడు, ఆ ఉపరితలపు రంగు లేతవాకగా తెల్లని కాంతికి అంటిఉంటుంది.

reflective power : **ప్రతిఫలన శక్తి.**

reflectance · **కాంతిపరావర్తనం.**

refraction, refractive index
వక్రీభవనం, వక్రీభవన గుణకం.

ఒక మాధ్యమంనుంచి ఇంకొక మాధ్యమానికి (ఉదాహరణకు గాలినుంచి పారదర్శకమైన ఒక వర్ణద్రవ్యంలోకి) అసమకోణంలో పయనించే కాంతికిరణం, ఆ మాధ్యమాలు పరస్పరం కలుసుకొనే తలపు ఋజురేఖనుంచి వంగిపోవటం, లేదా విపథనం చెందటం. ఇటువంటి విపథనపు పరిమాణం, ఆ రెండు మాధ్యమాలలో కాంతి కిరణానికి ఉండే వేగాలపై ఆధారపడి ఉంటుంది అందువల్ల సరళరీతిలో చెప్పాలంటే, గాలిలోని కాంతివేగానికీ, నిర్దిష్టమైన పదార్థంలోని కాంతివేగానికీ మధ్య ఉండే నిష్పత్తినే వక్రీభవన గుణకం అంటారు ఒక పూతరంగుయొక్క రంగు విలువను, నిగూహన శక్తిని నిశ్చయించటంలో అందులోని వర్ణద్రవ్యానికీ, దాని వాహకానికీ ఉండే వక్రీభవన గుణకాలు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి ఒక వస్తువుయొక్క వక్రీభవన గుణకానికీ (వ.గు) దాని పరిసరపు మాధ్యమంతాలూకు అటువంటి గుణకానికీ మధ్య ఉండే విభేదం ఎంతఎక్కువగా ఉంటే అంత ఎక్కువగా కాంతి ప్రతిఫలితం కావడమూ, అంత తక్కువగా అది గ్రసితం కావడమూ జరుగుతుంది. అట్లానే విభేదం ఎంత చిన్నది అయితే అంత తక్కువగా కాంతి ప్రతిఫలితం కావడం, అంత ఎక్కువగా అది గ్రసితం కావడం సంఘటిస్తుంది అందువల్ల నిరార్ద్రమైన కోబాల్టు నీలిమ (వ.గు. 1.75) చుట్టూ గాలి (వ గు 1.00) చేరి ఉన్నప్పుడు ఎక్కువ కాంతి ప్రతిఫలితం కావటంవల్ల ఆ నిరార్ద్ర వర్ణద్రవ్యం ఒక విధపు పాండురపు

ఛాయనుపొందుతుంది. ఆవర్ణద్రవ్యాన్నే, అవిసె నూనె (వ.గు. 1 484) తో నూరినప్పుడు, కాంతి తక్కువగా ప్రతిఫలితమై, ఎక్కువగా గ్రసితమవుతుంది. తత్ఫలితంగా ఆ వర్ణ ద్రవ్యం గాఢపు నావిక నీలిమగా కనపడు తుంది ఒక నిరూఢకితో కలిసిన పిష్టక ములను పిచికారీ చేసినపుడు ఆయా పిష్టకాల వర్ణాలలో వచ్చే మార్పులూ, వార్నీషు చేసిన చిత్రానికీ చేయనిదానికీమధ్యకన్పడే విభేదాలూ ఇట్టి వక్రీభవన గుణక వ్యత్యాసాలవల్లనే కలుగుతున్నవని చెప్పవచ్చును.

refractory . *విప్రతీపం.*

మార్దవ ప్రక్రియలోని ఒక పారిభాషిక పదము. కులాల సామగ్రిని ఆవంలో కాల్చే టప్పుడు, ఆ తావక్రమం కన్నా ఎక్కువ ద్రవీభవన బిందువు కలిగిన ద్రవ్య విశేషానికి ఈ పదాన్ని వాడతారు

Regence style *రీజెన్స్ శైలి.*

ఫ్రాన్స్‌దేశంలో 1705-1730 వరకు ప్రవర్తిల్లిన కళాశైలి అలంకరణ చిత్రణ దీని లక్ష్యం ఆ కాలంలో రాజు పసి వాడుగ ఉన్నప్పుడు ప్రాతినిధ్య పాలన (రీజెన్సీ సాగింది. దాన్నిబట్టి దీనికి ఈ పేరు వచ్చింది. అయితే ఆంగ్లదేశంలో ఒక కాలంలో రీజెన్సీ శైలి అనేది సాగింది. దానికి దీనితో ఎటువంటి సంబంధమూ లేదు సరికదా, పేరులో అంత్యాక్షరపు ఉచ్చా రణలో విభేదంకూడా ఉంది.

regency style : *రీజెన్సీశైలి.*

ఆంగ్లదేశంలో 1811 మొదలుగా 1830 వరకు ప్రవర్తిల్లిన కళారీతి. ఆకాలంలో 1811-20 వరకు ప్రాతినిధ్య పాలకుడు (రీజెంట్) గాను, ఆ తరవాత యథార్థపు పాలకుడుగాను జార్జి IV ఉన్నాడు అందు వల ఆపేరు దీనికి కలిగింది. ఫ్రాన్సుదేశంలో 18 వ శతాబ్దిలో ప్రవర్తిల్లిన రీజెన్స్ శైలికి దీనితో ఎటువంటి సంబంధమూ లేదు (చూ: (*regence style*)

register . *రిజిస్టరు, అమరకము.*

ఒకడకాల ముద్రాంకాల తయారీలో, ఉప యోగించవలసి ఉండే దిమ్మెలను, శిలాతలాల ఫలకాలను లేదా కౌశేయ తైజసాలను-పొర పాటులేకుండా ఆయా సమయాలలో సరియైన రీతిలో సరిఅయిన రంగుకు చెందిన దాన్ని వాడటానికి మార్గం సుగమం చేయటానికై (సాధారణంగా కొన్ని గుర్తుల ద్వారా) ఏర్ప రచిన కుదిరిక. ఈ విధంగా పలురంగువేత (*colour run*)ల తర్వాతనే పలువర్ణాల ముద్రాంకనం తయారవుతుంది. (ప్రతి ప్రముఖ వర్ణానికీ ప్రత్యేకమైన ఒక ఉపరి తలం ఆవశ్యకం కావటం ఇక్కడ గమనించ వలసిన విషయం) ఈ విభిన్నపు రంగు వేతలు ఒకే కాగితంపై క్రమపద్ధతిలో జరుగు తాయి కాబట్టి ఇవి అన్నీ చక్కగా సమన్వ యం చెంది తుదకు పలువర్ణాల ముద్రాంకనం రూపొందుతుంది (చూ : *colour prints*). ఈవిధంగా అటువంటి తుది ముద్రాంకనానికి ఆయా ఘట్టాలలో తోడుపడ్డ ముద్రణ

తలాలూ, వాటి ముద్రలూ ఒకే రీతిలో వ్యవస్థితములైనప్పుడు వాటిని 'అమరకం' చెందినవి అని అనవచ్చు. ఇటువంటి ముద్రణలో ముద్రాంకం రూపొందవలసిన కాగితాన్ని అన్ని ఘట్టాలలోను ఒకే ఒక స్థానంలో ఉంచి, రంగువేతలను సాగించినప్పుడు మాత్రమే సమగ్రమైన వలురంగుల ముద్రాంకనం ఏర్పడుతుంది ఇటువంటి పనికి అమరకపు సూచికలు (*guides*) చక్కగా తోడ్పడతాలు.

register mark; register guide : *అమరకపు గురుతు అమరకపు సూచిక.*

పలువర్ణాల ముద్రాంకనాల తయారీలో ఉపయుక్తమయ్యే అమరకపు గుర్తులు చిన్న చుక్కలు, వృత్తాలు, సిలువలు, ఈరకమైన ఇతరాలు. కీలకపు దిమ్మె, కీలకఫలకం, లేదా కీలక శిలయొక్క అంచున, లేదా అంచు బద్దపై ఈ గుర్తులుంచి మళ్ళీ ఆయా ఫలకాలకు సంబంధించిన వాటిని వాటిపై అటువంటి స్థలంలో ఉంచుతారు ఈ గుర్తుల సాయంతో ముద్రాపకుడు, తక్కిన రంగువేతలకు ప్రతిబాధకంకాని రీతిలో, ఒక రంగువేతకు సంబంధించిన ఉపరితలాన్ని కుదికగా అమర్చటానికి సౌలభ్యం కలుగుతుంది పలువర్ణాల ముద్రాంకనాలకై ఉపయోగించే కౌశేయ తైజసములపైకూడా ఇటువంటి గుర్తులను పెట్టటం తరచు జరుగుతుంది ఇక అమరకపు సూచికలు అనేవి ముద్రాయంత్రంలో అచ్చుదిండులోనే అమర్చిఉండే చిన్న సాధనాలు ఘట్టముల వరసలో సాగే రంగువేతలలో, అన్నింటా ఒకే ఒక కాగితం నిలకడగా ఉంటుంది కాబట్టి దాన్ని కుదురుగా ఒకే తీరున ఉంచటానికి ఈ సాధనాలు ఉపకరిస్తాయి శిలాలేఖనంలో, రంగు అమరకానికి కాగితంపైనా, ఆయా ఘట్టాలలో వాడదగిన వేర్వేరు శిలలపైనా, లేదా ఫలకాలపైనా అనుగుణ రీతిలో సిలువ గురుతులు అమరుస్తారు ఒక ఘట్టపు రుజువును తీయవలసినప్పుడు, కొన్ని సూదులను తీసుకొని, ఒక్కొక్క సిలువ గుర్తులోని కేంద్రంలో ఒక్కొక్క దాన్ని గుచ్చి, రాతి తలంలో ఇందుకు అనుగుణమైన రీతిలో అమరిఉండే సిలువల కేంద్రాల రంధ్రాలలో అవి దిగబడేట్లు చేస్తారు.

regular edition . *క్రమాగత సంప్రదానం.*

release agent : చూ · parting compound

relic : *అవశేషం.*

relief : *ఉల్బణశిల్పం, నతోన్నత శిల్పం; గండరింపు*

ఒక భూమికను ఆధారంగా గ్రహించి, దానిపైన రూపములు పైకి ఉబ్బుగా వచ్చి ఉండేట్లు సాగిన శిల్పరచనా రీతి. ఆటువంటి రూపములుపైకి ఉబికి ఉండే పరిమాణాలను బట్టి వాటిని వర్గీకరించడం జరిగింది అధికోల్బణం (*high relief, deep relief alto relievo*)లో రూపములు, భూమికపై తమ సహజ వృత్తతలో అర్ధభాగం పరకైనా,

పైకి ఉబికి ఉంటాయి. అల్పోల్బణ (*low-relief, bas-relief, basso relievo*) లో రూపములు భూమికను గట్టిగా అంటి పెట్టుకొని ఉన్నట్లు కొద్దిగా మాత్రమే ఉబ్బి తేలి ఉంటాయి. (పతకాలలో, నాణేలలో ఇటువంటిది చూడవచ్చు). వీటిలో రూప నిర్దేశంలో వెలుగునీడల మార్పులు ఎక్కువగా చోటు చేసుకుంటాయి. పైన పేర్కొన్న రెండు తీరులకూ మధ్యస్థమైంది. మధ్యమోల్బణం (*demi-relief, half-relief, mezzo relievo*) ఉల్బణం అత్యల్పమై, దాదాపుగా కాగితపు మందాన్ని మించని రీతిలో ఉన్నప్పుడు దానిని నిరుద్ధోల్బణం (*crushed relief, relievo stiacciato,* లేదా *rilievo schiacciato*) అంటారు ఒక విధమైన వ్యత్యస్తోల్బణంకూడా ఉంది. దానిని నతశిల్పము (*hollow relief*) అంటారు. అందులో రూపాన్ని మలచే రేఖలన్నీ భూమికకు దిగువన లోనిపల్లంలో అమరిఉంటాయి లోతును వర్తులతయు చేరి కల్గించే ఒక మానసిక వికృతివల్ల అవికూడా పైకుబికిన రూపాల మాదిరిగానే కనపడతాయి. ఈ నతశిల్పానికే గర్భితోల్బణం (*sunk relief*), గుహోల్బణం (*concave relief; cavo-relievo*) అంతస్థోల్బణం (*incised relief, intaglio relievato*) అనే పర్యాయ పదాలు వాడుకలోఉన్నాయి వర్తుల శిల్పమూ (*sculpture in round*) ఉల్బణ శిల్పమూ వేర్వేరు ప్రక్రియలని విధిగా గుర్తుంచుకోవలసిన విషయం.

relief block printing : *గండరింపు దిమ్మెముద్రణ; ఉల్బణస్థాణముద్రణ; ఉల్బణ దారుకముద్రణ.*

ఉల్బణ ముద్రాంకనాలను తయారీచేయు పద్ధతులలో దేనికైనా సామాన్య వాచకంగా ఉపయుక్తమయ్యే పదం. (చూ : *relief printing*). ఇటువంటి పద్ధతిలో నేతనేసిన, లేదా రూపొందించిన యే వస్తువునైనా-అది సహజమైనా, చేతయారీదైనా, కట్టుబడి అయినా, మలచబడినదైనా-ఒక పలకవంటి దానికి అంటి ఉండేట్లు చేసి, సిరాపూసి, దానిపై దారుఖండ (*wood cut*) పద్ధతిలో చేతితో అద్దకం చేస్తారు. ఒక్కొక్కప్పుడు అద్దకం చేయవలసిఉన్న ఉపరితలంపై కల్పక తుషారపమును పై పూతగా చల్లుతారు. ఇందువల్ల ఆ అద్దకం వేయాల్సినది-గుడ్డ, అట్టా లేదా లప్పం పట్టించిన ఉపరితలాలలో-ఏదైనా అద్దకపు ద్రవపు ప్రభావానికి లోనుగాకుండా ఉండగలుగుతుంది అంతేకాదు; ముద్రణ పూర్తి అయిన తరవాత దిమ్మెను కడగటం కూడా సులభంగా ఉంటుంది.

సన్నటిలోతీగలజాలిక సంధించబడిఉన్న దిమ్మె నుంచిగాని, వాతాతపములకులోనైన కొయ్య దిమ్మెనుంచిగాని నేరుగా అద్దకాన్ని రూపొందించే ప్రక్రియకుకూడాఈఉల్బణస్థాణముద్రణ అనే పదం వాడుకలోఉంది ఇటువంటి అద్దకపు పద్ధతులు-ఎంత పనితనం కలవేఅయినా-సాంప్రదాయికపు ప్రమాణాల దృష్టిలో అంతగా గొప్పవిగ పరిగణితం కావు అది ఏమైనా, స్థాయీ తలములను తాంతవములను రమణీయంగా చేయటానికి ఈ పద్ధతి చక్కగా పనికివస్తుంది.

relief etching : *నతోన్నత దంశనం.*

ఉల్బణ ముద్రణ నిమిత్తం ఫలకములపై దంశనం సాగించే పద్ధతి (సాధారణపు దంశనం అంతఃపాతిలో సాగుతుంది) తొలుత రేఖాంకనాన్ని ఒక ఫలకంపై ఆమ్లనిరోధి అయిన వార్నీషులో ఆలిఖిస్తారు. అప్పుడిక ఆ ఫలకాన్ని ఆమ్లంలో ముంచినప్పుడు వార్నీషు తగలని భాగమంతా దంశితమై వార్నీషు ఉన్నది ఉబ్బెత్తుగా మిగిలిఉంటుంది. ఈ పాత పద్ధతిని ఈ నడుమ పునరుద్ధరించి యస్ డబ్ల్యు హేటర్, జోన్ప్రైరో అనేవాళ్ళు అంతఃపాతి ముద్రణతో మేళవించి, సరికొత్త ప్రక్రియగ వెలయించారు.

relief printing : *ఉల్బణముద్రణ; గండరింపు అచ్చుపని.*

గ్రాఫిక కళలో, ముద్రాంకాల తయారీకి ఉపకరించే మూడు విధాల ప్రముఖ ప్రక్రియలలో ఒకటి. (అంతఃపాతి ముద్రణ, తలలేఖికా ముద్రణ అనేవి తక్కిన రెండు). అచ్చులో పడవలసిన అవసరంలేని భాగాలను ఆ దిమ్మెనుంచిగాని, లేదా ఫలకంనుంచిగాని-మలచిగాని, రేఖాంకనం చేసిగాని, సూచీప్రక్రియ అనుసరించిగాని - మరుగుపరచి, అచ్చులో రావలసిన రేఖలూ, తలములూ మాత్రమే ఉపరితలంలో ఉండేట్లు చేసే ప్రక్రియలన్నీ ఈ ఉల్బణ ముద్రణలోకే వస్తాయి. ఒక గండరింపు దిమ్మెకు, లేదా ఫలకానికి సంపర్తినితోగాని, స్ప్రాలనితోగాని సిరాపూసి చేతితోగాని అచ్చుయంత్రపు సాయంతోగాని కాగితంపైన దాన్ని ముద్రిస్తారు. దారుఖండ ప్రక్రియ, దారులేఖనం, విలోమముద్రణ, రేఖాయుత అర్ధస్థాయి, కాంతిరేఖా శిల్పం. మధ్యచ్ఛవి, బిందురేఖనం, లినోచెక్కడు-అనేవి తరచు వినియుక్తములయ్యే ఉల్బణముద్రణ ప్రక్రియలు సూచీచిత్రణ ప్రక్రియలోను, రేఖాశిల్ప ప్రక్రియలోనూ వాడుకచేసే అంతఃపాతి ఫలకాలకు కూడ, ఒకానొకప్పుడు, సిరా పట్టించి ఉల్బణ ఫలకాలుగ వాడి ముద్రణ సాగించటం కద్దు. అటువంటి సందర్భంలో రేఖాంకితాలు, లేదా సూదికోతకు లోనైన భాగాలు, ముద్రాంకంలో తెల్లటి రేఖలుగానో, తెల్లటి భాగాలుగానో, సిరాముద్ర మధ్యన వస్తాయి.

religious : *ధార్మిక; మతవిషయిక.*


relining : *పునరాస్తరణ.*

చిత్రాల్ని పరిరక్షించి భద్రపరచటంలో, చెడిపోయిన లేదా పటిమ కోల్పోయిన శాటికకు అండగా దిగువన, నారగుడ్డ నొకదానిని గట్టిగ జతపరచటం. అయితే ఈ ప్రక్రియను పునరాస్తరణ(*relining*) అనటంకన్నా అంతరాస్తరణ (*lining*) అనటమే సముచితం.

reliquary : *అవశిష్టిక.*

పవిత్రావశేషములను-ముఖ్యంగా క్రైస్తవాలయాలలో-భద్రపరచటానికీ, లేదా ప్రదర్శించటానికీ. వినియుక్తమయ్యే కరండకం, మందసం, మందిరం లేదా వేరే విధమైన కోష్టకం. మధ్యయుగాలలో ఈ అవశేషాల పట్ల అత్యంత భక్తిభావన ఉండేది అందువల్ల

వాటినుంచే ఆ శిష్టికలను శిల్ప చాతుర్యం ఉట్టి పడేట్లు కుశలతతో నిర్మించేవారు. వాటిపై అలంకరణకు బంగారాన్ని, అమూల్య రత్నా



అవశిష్టిక ఫ్రాన్సుదేశమునందలిది (16 వ శ); కొయ్యపలకపై వెండిరేకునతికి తయారు చేసినది

లను వాడి, చక్కగా చిత్రించడమో, మలచటమో మణికాచీకరించటమో జరిపేవారు. ఇటువంటి అవశిష్టికలలో అనేకాలు అల్ప ప్రమాణపు భవనాలనుకూడా పోలిఉండేవి. కొన్నిటిని అందులో ఉంచే అవశేషపు రూపంలోనే నిర్మించేవారు. (ఈ అవశేషం ఒక క్రైస్తవ ఋషికి, లేదా త్యాగజీవునికి చెందిన ముంజేయో, వ్రేలో అయి తరచుగా ఉండేది).

remarque, remarque proof : సూచకం; సూచకపు రుజువు

సూచీ చిత్రణ ప్రక్రియలో రుజువుయొక్క కడఅంచులో గీసివుండే ఒక పాండులేఖనం. ఒక రుజువున ఇది వున్నప్పుడు దానిని సూచకపు రుజువు అని వ్యవహరిస్తారు. పెద్ద ఆలేఖనాన్ని ఫలకంపై గీసేటప్పుడే, ఈ సూచకాన్నికూడా ముందుగా కళాకారుడు ఫలకపు కడఅంచులో లిఖిస్తాడు; పెద్ద ఆలేఖనంలో ఒక ఘట్టంనుంచి ఇంకొక ఘట్టానికి సాగుతున్నప్పుడు, దానికి అవసరమైన సవరణలను చేయటానికిన్నీ, ఆమ్లపాత్రలో మొత్తం ఫలకాన్ని ముంచటానికి ముందుగా క్షయకరిపల్ల కలిగిన దంశపు పరిమితిని అర్థం చేసుకోవ



సూచకం ఫెలిక్స్ బుహోట్ [1847-1898] తీసిన రుజువు కడయంచునందలి పాండులేఖనం స్పష్టంగా కనపడుతున్నది.

టానికన్నీ, ఈ సూచకం సహాయపడుతుంది. పలకపు తుది పరిష్కారపు సమయంలో, రుజువును తీయటానికి ముందుగా ఇటువంటి సూచకాన్ని తేజకంతోగాని లేదా నిర్ఘర్షిణితో గాని గోకివేయవచ్చు. అయినా అటువంటి పరిష్కరణకు పూర్వం తీసే పూర్తి రుజువులలో దీని ముద్ర కనబడుతూనే ఉంటుంది కొందరు తుదిపరిష్కరణ కాలంలో సైతం దీనిని గోకివేయకుండా వుంచుతారు. 19 వ శతాబ్దంలో, ఇటువంటి సూచకాలను గోకివేయకుండా పలకపు ముద్రాంకంలో వదనిప్పటం తరచుగా పరిపాటి అయింది. అందునా ముఖ్యంగా ప్రాదేశిక చిత్రాలకు, సాగరికచిత్రాలకు పలకంలో ఇటువంటి సూచకాన్ని ఉంచటం దాదాపుగా తప్పనిసరి అయింది.

Rembrandt blue : రెంబ్రా నీలిమ.

తాలోసియానైన్ నీలిమకు పర్యాయ నామం.

Rembrandt green : రెంబ్రా హరితం.

తాలోసియానైన్ హరితానికి పర్యాయ నామం.

Rembrandt's ground : రెంబ్రా భూమిక.

సూచీ చిత్రణ ప్రక్రియలో ఏర్పరచే ఒక భూమిక. ఈ భూమిక తయారీలో తేనెమైనాన్ని, కొన్ని విధాలైన యక్షధూపాలను ఉపయోగిస్తున్నారు. ఆయా ద్రవ్యాలను ఏయే నిష్పత్తులలో కలపాలి అనే విషయంలో అభిప్రాయ భేదాలు ఎన్నో వున్నాయి దీన్ని మొదట కనిపెట్టినవాడుగా భావించే రెంబ్రాంట్ ఈ విషయమై ఏమీ చెప్పలేదు, దాన్ని అతడే కనుగొన్నాడా అనే విషయంకూడా వివాదాస్పదమే యథార్థానికి రెంబ్రాయొక్క పేరుతో వ్యవహారంలో ఉన్న ఈ భూమిక 18 వ శతాబ్దానికి పూర్వమున వాడుకలో వున్నట్లు కనపడదు. ఈ భూమిక తయారుచేయటానికి ఈనాడు సైతం ప్రతి కళాకారుడూ తనకు నచ్చిన నిష్పత్తిలో తేనెమైనాన్ని, యక్షధూపాన్ని మేళవిస్తున్నాడు

Renaissance : పునరుజ్జీవనం.

పశ్చిమ యూరపీయ చారిత్రక, సాంస్కృతిక యుగాలలో, తక్కిన వాటిలో దేనితో పోల్చినా, కాలవిస్తృతిలో తక్కువదే అయినా వస్తుతః అసామాన్య ప్రాముఖ్యాన్ని గడించిన ఒక యుగం ఈ పేరిట వ్యవహృతం మధ్య యుగం ముగియగానే ఆరంభమైన ఈ యుగం, ఆధునిక యుగ భావనలకు నాంది పల్కిందని భావించవచ్చు. ఫ్రెంచి భాషలో 'రినైజాన్స్' అనే పదానికి 'పునర్జన్మ' అని అర్థం. అట్లా అనటంవల్ల అంతకు పూర్వపు యుగంలోని కళ రూపుమాసిందని అర్థంకాదు. పునరుజ్జీవనమంటే, ప్రాచీన గ్రీకుల, రోమనుల కళారీతులు, ఈ పునరుజ్జీవన యుగంలో పునరుద్ధరితాలైనవి అని మాత్రమే ఈ పదానికి అర్థం. ఆ ప్రాచీనులు మానవుణ్ణి తమ అనుశీలనకు ధ్యేయంగా గ్రహించారు. పునరుజ్జీవన యుగానికి సన్నిహిత పూర్వకాలంలో

ఆ ప్రాచీనుల లక్ష్యమే - 'మానవతావాద' మని చెప్పబడే-తాత్త్విక చింతనలో రూపు గొన్నది. ఇక అప్పటినుంచి లౌకిక జీవనంలో వ్యక్తికి ఉండే ప్రాముఖ్యం వెలుగులోకి వచ్చింది.

పండితులు-అంటే కళేతిహాసికులతో సహా అందరూ విద్వాంసులూ-పునరుజ్జీవన యుగం ఎప్పుడు మొదలైంది అనే నిర్దిష్టపు తేదీని గురించి విభిన్నాభిప్రాయాలు వెల్లడించినా, ఫ్లారెన్స్ నగరంలో క్రీ శ. 1400 లో ఈ యుగం ప్రారంభమై, మైకేలేంజెలో(1475-1564) మరణం వరకూ-లేదా వెనిస్ నగరానికి సంబంధించినంతవరకు టిన్‌టోరెట్టి (1518-1594) మరణం వరకూ-కొనసాగిందని స్థూలంగా చెప్పవచ్చు. కొందరు ఈ యుగము జియాట్టో బోందేన్(1267?-1337) అనే కళాకారుని రచనలతో ఆరంభమయిందని భావిస్తారు ఈ యుగంలో చిత్రకళ సాంకేతికంగాను, సౌందర్య స్ఫోరకంగాను పరాకాష్ఠను పొందిన ప్రత్యేక కాలాన్ని (1500 మొదలుగా ఇంచుమించుగా 1530 వరకు) అత్యుచ్చ పునరుజ్జీవనం (*High Renaissance*) అని తరచుగా వ్యవహరిస్తారు.

ఈ యుగం ఉత్తర యూరపులో కొంత ఆలస్యంగా మొదలైంది. అక్కడ మధ్యయుగపు చిత్రలేఖనసంప్రదాయాలు మరికొంత కాలం నిలువదొక్కుకొని ఉండగలిగాయి. అయినా ఫ్లాండర్స్‌లో జాన్ సోదరుల(1385-1441) కృషివల్లనూ, హాలండులో హూబర్ట్ ఫాన్ ఐక్ (1370-1426) వల్లనూ పునరుజ్జీవన సంప్రదాయం ఆ రెండు దేశాలలోను చోటు చేసుకోగలిగింది. ఆ సంప్రదాయంలో అందరికన్నా చివరివాడుగా చెప్పదగినవాడు పీటర్ బ్రూగెల్ [పెద్ద] [1525-1569]. అయితే కొందరు ఆ రెండుదేశాలలోను 15వ శతాబ్దిలో వ్యాప్తి పొందిన చిత్రణరీతిని 'మధ్యయుగ భావనల పరిపూర్ణ వికాసం' మాత్రమే అని అంటారు. ఇక జర్మనీ దేశంలో పునరుజ్జీవనం ఆల్బ్రెర్డ్ డీరరు[1471-1528]తో మొదలైంది. అప్పటినుంచీ ఆ సంప్రదాయం ముఖ్యంగా వాస్తువులో, 17వ శతాబ్ది మధ్యవరకు అక్కడ వర్ధిల్లింది. ఇంగ్లండుకు పునరుజ్జీవన సంప్రదాయాన్ని తీసుకొని వచ్చినవాడు హాన్స్ హోల్‌బీన్ [కనిష్ఠుడు] [1498-1543] అనే జర్మన్ చిత్రకారుడు. అయినా ఆ దేశంలో వాస్తువులో మాత్రం 1600 వరకు పునరుజ్జీవన సంప్రదాయం ప్రవేశించలేకపోయింది ఆ తరవాత అక్కడనుంచి 18వ శతాబ్ది మధ్యభాగంవరకూ వాస్తువులో సైతం ఆ సంప్రదాయం మిక్కిలి వికాస దశకు చేరింది.

మొత్తంమీద పునరుజ్జీవన ఫలితంగా చిత్రలేఖనంలో సాంకేతికంగా ఎక్కువ పురోగతి చేకూరింది అందుతో పాటుగా తక్కిన కళలోను సరికొత్త విధానాలు రూపొందాయి. యాంత్రిక కళలలోను, నిర్మాణ కృషిలోను, అంతర్జాతీయ వ్యాపారంలోను రాకపోకల సంబంధాల విషయంలోనూ ఎక్కువ అభివృద్ధి కలిగింది; రాకపోకల సౌకర్యం బాగా వృద్ధి చెందినందువల్ల రక

రకాల వస్తువులను సంపాదించటం సులభమై, నిర్మాణప్రక్రియలలో కొత్తవానినిరూపొందించటానికి అవకాశం కలిగింది. ఇటలీదేశంలో ఈ కాలంలోనే రేఖాగత దృష్టి ప్రక్రమగతి ఆవిష్కృతమైంది అప్పటినుంచి దానిని ఎన్నో రీతుల అభివృద్ధి చేయటంలో చిత్రకారులేగాక వాస్తువిదులుకూడా పాల్గొన్నారు. ఇటువంటి కృషికి శ్రీకారం చుట్టినవాడు ఫిలిప్పో బ్రూనెలెస్కి [ర, 1377-1446] ఆ తరవాత ఆ కృషిని ముందుకు తీసుకొనిపోయినవాళ్లు, లియోనీ బట్టిస్టా ఆల్‌బెర్టి [1404-1472], పావ్‌లో ఉచ్చెల్లో ['396/7-1475], పియెరోదెల్లా ఫ్రాన్‌సెస్కా [ర 1420-1492]. 15వ శతాబ్దిలో వెనిస్ నగరపు చిత్రకారులు తైలవర్ణ చిత్రణకు పరిపుష్టతను చేకూర్చడంతో చిత్రలేఖన సాంకేతిక రీతి చరిత్రలో ఒక నూత్నాధ్యాయం మొదలైంది **(చూ· *oil painting, development of*).** లియొనార్డో డా వించి [1455-1519], చిత్రలేఖనంలో వెలుగునీడలచిత్రణను మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టాడు ఈ యుగంలో పేరుప్రఖ్యాతులు ఆర్జించిన ప్రముఖ చిత్రకారుల కోవకు చెందినవారే, సాంద్రో బొత్తిసెల్లి [ర. 1445-1510], రేఫేల్ సాంజియో [1483-1520) చిత్రలేఖన ప్రక్రియలో ఆ యుగంలో సాధితమైన వాటిలో-లౌకిక రూప చిత్రణ, ప్రాదేశిక చిత్రణ ప్రముఖమైనవి. ఇందులో మొదటిదానిని ఇటలీదేశం, రోమనుల కాలంమొదలుగ కనీవినీఎరగదు. ఈయుగంలో 15వ శతాబ్దపు ప్రథమ పాదంనుంచీ కాగితపు ఉత్పత్తి విరివిగా సాగటంవల్ల-దారు ఖండనాలు, రేఖాశిల్పం, సూచీచిత్రణ వంటి పద్ధతుల సాయంతో-ముద్రాంకాల తయారీ ఒక ప్రముఖ కళాకృషిగ లెక్కలోకి రాగలిగింది.

మానవరూపపు బాహ్య సౌందర్యాన్ని రూపించే విషయంలో ప్రాచీనకాలపు గ్రీకులు వహించిన వైఖరి, ఈ యుగంలో శిల్పంలో పునరుద్ధరణ పొంది, గణనీయ విజయాలను సాధించింది ఇటువంటి శిల్పానికి వైతాళికుడు డొనాటెల్లో [ర. 1386-1466] అతడి శిల్పాల ప్రభావానికి అతని సమకాలికులుకూడా ఎంతగానో గురి అయినారు. ఇటువంటి శిల్పకృషి మైకేల్ ఏంజెలో నిర్మించిన మహనీయ చంద్రశిలా రూపశిల్పాలలో పరాకాష్ఠ అందుకొన్నది.

rendering : వర్ణాలేఖనం.

వాస్తువిదుడు తయారుచేసి ఉంచే, సవివరము, దోషరహితము అయిన ఆలేఖనం. ఒక భవనం లేదా వేరొక రచనావస్తువును గురించి తనకున్న యోజనలను, అధ్యాయత్తులకు (*clients*) తెలియజేయటానికి దీన్ని వాస్తువిదుడు తయారుచేస్తాడు. చూసినంతటిలోనే ప్రేక్షకుడి మనస్సును లోగొనేంత రమ్యరీతిలో దీన్ని తయారుచేయటం అతని లక్ష్యం. ఇందుకోసం నీటిరంగు శాశకాలను ఆతడు వాడతాడు అటువంటి వర్ణాలేఖనంలోచూపే భవనపు ఆలేఖనంలో సైతము చక్కటి ప్రాదేశిక రీతి కుదురుకొనేట్లుగా అతడు చూపిస్తాడు.

repaint : పునశ్చిత్రితం.

పూర్వపు రంగుపూత దెబ్బతిన్నప్పుడు, దానిని అంతశ్చిత్రణతో పునరుద్ధరణ చేయగా కనపడే తావుకు వాడే పేరు

repeat glass : బహుముఖ కాచం.

ఇది ఒక పరికరం ఒక చతురస్రపు చట్టంలో నాలుగు దీర్ఘ చతురస్రాకారపు కటకాలను అతి సన్నిహిత రీతిలో అమర్చగా ఇది రూపొందుతుంది. ఒక రూపరీతిని దీనితో చూచినప్పుడు దాని ప్రతిబింబం నాలుగు తీరులుగా ఇందులో కనవడుతుంది జవుళి సరకులను, అటువంటివే అయిన ఇతరమైనటువంటి వానియందలి నేతలోని ఆమ్రేడిత వ్యూహనములను రీతికారకులు, పరిశీలించటానికివి తోడ్పడుతుంది. సాధారణంగా దీని విస్తృతి 7 × 7 అంగుళాలుంటుంది.

replica : అనుకృతి.

లలిత కళలలో, ఒక తొలిరచనకు చేసే అచ్చపు ప్రతికృతి లేదా నకిలీపని ఇది క్రమణంలో, మాధ్యమంలో. తొలిరచనయొక్క అడుగుజాడలనే అనుసరిస్తుంది ఆ రచనను రూపొందించిన కళాకారుడివల్లనే రచితమవుతుంది (ఒక్కొక్కప్పుడు ఆ కళాకారుడి పర్యవేక్షణక్రింద వేరొక కళాకారుడు ఆ అనుకృతిని రచించటంకూడా ఉంది) ఇటువంటి అనుకృతి, తొలిరచనతో సమానమైన ప్రతిపత్తి కలదిగా సంభావితం; అయితే కొన్ని సమయాలలో, తొలిరచనకు ఆరచన చేసిన కళాకారుడుగాక వేరొక కళాకారుడు స్వయంగా అటువంటి మాధ్యమంలోనే రచించే ప్రతికృతికికూడ, అర్థరహితంగా, అనుకృతి అనే పదాన్ని వాడటం ఉంది. (చూ : *Copy, Original, Reproduction*

repository : కోష్ఠకం.

repoussage : ప్రణోదనం.

సూచీ చిత్రణంలో, రేఖాశిల్పంలో, ఉపయోగించే రాగిపలకపు ఉపరితలంతో అనవసరంగా మిగిలిన గుంటలవంటి వాటిని చక్కజేయటానికి ఉపయోగించే ప్రక్రియ. (ఒక పలకాన్ని చక్కదిద్దటానికి, లేదా సంస్కరించటానికి తేజకాన్ని వాడినప్పుడు చిన్న గుంటలు ఏర్పడి, ముద్రణలో అవి సిరామచ్చలుగా రూపొందే ప్రమాదం ఉంది). ప్రణోదనంలో, రాగిపలకాన్ని బోర్లగిల ఉంచి, గుంటయొక్క వెనుక భాగాన్ని చిన్న సుత్తెతో తట్టి, రేకును చదునుచేయటం జరుగుతుంది రిపౌశేజ్ అనేది ఫ్రెంచిపదం, వెనకకు తోయటం, లేదా నెట్టటం అని దాని అర్థం.

repousse : తిరోఘట్టన ప్రక్రియ

లోహాలంకరణ శిల్పంలో వాడుకలోఉన్న ఒక ప్రక్రియ రేకును బోరగిలనేసి, తిరస్తలంలో తగిన రీతిలో సుత్తెతో తట్టి అలంకృతులను ఇందుగా రూపిస్తారు కొన్ని సందర్భాలలో, ఆదివరకే కావలసిన అలంకృతులను ఒక కొయ్యపై అంతఃపాతి రీతిలో మలచి ఉంచి, అటువంటి కొయ్యమీద దాగి

రేకును బోరగిల ఉండేట్లు వేసి తిర స్తలాన్ని తట్టినప్పుడు ఆ ఆకృతులు, ఉల్బణరీతిలో రాగిరేకుమీద పడేట్లు కూడా చేస్తారు. అట్లా తయారైన అలంకృతులకు, ఉపరితలంలో అనుధావనం సాగించి నగిషీ పెడతారు. లోహ నిర్మితమైన సామగ్రిని-అందునా ముఖ్యంగా వెండి సామగ్రిని-సమలంకరించటానికి దీన్ని తరచుగా వాడతారు. శిల్పులు లోహపురేకు లనుంచి - అందునా రాదిరేకులనుంచి-ఉల్బణ శిల్ప పలకాలను రూపొందించటానికి దీని వాడతారు

representattional : ప్రాతికాల్పనిక.

representational art : ప్రాతికాల్పనిక కళ; ప్రాతినిధ్యకళ.

దృశ్యములైన వస్తువులను, ఆకృతులను లేదా ప్రకృతి విశేషాలను సాదృశ్యం ఉట్టి పడేట్లుగా రూపించే కళావిశేషం; అవస్తుగత, కళ లేదా వివిక్తకళలకు ఇది వేరైనది.

reproduction : పునరుత్పాదనం; ప్రత్యుత్పాదనం; పునఃకల్పన.

కళాకృషికి ఫలితమైన ఒక మౌలికరచనకు లేదా ఛాయాచిత్రానికి ప్రతికృతి, సాదృశ్యం, అనురూపం; తొలుత రచించిన మాధ్య మంలోనే ఇది రచితం కావాలి అనే నియమం లేదు; వేరే మాధ్యమంలో సైతం రచించ వచ్చు, కాని మొదటిసారి ఈ రచనను రూపొందించిన కళాకారుడుగాక, ఇంకొకరు దీనిని రూపొందిస్తారు. (చూ : *Copy, Original, Original print, Replica*)

repugnant : హేయం.

reserve : అలిప్తం.

1 అలంకరణ కళలలో, అలంకృత మయ్యే వస్తువులో, అలంకృతికి లోనుగాక, ఉపరితలపు తొలుతటి రంగును, లేదా భూమిక యొక్క రంగును మాత్రమే ప్రదర్శించే ప్రదేశం. ఒక మృత్పాత్రకు మెరుగు పూతను పట్టించినప్పుడు, ఆ పూతను పట్టించకుండా వదలిన భాగాలను ఇందుకు ఉదాహరణలుగా పేర్కొనచ్చు ఇటువంటి ప్రదేశాలలో మృద్విశేషపు తొలుతటి రంగే స్పష్టంగా కనపడు తుంటుంది ఇటువంటిదే అలిప్తం.

2 సంక్షిప్తముద్ర, బీజాక్షరి, లేదా అద్వ్యక్షరి అనే వాటిలో ప్రతిదానికి చుట్టు పరిధిగా గీయబడే రేఖ.

residue : అవశేషం.

resilent : ప్రతి ఘాతక.

resin : యక్షధూపం.

అస్ఫటిక రీతిలో, నిర్దిష్ట రూపరీతి లేకుండా కుదురుకొని, పారదర్శకంగానో, కాంత్యభేద్యంగాగానో ఉండే కర్పనీయ ఘన పదార్థం. చల్లని బాష్పశీలక ద్రావణంలో వేసి ఉంచినపుడైనా, లేదా వేడివల్ల ద్రవీభూతం అయినప్పుడైనా ఇది కరగుతుంది. అట్లా

లభించే ద్రవాన్ని వార్నిషులోను, ఇతర పై పూత ద్రవ్యాలలోను వాడతారు కొన్ని ఘనయౌగికాలలో యక్షధూపాలను కలిపి, కాచి, ఒకే ఒక పదార్థంగాకూడా చేసే వీలున్నది యక్షధూపాలు చాలా రకాలు రంగు, వాసన, ద్రావణీయత, కఠినత మొదలైన లక్షణాలు ఒకదానిలో ఉన్నట్లు ఇంకోదానిలో ఉండవు వాటి ఉత్పత్తి స్థానాలను బట్టి యక్షధూపాలను ప్రాకృతికములు (*natural*), సంయోజితములు లేదా కృత్రిమములు (*synthetic; or artificial*) అని విభజించవచ్చు

కొన్ని జాతుల వృక్షాలనుంచి వచ్చే నిర్యాసాలను ఘనీభూతములుగా చేసినప్పుడు ప్రాకృతిక యక్షధూపాలు లభిస్తున్నాయి. వీటిలో సజీవంగా ఉన్న చెట్లనుంచి సేకరించిన వాటిని అర్వాచీన యక్షధూపాలు అంటారు అట్లాకాక ఏనాడో చెట్లనుంచి వెలువడి ఘనీభవించి, ఆ చెట్లు అంతరించినా అవి అంతరించిపోక, నదీప్రవాహాలలో చేరి, చివరకు నదీశయ్యలలో మరుగుపడి ఉండి, తరవాత త్రవ్వకాలవల్ల ఆచోట్లలో లభించే వాటిని శిలీభూత యక్షధూపాలు అంటారు ప్రాకృతిక యక్షధూపాలలో చాలామందికి సుపరిచితంగా ఉండేవి తృణజం (*accroides*), అంబరు (*amber*, కోపలం (*copal*); డంబరు (*dambar*); యలేమీ (*eleme*), యస్టరు బంక (*ester gum*); కౌరీ (*kauri*), మనిలా కోపలం మాస్టికం (*mastic*); రోచని (*rosin*), సందారకం (*sandarac*), లక్క (*shellac*) వీటిలో చివరది కొన్ని కీటకాల వల్ల తయారవుతుంది.

సంయోజిత యక్షధూపా లనబడేవి ఆధునిక రసాయనశాస్త్ర కృషివల్ల రూపొందినవి. యక్షధూపపు ధర్మాలు కలిగిన సంయోజిత కార్బనిక యౌగికాలే ఇవి. అంటే రూప విశేషంలోనేగాక, క్రియానిర్వహణ రీతిలో సైతం యక్షధూపాలుగానే ఇవి పనిచేస్తాయి. అయితే ఇవి ప్రాకృతిక యక్షధూపాల కన్నా ఎక్కువగా ఏకరూపత కలిగి, స్వచ్ఛతను, మన్నికను, ఒదుగుబాటును, రసాయన ప్రతిఘటనను ఎదుర్కొనే శక్తిని అత్యధికంగా ప్రదర్శిస్తాయి పారిశ్రామిక రంగానికి సంబంధించినంతవరకు, వాటి ఉత్పత్తులలో, ప్రాకృతిక యక్షధూపాలకు బదులుగా సంయోజితములనే సర్వసాధారణంగా నేడు వాడుతున్నారు. కాని కళారంగంలో మాత్రం కళాకారుని రంగులలో, సంయోజిత యక్షధూపాల వాడుక చాలా తక్కువ. కళాకారులు వాడే మృదు ద్రావణాలలో ఈ సంయోజిత యక్షధూపాలు కరగవు. వాటిని కరిగించటానికి పటిష్ఠ ద్రావణాలు కావాలి. అటువంటివి త్వరగా ఇగిరిపోవునవేగాక విషపూరితాలు లేదా దుర్గంధ సహితాలూ అయిన వాయువులను వెలువరిస్తాయి ఈ సంయోజిత యక్షధూపాలుకూడా ఎన్నో కుటుంబాలుగా వాటి ఉత్పత్తులనుబట్టి, విభాగం పొందాయి. ఆ కుటుంబాలలో, చిత్రణకూ, శిల్పానికి ఉపకరించే పూతరంగుల తయారీలో ఈ దిగువ కుటుంబాలున్నాయి. అక్రిలేయ (మెథాక్రిలేట్) యక్షధూపం; ఆల్కిడ్ యక్షధూపం: పాలీయస్టరు యక్షధూపం, వినైల్ యక్షధూపం, మెలామైన్ యక్షధూపం, ఫెనోలిక యక్షధూపం, పాలీస్టయిరెన, యూరెయా-

ఫార్మాల్‌డిహైడ్ యక్షధూపం ఒక సంయోజిత యక్షధూపాన్ని దాని ఘనస్థితిలో, ఏదైనా వస్తునిర్మాణానికిగానీ, లేదా రచనకుగానీ వాడినప్పుడు దానినే కల్పకం(*Plastic*) అనీ వ్యవహరిస్తారు. ఒత్తిడికి, ఉష్ణతకు లోనైనప్పుడు ఆయా యక్షధూపాలు వ్యవహరించే తీరునుబట్టి వాటిని అన్నిటిని స్థూలంగా తాపకల్పకాలు (*Thrmoplastic*) తాపఘనాలు (*Thermo–setting*), అనే రెండు వర్గాలుగా విభజించారు సెల్యులోజ్ పాలిమర్లు, సెల్యులోజ్ యసిటేట్, సెల్యులోజ్ నైట్రేట్, ఎథిల్ సెల్యులోజ్ అనేవి ఒకసహజసిద్ధమైన ద్రవ్యంనుంచి రూపొందింపబడేవే కావడంవల్ల వాటికి సంయోజిత యక్షధూపాలనేపేరు లాక్షణికంగా ఏరీతిగను అనువర్తించకపోయినా వానినికూడాసంయోజితాలుగానే పరిగణించటం, పరిశీలించడం జరుగుతున్నది. ఒక కృత్రిమ యక్షధూపంలో, స్వతస్సిద్ధంగా ఉండే గుణవిశిష్టత ఏమీ లేదు ఇతకో యక్షధూపపు లక్షణాలను అది సంతరించుకోవాలంటే, దానితో వివిధ ఇతర ద్రవ్యాలను కలపవలసి ఉంటుంది అట్లా కలిపే వాటిలో కొన్ని ప్రాకృతిక యక్షధూపాలు ఉండవచ్చును; లేదా సంయోజిత యక్షధూపాలుకూడా ఉండవచ్చు. దీనికి ఉదాహరణం: మనిలా కోపలానికి, బ్రజిల్ మైనాన్ని, ఆముదపు నూనెను కలిపి ఈ మొత్తాన్ని మద్యసారంతో కరిగిస్తే వచ్చే చౌకరకపు వార్నిషు, లక్కకు బదులుగా వాడటానికి అనువైంది.

వార్నిష్ పరిశ్రమలో ఉపయోగించేది నిజానికి యక్షధూపమే అయినా దాన్ని ఆ పారిశ్రామికులు బంక (*gum*) అని వ్యవహరిస్తారు యక్షధూపం బంకకన్న భిన్నమైనది. స్వచ్ఛమైన బంక, నీటిలో చాలా చక్కగా కరుగుతుంది. బంకముద్దను కాల్చినప్పుడు-చక్కెరను కాల్చినప్పుడు లభించే-నల్లటి పదార్థమే లభిస్తుంది యక్షధూపం అటువంటిదికాదు. అది నీటిలో కరగదు: కాల్చినప్పుడు, పొగలు గక్కుతూ మండుతుంది.

resist : నిరోధి

ఒక ఉపరితలంలో కొంత భాగాన్ని, తాత్కాలికంగా మరుగుపరచటానికి లేదా మూసివేయటానికి ఉపయోగించే ద్రవ్య విశేషం. ఆవిధంగా మరుగుపడిన భాగం ఒక చర్య (రసాయనిక చర్య)కు లోనై దెబ్బతినకుండా రక్షించటానికి ఇందువల్ల వీలుకలుగుతుంది. రేఖలు, లేదా ఉపరితలాలు కొన్ని ఆమ్లప్రయోగంవల్ల నికృత్తము (*incise*) పొందవలసి ఉన్నట్లయితే ఏ ప్రక్రియలోనైనా-అంటే కాచ సూచీ చిత్రణం, లోహఫలక ముద్రణవంటి ప్రక్రియా రీతులు, జలచ్ఛవి, కాంతిరేఖాశిల్పం, అభిలేఖనం మొ. వాటిలో-ఒక ఆమ్ల నిరోధిని వాడి, క్షయంకరివల్ల దంశితములు కానక్కరలేని తావులను మరుగుపరచటమేకాక, ఫలకపు వెనకవైపును, అంచులను పరిరక్షించటం జరుగుతుంది. గ్రాఫిక కళాప్రక్రియలలోని సూచీ చిత్రణకు, జలచ్ఛవులలో స్తంభన ప్రక్రియకును స్తంభనపు వార్నిషును ఉపయోగించటం జరుగుతుంది. ఆ ప్రక్రియలలో సూచీచిత్రణ భూమి

కయే ఒకవిధపు నిరోధిగా పనిచేస్తుంది. మార్దవములలో, మార్దవ సామగ్రిని అలంకరించే కాలంలో అందులో కొన్ని భాగాలు మెరుగుకు, రంగినుకకు, రంగుభస్మానికి లోనుగాకుండా ఉండటానికిగాను ఒక నిరోధిని ఉపయోగిస్తారు. ఇటువంటిది అప్పటికప్పుడే తయారుచేసే ఒక విధమైన మైనపు ద్రవ్యకం కావచ్చు దీనిని మార్దవపు ఉపరితలంలో, చల్లగా ఉన్న రీతిలోనే పూయవచ్చు, లేదా ఒక యక్షిధూపాన్ని, కరగిన తేనె మైనాన్ని కలిపి, కావలసినప్పుడు తయారు చేసుకొని నిరోధిగా వాడవచ్చు అడుగుతుడుపు కాల్పులోనూ, అలంకరణ చేయదలచినప్పుడుకూడా నిరోధిని వాడతారు. విద్యుల్లేపనం (*electro plating*) లో, ఒక నిర్దిష్ట ప్రదేశంలో లోహపు పూత తగలకుండా ఉంచాల్సి ఉన్నప్పుడు అక్కడ నిరోధిని వాడతారు అయితే అటువంటి ప్రక్రియలో ఆ నిరోధి విద్యుద్వాహకం కాకుండా ఉండాలి. జవుళీ అద్దకంలో ఉపయోగించే నిరోధులు యాంత్రిక కవచములైనా కావచ్చు; లేదా రంగు తాకకుండా ఆపగల రాసాయనిక నిరోధులైనా కావచ్చు. పారిశ్రామికంగా, భారీయెత్తున సాగించే అద్దకం పనిలో పిండిపాటుగా ఉండే నిరోధినిని ఒకదాన్ని, రేఖాంకితములైన లోహావర్తినులతో, గుడ్డపై, అద్దకంవేయటానికి ముందుగా పట్టిస్తారు బటిక్ అద్దకపు పనిలో, కరగిన తేనెమైనాన్నే నిరోధిగా వాడతారు.

resonance : *అనునదనం.*

restoration : *పునరుద్ధరణ.*

పాతదై పోయి కొంత శిథిలత పొందిన ఒక కళాఖండాన్ని మరమ్మత్తుచేసి చక్కబరచటం. లుప్తములైన భాగాలను మళ్ళీ జోడించి, ఆయాభాగాలలో వర్ణం పోయినచోట పూత నింపి, ఈ పనిని నిర్వహిస్తారు.

(చూ : *Conservation*)

restorer చూ : conservator

restrainer : *నిగ్రహిక.*

ఒక తైల చిత్రాన్ని శుభ్రంచేయటానికి ఉపయోగించే ద్రావణంతో కలిపివాడే ఒక ద్రవపదార్థం ద్రావణంలోని పటిష్ఠతవల చిత్రపు పైపొర వలిచివేసినట్లుగా ఊడిరాకుండా ఈ నిగ్రహిక అడ్డుకొంటుంది.

restricted palette or limited palette : *నిరుద్ధవర్ణ ఫలకం;నియమిత వర్ణ ఫలకం.*

కళాకారులు వాడే రంగులనుంచి, నచ్చిన రీతిలో, ఏరుకొన్న స్వల్ప సంఖ్యాకములైన రంగులు; ఇట్లా తీసుకొన్న వాటిలో ఒక్కొక్కప్పుడు ప్రాథమిక వర్ణాలూ, ఒక్కొక్క సందర్భంలో వర్ణమాలలోని రంగులూ చేరటం జరుగుతుంది. ఏదో ఒక నిర్దిష్ట చిత్రానికే ఈ విధంగా నిరుద్ధ వర్ణఫలకాన్ని ఒక కళాకారుడు వాడవచ్చు; లేదా ఒక అలవాటుగా దాన్ని గ్రహించి తాను చిత్రించే ప్రతిదానికీ అటువంటి వర్ణఫలకాన్నే వాడవచ్చు ఈవిధంగా వర్ణాలను నియమితం చేసుకోవటానికి కిందపేర్కొనేవిఏవైనాకారణాలుకావచ్చు.

1 దూర ప్రదేశాలలో ఆరుబయట చిత్రణకు నియత సంఖ్యలో వర్ణాలను తీసుకొనిపోవటంలో ఉండే సౌకర్యం. 2 ఒక క్రమ శిక్షణకు లోబడి ఉండటం (ఇది విద్యార్థి విషయంలో వర్తిస్తుంది] 3 సౌందర్య భావనను గురించి కళాకారుడికిగల ఒక ప్రత్యేకాభిప్రాయానికి నియత సంఖ్యగల కొన్ని రంగులే సరిపోవటం (చూ : *Brown sauce*) లేదా 4. రంగులు ఎక్కువ సంఖ్యలో ఉండటం. 12 వర్ణద్రవ్యాలకు తక్కువగా ఉండే దాన్ని నిరుద్ధ వర్ణఫలకమనీ, 12 నుంచీ 15 వరకు ఉండే దాన్ని పూర్ణఫలకమనీ, 15 కు మించి ఉంటే విపుల ఫలకమనీ వ్యవహరించటం సమంజసం

restrike : *పునర్ముద్రణ.*

మొదటి ముద్రణలో ప్రచురించిన ముద్రాంకాలు అమ్ముడుపోయిన తర్వాత అందుకు సంబంధించి - బహు అనురూప ప్రక్రియకు చెందిన - ఫలకం, దిమ్మె, శిలాలేఖనం, కౌశేయ యవనికా తైజసం, డొల్లచ్చు, అచ్చు దిమ్మెలలో - దేనినైనా ఆధారంగా గ్రహించి రూపొందించిన ఒక ముద్రణం. మొదటి ప్రచురణకు చెందిన ముద్రాంకాలు, అలభ్యమై చాలా కాలమున్న తరవాత వెలువడే ముద్రణకు ఈ 'పునర్ముద్రణ' అనేపదం ముఖ్యంగా వర్తిస్తుంది [చూ : *Original print*]

rest-stick : చూ mahlstick

retable : చూ altarpiece

retardant : *విలంబిని; రోధకం.*

ఒక చిత్రంపైన పూతరంగులు పూసిన వెంటనే, గట్టిపడడంగానీ లేదా ఎండిపోవటంగానీ కొంత కాలంవరకూ ఆపటానికి ఆ పూత రంగులకు మొదట్లో కలిపే ఒక విధమైన అవరోధక ద్రవపదార్థం మూర్తిచిత్రకారులూ, ఇతర రీతుల చిత్రకారులూ తమ రచనలను, తైలవర్ణాలలో వరసగా రెండు మూడు రోజులు సాగించవలసిన ఆవశ్యకత ఉన్నప్పుడు ఇటువంటి విలంబినిని, పూతరంగులలో, ముందుగానే కలుపుతారు ఇటువంటి విలంబినులలో, ఎక్కువ ప్రయోజనకారిగా అత్యధిక సంఖ్యాకులు భావించేది లవంగతైలం. ఈ తైలపు కొద్ది చుక్కలను పూతరంగులకు కలిపితే చాలు, అది ఎంతో పనిచేస్తుంది. తక్కిన విలంబినులలో పేర్కొనదగినవి . దవనపునూనె, లవెందరునూనె, దేవదారు తైలం. పారిశ్రామిక రంగంలో, మాయలక్కపూతలు త్వరితంగా ఆరిపోకుండా ఉండటానికి ఆ లక్కరంగులలో బుటైల్ యసిటేట్ అనే రాసాయనిక ద్రవ్యాన్ని కలుపుతారు ఈ ద్రవ్యం చాలా ఆలస్యంగా ఇగిరిపోయే స్వభావం కలది.

retarding medium : *నిరోధక మాధ్యమం; విలంబక మాధ్యమం.*

retention of colour : *వర్ణ ధారణ.*

reticulation : *ఛిద్రజాలం.*

చిన్న చిన్న నెరియలు అల్లికగా ఉండటం వల్ల వలలాగా కనపడేది [చూ : *Crackle, Crazing*].

retouch or retouch varnish : *పరిస్పర్శని; పరిస్పర్శనీ వార్నిషు.*

డాంబరు లేదా వివర్ణనిరోధకమైన ఏదైనా ఇంకొకయక్షధూపపు పలచటిద్రావణం అసంపూర్తిగా నిలిచిపోయి ఎండబారిన తైలవర్ణ చిత్రంపై, తిరిగి పనిని సాగించదలచి, కొత్త రంగుపూతలను వేయటానికి ముందుగా ఆ చిత్రంపైన కళాకారుడు ఈ ద్రావణం చిలుకరిస్తాడు లేదా ఒకతూలికతో దానిని చిత్రంపై పూస్తాడు. ఈ పరిస్పర్శనివల్ల అదివరకే ఎండియున్న, లేదా క్రుంగియున్నచోట్లు తడిరంగుల గంభీరతను, సాంద్రతను పొందగలుగుతాయి. అందువల్ల కొత్తరంగుపూతతో వాటిని సరిదీర్చవచ్చు. ఈ పరిస్పర్శనిని తరచుగా వాడకుండా అత్యవసరమైనప్పుడే- అదికూడా చాలా పలుచగా - వాడటం గమనార్హం దీన్ని తరచుగా వాడితే అదనంగా వార్నిష్ పటలం చిత్రంపై చేరుకొని, చిత్రంలో పైపూతల కుదిరికరీతినే క్లిష్టం చేసే ప్రమాదం ఉంది

retreating colour : *తిరోగామి వర్ణం; పశ్చాద్గామి వర్ణం.*

retrospective exhibition *పునరాలోకన ప్రదర్శనం.*

retroussage : *పునరావిర్భూతి.*

reveal *వెలువరించు.*

reverse : *తిరస్తలం.*

ఒక నాణెం, పతకం, మొహరు, లేదా రెండుపక్కలా వివిధరచనలు కలిగిన ఒక ఫలకంవంటి రెండు వైపులుంటే ఎస్తువులలో, తక్కువ ప్రాముఖ్యంగల వైపుకు వాడేపదం. ఎక్కువ ప్రాముఖ్యంగల వైపును పురస్తలం అని వ్యవహరిస్తారు.

reversed : *విపర్యాయ.*

revive : *పునర్జీవీకరించు*

Rhenish school: *రేనీయ కూటమి.*

రోమనస్కయుగపు ఉత్తర భాగంలో, కోలోన్ నగరంలోనూ దాని పరిసరాలలోనూ కృషి సాగించిన కళాకార వర్గం. ఈవర్గంలో ప్రముఖుడు వెర్డూన్ నగరవాసి అయిన నికొలస్ అతడి బంగారు పనితనం, ఆయుగపు శిల్పకృషిలో రూపొందిన పెక్కురచనలకన్నా ఉదాత్తతలోను, విభావనలోను మిన్నగా పేరొందింది అతడి రచనలో ఎక్కువ రమణీయమైనది, ముగ్గురు రాజుల మందిరం (1200) అనేది. ఈనాడది కోలోన్ నగరంలోని చర్చిలో ఉంది రేనీయ కూటమికి చెందిన వేరొక కళాఖండం విజేతృమందిరం (1129). ఇది కాచమణి పనితనంతో నిర్మితం. ప్రస్తుతమిది క్సాంటెన్ నగరంలో ఉన్నది.

rhythmically : *లయబద్ధంగా.*

rhyton : *ఐన్మాని.*

ప్రాచీన గ్రీసుదేశంలో వాడుకలో ఉండిన చిత్రిత కలశ విశేషం. పానీయాలను సేవించటానికి దీన్ని వాడేవారు. బహుశః అతిప్రాచీన జాతులు నీటిని తాగటానికి వాడే బోలుకొమ్ము నుంచే, ఇది రూపపరిణతి చెంది ఉంటుందని చెప్పవచ్చు. పొట్టేలు, గాడిద, మేక, గరుడసింహం వంటివాటి తలలలో ఒకదాన్ని అనుకరించేట్లుగా ఈ కలశం రూపొందింపబడేది. దాని అలంకరణలో తరచుగా పచ్చి శృంగారపు చిత్రాలకు ప్రాముఖ్యం ఉండేది. క్రీ పూ 5వ శతాబ్దిలో ప్రాగ్దేశాలనుంచి ఇటువంటి కలశరచన ప్రక్రియ గ్రీసుకు చేరుకొన్నది.

ribbed groined vault : *స్వస్తికా ఖోదకం.*

rice paper : *తండుల పత్రం.*

రకరకాల చెట్లనుంచి లభించే నారలను, లేదా జిగురులను ముడిపదార్థాలుగా గ్రహించి ప్రాచ్య ఆసియాలో తయారుచేయబడిన-కళాకారులకు పనికివచ్చే-కాగితాలలో దేనికైనా ఈ పేరు వర్తిస్తుంది. ఈ పత్రం మృదువుగా చాలా పలచగా ఉంటుంది.

rich : *సుసంపన్న; మేలి.*

rich lime : *మేలిసున్నం.*

జిప్సం [కాల్షియమ్ సల్ఫేట్ అనే రాసాయనిక ద్రవ్యం] ఏ మాత్రమూ లేకుండా, కర్రీ పదార్థాలు చాలా తక్కువగా ఉండే, మంచి రకపు సున్నం. సద్యస్క చిత్రణలో గచ్చుపూతకు ఇది మాత్రమే ఉపకరిస్తుంది.

ridge : *నంవరం.*

గొగ్గురు (*Burr*) అనేదానికి పర్యాయపదం సూచీరేఖనం (*Dry point*)లో ఫలకపు అంచులలో ఇది కనవడుతుంది.

rigger : *నజ్జకం.*

ఒక విధమైన అక్షరతూలిక ప్రామాణికపు అక్షరతూలికయొక్క వెడల్పులో సగం వెడల్పు కలిగిన దీనికి పొడుగుపాటివి, మధ్యరకపువి, పొట్టివి అయిన రోమాలు ఉంటాయి.

rilievo schiacciato : చూ : Relief.

rilievo stiacciato : చూ : Relief.

Ripolin : *రిపోలిన్.*

ఇంటిలో నిత్యమూ ఉపయోగించే కాచమణి సామగ్రికి యూరపులో వాడుకలో ఉన్న వ్యాపార నామం ఇటువంటి వ్యాపారనామం గల సామగ్రిని ప్రసిద్ధ చిత్రకారుడు పికాసో వాడటంవల్ల, ఈ వ్యాపార నామానికి పేరు ప్రతిష్ఠలు లభించినవి

ritoccata : *పరిస్పర్శితం*

చిత్రంలో పరిస్పర్శన జరిపిన చోటు.

roasting : *భర్జనం.*

Roberson's medium . *రోబెర్ సన్ మాధ్యమం.*

'రోబెర్సన్' అనే పేరుగల ఒక వాణిజ్య సంస్థచేత 19వ శతాబ్దిలో తయారుచేయబడి, ఆ సంస్థకే దాని స్వామ్య స్వత్వములు ఏర్పడి ఉన్న ఒక పూతరంగు మాధ్యమం దీనిలో కోవల వార్నీషు, గసగసాల నూనె, తెల్ల మైనం చేరి ఉంటాయేమోనని తెలుస్తున్నారు.

rocaille : *శుక్తికం.*


ఆలిచిప్పలను, నీటిదెబ్బతిన్న శిధిల శిలల రూపాలను ప్రాతిపదికలుగ గ్రహించి సాగించిన ఆలంకారిక శైలి, రమ్యతను పెంపొందించటానికి ఇటువంటిది చాలానిడివిగా సాగేది ఫ్రాన్సుదేశంలో, అందునా ముఖ్యంగా లూయీ XV పరిపాలన కాలంలో, ఈ శైలి ప్రజల ఆదరణను విరివిగా ఆర్జించింది 'రోకోకో' అనే పదం బహుశః 'రొకైలీ' అనే పదంనుంచే రూపొంది ఉంటుందని అనుకోవటానికి అవకాశం ఉంది

rock-crystal : *పలుగురాయి; శిలాస్ఫటికం.*

ప్రాచ్య, పాశ్చాత్య దేశాలలో, చాలా కాలంనుంచీ, మలచటానికీ అధిరేఖనానికి వాడుకలో ఉన్న ఒక శిలా విశేషం రాసాయనికంగా దీని సంకేతం సిలికాన్ డయాక్సైడు; వాస్తవానికి ఇందులో మలచటం జరగదు ఒక లోహచక్రాన్నో, బరమానో ఉపయోగించి, ఘర్షక చూర్ణాన్ని తగినచోట్ల పట్టించి అరగదీయటం మాత్రమే ఇందులో జరుగుతుంది

rocker : *ఆందోళని.*

మధ్యచ్ఛవి ప్రక్రియలో వాడే ఒక పరికరం ఒక ప్రత్యేక రీతిక చెందిన ఉక్కుతో దీన్ని తయారుచేస్తారు. దీని ముందంచు కొద్దిగా వంగి, రంపపు వాదర కలిగి ఉంటుంది మధ్యచ్ఛవిలో, పలకం ఉపరితలం సన్నద్ధం చేయటానికి దీన్ని వాడతారు. ఈ పరికరానికే డోలిక (*Cradle*) అనే



ఆందోళని

పర్యాయ నామం ఉంది. ఫలకంపైన అటు ఇటు కదిలిస్తూ దీని పోనివ్వటంవల్ల, దీనికి ఆ విధమైన పేర్లు వచ్చాయి పలకంపై ఒక చోట దీన్ని ఉంచి ఆరు విధాలుగా (పెకి కిందికి, ఒక పక్కనుంచి ఇంకో పక్కకు, ఏటవాలు రీతులలో) కదలించటంవల్ల ఈ పరికరపు ఒక వ్రేటు (*stroke*) పూర్తి అవుతుంది. మధ్యచ్ఛవిలోని ఫలకపు ఉపరితలాన్ని చక్కగా గోకివేయటానికి ఇటువంటి వ్రేటులు ఎన్నో కావాలి.

rock soap : *రాతిసబ్బు.*

rococo : *కర్కరిక.*

18 వ శతాబ్దంలో యూరపులో-అందునా ముఖ్యంగా ఫ్రాన్సు దేశంలో లూయీ XV పరిపాలనాకాలంలో-ఆదరణ పొందిన ఒక కళాశైలి గృహాభ్యంతరపు అలంకరణకు కూడా ఇది ఆ కాలంలో వినియుక్తం ఇటలీ దేశంలో వ్యాప్తినొందిన బరోక్ చిత్రణలో కనపడే వక్రరేఖా బద్ధములూ విపులములూ



కర్కరికా శైలి. రతీదేవి స్నానము, జాటికపై తైలచిత్రణ, రచయిత ఫ్రాంకాయిన్ బౌచర్ [1703- 770]

అయిన రూపాలకు లాలిత్యాన్ని, మిసిమిని, రంజకతను కల్గించి, సంక్షిప్తం చేయగా ఇది రూపొందింది లూయీ XIV కాలంలో ఆదరణ పొంది, వెర్సెయిల్స్ రాజప్రాసాదంలో లక్షితం అయిన గురుతర, అలంకృతి మయ సాంప్రదాయక కళాశైలికి ప్రతిక్రియగా ఈ కర్కరికాశైలి రూపొందింది. రాజాస్థానపు విలాసమయ జీవనం తాలూకు రసమయ సుపరిచిత దృశ్యాలను చిత్రించటానికి ఈ శైలి వినియుక్తం. ఒక్కొక్కప్పుడు పశుపాలక జీవన పరిసరాలను భూమికగా గ్రహించి, ఇటువంటి దృశ్యాలనే చిత్రించటం కూడా జరిగేది. కృత్రిమత, శోభ దీనిలోని ప్రముఖ లక్షణాలు ఈ శైలిని సమర్థించి వాడుకలోకితెచ్చిన ప్రముఖులలోని కొందరు· 1 జీన్ ఆన్‌టోయిన్ వాటో [1684-1721], 2. ఫ్రాంకోయిస్ బౌచర్ [1703-1770], 3 జీన్ ఆనోరి ఫ్రాగోనార్డ్ [1732-1806], ఈ శైలివల్ల ఆనాటి శిల్పం లాలిత్యాన్ని ఆర్జించటమేగాక ప్రమాణంలో సైతం సూక్ష్మతను పొందింది ఇటువంటి పనితనానికి క్లోడియన్ [1738-1814] యొక్క శిల్పకృతిని లక్ష్యంగా పేర్కొవచ్చును.

ఇటలీదేశంలో కర్కరికాశైలి సాధించిన ఉత్కృష్టతకు జియోవాన్ని బట్టిస్టా టియెపోలో (1696-1770) సాగించిన రచన ఒక మేలి లక్ష్యం.

roller : ఆవర్తిని

ఉల్బణముద్రణ ప్రక్రియలోవాడే సంవర్తినికి పర్యాయనామం

2 శిలాలేఖన ప్రక్రియతో వాడే ఒక పరికరం ఇది అప్పడాల కర్రలాగా స్థూపాకారంలో ఉండి, రెండు పక్కల పట్టుకోవటా

నికి అనువుగా చేవట్టుల అమరిక కలిగి ఉంటుంది. ఆ చేవట్టుల సాయంతో శిలాలేఖన ఫలకంపై ఆవర్తలేపనం జరుపుతారు. గట్టిజాతి కర్రతో దీన్ని తయారు చేస్తారు. స్తూపభాగం చుట్టూనూ ఒక ఉన్నిగుడ్డను గట్టిగ కప్పి బిగించి, అందుపైన మృదువైన దూడ చర్మాన్ని, కడతారు. కొత్తగా తెచ్చిన ఆవర్తినిని వాడవలసి వచ్చినప్పుడు దాన్ని శిలావార్నిషుతో బాగుగా ముంచి, నానబెట్టి చక్కబరచి తప్పనిసరిగా సన్నద్ధం చేయాలి. (చూ : *Rolling up*)

roller mill : *తిరుగలిమర; తిరుగుడు మర.*

కళాకారులు వాడే తైలవర్ణాలకుగాను, ఒక వాహకంలో వర్ణద్రవ్యాలను చక్కగా కలపటానికి ఉపయోగించే యంత్రవిశేషం ఆత్యాధునికమైన ఇటువంటి మరలో అయిదు ఉక్కు ఆవర్తినులు (రోలర్లు) ఉండును. ఇవి అన్నియు నిలువుగ అమర్చి ఉంటాయి ఈ మరలోని ప్రతి ఆవర్తినిద్వారా నీరు ప్రవహించే వసతి ఇందులో ఉంటుంది. అందువల్ల ఆ ఆవర్తిని వేడి యెక్కదు. ఈ ఆవర్తినులలో మొదటిది చాలా మెల్లగా తిరుగుతుంది. ఆ తరవాత వానిలో ప్రతి ఒక్కటీ తనకు ముందున్న దానికన్నా ఎక్కువ వేగంతో తిరుగుతుంది. వర్ణద్రవ్యాన్ని, తైలంతో కలిపి, పిండివాటంగా తయారుచేసిన తరవాత మొదటి రెండు ఆవర్తినుల మధ్య దాన్ని ఉంచి రుబ్బి, రెండు-మూడు రోలర్లమధ్యకు తీసుకుని వస్తారు. ఆ విధంగా అన్ని రోలర్ల మధ్య రుబ్బిన తరవాత అయిదో రోలరునుంచి దాన్ని ఒక బద్దవంటి పరికరంతోగాని, వైద్యుల కత్తివాదరతోగాని గోకివేస్తారు. అయితే సాధారణంగా వాడే తిరుగలి మరలో ఆవర్తినులు నిలువుగాకాక, అడ్డంగాఉంటాయి వాటి సంఖ్యకూడా 5 గాక మూడుగానే ఉంటుంది. ద్రవరూపంలో ఉన్న వర్ణద్రవ్యాలను రుబ్బి కలపటానికి వాడేది బంతిమర (*Ball mill*).

rolling up : *ఆవర్త లేపనము.*

శిలాలేఖన ప్రక్రియలో శిలపై సిరాను పట్టించటానికి అవలంబించే ఒక విధమైన ప్రక్రియ. శిలాలేఖనానికి అవశ్యకమైన సూచీలేఖనం, అతికింపు, అదనపు బంకను కడిగివేయటం ముగిసిన తరవాత, రాతిపైని ఆలేఖనాన్ని కర్పూర ద్రావకంతో కడుగుతారు. దీనివల్ల ఆ ఆలేఖనమే మాయమయినట్లు కన్పడ్డా, రాతికి బాగాపట్టి దానిచే గ్రసితమైన మేదోయుతపు ఆమ్లపుపొర, శిలోపరితలంలో అంటుకొనే ఉంటుంది అప్పుడు శిలపై స్పంజిని ఉపయోగించి చెమ్మగిలజేసి, అచ్చు సిరాను ఆవర్తినితో పట్టిస్తారు. ఈ విధంగా ఆవర్తినిని [రోలరును] వాడటంవల్లనే ఈ ప్రక్రియకు ఆవర్తలేపనం (*Rolling up*) అనే పేరువచ్చింది. చెమ్మగిలి గ్రహణాక్షమమైన తావులు సిరాను గ్రహించక ఆవలికి నెట్టగా, ఆలేఖనం ఉన్న తావు సిరాను గ్రహిస్తుంది. ఆవర్తిని యొక్క ఒత్తిడివల్ల సిరాలోని కొవ్వుఆమ్లాలను రాయి చక్కగ గ్రసిస్తుంది [ఒక ఉపరితలం తనపై ఉన్న ఒక పస్తువును బాగా గ్రసించాలి అంటే

అందుకు ఒత్తిడి, ప్రేరేపకంగా, ఉపక రిస్తుంది].

roman : రోమన్; *ఋజుక*.

పాశ్చాత్యలిపిలో అక్షరాలు వ్రాసేవిధంలో 15 వ శతాబ్దిలో తీసికొనివచ్చిన ఒక విధమైన ఖత్తు లేదా వ్రాతరీతి. మధ్యయుగాలలో సర్వత్రా వ్యాప్తిచెందిన గోథిక లేఖనరీతిని అవతలకు నెట్టేసి ఈ రోమనీ ఖత్తు ముందుకు రావటంలో, ఆ కాలపు మానవతావాదం (*Humanism*) ముఖ్యపాత్ర నిర్వహించింది. మొదట్లో ఈ రోమన్ ఖత్తుకు ప్రాక్తనం (*Antiqua*) అనేపేరుండేది అతిప్రాచీనపు లాటిన్ లిపిలోని గొలుసుకట్టు వ్రాతపద్ధతినుంచి, క్రీ. శ 9 వ శతాబ్దిలో, రూపొందిన కరోలింజియన్ జిలుగురాత పద్ధతే రోమన్ పద్ధతి వ్రాతగా పరిణమించటంవల ఈ 'ప్రాక్తనం' నే పేరు రోమనీ ఖత్తుకు కలిగింది. ఈ వ్రాతలో అక్షరాలు చక్కగ విశదరీతిలో ఉండటమేగాక, అవి గుండ్రంగాను ఉండేవి; అందువల్ల గ్రంథాలు రాయడానికి ఇవి బాగా ఉపకరించాయి. 15 వ శతాబ్ది అంతంలో 'ముద్రణ' యూరపులో విస్తరించటంతో, ఈ రోమన్ ఖత్తుకు చెందిన అక్షరాలను ఒక 'ముద్రారీతి'గా గ్రహించటం జరిగింది. అందు వల్లనే నేడుకూడా ముద్రారీతులలో ఈ రీతికే వ్యాప్తి ఎక్కువ. ఈ అక్షరాలకు వరవడి దిద్దినవి, ప్రాచీన రోమన్ లిపిలోని అక్షరాలు—అంగునా ముఖ్యంగా రోము నగరంలో కనపడే ఒకానొక స్తంభశాసనంలో ఉన్న అక్షరాలు, ఆ స్తంభ శాసనాన్ని వెలయించిన వాడు ట్రోజన్ అనే పాలకుడు (క్రీ శ. 105-113)

కాని 'రోమన్' అనే పదం నేడు అచ్చు పని రంగంలో వేరే తీరుగాకూడా వాడబడు తున్నది ఏ ముద్రారీతి (*Type*) కి చెందిన అక్షరాలైనా అవి నిట్టనిలువుగా కుదిరి ఉన్న ప్పుడు వాటిని రోమన్ రీతి అనీ, పక్కకు వాలి ఉన్నప్పుడు 'ఇటాలిక్' రీతి అనీ వ్యవ హరించటం పరిపాటిగా ఉన్నది.

Roman art : రోమక *కళ*.

రోము నగర రాజ్యంలోనూ, ఆ రాజ్యపు వలసలలోనూ క్రీ పూ. రెండో శతాబ్ది ఉత్త రార్ధం మొదలుగా క్రీ. శ. 4 వ శతాబ్ది అంతం వరకూ వర్ధిల్లిన కళావిశేషం. రోమన్



రోమక కళ కాంస్యమున రూపితమగు ఒక యువకుని ఉరస్కము, క్రీ శ. మొదటి శతాబ్దపు పూర్వార్ధమునకు చెందినది.

నాగరికత, విభిన్న మూల స్రోతస్సులనుంచి రూపుగొన్న రీతిగానే, రోమన్ రీతియు విభిన్న ప్రాంతాలనుంచి మూల భావనలను, సాంకేతిక రీతులను గ్రహించింది అందునా గ్రీకులకున్నూ, ఎట్రుస్కనులకున్నూ, ఈజిప్టు వాసులకున్నూ ఆ కళ ఎంతో ఋణపడింది. వీరిలో తక్కిన వాటికన్నా రోమన్ కళపై, గ్రీకుల ప్రభావం చాలాఎక్కువ. ఇట్లా ఎన్నో ప్రాచీన రీతులచే ప్రభావితమయికూడా రోమన్ కళ, తనదైన రోమన్ శైలిని సైతం సృజించుకోగలిగింది, ముఖ్యంగా తనదైన ఇటువంటి శైలిని, మూర్తి చిత్రణలోను, ఉల్బణ శిల్పంలోను, రోమన్ కళ ప్రదర్శించింది. ఉరస్క శిల్పాలున్ను వ్యక్తిత్వ విశిష్టతలను, వాస్తవికతను ప్రదర్శిస్తూ, భావ గర్భితాలుగా ఉండటం ఇందులో కనవడుతుంది. కాని క్రీ. పూ ఒకటో శతాబ్ది అంతమయ్యేనాటికి, గణతంత్ర భావన సన్నగిల్లి, రోమన్ సామ్రాజ్యం రూపుగొన్నది. ఇక అప్పటినుంచి చక్రవర్తికి దైవత్వం ఆపాదించటం పరిపాటి అయింది. అందువల్ల, అటువంటి చక్రవర్తుల మూర్తులను మలచటంలో ఒక విధమైన ఆదర్శరూప భావన, శైలీకరణ చోటు చేసుకొన్నాయి ఇక ఉల్బణ శిల్పం ఆ కాలంలో ఒక నవీన ప్రవృత్తిని ఆర్జించి, ప్రముఖ చారిత్రక విషయ కథనానికి సాధనంగా ఉపకరించింది విజయతోరణాలపైనా, జయస్తంభాలపైనా, విభ్రమంగొల్పుతూ, కళ్ళకు మిరుమిట్లుగొలిపే పూజావేదికలపైనా, ఇటువంటి విషయ కథనం ఉల్బణరీతిలో, శిల్పంలో రమ్యంగా సాగింది ఈ ఉల్బణ శిల్పాలలో కొన్నిట వివిధ మూర్తుల అమరికలో ప్రాదేశికమైన వ్యత్యస్తత పాటించబడింది. అట్లా కాక కొన్నిటిలో భూమికను, ప్రకృతి దృశ్యమయంగా చేయటం కనవడుతున్నది; భూమికను ఏ విధంగానూ తీసివేనిరీతిలో శిల్పంలో పురోభూమికూడా సమలంకృతం. ఇటువంటి పరిసరాలలో రూపితమయ్యే ఉల్బణ శిల్పం వాస్తవికతను ఒలుకబోసేది. రోమన్ కళలోని కుడ్యచిత్రణ మొదట రెండాయతనాలు స్ఫురింపజేసేదిగానే ఉండేది. కాని కాలక్రమాన వాస్తు నిర్మాణాదులను అందులో తెలియజేయటానికోసం, అందుకు తగిన దృష్టి ప్రక్రమగతులను, తదనుకూల రూపాలను సృష్టించటం మొదలై తత్ఫలితంగా గంభీరతను, లేదా లోతును భ్రాంతిగా కల్పించటం జరిగింది. చిత్రంలో అలీకతను కనపడచేయటానిక కాంతిని ఉపయోగించుకొన్న ఘట్టాలుకూడా ఉన్నాయి. అయినా కాంతిపాత పరిణామాలను సరిగా అనుశీలనం జరపటంగానీ, సువ్యవస్థితరీతిలో వెలుగు నీడలను ఉపయోగించటంగానీ జరిగిందిగాదు. ఫలక చిత్రణలుకూడా ఆనాడు ఉండేవి కాని మొత్తంమీద రోమన్ కళాకారులు రచించిన చిత్రాలు దాదాపుగా అన్నీ కూడా గ్రీకుల రచనలకు ప్రతికృతులే అని చెప్పవచ్చును.

Romanesque : రోమనస్క.

యూరపీయ కళలో గోథిక శైలి రూపొందటానికి సన్నిహిత పూర్వకాలంలో, వర్ధిల్లిన కళారీతికి చెందిన విశేషణం. రచ

యితలలో కొందరు క్రీ. శ. 7వ శతాబ్దికి చెందిన వాటిని సైతం రోమనస్కములని అనే వారు. కాని కొందరు 11వ శతాబ్దినుంచి మాత్రమే ఈ కళారీతి బయలుదేరిందని భ్రమి స్తారు. క్రీ. శ. 1200లో గోథికశైలి రూపొంది రోమనస్కరీతిని దూరంగా నెట్టి వేసింది. ఈ రోమనస్క శైలి క్రైస్తవా లయాలకొరకై, వాటిచే ప్రోత్సహించబడింది. అయితే ప్రాంతభేదాలను అనుసరించి వైవిధ్యం అందులో ఎక్కువగా చోటు చేసుకొన్నది.

ఆ కళారీతికి చెందిన చిత్రలేఖనం, ఆనాటి వ్రాతప్రతులలోని గ్రంథచిత్రణలో కనపడు తున్నది సమలంకృత రేఖాలక్షణం ఇందులో కనపడుతుంది బైజాంటైన్ (తూర్పు రోమన్ రాజ్యపు) ప్రభావం ఇందులో కొంత ఉంది. భిత్తిచిత్రణా, చిత్రాస్తరాలు ఈ కాలంలో ప్రజా దరణను ఆర్జించాయి

పృథుల శిల్పరచన పునరుద్ధరణ పొంద టం ఈ కాలపు ఒక ముఖ్యలక్షణం వాస్తు వుకు సైదోడుగా, అలంకరణకోసం, ఉల్బణ శిల్పములకూ, శిల్పం ఆనాడు వినియుక్తం. కాని కుడ్యకోష్ఠాలకు వెలుపల పెద్ద శిలా మూర్తులు ఏవీ ఆనాటివి కానరావు. స్థానక మూర్తులు వర్తుల శిల్పంలో ఏవైనా ఉన్నా అవి అన్నీ లోహనిర్మితాలే.

రోమనస్క కళకు ఆలంబనాలైన చర్చి లలో వలయితములైన తోరణాలు, ఖోద కాలు, స్తంభాల కన్నా ఎక్కువగా అర్ధ స్తంభాలూ, విరివిగా పృత్తాచ్ఛాదనలూఉండేవి ఈ కాలంలోనే స్వస్తికా ఖోదకము రూపొందించబడింది. అదే ఆ తరవాత గోథిక వాస్తువులో ప్రముఖాంగంగా మన్నన పొందింది.

Romanists : రోమనీయులు.

ఇటలీదేశవాసులు కాకపోయినా, రోమునగ రపు ప్రాచీన కళావైభవంవల్లనూ, అక్కడి ప్రాక్తన కళాఖండాలవల్లనూ ఆకర్షితులైన వారలకు ఈ పదం పూర్వం వ్యవహృతం. ఇటాలీయకారులు (*Italianizers*) అనే పదం కూడా ఇటువంటి అర్థంలో ప్రయుక్తమైంది. 16వ శతాబ్దంలో రోమునగరాన్ని దర్శించి, అక్కడి పునరుజ్జీవన కళను గ్రహించి, తమ దేశీయ కళను దానివల్ల ప్రభావితం చేసిన ఫ్లెమిష్ కళాకారులకు, ఈ పేరును ఆ కాలంలో ముఖ్యంగా వాడటం జరిగింది. ఇటువంటి రోమనీయులలో ప్రముఖులుగా లెక్కించదగినవారు : 1 జాన్ గోసార్ట్ (ఇతడికి మబూసే అనే మరొక పేరు ఉన్నది) 2 ఫ్రాన్స్ ఫ్లొరిస్ డి వ్రీంట్, 3 బార్తులోమ్యూస్ స్ప్రాంగర్.

'రోమనీయ' అనే పదం-అందుకు చక్కగ సరిపడకపోయినా-రోమునగరం చేత ముగ్ధులై, తమకు ఆ నగరంపైగల గౌరవాదరణలను తెలపటానికి ఆ నగరపు దృశ్యాలను-అందునా ముఖ్యంగా అక్కడి ప్రాచీన కాలపు మహనీయ కళాఖండా వశిష్టా లను-తమ చిత్రరచనలలో రూపించిన వారికి కూడా చెల్లుబడి అవుతున్నది.

Roman linen : రోమనీయ వల్కలం.

ఇటలీదేశంలో 17, 18 వ శతాబ్దాలలో జేమగ్గాలమీద నేసిన నారగుడ్డకు, కొన్ని సందర్భాలలో వాడే నామవిశేషం.

Roman ochre : రోమన్ గైరికం.

పీతగైరికంలో ఒక కోవకు చెందింది; కవోష్ణస్థాయి కలది; ప్రాచీనకాలపు రోములో వాడుకలో ఉండిన గైరికంకూడా ఈ పేరు తోనే వ్యవహృతం

Roman sepia . రోమనీయ మీనకం.

తప్త స్విన్నతతోగానీ, మాంజిష్ఠ శోణంతో గానీ మీనకాన్ని కలిపి, కవోష్ణతను ఎరుపు దనాన్ని కలిగింపగా ఏర్పడే వర్ణ విశేషం

romantic : కాల్పనిక.

romanticism : కాల్పనిక వాదం.

ఒక కళావాద విశేషం వ్యక్తిగతమూ, ఉద్వేగాత్మకమూ, నాటకీయత ఉట్టిపడేది అయిన మార్గానికి ఎక్కువ ప్రాముఖ్యం ఈ వాదావలంబకులు ఇస్తారు పాతబడిపోయిన సారస్వత విషయాన్నో, చారిత్రకోదంతాన్నో, అపూర్వ సంఘటననో తమ రచనకు ఇటువంటివాటి వస్తువుగా గ్రహిస్తారు. అప్పటి వరకు వ్యాప్తిలో ఉండిన నవ్య సాంప్రదాయికతా వాదపు నియమ నిష్ఠలతో విసుగెత్తి, సమకాలీన యుగపు విప్లవ భావనలను తగిన రీతిగా వెల్లడించటానికి కళాకారులు చేపట్టిన సాధనంగా 19 వ శతాబ్దిలో ఈ వాదం మొదలైంది. చిత్రలేఖనంలో కాల్పనిక



కాల్పనికవాదం సింహముల వేటాడుట [1838], రచయిత యూజీని డెలక్రాయ్

వాదానికి రూఢతను కల్పించిన వారిలో ఫ్రాన్స్‌దేశీయులు యూజినీ డెలక్‌రాయ్ (1798-1863), థియోడోర్ జెరికాల్ట్ (1791-1824) అనే వారూ, ఆంగ్లదేశీయుడైన జె. యం. డబ్ల్యు, టర్నరూ ప్రముఖులు శిల్పంలో అటువంటి దానికి ఆదరణ కల్పించినవారిలో ఫ్రాంకోయిస్ రూడ్ (1784-1855) అంటోయినీ-లూయీబార్యే [1795-1875] గణనీయులు ప్రామాణికతావాదాన్ని, కాల్పనికవాదాన్ని-కళా, వాస్తు రంగాలకు సంబంధించి నంతవరకు - పరస్పర వ్యతిరేకాలని కళేతిహాసకులు, భావించటం పరిపాటి అయింది. అయితే ఒకే ఒక కళాకారుడి రచనలోగాని, ఒక సంప్రదాయంలోగాని ఈరెండు వాదాల ప్రభావములునూ కనపడటం ఉన్నది.

Roman white : *రోమన్ శ్వేతం.*

తెల్లసీసానికి పర్యాయనామంగా పూర్వ కాలంలో వాడుకలో ఉన్న పదం

rondel or rondelle : *మండలిక.*

1 వృత్తాకారంలో ఉండే ఒక కళా ఖండం, వస్తువు, ఒక కళా ఖండంలో వృత్తాకారంలో తీరి ఉండే ఒక భాగం

2 కాచచిత్రణలోని వృత్తాకార కాచానికి ఇది నిర్దిష్టరీతిలో ప్రయుక్తమవుతున్నది.

rose famille : *పాటలికా వర్గము.*

చీనీయ పింగాణి పాత్రలలో ఒక ప్రత్యేకపు తరగతికి చెందినవి బహువర్ణాలను ఉపయోగించి ఇటువంటి పాత్రలపై పుష్పాకృతులను చిత్రించేవారు. ఆ వర్ణాలలో ఎరుపులును, పాటలములునూ ఎక్కువగా ఉండేవి.

rose madder . *పాటలీ మంజిష్ఠ.*

మంజిష్ఠ రంజకానికి కళాకారులు వాడే వ్యవహారనామం

rosemary, oil of : *దవనపు నూనె.*

rosenstiehl's green . *రోజెన్‌స్టీల్ హరితం.*

మాంగనీజ్ హరితానికి పర్యాయనామం.

rose pink : *పాటలీశ్వేతం.*

బ్రజిల్‌వుడ్ రంజకాన్ని న్యూనపరచటం వల్ల లభించే ఒక బలహీన, చలవర్ణం

rosewood : *పాటలీదారువు.*

రంపపుకోత పడినప్పుడు గులాబివాసన విరజిమ్మే ఒకానొక వృక్షవిశేషం ఇది పేటికా నిర్మాణానికిన్నీ, గృహోపకరణ రచనకున్నూ పనికివస్తుంది

rotogravure : *భ్రామకాధార ముద్రణ.*

rosin : రోచని.

ఒక విధమైన యక్షధూపం, దేవదారుజాతి వృక్షాలలో కొన్నిరకాల వాటినుంచి ఇది లభిస్తున్నది. యు.స్టే.లో నైరుతి ప్రాంతంలో ఇటువంటి వృక్షాలు విస్తారంగా పెరుగు

తున్నాయి అంత విరివిగా కాకపోయినా ప్రపంచంలో తక్కిన ప్రాంతాలలోనూ ఇటు వంటివి ఉన్నాయి. ఆ చెట్ల బోదెలదగ్గర గంట్లు పెట్టగా, వెలికి నిర్యాసమొకటి స్రవిస్తుంది. దీనిని తూసి బంక (*gum thus*) అంటారు దీన్ని మరగ కాచినప్పుడు ఆవిరిగా వచ్చే దానిని శీతలీకరిస్తే కర్పూరద్రావకం లభిస్తుంది బాగా మరిగిన బంకలో చివరకు ఘనరూపంగా రోచని మిగిలి ఉంటుంది. ఇట్లాకాక ఆ చెట్ల మొద్దులను, పట్టెను సన్నటి ముక్కలుగా చేసి ఆభిధవనం (*Distillation*) చేసినప్పుడుకూడా రోచని లభిస్తుంది. వార్నిషులలోగాని, పూత రంగులలోగాని రోచనిని కలిపినప్పుడు కొన్ని అవాంఛనీయ పరిణామాలు కలుగుతున్నాయి. అయితే లభించే ముడిపదార్థాలన్నింటిలో కారు చౌకగా లభించేది ఇదే కావడంవల్ల దీన్నే పై వాటిలో కలపడం పరిపాటి అయింది కొన్ని దోషాలుండటం యథార్థమే అయినా వివిధ అధిసక్తముల కొరకున్నూ అధిముద్రలకున్నూ ఇతర యాంత్రిక ప్రయోజనాలకున్నూ రోచని చాలా ఉపకరిస్తున్నది.

Ross board *: రాస్ బోర్డు;*

రాస్ ఆస్తరము.

ఉల్లేఖన ఫలకాలుగా వినియుక్తములయ్యే కొన్ని సిద్ధఫలకాలకు-విభిన్నపు పరిమాణాలలో లభించే వాటికి-ఉపయోగించే వ్యాపార నామం.

rouge : *రాగిక.*

ఎర్రని ఇనుప భస్మాన్ని పొడి చేసినప్పుడు లభించే చాలా తరగతుల మృదు చూర్ణాలలో దేనికైనా ఈ పదం వర్తిస్తుంది. లోహాలకు మిసిమి కల్గించటానికి దీన్ని వాడతారు. అందువల్లనే దీనిని మిసిమి రాగిక (*polishing rouge*) అనికూడా వ్యవహరిస్తారు స్త్రీలు ప్రసాధనసామగ్రిలో వాడే రాగికను పైచూర్ణాలకన్నా ఎక్కువ ఉజ్జ్వలత కలిగిన వివిధ రంగద్రవ్యాలనుంచి తయారు చేస్తారు. రాగికలాగానే మిసిమి కలిగించటానికి వాడే హరిత రాగిక (*green rouge*) కు రాసాయనిక నామం క్రోమియం ఆక్సైడు

rouge flambe . *ఉల్కా రాగిక.*

1 నీలివాక చాయ కలిగి, ఎర్రమచ్చలు గాఢంగా కలిగిన ఒక విధపు పన్నెకు పేర్లు

2 ఆ రంగులోనే ఉండే ఒక ప్రాచీన చీనీయ పింగాణి

roughcast *: స్థూలేరితం, గరుకుపట్టు.*

1 మొరటుగా కర్కరిత సుధామృత్తికతోగాని సుధాపిష్టంతోగాని రూపొందించబడింది; చక్కజేయబడక అశ్రద్ధగా అపతల ఉంచే సుధాపిష్టక రచన.

2 మార్దవ ప్రక్రియలలో, ఆవంలో పడవేయటానికి ముందే, మొరటుగా ఉండే ఉపరితలాలతో రూపొందించిఉంచే మృణ్మయ సామగ్రి.

3 శిల్పంలో, తీవ్రపు మెరుగుదిద్దకుండా పరిష్కరణ ఏదీ చేయకుండా మొరటుగా రూపొందించిన స్థూలాకృతి.


roughhew : స్థూలచ్ఛేదనం.

శిల్పంలో ఒక విధమైన మలచేపని. రూపానికి నిర్దిష్టతను చేకూర్చటంతో తొలిమెట్టుగా గాని, ఒక విధపు సాంకేతిక ప్రక్రియారీతిగా గాని స్థూలరీతిలో, వివరాలకు చోటీయక మలచటం.

roughness : *గరుకుదనం; కర్కశత; కరుకుదనం.*

roulette : చక్రిక.

ముద్రాంకనాల తయారీ అంతఃపాతి ప్రక్రియలో జరిగేటప్పుడు ఒక ఘట్టంలో ఉపయుక్తమయ్యే ఒక విధపు పరికరం. దీని పిడికి కొనయందున పరిభ్రమించగల ఒక చక్రం వంటిది అమర్చి ఉంటుంది. ఈ చక్రపు



చక్రిక పైనుండి దిగువకు-చక్రిక, ఖటీవ్యావర్తిని; జటాచక్రం.

అంచు ఱంపపువాదరలో ఉంటుంది. దీని సాయంతో రాగిఫలకంపై బిందురేఖలను, బిందుమయ ప్రదేశాలను ఏర్పరచటానికి వీలుంది. అర్ధస్థాయులు వాంఛనీయాలు కావటంవల దానికోసం మూర్తిచిత్రాలకూ ఇతర విధ చిత్రాలకూ ప్రత్యుత్పాదనలు తయారు చేయటంలో-మధ్యచ్ఛవి రేఖాశిల్ప ప్రక్రియలు ఆదరణ పొందినకాలంలో-ఈ చక్రికను తరచుగా వాడుతుండేవారు. సూచీ లేఖనం, జలచ్ఛవి మొదలైన ప్రక్రియలలోనూ ఇది వాడబడుతున్నది కొందరు గ్రాఫిక కళాకారులు దీన్ని ఉపయోగించి, గణనీయ ఫలితాలు సాధించగలిగినా, చాలా మంది ఈ పరికరాలను వాడటానికి ఇష్టపడరు. ఈ చక్రిక వల్ల రూపొందే బిందు వ్యవస్థలలో ఏ రెండు బిందువుల మధ్యనైనా దూరం ఏకరీతిలోనే ఉండటంవల్ల, వైవిధ్యానికి, అందులో చోటు లేదని వారు దాన్ని నిరసిస్తారు.

ఈ చక్రికను, దీని రూపాంతరాలే అనదగిన మరి రెండింటిని, ఖటికారీతి ప్రక్రియలో, అతిసాంద్రంగా బిందురేఖలను, బిందుమయ ప్రదేశాలను రూపొందించటానికి-వాడతారు. ఆ రూపాంతర పరికరాలే ఖటీవ్యావర్తిని (*chalk roll*), జటాచక్రం (*matting wheel*) అనేవి. ఖటీవ్యావర్తినిలోని చక్రాన్ని, జటాచక్రపు చక్రాన్ని చక్రికలోని చక్రం కన్నా ఎక్కువ బొద్దుగా రూపొందిస్తారు వాటి వాదరలలోని గొగ్గుల సంఖ్య కూడా ఎక్కువే.

Royal Academy of Arts : *రాయల్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్.*

లలిత కళలను పెంపొందించటానికై 1768లో ఇంగ్లండులో సంస్థాపితమయిన

ఒక సంఘం ఒక శతాబ్దకాలం, బ్రిటన్‌లోని ఏకైక కళా శిక్షణ కేంద్రంగా అది రాణించింది. దీనిలోని సభ్యులలో ప్రతిఒక్కనికీ తన నామం చివర *R. A* (ఆర్. ఏ) అనే సంకేతాక్షరాలను అనుసంధించుకొనే అధికారం ఉంది.

royal blue *ముదురు నీలిమ.*

దీనిని ఒక ప్రత్యేక వర్ణద్రవ్య మనటం కన్నా ఒక వన్నెగానే ఇది పరిగణనీయం ఒక విధపు అతి సౌగరిక నీలిమకుకూడా అప్రామాణికపు పేరుగా ఇది వాడుకలో ఉన్నది

royal green : *ముదురు హరితం; రాజహరితం.*

క్రోమ్ హరితానికి గల వివిధ పర్యాయ నామాలలో ఇది ఒకటి.

royal red *ముదురు ఎరుపు.*

ఒక విధపు సంయోజిత కార్బనిక వర్ణద్రవ్యం; సూర్యకాంతి తగలగానే రంగు మాసిపోతుంది.

royal scarlet . *ముదురు శోణితవర్ణం*

ఉజ్జ్వలమై ఉండికూడా చలస్థిరంగా లెక్కకువచ్చే ఎర్రని రంజక వర్ణ ద్రవ్యం, ఒక సంయోజిత రంగద్రవ్యంనుంచి దీన్ని తయారు చేస్తారు

rubber cement : *రబ్బరు సిమెంటు.*

బెంజోల్‌లోగాని, దానిని పోలిన ఇతర ద్రావణాలలోగాని, బాగా కలిపినప్పుడు తయారయ్యే జిగురబ్బరు; జిగటగా, ద్రవ రూపంలో ఇది ఉంటుంది అధిసక్తకంగా ఇది బాగా పనికి వస్తుంది. అయితే తాత్కాలిక ప్రయోజనాలకు మాత్రమే ఉపకరిస్తుంది. కొద్ది కాలంలోనే నలుపువాక గోధుమరంగుగా మారి అది అధిసక్తక గుణాన్ని కోల్పోతుంది బద్ధలేఖ్యం (*frisket*) లో అధిసక్తక భూమికగానూ రేఖాశిల్పంలో నిరోధిగాను ఇదవిస్తృతంగా ఉపయోగంలో ఉంది. రేఖాశిల్పంలోనేగాదు, నీటిరంగుల చిత్రణ, జవుళి అద్దకం మొదలైన వాటిలోనూ, రంగు తగలవలసిన ఆవశ్యకతలేని అన్ని చోట్లనూ నిరోధిగా దీన్నే వాడతారు దీనిని పట్టించటం చాలా సులువైన పని, అందువల్ల కాగితంలో మడతలేవీ ఏర్పడవు కాగితం కుంగదు; మెలి తిరగదు; దానితో అవసరం తీరిన వెంటనే వేలితో సులభంగా దాన్ని ఊడదీయవచ్చు.

rubber mould · *రబ్బరు సంయానం.*

పోతపనివల్ల రూపాన్ని సాధించే శిల్ప ప్రక్రియలో సంయానానికై సుధాపిష్టాన్ని వాడటానికి బదులుగా ఉపయోగించే ఒక ప్రత్యామ్నాయం, సుధాపిష్టపు దానికన్నా రబ్బరు సంయానం శ్రేష్ఠ తరం ఒక మూల రూపంపై 'చల్లని రబ్బరు' అనే దానిని పైపూతగా పూయటంవల్లగాని, ఆ రూపమ్ ఆ చల్లటి రబ్బునను పట్టంగా వల్లటంవల్లగానీ

ఈ సంయానాన్ని రూపొందించవచ్చును. (సంయోజిత రీతిలో రాసాయనికంగా తయారైన రబ్బరును ప్రాతిపదికగా గ్రహించి, తయారుచేసే ఒక విధపు యౌగికమే 'చల్లని రబ్బరు' (*cold rubber*) అనబడుతున్నది. సుధాపిష్టం కన్నా రబ్బరు సిమెంటు ఎక్కువగా పనికి రావటానికి ముఖ్యకారణం అందులోని ఒదుగుతనమే అందువల్ల దాన్ని అతి క్లిష్టములు, ఎగుడుదిగుడువి అయిన మూల రూపాలకు వాడటం సులభమేకాక, పని ముగిసిన తరవాత దాన్ని లాగివేసి వేరొక దానికై తిరిగి ఉపయోగించటానికికూడా సౌకర్యం ఉంది.

rubbing : ఘర్షితం.

మలచిన లేదా చెక్కిన ఒక రచనయొక్క ఉపరితలాన్ని అనుసరించి చేతితో తీసిన ఒక ప్రతి రచన మూలరచనపై ఒక కాగితాన్ని గట్టిగా బిగించి పట్టి, ఆ కాగితంపై నల్లటి, లేదా వేరొక రంగుగల పదార్థాన్ని గట్టిగా రుద్దినప్పుడు ఈ ఘర్షితం రూపొందుతుంది. ఇటువంటి ఘర్షితములకై సాధారణంగా తండుల పత్రాన్ని, తేనెమసిని (*heelball*) వాడతారు ఇందులో తేనెమసి కన్నా, నూనెతో చిక్కగా కలిపిన గ్రాపైట్ శ్రేష్ఠతరం ప్రాచీన ఉల్బణ శిల్పాలకేగాక, చర్చిలలోని స్మారక ఫలకాలకూ, సమాధి ఫలకాలకున్ను ఇటువంటి ఘర్షితములను తయారు చేయించటానికి చాలా ప్రభుత్వాలు శ్రద్ధ వహించాయి. జపానులో చేపల రూపాలకు సైతం ఇటువంటి ఘర్షితములు తయారుచేయబడ్డాయి. కొందరు కళాకారులు దీన్ని ఒక సాంకేతిక ప్రక్రియగా అభివృద్ధిపరచి, మూల రచననుంచి సాధించిన ఘర్షితములకు రంగులలో రేఖలలో కూర్పులను చేర్పులను చేసి, ఒక నూతన కళాఖండాన్ని సృష్టించే మార్గాలు ఏర్పరచారు.



ఘర్షితం 15 వ శతాబ్దిలో తయారైన స్మారకపు ఇత్తడి శిల్పానికి, సమకాలీనమైన ఘర్షితమిది, డెర్బీషైరు లోనిది ఈ శిల్పం ఒక యోధుడు, అతని పత్ని ఇందు కననగుదురు ఒక సింహము స్పష్టాస్పష్టముగ ఇందు రూపొందింపబడుటవలన ఆ యోధుడు యుద్ధమున మరణించెననుట ఊహ్యము.

rubbing block or rubbing brick : గరుకుడురాయి; ఘర్షణేష్టిక.

చలువరాయిపై నున్నదనాన్ని సాధించటానికై రుద్దడంలో ఉపయోగించే ఒక సాధనం, ముఖతలం గరుకుగా ఉండి, ఇటుకలాగా ఇది ఉంటుంది.

Rubenisme : రూబెనీయ వాదం.

17 వ శతాబ్దిలో ఫ్రాన్స్‌దేశంలో ప్రవర్తిల్లిన ఒక కళావాదం. సూత్రపాతంకన్నా రంగుకే చిత్రలేఖనంలో ఎక్కువ ప్రాముఖ్యం ఉందనటం ఈ వాదంలోని ముఖ్యవిషయం. పౌసినీయ వాదావలంబకులతో – రంగును మించిన ఆధిక్యం సూత్రపాతానికే ఉందనే- ఈ రూబెనీయవాదులు వివాద పడటమేకాక కొన్నిసందర్భాలలో ఘర్షణకుకూడా దిగారు. పై రెండు వాదాలున్నూ క్రమంగా, పీటర్ పాల్ రూబెన్స్ (1577–1610), నికలస్ పౌసీన్ (1593/94–1665) అనే ప్రముఖ చిత్రకారుల పేరులతో ముడిపడిఉన్నా, వాళ్ళు చనిపోయినతర్వాతనే యథార్థానికి ఈవాదాలు రూపొంది, ఆయా ప్రముఖుల అనుయాయుల చేత ఆ కీర్తితో వ్యాప్తిలోకి వచ్చాయి.

Rubens brown : రూబెన్స్ గోధుమరంగు.

వాన్‌డైక్ గోధుమరంగులో ఒక విధమైనది

Rubens madder : రూబెన్స్ మంజిష్ఠ.

మన్నిక కలిగి, పారదర్శకమైన ఒక రంజకం; గోధుమవాక నారంగ అధస్థాయిని దీనిలో చూడవచ్చు.

rub-out పేషణీశోధనం

వివిధ వర్ణద్రవ్యాల రంగులను, గుణవిశేషణాలను పోల్చిచూడటానికై వాడే ఒక విధపు శోధనం. వర్ణద్రవ్యాన్ని బాగా అవిసెనూనెతో రుబ్బి, ఆ పిండిని ఒక మచ్చగా ఒక గాజు ఫలకంపై ఉంచుతారు. అట్లానే ఇంకొక వర్ణద్రవ్యపు పిండి మచ్చను దానిపక్కన ఉంచి, గాజుఫలకంపై సూర్యకాంతి పడేట్లు తిప్పినప్పుడు ఆ వర్ణద్రవ్యాల మధ్యగల భేదాలను అనుభవజ్ఞులు గుర్తించగలుగుతారు.

ruddle : జేగురుమన్ను

ఒక విధమైన ఎర్రటి మృద్వర్ణ ద్రవ్యం. సంస్కరించకుండానే దీన్ని వాడతారు.

ruler : రేఖిణి; రేఖిక; రూళ్ళకర్ర.

ruling pen : గీతకలం.

రేఖనం (*drafting*) లో ఒక ప్రాతిపదిక పరికరం ఒకే విధమైన బొద్దుతనం కలిగిన రేఖలను గీయటానికి ఇది ఉపకరిస్తుంది. ఈ పనిని సాధించటానికై దీనికి సాయపడేవి: ఫ్రెంచి వక్రరేఖిక మొదలైనవి. ప్రామాణికపు గీతకలానికి ఒక సన్నటి పొట్టి పిడి ఉంటుంది. దానికి సంధానించి ఉండే



గీతకలం

వ్రాత పనిముట్టుతో, సమానాంతరంగా రెండు వాదరలు అమర్చి ఉంటాయి ఈ రెండు వాదరల మధ్య, బిందుసారణి (*dropper*) ద్వారా ఒక సిరాబిందువును వదులుతారు గీసే రేఖపై ముద్దగా సిరా పడకుండా ఉండటానికి ఈ సిరాబిందువును

తగిన అదువులో ఉంచుతారు కలంలోని రెండు వావటిల మధ్య దూరాన్ని పెంచటానికి తగ్గించటానికీ అనువుగా వాటిని జతపరుస్తూ ఒక మరపట్టు (*screw*) ఉంటుంది అందు వల్ల వెడల్పు రేఖలను లేదా సన్నటి రేఖలను గీయటానికిగాను వాదరల మధ్య దూరాన్ని మార్పు చేయవచ్చు ఈ గీత కలాల రకాల లోనే ఒక ప్రత్యేక రకం ఉంది; దానికి వంకరతిరి ఉండే వాదర ఒకటి అమర్చి ఉంటుంది వక్రరేఖలను గీయటానికి ఇది పనికి వస్తుంది దీన్ని వర్తుల రేఖినియొక్క చల భుజానికి అమర్చి తగినరీతిలో వాడితే వక్ర రేఖలూ, వృత్తాలూ గీయవచ్చు ఈ గీత కలాన్నే ఆలేఖిని (*drawing pen*) అని కూడా అంటారు.

runner : *పేషణిక.*

1 ఉలి ఆడిన తిరుగలిరాయిలాగా కర్కశముఖం గలిగిన ఒక విధమైన పరికరం తైలవర్ణాలను పొడిచేయటానికి ఇది పనికి వస్తుంది

2 అరరమునకు పర్యాయనామంగా పోతపనిలో వాడే ఒక పదం.

-uns : *దిగజార్పులు.*

నిలువబెట్టి ఉండే ఒక రచనయొక్క ఉపరితలంలో పైపూతగా తడిరంగును పట్టించేటప్పుడు, అనుద్దిష్టంగా రంగు కొంత కిందికి దిగజారిపోవటం ఇటువంటివి.దాదాపుగా ఇటువంటివి అయిన లోటుపాట్లు మరికొన్ని ఉన్నవి (చూ : *curtains, frilling, streamlines, teardrop*)

Russian sable : *రషియా శేబిల్.*

రషియాదేశపు మంచుపిల్లియొక్క తోకలో ఉండే రోమాలు. కళాకారులు వాడే కుంచెలకు అక్కడక్కడ వీటిని వాడటం ఉంది ఎర్ర శేబిల్‌కన్నా రషియాశేబిల్, గుణవిశేషంలో మిన్న.

rust : *లోహమలం; తుప్పు.*

నీటితడి తగలటంవల్ల ఏర్పడే ఇనుప భస్మం. చెమ్మ దగిలేచోట ఉంచినప్పుడు ఇనుముకు లేదా ఉక్కుకు ఉపరితలంపై ఏర్పడే ఎరుపువాక గోధుమరంగు పదార్థం.

2 లోహమలం వలె కనపడే ఒక విధపు వన్నెకుకూడా ఈ పేరునే వాడతారు.

rustication : *విషమలేపం; గరుకతుకు.*

వాస్తు విషయికమైన పారిభాషిక పదం రెండు రాళ్ళను అతకపలసినచోట జరిపే తాపీ పనిలో, ఆ రాళ్ళను కావాలనే చక్కజేయకుండా గరుకుగా ఉబ్బెత్తులుగా ఉండేట్లు వదలివేయటం, ఇందువల్ల ఉపరితలపు తాంతవంలో ఒక నూత్నశోభా-మొత్తంమీద ఒక జానపద సహజతా-అందులో ద్యోతకమవుతుంది.

rutile . *రూతిలం.*

టిటానియమ్ లభించే ముడి ఖనిజం. టిటానియమ్ శ్వేతాన్ని తయారు చేయటానికి ఇది పనికి వస్తుంది.

R W S. : *ఆర్.డబ్ల్యూ యస్.*

నీటిరంగుల చిత్రకారులకై ఏర్పడ్డ రాయల్ సొసైటీలోని సభ్యులలో ప్రతి ఒక్కరూ తన పేరు చివర ఉంచుకొనే ప్రామాణిక సంకేతాక్షరాలు.

S

Sable : సేబిల్.

బొరియలలో పందికొక్కువలె ఉండే ఒకజంతువు. దీని రోమాలు కళాకారుల కుంచె లకు ఉపయోగపడతాయి.

sacra conversazione : *పవిత్ర సన్నిధి.*

బాల జీసస్ క్రీస్తును ఒడినుంచుకొన్న మేరీ మాతను ఋషిపరివృతయై వున్నట్లు రూపొందించిన చిత్రం; అందులోని వివిధ మూర్తుల మధ్య సాన్నిహిత్యం అందు వాస్తవికరీతిలో చిత్రితం. 'శాక్రా కాన్‌వర్‌సేజియోని' అనేది ఇటాలియన్ భాషా పదం 'పవిత్ర సంభాషణ' అని దాని నైఘంటికార్థం 15 వ శతాబ్ది మధ్యకాలానికి పూర్వం రచితములైన ఇటువంటి చిత్రాలలో ప్రతిమూర్తికూడా ఒక ప్రత్యేక ఫలకంలో చిత్రితంకాగా, అవి అన్నీ ఒక వరసలో మడతబందులతో అతికించబడి ఏక ఫలకంగా కావలసినప్పుడు అమర్చబడేవి.

safflor : *కుసుంభము.*

కుసుమ వర్ణద్రవ్యానికి ఒక పర్యాయ నామం.

safflower oil : *కుసుమనూనె.*

పాండురవర్ణం కలిగి, త్వరగా వివర్ణత చెందక, నిరార్ద్రిక తైలంగా ఉపకరించే ఒక తైలవిశేషం. చక్కటి పటలనిర్మాణ లక్షణం కలిగి, రంగును నిలిపి ఉంచడంలో ఇది పేరు పొందింది. భారతదేశంలో అతి దీర



పవిత్ర సన్నిధి బాల జీసస్‌ను ఒడినుంచుకొన్న మేరీమాత పీటర్ ఋషియు తదితరులును, ఆమెను పరివేష్టించి యుండుట కననగును తైలకలల చిత్రణ రచయిత జియోవాని బెల్లిని (1430 - 1516)

కాలంనుంచికూడా ఇది వాడుకలో వున్నది. యు.స్టే.లో ఇది ఈ 20వ శతాబ్దంలో ప్రవేశ పెట్టబడి, అప్పటినుంచి విరివిగా సాగవు తున్నది, ఆ దేశంలో పారిశ్రామికరంగంలో దీని వుపయోగం ఎక్కువ, కళాకారుల రం గులలో అవిసెనూనెకు ప్రత్యామ్నాయకంగా కుసుమనూనెను వాడటం కొంతవరకు అమ లులో వున్నది. కాని విజ్ఞానశాస్త్రీయదృష్టిలో గాని, అనుభవ దృష్టితోగాని ఈ తైలపు సామర్థ్యాన్ని గురించిన అనుశీలన ఏమాత్ర మున్నూ ప్రచురితం కాలేదు

safflower pigment: కుసుమ వర్ణ ద్రవ్యం.

వాడుకనుంచి అంతరించిన ఒక చలవర్ణపు ఎర్రని రంజకం. కుసుమ రంగ్రద్రవ్యంనుంచి దీనిని తయారుచేస్తారు.

saffron : కాషాయవర్ణం; గోసాయిరంగు.

ఒక చలవర్ణపు పచ్చని రంగద్రవ్యం; ఒక విధపు వృక్షపు పువ్వులను ఎండబెట్టి దానినుంచి దీనిని తయారు చేస్తారు. ప్రాచీ నులు దీనిని అభిమానించారు, కాని ఈనాడిది వర్ణద్రవ్యంగా ఆదరణ పొందటంలేదు.

sagger or saggar : క్షుద్రపేటిక.

మూర్తరూపమున, వాడుకలో వున్న ఒక విధపు పెట్టె దీన్ని ఉష్ణమృత్తిక (*fire clay*) తో చేస్తారు పక్కగోడలు చాలా పల చగ ఉంటాయి. సాధారణపు ఆవంలో సున్ని తములైన మృణ్మయ వస్తువులను కాల్చవలసి ఉన్నప్పుడు, వాటిని ఈ పెట్టెలో ఉంచి ఆవంలో పెడతారు. అందువల్ల ఆవవు నిప్పు మంటలు, నేరుగా ఈ సామగ్రికి తగిలే ప్రమాదం ఉండదు కొన్ని క్షుద్రపేటిక లలో అక్కడక్కడ కుదురులను, అడ్డుచక్క లను అమర్చే వసతులుంటాయి అందువల్ల దానిలో ఉంచే సున్నితపు వస్తువులు- పెట్టె పక్కలకు తాకి ఒకదానితో ఇంకొకటి తగిలి-పాడుకాకుండా ఉంటాయి. ఉంచబడే సామగ్రి కుదురుగా నిలిచి వుండటానికై కొన్నిటిలో అడుగున గరుసు(*bitstone*) ను పోసి పరచటంకూడా వుంది

Saint Andrew's cross : సంత్ యాండ్రూ సిలువ.

ఆంగ్ల లిపిలోని యక్స్ (*X*) అనే అక్షరం లాగా వుండే ఒక విధపు సిలువ.

Saint Anne marble : సంత్ యానీ చంద్రశిల.

ఒక విధపు గాఢ నీలాసిత చంద్రశిల; దీనిపై తెల్లటి చారలు కనపడతాయి ఇది బెల్జియంలోని సంత్‌యానీ ప్రాంతంలో లభిం చటంవల్ల దీనికి ఆ పేరు వచ్చింది.

Salian art : శాలీయ కళ.

జర్మనీదేశపు కళాశైలులలో ఒకటి. 11వ శతాబ్ది మొదటి పాదం మొదలుగా 12 వ శతాబ్ది మొదటి పాదంవరకూ ఈ శైలి పరిఢవిల్లింది. జర్మనీలో 918-1024 మధ్య కాలంలో పాలించిన ఆటోనియన్ చక్రవర్తుల

కాలంలో వ్యాప్తిపొందిన కళలోని విభావనా రీతితోను, అందే అక్కడక్కడ ద్యోతకమైన అతిమాత్రపు ప్రగాఢతతోనూ విసువెత్తిన కళాకారులు, పైవానికి ప్రతిచర్యగా రూపొందించినదియే ఈ శైలి అని తోస్తున్నది. ఆటోనీయ కళాశైలిని కాదని, ఈ కళా కారులు, అంతకు పూర్వకాలానివైన బైజాన్ టైన్ రచనలను అనుకరించి అందులోని స్థిరతకు, సమ్మితిభావనా సూత్రాలకు తిరిగి ప్రతిపత్తిని కల్పించారు. చిత్రలేఖనంలోను, శిల్పంలోను ఆదరణను ఆ కాలమున ఆర్జించిన ఈశైలికి ముఖ్య కేంద్రాలు రీజెన్స్బర్గ్, శాల్స్బర్గ్ అనే నగరాలు.

salmon pink : ప్లవనికా పాటలం.

Salon : ప్రదర్శన శాల.

17వ శతాబ్దిలో కాల్‌బర్ట్, లెబ్రూన్ అనే వారు (ఫ్రాన్స్ దేశంకో వ్యవస్థిత శిల్ప చిత్ర కళల రాయల్ అకాడమీ సభ్యులు)తమ చిత్రాలకై ఏర్పాటు చేసిన ప్రదర్శన ఈ పేరుతో వ్యవహృతం. ఇటువంటి ప్రదర్శనలు మొదట పారిస్‌లోని లౌవ్రే మ్యూజియంలోని శాలన్ (స్వాగతశాల)లో జరగటంవల్ల ఈ పేరు దీనికి లభించింది.

Salon des Independants : స్వతంత్ర ప్రదర్శన.

పారిస్ నగరంలో ఏటేటా సాగే కళాప్రదర్శన సాధికారమైన అకాడెమీవారిచే నిరాకరించబడిన రచనలలోని కొన్నిటి రచయితలు తాము ఒక వర్గంగా ఏర్పడి, 1884 లో ఒక ప్రదర్శనను తామే నిర్వహించడంతో ఈ వార్షిక ప్రదర్శనలలో మొదటిది జరిగింది. ఆ రచయితలలో ప్రసిద్ధ చిత్రకారులైన స్యూరత్, రెడాన్‌కూడా వుండిరి.

Salon des refuses : ఉచ్ఛిష్ట ప్రదర్శన.

1863 లో పారిస్ నగరంలో నిర్వహించిన ఒక కళాఖండ ప్రదర్శన. ఆధునిక చిత్రణయొక్క ఇతిహాసంలో ఒక మైలు రాయిగా ఈ ప్రదర్శన ప్రసిద్ధిపొందింది. సాధికార ప్రతిపత్తి కలిగిన అకాడెమీ (చూ : *Academie des Beaux–Arts*)వారు నిర్వహించే వార్షిక ప్రదర్శనలలో నిరాకరించబడిన చిత్రాలకు, ప్రకాశన పేటికగా వ్యవహరించే నిమిత్తమై, ఆ చిత్రాల రచయితల ప్రోత్సాహ ఫలితంగా, ఆనాటి ప్రభువైన నెపోలియన్ III చేత ఇది వ్యవస్థితమైంది. ఆ ప్రదర్శనలోని ఒక చిత్రం, చాలామందికి ఉద్రేక, సంభ్రమ జనకమైంది. దానిని రచించినవాడు మానే దైనందిన జీవితపుసంఘటన ఒకటి అందులో చిత్రితం. కాని అందులో వస్త్రాలు ధరించిన వారితో పాటుగా ఒక దిగంబరికూడా వున్నట్లు రూపితం. మానే రచించిన ఈ చిత్రమేగాక మోనే, పిస్సారో, విస్లర్ రచించినవికూడా అందులో ప్రదర్శితములు.

salt glaze : ఉప్పుమెరుగు; లావణ్యాద్యుతి.

మార్దవ సామగ్రికి మెరుగు పెట్టటంలో ఒక రకమైన ప్రక్రియ ఈ మెరుగు పారదర్శకం. ఇండ్లలో వాడుక చేసే సాధార

ణపు ఉప్పును, ఆవం పరమోచ్ఛ ఉష్ణస్థితిలో వున్నప్పుడు దానిమంటపై వేయటం ఇందులో జరుగుతుంది. అట్లా వేయబడిన ఉప్పు ఆవిరిగా మారి మార్దవ సామగ్రియొక్క ఉపరితలంతో మేళనమవుతుంది. తత్ఫలితంగా ఆ సామగ్రిపై సోడియమ్ సిలికేట్, కాచపటలం లాగా కుదురుకొంటుంది. ఈ ప్రక్రియ హాలండ్, జర్మనీ దేశాలలో 12 వ శతాబ్ది నాటికే పరిపుష్టతను ఆర్జించింది. 18 వ శతాబ్దిలో ఇంగ్లండులో ఈ ప్రక్రియ చక్కగా వికసనాన్ని పొందగలిగింది.

Samian pottery : సామియా మృత్సామగ్రి. (terra sigillata)

sandarac [1] : *సాందారకము.*

వార్నిషుల తయారీలో వాడుక చేసే ఒక్క మెత్తని యక్షధూపం. కాలం గడచినకొద్దీ నలుపు మీరటమో, ఎరుపు మీరటమో దీనిలో కనవడుతుంది. కాబట్టి దీనిని వాడటానికి బదులుగా ఇంకొక మృదుయక్షధూవమైన మాస్టికము (*Mastic*)ను తరచుగా వాడతారు.

sandarac [2] : *హరితాళం; అరదళం.*

sand box : *ఇసుకపెట్టె, సికతాపేటిక.*

లోహపు రేకుతో ఒక ఆకృతిని నిర్మించవలసిఉన్నప్పుడు ఆ రేకుకు కింద దిండుగా ఉపకరించటానికై పోసిన ఇసుక ఉన్న ఒక విధపు పెట్టె. రేకును సుత్తెతో కొట్టినప్పుడు ఈ ఇసుక, రేకుకు కిందినుంచి ఆఘాతం తగలకుండా, కాపాడుతుంది. పగిలినపింగాణి, లేదా గాజువస్తువులను అతికించేటప్పుడు, అతికిన వాటిని ఈ సికతాపేటికలో ఉంచుతారు. ఆరిపోయేలోపల అవి విచ్చిపోకుండా పెట్టెలోని ఇసుక వాటికి అండగా ఉపకరిస్తుంది.

sand casting : *సికతా నిషిక్తము.*

లోహశిల్పాలను–అందునా సుషిర శిల్పాలను–పోతపోయటానికి కొలిమి ఇసుకతో తయారైన సంయానాన్ని వాడే ప్రక్రియ మూల శిల్పాన్ని అనుసరించిన సుధాపిష్టపు పోత విగ్రహం చుట్టూ ఇసుకను తగినరీతిలో దట్టంగా పట్టిస్తారు. అయితే విగ్రహం అంతటికీ ఒకే ఒక పర్యాయం పట్టించక, అందులోని ఒక్కొక భాగానికి ఒక్కొక్కసారిగా పట్టించి, అటువంటి దొల్లలను బయటకు తీసి అన్నిటినీ ఉచిత రీతిని సంధించటంతో సికతా నిర్మితమైన ఆంశిక సంయానం (*piece mould)* రూపొందుతుంది ఇది మూలశిల్పానికి వ్యస్త (*nagative*)రూపంలో ఉంటుంది. దానిలోని ఖండాలు విడిపోకుండా ఉండటానికై ఆ సంయానానికి గట్టిగా చుట్టి ఒక ఇనుప చట్టమును అమరుస్తారు. లోహపు పోత ముగిసిన తరవాత ఆ నిషిక్తం చక్కగ గట్టిపడేవరకు, ఆ చట్టము అట్లాగే ఉంటుంది. ఇట్లా ఇనువ చట్టంలో సికతా సంయానాన్ని బిగుతుగా అమర్చిన తరవాత సుధాపిష్టపు అనురూపము (*Model*) తీసివేస్తారు. అప్పుడు శిల్ప కంకాళంలో ఇసుకతో రూపొందించిన ఆంతరిక (*core*) ను ఒకదానిని సంయానం

లోని డొల్లభాగంలో కొంత ఆక్రమించేట్లు ఉంచుతారు ఆ తర్వాత మొత్తం సికతా సంయోనాన్ని చక్కగా నిప్పుపై బాగా ఆరేట్లు కాల్చిన తరవాత, దానిలోకి కరిగిన లోహాన్ని పోయగా, అది ఆ సంయానం లోని డొల్లలో ఉన్న ప్రదేశాన్ని తప్ప తక్కినదానిని నింపుతుంది. సంయానం ఇసుకతో చేసినది కావటంవల్ల లోహం చల్లబడేటప్పుడు వచ్చే ఆవిరియు, వాయువులును దానినుంచే బయటకు పోగలవు. తర్వాత పోత అంతా చల్లబడిన తరువాత ఆ నిషిక్తమును, మధూచ్ఛిష్ట విధానపు దానిలో చేసినట్లుగా, నునుపుచేసి తీర్చాలి కొందరు శిల్పులు ఇంత శ్రమపడటం ఇష్టపడక తమ రచనను సమర్థుడైన ఒక కొలిమి పనివానికి పంపించి అతడి చేతనే ఈ ప్రక్రియలో ఈ సుషిర శిల్పాన్ని పోతపోయిస్తారు, తరవాత నిషిక్తమునకు తుదిమెరుగులు మాత్రం తామే దిద్దుతారు, లేదా తమ ఆధ్వర్యవంలో దిద్దేట్లు చేస్తారు

sand coat or sand finish : ***ఇసుకపూత లేదా సికతా సంసాధనం.***

భిత్తిచిత్ర రచనలో సాగించే మూడవ పైపూత; గారసున్నం ఒక పాలుతో, రెండున్నరనుంచి మూడుపాళ్ళ వరకు ఇసుకనుగాని, చలువరాతి ధూళినిగాని కలిపితే ఈ పై పూత ద్రవ్యం తయారవుతుంది. ఒక్కొక్కప్పుడు ఇసుకపాలులో మూడవవంతు తగ్గించి దానికి ప్రత్యామ్నాయంగా కుండ పెంకుల పొడిని చేర్చటంకూడా ఉంది. భిత్తిచిత్రరచనలో రెండో పూత అయిన గోధుమపూత బాగా బిగిసిన తరవాత దీన్ని వేస్తారు. అయితే దీనిని వేసేటప్పటికి గోధుమపూత తడి ఆరకుండా మాత్రం ఉండాలి. ఈ పూతను పట్టించటానికి పారతాపీ (*flat*) ని ఉపయోగించి పూతను ఆ తాపీతోనే నునుపుచేస్తారు. (చూ : *scratch coat, intonaco.*)

sand coat-arenato : ***సికతాలేపనం; ఇసుక కప్పు.***

sanders blue : ***చందన నీలం.***

అతిసాగరిక భస్మానికి అపభ్రంశనామం.

sand finish : ***సికతా సంసాధనం.***

(చూ : Sand coat)

sand-grain ground : ***సికతాకణ భూమిక.***

ఒక విధమైన జలచ్ఛవి భూమిక. ఒక ఫలకంపై ఒక నిరోధితో నిండుగా పైపూతను పట్టించి దానిపై ఒక మెరుగు కాగితాన్ని బోరగిలవేసి ఆ మొత్తాన్ని ఒక సూచీముద్రణ యంత్రంనుంచి బయటకుతీయగా, భూమికపై ఏకరీతిలో, సమానాంతరత కలిగిన చిన్న గుంటలు ఏర్పడతాయి. తరవాత క్షయకరిని వాడినప్పుడు, ఈ గుంటలలో అది దంశనం సాగిస్తుంది. ఇటువంటి ప్రక్రియలో, అమెరికా వాసి అయిన జోసెఫ్ పెన్నల్ మేటి ప్రజ్ఞావంతుడుగా పేరు పొందాడు.

sand painting : ***సికతా చిత్రణ; రంగవల్లి చిత్రణ.***

అనేక విధాల పేర్లతో నానాదేశాలలో వాడుకలో వుండే చిత్రణ. ఇందులో పొడిగా వుండే చూర్ణాలను చిత్రణకై వాడతారు. ఆదిమ నాగరికతలోను ఇవి కనపడుతున్నాయి. భారతదేశంలోనూ, దానిని అధికంగా అనుసరించిన వివిధ దేశాలలోనూ పూజా మందిరాలలో వేసే పిండిముగ్గులు, మండలాలు వీటి కోవకు చెందినవే.

sand-paper : *మెరుగుకాగితం; సికతాపత్రం, ఉప్పుకాగితం; గరుకుకాగితం.*

sandstone : *సికతాశిల; ఇసుకరాయి.*

నిర్మాణాలకు పనికివచ్చే ఒక విధపు గట్టి రాయి. ఇసుక కణాలను ఒకదానితో ఇంకొకటి గట్టిగా సహజసిద్ధంగా అతికేట్లు చేయటం వల్ల ఈ రాయి రూపొందుతున్నది. ఈ కణాలను ఇట్లా గట్టిగా అతకటానికోసం అందులో ఒక విధమైన సున్నంవంటి పదార్థం ఇమిడి వుంటుంది. వివిధ వర్ణాలలో - పసుపు, గోధుమరంగు, ఎరుపు, ఆకుపసిమివాకలలో- ఇది లభిస్తుంది.

sang de boeuf : *నంగ పింగాణి.*

గాఢంగా కర్బురితమై కటిక ఎరుపుగా అక్కడక్కడ కనపడే ఒక విధపు పింగాణి, ఇది చాల శ్రేష్ఠమైన పింగాణి చీనాదేశంలో మింగ్ రాజవంశపు కాలం(1368-1644)లో ఇది విస్తృతంగా తయారు చేయబడింది. పింగాణిపైన ఇచ్చిన రాగిమెరుగును తక్కువ ఉష్ణతలో మరగగాచినప్పుడు ఇటువంటి రంగురీతి ఏర్పడేది.

sanggam : *సంజమ ప్రక్రియ.*

మృత్సామగ్రిని అలంకరించడంలో కొరియా దేశీయులు అవలంబించుచున్న ఒక ప్రక్రియ. ఆదేశంలోనే వాడుకలో వున్న మిషిమా అనేదానికన్నా ఇది వేరైనది. మిసిమాలోని సామగ్రిపైన నిమ్న భాగాలను ఏర్పరచటానికి అనువైన ముద్రలను వాడతారు కాని సంజమ ప్రక్రియలో ముద్రలకు బదులుగా ఒక అనువైన సాధనంతో, కావలసిన ఆకృతులను మట్టిలోనే లోతుగా గీస్తారు. ఆ తరవాత ఆ నిమ్నప్రాంతాలకు మెరుగుగా వాడే ద్రవ్యాన్ని పట్టిస్తారు.

sanqnine : *రక్తిక; రక్తఖటిక.*

తప్తస్వేన్నానికి సన్నిహితమైన ఒక విధపు ఎరుపువన్నె. ఆ రంగుకల ఒక ఖటికకుకూడా ఇదే పేరుంది.

sans serif : *అశోఖిక.*

sap green : *సారహరితం; పసరురంగు.*

నేడు వ్యాప్తిలోలేని ఒక రంజక వర్ణద్రవ్యం; ఒకవిధపు వృక్షపు పచ్చికాయల నుంచి దీన్ని తయారుచేసేవారు.

saponification : *సర్జికా కరణ.*

saponify : సర్జీకరించు.

సబ్బుగా తయారుచేయటం. ఒక నూనెను గాని, కొవ్వునుగానీ, మైనాన్నిగానీ ఏదైనా క్షారద్రవ్యంతో కలిపితే దానిని సర్జీకరించ టానికి వీలవుతుంది.

saponin : సర్జికా చూర్ణం.

ఫేనిల వృక్షపు బెరడును ఎండబెట్టి పొడి గొట్టినప్పుడు లభించే చూర్ణం. దీన్ని నీటితో కలుపగా వచ్చే నురుగువల్ల మృదువైన వస్తువులలోని మురికిని తొలగిస్తారు.

sarcophagus : శవభాజనము.

ప్రాచీన కాలంలో ఈజిప్టు, గ్రీసు మొద లైన కొన్ని దేశాలలో శవాలను నిక్షిప్తం చేయటానికి శిలతోగాని, మట్టితోగాని తయా రవుతూ వచ్చిన పేటిక. ఇటువంటి పేటికల పైనా, వక్కలనూ వివిధ చిత్రాలు ఉల్బణ రీతిలో రచితములయ్యేవి.

sarrancolin marble : సర్రంకలీన చంద్రశిల

ఒక విధమైన ఫ్రాన్సుదేశపు చంద్రశిల, ఇందులో ధూసర, అరుణ, పీత వర్ణాలలో ఏదోఒకటి ప్రాముఖ్యాన్ని ప్రదర్శిస్తుంది. పిరనీస్ పర్వతాలలోని సర్రంకలీన్ ప్రాం తంలో ఇది లభిస్తుంది:

satinwood : శోభనిక.

మచ్చల రవపలుకు గలిగి, వడ్రంగిపనికి చక్కగా ఉపకరించే సువర్ణస్థాయిక కఠిన దారువు.

saturation : సంతీనత; అతిసంచనం.

వర్ణ పరిభాషలో వర్ణపు స్ఫుటత లేదా గాఢత, తెల్లవర్ణం లేదా రంగుమావు లక్ష ణాలు ఏవీ లేకపోవటం అనే అర్థంలో ఈ పదం వాడబడుతున్నది.

saturnine red : మందారుణ; శనిసిందూరం.

సిందూరానికి పర్యాయనామం.

sa yrs : వనదేవతలు.

ప్రాచీన గ్రీకులు ఆరాధించిన డయోనీసస్ అనే దేవుడికి పరివారంగా భావించే దేవతా గణం కొండలకు, వనాలకు వీరు అధిదేవ తలు. ఇందు కొందరికి పాదాలూ, కొమ్ములూ, తోకా- మేకలకున్నట్లు-ఉండేవి. కొన్నిటికి చెవులూ, పాదాలూ, తోకా-గుర్రానికి ఉన్నట్లు- ఉండేవి ఈ రూపాల చిత్రాలు క్రీ. పూ. 7 వ శతాబ్దిలో మొట్టమొదట కలశాలపై కన పడుతున్నాయి. హెల్లెనీయ యుగానికి పూర్వపు శిల్పంలో ఇటువంటి రూపాలు ఎక్కడా కనపడటంలేదు.

saunders blue : చందనికా నీలం.

చందన నీలానికి పర్యాయనామం.

Saxon blue : సాగ్జన్ నీలిమ.

కాచికకు పర్యాయనామం.

scagliola : *రత్నకారి.*

పరాసీయ సుధాపిష్టంతో లేదా సిమెంటుతో కొన్ని ఇతర పదార్థాలను కలపగా రూపొంది, అలంకరణకు ఉపయోగించే ఒక మిశ్ర ద్రవ్యం. ఇందులో పై రెండిటిలో ఏదో ఒకదానితోపాటుగా, చలువరాతి ధూళిని-ఇంకా దానివలెనే జడతకు పేరొందిన కొన్ని పదార్థ శకలాలను - అవసరమయ్యేట్లయితే కొంత బంకకూడా కలుపుతారు. ఒక ఉపరితలం మీద దీన్ని తగిన రీతిలో పట్టిస్తే, చిత్ర విచిత్ర రీతిలో చలువరాతిలో వివిధ మణుల నతికినట్లు భ్రాంతిని అందులో పరిణామం కలిగిస్తుంది

scale 1 : *నియతి; శ్రేణికానియతి;* ప్రమాణం, స్కేలు.

ఆలిఖితమయ్యే వస్తువులోని లేదా దృశ్యంలోని కొలతలకున్నూ, దానికి మూలంగా ఉన్నదాని ఆయా కొలతలకున్నూ మధ్య వేద్యమయ్యే నిష్పత్తి. ఈ కింది విషయాన్ని ఇందుకు ఉదాహరణంగా గ్రహించవచ్చు: ఒక భవనపు ఆలేఖనాన్ని తయారు చేసేటప్పుడు భవనములోని కొలతలతో ప్రతి పది అడుగుల దూరాన్ని ఆలేఖనంలో ఒక అంగుళంతో సూచించితే ఆ ఆలేఖన నియతి 'ఒక అంగుళం = 10 అడుగులు' అవుతుంది

scale 2 : *అడుగుబద్ద, మానదండిక.*

యాంత్రికాలేఖనంలో వాడే ఒక కొలబద్ద.

scale 3 : ప్రమాణం.


ఒక కళారచనలో కనపడే సాపేక్ష పరిమాణం లేదా విస్తృతి ఉదాహరణకు 'ఒక చిత్రలేఖనం చాలా మహత్తమ ప్రమాణంలో చిత్రం' అనేటప్పుడు ఇటువంటి వాడుక కనపడుతున్నది.

scale drawing : *నియతి లేఖనం.*

మూల వస్తువు, నిర్మాణం లేదా దృశ్యంలోని వివిధాంగాల నిడువులు, వాటిమధ్యగల దూరాలు అనే వాటికి తగిన నిష్పత్తిలో అమరిన ఆయా వివిధాంగాలను సూచించే రీతిలో, ఆలిఖితమయ్యే ప్రాతికాల్పనిక ఆలేఖనం, విన్యాసం, దేశపటం, లేదా రేఖాపటం.

scales, architicts, scales engineers' : *వాస్తువిదుల అడుగుబద్దలు (మానదండికలు); ఇంజనీర్ల అడుగుబద్దలు (మానదండికలు).*

వాస్తువేత్త అడుగుబద్ద అనేది రెండు లేదా మూడు ముఖతలాలు కలిగిన కొలబద్ద. ఈ ముఖతలాలపై ఒక అడుగుకు వేర్వేరు నియతుల చొప్పున గురుతులు గీసిఉండి అంగుళాలలో ఉపవిభజన పొంది ఉంటాయి. నియతిని



వాస్తువిదుల అడుగుబద్ద

అనుసరించి ఆలేఖనాలను తయారుచేయటానికి వాస్తువిదుడు దీన్ని ఉపయోగిస్తాడు సాధారణంగా 1''=1''; 1/2''=1'', 1/4''=1'', 1/8''=1', 3/8''=1', 1 1/2''=1', 3''=1', 3/32''=1', 3/16''=1', అనే నియతులలో ఈ అడుగుబద్దలు ఉంటాయి దీని పద్ధతి దిగువ ఉదాహరణం వల్ల విదితం అవుతుంది 3/8''=1' అనే నియతి కల అడుగుబద్దలలో ప్రతి 3/8'' న్ను 12 ఉపభాగాలుగా విభజితమవుతుంది. అప్పుడు ఇందులో ఒక్కొక్క ఉపవిభాగం. మూలంలోని 1'' కు సమానం అవుతుంది.

వాస్తువిదుల మానదండికలు, సాధారణంగా బాక్సు కొయ్యతో నిర్మితమవుతాయి. కాని ఇతర విధాలైన కొయ్యలతో చేయబడేవికూడా ఉన్నాయి. ఒక్కొక్కప్పుడు కొయ్యతో గాకుండా, కల్పకంతోగాని, అల్యూమినియంతోగానీ ఈ మానదండికలను తయారు చేయుటంకూడా వుంది. ఒక్కొక్క ముఖతలానికి రెండు అంచులలో ప్రతిదీ-రెండువైపులా ఒక్కొక్క అడుగుబద్దగా వ్యవహరిస్తూ-కొలతల అమరిక మాత్రం విభిన్న దిశలనుంచి పోగవచ్చు. ఈ తీరుగా చేసినప్పుడు ఒక్కొక్క ముఖాన నాలుగు విభిన్న నియతులను అనుసరించిన కొలతల ఏర్పాటు వుండే వసతి ఏర్పడుతుంది వాస్తువిదుల అడుగుబద్దలలో బహుముఖాలు కలవికూడా వున్నాయి సాధారణంగా లభ్యమయ్యేదానికి ఆరు ముఖతలాలు ఉంటాయి.

ఇంజనీరు అడుగబద్ద, వాస్తువిదుని అడుగుబద్దకన్నా వేరైన పద్ధతిలో ఉంటుంది ఇంజనీరుల అడుగుబద్దలో కొలతల ఏర్పాటు దశాంశ పద్ధతిలో జరుగుతుంది. అందువల్ల ఒక అడుగు దూరం-ఇక్కడ-అంగుళాలకు బదులుగా దశాంశాలలో సూచితం సాధారణంగా ఇందులోని నియతులు 1''=10' మొదలుకొని 1''=60' వరకు అమరి ఉంటాయి ఈ అడుగుబద్దలు ఒక దిశనుంచి మాత్రమే చదవటానికి వీలైనవి. అందువల్ల ముఖతలంలో రెండుమాత్రమే ఉండే వీలుంటుంది. ఈ విధంగా త్రిదళకమైన అడుగుబద్దలో ఆరు అడుగుబద్దలు మాత్రమే ఉండే వీలుంటుంది. పొందులేఖనాలను, ఆలేఖనాలను విస్తృతీకరించటానికి, లేదా న్యూనీకరించటానికి పలువురు కళాకారులకు వాస్తువిదులు, ఇంజనీరులు ఉపయోగించే ఈ రెండురీతుల మానదండికలును పనికివస్తున్నాయి.

Scandinavian art : స్కాండినేవియా కళ.

నార్వే, స్వీడెన్, డెన్‌మార్కు దేశాలు సమష్టిగా స్కాండినేవియా అని వ్యవహృతాలు. ఆ ప్రాంతంలో కళాకృషి అత్యంత ప్రాచీన కాలంనుంచికూడా నెలకొన్నది భూగోళం హిమప్లవనంనుంచి విడివడినంతట మానవుడు శిలా యుగంలో అడుగుబెట్టిన కాలంనుంచి కూడా ఈ కృషి అక్కడ సాగినట్లు అక్కడి గుహలలోని అధిరేఖనాలవల్ల తెలుస్తున్నది. కాని అందులో అంతగా కళావిశిష్టత, మౌలికత కనపడదు క్రీశ 800 మొదలుగా, వైకింగులనే సాహసిక నావికులమూలాన ఈ దేశాలకు తక్కిన దేశాలతో పరిచితీ, తద్వారా కళాభివృద్ధీ సమకూడాయి

scarlet lake : *శోణిత రంజకం.*

పారదర్శకమైన ఒక రంజక వర్ణద్రవ్య విశేషం పూర్వంలో ఇది తితిభ (*cochineal*) క్రిముల శుష్క కళేబరాలనుండి తయారు చేయబడేది. ఒక్కొక్కప్పుడు అందులో సిందూరం (*vermilion*) కూడా కలిపేవారు. కాని 19వ శతాబ్ది ఉత్తరార్ధం మొదలుగా సంయోజిత వర్ణపదార్థాలనుంచి కాంతివంతమైన శోణిత రంజకాలు తయారవుతున్నాయి ఈ రంజకాన్ని, కళాకారుల వర్ణద్రవ్యంగా ఈ కాలంలో పరిగణించటంలేదు; దానికి మన్నిక చాలాతక్కువ కావటమూ, అందులో కొన్ని రకాలను నూనెలో కలిపి పూతరంగులుగా వాడినప్పుడు అవి చెమ్మగిలటమూ ఇందుకు ముఖ్యకారణాలు. సంయోజితరీతిలో తయారైన శోణితరంజకాలు క్రిమినుంచిలభించే వాని కన్నా ఎక్కువ కాంతిమంతములే అయినా వాటి మన్నికకూడా చాల తక్కువే; అందువల్ల కళాకారులకు అవి పనికిరావటంలేదు

scarlet vermilion : *శోణిత సిందూరిక.*

సిందూరికలో నీలివాకగానో లేదా పసిమి తక్కువగానో ఉండేది.

scenic colour : *రంగికా వర్ణం.*

ఒక విధమైన పూతరంగు; నిరార్ద్రమై, కాంత్యభేద్యమైన వర్ణద్రవ్యాన్ని, వేడిగా ఉండే బంక ద్రావణంతోనూ, ఆ తర్వాత నూనెతోనో దధిచూర్ణంతోనో బాగా కలపగా ఈ వర్ణం లభిస్తుంది. దీన్ని పైపూతగా వాడి ఆరనిస్తే ఏర్పడే పటలం నీటిలో కరగదు. దీనిని, రంగస్థల దృశ్య చిత్రణలో వాడతారు జిగురురంగులనూ, ఛంగుర వర్ణాలనూ, ఈ రంగికావర్ణాలు పోలి వుంటాయి. విస్తృత ప్రదేశాలను అలవోకగా చిత్రించటానికి ఈ వర్ణం బాగా ఉపయోగిస్తుంది దీన్ని చౌకబారు కాగితంపైగానీ, శాటికపైగానీ, ఏ రకమైన ఉపాధులతో నిమిత్తం లేకుండా వాడవచ్చు ఇది కాంత్యభేద్యం కావటంవల్ల ఆరిన తరవాత రంగును మార్చడం, లేదా పైన ఇంకొక రంగును వేయటం సులభసాధ్యం. అయితే మన్నికగా ఉండవలసిన చిత్రాలకూ, మహార్థక చిత్రాలకూ దీన్ని ఉపయోగించరు దీనికే ఆంగ్లదేశంలో సైజు రంగు (*size colour*) అనే పేరుంది.

Scheel's green : *షీలీ హరితం.*

రాసాయనికంగా ఇది రాగి ఆర్సెనైట్‌గా వ్యవహృతం. ఇది విషయుక్తపు వర్ణద్రవ్యం కళాకారుల వర్ణద్రవ్యంగా దీనికి ఆదరణ లేదనియే చెప్పవచ్చు షీల్ అనే ఒక జర్మన్ శాస్త్రజ్ఞుడు దీన్ని కనుగొన్నాడు.

schema : *సూత్రలేఖనం.*

ఆలేఖనంలో రూపించే ఒక తొలిరేఖాచిత్రం; ఒక రచనలోని సంవిధానాన్ని, నిష్పత్తి రీతిని చక్కగా తప్పులేకుండా ఉంచడంలో, మార్గదర్శిగా ఇది ఉపకరిస్తుంది. మూర్తికాలేఖనం (*figure drawing*) లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చే సమయంలో, మూర్తిలోని తల, కబంధం, అవయవాలు—అనేవాటి సాపేక్షక ఆకృతి

విశేషాలను, నిష్పత్తి రీతులను గోళ, ఘనా కృతులవల్లనూ రేఖలవల్లనూ తెలియజేయటానికి జ్యామితీయ సూత్రలేఖనం తరచుగా వినియుక్తం. తలకు సంబంధించిన సూత్రలేఖనం అండాకృతిగా ఉండగా, అందులో నిలువుగా గీసిన గీతలో ముక్కు, నోరు, గడ్డాలమధ్య బిందువులు రూపించబడతాయి. అడ్డంగా ఉండే వక్రరేఖలలో కళ్ళు, ముక్కుకొన, పెదవులు ఉండే చోట్లు నిర్దిష్టాలవుతాయి.

Schnitzer's green : ష్నిట్జర్ హరితం.

ఒక ప్రత్యేక రీతిలో తయారయ్యే క్రోమియమ్ భస్మహరితం.

school : సంప్రదాయం.

కళా విమర్శలో తరచుగా వినవచ్చే ఒక పద విశేషం. ఒక కళావిశేషం లేదా కళాకారుని రచన రూపొందిన దేశం (ఉ: ఫ్లెమిష్ సంప్రదాయం), ఆ కళాభావనా రీతి (ఉ: సహజతా సంప్రదాయం) ఏదో ఒక కళావాదానికి కట్టుబడి ఉండటం (అనుభావనావాద సంప్రదాయం) అనే వాటిని గురించి ఇది నిర్దేశిస్తుంది. ఇంతేకాదు, ఒక ప్రత్యేక కళాచార్యుని వరవడినో, (ఉ. జియోట్టో సంప్రదాయం), ఒక నిర్దిష్ట దేశకాలాలకు సంబంధించి ప్రస్ఫుట ప్రభావంగల ఒక వరవడినో (ఉ: చీనీయ సంప్రదాయం) తెలియజేయటానికిన్నీ దీన్ని వాడతారు.

school of Cologne : కోలోన్ సంప్రదాయం.

14 వ శతాబ్ది ఉత్తరార్థం మొదలుగా 16 వ శతాబ్ది మధ్యకాలం వరకు కోలోన్ నగరంలో తన కళాకృషిని సాగించిన ఒక చిత్రకార బృందం ఈ బృందంలోని వారిలో అత్యధిక సంఖ్యాకుల పేర్లు తెలియరావటం లేదు. చర్చీలలో అలంకరణ చిత్రాలను రచించటంలో వారు ప్రముఖంగా తమ కళాభిజ్ఞతను వినియోగించారు. తాము చిత్రణకై గ్రహించిన వస్తువును ఆదర్శీభూతం చేసి, దాని పరిష్కృత ప్రాతికాల్పనిక రూపాలను కల్పించటంలో ఆ సంప్రదాయంవారు శ్రద్ధ వహించారు. హాలండు, బెల్జియములలోని కళాకారులు, ఇంతకన్నా తక్కువగా వాస్తవికతను ప్రదర్శించే చిత్రాల రచనకై నిరంతర శ్రద్ధ వహించి పని చేయటానికి పూనుకొన్న తరవాత, కొంతకాలం వరకుకూడా ఈ కోలోన్ సంప్రదాయపువారు, తమ మార్గం నుంచి వైదొలగక, తమ కృషి సాగించారు. ఈ సంప్రదాయపు చిత్రకారులలో అత్యధిక ప్రతిష్ఠను ఆర్జించినవాడు స్టీఫాన్ లోక్నర్. ఇతడు 15 వ శతాబ్ది మధ్యభాగంలో కోలోన్‌లో తన కృషి సాగించాడు. ఈ సంప్రదాయపు వారిలో చిట్టచివరి ప్రముఖుడు బార్తులోమియస్ బ్రూయిన్, ఇతడు 1555లో చనిపోయాడు.

school of Paris : పారిస్ సంప్రదాయం.

ద్వితీయ ప్రపంచ యుద్ధపు ఆరంభం వరకు, 20వ శతాబ్దంలో, పారిస్ నగరం కేంద్రంగా పనిచేసిన చిత్రకారులందరికీ, సర్వసాధారణంగా వ్యవహారంలో ఉన్న సామూహిక పదం. అయితే అధివాస్తవికతా, వివిక్తతావాదాలకుచెందిన కళాకారులు మాత్రం ఈ లెక్కలోకి రారు. ఈ 'పారిస్ సంప్రదాయం' 1920 లు, 1930 లలో పరాకాష్ఠ నందుకొన్నది. ఆ కాలంలో, ప్రపంచపు కళాకారులందరూ తమ కృషికి అనువైనతావు పారిస్ నగరం మాత్రమే అని భావించిరా అని అనిపించేటంతస్థాయిని అదిఅప్పుడందుకొన్నది. దీని పేరులో 'సంప్రదాయం' అనేపదం ఉండటంవల్ల ఇది ఒక ప్రత్యేక శైలిని సూచిస్తుందనుకోవటం ఒక అపోహ. వన్య, స్థూలతా వాదాలేగాక, ఇంకా పెక్కుకోవలకు చెందిన కళాకారులుకూడా ఈ సంప్రదాయానికి చెందినవారుగా పరిగణనీయులు. ఈ చివర తరగతికి చెందిన ప్రముఖులలో కొందరు : అమీడియో మోడిగ్లియానీ (1884-1920), జూలిస్ పాసిన్ (1885-1930) చెయిమ్ సౌతెన్ (1894-1943), మారే చాగల్ (జ. 1887), మారిస్ ఉట్రిల్లో (1883-1955), మొయిసే కిస్లింగ్ (1891-1953). నివాసరీత్యా అమెరికాకు చెందినవారైనా తమ ఇంట్లోనేఉండో, లేదా పారిస్‌లో కొంత కాలం వసించో, పారిస్ పోకడలను అనుకరించిన కళాకారులను సైతం పారిస్ సంప్రదాయపు అనుయాయులుగానే, అమెరికాలోని తక్కిన సంప్రదాయాల కళాకారులు భావిస్తాయ (స్థూలతా వాదానికి చెందిన పికాసోను ఈ సంప్రదాయపు అనుయాయులందరిలో విశిష్టమూర్తిగా పరిగణించటం పరిపాటి అయింది).

Schweinfurt green : ష్వీన్‌ఫర్ట్ హరితం.

మరకత హరితానికి పర్యాయనామం.

scientist : వైజ్ఞానికుడు.


scooper : చూ : scorper.

scorper : ఖాత్రం.

దారురేఖా శిల్పంలో వాడే ఒక పరికరం. లోహ నిర్మితమైన ఈ పనిముట్టు చూడటానికి ఒక చిన్న గరిటెలాగా ఉంటుంది. రేఖలను రూపొందించేటప్పుడు గాటులనుంచి కొయ్యముక్కలను తీసివేయటానికి ఇది ఉపకరించును. ఇందువలన అచ్చున పడవలసిన అవసరములేని భాగములు దిగుపకుపోయి, కొయ్యదిమ్మెపై సమమట్టంలో ఉన్న భాగం మాత్రమే అచ్చులో వస్తుంది.

scotia : పుటితం.

పుటాకృతిలోఉండే అభిరూపం. ఇందులో పుటాకృతిని రూపొందించే వక్రరేఖాగతి అతి విపులమై, దాని పార్శ్వభంగిమ ఒక వరా



పుటితం


వలయ (*parabola*) రూపంలో వుంటుంది. ప్రాచీన సంప్రదాయాలను అనుసరించే స్తంభాలలో పీఠభాగంలో ఈ పుటీతాన్ని, ముఖ్యంగా రూపొందిస్తారు.

scrambled colours . *అందదుకు రంగులు.*

తమ తొలి ఛాయలు చారలుగానో, లేదా ఆవర్తికలుగానో అక్కడక్కడ కనపడే రీతిలో వర్ణఫలకంపైన తేలికగా కలపబడిన తైల వర్ణాలు, ఒకే ఒక ఏకరీతి ఛవి లభించేవరకు చక్కగా కలపబడిన వర్ణాలకు ఇవి వేరైనవి. బాగా కలిపిన వాటికన్నా అందదుకు రంగులు ఎక్కువ చైతన్యాన్ని, లేదా జీవస్ఫూర్తిని ఉత్పన్నం చేయటం యథార్థమే అయినా, నిర్దిష్టములైన కొన్ని శైలులకూ, ప్రక్రియలకూ బాగా కలిపిన రంగులే సముచితాలు.

scraper : *ఉల్లేఖిని.*

1. రేఖా శిల్పంలోను, తక్షిన లోహ ఫలక ప్రక్రియలలోను వాడబడే ఒక పరికరం. ఈ ప్రక్రియలలో ఫలకంపై కొన్ని భాగాలను నికృత్తించటం అత్యవసరం. అటువంటి సందర్భంలో ఏదైనా గరుకంచు వంటివి మిగిలి ముద్రణలో నలుపుదనం అధికంచేసే ప్రమాదంఉన్నప్పుడు, అటువంటి గరుకంచునుగాని, అతిమాత్రపు గరుకుదనాన్ని గాని తొలగించటానికి ఈ ఉల్లేఖినిని వాడతారు. ఇందులో పొడవుగా త్రిభుజాకృతిలో వుండే ఒక లోహశలాక, మూడంచులలో మూడు వాదరలుండి, చివరకు కొనదేరుతుంది. శలాకలోని మూడు ముఖాలు కూడా పుటాకారంలో లోపలికి కుంచించుకొని వుంటాయి ఈ శలాకను ఒక పిడిలో అమర్చి ఉంచుతారు.



ఉల్లేఖిని | త్రిభుజరీతిలో ఉక్కున తయారైనది. అధిరేఖనంలోను లోహఫలక ముద్రణలోను దీనిని వాడుతున్నారు.

2. శిలాలేఖన ముద్రణంలో వాడే ఒక ముఖ్యాగం. దీనిలో ఒక కొయ్యకడ్డీ ఉండగా, దానిచుట్టూ తోలుపటీ గట్టిగా చుట్టబడి ఉంటుంది. శిలాలేఖనానికై వాడే శిలాఫలకాన్ని ఈ కడ్డీక్రిందుగా పంపించినప్పుడు ఈ కడ్డీ (అంటే ఉల్లేఖిని) తన ఒత్తిడివల్ల సిరాను, దాతినుంచి కాగితానికి మార్చివేస్తుంది.

scraper board : scratch board అనే పదానికి బ్రిటనులో వ్యాప్తిలో ఉన్న పర్యాయనామం.

scraping : *నిర్లేఖనం.*

scraping knife : *క్షురం.*

scratch board : *అంకాస్తరం; లేఖాస్తరం; ఉల్లేఖన ఫలకం.*

ఒక ప్రత్యేక రీతిలో పైపూత కలిగిన ఒక విధమైన అట్ట నల్లటి ఆలేఖనాలపై తెల్లటి రేఖలను సృష్టించటానికి దీన్ని వాడతారు. ఇటువంటి ఆలేఖనాలకు ప్రత్యుత్పన్నాలను తయారుచేసినప్పుడు అవి దారు రేఖా

శిల్పాలలాగా కనపడతాయి. ఈ ఆస్తరమునకే ఉల్లేఖనాస్తరము (*scraper board*) అనే పేరు బ్రిటనులో ఉంది. ఇటువంటి ఆస్తరంపై లప్పపు పైపూత బాగా పట్టించి ఉండటంవల్ల ఉపరితలం చాలానున్నగా ఉంటుంది. దీనిపై కళాకారుడు ఆలేఖనపు సిరాతో ఒక పైపూత పట్టిస్తాడు. అప్పుడు ఒక పరికరంతో కొన్ని రేఖలలోను, తావులలోను సిరాలేకుండా జేసి, అక్కడ దిగువనుంచి తెల్లటి ఆస్తరం బయటపడేట్లుచేసి, ఒకఆలేఖనమును తెల్లగీతలో రూపొందిస్తాడు. ఈ పనిలో వాడే ఆ ప్రత్యేక పరికరాన్ని గీతకత్తి (*scratch knife*) అంటారు. ఇటువంటి గీతకత్తులు తాము చేయవలసిన ఒక్కొక్క తీరు పనికి ఒక్కొక్క తీరుగానో, లేదా ఒక పిడిలో అప్పుడప్పుడు ఆయాపనులకు తగినవాదరలను ఇముడ్చటానికి వసతి కలిగినవిగానో ఉంటాయి. ఇటువంటి వాటిలో బహురేఖికా పరికరాలుకూడా ఉంటాయి. ఒకసారి గీతపడ్డ భాగాలు సరికుదరకపోతే వాటిపై మళ్ళీ సిరాపట్టించి, మళ్ళీ గీతకత్తిని వాడవచ్చు. సిద్ధరీటిలో లభించే రాస్ ఆస్తరము (*ross board*) ల వంటివికూడా లభిస్తాయి. వీటిని కొన్ని ప్రత్యేక ప్రక్రియలలో వాడుతారు.

అంకాస్తర ఆలేఖనం 19వ శతాబ్దిలో ప్రవేశపెట్టబడింది. వాణిజ్య కళలలో దీనికి ఎక్కువ వ్యాప్తి ఉంది; అయితే అత్యుత్తమ కళాఖండాలకు మాధ్యమంగా దీన్ని వాడరు.

scratch coat : *గరుకుపూత.*

భిత్తిచిత్రణను మొదలుపెట్టేటప్పుడు గోడమీద మొదట గరుకు గరుకుగా పట్టించే పైపూత ఇందుకు వాడే గారగచ్చులో ఒక పాలు గారసున్నంతో ఒకటిన్నరపాలు గరుకిసుక కలిసి ఉంటుంది సున్నపు కట్టుబడిగల గోడపైగాక చెక్క కూర్పుపై దీన్ని పట్టించేటప్పుడు మేకరోమాలు, లేదా నారపీచులు అందులో కలుపుతారు ఉండలు ఉండలుగా గారగచ్చు చెక్కకూర్పునుంచి ఊడిపడకుండా, ఇందువల్ల ఉండగలుగుతుంది (చూ: *brown coat, intonaco; sand coat*).

scratch coating : *గరుకుపూత.*

(చూ: fresco).

scratch knife : *గీతకత్తి.*

screen : *జవనిక*

screw : *మరపట్టు.*


scrim : *మెత్త.*

పోతపోయబడ్డ శిల్పానికి ఏమొప్పం కలగకుండా ఉండటానికి పైన అతికే గట్టి గుడ్డ; ఒక ఉపరితలం కుంగిపోకుండా, లేదా ముడతలు పడకుండా ఉండటానికై దానిపై బంకతో అతికించే ఒక గుడ్డకుకూడా ఈ పేరు వర్తిస్తుంది. సుధాపిష్టానికి వాడే మెత్త, ముతకనూలుది కావచ్చు; లేదా నారపట్టు శాటిక కావచ్చు.

scrimshaw : *తిమికం.*

ఒక శిల్పవిశేషంగా మలచబడ్డ, లేదా రేఖాశిల్పాకృతిని కలిగించిన తిమింగిలపు ఎముక;

లేదా దంతము. ఈ రచనలకు కొన్ని సమయాలలో అనువైన వన్నెలు వేయటం జరుగుతుంది ఇది ఒక జానపద కళ అమెరికా



తిమికం : తిమింగల దంతంతో అమెరికాలో నిర్మితాలైన రొట్టెకత్తులు. (18 వ శ.)

దేశపు నావికులు చాలామంది 19 వ శతాబ్దిలో ఇటువంటి జానపద శిల్పరచనలు సాగించారు.

scroll *వర్తులిక.*

1 ఒక ఆలంకారిక ప్రలక్షణం సర్పిలాలుగా లేదా సంవలయితాలుగా ఇందులో ఆకృతులు అమరి వుంటాయి. ఒక కాగితాన్ని చుట్టచుట్టి దాన్ని అడ్డుగ ఛేదించినప్పుడు వచ్చే మధ్యచ్ఛేదాన్ని ఇది దాదాపుగా పోలి వుంటుంది వక్రరేఖాకృతిలో తీర్చబడ్డ ఉత్క్షేపానికికూడా ఇది వినియుక్తం, ఇటువంటి ఉత్క్షేపం మధ్యయుగాలలోని నిర్మాణాలలో తరచు కనపడేది.

2. చుట్టగా చుట్టబడిన చర్మపత్రం లేదా, పత్రం. దానితో లేఖనమో లేదా చిత్రమో ఉంటుంది.

scuffing : చూ : Dragging, strike.

sculp : *శిల్పితం.*

లాటిన్ భాషలోని '*sculpsit*' అనే పదానికి సంక్షిప్త సంకేత రూపమే '*sculp*'. పూర్తి పదానికి అర్థం 'దీనిని మలచెను' లేదా 'దీనిని రేఖాశిల్పితం చేసెను' అని. ఈ సంకేతాన్ని కొందరు శిల్పియొక్క సంతకపు చివర, శిల్పంపైన మూలలో ఉంచుతారు దీనివల్ల అది మౌలికమైన రచనే అనీ అనుకృతిగాని, మూలానుసారమైన పోతగానీ గాదనీ స్పష్టమవుతున్నది. అట్లాకాక ఒక ముద్రాంకపు చివరి అంచులో దిగువ మూలన ఒక పేరుకు చివరన ఈ పదాన్ని ఉంచినప్పుడు, ఆ పేరుగల వ్యక్తి ఆ చిత్రమునకు ముద్రాంకనం నిమిత్తం రేఖాశిల్పాన్నో సూచీచిత్రణనో తయారు చేసినవాడని అర్థం (చూ *del*).

scul one : స్కల్ప్‌స్టోన్.

సర్జికా శిలను పోలివుండి మలచటానికి సుకరంగా వుండే మెత్తని ఒక ద్రవ్యానికి వ్యాపారనామం. ఔత్సాహికులైన శిల్పులు దీనిని వాడతారు

sculptor *మూర్తికారుడు; రూపకారుడు. ప్రతిమాకారుడు, శిల్పి.*

sculpture¹ : *శిల్పం; స్థాపత్యం.*

మలచటం, రూపీకరణ లేదా సమాహారం వల్ల ఒక మూడాయతనాల ఆకృతులను సృష్టించే కళ. మలచటంలో, తాను తల పెట్టిన ఆకృతికి అవసరంలేని వాటిని ముడి ద్రవ్యంనుంచి శిల్పి చెక్కివేస్తాడు. ఈవిధంగా అతడు_మైకేల్ ఏంజెలో చెప్పినట్లు_ద్రవ్య రాశిలో నిబద్ధమై గుప్తంగా వున్న ఆకృతిని వెలికి దీస్తాడు. ఆ ద్రవ్యరాసి అనేది_కొయ్య, రాయి, లేదా ఇతర మైన_ఏ కఠిన పదార్థమైనా కావచ్చు రూపీకరణ ఇటువంటిది కాదు; ఇందులో శిల్పి అవ్యవస్థితమై, కల్పకధర్మం గల ఒక ద్రవ్యరాశిని సాయంగా గ్రహించి, ఆకృతిని రూపిస్తాడు._ మట్టితో ఒకశిల్పాన్ని రచించడం ఇందుకు ఒక ప్రముఖ లక్ష్యం. కలకాలం నిలవగలిగే రీతిగా లోహంలో పోతను పోసే ప్రక్రియలో సైతం మట్టితో రూపీకరణ తప్పని సరి అవుతున్నది. ఇక సమాహారమంటే ఒక ఆకృతికి కావలసిన వివిధ భాగాలను ముందుగా వేరు వేరుగా, తగిన పద్ధతిలో తయారుచేసి చివరకు వాటిని క్రమరీతితో సంధించటం లోహ నిర్మాణా లలో ఇటువంటిది సంధానం(*welding*) వల్ల జరుగుతున్నది ఒక శిల్పియొక్క కృషి ఫలి తం, ఒక వర్తుల శిల్పమో, ఉల్బణ శిల్పమో, కావచ్చు (చూ . *lost wax process; sand coating, welding*).

sculpture² : *మూర్తీకరణం; ప్రతిమాకరణం; మూర్తి కళ.*

sculpture in the round : *వర్తుల శిల్పం.*

స్వచ్ఛందంగా నిలపగలిగి, మూడాయత నాలను ప్రదర్శించే శిల్పం. ఉల్బణ శిల్పా నికి ఇది విభిన్నం. అన్ని పార్శ్వములూ, ఆకృతికి అనుగుణములుగ దీనిలో రూపిత ములు; దీనిని ఏ కోణంనుంచి అయినా పరి కించవచ్చు.

sculpture painting : *శిల్పచిత్రణ*

అల్పోల్బణ శిల్పానికి ఇంకొక పేరుగా పూర్వకాలం వాడుకలో ఉండి, నేడు వాడు కలో లేని మారుమూలపదం.

scumble : *పైపాటు.*

1. ఒక తైల చిత్రణంలో ఒక నిర్దిష్ట ప్రదేశంలో, ఉన్న రంగుపూతపైననే ఇంకొక కాంత్యభేద్యకం లేదా అర్ధకాంత్యభేద్యకమైన ఒకరంగును పట్టించగావచ్చే సన్నటిపొర. ఈ పైపొర, దిగువవున్న చిత్రణను సంపూర్తిగా మరుగుపరచదు, కాని దానివల్ల మొత్తపు ఏర్పాటు అమరికలో కొంత మసకతనం, మందత, స్థాయిభేదం కనపడుతాయి. (చూ . *over painting*).

2 ఒక తైలచిత్రణం బాగా ఆరిన తర వాత దానిని పైపైన రుద్దటం, లేదా తుడవ టం; ఈ పనికి ఒక తూలికనో, గుడ్డపీలికనో బొటనవేలి బంతినో వాడతారు పై మెరుగును కట్టుదిట్టంగా కలిగించే ప్రక్రియకు ఇది విభి న్నం.

3 ఒక ఆలేఖనపు ఉపరితలంలో తేలిక పూతగా పట్టించిన సిమసున్నం లేదా బొగ్గు మసి ఈ పైపూతను ఆలేఖనపు ఉపరితలంపై చక్కగా రుద్దగా అందులో మృదుత్వం ఎక్కువ కావటమూ, ఆలేఖనం రేఖామయంగా లేకుండా ఉండటం జరుగుతుంది.

seal : *అధిముద్ర.*

sealer : *రూఢిక.*

సుధాపిష్ట ఫలకంలోగానీ, దారుఫలకంలో గానీ చూషణ సమర్థతను తగ్గించటానికై వాడే ఒక విధపు బంక, పారిశ్రామికరంగంలో పూతపనులలో దీనికి వాడుకవుంది

sealing wax : ముద్రానిక్థం; *ముద్రమైనం.*

ఉత్తరాలను, వ్యవహార పత్రాలను మడిచి భద్రతకోసం పైన ముద్రవేయటానికి ఉపయోగించే ఒక ఘర్మ- యౌగికం.

seam line : *అతుకు గీత.*

రెండు ముక్కలను అంమవట్టున కలిపి ఒక వస్తువును రూపొందించినప్పుడు, ఆ కలిపినచోట కనబడే మడత లేదా రేఖ. పోత ద్వారా రూపొందిన శిల్పంలో వివిధాంగాలను అందులో అతికిన చోట ఇటువంటివి కనబడతాయి వాటిని రుద్దివేసి, శిల్పి, ఆ చోటుకు జాగ్రత్తగా మిసిమి కల్గిస్తాడు.

seascape : *సాగర దృశ్యం.*

సముద్రం అత్యధిక ప్రాధాన్యపు లక్షణంగా రాణించే చిత్రలేఖనం, ఆలేఖనం, ముద్రాంకం, లేదా ఛాయాచిత్రం. ఆ సాగర దృశ్యపు చిత్రంలో పడవలు మొదలైన నావికా సంబంధ వస్తువులు చేరిస్తే దానిని 'నౌ సంబంధికం' అంటారు.

season : *పక్వీకరణ.*

ఆకుంచన, సంకోచన, విరళీకరణాలను నిరోధించే శక్తిని పెంపొందించి, దార్ఢ్యాన్ని వృద్ధిచేయటానికై కొయ్యకు జరిపే ఒక విధపు చర్య. నియంత్రిత తాపక్రమ, తేమన పరిస్థితులలో స్వేచ్ఛగా గాలి తగిలే రీతిగా కొయ్యను కొంత కాలం నిలువ వుంచటంవల్ల దీనిని సాధిస్తారు

Secco : *శుష్కకం.*

ఆరి గట్టిపడిన సున్నపు గచ్చుపూతపై కుడ్యచిత్రాన్ని చిత్రించే సాంకేతిక విధానం లేదా కళావిశేషం; అట్లా చిత్రితమయ్యే చిత్రానికికూడా ఈ పేరు వర్తిస్తుంది ***secco*** (సెక్కో) అనేది ఇటాలీయ భాషా పదం ఎండిన (శుష్కించిన) అని దీని నైఘంటిక అర్థం. ఏదో ఒక బంధకంతో నూరిన రంగులను ఇందులో చిత్రణకు వాడతారు ఇట్లా చిత్రించిన చిత్రపు ఉపరితలం నాతి కాంతితో కళ్ళకు రమ్యంగా కనపడుతూ సద్యస్కాన్ని పోలి ఉంటుంది అయినా సద్యస్కంలోని కాంతిశోభా, స్వచ్ఛతా ఇందులో ఉండవు. అంతే కాదు; శుష్కకంలో వర్ణం ఉపరితలాన మాత్రమే నిలుస్తుంది, కాబట్టి

ఎక్కువకాలం మన్నికగా నిలవదు సద్యస్కం ఇట్లాకాదు, పై పూతగచ్చు తడిగా ఉన్నప్పుడే దానికి, రంగులు వేస్తారు కాబట్టి రంగులు తడి గచ్చులోకి పీల్చుకొనబడి, గోడలో ఒక అభిన్నాంశంగా పరిణమిస్తాయి 'శుష్కకము' అనే ఈ ప్రక్రియ పురాతన కాలంనుంచికూడా అపృతమే అయినా, సద్యస్కానికి సాటిరాదనీ దానికి ప్రత్యామ్నాయంగా, లేదా దాని తరవాత ప్రముఖంగా లెక్కకు వచ్చేదిగా మాత్రమే గణనార్హమనీ విజ్ఞుల అభిప్రాయం. వ్యవధి చిత్రణతలం, ధనవసతి, లేదా తక్కిన పరిస్థితులు పరిమితావధులలో ఉండి తప్పనిసరి అయినప్పుడు మాత్రమే, సద్యస్కాన్ని కాదని శుష్కక ప్రక్రియను అవలంబించవచ్చు

11 వ శతాబ్దంలోనే ఈ శుష్కకంలో సాంకేతిక విధానంలో వివిధ ఘట్టాలు లెస్సగా చర్చితములైనవి వాటిని ఈ క్రింది విధంగా సంక్షిప్త రీతిలో చెప్పవచ్చు తుది తీర్పులు తీర్చబడ్డ సున్నపుపూత గోడను మొదట బట్టి సున్నపు నీటితో, నీరు జారేట్లు తడుపుతారు (సున్నపు నీటికి బదులుగా సుగ్గుసున్నపు నీటినైనా వాడవచ్చు) ఆ రాత్రి అట్లా దాన్ని ఉంచి, మరునాటి ఉదయం మళ్ళీ అదేరీతిగా తడుపుతారు ఇందులో చిత్రణకు దధిచూర్ణ వర్ణాలను వాడతారు. ఈ వర్ణాలు సున్నంతో బాగా మేళనంచెంది విడదీయరాని గట్టిదైన శాశ్వత బంధాన్ని ఏర్పరచుకొంటాయి. ఇటువంటి పద్ధతికే చూర్ణప్రలేప చిత్రణ (*lime wash painting*) అనే పేరుకూడా ఉంది శుష్కక ప్రక్రియలోనే ఇంకొక విధానం కూడా ఉంది అందులో నీటిలో బాగా కలిపిన వర్ణాలను సున్నపుతేటతోకలిపి, ఆ మిశ్రమానికి కొంత దుర్బలంగా ఉండే దధిచూర్ణ ద్రావణాన్ని కలుపుతారు అయితే ఈ ద్రావణాన్ని అన్ని వర్ణద్రవ్యాల విషయంలో కలపరు త్వరగా పొడిదేలి రాలిపోయే స్వభావంగల వాటికే-అందునా ముఖ్యంగా నలుపులకు, నీలిమలకు మాత్రమే - కలుపుతారు ఉజ్జ్వలపు తెలుపురంగుగల ఉపరితలంపై చిత్రణ సాగించటం ఎక్కువ క్లేశదాయకంగా పలువురు చిత్రకారులు భావిస్తారు అప్పుడు సున్నపు తేటకు వేరొక వన్నెను కలపటం సముచితమని వారి అభిప్రాయం, అప్పుడు దాని స్థాయి కొంత పాండురతకు దిగుతుంది చిత్రణను రెండు పూతలలో ఇందులో సాగిస్తారు అందులో తుద చిత్రణలో వాడే వాటికన్న తేలికపాటి వాసితో అధశ్చిత్రణం జరుగుతుంది.

సెన్నినో సెన్నిని(క్రీ 1370-క్రీ 1440) అనే ఇటాలీయచిత్రకారుడునూ ఇంకా కొందరు ఆ దేశపు రచయితలున్నూ 'శుష్కకం' అనే దానిని ఆరినసద్యస్కంపై జరిపే మెరయింపు (*touching up*) గా భావించారు ఈ మెరయింపు అండనిర్యాసికతోగాని, ఒక బంధకపు రక్షణ అవశ్యకమైన కొన్ని రంగులతో (అంటే స్వచ్ఛమైన 'అతిసాగరిక వర్ణం వంటి వాటితో) గాని జరిపేవారు.

secondary colour : *ద్వితీయశ్రేణి వర్ణం; ఉపసర్జిత వర్ణం.*

section d'or : చూ : Golden mean

secular : లౌకిక

ప్రాథమిక వర్ణాలనుంచి జంటలుగా రంగులను గ్రహించి కలపటంవల్ల ఏర్పడే మూడు వర్ణాలలో ప్రతిఒకదానికి ఈ పేరు వర్తిస్తుంది. ఆ మూడురంగులు, ఆకుపసిమి (నీలిమ + పసుపు), నారింజ (ఎరుపు + పసిమి), నీలలోహితం (ఎరుపు + నీలం).
(చూ . *colour, c^lour circle*)

seicento : సియెసెంటో.

సియెసెంటో నేది ఇటాలియన్ భాషా పదం, 17 నూర్ల అనిమాత్రమే దాని అర్థం అయినా 17 వ శతాబ్దిలోని ఇటలీదేశపు కళకు ఒక పేరుగా దీనికి రూఢత ఏర్పడ్డది.

self - hardening clay : స్వయం ఘనీభవక మృత్తిక

సంయోజిత యశదధూపాన్ని ఒక వర్ణద్రవ్యంతో కలిపి మందోష్ణంలో కాల్చి, తయారుచేసే ఒక విధపు మృత్తిక. ఇది చూడటానికి ఆవంలో కాల్చిన మార్దపసామగ్రిని పోలి ఉంటుంది.

self - portrait : స్వమూర్తి చిత్రం.

తన ఆకారాన్నే ప్రతిమానంగా గ్రహించి చిత్రకారుడుగానీ, శిల్పిగానీ రూపొందించే రచన. వేరుగా ఒక ప్రతిమానంకోసం శ్రమపడవలసిన అవసరం లేకపోవటంవల్ల ఇటువంటి చిత్రణకు కళాకారుడు పూనుకోవచ్చు, లేదా తన మూర్తికి, చిత్రంద్వారా చిరస్థాయిత్వాన్ని కల్పించి, రాబోయే పలుతరాలవారి దృష్టిలో తాను నిలిచిఉండటానికి కళాకారుడు ఆశించవచ్చు ఇటువంటి చిత్రణకు పూనుకొన్న కళాకారులు ప్రాచీన, మధ్యయుగాలలో సైతం ఉండేవారని తెలుస్తున్నది

semi - abstract . సామి వివిక్త; అర్ధవివిక్త; అర్ధసైరూప్య.

semi-drying oil . సామిశోషక తైలం

గాలి తగిలినప్పుడు మాత్రం గట్టిపడకుండా ఉండి రాసాయనిక చర్యాప్రభావంవల్ల మాత్రమే ఘనపటలంగా రూపొందగల ఒక విధపు వనస్పతి తైలం

semi - opacity . అర్ధకాంత్యభేద్యత.

semi-stylized : సామిశైలీకృత, అర్ధశైలీకృత.

semitransparency · అర్ధ పారదర్శకత.

sensation . సంవేదన.

sensitiveness : గ్రహణశీలత

Sensitivity : గ్రహణశీలత.

sensitized : గ్రహణశీలిత.

Sepia : మీనకము.

గోధుమరంగు కలిగి, అర్ధ పారదర్శకంగా ఉండే ఒక వర్ణద్రవ్యం. కొన్నిరకాల జలచరాల (కటిల్ చేపవంటి వాటి) లోని కోశాల నుంచి దీన్ని సేకరిస్తారు. మందకాంతిలో ఈ వర్ణం చాలవరకు నిలకడ కలదియే అయినా, ఉజ్జ్వలపు పగటి కాంతిలో త్వరితంగా పన్నె తగ్గి మాసిపోతుంది. అందువల్ల ఆధునికులు నీటిరంగుగాగాని, ఆలేఖ్యపు సిరాగాగాని దీన్ని వాడటానికి ఇష్టపడరు తైలంలో కలిసినా, ఈ రంగు ఏమంత బాగా పని చేయదు. 'సెపియా' అనే పేరుతో కొన్ని తైలవర్ణాలు బజారులో లభించటం నిజమేకాని అందులో మీనకంతోపాటుగా ఇతరమైనవి కూడా మిశ్రితములు రోమనులు ఈరంగును సిరాగా వాడినా, దీనికి ఎక్కువ ఆదరణ 1780 తరవాత, ఒక శతాబ్దికాలం, లభించింది. 1780 వరకు ప్రలేఖనాలకు వాడుతూ వచ్చిన తారుగోధుమను తోసిరాజని అంతట మీనకం ముందుకు రాగలిగింది పలచగా దీన్ని వాడినప్పుడు సిద్ధించే విస్తృత స్థాయీ వైవిధ్యరమ్యత ఇందుకు ముఖ్యకారణం. మీనకాన్ని కవోష్ణపు ఎరుపువాక గోధుమరంగుగా భావించవచ్చు. తారుగోధుమరంగుకన్నా ఇది వేరనటం చూడగానే తెలిసిపోతుంది. మీనకాన్ని తప్తస్విన్నంతోగాని మాంజిష్ఠ శోణిమతో గాని కలిపితే వచ్చే వర్ణాన్ని రోమనీయ మీనకం (*Roman sepia*) అంటారు.

sepia drawing మీనకచిత్రం.

serif . శోభిక.

లిపి చిత్రణలోనూ; అర్ణికాలేఖనంలోనూ, ఒక అక్షరపు గీతకు కల్పించే తుది నగిషీ ఇది సాధారణంగా ఒక చిన్న గీతగా ఉంటుంది. అటువంటి గీతలను కలిగిన అర్ణికా రీతికికూడా ఇది వస్తుంది. అటువంటి అర్ణికా రీతికే రోమన్ టైపు (ఋజ్వర్ణిక) అనే వ్యవహారంకూడా ఉంది గోతిక్ అర్ణిక అని వ్యవహృతమయ్యే ఇటువంటి దానికి గీత ఉండదు కాబట్టి అటువంటి దానిని అరేఖా శోభిక (*Sans serif*) అని వ్యవహరిస్తారు.

serigrapher : కౌశేయ లేఖకుడు.

serigraphy : కౌశేయ లేఖనం.

సర్జనాత్మకమైన కౌశేయ ముద్రాంక కృతి. ఇందులో కళాకారుడే స్వయంగా సూత్రపాతాన్ని తయారుచేసి అనుగుణంగా రచనను సాగించి, తన తైజసాలను తానే ముద్రించుకొంటాడు కౌశేయ యవనికా తైజసాలను తయారు చేయటంలో అవలంబించే ప్రామాణిక సాంకేతిక ప్రక్రియలన్నీ కౌశేయ లేఖనాలకున్నూ పనికి వస్తాయి కాని వాటిలో కాలికా ప్రలేపిత విధానం (*Tusche wash-out method*), వటలతైజస విధానం అనేవి ఎక్కువగా ఇందులో అవలంబించబడుతున్నవి. వాటితో సైతం మొదటి దానికి విశేషాదరణ ఉంది.

తక్కిన గ్రాఫిక కళాప్రక్రియలలోని రుజువులలో కనపడని ఒక ప్రత్యేక లక్షణం కౌశేయ లేఖనంలో కనపడుతుంది. ఇందు

లోని రంగుతావులను, అచ్చుసిరా ముద్రలన టంకన్నా చిత్రిత పటలాలు అనడం సముచితం. ఇంతేకాదు, అపరోక్ష రీతిలో, బహుముఖంగా పనిచేయగలిగే సాంకేతికరీతి దీనిలో కనపడుతున్నది.

ఈ బహుముఖతవల్లనే ఈ కౌశేయ లేఖనంలో అపరిమిత వర్ణాయతనమూ, తైల వర్ణాల ఉత్తురంగూ, నీటిరంగులలోని పారదర్శక ప్రలేపాలూ, పిండిరంగుల, గహన వర్ణాల పరిణామాలు దర్శించే అవకాశం కలుగుతున్నది. ఇందువల్లనే కౌశేయరేఖనం, చిత్రకారునితోపాటుగా ముద్రాంకకారునికి సైతను ఉపకరించే మాధ్యమంగా పేరు పొందటం సముచితవని రుజువుతున్నది. అందువల్లనే సరియైన కాగితాన్ని, సముచితములైన వర్ణద్రవ్యాలను, విపర్ణతకు గురికాని మాంజిష్ఠముల లేదా ఆల్కిడ్ పారదర్శకముల ఉపాధిని వాడినప్పుడు, లభించే ముద్రాంకములు, కలకాలం మన్నికగా ఉండటంలో దేనికీ తీసిపోవు

కౌశేయ యవనికను, కళాకారుడి మాధ్యమంగా వాడడం 1938లో న్యూయార్కులో మొదలైంది. ఫెడరల్ ఆర్ట్ ప్రాజెక్టు అనే సంస్థ ఆధ్వర్యవంలో అక్కడ అప్పుడు పని చేస్తున్న కళాకార బృందం, కౌశేయ యవనికపై తొలి ప్రయోగాలను కొన్నిటిని సాగించి, క్రమంగా దాన్ని ఒక పక్కటి ప్రక్రియగా తీర్చిదిద్దింది.

serpentine : సర్పశిల.

అలంకృతికి ఉపయోగించే ఒక విధమైన ఆకుపచ్చని శిల. మనకపాటి ఆకుపసిమి రంగు కలిగిన ఈ శిలపై, పాము శరీరంపై లాగా, క్కడక్కడ మచ్చలుంటాయి

set [1] : *నికరం*

set [2] : *సజ్జింపు.*

1 చిత్రలేఖనంలో ఒక వర్ణఫలకాన్ని తగిన వర్ణాలతో సన్నద్ధం చేయటం.

2 మూర్తనంలో, ఒక బట్టని, లేదా అచ్చాన్ని కాల్చటానికి సన్నద్ధం చేయటం.

sewing : *కుట్టుపని.*

seze sion : చూ : Art Noveau.

sfregazzi : *ఛాయాద్యుతి, నీడమెరుగు.*

చిత్రంలోని శరీర వర్ణ స్థాయిలలో కలిగించే కోమలపు నీడల మెరుగులు, వేలికొనలతో ఒక క్రమరీతిగా తట్టి వీటిని కలిగించవచ్చు

sfumato : *ద్యుతిమేళనం*

తైలవర్ణ చిత్రణంలో మృదువులూ, లలితములూ అయిన సమ్మిళిత నిష్పాన్నాలను కలిగించటం. ఒకస్థాయిని ఇంకొక స్థాయిలో (ముఖ్యంగా మెరుగుల విషయంలో) విలయనం చెందించడంవల్ల ఇది సాధ్యమవుతుంది. ఈపదం సాధారణంగా లియోనార్డో డా వించి

రచించిన చిత్రాల అనుశీలనలో వాడబడు తున్నది. చిత్రంలో గాలి కదలికల భావ నను, వాతావరణ సంబంధ నిష్పన్నాలను దర్శింపజేయటానికి ఇటువంటి ద్యుతిమేళ నాన్ని మొదటగా ప్రవేశ పెట్టిన ప్రముఖ చిత్ర కారుడుగ అతడు సుప్రసిద్ధుడు

sgraffito . నికృత్తనం, ఛిద్రణప్రక్రియ.

1 ఒక అలంకరణ విధానం, సుధా మృత్తిక లేదా సుధాపిష్టపు పైపూతను అక్కడక్కడ, వాడిఅయిన పరికరంతో రేఖలు రేఖలుగా క్రమరీతిలో ఛేదించి, దీన్ని సాధి స్తారు ఇట్లా ఛేదించడంవల్ల దిగవపొర రంగుకొన్నిచోట్లబయల్పడి పైపొరలోని,సుధా మృత్తికయొక్క, లేదా సుధాపిష్టపు రంగుతో వ్యత్యస్త రమ్యతను సాధిస్తుంది ఇటలీలో పునరుజ్జీవన కాలంలో కుడ్యచిత్రణలో ఈ నికృత్తన ప్రక్రియను కళాకారులు తీసుకొని వచ్చి అభివృద్ధిపరచారు. అంతట ఆకాలంలో వివిధ భవనాల ముఖతలములపైని సుధా మృత్తిక పొరపై ఈ ప్రక్రియను అనుసరించి ఖచితాలంకృతులవంటి వాటిని, తలుపులపై లతాగుల్మాలంకరణలను చెక్కటం పరిపాటి అయింది ఆటువంటి వాటిలో నికృత్త రేఖలలో కనపడేది నలుపువాక గోధుమ రంగుగా ఉండేది ఇటువంటి దిగువపొరను కల్పించటానికి సుధాపిష్టాన్ని కాల్చిన గడ్డితో కలిపి, అక్కడక్కడ పైపూతగా వాడేవారు. ఆధునిక కాలంలో దీనిని పునరుద్ధరించటానికి కృషి కొంత జరిగింది. అటువంటి ఈ దిగువ పొరపై రంగు కలిపిన సిమెంటును పూతగా వాడటం జరిగింది

2 మృత్సామగ్రిని ఆవంలో కాల్చటానికి ముందుగా పైపొరపై ఛేదనాన్ని జరిపి అలంకరించటం

3. కాచచిత్రణయందు పాటించవటానికి వీలయ్యే ఒక విధపు ఆలేఖన విధానం. ఒక స్వచ్ఛకాచఫలకంపై రంగున్న కాచఫలకాన్ని సంధానించి (*Flash*), పై దానిని రేఖాకృతులతో ఛేదించి దిగువపొర రంగు బయట పడేట్లు చేసి, ఒక అలంకృతిని వర్ణవ్యత్యస్తచే సాధించటం కాచఫలకంపై చిత్రణకు ఆగునిక ప్రక్రియలు కనుక్కోక పూర్వం ఇటువంటి నికృత్తనమే ఆ చిత్రణకు సాధనంగా ఉండేది.

shade . ఛాయ.

1 వర్ణాలను గురించి చర్చించేటప్పుడు, లేదా పోల్చేటప్పుడు రెండు వర్ణాల మధ్య ఉండే అచ్చపు లేదా నిర్దిష్టమైన తరతమ భేదం సంగీతంలో రెండు స్వరాల మధ్య కనపడే భేదంవంటిదే ఇది అనవచ్చు ఒకే నీలపురంగులో కొన్ని చాయలు ఎక్కువగా ఉన్నదీ, తక్కువగా ఉన్నదీ ఉండవచ్చు అదే విధంగా ఈ ఛాయాభేదాలు ప్రతి వర్ణంలోనూ ఉంటాయి అంతేగాక ఒక ఛాయాభిన్న వర్ణంలో, నలుపును కలిపి, దానిని న బరచినప్పుడు, అదికూడా ఛాయ అనే వ్యవహృతం.

2. చిత్రలేఖనంలో, ఆలేఖనంతో, గ్రాఫిక కళలో నలుపుగా, లేదా సాపేక్షకంగా నలు

పుగా-ఒక చిత్రితరూపంలో, వస్తువులో, దృశ్యంలో-కనపడేది.

shading : *వర్తనం; పరదాజ్.*

1 స్థాయిలో తరతమ విభేదాలను కల్పించడం; లేదా ఒక ఛాయను ఇంకొక ఛాయలోను, ఒక విలువను ఇంకొక విలువలోను మిళితం చేయటం.

2. ఒక పటంలో ఉన్న జాగాను స్థాయీకరించటం, లేదా పూరించటం. ఇందుకు రేఖావర్తనం లేదా ఒక రంగును తేలికపరచటం, లేదా నలుపెక్కించటం అనేవి సాధనాలు ఇందువల్ల వివిధ ఛాయలను, మూడాయతనాల మూర్తులను, ఉజ్జ్వలతా, మంద్రతలను దర్శనీయాలుగా చేయటం సాధ్యమవుతుంది.

shading film *వర్తనీపటలం.*

ఆలేఖనాలలో, దేశపటాలలో, రేఖాపటాలలో జాగాలపై వర్తన జరపటానికి వాడే ఒక పటలం, లేదా జవనిక. ఇది రేఖామయం లేదా బిందుమయం కావచ్చు. దీని వెనకతట్టు ఒక అధిసక్తం రాసియుంచిన ఒక పటల శకలాన్ని, పూరించవలసిన జాగాకు తగినట్లు కత్తిరించి, నేరుగా ఆ జాగాపై అతికించడమో, లేదా దానిని పరివర్తన చేయటమో ఇందులో జరుగుతుంది, ఇటువంటి పటలం లేదా జవనిక బిందుమయమైనప్పుడు ఆ రచనలో అర్ధస్థాయీ నిష్పన్నత సిద్ధిస్తుంది.

shadow edge : *ఛాయాంచలం.*

ఆలిఖితములు, లేదా చిత్రితములు అయిన మూర్తులలోను, వస్తువులలోను అంచున కనపడే కాంతివంతమైన ఒక పరిధిరేఖ. ఇది ఒక సుస్నాతపు వనితనంగా గణించ తగింది. చిత్రానికి సహజంగా అంచును ఒకదాన్ని ఇట్లా సృష్టించటంవల్ల, అక్కడి గట్టి రంగువల్ల చిత్రానికి రెండాయతనాల అమరిక చక్కగా పరిణతి చెందుతుంది. భూమికపై ఆ మూర్తి, లేదా వస్తువు అతికించినట్లు భ్రాంతినే అది జనింపజేస్తుంది మూర్తిచిత్రలలో ఈ పద్ధతి ఎక్కువగా వాడుకలో ఉన్నది

shaft (column) : *కాండం (స్తంభపు).*

shale . *నూనెరాయి*

shale black · *మృచ్ఛిలాకాళిమ; నేలరాతి నలుపు.*

పలకనలుపుకు పర్యాయనామం.

shape : *ఆకృతి, ఆకారరేఖ*

sheen . *మందశోభ.*

పట్టుగుడ్డకాంతిలాగా ఒక ఉపరితలంపై, మందంగా వేద్యమయ్యే కాంతివిశేషం; కాంతిని ఆ ఉపరితలం ప్రతిఫలించటంవల్ల ఇటువంటిది కలుగుతుంది అయినా ఈ ప్రతిఫలనం పరిశోభ (*gloss*) లో ఉన్నంత కాంతిమంతంగా ఉండదు ఇది ఓజస్వితా (*lustre*) కన్నా వేరైనది గంభీరతను

అనుభూతం చేసే తుదితీర్పుగా, ఓజస్విత సాధారణంగా పరిగణ్యమవుతుంది.

sheet : *చతస్రరం.*

sheet-fed gravura : *చతస్రరాధార ముద్రణ; ఫలకాధారముద్రణ.*

sheet inlay : *రేకుపొదుగుడు.*

Sheffield plate : *తామ్రరౌప్య సామగ్రి.*

రాగిరేకుపై వెండిని పైపూతగా వాడిన సామగ్రి. అచ్చపు పైపూతగామాత్రమే ఉంచక ఆరెంటిని, అత్యుష్ణతకు లోనుజేసి లీనీకరించటం ఇందులోని విశిష్టత. ఈ ప్రక్రియను మొదట 1741లో ఆంగ్లదేశంలోని షెఫ్ఫీల్డ్ నగరవాసి అయిన థామస్ బౌల్‌సోవరు అనే అతడు కనిపెట్టాడు. 18వ శతాబ్దిలో ఆ ప్రక్రియ వరిపుష్టతను ఆర్జించినది షెఫ్ఫీల్డ్ నగరమే. ఆ ప్రక్రియలో మేలిరకపు వాటికి ఉత్పత్తిస్థానంగా ఆ శతాబ్దంలో రాణించింది. 19వ శతాబ్దంలో ఈప్రక్రియ, యూరపులోని తక్కినదేశాలలోను, యు స్టేట్సులోను కొందరికి జ్ఞాతమైంది. పరిణతి చెందిన ఈ ప్రక్రియలో ఒక వెండిరేకును, రాగి పాళాము (*in-got*) తో లీనీకరించటం జరిగేది, ఈ లీనీకరణకై గట్టి సీమబొగ్గుతో కాలే కొలిమిని వాడేవారు. లీనీకృతమైన ఈ లోహరాశిని చల్లార్చి, ఆమ్లపాత్రలో కడిగి, ఆ తరవాత పలచని రేకుగా చరిచేవారు. అప్పుడు సాధారణపు వెండిరేకులాగానే సామగ్రిని నిర్మించటానికి దాన్ని వాడేవారు. అట్లా తయారైనదానికి తగిన సాధనాలతో మెరుగుపెట్టటం జరిగేది

అయినా విద్యుల్లేపన ప్రక్రియ వాడుకలోకి వచ్చిన తరవాత ఈ తామ్రరౌప్య సామగ్రి నిర్మాణం మరుగునపడింది.

shellac : *మేలిలక్క.*

మద్యసారంలో కరిగే ఒక యక్షధూపం; శుద్ధిచేసిన లక్కలలో అత్యుచ్చశ్రేణికి చెందింది; మద్యసారంలో దీన్ని కలిపి తయారుచేసిన వార్నిషుకున్నూ ఈ పేరేవాడుతున్నారు మేలి లక్కలో రెండు రకాలు– నారింజ మేలిలక్క, తెల్లమేలిలక్క అనేవి– తయారవుతున్నాయి ద్రవరూపంలో ఉండే మేలిలక్క వార్నిషు, చూడటానికి మసక మసకగా కనపడుతుంది బాగుగా కరుగని మైనాలు కొన్ని అందులో ఉండటమే ఇందుకు కారణం ఈ వార్నిషును పైపూతగా వాడినప్పుడు, ఆరగానే ఒకవిధపు పరిశోభకలిగిన గట్టి తుదితీర్పు అందులో కానవస్తుంది నేలలకూ, గృహాంతర సామగ్రికిన్నీ పై పూతగా దీన్ని ఉపయోగిస్తారు. కల్పకంతో సాగే పోతపనిలో, కల్పకపు సంయానాన్ని, కల్పకపు నిష్కర్షంనుంచి వేరుపరచటానికి, సంయానంపై దీన్ని వాడతారు అయితే కాలం గడచినకొద్దీ ఈ మేలిలక్కరంగు నల్లబడే స్వభావం కలది కాబట్టి, కలకాలం మనవలసిన చిత్రణల ఉపరితలపు పొరలపై దానినివాడరు. అయితే అది కొన్ని కార్యకలాపాలకు, పైన

ఇంకొక రంగుతో దాన్ని కప్పివేసినప్పుడు, బాగా పనికివస్తుంది. లప్పానికి సైజు (*size*) గా మేలిలక్కను, ఎక్కువ పాళ్ళ మధ్య సారంతో పలచనజేసి వాడటం ఇందు కొక ఉదాహరణం.

shell gold, shell silver : *గవ్వబంగారం; గవ్వవెండి.*

బంగారు చూర్ణమూ, లేదా వెండి చూర్ణమూ, తుమ్మజిగురుతో బాగా నూరి తయారుచేసిన నీటిరంగును, చిన్న చిన్న బొట్లుగా విడిచి ఆరబెట్టగా బొత్తాములవలె తయారయ్యేవివి వీటిని ఆచ్చపు చిన్నగవ్వ లలో ఉంచి అమ్ముతారు. అట్లాకాక ఈ విలువైనవాటిని చిన్న చిన్న బిళ్ళలరూపంలో కూడాఅమ్ముతారు సాధారణంగా ఒక్కొక్క బిళ్ళ పరిమాణంలో, పైబొత్తాములు పదంటికి సమానంగా ఉంటుంది

shell marble : *వరాట చంద్రశిల*

గాఢపు ధూసర-కపిశ చంద్రశిల, దీని నిండుగా శిలాజపు గవ్వలు ఉంటాయి అందు వల్ల, నునుపు పరచినప్పుడు, ఉజ్జ్వలత కన పడుతుంది.

shield of David : *డేవిడ్ కటకం*

(చూ : Solomon's seal).

shim *చీలుబద్ద.*

శిల్పంలో, నిర్మాణకృషిలో, యంత్ర కృషిలో, సందూకా పనిలో, ఒక ఉపరి తలాన్ని ఇంకొక దానినుంచి వేరువేయటానికి వాడే చిన్నముక్క. శిల్పానికి సంబంధించి నంతవరకు, ఇటువంటివాటిని లోహ ఫలకంనుంచి (సాధారణంగా ఇత్తడి ఫలకం నుంచి) కత్తిరిస్తారు. వీటిని మెత్తగా ఉండే ప్రతిమానంలో, 1/4 అంగుళం లోతుగా గుచ్చుతారు సుధాపిష్టపు సంయానానికి ప్రతి మానానికీ మధ్య ఒక తడికగా ఈ బద్దలు అంతట రూపొందుతాయి.

shing yao : *షింగ్ యావో.*

స్వచ్ఛపు పింగాణికి చీనీయనామం

Shiva Acrylic : *శివా అక్రిలిక.*

ఒక అమెరికన్ కంపెనీ తయారుచేసే అక్రిలీయ పాలిమర్ వర్ణాలకూ, తదనుబద్ధము లకూ వ్యాపారనామం

shivering : *కంపనం.*

ఎక్కువ సంపీడనంవల్ల మార్దవ ద్యుతు లలో కనపడే ఒక లోపం, ఇదికూడా దాదా పుగా జాలికాదోషంవంటిదే, అయినా ఇందులో చెరియ పక్కనే పైకిలేచిన ద్యుతికం కనపడు తుంది.

short : *అల్పక*

1. కళాకారులు వాడే రంగులలో బంక వాటురీతిగా, దారపుసాగురీతిగా, విమతా స్థిరతనుగానీ లేదా వెన్నవలె మృదుతాస్థిర తనుగానీ కలిగిన దానికి వాడే విశేషణం.

2 మృత్తికలలో, లేదా వేరొక ద్రవ్యంలో పనితనానికి తగిఉండనిదానికి విశేషణంగా కూడా, దీన్ని వాడతారు.

shot కల్పిత రంగు

మార్పు పొందగల లేదా శబలతను ప్రదర్శించగల రంగు ముఖ్యంగా జవుళీసరుకులో ఇది కనపడుతుంది. అందులో ఒకే వస్తువులో రెండు రంగులు ఒకే ప్రదేశంలో కనపడతాయి. రెండు రంగుల నూలును పడుగుపేకలలో క్రమరీతిలో కలిపి నేయడంవల్ల ఇటువంటి పరిణామం కలుగుతుంది, లేదా అద్దపు రంగులను వేర్వేరుతీరులలో గ్రహించే రెండు విధాల తంతువులను నేసి అద్దకం చేయడం వల్లకూడా ఇటువంటిది సాధ్యం.

show-card brush ·
చూ . Lettering brush

show card colours చూ Poster colours

show case . ప్రకాశన పేటిక.

shrinkage కుంగుదల; సంకోచం

shuttering : దారు సంయానం;
కర్రకరువు.

కాంక్రీటుతో శిల్పాలను పోతపోయటానికై, ఉపయోగించే ఒక విధపు కరువు, లేదా డొల్ల్చు దీన్ని కొయ్యతో స్తాు

sibyl దివ్యవాణిక

siccative : శుష్కంకరి.


ఒక పూతరంగుకు-అది త్వరగా ఆరటానికి (అంటే గట్టిపడటానికి) కలిపే పదార్థం.

Sicilian brown : సిసిలీయ కపిశం.

ముడి తృణమణికి ప్రాచీననామం

Sienese school : సీనీయ సంప్రదాయం.

13వ, 14వ శతాబ్దాలలో, ఇటలీదేశంలోని సియెనా నగరంలో వర్ధిల్లిన ఒక కళా సంప్రదాయానికి చెందిన కళాకార బృందం. మధ్యయుగపు బైజాన్టెయిన్ కళా సంప్ర



సీనీయ సంప్రదాయం మహర్షులగు పీటర్, యాండ్రూలను ఆహ్వానించుట, రచయిత. డుచ్చియో డి బోనిన్‌సెగ్నా (రి 1255–1319)

- దాయంనుంచి విడివడి, స్వతంత్ర ప్రతిపత్తిని ఆర్జించిన ఈ వాదపు కళాకారులు కలలమున (టెంపెరా)లో చిత్రణను సాగించారు ఆ

చిత్రణ, ఆలంకారిక రేఖాసౌందర్యానికి పేరు పొందింది బంగారు రంగులో పశ్చాద్భూమిని కలిగి ఉండటం ఈ చిత్రాలలో చాలా వాటిలోని ఒక విశిష్టత. ఈ సంప్రదాయపు కళాకారులలో గణనీయులు, డుచ్చియో డి బోనిన్ సెగ్నా (ర. 1225-1319),సిమోనీ మార్తిని (ర 1284-1344), ఆంబ్రోగియో సోదరులు (రచనల కాలం 1319-1348), పీట్రో (రచనాకాలం 1305-1348).

sienna . స్విన్నం, సీనమృత్తిక.

ఒక విధమైన మృద్వర్ణం ఇది ముడి స్విన్నం, తప్తస్విన్నం అని రెండు విధాలు

s gnal red : సంకేతారుణం.

పారారుణంలో ఒక కోవకు చెందింది 20వ శతాబ్దపు తొలిదశకాలలో రైల్వే సిగ్నలులకోసం దీన్ని వాడేవారు.

sign board : పేరుపలక.

significant form అభిదాయక రూపం.

'కళావిమర్శన'లో పనికివచ్చే ఒకపదంగా క్లైవ్ బెల్ అనే పండితుడివల్ల వాడుకలోకి వచ్చింది(1914) ప్రతి ఒక కళారచనకూడా తనలోని రేఖల, వర్ణాల అమరికవల్ల ద్రష్టలో రేకెత్తించగలిగే ఒకవిశిష్ట సౌందర్యభావమిది అప్పు పు సాంకేతిక దృష్టిలో ఒక రచన ఎంత కృతకృత్యతను ఆర్జించినా, తన రూపంలోని సౌందర్య విషయికమైన అభిధేయతవల్ల భావోద్దీప్తిని, అది కలిగింప జాలక పోతే ఆ రచనను కళగా భావించటం చెల్లదని బెల్ స్పష్టీకరించాడు.

sign paper or banner paper · సంజ్ఞాపత్రం; పతాక పత్రం


చౌకగా లభించే ఒక విధమైన తెల్లని కాగితము ఇది చాల సున్నగా ఉంటుంది. ఇటువంటి కాగితం, 50 అడుగుల పొడవుగా, ఉండి సౌకర్యానికై చుట్టలరూపంలో అమ్మకానికి లభిస్తుంది. వాణిజ్య రంగంలో ఇది ప్రాతవనికి ఎక్కువగాఉపయోగపడుచున్నది కళాకారులు మాత్రం నిండు పరిమాణంలో ఆరంభాలేఖనములను, వ్యంగ్య చిత్రాలను తాత్కాలికంగా రచించటానికి మాత్రం ఈ కాగితాన్ని వాడుతున్నారు కొయ్యగుజ్జు నుంచి ఇది తయారవుతుంది కాబట్టి, స్థిర స్థాయి రచనకు ఇది పనికిరాదు రంగు వేసిన సంజ్ఞాపత్రం కూడా లభిస్తున్నది. అందులో రంగులు పాండురములు మొదలుకొని గాఢవర్ణాల వరకు వివిధ రీతులవి ఉన్నాయి ఈ కాగితపు చుట్టలో కొన్నిటి వెడల్పు 107 అంగుళాల వరకు ఉంటుంది అటువంటి దానిని భూమికాపత్రం అంటారు

sign-writer . ఆస్తరికుడు.

sign-writer's cutter : ఆస్తరిక ఛేదిక.

ఉత్తమ శ్రేణికిచెందిన ఒకవిధపు తూలిక. చదనుగాతీరి, తెల్లగా ఉండే సూకుములు దీనికి

అమరి ఉంటాయి. దీని కొనఅంచు ఉలి లాగా తీరి ఉంటుంది. ఈ మొత్తం ఒక పిడికి అనుసంధించబడుతుంది. ఈ పిడి వెడల్పు సాధారణంగా 1'' నుంచి 3'' వరకు ఉండవచ్చు; ఈ పరికరాన్నే సంక్షిప్తంగా



అస్తరిక ఛేదిక

'చేక' అనికూడా వ్యవహరిస్తారు. అస్తరికులే (*sign-writers*) గాక, చిత్రణలపై వార్నిషు పట్టించటానికి దీనిని చిత్రకారులుకూడా వాడతారు. దీనితో పట్టించిన వార్నిషు సన్నటి పొరగా అతకటంవల్ల ఇది ఆపనికి చాలా అనుకూలమైంది. అంతేకాదు, సాధారణంగా ఇంటిరంగుల పూతకు వాడే వార్నిషు కుంచెతో వచ్చే పొరవలెగాక, ఈ పొర హెచ్చుతగ్గులు లేక ఒకే తీరుగా ఉంటుంది.

sil : ***శిలవర్ణం.***

పసుపు గైరికానికి రోమన్ భాషలోని పదం.

silex : ***సైకతజం; సిలీక్ష్.***

silhouette : **స్పష్టాస్పష్టం**

1. ఒకే ఒక ఛాయలో, పార్శ్వ భంగిమలో, రచించిన మూర్తిచిత్రం, రేఖాకృతి, లేదా ప్రతిరూపం ఒక కొవ్వొత్తి దీపం ద్వారా ఒక వస్తువు ఛాయ ఏర్పడే రీతిగానే నలుపులోగానీ, లేదా వేరే ఏదో ఒకే ఒక ఛాయలోగాని రూపొందిన దానినే మొదట్లో ఈ పేరుతో వ్యవహరించారు. అయితే ఆ మూర్తిలో కేశాలను, లేదా కేశరేఖను సూచించటానికి ఆ ఛాయలోనే లేతపాటిదానిని కొన్ని సమయాలలో వాడేవారు ఈ ప్రక్రియకు ఫ్రెంచివారు మొదట్లో 'సిల్‌హౌటీ' అని పేరుపెట్టటానికి ఒక కారణం ఉంది అప్పట్లో (1759) ఆ రాజ్యపు ప్రభుత్వంలో ప్రజలకు నచ్చని ఒక ఆర్థికమంత్రి – ఈతెనీ సిల్‌హౌట్టి అనే వ్యక్తి – ఉండేవాడు బాహ్యరేఖ మాత్రమే స్పష్టంగ ఉండి, లోపలి భాగం అస్పష్టంగా ఉండే ఇటువంటి చిత్రం–ఆకారం మాత్రమే కనపడుతూ, తలలో ఏమీ సరుకులేని ఆ మంత్రివలెనే ఉన్నదని భావించి, దానికి, ఆనాటి సర్దారులు ఈ పేరు పెట్టారు. 18, 19వ శతాబ్దాలలో ఈ స్పష్టాస్పష్ట మూర్తిచిత్రాలకు ఎక్కువ ఆదరణ ఉండేది, అప్పుడు నల్లని కాగితాన్ని నిర్దిష్ట బాహ్యరేఖతో చక్కగా కత్తిరించి స్పష్టాస్పష్టాన్ని రూపొందించేవారు. ఒక్కొక్కప్పుడు రూపానులేఖిని (*physionotrace*) అనే పరికరాన్ని ఉపయోగించి ఉపవిష్టుని పార్శ్వవదనంను రేఖను గీయటం జరిగేది.

2 ఒక వస్తువుయొక్క లేదా వ్యక్తి యొక్క రూపబాహ్యరేఖ

silica : *సిలిక*

ఒక విధపు స్ఫటిక శిల, పొడికొట్టటంవల్ల రూపొందేది; ఇది ఒక జడ వర్ణద్రవ్యం.

కరకు రవపలుకు కలది; పైపూత ద్రవ్యాల కున్నూ భూమికలకున్నూ రూక్షత కలిగించ టానికి ఇది తోడ్పడుతుంది.

silica gel : *సిలికా జలాతీనీ.*

సిలికయొక్క ఒకవిధపు పృధుకణరూపం. వెలవెలబోతూ తృణమ్ము వర్ణం కలిగి గింజలవలె ఇది ఉంటుంది. ద్రవాలను త్వరిత రీతిలో ఈ కణాలు పీల్చుకొంటాయి. చెమ్మ దనంవల్ల భ్రంశతచెందే అవకాశం ఉన్న వస్తు వుల కడ, ఈ కణాలు గల గుడ్డసంచులను ఉంచినప్పుడు, ఆ వస్తువులకు రక్షణ లభిస్తు న్నది.

silicones : *సిలికాణములు.*

సిలిక కలసిఉండే కొన్ని రీతుల సంయో జిత యక్షధూపాలు. పారిశ్రామిక రంగంలో పైపూత ద్రవ్యాలలో వీటిని ఉపయోగిస్తారు.

silicon ester : *సిలికా యస్తరం.*

సిలిసిక్ ద్రావణానికి చెందిన కార్బనిక లవణాలలో దేనికైనా ఇది వర్తిస్తుంది


silk screen: *కౌశేయ యవనిక; పట్టుతెర.*

ఒక విధపు తైజస ముద్రణ ప్రక్రియ ఒక సన్నని యవనిక ద్వారా, వర్ణపదార్థాన్ని ముద్రాతలంపైకి, సంపీడకము (*squeegee*) ను ఉపయోగించి గట్టిగా నొక్కి పంపించటం ఇందులో జరుగుతుంది. ఈ విధంగా నొక్క టానికి పూర్వం, ముద్రించ నవసరంలేని తావులను మరుగుపరచటం జరుగుతుంది ప్రకటన పత్రాలను, ప్రదర్శక పత్రాలను ముద్రించటానికీ, గుడ్డపైనా, గోడకాగితాల పైనా, గృహోపకరణాలపైనా, గాజు పింగాణీ సామగ్రులపైనా రేఖాకృతులన సృష్టించటానికీ, వైద్యుతిక పరిమండలాలముద్రణకూ, తయారీ వస్తువులపై ఎన్నిటిమీదనో సూచనలు అచ్చు వేయటానికీ వాణిజ్య రంగంలో ఈ కౌశేయ యవనికా ప్రక్రియ ఎక్కువగా ఉపకరిస్తు న్నది. కౌశేయ యవనికా ప్రక్రియను మస రించి కళాకారుడి తొలిముద్రాంకముల తయారీని కౌశేయ లేఖనం అని వ్యవహ రిస్తారు

సాధారణంగా ఇటువంటి యవనికకై సన్నని, సాధారణ నేతగలిగి పట్టుతో తయా రైన జల్లెడ గుడ్డను (అయితే అంత తరచుగా కాకపోయినా కొన్ని సమయాలలో వలనేత పట్టుగుడ్డను) వాడతారు. దీనిని ఒక కర చట్రంలో బిర్రుగా సాగదీసి బిగిస్తారు కళా కారుని రచనాశాలలో, ఇటువంటి చట్రాన్ని ఒక మేజాబల్లకో, వరువుబల్లకో మడత బందుతో బిగిస్తారు ముద్రణను గ్రహింప వలసినదానిని అప్పుడిక దానిపై ఉంచుతారు. ఒక అపుడు కడ్డీ-చిత్రాంగం అనేది ఈ యవ నికను కింది పరుపుకు తగలకుండా ఉంచ డంవల్ల ముద్రితమైన రుజువును తీసి, తాజా కాగితాన్ని అక్కడ ముద్రణకై పెట్టటానికి అనువుగా ఉంటుంది. ఒక ఉత్ప్లకాన్ని (*spring*) ఉపయోగించికూడా ఈ పనిని జరపవచ్చు

కౌశేయ యవనికను ముద్రణకై తయారు చేయటంలో ముద్రణ కానవసరంలేని భాగాలను, అందుకు తగ్గ ఏదో ఒక పద్ధతిలో మరుగుపరచటం జరుగుతుంది యవనిక యొక్క కడ అంచులను మరగుపరచటం దీనిలో తప్పనిసరి అందువల్ల సంపీడకము స్వేచ్ఛగా నడిపే వీలుకలుగుతుంది ఈ ముద్రణకై ఒక ప్రత్యేకపు పూతరంగును వాడతారు దీనిని యవనిక యొక్క కడ అంచులపై పోసి, అక్కడనుంచి అన్నివైపులకు సంపీడకపుసాయంతో దానినినరపుతారు. అపుడా పూతరంగు - మరగుపరచని అన్ని తావులనుంచి-కిందకు, యవనిక కింద ఉన్న ముద్రాతలంపైకి దిగి తొలి రేఖాకృతికి ఒక అవిపర్యయమైన పుటికప్రతి రూపొందుతుంది. బహువర్ణక ముద్రాంకముల విషయంలో (చూ. *colour prints*). ప్రతి రంగువాడుక (*colour run*) కు వేర్వేరు తైజసములను వాడాలి

యవనికా తైజసమును తయారుచేయటానికి అనేక ప్రక్రియలు వాడుకలో ఉన్నాయి అయితే ఒక ముద్రాంకపు తయారీలో రెండు లేదా అంతకన్న ఎక్కువ పద్ధతులను సంయుక్తంగా వాడవచ్చు అటువంటి విధానాలలో కాలికా ప్రలేపిత విధానం, ఈ కౌశేయ లేఖనంలో విరివిగా వాడుతున్నారు సంవృత తైజసవిధానమూ, పటల తైజస విధానమూ కూడా కౌశేయ లేఖకులు వాడటం ఉంది. పత్ర తైజస విధానం, అందునా ముఖ్యంగా పటల తైజస పద్ధతి వాణిజ్య సంబంధ ముద్రణ కృషిలో కుడ్యప్రకటనలను, ప్రకటనలను రూపొందించటానికి ఎక్కువగా వాడుకలో ఉన్నాయి ఈ రెండు పద్ధతులుకూడా కాలికా ప్రలేపితంతో పోల్చినప్పుడు తక్కువ గ్రహణశీలత కలవి



కౌశేయ యవనికా పరికరం.

కౌశేయ యవనికా కృషిలో అనేక విభిన్న ముద్రణ మాధ్యమాలు-సిరాలు తైలకలల వర్ణాలు, ఆర్ద్రకపు రంగులు, మాయలక్కలు మొదలైనవన్నీ-అర్హములే అయితే వాడటానికి ముందుగా అందులో ప్రక్రమపద్ధతిలో శీనత(*viscosity*), కల్పకత, (*plasticity*) శోషణ వ్యవధి (*drying time*) కుదురుకొని ఉండేట్లు చూడాలి పైలక్షణాలు అన్నీ యవనిక నుంచి ఆ మాధ్యమం సులుపగా దిగజారటానికి సహకరించేవిగా ఉండాలి శోషణ వ్యవధి తక్కువైతే ఆ మాధ్యమం త్వరలోనే గడ్డకట్టి యవనిక నుంచి కిందికి దిగలేదు. ప్రస్తుతం ఈకౌశేయ యవనికా ప్రక్రియకై-ఉన్న రీతిలో చక్కగా వివిధ ద్రవ్యాలు మేళనం చెందిన-మాధ్యమాలు సిద్ధస్థితిలో బజారులో లభిస్తున్నాయి ప్రబంధక తైలవర్ణాలు (*process oil colour*) అనేవి, కాగితంపై కౌశేయ యవనికా ముద్రణ సాగించటానికి

చాలా అనువైనవి (పూతరంగుల కన్నా, కళాకారుల రంగులకన్నా వేరైనవి ఇవి అని తెలియజేయటానికై వీటికి ఈ ప్రత్యేకపు పేరు పెట్టడం జరిగింది) ప్రబంధక కలల వర్ణాలు కూడా ఈ ముద్రణకై పనికివచ్చేవిగా క్రమేణ ముందుకు వచ్చాయి రాగద్రవ్యాలను, మాయలక్కలను సాధారణంగా గుడ్డల అద్దకంలో మాత్రమే వాడుతున్నారు

ప్రాచ్యదేశాల తైజస ముద్రణనుంచి కౌశేయ యవనికా ప్రక్రియ రూపొందింది అనటం యథార్థమే అయినా, కొందరు దీని పరికల్పనను, ఆంగ్లదేశీయుడూ మాంచెస్టరు నగరవాసీ అయిన సామ్యుయెల్ సైమన్ అనే అతనికి అంటగట్టారు ఈ ప్రక్రియను అతడు 1907లో లిఖిత ప్రకాశితం (*Patent*) చేశాడు వాణిజ్యరంగంలో ఈ ప్రక్రియ ఒక పరిష్ఠ పరిశ్రమకు మూలమై రాణిస్తున్నది

silk screen colour . *కౌశేయ యవనికా వర్ణం*

sill . *భువంగమం, దిగువపట్టీ.*

silver-gilt ; *రంజిత రజతం*

సన్నని బంగారు పొరను పైకప్పుగాగల వెండి.

silver leaf . *రజతపత్రము; వెండి ఆకు.*

రంజన ప్రక్రియలో వాడటానికి సన్నని ఆకురీతిగా చరచబడిన వెండి. బంగారానికి ఉన్నంతగా ఉద్వర్తనీయత వెండికి లేనందువల్ల స్వర్ణ పత్రం కన్నా, రజత పత్రం మూడింతలు మందంగా ఉంటుంది అందువల్ల దీనితో పనిసాగించటం సులభతరం అయితే, కాంతి తగ్గిపోకుండా ఉండటానికి మాయలక్కనో, లేదా వార్నిషునో పూయవలసి ఉంటుంది బంగారుకు అటువంటివి ఏవీ అవసరంలేదు ఈ కోపం వెండిలో ఉండటంవల్ల, ఈ రజతపత్రానికి బదులుగా పల్లేడియం పత్రాన్నో అల్యూమినియం పత్రాన్నో వాడటం, ముఖ్యంగా వాణిజ్య రంగంలో, జరుగుతున్నది వెండినీ, పల్లేడియమునూ కాదని ఒకరకమైన చౌకబారుదానిని కూడా వాణిజ్య రంగంలో వాడటం జరుగుతున్నది రంజన ప్రక్రియలో స్వర్ణపత్రానికున్న వ్యాప్తి రజత పత్రానికి లేదు

silver point *రజత సూచి.*

సన్నటి కొన కలిగిన ఒక వెండికడ్డీ ఒక తెల్లని వర్ణద్రవ్యం పూయబడిన కాగితంపై, దీని కొనను ఉంచి అడ్డంగా గీసినప్పుడు అత్యల్పపు రజతకణాలు, కాగితపు ఉపరితలపై అంటుకొని నిలిచి ఒక ధూసరవర్ణపు రేఖగా పరిణమిస్తాయి కాలక్రమాన అందులోని వెండి, మలినత చెందగా, ఆరేఖ నల్లటి రంగుగా మారుతుంది ఇట్లానే ఈ రజత సూచిచేత ఆ కాగితంపైన గీసే ఆలేఖనంలో రేఖావర్ణం కాలక్రమాన ఎక్కువ నల్లదనం పొందుతుంది అయితే ఈ రేఖలలో అటువంటి పరిణతిలో కనపడేవర్ణం, లాలిత్యం చాల రమణీయమైనవిగా భావిస్తారు సాంప్రదాయికంగా వాడుకలో ఉండే రజతసూచి 8

నుంచి 4 అం. పొడవు కలిగి ఉంటుంది. తరచుగా దానికాడ, కొంత మెలిక తిరిగి ఉం టుంది ఇందువల్ల దీన్ని పట్టుకొని వాడటా నికి ఎక్కువ సౌలభ్యం కలుగుతుంది. ఒక్కొక్కప్పుడు ఈ సూచియొక కొనలు రెండన్నూ మొనదేరి ఉండటమో, లేదా ఒకటి ఉలిబద్దగా తేలి ఉండటమో జరుగు తుంది. ఈ ఉలిబద్ధంచువల్ల ఎక్కువ వెడ ల్పుగా రేఖలను, అవశ్యకమైనప్పుడు, గీయ వచ్చు.

ఈ రజత సూచి, బజారులో లభించ నప్పుడు, ఒక వెండిపనివానిచేత దీన్ని సుల భంగా తయారు చేయించుకోవచ్చు. అయితే చాలామంది కళాకారులు ఒక తీగెనే, ఇటు వంటి రజత సూచికకు బదులుగా వాడతారు. వారు ఆ వెండితీగెను యాంత్రికపు పెన్సిల్ లోనో, సూచీ చిత్రణకు ఉపయోగించే సూది పిడిలోనో బిగించి, కొనను మెరుగు కాగితంపై బాగా రుద్ది సన్నగా చేసి వాడుకొంటారు.

రజత సూచిని వాడటానికి పనికివచ్చే చిత్రతలాన్ని రూపొందించటానికై, మధ్య యుగపు చిత్రకారులు కాగితం, చర్మపత్రం, లేదా అట్టమీద ఎముకబూడిని బంకలో కలిపి పైపూతగా వాడేవారు. ఆధునిక కాలంలో రజతసూచీ పత్రాన్ని-నాగశ్వేతమును ఒక దధిచూర్ణ బంధకంలోనో, ఒక నీటిరంగు తోనో కలిపి, పైపూతగా ఒక గరుకుగాగి తంపై దాన్ని పట్టించి రూపొందిస్తారు ఛవిత పత్రమే అవశ్యకమయ్యే పక్షంలో ఆ పై పూతలో అందుకు తగిన ఒక వర్ణద్రవ్యాన్ని కూడా కలుపుతారు. ఇట్లా తయారైన రజత సూచీ పత్రంపైన రేఖలను గీయటానికోసం మెత్తటి లోహాన్ని-రాగి, సీసం, ప్లాటినం, బంగారంవంటి దానిని-దేనినైనా వాడతారు బంగారు, ప్లాటినములకు ఈ ప్రక్రియలో వాడకం చాలా తక్కువ.

పునరుజ్జీవన కాలంలో రజతసూచి వాడ కము అధికంగా ఉండినది. ఆ కాలంలో అది ఫలక చిత్రణకే కాదు, కోమలములైన ఆలేఖ నములకు సైతం వాడబడింది ఆ కోమలపు ఆలేఖనములు తెల్లటివి లేదా ఛవితములైన భూమికలపై లభింపబడేవి. అటువంటి ఆలేఖ నములకు పై మెరుగులు దిద్దటానికిగాను నీటి రంగులను తూలికతో పట్టించేవారు. ఇప్పటికీ లలితములైన ఆలేఖనముల రచనలో ప్రామా ణికుడైన కళాకారుడు అవలంభించే ప్రక్రి యగా రజతసూచి నిలిచి ఉంది.

silver powder : రజతధూళి

సన్నని చూర్ణంగా చేసినవెండి. దీన్ని నీటి రంగువాహకంలో బాగానూరి, వెండిరంగుగల పైపూతగా రంజన ప్రక్రియలో వాడటం అక్క డక్కడ చూస్తాం ఈ పూతకు మేలిలక్కనో వార్నిషునో పూయకపోతే అది త్వరలోనే మలినతచెంది నల్లబడుతుంది. అయినను, చిత్ర లేఖనంలో దీనికి ఎక్కువ వాడుకఉంది. అందులో లలితరేఖలను గీసి, వెండివాక పై మెరుగులను కోమల రీతిలో రూపొందింపటం ఇందువల్ల వీలవుతుంది. రజతధూళి బజా రులో బిళ్ళలరూపంలోనో లేదా గవ్వల రూపంలోనో కొనటానికి లభిస్తుంది.

silver stain : *రజత పరివర్తకం.*

లిప్తకాచం (*stained glass*)లో కొన్ని చోట్ల వర్ణాన్ని మార్చటానికై వాడే ఒక ద్రావణం, రజత సంబంధ లవణాలు ఇందులో ఉంటాయి. అచ్చువు గాజుపలకపై దీనితో చిత్రణ సాగించి, తర్వాత బట్టీలో కాల్చినప్పుడు ఆ పలకకు గాఢపు పసుపును లేదా నారింజ రంగును, రజత పరివర్తకం కల్గించగలదు. ఇక అదివరకే వర్ణలేపితములైన కాచఫలకాలపై దీన్ని పట్టిస్తే ఇతర వర్ణాలను సాధించవచ్చు. ఉ: నీలిరంగుమీద దీనివల్ల ఉజ్జ్వల హరితాన్ని సాధించవచ్చు పశ్చిమ ఆసియా ప్రాంతంలో, మధ్యయుగాలలో కనుక్కొని వ్యాప్తినందిన ఈ రజత పరివర్తకము, 14వ శతాబ్దిలో ఎల్లెడలా వాడుకలోకి వచ్చింది

silver white : *రజతశ్వేతం.*

తుషారశ్వేతానికి పర్యాయనామం

simple-solution varnish . *సరళ ద్రావణ వార్నిషు*

simultaneism : *యుగపత్ వాదం.*


simultaneity . *ఏకకాలత*

అనాగతవాదం అనే పేరుతో ప్రచారం పొందిన కళోద్యమపు ముఖ్యభావనలలో, లేదా ప్రత్యంగములలో ఒకటి ఒక కళాఖండాన్ని రచించే సమయంలో కళాకారుని మనస్సున నెలవు కల్పించుకొన్న భావవికారాలు, స్మృతులు సంగతులు, భావనలు, సంకల్పాలు-ఇవన్నీ చక్కగ ఒక సర్జనకృషిగా సమ్మిళితం చెందే ఆవశ్యకతను అది నిర్దేశిస్తుంది అనాగతవాదులు వాడక పూర్వమే ఈ పదాన్ని అపోల్లినైర్, స్థూలతా మూలతత్త్వ వివరణలో ప్రయోగించాడు ఈ ఏకకాలత అనే పదం ఏకకాలీన ప్రతికల్పన అనే ఒక ప్రక్రియకే ఇంకొక పేరుగా వాడటం కూడా ఉంది.

simultaneous representation :

ఏకకాలీన ప్రతికల్పన.

ఒకే వ్యక్తిని లేదా వస్తువును, ఒకటి కన్నా ఎక్కువ దృష్టికోణాలనుంచి చూసినప్పుడు వచ్చే పరిణామాలను ఒకే చిత్రంలో



ఏకకాలీన ప్రతికల్పన . స్త్రీ శిరము, రచయిత. పికాసో [1941], కాగితముపై ఆలేఖనము.

సూచించే ప్రక్రియ. ఉదాహరణకు పార్శ్వ
భంగిమలో చూపబడిన ఒక ముఖపు ముఖ్య
లక్షణాలు ఆ భంగిమకు తగినట్లే ఉన్నా,
అభిముఖ భంగిమపు కొన్ని పోకడలనుకూడా
అందులో చేర్చవచ్చు పునరుజ్జీవన యుగం
మొదలుకొని పరిభావనావాదపు కాలంవరకు
చిత్రకారులు, ఏకకోణపు దృష్టికి సంబద్ధ
మయ్యే వస్తువంశంకన్నా ఎక్కువగా తమచిత్రా
లలో ప్రదర్శించటానికి, ఆ వస్తువుయొక్క
అద్దకపు ప్రతిబింబాలను ఒక నెపంగాగ్రహించ
టంలో, ఇటువంటి ప్రక్రియ కొంతవరకు
కనపడసాగిందని అనవచ్చు. అయినా మొట్ట
మొదట్లో చక్కగ విరివిగా ఈ ప్రక్రియను
పనిగొనినవారు స్థూలతావాదులు - ఈ ఏక
కాలీన ప్రతికల్పనకే ఏకకాలత అను వ్యవ
హారం కలదు

Singapore damar : *సింగపూరు డాంబరు.*

దాంబరులలో శ్రేష్ఠమైన రకపుది

singerie : *కపి చిత్రణ.*


కొంటెపనులు చేస్తూనో, లేదా మానవుల
వలెనే వివిధ కృత్యములు నిర్వహిస్తూనో
ఉన్నట్లు కోతులను చిత్రించటం.

single-fired : *ఏకతప్తం*

ఒకసారి మాత్రమే కాల్చబడిన మార్దవ
సామగ్రికి విశేషణంగా ఉపయోగించే పదం.

single-stroke brush : *ఒంటివిసురు కుంచె; ఏకాహతి తూలిక.*

ఒక విధపు కుంచె. వెడల్పుగా, బల్లపరు
పుగా ఉండి, ఎర్రశేబిల్ రోమాలు కలిగి ఉం
టుంది 1/8 అంగుళం మొదలుగా 1 అంగు
ళంవరకూ వెడల్పుతో ఉండే వివిధ ప్రమాణా
లలో ఇది లభిస్తుంది మొదట్లో అక్షరాల
వ్రాతకూ, నామఫలకాలపైన రాయటానికీ
దీన్ని ఉపయోగించేవారు కాని ఈనాడది



ఒంటివిసురు కుంచె

అందరికీ నచ్చిన నీటిరంగుల తూలికగా
పేరెన్నికకు వచ్చి, విశాలతలములలో రంగు
పూతకూ, చదునంచు విసురుకుంచెగా సన్నని
రేఖలను రూపొందించవలసినప్పుడూ వాడు
కలో ఉంది కొందరు కళాకారులు ఎక్కు
వగా అభిమానించే చౌకరకపు ఒంటివిసురు
కుంచెలలో, ఎర్రశేబిల్ రోమాలతోపాటుగా,
ప్రతిఘాతక శక్తికి పేరొందిన ఎద్దురోమాలు
కూడా కలగలుపుగా వాడుకచేయడం జరుగు
తున్నది.

sinking in : *అవసన్నత.*

ఆరిన తరవాత ఒక తైలచిత్రంలో శోభా
హీనపు, కళారహితపు మచ్చలు కనపడటం.
చిత్రపు భూమికలో గ్రహణశక్తి ఒక్కొక్కచోట
ఒక్కొక్క రీతిగాఉండటంవల్ల ఒక్కొక్కచోటఒక్కొక్క

తీరుగా పూతరంగు చొరబరటంవల్ల ఈలోపం తటస్థిస్తుంది చిత్రంపైన పటపువార్నిషును పై పూతగా పట్టించి, ఈలోపాన్ని చక్కజేయవచ్చు. తైలవర్ణ చిత్రాలలో దాదాపుగా అన్నీ, ఆరిన తరవాత, ఈ అవసన్నతకు విధిగా గురి అవుతాయి ఇటువంటి దానిని చక్కజేయటానికే పటపు వార్నిషు ఉద్దిష్టం. వార్నిషును పట్టించినా చక్కబడని అవసన్నతపై, చిత్రపు పరిరక్షణ దృష్టిలో, సమర్థతరములైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విధపు క్లిష్టమైన అవసన్నత, చిత్రణకు వాడిన ద్రవ్యాలలోని గుణలోపంవల్లగాని రంగు పట్టించటంలో అవలంబించే పద్ధతులలోని దోషాలవల్లగాని కలగవచ్చు అవసన్నతకే ఫ్రెంచిభాషలో 'ఎంబూ' అనే వ్యవహారం ఉంది

sinopia : **సినపేయం.**

సహజసిద్ధమైన సిందూర భస్మ వర్ణ ద్రవ్యానికి ప్రాచీననామం. ఆసియా మైనరు లోని సినోపీ నగరంలో లభించిన ఇటువంటి వర్ణద్రవ్యానికి మొదట ఆపేరు కలిగి, కొంతకాలం వ్యాప్తిలో ఉండినది

sinter : ప్రదహింపు.

మూర్తవ ప్రక్రియలోని ఒక పారిభాషిక పదం ద్రవీభవన బిందువువరకు పోకుండా జరిపే ఒక విధమైన కాల్పు. ఈ కాల్పును ఆపి, దానికి మళ్ళీ నీరును కలిపితే, మొదటి ముద్దమృత్తికే రూపొందే అవకాశం ఉంటుంది.

site plan : పదవిన్యాసం

sitter : **ఉపవిష్టుడు, ఆసీనుడు.**

size : **పరిమాణం**; సైజు.

size; sizing : సైజు.

ఒక యక్షధూపం, లేదా దానివి నీటిలో కరిగిస్తే వచ్చే పలుచటి ద్రావణం ఒక ఉపరితలపు గ్రసనతను, లేదా సవిరళతను తగ్గించటానికి దీన్ని ఆ తలంపై పూస్తారు. ఇందువల్ల ఆ ఉపరితలం రంగుపూతను గ్రహించటానికి లేదా ఇంకొక పైపూత ద్రవ్యాన్ని గ్రహించటానికి సుముఖత పొందుతుంది శాటికలపై తైలభూమికలను ఏర్పరచేటప్పుడు సైజును పట్టించటం అతిముఖ్యం, లేకపోతే శాటికపు తైలంతో నేరుగా సంపర్కమేర్పడి, తత్ఫలితంగా శాటికలోని నార పీచులు పెళుసుబారి అంతరించే ప్రమాదం ఉంది ఈ సైజుకై తోళ్ళు, ఎముకల నుంచి తయారయ్యే చర్మసక్తం (*Hide glue*)ను సామాన్యంగా వాడతారు. అయితే గట్టి ఉపరితలముపై - అంటే ఫలకాలు, గోడలువంటి వాటిపై అల్పదార్ఢ్యంగల మేలి లక్కను వాడటం కూడా ఉంది.

size colour : scenic colour అనే పదానికి బ్రిటనులో వాడే పదం. దగ్గికావర్ణం

sketch . సూత్రలేఖ్యం, రూపరేఖ, స్కెచ్చి.

ప్రాథమికమైన ఒక ఆలేఖనం, చిత్రం, లేదా అనుధూపం సాధారణంగా అసంస్క

రితమై, కొన్ని సందర్భాలలో అతిత్వరితంగా దీన్ని రూపొందించటం జరుగుతుంది ముందు రూపొందనున్న దానిలోని లాక్షణిక రేఖలను భావనలను మాత్రమే తెలియజేస్తూ ముఖ్యమైన కొన్ని వివరాలను ప్రదర్శించటానికై ఇందుశ్రద్ధ కనపరుపబడుతుంది. ఈ విషయంలో ఇదిఅను శీలనం(*Study*) కన్నా వేరైనది అనుశీలన మనేది ఆయత్నకృతంగాదు; విషయం సమ గ్రంగాఅందుచర్చితమవుతుంది. సూత్రలేఖ్యం అనేది ఒక పాండులేఖ్యం కావచ్చు, లేదా ఒక ముఖంతాలూకు విభావననో, లేదా ఒక వ్యక్తి చేసే ఒక చేష్టవంటి క్షణకాలికపు అనువృత్తా లనో చక్కగా గుర్తుంచుకోవటానికి తొంద రగా తయారుచేసుకొన్న ఉద్దేశపత్రమో (*Note*) కావచ్చు. ఒక ప్రకృతి దృశ్యంపై వాతావరణ ప్రభావంవల్ల కనపడిన ఒక పరి ణామాన్ని గుర్తుంచుకోవటానికి ఓచించుకొనే ఇటువంటి ఉద్దేశపత్రానికే ద్రుతచిత్రం (*pochade*) అనే వ్యవహారం ఉంది. ఒక కళాకారుడు తాను రూపొందింపదలచుకొన్న ఒక చిత్రాన్ని గురించి తనకు గల భావనలకు ఒక వ్యవస్థిత రేఖారూపాన్ని కల్పించుకొన్న రూపిక (*Esquisse*) కున్నూ సూత్రలేఖ్య మనే పేరే వర్తిస్తుంది. ఇటువంటి రూపిక, ఆ కళాకారుడి వద్ద పనిచేసే సహాయకులకు, చిత్రపు తుదిపరిష్కరణలో సాయపడుతుంది రూబెన్ అనే కళాకారుడు తన్నర్థించి పలు వురు పెద్దలు తనకు అప్పగించిన కళారచన లను సాగించటానికై, పెద్దయెత్తున ఒకచిత్ర నిర్మాణశాలనే నిర్వహిస్తూ, అందులో ఎంద రినో అంతేవాసుల నియమించుకొని, ఈ విధంగా రూపికలను తయారుచేసి వారికి అప్పగించేవాడు. ఒక కళాఖండ రచనలో మొట్టమొదటి ఘట్టపు పనికికూడా సూత్రలేఖ్య మనే పేరు వర్తిస్తున్నది. ఉదాహరణకు ఒక శిల్పాన్ని చెక్కటంలో మొదట రాతిని చెక్కి, భావించిన రూపాన్ని స్థూలరీతిలో పోలిఉండేట్లు తయారుచేసే అసంస్కరిత శిల్పానికీ, ఒక శాటికపైన లేదా గోడపైన చిత్రాన్ని రచించటానికీ ప్రాతిపది కగా దానిపై సాగించే అధశ్చిత్రణ, లేదా అధోలేఖనకూ సూత్రలేఖ్యమనే వ్యవహారమే ఉంది.

sketch² : సూత్రపాతం; రేఖాచిత్రణం

sketch box : కళాపేటిక

కొయ్యతోగాని లోహంతోగాని దృఢంగా నిర్మితమై, తీసుకొనిపోవటానికి అనువుగా చేపిడితో ఉండే ఒక చిన్నపెట్టె. తైలచిత్ర ణకు అవసరమైన యావత్సామగ్రినీ ప్రదేశాంతర పర్యటన సందర్భంలో తీసుకొనిపోవ టానికై కళాకారులకు, ఇది ఉపయోగిస్తుంది. ఇందులో కొన్ని అరలో, లేదా ఒకదానితో వేరొకటి అమర్చటానిక వీలయ్యే తట్టుపలక (*Tray*)లో లేదా ఆ రెండు తీరులవికూడానో ఉంటాయి. వీటిలో ఒక క్రమపద్ధతిలో తూలి కలను, లేపనాళికలను, కర్పూరతైలం, అవిసె నూనెల సీసాలను అమర్చటం జరుగుతుంది వ్యాపారరీతిలో బజారులో కొనసాగటానికి లభించే కళాపేటికలలో వర్ణఫలకాన్నికూడా

జతపరచిఉంచుతారు. కొన్నిటిలో ఆపేటికలో మూతదిగువన, చిన్నశాటికా ఫలకాలను కూడా సర్దిపెట్టుకోవటానికి అమరిక ఉంటుంది. చాలా చిన్నదైన కళాపేటికను ద్రుతచిత్ర పేటిక (*Pochade Box*) అనికూడా వ్యవహరిస్తారు

sketchy : *రేఖామాత్రపు.*

skin : *నిశ్చర్మీకరణ, వలిచివేయటం.*

ఒక తైలచిత్రణమును చక్కగా తుడిచి సిద్ధం చేయటం వార్నిష పొరలన్నిటినీ తుడిచివేసినప్పుడు, చిత్రపు రంగులలో మసకఛాయ ఏర్పడుతుంది నిశ్చర్మీకరణ మనేది రంగును తుడిచివేయటానికి - అందునా ముఖ్యంగా ఉపరితలద్యుతిని తొలగించివేయ టానికీ ఉద్దిష్టం ఒక చిత్రాన్ని శుభ్రం చేసే టప్పుడు, నిశ్చర్మీకరణ ప్రమాదం సంభ వించకుండా ఉండటానికి ఒక నిగ్రహిక (*Restrainer*)ను వాడతారు. కాని ఇటువంటి పరిస్థితిలో అన్నిటినీ మించి ప్రయోజనకర మైనది పరిరక్షకుని కుశలత.

skkyphos : *యూవనిక.*

ప్రాచీన గ్రీసుదేశంలో వాడుకలో ఉన్న ఒక విధపు మృణ్మయ పానపాత్ర, గోళిక కన్న పొడవులో ఇది పెద్దది.

sky blue : *గగన నీలిమ*

ఒక విధపు ఆకాశనీలవర్ణానికి సన్నిహిత మైన స్నేకు గామరం నాగశ్వేతంతో అతి నాగరిక నీలిమను కలిపి రూపొందించే వర్ణా లకు ప్రాచీనకాలంలో ఈ పేరు వాడేవారు.

slab : *నూరుడు పలక.*

కళాకారుల రంగులను నూరటానికి పనికి వచ్చే పలకవంటి పరికరం, రాతితో గాని గాజుతోగాని దాని ఉపరితలం నిర్మితం


slab method : *పలకపద్ధతి.*

సారెపైకాకుండా చేతితో మృత్సామగ్రిని రూపొందించే ఒక సాంకేతిక రీతి, ముద్దగా ఉండే కుమ్మరిమట్టిని ఒక పలకపైవేసి, అప్ప డపు కర్రవంటి పరికరపు సాయంతో దాన్ని ఆ పలకపై చదును చేస్తారు, చదును చేయ టంవల్ల రూపొందే మట్టిపొరయొక్క దళసరి తనం, ఉద్దిష్టమయ్యే మృత్సామగ్రియొక్క దళసరితనానికి అనుగుణంగా ఉంటుంది. మట్టి పొర ఉన్న పలక కావలసిన రీతిలో వంచటా నికి అనుగుణంగా ఉండేది కావటంవల్లనే ఆ పలకను వంచి, ఇదేపద్ధతిలో మట్టిపొరలు కలి గిన వేరుపలకలతో సరకపు (*slip*) సాయంతో సంధించటం జరుగుతుంది. ఒక్కొ క్కప్పుడు ఆ రెండు భాగాలను తాపించటం కూడా కద్దు.

slant : *వాలుదిమ్మె*

దిగువాలుగా అమరిన గుంట ఒకటో, లేదా గుంటలు అనేకములోనుదురుకొన్న ఒకదిమ్మె వంక ఈ గుంటలలో సిరాతో, నీటిరంగు లనో, పలుదీతుల చిక్కదనములు కల వాటిని నింపుతారు, శాలకాలేఖనాలకు పనికి వచ్చే వర్ణఫలకం ఇది అని చెప్పవచ్చు. దిగు

వాలు గుంటలను, గుంౣడనిగుంటలను కలిగిన దానిని వాల్బావిదిమ్మె (*well slant*) అంటారు ఈ రెంటిలోను చిన్నవాటిని, అంటే లోతు తక్కువ గుంటలున్నదాన్ని పెంకు (*Tile*) అంటారు. ఈ వాలుదిమ్మెలు, ఇదివరలో



వాల్బావి దిమ్మె

పింగాణితో చేయబడుతుండేవి. కాని ఈ కాలంలో అవి తరచుగా కల్పకంతోనో, అల్యూమినియంతోనో తయారవుతున్నాయి. ఒక్కొక్కప్పుడు నీటిరంగుల పెట్టెయొక్క పై మూతనే, వాలుదిమ్మెగా రూపొందించి వాడు కోవటంకూడా ఉంది వర్తులాకారంగాఉండి, చుట్టునూ అంచులలో ఆరో లేదా ఎనిమిదో గుంటలును, మధ్యన ఒక గిన్నెయో, గుంట పళ్ళెమో అమరిఉండే వాలుదిమ్మెకు 'వాలు పళ్ళెం' (*basin slant*) అనే పేరు ఉంది,

slate pigments : *తనుశిలా వర్ణ ద్రవ్యాలు.*

పలకరాతి పొడిపన్నెలు. బూడిదవాక నలుపులో, మసక ఎరుపులో, పచ్చమట్టి రంగులో, మసక హరితంలో ఈ పొడులు లభిస్తాయి, చౌకబారు వర్ణద్రవ్యాలుగా పీటికి పారిశ్రామికరంగంలో వాడుక ఉంది

slice : *నిర్లేఖిని.*

వెడల్పైన కత్తిఅంచుగల ఒక విధపు ఉపకరణాలకు సామాన్య నామం కుడ్య క్షురిక ఈ కోవలేనిదే.

slicker : *చిరుతూలిక.*

ఒక అంగుళం పొడవు మాత్రమే ఉన్న ఒక విధపు టంకతూలిక

slide projector : *చలత్ ప్రక్షేపకి.*

slide rule : *జారుడు కొలబద్ద.*

sliding bracket : *జారుడు కుండలిక*

slime . *పంకము.*

slip[1] : *సరకం.*

1 మా ర్తపంలో వాడుకలో ఉండే ఒక విధపు మట్టినీరు కుమ్మరి మట్టితో నీటిని బాగాకలిపిదీన్ని రూపొందిస్తారు ఒక్కొక్కప్పుడు వర్ణభస్మాలను కొన్నిటినిదీనిలోకలపటంకూడా ఉంది. మృత్సామగ్రిని అలంకార శోభితం చేయటానికి దీన్ని వాడతారు. ఈ సరకమును సామగ్రిపై క్రమరీతిలో పోయటంవల్లనో లేదా బిందువులుగ జారవిడవటంవల్లనో ఈ అలంక రణ సాగుతుంది. సరక నిష్యందంలోనూ ఇది ఉపయోగపడుతుంది. ఒక రచనను వేరు

వేరు భాగాలలో తయారు చేసినప్పుడు వాటిని సంధించటానికిన్నీ అధిస క్తకంగా సరకం పనికి వస్తుంది.

2. గట్టి పలుకుగల తైలశిలనుంచి తీసిన, క్రమబద్ధాకృతికల, చిన్న ముక్క. కొయ్యను మలచే, లేదా చెక్కే పరికరాలకు దీనిపై పదును పెట్టవచ్చు ఆయా పరికరాల వాదరల రూపరేఖలకు అనువుగా ఉండేరీతిలో ఇటువంటి సరకాలు పలుతీరులలో తయారు చేయబడి లభిస్తాయి

slip 2 . అలివేణిమన్ను.

(చూ · Ochre)

slip casting : *సరక నిష్యందం*

గ్రసనశీలమైన సుధాపిష్టంతో తయారైన సంయానంలో సరకాన్ని పోసి తయారుచేసే మార్దవసామగ్రి సరకంలోని నీటిని సంయానం కొన్ని నిముషాలలో గ్రసింపగా, మట్టి గట్టిపడి ఒక గోడలాగా రూపొందుతుంది. ఇంకా ఏమైనా నీరు అక్కడ మిగిలిఉంటే ఆ నీటిని మెల్లగా పారపోస్తారు. అప్పుడు ఆ మట్టిరచనను సంయానంతోపాటుగా బాగా ఆర బెట్టగా, మట్టిరచన కుంగి, సంయానంనుంచి విడివడుతుంది (చూ : *slush moulding*)

slip clay : *సరక మృత్తిక.*

ద్యుతిక క్రియకై చాలినంతగా ప్రసవణాన్ని కలిగిఉండే ఒక విధమైన సహజసిద్ధ మృత్తిక

slip decoration or slip trailing :

సరకాలంకరణ.

ఒక పిచికారివంటి పరికరంతో సరకమును మృత్సామగ్రికి పట్టించి, ఆ సామగ్రిపై కొంచెం ఉబ్బెత్తుగా ఉండే రేఖాలంకారాలను పొందుపరచటం, యు స్టే. లో పెన్సిల్ వేనియా రాష్ట్రంలో తయారై 'డచ్ బ్రౌన్ ప్లేటు' అనబడేసామగ్రి అటువంటిదేయైన ఇతర సామగ్రి ఇందుకు తగిన లక్ష్యాలు. అవి అమెరికాలో తొలుతటికాలపు కుమ్మరిపనికి సంబంధించినవి.

slush moulding : *కర్దమ నిష్యందం.*

ఒక సంయానంలో వినాలికా చక్షుధూపంవంటి సిద్ధద్రవాన్ని పోసి, సుషిరముగ (డొల్లగా ఉండే) ఒక కల్పకపు నిషిక్తమును రూపొందించే ఒక సాంకేతిక ప్రక్రియ అట్లా పోసిన ద్రవాన్ని బాగాకలియబెట్టి, అందులో, కొంతభాగం సంయానపు లోతట్టులో గట్టిగా పొరదేలేవరకూ ఆగి, మిగిలిన ద్రవాన్ని పారబోస్తారు సంయానకపు లోతట్టుకు అంటుకొన్నదానిని ఇంకా బాగాఆరి గట్టిపడనిస్తారు. అయినా ఇందుకు అనువైన ద్రవ్యాలును, రంగులును పరిమితములు కాబట్టి ఈ ప్రక్రియలో జరిగే పోతపనికూడా చాలా పరిమితం అంతేకాదు, ఇందులోని ఫలితాలు కూడా తక్కిన నిష్యంద ప్రక్రియలవల్ల లభించే వాటికన్నా తక్కువ గుణం కలవి ఇది ఎట్లున్నా, డొల్లగాఉండే కట్టుబడి భాగం చాలా పలచగా ఉండే రచనలను రూపొందించటా

నికి, ఆర్థికంగా, ఇది చాలా చౌకపద్ధతి. ముఖ్యంగా ఔత్సాహిక కళాకారులకూ, చేతి వృత్తులవలన జీవించేవారికీ ఇది చాలా ఉపక రిస్తుంది (చూ. *slip casting)*

Small half length : *చిన్న అరనిలువు*

(చూ Canvas sizes, portrait)

small whole length : *చిన్ననిలువు*

(చూ : Canvas sizes, portrait)

smalt . *కాచిక.*

నేడు వాడుకలో లేని ఒక నీలవర్ణద్రవ్యం మాత్రవ వర్ణద్రవ్యంగా దీనికి వాడుక ఉండేది; అక్కడక్కడ కొందరు దీనిని ఈనాడు కూడా వాడుతున్నారు

smalto : *కాచపట్టిక.*

చిత్రపటంగాగా కనపడే ఒక విధపు మాత్రవ సామగ్రి

smaraged green : *గారుత్మత హరితం*

పాలాశికకు పర్యాయనామం.

smillie's bath : *స్మిల్లీ క్షయంకరి; స్మిల్లీద్రావణం*

హైడ్రోక్లోరిక్ ఆమ్లంతో పొటాషియం క్లోరేటును కలిపి తయారుచేసే ఒక ద్రావణం. జలచ్ఛవిలో క్షయంకరిగా ఇది ఉపయోగి స్తుంది. డచ్చిక్షయంకరిలో ఉండే సాధన ద్రవ్యాలే ఇందులో ఉన్నా, ఎక్కువ సమువ చితమై, ఒక పాలు హైడ్రోక్లోరిగ్ ఆమ్లమునకు అయిదు పాళ్ళ నీరు మాత్రమే కలిగి ఉం టుంది

smoking : *ధూపనం.*

సూచీ చిత్రణలో, సూచీ ప్రక్రియలో, ఫల కంపై పారదర్శకంగా లేదా కాంతిభేద్యంగా ఉండే సూచీ భూమికను నల్లబరచటానికి అవలంబించే పనితీరు. ఇటువంటి ధూపనం జరపటంవల్లనె ఆక్కడి ఉపరితలం, సూదితో ఆలిఖించటానికి అనువుగా ఉండగలదు కొన్ని మైనపు వత్తులను ఒకదానితో వేరొక దాన్ని పెనవేసి, పైకొన ముట్టిస్తే లభించే దీపాగ్ని నుంచి వచ్చే పొగ బాగా తగిలేట్లు ఫలకాన్ని బోరగిల ఉంచి, ఈ ధూపనమును సాగిస్తారు ఈ పనివల్ల భూమికపై దట్టపు మసిపూత ఏర్పడుతుంది, అటువంటి భూమికపై సూదితో రేఖలను గీసినప్పుడు, రేఖలు చక్కగా కనపడతాయి కొన్ని సూచీభూమి కలు, సిద్ధరీతిలో నలుపురంగుతోనే, బజారున కొనటానికి లభిస్తాయి

smooch : *విలిప్తం*

మెత్తవి పెన్సిలు, పిష్టకము, శిలాలేఖన ఖటిక వంటి మృదు మాధ్యమాన్ని వాడి ఒక ఆలేఖనంపై రుద్దటం, పూయటం, సాగించగా కనపడే తావు. వేళ్ళనో, లేదా చేయి అంత టినో ఉపయోగించి సాగించే ఈ విలేపనం, అలవోకగా, స్వచ్ఛందంగా చేయాల్సిన వర్తనం.

smooth : నున్నని; స్నిగ్ధ.

snakewood : సర్పదారువు.

ఎరుపువాక గోధుమవన్నె కలిగిన ఒక విధపు కరినదారువు, దీనిపై పాముశరీరం మీద వున్నట్లు, నల్లటి మచ్చలు కనవడతాయి

snap : సంసక్తి

అచ్చు సిరాలో కనవడే గుణవిశేషం, బంకలాగా అధిసక్తతను ఇందువల్ల ఆ సిరా ప్రదర్శిస్తుంది

snow-white : హిమధవళం

soak : స్తంభించు.

మార్దవ ప్రక్రియలలో ద్యుతికారకపు కాల్పుల వరసలను ఒకే ఒక నిశ్చిత తావక్రమంవద్ద నిలిపిఉంచటానికి-పారిభాషిక రీతిలో-ఉపయోగించే పదం

soapstone . స్నేహశిల, సబ్బురాయి.

అగ్నిశిలా జన్యమైన ఒక శిలావిశేషం, దీనిలో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది నున్నగా, తాకితే సబ్బును తాకినట్లు ఉండటం వల్ల దీనిని స్నేహశిల అంటున్నారు. మలచటానికి ఇది చాలా అనువుగా ఉంటుంది.

Socialist Realism : సామ్యవాద వాస్తవికతాశైలి.

సోవియెట్ యూనియన్‌లో, సాధికార పరిగణనను ఆర్జించిన కళాశైలి, విప్లవానంతరం కళాశైలిని నియమనంచేసే అధికారాన్ని సోవియట్ ప్రభుత్వం చేపట్టినా, 1922 లో దాన్ని త్యజించింది. కాని మళ్ళీ 1932లో ఆ ప్రభుత్వము ఈ అధికారాన్ని తిరిగి చేపట్టటంతో, ఈ సామ్యవాద వాస్తవికతా శైలికి ప్రథమ గణ్యత కలిగింది, అంతవరకు రషియా దేశంలో కళారంగంలో సాగిన ప్రాయోగిక పద్ధతికీ, వివిక్త వాద భావనకూ, అంతటితో ముగింపు సంభవించింది. సోవియెట్ రాజ్యప్రతిపత్తిని, ప్రజానీకాన్ని మహిమాన్వితములుగా ప్రదర్శించడం కళయొక్క ధ్యేయమనటం ఈ శైలి సారాంశం. తక్కిన కళలవలెనే చిత్రలేఖన, శిల్పాలుకూడా ఈ శైలిని వరవడిగా గ్రహించి అప్పటినుంచి ముందుకు సాగాయి నేడుకూడా సోవియెట్ రాజ్యంలో ఈ శైలికే ప్రచారమూ ఆదరణా విరివిగా కనపడతాయి, అయినా కళారంగంలో ప్రాయోగిక రీతులపట్లను, వివిక్త వాదంపట్లా ఆ ప్రభుత్వము ఇదివరలో ప్రదర్శించినంతగా తీవ్రవైరుధ్యం ఈ కాలంలో కొంతవరకు సడలించింది

soft-edged లేతయంచుల.

soft-ground etching : మృదుభూమికా సూచీక్రియ.

ఒక విధపు సూచీ చిత్రణ విధానం. శిలా లేఖనమున లేదా ఖటికారీతి ముద్రాంకమున కనపడేవిధంగా పలుకువాటపు రేఖలనూ లేదా ఖటికాహతులనూ గుర్తుకుతెచ్చే పలుకువాటపు రీతినీ రేఖామృదులతనూవ్యక్తంచేసేముద్రాంక ములను రూపొందించటానికి ఈ విధానం పనికి వస్తుంది. ఫలకంలో, ఇందుకు ఒక ప్రత్యేక రీతిలో సూచీ భూమికను తయారు చేస్తారు సాధారణంగా సూచీ చిత్రణలలో ఏర్పరచే భూమికకన్నా ఇది వేరైనది ఇందు లోని సాధక ద్రవ్యాలలో కొవ్వునూనె సగ పాలుకు తక్కువ గాకుండా ఉండటంవల్ల భూమిక జిగురుబారి, సక్తత కలిగి ఉం టుంది. ఇటువంటి భూమికపై ఒక కాగితాన్ని పరచి పైన ఒక పెన్సిలుతో రేఖలను గీసే టప్పుడు, ఈ గీతలకింది భూమికాభాగం కాగి తానికి గట్టిగా అంటుకొని, కాగితాన్ని పైకి ఎత్తుగానే, దానితోపాటుగ లేచిపస్తుంది అంతట ఫలకాన్ని ఒక క్షయంకరిలో-సాధా రణంగా డచ్చి క్షయంకరిలో-పెట్టగా, భూమిక లేచిపోయిన భాగంలో దంశనం మెల్లగా జరుగుతుంది. ఈ ప్రక్రియలో వాడే కాగి తాల, పెన్సిళ్ళ వైవిధ్యాన్ని అనుసరించి పలు రీతులు, అనువృత్తులు రూపొందుతాయి కాగి తాలకు బదులుగా జవుళీసరకులనుకూడా వాడి ప్రత్యేకరీతుల తాంతవములుగల ముద్రాంక ములను సాధించవచ్చు

ఈ ప్రక్రియకే ఫ్రెంచి భాషలో వెర్నిస్ మౌ (*vernis mow*) అనే వ్యవహారం ఉంది. 18వ శతాబ్ది మధ్యకాలంలో దీన్ని కనుక్కు న్నారు. అప్పట్లో శిలాలేఖనానికి ఉన్న ఆదరణవల్ల ఇది ముందుకు రాలేకపోయింది కాని కొద్ది సంవత్సరాల కిందట దీన్ని పున రుద్ధరించటం జరిగింది. ఈ మృదుభూమికా సూచీక్రియను, త్వరితంగా ఫలితాన్నిచ్చే ఒక విధానంగా, దేనితోకలవకుండా కొందరువాడ తారు. కొందరు తక్కిన అంతర్లేఖన పద్ధ తులతో, ముఖ్యంగా జలచ్ఛవితో, కలిపి వాడతారు.

soft paste, soft-paste porcelain :
: మృదుపిష్టం; మృదుపిష్ట పింగాణీ.

అచ్చపు పింగాణీగా లెక్కకు రాక, వాటి కన్నా మెత్తగా ఉండటమేకాక తక్కువ తాపక్రమంలో కాల్చటానికి వీలయ్యే ఒక విధపు పింగాణి

soft soap : మృదుసర్జిక.

ద్రవరూపంలో ఉండే సబ్బు. సాధార ణంగా ఆకుపచ్చ సబ్బునుంచి దీన్ని తయారు చేస్తారు. శిల్పంలో విశ్లేషక మిశ్రమంగా దీన్ని వాడతారు అందునా ముఖ్యంగా సుధాపిష్టపు నిషిక్తాన్ని, సుధాపిష్టపు సంయో నాలనుంచి వేరుపరచి ఉంచటానికి ఇది పనికి వస్తుంది

soft - solder : మృదుటంకం

సులభంగా ద్రవీభవనం చెందే ఒక విధ మైన టంకం.

softwood : మృదుదారువు.

ఖర్జవృక్షపు కొయ్యలాగా గట్టిగా ఉండకుండా మెత్తగా ఉండే ఒకవిధమైన కొయ్య. దేవదారువువంటి వృక్షాలనుంచి ఇది లభిస్తుంది

soiled : మచ్చపడిన.

solder : టంకం.

రెండు లోహాల ఉపరితలాలను అతకటానికి ఉపయోగించే మిశ్రలోహం.

solferino : ముదురుఎరుపు.

ఎరుపువాక కలిగిన ఒక విధపు రాజనీల వర్ణద్రవ్యం, 19వ శతాబ్దిలో వాడుకలో ఉన్న ఒక చలవర్ణ రంజకం.

solid ఘనరూపం


lidity : సంహతత్వం; ఘనరూపత.

Solnhofen stone : సల్నోఫెన్ శిల.

నీల-ధూసరపు సున్నపురాయి, ఇది జర్మనీలోని సల్నోఫెన్ వద్ద లభిస్తుంది

Solomon's seal : సోలోమన్ రాజముద్ర.

సమభుజ త్రిభుజాలు, ఒకదానితో ఇంకొకటి పెనగొనగా, ఏర్పడే ఆరుకోణాలుగల నక్షత్రాకృతి. ఇది ఒక మహత్తమ ప్రభావంగల సంకేతంగా, ప్రాచీనకాలంనుంచీ శతాబ్దాల తరబడి తాయెత్తుగా, మంత్రకవచంగా ప్రశస్తిని ఎన్నో దేశాలలో ఆర్జించింది. తరచుగా దీనిలోని ఒక త్రిభుజాన్ని నల్లటి రేఖలలోను, రెండవదానిని లేతరంగు రేఖలలోను చూపటం పరిపాటి దీన్ని గీయటంలో ఒక వింత సౌలభ్యం ఉంది. మొదలు



సోలమన్ రాజముద్ర

పెట్టింది మొదలు ఆపకుండా ఒకే ఎత్తున గీతను సాగిస్తూ దీన్ని రూపొందించవచ్చును. దానినిబట్టి దీనికి ఈవిధంగా లోకాతీత మహత్త్వం ఆపాదితమయిందనిచాలా మంది భావన (పంచకోణిక అనబడేదికూడా ఇటువంటిదే) యూదులు తమమతానికి ఒక ప్రత్యేక లాంఛనంగా దీన్ని పరిగణిస్తారు దాన్ని వారు దావీదు నక్షత్రం అనీ అంటారు భారత దేశంలో దాదాపుగా ఈవిధంగానే ఉండేదానికి శ్రీచక్రం పేరిట తంత్రశాస్త్రాలలో అత్యంత ప్రశస్తి ఉంది.

solubility : ద్రావణీయత.

soluble . ద్రావ్యం.

soluble blue : ద్రావ్యనీలిమ.

ఒక విధమైన ప్రసియన్ నీలిమ; నీటిలో కరగుతుంది.

solution : ద్రావణం

solvent : ద్రావణకరం; ద్రవకరం; స్రావకం.

solvent retention : ద్రావక ధారణ.

చాలా మెల్లగా ఆరిపోవటం లేదా పూత తరవాత చాలాకాలంవరకూ జిగురుగా, మెత్తగానిలిచి ఉండటం ఇదొకదోషం. ఇది కొన్ని వార్నిషులలో కనపడుతుంది

soot brown : మషీ కపిశం.

తాటుగోధుమ రంగుకు ఒక ప్రాచీన నామం ఈనాడు ఇది వాడుకలో లేదు.

sotto in su : ఉద్బంధనం.

భవనపు కప్పుకు లోతట్టున చేసే చిత్రణలోని మూర్తులలోగాని, దృశ్యాలలోగాని అత్యంత క్షయవృద్ధిని పాటించటంవల్ల, ఆ మూర్తులుగానీ, దృశ్యాలుగానీ కప్పులో ఒక పటతలంలో ఉన్నట్లుకాక, కప్పునుంచి వేలాడుతున్నట్లు కనిపించేట్లు చేసే చిత్రణరీతి సోటో ఇన్ సు (*sotto in su*) అనేది ఇటాలియన్ భాషా పదం; 'క్రింది నుంచి పైకి' అని దాని అర్థం దిగువన నిలిచి పైకి దర్శించటానికి తగినట్లు ఆ చిత్రం చిత్రితమయ్యేనని దాని అర్థం. జియోవాన్ని బత్తిస్తా తీపోలో (1696 - 1770) రచించిన భిత్తి చిత్రాలు ఇటువంటి క్షయవృద్ధికి మన్ననను కల్పించగలిగాయి.

source : ప్రభవం.



ఉద్బంధనం మహర్షి ఫ్రాన్‌సెస్కో బార్బరోయొక్క మహత్త్వము. కాటకప్పై తైలవర్ణ చిత్రణ, రచయిత: జియోవాన్ని బట్టిస్టా (1696-1770).

soya bean oil : *సోయానూనె.*

ఒక విధపు సామిశోషక తైలం చాలా చౌకగ లభిస్తుంది. అందువల్ల పారిశ్రామిక రంగంలో పూతపనులకు ఇది వాడుకలో ఉన్నది, కళాకారులు దీన్ని వాడరు

spacing (printing) : *అంతరింపు (అచ్చుపని).*

spackle : *పూరించు.*

సుధాపిష్టకపు, లేదా అటువంటివే అయిన, గరుకుతలాలలో కనపడే చిన్న రంధ్రాలను గట్టి సుధాపిష్టంతోనో, పారిస్ సుధాపిష్టంతోనో నింపి, రంధ్రాలు లేకుండా చేయటం.

spall *వికిరం.*

రాతిని మూర్తిగా మలచేటప్పుడు లేచే చిన్న రాతి శకలం

spandrel *అంతర్వ్యాస్మృతి.*

వాస్తు విషయకమైన ఒక పారిభాషిక పదం రెండు ఆర్చీల వక్రరేఖల మధ్య ఉండే త్రిభుజాకార ప్రదేశానికీ, లేదా ఆర్చీని ఒక దీర్ఘచతురస్రాకార చట్టంలో అమర్చినప్పుడు ఎగువవున్న లంబకోణాలకునూ, ఆర్చి యొక్క వక్రరేఖకునూ మధ్య ఉండే రెండు త్రిభుజాలలో ప్రతిదానికీ అంతర్వ్యాస్మృతి (*spandrel*) అనే పదం వాడతారు.

Spanish black : *స్పానీయ కాలిమ.*

ద్రాక్షమసిలో ఒక రకపుది; జీడి జీలుగు మానును కాల్చినప్పుడు లభించే బొగ్గునుంచి దీన్ని తయారుచేస్తారు.

Spanish red : *స్పానీయ శోణం.*

సిందూర భస్మపు ఒక్క రకపు వర్ణ ద్రవ్యం, రంగు మసకగా ఉంటుంది సాధారణంగా స్పెయినులో తయారవుతుంది, పారిశ్రామికరంగంలో పూతలకు ఎక్కువగా వాడుకలో ఉన్నది

Spanish white : *స్పానీయ శ్వేతం.*

ధవళ కాలలో అత్యుత్తమ రకానికి చెందంది.

sparkle *చకచ్చకిత.*

spar varnish *గట్టి వార్నిషు.*

జలనిరోధకమై, దృఢంగా, దీర్ఘకాలం మనగలిగిన ఒక విధపు వార్నిషు, పారిశ్రామిక రంగంలో పైపూతపనులతో దీన్ని వాడతారు

spatial depth : *ప్రాదేశిక గభీరత.*

spatter . *అవసేచకం.*

ఒక ఉపరితలంపై, ఒక క్రమపేళిలో గాకుండా, చెదరి బిందువులుగా, మచ్చలుగా పడేట్లు పట్టించే పూతరంగు లేదా సిరా.

బిరుగా ఉండే తూలికకు రంగును నింపి, దాన్ని ఒక దువ్వెన పండ్లపై లాగి, కింద పడే బిందువులు ధారలు మొదలైనవాటిని ఒక ఉపరితలంపై పడనిస్తే, ఇటువంటి దాన్ని సాధించవచ్చు. లేదా ఒక వాయుతూలికతో గాని, తుషారికతోగాని శీకరించికూడా చేయవచ్చు; అయితే వాటినుంచి ఎగసే జల్లు, చిన్న బిందువులుగా ఉండక, కొంతలావుపాటి బిందువులుగా పడేట్లు జాగ్రత్త వహించాలి; అట్టి బిందువులవలస ఏర్పడే పూత ఏకరూపంగా ఉంటుంది.

spattering . అవసేచన.

spatula : ప్రలేపకం

చిత్రలేఖతంలో వాడే ఒక పరికరం. చక్కగా చరచబడిన ఉక్కుతో చేయబడి పెద్దదిగా ఉండే, నమ్యమైన వాదర ఇది. కలపటానికీ, నూరటానికి, కలియబెట్టటానికీ, ఇంకా చిత్రాగారంలో సాగే పెద్దపనులకు దాన్ని వాడతారు. దీని వాదర దాదాపు 6 అంగుళాల నిడివితో ఉంటుంది.

spectrophotometer : వర్ణమాలామాపని

ఉపరితలపు రంగును, దాని తరంగదైర్ఘ్యం వగైరాల నిర్ణయంద్వారా, లెక్కించటానికి అనువైన ప్రయోగశాలా పరికరం.

spectrum . వర్ణమాల

సూర్యకాంతిని పట్టకంద్వారా ప్రసరింపజేసినప్పుడు, ఒక పట్టికగా ఒకదానికి పక్కన ఇంకొకటి అమరి కనపడే ఇంద్రధనుర్వర్ణాలు. వికీర్ణక శక్తియొక్క తరంగ దైర్ఘ్యాలను దృశ్యం చేస్తే, ఆపట్టికలో ఎడమ కడ అంచున నీలలోహితమూ, కుడి కడఅంచున ఎరుపు కనపడతాయి వర్ణమాలా పటంలో, నీలలోహితానికి ఆవతలనుంచి దృశ్యములు కాని దైర్ఘ్యమానాలను అతినీలలోహితములనీ ఎరుపుకు ఎగువ ఉండేవానిని అధిశోణములనీ వ్యవహరిస్తారు

spermaceti : తిమినిక్థం.

స్వచ్ఛమై. తెల్లగా ఉండి, కాంతిసరత ధర్మంగల ఒక విధపు మైనం. తిమింగిలాలలో ఒక జాతికి చెందిన వాటి కపాలాల నుంచి ఇది లభిస్తుంది. పూర్వం ఇది ఎక్కువ వాడుకలో ఉండేది. కాని, దానికన్నా మేలు రకపువి ఇప్పుడు లభ్యం కావడంవల్ల దాని వాడుక తగ్గిపోయింది.

sphinx సింహిక.

అజ్ఞేయమైన అభిముఖ దృష్టితో ఉండే ఒక మానవ ముఖాన్నో, లేదా జంతు ముఖాన్నో, కలిగి పడుకొనిఉండే సింహపు రూపంలో మలచిన ఒక శిల్పం. ప్రాచీన ఈజిప్టులోని కళలో జనరంజకతను ఆర్జించిన ఒక ప్రలక్షణ మిది. మానవ ముఖాన్ని కలిగి ఉండ్లే సింహికకు 'నరసింహిక' (*Andro-sphinx*) అనే వ్యవహారంకూడా ఉంది ఈ నరసింహికా రూపాలే ప్రాచీన ఈజిప్షన

తరచుగా కనపడేవి. తరవాత మేషసింహిక, గరుడ సింహిక క్రమంగా లెక్కకు ఎక్కాయి. ఇప్పటికిన్నీ ఈజిప్టులో మిగిలిఉన్న సింహికా విగ్రహాలలో గిజేనగరపు ప్రాంతంలో, రాజసమాధుల(పిరమిడుల)వద్ద ఉన్నది గణనీయం గ్రీకుల పౌరాణిక గాథలలోకూడా దాదాపుగా ఇటువంటిదే ఒకటి పేర్కొనబడుతున్నది. అత్యంత భీకరాకృతికల ఆ మూర్తికి రెక్కలుండేవి సింహపు శరీరము, నారీశీర్షము, స్త్రీ సహజములైన స్తనములును దానికి ఉండేవి చరిత్రలో దీనిని గురించిన ప్రస్తావన ఉంది.

spider wheel : *వెలి చక్రం*

సూచీముద్రణిని పనిచేయించటానికై దానితో జతపరచి ఉంచే చక్రాలలో వెలుపలఉండే పెద్ద చక్రం

spike oil or oil of spike lavender : *లావేంద్రతైలం*

బాష్పశీలమైన ఒకవిధపు ద్రావణకరి, లావేంద్రమను వనస్పతినుంచి అభిషవించి దానిని రూపొందింపజేస్తున్నారు వార్నిషుతో కలిపి విరళీకరిగా ఇది వాడబడుతున్నది

spinning : *భ్రమణం*

కొయ్య నమూనాపై లోహపు రేకును తిప్పి, దానికి కావలసిన రూపాన్ని ఒక లేతీమీద, సాధించడం 1825 మొదలుగా వెండి మొదలైన వాటితో పాత్రల నిర్మాణం చాలావరకు ఈతీరుగానే సాగుతున్నది.

spiral *సర్పిలం*

spirit : *సీధువు; వారుణి*

మద్యసారానికి ఒక పర్యాయనామం. ఆంగ్లదేశంలో మరికొన్ని అభిషవకోత్పన్నములకు-కొన్ని పానీయాలకున్నూ, పెట్రోలియం నుంచి తయారయ్యే ఒక విధపు ద్రావకానికిన్నీ-ఈ పేరునే వాడతారు

spirit fresco : *వారుణీ భిత్తికం; వారుణీసద్యస్కం*

వర్ణద్రవ్యాలను వార్నిషుతో బాగా నూరినప్పుడు లభించే రంగుల నుపయోగించి రచించిన కుడ్యచిత్రం. 1880లో ఆంగ్ల దేశంలో టి గేంబియర్-పేరీ అనే వ్యక్తివల్ల ఈ ప్రక్రియ రూపొందటంవల్ల దీన్ని గేంబియర్ పేరీ వారుణీ కుడ్యకం అనేవాళ్ళుకూడా ఉన్నారు. భిత్తి చిత్రానికి తీసిపోని రీతిలో కనపడుతూ, బ్రిటిష్ దేశపు తీవ్ర శీతోష్ణ పరిస్థితులకు తట్టుకొగలిగే చిత్రాలను రూపొందించటానికై ఈ సరళ సాంకేతికపద్ధతి పరికల్పితమైంది అయితే ఈ ప్రక్రియ తగిన ఫలితాల నివ్వలేదనటం అచిరకాలంలోనే స్పష్టమె. ఆ కళాకారులు దాన్ని త్యజించారు

spirit of turpentine : *కర్పూర సీధువు*

spirit varnish : *సీధువార్నిషు*

సరళ ద్రావ్య వార్నిషులలో దేనికైనా వర్తించే పదవిశేషమిది. మద్యసారం చేరి

ఉన్న వాటికే తొలుత ఈ పేరు వాడేవారు; అయితే కాలక్రమేణా, పారిశ్రామిక రంగంలో వాడబడే అటువంటి వార్నిషలకు - మద్యసారం అందులో ఉన్నా లేకపోయినా-ఈ పేరే వాడటం పరిపాటి అయింది.

spit : త్యక్తం

మూత్రవముల తయారీలో ఆ సామగ్రిని బట్టీలో కాల్చేటప్పుడు బట్టీగోడలనుంచి రాలిన ఇటుక ముక్క, అందువల్ల మూత్రవసామగ్రిపై మచ్చ ఏర్పడుతుంది.

spit - out : కాల్పుబొబ్బ


మూత్రవ సామగ్రిని ఆవంలో కాల్చేటప్పుడు, ఆవంలోకి బుడగలుగా గాలి చొరబడటంవల్ల, సామగ్రిపై ఏర్పడే స్ఫోటం. ఇది ఒక దోషం (చూ *blister glaze*)

spitsticks పాళికలు

సంరేఖికలలో చాలా చిన్న పరిమాణపువి, దారుసంరేఖనంలో సన్నని రేఖలకునూ, నాజూకు పనితనానికీ వీటిని వాడతారు

spline : ఆకుంచిక.

యాంత్రిక ఆలేఖనంలో. వక్రరేఖలను గీయటానికి ఉపకరించే ఒక సాధనం పారదర్శకమై, నమనీయమైన కల్పాకపు సన్న బద్ద ఇది దీన్ని కావలసిన వక్రరూపానికి వంచేందుకు వీలవుతుంది అయితే నమనీయ వక్రరేఖినిలాగా అమర్చపడిన రీతిలో అదే విధంగా దానంతట అది నిలవదు అందుకై ప్రత్యేకంగా తయారుచేయబడిన సీసపు బరు



ఆకుంచిక

వులను ఆకుంచికలోని గాడిలోనికి నుచ్చి వేలాడదీసి, దాన్ని, అమర్చబడిన, స్థానంలో ఉండేట్లు చేస్తారు బజారులో ఈ ఆకుంచికలు 10 అడుగుల పొడవు ఉండే వాటివరకు ఎన్నో పొడవులలో లభిస్తాయి. పొడవుపాటి వక్రరేఖలను గీయాల్సిన వచ్చినప్పుడు నమనీయ వక్రరేఖినికి బదులుగా దీన్ని వాడతారు.

spolvero : అనువ్యంగ్యీక

ఒక వ్యంగ్య చిత్రపు మూలప్రతినుంచి అనులిఖితం చేయబడిన ఉపసర్జితం ఆపతన ప్రక్రియలో, వేధన (*pricking*) కై ఉపయోగించేది ఇదే. ఇందువల్ల మూలప్రతి ఏ విధంగానూ దెబ్బతినక నిలిచి ఉండగలదు. వ్యంగ్య చిత్రంనుంచి లేదా ఉపక్ర రేఖిక నుంచి వెలువరించబడే ఆపతనికవల్ల, చుక్కల చుక్కల రేఖలతో గోడపైగానీ, కాటికపైగానీ, ఏర్పరచే బాహ్యరేఖను కూడా అనువ్యంగ్యీక

అనే అంటారు. ఆవతనిక ఉండే సంచికీ, కొన్ని సందర్భాలలో ఆపతనికకూ కూడా అనువ్యంగ్యిక అనేపేరు అక్కడక్కడ వాడుతున్నారు.

sponginess : *విరళత*


spontaneity : *సద్యస్స్ఫోరకత*

spray (v) . *శీకరించు*

spray (n) : *జల్లు.*

sprayer : *తుషారిక; శీకరిక.*

ఒక ఉపరితలంపై ఒక ద్రవపదార్థాన్ని జల్లుగా లేదా తుప్పరగా కొట్టి, ఏకరూపమైన సన్నని పైపూతను కలిగించటానికి ఉపకరించే ఒక పరికరం. తైలచిత్రాలకు నిగూఢకినీ, గ్రసనశీలపు ఉపరితలమునకు సైజునూ పట్టించటానికి తుషారికను వాడతారు తుషారికలన్నిటిలో అతిసరళ నిర్మాణరీతి కలది



తుషారిక ఎడమవైపున ఉన్నది చల్లవలసిన ద్రవపు జాడీయును ఒత్తిడిలో పనిచేయు ప్రేరకయు కలిగిన తుషారికం. కుడివైపున, ఒకసాధారణ ముఖధమని.

ముఖధమని (*mouth blower*). దీనిలో సన్నని నాళిక, లావుపాటి నాళికకు సంధించబడి ఉంటుంది. ఈ మొత్తాన్ని మడిచి కావలసిన ప్రతి చోటికి తీసుకొని పోవటానికి సౌకర్యం ఉంటుంది. సన్ననాళిక విడికొనను ద్రవంలో ఉంచి, లావుపాటి నాళికయొక్క విడికొనను నోటికడనుంచుకొని, ఏకప్రమాణపు శ్వాసగతితో ఊదితే, ఆ గాలిదెబ్బకు సన్ననాళిక చివరి నీరుపైకి లేచి, జల్లుగ, దగ్గరఉన్న చిత్రోపరితలంపై పడును. నోటి నుండి వచ్చు గాలిలో చెమ్మదనము ఉండుట సహజం; కావున చిత్రానికి ఆ చెమ్మదనం ప్రాకే ఇబ్బంది ఉన్నది; అందువల్ల అటుల చెమ్మవలన ఏ విధంగానూ దెబ్బతినని వస్తువుపైనే ఈ ముఖధమనిని వాడుతారు ఆధునిక కాలంలో తుషారిక కల్పకంలో తయారై బజారులో లభిస్తున్నది.

spray gun : *శీకరిణి.*

చదునుగా ఉండే ఒక తలంపై, పృథుల ప్రమాణంలో రచితమయ్యే చిత్రంపై జల్లుగా ద్రవపదార్థాన్ని చల్లి, ఏకరూపపు పైపూతను ఏర్పరచటానికి అనువై ఉండే దండివని తనవు పరికరం. పారిశ్రామిక రంగానికి చెందిన ఈ పరికరాన్ని, కళాకారులు చిత్రణకై గోడలను సిద్ధం చేసేటప్పుడున్నూ, కుడ్య చిత్రాలకు వార్నిషును పట్టించవలసినప్పుడున్నూ వాడతారు. అయితే వార్నిషు పనికి చెమ్మబోను కలిగిన విద్యుత్ శీకరిణి ఎక్కువగా ఉపకరిస్తుంది.

sprezzatura : *అనవధానత.*

'సుచింతితమైన శ్రద్ధాహీనత' అని దీని విపులార్థం ఎటువంటి రచనలో కళాకారుడు శ్రద్ధాపూర్వకమైన కృషిని సాగించినట్లు స్పష్టంకాకపోతుందో, అటువంటి చిత్రణపు లక్షణాలను వర్ణించేటప్పుడు ఈపదాన్ని వాడతారు.

spring . *ఉత్ప్రతకం.*

(చూ : silk screen)

sprue[1] : *కాశముఖం.*

పోతపని జరిగేటప్పుడు, సంయానపు పై పొరనుంచి లోపలికి, లోహపుల ద్రవం పోవ టానికి అనువుగా ఏర్పరచి ఉంచే ప్రవేశ ద్వార రంధ్రం ఈ కాశముఖాన్ని సంయా నంతో సంధించే సన్నని కుల్యకలు ఉంటాయి ఈ కుల్యకలను అరరము (*gate*) లు అంటారు.

sprue[2] . అపవ్యయం.

పోతపనిలో కాశముఖముల ద్వారా, కరిగిన పోతద్రవ్యాన్ని పోసినప్పుడు సంయానంలోకి పోయిందిగాక అరరములందు మిగిలే తుక్కు పదార్థం

sprue[3] . *మూలవాహిక*

(చూ gate)

squaring or squaring off

చతురస్రీకరణ.

ఒక తలంపై ఉన్న ఆలేఖనమును, ఇంకొక నియతికి అనుగుణంగా చిత్రింపవల సిన వేరొక తలానికి - ముఖ్యంగా మొదటి దానికన్నా పెద్దదైన తలానికి - పరివర్తన చేసే ఒక విధానం. అందులో రెండోది శాటిక అయినా కావచ్చు; గోడఅయినా కావచ్చు. చతురస్రీకరణకే జాలీకరణ (*graticulation*) అనేది పర్యాయనామం. ఈ విధానంలో మొదటి ఆలేఖనమును చక్కని చతురస్రములుగా విభజించడం జరు గుతుంది అప్పుడు ఈచతురస్రములను లెక్క పెట్టి, అన్ని చతురస్రములనే రెండో దానిలో గీస్తారు. మొదటి దానిలో ఒక్కొక్క చతు రస్రములో కనపడే రేఖలను, ఆ చదరానికి ప్రతిగా రెండవ దానిలో ఉన్న చదరంలో తగినరీతిలో శ్రద్ధగా గీస్తారు ఆలేఖనమును గోడయొక్క తలమునకు పరి వర్తన చేయవలసి ఉన్నప్పుడు, ఆ తలంపై ఇటువంటి చదరములను మసిదారపు సాయంతో ఎర్పరుస్తారు బాగా బొగ్గుమసిని లేదా అటువంటిదే అయిన ఇంకొక వర్ణ ద్రవ్యపు పొడిని పట్టించిన సన్నత్రాటికి, లేదా దారమును, గుర్తించిన రెండు బిందు వులమధ్య గోడపై బిర్రుగా బిగదీసిఉంచి, మధ్యలో దారాన్ని ఎత్తి తటాలున వదలి నప్పుడు, చతురస్రములకై ఆ గోడతలంపైన రేఖలను పొందుపరచవచ్చు ప్రాచీన ఈజిప్టు లోనే ఇటువంటి పరివర్తనములకై కళా కారులు ఈ విధానాన్ని వాడినట్లు నిదర్శనాలు ఉన్నాయి.

squeegee : *సంపీడకం.*

కౌశేయ యవనికలోనూ కౌశేయ లేఖనం లోనూ, పూతరంగును యవనికద్వారా దిగువ ఉండే ముద్రాతలంపైకి నెట్టటానికి ఉపకరించే పరికరం. సంయోజితమైన రబ్బరుతో చేయ బడే ఈ పరికరం, చివరన దళసరిబిద్దగా

రూపుదేలి ఉంటుంది. ఈ పరికరానికి ఒక కొయ్యపిడికూడా అమరి ఉంటుంది. చివర ఉన్న బద్దయొక్క నాలుగు మూలలూ సమ కోణాలుగా అంచులు తీరి ఉంటాయి. అందు చేత ఈ అంచువల్ల నిర్దిష్టములు, స్పష్టములు అయిన ముద్రణలను పొందటానికి వీలు ఏర్పడుతుంది ఈ అంచులు మొద్దుబారి నప్పుడు మెరుగుకాగితంవంటివాటి సాయంతో పదును తెస్తారు

నిర్మించాలనుకున్న ముద్రాంకం లేదా రేఖాంకం యొక్క ప్రమాణాన్ని అనుసరించి సంపీడకపు పరిమాణం మారుతుంటుంది. ముద్రించబడనున్న రేఖాంకం యొక్క వెడల్పుకన్నా కనీసం ఒక అంగుళమైనా ఎక్కువ పొడవు సంపీడకానికి ఉండాలి. సాధారణంగా కౌశేయలేఖకుడు వాడే సంపీడ కానికి వెనకవైపున ఒక దళసరిగా ఉండే పొట్టి పిడి ఒకటి అమరిఉంటుంది అయితే కొందరు, ఇటువంటి పిడిలేకుండా, పరికరపు వెనుకతట్టు వంపుతీరి, చేపట్టుకు అనువుగా ఉండటాన్ని అపేక్షిస్తారు పొడుగుపాటి సంపీడకమును వాడవలసి వచ్చినప్పుడు దాన్ని రెండుచేతులతోనూ గట్టిగా పట్టుకొని వాడతారు. గుడ్డల అద్దకం, గోడకాగితాల ముద్రణవంటి వాటికి ఉపకరించే సంపీడక ములు విపరీతపు పొడుగులు కలిగి ఉంటాయి (అందు కొన్ని 8 అ పొడవు కలవికూడా ఉన్నాయి) అటువంటి వాటిని ఇద్దరు మను ష్యులు పట్టుకొని పనిచేయిస్తారు.

కౌశేయ లేఖనంలో ముద్రణ సాధించటా నికి, సంపీడకపు పిడిని ఏటవాలుగా పట్టు కొని యవనికపై ఒక వైపునుంచి వేరొక వైపుకు, ఒకేరీతి విసురుతో, గట్టిగా నెట్టటం జరుగుతుంది. అప్పుడు చివరఉన్న దళసరి బద్ద తనకు ముందున్న పూతరంగును ముందుకు తోస్తూపోగా, దాని దిగువఅంచు, పూతరంగును యవనికద్వారా దిగువకు తోస్తుం టుంది. ఒకసారి, ఒకవైపునుంచి నెట్టడం ముగియగానే, సంపీడకమును ఒక్కఊపున పైకెత్తి వేయాలి. ఈవిధంగా ఒక్కొక్క నెట్టుదలకు యవనిక దిగువన ఉన్న ముద్రా తలంపై ఒక్కొక్క ముద్రణ పడుతుంది. చాలా సంఖ్యలో రుజువులను పొందాలంటే ఈ నెట్టుదలలు, ఒకసారి కుడినుంచి ఎడ మకూ, ఇంకొకసారి ఎడమనుంచి కుడికీ సాగాలి ప్రతినెట్టుదలకు, దిగువ కాగితాన్ని మార్చడం జరుగుతుంది ఒక నెట్టుదల పూర్తికాగానే, సంపీడకపు పిడిని పట్టటంలో, కళాకారుడు చేతిని మార్చుకొంటాడు మంచి అనుభవం, అభ్యాసంవల్ల మాత్రమే ఈ పని నిర్వహణలో సౌలభ్యం అలవడుతుంది. ఇటు వంటి పనిలో బాగా కుశలతను ఆర్జించిన కళాకారుడు తగినరీతిలో సంపీడనమును వాడి పూతరంగువ్యాప్తిని అదుపులో ఉంచు కోగలడు

squeeze . నిమ్నముద్రణం

మలచిన సతశిల్పంనుంచిగాని, ఉన్నత శిల్పంనుంచిగాని-దానిపై గట్టిగా ఒక కల్పక ద్రవ్యాన్ని, శిల్పంలోని అన్ని భాగాలపై

చక్కగా నొక్కి-తీసిన ఒక అనుముద్రణం ఇటువంటి సందర్భంలో తయారయ్యేది ఒక వ్యస్త ముద్రణగానే ఉంటుంది. దీనినుండి ప్రాప్తమయ్యే అనుకృతిని తరవాత సాధించవచ్చు.

squeeze bottle : *ఒత్తుడుసీసా; విపీడనకూపిక*

squinch : *కర్ణఖోదకం.*

వాస్తువిషయికమైన ఒక పారిభాషికపదం. ఒక చదరపు నిర్మాణానికి ఎగువన ఒక అష్టకోణక శిఖరాన్ని లేదా వృత్తాకారపు గుండాజును నిర్మించాల్సి వచ్చినప్పుడు అందుకు ఆధారంగా నిర్మాణపు ఒక మూలన కర్ణరేఖకు అడ్డుగా కట్టబడే కమాను (ఆర్చి).

stability : *ధృతి; స్థిరత.*

stabilizer . *స్థిరంకరి.*

రసాయన శాస్త్రంనుంచి కళాకారులు గ్రహించిన ఒక పదవిశేషం కళాకారులు తైలవర్ణాలలో వాడే సంకలయితను ఈ పదం సూచిస్తుంది ఈస్థిరంకరివల్ల తైలంలో వర్ణద్రవ్యం చక్కగా లగ్నమై, రంగునుంచి తైలం వేరుపడే అవకాశం సన్నగిల్లుతుంది.

staccato touch . *ఆకస్మిక సంస్పర్శ.*

stacco : *తావుమార్పు; స్థలాంతరీకరణ.*

ఒక గోడ సరియైన పరిస్థితిలో లేకుండా-నీటి ఇంకుదల, చవుడుపట్టడం మొదలగువాటివల్ల-దెబ్బతిన్నప్పుడు ఆ గోడపై నెలకొనిన ఒక భిత్తిచిత్రమును మరొక గోడయొక్క ఉపరితలానికి మార్చే విధానం ఈ ప్రక్రియలో గోడపైని గచ్చుపూతలోని వర్ణోపాధితో సహా వర్ణాన్ని ఇవతలికి తీసివేయడం జరుగుతుంది ఇందుకు మొదట్లో చిత్రంపై గుడ్డను పొరలు పొరలుగా పసిబంక (*Animal gum*) తో అంటిస్తారు అంతట ఆ పొరలు గట్టిగా ఆరిన తరవాత, వాటినిలాగివేస్తారు ఆవివరకే మొదటి గోడ దెబ్బతిన్నందువల్ల కొంతవరకు విడివడిన వర్ణోపాధి రంగుతో సహా గుడ్డ పొరలకు అంటుకొని, వాటితోకూడా వెలుపలికి వచ్చివేస్తుంది అట్లా వర్ణోపాధి బైటికిరాగా దాని వెనకవైపునగూడా ఎక్కువగా గుడ్డపొరలను అతికించి చిత్రంపై పొరలను మెల్లగా తొలగిస్తారు అప్పుడిక మిగిలినదాన్ని ఇంకొకతలంపై అతికించటం జరుగుతుంది.

staffage : *జంగమారోపణ.*

ఒక ప్రకృతిదృశ్యమునకు, నగరదృశ్యమునకు, వాస్తుసంబంధ లేఖనమునకు లేదా అటువంటిదే అయిన ఇంకొక దృశ్యమునకు ప్రతికల్పనం చేయటమే ధ్యేయంగా రూపితమైన ఒక చిత్రంలో మానవ, జంతురూపాలను అక్కడక్కడ చేర్చటం ఇటువంటి రూపాలు-ఆచిత్రానికి సంబంధించినంతవరకు-

అచ్చంగా ఆనుషంగికములే అవుతాయి. సంరచనలో రంజకతను పెంచే తలంపుతో ఈ ఈ రూపాలను చేర్చటం జరుగుతుంది. ప్రకృతి దృశ్య రచయితలలో అత్యధిక సంఖ్యాకులు, తమ చిత్రాలలో ఇటువంటి రూపాలను తామే స్వయంగా చేర్చారు. కాని కొందరు – ముఖ్యంగా 17వ శతాబ్ది డచ్చి చిత్రకారులు – తాము చిత్రించిన ప్రకృతి దృశ్యాలలో ఇటువంటి రూపాలను చేర్చేపనిని ఇతర చిత్రకారులకు అప్పగించేవారు.

stage (graphics) : *ఘట్టం (గ్రాఫికులు).*

stain¹ : *మాలిన్యం.*

stain² : *విలేపనము.*

1. ఒకకొయ్యపై దానిపలుకులోని తాంతనము మరుగుపడకుండా స్పష్టంగా కనపడే పద్ధతిలో రంగువేయటం, ఇట్లా వేసేరంగు రాగద్రవ్యం కావచ్చు, లేదా పారదర్శకమైన వర్ణద్రవ్యం కావచ్చు. ఈ పనికోసం వాడే రాగద్రావణానికి లేదా వర్ణద్రవ్యపు నీరుకు, లేదా పిష్టకానికికూడా విలేపనమనే వ్యవహారం ఉంది. కొయ్యపై రంగువేసే విలేపనాన్ని (దారు విలేపనాన్ని) నూనె, మద్యసారం, లేదా నీటిని ఆధారంగా తీసుకొని తయారు చేయవచ్చు. తైలవిలేపనం, కొయ్యయొక్క ఉపరితలపు నున్నదనానికి ఏటువంటి ముప్పునూ కలిగించదు. అయితే నీటితో తయారైనది మాత్రం కొయ్యపై పలుకును లేవదీసే ప్రమాదం ఉంది. పొటాషియం పర్మాంగనేట్ లేదా బైక్రోమేటులతో ఏదో ఒకటైన రాసాయనికాల వేడిద్రావణాలలో కొయ్యను ముంచటంవల్లకూడా కొయ్యకు విలేపనం జరపవచ్చును.

2. కుమ్మరిమట్టి, సరకం, ద్యుతికంవంటి వాటికి కలిపే మార్దవ వర్ణానికికూడా 'విలేపనం' అనే పేరుంది.

stained glass : *విలిప్త కాచం.*

కిటికీ తలుపులకు వాడే రంగు అద్దం. ఈ మాధ్యమాన్ని వినియోగించి, రచనలు రూపొందించే కళాకీతికికూడా ఈపదం వర్తిస్తుంది. విలిప్తకాచపు కిటికీల రేఖాకృతులను తయారుచేయటంలో రెండుపద్ధతులు వాడుకలో ఉన్నాయి 1. వేర్వేరు రంగులు వేసిన గాజు పలకలను పక్కపక్కన అమర్చటం, 2. స్వచ్ఛంగానో, అదివరకే ఒక రంగుతోనో ఉండే అద్దపు పలకపై రంగులతో చిత్రించడం 9 వ శతాబ్దంలో దూసరికను కనుక్కొన్నప్పటినుంచి, పైరెండుపద్ధతులూ తోడుతోడుగా వినియుక్తము లవుతున్నాయి. రజతవిలేపం (*silver stain*), జిన్ కజినేవంటి వర్ణపదార్థాలను కనుక్కొన్న తరవాత 16వ శతాబ్దిలో, కాచస్ఫోరక అభాసికపు (*enamel*) లలో పరిపుష్టమైన ఒక వర్ణఫలకమును సవరించగలిగిన తరవాతను, పాత పద్ధతి మరుగునపడి ఒక కొత్తపద్ధతి వ్యాప్తిలోకి వచ్చింది ఈ పద్ధతివల్ల విలిప్త కాచపు తయారీ, చిత్రలేఖన కళలో ఒక శాఖగా పరిణమించింది.

12వ శతాబ్దిలో విలిప్తకాచపు కిటికీలను తయారుచేసిన విధానాన్ని తెలుసుకోవటానికి ఆ శతాబ్దివాడైన తియోఫిలస్ ప్రెస్‌బిటర్ అనే అతడు రచించిన 'షెడూలా డైవర్సా రమ్ ఆర్టియం' అనే గ్రంథం సాయపడు తున్నది. ఇనుము, రాగి, మాంగనీజు, కోబాల్టువంటి లోహాల భస్మాలను, కరగిన గాజుతో కలిపి వివిధవర్ణాల గాజుపలకలను తయారుచేసేవారు స్వచ్ఛమైన గాజుపలకపై దట్టపురంగుతో దాదాపు కాంత్యభేద్యకాలుగా ఉండే చాలా సన్నని పలకలను, కాచబంధము (*flashing*)అనే ప్రక్రియ సాయంతో, విలీనం చేసేవారు వానిపై నికృత్తన ప్రక్రియను ఉపయోగించి ద్యుతికారుడు (*glazier*) పైనున్న దట్టపురంగును చెక్కటం, లేదా గీకి వేయటం జరిపి, కింది స్వచ్ఛపు రంగును అక్కడక్కడ వెలికివచ్చేట్లు చేసినప్పుడు వర్ణ వైవిధ్యం అందులో కలిగిస్తాడు.

ఒక వ్రాతబల్లమీద తెల్ల సీమసున్నపు ముక్కతో ఆదివరకే కొన్ని ఆకృతులను వ్రాసిఉంచి, ఆ ఆకృతులను అనుకరిస్తూ కాచ ఫలకంపై జాగ్రత్తగా వేడి ఇనుప సీలతో (తరవాత కాలంలో వజ్రపు కీలంతో) ఆకృతులను రచించడం మొదట్లో జరిగేది ఆ తరవాత ఆ ఆకృతుల ముక్కలను తాత్కాలికపు చట్టంలో అమర్చి, ధూసరికతో చిత్రించి, మళ్ళీ కాల్చుకు గురిచేయటం జరుగుతుండేది. అంతకు ఆదివరకే అటూఇటూ గాడులుండేట్లు పోతపోసి ఉంచిన సీసపు బద్దలలో ఆ గాజుఫలకలను ఇమిడ్చి, కిటికీలను తయారుచేసేవారు.

రంగువేసిన గాజుపలకలు రోమనుల కాలంలోనే వాడుకలో ఉండినవి. ముస్లిముల కాలంలో సుధాపిష్ట మృత్తికను, విలిప్త కాచాన్ని కిటికీలకు వాడేవారు 8 వ శతాబ్దికే ప్రాచ్యదేశాలలో రజత విలేపం వాడుకలో ఉండినది పునరుజ్జీవయుగంలో దొనాతెల్లో, డీరరు అనే ప్రసిద్ధ చిత్రకారులూ, 20వ శతాబ్దంలో రౌనాల్ట్, మాటిస్సే అనే ప్రసిద్ధ చిత్రలేఖకులూ విలిప్తకాచపు కిటికీలను రూపొందించారు

stained glass paint ng : కాచఖండ చిత్రణ.

(చూ : flashing)

staining power or coloring power : వర్ణశక్తి.

ఛవిపటిమకు పర్యాయనామం.

stamp (n) : సముద్ర.

stamp (v) : సముద్రించు.

standard . ప్రమాణం.

stand oil : మేలినూనె; స్థిరతైలం.

చాలా ఎక్కువ శీనతగల సాంద్రాతసీ తైలం తైలవర్ణ మాధ్యమాలలోనూ కలంకద్గకములందునూ వార్నిషు లందునూ సాధన ద్రవ్యంగా ఇది ఉపయోగంలో ఉంది నేటికాలంలో వాడకంలోఉండే పాండురవర్ణపు మేలినూనె - అవిసెనూనెను

అల్యూమినియం కాగులలోగాని, లోపలగాజు తట్టు కలిగిన కాగులలోగాని 550° ఫా. ఉష్ణోగ్రతలో 15 గంటలకు తగ్గనికాలం-మరిగిస్తే తయారవుతున్నది. అట్లా మరిగించేటప్పుడు కొన్ని రాసాయనిక చర్యలఫలితంగా అది తేనెలాగా చిక్కపడుతుంది అట్లా మరగించటంలో ఆక్సీకరణ జరగకుండా ఉండటానికి ఈ మరగింపును అంతా నిర్వాత స్థితిలోనో లేదా కర్బన్‌డయాక్సైడు మాత్రమే ఉన్న వాతావరణంలోనో సాగించడం జరుగుతుంది. అన్నిరకాల అవిసెనూనెలలో, ఈ మేలినూనె మాత్రమే విపర్ణతకు లోనుగానిది; అంతేగాక దృఢమయి ఉండికూడా నమనీయత కలిగిన పటలమును, రూపొందించి నున్నగా సమమట్టానికి తేలే గుణం దీనిలో ఉంది మధ్యయుగాలనుంచికూడా అతిసాంద్రములైన తైలాలలో ఎన్నో రకాలు, వాడుకలో ఉన్నట్లు తెలియవస్తున్నా మేలినూనె అనేది 19వ శతాబ్దంవరకూ వాడుకలో ఉండినట్లు కనపడదు ఇటువంటి నూనెను ప్రవేశపెట్టింది డచ్చి చిత్రకారులని చాలామంది అభిప్రాయం.

standard oil colour ప్రామాణిక తైలవర్ణం.

stanniferous glaze : త్రపుద్యుతి.

త్రపుభస్మాన్ని వాడి మార్దవములో సాధించే ఒక విధపు ద్యుతి.

Stapart's ground : స్టాపర్ట్ భూమిక.

జలచ్ఛవిలో వాడుకలో ఉన్న ఒక సూచీ భూమిక. దీన్ని తయారుచేయటానికై మొదట ఫలకపు ఉపరితలంలో తెల్లటి మైనంతో భూమికను ఏర్పరచి, దానిపై ఉప్పును ధూళిగా చల్లుతారు. అప్పుడు ఫలకాన్ని వేడిచేస్తే ఉప్పుకణాలు మైనంలోకిచొచ్చుకొనిపోతాయి వెంటనే ఫలకాన్ని చల్లటి నీటిలో ముంచితే ఫలకం చల్లబడి ఉప్పుకణాలు నీటిలో కరిగి భూమికనుంచి వైదొలగగా, భూమికపై పువ్వులను పోలిన చిన్న గుంటలు ఏర్పడి, దిగువ ఫలకంపై క్షయంకరి తగిలే వీలేర్పడుతుంది. 1778లో పారిస్‌నగరంలో ఈ స్టాపర్ట్ భూమిక ఆవిష్కృతమైంది.

stapler or staple gun : శలాకిని.

చిన్న లోహ శలాకలను, కొయ్యలోకిగానీ అట్టలోకిగానీ, కాగితాలకట్టలలోగానీ నొక్కి అవి అందులో ఇమిడిపోయి కరచుకొని ఉండేట్లు చేసే ఒక పరికరం.

star drill . చుక్కఖరమా; తారావేధని.

ఉలిలాగా తీరిఉండే ఒక ఉక్కు కడ్డీ దీని ఉలి అంచును నక్షత్రంలాగా తీర్చి దిద్దటం జరుగుతుంది. రాతిలోను, కాంక్రీటులోను, పిష్టకంలోనూ దీని సాయంతో రంధ్రాలు వేస్తారు,

state (graphics) : పరిస్థితి (గ్రాఫికులు).

state or stage : పరిస్థాయి

గ్రాఫిక కళలలో వాడుకలోవున్న ఒక పారిభాషికపదం క్రమాగత సంప్రదానాన్ని ముద్రించటానికి ఉపయోగించే ముందుగా సన్నాహకస్థితిలో, ఏదో ఒకరీతిన ఉన్న ఫలకం లేదా అచ్చుదిమ్మె. అటువంటి ఫలకం లేదా దిమ్మెనుంచి, తరవాత కార్యక్రమానికి మార్గదర్శిగా ఉపకరించేందుకు తీసిన అనుముద్రణకుకూడా ఈ పేరే వర్తిస్తున్నది అటువంటి తొలియత్నపు రుజావులను తీయటం అన్ని గ్రాఫిక ప్రక్రియలలోను ఉన్నా, అంతఃపాతిలో ఇది తరచుగా జరుగుతుంది. ఆ రుజావులు ప్రదర్శనార్థమైగానీ, వేరు విధంగాగానీ కళాకారుని చేతినుంచి వేరొకరికి పోవలసినప్పుడు, వాటిని తీసిన వరసలోనే ప్రథమ అవాంతరిక, ద్వితీయ అవాంతరిక మొదలైన పద్ధతులలో-గుర్తులను పెడతారు. చక్కగా సన్నద్ధమైన ఫలకంనుంచి తీసిన క్రమాగత సంప్రదానం కన్నా వేరైనవి ఇవి అని తెలియబరచేందుకు ఆ గుర్తులు ఉపయోగపడతాయి. (చూ. ఎదుటి పుటలోని చిత్రాలు.)

statue : శిల్పమూర్తి; మూర్తిశిల్పం.

మలచిన లేదా రూపీకరించిన ఒక మూడాయతనాల ఆకృతివిశేషం; ముఖ్యంగా మానవాకృతికి, జంత్వాకృతికి ఇది వర్తిస్తుంది.

statuette : మూర్తిక; శిల్పమూర్తిక.

జీవప్రమాణంలో సగానికి మించని రీతిలో మలచిన లేదా రూపీకరించిన మూడాయత నాల ఆకృతి విశేషం.

statuary marble : మూర్తికా చంద్రశిల.

స్ఫటికాత్మకమై, తెల్లగా ఉండి, శర్కరిలకమైన ఒక విధపు చలువరాయి. శిల్పానికి ఇది ఎంతో బాగా పనికివస్తుంది.

steatite : అభ్రశిల

ధూసర హరితంగానో గోధుమచాయగానో ఉండే ఒక విధపు సబ్బురాయి. ప్రాచీనులు దీనిని శిల్పాలనిమిత్తం వాడారు.

stecca : పేషకం.

మధ్యయుగాలలో రంగులను నూరటానికై వాడిన ఒక విధమైన పరికరం.

steel : ఉక్కు; కాలాయసం


స్వచ్ఛమైన ఇనుముతో కొద్దిగా కర్బనాన్ని, చాలా కొద్దిగా కొన్ని ఇతర లోహాలను చేర్చి రూపొందించే మిశ్రలోహం.

steel blue : ఉక్కు నీలిమ.

ప్రసియన్ నీలిమలో అత్యుత్తమ స్థాయికి చెందిన మూడింటిలో ఒకటి. తక్కినవి చీనీయ నీలిమ, మిలోరి నీలిమ.

steel facing : ఫలకాధివసనం; ఉక్కుముసుగు.

అంతఃపాతి ప్రక్రియలో వాడబడే సూచిలిఖితములు లేదా రేఖాశిల్పితములు అయిన





పరిస్థాయి క్రూశత్రయం (1653). సూచీచిత్రణను, సూచీప్రక్రియను పనిగొని రెంబ్రాంట్ రచించిన చిత్రమిది. దానిలోని పరిస్థాయిలలో ఎగువనున్నది రెండవ పరిస్థాయి, దిగువనున్నది చివ రదియగు నాలుగవ పరిస్థాయి.

రాగి ఫలకాలపై విద్యుత్ ఫలకీకరణవల్ల పొందుపరచిన లోహపు పైపూత. ఇటువంటి పైపూతకు నికెల్‌నుగాని క్రోమియమునుగాని వాడతారు. ఇట్లా పైపూత పూయటంవల్ల ఒక సౌకర్యమేర్పడుతుంది. పైపూతలేని రాగిఫలకం అతి శీఘ్రకాలంలోనే అరుగుదలకు గురికావటంవల్ల, బాగా ఉండే పరిస్థితిలో దానినుంచి పొందగల చక్కటి రుజువుల సంఖ్య తక్కువగానే ఉంటుంది. అట్లా కాక ఇటువంటి భద్రాధివసనాన్ని ఫలకంపై కల్పించినప్పుడు అందులోనుంచి చాలా ఎక్కువగా సంప్రదానములను పొంది, తద్వారా అనేకాలైన రుజువులను తీయటానికి వీలవుతుంది. ఆంగ్లంలో దీనికిగల 'స్టీల్ ఫేసింగ్' అనే పేరు అపార్థజనకం. ఇందులో ఉక్కు (*steel*) ఏ సందర్భంలోనూ వాడబడదు. భద్రాధివసనంవల్ల కొంత కీడుకూడా ఉందని కొందరనెదరు ఇటువంటిపూతలేనప్పుడువచ్చిన రుజువులలాగా, పూత తరవాత వచ్చిన రుజువులు నాణ్యంగా వుండవని వారుఆక్షేపిస్తారు ఇది ఏమైనా భద్రాధివసనం ఒక ఆమోదనీయ ప్రక్రియగా గ్రాఫిక కళల్లో పేరుపొందింది.

stele : స్థూణిక.

ఒక సమాధిపై మృతుని ప్రశస్తిని తెలియజరచే శిలకూ, లేదా రాజశాసనాన్ని ప్రజలకు విస్పష్టంగా తెలియజేసే శిలాఫలకానికీ ఇది వర్తిస్తుంది. ఇది ఒక్కొక్కప్పుడు శిలాఫలకంగా కాక మృత్ఫలకంగా సైతం ఉండవచ్చు. ప్రాచీన గ్రీకులలో క్రీ పూ. ఆరవ శతాబ్దికిముందే సమాధులపై ఇటువంటి స్థూణికలు ఉండేవి క్రీ పూ ఆరవ శతాబ్దినుంచీ అటువంటి వాటిపై శిల్పమూర్తులను మలచటం, లేదా చిత్రించటం సంభవించాయి.

stellate : తారాభం.

నక్షత్రంలాగా ఆకృతి కలది, లేదా కాంతి కలది.

stencil తైజసం.

slencil cutter or stencil knife :
తైజస కృత్తిక; తైజస భేదిని.

పదనెక్కిన ఉక్కుతో చేసిన ఒక చిన్న కత్తి. దీని పిడి చాలా సన్నగా ఉంటుంది. చెక్కే అంచు కోణం తీరివుంటుంది. అనులేఖనాలను, తైజసాలను భేదించటానికై తైజస భేదిని పనికివచ్చినా, ముఖ్యంగా కౌశేయయపనికా తైజసము భేదనకే ఇది ఉద్దిష్టం. ఈ భేదనం చాలా సునిశితం. ఇందుకుగాను నాజూకై, వాడిగలిగి, అదుపులో ఉండే



తైజస కృత్తిక : ఎగువది ప్రామాణికపు కృత్తిక; మధ్యది తిరుగుడు కత్తి, దిగువది జంట వాదర కత్తి.

వాదక అవసరం ఈ పరికరాలలో పలు తీరులవి ఉన్నాయి ఇందులో కొన్ని సమాంతర రేఖలను ఛేదించటానికి ఉపకరించేవి; కొన్ని తిరుగడు సీల అమరికతో అపక్రమ వక్ర రేఖలను ఛేదించటానికి పనికి వచ్చేవి

stenciling తైజనచర్యా.

ఒక రేఖాకృతిని అనుసరించి బహుళ సంఖ్యలో ప్రతికృతులను సృష్టించే ఒక విధానం. పలుచనిదైనా, ఎక్కువ మన్నికగలదిగా గణనగలిగిన ఒక చత్వరం (*sheet*) నుంచి ఆ రేఖాకృతిని మొదట ఛేదిస్తారు (ఈ చత్వరం ఇత్తడివంటి లోహమో, కల్పకమో, జల తైల ప్రతిరోధి అయిన అట్టో కావచ్చు). అప్పుడు ఛేదనంవల్ల ఏర్పడే సందులద్వారా వర్ణపదార్థాన్ని స్ప్రాలనము (*dabbing*), ఆపతనము (*pouncing*), శీకరింపు (*spraying*)లలో ఏదో ఒకపద్ధతిని అనుసరించి దిగువకుపోయేట్లుచేస్తారు కౌశేయ లేఖనమూ, కౌశేయముపనికియూ తైజసప్రక్రియలు అని వ్యవహృతాలుకావడం సముచితమే.

stencil paper : తైజస పత్రం

stenography : సంక్షిప్తలేఖనం.

(చూ croquis)

stereo-chromy . ఏకీకృతవర్ణ చిత్రణ.

stiff . క్రొయ్యబారిన.

Stijl : స్టిజిల్ పత్రిక.

హాలండుదేశంనుంచి వెలువడ్డ కళావిషయిక పత్రిక. దీనిని 1917లో థియోఫాన్ డోస్‌బర్గ్ అనే అతడు ప్రారంభించాడు. అందులో అతడికి చేదోడుగా వుండినవాడు పియెట్ మాన్‌డ్రియెన్. 1928 వరకు డోస్‌బర్గ్ ఈ పత్రికకు సంపాదకుడుగా ఉండెను. అతని మరణానంతరం 1932లో, అతని స్మృతి చిహ్నంగా, ఈ పత్రిక తాలూకుచివరి సంచికను, డోస్‌బర్గ్‌సతి వెలువరించింది. తొలుత ఈ పత్రిక నవకల్పకవాదాన్ని సమర్థించింది కాని 1924లో డోస్‌బర్గ్ తన అభిప్రాయాలను మార్చుకొని డాడావాదులను తన పత్రికద్వారా బలపరచాడు. ఇట్లా అభిప్రాయ స్థిరతలేకుండా వ్యవహరించినా, మొత్తంమీద ఈ పత్రిక, రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో, యూరపున వెలువడిన పురోగామికళా ప్రచురణలన్నిటిలో ఎక్కువ పలుకుబడీ, ప్రచారమూ కలదిగా రాణించింది

stile Liberty : నవ్యకళ.

ఆంగ్లంలో నోవో ఆర్ట్ (*Noveau Art*) అనబడే దానికి ఇటాలియన్ భాషారూపమే స్టైయిల్ లిబర్టి ఇటువంటి నవ్యకళలో అద్దకాలు కలిగిన జపనీ వస్తువులను వస్తువులను-లండన్‌లోని 'స్టైయిల్ లిబర్టి' అనే కంపనీవారు-మొదట్లో విదేశాలకు ఎగుమతి చేసేవారు. దాన్నిబట్టి ఇటలీవారు, ఆ కంపనీ పేరునే ఆ కళావాదానికి పేరుగా తీసుకొన్నారు.

still life : స్తబ్ధచేతన

ప్రతీకాత్మకం లేదా అచ్చంగా రసాత్మకం అయిన ఒక విషయిక (*Theme*) ను అనుసరించి, కళాకారుడు తన విచక్షణను ఉపయోగించి చిత్రించిన లేదా ఆలిఖించిన, ప్రాణరహిత వస్తుబృందం సాధారణంగాగృహాభ్యంతర సీమయే అందులో చిత్రితం. దానిలో మానవనిర్మితమైన ఏదో ఒక వస్తువును చేర్చడం జరుగుతుంది. ఉదాహరణకు అది ఒకబల్ల కావచ్చు ఆ బల్లపై, పైన పేర్కొనబడిన కల్పిత వస్తుబృందాన్ని అమర్చి ఉండవచ్చు. ఒకవేళ ఆ చిత్రం పుష్ప సంబంధి స్తబ్ధచేతనయే అయినప్పుడు అందొక పూలకుండిలో పూవుల అమరిక వున్నట్లుగా చూపవచ్చు. ప్రకృతి సహజ పరిస్థితులలో కన్పించే పూల దృశ్యానికి అచ్చంగా ఇది విభిన్నంగా ఉంటుంది.

రోమనుల కాలంనుంచికూడా ఇటువంటి స్తబ్ధచేతన ప్రక్రియ అమలులో ఉన్నా, 16వ శతాబ్దపు పూర్వార్ధం, ఈ చిత్రాలు ఇంకొక విశాల చిత్రంలో అంతర్భాగాలు మాత్రమే ఉండేవి. 16వ శతాబ్దిలో వచ్చి ఫ్లెమిష్ చిత్రకారులు దీనికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి కల్పించారు అయితే దీనికి పుష్టిని కల్పించినవాడు, 18వ శతాబ్దిలోని ఫ్రెంచి కళాకారుడు జె బి యస్ షార్డీన్ అనుభావనా వాదులకూ పరిభావనావాదులగు వాంగో, సిజానే వంటి ప్రముఖులకూ-ఇది ఒక అభిమాన ప్రక్రియగా ఖ్యాతి గాంచింది.

stilts : ఉన్నాయనులు.

మార్దవ ప్రక్రియలో ఒక పారిభాషిక పదం. గట్టిగా కాల్చిన మృత్తికతో, పొయిలాగా తీర్చిదిద్దిన మూడు ఆధారాలివి. కాల్చవలసిన సామగ్రిని వాటిపై ఉంచుతారు.

stimulus colours : ప్రదీపక వర్ణాలు.

ఒక వస్తువును చూసేటప్పుడు కలిగే వర్ణప్రభావాలే-ఆ వస్తువు లేకుండానే-ఇతర ప్రక్రియలవల్ల నేత్రేంద్రియంలో కలిగేట్లుంటే ఈ పదాన్ని వాడతారు. ఏవైనా కొన్ని ఓషదులను సేవించినప్పుడుగానీ, కన్నుపై ఆఘాతం కలిగినప్పుడుగానీ కన్ను ఇటువంటి భ్రమకు లోనవుతుంది.

stipple · బిందువర్తన; బిందుసలేఖనం.

తూలికాగ్రంతో రంగును చిన్న చిన్న చుక్కలుగా చిత్రంలో ఉంచటం, ఉపరితలంపై కొనతగిలేట్లు నిలువుగా కుంచెనుఉంచి తట్టటం, ఆపతనంవంటి ఆకస్మిక సంస్పర్శలవల్ల బిందువులను ఏర్పరచటానికి ఈ పదం వర్తిస్తుంది

stipple engraving . బిందులేఖనం.

ఆలేఖనాల ప్రత్యుత్పాదనంకోసం, 18వ శతాబ్ది ఉత్తరార్ధంలోను, 19వ శతాబ్దిలో మొదటి దశాబ్దాలలోనూ అవలంబించిన ఒక అధిరేఖన ప్రక్రియ. ఇప్పుడిది అమల్లో లేదు ఖటికాదీతికి దీనికి మధ్యఉండే అంత

రం చాలా తక్కువ, అందువల్ల సాధారణంగా దాంతోపాటే వాడుకలో ఉన్నది.

stone : *శిల.*

గనినుంచి విడిపోయేట్లు చేసిన రాయి, శిల్పానికి ప్రాచీన కాలంనుండికూడా దీని వాడుక ఉంది. సికతాశిల, చంద్రశిల, సుధాశిల, దృఢశిల (నల్లరాయి) ఇందుకు బాగా పనికి వస్తాయి

stoen green : *శిలాహరితం.*

హరితమృత్తికకు పర్యాయనామం.

stone ochre or stone yellow :
: *శిలాపీతం.*

పీత గైరికంలో ఉచ్చస్థాయికి చెందినది

stone sculpture *ప్రస్తర శిల్పం.*

రాతిలో శిల్పాన్ని రెండు రీతుల్లో నిర్వహిస్తారు. అవి: 1. పరోక్షరీతి 2. అపరోక్ష రీతి పరోక్షరీతిలో, ఉద్దిష్టమయ్యే రూపానికి సుధాపిష్టంలో ప్రతిమానాన్ని నిర్మించినతరవాత దానిసాయంతో నిర్దేశన (*pointing*) పద్ధతిలో, దాన్ని శిలలోకి మార్చటంచేస్తారు ఇటువంటి పద్ధతిలో శిలలో మూర్తిని కళాకారుడు చెక్కవలసిన అవసరం అంతగా ఉండదు. ప్రతిమానాన్ని అనుసరించి రాతిచెక్కుడు పనివాడు ఎవడైనా దాన్ని మలచవచ్చు

అపరోక్షరీతిలో ప్రతిమానం ఏదీ ఉండదు శిలలో రూపొందవలసిన మూర్తిని మానసికంగా సంభావించి, శిలను తదనుగుణంగా కళాకారుడు మలచటం ఇందులో జరుగుతుంది తన భావితమూర్తికి అనువుగా శిలపై చెక్కలను క్రమంగా కళాకారుడు చతురతతో తొలగిస్తాడు.

ఈ రెండు రీతుల శిల్పంకూడా ప్రాచీన కాలంనుంచి అమలులో ఉన్నది. ఆ శిల్పంలో వాడే పరికరాలు పూర్వంనుండీ ఈనాటి వరకూ దాదాపుగా ఒకే రీతిలో ఉన్నాయి.

stoneware : *శిలామార్తవం.*

మార్తవ సామగ్రిలో ఒక రకానికి చెందింది. అధికసాంద్రత, కాంతినిరోధకత, మన్నిక. నిరధిచూషణ,-అనే ధర్మాలు కలిగి మృదుపిష్టరీతిలో ఇది వుంటుంది

అమెరికాలో 19వ శతాబ్దంలో దీనితయారీ మొదలయింది. ఇది కాంత్యభేద్యమై, గ్రసనశీలంగాక దళసరిగా వుంటుంది.

stoneware clay : *రాతిమట్టి.*

stop *విధానం.*

భ్రంశత చెందిన ఒక కళారచనలో ఒక రంధ్రాన్నో, నిమ్నతనో పూడ్చి, బాగావున్న తక్కిన భాగంలాగానే తాంతపత, మట్టమూ కలిగి వుండేట్లు చేయటం. పరిరక్షకులు ఇందుకై వాడే పదార్థాలలో కొన్ని:- లప్పం, బొమ్మసున్నం, ఒకవేళ కాంక్రీటుపైనగానీ రాతిపైగానీ ఈ విధానాన్ని జరపవలసివస్తే

చాయసిమెంటును వాడతారు. చిన్న చిన్న మరమ్మత్తుల సందర్భంలో మాత్రమే ఈ ప్రక్రియను ఉపయోగిస్తారు.

stop-out process : *స్తంభన ప్రక్రియ.*

stopping out : *అవరోధనం*

1 సూచీ చిత్రణలోను, జలచ్ఛవిలోను, సూచీలిఖిత ఫలకంలోను కొన్ని నిర్దిష్ట రేఖలకూ తావులకూ అవరోధక వార్నిషును పట్టించటం. (ఈ అవరోధక వార్నిషు, ఆమ్ల ప్రతిరోధి అయిన ఒక నిరోధకం, ఇది ఈ పనికోసం మాత్రమే ఉద్దిష్టం. ఇది పలచగా వుండి అదుపులో ఉంచడానికివీలుగాఉంటుంది) సూచీలిఖిత ఫలకాన్ని ఒకసారి క్షయంకరిలో ముంచితీసి, అందుకొన్ని రేఖలూ, తావులూ చక్కగా దంశితములై, మరికొన్ని కావలసినంతగా దంశితములు కానప్పుడు–ఆ ఫలకాన్ని మళ్ళీ క్షయంకరిలో ముంచవలసి వస్తుంది. అప్పుడు ఇక ఎక్కువగా దంశనం అవసరంలేనివాటి రక్షణకోసం ముందుగా వాటికి ఈ అవరోధనం జరుపుతారు.

2. కౌశేయ యవనికా, కౌశేయలేఖన ప్రక్రియలలో యవనికలో కొన్నితావులను కప్పివేయటం ఈ తావులనుండి రంగుపదార్థం కిందికిపోయి ముద్రాంకనం ఏర్పడకుండా ఇది ఆపివేస్తుంది. ఇటువంటి అవరోధనానికి బంకో, మాయలక్కో, కాగితమో వాడబడుతున్నవి. తైజసంలో సన్నని రంధ్రాలు ఏవైనా కనిపిస్తే వాటిని పూడ్చటానికిన్నీ ఈ ప్రక్రియ ఉపకరిస్తుంది.

stopping out varnish : *అవరోధక వార్నిషు.*

straight edge : *ఋజుధార.*

పరిధానా (*mat*)లపై, కాగితంపై, చర్మంపై, గాజుపలకలపై, అటువంటివేఅయిన ఇతరములపై, ఋజురేఖారీతిలో గీతలు గీయటానికీ, అవసరమైనప్పుడు ఛేదించటానికి పనికివచ్చే బరువైన చదునబద్ద. ఒక్కొక్కప్పుడు సాధారణపు రేఖిక (*ruler*) నే ఋజుధారగా వుపయోగించవచ్చు.

strainer : *వికర్షణి.*

శాటికను పట్టుకొని బిగుతుగా ఉంచడానికి అనువుగా నాలుగు మూలలా సీలలుండువుండేఒక చట్టపుఏర్పాటు,లేదా కుదురు నాలుగుమూలలా గట్టి బిగింపు వుండటంవల్ల ఇది వ్యాకోచించే అవకాశంలేదు. ఈ విధంగా ఇది ప్రసారణికి (*stretcher*) అచ్చంగా విరుద్ధం. మల్లుగుడ్డ లేదా సన్నని నారగుడ్డ బిగించిన తేలికపాటి వికర్షణులను–కాగితంపై రూపొందించిన–ముద్రాంకాలను పెట్టివుంచటానికై విస్తారంగా వాడతారు. వ్యాకోచనానికి అవకాశంలేని కుదురుగా లెక్కకువచ్చే ఇటువంటి వికర్షణిని, శాటికపైన రచితములైన తైలచిత్రాలకు వాడటం తగదని పరిరక్షకుల అభిప్రాయం. తైలవర్ణంతో చిత్రితమయ్యే శాటికలు తరచుగా వ్యాకోచనకు లోనవుతాయికాబట్టి ఆయా సంద

ర్భాలను అనుసరించి చిత్రాన్ని విస్తరింపజేయటం తప్పనిసరి. కాని వికర్షణితో ఇటువంటి దానికి అవకాశమేలేదు. అందువల్ల వికర్షణిపై బిగించిన శాటిక ఎన్నో కారణాలవల్ల సడలిపోయే ప్రమాదం వుంది అటువంటి సడలింపును లెక్కలోకి తీసుకోక అశ్రద్ధచేస్తే, చిత్రంలో మడతలు, లేదా తదితర అవ్యవస్థలు చోటుచేసుకొని శాశ్వతంగా నిలిచిపోతాయి

straining pincers · *బిగింపు శ్రావణం.*

బిగించే పట్టుకారుకు పర్యాయనామం

strappo : వ్యాకృతి.

ఒక సద్యస్క (*Fresco*) మును, అది నెలకొన్న గోడనుంచి ఇంకొక గోడయొక్క ఉపరితలానికి మార్చటానికి అవలంబించే విధానం ఈ విధానంలో చిత్రముఖంపై పొరలు పొరలుగా గుడ్డలను చాలా గట్టి పసిబంకతో అతికిస్తారు ఆ బంక బాగా ఆరిన తరవాత గుడ్డను లాగితే దాంతోపాటుగా చిత్రపు రంగుపొరకూడా బయటకు ఊస్తుంది అప్పుడు ఆ పూతకు వెనకన క్రొత్తగా గుడ్డలో అనుదును సవరిస్తారు సద్యస్కమునకు ఆధారమైన అంతిస్థపు గచ్చుపొర చాలా శిథిలత చెందినప్పుడు తావుమార్పు (*stacco*) విధానానికి కూడా ఇది చాలా బాగా పనికివస్తుంది

strapwork : *వర త్రికం.*

తోలుపట్టీలను జిగిబిగిగా అల్లినరీతిగా రూపొందించిన ఒక అలంకృతి విశేషం ఇటువంటి అలంకృతిని రోసోఅనేచిత్రకారుడునూ, ఫోన్‌టెన్ బ్లూలోయునూ, అయన దగ్గర పనిచేర్చుకొన్నవారూ 1530 లలో రూపొందించారు. అచిరకాలంలోనే అది ఫ్లాండర్సుకు వ్యాపించి, అక్కడినుంచి పుస్తకాలమీద అటువంటి అధిరేఖనాల ద్వారాను, దేశాంతర గతులయ్యే పనివాళ్ళవల్లనూ ఇంగ్లండుకు చేరింది ఎలిజబెత్ కాలంలోనూ జాకోబీయుల కాలంలోనూ ఈ ఆలంకృతి ఎక్కువగా వాడబడింది

Strasbourg turpentine స్ట్రాస్‌బర్గ్ కర్పూర తైలం

ఒక విధపు తైల యక్షధూపం.

streamlines . మెరుపు చారలు


ఒక చిత్రణను, నిట్టనిలువుగా నిలిపి, దానికి రంగును లేదా బొమ్మ వార్నిషను పట్టించినప్పుడు ఏర్పడటానికి అవకాశమున్న ఒక దోషం. ఇది సన్నిహితాలైన, సమాంతర లంబరేఖల రూపంలోనో లేదా హలరేఖా (*striation*) రూపంలోనో ఏర్పడుతుంది. ఇటువంటివే అయిన తక్కిన దోషాలు, *curtains* (తెరమడతలు), *frilling* (సడల్పు), *teardrops* (బాష్పబిందువులు)

stretcher : *ప్రసారణి; ప్రసారిక,*

పలకశయనం

ఒక కళాకారుడి శాటికను చాచి వరచటానికి ఉపకరించే కుదురు లేదా క్రర పనితనపు

చట్రపు అమరిక, శాటికను గట్టిగా చాచి, దీర్ఘచతురస్రాకారంగా ఉండే ఆ చట్రపు అంచులకు, అన్నివైపులా దాన్ని బిగించటం ఇందులో జరుగుతుంది. సాధారణంగా వాడే అమెరికాదేశపు ప్రసారణి, 1 3/4 అం. వెడల్పుగల కొయ్యబద్దలతో నిర్మితం. ఈబద్దలలో రెండువైపులా వాటి చివరలు, ఒక నిర్దిష్టదూరంవరకు ఓళసరి తగ్గి ముందుకు పొడుచుకొని ఉంటాయి. తక్కిన రెండింటిలో ఈ పొడుచుకొన్న భాగాలు పట్టునట్లుగా చివరలు గాడిదేలి ఉంటాయి. ఈ పొడుగులును



ప్రసారణి, బద్దలు, గసికలు

గాడులును ఒకే పరిణామాలలో ఎప్పుడూ తయారుచేయబడి ఉంటాయి. కాబట్టి ఒక బద్దపోయినా అటువంటిదే ఒక దానిని సులభంగా బజారులో కొనవచ్చు గాడులలోని పొడుగులను అమర్చి బిగించడంవల్ల ప్రసారణి రూపొందుతుంది. సడివి, వెడల్పుల బద్దలు పైరీతిలో సంధించేచోట్లలో త్రిభుజాకార కీలములను లేదా గసికలను కళాకారుడు సుత్తెతో కొట్టి బిగిస్తాడు. ఇందువల్ల శాటిక బిర్రబిగిసి ఉండే అమరిక ఏర్పడుతుంది. తరవాత శాటికలోని బిగింపు తగ్గితే ఈ గసికలను మరింతగా బిగించి దాన్ని సరిచేయవచ్చు. 19వ శతాబ్దపు ప్రసారణుల బద్దలు 2 1/2 అం. వెడల్పు ఉండి, శాటికలో బిగింపు ఎక్కువ చేయటానికిన్నీ, ఆకుంచనాన్ని నిరోధించి చిత్రాన్ని రక్షించటానికిన్నీ ఉపయోగపడేవి. కావలెనని ప్రత్యేకంగా కోరుకొంటే, ఈనాడున్నూ కళాద్రవ్య విక్రేతలు అటువంటివాటిని తెప్పించి ఈయగలరు, కొందరు కళాకారులు ఇటువంటివాటినే ఎక్కువగా అభిమానిస్తారు. మ్యూజియాలలోని సాంకేతికులూ, పరిరక్షకులూ, పైవాటికన్నా పటిష్టములైన వాటిని వాడతారు. వారు, కావలెనని అటువంటి పటిష్టతగల ప్రసారణులను తయారు చేయించుకొంటారు. వాటికి మూలలలో కొయ్యగసికల అమరింపుకు బదులుగా యాంత్రికపు దృఢీకరులు ఉంటాయి.

సాధారణంగా ఈ కాలంలో వాడుకలో ఉండే తేలికపాటి ప్రసారణి, గత శతాబ్ది కొట్టకొనన రూపొందింపబడింది. పొదుపరితనానికీ, సౌకర్యానికీ అది చెప్పదగింది. అయితే చట్రాలు కుదిరియుండే చిత్రణలకు మాత్రమే ఇవి తగినవి. చుట్టూ చట్రమే లేకుండా, లేదా అంచు బద్దింపు మాత్రమే ఉన్న చిత్రణలకు 2 1/2 అం వెడల్పు బద్దలు ఉండే ప్రసారణిని తప్పక వాడవలెను. లేకుంటే చిత్రంలో ఆకుంచనాలు ఏర్పడవచ్చు. చిత్రపు వ్యాకోచనాన్ని గుర్తింపకుండా ఎల్లప్పుడూ బిగించే చట్రాన్నే వికర్షణి అంటారు. కలకాలం మని ఉండవలసిన చిత్రణాలకు అది పనికిరాదు.

streching frame . బిగింపు చట్రము, ఆయామావర్ధణిక

ఒక ఆస్తరిక (*board*) పైన అతికించి ఉంచటానికి బదులుగా నీటిరంగు చిత్రించిన తేలికపాటి కాగితపు చత్వారాన్ని పట్టిఉంచటానికి వాడే ప్రయుక్తి (*device*) ఇందు రెండు దీర్ఘ చతురస్రాకారపు చట్రాలుంటాయి ఇవి కొయ్యతో గాని, అల్యూమినియంతో గాని నిర్మితమవుతాయి, వాటిలో ఒకటి పెద్దది; రెండోది చిన్నది. పెద్దదానిలో చిన్నది సరిగా అతికినట్లుగా కుదిరే ఏర్పాటు ఇందులో ఉంటుంది, కాగితపు అంచులను ఈ రెండు చట్రాలమధ్య ఇరికించి, బిగించి ఉంచుతారు దీన్ని ఎక్కువగా, ఆరుబయట చిత్రకారులు మాత్రమే ఉపయోగిస్తారు కాని 19వ శతాబ్దంలోనూ, ఇరవయ్యో శతాబ్దపు పూర్వ కాలంలోనూ ఉన్నంతగా పని వాడుక ఇప్పుడు లేదు

stria : బద్దె; లంబపర్శుక

సీతారేఖనంలో రెండు లోచాళ్లకు మధ్య వెదురుబద్దవలె ఎత్తుగా అమరిఉండే బద్దె

striation : బద్దెచార.

ఒకదాని పక్కన ఇంకొకటిగా దాదాపుగా సమాంతరరీతిలో ఒక ఉపరితలంపై గీతలను, లోచాళ్ళను అమరిఉండే రీతి.

strike through : పైపొడుపు

ఒక రంగుపూతను మరుగుపరచటానికై ఇంకొక రంగుపూతను పట్టించినప్పుడు, మొదటిపూత మరుగుపడకుండా ఏదిటగానో, స్పష్టంగానో, మసకగానో వ్యక్తంకావడాన్ని ఇది తెలుపుతుంది.

strip (n) బద్ద ; వీలిక

strip (v) , తొలగింపు

ఒక తైలవర్ణపు పూతనుండి, వార్నిషను తొలగించటం,

striper . చారకుంచె

strippling : బిందుజవర్తన

stroke (brush) విసురు; ప్రహారం(తూలిక)

stroke ప్రేటు

(చూ , rocker)

strontium white : స్ట్రాన్షియ శ్వేతం

ముగ్గురాయిని పోలిన గుణవిశేషాలు కలిగిన ఒక విధమైన తెలుపు వర్ణద్రవ్యం, ఇప్పుడు దీని వాడుక చాలా తక్కువ

strontium yellow స్ట్రాన్షియ పీతం

మన్నిక కలిగి, సౌమికాంతినిరోధకమై, చెలవెలపోయే నిమ్మపసిమి వర్ణద్రవ్యం

stucco . సుధామృత్తిక; చూర్ణలేపం.

గోడలకు తుదితీర్పు తీర్చటానికిన్నీ, రక్షణకున్నూ పై పూతగా వాడే ఒక విధమైన సుధాపిష్టం సాధారణంగా ఆ గోడల ఆరుబయలు భాగాలకు పట్టించే గరుకుపట్టు (*rough cast*) తీర్పుకే ఇది వినియుక్తం, అయినా అవసరమైతే స్నిగ్ధపు పరిష్కృతికిని సుధామృత్తిక పనికివస్తుంది. పోర్టులాండ్ సిమెంటుతో గచ్చు సున్నం లేదా జిప్సపు గచ్చునూ, ఇసుకనూ కలిపి సాధారణంగా దీన్ని తయారుచేస్తారు అయితే గరుకుపట్టు తీర్పు కావలసినప్పుడు మాత్రం ఆ మిశ్రమానికి గులకరాళ్ళను, లేదా అటువంటిదాన్నే వేరొకదాన్ని చేరుస్తారు ఏదైనా రంగు ఆ సుధామృత్తికకు కావలసినప్పుడు, అటువంటి వర్ణద్రవ్యాలలో చూర్ణప్రతిరోధు (*lime-proof*) లైన వాటిని అందులో చేరుస్తారు.

ప్రాచీన కాలంలో గ్రీసులోనూ, రోములోనూ ఈ సుధామృత్తికా వినియోగంతో నున్నగా, బాగా తీర్చిదిద్దిన, మిసిమిగల ఉపరితలానికే ఎక్కువ మన్నన ఉండేది పునరుజ్జీవన యుగంలో, బొంతరాతిపొడిని, చలవరాతిపొడితో కలిపి తయారుచేసిన సున్నపు మిశ్రమాన్ని ఈ సుధామృత్తికను తయారుచేయడంలో వాడేవారు. సరియయిన పనితనపు కుశలతా, సముచితములైన సాధన ద్రవ్యాల మేళవింపూ సమకూరే పక్షంలో ఈ సుదామృత్తికవల్ల చక్కని ఉపరితలమును, రాతిలాగా మన్నిక వెలార్చే రచనలను రూపొందించవచ్చు. అటువంటి రచన చదునుతలాలపైన మాత్రమేగాక, ఒక ఉపరితలం లోపల కొయ్యా సంయానాల సాయంతో రూపించే అలంకరణల రీతిగా కూడా సాగించవచ్చు, ఆ సంయానాలను వాడటానికి ముందుగా వాటిలో చలువరాతి పిండిని కొంత దట్టంగా చల్లుతారు పునరుజ్జీవన యుగంలో సుధామృత్తికలో సాగిన భవన ముఖాలంకృతి, ఛిద్రణ ప్రక్రియవల్ల కూడా జరిగింది.

studio : *రచనాశాల, శిల్పశాల.*

సాధారణంగా ఏ కళాకారుడైనా పనిచేసే కర్మాగారానికి రచనాశాల, లేదా శిల్పశాల అనే పేరు వర్తించినప్పటికీ, ఉత్తరపు దిక్కుకు అభిముఖ ద్వారం కలిగి, వెలుతురు ప్రసరించటానికి చక్కగా అవకాశం ఉండి విశాలమైఉండేశిల్పశాలకే ముఖ్యంగా ఇదివర్తిస్తుంది అనేది సాంప్రదాయికార్థం పాశ్చాత్య శిల్పాచార్యుడైన విట్రూవియస్ క్రీ.పూ. ఒకటవ శతాబ్దిలో తాను రచించిన గ్రంథంలో 'స్టూడియో' అనే దానికి ఈ అర్థమే ఉందని తెలిపాడు. అయితే లియొనార్డో డా వించీ ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తూనే, ఆ శాల, విస్తృతంగా ఉండక చిన్నదిగా ఉన్నప్పుడే కళాకారుడికి తన రచనకు తగిన ఏకాగ్రత సమకూరుతుంది అన్నాడు పునరుజ్జీవన యుగంలో ఈ పదం శాలనేగాక, అక్కడ ఉండే కళాకారుని, అతడి సాహాయ్యకులను గూడా సమష్టిగా తెలియజేసేదిగా లెక్కకు వచ్చింది. క్రమంగా శిల్పశాలా రచన

(*studio work*) అనే పదం ఒకటి రూపొందింది, ఒక ప్రసిద్ధ చిత్రకారుడి శిల్పశాలలో అతడి మార్గదర్శిత్వ పర్యవేక్షణల కింద సాగిన రచన అనే అర్థం దానికి లభించింది.

studio-size : శిల్పశాలోచితం.


study : అనుశీలనం.

ఆలేఖనంలో, చిత్రణలో, శిల్పంలో ఈ పదానికి ఒక ప్రత్యేకార్థం ఉంది. సంకల్పితమైన రచనకు ప్రారంభకంగా, తరచుగా దానిలోని వివరాలకు—అంటే ఆ శిల్పంలోని తల, ఒక వృష్పము, ఒక ఆకృతి విశేషాలకు రేఖాకల్పన. ముందుగా దాన్ని మెరుగుపరచే భావనతోడనూ, దానికి పరిష్కృత రూపాన్ని కల్పించే కృషిలో ఎదుర్కోవలసివచ్చే సమస్యలను ముందుగా అర్థం చేసుకోవటానికినీ, కళాకారుడు ఈ అనుశీలనకు పూనుకొంటాడు. ఒక సాంకేతిక ప్రక్రియ, లేదా ఒకానొక ప్రత్యేక ద్రవ్యవిశేషం—తాను తలపెట్టిన—సంరచనకు పనికి వస్తాయా అనే విషయాన్ని ప్రాయోగికరీతిలో తెలుసుకోవటానికీ, వాటిని స్వీకరించటంలో ఔచిత్యం మదింపువేయటానికికూడా కళాకారుడు ఈఅనుశీలనాన్ని ఉపయోగించుకోవచ్చు. తన ఆలోచనలకు, సాంకేతిక ప్రక్రియలకు కార్యరూపం కల్పించే సాధనంగా కళాకారుడు అనుశీలనను ఉపయోగించుకొంటాడు కాబట్టి అది రూపరేఖ (*sketch*) కన్నా ఎక్కువ వివరాలు కలిగిఉంటుంది.

stump or stomp . లోటితం.

బొగ్గుతోగాని, ఖటికతోగాని, పెన్సిలుతోగాని గీసిన గీతను సరిచేయటానికి వాడే ఒక సాధనం, కాగితం, తోలువంటివాటిని చుట్టగా





లోటితం (ఎగువనున్నది), దిగువది అవర్తిక.

చుట్టి దీన్ని రూపొందిస్తారు. రెండు చివరలూ కొనదేరి ఉంటాయి. సాధారణంగా దీని పొడవు 4 నుంచి 6 అవగుళాల వరకు ఉంటుంది.

stun : ఘాత.

శిల్పంలో, రాతిని మొ వోయిన ఒక పరికరంతో కొట్టి ఒక ముక్కను లేవదీసి, దానికి రూపవికృతి కలిగించటం; ఈ పని వల్ల కలిగిన లోపానికికూడా ఈ పదమే వర్తిస్తుంది.

style[1] : శైలి

ఒకఆకృతిని ప్రతికల్పించటంలో వినియుక్తమయ్యే ఒక ప్రత్యేక భావప్రకటనారీతి శైలులు ఎన్నో కోవలకు చెందినవిగా— అంటే ఒక చారిత్రకయుగానికో, జాతికో లేదా ప్రదేశానికో, లేదా ఒక నిర్దిష్ట కళాకార బృందానికో

చెందినట్లు - వింగడించబడుతున్నాయి. ఒక కళాకారుడిలో విశిష్టంగా కానవచ్చే ఒక సాంకేతిక ప్రక్రియకూ, అతడిలో మాత్రమే కనిపించే ఒక లక్షణ సంపత్తికీకూడా శైలి అనే పదం వాడతారు.

style ² - చూ : stylus.

style mecanique,le : *యాంత్రికశైలి.*

స్వచ్ఛతావాదపు తొలిరూపం దీన్ని అవలంబించినవారిలో ప్రముఖుడు ఫెర్నాండ్ లీజర్ (1881-1955)

stylization : *శైలీకరణ.*

ప్రకృతిలో కనపడే ఒక రూపానికి చిత్రంలో ప్రతికల్పన చేసేటప్పుడు, సహజంగా ప్రకృతిలో ఆ రూపం కళాకారుడి జ్ఞానేంద్రియాలకు వ్యక్తమయ్యే రీతికన్నా, కళాదర్శముల వెలుగున, లేదా కళాధర్మ రీతిలో రూపం ఉండేరీతికే ఎక్కువ ప్రాధాన్యం కల్పించి చిత్రించటం. ప్రాచీనకాలపు గ్రీసుదేశంలో శిల్పాలు, మానవ శరీరాలను శిల్పీకరించి ప్రదర్శించేటప్పుడు, అవి వాస్తవిక ప్రపంచంలో కనపడే రీతిలో గాకుండా ఆయా శిల్పాల భావనాప్రపంచంలో మానవుల ఆదర్శమూర్తులు ఎట్లా 'ఉంటాయో ఆ రీతిగానే రూపొందించారు. వాస్తవిక ప్రపంచంలో కనపడే వ్యక్తిగత విభేదాలను ఇట్లా మరగుపరచటానికై యధార్థ రూపాలకు కొంత మార్పు కలిగించటమేకాక అతిశయోక్తికి కూడా అందులోస్థానంకల్పించి, ఒకమూసలో నుంచి తయారయ్యేవాటిలాగా రూపాలను తీర్చేపరిస్థితి ఇందు ఏర్పడుతుంది. చరిత్రలో మొదటినుంచీ కళారంగంలో ఇటువంటిదాన్ని అవలంబిస్తూనే ఉన్నారు. ప్రాచీనకాలపు ఈజిప్టులో మలచిన మార్జాలాకృతులను ఇందుకు ఒక లక్ష్యంగా గ్రహించవచ్చు. నిగనిగలాడుతూ, పొడవుదీరిన ఆకృతుల్లో పిల్లులు అందులో కనపడతాయి ఇది వాస్తవికతకు దూరం. అయినా అక్కడి శిల్పాలు కావాలనే పిల్లిరూపంలో నైగనిగ్యాన్ని, పొడుగునూ అతిశయింపజేసి, తద్వారా ఆ శిల్పంలోని 'మార్జాలత'ను ద్రష్టయొక్క మనసుకు హత్తుకొనేట్లు చేయగలమని భావించారు. ప్రాగైతిహాసిక యుగం మొదలుకొని ఈనాటివరకు, ప్రతియుగంలోనూ ఈ శైలీకరణ లెస్సగా వినియుక్తమైంది.

stylized : *శైలీకృత.*

stylograph : *శైలిక; శైలికాలేఖిని.*

ఆలేఖనంలో వాడే ఒక విధమైన ఊట కలం దీనిలో పాళీకి బదులుగా, ఒక సన్నని గొట్టం, కొనదేలి ఉంటుంది. ఇందులోనుంచి బయటకు వచ్చే సిరాజాలును క్రమబద్ధం చేయటానికి ఒక అడ్డువాల్వు అమరి ఉంటుంది. అక్కడ ఒక ప్రత్యేకపు తావున నొక్కినప్పుడు మాత్రమే సిరా వెలుపలికి వస్తుంది. ఈ ఏర్పాటువల్ల నియతరీతిలో, నియత

ప్రమాణంలో సిరా ప్రవహించి, తద్వారా నిర్దిష్టములైన, చక్కటి రేఖలను గీయటానికి సదుపాయం కలుగుతుంది. చివరనుండే ఈ గొట్టాలు పలు ప్రమాణాలలో ఉండే పెక్కు రకాల శైలికలు బజార్లలో లభిస్తాయి. ఈ శైలికకే సూచ్యగ్రలేఖిని (*needle point pen*), శైలికాలేఖిని (*stylographic pen*) అనికూడా పేర్లున్నాయి. కాని దీని వ్యాపార నామమైన రేపిడోగ్రాఫ్ అనే పదానికే ఎక్కువ వ్యాప్తి ఉంది.

stylus or style : *గంటము; శైలిని.*

చివరన గట్టి సూదిమొన కలిగి, కళాకారులకు ఉపయోగపడుతూ, పెన్సిల్ ఆకారంలో ఉండే ఒక చిన్న పరికరం. మెత్తని తలాలపై (అంటే కుమ్మరిమన్ను, తడి సుధాపిష్టం, బంగారంవంటి వాటి తలాలపై) గీరలను గీయటానికీ, అనులేఖనపత్రం లేదా గ్రాఫయిట్ కాగితం సాయంతో ఒక ఆలేఖనమును మార్పిడి చేయటానికీ ఈ పనిముట్టు ఉపకరిస్తుంది. కళాకారుడి పరికరాలలోకెల్లా ప్రాచీనతమముగ గంటము పేరొందింది. ప్రాచీనకాలమున గ్రీసులోనూ రోమ్‌లోనూకూడా మెత్తటి మైనంపై అభిలిఖించటానికి గంటాలను వాడేవారు. ఆనాటి గంటానికి ఒకవైపున సూదిమొనా, రెండోవైపున గుండుకొనా ఉండేవి సూదికొనతో అభిలిఖించేటప్పుడు తప్పు దొర్లితే దాన్ని వెంటనే గుండుమొనతో రుద్ది, ఆచటి తలాన్ని నునుపుచేయటం జరిగేది.

styrene resin : *స్టైరీన యక్షధూపం.*

అక్రిలీయ యక్షధూపాలను పోలిన గుణవిశేషాలు కలిగిన కొన్ని సంయోజిత యక్షధూపాల వర్గాలలో ఒకటి.

subject : *ఆలేఖ్యావస్తువు;* ఆలేఖ్య విషయము.

sublimity : *ఉదాత్తత.*

ఈపదం ఉదాత్త (*sublime*) అనే విశేషణరూపంలో కళావిమర్శనలో 18వ శ. లో వాడుకకు వచ్చింది. సాహిత్యరంగంనుంచి కళారంగానికి వచ్చిన పదాలలో ఇది ఒకటి 'సుందరం' అనే పదానికి ఇది విభిన్నం; అంతేకాదు; ఒక్కొక్కప్పుడు ఇది దానితో విపర్యయించేదికూడా కావచ్చు. వ్యంగ్యతచే సంభ్రమమును, ఉత్సుకతను ద్రష్టలో రేకెత్తించగలగటం అనేదానికి ఈ విశేషం వాడవచ్చును—అనే అర్థం క్రమంగా దీనికివచ్చింది. రెయినాల్డ్స్ అనే కళా విషయిక రచయిత ఈ విషయాన్నే చర్చిస్తూ చిత్రరచనలో 'ఉదాత్తత' అని చెప్పదగింది—సాహిత్యంలో అటువంటి లక్షణంలాగానే—మానవుని మనస్సును, హృదయాన్ని సంపూర్తిగా లోగొని అతణ్ణి తన వశం చేసుకొని, అల్పవిమర్శలకు ఎటువంటి ఆస్కారమూ, ప్రతివాదమూ లేకుండా చేసివేస్తుంది, కళాఖండంలో ఉండాలని కొందరనుకొనే చిన్నచిన్న నవీనతలు ఆ ఉదాత్తతముందు నిలవలేవు. ఆ

లేకపోయెనే అని వ్యధపడేవాళ్ళు అప్పుడిక ఉండరు. పెద్దపెద్ద కళాకారులు, పండితులు అభిరుచి, సౌందర్యం మొదలైనవాటిని గురించి చెప్పిన నిర్వచనాలలో దేనికీ ఇక్కడ ప్రసక్తి ఉండబోదు'.

ఇటువంటి ఉదాత్తతకు లక్ష్యంగా సిస్టేన్ ఆలయంలో మైకేల్ ఏంజెలో రచించిన 'ఈశ్వరుడు - దైవజ్ఞస్త్రీలు' అనేదాన్ని రెయ్‌నాల్డ్స్ పేర్కొన్నాడు.

substandard : న్యూన ప్రమాణం.

substitute : ప్రత్యామ్నాయం.

subtractive colour : చూ : colour.

subtractive system . తీసివేత పద్ధతి; వ్యవకలన పద్ధతి.

suede effect : పార్శ్వ ప్రభావం.

ఒకే తైలవర్ణంతో పక్కపక్కనే అడ్డంగా గీసిన కుంచెగీతలలోని వర్ణప్రభావాల పరిశీలనలో కనపడే శాశ్వత విభేదం.

sumi : సూమీ.

జావనీయ సిరా; దీనినే నల్లటి నీటిరంగు అనికూడా వ్యవహరిస్తారు.

Sunday painter : వైలాసిక చిత్రకారుడు.

ఉబుసుపోకకై లేదా ఒక వ్యాసంగంగా చిత్రలేఖనాన్ని సాగించే అతడు. పదో వేరొక వృత్తిని జీవనార్థమై గ్రహించి, సెలవురోజులలోనూ పనిలేని సమయాలలోనూ చిత్రలేఖనాన్ని అతడు సాగిస్తాడని దీనిలో భావం

sunfast : ఎండమన్నిక (రంగు)

sunflower yellow : సూర్యావర్తపీతం.

చీనీయుల చిత్రణలో వాడుకలో ఉన్న ఉజ్జ్వలమైన మధ్యస్థపు పసిమి వర్ణద్రవ్యం, హరితాళంనుంచి దీన్ని తయారు చేస్తారు.

sunk relief : గర్భితోల్బణం.

(చూ : relief.)

sun-refined oil, sun thickened oil రవిశోధిత తైలం; ఘర్మసాంద్రీకృత తైలం.

పైవి రెండూ, సాంద్రాతసీ తైలంలో రెండు రకాలవి. అవిసెనూనెను నీటితోచేర్చి ఒక సీసాలో ఉంచి, ఆ సీసాపై సూర్యుని కిరణాలు నేరుగా వచ్చిపడేట్లు కొన్ని వారాల పర్యంతం ఏర్పాటుచేసి, అప్పుడప్పుడు ఆ సీసాను అటూఇటూ బాగా కుదుపుతూ ఉంటే చివరకు అందులో నూనె తెల్లబడి, స్వచ్ఛము కాగా కల్మషాలన్నీ కిందినీటిలోకి దిగజారిపోతాయి. ఇట్లా స్వచ్ఛత చెందినదాన్నే రవిశోధిత తైలం అంటారు. దీన్నే ఒకపళ్ళెంలో పోసి, గాలితగలనిస్తూ కొంతకాలం ఉంచితే అది ఆక్సీకరణ చెంది, తేనెలాగా చిక్కపడుతుంది అప్పుడు దాన్ని ఘర్మ సాంద్రీకృత తైలం అంటారు. ఒక శోషకతైలాన్ని

ఎండలో ఉంచి సంస్కరించే అలవాటు, తైలచిత్రణ మొదలైన కాలంనుంచికూడా అమలులో ఉన్నది ప్రాచీనకాలపు కొన్ని వ్రాతగ్రంథాలూ శాస్త్రగ్రంథాలూ ఈసంస్కరణ పద్ధతులను గురించి సవిస్తరంగా పేర్కొన్నాయి. చిత్రరచనా మాధ్యమాలలో సాంప్రదాయికంగా వాడుకలోఉన్న ఒక సాధన ద్రవ్యంగా రవిశోధిత తైలానికి మన్ననఉంది. కాని ఎటువంటి వివర్ణతకూ లోనుగాకుండా ఉండటంలో మేలితైలంకన్నా రవిశోధిత తైలం తక్కువ గుణం కలదని ఆధునికుల అభిప్రాయం. మేలితైలంకన్నా ఎక్కువ వేగగతితో ఈ తైలం ఆరిపోతుంది.

ఇక ఘర్మ సాంద్రీకృత తైలాన్ని వాడినప్పుడు కుంచెవిసురు తాంతవములు అట్టే నిలిచిఉండటం ఎక్కువగా ఉంది. మేలి తైలాల వాడుకలో కనపడే నున్నదనం అంతగా కనపడదు ఈ ఘర్మసాంద్రీకృత తైలం సీసాలలో అమ్మకానికి దొరుకుతున్నది. అయినా రవిశోధిత తైలంలాగానే దీన్ని స్టైతం ఇంటివద్దనే తయారుచేసుకోవచ్చు కళాకారులు తామే స్వయంగా పూనుకొని సంస్కరిత తైలాలను చేసుకోటానికి వీలుగా ఉండేవి ఈ రెండు ప్రక్రియలు మాత్రమే

Superba white సుపర్బావైట్.

సమ్మిశ్రిత శ్వేతవర్ణానికి వ్యాపారనామం.

super realism : చూ : **surrealism.**

'సర్రియలిజం' అనేదానికే పర్యాయపదంగా అరుదుగా ఆంగ్లంలో వాడబడేపదం


support : **అవలంబనం, ఆధారం.**

ఒక చిత్రణలో, పూతపొర లేదా భూమికకు దిగువఉండే నిర్మాణ విశేషం సర్వసాధారణంగా అవలంబనంగాఉండేది. చాదిపరచిన నారకాటిక. కలం వర్ణాలకూ, దధిమూర్ధ వర్ణాలకూ కొయ్యపలకలు, లేదా గట్టి అట్టలు అవలంబనాలుగా ఉపకరిస్తాయి ఒక్కొక్కప్పుడు ఇటువంటి అవలంబనాలపై కైతైలచిత్రణ జరపటంకూడా ఉంది నీటిరంగులకు, గహనవర్ణాలకు పిష్టవర్ణాలకు కాగితాన్ని అవలంబనంగా వాడతారు

suprematism : *పారమ్యావాదం; పారమితావాదం.*

రష్యాదేశంలో కాజిమిర్ మేలేవిచ్ (1878-1935) 1913లో ప్రపంచించిన ఒక కళావాదం దాని వివరణపత్రం (*manifes o*) 1915లో ప్రచురితం ఘనతావాదంనుంచి ఉత్పన్నమయిన ఈ పారమ్యావాదం అచ్చంగా అవస్తుగతం (*non objective*) ఇందులో మౌలిక జ్యామితీయ రూపాలనూ, సరళవర్ణాలనూ వాడేవి చిత్రరచన అంతా 'స్వచ్ఛ భావనాగతి'ని ఆశ్రయించి సాగేది 'తెలుపుపై తెలుపు' అనే అర్థమిచ్చే పేరుగల తన రచనలో ఈవాదపు పరాకాష్ఠను ప్రదర్శించిన మేలేవిచ్ మాత్రమేగాక, ఇంకాచాలామంది ఈ వాదానికి వ్యాప్తిని సమకూర్చారు వారిలో ఒకడు

అలెగ్జాండరు రాడ్ చెంకో (జ. 1891). ఈతడు రచించిన 'నలుపుపై నలుపు' అనే చిత్రం సుప్రసిద్ధం. ఇంకా నిర్మాణవాదం (*constructivism*) తో సంబంధంగల చిత్రకారులు చాలామంది ఈ వాదాన్ని సమర్థించారు 1922లో రష్యాలోని సోవియట్



పారమ్యవాదం : పారమ్యవాదీయ సంరచన (ఎగురుచున్న విమానం), శాటిక పైతైల వర్ణ రచన [1914], రచయిత కాజిమిర్ మేలేవిచ్

ప్రభుత్వం ఈ విప్లవ, ప్రయోగ కళావాదాలలో కృషిని నిషేధించింది. అందువల్ల ఈ వాదాన్ని అనుసరించిన ఎందరో దేశాన్ని వదలిపెట్టి పోయారు. వారిలో కొందరు పారిస్ నగరానికి చేరి, తర్వాతి కాలంలో జ్యామితీయ వివిక్తత, క్రమపరిణామ సిద్ధాంతాలకి తోడ్పడుతూ కాలం గడపారు.

surface : తలం; ఉపరితలం; పరితలం

surface-active agent or serfactant . తలవర్తిని.

శుభ్రం చేయటానికీ, తడపటానికీ, వికీర్ణం చేయటానికి వాడే కొన్ని ద్రవ్యవర్గాలలో దేనికైనా ఈ పేరు వర్తిస్తుంది

surface colour : తలవర్ణం.

1. పైభాగపు పూతయొక్క వర్ణం, వస్తువుకు మొత్తానికి వాడబడే రంగుకన్నా ఇది వేరైనది

2 ప్రతిఫలిత కాంతిలో, ఒక వస్తువు యొక్క ఉపరితలంలో వేద్యమయ్యే వర్ణ ప్రభావం

surface tension తలతన్యత.

ఒక ఉపరితలంపై సమరీతిలో వ్యాపించక, ఒక ద్రవ పదార్థం అక్కడక్కడ చిన్న చిన్న బిందువులుగా ఏర్పడే స్వభావం

surimemo సురిమోనో

జపానీయ చిత్రకారులు - అందునా ముఖ్యంగా ఔత్సాహికులు-సంవత్సరాది, జననం, పెండ్లి, లేదా నామకరణ రసంవంటి ప్రత్యేక సందర్భాల సంస్మరణోత్సవాలలో రూపించే రంగుల అతివిచిత్రపు ముద్రాంకం.

surrealism . అధివాస్తవికతా వాదం.

ఇరవయ్యో శతాబ్దపు ఇరవైలలోనూ తర్వాతనూ ప్రచలితమైన ఒక కళోద్యమం.

సర్జ్ కృషికి మూలమైన అంతశ్చేతన (*subconscious*) కు విశృంఖలతను కల్పించి సాంప్రదాయిక వాసనలనుంచి చిత్రరచనాశయాలకు విముక్తిని చేకూర్చటానికి ఈవాదవలంబకులు కృషి చేస్తారు. డాడావాదానికి ఇది అనుగామి కావటంవల్ల, ఇందులో ఆ వాదపు సాంకేతిక ప్రక్రియలు-ప్రాప్త వస్తు పద్ధతిని అవలంబించుట మొదలైనవి-తావు కల్పించుకొన్నాయి. డాడావాదంతో పాటుగా ఇందులో కృషి సాగించిన వారిలో ఎర్నెస్ట్ ఆర్ పికేబియాలున్నా ఉన్నారు. జోన్ మీరో (జ 1893) అనే ఆతడు ఒక విధపు విశిష్ట అధివాస్తవికతావాదాన్ని అమలుకు తెచ్చాడు. ఇంకా పలుమార్పులను ఈ అధివాస్తవితావాదం పొందింది. అనపేక్షితములైన వివిధ వస్తువులను, లేదా ప్రకరణాలను పక్కపక్కన ఒక సంభ్రమజనకపు కాల్పనిక వాతావరణంలో, స్వాప్నిక దృశ్యసంభరిత పరిస్థితులలో ఉంచటం అందులో ఒకటి. ఇట్లా హేతువాద విరుద్ధములై-కొన్ని సందర్భాలలో అసహ్యభావన సైతం కలిగించేవైన స్వాప్నిక ప్రపంచ దృశ్యాలను ప్రదర్శించే చిత్రాలను రచించనవారితో ప్రముఖులు సాల్వడార్ డాలీ (జ 1904), జార్జిమె డి చిరికో (జ 1888)

surrealist : *అధివాస్తవికుడు.*

surveyor : *సూత్రగ్రాహి.*

Sussex marble : *ససెక్స్ చలువరాయి*

గవ్వ చలువరాయిలో ఒక రకానికి చెందింది. ఆంగ్లదేశంలో లభిస్తుంది. చలవరాతి శిల్పంలో దీనివాడుక ఉన్నది.

Swag చూ **festoon**

Swedish green : *స్వీడియ హరితం.*

కోబాల్టు హరితానికి పర్యాయనామం.

symbolic · *ప్రతీకాత్మక.*

symbolism : *ప్రతీకవాదం.*

1885 మొదలుగా కొందరు చిత్రకారుల లోను, శిల్పులలోను అక్కడక్కడ అవ్యవస్థిత రూపంలో జ్ఞాతమైన ఒక కళోద్యమం లేదా కళావైఖరి ఫ్రాన్సు దేశంలో సాహిత్యంలో అప్పట్లో చోటు చేసుకొన్న ప్రతీకవాదానికి సన్నిహితంగా ఇది ప్రవర్తిల్లింది. అనుభావనావాదానికీ, వాస్తవికతా వాదానికి ప్రతిక్రియగా ఈవాదం రూపొందించని చెప్పవచ్చు. వాస్తవికతావా అయిన కోర్బే తన వాదాన్ని సమర్థిస్తూ చిత్రలేఖనం అచ్చంగా రూపాత్మకం, వాస్తవాలూ అస్తిత్వం కలిగినవీ అయినవాటినే అది రూపించగలుగుతుంది. వివిక్తమగు (రూపంనుంచి విడిపడ్డ) వస్తువు చిత్రలేఖనపు పరిధిలోకి ఏనాటికీ రానేరాదు' అని అన్నాడు. దీన్ని ఖండిస్తూ ప్రతీకవాదపు వివరణపత్రాన్ని, 1886 సెప్టెంబరులో జేన్ మోరే ప్రచురించిఅందులో కళయొక్క ఏకైకధ్యేయం భావనకు సౌందర్య రూపాన్ని కల్పించటమే అని వివరించాడు. భౌతిక, ఆధ్యాత్మిక జగ

త్తుల సమన్వయమే ప్రతీకవాదపు లక్ష్యం. ప్రతీకవాదపు ప్రాతిపదికను విశదముగా ఆల్బర్ట్ ఆరీయెర్ అను విమర్శకుడు వివరించెను (జ 1891) ఈ ప్రతీకవాదులు ఒక కొత్త చిత్రశైలిని దేన్నీ రూపొందించినవారుకారు తమకు తోచినరీతిగా వివిధశైలులనుండి కొన్నికొన్ని ప్రత్యేక విషయాలను గ్రహించి, తమ వ్యక్తిగత రీతులను అందుకు వారు జోడించారు. కాల్పనికభావనలను తాంత్రికచిహ్నాలద్వారానో లేదా మతవిషయికమైన ఔత్సాహికత ద్వారానో రూపించటంలోనే వీరు ఆసక్తి వహించి, కళాత్మకతను రూపాలలో ద్యోతకం చేయటానికి అంతగా శ్రద్ధ వహించిన వారు కారు.

synchronism : సమవర్ణ వాదం.

(చూ : orphism)

synonym : పర్యాయపదం.

synthesis . సంయోజనం.

synthetic : సంయోజిత.

synthetic cubism : సంయోజిత స్ఫూలతావాదం (చూ: cubism)

synthetic organic pigments : సంయోజిత కార్బనిక వర్ణ ద్రవ్యాలు.

బొగ్గుతారును అభిషవనం చేసినప్పుడు లభించే ఉత్పన్నాలను ముడిసరుకుగా గ్రహించి, వాటినుంచి తయారుచేసే వర్ణ ద్రవ్యాలు.


Syrian art . సిరియా కళ

సిరియాదేశంలో ప్రాచీనకాలమునందు ప్రవర్తిల్లిన కళావిశేషం. క్రీ.పూ 3000 సంవత్సరాల క్రిందటనే ఆదేశంలో ఉత్తర ప్రాంతంలో వసించిన హిట్టియిటులలో ఉన్నత స్థాయిలో కళావికసనం సాగిందనీ అక్కడి తవ్వకాలలో బయటపడ్డ కళాఖండాలవల్ల తెలుస్తున్నది ఆ కాలానికి దరిదాపులలోనే, మెసోపొటేమియాలోని సంస్కృతితో సిరియావాసులకు పరిచితి కలిగిందనటానికి నిదర్శనాలున్నాయి. క్రీ.పూ 2000-3000 మధ్య సిరియాదేశంలో సాగిన కళావికసనాన్ని గురించి ఏమీ తెలియరాకపోయినా ఆతరవాత ఈజిప్టుతోకూడ అక్కడివారికి పరిచితి ఏర్పడి, ఆనాటి కళలో ఈజిప్టు ప్రభావం ప్రవేశించింది. క్రీ.పూ 9వ శ. నుండి 7వ శతాబ్ది వరకు అస్సీరియన్ సైన్యాలు ఈ దేశంపై దండయాత్రలు జరిపి, దేశాన్ని వశపరచుకోవటంతో అక్కడి ప్రాచీన కళారీతులు నశించాయి.

Table : మేజాబల్ల.

Table easel : మేజా సారణి.

ఒక మేజామీదనో, వ్రాతబల్లమీదనో, లేక పనిబల్లమీదనో ఉంచి పని చేసుకోవటానికి అనువైన రూపరేఖతో నిర్మితమైన



మేజా సారణులు

చిన్నరకపు సారణి. ఇటువంటివి ఎన్నో రకాలవి ఉన్నాయి. చట్రము అమరింపు దీర్ఘచతురస్రాకారంగానో లేదా తరచు త్రిభుజాకారంగానోఉండేటట్లు, మేజాసారణికొయ్యతోనో లోహంతోనో నిర్మితమవుతుంది. దానికి మధ్య ఒక నిలువుకడ్డీ, ఆ కడ్డీకి సంధించి ఒక అనుదు కడ్డీ ఉంటాయి. ఈ అనుదు కడ్డీని కావలసిన కోణప్రమాణంలో అమర్చే వీలు ఉంటుంది. కాబట్టి సారణిని కావలసిన వంపులో ఉంచుకోవటం సాధ్యమవుతుంది. వీటిలో అత్యంత సరళ నిర్మాణరీతి కలిగిన వాటిలో చట్రపు అడుగున వెడల్పు తక్కువ శరావం ఒకటి అమర్చబడి ఉంటుంది ఇందులో శాటికనుగాని, ఆస్తరికనుగాని ఉంచుకోవచ్చు. తక్కిన రీతుల మేజాసారణులలో నడికడ్డీకి జతపరచి జారుడు కుండలిక (*sliding bracket*) ఒకటి ఉంటుంది. ఇందువల్ల పైపై పునబిగింపు సాధ్యమవుతుంది. మేజాసారణులనుకావలసినప్పుడు మడచి, సులభంగా తోడ్కొనిపోవచ్చు; లేదా పెట్టెలో పెట్టుకోవచ్చు.

Table knife : బత్తాయి చాకు.

taboret : మంజూష.

కళాకారుడు వాడుకొనుటకై-ఆలేఖనపు మేజావద్దనో, సారణివద్దనో-ఉంచబడే ఒక విధపు

పెట్టె. దానిపైన వర్ణఫలకాన్ని, తదితర పరికరాలను ఉంచుకోవటానికి అవకాశం ఉంటుంది. దానిలో తూలికలను, రంగులను, ఇంకా కొంత సామగ్రిని పెట్టి ఉంచటానికి సొరుగులును, తరచుగా అవసరం ఉండని వాటిని నిలువ ఉంచుకోవటానికి ఒక అల్మాయిరాయును, వెనుకవైపున కాగితపు బొత్తులను, ఆ స్తరికలను ఉంచుకోవటానికి ఏర్పాట్లును ఉంటాయి.

tachisme : టాచిస్మే.
(చూ : action painting)

చలచ్చిత్రణ (*action painting*) అనే దానికి పర్యాయరూపమైన ఫ్రెంచి భాషా పదం.

acking iron : అతుకు పెట్టె.

అలేప సమారోపణంలో వాడుకలో ఉండే చాలా సన్నని ఒక రకపు ఇస్త్రీపెట్టె. విద్యుత్సహాయంతో ఇది పనిచేస్తుంది.

tactile values : స్పర్శ్యామూల్యాలు.

పునరుజ్జీవన యుగపు చిత్రాలలో చాలా వాటిలో ఉన్నట్టుగా కనపడే వాంతవత, లేదా స్పర్శవేద్యతవంటి వాటిని వివరించేటప్పుడు వాడే ఒక పదవిశేషం. ఆంగ్లంలో ఈ 'టాకెయిల్ వాల్యూస్' అనే పదాన్ని తాను రచించిన 'ఇటాలియన్ పెయింటర్స్ ఆఫ్ రినైజాన్స్' అనే గ్రంధంలో మొదటిసారిగా బెర్నార్డ్ బెరెన్సన్ అనే రచయిత ఉపయోగించాడు.

Talc : శృంగశిల; గిరిజామలం.

సహజసిద్ధంగా లభించే ఒక విధపు శిల; దీని రాసాయనిక నామం మెగ్నీషియమ్ సిలికేట్. దీన్ని పొడిచేసి, రంగుతో కలిపి పూరకంగా వాడతారు.

tamp : ఘట్టించు.

కల్పకంతో పోతపని నిర్వహించేటప్పుడు కరువులోనికి బరువుగా ఉండే కల్పక మిశ్రమాన్ని గట్టిగా ఒత్తి చొప్పించటం.

tan (colour) : శ్యావ (వర్ణం)

Tanagra figurines : తనగ్రా ప్రతిరూపికలు.

ప్రాచీనపు గ్రీసుదేశంలో నిర్మితములై నేడుకూడా కానవచ్చుచున్న చిత్రితములగు చిన్న ప్రతిమలు; మట్టితోచేసి పైనగుద్దయతికిన బొమ్మలివి.





తనగ్రా ప్రతిరూపికలు : తప్తమృత్తికా మూర్తికలు; క్రీ పూ. 4వ శతాబ్దికి తదనంతర సన్నిహిత కాలానికి చెందినవి.

tapestry : *చిత్రాంశుకం.*

tapping . *తాటింపు; తట్టటం; ఆహననం.*

చిత్రలేఖనంలోని ఒక పారిభాషిక పదం, చిత్రపు ఉపరితలానికి తూలికయొక్క కొన దగ్గరగా ఉండేట్లు నిలువుగా ఉంచిచేసే ఆపతనం వంటి వాటిలో సాగేపని.

tar : *తారు.*

పెట్రోలియమ్‌ను, రాక్షసిబొగ్గును, యక్షధూప దారువులను అభిషవనం చేయటంవల్ల అవిశిష్టోత్పన్నంగా లభించే ఒక నల్లటి, బంక సాగుడు పదార్థం.

tarnish : *మలినీకరించు.*

ఒక ఖనిజపు, లేదా లోహపు ఉపరితలాన్ని ఒక రాసాయనిక ప్రక్రియవల్లగాని, కిట్టపటలమును దానిపై ఏర్పరచిగాని మసకపరచటం, లేదా వివర్ణీకరించటం.

tau cross : *టౌ సిలువ.*

t – chisel : *అడ్డఉలి*

ఒక విధమైన ఉలి. దీని పిడికి అడ్డుగా ఉలి అంచు ఉభయపార్శ్వములలోను వుంటుంది. అందువల్ల ఇది రోమన్ లిపిలోని 'టి' అక్షరాన్ని పోలివుంటుంది.

teacher : *ఆచార్యుడు*

tear drops : *బాష్పబిందువులు*

నిట్టనిలువుగా చిత్రణను వుంచి, పలచని పూతరంగును లేదా బొమ్మవార్నిషును పట్టించేటప్పుడు, ఏర్పడటానికి అవకాశంగల ఒక దోషం. ఆ వార్నిషుగాని, పలచని రంగుగాని కిందకు దిగజారి, బిందువులుగా రూపొంది గడ్డకట్టటం ఇందులో జరుగుతుంది. అప్పుడవి, కిటికీకి అమర్చిన గాజు పలకపైపడిన వర్షపు నీటి బిందువులను పోలివుంటాయి.

technical illustrator : *సాంకేతిక వ్యాఖ్యాకర్త*

technica l mastery : *సాంకేతిక కుశలత*

technique : *సాంకేతికత; సాంకేతిక ప్రక్రియ; తకినిక*

1. మాధ్యమాన్ని ఉపయోగించుకోవటంలో కళాకారుడు ప్రదర్శించే చేతికుశలత, సాధన ద్రవ్యసంపత్తిపై అతనికిగల పనితనపు పటిమ, వీటికి తోడుగా తన కళను గురించి అతనికిగల సమగ్ర పరిచయం-ఇవి అన్నీ చేరి సాంకేతికత, లేక సాంకేతిక ప్రక్రియ అనబడుతున్నాయి. తాను ఉద్దేశించిన సౌందర్యస్ఫోరకతను తీసుకొనిరావటానికి కళాకారుడు-వర్ణసంయోజనము, వర్ణికాభంగము అనేవాటిపై ఆధారపడతాడు. ఇటువంటి సాంకేతిక ప్రజ్ఞను స్వీయం చేసుకోవటా

నికి ఒక కళాతపస్వి దగ్గర అంతేవాసిత్వం, లేదా వృత్తిగా కళనభ్యసించే వ్యక్తి దగ్గర శిక్షణ అవసరమని సామాన్యంగా భావించటం యథార్థమే అయినా సహజ కల్పనాచాతుర్యంగల కళాప్రజ్ఞ అందులో మేళవించినప్పుడే అది రాణించగలదు.

2. చిత్రలేఖనం, శిల్పం-ఇంకా తదితరములై అటువంటివే అయిన వాటితో భావ ప్రకటనకై అవలంబించే ఒక నిర్దిష్ట పద్ధతి. కలల వర్ణప్రక్రియ, ద్యుతికల్పన మొదలైనవి ఇటువంటివే.

techtiform : *ధామరీతి*

ఇంటి ఆకారంలో ఉండే రచన.

telamon : *స్తంభవర్ణణి.*

పురుషరూపంలో నిర్మితమైన ఒక భవన స్తంభం; స్త్రీ రూపంలో ఉండే ఇటువంటి దానిని 'స్తంభకన్య' అంటారు. టెలమాన్ అనేది లాటిన్ పదం. గ్రీకులు ఇటువంటి స్తంభాలను 'అట్లాంటిస్' అని వ్యవహరించారు.

temmoku or tenmoku : *తెన్ మోకు.*

ఒక విధమైన జపానీయ కులాల సామగ్రి; నల్లగానో, లేదా ముదురు గోధుమగానో ఉండే ఈ సామగ్రిపై సరకద్యుతికం అమరుస్తారు.

temper : *పదనుబెట్టటం; చరిపించటం.*

1. పునరుజ్జీవన కాలంలో, వర్ణద్రవ్యాలను, తగిన బంధకం లేదా వాహకంతో కలిపి పూతకు అనువుగా చేయటానికి ఈపదం వాడబడేది. ఇట్లా పదను బెట్టబడిన పూత రంగులు, సద్యస్క ప్రక్రియలో వాడే రంగులకు విభిన్నంగా ఉండేవి. సద్యస్కములలో పదనుబెట్టబడిన రంగులు (అంటే టెంపరు చేయబడినవి) వాడేవారుకారు. క్రమంగా ఇటువంటి రంగులకు టెంపెరా (కలల) అనేపేరు వచ్చింది.

2. ఒక లోహపు గట్టితనాన్ని, పటిమను క్రమబద్ధం చేయటానికి జరిపే ప్రక్రియను కూడా 'పదను బెట్టటం' అనే అంటారు. లోహపరికరాన్ని లెస్సగా కాల్చి, తగిన సమయంలో నీటిలో తటాలునముంచి చలార్చగా, అది పదనెక్కుతుంది. పదనెక్కిన లోహం తొలుతటి దానికన్నా మెత్తగా ఉంటుంది. కాని అందులో పెళుసుదనం తక్కువ; పటిమ ఎక్కువ.

tempera : *కలల ప్రక్రియ; జిగురురంగు కలలవర్ణము; నిర్యాసిక వర్ణం.*

నీటిలో సులభంగాకలియగల ఒకద్రవ్యాన్ని వాహకంగా-అందునా ప్రముఖంగా నీటితో కలసిన గుడ్డుసొనే దుగ్ధకవాహకంగా-ఉపయోగించి అందు రంగులను వికీర్ణం చేసి సాగించే చిత్రణ ప్రక్రియ. ఇటువంటి కలల వర్ణాల వాడుక మధ్య యుగంలో యూరపులో మొదలైంది. 15వ శతాబ్దిలో తైల చిత్రణ పరిపుష్టతను అర్జించేవరకూ సారణి

చిత్రణలో ఈ కలల ప్రక్రియయే ముఖ్యమైన ప్రక్రియగా ఆదరణ పొందింది ఈ కలలంలో వాడే వర్ణద్రవ్యాలను మొదట నీటితో సరిపాకపు ముద్దగా నూరి, జాడీలలో పెట్టి పైనకొద్దిగా నీరు జల్లి, జాడీలను మెలిచుట్టు మూతలతో బిగిస్తారు. చిత్రణకై రంగు కావలసినప్పుడు, రంగుముద్దను జాడీనుంచి కొంత తీసుకొని దానికి సరిపడే ప్రమాణంలో గుడ్డుసొనను దానికి కలిపి, అప్పటికి కావలసిన పూతరంగును చిత్రలేఖకుడు తయారు చేసుకోవడం జరుగుతుంది అయితే కొందరు కళాకారులు కృత్రిమపు దుగ్ధకములను - నిర్యాస కలలము లేదా గుడ్డునూనె కలలము వంటి వాటిని-అవి ఉత్పన్నములు చేయగలిగే విశిష్ట లక్షణములను, పరిణామములను దృష్టిలో ఉంచుకొని ఉపయోగిస్తారు చక్కగా గ్రసనశక్తిగల లప్పపు పూత కలిగిన ఫలకంపై ఎర్రసేబిల్ రోమాల కుంచెనువాడి ఇటువంటి చిత్రణను సాగిస్తారు చిత్రణంలో సాధ్యమైనంతవరకు ఎల్లప్పుడు తులికాగ్రమునే వాడతారు. దశాంతరాలను తెలిపే రేఖావర్తనకుకూడా ఇందులో తూలికాగ్రమునే వాడతారు కలల వర్ణములందు మేళనం జరగనేరదు కాబట్టి ఇటువంటిది సులభసాధ్యం చిత్రలేఖనంలో రేఖాబద్ధ శైలులకు ఎక్కువగా కలల ప్రక్రియ తగిఉంటుంది ఇంక ఏ ఇతర ప్రక్రియవల్లనూ ఈ ప్రక్రియవల్ల సాధించే మృదుదీప్త వర్ణలక్షణత కలగనేరదు ఈ రంగు వేసిన వెంటనే ఆరి, పూత పొర జలప్రతిరోధిగా తయారవుతుంది. వేసిన తరవాత ఎనిమిది నెలలకు పటలం అసాధారణ పటిమను ఆర్జించి, మన్నికను ఎక్కువ చేసుకోవటంవల్ల, శతాబ్దాల తరబడిగా ఆచిత్రంలో ఎటువంటి లోపాలూ పొడచూపవు, అయితే దీనికి రంగును తొలుత క్రమపద్ధతిలో తయారుచేసుకోవటం తప్పనిసరి. కలల పటలానికి వార్నిషుపూత ఆవశ్యకంకాదు, గ్రసనశీలమైన దూదిని ఉపయోగించి చిత్రంపై ఘర్షణను జరిపి, చిత్రానికి పట్టులాంటి తుదితీర్పును కలిగించవచ్చు.

కలల లేపములకు ఉపయోగించే ద్రవ్యాలు రోమనులకూ ప్రాచీన ఈజిప్టువాసులకూ తెలిసినవే వీటిని వారు లేపాలకు బంధకాలుగా వాడారు. ప్రాచీన గ్రీకులుకూడా - గుడ్డుసొన, పాలు బంకలు. జిగురులు మొదలైన బంధకాలను నీటిరంగులతో కలిపి వాడేవారని భావించేవారున్నారు అయినా ఇందుకు తగిన ప్రామాణికాధారం ఏది లభించటంలేదు. ఇది ఎట్లున్నా 'కలల ప్రక్రియ' అని నేడు మనం వ్యవహరించేది, బైజాంటైన్ చిత్రణలో అపరిణత రూపంతో మొదట పొడచూపిందని భావించవచ్చు, అయితే ఆ నాటి చిత్రకారులు అందుకై వాడిన ద్రవ్యవిశేషాలు మనకు తెలియటంలేదు తరవాత 14, 15 శతాబ్దాలలో ఈ ప్రక్రియ సుసంస్కృతమై, ప్రామాణికతను ఆర్జించి, పునరుజ్జీవన యుగపు తొలి ఘట్టపు చిత్రకారులైన జియోట్టో, సిమాబూ, డుచ్చియో, లారెంజెట్టి సోదరులవంటి ప్రముఖుల కృషివల్ల రాణకెక్కి, ఫ్రా ఆంజిలికో,

బొట్టిసెల్లి రచనలలో సాంకేతిక ప్రజ్ఞా నిష్ణాతను అందుకొన్నది 15వ శతాబ్దంలో కళలలో వచ్చిన క్రమగత పరిణామాలు కొత్త ఆకాంక్షలకు దారులుతీయగా, అందుకు కలల ప్రక్రియ సమర్థం కాకపోయినందువల్ల కళాకారులు మొదట్లో తైలద్యుతులను, తైలగుణం కలిగిన కొన్ని పూతరంగులను మధ్యస్థములైన ప్రక్రియలకై వాడటం ప్రారంభించారు. ఈ వాడుకయే క్రమశః, తైలవర్ణ చిత్రణకు దారితీసింది

కలల ప్రక్రియా పునరుద్ధరణ 19వ శతాబ్ది అంతలోనూ 20వ శతాబ్ది ఆరంభంలోనూ జరిగింది. ముఖ్యంగా ఇంగ్లండు, జర్మనీ, యునైటెడ్ స్టేట్స్‌లలో, కళాకారులు తాము సాగించే చిత్రణరీతికి - అన్నిటా ముఖ్యంగా శ్యావచిత్రణకు - ఎక్కువగ తగినది కలలమే అని గుర్తించి ఈ పునరుద్ధరణకు తోడ్పడ్డారు. నాడు మొదలుగా కృత్రిమ దుగ్ధకముల తయారీకై వివిధ యోగవిధులు క్రమక్రమంగా రూపొందాయి ఇటువంటి దుగ్ధకములు పరిమితి ప్రమాణాలలో లభిస్తున్నా, సాధారణంగా కలల ప్రక్రియను అభిమానించే కళాకారులలో పలువురు తమకు అవసరమైన ప్రమాణంలో గుడ్డుసొనను, లేదా ఇతరములైన దుగ్ధకములను తామే స్వయంగా తయారు చేసుకొంటారు, పూర్వులు వ్రాసిన సాంప్రదాయక కలల ప్రక్రియారీతులను వారు సమగ్రంగా అనుశీలించి, తమకుకావలసిన నచ్చిన విధానాన్ని గ్రహిస్తారు, ఇటాలీయ కలలప్రక్రియ విషయాలను గ్రహించటానికి ఎక్కువగా ఉపకరించేది, 'ఇల్‌లిబ్రో డెల్ ఆర్టె' అనే గ్రంథం. దీన్ని రచించిన ఆతడు సెన్నినో సెన్నిని, 14, 15వ శతాబ్దాలలో జీవించిన ఈ ప్రముఖ చిత్రకారుడు జియోట్టో యొక్క చిత్రాగారం (*studio*) సమగ్రంగా పరిశీలించి, విషయగ్రహణ చేసినవాడు

'కలలము' అనేదినేను అక్కడక్కడ అపార్థసకంగా కూడా వాడబడుతున్నది గహన వర్ణములను తదితర కాంత్యభేద్య జలవర్ణాలను తైలవర్ణాల నుండి, అవి వేరైనవని స్పష్టీకరించటానికి కలలములని, గ్రంథ చిత్రకులను, వాణిజ్య కళాకారులును వ్యవహరించటం పరిపాటి మంచిరకపు ప్రసత్తి వర్ణాలను ఉంచి అమ్మే జాడీలపై ఆ వర్ణాల విక్రేతలు, 'కలలము' అనే పేరును అతికించటం కూడా ఉంది అయితే అచ్చపు కలల వర్ణాలు నాళికలలో మాత్రమే ఉంచబడి కొనటానికి లభిస్తాయి ఫ్రెంచి భాషలో టెంపెరా (కలలము), డిస్‌టెంపర్ (జిగురురంగు) అనే రెండిటికిన్నీ 'డిం టెంపే' అనే పేరు ఉండటం వల్ల, ఫ్రెంచి భాషనుండి గ్రంథాలను అనువదించేవారు సామాన్యంగా తబ్బిబ్బుచెంది, తప్పుదోవ తొక్కుతున్నారు.


tempera emulsion : *కలల దుగ్ధకం*

tempering . *శామనం*

Template : *ప్రతిరేఖిక ; అవలంబిక*

కొన్ని ప్రామాణిక ఆకార రేఖలను, ప్రతీకములను ఆలిఖించటానికి మార్గదర్శిగా లేదా

ఆవశ్యకంగా వర్తించి రేఖాకర్తకు ఉపకరించే పరికరం ఇది చదునైన ఒక చత్వరము; సాధారణంగా బరువై స్వచ్ఛమైన కల్పకంతో తయారుచేస్తారు ఇందులో కొన్ని కొన్ని ఆకార రేఖలతో తీరిఉండే రంధ్రాలు, వివిధ ప్రమాణాలలో, కావలసిన తీరులలో ఛేదితములై ఉంటాయి ఒక తైజసాన్ని వాడినట్లుగానే రేఖాకర్త ఈ ప్రతిరేఖికను ఉపయోగిస్తారు ఒక ఉపరితలంపై దీనినుండి, అంచున ఒక పెన్సిలును జోడించి దానిపరిధిని అనుసరించి కావలసిన ఆకార రేఖలో ముందుకు పోనిచ్చినప్పుడు దిగుపతలంపై అటువంటి ఆకారరేఖయే వస్తుంది ఒక ప్రతిరేఖిక ద్వారా రూపొందే అన్ని



ప్రతిరేఖిక

జ్యామితీయంగా ఒకే తీరుగా ఉంటాయి. వాటి ప్రమాణాలలో మాత్రం వైవిధ్యం ఉంటుంది. ప్రతి రేఖికలలో వృత్తరేఖికలు, అండవృత్త దర్శినులు ఎక్కువగా దొరుకుతాయి. రేఖాకర్తలకు అవే ఎక్కువగా ఉపకరిస్తాయి. అవేగాక విశిష్టములైన ప్రతి రేఖికలు కొన్ని - వాస్తువేత్తలు, అధియంతల సంజ్ఞారూపములను తెలియజేసేవీ, వివిధ జ్యామితీయ రూపాలను బహువిధాలైన ప్రమాణాలలో ఒకేఒకచోట తెలియజేసేవీ-కలవు ఒకే ప్రతిరేఖికలో వృత్త, త్రిభుజ, చతురస్ర షడ్భుజముల ఆకారరేఖల ఛేదనములకు వీలుండునవియు ఇటువంటివే ఇవి కొనటానికి బజారులో లభిస్తున్నాయి సంగీత శాస్త్రంలోనూ గణితశాస్త్రంలోనూ వాడే వివిధసంజ్ఞారూపాలను వివిధ ప్రమాణాల లోను, అక్షర శైలులలోను, విదేశీయ లిపిరూపములలోను ప్రదర్శించు ప్రతిరేఖికలుకూడా ఉన్నాయి

temparory image : *క్షణికబేరం.*

Ten, the . *దశకం.*

1895లో సమష్టిగా తమచిత్రాలను ప్రదర్శించిన ఒక అమెరికన్ కళాకార బృందము తమకుతాము పెట్టుకొన్న పేరు వీరి చిత్రాలలో కొంతకొంతగా ప్రాన్సుదేశపు అనుభావనావాదపు పోకడలు కన్పిస్తాయి వీరిలో చాలామంది పారిస్‌లోని అకాడమీ జూలియెన్‌లో చిత్రకళను అభ్యసించారు. ఆ పది మంది పేరులు : ఫ్రాంక్ డబ్ల్యు, బెన్‌సన్ (1862-1951); జోసెఫ్ ఆర్. డీకాంప్ (1858-1928), టి డబ్ల్యు డూయింగ్ (1851-1938), చైల్డ్ హస్సామ్ (1859-1935), మిల్లార్డ్. యల్. మెట్‌కాఫ్ (1858-1925); రాబర్ట్‌రీడ్ (1862-1929); ఎడ్వర్డ్ ఈ సిమ్మన్స్

(1852-1931), ఎడ్మండ్ సి తార్‌బెల్ (1862 - 1938); జె. హెచ్. ట్వాట్‌మన్ (1853-1902), జె ఆల్‌డెన్ వీర్ (1852-1919).

tenebrism : *తమసాప్రక్రియ.*

నలుపురంగులో, అధఃప్రతిపత్తితో చిత్రణను సాగించే ప్రక్రియ లేదా సాంకేతికత. అటువంటి చిత్రణలో ఆకృతులు ఛాయా పరివృత్తములై ఉంటాయి. అయితే అటువంటి అంధకార దృశ్యంలో ఒక కాంతిరేఖ-ఒక రాజకీయ సంఘటనలాగా-ఎక్కడనుంచోవచ్చి అందులో కొంత కాంతిని, కొంత ఊరటను కలిగిస్తున్నట్లు అందు కనపడేట్లు తరచుగా చిత్రితమవుతుంది. ఇటాలియన్ భాషలోని తెనెబ్రోసో (అంధకారవు లేదా విషాదమయవు) అనే దానినుంచి తెనెబ్రిజమ్ (*tenebrism*) అనే పదం రూపొందింది మైకేల్ ఏంజలో వంటి ప్రముఖులైన కొందరు కళాకారుల రచనలను విమర్శించే పట్టున ఈ పదాన్ని 16, 17 శతాబ్దుల విమర్శకులు వాడారు.

Tennessee pink . *తెన్నెస్సీ పాటలం.*

అమెరికాలోని ఒకవిధపు చంద్రశిల శిల్పానికి ఇది చాలా తగి ఉంటుంది.

term . *స్థాణిక.*

చతుష్కోణకమై, కిందికి దిగిసకొద్దీ సన్నబడుతూ, పైభాగంలో శీర్షశిల్పాన్నో, ఉరస్కశిల్పాన్నో కలిగిఉండే స్తంభవిశేషం, దీనికి అగ్రమూర్తిక (*terminal figure*) అనే పేరుకూడా ఉంది

terminal figure : *అగ్రమూర్తిక.*

terra alba : *మృత్తికాశ్వేతం.*

జిప్సం అనే మృత్తికా విశేషానికి పర్యాయనామం అయితే ఇది శ్వేతమృత్తిక (*white earth*) మాత్రం కాదు.

terrace or terrase *వైకల్పం*

శిల్పంలోగానీ, రాతిచెక్కడులోగానీ, అందుకై వాడినచలువరాతిలో ఒక్కొక్కప్పుడు కనపడే దోషవిశేషం ఘాత (*steen*) కూడ ఇందేచెక్కకు వస్తుంది ఇదిఉన్నచోట గుంటచేసి సిమెంటుతోనింపి, ఆదోషాన్నిచక్కజేసే వీలుంది

terra-cotta[1] : *తప్తమృత్తిక; మృద్వికారం.*

బాగా వేడిచేసి, లేదా ఆవంలో కాల్చిన మృత్తిక, సాధారణంగా ఇది గోధుమవాక ఎరుపురంగులో ఉంటుంది. మార్దవ శిల్పులు, కుంభకారులును, కప్పుడు పెంకుల నిర్మాతలును ఈ పనికి సంబంధించినవారు ఆకృతిరచనకూ ఆవంలో కాల్చటానికీ అనువుగా ఉండే ఏ విధపు మృత్తికనైనా తప్త మృత్తిక అనే వ్యవహరించటము ఉంది;

అయితే లలితకళలైన పింగాణీ మృత్తికలు ఈ లెక్కలోకి రావు

terra-cotta [2] : *పక్వబింబం.*

terra merita : *ధరావీతం.*

కేసరంనుండి తయారై నేడు వాడుకలో లేని పసుపు రంజకం

terra sigillata : *మృత్తికాంకితం.*

మధ్యధరా సముద్రప్రాంత భూమిలో క్రీ పూ 300 ప్రాంతం మొదలుగా నిర్మిత మయిన మూర్తవ సామగ్రి, ఇందులో ఉల్బణ రీతిలో మూర్తిశిల్పం ఉండేది. దీనికే సామీయ మృత్సామగ్రి (*samian pottery*) అనే పేరుకూడా ఉంది. ఆక్సీకరణ సామర్థ్యంగల వాతావరణంలో కాల్చిన బుచెరో సామగ్రియే క్రమపరిణామ గతివల్ల ఇటువంటి మృత్తికాంకిత సామగ్రిగా రూపొందింది మృత్తికాంకితములలో మేలిరకపు వాటికి అరెటీయ సామగ్రి (*Arretine ware*) అనే పేరు ఉంది ఇటలీలో నేడు అరెజ్జో అని వ్యవహృతమయ్యే ప్రదేశంలో ప్రాచీన కాలంలో ఈ సామగ్రి తయారయ్యేది

tertiary : *తృతీయకం.*

tertiary colours : *తృతీయశ్రేణి వర్ణాలు.*

ద్వితీయశ్రేణి వర్ణాలను కలపడంవల్ల ఉత్పన్నమయ్యే ఛాయలలో దేనికైనా ఈ పేరు వర్తిస్తుంది వర్ణద్రవ్యాల మిశ్రమాలలోని అటువంటి రంగులు రంగుమాసి, నలుపువాక తేలిఉంటాయి సాధారణంగా బూడిదరంగులకు, గోధుమరంగులకు ఇవి వర్ణతః కొద్ది మార్పులతో సన్నిహితంగా ఉంటాయి. ఉజ్వలవర్ణాలవలెనే ఇవి కూడా కొన్ని సందర్భాలలో తరచుగా కళాకారులకు ఉపకరిస్తాయి.

tessella : *చిత్రపట్టిక.*

చిన్న ప్రమాణపు చిత్రస్థూణం (*tessera*)

tessellated : *చిత్రపట్టిత.*

tessera . *చిత్రస్థూణం*

గట్టిగా ఉండి, మన్నిక కలిగి, చిత్రాస్త్రాన్ని (*mosaic*) తయారుచేయటానికి ఉపయోగించే చిన్నదైన దీర్ఘ ఘనరూపద్రవ్య విశేషం. సాంప్రదాయికంగా మధ్యయుగాల నుంచి వాడబడుతూ వుండిన వెనిస్‌నగరపు చిత్రస్థూణాలు, గాజుతో చేయబడేవి. ఈ గాజు కాంత్యభేద్య గుణం కలది, అటువంటి చిత్రస్థూణాలు అసంఖ్యాకమైన రంగులలో లభ్యాలు. ఇవి, భుజపుకొలత 3/8 నుండి 3/4 అంగుళాలవరకు మారుచూవుండే ఘనరూపాలుగా ఉంటాయి ఆయారంగులుగల పెద్ద గాజుపలకలనుంచి ఉలితో నరకటం ద్వారానో, కత్తెరవంటి దానితో కత్తిరించటం ద్వారానో ఈ ఘనాలనురూపొందిస్తారు గాటు

పద్ధభాగంపైకిఉండేట్లు, వీటిని చిత్రాస్తరమునకై అమరుస్తారు అందువల్ల ప్రతిఫలితకాంతి, చిత్రాస్తరతలానికి మిలమిలను దీప్తిని చేకూరుస్తుంది. 'ఒకవేళ చిత్రస్ఫూణపు సమతలమునే పైకి ఉంచవలసినప్పుడు దానిని కొద్దిగా ఒక కోణ దిశలో అమర్చినప్పుడుసైతం పై ఫలితాలను సాధించవచ్చు.

ప్రాచీన కాలపు గ్రీకుల, రోమనుల, తదితర సభ్యజనుల చిత్రాస్తరాలలో వాడబడిన చిత్రస్ఫూణాలు చాలా పెద్దవి అత్యంత ప్రాచీనకాలంలో మొదటి ఘట్టమునకు చెందిన చిత్రాస్తరములలో వివిధ వర్ణములు కలిగిన గులకరాళ్ళే వాడబడ్డాయి. ఆకాలపు తరువాతి ఘట్టంలో, నానావర్ణాల చంద్రశిలా ఖండాలూ కుండపెంకులూ పింగాణీ తునకలూ వాడబడ్డాయి బైజాంటెయిన్ సామ్రాజ్యకాలంలో ఆ సామ్రాజ్యపు కళాకారులు సువర్ణ చిత్రస్ఫూణం అనే దానిని వాడుకలోకి తెచ్చారు. స్వచ్ఛములైన రెండుగాజుపలకలమధ్యసువర్ణ పత్రం ఉంచి స్థిరతాపనం చేయటంవల్ల, ఈ సువర్ణ చిత్రస్ఫూణాలను తయారుచేసేవారు. ఇంతేకాదు, ఆ కాలపు చిత్రాస్తరములలో కొన్ని, ఇటువంటి సువర్ణ చిత్రస్ఫూణాలకు ప్రత్యామ్నాయాలుగ, శుక్తిగర్భ (*mother of pearl*) ల అట్టనములనుకూడా వాడేవారు పాతకాలంనుండి వాడుతున్న వెనిసీయ చిత్రస్ఫూణాలతో పాటుగా, రాతి పలుకులను, గాజుబిళ్ళలను, మార్తపములను, ఇంకా పలు రీతుల గులకరాళ్ళనుగూడా ఆధునిక చిత్రాస్తరకులు వాడుతున్నారు. నేలపై పరచే ఓడుబిళ్ళ (*tile*) కూడా ఒకవిధపు చిత్రస్ఫూణమే కాని, ఇది చిత్రస్ఫూణముకన్న ఎక్కువ ముఖతల వైశాల్యం కలిగి ఉంటుంది.

text faees (printing) : **మూలముఖాలు** (అచ్చుపని).

textural white : **తాంతవశ్వేతం**
(చూ : underpainting white)

texture : **తాంతవము, ఊతిక, వర్ణముల కలయిక**

ఒక కళారచనలో, ఉపరితలాన్ని స్పర్శించటంవల్ల మాత్రమే వేద్యమయ్యే ఒక గుణవిశేషం తాను చిత్రించిన, లేదా మలచిన ఉపరితలం ఉండవలసినది గరుకుగానా లేదా నునుపుగానా, క్రమబద్ధంగానా లేదా అపక్రమంగానా అనటాన్ని మొదట కళాకారుడు స్థిరపరచుకొని అంతట దానికనుగుణమైన సాంకేతికతను, దానిని ఉపయోగించే రీతిని ఎన్నుకొంటాడు. శతాబ్దాంతరబడిగా ప్రక్రియలలో సాధితమయ్యే పరిపుష్టతవల్ల, ప్రతి సాంకేతికతను అత్యంత ఫలదాయకమైన రీతిలో ఉపయోగించటానికి కొన్ని పద్ధతులు నిర్ణయింపబడినవి. ఫలితాలను సాధించటానికి లప్పపు ఫలకంలోని దోషరహిత స్నిగ్ధత చక్కగా ఉపకరిస్తుంది, నీటిరంగుల పారదర్శకతవల్ల ద్యోతకమయ్యే ఉజ్జ్వలత (*brilliance*) కు మిలమిలకు పరిపుష్టతను సమకూర్చటానికి జలవర్ణ పత్రపు గరుకుతనం

బాగా సహకరిస్తుంది. తాను చిత్రించదలచి నది పలచదేలి నునుపుమీరి ఉండాలా? లేదా ఎగుడుదిగుడు ఒత్తురంగాగా ఉండాలా అనే దాన్నిబట్టి అందుకు క్రమంగా చక్కగా నేసిన మూర్తి చిత్ర వల్కలమనో, లేదా మొరటుగ గరుకుమీరి ఉండే నేత వల్కలమునో కళాకారుడు గ్రహిస్తాడు ఇటువంటి తాంతవమునే (సన్నగానో, గరుకుగానో) శిల్పాలలోనూ సాధించవచ్చు ఇక తైలచిత్రణ విషయంలో విరివిగా పలురీతులలో లభించే శాటికావస్త్రాల నుంచి, తన శైలికిన్నీ సాంకేతికతకున్నూ తగిన దానినే కళాకారుడు తీసుకొంటాడు. అచ్చమైన సాంకేతిక విషయాలనేగాక ఇటువంటి రచనలలో, తన చిత్రమునకు తాను కల్పించదలచిన తాంతవము, ఆ చిత్ర వస్తువుకు సముచితంగా సరిపడుతుందా అనే విషయంకూడా కళాకారుడు లెక్కలోకి తీసికొంటాడు వివిక్తవాదపు చిత్రణలను, ప్రాయోగిక చిత్రణలను సాగించే కళాకారులు సాంప్రదాయిక ద్రవ్యగణం, తమ సృష్టిలో ఉండే సరికొత్త భావపరిణామాలను తగిన రీతిగా వెలువరించజాలదని భావించి, అటువంటి స్వీయ భావాలను ఎక్కువ ద్రఢిమతో, ఎక్కువ నిపుణతతో ప్రకటించి తమ నవ్యభావనలకు పుష్టిని చేకూర్చటానికై తరచుగా కొత్త కొత్త తాంతవములను ప్రవేశపెట్టారు అయినా తక్కిన ఆధునిక కళావాదాలను అవలంబించిన మరికొందరు కళాకారులు, తమ రచనలలో సాంప్రదాయికతకు స్వస్తిచెప్పినా, రచనా పద్ధతుల విషయంలో మాత్రం, కాలప్రవాహగతిలో నిగ్గుదేలి నిలచిన, పాతవాటినే అంటిపెట్టుకొని తమ కృషిని సాగించారు.

తైలవర్ణాలలో రచనను సాగించే చిత్రకారుడు, తన రచనలో ఒక ప్రత్యేకమైన తాంతవమును నెలకొల్పదలచినప్పుడు తాను వాడే ప్రామాణిక తైలవర్ణాలకు ఆయా సందర్భాలను బట్టి ఇసుక, చలువరాతి ధూళి, సన్నగులక మొదలైన అన్యపదార్థాలను కలిపి, తన అభీష్టాన్ని సాధించుకొంటాడు 'ఒక్కొక్కప్పుడు సిమెంటునుకూడా కలపటం ఉండి ఒక్కొక్కప్పుడు కావలసిన గరుకు తాంతవములను పొందటానికి అధశ్చిత్రణ శ్వేతం (*underpainting white*) అనే దాన్ని వాడటంకూడా ఉంది ఈ శ్వేతం సిద్ధరూపంలో లభిస్తుంది శుద్ధమైన ఇసుకను పైకీతిగ కలిపినప్పుడు, చిత్రపు మన్నికకు ఎటువంటి ఇబ్బందికూడా కలగదు ఎందుకంటే ఆ ఇసుకరేణువులు, అవిసెనూనెలో కలపటంవల్ల ఏకీర్ణత చెంది, పర్ణద్రవ కణాలకు ఉపరిభాగంతో మాత్రమే అతికిఉండి, దిగువపంగుకు ఎటువంటి నష్టంకూడా కలిగించవు కాని రంపపుపొడి, కాఫీగింజల నూక మొదలైన కార్బనిక ద్రవ్యాలను రంగుకు కలిపితే మాత్రం, చిత్రపు మన్నికకు దెబ్బ తగులుతుంది చిరస్థాయిగా చిత్రం ఉండాలని భావించి, అందుకు అనుగుణమైన ద్రవ్యాలనే వాడినా పై కార్బనిక ద్రవ్యాలు చేరికవల్ల వాటికి నష్టం వచ్చితీరుతుంది ఇసుకను సైతం ఒక పరిమిత

ప్రమాణానికి మించి వాడినప్పుడు, అది చిత్రంలో శోషణ గుణాన్ని హెచ్చించి, భూమికపై వర్ణద్రవ్యం కుదురుగా నిలిచి ఉండని పరిస్థితిని కల్పించి, అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుంది ఇప్పటికి తెలియవచ్చినంతవరకూ, ఎటువంటి దుష్పరిణామాలకు తావు కల్పించని రీతిలో తాంతవముకు లేదా ఓ తురంగునకై ఎంతవరకైనా పాలిమరు రంగులును, రూపపిష్టముకు బాగా పనికి వస్తాయి.

textured surface : తాంతవిత పరితలం.

Thalo blue, thalo green : తాలో బ్లూ; తాలో గ్రీన్

తాలోసయానిక నీలానికి, తాలోసియానిక హరితానికి అమెరికాలో వాడే వ్యాపార నామాలు.

Thalo red rose . తాలో రెడ్ రోజ్.

పంచామ్లారుణపు పసుపువాక లేదా కోణ లపు ఛాయపు వ్యాపార నామం

theme : ప్రకరణం.

Thenard's blue . తేనార్డ్ నీలిమ.

కోబాల్ట్ నీలిమకు ప్రాచీన నామం.

theoretically . సిద్ధాంతపరంగా; అర్థాపత్తిగా

theory . సిద్ధాంతం; అర్థాపత్తి.

thermoplastics : తాపకల్పకాలు, ఘర్మకల్పకాలు, ఉష్ణకల్పకాలు.

thermosetting . ఉష్ణనమనీయం; తాపఘనం

the three arts of design సూత్రపాత్రత్రయం. (చూ design)

thickener : సాంద్రకారి

thimble . ప్రాపు

బట్టీలో కాల్చేటప్పుడు మూర్తవ సామగ్రికి కింది ప్రాపుగా ఉంచే చిన్న పింగాణి వస్తువు

thinner : విరళీకరి; శాతకరి, విరళకం.

పూతరంగులను, వార్నిషులను పలచచేయుటానికి లేదా కృశీకరించటానికి వాడే ఒక విధమైన బాష్పశీల ద్రవ పదార్థం కళాకారులు రెండు తీరుల విరళీకరణాలు వాడతారు అవి: 1 కర్పూరతైలం, 2. ఖనిజ ఘృతులు

thioindigs violet · గంధకనీలలోహితం.

ఉజ్జ్వలమై సాంద్రమైన ఒక సంయోజిత నీలలోహిత కార్బనిక వర్ణద్రవ్యం. కళాకారుల వర్ణాలలో దీనికి స్థానం ఉంది.

thistle గోక్షుర, పల్లేరు

thixotropy : స్పర్శ్యవికృతి

సీనత కలిగిన రంగుపూత పదార్థాలలో కొన్నింట కనపడే ఒక ధర్మం తూలికతో గట్టిగా రుద్దినప్పుడు అవి ఈ ధర్మంవల్ల ద్రవీభూతాలవుతాయి

three point perspective : త్రైబిందుక; దృక్క్రమగతి.

(చూ oblique perspective).

three-quarter . ముప్పాతిక నిలువు.

(చూ . canvas sizes, portrait)

thumbnail sketch . అంగుష్ఠనఖ రేఖిక

చాల కొద్ది ప్రమాణంలో రచితమైన అపరిష్కృత రేఖాచిత్రం. అంగుష్ఠనఖ (బొటనవేలిగోరు)అనేదానిని దీనికి అనుసంధించటానికి ఒక కథ ఉంది విలియమ్ హోగార్త్ అనే ఆంగ్లేయ చిత్రకారుడు, సిటీలో పోతూ ఒక పానశాల (*tavern*)ను అందులోని ఒక దృశ్యాన్ని చూసి వెనువెంటనే దాన్ని చిత్రీకరించాలని ఊహించాడు కాని అప్పటికి అతడి దగ్గర కాగితం ఏదీ లేకపోయినందువల్ల తన బొటనవేలి గోరుపై, ఆ దృశ్యం రేఖాచిత్రాన్ని అపరిష్కృత రూపంలో, చిత్రించాడు ఆ సంఘటనను బట్టి అటువంటి అల్పప్రమాణపు రేఖాచిత్రానికి అంగుష్ఠనఖ రేఖిక అనే పేరు వచ్చిందని అంటారు

thumbtack : శంకుకం

ఉక్కుతో తయారుచేసిన ఒక విధమైన బిగింపు సాధనం. దీని తల కొద్దిగా బోడుతీరియో, లేదా వెడల్పుగా చదునుతీరియో ఉంటుంది. ఆలేఖనంలోనూ, చిత్రణలోనూ, ఆలేఖనా స్తరికపై కాగితాన్ని బిగించి కదలకుండా ఉంచటానికి ఇది పనికివస్తుంది దీనికే బ్రిటనులో డ్రాయింగ్‌పిన్ అనే పేరుంది.

tile : ఓడుబిళ్ళ

1. సర్జనాత్మకం లేదా ఆలంకారికం అయిన మార్దవ కృషిలో వాడే ఒక అల్ప ఫలక విశేషం. ఇది చదునుగా పలచగా ఉండే విధంగా మట్టితో రచితమవుతుంది; లేదా తప్తమృత్తికామయమై ఉంటుంది. సాధారణంగా చతురస్ర రూపంలోనే ఈ బిళ్ళపై మార్దవద్యుతి సాయంతో మందవర్ణంతోనో లేదా బహువర్ణాలతోనో రేఖాకృతులు రచితాలవుతాయి గోడలకు ఛాదనంగాను, నేలలపై పరువుకుగనూ, ఇంకా ఇటువంటివే అయిన ఇతర వసువులకున్నూ ఇది ఉపయోగిస్తుంది. కాని ఇటువంటిదే ఏవ్యక్తి కృషివల్ల సాలంకృతమై రచితమైనప్పుడు అటువంటి బిళ్ళ, ఒక విశిష్ట మార్దవ వస్తువుగా పరిగణనకు వస్తుంది.

2 అక్కడక్కడ గుంటలు కలిగిన ఒక విధపు బిళ్ళ. ఈ గుంటలో సిరానుగాని, నీటిరంగు విలేపనాలుగాని నిలువ ఉంచుకొని కళాకారుడు వాడుకొంటాడు

timonox , టిమోనాక్స్

సౌవీర శ్వేతానికి వ్యాపారనామం.

tin ; త్రపువు, తగరం.

tincture , ఉద్గమం.

రాగచ్ఛాయకు, నేడు వాడుకలోలేని ఒక పర్యాయనామం,

tinge : రాగచ్ఛాయ

ఒక రంగువల్ల ప్రాపించే మాలిన్యం లేదా వేధనం; ఇందువల్లవచ్చే కొద్ది వర్ణవికృతికిన్నీ ఈ పదమే వర్తిస్తుంది రెండు లేతనీలి రంగులు ఒక చాయగా కనపడినప్పటికీ, అందొకటి నీలంలో హితపు రాగచ్ఛాయను కలిగి ఉండవచ్చు.

tins అడ్డుముక్కలు.

కాంస్య శిల్పంలో వాడుకలో ఉన్న ఒక పారిభాషిక పదం కరువున పోతపోయటానికి ముందుగా, వివిధ భాగాలను వేరువేరుగా ఉంచటానికై అందు పెట్టే సన్నటి లోహపు ముక్కలు

tint · ఛవి

1. ఇంకొక రంగును చాలాస్వల్పప్రమాణంలో కలిపినప్పుడు ఒక రంగులో ఏర్పడే వర్ణవ్యత్యయం లేదా స్వల్పమార్పు చాలాకొద్ది ప్రమాణంలో ఎర్రని తైలవర్ణాన్ని, తెల్లని పూతరంగులో కలిపితే అది లేతగులాబిగా చవితమవుతుంది లేత నీలపు పూతరంగును ఎరుపుతో ఛవితం చేయగా, లవేంద్ర చ్ఛవి లభిస్తుంది. అట్లా కలిపే ఎరుపులో ప్రమాణాలను మార్చటంవల్ల ఇంకా వేర్వేరు ఛవులను పొందవచ్చు

2 గ్రాఫికులలో ఒకే తీరగు ఛాయాంత రంగల తావు; ఇది గట్టి అనుముద్రణఉన్న తావులకన్నా విభిన్నంగా ఉంటుంది. ఉపరితలంపై, ఏకరీతిలో అమరేట్లు బిందువులను, రేఖలను, ఇంకా తక్కిన చిహ్నాలను రేఖాశిల్పంలో రూపొందించి ఈ ఛవిని కల్పించవచ్చు

tint block ఛవిదారుకము

ముద్రాంకాలతయారీలో లఘుతర స్థాయిలో వానిని సాధించటానికి వాడే ఒక దారుకం లేదా ఫలకం ఇందులో ఏకరీతికము, పరివ్యాప్తం అయ్యేట్లు వర్తన్నయ రేఖారూపంలోనో, బిందురూపంలోనో రేఖాశిల్పపు సాయంతో జరుగుతుంది ఇటువంటి దానిని దారుకంగా ఉపయోగించినప్పుడు, అచ్చుపు తలంగల దారుకంవల్ల వచ్చే దానికన్నా లఘుతర స్థాయిలో ముద్రాంకం లభిస్తుంది

tinted : చవిత.

tinted paper · ఛవిత పత్రం

tinting strength ఛవీపటిమ.

పూతలకు, ఛవిని కల్పించడంలో ఒక వర్ణద్రవ్యం ప్రదర్శించే శక్తి.

tint tool . ఛవీపరికరం.

కొనగలిగిన ఒక విధపు పోగర, లలిత మైన చక్కని రేఖావర్తనంలో ఛవిని కల్పించడానికై దీన్ని వాడతారు.

tinware, painted : చిత్రిత త్రపుసామగ్రి

చిన్న పెట్టెలు మొదలైన తగరపు సామగ్రి అందులో చిత్రితములయ్యే వాటికే ఈ పదం వర్తిస్తుంది.

tin white . త్రపుశ్వేతం.

మార్చవ ప్రక్రియలలో వాడుకలో ఉన్న తగరపు భస్మం.

tis si e paper . ఉల్లిపొర కాగితం.

titanium green : తైజస హరితం

ప్రసియన్ నీలంతో సంబంధం కలిగిన ఒక ముదురు ఆకుపసిమి రంగు, టిటేనియమ్ అనే లోహంనుంచి దీన్ని తయారుచేస్తారు

titanium pigment : తైజస వర్ణద్రవ్యం

తైజస శ్వేతంలో ఒక రకానికి చెంది నది, దీని తయారీలో తైజస దయాక్సిద ముకు ప్రత్యామ్నాయంగా బేరియం సల్ఫేతం వంటి జడద్రవ్యాన్ని వాడతారు.

titanium white : తైజస శ్వేతం.

సాంద్రత, కాంతి నిరోధకత కలిగిన ఒక తెల్లటి వర్ణద్రవ్యం. రాసాయనికంగా ఇది అత్యంతజడం; కాబట్టి కళాకారుల రంగులలో మన్నికకు చాలాపేరు పొందింది.

title : ఆఖ్యా; శీర్షిక; బిరుదం

toilet : ప్రతికర్మ; అలంకరణం

toilet maid : ప్రసాదిక.

toluidine red : తులాదిక శోణం.

ఉజ్జ్వలమై, పండెరుపు పసిమి రంగుగల ఒక సంయోజిత కార్బనిక వర్ణద్రవ్యం పారి శ్రామిక రంగంలో మాత్రమే, పైపూతలలో దీని వాడుక వుంది. దీనికి మన్నిక తక్కువ కాబట్టి కళాకారులు దీన్ని ఆదరించరు

tonal area స్థాయీపరిధి.

tonal mass . స్థాయిక నిచయం.

tondo : చిత్రవృత్తం.

వృత్తాకారంలోవుండే చిత్రణం. సతోన్న తంగానో అక్షినంగానో రూపితమై వృత్తాకా రంలోవుండే రేఖాలంకృతికిన్నీ ఈ పదం వర్తిస్తుంది

tone : స్థాయి; వర్ణస్థాయి.

స్ఫుటతా, మూల్యా, అతిసంచన లక్షణా లలో దేని ప్రసక్తి అయినా వచ్చి నప్పుడు స్థూలరీతిలో వాడే ఒక పద విశే షం. ఎరుపువాకస్థాయి, ఉపపన్నమైన పసుపుపచ్చ స్థాయి - వంటి ప్రయోగాలు స్ఫుటతకు చెందినవి, లేతస్థాయి, ముదురు

స్థాయి వంటివి మూల్య సంబంధాలు, గాఢ స్థాయి పాండురస్థాయి, కాంతియుతస్థాయి, మందస్థాయివంటివి అతిసంచనమునకు సంబంధించినవి చిత్రంలోని స్థాయిక నిచయాలు అనేవి అందలి రేఖికా నిచయాలకన్న వేరైనవి; ఇందు మొదటివి వర్ణపుతావులు.

toned ground : స్థాయీకృత భూమిక

తైలచిత్రంలో ఒక విధపు భూమిక. భూమికపై ఉండే కాంతిమంతపు తెలుపు రంగులో మార్పు కలిగించే రీతిగా దానిపై ఒక రంగుతో పారదర్శకపు నివీతాన్ని చేర్చినప్పుడు ఆ భూమికను స్థాయీకృత భూమికగా వ్యవహరిస్తారు తెలుపు భూమికనుంచి ప్రతిఫలితమయ్యే కాంతిపెల్ల లభించే ఉజ్జ్వలతకు, ప్రవీప్తతకు ఎటువంటి భంగం కలగని రీతిలో, అదనంగా ఒక వర్ణఘటనను సమకూర్చటానికి ఈ స్థాయీకృత భూమిక సహకరిస్తుంది

toner : స్థాయికరి, స్థాయికారి.

ఒక వర్ణద్రవ్యంగా ఎటువంటి కలగలుపు లేకుండానే, వాడవగిన అద్రావణీయ యౌగికంనుండి, ప్రత్యేకంగా సాధించటానికి వీలైన ఒక సంయోజిత కార్బనిక వర్ణద్రవ్యపు సముపచిత రూపం

toning or toning down . స్థాయికరణం; లేదా స్థాయితగ్గింపు.

ఒక ఉపరితలంపై కలగలియు ద్యుతికమును ఒకదాన్ని పట్టించి, అదివరకు అక్కడ అలముకొన్న రంగును, తైలచిత్రణంలో మార్పుచేయటం.

tooth : రూక్షత

తైలచిత్రణంలో కొన్ని భూమికలలో కనపడే ఒకవిధపు అల్పిష్ఠపు గరుకుతనం లేదా అల్పకణమయత ఇది అపేక్షణీయమైన లక్షణం: ఇటువంటిది ఉంటే తూలికా వసారానికి సౌకర్యం ఏర్పడి, తత్ఫలితంగా, భూమికకు రంగు గట్టిగా అతుక్కొని చిరకాలం ఉంటుంది.

topia . వనచిత్రం

టోపియా అనేది ఒక లాటిన్ భాషాపదం. ఒక ప్రకృతి దృశ్యాన్నో, లేదా అచ్చపు ఒక వనాన్నో, వస్తువుగా గ్రహించి అతివిపుల ప్రమాణంలో సాగించిన చిత్రణకు దీన్ని పేరుగ రోమనులు వాడారు.

topographic : స్థానవర్ణక.

topographic art . స్థానవర్ణక కళ

కొన్ని ప్రదేశాలను–అందునా ముఖ్యంగా పట్టణాలను, భవనాలను, భవనావశేషాలను, సహజ దృశ్యాలను–రూపించే ఆలేఖ్యకళ లేదా గ్రాఫిక కళ. ప్రాదేశిక చిత్రానికి ఇది విభిన్నమని చెప్పవచ్చు ప్రాదేశిక చిత్రం అచ్చంగా సౌందర్య స్ఫోరకంగా మాత్రమే ఉద్దిష్టం, స్థానవర్ణక కళ అటువంటిది కాదు, ఆయా ప్రదేశాలను గురించిన

కొంత సమాచారాన్ని తెలియజేసే పనితనం. అందులో కనపడుతుంది ప్రాదేశిక చిత్రంలో రూపితమయ్యేది యధార్థపు దానికన్న కొంత విభిన్నంగా ఉన్నా క్షంతవ్యమే; కాని స్థాన వర్ణక కళలో ఇటువంటి లోపం సహించ రానిది ఇట్లా కొంత భేదమున్నా వీటి రెండిటి మధ్య సీమారేఖను గీయటం సాధ్యం కానేకాదు. స్థానవర్ణక కళలోనూ, యధార్థ రూపానికి మెరుగుపెట్టటానికై కొన్ని భవన ప్రతిరూపాలకు చెట్టుచేముల పరిసరాలను జత చేయటం ఉంది

పట్టణాలు, దూరస్థజనపదాలు మొదలైన వాటిని గురించి సమాచారాన్ని సాధారణ ప్రజలకందించే దృష్టితో ఇటువంటి స్థాన వర్ణక కళ మొదటినుంచీ-ప్రాచీన గ్రీకు, రోమన్, భారతీయ కాలాలనుంచికూడా-అవ లంబింపబడిందనటానికి నిదర్శనాలున్నాయి కాని వీటిలో కచ్చితపు నిర్దిష్టత 16వ శతాబ్ది ఉత్తరార్ధంనుంచి మాత్రమే కనపడుతుంది అయినను కాంతిలేఖనం (ఫొటోగ్రఫీ) అమలు లోకి వచ్చిన తర్వాత ఇటువంటి చిత్రకళకు ఆవశ్యకత క్రమంగా సన్నగిల్లింది అయినా అక్కడక్కడ కొందరు ఈ కళను అంటి పెట్టుకొని కొంత ప్రశస్తికూడా సంపాదిం చారు. ఇటువంటి వారిలో రిచర్డు యూరిక్ (జ 1903) గణనీయుడు ఇతడు రచించిన డన్‌దర్కునుండి ఉపసంహరణ అనే స్థాన వర్ణక చిత్రం ఎందరి మన్ననలో పొందింది

topograghic landscape : స్థానవర్ణక ప్రకృతిదృశ్యం

ఒక విశిష్ట దృశ్యానికి సంబంధించిన భూతలవిశేషాలను, తదితరములనువిస్పష్టమూ



స్థానవర్ణక ప్రకృతి దృశ్యం. థామస్ కోల్ రచించిన 'ఆక్స్ బో' (కొన్నెక్టికట్ నదియొక్క మలుపు), శాటకపై తైలచిత్రణ-1846.

నిర్దిష్టమూ అయిన రీతిలో రూపించిన ప్రకృతి దృశ్య చిత్రణం. యు స్టేట్లో కొన్నెక్టికట్ అనే నదియొక్క ఒక మలుపును 'ది ఆక్స్ బౌ' అనే పేరుతో, థామస్‌కోల్ అనే చిత్రకారుడు రూపించిన చిత్రాన్ని దీనికి మేలి లక్ష్యంగా చెప్పవచ్చు

toptone · చూడాస్థాయి

(చూ mass tone)

torchon paper : *రవ్వ కాగితం*

ఉపరితలంలో ముతకపాటి రవ కలిగిన ఒక విధపు కాగితం. నీటిరంగులతోను, గహనవర్ణాలతోను చిత్రణకు ఇది చాలా అనువుగా ఉంటుంది

toreutics : *తాక్షకం*

ఉల్బణరీతిలోగాని, అంతఃపాతి రీతిలోగాని-ముఖ్యంగా లోహంపై-శిల్పాన్ని సాగించే సాంకేతిక పద్ధతి, లేదా కళావిశేషం, ఈ కళావిశేషంలోనే ఉత్సేదం. అనుధావనం, రేఖాశిల్పం, మలచేపనికూడా చేరిఉన్నాయి

tormented colour *అతిప్రసారిత వర్ణం.*

ఒక తైలచిత్రణంలో మితిమీరి మాత్రంగా ప్రసారితమైన రంగు కొన్ని తీరుల రచనలలో ఇటువంటి రంగుపూత అంతగా లెక్కలోకి తీసుకోవాలిసిందిగా ఉండదు అయితే కొన్ని చిత్రణ శైలులలో మాత్రం ఇటువంటి అతిమాత్రపు పైపూతవల్ల చిత్రాలలోని నవ్యతకు, సద్యఃస్ఫోరకతకు, ఉజ్జ్వలతకు, ఔత్సర్గిక ప్రతిపాదకతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది

torso : *కబంధము.*

శిరస్సూ, తక్కిన అవయవాలూ లేకుండా మొండెంగా ఉండే శిల్పం, కొన్ని ప్రాచీన శిల్పాలు, అవయవాలను కోల్పోయి, ఇటువంటిరూపాలతో తవ్వకాలలో-పునరుజ్జీవన కాలంలో-అక్కడక్కడ కనపడగా అప్పటి కళాకారులు, తమ ప్రతిభను ఉపయోగించి, లుప్తావయవాల శిల్పాలను ఆ మొండెములకు అనుగుణంగా తయారుచేసి, వాటికి అతికించి పూర్ణమూర్తులను తయారు చేసేవారు ప్రజ్ఞాపాటవానికి ఒక నిదర్శనంగా ఇది ఆ కాలంలో లెక్కకు వచ్చింది.

కాని 19వ శతాబ్దంలో, ఉద్దేశ పూర్వకంగా కబంధాలను రూపించి అందులో సౌందర్యభావనను స్ఫోరకం చేయటానికి వీలుంటుంది అనే భావనకు తావేర్పడింది ఇటువంటి పరితనంలో పేరొందిన వారిలో రోడిన్, మైలోల్ గణనీయులు విభావనావాదంలో చాలామంది కబంధాన్ని తమ చిత్రాలలో రూపించారు శిల్పులలో హెన్రీ మూర్ వంటి ప్రముఖులుకూడా ఈ శిల్పాలను వెలయించారు

tortillon · *అవర్తిక.*

బిర్రుగా చుట్టిన బూడిదరంగు కాగితపు, లేదా తెల్లకాగితపు చుట్టముక్క. దీని ఒకవైపు

కొంతవరకు కొనదేలి ఉంటుంది ఈ ఆవ ర్తిసు ఉపయోగించి, దాని కొనతో బొగ్గు పొడిని, పిష్టవర్ణాలను కలుపుతారు. ఇటువంటి ఆవర్తికలు ఎన్నో ప్రమాణాలలో లభిస్తాయి సాధారణంగా వాడుకలో ఉండేది 2 1/2 అంగుళాలపొడవు 1/8 అం. వ్యాసం కలిగి ఉంటుంది.

totem : 1. లాంఛిక.

2. అంగారకారుణానికి పర్యాయనామం

totempole · గోత్రయష్టి.

ఉత్తర అమెరికాలో ఆదిమజాతులైన అమెరికన్ ఇండియనులలోని కొన్ని తెగలలో మతదృష్టితోను, ఆధిక్య దృష్టితోను నిలుపబడే ఒక విధపు స్తంభం. ఈ స్తంభాలు సాధారణంగా దేవదారు కర్రతో నిర్మితములై అందులో గోత్రాధిదేవతల ప్రతిరూపాలు వరసగా చెక్కి ఉంటాయి ఇందులో ఆ గోత్ర యష్టిని నెలకొల్పిన జాతివారి గోత్ర ప్రతిమలేకాక, ఆ తెగవారికి లోబడిన తెగవారి గోత్రములుకూడా వరసగా చేర్చబడేవి ప్రతిమల సంఖ్యలో ఆధిక్యం, ఆ యష్టిని నెలకొల్పిన వ్యక్తి గొప్పతనానికి కొలబద్దగా ఉపకరించేది

touch స్పర్శనం, సంస్పర్శ.

1 ఒక వస్తువుపై దాని నిర్మాతను తెలియజేయటానికై ఉంచే ముద్ర లేదా లలామం ముఖ్యంగా నిర్మాతకు చెందిన లలామమో దాని పరీక్షకుని ముద్రో లేదా ఉభయులముద్రలో ఆ స్పర్శనములు కావచ్చు. త్రపుష సామగ్రిపై ఇటువంటివి కనపడతాయి. బ్రిటనులో ఇటువంటి వాటిపై, నిర్మాత, పరీక్షకుల స్పర్శనముతేకాక, ఆ కాలంలో దేశాన్ని పాలించే పాలకుడిదికూడా ఉంటుంది ఆంగ్ల దేశంలో త్రపుష సామగ్రిపై ఇది తప్పనిసరి. తక్కిన చాలా ప్రదేశాలలో ఇది ఐచ్ఛికం.

2 చిత్రించే ఉపరితలంలో ఒక్కచోటున పట్టించే పూత ఇందుకు ఉదాహరణంగా చెప్పదగింది తూలికతో ఉపరితలంలోజరిగేఒక విసురులేదాపిష్టఖటికతోగానిరంగుచాకుతోగాని చేసేఒకవ్రాత ఇటువంటిపలుసంస్పర్శనముల కూడికే పై రంగుగా పరిణమిస్తుంది 'తుదితీర్పు స్పర్శనం' (*finishing touch*) అనేచోట ఈ పదం అలంకారికరీతిలో మాత్రమే వాడుకలో ఉంది.

touching up : మెరయింపు.

toughness : పటిమ.

tower : అట్టాలకం.

town hall : రథ్యాగృహం.

trace (n) . అనులేఖనం; ప్రేసు

trace (v) . అనులేఖించు; ప్రేసుచేయటం.

tracery అనుమర్శిక

వక్రరేఖామయంగానో, పత్రరేఖాలంకరణ రేఖలలోనో గవాక్షాలపైనా తోరణద్వారాలపైనా రాతిలో సాగిన ఒక విధపు శిల్పకృషి గాతిక వస్తువులో ఇది తరచుగా కనపడుతుంది అటువంటి దానిని అనుకరిస్తూ దానిరీతిలోనే అల్లిబిల్లిగా సాగిన వక్రరేఖాలంకరణకు లేదా వక్రరేఖాకృతికీ కూడా ఈ పదం వర్తిస్తుంది

tracing అనులేఖనం.

ఒక మూలప్రతిని అనుసరించి, దానిని మార్గదర్శిగా వరవడిగా గ్రహించి, ఒక పెన్సిల్ తోగాని, అటువంటిదే వేరొక వాడి మొన పనిముట్టుతోగాని వేరొక ఉపరితలంపై తయారుచేసిన నకలు. ఒక చిత్రానికిగాని ఒక రేఖాకృతికిగాని అనులేఖనాన్ని - ఒక ఉలిపిరి కాగితాన్ని మూలప్రతిమీద ఉంచి-అనులేఖించి తయారుచేయవచ్చు దళసరి కాగితాన్ని వాడి కూడా అనులేఖించవచ్చు కాని అటువంటి సందర్భంలో, మూలప్రతిపై దళసరి కాగితాన్ని ఉంచిన తరవాత మూలప్రతిక్రింద అనులేఖన పేటికను ఉంచాలి అనులేఖనాన్ని ఒక ఉపరితలంనుంచి ఇంకొక ఉపరితలానికి మార్చటానికి ఇంకొక పద్ధతి కూడా ఉంది అందులో మొదట మూలప్రతిని వోక గిలపేసి వెనకవైపు బొగ్గుమసినో, ఇంకో పెద్ద దప్పపు పొడినో బాగా రుద్దుతారు అప్పుడు ఆ మూలప్రతిని సరితేరుగా, అనులేఖ్యాన్ని గ్రహించవలసిన ఉపరితలంపై ఉంచి, ఆలేఖపు రేఖలలో పెన్సిల్ తోగాని గంటంతోగాని మెల్లగా గీస్తే దిగువ ఉపరితలంపై, ఆ రేఖలవశీ, ఆలేఖపు నకలు అక్కడ ఏర్పడుతుంది దీనికే ఇంకొక పద్ధతికూడా ఉంది మూలప్రతి వెనకవైపున రంగుపొడి రుద్దటానికి బదులుగా మూలప్రతికీ ఆలేఖనపు నకలును గ్రహించే ఉపరితలానికీ మధ్య మసికాగితాన్నిగాని నల్లసీసపు కాగితాన్నిగాని ఇరికించి, మూలప్రతిలోని ఆలేఖనపు రేఖలపై పైరీతిగానే గీయవచ్చు. అయితే ఈ రెండు పద్ధతులలోనూ, మూలప్రతిలోని రేఖలు వికృతములయ్యే ప్రమాదం ఉంది. అటువంటి దురవస్థకు ఇష్టపడని కళాకారుడు మూలప్రతిపై ఒక సన్నటి పారదర్శక అసితేతర చతస్రాన్ని ఉంచో లేదా అనులేఖన పత్రాన్ని వాడో ఫలితాన్ని పొందవచ్చు పునఃకల్పన, విస్తృతీకరణ, న్యూనీకరణలకై వినియుక్తములయ్యే రూపప్రసారిణి, ప్రసారపేటిక, రూపవిపర్తిని వంటి సాధనాలు ఈ అనులేఖన సాంకేతికతలనే వాడుతున్నాయి.

అనులేఖనం అనేపదం, మూలాయతనాల వస్తువుల బాహ్యరేఖయొక్క ఆలేఖనానికి కూడా వర్తిస్తుంది ఒక పెన్సిలును ఆ వస్తువుయొక్క పరిధిరేఖలలో వెంబడి ఆనించి తరలించినప్పుడు, దిగువఉన్న ఉపరితలంపై దాని బాహ్యరేఖ పడుతుంది. ఈ విధంగా పరికించినప్పుడు ప్రతిరేఖితతో గీసే ఆలేఖనాన్ని సైతం ఒక విధమైన అనులేఖనంగానే సంభావించవచ్చు.

tracing - caulking అనులేఖనం

tracing box : అనులేఖన పేటిక.

సాధారణపు అనులేఖన పత్రంకన్నా ఎక్కువ దళసరిగా ఉండి, దాదాపుగా కాంత్యభేద్యంగా ఉండే కాగితంమీద ఒక ఆలేఖనాన్ని అనులేఖించటాన్ని సాధ్యంచేసే ఒక పరికరం ఆలేఖనాన్ని కలిగిన మూల ప్రతిపై ఒక దళసరి కాగితాన్ని ఉంచి, ఆ జంటను కిటికీ గాజుపలకకు ఆనించటంలో వ్యక్తమయ్యే పద్ధతినే ఇందులోకూడా అవలంబిస్తారు. ఆటువంటి పరిస్థితిలో కిటికీయొక్క గాజుపలకద్వారా పయనించే కాంతివల్ల ఆలేఖనపు రేఖలు, తమపై ఉన్న దళసరి కాగితం మీదకూడా స్పష్టంగా కన్పిస్తాయి. ఈ పద్ధతిని అనుసరించి పనిచేసే ఈ అనులేఖనపేటిక ఎత్తువిషయంలో చాలా మట్టసంగా ఉండి, చదునుగానో, వాలుగానో రూపొందుతుంది. దాని పైభాగంలో ఒక మసక గాజుపలకా, దాని దిగవన కాంతి ప్రతిఫలించేట్లు చేయటానికి ఒక అద్దం అమరి ఉంటాయి కృత్రిమమైన ఒక కాంతికేంద్రంనుంచి వచ్చే వెలుతురు అద్దంపైపడి అక్కడ ప్రతిఫలితమై అక్కడనుండి గాజుపలకద్వారా ప్రసరించి దానిపై ఉండే మూలప్రతిలోని ఆలేఖనపు రేఖలను ఆపైనున్న దళసరి కాగితంమీద ప్రస్ఫుటం చేస్తుంది. చదునైన సమమట్టంగా తీరిఉన్న పరితలంపై అనులేఖనం జరపటానికి కళాకారుడికి ఈ పరికరం సాయపడుతుంది.

tracing cloth : అనులేఖన వస్త్రం.

అనులేఖన వస్త్రానికి ప్రత్యామ్నాయంగా వాడదగిన ఒక విధపు మల్లుగుడ్డ. ఇది ప్రమాణంలో పెద్దదే అయినా, చాలా పలచగా అర్ధపారదర్శకతతో ఉంటుంది. వాస్తువిదుల విన్యాసాలకు, సాంకేతిక వ్యాకర్తల, అధియంతల, రేఖాకర్తల కృషిఫలితాలు మొదలైనవాటికి సంబంధించి, సిరాలో తీర్చిన ఆలేఖనాలను అనులేఖించటానికి ఈ అనులేఖన వస్త్రం సహాయపడుతుంది ఈ గుడ్డకు గంజి పెట్టి ఉండటంవల్ల, దాని పరితలం బిరబిగిసి సమతలంగా, ఒకేతీరుగా ఉండి, సిరాను త్వరగా గ్రహించగలుగుతుంది దానిని అక్కడక్కడ తిప్పడంలో దానిలోని అనులేఖనం చెడిపోని రీతిలో ఆ పరితలం ఉంటుంది, ఆటువంటి అనులేఖనాలను తుదివిన్యాసంగా రూపొందించే వీలుకలుగుతుంది.

చుట్టలాగా అమర్చిన ఇటువంటి వస్త్రం కొనటానికి లభిస్తుంది. ఇది తెలుపుగాగానీ నీలంగాగానీ వుంటుంది. అది ఒకవైపున నిగనిగలాడుతూ, ఇంకొకవైపున కాంతి రహితంగానూ ఉంటుంది దీనిని ప్రత్తి నూలుతోనే నేస్తారు కానికొందరు దీనిని అనులేఖన వల్కలం(*tracing linen*) అని వ్యవహరించటంకూడావుంది. ఆధునిక కాలంలో ఇటువంటి అనులేఖన వస్త్రాలకై కొందరు 'మైలారు' మొదలైన సంయోజిత ద్రవ్యాలతో చేసిన వస్త్రాలను వాడుతున్నారు.

tracing linen : అనులేఖన వల్కలం.

tracing paper . అనులేఖన పత్రం.

సన్నగా, పారదర్శకంగా లేదా అర్ధపార దర్శకంగా వుండి, అనులేఖనానికి ఉపకరించే కాగితము. మూలప్రతిలోని రేఖలను చక్కగా అనుగమించటానికి వీలుపడేటంత పారదర్శకంగా ఇది ఉంటుంది. బొత్తుల రూపంలోనూ, వెడల్పైన చుట్టల రూపం లోనూ ఇది కొనటానికి లభిస్తుంది ఇందులో పారదర్శకతకు సంబంధించి ఎన్నో రకాలవి వున్నాయి అట్లానే పరితలపు తాంతవమునను వేరేవేరే తీరులలోవున్నాయి. ఒక రేఖాకృతిని లేదా ఆలేఖనాన్ని తేటపరచటానికి, మెరుగు పరచటానికి, వివృతీకరించటానికీ ఈ అను లేఖన పత్రం పనికి వస్తుంది రేఖారచనలో ముద్రాంకాలను అనులేఖన పత్రంపై ఉండే ఆలేఖనంనుంచి తయారు చేయవచ్చు పరి వర్తక శిలాలేఖనంలో కూడా దీన్ని ఉపయో గించవచ్చు ఈ అనులేఖన పత్రాలలో అత్యంత పారదర్శకత అవసరమైనప్పుడు, అందుకోసం అసితేతమును తదితర కల్పక చత్వరాలను వాడవచ్చు ఇటువంటివి ట్రేసి యోలిన్ అనే వ్యాపారనామంతో బజారులో కొనటానికి లభిస్తాయి వీటిలో ప్రతిదానికీ ఒకవైపున పరితలం వెలతెలగా ఉంటుంది.

tracing wheel . అనులేఖన చక్రం.

(చూ . perforating wheel)

traction fissure : లాగుడు నెరియ.


పాతపడిన తైలచిత్రణంపైని పూత పటలంతోగానీ, వార్నిషులోగానీ ఏర్పడే ఒకవిధమైన పగులు ఆపటలం పగిలి, ఆ పగులు యొక్క అంచులు వెనక్కు విరిగి, ఆ అంచుల్లో గొగ్గులేర్పడి పెద్దపెద్ద వెలితిప్రదేశాలు ఏర్పడ్డప్పుడు వాటిని లాగుడు నెరియలు అంటారు. వెలుతురులో చూసినప్పుడు చిత్రపు దిగువ పూత, లేదా భూమిక కనపడు తుంది. దీనినే కొందరు అపార్థజనకంగా దోగాడే నెరియ (*creaping fissure*) లేదా, పారాడే నెరియ(*crawling fissure*) అంటారు. ఈ రెండున్నూ జలవర్ణ చిత్రాల లోని దోషాలకే స్తాయి

tradimark : వ్యాపార చిహ్నం.

traditional . పరంపరాగత.

trail, traile or trayle : ద్రాక్షిక.

గోతిక కళలోని ఒక అలంకృతి విశేషం, ద్రాక్షవండ్లు ఆకులు, రెమ్మలు మొదలైన వాటి ప్రతిరూపాలను కొయ్యపైగానీ, రాతిపై



ద్రాక్షిక

గానీ మలచగా ఈ అలంకృతి రూపొందు తుంది. దీనికే ఆంగ్లంలో విగ్నెట్టి(*vignette*) అనే పేరుంది.

transfer · *పరివర్తన.*

చిత్రణముల పరిరక్షణలోవాడే ఒక పారిభాషిక పదం భూమికతోగూడ ఒక చిత్రలేప పటలాన్ని, చెడిపోయిన ఆధారంనుంచి విడదీసి ఒక కొత్త ఆధారంపై దానిని పునర్ధిష్టించటం దీనివల్ల జరుగుతుంది చాలా విసుగెత్తించేపనే అయినా 18వ శతాబ్దినుంచికూడా ఈ పరివర్తన తరచుగా అక్కడక్కడ జరుగుతూనే ఉన్నది. వల్కలంపైన, శాటిక పైన, కొయ్యపైన చివరకు గచ్చుగోడలపైన ఉన్న చిత్రాలను పరివర్తన చేయటం తరచు జరిగింది. తైలచిత్రణం ఉన్న శాటిక శిధిల దశలో ఉన్నప్పుడు దానికి వెనక అతుకుగుడ్డవేసి చక్కబరచటం సాధారణంగా ఉంది. అయితే ఒక్కొక్కప్పుడు ఆ శిథిలత ఎక్కువై చక్కజేయటానికి వీలుకాని సందర్భంలో, పరివర్తనను జరపటం తప్పనిసరి అవుతుంది ఈ పనిలో, మొదట ఒక ప్రత్యేక విధపు ఉల్లిపొర కాగితాన్ని చిత్రపు ముఖతలంలో అతికిస్తారు. పటలంలో విడివడిన చిన్నచిన్న ముక్కలు రాలిపడిపోకుండా నిలుపటానికి ఇది తోడ్పడుతుంది అప్పుడికే శాటికను ఒక తాత్కాలికపు చట్టంలో కడయంచులవద్ద ఖాళీజాగా ఉండేట్లు బిగిస్తారు. అప్పుడు ఆ పాత శాటిక వెనకభాగాన్ని తడపటంద్వారా, రాపిడిద్వారా, నిర్లిఖనంద్వారా వదలుచేసి మెల్లగా, జాగ్రత్తగా ఇపతలకు లాగివేస్తారు ఆ తరవాత, చిత్రణపు వెనక భాగాన్ని శుభ్రపరచి దానిపై ఒక కొత్తవల్కలాన్ని ఘర్మకల్పకసిక్థ - యక్షధూపంతో దృఢంగా అతుకుతారు. ఈ కార్యక్రమం పూర్తి అయినతరవాత, ఇదివరకుచిత్రపు ముఖతలానికి అతికించి ఉంచిన ఉల్లిపొర కాగితాన్ని తడిపి తీసివేస్తారు. ఇట్లా కొత్తవల్కలంపై చేరిన చిత్రాన్ని ప్రసారణిపై చేర్చి తుది సంస్కరింపు చేస్తారు. సద్యస్క చిత్రాలను తావు మార్పు పద్ధతిలోగాని వ్యాకృతి పద్ధతిలోగాని పరివర్తన చేస్తారు.

transfers : *బదిలీలు.* (చూ: decal)

transfer lithography : *పరివర్తక శిలాలేఖనం.*

ఇది ఒక విధమైన శిలాలేఖనం ఇందులో ఆలేఖనాన్ని నేరుగా రాతిపైనే లిఖించటం జరగదు ఆలేఖనమును మొదట ఒక కాగితంపై లిఖించి, ఆ తరవాత దానిని ఒకసరళ ప్రక్రియవల్ల రాతిమీదికి, లేదా ఫలకానికిమారుస్తారు ఈ మార్పులను - వృత్తిరీత్యా ఇందులో కుశలత నార్జించిన-శిలాలేఖక ముద్రాపకుడు నిర్వహిస్తారు. అయితే, అప్పుడప్పుడు ఆ ఆలేఖనాన్ని గీసిన కళాకారుడే ఈ పరివర్తనను సాగించటంకూడా ఉంది అప్పుడిక రాతిని, సాధారణ పద్ధతిలో ముద్రణకు తయారుచేసిన తరవాత రుజువులను తీస్తారు శిలాఖటికను స్వీకరించగలిగి, అందులకనువుగా రవ కలిగిన ఏ కాగి

తాన్నైనా పరివర్తక పత్రంగా వాడవచ్చు. సాధారణంగా ఈ పనికై అనులేఖన పత్రాన్ని, బొగ్గుకాగితాన్ని వాడటం పరిపాటి. కొన్ని కర్మాగారాల ప్రత్యే కార్యక్రమాలకై పారిశ్రామిక పరివర్తక పత్రం తయారవుతున్నది. కాని కళాకారులు అంతగా దీన్ని ఆదరించరు. సద్యస్ఫూర్తికమైన ఆలేఖనపు సౌకర్యాన్ని, ఇబ్బంది కల్గించే శిలాలేఖనపు రాతికి బదులుగా సమానిపమైన మాధ్యమాన్ని ఉపయోగించే సౌలభ్యాన్ని అభిలషించే వారికి పరివర్తక శిలాలేఖనం ఒక వరప్రసాదంవంటిది. వ్యస్తరీతిలో శిల్పకృషి సాగించే దురవస్థకూడా ఇందువల్ల కళాకారుడికి దూరమవుతుంది. ఇప్పుడు అతడు ప్రాప్త (*positive*) రీతిలో కాగితంపై ఆలేఖనాన్ని గీయగా. దానిని రాతిపై బోరగిలవైచినప్పుడు వ్యస్త రీతిలో అది రాతిపై పడుతుంది. రాతిని ముద్రణకు సన్నద్ధం చేసే సాంకేతిక ప్రక్రియలో అనుభవ శూన్యతవల్లగానీ, కావాలనే గాని కుశలతను ఆర్జించకనే శిలాలేఖనపు మెళకువలను ఉపయోగించటానికి ఇష్టపడే కళాకారులకూడా పరివర్తక శిలాలేఖనాన్ని ఉపయోగించుకొంటారు. రేఖీయ కృషికీ, రేఖామాత్రపు సాంకేతికతకూ చాలా బాగా పరివర్తక శిలాలేఖనం పనికివస్తుంది. కాని స్థాయిపరివృత్తి సంపూర్ణంగా వ్యక్తపరచటానికీ సూక్ష్మగుణవిశేషాల వివిధాంతరాలను ప్రస్ఫుటం చేయటానికి అంతగా పనికిరాదు. అయితే నేరుగా శిలపై ఆలిఖించినప్పుడువచ్చే ముద్రిత ప్రదేశాలకన్నా గుణవిశేషంలో తక్కువ రకపువి మాత్రమే పరివర్తక శిలాలేఖనంవల్ల లభిస్తాయి. ఇది ఇలా ఉన్నా ఈ పద్ధతివల్లవచ్చే రుజువులను మూలపు రుజువులుగానే అంగీకరిస్తున్నారు. టౌలోజ్-లాట్రెక్, డామియెర్ అనే వాళ్ళు ఈ పరివర్తక శిలాలేఖనాన్ని అమలుకు తీసుకొనివచ్చారు. అప్పటినుంచీ 1887 మొదలుగా ఇది వాడుకలో ఉన్నది.

transfer paper : *పరివర్తక పత్రం.*

ఏదో ఒక పదార్థపు పైపూత ఉండి, ఒత్తిడివల్ల, చెమ్మదనంవల్ల, లేదా వేడితో చేరిన ఒత్తిడివల్ల ఆ పైపూతను ఇంకొక పరితలం మీద ముద్రించగలిగిన ఒకవిధమైన కాగితం. ఒత్తిడివల్ల ఇటువంటి పరివర్తనను చేయగలిగేవి మసికాగితమూ నల్లకాగితమూ. ఇందులో పైపూతలేని భాగంలో అంటే కాగితపు వెనక భాగంలో గట్టి పెన్సిలుతోనో, గంటంతోనో ఒత్తిడి ప్రయోగించటం ఇందులో జరుగుతుంది. అయితే కళాకారులు సాధారణంగా ఈ విషయంలో నల్లసీసపు కాగితాన్నే ఎక్కువగా అభిమానిస్తారు. దీనిమీద పడ్డ గుర్తులను సులభంగా తుడిచివేయవచ్చు. మసికాగితపు పైభాగం ఎక్కువ జిగురుగా ఉండటంవల్ల దాన్ని కళాకారులు అంతగా ఇష్టపడరు. ఏదో అవసరానికి సర్దుబాటు చేసుకోవలసివచ్చినప్పుడు అనులేఖనపు పత్రాన్నో, లేదా ఆ విధంగానే చాలా పలచగ ఉండే వేరొక పత్రాన్నో మెత్తటి పెన్సిలుతోనో సీసపున్నంతోనో రుద్దిగాని లేదా వర్ణద్రవ్యపు పొడిని

కమ్మికగా చల్లిగాని, పరివర్తన పత్రాన్ని కళాకారుడు తయారు చేసుకొంటాడు అయితే అనుముద్రితం చేయవలసిన పరితలపు స్వభావాన్ని అనుసరించి, పై పద్ధతులలో ఏదో ఒకదాన్ని కళాకారుడు అనుసరిస్తాడు చెమ్మదనంవల్ల పనిచేసే పరివర్తన పత్రాలకోవకు చెందిందే ఉపసంక్రామక పత్రము (*decalcomania papar*) దీని నుంచి తీసిన ఖండపటలాన్ని పింగాణికి, గాజుకు, లేదా చలువరాతికి అతికించవచ్చు కాగితం, గుడ్డ, కిల్పాటములు, చర్మం మొదలైన వాటిపై వేడిఅచ్చు ముద్రాకోపణ జరపవలసి ఉన్నప్పుడు, స్వర్ణపత్రంతోనో, బ్రాంజి లేదా ఒక వర్ణద్రవ్యపు పొడితోనో కమ్మికగా పైపూత జరిగిన అనులేఖన పత్రంలో వేడితోపాటుగా ఒత్తిడి ప్రయోగించటం జరుగుతుంది. ఇటువంటి పరివర్తన పత్రానికి ఆసరాగా ఉపకరించేది తరచుగా కాచపత్రం (*glassine*) అయి ఉంటుంది పరివర్తక శిలాలేఖనానికి ఉపయోగించే విశిష్టపు పత్రాలనూ, పరివర్తక పత్రాలనే వ్యవహరిస్తారు.

transite త్రాంసిత.

రాతినార పలకకు వ్యాపారనామం

transitional : స్థిత్యంతరిత

ఒక యుగంలో ప్రముఖలక్షణాలుగా గణనకెక్కిన శైలులూ, పద్ధతులూ క్రమదిశలో క్షీణించిపోతూ, కొత్త శైలులుగా పరిణత పొందుతున్న సంధియుగంలో ప్రచలితములుగా ఉండే అవాంతర శైలులకు, లేదా సాంకేతికతా గణానికి విశేషణంగా ఉపయుక్తమయ్యే పదం. ఉదాహరణకు, కలలవర్ణానికి బదులుగా, క్రమగతిలో తైలద్రవ్యాలు ముందుకు వచ్చేకాలంలో అక్కడక్కడ ప్రాయోగిక రీతిలో వచ్చిన మాధ్యమాలు ఇటువంటివే. రెండు శైలులలో తొలుతటిదానిని తరవాతిది అవతలకు తోసివేయటానికి ప్రయత్నించే సమయంలో పూర్వశైలిలో ఉన్న లక్షణాలు పరశైలిలో కొన్నిటితో సంకరత చెందగా ఏర్పడేదే స్థిత్యంతరిక శైలి అని భావించవచ్చు

translucence కాంతిసారకత.

(చూ : polyester resin)

translucency . కాంతిసరత;

వ్యతిగతకాంతిమయత

స్పష్టమైన దృశ్యత లేకుండగానే కాంతిని తనద్వారా పోనివ్వటానికి ఒక ద్రవ్యంలో ఉండే సామర్థ్యం ఇటువంటి సమర్థతకలిగిన పదార్థాన్ని కాంతిసరక (*translucent*) మని అంటారు

translucent . కాంతిసరకం

trasmitted light : ప్రసారితకాంతి.

transparency : పారదర్శకత

(చూ . opacity)

transparent : పారదర్శక.

transparent base : పారదర్శక వర్ధకం

కౌశేయ యవనికలోనూ కౌశేయ లేఖనంలోనూ సహజంగా కాంత్యభేద్యాలుగా ఉండే కళాకార వర్ణాలలోనూ సంస్కరిత తైలవర్ణాలందునూ కాంత్యభేద్యతను తగ్గించి కావలసిన శ్రేణికి పారదర్శకతను తెచ్చి సంపేషకంతో పాటు–రచనా సమర్థతను పెంపొందింపటానికి–వాడే మాధ్యమం లేదా వర్ణవిస్తారకం ఇటువంటి వర్ధకాలలో రెండు రకాలవి ఉన్నాయి అందులో చిరస్థాయిత కలిగిన మేళకపుది, పెట్రోలియం జెరీలాగా పారదర్శకత కలిగి ధృతిమంతమై ఉంటుంది. అల్యూమినియం స్టిరేటును విసర్జకారిగాని ఆల్కిడ్‌తోనో, ఆక్రిలీయ యక్షధూపంతోనో మేళవించి, దానికి ఖనిజ శీధువులు చేర్చి ఈ మేళకపు పారదర్శక వర్ధకాన్ని తయారుచేస్తారు దీన్ని పెద్ద మొత్తాలలో వర్ణాలకు కలిపినా, వర్ణఘటనలలో మార్పులు ఏవీరావు ఇదిగాక చౌకరకపు వర్ధకంకూడా ఇంకొకటి గారసున్నంలాగా కనిపించటమేగాక, తాకిచూచినా అది అటువంటిదిగానే కన్పిస్తుంది. దీన్ని రంగులకు కలిపినప్పుడు వాటి ఉజ్జ్వలత తగ్గిపోతుంది; వ్యాపారరీతిలో భారి ఎత్తున సాగే కౌశేయయవనికా ప్రక్రియలో ముఖ్యంగా దీన్ని విస్తారకంగా వాడతారు. పారదర్శక వర్ధకం ఎన్నో కుతూహలకరమైన ఘటనలకు దారితీస్తుంది ఒక పారదర్శక వర్ణాన్ని వేరొక వర్ణంపై ముద్రించినప్పుడు అధోవర్ణము అది వెలువరిస్తూ కొత్తకొత్త వర్ణఘటనలను సృష్టించగలదు. వేరు వర్ణద్రవ్యాలను ఎన్నింటిని వాడినా ఇటువంటి ఘటనలు సమకూరవు. ఆ వర్ణద్రవ్యాల పూతలు కాంత్యభేద్యకాలు కాపటమే ఈ పరిస్థితికి మూలకారణం.

transparent brown పారదర్శక కపిశం.

హరితమృత్తికను భస్మీకరించగా లభించే ఒక కపిశ వర్ణద్రవ్యం లాలిత్యానికి, స్పష్టతకు, గాఢతకు ఇది పేరు పొందింది

transparent copper green : పారదర్శక తామ్ర హరితం

ఒక తామ్ర యౌగికంతో రోచనిని కలిపి కాల్చి ద్రవీభూతంచేయగా లభించే ఒక హరిత యక్షధూపం మధ్య యుగాలలో కొంత కాలం ఇది వాడుకలో ఉండినది.

transparent gold ochre . పారదర్శక స్వర్ణ గైరికం.

సహజసిద్ధమై లభించే ఒక పసుపు గైరికం. దీనికి మందపు సమష్టిస్థాయీ, కాంతివంతపు పారదర్శక అధస్థాయీ ఉంటాయి.

transparentizer పారదర్శనిక.

1. తయారుచేసే సమయంలోగాని, తయారైన తరవాతనేగాని ఒక పూతరంగుకు

దాన్ని పారదర్శకంగా చేయటానికై కలిపే ఒక సాధకం.

2 వాణిజ్యరీతిలో తయారయ్యే ఒకానొక ద్రవవిశేషం దళసరిగా ఉండే ఆలేఖన పత్రంపై వ్రాయబడ్డ సిరా ఆలేఖ్యాలకు దీన్ని పట్టిస్తే, ఆ పత్రం తగినంత పారదర్శకంగా పరిణమించి తుది విన్యాసాల తయారీకి ఉపకరిస్తుంది పాతపడ్డ లేదా మచ్చపడిన అనులేఖ్యాలను, ఆలేఖ్యాలను పునర్నవీకరించటానికూడా పారదర్శనికను వాడతారు.

travesty : అవహేళన.

కళావిమర్శలో వాడబడే పారిభాషికపదం గంభీరమైన ఒక కళారచనను ఉద్దేశపూర్వకంగా కింది స్థాయికి లాగే దృష్టితో దాన్ని అపహేళనాత్మకంగా అనుకరించి సాగించిన చిత్రణకు ఈ పదాన్ని విమర్శకులు ఉపయోగిస్తారు ప్రాచీన గ్రీకుల కాలంలోకూడా వారి దేవతల మూర్తులను, ఎగతాళిచేసే దృష్టితో కొన్ని కలశాలపై ఇటువంటి రచనలు సాగాయి

tray శరావం, పళ్ళెం, తట్టుపలక.

treatment : అభివ్యక్తీకరణ.

trecento : త్రిశతి

'త్రెసెంటో' అనేది ఇటాలియన్ భాషా పదం దీని అర్థం 'మూడువందలు' అని. కాని క్రీస్తుశకంలో ఒకవేయిజరిగిన తరవాత గడచిన మూడువందలు అని దాని భావార్థం. 14వ శతాబ్దిలోని ఇటాలియన్ కళకు ఇది పేరుగా వాడబడుతున్నది.

trefoil : చూ . **foil**

trellis work జాలకర్మ; జాలీపని.

triangle : త్రికోణము; త్రిభుజం.

రేఖాకర్త వాడే ఒక విధమైన పరికరం. చదునుగా ఉండే ఈ పనిముట్టు కల్పకంతోనో, కొయ్యతోనో, తదితర పదార్థంతోనో తయారవుతోంది పలుతీరుల కోణాలను తెలిపే రేఖలను గీయటంలో సహకరించే ఈ త్రికోణములు, త్రిభుజరూపాలలో అనేకవిధమైన ప్రమాణాలలో, తీరులలో లభిస్తాయి ఇందులో ఎక్కువగా వాడుకలో ఉండేవి సమకోణ త్రిభుజాకారం గలవి అందులోనూ రెండు విధాలున్నాయి అందొకరకపుదానిలో సమకోణంగాక మిగిలిన రెండుకోణాలు సమంగా-అంటే ఒక్కొక్కటి 45° చొప్పున-అమరిఉంటాయి రెండోరకపు దానిలో సమకోణంగాక మిగిలిన రెండిటిలో ఒకటి 60°గా, రెండవది 30० గా ఉంటాయి ఈ రెండు త్రికోణాలను ఒకదానివెంబడి ఒకదాన్ని జతపరచి, కింద భూమిరేఖ స్థానంలో దండ చతురస్రమును ఉంచి వాడినప్పుడు 15°ల, 75०ల కోణాలనుకూడా సాధించవచ్చు ఇటువంటి త్రికోణాలలో ఒక దానిని సరిఅయిన రీతిలో నిలిపి ఉంచి, రెండవ దానిని తొలి దాని లంబరేఖను అనుసరి[illegible]

సమాంతర రేఖలను గీయవచ్చు ఇట్లా వేర్వేరు త్రికోణాలను వాడటానికి బదులు నమనీయ త్రికోణము ఒకదానినే, తన కార్యసాధనకు రేఖాకర్త వాడుకోవచ్చు

trimetric : త్రిమాత్రికా, త్రిమితీయ.

trimetric projection : త్రిమితీయ ప్రక్షేపణం; త్రిమాత్రికా ప్రక్షేపణం.

యాంత్రిక ఆలేఖనంలో వాడుకలో ఉండే ఒక విధపు ప్రక్షేపణం ఇందులోని మూడు అక్షరేఖల క్షయవృద్ధి స్థాయిలు-వాటి పొడవులకు సంబంధించినంతవరకు-విభిన్న రీతులలో ఉంటాయి అందువల్ల మూడు ఆయతనాలను మూడు విభిన్న నియతులను అనుసరించి రూపొందించవలసి వస్తుంది. ఇందువల్ల మూడుఅక్షరేఖలు కలిసే చోట ఇవి చేసే కోణాలుకూడా విభిన్నాలుగా ఉంటాయి, (చూ *projection*)

triptych : ముప్పలక; పలకత్రయి

మూడు చిత్రాలు లేదా ఉల్బణ శిల్పాలను మడతబందులతో అతికిన ఒకసంపుటి; ఇందులోనిచిత్రాలు ఏకవస్తువుకే సంబంధించి ముడివడి ఉంటాయి. ఈ మొత్తపు ముప్పలకను ఎక్కడికి కావలసివస్తే అక్కడ అమర్చటానికి అనువైన వేదికాలంకృతిగా వాడుకోవటం జరుగుతుంది ఈ పలకలలో నడిమిదాని వెడల్పు, రెండు పక్కల ఉన్నవాటిలో ప్రతి దాని వెడల్పుకు రెండింతలుంటుంది అందువల్ల పక్క ఉండేవాటిని (వీటినే రెక్కలు, లేదా ఉదంచనములు అంటారు) మడత బందుల వద్ద వంచినప్పుడు, అవి నడిమిపలకను సంపూర్తిగా మూసివేస్తాయి ఇటువంటి అమర్పుబడిన పలకల సంఖ్యను బట్టి మడత పలక (*diptych* - రెండు పలకలుగలది) బహుఫలకము (మూడుకన్న ఎక్కువపలకలు-సాధారణంగా-అయిదు పలకలు కలది) అనేవి కూడా ఉన్నాయి వీటిలో మడతపలకను మడచి పుస్తకంలాగా పట్టుకొని పోవచ్చు ముప్పలకలో మధ్యనున్న ఫలకంలో చిత్రించటానికి ఉద్దేశించినదానిలో ముఖ్యవిషయం చిత్రితమై, పార్శ్వములలో ఆనుషంగిక విషయాలు చిత్రితములవుతాయి ఈ పలకల మొత్తాన్ని తెరచి ఒక వేదికనంటి దానిపై ఉంచటానికి తగిన అమరింపుకూడా ఉంటుంది ఆ వేదికియే పీండిక (*predella*) అని వ్యవహృతం ఈ పీండికకూడా చిత్రితంగానో, శిల్పితంగానో ఉంటుంది ముప్పలకవంటి ఇటువంటి వేదికాలంకృతులు చిత్రలేఖనంలో, మణికాచంలో, దారువులో, దంతంలో, లోహంలో నిర్మితమవుతు- బైజాన్టెయిన్ సామ్రాజ్యపు కాలంలో ఆ రాజ్యపు చర్చీలలోనూ, మధ్యయుగ పునరుజ్జీవన యుగాల కాలంలో పశ్చిమ యూరపులోని చర్చీలలోనూ సమధిక గౌరవాన్ని ఆర్జించాయి. ఇటువంటి పలకల చట్టాలు సుపరిష్కృత రీతిలో మలచబడటమో, స్వర్ణ

రంజితములు కావటమో, బహువర్ణ భూషితాలు కావటమో జరిగేది. ముప్పలకల రూపంలో ఎన్నో ప్రసిద్ధ కళాఖండాలు రూపొందాయి. వాటిలో యాండ్రియా మాంటెనా (1459) రచించిన 'సాన్ జెనో వేదికాలంకృతి', జియోవాన్ని దెల్లిని రూపొందించిన ఫ్రారి మెడొన్నా (1488) అనేవి గణనీయాలు. ఆధునిక యుగంలో మేక్స్ బెక్‌మాన్ 1937లో రచించినది 'నిష్క్రమణం' అనే ముప్పలక.

tristimulus values : ఉత్తేజకపు విలువలు.

వర్ణమాపకంలో వాడుకలో ఉన్న, పారిభాషిక పదం. వర్ణరంజితమైన ఒక ఉపరితలాన్ని వర్ణమాలా వర్ణోత్తేజకముల (ఉదా : ఎరుపు ఆకుపచ్చ, నీలము)-వివరణతో తెలియజేయుటంలో విశదములయ్యే స్ఫుటాంగాలు.



ముప్పలక దారుఫలక నిర్మితమైన వేదికాలంకృతి [420- 43']; కటలోనియా వాసియగు ఒక అజ్ఞాత చిత్రకారుని రచన ఇది ఇందలి ప్రముఖ చిత్రాలునూ, పింఠికయూ ఆంద్రూ మహర్షియొక్క జీవిత విశేషాలను రూపిస్తున్నాయి

triumphal arch : విజయతోరణం.

ప్రాచీన రోమనలు కల్పించిన సంస్మరణక వాస్తు నిర్మాణం యుద్ధంలో సాధించిన విజయానికి ఒక ప్రతీకగా దీన్ని వారు వెలయించారు. కాని తరవాత కాలంలో నగర వీధుల సౌందర్యాన్ని ఇనుమడింపజేసే సంకల్పంతో చాలా నగరాలలో వీటిని నెలకొల్పటం జరిగింది ఈ విజయతోరణాలలో రోమనల తోరణానికి(ఆర్చికి)గ్రీకుల వాస్తువులోని వివిధ రీతుల స్తంభాలను-ముఖ్యంగా కొరింతియన్ సంప్రదాయపు స్తంభాలను-జతపరచటం జరిగింది.

trompe l'oeil : నేత్రవంచన (వాదం)

'ట్రాంపీ లాయిల్' అనేది ఒక ఫ్రెంచి భాషాపదం. 'కండ్లను వంచించటం' అని దీని అర్థం. వాస్తవికత నిండి వెల్లివిరుస్తూ, చూసేవారికి అక్కడ రూపితములయినవి యధార్థవస్తువులేగాని వాటి చిత్రిత ప్రతిరూపాలు కావని భ్రమింపచేసే ఛాయాచిత్రక వాస్తవికత కలిగిన చిత్రణకు ఈ 'నేత్రవంచన' అనేది వర్తింపజేస్తారు చిత్రణలోని ఒక శైలికి (వాదానికి) దీనిని పేరుగా వాడుతున్నారు నేత్రవంచన అనే దానికే భ్రాంతివాదం అనే పర్యాయనామం కూడా ఉంది. యుస్టేట్లో ఇటువంటి శైలిలో 19వ శతాబ్దంలో రచనలు సాగించిన వారిలో ప్రముఖుడు విలియమ్ మైకేల్ హార్నెట్ (1848-1892). ఇరవయ్యో శతాబ్దంలో ఆటువంటి శైలిని అవలంబించిన అమెరికన్ చిత్రకారులలో ఆరాన్ బొహరోడ్ (1907 జ) సుప్రసిద్ధుడు

ఇరవయ్యో శతాబ్దంలో ప్రచలితమయిన జాలవాస్తవికతా వాదం అని వ్యవహృతమయ్యే ఒక వాదంలో 'ఛాయాచిత్రక' వాస్తవికత ఒక ముఖ్యలక్షణంగా పేరెన్నిక పొందింది. అధివాస్తవికతలోనూ ఇటువంటి



నేత్రవంచన విలియమ్‌మైకేల్ హార్నెట్ రచించిన 'సంగీతము, చక్కని అదృష్టము' [1888]. కాటికపై తైలచిత్రణం

ఛాయాచిత్రక వాస్తవికత తరచు చోటు చేసికోవటం ఉంది అనటానికి సాల్వడార్ డాలీ యొక్క రచనలలో కొన్నిటిని ఉదాహరణలుగా పేర్కొనవచ్చు.

నేత్రవంచన శైలిని తరచుగా భవనాలలో (ముఖ్యంగా బరోక్ శైలిలో నిర్మితములయ్యే వాటిలో) కొన్ని వాస్తు-అంగములను- స్తంభకుడ్యాలు, నిజమైన స్తంభాలు, భిత్తిశీర్షకములు చివరకు హర్మ్యశిఖరములను సైతం-వాస్తవంగా అక్కడ ఉన్నట్లు భ్రాంతిని కల్పించే రీతిగా చిత్రించటంలో చూడవచ్చు. ఇటువంటి చిత్రణ అత్యంత వాస్తవికమైన దృష్టి ప్రక్రమగతిలో సాగుతుంది. రేఫేల్ రచించిన 'ఏథెన్స్ విద్యాశాల' 'డిస్పూటా'ల వంటి విపులమైన అక్షిస్నములకు, వాస్తువిషయికములయిన అమరికలను చిత్రితములుగా చిత్రపురూపంలో తగినరీతిలో అమర్చటం కూడా జరిగింది ఒక పైకప్పు లోతట్టులో గాని, గోడ పైభాగంలోగాని ఉద్బంధనపు దృష్టిప్రక్రమగతిలో, వాస్తవికత రెస్సగా ద్యోతమై యుండేట్లు సాగిన చిత్రణను దేనినైనా ఒక రకపు 'నేత్రవంచన'పు చిత్రంగానే భావించవచ్చు. సిస్టేన్ దేవళంలో పైకప్పు లోతట్టున 1508లో ప్రారంభించి మైకేల్ ఏంజెలో రచించిన 'ప్రవక్తల, దివ్యవాణికల' మూర్తులును, నగ్నవిగ్రహాలునూ దృష్టిప్రక్రమ గతిలోని అతికుశలతవల్ల సాధించిన నేత్రవంచనకు చక్కటి లక్ష్యాలు.

trucage : కూటత.

నిజమైన వస్తువు కాకపోయినా, ఇతరులకు దానిని నిజమైనదిగా చూపి వంచించటం 'ట్రూకేజి' అనేది ఫ్రెంచిభాషా పదం.

trunk : మొండెం; కబంధం; స్కంధం.

T square or tee square : దండ చతురస్రం.

రేఖాకర్త వాడే ప్రాతిపదిక పరికరాలలో ఒకటి; పొడవుగా, చదునుగా ఉండేట్లు కల్పకంతోనో, దారువుతోనో నిర్మితమైన పరికరం దీని ఒక కడఅంచులో లంబరీతిగా అడ్డంగా జతపరచిన బద్ద ఒకటి ఉండటంవల్ల, ఇది చూడటానికి ఆంగ్లలిపిలోని **T** (టి) అనే అక్షరాన్ని పోలి ఉంటుంది. అందువల్లనే ఆంగ్లంలో దీనికి టి స్క్వేర్ (*T square*) అనే పేరు వచ్చింది వ్రాతబల్లయొక్క అంచుకు ఈపరికరపు అడ్డబద్దను ఆనించినప్పుడు రేఖిణిని సరిఅయిన స్థానంలో ఉంచి అంబరేఖనో, అనుప్రస్థరేఖనో, కావలసిన దానిని చక్కగా గీయటం వీలవుతుంది త్రికోణమును ఉపయోగించి కోణాలను గీయవలసినప్పుడు, దీని అడ్డబద్దను భూమిరేఖగా వాడవచ్చు.

tube : నాళిక

కళాకారులు ఉపయోగించటానికి తగి ఉండి, ముద్దపాకంలో ఉండే వర్ణాలను కలిగిన సంకోచ్య లోహసంచయిని 1840 నుంచి ఇది వాడుకలో ఉన్నది. రంగులను చెడకుండా నిల్వచేయటానికీ, ఆక్సీకరణకు లోనుగాకుండా కాపాడటానికీ, త్వక్కులు ఏర్పడకుండా కాపాడటానికీ, బాష్పీభవనాన్ని ఆలస్యం చేయటానికీ ఈ నాళికలు ఎంత

గానో ఉపకరిస్తాయి. తక్కిన విధాల సంప యనులు ఉన్నా వాటిని ఒకసారి మూతవేసి, ఏ కొద్దిగానో వాడినంతనే, అవి నాళికలలాగా రంగులను కాపాడలేవుకాబట్టి తగరంతో చేసిన నాళికలు చాలానాణ్యమైనవిగాలెక్కకువచ్చినవి.

ద్వితీయప్రపంచ సంగ్రామానికి పూర్వం మేలి లక్షణాల రంగులకు తగరపునాళికలనే తప్పని సరిగా వాడటం జరిగింది ఆ యుద్ధకాలం మొదలు తగరం తగినంతగా లభ్యపడక పోయినందువల్ల ఉన్న కొద్దితగరమును ఇటు వంటి నాళికలకే వినియుక్తం అవుతుంది అనే భయంతో చాలా దేశాల ప్రభుత్వాలు ఇటువంటి వినియోగాన్ని నిషేధించాయి అందువల్ల, సీసం, అల్యూమినియం, ఈ రెండిటి మిశ్రలోహం మొదలైనవాటిని తగరానికి బదులుగావాడి, నాళికలను తయారు చేస్తున్నారు ఇవిఅన్నీ కొన్ని సాంకేతిక కార ణాలవల్ల తగరంవలె వివిధంగానూ ఉప యోగ పడకున్నవి తగరపు నాళికలకు బదులుగా పాలీఎతిలీన్‌తో చేసిన నాళి కలనూ, ఒత్తుడుసీసాలనూ రంగులకై వాడటం జరుగుచున్నది. అయితే పైవాటిలో ఏవీ తగ రపు నాళికలాగా ప్రయోజనకారులు కావు చాలా చక్కగా తయారుచేసిన తైలవర్ణాలు నాళికలలో ఎంతకాలమున్నా వాటిరంగుచెడదు, కాని నీరుకలిపిన పూతరంగులు, బాష్పశీలక ద్రావణాలతో మేళవించిన పూతరంగులు మాత్రం నాళికలోఉంచిన తరవాత-అందునా ముఖ్యంగా నాళికను ఒకసారి తెరచి వాడిన తరవాత-క్రమంగా గట్టిపడటమో ఆరి పోవటమో పూర్తిగా సంభవిస్తుంది శిల్ప శాలోచితమై ప్రామాణికంగా భావించే ఇటు వంటి నాళిక 1"×4" ప్రమాణంలో, 37 ఘ.సెం మీ కు తగ్గని పూతరంగును కలిగి ఉండాలి. రెండు నాళిక అనేదికూడా ఒకటి ఉంది దీనిలో తెలుపురంగును మాత్రమే నింపుతారు. ఇది 1 1/2×6 అంగుళాల ప్రమాణం కలిగి, 150 ఘ సెం మీ కి తగ్గని పూతరంగు కలిగి ఉంటుంది. రమా రమి 1840 ప్రాంతాన విస్తువిక్రేతల మూల్య పట్టికలలో సంకోచ్యనాళిక అగ్రగణ్య స్థానమార్జించి శీఘ్రకాలంలోనే, అదివరలో పూతరంగులను ఉంచుకొనేక్లోమాలను ఆవలకు నెట్టివేసి వాటి స్థానాన్ని కైవసం చేసుకుంది ఇట్లా కళారంగంలో ఈ నాళిక ప్రవేశించ టాన్ని చారిత్రకంగా ఒక ప్రముఖ ఘట్టంగా పేర్కొనవచ్చు తరవాత కాలంలో కళాకారుల అలవాట్లలో ఎన్నో మార్పులకు ఈ నాళిక కారణమైంది పూతరంగులలో ప్రతిఒకదానిని తయారు చేసుకోవటానికై కొత్తరంగులను నూరుకోవలసిన దుర్దశనుంచి కళాకారుడు, ఈ నాళికవల్ల రక్షితుడైనాడు, వహనీయ ప్రలేపపేటికా, ఆరుబయలు చిత్రణలూ రూపొందటానికి ఇదే కారణభూతమైంది.

tube colour : నాళికావర్ణం

tufa : బొంతరాయి.

సరంధ్రం, అత్యల్ప స్ఫటికసంతతం అయిన ఒక విధపు సున్నపురాయి ప్రాచీ

నలు దీన్ని చిల్పానికై అప్పుడప్పుడు ఉప యోగించారు

turbid medium : ఆవిల మాధ్యమం

బురదనీటిలాగానే, కాంతిని తన ఘనరాసి అంతటినుంచీ విక్షేపించే పదార్థం ఏదైనా దానికి ఈ పేరు వర్తిస్తుంది విస్తృతార్థంలో అటువంటి ధర్మాన్నే ప్రకటించే ఏ పూత రంగుకైనా, వర్ణపదార్థానికైనా ఈ పేరును వాడుతున్నారు ఇది వర్ణవిజ్ఞానానికి సంబంధించిన విషయమేగాని, చిత్రకారుడి పరిభాషకు చెందింది మాత్రంకాదు

ఒక మాధ్యమంలో ఉన్న ఆవిలత (*turbidity*) యొక్క స్థాయిని, ఆ మాధ్యమం విక్షేపించే కాంతి పరిమాణాన్నిబట్టి నిర్ణయించవచ్చు ఆవిలతలోని వివిధ స్థాయిలను తెలియజేయటానికి పాలలో ఒక క్రమపద్ధతిలో నీటిని కలపటాన్ని ఒక సాధనంగా గ్రహించవచ్చు వాతావరణంలో ఆవిలతఉంది. వాయుగత దృష్టిప్రక్షమత అనేదాన్ని, వాతావరణపు ఆవిలతకు అనుకృతి అనిచెప్పాలి.

Turkey red . తుర్కీఎరుపు.

ఒక ఛాయ పేరు, గాఢంగా, సంపన్నమైన ఎరుపు వర్ణంతో దాదాపు కాలామణపు రీతిగా ఇది కనపడుతుంది ఇది ప్రామాణిక వర్ణంగా గుర్తింపు పొందలేదు.

Turkey umber or Turkey brown తుర్కీకపిశం.

తామ్ర బాహ్లికానికి పర్యాయనామం, బాహ్లికాలలోఅద్యుత్తమైన రకంగాపేరుపొందింది

turmeric . హరిద్రం.

సహజసిద్ధమైన ఒక రంగద్రవ్యం, పసుపుమొక్కయొక్క గడ్డలనుంచి ఇది తయారవుతుంది వర్ణద్రవ్యంగా పూర్వం దీనికి వాడుక ఉండేది ప్రస్తుతం ఇది ఆరీతిగా వాడుకలో లేదు,

Turnbull's blue తరన్ బుల్ నీలిమ.

ఒక ఆకాశనీలపు యౌగికం, ప్రషియన్ నీలిమ తయారీలో మధ్యంతర ఉపోత్పన్నంగా ఇది లభిస్తుంది


Turner's yellow : టర్నర్ పీతం; టర్నర్ పసిమి.

ఈ కాలంలో వాడుకలోలేని ఒక ప్రాచీన వర్ణద్రవ్యం ఉజ్జ్వలపీతంనుంచి, నారంగ వర్ణాల వరకు వేర్వేరు ఛాయాభేదాలలో ఇది లభిస్తుంది. రాసాయనికంగా ఇది సీసపు ఆక్సిక్లోరయిడు అల్పకాలంలోనే నలుపుగా పరిణమించటంవల్ల ఇది ఆదరణ కోల్పోయింది

turning tool సారె పలక.

తిరిగే కుమ్మరిసారెపై ఉంచే మట్టిముద్దకు గాని, సుధాపిష్టానికిగాని రూపకల్పన చేయ

దంలో సహకరించే ఒక పరికరం ఇది చాలా తీరులలో ఉంటుంది. అయినా అన్నిటికీ సర్వ సామాన్యంగా ఒక చేపిడీ, దానిలో నాటిఉండే ఒక ఉక్కుకడ్డీ ఉంటాయి. ఇక కడ్డీకి సం



సారె పలక

ధించబడిఉండే చదునైన ఉక్కువలకమాత్రం ఉద్దిష్టమయ్యే రూపకల్పనను అనుసరించి రకరకాలుగా ఉంటుంది. కాని ఆ తీరులలో మూడు మాత్రం ప్రముఖమైనవి 1 బాష్ప బిందువు పోలిఉండేవి 2 త్రిభుజం, 3 పరాంపలయంలాగా ఉండి, ఒక పక్కమాత్రం నిలువుదీరి ఉండేది

turnsole క్రోమకం.

సహజసిద్ధమైన ఒక రాజనీలపు రంగ ద్రవ్యం. యూరప్‌లో పెరిగే ఒక విధపు పొద్దుతిరుగుడుచెట్టు విత్తనాలనుంచి దీన్ని తయారు చేస్తారు మధ్యయుగంలోను, పున రుజ్జీవన యుగంలోను ఇది వాడుకలో ఉండినది

turn table తిరుగుడు బల్ల.
(చూ. modeling stand)

turpentine · కర్పూర తైలం, సర్జరసం; టర్పన్‌టయిన్.

వర్ణరహితమైన ఒక విధపు బాష్పశీలక ద్రావణం; కళాకారులు దీన్ని తైలచిత్రణంలో, విరళీకరిగా వాడతారు అది ఇంపైన వాసనతో ఉంటుంది. దీని బాష్పీకరణ గతి చాలా ఎక్కువ కావటంవల్ల చిత్రరచనా కృషులలో అత్యధికంగా వాడుకలో ఉంది. సాధారణ పరిస్థితులలో, అపాయకరమైన రీతిలో అది జ్వలనశీలం కాదు, ఆరోగ్యానికి భంగకరంకూడా కాదు. అయితే కొంతమంది వ్యక్తులకు మాత్రం ఇది తత్త్వతః సరిపడక శరీరంపై మంటకలిగిస్తుంది. వారిశ్రామిక రంగంలో దీని వాడుకను అవతలకు నెట్టి ఖనిజశీధువులు ముందుకు రాగలిగాయి. కొంతమంది కళాకారులు సైతం కర్పూర తైలానికి బదులుగా ఖనిజ ప్రత్యామ్నాయాలను ఎక్కువగా అభిమానిస్తున్నారు. మేలిరకపు కర్పూరతైలం, విక్రేతలచేత కర్పూర తైలపు స్వచ్ఛ నిర్యాసశీధువులు (*gum spirits*) అనే పేరుతో అమ్మబడుతున్నది ఇంతకన్నా చౌకగా దొరుకుతూ, ఎక్కువగా వాడకంలో ఉన్నది దారు కర్పూర తైలం (*wood turpentine*) అయితే దీని కన్నా తొలుతటిది విశిష్టతరం. దేవదారు వృక్షాల గీతవల్ల లభించే భారవంతమూ శ్యానమూ అయిన బాల్సమ్ తైలాన్ని అభివ వించి కర్పూరతైలాన్ని తయారు చేస్తారు యు. స్టే. లోని ఆగ్నేయ ప్రాంతంలో పంట

పైరుగా పెంచబడే 'పచ్చదేవదారు' వంటి వాటినుంచికూడా దీన్ని తయారు చేస్తారు శంకుఫలక (conifer) జాతికి చెందిన వృక్షాలనుంచి లభించే భారవంతములైన అన్ని రీతుల తైలయక్షధూపాలుకూడా కర్పూర తైలాలుగానే మొదట్లో వ్యవహృతములైనాయి. వెనిస్ కర్పూర తైలం, స్ట్రాస్‌బర్గ్ కర్పూర తైలంవంటి వాటిలో ఆ సంప్రదాయం నేడు కూడా కనపడుతున్నది.

ప్రాచీనులైన రోమనులకున్నూ గ్రీకులకున్నూ కర్పూరతైలం సుపరిచితమే. దాన్ని తయారు చేయటానికై దేవదారు తిండుకిని ఒక కటాహంలో ఉంచి, ఆ కటాహముఖంకు పై మూతగా గొర్రె తోలును కప్పి కట్టేవారు అట్లా కట్టటంలో ఉన్ని ఉండే భాగం కటాహపు లోవైపుకు ఉండేట్లు వారు జాగ్రత్తవహించేవారు అప్పుడిక ఆ మొత్తాన్ని మరగగాచి, ఆ తరవాత గొర్రెతోలును బయటకు తీసి పిండగా ఉన్ని నుంచి కర్పూరతైలం కిందికి పడేది అయితే ఆ ప్రాచీనులు దీన్ని చిత్రలేఖనంలో వాడిన వారుకారు. ఒకకర్పూర తైలమేగాదు, మద్యసారం మొదలైన తక్కిన బాష్పశీల ద్రావణాలలో సైతం దేన్నిగానీ కళాకారులు క్రీ.శ. 1400వరకు ఉపయోగించలేదు అభిషవన క్రియలోసులభపద్ధతులనుకనుగొన్న తరవాత చిత్రలేఖనంలో వాటికి వాడుక లభించింది

urpeth mineral : రేచక ఖనిజం

అత్యంత విషమయమై, ఉజ్జ్వలత కలిగిన పచ్చని ఒక వర్ణద్రవ్యం కొద్దికాలంలోనే ఇది నలుపుగా మారటంవల్ల వాడుకనుంచి ఇది అంతరించింది

turquoise green : వైడూర్య హరితం.

అల్యూమినియం, క్రోమియం, కోబాల్టుల భస్మాలను పండగాల్చటంవల్ల ఇది లభిస్తుంది. నీలివాక-ఆకుపసిమి రంగుతో స్పష్టతకు పేరొంది అరదుగా లభించే ఈ వర్ణద్రవ్యం మన్నిక గలది మార్తవ ప్రక్రియలలో దీనికి కొంత వాడుక ఉంది.

turret : వలభి

Tuscan red తస్కన్ శోణం

సుసంపన్న కాలారుణ రంజక వర్ణద్రవ్యం. పారిశ్రామిక రంగంలో దీనికి వాడుక ఉంది,

Tuscan school : టస్కన్ సంప్రదాయం.

ఇటలీలోని ఫ్లారెన్స్, సియెన్నా, పీసా, లుక్కా, అరెజ్జో నగరాలలో వెలసి, ఆయా నగరాల పేరులతో ప్రశస్తి కెక్కిన వివిధ కళా సంప్రదాయాలకు సమష్టి నామం.

tusche : కాలీయం; ద్రవఖటిక.

సిటితో బాగా మేళవించగల ఒక నల్లటి ద్రవపదార్థం. శిలాలేఖక ఖటికలోని వసామయ సాధనద్రవ్యాలే ఇందులోనూ ఉన్నాయి ఒక రాతిమీద లేదా ఫలకంమీద, తూలికతోగాని కలంతోగానీ ఒక రేఖాకృతిని

కల్పించటానికి శిలాలేఖనంలో ఉన్న వాడ తారు ఖటికవల్ల త్వరితగతిలో సాధించ వీలులేని ఘటనలను సృష్టించటానికి కాలీయాన్ని ఉపయోగిస్తారు అయితే తూలికతో గాని, కలంతోగాని రూపించిన రేఖలూ, చోట్లూ, అచ్చంగా నల్లటి రూపాలతో ముద్రణములను సృష్టిస్తాయేగాని, ఖటికను ఉపయోగించినప్పుడు వచ్చే పలుకువాటపు ఘటన అందులో కనపడదు లిప్త కౌశేయ యవనికా తైజసమును, కాలీయ లిప్త విధానమును తయారుచేయటంలోకూడా కాలీయాన్ని వాడతారు కౌశేయ లేఖనంలో యవనికను తయారుచేయటంలో ఈ పద్ధతికే ఎక్కువ ఆదరణ ఉంది. కాలీయాన్ని సిరా అని అనకూడదు రుజువులను తీయటానికి పనికి వచ్చే అచ్చుసిరాకే సిరా అనే పేరు వర్తిస్తుంది, (చూ *lithography ink*)

tusche – washout method

కాలీయ లిప్తపద్ధతి, కాలీయ ప్రధావన విధానం

కౌశేయ యవనికలోనూ, కౌశేయ లేఖనంలోనూ వాడుకలో వున్న ఒక సాంకేతికత దీనిలో యవనికపైనే నేరుగా ముద్రితములు కావటానికి ఉద్దేశించిన తావులను కాలీయంతో రూపించటం జరుగుతుంది. ఆ తర్వాత నీటిలో బాగా కలిసే ఒక బంకను పైపొరగా మొత్తపు యవనికపై పూస్తారు ఇటువంటి పూతకు సంపీడకాన్ని వాడతారు. కాలీయం వున్న తావులలో బంక వున్నా, అది కాలీయాన్ని అంటుకోదు, కాలీయంలోని పసాయనతవల్ల ఇటువంటిది జరుగుతుంది ఆ తరవాత ఆ యవనికను ఖనిజశిధువులతో కడిగివేస్తారు దీనివల్ల కాలీయం నీటిలో కరగటమూ, దానిపై ఉన్న బంకపొరకూడా దానితోపాటుగనే వెలికిపోవటమూ జరుగుతుంది కాని ముద్రితములు కానవసరంలేని చోట్లు మాత్రం బంకపూతతో చెక్కుచెదరకుండా ఉంటాయి. ఈ విధంగా రూపీకృతమయ్యే తావులుమాత్రం బయటికి కనబడుతూ, ముద్రణ సమయంలో, సంపీడకంవల్ల నెట్టబడి జాలరంధ్రంద్వారా వచ్చే పూతరంగువల్ల ముద్రితమవుతాయి వజ్రికాఛేదన పద్ధతిలో మాదిరిగానే ఈ కాలీయ లిప్త పద్ధతిలో కూడా, నీటిరంగులతో ముద్రణను సాగించే వీలులేదు నీటిరంగులలోని నీటిలో బంక కరిగిపోవటమే ఇందుకుగల కారణం ఈ కాలీయ లిప్త పద్ధతిలోగాకుండా, ముద్రణకు అవసరమైన తావులను నిండుగాగాని, పాక్షికంగాగాని శిలాలేఖన ఖటికవల్ల రూపొందించవచ్చుగాని, పట్టుగుడ్డపై ఖటికను అదుపులో వుంచుకోవటం చాలా కష్టసాధ్యం.

కౌశేయ తైజసాల తయారీకి అవలంబించే పద్ధతులలోకెల్లా ఈ కాలీయ లిప్త పద్ధతియే కౌశేయలేఖకులలో అత్యధిక సంఖ్యాకుల ఆదరాభిమానాలు ఎక్కువగా పొందింది ఈ పద్ధతిలో సాంకేతికతలోగాని ఘటనలో గాని వైవిధ్యానికి అవకాశం వుంది స్వచ్ఛందములు, అనిబద్ధములు అయిన చిత్రణములకు నేరుగా, స్వతస్సిద్ధంగా పునఃకల్పనను

సాధ్యంచేసే ప్రక్రియ ఇది. కాలీయాన్ని ఉపయోగించి చేసే ఒక తూలికా పరిమర్శన, శిలాఖటికతో చేసే ఒక ఆలోక గీత-ఇవి అన్నీ ముద్రాంకమున పూతరంగులో కనపడతాయి. రాస్ ఆస్తరం, శాటిక, లేదా సికతా పత్రంపై కౌశేయాన్ని పరచి దానిపై శిలాఖటికతో ఆలిఖించటంద్వారా తాంతవిత పరితలములనుకూడా ఇందులో పునఃకల్పన చేయవచ్చు. కాలీయమును పట్టించటానికి దంతకూర్చిక (*tooth brush*), దువ్వెన, ఇంకా తక్కిన వివిధ పరికరాలనుకూడా అవసరాన్ని బట్టి వాడవచ్చు కాలీయంతో బిందు వర్తనను, లేదా అవసేచనను జరపటం కూడా సాధ్యమే. యవనికకు బాగా గంజి పట్టించి వుంచినప్పుడు, ఈ కాలీయాన్ని సన్నని తూలికతోగాని, కలంతోగాని తీసుకొని పటలంపై సన్నటి రమ్యరేఖలను, జాలికావర్తనాన్ని రూపొందించే వీలవుతుంది.

twill canvas : *కర్ణికాశాటిక.*

చదరపునేతకు బదులుగా కర్ణరేఖారీతిలో సాగిన నేతకలిగిన శాటిక 18, 19 వ శతాబ్దాలలో-ముఖ్యంగా అమెరికాలో-చిత్రకారులు ఇటువంటి శాటికను ఎక్కువగా ఆదరించారు.

two-point prespeetive : *ద్విబిందుక దృక్క్రమగతి*

చూ : angular prespective.

tympanum : *తుంబుకము.*

వాస్తువిషయికమైన పారిభాషిక పదం. ఒక కిటికీకిగాని, ద్వారబంధానికిగాని పైనున్న అడ్డుదూలానికీ, అంతకుపైన ఉండే ఆర్చి రేఖకు మధ్య ఉండే ప్రదేశం.

type ¹ : *అర్ణిక, అర్ణం; టయిపు (టైపు)*

type ² *తీరు; రీతి; కోవ.*

type (print) ³ : *ముద్రారీతి*

type face : *అర్ణికాముఖం.*

type-high : *అర్ణోచ్చ్రకం, ఉన్నతార్ణకం.*

వాణిజ్య ముద్రణలలో తరచుగా వాడే అర్ణికల ఎత్తును, అంటే 0.9186 అంగుళపు ఎత్తును-కలిగిఉండే ముద్రణ దారుకాన్ని, లేదా ఫలకాన్ని తెలియజేసే పదం. ముద్రాంకాలకై వాడే ఇటువంటి లావుపాటి దారుకాలను ప్రామాణికపు చదునుపరుపుడు (*flat bed*) ముద్రణ యంత్రంలో ఉంచి ముద్రించ వీలవుతుంది. సమీనికా తక్షణం, దారుతక్షణంలో దారుకములు సాధారణంగా అర్ణోచ్చములుగానే చేయబడుతాయి.

typography : *అర్ణికాలేఖనం.*

కదల్చటానికివీలయ్యేఅర్ణికలనుఉపయోగించి ముద్రించే కళావిశేషం. ముఖ్యంగా అటువంటి ముద్రణలో అవలంబించే ప్రక్రాంతం,

సంధాన కౌశలం అనేవాటికే కళ అనేపేరు పరిస్ఫుటని చెప్పవచ్చు (అర్ణికలను అమర్చే ప్రక్రియయే సంధానమని వ్యవహృతం). ప్రకాంతమున ముఖ్యమైన ప్రక్రియాంశం. అర్ణికాముఖాన్ని (*type face*) నిర్ణయించుకోవ ఓంలో కనపడుతుంది. ఈ అర్ణికాముఖం అనేదానిలో ఉదీరం (*font*), పరిమాణం (*size*), అవలంబించే అంతరింపు (*spacing*) అనేవి చేరిఉన్నాయి ఇంతేగాక అక్షరవైఖరి కూడా దానిలోనే లెక్కకువస్తుంది. ఈ అక్షర వైఖరులలో ఋజుక (*Roman*), దక్షిణక (*Italic*), ప్రతిభాముఖ (*Bold face*) మొదలైన వైఖరులున్నాయి. 'ప్రక్రాంతం' అనే దానిలో ఆయా అక్షరాల రూపరేఖా విశేషమే (*configuration*) గాక, పుటలోని ముద్రిత పారవు నిడివి వెడల్పుల నిష్పత్తి, కడంచులకు అముద్రిత పారంతోను, ఆ కడ అంచులలో ఒకదానికి వేరొకదానితోను గల సంబంధం, పుటను ఒకటిగానో లేదా అందుకు మించిన పుటాంశాలు (*columns*)గానో విభజించటంలోని ఔచిత్యంకూడా చేరిఉంటాయి ఇటువంటి అర్ణికా ప్రక్రాంతంతో ముకిపడి, ముద్రిత పారంలోని లక్ష్యచిత్రణ (*Illustra ation*), దాని ఉనికీ ఉంటాయి ముద్రితపారంతో సమన్వయం పొందిన లక్ష్య చిత్రణకు ఆ ముద్రితపారంలో ఆద్యక్షరములను రమ్యరీతిలో తీర్చిదిద్దటాన్ని ఒక నిదర్శనంగా చెప్పవచ్చు

ఉపయోగించే తీరునుబట్టి అర్ణికలను, స్థూలరీతిలో రెండు వర్గాలుగా విభజించవచ్చు: 1 మూలముఖములు : ఇది వ్రాతప్రతిని ముద్రించటానికి సర్వసాధారణంగా ఉపయోగించేవి, 2 వికాశన ముఖాలు · వాణిజ్య కళలలో, శీర్షికలకు, ప్రకటన నినాదములకు, ఆటువంటివే అయిన ఇతరములకు. గ్రంథాల విషయంలో ఉపోద్ఘాతానికీ, అధ్యాయ శీర్షికలకూ ఇది వాడబడుతుంది వికాశన ముఖములు, ఎప్పుడ కూడా మూలముఖాలకన్నా ఎక్కువ ప్రస్ఫుటాలుగా ఉండి, ఎక్కువగా శైలీకరణ చెంది ఉంటాయి ఈ శైలీకరణ ఒక్కొక్క సమయంలో, ఒక విధమైన లిపి చిత్రణనుంచిఉత్పన్నమైనదికావచ్చు ద్రష్టలను ఆకర్షించే ఉద్దేశంతో ఈ వికాశనార్ణికాముద్రణ తరచుగా పెద్ద పరిమాణాలలో, ఎక్కువ అంతరింపుతో సాగుతుంది, ఇటువంటి అంతరింపు వల్ల అర్ణికాపంక్తుల మధ్య జాగా ఎక్కువగా వుండగలదు పంక్తుల మధ్యనేగాక పదాల మధ్యనుకూడ అంతరింపు ఇందులో ఎక్కువగానే ఉంటుంది.

కదల్చటానికి వీలయ్యే అర్ణికల సాయంతో ముద్రణచేసే ప్రక్రియను మొదటిసారిగా 15వ శతాబ్దంలో జోహాన్ గూటెన్‌బెర్గ్ పరికల్పించాడు అంతతో గ్రంథాలను వ్రాతమూలకంగా రూపొందించే పని ఒక్కసారిగా అంతరించింది, అచివరలో అచ్చుదిమ్మెలతో గ్రంథాలను ముద్రించే పనికిన్నీ అంతటితో స్వస్తి చెప్పడం జరిగింది కాలక్రమేణా, ఈ కదలిక అర్ణికల పద్ధతిలోకూడా పరంపరగా అభివృద్ధికరాలైన మార్పులువచ్చి,

చివరకు అన్నిటికీ తలమానికంగా అర్ణికా సంధానాన్ని సాగించే యంత్రాలే పరికల్పితములైనవి ఏకార్ణికా (*monotype*) రేఖార్ణికా (*linotype*) యంత్రములు ఈ శతాబ్ది మలుపులో పరిపుష్టతను ఆర్జించాయి. అర్ణికల చేయమరికకన్నా, ఎంతో ఎక్కువ వేగంతో, ఎక్కువ పొడవున ఈ యంత్రాల వల్ల అమర్చటానికి వీలవుచున్నది ఇందు వల్లనే ప్రామాణికాలైన చిన్న తీరుల అర్ణికలను అచ్చంగా యంత్రంచేతనే సంధానించటం ఈ కాలంలో పరిపాటి అయింది అంతగా ఎక్కువగా వాడుకలో ఉండని పెద్ద అర్ణికలను-వికాశనాదులకై ఉపయుక్తమయ్యే వానిని-నేడుకూడా చేతితోడనే అమరుస్తున్నారు.

Tyrian purple : తైరీయ ధూమ్రం.

రోమన్ యుగంలోను, తదనంతరమున కూడ కొంతకాలంవరకు వాడుకలో ఉండిన ఒక సుప్రసిద్ధ ధూమ్రవర్ణం. కొన్ని విధాల బొచ్చె చేపలనుంచి దీన్ని తయారు చేసేవారు. ప్రస్తుతం దీనినే పోలిన సంయోజిత వర్ణ ద్రవ్యాలు లభించటంవల్ల ఈ ధూమ్రం వాడుక నుంచి తొలగిపోయింది

Tyrolean green earth : తైరోలీయ హరితమృత్తిక.

హరితమృత్తికలలో వ్యాపారరీత్యా మేలు రకాలుగా పేరుపొందిన వాటిలో ఒకటి

U

U-gouge : చూ **gouge**

ultraism అతిమాత్రతా వాదం.

అంతకు పూర్వం వ్యాప్తిలో ఉన్న సాంప్రదాయిక, పాండితీయ సిద్ధాంతాలను వ్యతిరేకిస్తూ ఇరువయ్యో శతాబ్దంలో కళా ప్రపంచంలో బయలుదేరి విజృంభించిన తీవ్ర వాద భావనలకు అన్నిటికీ కలిసికట్టుగా వాడే పదం. యథార్థంగా ఇది సాంప్రదాయికతా వాదులు, తీవ్రవాదాలపట్ల తమకుగల నిరసనను తెలియజేయటానికి వాడిన పదమేగాని, నిష్పాక్షికంగా, అర్థవిచారణచేసి, వాడినది మాత్రం కాదు.

ultramarine ash. అతిసాగరిక భస్మం.

అతి సాగరిక నీలాన్ని తయారు చేయటంలో ఉపోత్పన్నంగా లభించే ఒక వర్ణ ద్రవ్యం. దుర్బలమై, తటస్థమైన ధూస

రపువాకగల నీలపు వర్ణంగలది ఇది మన్నిక గల నీటిరంగు వర్ణద్రవ్యంగా దీనికి కొంత వాడుక ఉంది

ultramarine blue : *అతిసాగరిక నీలిమ.*

ఒక విధమైన నీలవర్ణ విశేషం దీని బాహ్యస్థాయి, ఉజ్జ్వలమైన మధ్యమ నీలం (కొందరు దీన్ని అచ్చనీలం అనికూడా అంటారు) ఇది బాహ్యస్థాయిలో చెప్పదగినంతగా ఆకుపసిమివాకగా గానీ, ధూమ్రపు వాకగాగానీ ఉండకనే, అంతస్థాయిలోమాత్రం చాలావరకు ధూమ్రపువాకగాను, లేదా తద్రూప ఆకుపసిమివాకగాను ఉండగలదు. ఇటువంటి గుణవిశేషం తక్కిన చిరస్థాయి నీలిమలలో దేనిలోనూ కనపడదు అతిసాగరిక నీలిమ ఒక ఉద్మాన ఉత్పన్నం. సారణిచిత్రణ లన్నిటా ఇది చిరస్థాయిగానే వర్తిస్తుంది కాని సద్యస్కంలో మాత్రం వాడబడదు. దీనితో జరిపే చిత్రణపై ఒక బంధకమో, పటలమో ఉండి దాన్ని రక్షించకపోతే, వాతావరణంలోని ఆమ్ల కాలుష్యాలవల్ల ఇది దెబ్బ తినే అవకాశం ఉంది. కాబట్టి సద్యస్కము లకు ఇది పనికిరాదు

పూర్వకాలం ఈ అతిసాగరిక నీలిమను ఇంద్రనీల మణులనుంచి తయారుచేసేవారు పాశ్చాత్య దేశాలలో దీని తయారీ, 12వ శతాబ్ది తరవాతనే, సాగిందని తెలుస్తున్నది. అంతకు ఆరు శతాబ్దాల పూర్వంనుంచే ప్రాచ్యదేశాలలో అది విరివిగా తయారయ్యేది. ఇటలీదేశపు భాషలో ఈ అతిసాగరిక నీలిమను అజ్జు రో ఒల్ట్రేమారినో (సముద్రాలకు అవతలనుంచి వచ్చే నీలిమ) అని వ్యవహరిస్తారు మొదట్లో ప్రాచ్యదేశాలైన ఆఫ్ఘనిస్తాన్ మొదలైన వాటినుంచి ఈ నీలిమ ఇటలీకి పోయేది కాబట్టి ఆపేరు దానికి కలిగింది ఇంద్రనీలమణినుంచి ఈ రంగును అతిక్లిష్టపు ప్రక్రియవల్ల ఆకాలంలో సాధించేవారు అప్పటి స్వచ్ఛమైన అతిసాగరిక నీలిమ–ప్రలేపన ద్రవ్యాలన్నిటిలో – విపరీతమైన ఖరీదుతో ఉండేవి ఒక్కొక్కప్పుడు తూకంలో ఒకపాలు అతిసాగరిక నీలానికి రెండుపాళ్ళ బంగారంకూడా ఇవ్వటం జరిగేది ఈ రంగును ఆ కాలంలో మహారాజులు మాత్రమే తయారు చేయించుకోగలిగేవారు తమ దగ్గర పనిచేసే చిత్రకారులకు వారి అవసరాలనుబట్టి కొద్ది ప్రమాణాలలో ఆరంగును ఆ మహారాజులు పంచి ఇచ్చేవారు. ఈ రంగులలో ఏకొద్దిగానైనా తాము మిగుల్చుకోవాలనే దురాశతో చిత్రకారులు, ఈ రంగును వాడిన తూలికలను నీటిలో మాటిమాటికీ కడిగి, ఆ తరవాత ఆ నీటినుంచి ఏరవంత రంగునో సాధించి దాచుకొని తమ స్వంతరచనలకు వాడుకొనేవారు. చాల విలువగల చిత్రాలకు మాత్రమే ఈ రంగును ఆ కాలంలో వాడేవారు. సాధారణపు చిత్రాలకు తక్కువరకపు నీలిమలనే ఉపయోగించేవారు.

కృత్రిమపు అతిసాగరికనీలిమను తయారు చేయటానికి యాదృచ్ఛిక పరిశీలనలు తోడైనాయి వీటిలో మొదటిదానికి లిఖితరూపాన్ని

ఇచ్చినవాడు గెటే మహాకవి (1787) సిసిలీ దేశంలో సున్నపురాతిని కాల్చే బట్టీలలో, వాటి పైభాగంలో, ఒక విధపు నీలిరంగు అట్టగా తయారవుతుందనీ, దాన్ని స్థానికులు నీలిరంగుకోసం వర్ణ ద్రవ్యంగా వాడతారనీ ఆయన ఒకరికి తెలియజేశాడు ఆ 18వ శతాబ్ది అంతానూ, 19వ శతాబ్ది ఆరంభం లోనూ అనుకోకుండా సాగిన కొన్ని పరిశీలనలు ఇందుకు సహకరించాయి సోడియమ్ కర్బనితం (సోడాఉప్పు)ను తయారుచేయటానికి 1791 మొదలుగా ఉపయోగించే 'లెబ్లాంక్' ప్రక్రియకు సంబంధించినవి ఈ పరిశీలనలు. ఆ ప్రక్రియలోని కొలుముల పైభాగంలో, అతిసాగరిక నీలిమను అన్ని విధాల పోలిన ద్రవ్యం అట్టలు గడుతున్నట్లు యాదృచ్ఛిక పరిశీలనలవల్ల స్పష్టమైంది ఈ పరిశీలనలను ప్రాతిపదికలుగా గ్రహించి, ఫ్రాన్స్, జర్మనీలలోని రాసాయనికులూ, వర్ణకారులూనూ, అతి సాగరిక నీలిమను సంయోజితం చేసే పద్ధతికోసం అన్వేషణ సాగించారు అయితే అతి సాగరిక నీలిమలో అంతర్భూతమై ఇనుము ఉంటుందనే అపోహ వల్ల వారు కృతకృత్యులు కాలేకపోయారు 1806లో డెసోర్మెస్ క్లెమెంటు అనువారలు, అతిసాగరిక నీలిమను నిర్దేశించి అందులో గంధకం, సోడాఉప్పు, సిలికా, అల్యూమినాలు చేరిఉంటాయని నిర్ణయించారు. 1814లో యన్. ఎల్ వాన్ క్వెలిన్ అనే అతడు దీనిని ధ్రువపరచాడు.

దీనినంతా గమనించిన వర్ణనిర్మాతలు సరి అయిన ప్రోత్సాహం లభించే పక్షంలో వైజ్ఞానికుడెవడైనా అతిసాగరిక నీలిమను సంయోజిత ప్రక్రియలో రూపొందించగలడనే నిర్ణయానికి వచ్చారు అటువంటి భావనకు ఫలితంగా, ఫ్రాన్సు దేశంలోని జాతీయ పారిశ్రామిక ప్రోత్సాహక సంఘం కిలోగ్రాము 1కి గిటుబాటు విలువ 300 ఫ్రాంకుల మించని రీతిలో, అతిసాగరిక నీలిమను సంయోజిత రీతిలో ఉత్పత్తిచేసే ప్రక్రియను రూపొందించే వైజ్ఞానికుడికి 6,000 ఫ్రాంకులు బహుమతి ఇవ్వగలమని ప్రకటించింది (నవంబరు, 1824) అప్పుడు అటువంటి దానిని తాను కనుక్కొన్నట్లురుజువుచేసిన జె బి గ్విమెట్‌కు 1828 డిసెంబరులో ఆ బహుమతి ఇవ్వడం జరిగింది అయితే యథార్థానికి ఈ విధానాన్ని 1826లోనే అతడు కనుక్కొని, అతిసాగరిక నీలిమను తయారు చేశాడు కాని ఆ ద్రవ్యాన్ని తమ చిత్రాలలో వాడి ఫలితాలను తనకు తెలియజేయవలసిందిగా కోరుతూ కొందరు ప్రసిద్ధ చిత్రకారులకు ఒక్కొక్కరికి కొంతరంగును గ్విమెట్ అందజేశాడు వారి నివేదికలు తనకు పూర్తిగా నమ్మకం కలుగజేసిన తరవాతనే గ్విమెట్ దానిని బహుమతికై పంపాడు బహుమతిని అందుకొన్న తరవాత కూడా ఈ నిర్మాణ ప్రక్రియను గ్విమెట్ చాల గోప్యంగా ఉంచాడు ఇంతలో ఈ ప్రక్రియను గురించి ఏమీ తెలియకుండానే స్వతంత్రంగా ఒక అన్వేషణను సాగించి, జర్మనీదేశంలో తీబిన్‌జెన్ నగర నివాసి

అయిన క్రిష్టియన్ గ్మేలిన్ అనే అతడు అతిసాగరిక నీలిమను కృత్రిమంగా తయారుచేసే ప్రక్రియను ఒకదాన్ని ప్రకటించాడు ఆ తరవాత వెంటనే మరికొందరుకూడా ఇటువంటివే అయిన ప్రక్రియలను వెల్లడించారు ఈకృషికి ఫలితంగా 1880 లలో యూరపు అమెరికాలలో చాలా ప్రదేశాలలో కర్మాగారాలను నెలకొల్పగా, అతిసాగరిక నీలిమ విరివిగా తయారై పరిశ్రమలలో, కళలలో సర్వసాధారణమైన వాడుకలోకి వచ్చింది ఒక్క అతిసాగరిక నీలిమమాత్రమేకాదు; ప్రష్షియన్‌నీలిమ, థాలోసియానిన్ నీలిమ అనేవికూడా ఈతీరుననే కొన్ని యాదృచ్ఛిక ఘటనల సాయంతోనే ఆవిష్కృతాలైనాయి.

ultramarine green : *అతిసాగరిక హరితం.*

సంరచనలోనూ, ఉత్పాదనరీతిలోనూ అతిసాగరిక నీలిమతో చాలా సామ్యం కలిగిన పాండుర హరితం 1828లో జర్మనీలో దీన్ని కనుక్కొన్నా, ప్రజాదరణను ఏనాడు ఇది విస్తృతంగా పొందలేదు. అయినా చౌకబారు నీటిరంగులలోను, తైలవర్ణాలలోను ఇప్పుడు కూడా దీనికి కొంత వాడుకఉంది

ultramarine violet : *అతిసాగరిక రాజనీలం.*

చాలా దుర్బలమైన ఒక వర్ణద్రవ్యం, అది పొడిగా ఉన్నప్పుడు పాండుర లావెండ్రవర్ణంగానూ, తైలంలో కలసి ఉన్నప్పుడు చీకటి నలుపుగానూ, కొంత మందరీతిలో కనపడుతుంది. అతిసాగరిక నీలిమకూ దీనికి వర్ణద్రవ్య ధర్మాలలో సామ్యం ఉంది

ultraviolet : *అతినీలలోహితం*

ultraviolet light : *అతినీలలోహితకాంతి*

దృష్టిగోచరమయ్యే వర్ణమాలలో ఒక చివర ఉండే రంగుకు అవతలివైపున ఉండే అగోచర కాంతిభాగం, దృష్టిగోచరమయ్యే కాంతియొక్క తరంగదైర్ఘ్యాలకన్నా, అతినీలలోహిత కాంతియొక్క తరంగదైర్ఘ్యాలు కురచగా వుంటాయి అతినీలలోహిత వికిరణాలను కలిగిఉన్న కాంతి ఆక్టినిక ధర్మం కలది; అంటే అదికూడా కాంతిరాసాయనిక ప్రతిచర్యలను-వర్ణద్రవ్యాలూ రాగద్రవ్యాలూ రంగువెలిసిపోవటం, పూతరంగులో విదురత వ్యాపించటం, కాంతిలేఖన పత్రంపైగాని పటలంపైగాని ప్రతిచ్ఛదం ఏర్పడటం మొదలైన వాటికి దారితీసే ప్రతిచర్యలను-ఉత్పన్నం చేయగలదు పరిశోధనశాలలో పరిత్వరిత శోధన ప్రక్రియలలో సముచిత అతినీలలోహిత కాంతిప్రభవాలనుఉపయోగిస్తారు నేరుగా వచ్చిపడే సూర్యకాంతిలో ఉండే అతినీలలోహితాంశం, కార్బనికమైన ప్రలేపద్రవ్యాలను నిర్మూలించే శక్తి కలది అందువల్లనే సాధారణంగా ఒక కళాకారుడు వాడే ద్రవ్యాలలో చిరస్థాయిత ఎంతగ ఉండగలదనటం-ఆ ద్రవ్యాలను ఉపయోగించి-నిర్మించిన-కళాఖండం ఇంటి నాలుగుగోడల మధ్యన పరివ్యాప్తమయ్యే సూర్యకాంతిలోగానీ, కృత్రి

మపు కాంతిలోగానే ఉండవలసి ఉంటుంది అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకొనే నిర్ణయించడం జరుగుతుంది

ultra-violet ray : *అతినీలలోహిత కిరణం.*

umber : *తృణమణి, అంబరు, బాహ్లీకం.*

ఒక గోధుమరంగు వర్ణద్రవ్యం ఇందుకు సంబంధించి కళాకారుడికి పనికివచ్చే రెండు ప్రధాన-వర్ణాలు-ఆమ తృణమణి, తప్తతృణమణి లభిస్తున్నాయి ఇవి మట్టిరంగులు, ఇందులో మాంగనీజు భస్మమేగాక ఇనుప భస్మంకూడా చేరిఉంటుంది ఆమతృణమణి చల్లటి ఆకుపసిమివాక గోధుమరంగుతో ఉంటుంది. తప్తతృణమణి నలుపుముదిరిన ఎరుపువాక గోధుమరంగుగా ఉంటుంది ఈ రెండింటికి మంచి నిగూహన శక్తి ఉన్నది అయితే ఆమతృణమణి కన్నా కొంతఎక్కువ పారదర్శకత కలది తప్తతృణమణి రెండు కూడా చిరస్థాయులే, రెండింటిలోనూ ఉత్కృష్ట వర్ణధర్మాలున్నాయి తెలుపుతో కలిపి వాడినప్పుడు ఈ రెండింటి-ల్లనూ స్వచ్ఛ, విభిన్న వర్ణచవులను పెక్కింటిని సాధించవచ్చు తైలంతోకలిపి ఈ రెండింటిని వాడితే అసిత స్థాయిమిశ్రమాల సువ్వపాటుకు అది దారితీయవచ్చు ఇవి రెండునూ, తైలంలో అతితీవ్ర శోషణులుగా ప్రవర్తించి, పటిష్ఠ, నమనీయ, చర్మసగుణ పటలాలను ఏర్పరుస్తాయి అందువల్ల వీటిని నిండు వటిమతో అధఃశ్చిత్రణలకు వాడరు. అధశ్చిత్రణకు నమనీయములైన ఇట్టివాటినివాడినప్పుడు, అధిచిత్రణకు తక్కువ నమనీయత కలదానిని వాడితే చిత్రానికి చేటు వాటిల్లగలదు.

అతి ప్రాచీన కాలంనుంచీ వర్ణద్రవ్యంగా తృణమణి వాడుకలో ఉండేదనటంలో సందేహానికి తావులేదు కాని పునరుజ్జీవన యుగ ఉత్తరార్ధానికి పూర్వం దీని వ్యాప్తి విస్తృతంగా ఉన్నట్లు కనపడదు. మంచి రకపు తృణమణి సైప్రస్ దీవిలో లభిస్తుంది దానినే సైప్రస్ తృణమణి, లేదా తుర్కీ-తృణమణి అంటారు.

under colour : *అధోవర్ణం*

undercut : *ఎగుడుదిగుడు.*

underglaze : *అధోద్యుతికం.*

మార్దవ ప్రక్రియలలో ఒక పారిభాషిక పదం మృత్తికారూపానికి పారదర్శక ద్యుతికమును ఉపరితలంలో పట్టించటానికి పూర్వం పట్టించే వర్ణానికి ఈ పదం వర్తిస్తుంది

underpainting . *అధశ్చిత్రణ*

అధిచిత్రణకు లేదా తుదిపూతకు దిగువన లిప్త ఉపరితలంపైన ఉండే మొదటిరంగు పొర లేదా రంగుపొరలు ఒక తెల్లటి భూమికను భవితం చేయటానికి ఉపయోగించే నిపీతం మొదలుగా, ఒక పారదర్శకపు ద్యుతికంచే చిట్టచివరకు కప్పబడే పలుపొరల వరి

తలంపరకు పెచ్చు తీసుల అధశ్చిత్రణ వాడు కలో ఉన్నది సంరచనను, వర్ణఘటనలను వినిర్మించటానికై మార్గదర్శిగా ఉపకరించటానికి, మొదటిరంగు పొరను తనూకృత తైల వర్ణాలతో మరుగుపరచవచ్చు.
(చూ abbozo, Macchia ebauche, grisaille)

underpainting white or textural white అధశ్చిత్రణ శ్వేతం లేదా తాంతవ శ్వేతం.

ఒక చిత్రానికి విస్ఫుట సాంద్రలేప స్పర్శలు సమకూర్చటానికిన్నీ తాంతవముల వినిర్మించటానికిన్నీ వాడటానికై ప్రత్యేకరీతిలో తయారుచేసే ఒక తైలప్రలేపం 1950లలో యు స్టే లో ఇది విస్తృతమై, పొందు నాళికలలో అమ్మకానికి లభిస్తున్నది వివిధ విక్రయశాలలలో దొరికే ఈ అధశ్చిత్రణ శ్వేతంలో చేరివుండే సాధక ద్రవ్యాల వివరాలు దాని నిర్మాతలకు మాత్రమే తెలుసు వాటి చిరస్థాయిని గురించిగాని, వాటిలో ప్రతిఒకటీ స్వయంగా గాని, లేదా నూనెరంగులతో కలిసి నప్పుడుగాని ప్రదర్శించే ప్రవర్తన ఫలితాన్ని గురించిగానీ సమాచారమేమీ తెలియటంలేదు పెచ్చులు పెచ్చులుగా ఉండే ఈ తెల్లరంగు మూడుపాళ్ళనూ, ఒకపాలు తుత్తుగాగవు లేదా టిటేనియవు అండకిలలవు తెలుపుతో కలిపి, విస్ఫుట స్పర్శలకు అనువైన సాంద్రదాయిక పు తెలుపును రూపొందిస్తారు

undertint అంతచ్ఛవి.

(చూ : veil)

undertone అధస్థాయి.

ప్రసారిత కాంతి సాహాయ్యంతో ఒక వర్ణ ద్రవ్యాన్ని వీక్షించినప్పుడు వేద్యమయ్యే వర్ణ ఘటన తెలుపుచే తనూకృతం చేయబడిన ప్పుడు ఒక పూతరంగులో లేదా వర్ణద్రవ్యంలో కనపడే వర్ణలక్షణ విశేషానికికూడా ఈపదం వర్తిస్తుంది తనకుండే బాహ్యస్థాయికన్నా వేరే వర్ణలక్షణాలను ఒక వర్ణద్రవ్యపు అధస్థాయి కలిగి ఉండవచ్చు, ఉదాహరణకు మాంజిష్ఠ ఘనారుణం, నీలివాకను అధస్థాయిగా కలిగిఉంది కోబాల్టు పసిమి తైలవర్ణం క్లాంత శ్యావ బాహ్యస్థాయి కలిగిఉంటుంది కాని దాన్ని చదునుగా సన్నపొరగా పరచి నప్పుడు పారదర్శకమైన బంగారు, పసిమి రంగును పొందుతుంది, తద్విన్నం మూడు వర్ణఘటనలను ప్రదర్శించ గిలుగుతున్నది అవి. 1. ఒక మహోగనీ బాహ్యస్థాయి 2. ప్రసారితకాంతివల్ల చేకూర్చే ఉజ్జ్వలన్నారంగ అధస్థాయి, 3 తెలుపుతోకలిపి ఉపయోగించేటప్పుడు వ్లవనికా పాటలవు అధస్థాయి. తక్కిన వర్ణద్రవ్యాలలో-కాడ్మియములు మొదలైన వాటిలో, తెలుపుతో కలిసినప్పుడు కనపచ్చే అధస్థాయి, బాహ్యస్థాయిలోని వర్ణలక్షణాలనే కలిగి ఉన్నది.

unholy అసంస్కృతం

unlettered proof, proof before letter : అనాలిఖితపు ఋజువు.

unreversed : అవిపర్యాయ.

unsized paper : గరుకు కాగితం.

upper cloth . ఉత్తరీయం; పైవస్త్రం.

uranium yellow : యురేనియం పసిమి.

యురేనియం లోహపుభస్మం ఇది ఉజ్జ్వలపు పసిమిరంగు కలిగి మన్నిక కలిగిన వర్ణద్రవ్యం దీని ఖరీదు చాలా ఎక్కువ కావటం వల్ల దీని వాడుక చాలా తక్కువ,

V

vacuum · నిర్వాతం; శూన్యభూమి.

value . విలువ మూల్యం

తెలుపునుంచి గోధుమవరకు క్రమంగా మారే ధూసరముల శ్రేణికా నియతిలో కాంతితా వస్థాయికి, కళాకారుడు వాడే పారిభాషిక పదం ఈ విధంగానే ఛాయాభిన్నాలకు కూడా విలువ గట్టవచ్చు శ్యామతరమైన వర్ణాలు విలువలో తక్కువరకపువిగా లెక్కించబడతాయి అటువంటి వాటినే తక్కువ కీలకంలో ఉన్నవనీ అంటారు. విలువనే వైజ్ఞానికులు 'కాంతిత' అని వ్యవహరిస్తారు

Van Dyke brown : వాన్ డైక్ కపిశం

18వ, 19వ శతాబ్దాలలో విస్తృతాదరణను ఆర్జించిన ఒక గోధుమమట్టి రంగు, కాని తమ చిత్రాలకు చిరస్థాయిత్వను ఆశించే కళాకారులు ఎవరూ దీనిని ఇప్పుడు ఆదరించటంలేదు సాధారణంగా మట్టిరంగులోఉండే కార్బనిక భస్మాలూ, సిలికేటులూగాక, ఈ వాన్ డైక్ కపిశంలో చెదారం (*humus*) కూడా కొంత శాతం కలసి ఉంటుంది. ఇందువల్ల అటువంటి కపిశాన్ని పూతరంగుగా వాడినప్పుడు వర్ణస్థిరత లోపించి, తైలవర్ణాలలో నెరియలు ఏర్పడటమూ, నీటిరంగులు త్వరగా వెలిసిపోవటమూ, తద్వారా సంభవిస్తాయి. ఒకప్పుడు ఈ వాన్ డైక్ కపిశం అసాధారణ స్వచ్ఛతతో, సుద్దపాటులేని రంగుగా పేరుపొందింది కాని దానిలోని కొన్ని లోపాలవల్ల దాని స్థానాన్ని ఈనాడు పారదర్శక కపిశమూ, తప్తస్విన్నమూ- ముఖ్యంగా మిశ్రమములందు-ఆక్రమించాయి.

వాన్ డైక్ కపిశంతో మిశ్రితమయిన మరకత హరితాన్ని ఒకప్పుడు ఒక మంచి పూత రంగుగా భావించారు కాని ఈనాడు దానికి బదులుగా తాలోసియానైన్ నీలిమతో చేర్చిన తప్తస్విన్నం వాడుకలోకి వచ్చింది. కాసెల్ మృత్తిక (దీనినే కోలోన్ మృత్తికఅనికూడా అంటారు) అనేది వాన్ డైక్ కపిశాన్ని చాల వరకు పోలిఉంటుంది వాన్ డైక్ కపిశం లోనే ఒక రకానికి చెందింది రూబెన్స్ కపిశం.

Van Dyke red : వాన్ డైక్ శోణం.

ఉజ్జ్వలమై గోధుమవాక రంగునుంచి ఎరుపువాక కపిశంవరకు రంగుమార్పులు కలిగిన ఒక వర్ణ ద్రవ్యం. రాసాయనికంగా తామ్రఫెర్రో సయానైడు అని ఇది ప్రశ్వ

హ్రుతం. ఇది విషమయమేగాక, దీని స్థిరత కూడా సందేహాస్పదం కావటంవల్ల దీని వాడుక విరివిగా లేదు

Van Dyke umber . *వాన్ డైక్ బాహ్లీకం*

తప్త బాహ్లీకంలో ఒక రకానికి చెందింది వాన్ డైక్ కపిశానికి ఇది చాలా సన్నిహితంగా ఉంటుంది.

vanishing point : *తిరోధానక బిందువు; తిరోభవత్ బిందువు*

రేఖాగత దృష్టి ప్రక్రమతలో సమాంతర రేఖలుగా సంభావితములయ్యే రెండు లేదా అంతకు మించిన రేఖలు చక్రవాళరేఖపై అనంతదూరంలో సముపగమించేఒకబిందువు. ఇట్లా ఒక తిరోధానక బిందువు దగ్గరను సముపగమించటం అనే ధర్మం-రైలుపట్టాలలాగా సమాంతరాలుగా అమరిఉన్న వాటి గతిని, వాటిపై ఒక నిర్దిష్ట స్థలంనుంచి పరికించినప్పుడు అవి అతిదూర చక్రవాళరేఖపై ఏదో ఒక బిందువువద్ద సంగమించేట్లు దృష్టివేద్యం కావటం అనే - అనుభవసిద్ధ దృగర్థంపై ఆధారపడి ఉన్నది ఒక చిత్రపు సంరచనలోని అక్షాల కుదిరికతీరు, వాటి సంఖ్య-అనేవాటిని అనుసరించి దృష్టిక్రమతలో లిఖితమయ్యే ఒక ఆలేఖనంలో ఒకటి లేదా అంతకుమించిన తిరోధానక బిందువులు ఉండవచ్చు. ఇటువంటి బిందువులు అన్నీ చక్రవాళరేఖపైనేగాని, లేదా చిత్రతలానికి అవతలవైపున ఉండే ఆరేఖయొక్క పొడిగింపుపైగానీ ఉండి తీరుతాయి తిర్యక్ దృష్టిప్రక్రమగతిలో-అంటే విహంగదృష్టిలోగాని, కీటక దృష్టిలోగాని-ఆలిఖితమయ్యే ఒక దీర్ఘచతురస్రక ఘనవస్తువు, మూడు తిరోధానక బిందువులు కలిగి ఉంటుంది అయితే ఆ బిందువులలో ఒకటి మాత్రం చక్రవాళరేఖపై ఉండక, దానికి దిగువనో, ఎగువనో (అంటే విహంగదృష్టిలోని ఆలేఖనంలో దిగువను, కీటక దృష్టిలోని ఆలేఖనంలో ఎగువను) ఉంటుంది (చూ: *Linear perspective, perspective*)

vaporization casting *బాష్పీభవన నిషిక్తం.*

చ్యుతాధార నిషిక్తానికి పర్యాయనామం.

variety : *వైవిధ్యం.*

varnish . *వార్నిషు; కుస్కుభం.*

ఒక బాష్పశీలక స్రావకంలో యక్షధూపాన్ని కరగజేసినప్పుడు లభించే ద్రావణం, ఒక పరితలంపై దీనిని తూలికతో పట్టించినా లేదా శీకరించినా, అది ఆరినతరవాత, కఠినమై, నిగనిగలాడుతూ, సాధారణంగా పారదర్శకంగా ఉండే ఒక పటలంగా ఏర్పడి, పరితలానికి రక్షకంగానో, అలంకారంగానో, లేదా ఆ రెండుతీరులుగానో వ్యవహరించే పైపూతగా తయారవుతుంది. అటువంటి పై పూతకు సైతం ఈ పదమే వర్తిస్తుంది. ఈ రకపు వార్నిషులలో

రెండు తీరులవి ఉన్నాయి 1 సరళ ద్రావణ వార్నిషు దీన్ని తయారుచేయటంలో యక్ష ధూపాన్ని నేరుగా ద్రావకంలో కలుపుతారు. 2 నూనె వార్నిషు-దీన్ని రూపొందించటానికై ఒక శోషక తైలంలోను, శోషణితోను యక్షధూపాన్ని కలిపి లేదా మరగించి, తరవాత ద్రావకంచే పల్చన చేస్తారు కోచివార్నిషు, స్ప్వారు వార్నిషు వంటి పారిశ్రామిక వార్నిషులు, ఇటువంటి మరగింపు పద్ధతిలోనే తయారవుతూ ఉండేవి. అవి మాత్రమేకాదు, చిత్రాలకై వార్నిషుగాను, ప్రలేప మాధ్యమంగాను ఒక కాలంలో విస్తృతంగా వాడుకలో ఉండిన కోపల వార్నిషు సైతం ఆ విధంగానే తయారయ్యేది. ఈ కాలంలో పారిశ్రామిక వార్నిషులో అత్యధిక సంఖ్యాకమైనవి సంయోజిత యక్షధూపాలద్వారా తయారవుతున్నవి కళాకారులు వాడే ఆధునికపు వార్నిషులు అన్నీ సరళ ద్రావణ రీతికి చెందినవే, డంబార్ వార్నిషు, అక్రిలీయ వార్నిషు ఈ రీతికి చెందినవే. పారిశ్రామిక వ్యవహారంలో సరళ ద్రావణ వార్నిషే శీతలముద్ర అనబడుతున్నది, పేరా విధంగా ఉన్నా, ద్రావణం చక్కగా త్వరలో తయారుకావటానికి ఆవిరినో, కొంచెం వేడినో ఉపయోగించవలసిన అవసరంకూడ ఉండవచ్చు సరళ ద్రావణ వార్నిషులలో చాలారకాల వాటిని శీధువార్నిషులు అనీ అంటారు. ఈ పేరు అపార్థజనకము ఆ వార్నిషులోవాడే ద్రావకం 'శీధువు' (మద్యసారం) మాత్రమే కానక్కరలేదు, కర్పూర శీధువు, అమిల్ యసిటేటు వంటి వాటినికూడా వాడవచ్చు

తయారుచేసే సమయంలోనే వార్నిషులకు తగిన రంగులు సమకూర్చవచ్చు అందుకై తగినంత చిరస్థాయిత కలిగిన యక్షధూపక రాగద్రవ్య విశేషాలను వాడవలెను తైలంలో గాని, మద్యసారంలోగాని కరిగే సంయోజిత రాగద్రవ్యాలను వాడి, వార్నిషులలో ఉజ్జ్వలకాంతిగల వాటిని ఎన్నోరకాలలో తయారుచేయవచ్చు. అయితే ఇటువంటివి పారిశ్రామిక ఉత్పన్నాలలోను, అలంకారిక కృషిలోను వాడదగినవేగాని కళాకారులకు ఉపయోగించేవిగా ఉండవు. పారదర్శక ద్యుతికములను రూపొందించటానికి వీటిని వాడడం ఉంది కాని చిరస్థాయిత కలిగిన ఫలితాలను పొందటానికి చిరస్థాయివర్ణద్రవ్యాలచే- అంటే కోబాల్ట్ పసిమి, హంసాపసిమి, మాంజిష్ఠ ఘనారుణంవంటి వాటిచే-ద్యుతి కల్పన సముచితం. కళారంగంలో వార్నిషుల నిర్దిష్టోపయోగాలు ఇదివరకే ఈదిగువ ఆరోపాల దగ్గర చర్చించటం జరిగింది: *picture varnish, Isolating varnish* (అదనపు వివరముల కొరకు చూ *Intermediate varnish, retouch varnish, fixative*).

varnishing day పురాదర్శనం

ఒక ప్రదర్శనకు సంబంధించి, సర్వజనులకు ప్రవేశం కల్పించటానికి ముందుగా ఒక కళాకార సమాజంవారుగాని, బృందంవారు

గాని - మ్యూజియంలోగాని, అటువంటిదే అయిన ఇంకొకసంస్థలోగాని-కొందరు ప్రత్యేక వ్యక్తులకు మాత్రమే సందర్శించటానికి వీలు కల్పించే సందర్భం సార్వజనిక సందర్శనానికి ప్రదర్శనం తెరువబడనున్న రోజుకు పూర్వంఆరోజుఅపరాహ్ణముననో, సాయంసమయముననో ఈపురాదర్శనం ఏర్పాటవుతుంది ఆహూతులైనవారు మాత్రమే, అక్కడికి ఆ సమయంలో వచ్చి ప్రదర్శనాన్ని చూస్తారు సాధారణంగా దానిని ఒక సమాదరణ సమావేశంగా నిర్వహిస్తారు ఈ కాలంలో 'పురాదర్శనం' అనేది పాతపడిపోయి దానికి ప్రత్యామ్నాయంగా ఉపక్రమణం (*opening*) అనే పదం వాడుకలోకి వచ్చింది. ఈ ఉపక్రమణం అనేవి ఏకైక ప్రేక్షణానికికూడా వర్తిస్తుంది. మొదటి రోజుల్లో 'పురాదర్శనం' రచయిత కొరకుమాత్రమేఉద్దిష్టం తానురచించిన దానిని ప్రదర్శనకు ముందుగా రచయిత మళ్ళీ ఒక సారి సరిచూసి, అవసరమైనచోట తుదిమెరుగులు దిద్ది చక్కగా సవరించటానికి ఆ కాలం వినియుక్త మయ్యేది కాలక్రమాన ఇటువంటి కార్యక్రమంలో తమ సలహాలను ఇచ్చి రచయితకు తగిన స్ఫూర్తి ని ఇవ్వటానికి కళా విమర్శకులను పిలవటంకూడా పరిపాటి అయింది అప్పటినుంచి పురాదర్శనం అనేది ఒకకొత్త అర్థాన్ని-నేడు మనము వాడేరీతిగా-సంతరించుకొన్నది.

Varnolene : వర్ణోలీన్.

ఖనిజ శీధువులలో ఒక రకపు తయారీకి వాడుకలో ఉన్న వ్యాపారనామం.


vase : కలశం.

vase shapes : కలశాకృతులు

గ్రీసుదేశంలో ప్రాచీనకాలంలో మృణ్మయ సామగ్రి వివిధ సాంప్రదాయిక రూపాలలో విస్తృత సంఖ్యలో తయారయ్యేది. అటువంటి వాటిలో కలశాలు ఒక కోవకు చెందినవి, ఆ కలశాలు సామాన్య రూపవిశేషంలో ఒక ప్రామాణిక పద్ధతిని అనుసరించే ఉన్నా, అందులో స్థానిక విభేదాలనుబట్టి కాలపు మార్పులను బట్టీ, వైవిధ్యంకూడా వచ్చింది ఇందులో ఇక్కొక్క రీతిది ఒక్కొక్క నిర్దిష్టపు యోజనానికి తగినరీతిలో రూపొందేది అటువంటి వాటిలో కొన్నిటిని గురించిన విషయాలు ఈ గ్రంథంలోనే ఈ దిగువ శీర్షికల లో చూడవచ్చు *alabastron, amphora, askos, blackfigured pottery, cantharis, hydria, krater kylix, lagyns, lecythus, loutroph rus, oenochoe olpe, psykter, redfigure pottery, rhyton* (చూ. ఎదుటి పుటలోని కలశాకృతుల లక్ష్యచిత్రాలు)

vault క్షోడకం

వాస్తు పారిభాషికపదం ఒక తోరణరీతిలో కుదిరి ఉండేట్లు ఇటుకతోగాని రాతితో గాని రూపొందించిన పైకప్పు లోపల చూడటానికి ఇదిగూడా బండిలో కప్పులాగా ఉంటుంది ఆ కప్పుకు తగినంతగా కలప, లభ్యంగాని ప్రదేశాలలో మాత్రమే-ప్రాచీన మెసొపొటోమియాలో-ఇది మొదట్లో రూపుదాల్చి [అక్కడ



కలశాకృతులు :

1 జలపాత్ర 2, యవనకలశం 3. క్షుల్లక 4 గాలవి 5, శృంగిక 6 వలయికా పుటగ్రీవం 7 స్థూణపుటగ్రీవం 8, ఘంటా పుటగ్రీవం 9 కర్ణికా పుటగ్రీవం 10, సుగ్రీవకం 11, బకగ్రీవం 12, శిశిరకం 13. సమనిక 14, లలితకం 15. కరీషక 16. అస్కమము 17. సంపేటిక 18 అండిక 19. అర్ధగోళిక 20. ఖాండిక 21, కర్ణిక 22. జన్మిని 23, స్థాళిక

నుంచి గ్రీసులద్వారా తక్కిన ప్రదేశాలకు వ్యాపించింది క్రీ.శ. 1వ శతాబ్దివాడైన హెరాన్ (అలెగ్జాండ్రియావాసి) ఈ ఖోదక నిర్మాణపు సాంకేతిక వివరాలను తెలియజేస్తూ ఒక గ్రంథం రచించాడు.

veduta · *పౌరేయకం.*

ఒక నగరం, లేదా పురం అంతటినీ, చూపించే ఆలేఖ్యం, చిత్రణ, లేదా ముద్రాంకం. ప్రసిద్ధ సూచీ చిత్రకారుడు పిరనేసి (1720-78) రోమునగర దృశ్యాల రేఖా శిల్పంలో రూపొందించిన చిత్రరచనా శ్రేణి ఇందుకు ప్రముఖ లక్ష్యం, 'సంభావిత పౌరేయకం' అనేది ఇంకోటికూడా ఉంది దీనికి మూలం వాస్తవిక నగరదృశ్యమే అయినా పరికల్ప రచన మాత్రం భావనాజాలమును ఊహాకల్పనను అనుసరించే ఉంటుంది. (చూ : *capricces* కూడా)

veduta ideata *సంభావిత పౌరేయకం*

vegetable materials : *ఉద్భిజ్జ ద్రవ్యాలు.*

vegetable black, *వనస్పతి నలుపు*

దీపమషికిన్నీ, ద్రాక్షమషికినీ, బొగ్గుమషికిన్నీ అక్కడక్కడ పర్యాయనామంగా వాడే పదవిశేషం; ఇది ప్రామాణికతను మాత్రం ఆర్జించింది కాదు.

vegetable violet, *వనస్పతి రాజనీలం*

అమెరికాలో సహజసిద్ధంగా లభించే లాగ్‌వుడ్ అనే రంగ ద్రవ్యంనుంచి తయారు చేయబడే ఉజ్జ్వలమైన రాజనీల చలరంజకం

vehicle : *వాహిక, వాహికం, ధారణం.*

పూతరంగుగా రూపొందడానికి వర్ణద్రవ్యాలను వికీర్ణించే ద్రవవిశేషం రంగులను వహించి తీసుకొనిపోయేది కాబట్టి వాహిక అనే పేరు దీనికి వచ్చింది ప్రలేప వాహికలు నాల్గు విధులు నిర్వర్తిస్తున్నాయి 1. సాధకవిధి రంగును ద్రవరూపంగానో కల్కరూపంగానో మార్చి పూతకు అనుకూలతను కల్పిస్తుంది. 2 బంధకవిధి. వర్ణద్రవ్యాలను పరస్పరము పెనవైచి ఒక సంలగ్నరాశిగా లేదా పటలంగా బంధిస్తుంది 8 అధిసక్తక విధి ఆరినకొద్దీ బంకలాగా లేదా సిమెంటులాగా వ్యవహరిస్తూ, రంగులు భూమికకు అంటి ఉండేట్లు చేస్తుంది 4 చాక్షుషవిధి వర్ణద్రవ్యాల రంగులలోని సాంద్రతను, గభీరతను, వెలికిదెచ్చి, పొడిగా వున్నప్పుడు వాటిలో కనపడే రంగులకన్నా వేరైనవాటిని కళ్ళకు ద్యోతకం చేస్తుంది

veil : *నివీతం, ముసుగు, అవగుంఠనం*

1 ఒక తెలుపు భూమికపై పట్టించిన ఒక పలచని పారదర్శకపు పొర లేదా తెలవర్ణ ద్యుతికం. ఇందువలన తనలో సహజంగా ఉండే ఉజ్జ్వల ప్రతిఫలన శక్తిని కోల్పోకుండానే, ఒక రంగును భూమిక సమ

కూర్చుకో గలుగుతుంది అట్లాకాక మొద ట్లోనే రంగునేదైనా తెలుపుతో కలిపి భూమి కను రూపొందిస్తే అటువంటి భూమికలో తగు ప్రతిఫలన శక్తి ఉండదు విసీతమునే అంత చ్ఛవి లేదా అభిముద్ర అనికూడా అంటారు.

2. గ్రావిక కళలో వాడే కార్పాస విరళి కల బొద్ది; నునుసన్నని గుడ్డలదొంతర. అంతః పాతి ఫలకంపైన సిరాను సమ్మార్జన చేయటానికి దీన్ని వాడతారు (చూ *Imprimatura*).

vein stone : *సిరాశిల*

అతిసాగరిక భస్మానికి ఒక ప్రాచీన పర్యాయ నామం

velatura . *వేలాతురం,*

ఆరిన అధశ్ఛిత్రణంపై ఒక నివీతం లేదా ఒక సన్నటి వర్ణద్యుతికం.

vellum : *వాత్సకం.*

ఒక నునుసన్నటి చర్మపత్రం; ఆవుల పసిదూడల చర్మాలను పదనెక్కించి దీన్ని తయారు చేయడం సాంప్రదాయికంగా తరచు కనపడుతున్నది. మేకపిల్లల, గొర్రెపిల్లల చర్మాలనుకూడా దీనికై వాడటం ఉంది. అప్పుడప్పుడు మృతవత్సాల (గర్భం లోనే చచ్చి బయలుపడిన దూడల) చర్మా లనుకూడా ఇందుకు వాడతారు కాగితం విరివిగా వాడుకలోకి వచ్చిన తరవాత చర్మ పత్రాలతో పాటుగా వాత్సకముల వాడుక కూడా లుప్తమైంది. కాని కాగితాలలోనే కొన్ని తీరులవాటికి చర్మపత్రం, వాత్సకం అనే పేర్లు సంకేత నామాలుగ వాడుకలో ఉన్నాయి ఈ తీరుల కాగితాలు దళసరి తనానికి పేరుపొందాయి.

vellum paper : *వాత్సకపత్రము; వెల్లం కాగితం.*

1 దళసరిగా ఉండికూడా, నాణ్యపు తర గతికి చెందిన ఒకవిధమైన కాగితం. ఇది సహజవర్ణంలోనో లేదా మీగడరంగులోనో ఉండటంవల్ల దీనిని, ధ్రువపత్రాలకు, అధి కరణికిలకు వాడుతున్నారు.

2 వాత్సకాన్ని పోలినటువంటి పైతీరు గల కాగితం చర్మపత్రంకన్నా ఇదిఎక్కువ నున్నదనం కలిగి, చక్కటి పరితలంతో, వ్రాతకు అన్నివిధాల శ్రేష్ఠంగా ఉంటుంది. అందువల్ల వ్రా పనిలో దీనివాడుక అత్య ధికం.

velvet brown : *సౌరపటు కపిశం; మృదుకకపిశం.*

తప్త బాహ్లీకంతోగాని తప్తస్వినంతో గాని గైరికమును (ముఖ్యంగా నల్లటి గైరి కాన్ని) కలిపి రూపొందించే ఒక విధమైన సమ్మిశ్రిత వర్ణద్రవ్యం.

veneda *చూర్ణకాలిక.*

నల్ల ధూసరపువాకగా ఉండే నలుపు రంగు. సద్యస్కములకై ఇటువంటిరంగును

వాడవలసి ఉన్నప్పుడు ఒక నల్లటి వర్ణ ద్రవ్యాన్ని సున్నంతో కలిపి దీన్ని తయారు చేస్తారు. అయితే లప్పపు ఫలకాలమీదను, చర్మపత్రంపైనను కలల వర్ణంగా ఇటువంటి దాన్ని వాడవలసినప్పుడు 'నల్లటివర్ణద్రవ్యంతో తెల్లసీసాన్ని కలిపి దీనిని తయారుచేస్తారు హరిత ములను, అందునా ముఖ్యంగా తరుచ్ఛదాన్ని, చిత్రింపదలచినప్పుడు దానికి అధశ్చిత్రణగా దీనిని సద్యస్క చిత్రణలోను కలల చిత్రణ లోను వాడతారు 11వ శతాబ్దానికి చెందిన దియోఫిలస్ ప్రెస్‌బిటర్ అనే అతడు కళలను గురించిరచించిన ఒకగ్రంథంలోను, 15శతాబ్ది వాడైన జెహాన్ లీబ్యూర్గీ రచించిన ఒక గ్రం థంలోనూ ఈ చూర్ణకాలిక పేర్కొనబడింది.

veneer : విధానం; కూర్పుచెక్క.

సన్నగా కోసిన ఒక రమ్యమైన కొయ్య పలక· రంగును, రవపలుకున్ను ఇందులో రంజకంగా ఉంటాయి కొయ్యసామగ్రిపై పైకప్పు పలకగా దీన్ని బిగిస్తారు

Venice turpentine : వెనిసీయ కర్పూర ద్రావకం.

ఆస్ట్రియాలోని ఒకజాతి వృక్షంనుంచి వచ్చే జిగురుగల ద్రవపదార్థం తైలవర్ణాల లోను ద్యుతికమాధ్యమాలలోనూ దీనికివాడుక ఉంది.

Venetian blue : వెనిసీయ నీలం

ఇటలీయ నీలిమకు పర్యాయనామం.

Venetian red వెనిసీయ శోణం; వెనిస్ ఎరుపు.

సహజసిద్ధంగా లభించే ఒక మృత్తికా వర్ణ ద్రవ్యానికి ఇది పేరుగా ఉండేది. ఈకాలంలో అందులో 25 శాతం ముగ్గుసున్నం కలిపి దానికికూడా ఈ పేరే వాడుతున్నారు

Venetian school . వెనిస్ సంప్రదాయం

16వ శతాబ్దంలో వెనిస్ నగరంలో తైల వర్ణచిత్రణకు పరిపుష్టతను సమకూర్చటంలో కృషిని సాగించిన కళాకారబృందానికి సమష్టి నామం ఈ సంప్రదాయపు చిత్రణలు సుసంపన్నదీప్తికి చిరస్థాయితకు పేరొందనవి కవోష్ణతా, సంహతులలో వైవిధ్యాన్ని ప్రకటించే వేర్వేరు రంగులతో పొరవెంబడి పొరగా నిర్మితిని సాగించి ఆ కళాకారులు ఈ స్థాయిని సృష్టించగలిగారు. తమకు పూర్వపు కళాకారులు రేఖలో రేఖాకృతిలో ఒక అలం కార మాత్రంగానే వర్ణాన్ని సంభావించగా ఈ వెనిస్ సంప్రదాయానుయాయులు, నిర్మితికే వర్ణాన్ని సర్వసాధారణంగా ఉపయోగించి అభివ్యాప్తంగా సౌవర్ణ దీప్తిని దానిలో నెలకొల్పి ఒక కొత్తమార్గానికి దారిచూపిం చారు. 15వ శతాబ్దిలో ప్రచలితమయిన రేఖా లక్షణతనుండి, అరసికతలనుండికూడా వీరు వైదొలగి, ఒక విప్లవకర పరివర్తనను తీసుకొని వచ్చారు. వీరి రచనలలో కన్పించే సమృద్ధ, ఊర్మిమయ రూపవిశేషాలు తక్కిన కళాకారులను ఆకర్షించి వారుకూడా తైల

చిత్రణను అవలంబించేట్లు చేసినవి లౌకికము లైన వస్తువులకు చిత్రాలలో ప్రాధాన్యము కల్పించటంలోను, చిత్రవస్తువుకు పశ్చాద్భూమిగా పరిసరప్రకృతికి స్థానం కల్పించటంలోనూ ఈ వెనిస్ సంప్రదాయపువారే వైతాళికులుగా గణనీయులు. ఈ సంప్రదాయపు ముఖ్యప్రవర్తకులలో కొందరు. 1. జార్జియోనీ (1478-1510), 2 జియోవాన్ని బెల్లిని (1430-1516), 3 టిటియన్ (ర 1490-1576), 4 టింటిరెట్టో (1518-1594).

verdaccio . *పాలాశిక.*

తప్తస్విన్నమూ గైరికమూ, దీపమషీ, సీమసున్నమూ బాగా కలిపినప్పుడు వచ్చే ఒక రంగు ఇది తటస్థవర్ణమునో, లేదా ముడి అంబరులాగా ఆకుపసిమివాకగల గోధుమ రంగునో కలిగి ఉంటుంది బాహ్యరేఖలకూ, వర్తనకూ, అధశ్చిత్రణకూ ఇటలీదేశంలో తొలుతటి సద్యస్క, కలల చిత్రకారులు దీన్ని వాడేవారనీ. సెన్నినో సెన్నిని రచించిన ఒక గ్రంధంవల్ల తెలుస్తున్నది.

verdet *తాలకాఖం*

ఉజ్వలత కలిగి ముదురు ఆకుపసిమి రంగుతో కనపడుతూ విషమయమై, ఉండే ఒక వర్ణద్రవ్యం. దీని మన్నిక సందేహాస్పదం, నీటిలో ఇది కరుగుతుంది. కాబట్టి నీటిరంగుగా దీనికి పూర్వం వాడుకఉండేది

verdigris : *జాంగలి, తామ్రకిట్టం; తామ్రమలం; కిలుము; అడవిపచ్చ; రాగిజిలుగు.*

నీలివాక ఆకుపసిమి రంగుగల ఒకవర్ణ ద్రవ్యం వెలుతురులో మన్నిక కలదేగాని, రంగుపూతలలో మాత్రం నిలకడ చాలా తక్కువ.

verditer, blue, verditer, green : *నీలతామ్రిక; హరితతామ్రిక.*

బ్రెమెన్ నీలానికీ, బ్రెమెన్ హరితానికీ క్రమంగా ఇవి పర్యాయ నామాలు.

verism : *తధ్యతావాదం*

1. ఇరవయ్యో శతాబ్దిలో ప్రచారంలో ఉన్న ఒక కళోద్యమం కళకు ధ్యేయవస్తువు, పూర్వకాలీన ప్రమాణాలననుసరించి సౌందర్య ఉదాత్తతా వీరత్వాలకే ముడిపడనక్కరలేదనీ దైనందిన జీవితంలో తటస్థించే ప్రతి విషయంకూడా-చివరకు అసభ్యమూ హేయమూ అయినా - రస ప్రతిపత్తి కలిగిఉంటుందనీ కాబట్టి అవికూడా చిత్రణకు వస్తువులు కావచ్చునవీ ఈ వాద సారాంశం

2 నవ్యస్వానుభవవాదానికి అనుబద్ధమై ఉండే ఒకరీతి చిత్రణ. ఇందులో చిత్రణ నిశితంగా వస్తుగతమై ఉంటుంది.

vermilion . సిందూరం.

మానవ కృషివల్ల తయారయ్యే రసగంధకం; ఇది ఉజ్జ్వలమైన, స్వచ్ఛశ్వేతరక్త వర్ణద్రవ్యం; చాలా కాంత్యభేద్యత కలది, బరువైంది తైలంలో కలిపినప్పుడు తూలికకు చక్కగా ఒదుగుతుంది చైనీయులకు ఇది అతి ప్రాచీన కాలంలోనే సుపరిచితం చీనీయ భాషలో దీన్ని చూషూ అంటారు యూరపులో 8వ శతాబ్దంనుంచి మాత్రమే దీని వాడుక కనపడుతున్నది స్వయం సిద్ధంగా భూమిలో రసగంధకంగా లభించే రక్తపారదం (*cinnabar*) కన్నా గుణ విశేషంలో ఇదిమిన్న అందువల్ల దాని స్థానాన్ని అంతటా ఇది ఆక్రమించగలిగింది మధ్య యుగాలనుంచి ఇరవయ్యో శతాబ్దివరకు కళాకారుల వర్ణంగా ఈ సిందూరము మన్నన ఆర్జించినా దీనిచిరస్థాయిత నమ్మదగిందికాదు. ముఖ్యంగా దీనితో రచించిన చిత్రంపైన వార్నిషునో, మైనాన్నో, ద్యుతికమునో వాడి దానిని పరిరక్షించకపోతే దాని చిరస్థాయితకు భంగం తరచుగా ఏర్పడుతుంది. కొన్ని చిత్రాలలోని సిందూరవర్ణం చెక్కుచెదరక శతాబ్దాల తరబడిగా నిలిచిఉన్న మాట యధార్థమే అయినా అక్కడక్కడ కొన్ని చిత్రాలలో మాత్రం నలుపుమచ్చలు తేలి, నల్లటి రసగంధకంగా మారటం కనపడుతుంది. ఇందులో రాసాయనిక కారణమేమిటో వైజ్ఞానికులకు సైతం ఇప్పటివరకూ అంతుపట్టలేదు. అందువల్లనే ఈ శతాబ్దపు ఇరవైలలో సిందూరపు స్థానాన్ని తేలికపాటి కాడ్మియం ఎరుపు ఆక్రమించింది ఈ కాడ్మియం ఎరుపు ఎటువంటి అరకొరలేకుండా విశ్వసనీయంగా వర్తిస్తుంది

vermilionette *సిందూరికావటీ, సిందూరకం*

అమెరికా సిందూరానికి పర్యాయనామం

vernalis . *వెర్నాలి*

సద్యస్క వర్ణద్రవ్యంగానూ మూర్త ముల రంగుపూతలోనూ వాడే విక్టోరియా హరితానికి బ్రిటిష్ చిత్రకారసంఘం కల్పించిన ఒకనామ విశేషం

vernet green . *వెర్నెట్ హరితం*

బ్రెమెన్ హరితంలో ఒక రకానికి చెందినది వెర్నెట్ అనే ఫ్రెంచి చిత్రకారుడు 19వ శతాబ్దిలో దీన్ని కనుక్కొన్నాడు

vernice liquids · *యక్షధూప ద్రావణాలు*

యక్షధూపంతో నూనెను కలిపి తప్తం చేయగా లభించే ద్రావణ విశేషాలు బొమ్మ వార్నిషుగా దీనికి వాడుకవుంది.

vernicle : *సత్యపటం*

క్రీస్తుదేవుని ముఖప్రతిరూపం చిత్రితమైన ఒక వస్త్రం క్రీస్తుదేవుడు సిలువను మోసుకొని వధ్యస్థానానికి పయనించేటప్పుడు వెరోనికా అనే ఆమె ఆయనను అనుగమించి, ముఖం చెమటను తుడుచుకోవటానికి ఒక గుడ్డను

ఇచ్చిందనీ ఆయన దానితో తన ముఖాన్ని తుడుచుకోగా ముఖ ప్రతిరూపం ఆ గుడ్డపై ముద్రితమయిందనీ ఒక గాధ క్రైస్తవులలో ప్రచారంలో ఉంది ఇందువల్ల క్రీస్తు ముఖ ప్రతిరూపం ముద్రితమయ్యే వస్త్రానికి దేని కైనా ఒక పవిత్రత సిద్ధించగా, 15వ శతాబ్ది నుంచి 17వ శతాబ్దివరకు ఎంతోమంది చిత్ర కారులు ఇందులో తమ ప్రతిభను ప్రదర్శిం చారు

vernis martin కాంస్యవార్నిష్

కవోష్ణస్థాయి లేదా ఎరుపువాక కలిగిన ఒక విధపు వార్నిషు. కాంస్యచూర్ణంతో కలిపిన ఫ్రెంచి వార్నిషుకు 18వ శతాబ్దిలో ఈ పేరు వచ్చింది.

erona brown : *వెరోనా కపిశం*

పారదర్శక కపిశానికి పర్యాయనామం.

Verona green . వెరోనా *హరితం.*

వివిధ హరితమృత్తికలలో ఉత్తమాలుగా పేరుపొందిన వాటిలో ఒకటి.

Verona yellow · వెరోనా *పసిమి.*

టర్నర్ పసిమికి పర్యాయనామం;

Veronese green వెరోనీస్ *హరితం*

ప్రామాణికతను ఆర్జించని ఒక విధపు ఆకు పసిమి వర్ణద్రవ్యం. వెనిస్ నగరవాసి అయిన ఒక చిత్రకారుడి పేరుతో దీనికి ఈ పేరు వచ్చింది.

vert antique : *కిలుము పట్టింపు; కిలుమురంగు.*

సుధాపిష్టపు నిషిక్తములను, ఇతర పరితల ములను కాంస్యీకరణ చేయటంలో వినియుక్త మయ్యే తుదితీర్పు; ఇందువల్ల పాతపడ్డ కంచు, లేదా రాగివస్తువులపై కనిపించే చిలు ములవంటి ఆకుపసిమి, ఆ నిషిక్తములు మొద లైన వాటి పరితలములకు లభిస్తుంది మొదట్లో పరితలంపై దధిచూర్ణపు రంగు పూతను, పాతబడ్డ పైనా రంగులాగా ఉండే ట్లుగా పట్టించి, దానిపైన అర్ధకాంత్యభేద్య మైన ఆకుపసిమి రాగికార్బనితంతో బిందు వర్తన జరిపితే కిలుము పట్టింపు తటస్థిస్తుంది. వాణిజ్య కళలలోకూడ కిలుము పట్టింపుకు స్థానం ఉంది చిలుముపట్టిన రాగిరేకులాగా కనపడేట్లు చేయటానికై ఇంటికప్పుకు కిలుము పట్టింపు జరపటాన్ని ఇందుకు లక్ష్యంగా పేర్కొవచ్చు

vert emeraude : వెర్ *యమెరాడ్.*

పాలాశికకు ఫ్రెంచి పదం.

vertical line *ప్రలంబరేఖ.*

Vestorian blue : *వెస్తరీయ నీలం.*

ఐగుప్తనీలానికి పర్యాయనామం

vibrate : *స్పందించు.*

శిల్పంలో వాడుకలో ఉండే పారిభాషిక పదం పోతపనిలో సంయానాన్ని, దాంతో

పాటుగా దానిలోని ద్రవవిశేషాలను, లయబద్ధ రీతిలో కుదపటం; ఇందువల్ల నిషిక్త ద్రవ్యాలన్నీ సమరీతిలో ఆయాస్థానాలలో కుదురుకోవటమూ, తత్ఫలితంగా ప్రాసనిషిక్తమున ఉండవలసిన లక్షణాలన్నీ సాధ్యమైనంతవరకు చక్కగా అమరటమూ జరుగుతుంది.

Victoria green : విక్టోరియా హరితం

80 భాగాలు పాలాశిక, 40 భాగాలు నాగపీతం, 10 భాగాలు నాగశ్వేతం చేరిందిగా సంభావితమయే ఒక సమ్మిశ్రిత వర్ణద్రవ్యం.

Victoria red : విక్టోరియా శోణం

క్రోమ్ ఎరుపుకు పర్యాయ నామం.

vienna blue, Vienna ultramarine · వియెన్నా నీలం; వియెన్నా అతిసాగరిక.

కోబాల్టు నీలానికి పూర్వం ఈ రెండు కూడా పర్యాయనామాలుగా ఉండేవి

Vienna green : వియెన్నా హరితం.

మిట్టిస్ హరితానికి పర్యాయనామం.

Vienna lake : వియెన్నా రంజకం.

జతుస వర్ణానికి పర్యాయనామం.

Vienna red . వియెన్నా ఎరుపు

క్రోమ్ ఎరుపులో ఒక రకం.

Vienna white . వియెన్నా శ్వేతం

గారసున్నంనుంచి తయారుచేసే ఒక విధమైన సున్నపుపొడి

viewer ద్రష్ట, ప్రేక్షకుడు.

vignette : ద్రాక్షిక.

1 చిత్రలేఖనంలోనూ, కాంతిలేఖనం (ఛాయాచిత్ర లేఖనం) లోనూ విస్పష్టంగా గుర్తించవీలైన అంచులము లు ఏటువంటివీ లేకుండా కొనఅంచులు మెల్లిమెల్లగా మరుగువడి, పశ్చాద్భూమిలో మేళవించటం

2 వాస్తుశిల్పంలో స్తంభమకుటాలపై, రూపీకరించిన ద్రాక్షాఫలముల, ద్రాక్షాలతల, ప్రతానాలు.

3. పుస్తక ముద్రణలో ముఖపత్రంపైగానీ, గ్రంథంలో ప్రకరణాంతాలలోగాని ఆలంకారికంగా ద్రాక్షలతా ప్రతానరేఖాకృతి. (చూ *trail*)

vine black : ద్రాక్షమసి; ద్రాక్షబొగ్గు

నీలివాక అధస్థాయి కలిగిన ఒకమాలిన్యయుతకార్బనికవర్ణద్రవ్యం. ద్రాక్షతీగలనూలేక అటువంటివే అయిన కొన్నివిశిష్టఉద్భిజ్జద్రవ్యాలను మసిగాకాల్చి దీన్నితయారుచేస్తారు దీపమసి, కుజమసి, అనేవాటిలో దేనితోపోల్చినా ద్రాక్షమసిలోని సాంద్రత, ఛవివటిమ, రాసాయనిక స్వచ్ఛత చాల తక్కువనే

చెప్పారు 19వ శతాబ్దికో ప్రాశస్త్యమై, కళా కారుల రంగులలో స్థానం ఆర్జించగలగటం యథార్థమే అయినా, ఈ శతాబ్దిలో దాని ప్రసక్తే కనపడదు

vinyl resin : *వినీలికా యక్షధూపం.*

వివిధ వినీల యౌగికాలను పాలిమరీకరణం చేయటంవల్ల లభించే ఘర్మకల్పక సంయోజిత యక్షధూప కుటుంబంలో దేనికైనా ఈ పదం వర్తిస్తుంది.

violet carmine : *రాజనీల జతుసం.*

ఇది ఒక సమ్మిశ్రిత వర్ణద్రవ్యం; సహజ సిద్ధంగా లభించే కొన్ని రంగద్రవ్యాలనుంచి పూర్వం తయారు చేసేవారు. కాని ప్రస్తుతం కోబాల్ట్ రాజనీలంవంటి సంయోజిత కార్బనిక వర్ణద్రవ్యాలు దీని స్థానాన్ని ఆక్రమించాయి

violet madder-lake : *రాజనీల మంజిష్ఠ రంజకం.*

మాంజిష్ఠ రాజనీలానికి పర్యాయనామం,

violet pigments : *రాజనీల వర్ణద్రవ్యాలు*

violet ultramarine : *రాజనీల అతిసాగరికం*

అతిసాగరిక నీలలోహితానికి పర్యాయ నామం.

virgin . *మేరీకన్య*

క్రీస్తుదేవుని మాత అయిన మేరీకన్య, క్రైస్తవులకు-అందునా ముఖ్యంగా రోమన్ కేథలికులకు, ప్రాచ్యక్రైస్తవసంప్రదాయానుయాయులకు-అత్యంతం ఆరాధ్యగా వాసికెక్కింది మేరీ కన్యకతోకూడి శిశురూపమున క్రీస్తుఉన్న సామూహిక శిల్పానికి, లేదా చిత్రానికి క్రైస్తవ ప్రపంచంలో అధిక మాన్యత ఉంది అందువల్ల వివిధ రకాలలో ఇటువంటి ప్రతిరూపాలను రూపొందించటంలో చాలా మంది కళాకారులు తమ ప్రజ్ఞాపాటవములను ప్రదర్శించారు.

viride aeris *విరిడే యేరిస్.*

జంగలికి లాటిన్ భాషా నామం.

viridian : *విరిదం*

ఉజ్జ్వల హరిత వర్ణద్రవ్యం; ఇది పారదర్శకమై, శీతలత కలిగి, మరకత హరితపు అధస్థాయికలది. హరితంకొంత ముదిరినప్పుడు నలుపుఛాయగా కూడా ఇది కనపడుతుంది కాబట్టి ఇది నలుపుగా పరిణమించే అవకాశం కూడా ఉంది. ఇది చాలా మన్నికగలదిగా కళాకారుల ఆదరణను ఆర్జించింది క్రోమియం హైడ్రాక్సైడ్ అనే యౌగికంనుంచి దీన్ని తయారు చేస్తారు

virtu, virtuoso : *కళాభిరతి; కళారక్తుడు*

కళాఖండాలపట్ల, అపురూపవస్తువులపట్ల -మొత్తంమీదలలితకళలపట్ల-ఉండేమిక్కుటి

మైనమక్కువనూ ఆసక్తినేకళాభిరతిఅంటారు నాగరికుడికి ఉండవలసిన ముఖ్యలక్షణంగా దీనిని ఇటాలియన్ రచయితలు 16వ శతాబ్దంలో పేర్కొన్నారు. కళాఖండాల మంచి చెడ్డలను విచక్షణచేసే సమర్థుడైన వ్యక్తి కళారక్షకు, కళాఖండాలను విరివిగా సేకరించే వ్యక్తికే కొందరు ఈ పదాన్ని వాడారు కళనే వృత్తిగా గ్రహించిన వ్యక్తికికూడా కళారక్షకుడు అనే పేరు వాడుకలోఉంది.

viscosity :- *శీనత.*

visible . *దృష్టిగోచర.*

vitreous : *కాచసోఫ్ఫురక.*

గాజుయొక్క గుణాలు-గట్టితనం, మెరుగు నునుపు, రాసాయనిక చర్యకు నిరోధకత-కలిగిఉండే ఏ పదార్థానికైనా విశేషణంగా ఈ పదం వాడతారు పింగాణీ ఆభాసికలలో కొన్ని రకాలకుకున్నూ, మంచి గట్టి ద్యుతికం కలిగిన పింగాణీ సామగ్రికిన్ని ఈ విశేషణం వాడతారు.

vitreous enamel : *కాచాభాసిక.*

పింగాణీ ఆభాసికకు పర్యాయనామం.

Vitruvian scroll or wave scroll : *తరంగ సర్పిలిక.*

వాస్తుశిల్పంలో, అందునా రోమక వాస్తు శిల్పంలో, భాజకములలో కనపడే ఒక ఆలంకారిక ప్రలక్షణం ఇందులో తరంగ పరంపరలను పోలిఉండే సంవలయితాకృతుల వరసలు ఎన్నో కనపడతాయి.



తరంగ సర్పిలిక

volatile : *బాష్పశీల; ఉత్ప్లుతత్.*

volet : *ఉదంచనం; పార్శ్వం*

ముప్పలక లేదా పల్పలకలో మధ్య ఫలకంపై మూతలుగా వంచటానికి వీలయ్యేపలకలలో ఒకటి. (చూ : *triptych*)

vorticism : *ఆవర్తికావాదం*

ఆంగ్లదేశంలో, రచయితగానేగాక చిత్రకారుడుగానూ పేరుపొందిన విండ్‌హామ్ లూయిస్ (1882-1957) అనే వ్యక్తిపల్ల, 1912లో ప్రసరితమై, ప్రథమ ప్రపంచ సంగామ విజృంభణతో లుప్తత చెందిన ఒక కళోద్యమం. ఈ కళ, వివిక్తం, కొన్నిచోట్ల అది అచ్చంగా వస్తురహితమై ఉండేవి ఆ ఉద్యమం అల్పకాలమే ప్రవర్తిల్లి లూయిస్‌కూ అతడి సన్నిహితులైన కొందరు చిత్రకారులకూ శిల్పులకూ రచయితలకూ మాత్రమే పరిమితమై ఉన్నా, ఫ్రాన్సుదేశపు స్థూలతావాదాన్ని, ఇటలీదేశపు అనాగతావాదాన్ని అది ప్రభావితం చేయటంవల్ల బ్రిటిష్ చిత్రకారులను ఇతర దేశీయుల ప్రభావాలకు గురిచేసింది 'బ్లాస్ట్' అనే పేరుతో వెలువడ్డ ఒక ప్రచురణలో రెండు సంచికలు, ఈ వాదానికి సంబంధించిన వివరణ పత్రాన్ని, తక్కిన విరాలను ప్రకటించినవి ఈ వాదంతో సాన్నిహిత్యాన్ని నెలకొల్పుకొని వ్యవహరించిన వారిలో ఈ దిగువ శిల్పులు గణనీయులు 1 జేకబ్ ఎప్స్టీన్ (1880-1959), హెన్రీ గౌడియెర్ బ్రిజెస్కా (1891-1915) ఇక చిత్రకారులు విలియమ్ రాబర్ట్స్, ఎడ్వర్డ్ వాడ్స్‌వర్త్ (1889-1949), సి ఆర్. నెవిన్‌సన్

vulgar : *అసభ్య.*

W

wad clay or wadding clay

మృదుమృత్తిక

ఉష్ణమృత్తికలతో తక్కువ రకపుది బట్టీలలో అరలను చదును చేయటానికిన్నీ మూతలను నింపటానికిన్నీ దీనిని వాడతారు

wall arcade or blind arcade :

కుడ్యతోరణాళి

wallboard . కుడ్యాస్తరం

కొయ్యగుజ్జువంటి పదార్థాలతో తయారై, గట్టిగావుండే ఆస్తరము గృహనిర్మాణంలో లోపల గోడలకూ, కప్పులో తట్టులకూ, చిన్న అరలుగా గదులను విభజించటంలోను దీన్ని వాడతారు 1920 మొదలుకొని ఇటువంటి కుడ్యాస్తరములపై కళాకారులు చిత్రలేఖనం సాగించారు

walling wax or bordering wax :

మేలిలక్క; గోడమైనం, లేదా అంచుమైనం

తేనెమైనాన్ని, ముద్దపాక వచ్చే వరకూ, కాచి, దీన్ని తయారుచేస్తారు సూచీచిత్రణ ఫలకానికి అంచున ఎత్తుగా బద్దె కట్టటానికి దీన్ని వాడతారు. ఈ బద్దెను కట్టటంవల్ల లోపలి ఫలకం పైభాగం, తొట్టెలాగా తయారై క్షయకరిని నేరుగా దానికి పట్టించటానికి సౌకర్యంగా ఉంటుంది. ఇట్లా అంచుమైనాన్ని వాడటంవ , మొత్తం ఫలకాన్ని ఆమ్ల పాత్రలో ముంచాల్సిన ఆవశ్యకత లేకుండా పోతుంది సూచీ చిత్రణను పెద్దఫలకంపై జరిపినప్పుడు, ఆమ్లపాత్రలో దాన్ని ముంచటానికి యత్నించడం వెర్రిపనేగాదు, వ్యయమూలం కూడాను.


wall paper : కుడ్యపత్రం

wall primer . కుడ్యప్రాథమికం.

(చూ plaster primer)

wall scraper : కుడ్యోల్లేఖిని.

దోకుడుపారలాగా ఉండే ఒక విధమైన పరికరం ఇది ఉక్కుతో నిర్మితమై పిడితో



కుడ్యోల్లేఖిని

ఉంటుంది తైలవర్ణాలను నూరేటప్పుడు ఆ వర్ణ రాసిని ఒకచోట చేర్చటానికి ఇది పనికి వస్తుంది.

walnut oil అక్రోటునూనె; అక్రోటు తైలం

చిత్రలేఖనంలో వాడుకకు వచ్చిన మొదటి నూనెలలో ఒకటి తొలుతటి కాలంలో తక్కిన నూనెలకన్నా, ఎక్కువగా సర్వసాధారణంగా ఈ నూనెనే తైలవర్ణ చిత్రణలో వాడేవాళ్ళు అవిసెనూనెకన్నా ఇది ఆరిపోవటానికి ఎక్కువ కాలం పట్టటం నిజమేఅయినా దానిలాగా త్వరగా విపర్ణత చెందదు రంజక వర్ణాలతో కలిపి వాడటానికి ఇది చాలా చక్కగా పనికివస్తుంది. అయినా ఈకాలంలో దీని వాడకం దాదాపుగా లేదనే చెప్పవచ్చు

Wanderers : చారణులు.

రష్యాదేశంలో నికొలస్ క్రామ్స్కాయ్ అనే వ్యక్తి చేత, 187- లో వ్యవస్థితమైన ఒక కళోద్యమం, అప్పటి రష్యాదేశపు చక్రవర్తి సాగించిన నిరంకుశపాలనవల్ల ప్రజలలో నానాట పెంపుదల పొందిన అసంతృప్తిని ప్రకటిస్తూ సాంఘిక ప్రచారలక్ష్యాలతో రూపొందించిన వాస్తవిక చిత్రణలే ఈ ఉద్యమం తమ చిత్రాలను, రాష్ట్రాల ముఖ్యనగరాలలో ప్రదర్శించి, తద్వారా కళనే సాధనంగా చేపట్టి ప్రజలకు విషయబోధ చేసి, వారిలో చైతన్యాన్ని రేకెత్తించటానికి ఆ చారణులు కృషి చేశారు ఈ బృందంలో గణనీయులు: 1. వి వి వెరెషాజిన్, 2 ఇలియా రేపిన్, 3 వ్లాడిమిర్ మకోవస్కీ, 4. డబ్ల్యు, పొలెనోవ్, 5 లెబెడియూ.

warm : కవోష్ణ, గోరువెచ్చ

warm colors : కవోష్ణ వర్ణాలు, నులివెచ్చ రంగులు.

ఎరుపూపసిమి ప్రాముఖ్యము వహించే అన్ని రంగులు వసుపువాకగానో గోధుమవాకగనో ఉండేవి పరవర్ణాలు అని వ్యవహృతాలు వర్ణచక్రంలో ఎరుపు-పసిమి సగము (రక్తపీతార్థం)లో కవోష్ణ వర్ణాలు కుదురుకొని ఉంటాయి (చూ : *cool colour*)

warm grays . కవోష్ణ ధూసరాలు

warmth : కవోష్ణత.

warning coat : ప్రదర్శన లేపం; హెచ్చరికపూత.

నిరస్త్ర సంయానంలో వాడే సుధాపిష్టపు రంగుపూతపొర. ఆ సంయానాన్ని ఛేదించి, నిషిక్తమును వెలికి దీసేటప్పుడు ఈ ఛేదనలో ఇటువంటి పొరరాగానే, దగ్గరే నిషిక్తం ఉన్నది అనే హెచ్చరికగా ఇది ఉపకరిస్తుంది. అందువల్ల ఛేదనను మెల్లగా జరిపి, నిషిక్తమునకు ఎటువంటి దెబ్బకూడా తగలకుండా చూడడం సాధ్యపడుతుంది.

warping : ఆకుంచనం.

warping of picture : చిత్రాకుంచనం; బొమ్మవంపు.

చిత్రఫలకం వెనకకో, ముందుకో వంగి తోరణంలాగా వంక ఏర్పడటం. చెమ్మదనం,

వేడి, లేదా శోషణవల్ల అంతటా ఒకేవిధంగా సంకోచనం జరగక, కొన్ని భాగాలలో ఎక్కువగా, కొన్ని భాగాలలో తక్కువగా జరగటంవల్ల ఫలకం వంగుతుంది నేర్పరులైన పనివాళ్ళు తగిన చట్రాలలో ఫలకాన్ని బిగించేట్లయితే ఇటువంటిది జరగదు కొయ్యఫలకాలు వంగిపోకుండా చదునుగా చిరకాలం ఉండాలంటే వాటి పరిసరాలలో వాతావరణంలో చెమ్మదనందాదాపు 55 శాతంఉండాలని మ్యూజియంలవారి అనుభవం తెలుపుతున్నది. వంగిపోయిన ఫలకాలను-అందులోని చిత్రాలకు దెబ్బతిగలని రీతిలో-చక్కగా చదును చేయటానికి, ఆ పనిలో ఆరితేరిన వాళ్ళు చేసే సంధారణ చర్యలు ఆవశ్యకములు

సాధారణపు తేలికపాటి ప్రసారణిపై రచితములయ్యే చిత్రాలను, చట్రాలు లేకుండా వేలాడదీస్తే అవి ఆకుంచనం చెందే అవకాశం ఉంది కాబట్టి వాటిని గట్టివైన చట్రాలలో బిగించి నష్టపడకుండా చేయవచ్చు 2 1/2 అం.పు ప్రసారణులపై బిగించినప్పుడు శాటికలు ఇట్లా ఆకుంచనం చెందవు

wash : *ధావనం, విలేపనం క్షాళనం*

తనూకృతమైన నీటిరంగును కాగితానికి పట్టించటం నిండుపటిమ గల లేదా సముపచితమైన రంగును వాడకుండా విరళీకృతములైన రంగులతో చేసే పారదర్శక స్పర్శ ఎటువంటిదైనా, దాన్ని ధావనం అనటం సముచితమే, అయినా, పెద్దతూలిక నిండుగా రంగును తీసుకొని విస్తృతప్రదేశంలో అతి త్వరితగతిలో పట్టించి, ఆకాశమువంటి వాటిని రూపొందింపజేయటానికే సాధారణంగా ధావనం అనే పదాన్ని వాడుతున్నారు ఒక్కొక్కప్పుడు తనూకృతమైన నీటిరంగును చాలా తడిగా ఉండగానే పట్టించి, ఆ కాగితముండే ఆస్తరికను నిలువుపాటున కొద్ది వాలుగా వంచి, నీటిలాగాఉండే రంగును కిందికి దిగజారేట్లు చేయడం జరుగుతుంది. అంతట ఎగువభాగపు కాగితం ముందుగా ఎండగా, దిగువకు వచ్చిన కొద్దీ రంగు క్రమగతిలో సముపచితం కావటంవల్ల అనుక్రమ స్థాయి దాంట్లో కుదురుకొంటుంది. (చూ; *wash drawing*)

wash drawing : *ధావనాలేఖనం, క్షాళనాలేఖనం*

ఏకవర్ణపు నీటిరంగుయొక్క, లేదా ఇండియా సిరాయొక్క తనూకరణ పెక్కింటితో తూలికను ఉపయోగించి ఒక కాగితంపై రచించిన ఆలేఖనం ఇటువంటి ధావనాలేఖనాలలో చాలావాటిలో రేఖావయవాలు విరివిగా ఉంటాయి బ్రిటనులో వీటిని కలమధావనాలేఖనం అనే అర్థమిచ్చే (*pen and wash drawing*) పేరుతో వ్యవహరిస్తారు

waste mould . *నిరస్య సంయానం.*

మూర్తవంలోగాని శిల్పంలోగాని పోతపనికై, ఒకసారిమాత్రమే వాడటానికి పనికి

వచ్చే శిల్పకపు సంయానం అందులోని నిషి క్తమును వెలికిదీయటానికి ఆ సంయానాన్నే ముక్కలుగా ఛేదించవలసి ఉన్నందువల్ల, ఆ సంయానాన్ని రెండోసారి వాడే ప్రసక్తి ఉండనే ఉండదు.

watercolour : ***నీటిరంగు;***

తుమ్మజిగురులో విస్తృతజిమైన వర్ణ ద్రవ్యాలతో చిత్రణను సాగించే సాంకేతిక రీతి. అట్లా రచితమయ్యే కళాఖండానికీ, అందు వాడే పూతరంగుకుకూడా ఈ పేరే వర్తిస్తుంది. ఈ నీటిరంగులో బంధకంగా జిగురు వర్తిస్తుంది. అదీగాక పూతకై వాడే ఈ నీటిరంగులో ఇంకా కొన్ని సాధక ద్రవ్యాలు-కల్పనిగా వ్యవహరించటానికై జల మధువులేదా చక్కెరనీరు, పూతరంగులో చెమ్మదనం నిలువ ఉండటానికి గ్లిసరీను, పూతరంగు పరితలముపై ఏకరూపతతో ప్రవహించేటట్లు చేయటానికై ఒక క్లేదకం, ఫెనాల్‌వంటి పరిరక్షకం-చేరిఉంటాయి నిర్దిష్టంగా చేతితో నిర్మితమై నీటిరంగు కాగితం (జలవర్ణపత్రము) అని వ్యవహృతమయ్యే, ఒకవిధపు కాగితంపైన నీటిరంగులతో చిత్రణ జరుగుతుంది. ఇటువంటి చిత్రణకై రోమాలతో నిర్మితములయ్యే తూలికలను వాడతారు అటువంటి తూలికలలో, వ్రగసేబిల్ రోమాలతో చేసినవి, అన్నిటికన్నా, ఎంతో ప్రశస్తమైనవి (చూ : ***brush, red sable***).

కాంతిమంతమైన పారదర్శకతను కలిగి ఉండటం, నీటిరంగుల విశిష్ట లక్షణం అయినా గహనవర్ణంలో చిత్రణకూడ, కొన్ని సందర్భాలలో కాంత్యభేద్య జలవర్ణ సాంకేతిక రీతిగా పరిగణితమవుతున్నది అచ్చపు నీటిరంగులను చాల తరచుగా స్వచ్ఛందములు విశ్లథములు అయిన ప్రహారాలతోను విస్తృతధావనములతోను వర్తిస్తారు నీటిరంగు కాగితంలో సహజంగా ఉండే పలుకుదనం, తీర్చిదిద్దిన రచనలోని ఉజ్జ్వలతకూ, చకచ్చకితకూ మెరుగుపెట్టగలుగుతుంది.

చర్మపత్రాలతో గ్రంథాల వ్రాతప్రతులను రూపొందించిన మధ్యయుగాలలో, ఆ గ్రంథాలలో పత్రదీపనంకోసం నీటిరంగు పూతలు ఉపయుక్తములైనాయి. 16వ, 17వ, 18వశతాబ్దులలో నీటిరంగువాడుక అక్కడక్కడ అలతి చిత్రాల చిత్రణలో తప్ప వేరుగాఉన్నట్లే కనవడదు ఆ అలతి చిత్రాల చిత్రణ ఆ కాలంలో పత్రకం (*card*) పైనో దంతం మీదనో, ఎక్కువగా జరిగేది, ఆ వేగాక చర్మపత్రమునూ, పింగాణీనికూడా ఉపయోగించేవాళ్ళు సన్ననిజవుళిసరుకుల-నునుసన్నని పట్టుగుడ్డవంటి వాటి - పైనా, చెట్టు పట్టనో బియ్యాన్నో వాడి తయారుచేసిన కాగితంపైనా నీటిరంగులతో చిత్రణను, జాపనీయ, చీనీయ చిత్రకారులు విరివిగా సాగించారు.

ఈనాడు అమలులో ఉన్న పారదర్శక జలవర్ణ చిత్రణలోని సాంకేతిక ప్రక్రియ,

ఇంగ్లాండులో, 18వ శతాబ్ది ఉత్తరభాగంలోను, 19వ శతాబ్ది మొదటి దశకాలలోను పుష్టిని క్రమక్రమంగా ఆర్జించింది: అంతకు పూర్వం కలం-సిరా రేఖారూపాలను రచించి వాటిపై మీసకమునో నీలచ్ఛవులనో అధివేశింపజేసేవారు. 18వ శ ఉత్తరభాగంలో మొట్టమొదటిసారిగా ఆ పూర్వ ప్రక్రియకు బదులుగా ఏకవర్ణాన్ని వాడటం మొదలైంది. అటుతర్వాత కాలక్రమాన ఏకవర్ణ ప్రక్రియను కాదని బహుముఖ సాంకేతికత చోటు చేసుకొన్నది ఇటువంటి సాంకేతికతలో రంగును పూర్వంకన్నా మిన్నఅయిన స్వేచ్ఛతో, ఊహావటిమతో పట్టించటానికి సౌకర్యం ఉంది

నీటిరంగు ప్రలేపాలు వ్యాపారరీతిలో తయారుకావటం 18వ శతాబ్ది ఉత్తర కాలంలో మొదలైంది. ఆవి మొట్టమొదట గట్టి బిళ్ళల రూపంలో-రమారమి 3/8" × 1 1/4" × 1/4" ప్రమాణంలో తయ్యారయ్యేవి. ఇందులో సగం ప్రమాణంకలవి కూడా ఉండేవి. ఆ రెండు రకాలవాటిలో ప్రతిదానిపైన తయారుచేసిన వ్యాపారసంస్థ పేరు ఉండేది 1835లో ఇందులో ఒక మార్పువచ్చి చెమ్మరంగులు (సార్ద్ర వర్ణాలు) వాడుకలోకి వచ్చాయి నీటిరంగులకు గ్లిసరీనును కలిపి, వీటిని తయారుచేసి పాత్రల్లో అమ్మేవారు గ్లిసరీను ఇందులో చేరిఉండటం వల్ల పాత్రలలో గడ్డకట్టక ఇది నిలువఉండేది. అందువల్ల అటువంటిది చిత్రణకు బాగా పనికివచ్చేది పిండిముద్ద రూపంలో సంకోచనీయ నాళికలలో నీటిరంగును ఉంచి అమ్మటం 1900 లో మొదలైంది వాడుకకు ఈ నాళికాలు ఎంతగానో సుకరమై విస్తృతంగా లోకవ్యాప్తిని ఆర్జించాయి

ఈనాటి జలవర్ణప్రక్రియలో వర్ణరాసులను విస్తృతరీతిలో ద్రుతత్వంతో వాడగలగటం ఒక విశిష్ట లక్షణంగా రాణిస్తున్నది, అందువల్లనే ఇది ఎక్కువగా మన్నన ఆర్జించింది. ఆధునికకాలంలో కుశలతకు పేరెన్నిక పొందిన నీటిరంగు చిత్రకారులలో, చాలమంది, ఇంగ్లండుకో, యు.స్టే కో చెందినవారే 18వ, 19వ శతాబ్దులలో ఈ ప్రక్రియకు ప్రోదిచేసిన ఆంగ్ల చిత్రకారులలో గణనీయులు: జాన్ రాబర్ట్ కోజెన్స (1752-1797), విలియం బ్లేక (1757-1827), జాన్ సెల్ కోట్‌మన్ (1782-1842). వారిని అనుగమించిన అమెరికనులలో ప్రముఖులు విన్‌స్లో హోమర్ (1836-1910), జాన్‌మారిన్ (1872-1953), ఎడ్వర్డ్ హావర్ (1882-1967), చార్లెస్ డీమత్ (1882-1935), చార్లెస్ బుర్చ్‌షీల్డ్ (1893-1967)

watercolour paper : జలవర్ణపత్రం; *నీటిరంగుకాగితం.*

నీటిరంగు చిత్రణలో భూమికగామాత్రమే గాక ఆధారంగా సైతం ఉపకరించే కాగితం.

చిరస్థాయితను, అత్యుత్తమమైన పటితనాన్ని చిత్రాలలో కోరుకొనే చిత్రకారులు, చేతితో తయారైన కాగితాన్ని-అందునా నారగుడ్డల తుక్కుతో, ఏకొద్దిగానో దూదిగుడ్డ తుక్కు సైతం కొద్ది సందర్భాలలో కలిపి తయారు చేసిన దాన్నే-అభిమానిస్తారు అటువంటి కాగితంలో, వివర్ణకావశేషం ఎటువంటిగాని, ఇతర విధమైన పదార్థం ఏదీగానీ చేరి ఉండగూడదు. అయితే సైజుబంక మాత్రం కొద్దిగా కలిపి ఉండాలి ఈ సైజువల్ల గ్రసనశీలత చాలావరకు తగ్గిపోతుంది ఇటువంటి కాగితం యూరపీయ దేశాలనుంచిమాత్రమే ఎక్కువగా లభిస్తున్నది ఆంగ్లదేశపు ప్రమాణాల ననుసరించిన నిడివి వెడల్పులు (చూ *paper dimensions*) గల రావులు 500 చేరిఉన్న ఒక రీముకట్ట తూగేతూకాన్ని అనుసరించి, నీటిరంగు కాగితాన్ని పలుతీరులుగా వింగడించటం జరిగింది. అన్నిటిలోను తక్కువది 72 పౌనుల తూకపుది, దీనికి రెట్టింపు ధర కలది 140-పౌనుల కాగితం. ఈ రెండే సాధారణపు వాడుకలలో విరివిగా కనపడుతున్నాయి ఏదైనా చిత్రరచనను సాగించవలసివచ్చినప్పుడు ఆ రావును ఒక ఆలేఖనాస్తరికపై పరచి బిగించి, రచన సాగిస్తారు 280 పౌ మొదలుగా 400పౌ వరకు తూకం కలవి భారీ తరగతులకు చెందినవి. వీటిని ఆలేఖనాస్తరికపై పరచనవసరంలేదు రావును తీసుకొని దానిపైనే రచన చేయవచ్చు. ఈ భారీరకపువాటిలోని విస్పష్ట తాంతవతలు, మిలమిల మెరిసే ఘటనలు, కరకు పటితనానికి-అంటే రంగుకత్తితో గీకటం మొదలైన వాటికి-తట్టుకొని నిలవగలగటం అనే గుణాలు, నీటిరంగు చిత్రకారులు ఆ కాగితాలను ఎంతో అభిమానించటానికి కారణాలైనాయి

చేతయారీకాగితాలు పలు తాంతవములలో లభిస్తున్నాయి *C P* (సి పి) అనే గుర్తు కలది పరిమిత స్థాయిలో ముతకగా ఉండేది *R*. అనేది గరుకుగాఉండే (*rough*) దానికి చిహ్నం ఇదే కొన్ని సందర్భాలలో *N P* (యన్,పి.) అనే గుర్తుతో ఉంటుంది. ఆ గురుతుకు చక్కజేయబడనిది(*not pressed*) అని అర్థం. ఈ రకపువే తరచుగా వాడుకలో ఉన్నాయి. అయితే అవి తగ్గుతూకం కన్నా భారీతూకపు రకాలలోనే ఎక్కువగా లభిస్తున్నాయి ఇంకొకటి *H P* అనే గుర్తుండేది కూడా ఉంది ఈ గుర్తుకు వేడితో చక్కజేయబడినది (*hot pressed*) అని అర్థం ఇది చాల దళసరిగా ఉండి, నున్నగా ఉంటుంది. పారదర్శకపు నీటిరంగుల చిత్రణకు దీన్ని ఉపయోగించరు కాని గహ్వరవర్ణ చిత్రణకు, ఆలేఖనానికి ఇది బాగా ఉపకరిస్తుంది సన్నటి చేతయారీ కాగితం బొత్తుల రూపంగాను, కట్టలరూపంగాను కూడా లభ్యమవుతున్నది

నీటిరంగు కాగితపు నాణ్యత కాలము గడచినకొద్ది ఎక్కువవుతుంది. కాబట్టి కళాకారులు సాంప్రదాయికంగా పాత నిలవలనుంచి కాగి

తాన్ని కొనుగోలు చేస్తారు నీటిరంగు కాగి తంపై నిర్మాత పేరు, లేదా వ్యాపారచిహ్నం బాని తయారీ సంవత్సర సంఖ్య-ఇవన్నీ నీటి గురుతున తమకు అనుకూలంగా ఉన్న విష యం సరిగా పరిశీలించిన తర్వాతనే కళాకారుడు దానిని స్వీకరిస్తాడు నీటిరంగు గుర్తు లేదా వ్యాపార చిహ్న ముద్ర ఉన్న చేతయారీ కాగి తాలలో అది ఉన్న పార్శ్వం 'క్రమ' మైన దిగా సాధారణంగా సంభావితం. అయితే ఉత్కృష్టమైన శ్రేణికి చెందిన నీటిరంగు కాగి తంలో దోషాలు ఏ పార్శ్వంలోనూ ఉండవు, అందువల్ల దానిలోని ఏ పార్శ్వమైనా చిత్రణకు అనుకూలిస్తుంది.

water gilding . జలరంజనం.

అమూల్యలోహాల పత్రాలను అతికించే ఒక విధపు సాంకేతికప్రక్రియ లప్పపు భూమికపై లేదా జేగురుమట్టి భూమికపై, నీటితో ముందుగా తడిచేసి తరవాత లోహపత్రాన్ని దానిపై అతికించటం ఇందులో జరుగుతుంది. క్షయ కంతో జరిగే పత్రరంజనం కన్నా ప్రాచీనతర మైనది జలరంజనం. సన్నటి చట్టాలకూ, అలంకారిక రచనకూ, వ్రాతగ్రంధాలలో చదునుతలాన్ని పత్రదీపనం చేయటానికీ, పుస్తకాల ముఖపత్రాల అలంకరణకూ, లప్పపు ఫలకాలపైనా కలల రచనపైనాజరిపే పత్రరంజనానికీ ఇది బాగా ఉపకరిస్తుంది. అవసరమైతే జలరంజనంపై చక్కగ మెరుగుపెట్టి ఉచ్చశ్రేణికి చెందిన ముకుర పరి ష్కరణ (*mirror finish*) ను సాధించ వచ్చు. క్షయకరీ పత్రరంజనంలో ఇటు వంటి పరిష్కరణ సాధ్యపడదు.

water glass : జలకాచం.

క్షార గుణవిశేషాలు కలిగి శీనతాశీలమైన ఒక ద్రవపదార్థం రాసాయనికంగా దీనిని సోడియమ్ సిలికేట్ అని వ్యవహరిస్తారు. వర్ణబంధకంగా 19వ శతాబ్దంలో దీనిని కొందరు వాడారు. కాని అది విఫలప్రయత్న మైంది.

water-glass painting . జలకాచ చిత్రణ.

(చూ : mineral painting)

ఒక విధపు అక్లిన్న చిత్రణ. వర్ణద్రవ్యా లను మొదట అచ్చపు నీటితో కలపి, సుధా పిష్ట భూమికపై చిత్రణను మొదట ఇందులో నిర్వహిస్తారు ఆచిత్రంపై జలకాచద్రవాన్ని పైపూతగా పట్టిస్తారు. (పొటాషియం సిలి కేట్, లేదా సోడియంసిలికేటును తగిన రీతిగా నీటిలో కలపగా వచ్చే ద్రావణమే జలకాచ ద్రవం) ఈ జలకాచం ఆరిన తరవాత చిత్రంపై చక్కటి పొరగా ఏర్పడి చిత్రానికి రక్షణ కల్పిస్తుందని సంభావితంకాని; ఈ అభిప్రాయం పొరపాటని తెలియవచ్చిన తర వాత, ఈపద్ధతిని చక్క-బరచి 'ఖనిజచిత్రణ' అడాల్ఫ్‌కీమ్ అనే అతడు దీనిని రూపొందిం చాడు.

water-in-oil emulsion : తైలస్థ జలదుగ్ధకం.

watermark . *నీటిగురుతు; జలాంకనం*

ఒక కాగితంలో అంతర్గతమై కనపడే రేఖాకృతి, రీతిరేఖ లేదా గురుతు కాగితపు తయారీ సాగేకాలంలోనే దాని నిర్మితి కుపక్రమించే సాధనంతో కొద్ది ప్రవేశాన్ని ఎత్తుగా ఉంచటంవల్ల సాధారణంగా ఈ నీటిగురుతు ఏర్పడుతుంది ఇట్లా గురుతు ఏర్పడిన తావు తక్కిన తావులకన్నా తక్కువ దళసరితనం కలిగిఉండటంవల్ల కాగితాన్ని వెలుతురువైపుకు ఎత్తి పట్టిఉంచినప్పుడు, ఆ తావున నీటి గురుతు స్పష్టంగా కనపడుతుంది చేతయారీ కాగితంలో తయారీకాలంలోనే ఇటువంటి గుర్తులు రూపొందించటానికి నతశిల్ప సంయోజనములను లేదా సన్నటి తీగతో చేయబడ్డ రేఖాకృతులను, ముద్దదేలిన కాగితపు గుజ్జు చేరే జవనికపై అమరుస్తారు.

waterproof : *జలప్రతిరోధి.*

water-white : *జలశ్వేతం.*

గ్లిసరీనువంటి పారదర్శక, వర్ణరహిత ద్రవ్యాలకు వాడే పదం

wavelength : *తరంగ దైర్ఘ్యం;*
తరగ నిడివి, అలపొడవు

wave scroll : *తరంగ సర్పిలిక.*

(చూ : Vitruvian scroll)

wax మైనం, సిక్థం.

తేనెటీగల వల్ల స్రవించే ఒక కల్పక ద్రవ్యానికీన్నీ దాన్ని అన్నివిధాల భౌతికధర్మాలలో పోలి ఉండే ఇతర ద్రవ్యాలకున్నూ ఈ పదం వర్తిస్తుంది. తేనెటీగల వల్ల లభించే దానికి తేనెమైనం, లేదా మధూచ్ఛిష్టం అనే పేర్లున్నాయి. చీనీయ కీటక సిక్థమూ మధూచ్ఛిష్టమూ జంతుజాలు; ఇట్లాకాక ఉద్భిజ్జ జన్యములైనవికూడా ఉన్నాయి వీటిలో కర్నౌబామైనం, కండీలామైనం, జాపాన్ మైనం ప్రసిద్ధాలు ఖనిజాలకు చెందిన మైనాలను ఖనిజసిక్థాలంటారు వీటిలో మెఱుగు మైనం, మాయమైనం, కాష్ఠికసిక్థం రాతిమైనం చెప్పదగినవి మైనాలకు తైలాలతో సన్నిహిత సంబంధం ఉంది; కాని సాధారణపు ఉష్ణోగ్రతలలో అవి ద్రవరూపంలో ఉండవు కాని యక్షధూపాలకన్నా తైలాలకన్నా, ఈ మైనాలలో, చెమ్మదనానికి వేశ్యత చాలా తక్కువకావటం వల్ల, పరిరక్షక ప్రలేపాలుగా అవి ఎంతగానో పనికివస్తాయి అయితే వీటిలో ఎక్కువగా కనపడే మృదుత్వం వల్ల, అసౌకర్యం ఏదీలేని పరిస్థితిలో మాత్రమే అవి అటువంటి పరిరక్షక ప్రలేపాలుగా పనిచేయగలవు జంతుజములు ఉద్భిజ్జజన్యములు అయిన మైనాలు చాలావరకు జంతుజ, ఉద్భిజ్జ జన్య తైలాల వలెనే వ్యవహరిస్తాయి సబ్బీకాకరణ, దుగ్ధకకరణాల విషయంలోనేగాక, తక్కిన విధాలుగా కూడా ఇవి ఆయా తైలాల

వలెనే ప్రతిచర్యలు జరుగుతాయి. ఖనిజ తైలాల మాదిరిగానే ఖనిజసిక్థాలు రసాయనికంగా జడాలు. మైనానికి నిర్దిష్టమైన ద్రవీభవన బిందువు ఏదీ ఉండదు. దాని ద్రవీభవన విస్తృతికి గరిష్ఠ కనిష్ఠాంకాలు సెంటిగ్రేడు డిగ్రీలలో ఈయబడతాయి. మైనాలలో ఏదైనా 100° సెం.గ్రే లోపలనే ద్రవీభవనం చెందుతుంది. నీటియొక్క బాష్పీభవనబిందువు 100° సెం.గ్రే కావడంవల్ల మైనాన్ని మరిగే నీటిలో ద్రవీభవింపవచ్చు. ఆయా మైనాలకుండే గుణవిశేషాల ననుసరించి కళాకారుడు తన భావనకు తగిఉండే గుణాలు కలిగిన మైనాన్ని తనరచనకై ప్రత్యేకించుకొంటాడు. ఇటువంటి గుణవిశేషాలలో ముఖ్యమైనవి: ఆ మైనపు ద్రవీభవన విస్తృతి, ఘనపదార్థముగా ఉన్నప్పుడు దాని గట్టిదనం. ఏదైనా ఒక రచనకై కళాకారునికి నిర్దిష్టమయ్యే ద్రవ్యాలలో మైనం అనేది అనిర్దిష్టంగా పేర్కొనబడినప్పుడు వివర్ణితమైన తెల్లటి తేనె మైనమే అది అని భావించాలి

weaving : తంతుకర్మ; నేత.

wedge : *గసిక.*

wedge (v) : సంబాధించు.

1. మార్దవప్రక్రియలో మృత్తికను తయారుచేసే పనికి ఈ పదాన్ని వాడతారు. అప్పడాల పిండిని గంటుపెట్టి, ముద్దచేయటం చాలా పర్యాయాలు సాగించేట్లుగా ఈ పని జరుగుతుంది

weld : *గౌడం.*

పశ్చిమయూరపులో పెరిగే ఒక విధమైన వృక్షంనుంచి సహజసిద్ధంగాలభించే ఒక రంగద్రవ్యం. ఇది ఉజ్జ్వల పీతవర్ణం కలది. 16వ శతాబ్దిలో దీన్ని కళాకారులు విరివిగా వాడారు. కాని 19వ శతాబ్దిలో దీనికన్నా మేలిలక్షణాలు కలిగిన ఇటువంటిరంగద్రవ్యం, సంయోజితరీతిలో తయారుకావడంతో, సహజసిద్ధ గౌడపు వాడకం అంతరించింది.

welding : సంధానక్రియ; అతకటం.

రెండు లోహశకలాలను అతిసన్నిహితంగా చేర్చి, కాల్చి, వాటి అంచులను ద్రవీభవింపజేసి, ఆ శకలాలను సంధించే ప్రక్రియను ఈ పదం తెలియజేస్తుంది.

well slant : *వాల్బావి దిమ్మె.*

(చూ. slant)

wet clay . విష్టమృత్తిక

శిల్పి వాడే మృత్తికా విశేషం; శిల్పమృత్తికకన్నా వేరైంది. మృత్తికతో నీటిని కలిపి దీన్ని తయారుచేస్తారు.

wet-into-wet : తేమపై తేమ.

అదివరకే ఆర్ద్రపు పైపూత కలిగిన పరితలంపై పూతరంగు పట్టించటం. తేమగా

ఉన్న తైలవర్ణపు పూతపై కలలవు పూత రంగును పట్టించటమూ లేదా అందుకు విపర్యయంగా చేయటమూ తేమపై తేమలో ఒక రీతికి లక్ష్యాలు (చూ. *mixed technique*)

wetting agent : క్లేదకారకం; క్లేదకం; ఆర్ద్రకం

నీటి రంగుకు, చాలా అల్పప్రమాణంలో అంతటంతటా కలిపే జలం; ఈ రీతిగా కలపటం వల్ల జలపు ఉపరితల తన్యత తగ్గి, సరిమట్టపురేకలో ఒకే తీరుగా కాగితంపై రంగు వ్యాపించేందుకు వీలవుతుంది.

whetstone · సానరాయి.

వాదర గలిగిన పరికరాల వాదర అంచుకు పదును పెట్టటానికి వాడే ఒకవిధమైన కఠినశిల.

white earth : తెల్లమట్టి; శ్వేతమృత్తిక.

హరితమృత్తికతో, వర్ణద్రవ్యగుణ విశేషాలలో, సామ్యం కలిగిన ఒక అచ్చతెలుపు మట్టి రంజకాల తయారీలో ప్రాతిపదిక ద్రవ్యంగా దీన్ని వాడతారు. మృత్తికాశ్వేతం కన్న ఇది వేరైంది

white lead : తెల్లసీసం.

ప్రాతిపదికమైన సీసకార్బనితం (లేడ్ కార్బనేట్) తయారీ వర్ణద్రవ్యాలు లేదా కృత్రిమ వర్ణద్రవ్యాలలో కెల్లా ఇది ప్రాచీన ద్రవ్యం యూరప్ చీనాల లిఖితాధార చరిత్రలలో మొదటి యుగాలలోనే దీని వాడుక ఉన్నట్లు తెలుస్తున్నది; తరవాత తైలవర్ణాలలో దీనికి వాడుక కలిగింది. చిరస్థాయి వర్ణద్రవ్యాలన్నిటిలో ప్రశస్తతమమైన వర్ణద్రవ్య లక్షణాలు దీనిలో మాత్రమే కనపడతాయి ఇది మంచి శోషణి కాపటం వల్ల తూలికాకర్మకు చాలా అనువుగా ఉంది, కలకాలం మనగలిగే పటిష్ఠ లేపపటలాన్ని తయారు చేయగలుగుతున్నది తక్కిన విధాల శ్వేతటి వర్ణద్రవ్యాలను వాడేవారు, దీనిలోని కొన్ని చిన్న దోషాలను - విషస్వభావం కొంతకలిగి ఉండటం, గంధకాన్ని తాకిన వెంటనే అది పసిమిగానో గోధుమరంగుగానో మారడం అనే వాటిని - కొండంతలుగా పేర్కొని విమర్శిస్తారు పై దోషాలలో రెండోది - తైలచిత్రాలకు సంబంధించినంతవరకు - ఏమంత లెక్కలోకి తీసుకోవలసిందికాదు, తైలవర్ణచిత్రణలో వర్ణద్రవ్యం తైలంలో నిక్షిప్తమై ఉండడంవల్ల వాతావరణంలోని గంధకవాయువుల తాకిడి వల్ల దానికి ముప్పేమీ కలగదు. అంతేగాక సాధారణంగా కళాకారుల రచనలన్నీ గంధకపు సముపచయనం నుంచి దెబ్బతినకుండా ఉండేట్లు పరిరక్షితములయ్యే ఉంటాయి తైలాలలో కలిపిన తెల్లసీసం - ఆమోదితములైన చిరస్థాయి వర్ణద్రవ్యాలతో అంటే - కాడ్మియములు, అతినౌగరిక నీలాలవంటి వాటితో,

రాసాయనికంగా ప్రతిక్రియ జరపదు, అయితే కాడ్మియములు మొదలైనవి చాల తక్కువ రకపువై, గంధకాన్ని తమలో కలిగి ఉన్నప్పుడుమాత్రం ప్రతిక్రియ జరుగుతుంది సీసం సహజంగా విషమయం, శరీరంలో అది కూడి సకొద్దీ దాని దుష్ఫలితాలు ఎక్కువ అవుతుంటాయి కాబట్టి ద్రవలేపాలలోను, పిష్టకములలోను, పసిబిడ్డలు ఉపయోగించే వివిధ వర్ణాల లోను తెల్లసీసాన్ని వాడరు అయినా శౌచవిధులను చక్కగాపాటిస్తూ, ఆ తెల్లసీసపు రంగును నోటిలో వేసుకొని మింగకుండా, ఆతెల్లసీసపు ధూళిని పీల్చకుండా జాగ్రత్త పడిస్తూ మెలగే నిపుణ కళాకారులు సీసపు విషబాధకు ఎంత మాత్రం లోనుకారు

తెల్లసీసాన్ని చాలా పద్ధతులలో తయారు చేస్తున్నారు అయితే కళాకారుని తైలలేపాలలో వాడదగిన ప్రశస్తమైన తరగతికి చెందింది మాత్రం చాలవరకూ 'పురాతన డచ్చి ప్రక్రియ' ఎల్ల తయారవుతున్నది కళాకారులువాడే ఇటువంటి తెల్లసీసం'తుషారశ్వేతం' అని వ్యవహృతం కళాకారుల వర్ణంగా ఆమోదితమయికూడా పైదానిలాగా తరచుగా లభ్యంకాని వేరొకరకపు తెల్లసీసం 'క్రెమ్నిజ్ శ్వేతం' అనేదికూడా ఉంది ఇరవయ్యో శతాబ్దం వరకూ మొత్తపు కళాత్మక తైలవర్ణ చిత్రణ చరిత్రలోనే కాంత్యభేద్యపు తెల్లని వర్ణ ద్రవ్యంగా వాడుకలో నిలిచి ఉండగలిగింది తెల్లసీసం మాత్రమే.

తైలచిత్రణపు సాంకేతిక ప్రక్రియ విజయవంతమై, కాలునిలువదొక్కుకొని నిలవగలగటానికి కొంతవరకు తెల్లసీసపు ప్రశస్త లక్షణాలే కారణాలని చెప్పవచ్చు. నాగశ్వేతం, టిటానియశ్వేతం—అనేవి విషాత్మకాలు కాకపోవటమే కాక విపర్ణతకున్ను లోనుగాని కళాకారుల రంగులుగా ఆమోదితములయినవే అయినా చాలా విషయాలలో అవి తైలవర్ణాలుగా తుషారశ్వేతానికి సరిరావు

మార్దవాలలోనూ, తక్కువఉష్ణోగ్రతలలో కాలుపు జరిపే ద్యుతికముల విషయంలోనూ సాధారణపు ప్రసవంగా తెల్లసీసం ఉపకరిస్తున్నది.

white lead in oil : తైలంలో తెల్లసీసం.

ముడి అవిసెనూనెలో విద్రావితం చేయబడ్డ తెల్లసీసం, ఇది గట్టిపిండిగా తయారవుతుంది. గృహాలంకరణ చిత్రణకూ పారిశ్రామికపు పూతపనులకు దీని వాడకం ఉంది,

white-line cut : శ్వేతరేఖా రీతి.

ఒక విధమైన ఉల్బణముద్రాంకనం, నల్లటి భూమిపై తెల్లటిరేఖలతో ధ్యేయవస్తువు దీనిలో రూపొందుతుంది దారురేఖా శిల్పాలలో అనేకాలు శ్వేతరేఖారీతిలోనే ఉంటాయి. శ్వేతరేఖారీతికై రేఖాశిల్పాన్నిగాని సూచీలేఖనను గాని జరిపేప్రక్రియకే 'నలుపునుంచి తెలుపుకు కృషి' అనే వ్యవహారం ఉంది.

white-on-white . తెలుపుమీద తెలుపు,
(చూ : blind printing)

white pigments . శ్వేత వర్ణ ద్రవ్యాలు,
తెల్లటి వర్ణ ద్రవ్యాలు

వర్ణక ప్రమాణం చేత, తైలవర్ణాలకై ఈ దిగువ తెల్లటివర్ణద్రవ్యాలు ఆమోదితములైనవి, సారణిక చిత్రణలోని సాంకేతికతలందన్నిటా (అన్యథా సూచితమైనప్పుడు తప్ప)ఇవి సర్వే సర్వత్రా అంగీకృతములుగా ఉన్నవి:

1 తుషారశ్వేతం (పిష్టకములలోనూ జల మాధ్యమాలలోనూ తప్ప)

2 టిటానియంశ్వేతం 3. నాగశ్వేతం. తైలాలలో తమతెలుపుదనాన్ని, పూర్ణకాంత్య భేద్యతను నిలుపుకొనలేని తెల్లటివర్ణద్రవ్యాలను 'జడవర్ణద్రవ్యాలు' అని వర్గీకరించటం జరిగింది కొన్ని పైపూతలలో కొన్ని జడ వర్ణద్రవ్యాలే తెలుపులుగా ఉపయోగపడుతున్నవి ఉదా . గహన వర్ణములలోని శ్వేతోపాధి

whitewash . సుధాలేపనం,
సున్నపు కొట్టుడు.

గోడలకూ లోకప్పులకూ సామాన్యరీతిలో అపరిష్కృతంగా, వ్యయం అంతగలేకుండా, వేసే తెల్లటి పై పూత ఇది చిరస్థాయిగా నిలవదు, జలనిరోధి కూడా కాదు సాధారణంగా కాల్చినసున్నపురాతితో నీటిని కలిపిన దానికే ఈ పదం వర్తిస్తుంది అయితే ఆలేపసుధకన్నా, తదితరములైన చౌకబారు తెల్లటి పైపూతలకున్నూ కూడా ఈ పదాన్నే వాడతారు ఒకప్పుడు రచితములైనచిత్రక, సద్యోస్థ-అత్తిక్ష్ణచిత్రాలుతరువాతికాలపు మత, రాజకీయాభిప్రాయాలకు సరిపడకపోతే వాటిని మరుగుపరచటానికి సుధాలేపనాన్ని గతకాలంలో వినియోగించారు అట్లా మరుగుపడ్డ ఎన్నిటినో ఆధునిక యుగంలో ఆ సుధాలేపనపు పై పూతను కడిగివేయడంద్వారా పునరుద్ధరిస్తున్నారు

white wax : తెల్ల మైనం.

బాగా సంస్కారం పొంది తెల్లబడ్డ తేనె మైనం.

whiting : ధవళకము.

సహజసిద్ధమైన కాల్షియమ్ కార్బనేటు, ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో గనులలో ఇది లభిస్తున్నది లవ్వం పంటివాటిలో ఇది జడవర్ణద్రవ్యంగా వాడుకలో ఉన్నది ఎక్కువ ఉష్ణోగ్రితలలో కాల్చబడే మార్తపదుల్లికాలకు ముఖ్యప్రసవంగా సైతం దీనికి వాడుక ఉంది, ధవళమున ప్రామాణికపు తరగతికి చెందిన దానిని 'అతిరంజకం' అని వ్యవహరిస్తారు. ఇది ధూసరపువాకగానో, మీగడవాకకు తగ్గిన తెలుపుగానో, ఏకరీతిగాఉండే సన్నని పొడిగ మాలిన్యములు లేకుండా ఉంటుంది అయితే తక్కువ రకానికి చెందిన ధవళకంకూడా ఒకటి ఉంది దానిని 'వాణిజ్యకం' అంటారు. అది ఎక్కువ ధూసరవర్ణం కలిగి ఉంటుంది. దానిని తక్కువరకపు పనులకు-కిటికీకి మొదటి

పూత మొదలైన వాటికి-మాత్రమే వాడు తున్నారు ఈ ధవళకంలోనే చాలా మేలి రకాలకు చెందినవికూడా ఉన్నాయి స్పానీయ శ్వేతం, పారిస్ శ్వేతం మొదలైనవి ఇటు వంటివే వీటిని బాగా సంస్కరించి రూపొం దిస్తారు

ఇవి సాధారణంగా బజారులలో కొనటానికి దొరకవు ధవళకమునకే 'ఆంగ్ల శ్వేతం' అనే పేరుకూడా ఉంది. ఆంగ్లదేశపు సున్నపురాతి కొండ ఖరాలనుంచే ధవళకం అత్యధిక భాగం లభించటంవల్ల, దానికి ఆపేరు వచ్చింది రాసాయనికంగా తయారుచేసే కాల్షియం కార్బొనేట్‌ను 'అవక్షిప్త ఖటిని' అంటారు ఇది సహజసిద్ధమైన ధవళ కంకన్నా ఎక్కువ తెల్లగా ఉంటుంది

whole length : పూర్తి నిలువు.

(చూ : canvas sizes, portrait).

wing . రెక్క

(చూ triptych)

Winsor blue, Winsor green

విన్‌సర్ బ్లూ; విన్‌సర్ గ్రీన్

తాలోసియానైన్ నీలం, తాలోసియా నైన్ హరితానికి క్రమంగా, సిటన్‌లో, వ్యాపారనామాలు.

wiping : అమార్జనం తుడిచివేత

ఫలకాలలో (అచ్చుకావలసినవికాని) పరి తలాలనుంచి సిరానుతొలగించివేయటం, అందు వల్ల సూచీలిఖితములు, లేదా రేఖాశిల్పిత ములూ అయిన రేఖ లోమాత్రమే సిరా నిలిచి ఉండగలదు రజువులలో స్వచ్ఛమైన తెల్లటి తావులను, స్పష్టరేఖలను పొందాలంటే ఫలకంపై ఈ అమార్జనం తప్పకుండా జర గాలి సాధారణంగా ఇటువంటి పని అర చేతినే వాడతారు (చేతుడిపివేత), లేదా ఇందుకు సన్నటి గుడ్డను వాడతారు (గుడ్డ తుడిపివేత) అయితే కొందరు గ్రాఫిక కళాకారులు ఇట్లా తుడిచేటప్పుడు సిరానంతా బాగా తుడిచివేయ కుండా గీతలను మసకపరచి, ప్రత్యేక స రమ్యతలను సాధిస్తారు ఇందువల్ల చక్కగా తుడిచిన ఫలకంనుంచి లాగే రుజువులోని అన లంకృతత్వమును, ఉదాసీనతను తగ్గించటా నికి వీలుపడుతుంది ఇటువంటి పనికి అవలం బించే ఒక పద్ధతి, ఫలకాన్ని నివీతములల (మాది ముద్దలు, లేదా గడ్డలపిండిల) సాయంతో ముచ్చలతో నింపటం. ఈ సాంకే తిక ప్రక్రియనే 'పునరావిర్భూతి' అని వ్యవహ రిస్తారు. ఇటువంటి నివీతములవల్ల చాలా ప్రయోజనములున్నాయి. అంతఃపాతి రేఖల రమ్యతకు భంగము కలగకుండనే, ఒకవిధపు రమ్యతను ఇవి చేకూర్చగలవు ఒక్కొక్క ప్పుడు సిరాను ఫల కనుంచి తుడిచివేసిన తర వాతనే ఒక వస్త్ర లో రేఖలనుంచి కొంత సిరాను తీసి రేఖల పక్కల నిలుపుతారు దీని మూలంగా సూచికా ప్రక్రియలో సంఘర్మము వల్ల సాధించిన రీతిగా రజువులో రేఖలు వస్తాయి. ఇటువంటి నివీతములు ఫలకంలోని

కొన్ని లోపాలను-ఒక రేఖ విషమదర్శనం చెందటం వంటి వాటిని-మరగు పరచటానికి పనికివస్తాయి అందువల్లనే కొందరు విశుద్ధతా వాదులు, దీన్ని ఆమోదించరు. యథాతథమైన రుజువును, స్వచ్ఛమైన దాన్ని ఈయకుండా ఈ ప్రక్రియ దోషాలను మరుగుపరుస్తుందని వారు దాన్ని నిందిస్తారు.

wire - mesh cloth : *వలనేత గుడ్డ.*

wood : *దారువు; కొయ్య.*

wood beetle . *కొయ్యలద్దె పురుగు*

wood-carving ; *దారుశిల్పం*

దాదాపుగా కనీసం గత 5000 ఏండ్ల కాలంలో దారువు శిల్పమాధ్యమంగా వాడుకలో ఉంది అంతకు పూర్వంకూడా మాధ్యమంగా అది ఉండేదని భావించటానికి తగిన నిదర్శనాలు కనపడటంలేదు కొయ్య అతి దీర్ఘకాలం మన్నికగా ఉండేది కాకపోవటం అంతకు పూర్వపువి అంతరించి కూడా ఉండవచ్చు. వస్తుల శిల్పాలలోనేకాక, ఉల్బణ శిల్పానికికూడా కొయ్య వాడబడుతున్నది, అంతే కాదు వాస్తువులో, వాస్తుశిల్పా లంకృతులకు, గృహోపకరణ సామగ్రికి, ఇది విశేషంగా ఉపయోగంలో ఉంది.


శిల్పానికి వినియుక్తమయ్యే కొయ్యలో రెండు రీతులవి- కఠినములు, మృదులములు అనేవి-ఉన్నాయి. కఠినపు వాటిలో- మృదులమైనవాటిలోకన్నా-పలుకువాటం దట్టంగా అమరి ఉండి, ఎక్కువ మిసిమి కల్పించటానికి అనువుగా ఉంటుంది ఆధునిక శిల్పులు, కొయ్యను శిల్పానికిగాను వాడేటప్పుడు, చెట్లలో పెరుగుదలయందు సహజరీతిలో కుదురుకొన్న విశిష్ట లక్షణతకు అత్యధిక ప్రాముఖ్యాన్ని కల్పించటమేకాక, కొయ్యలోని పలుకుచారను సహజావ్యవస్థతలను సౌందర్య స్ఫోరకాలుగా ఉపయోగించటాన్ని ఇష్టపడతారు. దారు శిల్పంలో ఇటువంటి పనితనం పూర్వకాలంలో కూడా కొన్నిచోట్ల ఉండేదని, ఈస్టరుదీవుల్లో లభించిన ప్రాచీన దారు శిల్పాల అవశేషాల వల్ల తెలియవస్తున్నది.

wood-carving knife: *కొయ్యమలచే కత్తి.*

దారుశిల్పంలో, ఉలులతోపాటుగా, మలచటంలో పనికివచ్చే, ఉక్కు కత్తుల రకాలలో దేనికైనా ఈ పదం వర్తిస్తుంది

wood-carving tools . *దారు శిల్ప పరికరాలు*

శిల్పి, దారుశిల్పంలో వాడే వివిధ పరికరాలు-ఉలులు, వంపులులు, ఫాటనులు,కొయ్య మలచే కత్తులు. వీటికి అన్నిటికీ కొయ్యతో చేసిన పిడులు అమర్చి ఉంటాయి సుత్తితో ఈ పిడులమీద, పనికాలంలో కొట్టాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి ఇవి అందుకై పట్టుకునేట్లు దృఢంగా నిర్మితమవుతాయి. చేబాడిస,



దారుశిల్ప పరికరాలు : (A) సాదా ఉలి (B) బట్ట ఉలి (C) సాదా వంకి (D) గొనవంక ఉలి (E) నిడివి వంపు (F) వెడతోక ఉలి (G) చీలిక ఉలి (H) కొయ్య మలుపు కత్తులు (I) కొయ్య శాణం.

ఆకురాయి కూడా కొయ్యపనిలో ఉపకరిస్తాయి కొయ్యపై జరిగే శిల్పంలో వాడుకలో ఉండే ఈ పరికరాలు పనిముట్లు సగటున 8 నుంచి 12 అంగుళాల పొడవు కలవి. వీటి ప్రమాణాలు వివిధరీతులుగా ఉంటాయి. అంచు వెడల్పు 1/16 అంగుళం మొదలుగా 1 అంగుళం వరకూ వెడల్పుగల కర్తనములను వీటివల్ల సాధించవచ్చు. వాదరల ఆకృతులను ఎన్నో రీతులుగా కొన్ని U-ఆకారంలో మరికొన్ని V-ఆకారంలో, ఇంకా కొన్ని చదునుగా ఉంటాయి. అందువల్ల వివిధాకృతులను, పలు తీరుల లోతులను గల కర్తనములను పొందే వీలుంది. గ్రాఫిక్ కళలలో, దారుతక్షనము నకు, సాధారణపు దారుతక్షన పరికరాలలో పరిమాణంలో సగం మాత్రమే ఉండేవాటిని వాడతారు. దారుశిల్పపరికరములను, దారు తక్షన పరికరాలను సానకంమీద సానబెట్టి పదునుచేస్తారు.

woodcut, *దారుతక్షనం, దారుఖండనం.*

ఒక విధమైన ఉల్బణముద్రణకు తగిన సాంకేతిక ప్రక్రియ. ఇందులో ముద్రాతలాన్ని -కొయ్యదిమ్మెను ఒకదానిని- దారుతక్షన పరికరాలచేత మలచి రూపొందిస్తారు. ఈ ప్రక్రియకు ఫలితంగా జరిగిన ముద్రణనుంచి తీసే మౌలిక ముద్రాంకమునకూ దారుతక్షనమనే పేరు వర్తిస్తుంది. చెట్టుబోదెను పైనుంచి దిగువకు కోయడంవల్ల ఏర్పడే చెక్కబల్లనుంచి దారుతక్షనమునకు కావలసిన దిమ్మెను నరికి తీసుకొంటారు. బోదెను నిలువుకోత కోయటం

ఏల ఈడిమ్మలో రంపలుకు చారలుచారలుగా సమాంతర రేఖలుగా కుదురుకొంటుంది దారు రేఖా శిల్పానికిన్నీ, దారుతక్షనమునకున్న మధ్యగల ముఖ్యభేదమిదే దారురేఖా శిల్పానికి గ్రహించే దిమ్మె, చెట్టుబోదెను అడ్డుకోత కోయటంవల్ల లభిస్తుంది యాపిల్, పియర్, బీచి సైకమూరు వంటి కఠిన దారుజాతి వృక్షాల కొయ్యను దారుతక్షనమునకై దిమ్మెగా వాడతారు. కాని 20వ శతాబ్దిలో వర్ణముద్రాంకనాలకు, పెద్దవైశాల్యం గలవాటిని తయారుచేయవలసిన అవసరం ఏర్పడింది. అందుకోసం చౌకబారుగా ఉండి, ఎక్కడైనా లభించే అవకాశం ఉన్న దేవదారువంటి మృదు దారువుల చెక్కనుకూడా వాడటం జరుగుతున్నది అయితే సాంప్రదాయికపు దారు తక్షనానికి ఇటువంటి మృదుదారువులను ఏనాడూ ఉపయోగించరు, కఠినదారువున శిల్పం ఎటువైపు సాగవలెనన్నా స్వేచ్ఛగా అట్లా జరపటానికి వకాశముంటుంది; అందులోని, పలుకురీతి రుజువులందును కనపడుతుంది మృదు దారువుతో ఇటువంటిది సాధ్యంకాదు ఆధునిక ముద్రాంకనకారులు కఠినదారువులోని పలుకురీతిని చక్కగా ఉపయోగించి పెద్ద ముద్రాంకనాలలో ఈ పలుకు రీతినే రచనలో ఒక ముఖ్యభాగంగా రాణింపజేస్తున్నారు

దారుతక్షనమున చెక్కుడుపని ఎంతో జరగవలసి ఉంటుంది. ఈ కాలంలో గ్రాఫిక కళాకారులు, ఈ పనికై ఒక చిన్న విద్యుత్ వేధని (*Drill*) ని ఉపయోగిస్తున్నారు దారు తక్షనంలో ము దాతలమున సిరాను పట్టించటానికి హస్తావర్తినిని వాడతారు 19వ శతాబ్దికి పూర్వం ఇటువంటి పనికై తోలుతో చేసిన స్పాలనిని వాడేవారు. దారుకము (*block*) ఉన్నతార్ఘకం (*type-high*) అయినప్పుడు సాధారణ ముద్రాయంత్రంలోనిచదునుశయ్య మీదనే దాన్ని ముద్రించే వీలుంది. ఒకప్పుడు కొయ్యతోచేసిన దారుకాలను ముద్రించటానికి చేయచ్చు (*hand-printing*) పద్ధతిని అవలంబించేవారు ఆ పద్ధతి ఇప్పుడు కళాకారుల శిల్పాగారాలలో మాత్రమే విరివిగా వాడుకలో ఉన్నది ఈ పద్ధతిలో, దారుకంపై బాగా సిరాపూసి, రుజువుకాగితాన్ని దానిపై పరచి, అంచుపై మళ్ళీ ఒక కాగితాన్నిగానీ, అట్టనుగానీ పరచి దానిపై చక్కగా సాగిపోయే ఒక పరికరంతో రుద్దుతారు ఇటువంటి రుద్దుడు పనికి మర్దనికనో లేదా కొయ్యగరిటె చిప్పనో వాడతారు

జవుళీ సరుకులపై కొయ్యదిమ్మెతో అద్దకం చేసే తీరునుంచి క్రమపరిణతిపొంది రూపొందిందే దారు తక్షనం 14వ శతాబ్ది అంతం నుంచి యూరపున ఇది వాడుకలోకి వచ్చింది. ఇటువంటి దారుతక్షన పద్ధతిలోనే ముద్రణను పొందిన వాటిలో మొట్టమొదటివి పేకాట ముక్కలు 15వ శతాబ్దపు దారుకపుస్తకాలలో లక్ష్యచిత్రాలు సాధారణంగా రేఖా

కృతులు గలిగి, చేతితో వేయబడిన రంగులు గలిగిఉండేవి ఈ మొట్టమొదటికాలపు ముద్రాంకనములు, ముఖ్యంగా మత విషయాలకు చెందినవి; అవి సాంకేతికతలోనూ, వర్ణ విషయికంగానూ చాల మొరటుగా ఉండేవి అయినా క్రమంగా 16వ శతాబ్దినాటికి, జర్మనీలో దారుతక్షన కళ చాల ముందుకువచ్చి, సాంకేతికంగాను, సౌందర్య స్ఫోరకతలోను ఉచ్ఛస్థానాన్ని అందుకోగలిగింది. ఇందులకు ఆనాటి కుశలురైన దారుశిల్పులే కారణమని చెప్పవలసి ఉంది. కళాకారులు ఇచ్చిన రేఖాకృతులను ఆధారంగా గ్రహించి ఈ పనివాళ్లు దారుకములను తయారు చేయగలిగేవారు. అట్లా వారి పనితనాన్ని ఉపయోగించుకొన్న ప్రసిద్ధ కళాకారులలో గణనీయులు: 1. ఆల్‌బ్రెష్ట్ డ్యూరరు (1472-1528), 2. లూకాస్ క్రానాచ్(1472-1553), 3 హాన్స్ హాల్‌బీన్-కనిష్ఠ (1498-1543). వీరిలో కడపటివాని 'మృత్యునాట్యం' అనే చిత్రానికి దారుతక్షనం తయారుచేసిన కుశలశిల్పి హాన్స్ లూట్జెల్ బెర్గెర్. ఈ పనివాళ్ళు అత్యంత కుశలురు కావటంవల్ల కళాకారులు రేఖాకృతులు మాత్రమే వారికి అప్పగించి, అటు పిమ్మట వాళ్లు చేసేపనిని అప్పుడప్పుడు పర్యవేక్షణ మాత్రం చేసేవారు ఆ కాలంలోనే ఇటలీదేశంలో కూడా దారుతక్షణము ముందడుగువేసి వికసనము సాధించింది రీతివాద కళాకారుడైన ఫ్రాన్సెస్కో పర్మిజియానినో (1503-1540) ఎన్నో ఆలేఖనాలను రచించి వాటికై దారుతక్షములను ఉగో డా కార్పి అనే వ్యక్తిచేత తయారుచేయించాడు.

17వ శతాబ్దంలో ఋజురేఖాశిల్పం, సూచీచిత్రణా ముందుకు వచ్చి దారుతక్షణము అవతలకు తోయగా, అది ఆ కాలంలో ఒక ప్రత్యుత్పాదక ప్రక్రియగా మాత్రమే నిలవగలిగింది. ఇక దారురేఖాశిల్పం 18వ శతాబ్దిలో ఎంతో పురోగమించి ప్రత్యుత్పాదక స్థానం నుంచి కూడా దారుతక్షనమును అవతలకు నెట్టింది అయితే 19వ శతాబ్దపు ఉత్తరార్థంలో దారుతక్షణానికి మళ్ళీ ఫ్రాన్సులో ఆదరణ లభించింది అప్పట్లో దానిని ఒక కళామాధ్యమంగా ప్రముఖ కళాకారులైన గొగాయెన్, మిల్లెట్ ఉపయోగించారు ఇంకొక సుప్రసిద్ధుడు ఎడ్వర్డ్ మంచ్, రేఖాకృతులను మాత్రమే రచించటంతో ఊరుకోక, అందుకై దారుతక్షణములను తానే స్వయంగా రూపొందించుకొంటూ, ఆ మాధ్యమంతో ఎన్నో ప్రయోగాలను సాగించి, దాని పునరుద్ధరణను ప్రోత్సహించటానికి ఎంతో తోడ్పడ్డాడు.

woodcut tools : *దారుతక్షన పరికరాలు.*

ఈ పరికరాలలో ఉలులు, పంకులులు, ఫాటనులు, కత్తులు (తక్షణములు) మొ॥ వి చేరి ఉన్నాయి దారుతక్షనపు దారుకాన్ని తయారుచేయటానికి ఇవి పనికివస్తాయి దారుశిల్పంకోసం శిల్పి వాడే పరికరాలే ప్రమాణంలో తగ్గుదల వహించి ఈ పరికరాలుగా

రూపొందుతున్నాయి. వీటి నిడివి ర్ అం నుంచి రి అం మధ్య ఉంటుంది అందుకు తగినట్లుగానే వాటి వాదరలు కూడా చిన్నవిగానే ఉంటాయి ఈ దారుతక్షన పరికరాలపై సుత్తెతో కొట్టే అవసరంలేదు కాబట్టి వాటి పిడులు నిడువు పేరి, పట్టుకొని పనిచేయటానికి అనువుగా ఉంటాయి.

wood engraving దారు సంరేఖనం.

ఉబ్బెణముద్రణలోని సాంకేతికప్రక్రియలలో ఒకటి, ఒక కొయ్యదిమ్మెను పోగరతోగాని సంరేఖికతోగాని ఖాత్రంతోగాని కర్తనించి, ముద్రాతలమును సృజించి, దానిలోనుంచి మౌలిక ముద్రాంకములు లాగుతారు ఇందుకు నాడే కొయ్యదిమ్మెను ఒక చెట్టుబోదెను అడ్డంగా కోసి తీసుకొంటారు దన్నే అడ్డుకోత చెక్క లేదా తుదిపలుకు చెక్క అంటారు ఇటువంటి దిమ్మెలను కిరినజాతి కొయ్యలలో కెల్లా కరినతమములైన వాటినుంచి మాత్రమే తీసుకొంటారు ఇట్లా అడ్డుకోతచెక్కను తీసుకోటంలోనే ఇది దారుతక్షనంనుంచి విభేదిస్తున్నది (చూ దారుతక్షనం) ఈ దారు సంరేఖనమునకు బాక్సుచెట్టు దుంగలు ఎక్కువగా ఉపయోగిస్తాయి అయితే ఎర్రమేపిల్ కొయ్య కూడా వాడుకలో ఉన్నది బాక్సుచెట్టుబోదెలు అంతగా లావుగాఉండవు, కాబట్టి పెద్ద దిమ్మెలను చేయటానికి బాక్సుకొయ్య దిమ్మెలను, ఒకదాని పక్కన వేరొకదాన్ని అనుసంధిస్తారు ఆ దిమ్మెలపై కర్తనం జరపటానికి ముందుగా, రేఖాకృతిని పెన్సిల్‌తో పరితలంలో లిఖిస్తారు అట్లా లిఖించటానికి ముందుగా పరితలానికి విరళితమైన చీనీయ శ్వేతపు సిటిరంగును పైపూతగా పట్టిస్తారు ఇటువంటి పైపూత ఒకభూమికగా ఉపకరించి పెన్సిలుగీతలు చిక్కగా కనబడేట్లు చేయగలదు, అంతేగాక ఆలేఖనాన్ని గ్రహించటానికి తగిన రూక్షత కూడా ఆ పరితలానికి లభించగలదు ఇటువంటి రేఖాకృతిని అనుసరించి కర్తనం జరిపేటప్పుడు దిమ్మెను, ఇసుక నింపిన ఒక తోలుదిండుపై పెట్టి పని సాగించవచ్చు ఇట్లా పరితలంలో కర్తనం పూర్తికాగానే, భూమికగా వ్యవహరించిన సీటిరంగును కడిగివేస్తారు తరవాత ఈ విధంగా దిమ్మెనుంచి రూపొందిన దారుకానికి సిరా పట్టించి-దారుతక్షనపు దారుకంతో ముద్రణ సాగించే విధంగానే అంటే - ఉన్నతార్ణమైనప్పుడు సాధారణ ముద్రణ పద్ధతిలోన, అట్లాగాని వత్తంలో చేయిచ్చు పద్ధతిలోనూ- ముద్రించవచ్చు దారుసంలేఖనమనేది అచ్చపు శ్వేతరేఖా సాంకేతిక ప్రక్రియ; ఎందుకంటే రుజువులలో వచ్చే ఆకృతి, దారుకంలో ముద్రితములుగాని తావులవల్లనే రూపొంది వేద్యమవుతుంది

18వ శతాబ్ది ఉత్తరార్ధంలో ఇంగ్లాండు దేశంలో దారుసంలేఖనం సంవర్ధనం పొందింది ఆ ప్రక్రియలో మొదటి నిపుణుడు తామస్ బీవిక్ (1753-1828) ప్రకృతి

లోని అనేక దృశ్యాలను గ్రంథాలలో లక్ష్య చిత్రాలుగా అతడు ఈ ప్రక్రియలో రూపొందించి విస్తృతంగా మన్నన ఆర్జించాడు. విలియమ్ బ్లేక్ (1757-1827) కూడా ఈ ప్రక్రియలో కుశలుడే, అతడే స్వయంగా దారుశమునకై చెక్కుడు పనిని సాగించేవాడు 19వ శతాబ్ది మధ్యకాలానికి, పత్రికలలోను, గ్రంథాలలోను లక్ష్యచిత్రాలను రూపొందించటానికి ఉత్తమోత్తమప్రక్రియ దారుసంలేఖనమే అనే ప్రశస్తి కలిగింది ఎంతోమంది సంతేఖకులు ముఖ్యంగా అమెరికాలో-ఆలేఖనలకు, చిత్రాలకు, ఛాయాచిత్రాలకు ప్రత్యుత్పాదనలను చేయడంలో సిద్ధహస్తులుగా పేరు ఆర్జించగలిగారు. ఇంతలో ఇటువంటి పనితనానికిగాను దారుసంరేఖనమును వాడటాన్ని అడ్డుకొని కాంతి సంరేఖనం త్వరలోనే ముందుకువచ్చి, సంపూర్తిగా దాని స్థానాన్ని ఆక్రమించ గలిగింది. కాని 20 వ శతాబ్దిలో దారుసంరేఖనాన్ని పునరుజ్జీవింపజేసి, మౌలిక ముద్రాంకనాలతయారీకి దానిని ఒకలలితకళాప్రక్రియగా రాణింపజేయడం జరిగింది. దారుసంరేఖనపు ఘటనలను చాలగ అనుకరించేదే లేఖాస్తరం వాణిజ్య ప్రకటనరంగంలో దారుసంరేఖనపు శ్వేతరేఖా ఘటనల స్ఫుటీకరించే లక్ష్యచిత్రణలో దాదాపుగా అంతా రేఖాస్తరంపైనే జరుగుతున్నది.

wood stain : దారు విలేపనం.

wood turpentine : దారు కర్పూరితం, దారు కర్పూర తైలం.

జిగురు కర్పూరతైలానికి, (బంకతైలానికి) ప్రత్యామ్నాయంగా వాడటానికి వీలుండి దానికన్నా చాలా చౌకగా లభించే ఒకవిధపు కర్పూర తైలం. దేవదారు వృక్షాల కొయ్యముక్కలను బెరడులను ఆభిషవించి దీన్ని తయారు చేస్తారు ఇది మంచి ద్రావణశక్తి కలిగి, విరళీకరిగా ఉపయోగింపవగిఉన్నా, దాని వాసనలో ఉండే ఘాటుతనంవల్ల కళాకారులు దీన్ని ఆదరించటంలేదు

workshop : ప్రావేశనం, ఆవేశనం; కార్యాగోష్ఠి.

కళాఖండాలను, వరిష్ఠ కళాకారుడు తన సహాయకుల సాయంతో, సమష్టి కృషివల్ల తన మార్గదర్శిత్వంలో రూపొందించే కర్మాగారం. ఇందులోపలువురుపాల్గొన్నను మార్గదర్శిత్వం సాగించి, తుదిమెరుగులు దిద్దిన వరిష్ఠ కళాకారుడిదిగానే ఆకళాఖండం లెక్కకు వస్తుంది ఇటువంటి అలవాటు చాలా పురాతన కాలంనుంచికూడా అమలులో ఉన్నట్లు నిదర్శనాలున్నాయి. అందుల్ల ఒక కళాఖండాన్ని ఒక వరిష్ఠ కళాకారుడు స్వయంగా రచించాడా లేదా కొందరుసహాయ్యకులమీద ఆధారపడ్డాడా అనే విచక్షణ 19వ శతాబ్దికి పూర్వం ఉండేదికాదు అంతకు పూర్వపు ప్రముఖ కళాకారులు-రూబెన్స్, రెయినాల్డ్స్, మొదలైనవారికి పేరు ప్రతిష్ఠలు తెచ్చిన


కళాఖండాలన్నీ ఈ తీరుగా రూపొందినవే. ప్రస్తుతం కళావిమర్శకులు శిల్ప, చిత్రలేఖనా లలో కలగలుపు పనివల మేలిరకపు కళాఖండాలు రావని అనటుండింది కాని పూర్వకాలం ఇటువంటివారి విరివిగా పలువురిలో కాన వచ్చిన పనితనపు కుశలత ఈనాడు ఏ ఒక రిలో మాత్రమే ఉండటం, వారి అభిప్రాయానికి రావటానికి కారణమైఉంటుంది. కాని తక్కిన కళారంగాలలో-వాస్తునిర్మాణాలలో, పాగ్రిళా మిక రేఖాకల్పనంలో, సినిమాతయారీలో- సమష్టికృషి అత్యంత సత్ఫలితాలివ్వటం నేటికీ కనపడుతూనే ఉంది.

World of Art or Mir Iskusstva · *విశ్వకళ*

రష్యాదేశంలో ప్రచలితమైన ఒక కళో ద్యమం 'చారణులు' (*The Wanderers*) వ్యాప్తిలోకితెచ్చిన ఉపదేశక వాస్త వికతకు ప్రతిచర్యగా 1890లో ఇది వ్యవస్థిత మైంది. 'కళార్థమే కళ' అనే సిద్ధాంతాన్ని ఆ వాదం చేపట్టింది, దీనిపై ఫ్రాన్సు దేశపు అనుభావనావాదపు ప్రభావం కూడా ఉంది 1905లో రష్యాలో ప్రజ్వరిల్లిన విప్లవానికి తరవాత, ఆచిరంలో ప్రాకృతిక ప్రపంచాన్ని వ్యాఖ్యానించటమే సంకల్పంగా గ్రహించిన ఈ కళాకారులు రేఖాబద్ధశైలివైపుకు తమ దృష్టి మరల్చారు ఈ శైలియే ఆ కాలపు అక్షీన్న చిత్రణలను, గ్రంథాల లక్ష్యచిత్రాలను గ్రాఫికలను, నాటకరంగ కళను- ముఖ్యంగా రష్యాదేశపు నృత్యనాటికా కళను-ప్రభావిత ములు చేసింది ఈఉద్యమానికి యిచ్చిన బృందపు అగ్రనాయకుడు అలెగ్జాండర్ బెనోయిస్ తక్కిన ప్రముఖులలో గణనీయులు లియోన్ బక్స్ట్, గోలోవిన్, సుడీకైన్, నికొలస్ రోరిక్. విప్లవ పూర్వపు నీలపాటల (*Blue rose*) వర్గానికి చెందిన కాన్‌స్టాన్‌టెన్ సోమోవ్ కూడా ఈ బృందంలో లెక్కించవగినవాడే

worm's-eye view *కీటకదృష్టి; కీటక సమీక్ష*

దిగువనుండే ఒక బిందువునుంచి చూచినప్పుడు కనబడే దృశ్యం వేద్యమైన రీతిలో



కీటక దృష్టి 'వధస్థానానికి కొనిపోబడుచున్న జేమ్స్ ఋషి', సద్రస్క రచన (944లో నిర్మూలితమైనదీ చిత్రం) రచయిత ఆండ్రియా మాంటెగ్నా [1431-1506] పాడువా నగరముల ఎరిమితాని చర్చిలోని చిత్రమిది క్షితిజరేఖ, చిత్రమునకు దిగువన ఉండుటయు, ముఖ్య తిరోహిత బిందువు చిత్రమునకు కుడివైన ఒక అగోచర రేఖపై ఊహింపబడి యుండుటయు ఇందు గమనింపదగును.

రచితమైన ఆలేఖనం లేదా చిత్రం, నిర్దిష్టంగా రచితమయ్యే అటువంటి కీటకదృష్టి రచన నామక దృగ్గతిలో ఉంటుంది (చూ. *linear perspective*).

ఈ రచనలో చక్రవాళరేఖను చిత్రంలో ఎగువ భాగంలోనో, లేదా అంతకుకూడా దిగువనో ఉంచటం లేదా ఊహించడం జరుగుతుంది. ఇందువల్ల చిత్రతలానికి సమాంతరంగా పయనించే శీర్షక రేఖలన్నీ ఎగువనే ఒకచోట మేళవించనున్నట్లు ఉంటాయి. ఈ విధంగా రచన సాగేటప్పుడు స్థితిబిందువు ఎగువనే ఉండితీరాలి కాబట్టి, తదనుగుణంగా పైకు లాగబడిన చక్రవాళరేఖవల్ల సంరచన అంతా, లేదా అందులో అత్యధిక భాగం ఆ చక్రవాళరేఖకు ఎగువనే ఉండగలదు తలను పైకెత్తి, ఒక దృశ్యాన్ని చూసినప్పుడు వేద్యమయ్యేదానిని నిర్దిష్టంగా రూపించటానికి కీటక దృష్టిమాత్రమే బాగా పనికి వస్తుంది. (చూ. *birds-eye view*)

wrinkles : ఊర్మికలు

తైలవర్ణముల, పాలిమరువర్ణముల, వార్నిషుల, మాయలక్కల పూతలలో, కాలక్రమేణా కానవచ్చే నాగేటిచాలులవంటి ముడతలు. పూతరంగును తయారుచేయడంలో దోషయుక్త పదార్థాన్ని వాడటంవల్లగాని, పూతను పట్టించటంలో సరిఅయిన పద్ధతులను అవలంబించకపోవటంవల్లగానీ ఇట్టివి ఏర్పడుతాయి.

wrought iron : కృష్ణాయసం; పోత ఇనుము.

X

Xoanon క్షణకం

ప్రాచీన గ్రీకులలో ఆరాధనకై వినియుక్తమయ్యే కొయ్య విగ్రహం ఇది చాలా మొరటుగా చెక్కబడిఉండేది ఎక్కడికైనా మోసుకొని పోవటానికి వీలుగా ఉండేది ఒక్కొక్కప్పుడు ఒక నిడుపుకర్రకే వస్త్రాలు అలంకారాలు తొడిగి ఊరేగించేవారు ఈ విషయాలన్నీ సారస్వతంవల్ల కానవస్తున్నవేగాని ఆ ప్రాచీన మూర్తుల అవశేషాలు ఏవికూడా దొరకడంలేదు.

xylography : దారులేఖనం.

దారు శిల్పానికన్నీ, దారుతక్షనమునే కున్న వాడబడే పదం కాని ఈ పదానికి వ్యాప్తి చాలా తక్కువ.

Y

yachting style : కేళీనౌకా శైలి.

yeast black : కిణ్వమషి.

ద్రాక్షమషికి పర్యాయనామం.

yellow : పీతవర్ణం; హరిద్రావర్ణం; పసిమిరంగు; పసుపురంగు.

yellow (v) : వివర్ణమగు.

yellow carmine : పచ్చ జతుసం.

చాలగా చలశీలత కలిగి, పచ్చగా ఉండే ఒక రంజక వర్ణద్రవ్యం; ఒక విధపు వనస్పతినుంచి దీనిని తయారుచేస్తారు; డచ్చి పాటలిలో ఒక కోవకు చెందినదానిగా దీన్ని భావించే అవకాశం ఉంది.

yellow earth : పచ్చమట్టి; పీతమృత్తిక.

పీతగైరికానికి పర్యాయనామం.

ellowing : వివర్ణత.

ఒక చిత్రంలో వచ్చే వర్ణభ్రంశత, లేదా స్థాయీపతనం. ఇది ఈ దిగువ కారణాలలో దేనివల్లనైనా కలగవచ్చు:

1. కాలం గడచిన కొద్ది గోధుమవాకగా మారడం, లేదా వివర్ణత చెందటం-అనేవాటికి నైసర్గికంగా ప్రవణత కలిగిన తైలాలను, వార్నిషులనూ వాడటం.

2. తైలవర్ణాన్ని తయారుచేసే సందర్భంలో అవిసెనూనెకు తగిన నిష్పత్తిలో వర్ణద్రవ్యాన్ని కలపకపోవడం అవిసెనూనెలో వివర్ణత తెచ్చే స్వభావం కొద్దిగా ఉంది. వర్ణద్రవ్య అంశం తగినరీతిలో ఉండక తగ్గి, అవిసెనూనె ఎక్కువైనప్పుడు, వివర్ణత వెలికివచ్చి, ఆధిపత్యం చూపుతుంది.

3. కాలుష్యం ఎక్కువగా చేరి, ఉపరితలాన్ని కప్పుతూ వార్నిషులో కుదురుకోవటం

పైవాటిలో మూడోదే వివర్ణతకు తరచుగా కారణంగా కనపడుతున్నది. ఇటువంటిదాన్నే కొన్ని సందర్భాలలో అనువివర్ణత (*after-yellowing*) అంటారు చాలా చెడ్డగా వివర్ణత చెందిన తైలవర్ణ చిత్రాల పాత వార్నిషును తొలగించి, కొత్తగా వార్నిషు పైపూతను పట్టించటంవల్ల వాటితొలుతటి రంగులను పునరుద్ధరించవచ్చు.

yellow lake పీత రంజకం

సహజసిద్ధమైన రంగద్రవ్యాల నుంచి తయారుచేసే పారదర్శక పీత రంజకాలలో దేనికైనా ఈ పదాన్ని వాడేవారు ఇప్పుడు అటువంటి సంయోజిత రంగద్రవ్యాలకుకూడా ఈ పేరె వాడుతున్నారు దీని మన్నిక చాలా తక్కువ

yellow ochre [1] పీతగైరికం; స్వర్ణ గైరికం, గోపీచందనం

సజలమైన ఇనపభస్మంవల్ల రంగుదేలి- సాధారణంగా బంకమట్టిని కలిగిఉండే- ఇవి పసిమి మృత్తికలను సంస్కరించగా లభించే కాంత ప్రేమ్యమైన ఒక వర్ణద్రవ్యం. చిత్రకారుని ప్రాతిపదిక వర్ణాలలో ఇది ఒకటి పురాచారిత్రక కాలంనుంచికూడా ప్రతిసంస్కృతిలోనూ ప్రతి నాగరికతలోనూ దీని వాడుక కొనసాగుతూనేఉంది ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో గనులనుంచి ఇవి తీయబడుతున్నవి వీటిలో ప్రాముఖ్యమైన గైరికాలు, ఫ్రాన్సుదేశంలో, పలుచేతి ఛేదాలతో లభిస్తున్నాయి 'అక్స్‌ఫర్డ్ గైరికం' అనే పేరు పొందినది మేలితరగతికి చెందింది ఇంగ్లాండులో పరిమిత ప్రమాణాలలో ఇది దొరుకుతున్నది ఇనుము కలిగిఉండే ఎక్కువ మట్టిరంగులవలెనే గైరికం సైతం భస్మీకృతమైనప్పుడు ఎరుపుగా మారుతుంది పీతగైరికానికే పచ్చమట్టి (*yellow earth*) అనే వ్యవహారంకూడా ఉంది. పీత గైరిక మనటానికిబదులుగా గైరికంఅనికూడా సంగ్రహంగా అంటారు

yellow oxide of iron : పచ్చని లోహ భస్మం.

అంగారక పీతానికి పర్యాయ పదం

yellow pigments . పీత వర్ణద్రవ్యాలు.

వర్ణప్రమాణపు లెక్కను అనుసరించి తైల వర్ణాలుగా ఈదిగువ పీతవర్ణద్రవ్యాలు ఆమోదితాలైనవి: పీతగైరికం ముడిసున్నం, పారదర్శక గైరికం, కాడ్మియం పసిమి, నేపుల్స్ పసిమి, కోబాల్డ్ పసిమి, హన్సాపసిమి

yellow ultramarine · పసిమి అతిసాగరిక.

బేరియం పసిమికి పూర్వకాలంలో వాడుకలో ఉండిన పేరు

yellow varnish పచ్చ వార్నిషు.

అవిసెనూనెలో డామరు యక్షధూపాన్ని కలిపి వేడిచేస్తే ఇది లభిస్తుంది ఇది ఈ కాలంలో వాడుకలో లేదు

yolk , గుడ్డు సొన

young fustic . మొక్క పసుపు.

దక్షిణ యూరపులోనూ, పశ్చిమ ఆసియాలోనూ పెరిగే ఒకవిధపు చెట్టునుంచి తయారయ్యే ఒక సహజమైన పసిమి రంగద్రవ్యం, గుడ్డలపై అద్దకానికై దీన్ని ఇదివరలో వాడేవారు.

Z

zaccab : *జూకాబు.*

సున్నంలో తెల్లమట్టిని కలిపితే లభించే ఒక పదార్థం. అమెరికాలోని యూకటానులో ప్రాచీనకాలంలో గోడల కట్టుబడికీ, పూతలకూ దీన్ని వాడేవారు.

zaffer or zaffre : *జఫర్.*

నీలవర్ణద్రవ్యమైన కాచికను తయారుచేయటానికై వాడే కోబాల్ట్ భస్మానికి పర్యాయనామం.

ziggurat : *జిగ్గూరాత్.*

ఇది బేబిలోనీయ భాషాపదం. ప్రాచీన కాలంలో బేబిలోనియా అనబడిన దేశంలో (ప్రస్తుతపు ఇరాకున) వెలసిన ఆలయాల గోపురాలు ఆ భాషలో ఈ పేరున వ్యవహృతాలు. పచ్చి ఇటుకలతో బృహత్ప్రమాణంలో అందొక్కొక్కటీ నిర్మితమయ్యేది. కొన్ని గోపురాలకు పైతొడుగుగా కాల్చినఇటుకలపైపొర అమర్చబడేది. ఈగోపురాలు చాలా అంతరువులలో నిర్మితాలు. పైకిపోయేకొద్ది అంతరువుల పొడవు, వెడల్పులు, ఎత్తు తగ్గుతుండేవి. ఇందులో కొన్ని గోపురాలు ఏడంతరువులను సైతం కలిగి ఉండేవి.

zinc chromate or zinc chrome : *నాగ క్రోమిక.*

నాగపీతానికి పర్యాయనామం.

zinc etching : *నాగలేఖనం.*

zinc green : *నాగ హరితం.*

కోబాల్టు హరితానికి పర్యాయనామం; నాగపీతం, ప్రసియన్ నీలం, ముగ్గుసున్నం కలిపిన సమ్మిశ్రిత వర్ణద్రవ్యానికిన్నీ ఈ పేరే వాడుతున్నారు.

zinc oxide *నాగభస్మం.*

ఎన్నో తరతమభేదాలుండేరీతిలో తయారుచేయబడుతున్న ఒకచూర్ణం పలువిధాలుగా–నాగి శ్వేతవర్ణ ద్రవ్యాలు, ఔషధద్రవ్యాలు, అంగరాగాలు మొదలైనవాటిలో–ఇది వాడుకలో ఉంది. మార్దవ ద్యుతికాలలో స్నేహనద్రవ్యంగా సైతం కొన్ని సందర్భాలలో దీన్ని ఉపయోగిస్తారు. ఇత్తడినీ తయారుచేయడంలో తుత్తునాగపు ముడిఖనిజాన్ని ప్రాచీనకాలంనుంచికూడా వాడ

టం యథార్థమే అయినా 1746లో జర్మనీలో మార్‌గ్రాఫ్ అనే వ్యక్తి తుత్తునాగాన్ని ఒక ప్రత్యేక ధాతువుగా రుజువుచేసేవరకూ దీన్ని ఒక లోహంగా పరిగణించేవారుకారు.

zinc white : నాగశ్వేతం.

నాగభస్మంలో ఒక రీతిదానికి కళాకారులు వాడే ప్రత్యేకనామం. ఉజ్జ్వలమై, హిమధవళమైన వర్ణద్రవ్యమిది నీటి రంగులలోను తక్కిన జలపుయలేపములందునా ఇది ఎటు వంటి పొరపొచ్చెం లేకుండా కలిసిపోతుంది. శ్వేతవర్ణంలో ఇది తక్కిన శ్వేతాలను అధిగమింపగలిగినా, తైలంలో వ్యవహరించేటప్పుడు మాత్రం తక్కిన లక్షణాలలో తుషారశ్వేతం కన్నా ఎంతో తక్కువగానే ఉంటుంది ఇది అర్ధకాంత్యభేద్యత కలది, శోషక లక్షణం చాలా తక్కువ; దుర్బల పటలాలను కల్గించే ప్రవృత్తి కలది అయితే, వాతావరణంలోని గంధక వాయువుల చర్యలవల్ల తుషారశ్వేతం వివర్ణత చెందగా, నాగశ్వేతం అట్లా వివర్ణత చెందదు 1782లోనే, వర్ణద్రవ్యంగా,నాగభస్మపు స్థానాన్ని నాగశ్వేతానికి కల్పించటానికిగాను రాసాయనికులు తమ యత్నాలను సాగించటం ప్రారంభించారు. 1834 లో మొదటిసారిగా కళాకారులకు నాగశ్వేతం పరిచితం చేయబడింది; చీనీయశ్వేతం అనే పేరుతో ఆంగ్లదేశంలోని విన్‌సర్ అండ్ న్యూటన్ కంపెనీవారు దీన్ని ఒక నీటిరంగుగా కళారంగంలో ప్రవేశపెట్టటంతో ఆ కృషి మొదలైంది 20వ శతాబ్ది ప్రథమపాదంలో దాని తయారీలో చక్కని అభివృద్ధికరమైన మార్పులు జరిగి, తుషారశ్వేతానికి ప్రత్యామ్నాయంగా సంతృప్తికరమైన రీతిలో అది పనిచేయగలదనే ప్రశస్తి దానికి లభించింది. తుషారశ్వేతానికి గల పరమోత్కృష్టతను కాదనేవారు ఎవరూ లేకపోయినా కళాకారులు -అందునా ముఖ్యంగా తుషారశ్వేతపు విషలక్షణాలకు భయపడేవారు-విస్తృతంగా నాగశ్వేతాన్నే వాడుతున్నారు

zinc yellow : నాగపీతం.

నాగక్రోమికకే ఇంకో పేరు. నిమ్మపండు పసిమి కలిగిన వర్ణద్రవ్యమిది. కలకాలం మన వలసిన చిత్రాల రచనకు ఇది పనికిరాదు

zinnober green . జినోవర హరితం.

క్రోమ్ హరితానికి — పారిశ్రామిక వర్ణద్రవ్యంగా-ఉన్న వివిధ పర్యాయనామాలలో ఇది ఒకటి (జినోబర్ అనేది ఒక వృక్ష విశేషం).

zirconium oxide : జిర్కోనికా భస్మం.

మూత్రపప్రక్రియలలోనూ, గాజు తయారీలోనూ వాడే ఒక ద్రవవిశేషం. జిర్కాన్ అనే యౌగికంనుంచి దీన్ని తయారు చేస్తారు.

విపరీతపు ఖరీదు కలది కావడంచేత దీన్ని కళాకారులు అంతగా వాడరు.

zircopax : జిర్కోపాక్స్

మార్దవ ద్యుతికాలలో వాడే ఒక కాంతి నిరోధకికి అమలులో ఉన్న వ్యాపారనామం

zones of recession తిరోగామి మండలాలు

ఒక సంరచనతో ప్రాదేశిక గభీరతను తెలియజేయటానికిగాను కృషి చేసేటప్పుడు పురోభూమికి, మధ్యస్థభూమికీ, పశ్చాద్భూమికీ ఈ పేరు వాడబడుతున్నది